శ్రీ వేదవ్యాసకృత

గౌతమీ మాహాత్మ్యము

శ్రీ బ్రహ్మ పురాణాంతర్గతము

అనువాదము :

డా॥ వెల్మకంటి హనుమాన్‌శర్మ

బ్ర॥శ్రీ కొరిడె విశ్వనాథశర్మ

ప్రకాశకులు :

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని, కరీంనగర్ జిల్లా - 505 184.

శ్రీ త్రయంబకేశ్వరస్వామి త్రిమూర్తి స్వరూపము

పేశ్వాల పరిపాలనకాలములో హేమాడ్‌పంథి విధానములో నిర్మింపబడిన పరమాద్భుతమైన శ్రీ త్రయంబకేశ్వర మందిరము

శ్రీ వేదవ్యాసకృత

గౌతమీ మాహాత్మ్యము

శ్రీ బ్రహ్మ పురాణాంతర్గతము

అనువాదము :

డా॥ వెల్మకంటి హనుమాన్‌శర్మ

బ్ర॥శ్రీ కొరిడె విశ్వనాథశర్మ

ప్రకాశకులు :

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని, కరీంనగర్ జిల్లా - 505 184.

ఫోన్: 08729-278439

శ్రీ వేదావ్యాసకృత

గౌతమీ మాహాత్మ్యమ్

శ్రీ బ్రహ్మ పురాణాంతర్గతము

అనువాదము యొక్క వివరములు :

బ్ర॥శ్రీ మంగళంపల్లి వేణుగోపాలశర్మ గారు

బ్రహ్మపురాణ ప్రారంభనందు ప్రప్రథమమునగల మంగళ శ్లోకములు

బ్ర॥శ్రీ డా॥ వెల్మకంటి హనుమాన్‌శర్మ గారు

అధ్యాయములు 1-53, 69-82, 100-106

మొత్తము : 84 అధ్యాయములు

బ్ర॥శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారు

అధ్యాయములు 54-68, 93-99

మొత్తము : 22 అధ్యాయములు

ముందు కవరు పేజి : బ్రహ్మగిరి పర్వతము, గంగాద్వారములో గోదావరిమాత

ముందు కవరు వెనుక పేజి : శ్రీ త్రయంబకేశ్వరస్వామి దివ్యమూర్తి మరియు శ్రీ త్రయంబకేశ్వరస్వామి మందిరము

వెనుక కవరు వెనుక పేజి :
పంచవటిలో రామకుండములో గోదావరి దీపపూజ చేస్తున్న శ్రీమతి గట్టు సుజనాదేవి గారు
కాళేశ్వరములో ఉత్తరవాహిని గోదావరి తటమున సూర్య నమస్కారము చేస్తున్న గురూజి
గురూజి శ్రీ గట్టు నారాయణ - శ్రీమతి సుజన గారి గోదావరి ప్రదక్షిణ సందర్భముగా ధర్మపురి మహాజనుల స్వాగతము
మంత్రపురిలో గోదావరి సహస్ర లింగ క్షేత్రము సమీపములో మంత్రపురి మహాజనులు శ్రీ శ్రీరామశర్మ గారు మరియు శ్రీ మధూకర్‌శర్మ గారు

వెనుక కవరు పేజి : అంతర్వేది దగ్గర గోదావరి (వశిష్ఠపాయ) సముద్ర సంగమస్థానము

ప్రథమ ముద్రణ : సెప్టెంబర్, 2014

మూల్యము : గౌతమీ గోదావరి మాతభక్తి

ప్రతులు : 500

Printed by Courtesy from :

Excel Industries Limited, Mumbai

Excel Cropcare Limited, Mumbai

ప్రచురణ : **శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని - 505 184, కరీంనగర్ జిల్లా, తెలంగాణ. ఫోన్: 08729-278439

గ్రంథము కంప్యూటర్ ప్రతి మరియు గ్రాఫిక్స్ : **బొడ్డు వెంకటరమణ, చిప్ప శివప్రసాద్, వడ్లకొండ శ్రవన్‌కుమార్**

ముద్రణ మరియు వ్యవస్థ :

జక్కని ప్రభాకర్

అంకాలపు లక్ష్మిపతి

సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

తిలక్‌రోడ్, కరీంనగర్ - 505 001. తెలంగాణ. ఫోన్: 0878-2243026, 98663 95537

విషయసూచిక

I	సమర్పణము	i
II	పరమ పవిత్ర గాధ - శ్రీ కె.వి.ఎల్.ఎన్ హరిబాబు, సువర్ణ లక్ష్మణరావు	ii
III	పురాణ ప్రామాణ్యం - బ్ర॥శ్రీ మంగళంపల్లి వేణుగోపాలశర్మ గారు	iv
IV	వాస్తవికత - గౌతమి - గీర్వాణి	ix
V	భూమిక - కొరిడె విశ్వనాథశర్మ	xiii
VI	సత్యం శివం సుందరం - కొరిడె రామయ్య	xv
VII	పురాణ సేవ - ఇందారపు సాంబన్న	xvii
VIII	బ్రహ్మ పురాణము - మంత్రకూటము - నారాయణ	xviii
IX	బ్రహ్మ పురాణము - గౌతమీ మహత్మ్యము - నారాయణ	xxi
X	గౌతమీ మహత్మ్యము - స్వానుభవము	xxv
XI	బ్రహ్మ పురాణము మంగళ శ్లోకములు	xxvii
1.	తీర్థ బేధవర్ణనమ్	1
2.	గఙ్గోత్పత్తి కథోపక్రమః	7
3.	హిమవద్వర్ణనమ్	14
4.	బలి ప్రశంసా వర్ణనమ్	19
5.	గఙ్గయాः ద్వైరూప్యకథనమ్	29
6.	గౌతమీకృతముమామహేశ్వర స్తవనమ్	41
7.	సర్గాదౌ పంచదశాకృత్యా గఙ్గాయా గమనమ్	49
8.	గౌతమీ మహత్వవర్ణనమ్	53
9.	సగరాఖ్యానకథనమ్	55
10.	వారాహీ తీర్థ వర్ణనమ్	65
11.	కపోత తీర్థ వర్ణనమ్	69
12.	కుమార తీర్థ వర్ణనమ్	81
13.	కృత్తికా తీర్థ వర్ణనమ్	84
14.	దశాశ్వమేధ తీర్థ వర్ణనమ్	86
15.	పైశాచ తీర్థ వర్ణనమ్	91
16.	క్షుధా తీర్థ వర్ణనమ్	94
17.	చక్రతీర్థ గణికాసంగమ వర్ణనమ్	98
18.	అహల్యా సంగమ-ఇన్ద్రతీర్థ వర్ణనమ్	105
19.	జనస్థాన తీర్థ వర్ణనమ్	114
20.	అరుణా-వరుణా సఙ్గమాశ్వభానుతీర్థ వర్ణనమ్	118
21.	గరుడతీర్థ వర్ణనమ్	125
22.	గోవర్ధనతీర్థ వర్ణనమ్	130
23.	పాపప్రణాశన తీర్థ వర్ణనమ్	132
24.	విశ్వామిత్ర తీర్థ వర్ణనమ్	139
25.	శ్వేత తీర్థ వర్ణనమ్	143
26.	శుక్ర తీర్థ వర్ణనమ్	150
27.	పుణ్యాసిక్తాసంగమేంద్రతీర్థాది సప్తసహస్ర తీర్థ వర్ణనమ్	155
28.	పౌలస్త్య తీర్థ వర్ణనమ్	159

29. అగ్ని తీర్థ వర్ణనమ్ 164
30. ఋణప్రమోచన తీర్థ వర్ణనమ్ 168
31. కద్రూ సుపర్ణాసఙ్గమ తీర్థ వర్ణనమ్ 170
32. సరస్వతీ సఙ్గమ-పురూరవ-సబ్రహ్మతీర్థ-సిద్ధేశ్వర వర్ణనమ్ 175
33. పఞ్చతీర్థ మహాత్మ్య వర్ణనమ్ 178
34. శమ్యాది తీర్థవర్ణనమ్ 180
35. విశ్వామిత్రాది ద్వావింశతి సహస్ర తీర్థవర్ణనమ్ 182
36. సోమ తీర్థవర్ణనమ్ 195
37. దేవదానవానం మేరుపర్వతం ప్రాప్య మన్త్రీకరణమ్ 199
38. వృద్ధాసఙ్గమ తీర్థవర్ణనమ్ 207
39. ఇలాతీర్థ వర్ణనమ్ 217
40. చక్రతీర్థ వర్ణనమ్ 234
41. పిప్పల తీర్థ వర్ణనమ్ 242
42. నాగతీర్థ వర్ణనమ్ 275
43. మాతృతీర్థ వర్ణనమ్ 288
44. బ్రహ్మతీర్థ వర్ణనమ్ 292
45. అవిఘ్నతీర్థ వర్ణనమ్ 296
46. శేషతీర్థ వర్ణనమ్ 300
47. వడవాది సహస్ర తీర్థ వర్ణనమ్ 303
48. ఆత్మ తీర్థ వర్ణనమ్ 307
49. అశ్వత్థాది తీర్థ వర్ణనమ్ 311
50. సోమ తీర్థ వర్ణనమ్ 315
51. ధ్యాన తీర్థ వర్ణనమ్ 319
52. విదర్భాసంగమ రేవతీ సంగమాది తీర్థ వర్ణనమ్ 322
53. పూర్ణాది తీర్థ వర్ణనమ్ 326
54. రామ తీర్థ వర్ణనమ్ 340
55. పుత్ర తీర్థ వర్ణనమ్ 368
56. యమ తీర్థ వర్ణనమ్ 387
57. తపస్తీర్థ వర్ణనమ్ 396
58. దేవతీర్థ వర్ణనమ్ 402
59. తపోవనాది తీర్థ వర్ణనమ్ 411
60. ఇంద్రతీర్థ వర్ణనమ్ 422
61. ఆపస్తంబ తీర్థ వర్ణనమ్ 440
62. యమ తీర్థ వర్ణనమ్ 446
63. యక్షిణీ సంగమ మాహాత్మ్య కథనమ్ 454
64. శుక్లతీర్థ మాహాత్మ్య వర్ణనమ్ 456
65. చక్రతీర్థ మాహాత్మ్య వర్ణనమ్ 460
66. వాణీసంగమ తీర్థ వర్ణనమ్ 462
67. విష్ణు తీర్థ వర్ణనమ్ 466
68. లక్ష్మీ తీర్థ వర్ణనమ్ 472

69. భాన్వాది త్రి సహస్ర తీర్థ వర్ణనమ్ 477
70. ఖడ్గ తీర్థ వర్ణనమ్..... 483
71. అన్వీన్ద్రాత్రేయాది తీర్థ వర్ణనమ్ 487
72. కపిలాసఙ్గమాఖ్యాన వర్ణనమ్..... 493
73. దేవస్థానాఖ్య తీర్థ వర్ణనమ్ 498
74. సిద్ధ తీర్థ వర్ణనమ్..... 500
75. పరుష్ణీసఙ్గమ తీర్థ వర్ణనమ్ 503
76. మార్కండేయ తీర్థ వర్ణనమ్ 507
77. కాలఞ్జర తీర్థ వర్ణనమ్ 509
78. అప్సరోయుగ సఙ్గమ తీర్థ వర్ణనమ్ 516
79. కోటి తీర్థ వర్ణనమ్..... 520
80. నారసింహ తీర్థ వర్ణనమ్ 524
81. పైశాచ తీర్థ వర్ణనమ్ 526
82. నిమ్నభేద తీర్థ వర్ణనమ్..... 530
83. ఆనన్ద తీర్థ వర్ణనమ్ 534
84. భావ తీర్థ వర్ణనమ్..... 540
85. సహస్రకుణ్డాఖ్య తీర్థ వర్ణనమ్..... 543
86. కపిలా తీర్థ వర్ణనమ్..... 547
87. శఙ్ఖహ్రద తీర్థ వర్ణనమ్ 549
88. కిష్కిన్ధా తీర్థ వర్ణనమ్ 551
89. వ్యాస తీర్థ వర్ణనమ్ (బాసర) 556
90. వఞ్జరాసంగమ తీర్థ వర్ణనమ్ (మఞ్జీరా)..... 562
91. దేవాగమ తీర్థ వర్ణనమ్ (మంథని)..... 570
92. కుశతర్పణ తీర్థ వర్ణనమ్ (కాళేశ్వరము) 573
93. మన్యు తీర్థ వర్ణనమ్..... 584
94. సరస్వతీ తీర్థ వర్ణనమ్..... 588
95. చిచ్చిక తీర్థ వర్ణనమ్..... 596
96. భద్ర తీర్థ వర్ణనమ్..... 603
97. పతత్రి తీర్థ వర్ణనమ్..... 609
98. విప్రతీర్థ వర్ణనమ్ 611
99. భాను తీర్థ వర్ణనమ్..... 616
100. భిల్ల తీర్థ వర్ణనమ్..... 621
101. చక్షుస్తీర్థ వర్ణనమ్ 628
102. ఊర్వశీ తీర్థ వర్ణనమ్ 641
103. సాముద్ర తీర్థ వర్ణనమ్ 648
104. భీమేశ్వర తీర్థ వర్ణనమ్ 651
105. గఙ్గాసాగరసఙ్గమ వర్ణనమ్..... 657
106. తీర్థాదీనాం చాతుర్విధ్యాది నిరూపణమ్..... 661
107. పరిచయం – డా॥ వెల్మకన్నె హనుమాన్ శర్మ 675
108. పరిచయం – కొరిడె విశ్వనాథశర్మ 678
అనుబంధము : గౌతమీ దర్శనము – గోదావరి ప్రదక్షిణము

సమర్పణము

ధర్మపురి మరియు మంత్రపురి ప్రజలకు
మరియు గౌతమీతీరవాసులైన వారికందరికి
సదా రక్షణ
కరుణ మరియు అనుగ్రహము ప్రసాదిస్తున్న

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి

మరియు

మంత్రపురి శ్రీ గౌతమేశ్వరస్వామి వారికి

భక్తితో సమర్పణము

ప్రకాశకీయం
పరమ పవిత్ర గాధ

"చతుస్సాగర పర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు" అని ప్రవర చెప్పే విశాల భావనా ప్రపంచంలో మునిగితేలే సంస్కృతి మనది. ఈ సంస్కృతి మనకు అందుటకు వేద వాంఙ్మయము ఉపనిషత్సారము, పురాణేతిహాసాల ప్రభావము, అలాంటి వేదాలు వేదాంగములైన అష్టాదశ పురాణాలు వాటిలో ప్రథమ పురాణం బ్రహ్మపురాణం. సుమారుగా **176** అధ్యాయాలు మనకు ఎన్నో తీర్థక్షేత్రాల మహత్మ్యాలను ఋషి ముని పరంపరల సంస్కృతిని అందిస్తుంది. అందులో **106** అధ్యాయాలు గౌతమీ మహత్మ్యము. వేదవ్యాస విరచితమై సంస్కృతంలో ఉన్న గౌతమీ మహత్మ్య రసప్రవాహధారల మాధుర్యాన్ని ఆంధ్రీకరింపచేసి తెలుగువారందరూ గ్రోలే విధంగా అందించాలనే సత్సంకల్పముతో మాన్యులు, ఋషితుల్యులు, సార్థక నామధేయులు శ్రీ గట్టు నారాయణ గురూజీ గారు భావించి సమర్థులైన కోవిదులచే బ్రహ్మపురాణాంతర్గత గౌతమీ మాహాత్మ్యము ఆంధ్రీకరించే అనువాద యజ్ఞం చేయాలని సంకల్పించారు. ఇట్టి మహత్కార్య భారం కీ॥శే॥ బ్రహ్మశ్రీ వెల్మకన్నె హన్మాన్ శర్మ మరియు బ్రహ్మశ్రీ కొరిడె విశ్వనాథశర్మ ఋత్విక్వరేణ్యుల భుజస్కంధాలపై మోపిరి.

ఆ జంటకవులిద్దరు "గౌతమీ మాహాత్మ్యము" **106** అధ్యాయాల్లో బ్రహ్మపురాణంలోని అనేకానేక ఋషిముని ఆశ్రమాల పరిచయం. పురాణ, పుణ్యపురుషుల పేర్లు వారివారి వంశానుక్రమ చరిత్రలను మరియు పవిత్రతను చక్కని క్రమంలో అనువదించారు. కవికి స్వేచ్ఛ ఉంటుంది, కాని అనువాదకునికి ఆ స్వేచ్ఛ ఉండదు. మూల విధేయుడుగా ఉంటూ శైలీభావం చెడకుండా సారాన్ని ఒక చట్రానికి లోబడి పంచాలి. ఐనను జంటకవులు శ్రమకోర్చి స్వీయకృతి అన్నట్లుగా అనువదించారు. ఇది వారి పాండిత్య ప్రకర్షకు దర్పణంగా భావిస్తున్నాము.

గౌతమీ ఎంత పవిత్రమైనదో అంత గొప్ప పవిత్ర పదసౌందర్యంతో వివరించడం వల్ల ఈ గ్రంథపఠనం విషయావగాహనతో పాటు పారమార్థిక భావప్రాప్తి కలిగించి ఒక దివ్యానుభూతిని కల్గిస్తుంది. తరింపచేస్తుంది.

గౌతమీ (గోదావరీ) పరిక్రమణ వల్ల నదీ జన్మస్థలం నుండి సాగర సంగమం వరకు ఇరువైపులా ప్రదక్షిణం చేయుటతో ఒక అద్భుత అనుభూతిని పొందుతాం. కాని అక్షర రూపంలో ఉన్న ఈ గౌతమీమహత్మ్యం గ్రంథపఠనం వల్ల పరిక్రమణ చేయలేనివారు కూడా చక్కని అనుభూతితో పాటు ఆధ్యాత్మిక, ధార్మిక, భావంతో తరిస్తారు.

నది చైతన్యరూపం, ప్రేరణకు ప్రతిరూపం. నది సజీవం, గోదావరి జీవనది, సామాజిక, ఆర్థిక, భౌగోళిక, ప్రపంచ గమన నిర్ణేత, ప్రాణదాత నది. మన సంస్కృతిలో నదిని దేవతగా పూజించే సంప్రదాయంకలదు. జీవచైతన్యానికి, ప్రాణికోటికి జీవనాధార పోషకాలు నదులు. గౌతమీ నది పరమోత్కృష్టమైన పవిత్రమైన బ్రహ్మగిరి సానువుల్లో పుట్టి, ఎన్నో తీర్థక్షేత్రాలు పునీతం చేస్తూ మా మంథనిని కూడా తన స్పర్శచే పవిత్రం చేస్తుంది. "వింధ్యాద్రి దక్షిణ ప్రాంతే విలసత్ గౌతమీ తటే' మంత్రకూటం సహస్రానాం లింగానాం స్థానముత్తమం" అన్న ఆర్యోక్తిలో గౌతమికి సహస్రలింగ స్థానమైన మంథనికి ఉన్న బంధం పురాణకాలం నాడే కీర్తించబడింది. గౌతమాశ్రమ స్థాపనకు నెలవైనదిగా మంత్ర కూటంగా పవిత్రతను చాటుకుంది. అలాగే "కుండస్య పశ్చిమే భాగే యోజనః త్రితయాంతరే, మంత్రకూట ఇతిఖ్యాతో మునీనాం ఆశ్రమో భవేత్" అని స్కందపురాణంలోని వర్ణన.

గౌతమీ (గోదావరి), ప్రణహిత, సరస్వతి త్రివేణి సంగమ స్థానమైన కాళేశ్వర పుణ్యక్షేత్రానికి పశ్చిమాన మూడు యోజనాల దూరంలో మునుల, ఋషుల ఆశ్రమాలతో నిత్యాగ్ని హోత్రాలతో వేదగోష్ఠులతో వెలసిన మంత్రకూటమే మన మంత్రపురి, అదే నేటి మన మంథని.

గౌతముడు గోదావరీతీరంలో పుష్కరపురమనే ఆశ్రమాన్ని ఏర్పరిచినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఆ ఆశ్రమమే క్రమంగా మంత్రకూటమనే అగ్రహారంగా మంథనిగా పరిణామం చెందింది.

ఇలాంటి పవిత్ర మంథనిలో నేడు "సేవాసద్భావాత్ సంతోషః" అనే ఋషివాక్కుల ప్రేరణతో సమాజ సేవకు కంకణం కట్టుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ మా సీతారామసేవాసదన్. నేటి సమాజానికి అవసరమైన విద్య, వైద్య, పర్యావరణ, ఆధ్యాత్మిక ధార్మిక క్రతువుల్లో నేనున్నానని సహాయ సహకారాలు అందిస్తూ ఆర్తులను, వృద్ధులను, అనాధలనెందరినో ఆదుకుంటున్నది. అంతియేకాక అంతిమ సంస్కారంలో, పితృకార్యఉత్తర క్రియల్లో ఒకటనే కాక పోడషకర్మలకు చేయూతనిస్తూ మన సంస్కృతి, భాష, ఆచార సాంప్రదాయాల పరిరక్షణ సదనంగా వెలుగొందుచున్నది. అందులో భాగమే వేదవాఙ్మయ సారాన్ని భావితరాలకు అందించాలని క్రాంతదర్శులను ప్రోత్సహించి, సన్మానించి వారు రచించిన, అనువదించిన, ఎన్నో గ్రంథాలను సేకరించడం, పరిష్కరించడం, పరిరక్షించడం, ముద్రించడం చేస్తూ మన సారస్వత పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానం కల్పింపచేసి మనిషిలో మాధవుణ్ణి చూసే ప్రయత్నం చేస్తుంది.

ఇట్టి బృహత్ యజ్ఞానికి కర్త, కర్మ, క్రియ అన్నీ నారాయణ గురూజీ గారే. వారి ప్రేరణ, మార్గదర్శనంలో మా సీతారామసేవాసదనం ఈ గౌతమీ మహత్మ్యం ఆంధ్రీకరణకు కంకణం కట్టుకున్నాం. బ్రహ్మ, నారద సంవాద రూపంలో ఎన్నో ధర్మ సూక్ష్మాలను ప్రబోధించి మానవుడు పురుషార్ధ సాధనా మార్గంలో పునీతుడయ్యే విధంగా ఈ గ్రంథానువాదం జరిగినది. నాటి ఆధ్యాత్మిక, ధార్మిక పథం నేటి సామాజిక పథ నిర్దేశమని, ఆ మార్గంలో నడిపించే మార్గదర్శిగా ఈ గౌతమీమాహాత్మ్య పఠనం ఉపయుక్తం కాగలదు. మనిషిగా ఏది చేస్తే జన్మసార్ధకత చెంది పదితరాలకు ఆదర్శమౌతుందో ఆ మానవజన్మ సాఫల్యతకు అవసరమైన ఎన్నో మార్గాలను గౌతమీమాహాత్మ్యంలో వివరించినారు. ఈ గ్రంధపఠనం పుష్కరస్నాన ఫలాన్ని ఇస్తుంది. రాబోయే పుష్కరాల సమయంలో ఈ గోదావరీ పుష్కర తీర్థాలన్నింటిలో స్నానమాచరిస్తే ఎంతఫలమో ఈ గ్రంధపఠనం వల్ల అంతఫలం అందుతుందని మా భావన.

'ఓం తత్ సత్'

తేది : **25-8-2014**

మీ సేవలో

శ్రీ కె.వి.ఎల్.ఎన్. హరిబాబు
అధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్,
మంథని.

సువర్ణ లక్ష్మణరావు
శాశ్వత గౌరవాధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్,
మంథని.

పురాణ ప్రామాణ్యం

వేదములు అపౌరుషేయములు అనగా పురుష ప్రయత్నము లేనివి అతీంద్రియ విషయములను తెలుపునవి అనగా ఇంద్రియ గోచరములు కాని ఎన్నో విషయముల విజ్ఞానమును మనకు కలిగించునవి. వేదములు అనంతములు "అనంతావైవేదాః" అని యజుర్వేదము తెలుపుచున్నది ఆ వేదమునగల ఎన్నో విషయములను అనేక స్థలములయందు వెదజల్లబడిన విషయములను క్రోడీకరించి ఒకచోటకు చేయబడిన విషయములే పురాణములు. వేదమున అనేక గాధలు గలవు. విశ్వరూపోవైత్వాష్ట్రుః పురోహిత, ఇత్యాదులు వైతరేయ ఆరణ్యకమున హరిశ్చంద్రోపాఖ్యాము మొదలగునవి. ఒక విధముగా చూచిన పురాణములు గూడా అపౌరుషేయములే. ఛాందోగ్యోపనిషత్ సప్తమ అధ్యాయమున అధీహి భగవవోపససాద సనత్కుమారం నారదుః తగ్ంహోవాచ అని ప్రారంభిస్తాడు. నారదుడు సనత్కుమారుడిని ఆశ్రయించి నాకు ఉపదేశము చేయమనగా సనత్కుమారుడంటాడు. నారదా! నీవు ఏమి చదివినావో నాకు చెప్పు ఆపైభాగం నీకు ఉపదేశిస్తానంటాడు. అప్పుడు నారదుడు నేను ఋగ్వేద యజుర్వేద అధర్వణం చతుర్థం ఇతిహాసపురాణం పంచమం వేదానాంవేదం అని అంటాడు. నాలుగు వేదములను చదివినాను. పంచమ వేదమైన పురాణమును గూడా చదివినానంటాడు ఎన్ని చదివినా నేను మంత్రవిత్తునే అయినాను కాని ఆత్మవిత్తును కాలేదు. కేవలం శబ్ధార్థములనే తెలుసుకొన్నాను కాని ఆత్మ జ్ఞానము కలుగలేదని అప్పుడంటాడు సనత్కుమారుడు నీవు చదివిన పురాణములను వేదశబ్దములను బ్రహ్మ బుద్ధ్యా ఉపాసించు

"నామహో ఋగ్వేదోయజుర్వేద ఇత్యాదినామైవేతత్। నామోపాస్వ బ్రహ్మేతిబ్రహ్మబుద్ధ్యా। యథా ప్రతిమాం విష్ణు బుద్ధ్యోపాస్తేతద్వత్॥ (శంకర భాష్యం) ప్రతిమయందు విష్ణు బుద్ధిచేత ఉపాసించినట్టుల అని అనగా వేదముయందు ఇతిహాసపురాణములుగలవని పురాణములను బ్రహ్మబుద్ధ్యా ఉపాసించవలెనని అనగా వాటి పరమతాత్పర్యము అద్వితీయ ఆత్మస్వరూప ప్రతిపాదననే అని తెలియచున్నది.

యజుర్వేద ఆరణ్యకమున ద్వితీయప్రశ్న **10** అనువాకము పంచవాపతేమహాయజ్ఞాః అని పంచమహాయజ్ఞములను వివరిస్తూ దేవయజ్ఞ పితృయజ్ఞ భూతయజ్ఞ మనుష్యయజ్ఞ బ్రహ్మయజ్ఞములని తెలుపుతూ ఎవరు బ్రహ్మయజ్ఞమున వేదపూర్వకముగా "యబ్రహ్మణానీతి హాసాన్పురాణాని॥ ఎవరు పురాణములను చదువుతారో వాటి ద్వారా దేవతలను తృప్తిపరుస్తారో దేవతలు సంతోషించి వారికి తపేనం తృప్తా ఆయుషాతేజసావర్చసా శ్రియాయశసో బ్రహ్మవర్చసేనాన్నాద్యేనచ తర్పయంతి॥ (యజుఃఆరణ్యకం)

ఆయస్సు తేజస్సు వర్చస్సు ధనము కీర్తి బ్రహ్మవర్చస్సు గూడా ప్రసాదించి తృప్తులను చేస్తారు అని వేదములయందే పురాణములు గలవని అవిపంచమ వేదములని తెలుపుచున్నవి. అందుకొరకే ఇతిహాసపురాణాభ్యాం వేదార్థముపబృంహాయేత్ ఇతిహాస పురాణములు తెలియక కేవలవేదమును వ్యాఖ్యానించేవాడిని చూచి వేదమాత భాదపడుతుందట. వీడేక్కడ నన్ను చంపుతాడోయని అనగా దుర్వాఖ్య చేస్తాడోయని వేదములయందు గంగాది శబ్దములు గౌతమాది ఋషులనామములు గలవు కనుక. వ్యక్తి పుట్టిన పిమ్మట పేరుపెట్టినట్టుగా గంగాదులు గౌతమాదులు పుట్టిన పిమ్మట వేదం వ్రాయబడినదా? అనగా వేద శబ్దము నిత్యము. ఆ శబ్దము నుండే సర్వఘటనలు జరుగుచున్నవి. "అతఃప్రభవాత్॥ **1-3-28** బ్రహ్మసూత్రం) అతపేవహి వైదికాత్ శబ్దాత్ దేవాదికం జగత్ ప్రభవతి) దేవతల స్వరూపమును నదుల స్వరూప మాహాత్మ్యములను తెలుసుకోవడానికి ఇతిహాస పురాణములను సాధనగా గ్రహించాలి అంటారు భగవత్పాదులు అవివేదమూలకములే కనుక. "ఇతిహాస పురాణమపి వ్యాఖ్యాతేనమార్గణ సంభవన్మంత్రార్థ వాదమూలత్వాత్ ప్రభవతి దేవతా విగ్రహాది సాధయితుమ్ ప్రత్యక్షాదిమూలమపిసంభవతి, ప్రత్యక్షాదులు గూడా ఇతిహాసపురాణములకు మూలం కావచ్చును.

తథాచ వ్యాసాదయో యోదేవతాదిభిః ప్రత్యక్షం వ్యవహరంతీతి, స్మర్యతే పురాణములు వ్యాసాది మహర్షులు ప్రత్యక్షంగా

దేవతలతో వ్యవహరించినారని చెప్పుచున్నవి. ఇట్టి విషయములు పురాణముల ద్వారానే గ్రహించాలి (దేవతాధికరణం బ్ర.సూ.శంభా)

18 పురాణములలో బ్రహ్మపురాణము ఇది బ్రహ్మనారదసంవాదాత్మకమైనది. ఈ మహాపురాణమున రామాయణ మహామాలారత్నం ఆంజనేయులవలె భాసించుచున్నది. బ్రహ్మమహాపురాణమాలా రత్నముగా గౌతమీమహాత్మ్యము ప్రకాశించుచున్నది. ఈ ప్రకరణమున ప్రధానముగా గోదావరీ మహానదీ ప్రాదుర్భావ సుందర గమనాదులను ఆ మహానదీ చుంబిత మహాక్షేత్రములను వర్ణించిపబడినవి. కావేరీతల్లీ నిశ్శబ్దముగా అంతర్లీన సవ్వడి కలిగినట్టిది. గంగామహానదీ మేఘ గంభీర ధ్వనులచేతరాజు గాంభీర్యమును కలిగి రాచకన్యననుపించుకొనుచున్నది. దేహము విడిచిన వారికి ముక్తిని నిచ్చుచున్నది. చచ్చినవారికి ముక్తినీయునది.

శ్రీ గోదావరియో! ఆకలితో అలమడిస్తున్న దీనజనులకు ఆకలిచావులు లేకుండా చేయుటకు

జిలుగు సంధ్యారాగ చీనాంబరముగట్టి

కుసుమ గర్భముగ గీల్కొప్పుదుఱిమి

కస్తూరిమొడచిన గంధసారమలంది

ముత్యాల తాటంకముటు ధరించి

సీమంత పథమున జేర్చుక్కు సవరించి

కురులపై జిన్ని పూగుస్తరించి

శ్రీపాదమున హేమనూపురంబును దాల్చి

కటిమీద వ్రజ్రాల కమరునిల్పి

అన్నపూర్ణ విశాలాక్షి యనెడుపేళ్ళన్

గాశికామధ్య శృంగాటకములయందు

విశ్వపతిదేవి మధ్యాహ్నవేళ్ళబెట్టు

నమృతపాయస దివ్యాన్నమను దినంబు

కాశీక్షేత్రవు అన్నపూర్ణాదేవి వొలె బిడ్డలకు కడుపార అన్నం పెట్టడానికి జ్ఞాన బిక్ష వేయడానికి

ఉ॥ వేనలిపాటపాటనరవెంట్రుకతో దిలతండులాన్వయ

శ్రీనటియింపగైసడలి వ్రేకనిచన్నులు పాలవంకలై

కౌనసియార్ప వాలుదెలికన్నులు కల్కితనంబు వీడ్కొనన్

మానిని హస్తమూది యొక మంజుల భాషిణి వచ్చెవీధికిన్ ।

పవిత్రమైన గంగా, సగరులనుద్ధరించుటకు ఆ వంశస్థుల తపము కారణమైనది.

కాని శివజటాజూటమునుండి భూలోక వీధులలో గలగలా మాట్లాడుతూ వచ్చిన ఈ బ్రాహ్మణ ముతైదువ రాకకు కారణం మొదలుగా భగవతీ పార్వతీదేవి ఆమె కుమారులు నిర్విఘ్నకారకుడు గణేశుడు విజయప్రదాత కుమారస్వామి.

అథవాబ్రహ్మణైఃపుణ్యైః తపోభిః హతకల్మషైః
దైర్వాజటాస్థితా గంగా ప్రార్థితా భువమాప్నుయాత్
లోకాస్సమస్తా స్సుఖినోభవంతు అంటూ స్వఅపేక్షారహితులైన బ్రాహ్మణుల పుణ్యమే కారణం.

ఋషులచే సేవింపబడిన నదులను తీర్థమంటారు "ఋషిజుష్టమిదంతీర్థం" తీర్థములు నాలుగు విధములు 1. దైవములు, 2. ఆసురములు, 3. ఆర్షములు, 4. మానుషములు. ఇవికాక ఎచ్చట సత్కర్మలు జరుగునో ఆ భూమి గూడా తీర్థమే అని అంటాడు బ్రహ్మదేవుడు నారదుడితో.

జాంబవే భారతం తీర్థం తీర్థ త్రైలోక్య విశ్రుతమ్

కర్మభూమిర్యతః పుత్ర తస్మాత్తీర్థం తదుచ్యతే॥ గ్రో, మా, అ అధ్యా కర్మభూమి అయిన ఈ భారతదేశమంతా ఒక తీర్థమే. మానుష ఆర్షములకంటే శ్రేష్ఠమైనది ఆసుర తీర్థమన్నారు. 91 అధ్యాయమున చెప్పబడిన దేవాగమతీర్థము మంథినియే అయినప్పుడు ఇదియే ఆసురతీర్థముగూడా కావచ్చును. సామాన్యముగా గౌతమీ మహాత్మ్యమున ఎన్నియో రసవత్తరమైన స్తోత్రములు గలవు.

61 అధ్యాయము ఆపస్తంబ తీర్థము దానిలో శ్రీఆపస్తంబులవారు చేసిన శ్రీ గోదావరీ తీరస్థ సోమనాథ స్తోత్రము ఎంతో సుందరమైనది జ్ఞానప్రదమైనది 9 శ్లోకములచు అలరారుచున్నది

కాష్ఠేషు వహ్నిః కుసుమేఘుగంధః

బీజేషు వృక్షాది దృషత్సుహేమ

భూతేషు సర్వేషు తథాస్తియోవై

తంసోమనాథం శరణం వ్రజామి

106 అధ్యాయమున ఒకస్వారస్యమైన కథగలదు అది తప్పక స్మరింపవలెను. గౌరీ గణేశ సంవాదము. ఉమాదేవి అంటుంది. గణేశ! శివుడెక్కడ ఉంటాడో అక్కడ దేవతలు వేదములు ఋషులు పితరులు మనవులు అచ్చట ఉందురు. శివుడేమో గోదావరియందు రక్తుడై ఉన్నాడు. గంగతో శివుడిని వేరుచేయవలయయననగా గణేశుడంటాడు. అమ్మా పూర్వము గౌతముడు తపస్సు చేయగా ప్రసన్నుడైన శివుడు వరముకోరుమనగా జటాసహితమైన గోదావరినియ్యమన్నాడు. అప్పుడు శివుడన్నాడు. పరోపకారార్థమే నీవు కోరినావు కాని నీకొరకేమైనా కోరు కొమ్మనగా

యావత్సాగరగాదేవీ నిసృష్టా బ్రహ్మణోగిరేః

సర్వత్ర సర్వదా తస్యాం స్థాతవ్యం వృషభధ్వజ

ఎంత వరకు గోదావరి బ్రహ్మగిరి మొదలుకొని సముద్రమును కలుస్తుందో అంతవరకు అన్ని స్థలములయందు ఎల్లప్పుడు నీవుండాలి సృష్టిలోని ఎన్ని తీర్థములు ఫలమీయగలవో ఆ ఫలములన్ని ఇచ్చట సేవించిన వారికి కలగాలి

అనగా తండ్రిగారు గౌతమా! అంతేగాదు. సృష్టిలోని దానములన్ని చేసిన పుణ్యము కలుగునో ఆ పుణ్యఫలమును గూడా ఇచ్చుచున్నానన్నారు. కనుక అమ్మా! కోనిర్తవయితుం శక్తస్తమంబ! కరుణోదధిం కరుణాసముద్రుడైన తండ్రిగారిని ఎవరు నివారించగలరు?

కాని తల్లి ఒక్కటి మాత్రం చేయగలను. మనుష్యుల విష్ణు పాశములచేత బంధింపబడి

"వినిబద్ధా నగచ్ఛంతిగోదామప్యంతికస్థితాం

ననమంతి శివం దేవంనస్మరంతిస్తువంతిన॥

తథా మాతః కరిష్యామితవసంతోష హేతవే॥

గోదావరీ అత్యంత సమీపములో ఉన్నప్పటికి అచ్చట స్నానము చేయరు. శివుడిని దర్శించరు గోదావరీ శివస్తుతులు చేయరు చివరకు అక్కడ ఉండి గూడా అయ్యో! వెళ్ళకపోతిమే అని స్మరణగూడా చేయరు ఆ విధముగా నీకు సంతోషం కలగడానికి చేస్తాను.

తముపాస్యప్రవర్తతే అధోవిష్ణుమనాదృత్యగౌతమీంయాంతి భక్తితః ఎవరైతే గణపతిని పూజించి గోదావరికి వెళ్ళుచున్నాడో వారు ఫలితమును పొందుచున్నారు. సామాన్యంగా గోదావరికి వెళ్ళేప్పుడు ఒక గణపతి ఉంటాడు. ఆయనను దర్శించి కాని గోదావరీ స్నాన సంకల్పాదులు చేయరాదు.

గంగా గోదావరులు శుద్ధి కర్మయందు సమానమైన శక్తిగలవని విద్యారణ్యులు ధ్యానదీప ప్రకరణమున సంవాది భ్రమదృష్టాంతముగా

గోదావర్యుదకం గంగోదకం మత్వావిశుద్ధయే

సంప్రోక్ష్య శుద్ధిమాప్నోతి సంవాది భ్రమోమతః॥

సంవాది భ్రమయనగా లాభము = అనగా ప్రయోజనముకల భ్రమ = ఒకడు = నేను శుద్ధుడిని కావాలి కనుక నాకు గంగా కావాలి అని అక్కడ ఉన్న గోదావరి పాత్ర గంగాపాత్ర రెంటిలో గంగయని గోదావరీ జలమును స్వీకరించినాడు. అయినా అతడు శుద్ధుడైనాడు. ఇచ్చట గంగయని గోదావరిని స్వీకరించడం భ్రమయే కాని, గోదావర్యుదకము గూడా శుద్ధికి కారణమగుచున్నవని వేదములు తెలుపుచున్నవి కనుక గోదావరీ జలప్రోక్షణము వల్ల గూడా శుద్ధి జరుగుచున్నది.

కాలము అక్షయ్యమైనది అని చెపుతూ వేదం న దీవ ప్రభవాత్కాచిత్ । అక్షయ్యా - త్స్యందతేయథా। ఇచ్చట విద్యారణ్యం ప్రభవతి ఉత్పద్యతే జలమస్మాదితి గోదావర్యాద్యుత్పత్తి ప్రదేశః। సచనిరంతర ప్రవహతి (యజుఃఆరోణ్యకం **1-1-1**) శ్రీ విద్యారణ్యస్వాములవారు అవకాశం వచ్చినప్పుడల్లా గోదావరిని స్మరించినారు.

శ్రీ వాల్మీకులవారు గోదావరి స్నానమునకు వెళ్ళిన రామలక్ష్మణ సీతామహాసాధ్వీలను చూచి నందీశ్వరుడు వెంటరాగా గోదావరీ స్నానములకు వచ్చిన పార్వతీ పరమేశ్వరులవలెయని భావించినారు.

మా ముద్దుల ముద్దుబాలంభట్టు : పాటిగొని గౌతమిన ముగ్గురు, ప్రతిదినంబున జింకమాడుచు, ఆటపాటలజానకీ సతినైన, నెమ్మది నూరడింపుచు అని రోజు గోదావరీ స్నానము చేయించినాడు. ఇట్టి పవిత్రమైన గోదావరీ గౌతమీ మాహాత్మ్యమును బ్రహ్మపురాణమున నుండి అనువదింపచేసినవారు గోదావరీ ప్రదక్షణమును చేసి అపరగౌతమ మహార్షులు అలనాటి గౌతములవలె క్షుధార్తులైన వృద్ధాదులకు అన్నమును ఆ ప్రాంతమున ఎవ్వరికి నీరు కావలెనన్న గౌతమీ గంగను

అందించుచున్నవారును జ్ఞానగోదావరీ ప్రవాహమును వేయుచున్న సుజనులును శ్రీరాధాకృష్ణ లలితామందిర సంస్థాపకులును అయిన శ్రీనారాయణ గురూజీ గారలు వారలు. గోదావరీ పవిత్ర జలపానజనిత పవిత్ర జిహ్వాబుద్ధులును శ్రీ లక్ష్మీనృసింహకృపా కటాక్ష వీక్షణోద్బుద్ధమతులును బ్రహ్మశ్రీ ద్వయము శ్రీ వెల్మకంటే హనుమచ్ఛర్మ కొరిడె విశ్వనాథశర్మలు వారలు అనువాదకర్తలు.

వేదమాతయొక్క ఈ శాసనమును పవిత్ర గోదావర్యాదినదులయందు స్నానము చేయువారు ఎవ్వరుగూడా మరువరాదు. "ననిష్ఠీవేత్ నీటిలో ఉమ్మివేయకండి! నాప్సుమూత్రపురీషంకుర్యాత్ నీటిలో అనగా నద్యాదులయందు మలమూత్రములు చేయకండి" (యజు ఆరణ్యకం)

కాలుసేయాడు కాలంబె, కదలవలయు
తీర్థయాత్రకు దేహమస్థిరముగాన
పోయిసేవింప లేకున్న పుణ్యతీర్థ
మహిమ వినుటయు నఖిలకల్మష హరంబు
యమునా సవ్వడి ఆలపన
గోదావరీ సవ్వడి కీర్తన
గంగా సవ్వడి స్వరకల్పన

ఈ నానాఖ్యన సమలంకృత మహాత్మ్య పఠన శ్రవణములు, యమధర్మరాజ మహిషగ్రైవేయ కంఠారవ శ్రవణ రాహిత్యములు. ఈ గ్రంథ ముద్రాపణ మూలకమున ఎంతోమందికి తచ్చింతన కలిగించి దానిలో నన్కొకరేణువును చేసిన శ్రీ నారాయణకాక గారికి నమోవాకములు.

ఇతి

తేది : 26-8-2014

మంగళంపల్లి వేణుగోపాలశర్మ

వాస్తవికత - గౌతమి

గౌతమీ మాహాత్మ్య తెలుగు (ఆంధ్రా) అనువాదము తెలుగువారి అదృష్టం. వారు చేసుకున్న, చేసుకోబోయే పుణ్యం. గంగానది పరమ పావనమైనది. పూజ్యమైనది. దీని ప్రభావము చేతనే (తలచినంతనే) మనస్సులో నుండు కార్యము సిద్ధించును. నేటికినీ దీని మాహాత్మ్యము చెప్పుటకు ఎవ్వరికీ సాధ్యము కాదు. వాస్తవముగా ఈ గంగానది "పరబ్రహ్మమే" అన్నింటిలోకి ఉత్తమమైన తీర్థము. అదియును గాక (ఇది) దీనిని గూర్చి నారదుడు అడుగగా బ్రహ్మయొక్క వాగ్ధారామృతములచే గంగానది యొక్క గుణ కీర్తనము గావించబడినది.

ఆపదలు ఎదురైనప్పుడు ప్రజలకు నేనున్నానంటూ అనేక అవతారాలెత్తినాడు, ఆదుకున్నాడు ఆపద్భాంధవుడైన నారాయణుడు. అలాగే ఈ గురూజీ కూడా సార్థక నామధేయుడు. ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, అందరితో ఆదరణగా మెలుగుతూ, అండగా నిలుస్తూ బాధలో కృంగిపోయే ఎందరికో చేయూతనిస్తూ, ధైర్యాన్ని పోస్తూ, వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపంచే 'శక్తి'యే ఈ గురూజీ (గట్టు నారాయణగారు.)

అందరమూ గోదావరికి వెళ్తాము, మునకలు వేస్తాము, స్నానము చేస్తామూ, హమ్మయ్య! పుణ్యం వచ్చిందని సంతసిస్తాము. కాని మహానుభావుల మహాపురుషుల ఆలోచనా రీతే వేరు. వీరిది నిస్వార్థమైన కల్మషం లేని (గౌతమిలాగా) మనస్తత్త్వం. నలుగురూ ఉపయోగం పొందాలనే సదుద్ధ్యేశ్యం. ఒక జలస్నానము చేతనే కాక (అక్షరము అనగా నాశం లేనిదని అర్థం) అక్షర స్నానముతో కూడా అందరినీ పునీతులను చేయాలనే తపన, సంకల్పం గొప్పది. ఆ సంకల్ప ఫలితమే ఈ గౌతమీ మాహాత్మ్య తెలుగు అనువాదము. అవకాశమును వెతుక్కుంటూ వెళ్తారు అందరూ, కానీ అవకాశమే (Opportunity) ఈయన, ఆలోచిస్తూ కూర్చుంటారు అందరూ, ఆలోచనలకు రూపం ఇస్తారు ఈయన (గురూజీ) గట్టునారాయణ గారికి (గౌతమీ) గోదావరి ప్రదక్షణము చేస్తున్న సందర్భములో అనిపించినదట. సంస్కృతములో ఉన్న గౌతమీ మాహాత్మ్యము అందరికీ అందుబాటులోకి వచ్చేలాగా, మరి అందరూ దానిని జలరూపములోనే కాక 'అక్షర' రూపంలో కూడా పానము చేయగల్గడానికి అనువుగా చేయాలని భావించి ఆ బృహత్కార్యమును డా॥ వెల్మకన్నె హన్మాన్‌శర్మగారికి, కొరిడె విశ్వనాధ శర్మ గారికి (X) అప్పగించినారు. గురూజీ గారి ఆ ఆలోచనలకు అనువాద రూపంలో ప్రాణం పోసారు వీరిరువురు. వారి సంకల్పబలమునకు వీరిరువురు (శర్మగార్లు) గౌతమికి కార్య "రూపమును" తెలుగు అనే "గుణము"లనివ్వడము వలన ఇప్పుడు ఈ "గౌతమీ మాహాత్మ్య (తెలుగు) ఆంధ్రానువాదము" మనముందకు ఇదిగో! అందరూ సేవించే లాగా పుస్తక రూపంలో సాక్షాత్కరించినది. నదీ తీరంలోనే కాక ఎక్కడ వుండైనా ఈ జలపానం గావించవచ్చు. స్నాన, దాన జప తపాదులు చేయవచ్చు. అదీ దీనిలోని మాధుర్యం.

వెల్మకన్నె వంశోద్భవుడు, వెల్మకన్నె కులశ్రేష్ఠుడు అంతేగాక గౌతమీ మాహాత్మ్య అనువాదమును తెలుగులో చేసి ప్రతి ఒక్కరిలో నిలిచిపోయే మహానుభావుడు. మహామనిషి. తమ గురించి గోరంత విషయాన్ని కొండంత చెప్పే ఈ రోజుల్లో కొండంత విషయాన్ని గోరంతగా కూడా చెప్పుకోని వ్యక్తిత్వం ఈ హన్మాన్‌శర్మ గారు మా నాన్నగారిది.

వీరి జననం :- 5-5-1950 **పరమాత్మలో వీరి లీనం :- 3-6-2012**

ఈ సందర్భములో కొన్ని విషయాలు మీ ముందుంచుతాను. వీరు పుట్టినది లింగంపల్లి. కుగ్రామం, (వేములవాడకు 8, 10 కి.మీ. దూరంలో ఉన్నది) వీరు వృత్తి రీత్యా గోదావరీ తీరములో నున్న ధర్మపురిలో గోదావరి, నృసింహుల సన్నిధిలో తన జీవితమంతా గడిపారు. గోదావరి పుష్కర సమయములో అనగా 12 సం॥ల ముందు "సింహస్థ మాహాత్మ్యము" అను గోదావరి పుష్కర గొప్పతనాన్ని తెల్పు పుస్తకాన్ని తెలుగులోకి అనువదించి, అచ్చువేయించినారు. పిదప రిటైర్డ్ అయిన తర్వాత విశ్రాంత జీవితము కరీంనగరమునకు వచ్చిరి. మనసా, వాచా, కర్మణా గోదావరీ తీరములో ఉండడము వల్లనేమో, గోదావరి నుండి దూరమయ్యాక కూడా "ఈ గౌతమీ మహాత్మ్యము" అనే తెలుగు అనువాద రూపములో ఆయన కడకు

వచ్చి ఆయన వెంటనే యున్నది గోదావరి. ఆ గౌతమీ రసప్రవాహధారల మాధుర్యము ఈ అనువాద రూపంలో ఆస్వాదించుచూనే ఉన్నారు. ఇంతేగాక ఈ అనువాదము మొదలిడిన రోజుల్లో కాకతాళీయముగానే నాసిక్, త్ర్యంబకము దర్శించడము జరిగినది. అక్కడ నాన్నగారు ఎంతో భయంకరమైన దారులను, కష్టతరమైన ప్రదేశాలను దాటుతూ ఎంతో ఉత్సాహముతో తన వయస్సుకు మించిన దుర్భేధ్యమైన ఎత్తు వంతలను దాటుతూ రాళ్ళ రప్పల మీదుగా వెళ్ళి, దుర్లభమైన గోదావరి జన్మస్థలాన్ని దర్శించినారు. ఇది కూడా ఆయన నిశ్చలమైన 'భక్తి'కి నిదర్శనమే.

మరొక ఉత్సుకత విషయమేమన ధర్మపురిలోని నృసింహుడు కూడా ఆయన్ని తన నుండి దూరం కానివ్వలేదు. (ఆయనకు దూరం కాలేదు.) ఏలయనగా తొగుట స్వామి వారి అధ్వర్యంలో జరిగిన "భాగవత శ్రీదరీయ వ్యాఖ్య" అనువాదముతో సప్తమ స్కంధము లభించినది. అది నరసింహుడి ఘట్టం. ప్రహ్లాదుని (భక్తుడి) కొరకెలాగైతే నరసింహుడు వచ్చినాడో, ఇక్కడ కూడా ఈ భక్తుడి వద్దకు (హన్మాన్‌శర్మ గారి కొరకై) నరసింహుడు కూడా వెతుక్కుంటూ వచ్చినాడని అనిపించుచున్నది. ఎక్కడైనా భగవంతుని వద్దకు భక్తుడు వెళ్తాడు. కాని ఈ భక్తుడి దగ్గరకు ఈ దేవతలు (నరసింహస్వామి, గోదావరి పుస్తక అనువాద రూపంలో) వచ్చి తన భక్తులను దూరంగా ఉండడం సాధ్యం కాదని మరొక్కసారి ఆ భగవంతుడు నిరూపించుకున్నాడు.

మా (శర్మగారి) గృహము ధర్మపురి శివాలయమునకు ఎదురుగా ఉండెడిది. రోజూ ఆ శివుని ఆశీర్వచనము లేకుండా ఎక్కడికి వెళ్ళేవారు కారు. అందువల్లనేమో శంకరుడు లింగ పురాణ అనువాదరూపంలో ఈయన వెంటే ఉన్నాడని చెప్పడంలో ఏ మాత్రం సంశయం లేదు.

ఎవరైనా ముసలి తనాన్ని, మరణాన్ని తలచుకుంటూ భయపడుతూ బ్రతుకుతుంటారు. చివరకు దేవతలు కూడా జరామరణాలు రాకుండ అమృతపానం కావించారు. ప్రతి ఒక్కరూ ముసలి తనము రానీకు తండ్రీ! అనాయాస మరణం నిమ్ము తండ్రీ! అని కోరుతూ ఉంటారు. కాని కోరకుండానే ముసలి తనము లేకుండగ, అనాయాస మరణాన్ని పొందిన ధన్యజీవి. ఇది ఎంతమందికి సాధ్యం. ఈయన మరణంలోనే ఆయన గొప్పతనం అగుపడుచున్నది. తనంత తానుగా నిర్యాణమయిన కృష్ణుడి వలె తన అవతారాన్ని చాలించారు. పుస్తక అనువాద కర్తృత్వాన్ని చేసి చిరస్మరణీయులైనారు. చిరంజీవులైనారు.

జన్మరాహిత్యమునకై పాప ప్రక్షాళనమునకై బ్రహ్మ కమండలువులో నుండెడి గంగ, విష్ణుమూర్తి పదమును అనుసరించి, అటుపిమ్మట మహేశ్వరుని జటాజూటమును పొందినదికాగా గౌతముడు బ్రహ్మతేజః ప్రభావముచే, ప్రయత్నముతో శివుని ఆరాధించి, గంగను ప్రసన్నం చేసుకొని గౌతమునిచే భూమిపైకి కొనిరాబడినది గాన 'గౌతమి'గా పిలువబడుచున్నది. నిజానికి గణపతి యొక్క తల్లి ప్రేమకు నిదర్శనం ఈ గౌతమి. ఇదేంటా అనుకుంటున్నారా!..... ప్రేమ.....భక్తి ఏదైనా చేయించగల్గుతుంది. ప్రేమతో ఏదైనా చేయగల్గుతారు. ప్రేమ వలన ఎటువంటి పనైనా చేయటానికి ఉద్యుక్తులైతారు. అందులో సహజ ప్రేమ చాలా గొప్పది. అటువంటి సహజ ప్రేమ తల్లీ-తనయులదైతే అది మరీ ధృఢబంధం మరి. ఆ తల్లి ప్రేమకై ఎవరైనా ఏదైనా చేయబూనుకుంటారు. ఇక వినాయకుడి గురించి చెప్పేదేముంది. తల్లి వల్లనే ప్రాణం పోసుకున్న బిడ్డడాయె మరి. ఆ తల్లి కొరకు గంగను శివుని జటాజూటము నుండి వేరు చేయడానికి తన శాయ శక్తులా కృషి చేసాడు.

దేవతలు, అసురులు, యక్షులు, సిద్ధులు, రాజులు, గణేశుడు వీరెవ్వరూ చెప్పినప్పటికినీ ప్రభువగు శివుడు గంగ యందే అనురక్తుడై యున్నాడు. శివుడు ఎక్కడ వుండునో సురులు, వేదములు, ఋషులు, మనుష్యులు, పితరులు, అందరునూ అచ్చటనే ఉందురు. అందువలన గంగ నుండి ఈశానుడి మనసు మరల్చిన, అందరూ మరలుదురు. అని గౌరి వేదనతో మరి మళ్ళీ నేను తపస్సుకై వెడలుదునా? బ్రాహ్మణులచే ప్రార్థించబడిన ఈ గంగ శివుని జడల నుండి భూమిని చేరుకొనునా?

అని పార్వతి చింతించుచుండ, వినాయకుడు, స్కందుడు, (వి) జయలతో కల్సి తల్లి కోరిక (మేరకై) తీర్చుటకై భూలోకంలో గౌతమ మహాముని ఆశ్రమమునకు వచ్చి కొంతకాలము మిగిలిన బ్రాహ్మణులతో కల్సి, వీరూ బ్రాహ్మణులుగా మెలగి అందరితో మెప్పులు పొందిరి. అందరి నమ్మకాన్ని గెల్చుకొనిరి. వారందరును వారి వారి ఆశ్రమములకు వెళ్తామంటే మీరు ఇక్కడనే ఉండమని గౌతముడు వారించెను. కాని బ్రాహ్మణులు తమ ఆశ్రమములకు వెళ్ళడానికై ఒక యుక్తి చేద్దామని నిశ్చయించుకొనిరి. శ్రేయస్కరము గౌతమునికి హితకరమగు పని చేయుదునని చెప్పి తల్లి కోరిక తీర్చడానికై జయను 'గోవు'గా వెళ్లి సస్యమును నాశనము చేయమనెను. అట్లే చేయగా ఆ చేష్టలను చూసి గౌతముడు గడ్డిపరకతో గోవును అదిలించగా ఆ గోవు చనిపోయినట్లు పడిపోయెను. ఆ గోహత్య వలన ఆ బ్రాహ్మణులందరూ తమ తమ ఆశ్రమములకు వెడలిరి. గో హత్యా పాతక నివారణకై గౌతముడు గంగను, శివున్ని ప్రసన్నం చేసుకొని గంగను భూమిపైకి తేవడంలో కృతకృత్యుడైనాడు. గౌతముడు పిదప దివ్యదృష్టితో విషయమంతా తెల్సుకొనెను. తన కిల్బిషము దేవకార్య సాధన కొరకు, లోకోపకారము కొరకు, శంకరుని సంతోషము, గౌరీదేవి సంతోషము కొరకని తెలుసుకొని తనలో పాపము లేదని సంతసించినాడు. శంకరుని మరొక్క కోరిక కోరినాడు. "ఈ గంగాదేవి బ్రహ్మగిరి నుండి సముద్రము చేరు వరకు అంతటా, ఎల్లప్పుడూ నీవా గంగానదిలో ఉండవల్సినది" అని గౌతముడు కోరగా శివుడు సమ్మతించినాడు. పార్వతీ దేవికి మరల నిరాశే ఎదురైనది. ఇంత చేసిననూ గణపతి కోరిక తీరలేదు. తల్లీ! గంగను చేరు సమయములో విఘ్నపాశములచే మానవులను బంధింతును. అని గౌరిని సంతోషపరిచినాడు.

అటువంటి గౌతమి వలన దేవతలు, అసురులు యక్షులు, సిద్ధులు, రాజులు తమ యొక్క పాప ప్రక్షాళనము చేసుకొని వారి వారి జీవితాల్ని ధన్యం చేసుకున్నారో మరియు వారి వారి నామధేయాల ద్వారా (పిప్పల తీర్థం, కపోత తీర్థం, ఇంద్ర తీర్థము మొ॥న) గౌతమి ఎక్కడ అలరారుతున్నదో ఈ విషయాలన్నింటిని చాలా స్పష్టంగా వివరించబడుచున్నది. ఈ మాహాత్మ్యములో

"ధర్మశాస్త్రాణి యచ్చాన్యత్తవ వాక్యే ప్రతిష్ఠితమ్
తీర్థనా మథ దానానాం యజ్ఞానాం తపసాం తథా॥
దేవతా మన్త్ర సేవానా మధికం కిం వద ప్రభో"
యద్ బ్రూషే భగవన్ భక్త్యా తథా భావ్యం న చాన్యథా॥ పేజి **652 (11-12)**

తీర్థములు, దానములు, యజ్ఞములు, తపస్సులు, దేవతలు మంత్రములు, ఉపాసనలు వీటన్నింటిలో గొప్పది ఏదో ప్రభూ! చెప్పుమా అని అడిగిన నారదుని ప్రశ్నకు బ్రహ్మదేవుడు తీర్థముల, యుగముల గుణముల, సనాతన పురుషుల, (ధర్మార్థకామమోక్ష) పురుషార్థముల గురించి ధర్మమునకు ఆశ్రయము లేవో, వాటి విధములు ఏ ధర్మము ఎప్పుడు నిలిచి ఉన్నదో అన్ని విషయములు ఎంతో చక్కగా మన అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు సేతలో అందించినారు.

స చాపి ధర్మో దేశేషు తీర్థరూపేణ తిష్ఠతి।
కృతే దేశం చ కాలం చ ధర్మో-వష్టభ్య తిష్ఠతి॥ పేజి **654 (22)**

ఇత్యాది శ్లోకాల్లో "ధర్మము కూడా దేశములందు తీర్థముల రూపంలో నిలిచియుండును. కృతయుగమున ధర్మము దేశ-కాలములను రెంటిని వ్యాపించియుండును. త్రేతాయుగమున ఆ ధర్మము ఒక్క పాదము హీనమై ద్వాపరయుగమున రెండు పాదములు క్షయమై ఉండును. రెండు పాదములతో మాత్రమే యున్న ధర్మము దేశకాలములను ఆశ్రయించి యుండును. ఇక కలియుగమున ధర్మము కేవలం ఒక్క పాదము మాత్రమే మిగిలినదై సంకటమనదగును. ఎవరైతే ఈ ధర్మము యొక్క స్థితిని తెల్సుకొనునో అతనికి ధర్మము క్షీణించదని ఎంతో చక్కగా తెలుగు సేతతో అరటిపండు ఒలిచినట్లుగా తెనిగించినారు.

"త్రిదైవత్యం సత్యయుగే తీర్థం లోకేషు పూజ్యతే"।
ద్విదైవత్యం[6] యుగే-న్మస్మిన్‌ద్వాపరే చైకదైవికమ్॥

ఇత్యాది శ్లోకముతో సత్యయుగమున లోకములలో తీర్థము త్రిదైవత్వముగ త్రేతాయుగమున ద్విదేవమయముగ, ద్వాపరమున ఏకదైవికముగ తీర్థము పూజింపబడుచున్నది. కలియుగమున ఏదైవ రూపముగను పూజింపబడదు. కృతయుగమున దైవ తీర్థము, త్రేతాయుగమున అసుర, ద్వాపరమున ఆర్ష, కలియుగమున మానుషతీర్థము పూజ్యమని అది గౌతమునిచే కొనిరాబడినదని ఎంతో చక్కగా వివరించి మన జ్ఞానాన్ని మరింత జాగృత్పరిచారు. ఈ అనువాదము వలన పురాణాల్లోని ఎన్నో విషయాలు అందరికీ అందుబాటులోకి (తెచ్చి) అందించినారు.

అంతేగాక సీతా-రాముల సంభాషణల్లో ఎన్నో చక్కని విషయాల్ని, రాముడి మాటల్లో స్త్రీ గొప్పతనాన్ని ఎంతో చక్కగా వర్ణించినారు. ఇంకాఎన్నో సామెతలు, సంభాషణలు ఎంతో రమ్యంగా అనువదించిన డా॥ హన్మాన్‌శర్మగారికి, కొరిడె విశ్వనాథశర్మ గారికి బృహత్కార్యమును చేయ సంకల్పించిన గట్టునారాయణ గారికి నా హృదయ పూర్వక నమస్సుమాంజలులు.

ఎలాగైతే (అందరి) పరోపకారము కొరకై శివుని జటాజూటము నుండి గంగను తేవాలనే తపన గౌతముడిదో, అందరికీ అందుబాటులోకి పాఠనీయము కావాలనే తపన నారాయణ గురూజీ గారిలో అగుపడ్తుంది.

గౌతముడి ప్రయాస ఎంత గొప్పదో, గురూజీ ప్రయాస అంతే విశిష్ఠమైనది. హన్మాన్‌శర్మగారి పుత్రికనైన నేను (గీర్వాణి)ని ప్రేమ చాలా గొప్పది అని వివరించాను కదా! ఆ ప్రేమయే మా నాన్న గారి ఆనీ.ఈ. పుస్తకము "రాజశేఖర కృతీనాం పరిశీలనమ్" (సంస్కృతము) కూడా అచ్చు వేయించటానికి పూనుకునే ధైర్యాన్ని కల్గించి ముందుకు నడిపించినది. సాధించే ధీశక్తిని ఇచ్చినది.

గోదావరి తీరంలో పుట్టి మనసా, వాచా, కర్మణా గోదావరి నదీమ తల్లిని సేవించడం (నమ్మడం) వల్లనేమో ఈ బృహత్కార్యంలో నావంతు 'ఉడతాభక్తి' కర్తవ్యాన్ని నిర్వర్తించే అవకాశాన్ని కల్గచేసిన గురూజీకి నా ధన్యవాదములు

ఈ మాహాత్మ్యములో ఉన్న మహత్తుల గురించి మహాత్ముల గురించి చదువుతూ, తెల్సుకుంటూ ఈ గౌతమిలో మునకలు వేయండి. పాపరాహిత్యాన్ని పొందండి.

మీ విధేయురాలు

గీర్వాణి

(హన్మాన్‌శర్మగారి కూతురు)

తేది : 15-7-2014

భూమిక

ధర్మోపదేశమును చేయుటలో వేదములు ప్రభువుల వలె కఠినాదేశకములు కాగా పురాణములు మిత్రులవలె సందేశాత్మకములు, ఇక కావ్యములు మనోహారిణిలైన భార్యలవలె ప్రియకథనాత్మకములైనవి. ఇట్లు వాఙ్మయములన్ని లోకమును సరియైన మార్గములో నడుపుటకు తమ వంతు వివిధ మార్గముల ద్వారా ఉపదేశములు గావించుచున్నవని సాహిత్య విమర్శకులెందరో విశదీకరించినారు. పురాణముల గురించి వస్తే చాలామంది దృష్టిలో కేవలము భక్తి కథలు కలవి మాత్రమేనని 'పుక్కిటి పురాణముల' ని అంతకు మించి ఇతరములకు అక్కరకు రావని అభిప్రాయపడుచుంటారు. కాని వాటిని చదివి పరిశీలించిన వారికి అవి విజ్ఞానగ్రంథాలని, 'యదిహాస్తి న తదన్యత్ర యన్నే హాస్తి న తత్ క్వచిత్' అని సుస్పష్టమౌతుంది. కేవలము పురాణములను మాత్రమే అధ్యయనము చేసినవారు అనేక శాస్త్రవిద్వాంసులుందురనుటలో సందేహము లేదు. వీటి యందు కేవలము భగవద్ భక్తి గాథలే కాక ధర్మశాస్త్ర, వేదాంత, యోగసాంఖ్య శాస్త్రములు, పరలోక పునర్జన్మ విజ్ఞానములు అనునవి మానవుని సత్కర్మాచరునుని జేయుచున్నవి. ఇక వైజ్ఞానపరముగా నర, పశు, గజాశ్వాది వైద్య శాస్త్రములు, ఖగోళ విజ్ఞానము (నాటి కాలములోనే ఎలాంటి బయోస్కోప్ లాంటి సాధనములు లేకనే అనేక గ్రహ, నక్షత్రాది ఖచ్చితమైన సంచారాది విషయములను) అందించినవి ఇట్లు ఎన్ని చెప్పిననూ పురాణ విశిష్టత తక్కువే యగును.

ఇక బ్రహ్మ పురాణానికి వస్తే అష్టాదశ పురాణాలక్రమములో మొదటి పురాణంగా చాలా పురాణములు పేర్కొన్నవి. 'బ్రాహ్మం దశ సహస్రాణి' అని భాగవతం **(12/13/4)** మాట ప్రకారము బ్రహ్మ పురాణము పదివేల శ్లోకాలతో కూడుకొన్నది. ఇందు **246** అధ్యాయాలున్నవి. లోమహర్షణమహర్షి శౌనకాది మహర్షులకు వివరిస్తూ పూర్వము బ్రహ్మ నారదునికి ఉపదేశించిన అనేక విషయాలను పేర్కొన్నాడు. కావుననే ఈ పురాణానికి బ్రహ్మ పురాణముగా పేరు వచ్చినది. ఇక కర్తృత్వ విషయానికి వస్తే "అష్టాదశపురాణానాం కర్తా సత్యవతీ సుతః" అనేది చాలా పురాణములు పేర్కొన్నా, రచనా విధానాన్ని, రచనా బాహుళ్యాన్ని పరిశీలిస్తే పురాణాములన్నిటికి ఒకే కర్తృత్వమును ఆపాదించుట విమర్శకులు అంగీకరించుటలేదు. ఈ పురాణ రచనా విధానము ఒక నాటక ప్రక్రియను తలపింపజేస్తుంది. చాలా వరకు చర్చలకు మాట్లాడు వారిని తెలుపుతూ 'ఉవాచ' ఉన్న తీరును గమనిస్తే నాటకాన్ని చదివిన అనుభూతిని పొందుతాము. ఇక చాలా అధ్యాయాలు అనేక కథలతో నిండియున్నవి. మనము విడివిడిగా ఒక్కో అధ్యాయాన్ని చదువుతూ ఒక కథల సంపుటిని చదివిన ఆనందాన్ని అనుభవిస్తాము. ఈ విషయము స్పష్టముగా బ్రహ్మపురాణాంతర్గతమైన గౌతమీ మహత్మ్యాన్ని చదువుతుంటే అర్థమౌతుంది.

గౌతమీ మహత్మ్యము **106** అధ్యాయములు ఉన్నవి. అనేక పురాణాంతర్గత విషయములతో పాటే చాలా నీతి భక్తి కథలున్నవి. ముఖ్యముగా రామాయణాంతర్గత దశరథ మహారాజ బ్రహ్మహత్యాదోషనాశమునకు శ్రీరామచంద్రుడు గోదావరిలో గావించిన పితృకర్మ, శివపూజ తత్ఫలితము, అదేవిధముగా శ్రీలక్ష్మీ, దరిద్ర దేవతల వివాదము, ఇంకా చాలా కథలు మనోహరములైనవి.

గౌతమీ మహాత్మ్యమును నాకు, మరియు మా అగ్రజతుల్యులు మాసహోపాధ్యాయులు ఐన కీ.శే. డా. వెల్మకన్నె హన్మాన్ శర్మ గారికి మహర్షివిరుదాంచితులు బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గారు అనువాదమును చేయమని అడిగినప్పుడు ఇతర వ్యాపకములచేత నాకు సమయము దొరకదని కొంత జంకాను, కాని వారి ప్రోత్సాహము నన్ను ఉద్యుక్తుణ్ణి చేసింది. ఒక మంచి అనుభూతిని పొందినాను. ఈ అనువాదకార్యక్రమానికి అల్పజ్ఞుడనైన నాచేత చేయించుటకు నిర్ణయించుకొని, నన్ను ప్రోత్సహించిన మహర్షి శ్రీ గట్టు నారాయణగారి పాదారవిందములకు కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ నమస్కారములను

నమస్కరించుతున్నాను. వారి గురించి గతములో నేను వ్రాసిన ఈ శ్లోకమును ఒక్కసారి గుర్తు తెస్తూ...

శ్లో॥ యో వేదావి సమస్త వాఙ్మయచణో లక్ష్మీపతిర్ యస్తథా,
వేదాద్యుద్ధరణీ సదా హి నిరతో యోనైక రూపాశ్రితః।
యో గీతాద్యుపదేశకో గురువరో యః కల్పవృక్షో-ర్థినాం,
సో-యం పాతు ముదా 'మహర్షి' మనిశం నారాయణాఖ్యం హరిః॥

ఈ సమయములో సహానువాదకులు, నహోపన్యాసకులు, అస్మదగ్రజతుల్యులు కీ.శే. డా. వెల్మకన్నె హన్మాన్ శర్మ గారు లేకపోవడము ఎంతో నిరాశ కలిగించినా వారి ఆశయము నెరవేరుతున్నందులకు సంతోషపడుతూ....

విధేయుడు

కొరిడె విశ్వనాథ శర్మ

ప్రిన్సిపాల్

శ్రీలక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాల,

ధర్మపురి.

తేది : 20-7-2014

సత్యం శివం సుందరం

శ్రీ జంబూ ద్వీప భరత ఖండము కర్మభూమినా బరగి, జ్ఞాన విజ్ఞాన, వైరాగ్య, చతుర్విధ పురుషార్ధ సాధక సాధన సంపత్తులతో విరాజమానమై శ్రుతిస్మృతి, పురాణ, ఆగమ శాస్త్ర పరిపూర్ణమై, యజ్ఞ, యోగ, తపోధామముగ లోక ప్రసిద్ధమైనది. మేరు హిమాలయాది పర్వత పంక్తులు, మహానదీనదములు, సుందర వనరాజి, దేవతామందిర గోపురములు, ధర్మశాలలు, గోశాలలు, సిద్ధయోగీశ్వర, మహర్షి జగదాచార్యుల ఆశ్రమ వాటికలతో చతుస్సాగర పరివేష్టితమై అనాది నుండి భారతమాత జగజ్జేగీయమానమగుచున్నది.

అట్టి యీ పవిత్ర ధరిత్రిని ప్రవక్త వేదవ్యాస భగవత్పాదకృత అష్టాదశ మహా పురాణములు వేదాంగములై లోక వంద్యములైనవి. అనేక చారిత్రకాంశములు, భగవదవతార వర్ణనలు, సృష్టి రహస్యములు, పుణ్యపాప ఫలములు, వేద ప్రణిహిత ధర్మములు మున్నగు వాటిని మానవ నిత్యజీవితమునకుపకరించు అంశములను కథాకథనమున వర్ణనాత్మకముగ దృష్టాంతములతో ప్రస్తుతించుచు, ప్రబోధించుచు ప్రజాకోటులను ప్రజ్ఞావంతులగావించుచు శ్రవణ పాఠకులను సంసారార్ణవ పారంగతుల నొనరించుచున్నది.

ఏతాదృశ అష్టాదశ పురాణాంతర్గతమైనదే "బ్రహ్మపురాణము". బ్రహ్మనారద సంవాదమున కొనసాగినది. ఈ పురాణమున **70**వ అధ్యాయము నుండి **175**వ అధ్యాయము వరకు **"106"** అధ్యాయములతో మన "గౌతమీ మహాత్మ్యం" వెలుగందుచున్నది. ఈ గ్రంధమును బ్ర॥ శ్రీ॥ గట్టునారాయణ గురూజీ గారు ధర్మపురికి తీసికవచ్చి బ్రాహ్మణ సంఘ భవనమున దీనిని సంస్కృతము నుండి సర్వజనోపయోగమగునట్లు తెలుగున అనువదింపవలసియున్నది, ఇక్కడ సంస్కృత తెలుగు బాషా కోవిదులెవరని విచారించి "డా॥ వెల్మకన్నె హనుమాన్ శర్మ" రీడరు శ్రీ "కొరిడె విశ్వనాథశర్మ" ప్రాంశు పాలుడు ఓరియంటల్ డిగ్రీ కళాశాల ధర్మపురి వారిని పిలిపించి వారి సమ్మతితో గ్రంథమునొసంగి అనువదింప వర్ణినొసంగి ప్రోత్సహించిరి. గురువు గారి ఆదేశానుసారము జంట కవులు, ఉభయ భాషా ప్రవీణులు, పండిత కవులు ఇదివరలో "లింగపురాణ" అనువాదకర్తలు బహుగ్రంథకర్తలు పూనికొని "నా మూలం లిఖ్యతేకించిన్నానపేక్షితముచ్యతే" అను సూక్తిని "దేశభాషలందు తెలుగు లెస్స" అన్న చందము పండిత పామర జనరంజకముగా సులభశైలిలో పదవాక్యపొంకములతో భాషా సౌందర్యముతోడను భావానుకూలముగ గౌతమీ మహాత్మ్యమును సంపూర్ణముగ అనువదించి లోకోపకారకులైరి – అట్టి వారికి హృదయపూర్వక అభినందనచందనములు గురువు గారి అనుజ్ఞను శ్రీ సీతారామ సేవాసదన్ మంథెన వారు ముద్రిత మొనర్చిరి.

గౌతమీ మహాత్మ్యమును ఈ గ్రంథమున గౌతమ మహర్షి తపోబలమున గోదావరీ దేవి బ్రహ్మగిరిత్ర్యంబకేశ్వరమున దర్శన భాగ్యమొసంగి బయలుదేరి అంతర్వేది యానామున సముద్ర సంగమైనది. ఈ నదికి ఉభయ పార్శ్వముల ఎన్నో ప్రసిద్ధ తీర్థములు, నదీ సంగమములు, పుణ్యక్షేత్రములు, మహర్షిమందిరములు విలసిల్లి స్థానికులకు, తీర్థ యాత్రలు సల్పు భక్త సందోహమునకు సందర్శన సమారాధన కేంద్రములై భక్తిముక్తి ప్రదములైనవి.

"తీర్థానాం గౌతమీ గంగా శ్రేష్ఠాముక్తి ప్రదానృణామ్"

"సర్వేషాం సర్వదాతీర్థం గౌతమీనాత్ర సంశయా", అను రీతి గౌతమీ మాత అయురారోగ్య భాగ్య ఆనందానుభూతులను ప్రసాదించుచు తనను సేవించు వారలను పునీతుల గావించుచున్నది. బ్రహ్మగిరివారాహతీర్థం, విశ్వామిత్ర వ్యాస పిప్పలాద సత్యవతీ సీతా రామలక్షణ ఆంజనేయాది కోటి తీర్థరాజములతో, సంగమ స్థలములతో త్ర్యంబకేశ్వర, పంచవటీశ్వర, వాగీశ్వరీ, నృసింహ, సిద్ధేశ్వర, భీమేశ్వర, రామేశ్వర, రామచంద్ర సంగమేశ్వరాది దివ్యక్షేత్రములు, మహర్షి పరంపరాగత సిద్ధి స్థలములతోడను విరాజమానమగుచున్నది. దండకారణ్య, శివ, శక్తుల నానాగాధలతో కూడి అనేక విషయములు ఈ గ్రంథమున వర్ణితములైనవి.

"రేవాతీరేతపఃకుర్యాత్ మరణం జాహ్నవీతటే ।
దానం దద్యాత్ కురుక్షేత్రే గౌతమ్యాం త్రితయంవరం ॥

అని గౌతమీ నదీమతల్లి ప్రాశస్త్యము ప్రస్తుతింపబడినది. మరియు

"యస్యైతత్తిష్ఠతి గృహే పురాణం బ్రహ్మణోదితం
నభయం విద్యతే తస్య కలికాలస్య నారద!"

ఈ గ్రంథపఠన గావించి పదిమందికి గ్రంథవిషయముల దెల్పి దీనిని తమ నివాసమున నుంచుకొనిన కలికాలభయములు కలుగవని ప్రబోధితము పాఠకోత్తములు ఈ గ్రంథపఠన గావించి పారమార్థికులు కాగలరని ఆశించనైనది.

ఇతః పూర్వము పాతంజల్యాది శతాధిక గ్రంథకర్తలు మహర్షి శ్రీ గట్టునారాయణ గురూజీ గారు శ్రీమతి సుజనాదేవి గారి సహితముగా దివ్యగోదావరీయాత్రకు వ్యయప్రయాసల లెక్కింపక సంప్రదాయ బద్ధముగ ప్రదక్షిణగావించి తాము తరించి తోటివారలనందరిని తరింపజేయు సత్యసంకల్పన "గౌతమీ దర్శనము – గోదావరీ ప్రదక్షిణము" అనుగ్రంథరాజమును సత్యం శివం సుందరముగ రచించి ముద్రణ గావించి గ్రంథవితరణజేసియున్నారు. అట్టి గ్రంథమున అనేక పావన తీర్థములు, పుణ్యక్షేత్రములు, మహర్షి మందిరములు వర్ణితము. యోగశాస్త్ర విజ్ఞాన సంపదతో బ్రహ్మగిరి త్ర్యంబకేశ్వర సహస్రార చక్రము నుండి ఆయా ప్రసిద్ధ పుణ్య స్థలములను షట్‌చక్రరీతిని రాజమండ్రి, అంతర్వేది మూలాధారం వరకు మరియు అట నుండి సహస్రార చక్రము వరకు ప్రదక్షిణ క్రమమును ప్రతిబింబములతో అనిర్వచనీయముగ ప్రదర్శించి సతీర్తి నిలయులైన వీరికి సదా కృతజ్ఞతాపురస్సర శతకోటి నమస్సుమాంజలులు.

శ్రీ "సీతారామ సేవాసదన్" మంథెన వారు వివిధ సేవా విధుల నిర్వహించుచు అనేక గ్రంథరచనలకు రచయితల ప్రోత్సహించుచు చేయూత నొసంగి ముద్రణ గావించుచు విభిన్న గ్రంథములను ఉచితముగ ప్రజా కోటికి పంచు వారి ఔదార్య ధార్మిక గుణగణముల కీర్తించుచు గోదావరీ పుష్కర పర్వము ఆసన్నమగుచున్న శుభసందర్భమున "గౌతమీ మహాత్మ్యము" అను బృహద్గ్రంథమును ప్రచురించిన "సేవాసదన్" కార్యనిర్వాహక మండలి శ్రీ సువర్ణ లక్ష్మణ్‌రావు గారు తదితర సభ్యమహాశయులందరకు పేరుపేరున నమోవాకములర్పించుచు, నాకు చూచాయగా యీ రెండక్షరములు వ్రాయు పుణ్యఫలము కల్పించిన మహాశయులకు అభినందనవచో గీతికలు,

ఉ॥ ఎన్నియొ తీర్థముల్ తనలొనెంచిన "గౌతమికిన్" జగంబునన్
మన్ననలందు దేవతకు "మంత్రపురర్షి" సుపూజితాంగికిన్
పన్నగహారిలాలితకు భవ్యతరంగ కరాంబుజావలిన్
తిన్నగ ముద్దుబిడ్డలను దిద్దుమదంబకు మంగళారతుల్

"ధర్మస్యవిజయోస్తు"

బుధజన విధేయ
భవదీయ
కొరిడె రామయ్య
(రామారావు)
ధర్మపురి

తేది : **25-7-2014**

పురాణ సేవ

శ్రీ బ్రహ్మమహాపురాణం వ్యాస మహర్షిచే సంస్కృత భాషలో రచించబడినది. మహర్షి శ్రీ గట్టునారాయణ గురూజీ గారు ఈ పురాణ ప్రతిని సంపాదించి నేటి యుగములోని సాహితి పిపాసులకు, సామాన్యులకు అందుబాటులో నుండుట గాను తెనుగు సేత శ్రీమాన్ డా॥ వెల్మకన్నె హన్‌మాన్ శర్మ గారు మరియు శ్రీ కొరిడె విశ్వనాథ యం.ఎ. గారలచే ఆంధ్రానువాదం గావించి ముద్రణ గురూజీ గారి ప్రేరణతో సీతారామ సేవా సమితి అచ్చు చేయించినారు. ఈ ముద్రణ సత్యనారాయణ ప్రింటింగ్ ప్రెస్ వారు చక్కగా అచ్చువేసినారు.

ఈ గ్రంథం తెనుగు అనువాద సమయమున గురువు గారి ఆజ్ఞతో నేను అనేకసార్లు కరీంనగర్, ధర్మపురికి వెళ్ళి శ్రీ హన్‌మాన్ శర్మ గారిని, విశ్వనాధ శర్మలను కలిసి ప్రోత్సహించి తొందరగా అనువాద కార్యక్రమమును ముగించుటకు కోరినాను. ఈ అవకాశము యిచ్చిన నారాయణ గురూజీ గారికి, శ్రీ లక్ష్మణరావు గారికి కృతజ్ఞతాభివందనములు.

తేది : 05-8-2014

ఇందారపు సాంబన్న
విశ్రాంత డివిజనల్ ఇంజనీర్
మరియు
సలహాదారు, బ్రాహ్మణ సేవా సమితి
ధర్మపురి

బ్రహ్మపురాణము - మంత్రకూటము

శ్రీ బ్రహ్మపురాణములో మంత్రకూటములోని సహస్రలింగ క్షేత్రమైన దేవాగమ తీర్థము యొక్క ప్రశస్తి కలదు. శ్రీ మంత్రకూటము పురాతన, పురాణ కాలము నుండి ప్రసిద్ధి చెందినది.

అతి పురాతనము ప్రప్రథమ పురాణము అయిన బ్రహ్మపురాణములో గౌతమీ మహత్మ్యము వున్నది. దీనిలో ఎన్నియో అధ్యాయములు కలవు. త్ర్యంబకేశ్వరము వద్దనున్న బ్రహ్మ గిరినుండి ద్రాక్షారామ భీమేశ్వరము వద్దనున్న సప్తగోదావరి వరకు గల తీర్థముల గురించి అద్భుతవర్ణనలు వున్నాయి.

ప్రణీతా సంగమమైన కుశాతర్పణ తీర్థము గురించి అక్కడ జరిగిన పురుష సూక్తములో చెప్పబడిన పురుషుని ఉత్పత్తి మరియు యజ్ఞోత్పత్తి గురించి చెప్పి అక్కడవున్న దివ్యమైన మూడు కుండముల గూర్చి ప్రసంగించబడినది.

"తస్మాదద్యపి కుండాని సంతిచ త్రీణి నారద,
యజ్ఞేశ్వర స్వరూపాణి విష్ణోర్వై చక్రపాణిన" - బ్రహ్మ పురాణము **161.71**

" ఓ నారద! అక్కడ ఇప్పటి వరకూ చక్రపాణి విష్ణువు యొక్క యజ్ఞస్వరూపమును సూచించే మూడు కుండములు వున్నాయి." కుండస్థానమైన ప్రణీతా సంగమ కుశాతర్పణ తీర్థమే తరువాత కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రము అయినది.

అయితే బ్రహ్మ పురాణములో ప్రణీతా సంగమ తీర్థము కన్న ఒకే అధ్యాయము ముందు దేవాగమ తీర్థము గూర్చి వున్నది. దేవదానవ యుద్ధము అయినప్పుడు దేవతలు ఓడిపోయి అసురులు గెలిచినపుడు గౌతమీ తీరము నున్న శివుని కొలుచుటకు దేవతలు ఏకత్రమై రథములనెక్కి గౌతమీ తటము చేరినారు.

"గౌతమ్యా సరిదంబాయాః పులినే విమలాశయాః"

"ప్రసన్నాభీష్ట దాయాస్యాత్, పిత్యూణామఖిలస్యతు
తతో దేవగణాః సర్వేస్తుత్వా విష్ణు మహేశ్వరమ్
అభయం చింతయా మాసుస్తే సర్వేథ పరస్పరమ్" -బ్రహ్మ పురాణము **160.14/15**

"విమలాశయులైన దేవతలు అభీష్టములను తీర్చివేసే మరియు సమస్త పితృవులను తృప్తిపరిచి సకలాభీష్టములను తీర్చి వేసే నదీమాత తటముపై చేరి విష్ణుమహేశ్వరులను స్తుతియించినారు." అపుడు వారికి ఆకాశవాణి వారు హరిహరులను మరియు గోదావరీమాతను అక్కడ భక్తితో సమారాధిస్తే దుష్కరములు కూడా సాధ్యమౌతాయని చెప్పినది. అపుడు దేవతలందరూ కూటమిగా హరిహరులను ఆ గౌతమీ తటమున వేదమంత్రములతో సమారాధించి విజయమునకై వెడలినారు.

"యత్ర దేవాగమో జాతః తత్తీర్థం తేన విశ్రుతం
దేవాగమం ప్రశంసంతి మునయస్తత్ర దర్శినః"

"తత్రాశీతి సహస్రాణి శివలింగాని నారద
దేవాగమః పర్వతోసౌప్రియ ఇత్యాపి కథ్యతే"

"తతః ప్రభృతితత్తీర్థం దేవప్రియమతోవిదుః" -బ్రహ్మ పురాణము **160.21-22**

"దేవతలు వచ్చి విష్ణు మహేశ్వరులను స్తుతించిన ఆ క్షేత్రము 'దేవాగమ తీర్థము' అని విశ్రుతమైనది. తత్త్వదర్శులైన మునులు దానిని దేవాగమము అని ప్రశంసించినారు. నారద! అచట **ఎనుబది వేల శివలింగములు** వున్నాయి. అదియే దేవాగమ పర్వతమని ప్రియముగా చెప్పబడినది. అందువలన ఈ దేవాగమ తీర్థము దేవతలకు ప్రియమని ప్రఖ్యాతమైనది."

ప్రణీతా సంగమ తీర్థమునకు గోదావరి ఒడ్డున ఎగువకు వున్న వేలకొలది లింగములు వున్న దేవాగమ తీర్థములలో దేవతలు వచ్చి విష్ణుమహేశ్వరులను వేదమంత్రములతో స్తుతించినారు.

ఆ దేవాగమ తీర్థము "సహస్ర లింగస్థానము" అనేది మొదట బ్రహ్మపురాణములో చెప్పబడినది. అష్టాదశ పురాణములలో విస్తృతమైన **8** ఖండముల పురాణము స్కందమహాపురాణములో కాశీఖండము చాలా ముఖ్యము ప్రసిద్ధము. కాశీఖండము పద్ధతిలోనే శ్రీనాథుడు భీమఖండము రచించినాడు. అదే విధముగా స్కంధ మహాపురాణము నందలి సనత్కుమార సంహితకు ఉపరిభాగము (తరువాత రచించబడినది)గా పేరుగాంచిన కాళేశ్వరఖండము గలదు. కాళేశ్వర ఖండములో ప్రారంభములోనే శౌనకాదుల కోరిక వలన సూతముని ఇలా చెప్పినాడు.

"ఋషీణా మగ్రగణ్యేన గౌతమేన మహాత్మనా
సర్వేషాం ముక్తి సిద్ధ్యర్థమ్ ఆనీతా గౌతమీ హరాత్" కాళేశ్వరఖండము **I. 5**

అందరికీ ముక్తి సిద్ధించుటకు ఋషులలో అగ్రగణ్యుడైన మహాత్ముడు గౌతమ మహర్షి పరమేశ్వరుడైన హరుని గూర్చి తపస్సు చేసి ఆయన నుండి గౌతమిని తీసుకొని వచ్చినాడు.

"గౌతమీ యామ్య దిగ్భాగే యమస్యాస్తి మహా పురీ
తత్ర కుండం సరో రత్నం అస్తి పాప ప్రణాశనం" కాళేశ్వరఖండము **I. 6**

గోదావరీ దక్షిణ భాగమున యమధర్మరాజు యొక్క మహానగరము (కాళేశ్వరము) గలదు. అచట సర్వ పాపములను నశింప చేయు కుండమొకటి కలదు. బ్రహ్మపురాణములో ప్రణీత సంగమ స్థానములో కుండముల ప్రసక్తి తెలుసుకొన్నాము కదా!

"కుండస్య పశ్చిమభాగే యోజన త్రితయాంతరే
మంత్రకూట ఇతిఖ్యాతో మునీనామశ్రమో మహాన్" కాళేశ్వరఖండము **III. 1**

(ఈ) కుండమునకు (కాళేశ్వరకుండమునకు) పశ్చిమ భాగమున మూడు క్రోశముల (**36** కి.మీ.) దూరమందున మంత్రకూటమని ఖ్యాతి చెందిన గొప్ప మునుల ఆశ్రమస్థానమొకటి కలదు.

బ్రహ్మ పురాణములో చెప్పబడిన సహస్ర లింగ తీర్థమైన దేవాగమ తీర్థము దేవతలు చేసిన మంత్రస్తుతుల వలన మరియు మునుల మంత్ర ఘోష వలన మంత్రకూటమైనది. కాళేశ్వరమునకు మూడు క్రోశముల (దాదాపు **36** కి.మీ.) దూరమున మంథని వున్నది కదా.

"తపోధననివాసత్వాత్ సర్వర్తుభరలంకృతః
తత్రోద్భవాద్వి జన్మానో భవేయుర్వేద పారగాః" కాళేశ్వరఖండము **III. 2**
"మునీనా మంత్రకూట త్వాత్ మంత్రకూటఇతిశ్రుతః" కాళేశ్వరఖండము **III. 3**

"ఆ మంత్రకూటము తపోధనులకు నివాసమై సర్వఋతువులచే అలంకృతమై వెలిగినది. అచట జనించిన ద్విజులు వేద పారగులగుచుందురు. మునుల మంత్రముల వలన మంత్రకూటమని చెప్పబడినది."

"తత్రైవ గౌతమశ్శ్రేష్ఠః శ్శుచిర్భార్గవ గోత్రజః
మంత్రకూటాశ్రమే రమ్యే నానావృక్షోప శోభితే" కాళేశ్వరఖండము **III. 3**

"భార్యాయాహల్యయాసార్ధం పర్ణ శాలాం సమాశ్రితః
రరాజతస్యాం సమునిః పురందర ఇవాపరః" కాళేశ్వరఖండము **III. 4**

భార్గవస గోత్రమున జన్మించిన శ్రేష్ఠుడైన గౌతమ మహర్షి నానావృక్షములచే శోభిల్లిన రమ్యమైన తన మంత్రకూటాశ్రమము నందు పర్ణశాలలో తన భార్యయగు అహల్యతో అపర దేవేంద్రుని వలె ఆనందముగ నుండెను.

దేవతలతోబాటు వున్న బ్రహ్మదేవుని బ్రహ్మలింగము మంథెనలో గోదావరి వొడ్డున వున్నది. ఇది బ్రహ్మతీర్థమని ప్రసిద్ధము. ఇది బ్రహ్మసాక్షిగా దేవతగా అనే విషయానికి స్మారకమే ఈ బ్రహ్మలింగము. బ్రహ్మస్థానములు మంత్రకూటము మరియు పుష్కరము ఆ విధముగా మంత్రకూటము సహస్రలింగ స్థానమైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల దివ్యక్షేత్రము. ఇక మన గయా శాసనములో

"వింధ్యాద్రి దక్షిణ ప్రాంతే విలసద్గౌతమీతటే
మంత్రకూటం సహస్రాణాం లింగానాం స్థానముత్తమం" అని వున్నది.

"వింధ్య పర్వతానికి దక్షిణాన గౌతమీ తీరములో అనేక సహస్రలింగస్థానము ఉత్తమము అయిన మంత్రకూటము వున్నది". అంటే గోదావరీ తీరములో అనేక సహస్ర లింగములున్న స్థానమే మంత్రకూటము. మరి బ్రహ్మ పురాణములో "తత్రాశీతి సహస్రాణి శివలింగాని నారద" అని ఎనుబది వేల లింగములున్నది దేవాగమ తీర్థము అని చెప్పబడిన దేవాగమ తీర్థమే మంత్రకూటము. దేవదానవుల యుద్ధ సమయములో బ్రహ్మ సమక్షములో దేవతలు వచ్చి శివ కేశవులను ప్రార్థించిన గోదావరీ తటములోని దేవాగమ తీర్థమే మన సహస్రలింగస్థానమైన మంథని. ప్రణీతా సంగమతీర్థమునకు పశ్చిమ భాగములో వున్న గౌతమాశ్రమము అయిన మంత్రకూటము గూడా ఈ మంథనియే.

ఆ విధముగ ప్రణీతా సంగమమూ కుశాతర్పణ తీర్థమూ మరియు దివ్యకుండస్థానము యైన కాళేశ్వరమునకు పశ్చిమ భాగమున గల దేవాగమ తీర్థమూ వేలకొలది లింగముల స్థానమూ సర్వ పితృవులకు సంతృప్తి క్షేత్రము వేదపారగుల జన్మస్థానము మరియు మునుల మంత్రనాద పావన స్థలముయైన మంత్రకూటముగా ప్రశస్తినొంది; ధర్మశాస్త్రకారులు న్యాయసూత్రద్రష్ట అయిన గౌతమ మహర్షి ఆశ్రమముగా వెలిగి, మంథెన రామాయణకర్త ముద్దు బాలంభట్టు గారు తెలిపిన మంత్రపురియై నేడు మంథెన్నగా, మంథెనగా, మంథనిగా వాసికెక్కినది.

మునులకు ఆశ్రమమై వేదమంత్రములకు నిలయమైన మంత్రకూటము, మంత్రపురి ఎందరో వేదనిష్ణాతులైన మహర్షుల సమానులైన మహానుభావుల పుణ్యస్థానమని గయాశాసనము, మంత్రకూట శాసనము మరియు ఇతర శాసనముల ద్వారా రూఢి అవుతున్నది.

పర్వదినములలో సమస్త దేవతలు పరమపవిత్రమైన గోదావరి సహస్రలింగ క్షేత్రమునకు వచ్చి గోదావరి జలములలో స్నానమాడి పవిత్రానందమునందుకొంటారు. మానస సరోవరము, పుష్కర తీర్థము మరియు ప్రయాగ తీర్థమువలె ఈ మంత్రకూట సహస్రలింగ దేవాగమతీర్థ క్షేత్రము ఉత్కృష్టమైన తీర్థము.

నమస్తే

తేది : 20-8-2014

నారాయణ

బ్రహ్మపురాణము - గౌతమీ మహాత్మ్యము

పురాతన ఇతిహాసములే పురాణములు. మన భారతీయ సంస్కృతికి, విచారశ్రేణికి మూలములు వేదములు, బ్రాహ్మణములు, అరణ్యకములు, ఉపనిషత్తులు మరియు పురాణములు.

వేదములు మహర్షులకు పరమాత్మతత్త్వముచే కలిగిన ప్రేరణలు. బ్రాహ్మణములు అతిగహనమైన ఆ ప్రేరణలకు ఆఖ్యానపూర్వక వ్యాఖ్యానములు. ఆ వేదాంతర్గత ప్రేరణలు మరియు బ్రహ్మణాంతర్గత అఖ్యాన వ్యాఖ్యానముల గూర్చి తపస్సు ద్వారా ఆత్మశోధన ద్వారా కలిగిన స్ఫూర్తులే అరణ్యకములు. అరణ్యకముల చివరన కలిగిన అంతర్‌దృష్టులే ఉపనిషత్తులు.

ప్రేరణలను, వ్యాఖ్యానములను అనుభూతి చెంది ఆచరించిన మహానుభావుల కథారూప చరిత్రలు పురాణములు. వేదములను ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదము మరియు అధర్వ వేదములుగా వ్యవస్థ చేసిన వ్యాసమహర్షి యే పురాణములను రచించి మనకిచ్చినారు. వ్యాసమహర్షి మనకు మూడు పేర్లతో పరిచయమైనారు. పారాశర వ్యాసమహర్షి, కృష్ణ ద్వైపాయన వ్యాసమహర్షి మరియు బాదరాయణ వ్యాసమహర్షి అని ఆయనకు మూడు పేర్లు.

ఆయన రచించినవి **18** ముఖ్య పురాణములు మరియు **18** ఉపపురాణములు. ప్రతి పురాణమునకు ఐదు లక్షణములు కలవు.

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశోమన్వంతరాణిచ
వంశానుచరితంచైవ పురాణం పంచలక్షణం కూర్మ పురాణము **I. 12**

సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశాను చరిత్రము (భూమ్యాది సంస్థానముతో బాటు) అని పురాణమునకు ఐదు లక్షణములు (సబ్జెక్టులు).

సర్గము అనగా పరమాత్మ యొక్క అవ్యాకృత తత్త్వము నుండి మహత్తత్వము, అహంకార తత్వము మరియు సూక్ష్మ భూతోత్పత్తి కల్గుట. ప్రతి సర్గము అనగా హిరణ్య గర్భుని నుండి మానసపుత్రులైన మరీచి మొదలైన ప్రజాపతులు, వారి నుండి కలిగిన చరాచర భూతసృష్టి. వంశము అనగా ప్రజాపతుల నుండి సృష్టి క్రమములో జరిగిన ఋషుల, రాజుల చరిత్రములు. మన్వంతరము అనగా స్వాయంభువుతో గూడి **14** మనువుల చరిత్రము మరియు ఆయా విషయముల చరిత్రము. వంశానుచరితము అనగా రాజుల చరిత్రములలో భూగోళ విభాగము, ఆయా వర్షములు (ఖండములు, దేశములు) మరియు పర్వతములు, సముద్రములు, సంస్థానములు, నదులు, ఉపనదులు, క్షేత్రములు, మరియు తీర్థముల వివరములు, చరిత్రములు.

18 పురాణములు ఈవిధము :-

"బ్రాహ్మంపురాణం ప్రథమం పాద్మం వైష్ణవమేవచ
శైవం భాగవతం చైవ భవిష్యం నారదీయకం
మార్కండేయ మథాగ్నేయం బ్రహ్మవైవర్తమేవచ
లైంగం తథాచ వారాహం స్కాందం వామనమేవచ
కౌర్మం మాత్స్యం గారుడంచ వాయవీయమనంతరం
అష్టాదశం సముద్దిష్టం బ్రహ్మాండమితి సంగితం" కూర్మ పురాణము **I. 13/14/15**

1) బ్రహ్మ పురాణము, 2) పద్మ పురాణము, 3) విష్ణు పురాణము, 4) శివ పురాణము, 5) భాగవత పురాణము (దేవీ పురాణము), 6) భవిష్య పురాణము, 7) నారద పురాణము, 8) మార్కండేయ పురాణము, 9) అగ్ని పురాణము, 10) బ్రహ్మవైవర్త పురాణము, 11) లింగ పురాణము, 12) వారాహ పురాణము, 13) స్కాంద పురాణము, 14) వామన పురాణము, 15) కూర్మ పురాణము, 16) మత్స్య పురాణము, 17) వాయు పురాణము, 18) బ్రహ్మాండ పురాణము.

ఈ 18 పురాణములలో బ్రహ్మ పురాణము మొదటిది

"ఆద్యం సర్వపురాణానాం
పురాణం బ్రాహ్మ్యముచ్యతే" -విష్ణు పురాణము

బ్రహ్మ పురాణములో మొత్తము 246 అధ్యాయములు కలవు. ఇందులో సృష్టి కథనము దేవాసుర ఉత్పత్తి, మన్వంతర కీర్తనము, ఆదిత్య వంశవర్ణనము, పురు వంశము, శ్రీకృష్ణ జన్మము, వృష్ణి వంశ చరిత్ర, జంబూద్వీప వర్ణనము, ఉమా మహేశ్వర కల్యాణము, శ్రీకృష్ణ చతుర్వ్యూహము, రుక్మిణీ కల్యాణము, వరాహావతారము, యోగాభ్యాసము, సాంఖ్యాయోగము, వశిష్ఠ - జనక సంవాదము మరియు భూమ్యాది సంస్థానములో భూమి, ద్వీప, పర్వత, నదీనద, సముద్ర, తీర్థ, పుణ్యక్షేత్రాది వర్ణనములు మరియు ఇంకనెన్నియో ప్రసంగములు, విషయములు కలవు.

ముఖ్యముగా 70 నుండి 175 అధ్యాయములలో అత్యద్భుతమైన 106 అధ్యాయముల గౌతమీ మహత్మ్యము కలదు. ఇందు గౌతమీ గంగ మరియు భాగీరథీగంగల అవతరణము, గౌతమీ మహర్షి చరిత్రము, బ్రహ్మపర్వతముపైన, త్ర్యయంబకేశ్వరము వద్ద, పై నుండి గౌతమీ నది అవతరణము, గౌతమ మహర్షి గోదావరీ ప్రదక్షిణాయాత్ర, బ్రహ్మగిరి నుండి సముద్రము వరకు గల అనేక దివ్య తీర్థముల వర్ణనము ఆశ్చర్యకరముగా చెప్పబడినవి. గోదావరీ తట క్షేత్రములలో మన బాసర (వ్యాసతీర్థము) మంజీరా సంగమ తీర్థము (వంజరా సంగమ తీర్థము) మంథని సహస్రలింగ క్షేత్రము (అశీతి సహస్ర లింగ, దేవాగమ తీర్థము), కాళేశ్వర తీర్థము (ప్రణీతా సంగమ తీర్థము) మరియు చివరకు సప్తగోదావరీ తీర్థము వద్ద గౌతమీ గోదావరి సప్తఋషులచే ఆహ్వానించబడి ఏడుపాయలుగా మారి సముద్ర సంగమము కావటము గురించికలదు.

బ్రహ్మ పురాణము తెలుగులో ఆర్ష ధర్మమునకు, పురాణ సాహిత్యమునకు ఆధార స్తంభమైన కాకతీయ సిమెంటు కంపనీ చైర్మన్ శ్రీ పల్లంపాటి వెంకటేశ్వర్లు గారి తపస్సుతో, సాధనతో, సద్భావముతో శ్రీ వెంకటేశ్వర ఆర్ష భారతీ ట్రస్టు వారు ప్రకాశము చేసినారు. వారు ముద్రించిన బ్రహ్మ పురాణము ఆంధ్రానువాదము గురుశిశువు శ్రీ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులు చాలా చక్కగా చేసినారు. అయితే 106 అధ్యాయములు గల గౌతమీ మహత్మ్యమును మాత్రము అనువాదము చేయలేదు. ఇది తరువాత జరుగునని వ్రాసినారు.

మన తెలుగు వారికి గోదావరి పూజ్యురాలైన తల్లి కద! 2008లో గోదావరి ప్రదక్షిణాయాత్ర సుజన గారు, నేను, శ్రీ హస్ముఖ్ ఉపాధ్యాయ, శ్రీమనోహర్ సింగ్ రాథోడ్ మరియు శ్రీ లాల్‌జీ యాదవ్ గారలతో కలిసి 18 రోజులలో సంపన్నము చేసినాము.

శ్రీ గౌతమీ దర్శనము, ప్రదక్షిణాయాత్ర అద్భుతము, ఆనందకరము. అంతకుముందే సంస్కృతములో హిందీలో బ్రహ్మపురాణములోని గౌతమీ మహత్మ్యము చదివి ఎన్నో విషయములు తెలిసి ఆనందించినాము. గౌతమీ మహత్మ్యము చదివి చూసి అనుభూతి చెందిన తరువాత మన తెలుగువారు గౌతమీ మహత్మ్యమును తెలుగులో చదువాలి అనే సంకల్పము, తపన పెరిగినది.

ధర్మపురి, మంత్రపురి ధర్మశక్తికి, మంత్రశక్తికి మరియు నరసింహ కృపకు, గౌతమేశ్వర కృపకు నిదర్శనములు. ధర్మపురి, మంత్రపురిమైత్రి మరియు ధర్మపురి బ్రాహ్మణసభ, మంత్రపురి శ్రీ సీతారామ సేవాసదన్ మైత్రి ఆదర్శప్రాయములు.

కనుక శ్రీ సువర్ణ లక్ష్మణరావు, శ్రీ ఇందారపు సాంబన్న గారు, శ్రీ కొరిడె రామారావు గారు మరియు కొందరు ధర్మపురి, మంత్రపురి మహాజనులతో కలసి ధర్మపురిలో శ్రీ వెల్మకన్నె హనుమాన్ శర్మ గారిని మరియు శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారిని బ్రహ్మ పురాణములోని బృహత్భాగమైన శ్రీ గౌతమీ మహత్మ్యమును తెలుగులోకి అనువదించాలని కోరినాము.

డా॥ శ్రీ హనుమాన్ శర్మగారు మాకు ఆత్మబంధువులు మరియు శ్రీ విశ్వనాథ శర్మ గారు మాకు ఆత్మీయ బంధువులు డా॥ హనుమాన్ శర్మ గారు మంథనికి వచ్చి కథాంజలి పుస్తకాన్ని ఆవిష్కరించినపుడు ఆయన నుండి ప్రవహించిన అమృతమయము, అర్థ పూర్ణము, భావగర్భితము అయిన భాషణము విని ఆయనకున్న సంస్కృతాంధ్ర భాషల ప్రావీణ్యము, ఆయన సౌజన్యము మనస్సును, హృదయాన్ని స్పర్శించినాయి.

శ్రీ కొరిడె విశ్వనాథ శర్మ గారి సోదరుడు శ్రీ కొరిడె శంకరశర్మ గారు మా సోదరి శ్రీమతి అవధానుల సుమతి గారి మరియు మా బావగారు శ్రీ మురళీధర్ గారి వియ్యంకులు. వారి పితృపాదులు శ్రీ కొరిడె రాజన్న శాస్త్రి గారు సంస్కృతాంధ్రములలో మహావిద్వాంసులే కాక, ఒక ఉత్కృష్టమైన, ధన్యాలోకము మొదలైన గ్రంధముల రచయిత. మా అపూర్వ కుమార్తె సౌ॥ శలాక లలితా వ్యాస్‌కుమార్ ఆయన పి.హెచ్.డి.లో మార్గదర్శకుడు, అదియేకాక ఆయన విద్యాబోధకులకందరికీ ఆదర్శప్రాయులు.

కొరిడె పరివారమే ఒక విద్యావంతుల పరివారము శ్రీ కొరిడె రాజన్నశాస్త్రి గారు, శ్రీ కొరిడె రామారావు గారు, శ్రీ కొరిడె శంకరశర్మ గారు, శ్రీ కొరిడె విశ్వనాథ శర్మ గారు మరియు ఎందరో ధర్మపురి కొరిడె వారు అందరూ మహానుభావులు, సజ్జనులే కాక విద్యామూర్తులు మరియు నరసింహస్వామి మరియు రామలింగేశ్వర స్వామి భక్తులు.

డా॥ శ్రీ హనుమాన్‌శర్మ గారు శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారు ఈ మహత్కార్యమును ఒక తపస్సులాగా, సాధనలాగా, సేవలాగ, సాహిత్య, ఆధ్యాత్మిక సాహిత్య పూజవలెచేసి సాఫల్యత నందినారు. వారి తెలుగుసేత సుమధురము, సులభగ్రాహ్యము, సరళము మరియు సుశోభితము. వారి కార్యదక్షత మరియు కావ్య దక్షత వలన ఈ గౌతమీ మహత్మ్యము సౌందర్యానందమయ రూపమునందినది.

ఈ తెలుగుసేత దివ్య కావ్యములో మొత్తము **106** అధ్యాయములలో డా॥ హనుమాన్‌శర్మ గారు **84** అధ్యాయములు మరియు శ్రీ విశ్వనాథ శర్మగారు **22** అధ్యాయములు అనువదించినారు. ఉభయకవులు అనువాదమే కాక మూల శ్లోకములు గూడా తెలుగులో వ్రాసినారు. వారిద్దరి ప్రయత్నము, ప్రయాస, పరిశ్రమ మరియు ప్రావీణ్యము వలన మొదటిసారి గౌతమీ మహత్మ్యము పూర్ణముగా తెలుగువారికి లభించినది.

హృదయాన్ని తాకిన ఒక సున్నితమైన విషయము. ఉభయ కవుల వ్రాతప్రతులు సిద్ధమౌతున్న సమయములో ఒకనాడు కరీంనగర్ వెళ్లినపుడు సాయంత్రము డా॥ హనుమాన్ శర్మ గారికి ఫోన్ చేసినపుడు ఆయన కొన్ని వ్రాతప్రతులు తెచ్చిఇచ్చి పరస్పరానందము కలిగించినారు. ఆయన సౌజన్యము, సద్భావము, సంతోషము, సౌహార్ధత మరువరానిది. అప్పుడు ప్రేమ రూపంగ సమర్పించబోయిన కొంత మొత్తమును అప్పుడు వద్దనీ, తాను సేవాభక్తితోనే ఈ దివ్యకార్యముచేస్తూ ఉన్నానని చెప్పినారు.

అదే మా చివరిసారి భౌతికంగా కలవటము. తరువాత అనతి కాలములోనే ఆయన అమృత స్వరూపులై అవలీలగా పరమాత్మలో కలిసినారు. అమృతమ్ గౌతమీ మహత్మ్యం. వారి పరివారమును వారి కుమార్తె సౌ॥ గీర్వాణి మరియు సౌ॥ శర్వాణిలను కలసినపుడు వారి పితృభక్తి అవగతమైనది. వారిద్దరు తండ్రికి సరియైన తనయలు. వారు ఈ గ్రంథమును గూర్చి ఎంతయో శ్రమపడినారు.

సౌ॥ గీర్వాణి కంప్యూటరు ప్రతులను పరిశీలించి సరిదిద్ది, వ్యవస్థ చేసి పితృసేవచేసినారు. శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారు వారి ఉద్యోగ ధర్మములో ఎన్నియో పనులుచేస్తుంటూనే, పూజ్యనీయులైన వారి తండ్రి గారు శ్రీ రాజన్న గారి ఆరోగ్యము బాగాలేనందున వారి సేవచేస్తూనే గౌతమీ మాతసేవ కూడా చేసినారు. డా॥ హనుమాన్ శర్మగారు, శ్రీ విశ్వనాథశర్మ గారు కృతకృత్యులు, కృతార్థులు మరియు గౌతమీమాత కృపకు పూర్ణ పాత్రులు.

గౌతమీ గంగ ఒక పరమపవిత్ర నదీమతల్లి. గౌతమీ మహత్మ్యము అపారము. బ్రహ్మ పురాణమే ఆ విషయమును గూర్చి ఘోషించినది.

"అమృతం జాహ్నవీతోయం, అమృతంస్వర్ణముచ్యతే
అమృతం గోభవంచ ఆజ్యమమృతం సోమ ఏవచ
గంగయా వారిణాజ్యేన హిరణ్యేన తథైవచ
సర్వేభ్యేప్యతిధికం దివ్యమమృతం గౌతమీ జలం" బ్రహ్మ పురాణం **133/3**

"గంగాజలము అమృతము, సువర్ణము అమృతము, గోభావము అమృతము, నేయి అమృతము మరియు సోమరసము అమృతము.

గంగా జలములకన్న, నేయికన్న, బంగారుకన్న, అదే విధముగా అన్నింటికన్న అధికముగా దివ్యమైనది. అమృతమైనది గౌతమీ, గోదావరి పరమపవిత్ర జలము."

పురాణములలో ప్రప్రథమమైన బ్రహ్మపురాణవాక్కు వేదవాక్కు.

ఆ విధంగా మనగోదమ్మతల్లి, మన గౌతమీ గంగ, మన గోదావరీదేవి అన్ని నదులకన్నా శ్రేష్ఠమైనది. అందుకే వృద్ధగోదావరిగా భాగీరథీ గంగ సహితముగా అన్ని నదులకూ గౌరవ ప్రాయము.

అటువంటి తెనుగు గౌతమీ మహాత్మ్యమును ధర్మపురి వారి తరఫున, మంత్రపురి వారి తరఫున తెలుగు వారందరికీ శ్రీ సీతారామసేవాసదన్ వారు అందిస్తున్నందులకు ఆనందము.

తేది : **20-8-2014**

నమస్తే
నారాయణ

గౌతమీ మహాత్మ్యము - స్వానుభవము

గౌతమీ మహాత్మ్యము ఎన్నియోసార్లు వ్యక్తిగతంగా అయినందువలన ఇది స్వానుభవము

(1) **1952**లో ఐదవ తరగతిలో లెక్కలలో **30** మార్కులే వస్తున్నప్పుడు మా తల్లిదండ్రులు శ్రీమతి సీతమ్మ, శ్రీరామన్న గారల స్ఫూర్తితో, ప్రోత్సాహముతో మంథనిలో గోదావరీ తటమున వెలసిన సరస్వతీ దేవి వద్ద చేసిన ప్రార్థన మారాము (తిక్క), అభ్యాసము, అధ్యయనము వలన ఆనాటి నుండి మ్యానేజిమెంటు మ్యాథమెటిక్స్ వరకు లెక్కలలో **100** మార్కులు వచ్చినవి. ఇప్పటి వరకు ఏ ప్రాబ్లము కూడా సాల్వు కాకుండా వుండలేదు.

(2) **1955** మంథెనలో గోదావరిలో సహస్రలింగ క్షేత్రము వద్ద అనుజుడు శ్రీ అమరనాథ్ గోదావరిలో ఈదుతున్నప్పుడు హఠాత్తుగా గోదావరి పొంగివచ్చి దాదాపు సహస్రలింగ క్షేత్రము గుట్టను దాటి కొట్టుకోపోతున్నప్పుడు గోదావరీ మాతకు ప్రార్థన చేసినపుడు గోదావరిలో తిరుగు సుడిగుండము వచ్చి దానిలో అమరనాథుడు వెనుకకు వచ్చి గుట్టగట్టెక్కటము, మిత్రులు సువర్ణ సత్యనారాయణ, దహగం పద్మాకర్ ఈదుతూ వెళ్ళి అమరనాథుని తీసుకురావటం జరిగినది.

(3) **1982**లో సుజన గారితో కలిసి తిరుపతికి వెంకటేశ్వర దర్శనానికి బరోడా నుండి వెళ్లుతున్నప్పుడు కుంభ వర్షము వలన హైదరాబాద్ - తిరుపతి రైలు లైను కొట్టుకుపోయినప్పుడు, మంథెనకు వెళ్లితే గోదావరి తీరమున రామమందిరములో శ్రీ గట్టుగణపతి అన్నయ్య ద్వారా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవీ ద్వయముతో పాటు దివ్యమూర్తుల రూపములో దర్శనమిచ్చి మా వెంట వచ్చి బరోడాలో మా వెంటనే వున్నారు.

(4) **1983**లో జీవనములో దాటలేని క్లిష్ట పరిస్థితి వచ్చినపుడు మంథని గోదావరిలోని సహస్రలింగ క్షేత్రము వద్ద సుజన గారు వెంట వుండగా గోదావరీ జలములలో అన్నగారు శ్రీ పంగునూరి రామన్న గారి ద్వారా ఒకే పానవాటము పైనవున్న కాళేశ్వర ముక్తేశ్వర లింగము లభించటము, వెంటనే శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి వారి గీతా మకరందము బావగారు శ్రీ వాసాలమర్రి గోపాల్‌కిషన్ గారి ద్వారా చేతులలోనికి వచ్చి, గీతాయోగము జరిగి, ఆత్మసిద్ధి, దైవస్పర్శ జరిగి కష్టములను దాటి మంథెనలో, గుజరాతులో మరియు దేశవిదేశములలో సేవచేసే అవకాశము వచ్చినది. రచనలు ప్రారంభమై **500**పైగా పుస్తకములు ప్రకాశమై నారాయణ గురూజీ పేరుతో పిలువబడటము జరిగినది.

(5) **2008**లో సుజన గారితో కలిసి **18** రోజులలో అసంభవముగా అనిపించిన **4000** కి.మీ. గోదావరీ ప్రదక్షిణా యాత్ర బ్రహ్మగిరి నుండి సముద్రము వరకు, సముద్రము నుండి బ్రహ్మగిరి వరకు దివ్యముగా సంపన్నము అయినది (గౌతమీ దర్శనము - అనుబంధము చూడగలరు.) ఈ యాత్రలో నవయుగ సప్తఋషుల దర్శనము అయినది.

(6) **2008**లోనే సుజనగారి సహవాసముతో గోదావరీ ప్రదక్షిణాయాత్ర సమయములో బూర్గంపాడులో రాత్రి **2** గం॥లకు గోదావరీదేవి కుండలినీ స్వరూపము దర్శనమైనది. (గౌతమీ దర్శనము - అనుబంధము చూడగలరు.)

(7) 2008లో సహస్రలింగ క్షేత్రము వద్ద శ్రీ మారుతిశాస్త్రి గారు సంకల్పము చెప్పుచుండగా గోదావరి స్నానము అయిన వెంటనే ఆయన కూర్చున్న రాయి సుజన గారు చూసి లేపుతే శివలింగములతో పాటు ఉన్న అందమైన గణపతి కనిపించి, బరోడాలోని మా ఇంటికి వచ్చి సహస్రలింగ గణపతిగా ప్రశస్తినందినారు.

(8) 2008లో అపూర్వ కుమార్తెలు సౌ॥ లలిత పద్మలతో ఉదయం గోదావరి వెళ్లినపుడు అమృత కుండములో అద్భుతమైన దివ్యానుభూతి అయి పద్మగారి వలన గౌతమీ దర్శనము ఆంగ్లములో "గౌతమీ దర్శన్" అని అనువదింపబడినది.

(9) 2010లో తెలంగాణా ప్రాంతములో వర్షములు లేక గోదావరిలో ఏ మాత్రము నీరు లేనపుడు గోదావరితటమున శ్రీ రామేశ్వరలింగము వద్ద మంథని మహాజనుల మరియు అష్టధని దుర్గాంబ తల్లి సమక్షములో 24 గం॥ల నిరాహారము, జాగరణ ధ్యానములతో తపస్సుచేసినపుడు అదే రాత్రి మే మాసములో వర్షము కురిసి వానసాగినది. అప్పటి నుండి గోదావరిలో నీరు లేకపోలేదు.

(10) 2011లో మంత్ర కూటములో కాకతీయ కాలమునాటి గోపీజనవల్లభ ఆలయము యోజనచేసినపుడు మంత్రకూట ప్రశస్తి పుస్తకము ముద్రణకు వెళ్లుతున్నపుడు చివరిదినమునాడు శ్రీ పాండుచారితో పాటు పరిశోధనలో వెతుకుతున్నప్పుడు గోదావరీ తటమున పురాతన ఆలయ శిథిలములలో కాకతీయకాలపునాటి గోపీజనవల్లభుని దివ్యశిల్పము కనిపించినది. వెంటనే శ్రీ మంత్రకూట గోపీజనవల్లభుని మందిరము నిర్మాణమైనది.

(11) 2013లో గోదావరీతటమున శ్రీమతి పార్వతమ్మ గారి సంకల్పముతో శివపురాణ శ్రవణ సమయమున ధ్యానములో శ్రీ లలితాదేవి దర్శన స్ఫూర్తి కలగటము, దానివలన మంథెనలో శ్రీ లలితాంబికాదేవి దివ్య ఆలయము నిర్మాణము అవటము జరిగినది.

(12) 2014 సెప్టెంబరులో గోదావరిలో సహస్ర లింగక్షేత్రములో మరియు గోదావరి ప్రవాహములో మిత్రులు, ఉత్తమ ఆధ్యాత్మికయోగి దివ్యాత్మస్వరూపులు శ్రీ వడువత మధుసూదన్‌గారితో ఉపనిషద్సమాన సంవాదము అనుభూతి, నదీస్వరూప దర్శనము జరిగినది.

(13) 2011లో శ్రీ సీతారామ సేవాసదన్‌వారి శ్రీ లక్ష్మణరావు, శ్రీ శ్యాంసుందర్‌గారు మరియు మా సదన్‌సేవలో ఉన్న మిస్రీ బాపు గారి యోగాదానము వలన గోదావరి వరదలలో జరిగి శిథిలములైన సప్తమాతృకలు, అశ్వారూఢాదేవి, 21 శివలింగములు మహాలింగములు అద్భుత గోదావరి మాతా విగ్రహము మొదలైన శిల్పసంపదను పునరుద్ధరణ చేయటము చాలా సంతోకరమైనది.

(14) మార్చి 2011లో మంత్రకూట ప్రశస్తి గ్రంథము వ్రాస్తున్నప్పుడు సహస్రలింగక్షేత్రము కొండపైన పరిశోధనలో ఒక విచిత్రమైన దేవి శిల్పము కనిపించినది. దానిని మరల యథాస్థానములో శ్రీ సీతారామ సేవాసదన్ సేవ ద్వారా నిలబెట్టడం జరిగినది. ఆ చిత్రములో మంత్రకూట ప్రశస్తి 11వ పేజీలో కలవు. సెప్టెంబర్ 2014 నాడు ఈ గౌతమీ మహాత్మ్యము ముద్రణకు వెలుతున్న చివరి రోజునాడు ఆ దివ్యమూర్తి మకరవాహిని అయిన గోదావరిదేవి అని పూర్తి సిద్ధానుభూతి అయినది. ఆ దివ్యమూర్తి దర్శనము ఈ గ్రంథము యొక్క కవరు వెనుక లోపలి పేజిలో పొందగలరు.

నారాయణ

బ్రహ్మపురాణము మంగళ శ్లోకములు

శ్లో॥ యస్మాత్ సర్వమిదం ప్రపంచరచితం మాయా జగజ్జాయతే
యస్మిన్ తిష్ఠతియాతి చాంత సమయే కల్పానుకల్పేపునః
యంధ్యాత్వామునయః ప్రపంచరహితం విందంతి మోక్షం ధ్రువం
తం వందే పురుషోత్త మాఖ్యమమలం నిత్యంవిభుం నిశ్చలమ్॥ బ్ర.పు. I.1.1

ఆ పురుషోత్తముడిని నమస్కరించుచున్నాను. ఈ పురుషోత్తమ నామ నిర్వచనమును భగవద్గీత యందు

యస్మాత్ క్షీరమతీతోహం అక్షరాదపిచోత్తమః
అతోస్మిలోకే వేదేచ ప్రధితః పురుషోత్తమః ॥5॥ 18 శ్లో॥

అంతర్యామి బ్రహ్మణమున యాజ్ఞవల్క్యుడిని మైత్రేయి నిజమైన సుఖము ఏవిధంగా కలుగును అని అడిగినప్పుడు ఆత్మ జ్ఞానము ద్వారానే సుఖము కలుగును. కనుక ఆ ఆత్మను తెలుసుకో ఆ ఆత్మ(బ్రహ్మ) దర్శనమును గూర్చి శ్రవణ మనన నిధిధ్యాసనము చేయవలయును అని ఆ ఆత్మను గూర్చి అనగా బ్రహ్మను గూర్చి శ్రవణము శృతిస్మృతి పురాణముల ద్వారా చేయాలి. ఆ బ్రహ్మను గూర్చి తెలుసుకోవాలంటే బ్రహ్మలక్షణం తెలియాలి. లక్షణమనగా వ్యావృత్తిః వ్యవాహారోవాలక్షణస్యప్రయోజనం అన్నారు. దేనిని తెలపాలి అనుకున్నామో దానిని ఇతరముల నుండి వేరుచేసి చూపునది. బ్రహ్మను గూర్చి అధికారి భేదేన రెండు లక్షణములను చెపుతారు. తటస్థ లక్షణం, స్వరూప లక్షణం.

తటస్థ లక్షణమనగా : యావల్ల క్షకాలమనవస్థితత్వే సతితద్వ్యా వర్తకం లక్ష్యము కంటే వేరై లక్ష్యమున్నంతవరకు ఉండవలసిన అవసరం లేనిదై ఆ వస్తువును ఇతరములనుండి వేరు చేయునది. స్వరూపలక్షణమనగా స్వరూపమే లక్షణముగాగలది. పైదానికి దృష్టాంతము శాఖాగ్రేచంద్రఃశాఖాయాం చంద్రః కాకవద్దవదత్త గృహం మొదలగునవి. కొమ్మపైన చంద్రుడు అనగా ఎప్పుడు ఆ కొమ్మపైన చంద్రుడుండవలసిన పనిలేదు. కాని స్థూలారుంధతీ న్యాయానుసారము. స్థూలముగా కనబడుతున్న ఆ చెట్టు కొమ్మను పట్టి చంద్రుడిని గుర్తించవచ్చు. కొన్ని నిమిషములకు చెట్టు కొమ్మపైన చంద్రుడు లేకున్నను ప్రదృష్ట ప్రకాశశ్చంద్రః = గొప్ప ప్రకాశము గలవాడు చంద్రుడు. ఇది స్వరూప లక్షణం.

గొప్ప ప్రకాశము చెంద్రుడిని విడిచి ఎప్పుడు ఉండదు. బ్రహ్మ ఏది? అని జిజ్ఞాస కలిగినప్పుడు ఇతర దిక్కుల నుండి చిత్తమును మరలించుటకు కనబడుచున్న చంద్రుడికి కొమ్మకు ఏ సంబంధం లేకున్నా, కొమ్మ ద్వారా పరిచయం చేయడమే జగత్సృష్టి గూర్చి చెప్పడం. "బ్రహ్మవిదాప్నోతిపరం బ్రహ్మను తెలిసికొన్నవాడు ఆ బ్రహ్మను పొందుతాడు అన్నప్పుడు బ్రహ్మ అనగా ప్రధానమని జీవాదులని చతుర్ముఖుదులని భ్రాంతి కలిగినప్పుడు. చంద్రుడనగా మెరుస్తున్న నక్షాదులు కాదు. పెద్ద వెలుగుగలవాడని చెప్పినట్లుగా సత్యంజ్ఞానమనంతం బ్రహ్మయని స్వరూప లక్షణం చెప్పడం పురాణముల యొక్క పరమతాత్పర్యము బ్రహ్మ ప్రాప్తియే.

అపశూద్రాధికరణమున అన్ని వర్ణములవారు. బ్రహ్మ జ్ఞానమును పొందవచ్చును. వేదపూర్వక నిశేధమేకాని బ్రహ్మజ్ఞానము యందే నిశేధమని చెప్పడం లేదన్నారు భగవాత్పాదులు. "జ్ఞానస్యైకాన్తిక ఫలత్వాత్ శ్రావయేచ్ఛతురోవర్ణాన్" ఇతిచేతిత హాసపురాణాధిగమే చాతుర్వర్ణ్యస్య అధికారస్మరణాత్, వేదపూర్వకస్తు నాస్త్యధికారః, శూద్రాణామితి స్థితం॥

(శ్రావయేచ్ఛతురోవర్ణాన్ అన్నప్పుడు వేదాధికారమున్న పండితులకు గూడా వినిపించాలి అని ఉన్నది కనుక పండితులకు పురాణములయందు అనాధరణము పనికిరాదని గ్రహించాలి).

గోదావరి శ్రీ గౌతమీమహాత్మ్యాది అనేక మాహాత్మ్యములచేత అలంకృతమైన బ్రహ్మపురాణమున శ్రీవేద వ్యాసులవారు లక్షణద్వయ ప్రతిపాద్యమైన బ్రహ్మను మొట్టమొదలుగా నమస్కరించుచున్నాడు.

క్షరస్సర్వాణి భూతానిక్షరమనగా నశించునది సర్వభూతములు అనగా సమస్త కార్యసముదాయమును నిర్మిత ప్రపంచమును క్షరమనుండురు. అక్షరమనగా భగవంతుడి మాయశక్తి నశించు మార్పుచెందు స్వభావం కలిగిన ఈ కార్యప్రపంచోత్పత్తికి కారణమైనది. ఏ విధముగా కారణము? సంసారి జన్తు కామ కర్మాది సంస్కారాశ్రయః (శం, భా) అనగా ఈ సృష్టిలో మనము అనేక కర్మలు చేసినాము ప్రళయము వచ్చినది. అందరూ వెళ్ళిపోయినారు. అనేక జీవులు మళ్ళీ పునఃసృష్టిలో పుడుతారు నానారకాలుగా సృష్టి జరుగుతుంది. ఎట్లు జరుగుతుంది అనగా కోరికలు కర్మలు కలిగిన జీవులు ఆ ఆ సంస్కారములచేత ప్రళయమున ఈ మాయాశక్తిని ఆశ్రయించి ఉంటారు.

పునఃసృష్టిలో ఈ కోరికలు కర్మల ఫలములు కలిగి మళ్ళీ వివిధ రకములుగా పుడుతారు. ఈ విధముగా సంసారమునకు కారణమే తప్ప బ్రహ్మవలే అభిన్ననిమిత్తోపాదాన కారణము కాదు. సంసారబీజానంత్యాత్ నక్షరతీత్య క్షరః (శంకర భాష్యం) సంసార బీజములు అనంతములు కనుక ఎప్పడికి తరగనిది కనుక అక్షరం. క్షరాక్షరములంకంటే విలక్షణమైనది పురుషోత్తముడు అను పేరు గలగినది. అమలం అవిద్యాతత్కార్యలక్షణమలము లేనట్టిది. నిత్యం = అవినాశి, విభూ = వివిధం బ్రహ్మాది స్థావరాంత ప్రాణిబేధైర్భవతీతివిభుం (శంకర భాష్యం) బ్రహ్మ మొదలగు స్థావర = (రాళ్ళు చెట్లు మొదలగు ప్రాణుల రూపమునగలది, నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం (ముండకం 1-6) నిశ్చలం = వ్యాపకమైనది. ప్రపంచరహితం = శుద్ధమైన ఆత్మ స్వరూపముగలది.

పరస్మాత్ సర్వమిదం ప్రపంచరచితం మాయాజగత్ జాయతే సర్వమిదం ప్రత్యక్షాది ప్రమాణములకు విషయభూతమై నామరూపాత్మకమై విస్తారముగా మాయాజగత్తు ఎవరినుండి పుట్టుచున్నదో

మాయాజగత్తనగా !

జగత్తునకు కారణము బ్రహ్మనా? మాయనా! అనగా మాయా విశిష్ట చైతన్యమే జగత్తు సృష్టికి కారణము అనుమానికాధికరణమున, తదధీనత్వాదర్థవత్॥ (1-4.3 బ్ర. సూ)

అర్థవతీహిసా నహితయావినా పరమేశ్వరస్యాప్రష్టుత్వం
సిద్ధ్యతి, శక్తిరహితస్య ప్రవృత్యనుపపత్తేః (శం, భా)

భృగువు వరుణుడైన తండ్రిని ఆశ్రయించి బ్రహ్మలక్షణమును తెలుపుమనగా యతోవా ఇమాని భూతాని జాయంతే (భృవల్లీ సమస్తము ఏకడనుండి పుడుతుందో అని అంటారు. ఇదే మొదటి పాదమునకు ఉపజీవ్యము. యస్మిన్‌తిష్ఠతి దేనియందు జగత్తు నిలుపుచున్నదో యేనజాతాని జీవంతి (భృవల్లీ)

యాతిచాంతసత్యసమయే కల్పానుకల్పేపునఃు, చివరకు ప్రతి కల్పముయందు దేనిని చేరుచున్నదో, యత్ప్రయంత్య భిసం విశంతి (భృవల్లీ)

ఉత్పత్తిస్థితి కాలేషుయదాత్మతాంనజహతిభూతాని
తదేతత్ బ్రహ్మణోలక్షణం (శం, భా)

అని ధ్యానించి మననశీలురైనవారు. ప్రపంచరహితమైన నిశ్చయమైన మోక్షమును పొందుచున్నారో అనగా

అవిద్యాత్మకమైన జగత్ కార్యరూపమునకు కారణమైన అజ్ఞానమనే జగదుత్పత్తి బీజశక్తి ధ్యానమనే విద్యచేత జ్ఞానం చేత కాల్చబడడం వలన మోక్షమును పొందుచున్నారు.

మోక్షమనగా అనాది నుండి తనయందుగల అజ్ఞానముచే కల్పింపబడిన అనాత్మకమైన దేహాదులయందు ఆత్మత్వ అభిమానరూపమైన బంధము తొలగిపొతూ తన స్వస్వరూపమైన సత్య, జ్ఞాన, ఆనందమును పొందడం, పొందడమనగా తెలుసుకోవడమే.

శ్లో॥ యుంధ్యాయంతిబుధాః సమాధి సమయే శుద్ధం వియత్సన్నిభం
నిత్యానందమయం ప్రసన్నమమలం సర్వేశ్వరం నిర్గుణం
వ్యక్తా వక్తపరం ప్రపంచరహితం ధ్యానైక గమ్యం విభుం
తంసంసారవినాశ హేతుమజరం వందే హరింముక్తిదం బ్ర.పు. I.1.2

ముక్తిని ప్రసాదించు సమస్త దోషములను హరించు భగవంతుడిని ఆత్మ స్వరూపమును నమస్కరించుచున్నాను.

ఆరుభావ వికారములు లేనివాడు సుఖ దుఃఖాత్మకమైన సంసారమును నశింపచేయువాడును సర్వాత్మకుడును సర్వవ్యాప్తియును అతడు ధ్యానైక గమ్యుడు =

స్వదేహ మరణిం కృత్వా ప్రణవంచోత్తరారణిం
ధ్యాన నిర్మథనాభ్యాసాత్ దేవంపశ్యేన్నిగూఢవత్ ॥ శ్వేతాశ్వ 1-14

తన శరీరమును అరణిగా చేసి ఓంకారమును ఉత్తరారణిగా చేసి ధ్యానమనే మథనమును చేయగా దాని ద్వారానే జ్యోతిరూప పరమాత్మను గూఢంగా ఉన్న అగ్నిని వర్మించినట్టుగా దర్శించేవారు. అజ్ఞానము తొలగడం ద్వారా ప్రపంచము ఆత్మగానే భాసించునుగాన అట్టి ప్రపంచరహితుడును వ్యక్తం = పృథివీ, నీరు, అగ్ని, అవ్యక్తము = వాయురాకాశములు, వాహికం వాటికంటే వేరైనవాడును లేదా వ్యక్తము = ఈ జగత్తు అవ్యక్తము దానికి కారణము వాడికంటే పరమైనవాడును.

నిర్గుణం సత్యరజస్తమోగణములు లేనివాడును. సర్వమునకు నియామకుడును. ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్ ॥

అవిద్యారహితుడును ఆనంద స్వరూపుడును మూడు కాలములయందు నాశములేనివాడును. ఆకాశముతో సామానముగా వెలుగొందువాడును.

నతస్య ప్రతిమా అస్తి, అని వేదం చెప్పుతుంది. ఆకాశమువలె అని ఎట్లు చెపుతామంటే

నిరతిశయ మహత్వాయ నఆకాశసమత్వాయ ।
యథా ఇషురివ సవితాధావతి ఇతిక్షిప్రగతిత్వాయ ఉచ్యతే

నేషుతుల్య గతిత్వాయ, మహత్వము తెలపడానికి వేరే బ్రహ్మ సమానము లేదు. కనుక ఆకాశంతో పోల్చడమే తప్ప ఆకాశసమానమని కాదు. సూర్యుడు బాణం వలె పరిగెత్తుతున్నాడు అంటే వేగంగా వెళ్ళుచున్నాడనే భావం, కాని సూర్యుడి నడక బాణం నడకవలె ఉందని కాదు (బ్రహ్మసూత్రశం, భ్రావియదధికరణం)

శుద్ధుడు - బాహ్యమైన విషయరాగాదుల దోషముచే కలుషితుడు కానట్టి వాడును అయిన హరిని, సమాధీయతే

అస్మిన్‌మనః ఇతి సమాధిః అంతః కరణమున వేరేచింత లేక మనస్సును నిలిపిన సమయమున ఏ బుధులైతే ధ్యానించుచున్నారో అట్టి శ్రీహరిని నమస్కరించుచున్నాను.

బుధుడనగా :
యస్యసర్వేసమారంభాః కామసంకల్పవర్జితాః
జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం తమాహుః పండితం బుధాః
ఎవరు ఆచరించే కర్మలు కామసంకల్పవర్జితములో అనగా

ఈ కోరిక నెరవేరడం కొరికని, లేదా నేను చేస్తున్నాను అథవా చేయాలి అని అనుకోడు. కర్మాదులయందు అకర్మాదులను దర్శించడమే జ్ఞానం, అజ్ఞానాగ్ని చేత శుభ అశుభ కర్మలు కాల్చివేయబడ్డాయో అట్టివారిని పండితులని బుధులని అంటారు.

తేది : 25-8-2014

మంగళంపల్లి వేణుగోపాలశర్మ

బ్రహ్మ మహా పురాణే సప్తతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యమ్

ప్రథమోఽధ్యాయః

1. తీర్థ బేధవర్ణనమ్

శ్లో॥ శ్రీ గణేశం నమస్కృత్య బ్రహ్మణా గదితం పురా,
మాహాత్మ్య మాంధ్రభాషాయాం గౌతమ్యాః లిఖ్యతే మయా॥

శ్లో॥ బ్రహ్మవిష్ణుశివశ్చైవ సృష్టిస్థిత్యన్తకారిణః
ఆంధ్రభాషానువాదేస్మిన్ భవేయుర్జ్ఞానహేతవః॥

శ్లో॥ మహాత్మ్యం గౌతమీనద్యాః హనూమచ్ఛర్మణామయా,
లిఖ్యతేఽత్ర యథాశక్తి మోదాయ విదుషాం భవేత్॥

తా॥ ఈ గౌతమీ మాహాత్మ్యాన్ని ఆంధ్రీకరించుటకు ముందుగా గణేశునికి నమస్కృతులిడుతున్నాను.
సృష్టి స్థితిలయకారులైన బ్రహ్మవిష్ణు శివులవలె జ్ఞాన హేతులైన ఆంధ్రభాషానువాదము చేయుచున్నాను. హనుమచ్ఛర్మనైన నాచేత గౌతమీ నది యొక్క మాహాత్మ్యాన్ని నాయధాశక్తి అందరికీ మొదము చేకూర్చేటట్లు లిఖించ పూనుకొంటిని.

మూ॥ బ్రహ్మాణం ప్రతి తీర్థ సంఖ్యా విషయకో నారద ప్రశ్నః :-

బ్రహ్మోవాచ :-
సర్వేషాం చైవ తీర్థానాం క్షేత్రాణాం చ ద్విజోత్తమాః,
జప హోమ వ్రతానాం చ తపోదాన ఫలాని చ॥ ॥1॥

న తత్పశ్యామి భో విప్రా యత్తేన సదృశం భువి,
కించాత్ర బహునోక్తేన భాషితేన పునఃపునఃః॥ ॥2॥

తా॥ తీర్థ సంఖ్యా విషయమున బ్రహ్మను గూర్చి నారదుడు గావించిన ప్రశ్న.

బ్రహ్మ ఇట్లు చెప్పెను.

ఓ బ్రాహ్మణోత్తములారా! సమస్త తీర్థములలోను క్షేత్రములలోను జపఽహోమఽవ్రతములు, తపస్సు-దానములు చేయుట వలన కలుగు ఫలములేవియును, ఆ పురుషోత్తమ క్షేత్రమున కలిగెడు వానికి సాటివచ్చు వానిని నేనింతవరకు కాంచలేదు. ఈ విషయమున ఎక్కువగా చెప్పుటచే గాని మరల మరల మాటలాడుటచేగాని ఏమి లాభము? (1-2)

మూ॥ సత్యం సత్యం పునః సత్యం క్షేత్రం తత్పరమం మహత్,
పురుషాఖ్యం సకృద్దృష్ట్వా సాగరామ్భఃసమాప్లుతమ్॥ ॥3॥

బ్రహ్మవిద్యాం సకృజ్జ్ఞాత్వా గర్భ వాసో న విద్యతే,
హరేః సన్నిహితే స్థాన ఉత్తమే పురుషోత్తమే॥ ॥4॥

సంవత్సర ముపాసీత మాసమాత్ర మథాపివా,
తే జప్తం హుతం తేన తేన తప్తం తపో మహత్॥ ॥5॥

తా॥ 'పురుష' అను పేరుగల శ్రేష్ఠమైన ఆ క్షేత్రము గొప్పది. సత్యము అది సత్యము. మరియు సత్యము. సాగర జలముతో శోభించునట్టి ఆ క్షేత్రమును ఒకమారు దర్శించిన, (3) బ్రహ్మవిద్యను తెలుసుకొన్నను మరల గర్భవాసము కలుగదు. హరియొక్క సాన్నిధ్యము గల ఉత్తమమైన పురుషోత్తమ స్థానమును (4) సంవత్సరము సేవించవలెను లేదా మాసమాత్రము ఐనను సేవించవలెను. అట్లు సేవించినవానిచే యాగము చేయబడినట్లే, గొప్ప తపస్సు గావించబడినట్లే అగును. (5) అనగా అట్టి ఫలమును పొందినవాడగునని భావము.

మూ॥ స యాతి పరమం స్థానం యత్ర యోగేశ్వరో హరిః,
భుక్త్వా బోగా న్విచిత్రాంశ్చ దేవయోషి[1]త్సమన్వితః॥ ॥6॥

కల్పాన్తే పునరాగత్య మర్త్యలోకే నరోత్తమః,
జాయతే యోగినాం విప్రా జ్ఞాన[2]జ్ఞేయోద్యతో గృహే॥ ॥7॥

సంప్రాప్య వైష్ణవం యోగం హరేః స్వచ్ఛన్దతాం వ్రజేత్,
కల్పవృక్షస్య రామస్య కృష్ణస్య భద్రయా సహ॥ ॥8॥

తా॥ అట్టివాడు యోగేశ్వరుడైన హరి నివసించెడు పరమస్థానమును పొందును. ఓ విప్రులారా! అచ్చట దేవకాంతలతో గూడి విచిత్రములైన భోగములననుభవించి (6) కల్పాన్తమునందు మరల మర్త్యలోకమును చేరి జ్ఞానము-జ్ఞేయముల జిజ్ఞాస గల నరోత్తముడై యోగీశ్వరుల గృహమున జన్మించును. (7) మరియు వైష్ణవ యోగమును (జ్ఞానమును) పొంది హరియొక్క స్వచ్ఛన్ద భావము (సారూప్యము) నొందును. ఇట్లు నాచే కల్పవృక్షము యొక్క, రాముని యొక్క, సుభద్రా సహితుడైన కృష్ణుని యొక్క మహత్త్యము చెప్పబడినది (8).

మూ॥ మార్కణ్డేయేన్ద్ర ద్యుమ్నస్య మాహాత్మ్యం మాధవస్య చ,
స్వర్గ ద్వారస్య మాహాత్మ్యం సాగరస్య విధిః క్రమాత్॥ ॥9॥

మార్జనస్య యథాకాలే భాగీరథ్యాః సమాగమమ్,
సర్వమేతన్మయా ఖ్యాతం యత్పరం శ్రోతుమిచ్ఛథ॥ ॥10॥

ఇన్ద్ర ద్యుమ్నస్య మాహాత్మ్యం ఏతచ్చ కథితం మయా,
సర్వాశ్చర్యం సమాఖ్యాతం రహస్యం పురుషోత్తమమ్॥ ॥11॥

పురాణం పరమం గుహ్యం ధన్యం సంసార మోచనమ్,

తా॥ మరియు మార్కండేయుని, ఇంద్రద్యుమ్నుని, మాధవుని మాహాత్మ్యము, స్వర్గద్వార-సాగరముల మాహాత్మ్యములు క్రమముగా చెప్పబడినవి. భాగీరథీ సమాగమము, తగు సమయమున మార్జన (స్నాన) విధి మొదలగు విషయములన్నియు చెప్పితిని. ఇంకను ఏమి వినగోరెదరు. (9-10). ఇంద్రద్యుమ్నుని ఈ మాహాత్మ్యమును

గూడ చెప్పితిని. సర్వాశ్చర్యకరమైన, రహస్యమైన ఈ పురుషోత్తమ పురాణము పరమ గుహ్యము, ధన్యము, సంసార బంధవిమోచనమునై యున్నది. (11$^{1}/_{2}$).

1) సమన్వితాన్. క॥ 2) జ్ఞేయో యతో గృహీ. సం॥

మునయ ఊచుః :-

మూ॥ న హి నస్తృప్తిరస్తీహ శృణ్వతాం తీర్థవిస్తరమ్॥ ॥12॥

పునరేవ పరం గుహ్యం వక్తు మర్హస్యశేషతః,
పరం తీర్థస్య మాహాత్మ్యం సర్వతీర్థోత్తమోత్తమమ్॥ ॥13॥

తా॥ "మహాత్మా! తీర్థముల యొక్క విస్తారమైన ఈ మాహాత్మ్యమును వినినప్పటికిని మాకు తృప్తికలుగలేదు. ఇంకను మిగుల రహస్యమైన విషయమునంతయు నిశ్శేషముగ చెప్పెదవుగాక. సర్వతీర్థములలోను ఉత్తమమైన తీర్థముయొక్క శ్రేష్ఠమైన మాహాత్మ్యమును వినిపించ తగుదువు" అని బ్రహ్మతో మునులు మనవి చేసుకొనిరి. (12-13).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇమమేవ పురా ప్రశ్నం పృష్టో-స్మి ద్విజ సత్తమాః,
నారదేన ప్రయత్నేన తదా తం ప్రోక్తవానహమ్॥ ॥14॥

తా॥ ఓ బ్రాహ్మణోత్తములారా! ఇదే ప్రశ్నను పూర్వము ప్రయత్నపూర్వకముగా నారదుడు నన్ను ప్రశ్నించగ అప్పుడతనికి నేను చెప్పియుంటిని. (14) ఎట్లనగా? అని బ్రహ్మచెప్పెను...

నారద ఉవాచ :-

మూ॥ తపసో యజ్ఞ దానానాం [1]తీర్థానాం పావనం స్మృతమ్,
సర్వం శ్రుతం మయా త్వత్తో జగద్యోనే [2]జగత్పతే॥ ॥15॥

కియన్తి సన్తి [3]తీర్థాని స్వర్గ మర్త్య రసాతలే?
సర్వేషామేవ తీర్థానాం సర్వదా కిం విశిష్యతే॥ ॥16॥

తా॥ 'ఓ జగత్కారణా! జగత్పతీ! నీనుండి తపస్సు_యజ్ఞ_దానముల, తీర్థముల పావనత్వమును గూర్చి నేను సర్వమును వింటిని. (15). స్వర్గ_మర్త్య_పాతాల లోకములలో ఎన్ని తీర్థములున్నవి? సమస్త తీర్థములలో సర్వదా ఏది విశిష్టమైనదో తెల్పుము" అని నారదుడు బ్రహ్మదేవుని ప్రశ్నించెను. (16).

బ్రహ్మోవాచ :-

మూ॥ చతుర్విధాని తీర్థాని స్వర్గే మర్త్యే రసాతలే,
దైవాని ముని శార్దూల ఆసురాణ్యారుషాణి చ॥ ॥17॥

మానుషాణి త్రిలోకేషు విఖ్యాతాని సురాదిభిః,
మానుషేభ్యశ్చ తీర్థేభ్య ఆర్షం తీర్థమనుత్తమమ్॥ ॥18॥

ఆర్షేభ్యశ్చ తీర్థేభ్యః ఆసురం బహు పుణ్యదమ్,
ఆసురేభ్య స్తథా పుణ్యం దైవం తత్సార్వకామికమ్॥ ॥19॥

తా॥ ఓ మునిశ్రేష్ఠా! నారదా! స్వర్గ॒ మర్త్య॒ రసాతల ములందలి తీర్థములు దైవములు, ఆసురములు, ఆర్షములు, మానుషములని నాలుగు విధములుగా సురాదులచే ముల్లోకములలో ప్రసిద్ధిగావించబడినవి. (17$^{1}/_{2}$). మానుష తీర్థములకన్న ఆర్షతీర్థములు అత్యుత్తమములు, ఆర్ష తీర్థములకంటె ఆసుర తీర్థములు బహుపుణ్యములనిచ్చును. ఆసుర తీర్థములకన్న దైవతీర్థములు పుణ్యప్రదములు, సకల జనుల కోరికలను నెరవేర్చునవి. (18, 19).

1) తీర్థసేవన ముత్తమమ్. ఇతి శ్రుతిః 2) జగత్ప్రభో. 3) యద్భేదాని తీ॥

మూ॥ బ్రహ్మావిష్ణుశివైశ్చైవ నిర్మితం దైవముచ్యతే,
త్రిభ్యో యదేకం జాయేత తస్మాన్నాతః పరం విదుః॥ ॥20॥

త్రయాణామపి లోకానాం తీర్థం మేధ్యముదాహృతమ్,
తత్రాపి జామ్బవం ద్వీపం తీర్థం బహుగుణోదయమ్॥ ॥21॥

జామ్బవే భారతం వర్షం తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్,
కర్మభూమి ర్యతః పుత్ర తస్మాత్తీర్థం తదుచ్యతే॥ ॥22॥

తా॥ బ్రహ్మ-విష్ణు-శివులచే నిర్మించబడిన తీర్థము దైవ తీర్థమని చెప్పబడుచున్నది. ఆ త్రిమూర్తులచే ఏ ఒక్క తీర్థమైతే ఏర్పడునో అట్టి తీర్థమునకన్న శ్రేష్ఠమైనది వేరొకటి లేదని చెప్పెదరు. (20). ముల్లోకములలోను తీర్థము పవిత్రమైనదిగా చెప్పబడినది. అందులోను జమ్బూద్వీపమందలి తీర్థము బహు ఫలములను (గుణములను) కలుగచేయును. ఆ జమ్బూద్వీపమందు భారతవర్ష మందలి తీర్థము ముల్లోకములందును ప్రసిద్ధము. ఎందులకనగా భారతవర్షము (దేశము) కర్మభూమి. కుమారా! అందువలన అది (భారత వర్షము) తీర్థమని చెప్పబడుచున్నది. (21, 22).

మూ॥ తత్రైవ యాని తీర్థాని యాన్యుక్తాని మయా తవ,
హిమవద్వింధ్యయోర్మధ్యే షణ్ణద్యో దేవసంభవాః॥ ॥23॥

తథైవ దేవజా బ్రహ్మన్దక్షిణార్ణవ వింధ్యయోః,
ఏతా ద్వాదశ నద్యస్తు ప్రాధాన్యేన ప్రకీర్తితాః॥ ॥24॥

అభిసంపూజితం యస్మా ద్భారతం బహు పుణ్యదమ్,
కర్మభూమి రతో దేవై ర్వర్షం తస్మాత్ప్రకీర్తితమ్॥ ॥25॥

తా॥ ఆ భారత వర్షమున ఏ తీర్థములు కలవో, ఏవైతే నాచే నీకు చెప్పబడినవో, అట్టి హిమవత్ పర్వత-విధ్య పర్వతముల మధ్యలో నున్న ఆరు నదులు దేవసంభవములు. (23). అట్లే ఓ నారదా! వింధ్య పర్వత - దక్షిణ సముద్రముల మధ్యనున్న ఆరు నదులు దేవసంభవములు. ఈ పన్నెండు నదులు ప్రాధాన్యముగా కీర్తించబడినవి. (24). ఎందువల్లనైతే భారతము అన్నివైపుల నుండియు పూజింపబడుచున్నదో, బహుపుణ్యముల నిచ్చుచున్నదో అందువలన ఈ భారత వర్షము కర్మభూమియని దేవతలచే కీర్తించబడినది. (25).

మూ॥ ఆర్షాణి చైవ తీర్థాని దేవజాని క్వచి త్క్వచిత్,
ఆసురై రావృతాన్యాసం స్తదేవాసురముచ్యతే॥ ॥26॥

దేవేష్వేవ ప్రదేశేషు తపస్తప్త్వా మహర్షయః,
దైవ ప్రభావాత్తపస ఆర్షాణ్యపి చ తాన్యపి॥ ॥27॥

ఆత్మనః శ్రేయసే ముక్త్యై పూజాయై భూతయేఽధవా,
ఆత్మనః ఫలభూత్యర్థం యశసోఽవాప్తయే పునః॥ ॥28॥

మానుషైః కారితాన్యాహు ర్మానుషాణీతి నారద,
ఏవం చతుర్విధో భేద స్తీర్థానాం మునిసత్తమాః॥ ॥29॥

మూ॥ ఓ ముని సత్తములారా! ఆర్షములైన తీర్థములు, మరియు అచ్చటచ్చట దైవజములైన తీర్థములును ఆసురసమూహములచే ఆవరించబడినవి. అవియే ఆసుర తీర్థములని చెప్పబడుచున్నవి. దేవభూములందు మహర్షులు తీవ్రమైన తపమాచరించి దైవ ప్రభావము వలన లేదా తమ తపోమహిమచే నిర్మించిన తీర్థములను ఆర్షములందురు. (26, 27). తమ శ్రేయస్సు కొరకు, ముక్తి కొరకు, పూజ కొరకు, ఐశ్వర్యప్రాప్తి కొరకు లేదా తమ అభీష్టసిద్ధి కొరకు, లేదా కీర్తిని పొందుటకు మానవులచే నిర్మితములైన తీర్థములు మానుషములని చెప్పబడుచున్నవి. ఓ నారదా! ఇట్లు తీర్థములు నాల్గు విధములుగా విభజించబడినవి. (28, 29).

మూ॥ భేదం న కశ్చిజ్జానాతి శ్రోతుం యుక్తోఽసి నారద,
బహవః పణ్డితంమన్యాః శృణ్వన్తి కథయన్తి చ॥ ॥30॥

సుకృతీ కోఽపి జానాతి వక్తుం శ్రోతుం నిజై ర్గుణైః॥ ॥31॥

తా॥ ఓ నారదా! ఈ భేదమును ఎవ్వరును ఎరుంగరు. అట్టి దానిని నీవు వినదగుదువు. చాలా మంది మూర్ఖులు ('పండితులమ'ని భావించువారు) ఈ భేదములను విందురు. చెప్పుదురు. కాని ఏదో ఒక పుణ్యాత్ముడే తన గుణములచే వీనిని వినుటకు అధికారి యగును. అందరు కాజాలరు (30, 31).

నారద ఉవాచ :-

మూ॥ తేషాం స్వరూపం భేదంచ శ్రోతుమిచ్ఛామి తత్త్వతః,
యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే నాత్ర సంశయః॥ ॥32॥

బ్రహ్మన్ కృతయుగాదౌ తు ఉపాయోఽన్యో న విద్యతే,
తీర్థసేవాం వినా స్వల్పాయాసేనాభీష్టదాయినీమ్॥ ॥33॥

న త్వయా సదృశో ధాత ర్వక్తా జ్ఞాతాఽధవా క్వచిత్,
త్వం నాభికమలే విష్ణోః సంజాతోఽఖిలపూర్వజః॥ ॥34॥

తా॥ అట్టి బ్రహ్మవచనములు విని నారదుడిట్లు ప్రశ్నించెను :- "ఓ బ్రహ్మదేవా! అట్టి తీర్థముల యొక్క స్వరూపమును భేదమును యథార్థముగా వినగోరుచున్నాను. దానిని వినినవారు సర్వపాపముల నుండి ముక్తులగుదురు. దీనిలో ఏమాత్రమును సంశయము లేదు. (32). కృతయుగాదియందు తీర్థసేవ వినా అల్పాయాసముచే అభీష్టములను నెరవేర్చు వేరొక ఉపాయము లేదు. ఓ ధాతా! నీవు విష్ణువు యొక్క నాభికమలము నుండి పుట్టిన అఖిలపూర్వజుడవు. నీకు సాటియైన జ్ఞాత (తెలిసినవాడు) గాని వక్తగాని లేడు". (33, 34)

బ్రహోవాచ :-

మూ॥ గోదావరీ భీమరథీ తుఙ్గభద్రా చ వేణికా,
తాపీ పయోష్ణీ వింధ్యస్య దక్షిణే తు ప్రకీర్తితాః॥ ॥35॥

భాగీరథీ నర్మదా తు యమునా చ సరస్వతీ,
విశోకా చ వితాస్థ చ హిమవత్పర్వతాశ్రితాః॥ ॥36॥

ఏతా నద్యః పుణ్యతమా దేవతీర్థాన్యుదాహృతాః,

తా॥ వింధ్య పర్వతపు దక్షిణ దిక్కునందు గోదావరీ, భీమరథీ, తుంగభద్రా, వేణికా, తాపీ, పయోష్ణీనదులు కీర్తించబడుచున్నవి. (35). భాగీరథీ, నర్మదా, యమునా, సరస్వతీ, విశోకా, వితస్తా నదులు హిమవత్పర్వతము నుండి పుట్టుచున్నవి. (36). ఈ నదులు మిక్కిలి పుణ్యమును కలిగించునవిగాను దేవతీర్థములుగాను చెప్పబడుచున్నవి. ($37^{1}/_{2}$).

మూ॥ గయః కో[1]ల్లాసురో వృత్రస్త్రిపురో హ్యన్ధక స్తథా॥ ॥37॥

హయమూర్ధా చ లవణో నముచిః శృఙ్గకస్తథా,
యమః పాతాలకేతుశ్చ మయః పుష్కర ఏవ చ॥ ॥38॥

ఏతైరావృతతీర్థాని ఆసురాణి శుభాని చ,
ప్రభాసో భార్గవోఽగస్తిర్నరనారాయణౌ తథా॥ ॥39॥

వసిష్ఠశ్చ భరద్వాజో గౌతమః కశ్యపో మనుః,
ఇత్యాది ముని జుష్టాని ఋషి తీర్థాని నారద॥ ॥40॥

తా॥ గయుడు, కొల్లాసురుడు, వృత్రుడు, త్రిపురాసురుడు, అన్ధకుడు, మరియు హయగ్రీవుడు, లవణాసురుడు, నముచి, శృంగకుడు, యముడు, పాతాలకేతువు, మయుడు, పుష్కరుడు అను అసురులచే ఆక్రమించబడిన తీర్థములు ఆ సురములని శుభకరములని చెప్పబడినవి. ($37-38^{1}/_{2}$). ఓ నారదా! ప్రభాస-భార్గవ-ఆగస్తి-నర-నారాయణ-వసిష్ఠ-భరద్వాజ-గౌతమ-కశ్యప-మను మొదలైన మునులచే సేవించబడిన తీర్థములు ఋషితీర్థములని చెప్పబడినవి. (39, 40).

మూ॥ అమ్బరీశో హరిశ్చన్ద్రో మాంధాతా మను రేవ చ,
కురుః కనఖలశ్చైవ [2]భద్రాశ్వ: సగర స్తథా॥ ॥41॥

ఆశ్వయూపో నాచికేతా వృషాకపిరరిందమః,
ఇత్యాది మానుషై ర్విప్ర నిర్మితాని శుభానిచ॥ ॥42॥

యశసః ఫలభూత్యర్థం నిర్మితానీహ నారద,
స్వతోద్భూతాని దైవాని యత్రక్వాపి జగత్త్రయే,
పుణ్య తీర్థాని తాన్యహు స్తీర్థభేదో మయోదితః॥ ॥43॥

ఇతి శ్రీ బ్రహ్మమహాపురాణే స్వయంభ్వృషి సంవాదే

తీర్థమాహాత్మ్యే "తీర్థభేద వర్ణనమ్" నామ సప్తతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ప్రథమోఽధ్యాయః॥

తా॥ అంబరీశ-హరిశ్చంద్ర-మాంధాతృ-మనువులు, మరియు కురు-కనఖల-భద్రాశ్వ-సగర-అశ్వయూప-నాచికేతులు, వృషాకపి-అరిందమాదులైన మానవులచే కీర్తికొరకు లేదా ఐశ్వర్యసిద్ధి కొరకు నిర్మితములైన శుభ తీర్థములు

1) కోష్లాసు 2) భరతః 3) గౌతమీ మాహాత్మ్యే.

మానుషతీర్థములు. ఓ నారదా! ముల్లోకములలోను ఎచ్చటనైనను స్వతస్సిద్ధముగా ఏర్పడిన పుణ్యతీర్థములు దైవతీర్థములని చెప్పబడును. ఇట్టి తీర్థభేదములను చెప్పితిని. **(41-43).**

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున (గౌతమీ మాహాత్మ్యమున) స్వయంభూ-ఋషి సంవాదమున తీర్థ మాహాత్మ్యము నందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున తీర్థభేద వర్ణనమను పేరుగల డెబ్బదియవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున మొదటి అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథైకసప్తతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్వితీయోఽధ్యాయః

2. గఙ్గోత్పత్తి కథోపక్రమః

నారద ఉవాచ :-

మూ॥ త్రిదైవత్యం తు యత్తీర్థం సర్వేభ్యో హ్యుత్తమోత్తమమ్,
తస్య స్వరూప భేదం చ విస్తరణ బ్రవీతు మే॥ ॥1॥

తా॥ "ఏ తీర్థమైతే త్రిదైవత్యమో (బ్రహ్మ విష్ణు మహేశ్వర నిర్మితమో) అట్టి తీర్థము అన్ని తీర్థములకంటెను ఉత్తమమైనదని తెలిపితిరి. దాని స్వరూపమును, భేదములను విస్తరముగా నాకు తెల్యచెప్పుము" అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను. **(1).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తావ దన్యాని తీర్థాని తావత్తాః పుణ్యభూమయః,
తావద్యజ్ఞాదయో యావత్త్రిదైవత్యం న దృశ్యతే॥ ॥2॥

తా॥ త్రివైదత్యమైన తీర్థమును దర్శించనంతవరకే ఇతరములైన తీర్థములు గొప్పవి; ఆ పుణ్యక్షేత్రములు పుణ్యప్రదములు,

యజ్ఞాదులు మహిమోపేతములు. (2).

మూ॥ గఙ్గేయం సరితాం శ్రేష్ఠాం సర్వకామప్రదాయినీ,
త్రిదైవత్యా మునిశ్రేష్ఠ! తదుత్పత్తి మతః [1]శృణు॥ ॥3॥

వర్షాణా మయుతాత్పూర్వం దేవకార్య ఉపస్థితే,
తారకో బలవానాసీ న్మద్వరా దతిగర్వితః॥ ॥4॥

దేవానాం పరమైశ్వర్యం హృతం తేన బలీయసా,
తతస్తే శరణం జగ్ము ర్దేవా స్సేన్ద్రపురోగమాః॥ ॥5॥

1) ణు. ఇంద్రాణాం॥

క్షీరోదశాయినం దేవం జగతాం ప్రపితామహమ్,
కృతాఞ్జలిపుటా దేవా విష్ణుమూచు రనన్యగాః॥ ॥6॥

తా॥ మునిశ్రేష్ఠా! నారదా! ఈ గఙ్గానదియే నదులన్నింటిలో శ్రేష్ఠమైనది. సకలకామములను తీర్చగలది. ఇది త్రిదైవత్యము. అందువలని దీని పుట్టుకను గూర్చి చెప్పెదను వినుము. (3). పదివేల సంవత్సరములకు పూర్వము దేవకార్యము ఉపస్థితమైనది. అది యేమనగా? తారకుడను బలవంతుడు నా వరముచే గర్వితుడై యుండెను. (4). బలవంతుడగు వానిచే దేవతలయొక్క శ్రేష్ఠమైన సంపద అంతయు హరించబడెను. అప్పుడు దేవేంద్రునితో కూడిన ఆ దేవతలందరు (5) పాలసంద్రమున శయనించి యున్న, లోకములకు ప్రపితామహుడైన (ముత్తాతయైన) విష్ణుదేవుని చేరి వేరే గతి లేనివారై చేతులు జోడించి ఇట్లనిరి (6) -

దేవా ఊచుః :-

మూ॥ త్వం త్రాతా జగతాంనాథ దేవానాం కీర్తివర్ధన,
సర్వేశ్వర జగద్యోనే[1] త్రయీమూర్తే నమోస్తు తే[2]॥ ॥7॥

లోకస్రష్టఽసురాన్హన్తా త్వమేవ జగతాం పతిః,
స్థిత్యుత్పత్తి వినాశానాం కారణం త్వం జగన్మయ॥ ॥8॥

తా॥ దేవగణము ఇట్లనెను :- ఓ లోక రక్షకా! నాథా! దేవగణము యొక్క కీర్తిని వృద్ధిచేయువాడా! సర్వేశ్వరా! జగత్తు యొక్క ఉత్పత్తికి స్థానమగువాడా! వేదత్రయమూర్తీ నీకు నమస్కారము. (7). నీవే లోకములను సృష్టించువాడవు. అసురులను సంహరించువాడవు. జగములకు పతియైనవాడవు. ఓయీ జగత్స్వరూపా! సృష్టి-స్థితి-లయములకు నీవే కారణము (8).

మూ॥ త్రాతా న కోఽప్యస్తి జగత్రయేఽపి
శరీరిణాం సర్వవిపద్గతానామ్,
త్వయా వినా వారిజపత్రనేత్ర
తాపత్రయాణాం శరణం న చాన్యత్॥ ॥9॥

పితాచ మాతా జగతోఽఖిలస్య
త్వమేవ సేవా సులభోఽసి విష్ణో!
ప్రసీద పాహీశ మహాభయేభ్యోఽ
స్మదార్తి హన్తా వద కస్త్వదన్యః॥ ॥10॥

తా॥ ముల్లోకములందును సకలవిధ విపత్తులను పొందిన ప్రాణులను రక్షించువాడవు నీవే. నీకంటె అన్యుడు వేరే లేదు. ఓ కమలపత్రాక్షా! ఆధిభౌతిక-ఆధ్యాత్మిక-ఆధిదైవిక తాపత్రయ పీడితులకు నీకంటె వేరొక శరణము లేదు. నీవే శరణము. (9). ఓ విష్ణుమూర్తీ! అఖిల జగమునకు నీవే తండ్రివి, నీవే తల్లివి. నీవే సేవచే సుఖముగా పొందజాలినవాడవు. ఓ ఈశా! అనుగ్రహించుము. మహాభయముల నుండి కాపాడుము. మా బాధలను తొలగించువాడవు. నీకంటె వేరెవరు కలరు. నీవే మా బాధలను తొలగింతువుకదా! (10).

మూ॥ ఆదికర్తా వరాహస్త్వం మత్స్యః కూర్మస్తథైవ చ,
ఇత్యాది రూపభేదైర్నో రక్షసే[1] భయ ఆగతే॥ ॥11॥

హృతస్వామ్యాన్ సురగణా న్హృతదారాన్గతాపదః,
కస్మాన్నో రక్షసే దేవ! అనన్యశరణాన్హరే॥ ॥12॥

తా॥ భయము (విపత్తులు) కలుగగ నీవే ఆదికర్తవై వరాహ-మత్స్యముల మరియు కూర్మము మొదలైన భిన్నభిన్న రూపములు దాల్చి మమ్ము రక్షించుచున్నావు. (11). ఓ దేవా! హరీ! అధికారమును కోల్పోయినట్టి, హరించబడిన భార్యలు గల్గినట్టి, ఆపదలను పొందినట్టి వేరే శరణములేని సురగణములమైన మమ్ము ఏల రక్షించకున్నావు? (12) అని దేవగణములు విష్ణువును ప్రశ్నించిరి.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రోవాచ భగవాఞ్ఛేషశాయీ జగత్పతిః,
కస్మాచ్చ భయ మాపన్నం తద్భవన్తు గతజ్వరాః,
తతః శ్రియః పతిం ప్రాహుస్తం తారకవధం ప్రతి॥ ॥13॥

తా॥ అనంతరము పూజ్యుడు, శేషశాయియైన ఆ జగత్పతి ఇట్లు వారిని అడిగెను - "ఎవని నుండి భయము కలిగినదో భయమును వీడినవారై నిఃశంకముగా చెప్పుడు. అది వినిన దేవగణములు ఆ శ్రీహరికి తారకవధను గూర్చి ప్రార్థించిరి. (13).

దేవా ఊచు :-

మూ॥ తారకాద్భయ మాపన్నం భీషణం రోమహర్షణమ్,
న యుద్ధే స్తపసా శాపై ర్హన్తుంనైవ క్షమా వయమ్॥ ॥14॥

అర్వాగ్దశాహోద్యో బాల స్తస్మాన్మృత్యు మవాప్స్యతి,
తస్మాద్దేవ న చాన్యేభ్య స్తత్ర నీతి ర్విధీయతామ్॥ ॥15॥

తా॥ దేవవరులిట్లు చెప్పుకొనిరి :- "తారకాసురుని వలన భీషణమును, రోమాఞ్చములను కలుగజేయునదియునగు భయము కలిగినది. మేము వానిని యుద్ధములచేత గాని, తపస్సుచేత గాని, శాపములచేత గాని చంపుటకు శక్తిగలవారము కాము. (14). పది దినములు దాటిన వాలుని వలన వాడు మృత్యువును పొందగలడు. ఇతరుల వలన చావడు. కాన ఓ దేవా! అందుకై ఏదో ఒక ఉపాయము గావించబడుగాక. (15).

బ్రహ్మోవాచ :-

మూ॥ పునర్నారాయణః ప్రాహ నాహం బలోత్కటః సురాః,
న మత్తో మదపత్యాచ్చ న దేవేభ్యో వధో భవేత్॥ ॥16॥

ఈశ్వరాద్యది జాయేత ఆపత్యం బహుశక్తిమత్,
తస్మాద్వధ మవాప్నోతి తారకో లోకదారుణః॥ ॥17॥

1) క్షసో భయ మాగతాన్

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- "మరల నారాయణుడు దేవగణముతో ఇట్లు చెప్పెను. ఓ సురులారా! నేను ఉత్కటమైన బలశాలినిగాను. నావలన గాని, నా సంతానమువలన గాని దేవవీరుల వలన గాని వాని వధ సాధ్యముకాదు. (16). ఒకవేళ ఈశ్వరునివలన బహుశక్తిశాలియైన సంతానము కలిగినట్లైన లోకదారుణుడైన తారకాసురుడు ఆ సంతానముచే సంహరించబడును." (17).

మూ॥ తద్గచ్ఛామః సురాః సర్వే యతితుం ఋషిభిః సహ,
భార్యార్థం ప్రథమో యత్నః కర్తవ్యః ప్రభవిష్ణుభిః॥ ॥18॥

తథే త్యుక్త్వా సురగణా జగ్ముస్తే చ నగోత్తమమ్,
హిమవంతం రత్నమయం మేనాం చ హిమవత్ప్రియామ్॥ ॥19॥

ఇదమూచుః సర్వ ఏవ సభార్యం తుహినం గిరిమ్॥ ॥20॥

తా॥ "ఓ సురులారా! కావున ప్రభావశాలురైన ఋషులతో గూడి యత్నము చేయుటకై వెడలుదము. ముందుగా శివుని వివాహమునకై మొదటి యత్నము చేయనగును" (18). అను విష్ణువచనములు విని "అట్లే"యని చెప్పి సురగణములు రత్నమయము, నగోత్తమమునైన హిమవంతుని, హిమవంతుని భార్యయైన మేనాదేవిని గూర్చి వెడలినవి. (19). అందరు కూడ భార్యాసమేతుడైన హిమవద్గిరిని గూర్చి ఇట్లు చెప్పిరి. (20).

దేవా ఊచుః :-

మూ॥ దాక్షాయణీ [1]లోకమాతా యా శక్తిః సంస్థితా గిరౌ,
బుద్ధిః ప్రజ్ఞా ధృతిర్మేధా లజ్జా పుష్టిః సరస్వతీ॥ ॥21॥

ఏవం త్వనేకధా లోకే యా స్థితా లోకపావనీ,
దేవానాం కార్య సిద్ధ్యర్థం యువయో[2]ర్గర్భమావిశత్॥ ॥22॥

[3]సముత్పన్నా [4]జగన్మాతా శంభోః పత్నీ భవిష్యతి,
అస్మాకం భవతాం చాపి పాలనీ చ భవిష్యతి॥ ॥23॥

తా॥ దేవవరులిట్లనిరి :- లోకమాతా, శక్తిస్వరూపిణీ యైన దాక్షాయణీదేవి ఈ హిమవద్గిరియందు వెలుగొందుచున్నది. లోకములను పవిత్రముగావించు ఆ జనని బుద్ధి, ప్రజ్ఞా, ధృతి, మేధా, లజ్జా, పుష్టి, సరస్వతీ మొదలుగాగల అనేక రూపముల లోకమున ప్రసిద్ధి గాంచినది. అట్టి ఆ జగన్మాతయే దేవతల కార్యము సాధించుటకై మీ గర్భమున ప్రవేశించినది. (21, 22). మీ గర్భసంజాతయైన జగన్మాత శివుని పత్నికాగలదు. మరియు మమ్ములను, మిమ్ములను కూడ పాలించునదగును. (23).

బ్రహ్మోవాచ :-

మూ॥ హిమవానపి తద్వాక్యం సురాణా మభినంద్య చ,
మేనా చాపి మహోత్సాహా అస్త్విత్యేవం వచోఽబ్రవీత్॥ ॥24॥

తదోత్పన్నా జగద్ధాత్రీ గౌరీ హిమవతో గృహే,
శివధ్యానరతానిత్యం తన్నిష్ఠా తన్మనోగతా॥ ॥25॥

1) శివే 2) విశేత్. 3) సాతూత్ప. 4) జగద్ధాత్రీ. 5) తత్పరాయణా.

తాం వై ప్రోచుః సురగణా ఈశార్థే తప ఆవిశ,
తథా హిమవతః పృష్ఠే గౌరీ తేపే తపో మహత్॥ ॥26॥

తా॥ మరల బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- హిమవంతుడు కూడ ఆ దేవతల వాక్యమును అభినందించెను. మేనాదేవియు మిక్కిలి ఉత్సాహముకలదై "అట్లే అగుకాక" అను వాక్కును పలికెను (24). అప్పుడు జగద్ధాత్రి గౌరిగా హిమవంతుని గృహమున జన్మించెను. ఆమె నిత్యము శివుని ధ్యానమునందే ఆసక్తయై, తత్పరాయణ యగుచు అతని యందే మనస్సును లగ్నము గావించినదై యుండెను. (25). "ఈశ్వరునికై తపస్సుచేయుమ"ని ఆమెను సురగణములు కోరినవి. వారి కోరిక ప్రకారము గౌరీదేవియు హిమవత్పర్వతముపై గొప్పనైన తపస్సు చేసెను. (26).

మూ॥ పునః సంమన్త్రయా మాసు రీశోధ్యాయతి తాం శివామ్,
ఆత్మానం వా తథాన్యద్వా న జానీమః కథం భవః॥ ॥27॥

మేనకాయాః సుతాయాం తు చిత్తం దధ్యా త్సురేశ్వరః,
తత్రనీతి ర్విధాతవ్యా తతః శ్రైష్ఠ్య మవాప్స్యథ,
తతః ప్రాహ మహాబుద్ధి ర్వాచస్పతి రుదారధీః॥ ॥28॥

తా॥ ఆ దేవగణము మరల ఇట్లు మంతనములాడిరి :- "శివుడు ఆ గౌరిని ధ్యానించుచున్నాడా, లేదా ఆత్మధ్యానము చేయుచున్నాడా? లేక మరొక వస్తువును ధ్యానించుచున్నాడా మనమెరుంగము. (27). ఆ సురేశ్వరుడైన శివుడు మేనాసుతయైన గౌరియందు మనస్సును నిల్పవలెను. అందుకు తగిన ఉపాయము గావించవలెను. అట్లైన బాగుండును. మన అభీష్టము నెరవేరును." అట్టి సందర్భమున గొప్పధీశాలి, ఉదార బుద్ధియునైన వాక్పతియైన బృహస్పతి ఇట్లు చెప్పెను. (22) -

బృహస్పతిరువాచ :-

మూ॥ యస్త్వయం మదనో ధీమాన్ కందర్పః పుష్పచాపధృక్,
స విధ్యతు శివం శాన్తం బాణై పుష్పమయైః శుభైః॥ ॥29॥

తేన విద్ధ స్త్రినేత్రోఽపి ఈశాయాం బుద్ధి మాదధేత్,
పరిణేష్యత్యసౌ నూనం తదా తాం గిరిజాం హరః॥ ॥30॥

జయినః పఞ్చబాణస్య న బాణాః క్వాపి కుణ్ఠితాః,
తథోధాయాం జగద్ధాత్ర్యాం శంభోః పుత్రో భవిష్యతి॥ ॥31॥

తా॥ బృహస్పతి ఇట్లు చెప్పెను :- "ఏ ఈ ధీమన్తుడైనట్టి మదనుడు, పుష్పచాపమును దాల్చు కందర్పుడుకలడో అతడు పుష్పమయములైన శుభములైన బాణములచే శాంతుడైన శివుని కొట్టుగాక. (29). అట్లు మన్మథునిచే కొట్టబడిన త్రినేత్రుడును గౌరీదేవియందు బుద్ధిని ప్రసరింపచేయును. అప్పుడాత్రినేత్రుడును గౌరీదేవి యందు బుద్ధిని ప్రసరింపచేయును. అప్పుడా హరుడు నిశ్చయముగా ఆ గిరిజను వివాహమాడును. (30). జయశీలుడైన పంచబాణుని బాణములు ఎచ్చటను కుంఠితములు కాలేదు. ఆ జగద్ధాత్రి శివునిచే వివాహ మాడబడినది కాగా ఆ శిశువునకు పుత్రుడు కలుగగలడు". (31)

మూ॥ జాతః పుత్ర స్త్రినేత్రస్య తారకం స హనిష్యతి,
వసన్తం చ సహాయార్థం శోభిష్ఠం కుసుమాకరమ్॥ ॥32॥

ఆహ్లాదనం చ మనసా కామాయైనం ప్రయచ్ఛథ॥ ॥33॥

తా॥ "ఆ త్రినేత్రునకు కల్గిన పుత్రుడు తారకుని చంపగలడు. మదనునకు సహాయముగా కుసుమాకరుడు సుందరుడు మనస్సునకు ఆహ్లాదమును కలిగించువాడునగు వసంతుని ఒసంగుడు." (32, 33)

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా సురగణా మదనం కుసుమాకరమ్,
ప్రేషయామాసు రవ్యగ్రాః శివాన్తిక మరిందమాః॥ ॥34॥

స జగామ త్వరా కామః ధృత చాపో స మాధవః,
రత్యా చ సహితః కామః కర్తుం కర్మ సుదుష్కరమ్॥ ॥35॥

గృహీత్వా సశరం చాప మిదం తస్య మనోఽభవత్,
మయా బేధ్య స్త్వబేధ్యో వై శంభుర్లోక గురుః ప్రభుః॥ ॥36॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను :- బృహస్పతి వచనములు విని సురగణములు స్వస్థచిత్తులై "అట్లే"నని తమ అంగీకారమును తెల్పి శత్రుసంహారబుద్ధిగలవారై మదనుని, కుసుమాకరుడగు వసంతుని శివుని చెంతకు పంపించిరి (36). త్వరాయుక్తుడైన ఆ కాముడు ధనుస్సును దాల్చి, మాధవునితోను రతీదేవితోడను కూడినవాడై మిక్కిలి దుష్కరమైన పనిచేయుటకై బయలుదేరి వెడలెను. (35). బాణములతో సహా ధనుస్సును గైకొని బయలుదేరిన ఆ మదనుని మనస్సున "అభేద్యుడు, లోకగురువైన శంకరుడు, ప్రభువు నాచే భేదింపతగినవాడుగదా" (36).

మూ॥ త్రైలోక్యజయినో బాణాః శంభౌ మే కిం దృధా న వా,
తేనాసౌచా గ్నినేత్రేణ భస్మశేష స్తదా కృతః॥ ॥37॥

తదేవకర్మ సుదృధ మీక్షితుం సురస్తమాః,
ఆజగ్ముస్తత్ర యద్వృత్తం శృణు విస్మయకారకమ్॥ ॥38॥

శంభుం దృష్ట్వా సురగణా యావత్పశ్యన్తి మన్మథమ్,
తావచ్చ భస్మసాద్ భూతం కామం దృష్ట్వా భయాతురాః॥ ॥39॥

తుష్టువు స్త్రిదశేశానం కృతాఞ్జలిపుటా స్సురాః॥ ॥40॥

తా॥ "త్రైలోక్యమును జయించు నా బాణములు శివుని విషయమున దృఢములై యుండునో? లేదో" యని మన్మథుడు శంకించుచుండెను. అప్పుడు ఆ శివునిచే ఆ మదనుడు అగ్నినేత్రముచే భస్మము చేయబడినాడు. (37). మన్మథుడు చేయబోవు దృఢమైన కార్యమును చూచుటకై అక్కడకు వచ్చిరి. అప్పుడు జరిగిన ఆశ్చర్యకరమైన విషయమును వినుడు. (38). దేవగణములు శివుని చూచి మన్మథుని చూచేలోగ అతడు భస్మమై యుండెను. భస్మమైన మదనుని చూచి భయాతురులై చేతులు జోడించినవారై ఆ సురులు దేవేశ్వరుడైన శివుని స్తుతించిరి. (39, 40).

దేవా ఊచుః-

మూ॥ తారకాద్ భయ మాపన్నం కురు పత్నీం గిరే స్సుతామ్॥ ॥41॥

తా॥ 'తారకుని వలన మాకు భయము కలిగినది, నీవు హిమగిరి పుత్రికను వివాహమాడుము' అని దేవవరులు శివునితో విన్నవించుకొనిరి. (41).

బ్రహ్మోవాచ :-

మూ॥ విద్ధచిత్తో హరోఽప్యాశు మేనే వాక్యం సురోదితమ్,
అరున్ధతీం వసిష్ఠం చ మాం తు చక్రధరం తథా॥ ॥42॥

ప్రేషయామాసు రమరా వివాహాయ పరస్పరమ్,
సంబంధోఽపి తథాప్యాసీ ద్ధిమవల్లోకనాథయోః॥ ॥43॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే
గంగోత్పత్తౌ శంభువివాహసంభవో నామ ఏకసప్తతితమో-ధ్యాయః
గౌతమీ మాహాత్మ్యే ద్వితీయోఽధ్యాయః॥

తా॥ మన్మథ విద్ధమైన చిత్తముగల హరుడు కూడా. దేవతల వాక్యమును వెంటనే అంగీకరించెను. అరుంధతిని, వసిష్ఠుని, నన్ను (బ్రహ్మను) అట్లే చక్రధరుని పరస్పరము ఒప్పించి వివాహమును ఒనగూర్చుటకు అమరులు పంపించిరి. అదేవిధముగ హిమవంతునకు లోకనాథుడైన పరమశివునకు సంబంధము కుదిరి శివ-పార్వతుల కల్యాణము జరిగెను.

ఇది శ్రీ మహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందు స్వయంభూ-ఋషిసంవాదమున గంగోత్పతియందు
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
'శంభు వివాహసంభవ' మను పేరుగల డెబ్బదియవ అధ్యాయము.
గౌతమీమాహాత్మ్యమున రెండవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్

అథ ద్విసప్తతితమోఽధ్యాయః

గౌతమీమాహాత్మ్యే తృతీయోఽధ్యాయః

3. హిమవద్వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ హిమవత్పర్వతే శ్రేష్ఠే నానారత్న విచిత్రితే,
నానావృక్షలతాకీర్ణే నానాద్విజనిషేవితే॥ ॥1॥

నదీ నద సరఃకూప తడాగాదభి రావృతే,
దేవ గంధర్వ యక్షాది సిద్ధ చారణ సేవితే॥ ॥2॥

శుభమారుత సమ్పన్నే హర్షోత్కర్షైకకారణేస్త్ర,
మేరు మన్దర కైలాస మైనాకాది నగైర్వృతే॥ ॥3॥

వసిష్ఠాగస్త్య పౌలస్త్య లోమశాదిభిరావృతే,
మహోత్సవే వర్తమానే వివాహః సమజాయత॥ ॥4॥

తా॥ అనేక రత్నములచే విచిత్ర వర్ణములు గలదానివలె గావించబడినదియు, పలు రకములైన వృక్షములచే, లతలచేతను వ్యాప్తమైనదియు, నానావిధ పక్షుల సంతతిచే సేవించబడునదియు నగు శ్రేష్ఠమైన హిమవద్గిరియందు. (1). నదీ-నద-సరః-కూప-తటాకాదులచే ఆవృతమైన, దేవ-గంధర్వ-యక్ష-సిద్ధ-చారణులచే సేవించబడెడు, శుభమైన వాయువుతో కూడినట్టి, ఆనందాతిశయమునకు ఏకైక కారణమైన, మేరు-మన్దర-మైనాకాది పర్వతములచే వ్యాప్తమైన, వసిష్ఠ-ఆగస్త్య-పౌలస్త్య-లోమశ మొదలైన మునులచే ఆవృతమైన మహోత్సవము జరుగుచుండ పార్వతీ-పరమేశ్వరుల వివాహమయ్యెను. (2-4).

మూ॥ తత్ర వేదీ రత్నమయీ శోభితా స్వర్ణభూషితా,
వజ్రమాణిక్యవైదూర్య తన్మయస్తమ్భశోభితా॥ ॥5॥

జయా లక్ష్మీ శుభా క్షాన్తి కీర్తి పుష్ట్యాది సంవృతా,
మేరు మన్దర కైలాస రైవతైః[1] పరిశోభితైః॥ ॥6॥

పూజితో లోకనాథేన విష్ణునా ప్రభవిష్ణునా,
మైనాకః పర్వతశ్రేష్ఠో రేజేఽతీవ హిరణ్మయః॥ ॥7॥

తా॥ అచ్చట సువర్ణభూషితమును, రత్నమయమును అగుచు శోభిల్లెడు వేదిక యుండెను. ఆ వేదికకు వజ్ర-మాణిక్య-వైదూర్య రచితములైన స్తంభములు కలిగి ప్రకాశించు చుండెను (5). జయా-లక్ష్మీ-శుభా-క్షాన్తి-కీర్తి-పుష్టి మొదలగు

దేవతలు ఆ వివాహ మండపమున ఉపస్థితులై యుండిరి. మేరు-మన్దర-కైలాస-రైవత ప్రభృతి పర్వతరాజముల చేతను అచ్చటికి చేరుకొనబడినది. (6). లోకనాథుడు, సర్వసమర్థుడును అగు విష్ణువుచే పూజితుడై హిరణ్మయుడైన మైనాకుడనెడు పర్వతశ్రేష్ఠము మిగుల ప్రకాశించెను (7).

మూ॥ ఋషయో లోక పాలా శ్చ ఆదిత్యాః సమరుద్గణాః,
వివాహే విదికాం చక్రుర్దేవ దేవస్య శూలినః॥ ॥8॥

విశ్వకర్మా స్వయం త్వష్టావేదీంచక్రే సతోరణామ్,
సురభీ నన్దినీ నన్దా [2]సునన్దా కామదోహినీ॥ ॥9॥

అభిస్తు శోభితేశాన్యా వివాహః సమజాయత,
సముద్రాః సరితో నాగా ఓషధ్యో లోకమాతరః॥ ॥10॥

సవనస్పతి బీజాశ్చ సర్వే తత్ర సమాయయుః,

1) కైలాసేతైరే వోపరిశోభితే పూ॥ 2) కామదా.

తా॥ ఆ శంకరుని వివాహమున ఋషులు, లోకపాలురు, మరుద్గణముతో ఆదిత్యులు వేదికను సిద్ధముచేసిరి. (8). దేవశిల్పియైన విశ్వకర్మ స్వయముగ తోరణయుతమైన వేదిని నిర్మించెను. సురభీ, నన్దినీ, నన్దా, సునన్దా, కామధేన్వాది సఖుల మధ్య శోభితురాలైన పార్వతీదేవి యొక్క వివాహము జరిగెను. సముద్రములు, నదులు, పర్వతములు, ఓషధులు, లోకమాతలు, వనస్పతులతో కూడిన బీజములు అన్నియు ఆ వివాహ మహోత్సవమున పాల్గొనెను. (9-10 & $^1/_2$).

మూ॥ భువః కర్మ ఇలా చక్రే ఓషధ్య స్త్వన్నకర్మచ ॥11॥

వరుణః పానకర్మాణి దానకర్మ ధనాధిపః
అగ్నిశ్చకార[1] తత్రాన్నం యచ్చేష్టం లోకనాథయోః॥ ॥12॥

తత్ర తత్ర పృథక్పూజాం చక్రే విష్ణుః సనాతనః,
[2]వేదాశ్చ సరహస్యా[3] వై గాయన్తి చ[4] హసన్తి చ॥ ॥13॥

నృత్యన్త్యప్సరసః సర్వా జగుర్గన్ధర్వ కింనరాః,

తా॥ ఆ ఉత్సవమునందు ఇలాదేవి భూమి కర్మ (ఊడ్చుట, అలుకుట, ముగ్గులు పెట్టుట మొదలైనవి) కావించెను. ఓషధులు అన్నకర్మ (అనగా వంటకు కావలసిన సరుకులను సిద్ధము చేయు పని) నిర్వహించెను. (11). వరుణుడు పానకర్మలను (జలపాన సంవిధానమును) గావించెను. ధనాధిపుడు (కుబేరుడు) దక్షిణా దానాది కర్మలను నిర్వహించెను. మరియు అచ్చట అగ్నిదేవుడు పార్వతీ పరమేశ్వరులకిష్టమైన రుచికరములైన వంటలను కావించెను. (12). సనాతనుడైన విష్ణుమూర్తి ఆయా స్థానములందు వివాహోచితముగా పృథక్ పృథక్ పూజను చేసెను. సరహస్యములైన వేదములు అచ్చట గానము చేసెను, నవ్వులాడెను. (13). అప్సరసలందరు నృత్యము చేసిరి.

గంధర్వులు, కిన్నరులు గానములు చేసిరి. ($14^{1}/_{2}$).

మూ॥ లాజాధృక్చాపి మైనాకో బభూవ మునిసత్తమ॥ ॥14॥

పుణ్యాహవాచనం వృత్తం అన్తర్వేశ్మని నారద,
వేదికాయా ముపావిష్టౌ దమ్పతీ సురసత్తమౌ॥ ॥15॥

ప్రతిష్ఠాప్యాగ్నిం విధివ దశ్మానం చాపి పుత్రక,
హుత్వా లాజాంశ్చ విధివ త్ప్రదక్షిణ మథాకరోత్॥ ॥16॥

తా॥ అట్టి మహోత్సవమున మైనాకుడు మాంగలికమైన లాజములను (పేలాలను) ధరించి చల్లెడు కార్యమును నిర్వహించెను (14). ఓ నారదా! అన్తర్గృహమున పుణ్యాహవాచనము గావించబడెను. మరియు సురశ్రేష్ఠులైన పార్వతీ-పరమేశ్వర దమ్పతులు వేదికపై కూర్చోపెట్టబడిరి (15). ఓ పుత్రక! అచ్చట విధి విధానముగా అగ్నిని మరియు శిలను ప్రతిష్టగావించి విధిపూర్వకముగా లాజము (పేలాలను)లను హవనము చేసి అగ్నికి ప్రదక్షిణము గావించిరి (16).

మూ॥ అశ్మనః స్పర్శహేతోశ్చ దేవ్యఙుష్టం కరేఽస్పృశత్,
విష్ణునా ప్రేరితః శమ్భు ర్దక్షిణస్య పదస్య చ॥ ॥17॥

తామదర్శ మహం తత్ర హోమం కుర్వన్తథాన్తికే,
దృష్టేఽఙుష్ఠే దుష్టబుద్ధ్యా వీర్యం సుస్రావ మే తదా॥ ॥18॥

లజ్జయా కలుషీభూతః స్కన్నం వీర్యమచూర్ణయమ్,
మద్వీర్యాచ్చూర్ణితాత్ సూక్ష్మా ద్వాలఖిల్యాస్తు జిజ్ఞిరే॥ ॥19॥

తా॥ విష్ణుమూర్తిచే ప్రేరితుడైన శివుడు శిలాస్పర్శ గావించుటకై పార్వతీదేవి యొక్క దక్షిణపాదము యొక్క అఙ్గుష్ఠమును కరమున స్పృశించెను (17). అచ్చట శివుని సమీపమున హోమమును చేయుచున్న నేను (బ్రహ్మ) దానిని చూచితిని. దుష్ట బుద్ధితో ఆమె అఙ్గుష్ఠమును నేను చూచినవాడ నగుచుండగా అప్పుడు నాకు వీర్యము స్కలనమయ్యెను (18). సిగ్గుచే కలుషితుడనై స్కలించిన వీర్యమును చూర్ణముగా చేసితిని. చూర్ణముగా చేయబడిన వీర్యము నుండి వాలఖిల్యులు పుట్టిరి (19).

మూ॥ తతో మహానభూత్తత్ర హాహాకార స్సురోదితః,
లజ్జయా పరిభూతోఽహం నిర్గతస్తు తదాఽసనాత్॥ ॥20॥

పశ్యత్సు దేవసంఘేషు తూష్ణీం భూతేషు నారద,
గచ్ఛన్తం మాం మహాదేవో దృష్ట్వా నన్దిన మబ్రవీత్॥ ॥21॥

తా॥ అప్పుడచ్చట దేవతలు హాహాకరములను చేసిరి. లజ్జచే పరిభూతుడనైన నేను అప్పుడు ఆసనము నుండి లేచి వెడలితిని (20). ఓ నారదా! చూచుచున్న దేవసంఘములు మౌనమును వహించినవగుచుండ మహాదేవుడు వెడలుచున్న నన్ను చూచి నన్దితో ఇట్లనెను (21).

శివ ఉవాచ :-

మూ॥ బ్రహ్మాణ మాహ్వయస్వేహ గతపాపం కరోమ్యహమ్,
కృతాపరాధేఽపి జనే సన్తః సకృపమానసాః,
మోహయన్త్యపి విద్వాంసం విషయాణా మియం స్థితిః॥ ॥22॥

తా॥ "బ్రహ్మను ఇచ్చటికి పిలువుము. నేను అతనిని పాపరహితునిగా చేసెదను. సజ్జనులు తప్పుచేసిన జనులందును దయావంతులగుదురు గదా. విషయములు విద్వాంసుని కూడా మోహింపచేయును. విషయముల యొక్క శక్తి అంతటిగదా" యని శివుడనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్త్వా స భగవానుమయా సహితః శివః,
మమానుకమ్పయాచైవ లోకానాం హితకామ్యయా॥ ॥23॥

ఏతచ్చకార లోకేశః శృణు నారద యత్నతః,
పాపినాం పాపమోక్షాయ భూమి రాపోభవిష్యతి॥ ॥24॥

తయోశ్చ సారసర్వస్వ మాహరిష్యామి పావనమ్,
ఏవం నిశ్చిత్య భగవాం స్తయోః సారం సమాహరత్॥ ॥25॥

భూమిం కమణ్డలుం కృత్వా తత్రాపః సంన్నివేశ్యచ,
పావమాన్యాదిభిః సూక్తైరభిమన్త్ర్య చ యత్నతః॥ ॥26॥

త్రిజగత్పావనీం శక్తిం తత్ర సస్మార పాపహా,
మామువాచ స లోకేశో గృహాణేమం కమణ్డలుమ్॥ ॥27॥

తా॥ అనన్తరము బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- పూజ్యుడైన ఆ భగవంతుడు ఇట్లు చెప్పి ఉమతో కూడినవాడై నాయందలి దయతో, లోకములకు హితముగావించకోరువాడై ఇట్లు చేసెను. ఓ నారద! శ్రద్ధగా వినుము. "భూమి, జలము పాపాత్ముల పాపమును తొలగించు శక్తి గలవి (23, 24). ఆ రెంటి యొక్క పావనమైన సమస్త సారమును గ్రహించగలను" అని ఆ లోకేశుడైన శివుడు నిశ్చయించుకొని వాని సారమును గ్రహించెను. భూమిని కమణ్డలువుగా చేసి దానిలో నీరు పోసి ప్రయత్నముతో పవమాన్యాది సూక్తములచే అభిమన్త్రించి (25, 26) పాపహారియైన పరమశివుడు అచ్చట జగత్పావనకరమైన శక్తి కలుగునట్లు స్మరించెను. అటుపిమ్మట ఆ లోకేశుడు "ఈ కమణ్డలువును తీసుకొనుమని" నాతో చెప్పెను (27).

మూ॥ ఆపోవై మాతరో దేవ్యో భూమి ర్మాతా తథాపరా,
స్థిత్యుత్పత్తి వినాశానాం హేతుత్వ ముభయోః స్థితమ్॥ ॥28॥

అత్ర ప్రతిష్ఠితో ధర్మో హ్యత్ర యజ్ఞః సనాతనః,
అత్ర భుక్తిశ్చ ముక్తిశ్చ స్థావరం జఙ్గమం తథా॥ ॥29॥

స్మరణా న్మానసం పాపం వచనా ద్వాచికం తథా,
స్నాన పానాభిషేకాచ్చ ప్రణశ్య త్యపి కాయికమ్॥ ॥30॥

ఏతదేవామృతం లోకే నైత స్మా త్పావనం పరమ్,
మయాభి మన్త్రితం బ్రహ్మ న్గృహాణేమం కమణ్డలుమ్॥ ॥31॥

అత్రత్యం వారి యః కశ్చి త్స్మరేదపి పఠేదపి,
స సర్వకామా నాప్నోతి గృహాణేమం కమణ్డలుమ్॥ ॥32॥

తా॥ జలము మాతృదేవత, అట్లే భూమి మరియొక్క తల్లి ఈ రెంటికి సృష్టి యొక్క స్థితి-ఉత్పత్తి-వినాశ హేతుత్వము కలదు (28). వీనియందే ధర్మము ప్రతిష్ఠించబడియున్నది. ఇచ్చటనే సనాతనమైన యజ్ఞము ప్రతిష్ఠించబడినది. భుక్తి, ముక్తియు వీనియందే కలదు. సకల స్థావర-జఙ్గమములు వీనియందే యున్నవి (29). వీనిని స్మరించుట వలన మనస్సులోని పాపము నశించును. వీనిని ఉచ్చరించుట వలన వాచికమైన పాపముడుగును. స్నాన-పాన-అభిషేకముల వలన కాయికమైన పాపము తొలగిపోవును (30). లోకమున ఇదియే అమృతము. వీనికంటె మిగుల పావనమైనది లేదు. "ఓ బ్రహ్మా! నాచే అభిమంత్రితమైన ఈ కమణ్డలువును గొనుము (31). దీనిలో నున్న జలమును ఎవరేని స్మరించినను, పఠించినను వారు సకల కోరికలను పొందెదరు. ఈ కమండులువును గ్రహించుము (32).

మూ॥ భూతే భ్యశ్చాపి పఞ్చభ్య ఆపో భూతం మహోదితమ్,
తాసా మత్కృష్ట మేతస్మాద్ గృహాణేమం కమణ్డలుమ్॥ ॥33॥

అత్ర యద్వారి శోభిష్ఠం పుణ్యం పావన మేవ చ,
స్పృష్ట్వా స్మృత్వా చ దృష్ట్వా చ బ్రహ్మన్ పాపాద్విమోక్ష్యసే॥ ॥34॥

ఏవముక్త్వా మహేదేవః ప్రాదాన్మమ కమణ్డలుమ్,

తా॥ పంచ మహాభూతములలోను జలమనెడు మహాభూతము గొప్పదిగా చెప్పబడినది. ఆ జలములో సారము గ్రహించి దీనిలో నింపబడినది గాన ఈ కమణ్డలువును గైకొనుము (33). దీనిలో నున్న నీరు శుభకరము, పుణ్యదాయకము, మరియు పావనమైనది. ఓ బ్రహ్మా! ఈ జలమును స్మరించి, స్పృశించి, దర్శించియు పాపము నుండి విముక్తి పొందెదవు (34) అని చెప్పి మహాదేవుడు నాకా కమణ్డలువు నిచ్చెను.

మూ॥ తతః సురగణా స్సర్వే భక్త్యాప్రోచుః సురేశ్వరమ్,
ఆహ్లాదశ్చ మహాంస్తత్ర జయ శబ్దో వ్యవర్తత॥ ॥35॥

దేవోత్సవే మాతు రజః పదాగ్రం
సమీక్ష్య పాపా త్పతితత్వ మాప,
ప్రాదాత్కృపాలుః స్మరణా త్పవిత్రాం
గఙ్గాం పితా పుణ్యకమణ్డలుస్థామ్॥ ॥36॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభువ ఋషిసంవాదే
తీర్థ మాహాత్మ్యే గఙ్గోత్పత్తౌ 'బ్రహ్మకమణ్డలు దానం' నామ ద్విసప్తతితమోఽధ్యాయః
గౌతమీ మాహాత్మ్యే తృతీయోఽధ్యాయః॥

తా॥ అనన్తరము దేవగణములన్నియు భక్తితో సురేశ్వరుడైన పరమశివునకు విన్నవించుకొనెను. అచ్చట గొప్ప ఆనందము

వెల్లివిరిసెను. జయశబ్దములు మిన్నుముట్టెను (35). బ్రహ్మదేవుడు శివకల్యాణమున తల్లియైన పార్వతీదేవి పదాగ్రమును చూచి దుర్బుద్ధికలవాడై ఆ పాపము వలన పతితుడయ్యెను. సకలలోక పితయైన దయగల శివుడు పుణ్యమైన కమణ్డలువుననున్న, స్మరణ మాత్రముననే పవిత్రము గావించు గఙ్గను బ్రహ్మకిచ్చెను (36).

ఇది ఆదిబ్రహ్మ మహాపురాణమున స్వయంభూ_నారద మహర్షి సంవాదమున తీర్థమాహాత్మ్యము నందు
గఙ్గోత్పత్తి వృత్తాంతమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
'బ్రహ్మకమణ్డలు దానమ్' అనెడు డెబ్బది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున మూడవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథ త్రిసప్తతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుర్థోఽధ్యాయః

4. బలి ప్రశంసా వర్ణనమ్

నారద ఉవాచ :-

మూ॥ కమణ్డలుస్థితా దేవీ తవ పుణ్యవివర్ధినీ,
యథా మర్త్యం గతా నాథ తన్మే విస్తరతో వద॥ ॥1॥

తా॥ "నీ పుణ్యమును వృద్ధిగావించినదియు, నీ కమణ్డలువున నున్నట్టియు ఈ గఙ్గాదేవి, ఓ ప్రభూ! భూలోకమునకెట్లు చేరినది? ఆ ఉదంతమును నాకు విస్తారముగా చెప్పుము" అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను (1).

బ్రహ్మోవాచ :-

మూ॥ బలి ర్నామ మహాదైత్యో దేవారి రపరాజితః,
ధర్మేణ యశసా చైవ ప్రజాసంరక్షణేన చ॥ ॥2॥

గురుభక్త్యా చ సత్యేన వీర్యేణ చ బలేన చ,
త్యాగేన క్షమయా చైవ త్రైలోక్యే నోపమీయతే॥ ॥3॥

తస్యర్ధి మున్నతాం దృష్ట్వా దేవా శ్చిన్తాపరాయణాః,
మిథః సమూచు రమరా జ్యేష్యామోవై కథం బలిమ్॥ ॥4॥

తస్మిఞ్ఛాసతి రాజ్యం తు త్రైలోక్యం హతకణ్టకమ్,
నారయో వ్యాధయో వాపి నాఽఽధమో వా కథంచన॥ ॥5॥

అనావృష్టి రధర్మో వా నాస్తి శబ్దో న దుర్జనః,
స్వప్నేపి నైవ దృశ్యన్తే బలౌ రాజ్యం ప్రశాసతి॥ ॥6॥

తా॥ దేవ శత్రువైన బలి యను మహాదైత్యుడొకడు ఎవరికిని పరాజితుడు కాని వాడుండెను. ధర్మముచేతను, కీర్తిచేతను, ప్రజాసంరక్షణముచేతను, గురుభక్తిచేతను, సత్యముచేత, వీర్యముచేత, బలముచేతను, త్యాగముచేతను, క్షమాగుణము తోడను ముల్లోకములలోను అతనికి సాటిలేరు (2-3). గొప్పనైన అతని సమృద్ధిని చూచి దేవతలు చింతాపరాయణులైరి. 'బలిని ఎట్లు జయించగల'మని అమరులు పరస్పరముగ సంభాషించుకొనుచుండిరి (4). అతడు రాజ్యమును పరిపాలించుచుండ ముల్లోకములు కంటకరహితముగా నుండెను. శత్రువులు లేరు. వ్యాధులు లేవు. మనోవ్యధలు లేవు. అనావృష్టి లేదు. ప్రజలకు 'నాస్తి' అను శబ్దము లేదు. దుర్జనులు స్వప్నమునందును కనబడకుండిరి (5-6).

మూ॥ తస్యోన్నతిశరై ర్భగ్నాః కీర్తిఖడ్గాద్విధాకృతాః,
తస్యాజ్ఞాశక్తిభిన్నాఙ్గా దేవాశ్శర్మ న లేభిరే॥ ॥7॥

తతః సంమన్త్రయామాసుః కృత్వా మాత్సర్య మగ్రతః,
తద్యశోఽగ్ని ప్రదీప్తాఙ్గా విష్ణుం జగ్ముః సువిహ్వలాః॥ ॥8॥

తా॥ అతని అభివృద్ధి యనెడు శరములచే భగ్నహృదయులై, కీర్తిఖడ్గముచే రెండు ముక్కలుగా చేయబడినవారై, అతని ఆజ్ఞాశక్తిచే భిన్నమైన అఙ్గములు కలవారై దేవతలు సుఖమును పొందలేకపోయిరి (7). చివరకు వారు అతనిపై ఈర్ష్య పెంచుకొని అందరు చేరి కూడబలుక్కొని అతని కీర్తి యనెడు అగ్నిచే దహించబడు అఙ్గములు కలవారగుచు విహ్వలురగుచు విష్ణుమూర్తి చెంతకు చేరిరి (8).

దేవా ఊచుః :-

మూ॥ ఆర్తాఃస్మ గతసత్వాఃస్మ శంఖచక్రగదాధర,
అస్మదర్థే భవాన్నిత్య మాయుధాని బిభర్తి చ॥ ॥9॥

త్వయినాథే జగన్నాథ అస్మాకం దుఃఖమీదృశమ్,
త్వాం తు ప్రణమతీ వాణీ కథం దైత్యం నమస్యతి॥ ॥10॥

మనసా కర్మణా వాచా త్వామేవ శరణం గతాః,
త్వదంఘ్రిశరణాః సన్తః కథం దైత్యం నమేమహి॥ ॥11॥

యజామస్త్వాం మహాయజ్ఞై ర్వదామో వాగ్భిరచ్యుత,
త్వదేకశరణాః పన్తః కథం దైత్యం నమేమహి॥ ॥12॥

తా॥ దేవతలిట్లు విన్నవించుకొనిరి - ఓ శంఖచక్ర గదాధరా! మేము బాధలు పడుచున్నాము. శక్తి ఉడిగిన వారమగుచున్నాము. నీవు మాకొరకు ఆయుధములను దాల్చుచున్నావుగదా! (9). ఓ జగన్నాథా! నీవు మాకు నాథుడవై యుండగా మాకిట్టి దుఃఖము కలిగినది. నిన్ను నమస్కరించెడు మావాక్కు దైత్యుని ఎట్లు నమస్కరించును? (10) మనో-వాక్-కర్మలచే నిన్నే శరణు పొందితిమి. నీ పాదములను శరణుపొందిన మేము దైత్యుని ఎట్లు నమస్కరింతుము? (11) మహాయాగములచే నిన్నే కొలుతుము. ఓ అచ్యుతా! మాటలచే నిన్నే కీర్తింతుము.

నీవే శరణముగా నున్న మేము దైత్యుని ఏల నమస్కరింతుము? **(12)**

మూ॥ త్వద్వీర్య మాశ్రితా దేవా నిత్యం సేంద్ర పురోగమాః
త్వయా దత్తం పదం ప్రాప్య కథం దైత్యం నమేమహి॥ ॥**13**॥

స్రష్టా త్వం బ్రహ్మమూర్త్యాతు విష్ణు ర్భూత్వాతు రక్షసి,
సంహర్తా రుద్రశక్త్యా త్వం కథం దైత్యం నమేమహి॥ ॥**14**॥

ఐశ్వర్యం కారణం లోకే వినైశ్వర్యం తు కిం ఫలమ్?
హతైశ్వర్యా సురేశాన! కథం దైత్యం నమేమహి॥ ॥**15**॥

అనాదిస్త్వం జగద్ధాత రనన్తస్త్వం జగద్గురుః,
అన్తవన్తమముం శత్రుం కథం దైత్యం నమేమహి॥ ॥**16**॥

తవైశ్వర్యేణ పుష్టాజ్గా జిత్వాత్రైలోక్యమోజసా,
స్థిరాః స్యామ సురేశాన కథం దైత్యం నమేమహి॥ ॥**17**॥

తా॥ ఇంద్రుడు మొదలైన సురులందరము నీ వీర్యమును ఆశ్రయించి బ్రతుకువారము. నీవిచ్చిన పదమును పొందెదువారము. ఆ దైత్యున కెట్లు నమస్కరింతుము **(13)**. నీవు బ్రహ్మరూపమున జగత్తును సృష్టించువాడవు. విష్ణురూపమున రక్షించువాడవు. రుద్రుని రూపమున సంహరించువాడవు. కాగా ఆ దైత్యునెట్లు నమస్కరింతుము **(14)**. లోకమున అన్నింటికి ఐశ్వర్యమే కారణము. అట్టి ఐశ్వర్యము లేక ఏమి ప్రయోజనము. ఓ సురేశ్వరా! ఐశ్వర్యహీనులమైన మేము దైత్యునకెట్లు నమస్కరింతుము **(15)**. ఓ లోక స్రష్టా! నీవనాదివి. జగములకు పూజ్యుడవు. అనన్తుడవు. కాగా అన్తముగల అనిత్యుడగు శత్రువగు దైత్యునికెట్లు నమస్కరించెదము **(16)**. ఓ సురేశానా! నీ ఐశ్వర్యముచే పుష్టాజ్గులమై ముల్లోకములను పరాక్రమముచే జయించి స్థిరమనస్సునుండెదు మేము దైత్యునకెట్లు నమస్కరింతుము **(17)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యేతదేవ వచనం శ్రుత్వా దైతేయసూదనః,
ఉవాచ సర్వా నమరా న్దేవానాం కార్యసిద్ధయే॥ ॥**18**॥

తా॥ "దైత్య నాశకుడైన హరి దేవతల యొక్క ఈ మాటలు విని సకల అమరులను ఉద్దేశించి దేవకార్యసిద్ధికై ఇట్లు చెప్పెను" అని బ్రహ్మ నారదమహర్షికి చెప్పెను.

శ్రీ భగవానువాచ :-

మూ॥ మద్భక్తోఽసౌ బలిర్దైత్యో హ్యవధ్యోఽసౌ సురాసురైః,
యథా భవన్తో మత్పోష్యా స్తథా పోష్యో బలిర్మమ॥ ॥**19**॥

వినా తు సంగరం దేవా హృత్వా రాజ్యం త్రివిష్టపే,
బలిం నిబద్ధ్య మన్త్రోక్త్యా రాజ్యం వః ప్రదదామ్యహమ్॥ ॥**20**॥

తా॥ "ఈ బలియను దైత్యుడు నా భక్తుడు. దేవ-దానవులకును అతడు చంపశక్యము కానివాడు. మీరెట్లైతే నాకు

పోషింపతగినవారో, బలియు నాకు అట్లే పోషింపదగినవాడు (19). ఓ సురులారా! ఐనప్పటికిని యుద్ధము లేకుండగనే అతని రాజ్యమును తొలగించి యుక్తితో అతని మాటప్రకారమే అతనిని బంధించి నేను మీకు రాజ్యము నిచ్చెదను" అని భగవంతుడైన శ్రీహరి దేవవరులతో పలికెను (20).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా సురగణాః సంజగ్ముర్దివమేవ హి,
భగవానపి దేవోశో హ్యదిత్యా గర్భమావిశత్॥ ॥21॥

తస్మిన్నుత్పద్యమానే తు ఉత్సవాశ్చ బభూవిరే,
జాతోఽసౌ వామనో బ్రహ్మన్యజ్ఞేశో యజ్ఞపూరురుషఃు॥ ॥22॥

తా॥ దేవగణములు "అట్లే" నని అంగీకరించినవారై దివమునకు వెడలిపోయిరి. పూజ్యుడైన ఆ దేవేశుడును అదితి గర్భమున ప్రవేశించెను (21). ఆ భగవంతుడు జన్మించగా ఉత్సవములు నిర్వహించబడెను. ఓయీ నారద! బ్రహ్మన్! యజ్ఞేశుడు, యజ్ఞపురుషుడును ఐన ఆ విష్ణువు ఈ వామనునిగా పుట్టెను (22). అని బ్రహ్మ నారదునితో చెప్పెను. మరియు

ఏతస్మిన్నంతరే బ్రహ్మన్హయమేధాయ దీక్షితఃు,
బలిర్బలవతాం శ్రేష్ఠ ఋషిముఖ్యైఃు సమాహితఃు॥ ॥23॥

పురోధసా చ శుక్రేణ వేదవేదాఙ్గవేదినా,
మఖే తస్మిన్వర్తమానే యజమానే బలౌ తథా॥ ॥24॥

ఆర్త్విజ్య ఋషిముఖ్యే తు శుక్రే తత్ర పురోధసి,
హవి ర్భాగార్థ మాసన్న దేవ గన్ధర్వ పన్నగే॥ ॥25॥

దీయతాం భుజ్యతాం పూజా క్రియతాం చ పృథక్ పృథక్,
పరిపూర్ణం పునఃు పూర్ణమేవం వాక్యే ప్రవర్తతి॥ ॥26॥

శనైస్తద్దేశ మభ్యాగా ద్వామనఃు సామగాయనఃు,
యజ్ఞవాట మనుప్రాప్తో [1]వామన శ్చిత్రకుణ్డలఃు॥ ॥27॥

తా॥ ఓ నారదబ్రహ్మా! ఇంతలో బలవంతులలో శ్రేష్ఠుడగు బలి ఋషిముఖ్యులతో కూడినవాడై హయమేధయాగమునకై దీక్షగైకొనెను. వేదవేదాఙ్గపారగుడైన పురోహితుడగు శుక్రునితో యజమానుడైన బలి యజ్ఞమును గావించుచుండెను (23, 24). ఋషిముఖ్యుడు, పురోహితుడు నగు శుక్రుడు ఆ యజ్ఞమున ఋత్విజుడైయుండ హవిర్భాగమునకై దేవ-గన్ధర్వ-పన్నగులు చేరియుండిరి (25). ఇవ్వబడును గాక, భుజింపబడుగాక, పూజ చేయబడుగాక, ఒక్కొక్కరుగా రండి. పరిపూర్ణమైనది, ఇంకను పూర్ణమైనది. అను మాటలు ప్రవర్తించబడుచుండెను (26). అంతలో చిత్రమైన కుండలములు ధరించినవాడై వామనరూపుడైన వామనుడు ఆ ప్రదేశమునకు చేరినవాడగుచు క్రమముగ యజ్ఞవాటమును చేరెను (27).

మూ॥ ప్రశంసమానంతం యజ్ఞం వామనం ప్రేక్ష్య భార్గవఃు,
బ్రహ్మరూపధరం దేవం వామనం దైత్యసూదనమ్॥ ॥28॥

దాతారం యజ్ఞతపసాం ఫలం హన్తారం రక్షసామ్,
జ్ఞాత్వా త్వర న్నథో వాచ రాజానం భూరి తేజసమ్॥ ॥29॥

జేతారం క్షత్రధర్మేణ దాతారం భక్తితో ధనమ్,
ఽబలిం బలవతాం శ్రేష్ఠం సభార్యం దీక్షితం మఖే॥ ॥30॥

ధ్యాయన్తం యజ్ఞపురుష ముత్సృజన్తంహవిః పృథక్,
తమాహ భృగుశార్దూలః శుక్రః పరమ బుద్ధిమాన్॥ ॥31॥

తా॥ ఆ యజ్ఞమును ప్రశంసించుచున్న వామనుని చూచి భార్గవుడు వామనుని దైత్యాన్తకుడైన బ్రహ్మరూపధారియైన దేవునిగా (28), యజ్ఞఫలములను, తపఃఫలములనిచ్చెడు రక్షోహర్తనుగా తెలుసుకొని, మిక్కిలి తేజోవంతుడు, క్షత్రియధర్మానుసారము జయించువాడును, భక్తితో ప్రసన్నుడై యాచకులకు ధనమును దానము చేయువాడును, బలవంతులలో శ్రేష్ఠుడును, భార్యతోడ యజ్ఞదీక్ష పూనినవాడును, యజ్ఞపురుషుని ధ్యానము చేయువాడును హవిస్సును అగ్నిలో వేరువేరుగా వేయుచున్న వాడును అగు బలిని గూర్చి పరమ బుద్ధిమంతుడును, భృగుశార్దూలుడునగు శుక్రుడు ఇట్లు చెప్పెను (29-31).

1) నశ్చత్ర॥ 2) విం.త. కలిహన్తారం స॥

శుక్ర ఉవాచ :-

మూ॥ యోఽసౌ తవ మఖం పాప్తో బ్రాహ్మణో వామనాకృతిః,
నాసౌ విప్రో బలే సత్యం యజ్ఞేశో యజ్ఞవాహనః॥ ॥32॥

శిశుస్త్వాం యాచితుం ప్రాప్తో[1] నూనం దేవహితాయ హి,
మయా చ సహ సంమన్త్ర్య పశ్చాద్దేయం త్వయా ప్రభో॥ ॥33॥

తా॥ "ఓ బలీ! నీ యాగమున కేతెంచిన వామనాకృతి గల బ్రాహ్మణుడు, ఇతడు విప్రుడు గాడు. యజ్ఞవాహనుడు యజ్ఞేశుడునగు నారాయణుడు, సత్యము (32). ఈ శిశువు దేవహితమునకై నిశ్చయముగ నిన్ను యాచించుటకు వచ్చెను. నీవు నాతో బాగుగ ఆలోచించి అనంతరము ఆయన యాచించినది ఇవ్వవలసినద"ని శుక్రుడు బలితో చెప్పెను (33).

బ్రహ్మోవాచ :-

మూ॥ బలిస్తు భార్గవం ప్రాహ పురోధస మరిందమః॥ ॥34॥

తా॥ "అరివినాశకుడగు బలి (చక్రవర్తి) పురోహితుడగు బార్గవుడగు శుక్రునితో నిట్లనె"నని బ్రహ్మదేవుడు చెప్పెను(34).

బలిరువాచ :-

మూ॥ ధన్యోఽహం మమ యజ్ఞేశో[2] గృహ మాయాతి మూర్తిమాన్,
ఆగత్య యాచతే కించిత్కిం[3] మన్త్ర్య మవశిష్యతే॥ ॥35॥

తా॥ "నేను ధన్యుడను. యజ్ఞేశుడు రూపుదాల్చినవాడై నా గృహమున కేతెంచుచున్నాడు. వచ్చి కొంచెము యాచించుము. ఇంకను నీతో సంప్రదించవలసినదేమున్నది" అని బలి శుక్రునితో ననెను (35).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్త్వా సభార్యోఽసౌ శుక్రేణచ పురోధసా,
గజామ యత్ర విప్రేన్ద్రో వామనోఽదితినన్దనః॥ ॥36॥

కృతాఞ్జలిపుటో[4]భూత్వా కేనార్థిత్వం తదుచ్యతామ్,
వామనోఽపి తదా ప్రాహ పదత్రయమితాం భువమ్॥ ॥37॥

తా॥ తర్వాతి కథను బ్రహ్మ ఇట్లు చొప్పదొడగెను – 'ఇట్లు చెప్పి ఈ బలి భార్యతో పాటుగ పురోహితుడైన శుక్రునితో సహా అదితినన్దనుడైన వామనుడగు విప్రేంద్రుని కడకు వెళ్లెను. చేతులు జోడించి 'నీవెందులకు యాచకుడవైతితో చెప్పుమ'ని వామనుని ప్రశ్నించెను. అప్పుడు వామనుడును ఇట్లు చెప్పెను–" పదత్రయ పరిమితమైన భూమిని **(36, 37).**

మూ॥ దేహి రాజేన్ద్ర నాన్యేన కార్యమస్తి ధనేన కిమ్,
తథేత్యుక్త్వా తు కలశాన్నానారత్న విభూషితాత్॥ ॥38॥

1) ప్రాప్తో యః పరః పరతరాదపి. మ *2)* మాగత్య యత్పరః *3)* చిత్కిమన్యదవ
4) త్వా మమమకృత్యంతు తద్వాత్. వాం.

వారిధారం పురస్కృత్య వామనాయ భువందదౌ,
పశ్యత్సు ఋషిముఖ్యేషు శుక్రేవైవ పురోధసి॥ ॥39॥

పశ్యత్సు[1] లోకనాథేషు వామనాయ భువం దదౌ,
పశ్యత్సు దైత్యసంఘేషు జయశబ్దే ప్రవర్తతి॥ ॥40॥

తా॥ ఓ రాజేన్ద్ర! ఇమ్ము. ఇంక ఏమియు వలదు. ధనముతో నేమి ఫలము" అని వామనుండు అడుగగా బలి "అట్లే" నని చెప్పి ఋషిముఖ్యులు, పురోహితుడైన శుక్రుడును చూచుచుండ, లోకనాథలు చూచుచుండ, దైత్య సంఘములు చూచుచుండగను నానారత్న విభూషితమగు కలశము నుండి వారిధారాపురస్కారముగ, మరొకవైపు జయశబ్దములు గావించుచుండగ వామనుడు కోరిన మూడడుగుల భూమిని దానము చేసెను **(38-40).**

మూ॥ శనైస్తు వామనః ప్రాహ స్వస్తి రాజన్ సుఖీభవ,
దేహి మే సంమితాం భూమిం త్రిపదా మాశు గమ్యతే॥ ॥41॥

తథేత్యువాచ దైత్యేశో యావత్పశ్యతి వామనం,
యజ్ఞేశో యజ్ఞపురుష శ్చన్ద్రాదిత్యౌ స్తనాన్తరే॥ ॥42॥

యథాస్యాతాం [2]సురా మూర్ధ్ని వవృధే విక్రమాకృతిః,
అనన్తశ్చాచ్యుతో దేవో విక్రాన్తో విక్రమాకృతిః,
తం దృష్ట్వా దైతరాట్ప్రాహ సభార్యో వినయాన్వితః॥ ॥43॥

తా॥ వామనుడు మెల్లగా "ఓ రాజా! శుభమగుగాక, సుఖవంతుడవగుము. నాకు నీవంగీకరించిన మూడడుగుల మేర భూమిని శీఘ్రముగ నిమ్ము. నేను వెడలెదను" అని పలికెను **(41).** దైత్యేశుడైన బలి "సరే" నని చెప్పి

వామనుని చూచునంతలో యజ్ఞేశుడైన ఆ యజ్ఞపురుషుడు స్తనమధ్యమున సూర్యచంద్రులుండునట్లుగ సురులు శిరమున నుండునట్లుగ పెద్ద ఆకారము కలవాడుగ పెరిగెను. అచ్యుతుడు, ఆనంతుడగు దేవుడు విక్రమించినవాడై మహోన్నతాకారము కలవాడయ్యెను. దైత్యనాథుడగు బలి పత్నీసహితుడై అతనిని గాంచి వినయాన్వితుడగుచు ఇట్లు చెప్పెను **(42, 43).**

బలిరువాచ :-

మూ॥ క్రమస్వ విష్ణో లోకేశ యావచ్ఛక్త్యా(క్తి) జగన్మయ,
జితం మయా సురేశాన సర్వభావేన విశ్వకృత్॥ ॥**44**॥

తా॥ "ఓ లోకేశ్వరా! విష్ణూ! జగన్మయా! నీ శక్తికొలది విజృంభించుమా. విశ్వకర్తా! సురేశా! అన్నివిధముల నేనే జయించితిని" అని బలి విక్రమునితో చెప్పెను **(44).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్యసమకాలం తు విష్ణుః ప్రాహ మహాక్రతుః॥ ॥**45**॥

తా॥ "అతడు పలికెడు సమకాలముననే మహాక్రతువగు విష్ణువిట్లనెన"ని బ్రహ్మ చెప్పెను **(45).**

1) లోకపాలేషు 2) సురేశానౌ. వ.

విష్ణురువాచ :-

మూ॥ దైత్యేశ్వర మహాబాహో క్రమిష్యే పశ్య దైత్యరాట్॥ ॥**46**॥

తా॥ "దైత్యేశ్వరా! మహాబాహూ! దైత్యరాజా! చూడుము విక్రమింతును" అని విష్ణువు బలితో పలికెను **(46).**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం వదన్తం స ప్రాహ క్రమ విష్ణో పునఃపునః॥ ॥**47**॥

తా॥ ఇట్లు పలికెడు విష్ణువుతో ఆ బలి "ఓ విష్ణూ! మరల-మరల పెరుగుము (వృద్ధినొందుము) అని చెప్పెను**(47).**

మూ॥ కూర్మ పృష్ఠే పదం న్యస్య బలియజ్ఞే పదం న్యసత్,
ద్వితీయంతు పదం ప్రాప బ్రహ్మలోకం సనాతనమ్॥ ॥**48**॥

తృతీయస్య [1]పదస్యాత్ర స్థానం నాస్త్యసురేశ్వర,
క్వ క్రమిష్యే భువం దేహి బలిం తం హరి రబ్రవీత్,
విహస్య బలిరప్యాహ సభార్యః స కృతాఞ్జలిః॥ ॥**49**॥

తా॥ అనంతర వృత్తాన్తమును బ్రహ్మ ఇట్లు చెప్పెను - భగవంతుడైన విక్రముడు (వామనుడు) కూర్మము (తాబేలు) యొక్క వీపుపై పాదమును ఉంచి ఒక పాదమును బలియొక్క యజ్ఞమున, రెండవ పాదమును సనాతనమైన బ్రహ్మలోకమున పొందించెను **(48).** అనంతరము 'ఓ అసురేశ్వరా! మూడవ పాదమునకు స్థానములేదు. ఎక్కడ ఉంచవలెను? దానికి భూమినిమ్ము". అని ఆ బలిని ప్రశ్నించెను. బలికూడ భార్యతోడ కృతాంజలియై (నమస్కరించుచు) చిర్నగవు కలవాడగుచు ఇట్లనెను **(49)**

బలిరువాచ :-

మూ॥ త్వయా సృష్టం[2] జగత్సర్వం న స్రష్టాహం సురేశ్వర,
త్వద్దోషాదల్ప మభవ త్కిం కరోమి జగన్మయ॥ ॥50॥

తదాఽపి నానృతం పూర్వం కదాచి ద్వచ్మి కేశవ,
సత్యవాక్యం చ మాం కుర్మన్ మత్ పృష్ఠే హి పదం న్యస॥ ॥51॥

తా॥ ఓ జగద్రూపా! సురేశ్వరా! సకల జగము నీచేతనే సృష్టించబడినది. నేను సృష్టించినవాడను కాదుగదా. నీ సృష్టిలోపమువలననే కొంచెముగా నున్నది. నీ మూడవ పాదమునకు చాలలేదు. నేనేమి చేయుదును? ఐనప్పటికిని, ఓ కేశవా! ఇంతవరకు నేనెప్పుడు అసత్యమాడలేదు. నన్ను సత్యవాక్యునిగా చేయుచు నీ మూడవ పాదమును నా పృష్ఠమున (వీపుపై) నిడుము. అని బలిచక్రవర్తి చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రసన్నో భగవాం స్త్రయీమూర్తి సురార్చితః॥ ॥52॥

తా॥ బ్రహ్మ - 'అనంతరము సురార్చితుడైనట్టి, వేదత్రయ స్వరూపుడైన భగవంతుడు" అని చెప్పుచు భగవంతుని వాక్యమునిట్లు చెప్పెను (52).

1) పదంస్థానం నైవాస్తి ద్విజసత్తమ; క్వ 2) ...ర్వ తావదేవ. సు॥

భగవానువాచ :-

మూ॥ వరం వృణీష్వ భద్రం తే భక్త్యా ప్రీతోఽస్మి దైత్యరాట్॥ ॥53॥

తా॥ "ఓయీ దైత్య రాజా! నీ భక్తికి సంతోషించితిని, నీకు శుభమగుగాక, వరమును కోరుకొమ్ము' అని బలితో భగవంతుడు పేర్కొనెను (53).

బ్రహ్మోవాచ :-

మూ॥ స తు ప్రాహ జగన్నాథం న యాచే త్వాం త్రివిక్రమమ్,
స తు ప్రాదాత్ స్వయం విష్ణుః ప్రీతః సన్ మనసేప్సితమ్॥ ॥54॥

రసాతలపతిత్వం చ భావి చేంద్రపదం పునః,
ఆత్మాధిపత్యం చ హరి రవినాశి యశో విభుః॥ ॥55॥

ఏవం దత్వా బలేః సర్వం ససుతం భార్యయాన్వితం,
రసాతలే హరిః స్థాప్య బలిం త్వమరవైరిణమ్॥ ॥56॥

శతక్రతో స్తథా ప్రాదాత్ సురరాజ్యం యథాభవమ్,
ఏతస్మిన్నన్తరే తత్ర పదం ప్రాగాత్సురార్చితమ్॥ ॥57॥

ద్వితీయం తత్పదం విష్ణోః పితుర్మమ మహామతే,
యత్పదం సమనుప్రాప్తం గృహం దృష్ట్వా పృ చిన్తయమ్॥ ॥58॥

తా॥ మరల బ్రహ్మ ఇట్లు చెప్పనారంభించెను - ఆ బలి హరి మాటలు విని అతనితో ఇట్లనెను - 'మూడు పాదములచే సంపూర్ణ లోకముల నాక్రమించిన త్రివిక్రముడవైన నిన్ను యాచించను' (ఇచ్చట వామన రూపమున నున్న హరికి మూడడుగుల జాగ దానముచేసి మరల అతని నుండి వరము కోరుకొన్నచో ఇచ్చిన దానము వ్యర్థమగును, కాన ఇట్లని యుండును) అని పలికిన విని అతని మనస్సులోని కోరిక నెరిగి అతని మాటలకు సంతసించిన వాడగుచు హరి స్వయముగ అతడడుగకున్నను బలికి రసాతలాధిపత్యమును, మరియు భవిష్యత్ కాలమున ఇన్ద్రపదవిని, ఏకచ్ఛత్రాధిపత్యమును, అనశ్వరమైన యశస్సును ప్రసాదించెను (54, 55). ఇట్లు బలికి సర్వ వరముల నిచ్చినవాడై శ్రీహరి భార్యాపుత్రులతో కూడిన అమరవైరియైన బలిని రసాతలమున చేర్చి (56) అట్లే శతక్రతువునకు పూర్వమట్లు సురరాజ్యమును ఒసంగెను. ఇంతలో ఓ మహామతీ! నా నివాసమైన బ్రహ్మలోకమునకు చాచబడిన నా తండ్రియైన విష్ణువుయొక్క సురపూజితమైన ద్వితీయ చరణము ఏతెంచినది. దానిని చూచి ఇట్లు చింతించితి (57-58).

మూ॥ కిం కృత్యం యత్ శుభం మేస్యాత్ పదే విష్ణోః సమాగతే,
సర్వస్వం చ సమాలోక్య శ్రేష్ఠో మే స్యాత్ కమణ్డలుః॥ ॥59॥

తద్వారి యత్పుణ్యతమం దత్తం చ త్రిపురారిణా,
వరం వరేణ్యం వరదం వరం శాన్తికరం పరమ్॥ ॥60॥

శుభం చ శుభదం నిత్యం భక్తి ముక్తి ప్రదాయకమ్,
మాతృ స్వరూపం లోకానా మమృతం భేషజం శుచి॥ ॥61॥

తా॥ విష్ణుమూర్తి పాదము నా లోకమునకు చేరగానే నేను ఏమి చేసిన నాకు శుభము కలుగును? అని ఆలోచించుచు అన్నింటిని పరిశీలించగ ఇందుకు నా కమణ్డలువే శ్రేష్ఠమగునని భావించితిని. దానిలో త్రిపురారియైన శంకరునిచే ఒసగబడిన మిక్కిలి పుణ్యప్రదమైన జలము కలదు. ఆ జలము వరముల నిచ్చునది, శ్రేష్ఠమైనది. మిగుల శాన్తికరమైనది. శుభము, శుభముల నిచ్చునది, భక్తిని ముక్తిని ప్రసాదించునది, మాతృరూపమైనది, లోకములకు అమృతము, ఔషధమును శుచియునైనది.

మూ॥ పవిత్రం పావనం పూజ్యం[1] జ్యేష్ఠం శ్రేష్ఠం గుణాన్వితమ్,
స్మరణాదేవ లోకానాం పావనం కింను దర్శనాత్॥ ॥62॥

తాదృగ్వారి శుచిర్భూత్వా కల్పయే-ర్ఘాయ మే పితుః,
ఇతి సంచిన్త్య తద్వారి గృహీత్వార్ఘాయ కల్పితమ్॥ ॥63॥

తా॥ 'ఈ జలము పవిత్రమైనది పూజ్యమైనది, పావనమైనది, శ్రేష్ఠమైన శుభమును కల్గించునది గుణవంతమైనది స్మరించినంతనే లోకములను పావనము చేయునది, ఇక దర్శించినందున పావనము చేయునని చెప్పనేల? (62) నేను శుచినై అట్టి జలమును నా తండ్రిగారి పూజకై వినియోగింతును'. అని ఆలోచించుకొని ఆ కమణ్డలు జలమును గైకొని పూజకై పునుకొంటిని (63).

మూ॥ విష్ణోః పాదే తు పతితం అర్ఘ్యవారి సుమన్త్రితమ్,
తద్వారి పతితం మేరౌ చతుర్ధా వ్యగమద్భువమ్॥ ॥64॥

పూర్వే తు దక్షిణే చైవ పశ్చిమే చోత్తరే తథా,
దక్షిణే పతితం యత్తు జటాభిః శంకరో మునే॥ ॥65॥

జగ్రాహ పశ్చిమే యత్తు పునః ప్రాయాత్కమణ్డలుమ్,
ఉత్తరే యత్తు పతితం విష్ణు ర్జగ్రాహ తజ్జలమ్॥ ॥66॥

పూర్వస్మిన్నృషయో దేవా పితరో లోకపాలకాః,
జగృహుః శుభదం వారి తస్మాచ్ఛ్రేష్ఠం తదుచ్యతే॥ ॥67॥

తా॥ సమన్వితమైన అర్ఘజలము విష్ణు పాదముపై పడినది. అనంతర మాజలము మేరుపర్వతముపై పడినదై నాలుగు పాయలుగా భూమిని గూర్చి వెళ్లినదై (64). పూర్వ-దక్షిణ-పశ్చిమోత్తర దిశలలో పయనించెను. దక్షిణ దిశగా వెడలిన జలమును శంకరుడు తన జడలతో వహించెను. ఓ మునీ! (65) పశ్చిమమున వెడలిన జలము మరల బ్రహ్మకమణ్డలువును చేరుకొన్నది. ఉత్తర ముఖమున పారిన జలమును విష్ణువు గ్రహించెను. పూర్వదిశగా ప్రవహించి వెళ్లిన ఆ నీటిని సురులు, పితరులు, లోకపాలురు గ్రహించిరి. అందువలన ఆ జలము శుభములను కూర్చునదిగా, శ్రేష్ఠమైనదిగా చెప్పబడుచున్నది (66, 67).

మూ॥ యా దక్షిణాం దిశం ప్రాప్తా ఆపో వై లోక మాతరః,
విష్ణుపాద ప్రసూతా స్తా బ్రహ్మణ్యా లోకమాతరః॥ ॥68॥

1) జ్యం=శ్రేష్ఠం శ్రేష్ఠశుభావహమ్.

మహేశ్వర జటసంస్థాః పర్వజాత శుభోదయాః,
తాసాం ప్రభావస్మరణా త్సర్వ కామానవాప్నుయాత్॥ ॥69॥

తా॥ ఏ జలములైతే దక్షిణ దిక్కునకు ప్రవహించినవో అట్టి విష్ణుపాద ప్రసూతమగు జలము లోకమాతృకలు. బ్రహ్మ సంబంధమైన లోకమాతలు. మహేశ్వర జటాజూటమందున్నవై పర్వకాల సంజాతములైన శుభోదయములు. కావున అట్టి జలముల ప్రభావమును స్మరించినంతనే సకల కోర్కెలు పొందదగును (68, 69).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయభ్భువ ఋషి సంవాదే
తీర్థ మాహాత్మ్యే గంగాయా మహేశ్వర జటాగమన నిరూపణం నామ త్రిసప్తతితమోఽధ్యాయః
గౌతమీ మాహాత్మ్యే చతుర్థోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మ మహాపురాణమునందు స్వయంభూఋషి సంవాదమున
తీర్థమాహాత్మ్యములో దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన తెలుగు అనువాదమున
"గంగా మహేశ్వర జటాజూటమును చేరుటను నిరూపించుట" యను డెబ్బది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమునందు నాల్గవ అధ్యాయము.

బ్రహ్మపురాణమ్

అథ చతుఃసప్తతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పఞ్చమోఽధ్యాయః

5. గఙ్గయాఃద్వైరూప్యకథనమ్

నారద ఉవాచ :-

మూ॥ కమణ్డలు స్థితాదేవీ మహేశ్వర జటా గతా,
శ్రుతా దేవ యథా మర్త్య మాగతా తద్బ్రవీతు మే॥ ॥1॥

తా॥ నారదుడిట్లు ప్రశ్నించెను :
"బ్రహ్మకమణ్డలు గతయైన గంగాదేవి మహేశ్వర జటాజూటమును చేరుటను గూర్చి వింటిని. దేవా! ఆ దేవి ఎట్లు మర్త్యలోకమును చేరుకొన్నదో నాకు చెప్పుము (1).

బ్రహ్మోవాచ :-

మూ॥ మహేశ్వర జటాస్థా యా ఆపోదేవ్యో మహామతే,
తాసాం చ ద్వివిధో భేదః ఆహర్తు ర్ద్వయకారణాత్॥ ॥2॥

ఏకాంశో [1]బ్రాహ్మణేనాత్ర వ్రతదాన సమాధినా,
గౌతమేన శివం పూజ్య ఆహృతో లోకవిశ్రుతః॥ ॥3॥

1) ణేనేజ్యో. వ్ర.

అపరస్తు మహాప్రాజ్ఞ క్షత్రియేణ బలీయసా,
ఆరాధ్య శంకరం దేవం తపోభిర్నియమైస్తథా॥ ॥4॥

భగీరథేన భూపేన ఆహృతోంఽశోఽపరస్తథా,
ఏవం ద్వైరూప్య మభవద్ గఙ్గాయా[1] మునిసత్తమ॥ ॥5॥

తా॥ నారదుని ప్రశ్నకు బ్రహ్మ ఇట్లు సమాధానమునిచ్చెను. - ఓ మహామతీ! మహేశ్వరుని జడలందున్న ఏ జలదేవతలైతే కలరో వారిని భూమిపై తెచ్చిన వారు ఇరువురైనందున ఆ జలమునకు రెండు భేదములు కల్గినవి (2). ఒక అంశము లోకవిశ్రుతుడు (ప్రసిద్ధుడు) బ్రాహ్మణుడును ఐన గౌతమునిచే వ్రతదాన సమాధిచే శివుని పూజించి భువికి తేబడినది (3). మరొక భాగము బలవంతుడు, మహాప్రాజ్ఞుడును ఐన క్షత్రియుడగు భగీరథుడను పృథివీపతిచే తపోనియమములచే శివుని ఆరాధించి తీసుకొని రాబడినది. ఇట్లు ఇరువురిచే భూలోకమునకు తేబడినందున గంగ రెండు రూపములను పొందినది. మునిశ్రేష్ఠా! ఇట్లు రెండు రూపములు కల్గినవి (4, 5).

నారద ఉవాచ :-

మూ॥ మహేశ్వర జటాస్థా యా హేతునా కేన గౌతమః,
ఆహర్తా క్షత్రియేణాపి, ఆహృతా కేన తద్వద॥ ॥6॥

తా॥ మహేశ్వరుని జటలందున్న ఆ పవిత్ర జలమును గౌతముడు ఏకారణమున భూలోకమునకు తెచ్చెను? క్షత్రియుడైన

భగీరథుడును ఏకారణమున నేలపై తీసుకవచ్చెనో దానిని చెప్పుమని నారదుడు మరల ప్రశ్నించెను (6).

బ్రహ్మోవాచ :-

మూ॥ యథా నీతా పురా వత్స బ్రాహ్మణే నేతరేణ వా,
తత్సర్వం విస్తరేణాహం వదిష్యే ప్రీతయే తవ॥ ॥7॥

తా॥ "ఓ నాయనా! పూర్వము బ్రాహ్మణుడైన గౌతముని చేతగాని, క్షత్రియుడగు భగీరథుని చేతనైనను ఈ పవిత్ర జలము ఏల నేలకు తేబడినదో దానినంతయు విస్తరముగా నీ ప్రీతికై నేను వివరించెదను" అని నారదునకు చెప్పుచు బ్రహ్మ ఇట్లు చెప్పదొడంగెను. -

మూ॥ యస్మిన్ కాలే సురేశస్య ఉమా పత్న్యభవత్ప్రియా,
తస్మిన్నేవాఽభవద్గఙ్గా ప్రియా శంభో ర్మహామతే॥ ॥8॥

మమ దోషాపనోదాయ చిన్తయానః శివస్తదా,
ఉమయా సహితః శ్రీమాన్ దేవీం ప్రేక్ష్య విశేషతః॥ ॥9॥

రసవృత్తౌస్థితో యస్మా న్నిర్మమే రసముత్తమమ్,
రసికత్వా త్ప్రియత్వాచ్చ స్నైణత్వాత్పావనత్వతః ॥10॥

సర్వేభ్యో హ్యధికప్రీతి ర్గఙ్గాఽభూద్ద్విజసత్తమ[2],
తామేవ చిన్తయానోఽసౌ సర్వదాఽఽస్తే మహేశ్వరః॥ ॥11॥

1) జ్ఞాయాం గాంగతాయతః. నా.

2) ఆత్మనో మస్తకే గఙ్గా జానాత్యేవ ఉపైతివై, గఙ్గాం, జగద్గురుర్దేవః కస్మిన్.

సైవోద్భూతా జటామార్గా త్కస్మిశ్చిత్కారణాన్తరే,
స తు సంగోపయామాస గఙ్గాం శంభు ర్జటాగతామ్॥ ॥12॥

తా॥ ఏ సమయమునందైతే ప్రియమైన ఉమా సురేశుడైన శివునకు పత్నియయ్యెనో అదే సమయమున గంగయు ఓ మహామతీ! శంకరునకు ప్రియ అయ్యెను (8). ఎట్లనగా! అప్పుడు శివుడు నాయొక్క దోషమును (పాపమును) తొలగించుటకై చింతించువాడై శోభాసంపన్నుడై ఉమతో కూడియున్నవాడగుచు విశేషముగా ఆ ఉమాదేవిని చూచి (9) శృఙ్గార రసవృత్తియందున్నవాడై ఉత్తమమైన రసమును (జలమును) సృష్టించెను. ఓ ద్విజశ్రేష్ఠా! అప్పుడు శివుడు రసికుడు, ప్రియుడు, స్త్రీరక్తుడు, పావనుడు ఐ యున్న కారణమున అతనికి అందరికంటెను అధికమైన ప్రీతిగల గంగ కలిగెను. ఆ మహేశ్వరుడు ఎల్లప్పుడు ఆమెనే (గంగనే) భావించుచున్నవాడై యుండెను (10, 11). ఆ గంగయే ఒకానొక కారణమున అతని జటామార్గమున జన్మించెను. ఆ శంకరుడు తన జడలలో నున్న గంగను దాచిపెట్టెను (12).

మూ॥ శిరసా చ ధృతాం జ్ఞాత్వా న శశాక ఉమా తదా,
సోఢుం బ్రహ్మ ఇ్ఞటాజూటే స్థితాం దృష్ట్వా పునఃపునః[1]॥ ॥13॥

అమర్షేణ భవం గౌరీ ప్రేరయస్వేత్య భాషత,
నైవాసౌ ప్రేరయచ్ఛంభూ రసికో రస ముత్తమమ్॥ ॥14॥

జటాస్వేవ తదాదేవీం గోపాయన్తం విమృశ్య సా,
వినాయకం జయాం స్కన్దం రహో వచన మబ్రవీత్। ॥15॥

నైవాయం త్రిదశేశానో గఙ్గాం త్యజతి కాముకః,
సాపి ప్రియా శివస్యాద్య కథం త్యజతి తాం ప్రియామ్॥ ॥16॥

ఏవం విమృశ్య బహుశో గౌరీ చాహ వినాయకమ్॥ ॥17॥

తా॥ ఓ బ్రహ్మా! నారదా! అప్పుడు శంకరుడు గంగను శిరస్సున ధరించుకొనిన విషయమును తెలుసుకొని ఉమాదేవి సహించజాలకుండెను. శివుని జటాజూటముననున్న గంగను మరల మరల చూచి అసహనముతో పార్వతి 'ఆమెను తొలగించు'మని శివునకు చెప్పెను. కాని రసికుడైన శంకరుడు ఉత్తమ రసరూపమైన ఆ గంగను తొలగించకుండెను. అప్పుడు జటలలోనే దాచుకున్న శంకరుని బాగుగా పరికించి వినాయకునితో, జయతో, స్కందునితోను ఏకాంతముగా "కాముకుడైన ఈత్రిదశేశానుడు గంగను వీడుటలేదు. ఆమెయు నేడు శివునకు ప్రియురాలైనది". అతడు ఆమెను ఎట్లు వీడగలడు? అని అనేక మారులు చర్చించినదై వినాయకునితో ఇట్లనెను **(13-17).**

పార్వత్యువాచ :-

మూ॥ న దేవై ర్నాసురై ర్యక్షై ర్నసిద్ధైః భవతా పి చ,
న రాజభి రథాన్యై ర్వా న గఙ్గాం త్యజతి ప్రభుః॥ ॥18॥

1) నః, ఉమా తదావదత్ దుఃఖా దనాథాస్మీతి వై తదా. జ.

పున స్తప్స్యామి వా గత్వా హిమవన్తం నగోత్తమమ్,
అథవా బ్రాహ్మణైః పుణ్యై స్తపోభి ర్వృత కల్మషైః॥ ॥19॥

తైర్వా జటా స్థితా గఙ్గా ప్రార్థితా భువ మాప్నుయాత్॥ ॥20॥

తా॥ వినాయకునితో పార్వతి వాక్కులు :-
"దేవతలుగాని, అసురులుగాని, యక్షులు సిద్ధులుగాని, లేదా నీవుకాని, రాజులుగాని లేదా ఇతరులెవరైనను చెప్పినప్పటికిని ప్రభువగు శివుడు గంగను వదలడు **(18).** మరల నగోత్తమమైన హిమవన్తమునకు వెడలి తపస్సు చేసెదెనా? లేదా తపస్సులచే నిష్కల్మషులైన పుణ్యులగు బ్రాహ్మణులచే ప్రార్థించబడిన ఆ గంగ శివుని జడలనుండి భూమిని చేరుకొనునా" **(19, 20).**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా మాతృవాక్యం మాతరం ప్రాహవిఘ్నరాట్,
భ్రాత్రా స్కన్దేన జయయా సంమన్త్ర్యేహ[1] చ యుజ్యతే॥ ॥21॥

తత్కుర్మో మస్తకాద్గఙ్గాం తథా త్యజతి మే పితా,
ఏతస్మిన్నన్తరే బ్రహ్మన్నానావృష్టి రజాయత॥ ॥22॥

ద్విర్ద్వాదశసమా మర్త్యే సర్వప్రాణిభయావహా,
తతో వినష్ట మభవ జ్జగత్ స్థావరజఙ్గమమ్॥ ॥23॥

తా॥ తల్లి యొక్క ఈ మాటలు వినిన విఘ్నేశుడు "సోదరుడైన స్కందునితో, జయతోడను బాగుగ సమాలోచన గావించి, ఏమి చేసిన నా తండ్రి తన మస్తకము నుండి గంగను త్యజించునో అట్లు చేయుదుము అని తల్లితో చెప్పెను. ఇంతలో ఓ బ్రహ్మా! నారదా! మర్త్యలోకమున ఇరువదిరెండు సంవత్సరములు సర్వప్రాణులకు భయావహమైన అనావృష్టి కలిగినది. అందువలన స్థావర జంగమాత్మకమైన జగత్తు నాశనమైనది (21-23).

మూ॥ వినా తు గౌతమం పుణ్య మాశ్రమం సర్వకామదమ్,
స్రష్టుకామః పురా పుత్ర స్థావరం జఙ్గమం తథా॥ ॥24॥

కృతో యజ్ఞో మయా పూర్వం సదేవయజనో గిరిః,
మన్నామ్నా తత్ర విఖ్యాత స్తతో బ్రహ్మగిరిః సదా॥ ॥25॥

తమా శ్రిత్య నగశ్రేష్ఠం సర్వదాస్తే స గౌతమః,
తస్యాశ్రమే మహాపుణ్యే శ్రేష్ఠే బ్రహ్మగిరౌ శుభే॥ ॥26॥

ఆధయో వ్యాధయో వాపి దుర్భిక్షం వాప్యమర్షణమ్,
భయశోకౌ చ దారిద్ర్యం న శ్రూయన్తే కదాచన॥ ॥27॥

తా॥ ఓ పుత్రా! సకల కోరికలను తీర్చెడు గౌతముని యొక్క పుణ్యమైన ఆశ్రమము తప్ప జగమంతయు కరువుచే పీడించబడినది. ఎందులకనగా! నేను పూర్వము స్థావర-జంగమాత్మకమైన సృష్టి గావించకోరినవాడనై ముందుగా

1) చ=పూజ్య చ.

యజ్ఞము చేసితిని. అట్లు యజ్ఞము గావింపబడిన పర్వతమే దేవయజనమనెడి గిరి. అనంతరకాలమున అక్కడ నా పేరున బ్రహ్మగిరియని అది ఎల్లప్పుడును ప్రఖ్యాతి గాంచినది (24, 25). అట్టి పర్వతరాజమును ఆశ్రయించి ఆ గౌతముడు ఎల్లప్పుడును నివసించెడివాడు. శ్రేష్ఠమైన ఆ బ్రహ్మగిరియందలి మహాపుణ్యమైన అతని శుభాశ్రమమున (26) ఆధులు, వ్యాధులుగాని, దుర్భిక్షముగాని వర్షములు లేకుండుటకాని సంభవించవు. భయశోకములుగాని, దారిద్ర్యముగాని అచ్చట ఎప్పుడును వినబడవు (27).

మూ॥ తదాశ్రమం వినాన్యత్ర హవ్యం వా కవ్యమేవ వా,
నాస్తి పుత్ర తథా దాతా హోతా యష్టా తథైవ చ॥ ॥28॥

యదైవ గౌతమో విప్రో దదాతి చ జహోతి చ,
తదైవా ప్యయనం స్వర్గే సురాణా మపి నాన్యతః॥ ॥29॥

దేవలోకేఽపి మర్త్యే వా శ్రూయతే గౌతమో ముని[1]ః,
హోతా దాతా చ భోక్తా చ స ఏవేతి జనా విదుః॥ ॥30॥

తచ్ఛ్రుత్వా మునయః సర్వే నానాశ్రమనివాసినః,
గౌతమాశ్రమ మాపృచ్ఛన్ నాగచ్ఛన్త స్తపోధనాః॥ ॥31॥

తా॥ ఓ పుత్రా! ఆ గౌతమాశ్రమమును విడిచి వేరొకచోట హవ్యముగాని, కవ్యము (పితరుల కొసగబడు అన్నము) గాని, దాతగాని అట్లే హోతగాని, యజ్ఞకర్తగాని లేకుండెను (28). ఎప్పుడైతే విప్రుడైన గౌతముడు పితరులకు అన్నమొసంగునో, దేవతలకై హవనములు చేయునో అప్పుడే స్వర్గమున సురులకు తృప్తి గలిగెడిది. ఇతరుల వలన కలుగకుండెడిది (29). దేవలోకమునందును, మర్త్యలోకమునందును ఈ గౌతముని పేరు ప్రసిద్ధమైనది. హోతయైనను, దాతయైనను, భోక్తయైనను అతడేయని జనులు ఎరింగెదరు (30). అట్టి ఇతని పేరు ప్రఖ్యాతులు విని అనేక ఆశ్రమములందు నివసించు మునులందరును గౌతమాశ్రమమును గూర్చి అడుగుచు జాడ గైకొని చేరుకొనిరి (31).

మూ॥ తేషాం మునీనాం సర్వేషా మాగతానాం స గౌతమః,
శిష్యవత్పుత్ర వద్భక్త్యా పితృనత్ పోషకోఽభవత్॥ ॥32॥

యస్య (తేషాం) యథేప్సితం కామం యథాయోగ్యం యథాక్రమమ్,
యథానురూపం సర్వేషాం శుశ్రూషా మకరోన్మునిః॥ ॥33॥

ఆజ్ఞయా గౌతమస్యాసన్నోషధ్యో లోకమాతరః,
ఆరాధితాః [2]పునస్తేన బ్రహ్మవిష్ణుమహేశ్వరాః॥ ॥34॥

తా॥ వచ్చినట్టి ఆ మునులందరకును ఆ గౌతముడు శిష్యునివలె పుత్రునివలెను భక్తితో తండ్రివలెను పోషకుడయ్యెను (32). ఎవరికి ఏది ఇష్టమో, ఎవరేది కోరుదురో వానినన్నింటిని యథాయోగ్యముగ క్రమానుసారముగ, యథానురూపముగ అందరికి అన్నివిధముల గౌతముడు శుశ్రూష గావించెను (33). గౌతముని ఆజ్ఞచే అచ్చటి తాపసులచే లోకమాతలైన ఓషధులు ఆరాధించబడినవి. మరియు ఆ గౌతమ మహర్షిచే బ్రహ్మవిష్ణుమహేశ్వరులు పూజించబడినారు (34).

1) నిఃస ఏవ దాతా 2) ఘు. పురా తేన.

మూ॥ జాయన్తే చ తదౌషధ్యో [1]లూయన్తే చ తదైవ [2]హి,
సంపత్స్యన్తే తదోప్యన్తే గౌతమస్య తపోబలాత్॥ ॥35॥

సర్వాః సమృద్ధయ స్తస్య సంసిద్ధ్యన్తే మనోగతాః,
ప్రత్యహం వక్తి వినయా ద్గౌతమస్త్వాగతాన్మునీన్॥ ॥36॥

పుత్రవచ్ఛిష్య వచ్చైవ ప్రేష్యవత్కరవాణి కిమ్,
పితృవత్ పోషయామాస సంవత్సర గణాన్బహూన్॥ ॥37॥

ఏవం వసత్సు మునిషు త్రైలోక్యే ఖ్యాతి రాశ్రయాత్,
తతో వినాయకః ప్రాహ మాతరం భ్రాతరం జయామ్॥ ॥38॥

తా॥ అనుగ్రహించిన లోకమాతలగు ఓషధులు వెంటవెంటనే పుట్టుచున్నవి. కోయబడుచున్నవి. మరల పుట్టుచున్నవి. గౌతముని తపోబలమున ఫలించుచున్నవి మరల నాటబడుచున్నవి (35). అతని మనోగతములైన సర్వసమృద్ధులు సిద్ధించుచున్నవి. ఆ గౌతముడు వచ్చిన మునులను గూర్చి ప్రతిరోజు వినయముతో పుత్రునివలె, శిష్యునివలెను,

సేవకునివలెను "ఏమిచేయుదును"? అని అడిగెడివాడు. తండ్రివలె పోషించెడివాడు. అనేక సంవత్సరములు ఇట్లు గడువగా మునులచ్చట ఉన్నవారు కాగా ముల్లోకములందును గౌతమునకు ఖ్యాతి కల్గినది. అందువలన వినాయకుడు తల్లితో, సోదరుడైన స్కంధునితో, జయతోడను ఇట్లు పలికెను **(36-38).**

వినాయక ఉవాచ :-

మూ॥ దేవానాం సదనే మాత ర్గీయతే గౌతమో ద్విజః,
యన్నసాధ్యం సురగణై ర్గౌతమః కృతవానితి॥ ॥39॥

ఏవం శ్రుతం మయా దేవి బ్రాహ్మణస్య తపోబలమ్,
స విప్రశ్చాలయే దేనాం మాత ర్గఙ్గాం జటాగతామ్॥ ॥40॥

తపసా వాన్యతో వాపి పూజయిత్వా త్రిలోచనమ్,
స ఏవ చ్యావయే దేనాం జటాస్థాం మే పితృప్రియామ్॥ ॥41॥

తత్ర నీతిర్విధాతవ్యా తాం విప్రో యాచయే ద్వృథా,
తత్ ప్రభావాత్సరిశ్రేష్ఠా శిరసోఽవతరత్యపి॥ ॥42॥

తా॥ వినాయకుడిట్లు చెప్పెను - ఓ అమ్మా గౌతముడను బ్రాహ్మణుడు దేవలోకమున కీర్తించబడుచున్నాడు. సురగణములచే సాధ్యముకాని కార్యమును గౌతముడు చేసెనట **(39).** ఓదేవీ! ఆ బ్రాహ్మణుని తపోబలమును గూర్చి ఇట్లు నేను విన్నాను. ఓ యమ్మా ఆ విప్రుడు శివుని జడలందున్న ఈ గంగను తొలగించునుగాక **(40).** తపముచేతగాని వేరే మార్గమునగాని త్రిలోచనుని పూజించి జడలందున్న మా తండ్రిగారి ప్రియురాలగు ఈ గంగను అతడే భూతలమునకు పయనింపచేయునుగాక **(41).** ఆ విప్రుడు గంగను యాచించునట్లు ఉపాయము చేయతగును. అతని ప్రభావమున సరిత్ శ్రేష్ఠమైన గంగ శివుని శిరమునుండియు దిగగలదు **(42).**

1) ఘ. సూయన్తే. *2)* క.పి. తం కల్పన్తే.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా మాతరం భ్రాత్రా జాయయా సహ విష్ణురాట్,
జగామ గౌతమో యత్ర బ్రహ్మసూత్రధరః కృశః॥ ॥43॥

వసన్ కతిపయాహస్సు గౌతమాశ్రమమణ్డలే,
ఉవాచ బ్రాహ్మణా న్సర్వాంస్తత్ర తత్ర చ విష్ణురాట్॥ ॥44॥

గచ్ఛామః స్వమధిష్ఠాన మాశ్రమాణి శుచీని చ,
పుష్యాః స్మ గౌతమాన్నేన పృచ్ఛామో గౌతమం మునిమ్॥ ॥45॥

ఇతి సంమన్త్ర్య పృచ్ఛన్తి మునయో మునిసత్తమాః,
స తాన్నివారయామాస స్నేహ బుద్ధ్యా మునీన్ పృథక్॥ ॥46॥

తా॥ విష్ణురాజు ఈ విధముగా తల్లికి చెప్పినవాడై సోదరుని తోడను భార్యతోడను బ్రహ్మసూత్రధరుడై కృశించియున్న గౌతముడున్నచోటికి వెడలెను **(43).** గౌతమాశ్రమస్థానమున కొన్ని రోజులు నివసించినవాడై వినాయకుడు

అక్కడక్కడ బ్రాహ్మణులందరిని కలిసి వారితో నిట్లనెను (44). మనము గౌతముని అన్నమును భుజించి పుష్టిని పొందితిమి. స్వస్థులమైతిమి. మన నివాసములకు, పవిత్రములైన ఆశ్రమములకు వెడలుదము. గౌతమ మునిని అనుమతికై అడుగుదము (45). అనిన మునులు, మునిశ్రేష్ఠులు కూడబలుక్కొని గౌతముని అడుగుదురు. ఆ గౌతముడు స్నేహబుద్ధితో ఆ మునులను ఒక్కొకరినిగా వారించెను (46).

గౌతమ ఉవాచ :-

మూ॥ కృతాఞ్జలిః సవినయ మాసధ్వ మిహ చైవ హి,
యుష్మచ్చరణ శుశ్రూషాంకరోమి ముని పుఙ్గవాః॥ (47)

శుశ్రూషా పుత్రవన్నిత్యం మయి తిష్ఠతి నోచితమ్,
భవతాం భూమిదేవానాం ఆశ్రమాన్తరసేవనమ్॥ (48)

ఇదమేవాశ్రమం పుణ్యం సర్వేషామితి మే మతిః,
అలమన్యేన మునయః ఆశ్రమేణ గతేన వా॥ (49)

తా॥ కృతాంజలియై సవినయముగా గౌతముడిట్లు చెప్పెను - "ఓ ముని పుఙ్గవులారా! మీరిచ్చటనే ఉండుడు. మీ చరణ శుశ్రూష చేసుకొందును (47). నేను మీకు పుత్రునివలె నిత్యము మీ శుశ్రూషలోనుండ భూదేవులైన మీరు వేరొక ఆశ్రమమును సేవించబూనుట తగదు (48). అందరకు ఈ ఆశ్రమమే పుణ్యమైనదని నా అభిప్రాయము. కాన ఓ మునులారా వేరే ఆశ్రమమునకు వెళ్ళుట వలదు" (49).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా [1]మునే ర్వాక్యం విఘ్నకృత్యమనుస్మరన్,
ఉవాచ ప్రాఞ్జలి ర్భూత్వా బ్రాహ్మణాన్స గణాధిపః॥ (50)

తా॥ "ఇట్టి గౌతముని వాక్యమును విని గణాధిపుడు విఘ్నకృత్యము స్మరించినవాడై చేతులు జోడించి బ్రాహ్మణుల నుద్దేశించి ఇట్లనును" అని బ్రహ్మ దేవర్షితో చెప్పెను.

1) ఘ. క్యం దివ్యకృ

గణాధిప ఉవాచ :-

మూ॥ అన్నక్రీతా వయం కిం నో[1] నివారయతి గౌతమః,
సామ్నాం[2] చైవ వయం శస్తా గన్తుం స్వం స్వం[3] నివేశనమ్॥ ॥51॥

నాయ మర్హతి దణ్డం వా ఉపకారీ ద్విజోత్తమః,
తస్మాద్బుద్ధ్యా వ్యవస్యామి తత్సర్వై రనుమన్యతామ్॥ ॥52॥

తా॥ "మన మీతనిచే అన్నముతో కొనబడినామా ఏమి. మననీ గౌతముడు అడ్డుకొనుచున్నాడు. సామోపాయముతో మనము మన మన ఆశ్రమములకు వెడలజాలము (51). ఉపకారియైన ఈ ద్విజోత్తముడు (గౌతముడు) దండోపాయమునకు తగడు. కాన నా నేర్పుతో ఒక యుక్తిని పన్నెదను. దానిని మీరందరు ఆమోదింతురుగాక" అని గణాధిపుడనెను (52).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః సర్వే ద్విజశ్రేష్ఠాః క్రియతా మిత్యనుబ్రువన్,
ఏతస్య తూ పకారాయ లోకానాం హితకామ్యయా॥ ॥53॥

బ్రాహ్మణానాం చ సర్వేషాం శ్రేయోయత్స్యాత్ తథా కురు,
బ్రాహ్మణానాం వచః శ్రుత్వా మేనే వాక్యం గణాధిపః॥ ॥54॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – అప్పుడు ద్విజశ్రేష్ఠులందరు 'చేయుమని' గణాధిపతికి చెప్పిరి. లోకములకు హితకారకము, ఈ గౌతమునకు ఉపకారము, బ్రాహ్మణులందరకు శ్రేయస్కరమును అగునట్టి విధముగా చేయుము అని బ్రాహ్మణులు చెప్పిన విని గణాధిపుడు వారి వాక్యమునంగీకరించెను (53, 54).

వినాయక ఉవాచ :-

మూ॥ క్రియతే గుణరూపం యద్ గౌతమస్య విశేషతః॥ ॥55॥

తా॥ బ్రాహ్మణులకు శ్రేయస్కరమును, విశేషించి గౌతమునకు హితకరమును అగునట్లు చేసెదనని గణపతి చెప్పెను(55).

బ్రహ్మోవాచ :-

మూ॥ అనుమాన్య ద్విజాన్ సర్వాన్ పునః పునరుదారధీః,
స్వయం చ బ్రాహ్మణో భూత్వా ప్రణమ్య బ్రాహ్మణాన్పునః,
మాతుర్మతే స్థితో విద్వాన్ జాయాంప్రాహ గణేశ్వరః॥ ॥56॥

తా॥ ఉదార బుద్ధిగల గణాధిపుడు మరల మరల బ్రాహ్మణులను అనుమతింపచేసి స్వయముగ బ్రాహ్మణుడై బ్రాహ్మణులకు మరల నమస్కరించినవాడై తల్లియొక్క కోరిక తీర్చనెంచి తన భార్యతో ఇట్లు చెప్పెను అని బ్రహ్మ నారదునితో అనెను (56).

వినాయక ఉవాచ :-

మూ॥ యథా నాఽన్యో విజానీతే తథా కురు శుభాననే,
గోరూపధారిణీ గచ్ఛ గౌతమో యత్ర తిష్ఠతి॥ ॥57॥

1) క. తు 2) క. శప్తుం 3) క. వా

శాలీన్ ఖాద వినాశాద వికారం కురు భామిని[1],
కృతే ప్రహారే[2] హుంకారే ప్రేక్షితే చాపి కించన,
పత దీనం స్వనం కృత్వా న మ్రియస్వ న జీవ చ॥ ॥58॥

తా॥ ఓ శుభముఖీ! ఇతరులెవ్వరు గుర్తించకుండునట్లు చేయుము. గోరూపమును దాల్చి గౌతముడున్న చోటికి వెళ్లుము (57). ఓ భామినీ! శాలి సస్యమును భక్షించుము మరియు కాళ్లతో త్రొక్కి నాశము చేయుము. అంతయు వికారముగా చేయుము. గౌతముడు చూచినను, హుంకరించినను, కొంచెము కొట్టినను దీనముగా అరచుచు పడిపొమ్ము. చావకుండను, బ్రదుకకుండను అచేతనముగానుండుము (48).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథా చకార విజయా విఘ్నేశ్వర మతే స్థితా,
యత్రా సీ ద్గౌతమో విప్రో జయా గోరూపధారిణీ॥ ॥59॥

జగామ శాలీన్ ఖాదన్తీ తాం దదర్శ స గౌతమః,
గాం దృష్ట్వా వికృతాం విప్రస్తాం తృణేన న్యవారయత్॥ ॥60॥

తా॥ "విజయ అట్లే విఘ్నేశ్వరుని ఇష్టానుసారముగా గోరూపమును దాల్చినదై విప్రుడైన గౌతముడున్నచోటికి (59) వెళ్ళెను. శాలి సస్యమును తినుచున్నదైయుండెను. అప్పుడాగౌతముడు దానిని చూచెను. ఆ విప్రుడు సస్యమును భక్షించుచు నాశము చేయుచున్న గోవును చూచి గడ్డిపకరచే గోవును వారించెను" (60) అనుచు బ్రహ్మ చెప్పుచుండెను.

మూ॥ నివార్యమాణా సా తేన స్వనం కృత్వా పపాత గౌః,
తస్యాం తు పతితాయాం చ హాహాకారో మహానభూత్॥ ॥61॥

స్వనం శ్రుత్వా చ దృష్ట్వా చ గౌతమస్య విచేష్టితమ్,
వృతితా బ్రాహ్మణాః ప్రాహు ర్విఘ్నరాజ పురస్కృతాః॥ ॥62॥

తా॥ ఆ గౌతమునిచే నివారించబడిన ఆ గోవు అరుచుచు పడిపోయెను. ఆ గోవు పడిపోయినది కాగా గొప్ప హాహాకరము చెలరేగినది (61). ఆ శబ్దమును విని పడిపోయిన ఆవును చూచియు గౌతముడు చేసిన పనిని దర్శించి వ్యధ పొందిన బ్రాహ్మణులు విఘ్నేశ్వరుని ముందుంచుకొని అతనితో ఇట్లు పలికిరి (62).

బ్రాహ్మణా ఊచుః :-

మూ॥ ఇతో గచ్ఛామహే సర్వే న స్థాతవ్యం తవాశ్రమే,
పుత్రవత్ పోషితాః సర్వే పృష్టోఽసి మునిపుఙ్గవ॥ ॥63॥

తా॥ బ్రాహ్మణులు ఇట్లు చెప్పిరి - 'ఓ మునిశ్రేష్ఠా! మేమందరము ఇక్కడినుండి వెళ్లుచున్నాము. నీ ఆశ్రమమున ఉండతగదు. అందరము నీచే పుత్రులవలె పోషించబడినాము. అందువలన నీ అనుమతి తీసుకొనుచున్నాము'(63).

1) ఘు...ని, దత్తే ప్ర... 2) ఘు. హారవచనే ప్రక్షిప్తేవా-పి.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా ముని ర్వాక్యం విప్రాణాం గచ్ఛతాం తదా,
వజ్రాహత ఇవాసీత్స విప్రాణాం పురతోఽపతత్॥ ॥64॥

తమూచు ర్బ్రాహ్మణాః సర్వే పశ్యేమాంపతితాం భువి,
రుద్రాణాం మాతరం దేవీం జగతాం పావనీం ప్రియామ్॥ ॥65॥

తీర్థదేవస్వరూపిణ్యాం అస్యాం గవి విధేర్బలాత్,
పతితాయాం మునిశ్రేష్ఠ గన్తవ్య మవిశిష్యతే॥ ॥66॥

చీర్ణం వ్రతం క్షయం యాతి యథా వాసస్త్వదాశ్రమే,
వయం నాన్యధనా బ్రహ్మ న్కేవలంతు తపోధనాః॥ ॥67॥

తా॥ మునియైన గౌతముడు ఈ విధమైన వెదలుచున్న విప్రుల వాక్యమును విని అప్పుడు పిడుగు పడిన వానివలె అయ్యెను మరియు విప్రుల ముందు పడిపోయెను (64). అప్పుడు బ్రాహ్మణులిట్లనిరి – "సంసారమును పావనము చేయునది, రుద్రులకు ప్రియమైన మాతయు, దేవియునగు, నేలపై పడిన ఈ గోవును చూడుము (65). విధి బలీయమైనందున తీర్థ-దేవ స్వరూపిణియైన ఈ గోవు నేలపై పడినదగుచుండగా ఓ మునిశ్రేష్ఠా! మేము ఇక్కడి నుండి వెదలుట మాత్రమే మిగిలియున్నది (66). ఇకపై మీ ఆశ్రమమున నివసించినచో ఇంతవరకు గావించిన తపఃఫలము క్షయమగును. ఓ బ్రహ్మా! మేము తపోధనులమేకాని అన్యవిధమైన ధనము కలవారము కాదు" (67) అని బ్రహ్మ "పురాణ" కథను చెప్పుచుండెను.

బ్రహ్మోవాచ :-
మూ॥ విప్రాణాం పురతః స్థిత్వా వినీతః ప్రాహ గౌతమః॥ ॥68॥

తా॥ గౌతముడు విప్రుల ఎదుట నిలిచి వినీతుడై ఇట్లు చెప్పెను (68).

గౌతమ ఉవాచ :-
మూ॥ భవన్త ఏవ శరణం పూతం మాం కర్తు మర్హథ॥ ॥69॥

తా॥ మీరే నాకు శరణము, నన్ను పవిత్రుని గావించతగుదురు (69) అని గౌతముడు బ్రాహ్మణులతో ననెను.

బ్రహ్మోవాచ :-
మూ॥ తతః ప్రోవాచ భగవాన్ విష్ణు[1]రాడ్బ్రాహ్మణై ర్వృతః॥ ॥70॥

తా॥ 'అనన్తరము బ్రాహ్మణులతో కూడిన విష్ణ్వధిపతి ఇట్లు చెప్పెను' అని బ్రహ్మ పలికెను.

విష్ణురాజ ఉవాచ :-
మూ॥ నైవేయం మ్రియతే తత్ర నైవ జీవతి తత్ర కిమ్,
వదామోఽస్మిన్ సుసన్దిగ్ధే నిష్కృతిం గతిమేవ వా॥ ॥71॥

1) క. ఘ్నుకృద్ బ్రాహ్మ॥

తా॥ ఈ గోవు బ్రతికియే ఉన్నదా? మరణమే పొందినదా? అను ఈ సందిగ్ధావస్థయందు దీనినుండి నిష్కృతి మార్గమును మేము చెప్పెదము అని విష్ణురాజు గౌతమునకు చెప్పెను (71).

గౌతమ ఉవాచ :-
మూ॥ కథముత్థాస్యతీయం గౌరథ చాస్మింశ్చ నిష్కృతిమ్,
వక్తు మర్హథ తత్సర్వం కరిష్యేఽహ మసంశయమ్॥ ॥72॥

తా॥ గౌతముడిట్లు ప్రశ్నించెను - 'ఈ ఆవు ఎట్లు లేవగలదు? మరియు నా కీ పాపమునందు ప్రాయశ్చిత్తమేమో అది అంతయు చెప్పతగుదురు. నేను నిస్సంశయముగా చేసెదను" (72).

బ్రాహ్మణా ఊచుః :-

మూ॥ సర్వేషాం చ మతేనాయం [1]వదిష్యతి చ బుద్ధిమాన్,
ఏత ద్వాక్యమథాస్మాకం ప్రమాణం తవ [2]గౌతమ॥ ॥73॥

తా॥ 'మా అందరి అభిప్రాయము ననుసరించి ఈ బుద్ధిమంతుడు చెప్పగలడు. ఈతని వాక్యము మాకు మరియు నీకును ఓ గౌతమా! ప్రమాణము" అని బ్రాహ్మణులు చెప్పిరి (73).

బ్రహ్మోవాచ :-

మూ॥ బ్రాహ్మణైః ప్రేర్యమాణోఽసౌ గౌతమేన బలీయసా,
విష్ణుకృ ద్బ్రహ్మవపుషా ప్రాహ సర్వానిదం వచః॥ ॥74॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - బలవంతుడైన గౌతమునితో బ్రాహ్మణులతోడను ప్రేరేపించబడిన ఈ విష్ణ్వీశ్వరుడు బ్రాహ్మణుని రూపమున అందరిని గూర్చి ఈ వాక్యమును చెప్పెను (74).

విష్ణురాజ ఉవాచ :-

మూ॥ సర్వేషాం చ మతేనాహం వదిష్యామి యథార్థవత్,
అనుమన్యన్తు మునయో మద్వాక్యం గౌతమోఽపి చ॥ ॥75॥

మహేశ్వర జటాజూటే బ్రహ్మణోఽవ్యక్తజన్మనః,
కమణ్డలుస్థితం వారి తిష్ఠతీతి హి శుశ్రుమ॥ ॥76॥

తదానయస్వ తరసా తపసా నియమేన చ,
తేనాభిషిఞ్చ గామేతాం భగవన్ భువమాశ్రితామ్,
తతో వత్స్యామహే సర్వే పూర్వవత్తవ వేశ్మని॥ ॥77॥

తా॥ ఓ మునులారా! మీ అందరి ఇష్టముననుసరించి నేను యథార్థవంతమైన వాక్యమును చెప్పగలను. మీరు, మరియు గౌతముడును నా వాక్యమును ఆమోదింతురుగాక (75). అవ్యక్తజన్ముడైన బ్రహ్మయొక్క కమణ్డలువున ఉండెడు జలము మహేశ్వరుని జటాజూటమున కలదని విందుముకదా! (76) ఓయీ పూజ్యుడా! గౌతమా! శీఘ్రముగా తపోనియమముచే ఆ జలమును తీసుకురమ్ము. నేలపై పడియున్న ఈ గోవును ఆ నీటిచే తడుపవలసినది. అప్పుడు మేమందరము పూర్వమువలె నీ నిలయమున (ఆశ్రమమున) నివసించగలము (77).

1) ఘు. వృత్యతిఖు॥ 2) ఘు.మ. తచ్ఛ్రుత్వా హర్షసంపన్నో గౌ॥

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్తవతి విప్రేన్ద్రే బ్రాహ్మణానాం చ సంసది,
తత్రా పతత్పుష్పవృష్టి ర్జయశబ్దో వ్యవర్ధత,
తతః కృతాఞ్జలిర్నమ్రో గౌతమో వాక్యమబ్రవీత్॥ ॥78॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – "బ్రాహ్మణుల సభలో ఆ బ్రాహ్మణ శ్రేష్ఠుడు (విఘ్నేశ్వరుడు) ఇట్లు చెప్పినవాడగుచుండ అచ్చట పుష్పవృష్టి కలిగెను, జయజయ ధ్వానములు మిన్నుముట్టెను. అటుపిమ్మట గౌతముడు నమ్రుడై చేతులు జోడించి ఇట్లనెను (78).

గౌతమ ఉవాచ :-

మూ॥ తపసాఽగ్నిప్రసాదేన దేవబ్రహ్మప్రసాదతః,
భవతాం చ ప్రసాదేన మత్సంకల్పోఽనుసిద్ధ్యతామ్॥ ॥79॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను – "తపస్సుచేత, అగ్నిదేవుని అనుగ్రహముచేత, దేవతల – బ్రాహ్మణుల కృపచేత, మరియు మీయొక్క దయచేత నా సంకల్పము సిద్ధించుగాక" (79).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవ మస్త్వితి తం విప్రా ఆపృచ్ఛ్యమునిపుఙ్గవమ్,
స్వాని స్థానాని తే జగ్ముః సమృద్ధాన్యన్నవారిభిః॥ ॥80॥

యాతేషు తేషు విప్రేషు భ్రాత్రాసహ గణేశ్వరః,
జయయాసహ సుప్రీతః కృతకృత్యో న్యవర్తత॥ ॥81॥

గతేషు బ్రహ్మబృందేషు గణేశే చ గతే తథా,
గౌతమోఽపి మునిశ్రేష్ఠ స్తపసా హతకల్మషః॥ ॥82॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – 'అట్లే అగుగాక' యని చెప్పి బ్రాహ్మణులు ఆ గౌతముని వద్ద సెలవు గైకొని ఆహారముచే జలముచేతను సమృద్ధులైన తమ స్థానములకు వెళ్లిరి. ఆ విప్రులు వెళ్లినవారు కాగా గణేశ్వరుడు తన సోదరునితోడను భార్యయైన జయతోడను కృతకృత్యుడై సంతోషముతో తిరిగివెళ్లెను (80, 81). బ్రాహ్మణ సమూహము, గణేశ్వరుడును వెళ్లినవారు కాగా అట్లే తపస్సుచే గతపాపుడైన మునిశ్రేష్ఠుడగు గౌతముడు (82).

మూ॥ ధ్యాయం స్తదర్థం స మునిః కిమిదం మమ సంస్థితమ్,
ఇత్యేవం బహుశో ధ్యాయఞ్ జ్ఞానేన జ్ఞాతవాన్ ద్విజ॥ ॥83॥

నిశ్చిత్య దేవకార్యార్థ మాత్మనః కిల్బిషాం గతిమ్,
లోకానా ముపకారం చ శంభోః ప్రీణనమేవ చ॥ ॥84॥

ఉమాయాః ప్రీణనం చాపి గఙ్గానయనమేవ చ,
సర్వం శ్రేయస్కరం మన్యే మయి నైవ చ కిల్బిషమ్॥ ॥85॥

తా॥ ఆ గౌతమముని ఆ గో వినాశము గూర్చియే ఆలోచించుచున్నవాడై 'ఈ పాపము నాకేల వచ్చిపడినది' అని ఇట్లు పలుమారు చింతించినవాడై ఓ ద్విజా! తన జ్ఞాననేత్రముచే అంతయు తెలుసుకొనెను (83). "తన కిల్బిషగతి దేవకార్యసాధనకొరకు, లోకోపకారముకొరకు, శంకరుని సంతోషము కొరకు అని నిశ్చయించుకొని గంగను భువికి తేవటము, గౌరీదేవిని సంతోషపరచటము అన్నియు శ్రేయస్కరమనియే తలంతును. నాలో పాపము లేదు" (84, 85).

మూ॥ ఇత్యేవం మనసా ధ్యాయ న్సుప్రీతోఽభూద్ ద్విజోత్తమః,
ఆరాధ్య జగతా మీశం త్రినేత్రం వృషభధ్వజమ్॥ ॥86॥

ఆనయిష్యే సరిత్‌శ్రేష్ఠాం ప్రీతాస్తు గిరిజా మమ,
సపత్నీ జగదమ్బాయా మహేశ్వరజటాస్థితా॥ ॥87॥

ఏవం హి సంకల్ప్య మునిప్రవీరః
స గౌతమో బ్రహ్మగిరే ర్జగామ,
కైలాస మాధిష్ఠిత ముగ్రధన్వనా
సురార్చితం ప్రియయా బ్రహ్మబృన్దైః॥ ॥88॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే
తీర్థమాహాత్మ్యే వినాయకఽ గౌతమ వ్యాపార నిరూపణం నామ చతుఃసప్తతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చమోఽధ్యాయః॥

తా॥ ద్విజోత్తముడైన గౌతముడు ఈ ప్రకారముగా మనస్సులో ధ్యానించుచు ప్రీతినొందినవాడయ్యెను". జగదీశుడు, వృషభధ్వజుడు, త్రినేత్రుడునగు శివుని ఆరాధించి సరిత్‌శ్రేష్ఠమైన గంగను భూలోకమునకు తెచ్చెదను. పార్వతీదేవి నాయందు ప్రసన్నురాలగునుగాక, మహేశ్వరుని జటాజూటముననున్నట్టి జగదమ్బయైన పార్వతీదేవి సపత్నియైన గంగాదేవియు నాయెడ ప్రసన్నురాలగునుగాక" (86, 87). మునిప్రవరుడైన గౌతముడు ఇట్లు సంకల్పించుకొని బ్రహ్మగిరిని వీడి బ్రహ్మబృందముచే ఆదేశింపబడినవాడై ఉగ్రధన్వనిచే నివసించబడునట్టి, శివుని ప్రియనెచ్చెలియైన పార్వతీదేవిచే అధిష్ఠించబడినట్టి, సురులచే అర్చించబడునట్టి కైలాసపర్వతమునకు వెడలెను (88).

ఇది శ్రీ బ్రహ్మ మహాపురాణమున స్వయంభూఽ ఋషి సంవాదమునందు తీర్థమాహాత్మ్యమున
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే ఆంధ్రీకరించబడిన
వినాయక-గౌతమ వ్యాపార నిరూపణ మనెడు డెబ్బది నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఐదవ అధ్యాయము.

అథ బ్రహ్మమహాపురాణే
పఞ్చసప్తతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షష్టోఽధ్యాయః

6. గౌతమీకృతముమామహేశ్వర స్తవనమ్

నారద ఉవాచ :-

మూ॥ కైలాస శిఖరం గత్వా గౌతమో భగవాన్ ఋషిః,
కిం చకార తపో వాఽపి కాం చక్రుస్తుతి ముత్తమామ్॥ ॥1॥

తా॥ నారదుడిట్లు చెప్పెను : "పూజ్యుడైన గౌతమ మహర్షి కైలాసశిఖరమునకు వెడలి ఏ తపస్సు గావించెను లేదా ఏ ఉత్తమమైన స్తుతిని గావించెను?" అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను (1).

బ్రహ్మోవాచ :-

మూ॥ గిరిం గత్వా తతో[1] వత్స వాచం సంయమయ్య గౌతమః,
ఆస్తీర్య స కుశాన్ ప్రాజ్ఞః కైలాసే పర్వతోత్తమే॥ ॥2॥

ఉపవిశ్య శుచి ర్భూత్వా స్తోత్రం చేదం తతో జగౌ,
అపత త్పుష్ప వృష్టిశ్చ స్తూయమానే మహేశ్వరే॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను : నాయనా! నారదా! పర్వతోత్తమమైన కైలాసమును గూర్చి వెళ్లి గౌతముడు ఆ పర్వతమున దర్భలను పరచి కూర్చొని వాక్కును నియంత్రించి శుచియై అనన్తరము ఈ స్తోత్రమును గానము చేసెను. మహేశ్వరుడట్లు స్తుతింపగా పుష్పవర్షము కురిసెను (2, 3)

గౌతమ ఉవాచ :-

మూ॥ భోగార్థినాం భోగ మభీప్సితంచ దాతుం మహాన్తృష్ట వపూంషి ధ[2]త్తే,
సోమో జనానాం గుణవన్తి నిత్యం దేవం మహాదేవమితి స్తువన్తి॥ ॥4॥

కర్తుం స్వకీయై ర్విషయైః సుఖాని భర్తుం సమస్తం సచరాచరం చ,
సమ్పత్తయే హ్యస్య[3] వివృద్ధయే చ మహీమయం రూప మితీశ్వరస్య॥ ॥5॥

తా॥ భోగములను కోరెడి జనులకు తమకిష్టమైన భోగమును ఇచ్చుటకు నీవు గొప్పనైనట్టి, గుణవన్తములును ఐనట్టి ఎనిమిది శరీరములను ధరించుచున్నావు. జనులు నిన్ను దేవుడని, మహాదేవుడని నిత్యము స్తుతించుచున్నారు (4). ఈ చరాచరప్రపంచమునకు స్వకీయ విషయములచే సుఖములను కల్గించుటకు, సమస్తమును భరించుటకును, దాని సంపత్తికొరకు, అభివృద్ధికొరకును ఈశ్వరుడవైన నీకు మహీమయమైన (భూరూపము) రూపము కదా!(5)

మూ॥ సృష్టేః స్థితేః సంహరణాయ భూమే రాధార మాధాతు మపాం స్వరూపమ్,
భేజే శివః శాన్తతనుర్జనానాం సుఖాయ ధర్మాయ జగత్ప్రతిష్ఠితమ్[4]॥ (6)

1) ....త్వా యతో భూత్వావా॥ 2) క. ధస్సే. 3) ఘ. తస్య. 4) ఘ..... తిష్ఠమ్.

కాల వ్యవస్థా మమృత స్రవం చ జీవస్థితిం సృష్టిమథోవినాశమ్,
ముదం ప్రజానాం సుఖమున్నతిం చ చక్రేఽర్క చంద్రాగ్నిమయం శరీరమ్॥ ॥7॥

వృద్ధిం గతిం శక్తిమథాక్షరాణి జీవవ్యవస్థాం ముదమప్యనేకామ్,
స్రష్టుం కృతం వాయురితీశ రూపం త్వం వేత్సి నూనం భగవన్భవన్తమ్॥ ॥8॥

తా॥ శాన్తమైన తనువుగల శివుడు జనులయొక్క సుఖమునకై, సృష్టి-స్థితి-లయములకొరకునై, భూమికి ఆధారమును కల్పించుటకును, జగము ప్రతిష్ఠితమైయున్న జలరూపమును వహించెను (6). శివుడు సూర్య-చంద్ర-అగ్నిమయమైన శరీరమును దాల్చినవాడై (సూర్య శరీరమున) దిన-మాస-సంవత్సరాది కాలవ్యవస్థను (చంద్ర శరీరముముద్వారా), అమృతవృష్టిని (అగ్ని శరీరముద్వారా), జీవముల సృష్టి-పాలన-వినాశకార్యములను, అట్లే ప్రజలకు ముదమును,

సుఖమును, ఉన్నతిని గావించెను (7). ఓ భగవంతా! నీవు వృద్ధిని, గతిని, శక్తిని, అక్షరములను (నిత్య పదార్థములను), జీవవ్యవస్థను అనేక విధమైన ఆనందమును, సృష్టించుటకు వాయువనెడి రూపమును పొందితివికదా! ఈశా! నిజముగా నిన్ను నీవే ఎరుగుదువుగదా! (8).

మూ॥ భేదైర్వినా నైవ కృతి ర్నధర్మో నాఽఽత్మీయ మన్యన్న దిశోఽన్తరిక్షమ్,
ద్యావా పృథివ్యౌ న చ భుక్తిముక్తీ తస్మాదిదం వ్యోమ వపుస్తవేశ॥ ॥9॥

ధర్మం వ్యవస్థాపయితుం వ్యవస్య ఋక్సానుశాస్త్రాణి యజుశ్చ శాఖాః,
లోకే చ గాథాః స్మృతయః పురాణ మిత్యాది శబ్దాత్మకతాముపైతి॥ ॥10॥

తా॥ భేదములు లేనిచో కృతిలేదు, ధర్మములేదు, ఆత్మీయములేదు, అన్యములేదు, దిక్కులులేవు, అన్తరిక్షములేదు. భూమ్యాకాశములు లేవు. భుక్తి లేదు, ముక్తిలేదు. కావున ఓ ఈశా! ఈ ఆకాశము నీ శరీరము (9). నీవీ లోకమున ధర్మమును సుప్రతిష్ఠితము గావించుటకు నిశ్చయించుకొని పూనుకొని ఋక్-యజుః-సామ వేదములు, వాని శాఖలు, సమస్త శాస్త్రములు, గాథలను, స్మృతులు, పురాణము మొదలైన శబ్దాత్మక రూపమును పొందియున్నావు (10).

మూ॥ యష్టా క్రతు ర్యాన్యపి సాధనాని ఋత్విక్ప్రదేశం (యం) ఫలదేశకాలాః,
త్వమేవ శంభో! పరమార్థతత్త్వం వదన్తి యజ్ఞాఙ్గమయం వపుస్తే॥ ॥11॥

కర్తా ప్రదాతా ప్రతిభూః ప్రదానం సర్వజ్ఞసాక్షీ పురుషః పరశ్చ,
ప్రత్యాత్మభూతః పరమార్థరూపస్త్వమేవ సర్వం కిమువాగ్విలాసైః॥ ॥12॥

న వేదశాస్త్రై ర్గురుభిః ప్రవిష్టో[1] న నాసి[2] బుద్ధ్యాదిభిరప్రదృష్యః,
అజోప్రమేయః[3] శివశబ్దవాచ్యస్త్వమస్తి (మేవ) సత్యం భగవన్నమస్తే॥ ॥13॥

తా॥ యజ్ఞకర్త, యజ్ఞము మరియు యజ్ఞసాధనములు, ఋత్విజుడు, యాగప్రదేశము, ఫలము, దేశము, కాలములు అన్నియు ఓశంకరా నీవే. పరమార్థ తత్త్వమును నీవే. నీ శరీరమును యజ్ఞాఙ్గమయమైనదిగా చెప్పెదరు(11). కర్త, ప్రదాత, ప్రతిరూపము, ప్రదానము సర్వజ్ఞుడవు, సాక్షివి, పురుషుడవు, పరుడవు (సర్వాతీతుడవు) సకలజీవులందు ఆత్మగానుండువాడవు, పరమార్థరూపుడవు, అంతయు నీవే. ఎక్కువగా చెప్పి ప్రయోజనమేమి? (12) ఓ భగవాన్!

1) ఘ. ష్ఠోనానాసి. 2) క. నాస్తిఋ॥ 3) ఘ. శక్తివా॥

నీవు వేదములచేతగాని, శాస్త్రములచేతగాని, గురువులచేతగాని ఎరుగజాలనివాడవు. బుద్ధ్యాదులచేతను గ్రహించబడని వాడవు. పుట్టుకలేనివాడవు. సాటిలేనివాడవు. నీవు 'శివ' శబ్దమునకు నిజమైన వాచ్యుడవు. అట్టి నీకు నమస్కారము (13).

మూ॥ ఆత్మైకతాం స్వప్రకృతిం కదాచి ద్వైక్షచ్ఛివః సంపదియం [1]మమేతి,
పృథక్ తథైవాభవదప్రతర్క్యాఽచిన్త్యప్రభావో బహువిశ్వమూర్తిః॥ ॥14॥

భావేఽభివృద్ధా[2]చ భవేభవే చ స్వకారణం కారణమాస్థితా చ
నిత్యా శివా సర్వసులక్షణా వా విలక్షణా విశ్వకరస్య శక్తిః॥ ॥15॥

మూ॥ శివుడవై (మంగళకరుడవై) ఆత్మైకరూపమైన నీ ప్రకృతిని ఎప్పుడో ఒకానొకప్పుడు 'ఈ సంపద నాది' అని చూచెదవో అప్పుడే అది పృథగ్భూతమై యెప్పును. ఊహించరాని, ఆలోచించరాని ప్రభావముకలవాడవు. విశ్వము యొక్క అనేక రూపములు కలవాడవు (14). విశ్వకర్తయైన శివుని శక్తి నిత్యమైనది, సకల సులక్షణములు గలది. శుభమైనది. విలక్షణమైనది. స్వయముగా కారణభూతమయ్యు సంసారమునకు కారణమైనది. ప్రతి సృష్టియందును స్వభావమున అది అభివృద్ధిచెందునట్టిది (15).

మూ॥ ఉత్పాదనం సంస్థితి రన్న వృద్ధి యాఃసతాం యత్ర సనాతనాస్తే,
ఏకైవ[3] మూర్తిర్న సమాస్తి కించి దసాధ్య మస్యాదయితా హరస్య॥ ॥16॥

యదర్థమన్నాని, ధనాని, జీవాఃయచ్ఛన్తి కుర్వన్తి తపాంసి ధర్మాన్,
సాపీయ మంబా జగతో జనిత్రీ ప్రియా తు సోమస్య మహాసుకీర్తిఃII ॥17॥

తా॥ సనాతనమైన ఆ శివుని శక్తి ఈ ప్రపంచము యొక్క ఉత్పాదనమునకు, సంస్థితికి, అన్నవృద్ధికి, హేతువై యున్నది. అట్టి శివుని మూర్తి ఒక్కటే, దానికి సమమైనది వేరొక్కటి లేదు. దానికి అసాధ్యములేదు (16). ఆ శివుని మూర్తికై జీవులు అన్నములను, ధనములను అర్పించుచున్నారు. తపస్సులను, ధర్మములను ఆచరించుచున్నారు. హరునికి ప్రియురాలైన ఆ అమ్బయు జగత్తును సృష్టించుచున్నది, ఆమె శివునకు మిక్కిలి ప్రియమైనది. గొప్ప కీర్తిగలిగినట్టిది (17).

మూ॥ యదీక్షితం కాంక్షతి వాసవోఽపి, యన్నామతో మఙ్గల మాప్నుయాచ్చ,
యా వ్యాప్య విశ్వం విమలీకరోతి[5] సోమా సదా సోమసమానరూపాII ॥18॥

బ్రహ్మాది జీవస్య[6] చరాచరస్య[7] బుద్ధ్యక్షి చైతన్య మనఃసుఖాని,
యస్యాఃప్రసాదాత్ఫలవన్తి నిత్యం వాగీశ్వరీ లోకగురోఃసురమ్యాII ॥19॥

చతుర్ముఖస్యాపి మనో మలీనం కిమన్యజన్తోరితి చిన్త్య మాతా,
గఙ్గావతారం వివిధైరుపాయై స్సర్వం జగత్పావయితుం చకారII ॥20॥

1) మమేతి, వృథా మదై... 2) వృద్ధ్యాభి భవే భవస్య యా కారణం కారణకా భవానీ, ని...
3) ఏకైవ మూర్తిర్ననసమాస్తి కింస్వి న్న ధ్యానగమ్యా. 4) స్య సహస్రకీ.
5) తి సా మాంస... 6) దివేవ... 7) బుద్ధ్యాది చై...

తా॥ దేవేంద్రుడు కూడ ఆ శివప్రియమైన పార్వతీదేవి యొక్క అనుగ్రహ కటాక్ష వీక్షణమును కోరును. ఆమె నామస్మరణముచే మఙ్గలమును పొందును. ఆ శక్తిరూపిణియైన గౌరీదేవి విశ్వమునంతయు వ్యాపించి దానిని నిష్కల్మషము గావింపచేయును. అనగా తమోగుణమునంతమొందించును. ఆ ఉమా ఎల్లప్పుడును శివునితో సమానమైన రూపము కలదై యుండును (18). బ్రహ్మ మొదలుకొని చరాచర జీవుల యొక్క బుద్ధి, నేత్రములు, జ్ఞానము, మనస్సు మరియు సుఖములు ఆ లోకగురువైన శివునకు స్మరణీయురాలైన వాగీశ్వరీ అనుగ్రహము వలన నిత్యము సఫలములగుచున్నవి. ఆ దేవి మిక్కిలి రమ్యమైనది (19). ఆ మాతా చతుర్ముఖుని మనస్సు కూడ మాలిన్యమైనదిగా గాంచి ఇతర జంతువుల (ప్రాణుల) మనస్సులను గూర్చి చెప్పనేలయని ఆలోచించి వివిధోపాయములచే జగత్తును పావనము గావించుటకై గంగావతారమునెత్తెను (20).

మూ॥ శ్రుతీః సమాలక్ష్య హరప్రభుత్వం విశ్వస్యలోకః సకలైః ప్రమాణైః,
కృత్వా చ ధర్మాన్ బుభుంజే చ భోగాన్ విభూతి రేషా తు సదాశివస్య॥ ॥21॥

కార్యక్రియాకారక సాధనానాం వేదోదితానా మథ లౌకికానామ్,
యత్సాధ్య ముత్కృష్టతమం ప్రియం చ ప్రోక్తా చ సా సిద్ధిరనాదికర్తుః॥ ॥22॥

ధ్యాత్వా వరం బ్రహ్మపరం ప్రధానం యత్సారభూతం యదుపాసితవ్యమ్,
యత్ప్రాప్య ముక్తా న పునర్భవన్తి సద్యోగినో ముక్తి రుమాపతిః సః॥ ॥23॥

యథా యథా శంభురమేయమాయా రూపాణి ధత్తే జగతో హితాయ,
తద్యోగయోగ్యాని తథైవ ధత్సే పతివ్రతాత్వం త్వయి మాతరేవమ్॥ ॥24॥

తా॥ సంపూర్ణమైన ప్రపంచము వేదాలలో వర్ణించబడిన శివుని మహిమగా తెలుసుకొని సకల ప్రమాణముల ఆధారముగా వివిధ విధి-నిషేధముల యొక్క కల్పన గావించి ఏ ధర్మములైన భోగములను అనుభవించుచున్నారో ఇవియన్నియు శివుని విభూతియే (21). వేదోక్తములైన, మరియు లౌకకములైన కార్య-క్రియా-కారకముల యొక్క ఏ పరమోత్కృష్టమైనది, ప్రియమైనదియునగు సాధ్యము కలదో అది అనాదియైన సంసారమును సృష్టించెడు శంకరుని సిద్ధిగానే చెప్పబడుచున్నది. అనగా వైదిక-లౌకిక కార్యకలాపములు, మరియు ప్రయత్నములన్నింటియొక్క ఉద్దేశ్యము కేవలము శంకరుని ప్రసన్నునిగా చేసుకొనడమే యని అర్థము (22). గొప్ప యోగము నవలంబించిన యోగులు ఏది సారభూతమైనదో, ఏది ఉపాసన చేయదగినదో, మిగుల ప్రధానమైన అట్టి శ్రేష్ఠమైన బ్రహ్మను ధ్యానముచేసి దేనిని పొంది ముక్తులై పునర్జన్మలేని వారగుచున్నారో అట్టి ముక్తి సాక్షాత్తు ఆ ఉమాపతియే (23). లోక హితమునకై శివుడు ఎట్లెట్లు ఊహాతీతములైన మాయా రూపములను ధరించునో, ఓ ఉమామాతా! నీవు అట్లే పతివ్రతవై అతని ఆయా రూపములకనువైన రూపములను ధరించుచున్నావు (24).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యేవం స్తుతవతస్తస్య పురస్తద్వృషభ ధ్వజః ॥25॥

సాక్షాదాగత్య తం శంభుః ప్రసన్నో వాక్యమబ్రవీత్॥ ॥26॥

తా॥ "ఈవిధమైన గౌతముని స్తుతి వినినట్టివాడై శివుడు ఉమాదేవితో, గణేశుడు మొదలైన గణములతోడను కూడినవాడై వృషభధ్వజుడై ప్రసన్నుడై సాక్షాత్తుగ ఏతెంచి ఆ మునికి ప్రత్యక్షమై ఇట్లనెను" అని బ్రహ్మ చెప్పెను (25, 26).

శివ ఉవాచ :-

మూ॥ కిం తే గౌతమ దాస్యామి భక్తిస్తోత్ర వ్రతైః శుభైః,
పరితుష్టోఽస్మి యాచస్వ దేవానామపి దుష్కరమ్॥ ॥27॥

తా॥ శివుడు గౌతమునితో నిట్లనెను - "ఓ గౌతమా! నీ భక్తిచే, నీవు గావించిన స్తోత్రములచే, వ్రతములచే, శుభక్రియలచే, నేను సంతోషపరచబడినాను. దేవతలకును దుష్కరమైన వరమును కోరుకొనుము. నీకేమి ఒసగవలెనో చెప్పుము" (27).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా జగన్మూర్తే ర్వాక్యం వాక్యవిశారదః,
హర్షబాష్పపరీతాజ్గో గౌతమః పర్యచిన్తయత్॥ ॥28॥

అహో దైవ మహో ధర్మో హ్యహోవై విప్రపూజనమ్,
అహోలోక గతిశ్చిత్రా అహోధాతర్నమోస్తుతే॥ ॥29॥

తా॥ తర్వాతి వృత్తాన్తమును బ్రహ్మ ఇట్లు చెప్పెను - మాటలాడుటలో విశారదుడైన ఆ గౌతముడు జగన్మూర్తియైన సదాశివుని ఈ మాటలు విని ఆనందబాష్పములు జాలువారగా ఇట్లు ఆలోచించ దొడగెను (28). ఆహా ఏమి దైవము, ఆహా ఏమి ధర్మము, విప్రుల పూజ ఆహా! ఎంత గొప్పది. ఆహా లోక గతి ఎంత చిత్రము? ఆహా బ్రహ్మా! నీకు నా నమస్కారము (29).

గౌతమ ఉవాచ :-

మూ॥ జటా స్థితాం శుభాం గఙ్గాం దేహి మే త్రిదశార్చిత,
యది తుష్టోఽసి దేవేశ త్రయీధామ నమోస్తుతే॥ ॥30॥

తా॥ దేవతలచే పూజించబడు ఓ దేవేశా! నీవు నాయెడ ప్రసన్నుడవైనచో నీ జటలందున్న శుభకరమైన గంగను నా కొసంగుము. ఓ త్రైలోక్యవాసీ నీకిదే నా నమస్కారము (30).

ఈశ్వర ఉవాచ :-

మూ॥ త్రయాణా ముపకారార్థం లోకానాం యాచితం త్వయా,
ఆత్మనస్తూపకారాయ తద్యాచస్వాకుతో భయః॥ ॥31॥

తా॥ "ఓ గౌతమా! ముల్లోకములకు ఉపకారమగునట్లుగా నీవు గంగను యాచించితివి. ఎట్టి భయమును లేనివాడవై నీకు ఉపకారము కలుగుటకై ఏదేని వరమును కోరుకొనుము" అని ఈశ్వరుడు పలికెను (31).

గౌతమ ఉవాచ :-

మూ॥ స్తోత్రేణానేన యే భక్తా స్త్వాం చ దేవీం స్తువన్తివై,
సర్వకామసమృద్ధాః స్యురేతద్ధి వరయామ్యహమ్॥ ॥32॥

తా॥ నేను గావించిన ఈ స్తోత్రముచే ఏ భక్తులైతే నిన్ను, దేవిని స్తుతింతురో అట్టివారు సకల కోరికలు తీరి సంపన్నులగుదురుగాక. దీనినే నేను కోరుచున్నాను" అని గౌతముడు శివునితో పేర్కొనెను (32).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవమస్త్వితి దేవేశః పరితుష్టోఽబ్రవీద్వచః,
అన్యానపివరాన్మత్తో యాచస్వ విగతజ్వరః॥ ॥33॥

ఏవముక్తస్తు హర్షేణ గౌతమః ప్రాహ శంకరమ్॥ ॥34॥

తా॥ "దేవేశుడగు శంకరుడు పరితుష్టుడై "అట్లే అగుగాక" అను మాటను నుడివెను. మరియు నీవు సంశయములేని వాడవై ఇంకను నానుండి వరములను కోరుకొమ్మని గౌతమునకు చెప్పెను. ఇట్లు శివునిచే చెప్పబడినవాడై

గౌతముడు ఆనందముతో అతనితో మరల ఇట్లు పలికెను" అని బ్రహ్మ పలికెను (33, 34).

గౌతమ ఉవాచ :-

మూ॥ ఇమాం దేవీం జటాసంస్థాం పావనీం లోక పావనీమ్,
తవ ప్రియాం జగన్నాథ ఉత్సృజ బ్రహ్మణో గిరౌ॥ ॥35॥

సర్వాసాం తీర్థభూతా తు యావద్గచ్ఛతి సాగరమ్,
బ్రహ్మహత్యాది పాపాని మనోవాక్కాయికాని చ॥ ॥36॥

స్నాన మాత్రేణ సర్వాణి విలయం యాన్తు శంకర,
చంద్ర సూర్యోపరాగే చ ఆయనే విషువే తథా॥ ॥37॥

సంక్రాన్తౌ వైధృతౌ పుణ్య తీర్థే ష్వన్వేషు యత్ఫలమ్,
అస్యాస్తు స్మరణాదేవ తత్పుణ్యం జాయతాం హర॥ ॥38॥

తా॥ గౌతముడు సదాశివుని ఆజ్ఞమేరకు వరములనిట్లు కోరుచు పలికెను - ఓ జగన్నాథ! నీ జటాజూటమునందున్న ప్రియమైన పావనియు, లోకపావనియునైన ఈ గంగాదేవిని బ్రహ్మగిరియందు వదిలివేయుము (35). ఓ శంకరా! అన్నింటిలోను తీర్థరూపమైన ఈ గంగా సముద్రమును చేరువరకు అంతటను స్నానమాత్రము చేతనే మనోవాక్కాయికములైన పాపములు, బ్రహ్మహత్యాది పాతకములును అన్నియును నాశమొందునుగాక (36&$^1/_2$). ఇతర పుణ్యతీర్థములలో చంద్రగ్రహణ - సూర్యగ్రహణములందు, ఉత్తరాయణ-దక్షిణాయణ పుణ్యకాలములందు, విషువమునందు, సంక్రాన్తి పర్వకాలములందు, మరియు వైధృతి యోగమునందు ఏ ఫలము కలుగునో అట్టి ఫలము దీనిని స్మరించినంతనే కలుగుగాక (($36^1/_2$ - 38).

మూ॥ శ్లాఘ్యం కృతే తపః ప్రోక్తం త్రేతాయాం యజ్ఞకర్మ చ,
ద్వాపరే యజ్ఞదానే చ దానమేవ కలౌ యుగే॥ ॥39॥

తా॥ ఓ హరా! కృతయుగమున తపస్సు శ్లాఘ్యమైనదిగా పేర్కొనబడినదైయుండెను. ద్వాపరమున యజ్ఞము-దానమును శ్రేష్ఠమైనదిగా చెప్పబడెను. కలియుగమున దానమొక్కటియే గొప్పదిగా చెప్పబడినది (39).

మూ॥ యుగధర్మాశ్చ యే సర్వే దేశధర్మాస్తథైవ చ,
దేశకాలాదిసంయోగే యో ధర్మో యత్రశస్యతే॥ ॥40॥

యదన్యత్ర కృతం పుణ్యం స్నాన దానాది సంయమైః,
అస్యాస్తు స్మరణాదేవ తత్పుణ్యం జాయతాం హర॥ ॥41॥

తా॥ సకలములైన ఏ యుగధర్మములు కలవో, మరియు దేశ ధర్మములుకలవో, దేశకాలాది సంయోగవశమున కలిగెడు ఏ ధర్మములు ఎచ్చట కొనియాడబడునో (40) అట్లే స్నాన-దాన-తపస్సుల మూలమున అన్యత్ర ఏ పుణ్యము సాధించగతగునో అట్టి పుణ్యము ఈ (గౌతమీ) నదిని స్మరించినంత మాత్రముననే కలుగుగాక (41).

మూ॥ యత్ర యత్ర త్వియం యాతి యావత్సాగరగామినీ,
తత్ర తత్ర త్వయా భావ్యమేష చాస్తు వరో వరః॥ ॥42॥

తా॥ ఓ శివా! సాగరమును చేరువరకు ఈ (గౌతమీ) నది ఏ యే మార్గమున ఏ యే దేశమున వెడలుచుండునో ఆయా దేశములందు నీవు ఉండవలెను. ఈ వరము శ్రేష్ఠమైన వరము (42).

మూ॥ యోజనానాంతూపరి తు దశ యావచ్చ సంఖ్యయా,
తదన్తర ప్రవిష్టానాం మహాపాతకినామపి॥ ॥43॥

తత్పితౄణాం చ తేషాంచ స్నానాయాగచ్ఛతాం శివ,
స్నానేచా ప్యన్తరే మృత్యో ర్ముక్తిభాజో భవన్తువై॥ ॥44॥

ఏకతః సర్వతీర్థాని స్వర్గమర్త్యరసాతలే,
ఏష తేభ్యో విశిష్టస్తు అలం శంభో! నమోఽస్తుతే॥ ॥45॥

తా॥ ఈ (గౌతమీ) నదిలో స్నానమునకై వచ్చెడువారు మహాపాతకులైనప్పటికి వారు స్నానము చేయుచుండగాకాని, లేక పదియోజనముల దూరములో ప్రవేశించినంతగాని మృత్యువుపాలైనను, వారు, మరియు వారి పితరులు ముక్తిని పొందుదురుగాక (43, 44). స్వర్గ-మర్త్య-పాతాలములందున్న సర్వతీర్థములొక ఎత్తు. ఈ నది వాటన్నింటికన్నను విశిష్ఠమైనదగుగాక. ఓ శంకరా! నాకీవరములు చాలు. నీకిదే నా నమస్కారము (45).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్గౌతమ వచః శ్రుత్వా తథా స్త్విత్యబ్రవీచ్ఛివః,
అస్యాః పరతం తీర్థం న భూతం న భవిష్యతి॥ ॥46॥

సత్యం సత్యం పునః సత్యం వేదే చ పరినిష్ఠితమ్,
సర్వేషాం గౌతమీ పుణ్యా ఇత్యుక్త్వాన్తరధీయత॥ ॥47॥

తా॥ బ్రహ్మదేవుడిట్లు చెప్పెను - "గౌతముని ఆ మాటలు వినిన శివుడు "అట్లే యగుగాక" యని పలికెను. దీనికంటె శ్రేష్ఠతరమైన తీర్థము మరొకటిలేదు. ఇకముందు ఉండబోదు (46). సత్యము, ఇది సత్యము, మరియును ఇది సత్యము. అన్ని నదులలో ఈ గౌతమీ పుణ్యమైనది. వేదములలో నిది ప్రతిపాదితమైనది". అని పలికి శివుడు అంతర్ధానమయ్యెను (47).

మూ॥ తతో గతే భగవతి లోకపూజితే తదాజ్ఞయా పూర్ణబలః స గౌతమః,
జటాం సమాదాయ సరిద్వరాం తాం సురైర్వృతో బ్రహ్మగిరిం వివేశ॥ ॥48॥

తా॥ లోకపూజితుడైన ఆ పరమశివుడు అనంతరము వెళ్లినవాడు కాగా అతని ఆజ్ఞచే పూర్ణబలుడైన ఆ గౌతముడు శివుని జటను మరియు తద్గమైన గంగను తీసుకొని దేవతలతో కూడినవాడై బ్రహ్మగిరి చేరుకొనెను (48).

మూ॥ తతస్తు గౌతమే ప్రాప్తే జటామాదాయ నారద,
పుష్పవృష్టి రభూత్తత్ర సమాజగ్ముః సురేశ్వరాః॥ ॥49॥

ఋషయశ్చ మహాభాగాః బ్రాహ్మణాః క్షత్రియా స్తథా,
జయ శబ్దేన తం విప్రం పూజయన్తో ముదాన్వితాః॥ ॥50॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభుఋషి సంవాదే
తీర్థమాహాత్మ్యే గౌతమ్యానయనం నామ పంచ సప్తతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షష్ఠోఽధ్యాయః॥

తా॥ ఓ నారదా! అనన్తరము గౌతముడు జటను గైకొని బ్రహ్మగిరిని చేరినవాడు కాగా అచ్చట పుష్పవృష్టి కురిసెను. సురేశ్వరులేతెంచిరి (49). మరియు ఋషులు, మహానుభావులైన బ్రాహ్మణులు, క్షత్రియులును వచ్చిరి. వారందరు విప్రుడైన ఆ గౌతముని జయశబ్దపూర్వకముగా ఆనందముతో పూజించిరి (50).

ఇది శ్రీ మహాపురాణమైన ఆదిబ్రహ్మ పురాణమున స్వయం భూ ఋషి సంవాదమునందు తీర్థమాహాత్మ్యములో
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమున
గౌతమియొక్క ఆనయనమనెడి డెబ్బది యైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమునందు ఆరవ అధ్యాయము.

అథ బ్రహ్మమహాపురాణే
షట్ సప్తతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తమోఽధ్యాయః

7. సర్గాదౌ పంచదశాకృత్యా గఙ్గాయా గమనమ్

నారద ఉవాచ :-

మూ॥ మహేశ్వర జటాజూటాత్ గఙ్గామాదాయ గౌతమః,
ఆగత్య బ్రహ్మణః పుణ్యే తతః కిన్నుకరోద్గిరౌ॥ ॥1॥

తా॥ "గౌతముడు మహేశ్వరుని జటాజూటమునుండి గంగను తీసుకొని వచ్చినవాడై పుణ్యమైన బ్రహ్మగిరియందేమి చేసెను" అని నారదుడు ప్రశ్నించెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆదాయ గౌతమో గఙ్గాం శుచిః ప్రయతమానసః,
పూజితో దేవగంధర్వై స్తథా గిరినివాసిభిః॥ ॥2॥

గిరేర్మూర్ధ్ని జటాంస్థాప్య స్మరందేవం త్రిలోచనమ్,
ఉవాచ ప్రాఞ్జలి ర్భూత్వా గఙ్గాం చ ద్విజసత్తమః॥ ॥3॥

తా॥ 'పవిత్రమైన మనస్సుకలవాడై శుచియై గౌతముడు గంగను తీసుకొని దేవగంధర్వులచేత ఆ బ్రహ్మగిరివాసులచేత గౌరవించబడినవాడగుచు బ్రహ్మగిరికి చేరి ఆ గిరి శిఖరమున శివుని జటను ఉంచి ఆ ద్విజశ్రేష్ఠుడు త్రిలోచనుని, గఙ్గను స్మరించుచు చేతులు జోడించినవాడై ఇట్లు పలికెను' అని బ్రహ్మదేవుడు చెప్పెను (2, 3).

గౌతమ ఉవాచ :-

మూ॥ త్రిలోచన జటాజూటోద్భూతే సర్వకామ ప్రదాయిని,
క్షమస్యమాతః శాన్తాసి సుఖం యహి హితం కురు॥ ॥4॥

తా॥ గౌతముడు గంగనిట్లు ప్రార్థించెను - "అమ్మా! త్రిలోచన జటాజూటమునుండి పుట్టినదానా! సకల కోర్కెలనీడేర్చు తల్లీ! క్షమించుము. శాన్తురాలవగుము. సుఖముగా పయనించుము. హితమును కలుగచేయుము."

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్తా గౌతమేన గఙ్గా ప్రోవాచ గౌతమమ్,
దివ్యరూపధరా దేవీ దివ్యస్రగనులేపినీ॥ ॥5॥

తా॥ "గౌతమునిచే ఇట్లు అర్థించబడిన గంగాదేవి దివ్యమైన రూపమును దాల్చి, దివ్యములైన మాలికలను, అనులేపములను ధరించి గౌతమునితో ఇట్లు పలికెను" అని బ్రహ్మ అనెను (5).

గఙ్గోవాచ :-

మూ॥ గచ్ఛేయం దేవసదనం అథవాపి కమణ్డలుమ్,
రసాతలం వా గచ్ఛేయం జాతత్వం సత్యవాగసి॥ ॥6॥

తా॥ గంగ ఇట్లనెను - "నేను దేవలోకమునకు వెడలుదునా? లేదా బ్రహ్మకమణ్డలములోనికి వెడలుదునా? లేదా రసాతలమునకు వెడలుదునా? చెప్పుము. నాయనా! నీవు సత్యవాక్సమ్పన్నుడవు" (6).

గౌతమ ఉవాచ :-

మూ॥ త్రయాణా ముపాకారార్థం లోకానాం యాచితా మయా,
శంభునా చ తథా దత్తా దేవి తన్నాన్యథా భవేత్॥ ॥7॥

తా॥ "ఓ దేవీ! ముల్లోకములకు ఉపకారము కలుగుటయై నాచే యాచించబడినావు. శంకరుడు అట్లే ఒసగెను. కావున ఓ దేవీ! ఆ ప్రయత్నమునకు భిన్నముగా జరుగవలదు" అని గౌతముడు చెప్పెను (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్గౌతమ వచః శ్రుత్వా గఙ్గా మేనే ద్విజేరితమ్,
త్రేధాత్మానం విభజ్యాథ స్వర్గమర్త్య రసాతలే॥ ॥8॥

స్వర్గే చతుర్ధా వ్యగమ త్సప్తధా మర్త్యమణ్డలే,
రసాతలే చతుర్ధైవ సైవ పఞ్చదశాకృతిః॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను - గంగ గౌతముని ఆ మాటలు విని బ్రాహ్మణుని మాటలను అంగీకరించెను. అనంతరము స్వర్గ మర్త్య రసాతలములందు ఉండుటకై తనను మూడు భాగములుగ విభజించెను (8). స్వర్గమున నాలుగు ప్రవాహములుగా, భూలోకమున ఏడు ప్రవాహములుగ, రసాతలమున నాలుగు పాయలుగా ఉండునట్లు బయలుదేరి వెళ్లెను. ఇట్లు గంగానది మొత్తము పదునైదు రూపములను ధరించెను (9).

మూ॥ సర్వత్ర[1] సర్వభూతైవ సర్వపాపవినాశినీ,
సర్వకామప్రదా నిత్యం సైవ వేదే ప్రగీయతే॥ ॥10॥

మర్త్యా మర్త్య గతామేవ పశ్యన్తి న తలంగతామ్,
నైవ స్వర్గగతాం మర్త్యాః పశ్యన్త్యజ్ఞానబుద్ధయః॥ ॥11॥

తా॥ ఇట్లు గంగానది అన్ని స్థలములందు అన్ని భాగములుగ ప్రవహించుచు నిత్యము సర్వప్రాణుల పాపములను నాశము చేయుచు, నిత్యము సర్వజనుల కోరికలను తీర్చుచు ఆమెయే వేదములందు కీర్తించబడుచున్నది (10). మానవులు మర్త్యలోకమున నున్న గంగనే చూచెదరు. రసాతలమును ప్రవేశించిన గంగను కాని, స్వర్గమునకు వెడలిన గంగను కాని ఆ అజ్ఞాన బుద్ధిగలవారు చూడజాలరు. (11).

మూ॥ యావత్సాగరగా దేవీ తావద్దేవమయీ స్మృతా,
ఉత్పష్టా గౌతమేనైవ ప్రాయా త్పూర్వార్ణవం ప్రతి॥ ॥12॥

తతో దేవర్షిభిర్జుష్టాం మాతరం జగతః శుభామ్,
గౌతమో మునిశార్దూలః ప్రదక్షణ మథాకరోత్॥ ॥13॥

తా॥ గంగానది సముద్రమున చేరువరకును దేవస్వరూపిణిగానే కీర్తించబడుచున్నది. గౌతమునిచే శివానుగ్రహముచే సాధించబడిన గంగ (గౌతమీ) పూర్వ సముద్రమును గూర్చి వెడలెను (12). అనంతరము మునిశ్రేష్ఠుడైన గౌతముడు దేవర్షులచే సేవించబడిన శుభకారిణియైన జగన్మాతయైన గంగాదేవికి ప్రదక్షిణము చేసెను (13).

మూ॥ త్రిలోచనం సురేశానం ప్రథమం పూజ్య గౌతమః,
ఉభయోస్తీరయోః స్నానం కరోమీతి దధే మతిమ్॥ ॥14॥

స్మృతమాత్ర స్తదా తత్రాఽఽవిరాసీ త్కరుణార్ణవః,
తత్రస్నానం కథం సిద్ధ్యే దిత్యేవం శర్వమబ్రవీత్॥ ॥15॥

కృతాఞ్జలిపుటో భూత్వా భక్తినమ్రస్తిలోచనమ్॥ ॥16॥

తా॥ గౌతముడు ముందుగా సురేశ్వరుడైన త్రిలోచనుని పూజించి ఉభయ తీరములందు స్నానము చేయుదునని మనస్సున సంకల్పించెను (14). స్మరించినంతనే అప్పుడు కరుణాసముద్రుడైన శివుడు అక్కడ ఆవిర్భవించెను. గౌతముడు ఉభయతీరములందు స్నానము ఎట్లు ఘటించునని శర్వుని ప్రశ్నించెను (15). చేతులు జోడించినవాడై భక్తినమ్రుడై ఆ త్రిలోచనుని పూజించెను (16).

గౌతమ ఉవాచ :-

మూ॥ దేవదేవ మహేశాన తీర్థ స్థాన విధిం మమ,
బ్రూహి సమ్యఙ్మహేశాన లోకానాం హితకామ్యయా॥ ॥17॥

1) ...త్ర ధర్మభూ...

తా॥ ఓ దేవదేవ! మహేశా! లోకహితమును కోరి నీవు నాకు తీర్థస్నాన విధిని చక్కగా వివరించ కోరుచున్నాను (17) అని గౌతముడు శివుని ప్రార్థించెను.

శివ ఉవాచ :-

మూ॥ మహర్షే! శృణు సర్వం చ విధిం గోదావరీభవమ్,
పూర్వం నాన్దీముఖం కృత్వా దేహశుద్ధిం విధాయ చ॥ ॥18॥

బ్రాహ్మణాన్భోజయిత్వా చ తేషామాజ్ఞాం ప్రగృహ్య చ,
బ్రహ్మచర్యేణ గచ్ఛన్తి పతితాలాపవర్జితాః॥ ॥19॥

తా॥ ఓ గౌతమ మహర్షీ! గోదావరీ తీర్థసంబంధమైన సమస్త విధులను చెప్పెదను, వినుము. ముందుగా నాందీముఖశ్రాద్ధమును కావించి చక్కగా దేహశుద్ధి చేసుకొనవలెను (18). అనంతరము బ్రాహ్మణులకు భోజనము పెట్టి వారి ఆజ్ఞ తీసుకొని మార్గమున పతితుల వార్తలను ముచ్చటించకుండ బ్రహ్మచర్యముతో గోదావరీ యాత్ర ప్రారంభించవలెను (19).

మూ॥ యస్య హస్తౌ చ పాదౌ చ మనశ్చైవ సుసంయుతమ్,
విద్యా తపశ్చ కీర్తిశ్చ సతీర్థఫల మశ్నుతే॥ ॥20॥

భావదృష్టిం పరిత్యజ్య స్వధర్మపరినిష్ఠితః,
శ్రాన్తసంవాహనం కుర్వన్ దద్యాదన్నం యథోచితమ్॥ ॥21॥

తా॥ తీర్థ ప్రయాణమున ఎవని చేతులు, కాళ్లు, మనస్సునూ వశము నందుండునో విద్యా, తపస్సు, కీర్తి, యందు అహంకారమును వీడి ఎవడైతే ఉండునో అతడు తీర్థఫలమును సాంతముగ పొందును (20). తన ఆంతరంగికమైన దుష్టభావనలను వీడి తన ధర్మమునందే సంపూర్ణశ్రద్ధగలిగి యుండవలెను. మార్గమున అలసిపోయినవారికి సేవలు చేయుచు వారికి యథోచితముగా అన్నదానమును చేయవలెను (21)

మూ॥ అకించనేభ్యః సాధుభ్యః దద్యా ద్వస్త్రాణి కమ్బలాన్,
శృణ్వన్ హరికథాం దివ్యాం తథా గఙ్గాసముద్భవామ్॥ ॥22॥

అనేన విధినా గచ్ఛన్ సమ్యక్ తీర్థఫలం లభేత్॥ ॥23॥

తా॥ మరియు దరిద్రులకు, సాధువులకు వస్త్రములను, కంబళ్లను దానము చేయవలెను. మార్గమున దివ్యమై హరికి సంబంధించిన కథలను, అట్లే గంగోద్భవ సంబంధమైన కథను వినుచు ప్రయాణించవలెను. ఈవిధముగ ప్రయాణము చేయువారు గంగాతీర్థ ఫలమును చక్కగ సంపూర్ణముగ పొందుదురు (22, 23).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థ మాహాత్మ్యే
షట్ సప్తతి తమోఽధ్యాయః॥ గౌతమీ మాహాత్మ్యే సప్తమోఽధ్యాయః॥

శ్రీ బ్రహ్మ మహాపురాణమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే ఆంధ్రీకరించబడిన
తీర్థ మహాత్మ్యమున ఇది డెబ్బది ఆరవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున ఏడవ అధ్యాయము.

అథ బ్రహ్మమహాపురాణే
సప్త సప్తతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే అష్టమోఽధ్యాయః

8. గౌతమీ మహత్వవర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ త్ర్యంబకశ్చ ఇతి ప్రాహ గౌతమం మునిభిర్వృతమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - 'అనంతరము మునులచే ఆవరించబడియున్న గౌతమునితో శ్రీ త్ర్యంబకేశుడు (శంకరుడు) ఇట్లు చెప్పెను (1).

శివ ఉవాచ :-

మూ॥ ద్విహస్తమాత్రే తీర్థాని సంభవిష్యన్తి గౌతమ,
సర్వత్రాఽహం సన్నిహితః సర్వకామ ప్రదస్తథా॥ ॥2॥

తా॥ ఓ గౌతమ! తీర్థములు రెండు హస్తముల (గజముల) పరిమితిని వ్యాపించియుండును. అన్నింట నేను సమస్త కోరికలను తీర్చువాడనై యుందును. అని శివుడు చెప్పెను (2).

బ్రహ్మోవాచ :-

మూ॥ గఙ్గాద్వారే ప్రయాగే చ తథా సాగర సఙ్గమే,
ఏతేషు పుణ్యదా పుంసాం ముక్తిదా సా భగీరథీ॥ ॥3॥

నర్మదా తు సరిచ్ఛ్రేష్ఠా పర్వతేఽమర కణ్టకే,
యమునా సఙ్గతా తత్ర[1] ప్రభాసేతు సరస్వతీ॥ ॥4॥

కృష్ణాభీమరథీ చైవ తుఙ్గభద్రాతు నారద,
త్రిసృణాం సఙ్గమోయత్ర తత్తీర్థం ముక్తిదం [2]నృణామ్॥ ॥5॥

తా॥ గంగాద్వారమున, ప్రయాగ క్షేత్రమున, సాగరసంగమ స్థలమున భగీరథీనది మానవులకు పుణ్యములను ముక్తిని కల్గచేయును (3). శ్రేష్ఠమైనది నర్మద. అది అమరకంటకమున, యమునానది సంగమ క్షేత్రమున సరస్వతి ప్రభాస క్షేత్రమున అధిక పుణ్యప్రదము (4). ఓ నారదా! కృష్ణా, భీమరథీ, తుంగభద్రా అను నీ మూడు నదులు ఎచ్చట సంగమమును పొందునో ఆ తీర్థము ముక్తిప్రదమగును (15).

మూ॥ పయోష్ణీ సంగతా యత్ర తత్రత్యా తచ్చముక్తిదమ్,
ఇయంతు గౌతమీ వత్స యత్ర క్వాపి మమాజ్ఞయా॥ ॥6॥

సర్వేషాం సర్వదా నృణాం స్నానాన్ముక్తిం ప్రదాస్యతి,
కించిత్ కాలే పుణ్యతమం కించిత్తీర్థం సురాగమే॥ ॥7॥

1) యత్ర. 2) స్మృతమ్.

సర్వేషాం సర్వదాతీర్థం గౌతమీ నాత్ర సంశయః,
తిస్రః కోట్యోర్ధకోటీచ యోజనానాం శతద్వయే। ॥8॥

తీర్థాని ముని శార్దూల సంభవిష్యన్తి గౌతమ,
ఇయం మాహేశ్వరీ గఙ్గా గౌతమీ వైష్ణవీతి చ। ॥9॥

బ్రాహ్మీ గోదావరీ నన్దా సునన్దా కామదాయినీ,
బ్రహ్మతేజః సమానీతా సర్వపాపప్రణాశనీ। ॥10॥

తా॥ పయోష్ణినదీ ఎక్కడైతే ఏ నదితో కలియునో అచ్చట కలిసిన నదీ మరియు పయోష్ణియు ముక్తినొసగగలవు. నాయనా! ఈ గౌతమి నా ఆజ్ఞచే ఎక్కడైనను పుణ్యప్రదము (6). ఇది సకల జనులకు సర్వకాలములందును స్నానముచేతనే ముక్తినిచ్చును. ఒక నది ఒక సమయముననే పుణ్యప్రదము. ఒక నది సురలు ఏతెంచిన సమయముననే పుణ్యమునిచ్చును (7). కాని ఈ గౌతమీనది సకల జనులకు సర్వకాలములందును పుణ్యప్రదమైన తీర్థము. ఇందు సంశయములేదు. రెండువందల యోజనముల పరిధిలో మనిశార్దూలా! మూడుకోట్ల యాబదివేల తీర్థములున్నవి. మహేశ్వరుని నుండి ఉద్భవించిన ఈ గంగ గౌతమియని, వైష్ణవి యని (8, 9) బ్రాహ్మీ, గోదావరీ, నన్దా, సునన్దా యనియు చెప్పబడునది. బ్రహ్మతేజముచే భూలోకమునకు కొనిరాబడినది. ఇది భక్తుల కోర్కెలు తీర్చును. సకల పాపములను నివారించును (10).

మూ॥ స్మరణాదేవ పాపౌఘహన్త్రీ మమ సదాప్రియా,
పఞ్చానామపి భూతానామాపః శ్రేష్ఠత్వ మాగతాః। ॥11॥

తత్రాపి తీర్థ భూతాస్తు తస్మాదాపః పరాః స్మృతాః,
తాసాం భాగీరథీ శ్రేష్టా తాభ్యోఽపి గౌతమీ తథా। ॥12॥

తా॥ గంగ స్మరించబడినంతనే పాపముల నన్నింటిని నశింపచేయును. అట్టి గంగ నాకు (బ్రహ్మకు) ప్రియమైనది. పంచ (పృథివీ-జల-తేజో-వాయు-ఆకాశము) భూతములలో నీరు శ్రేష్ఠత్వమును పొందుచున్నవి (11). అందులోను తీర్థభూతలైన జలములు శ్రేష్ఠములు. అందువలన నీరు శ్రేష్ఠమైనదిగా చెప్పబడుచున్నది. తీర్థములలో భాగీరథీ తీర్థము శ్రేష్ఠము. భాగీరథ్యాది తీర్థములకన్న గౌతమీ శ్రేష్ఠమైనది (12).

మూ॥ ఆనీతా సజటా గఙ్గా అస్యా నాన్య చ్ఛుభావహమ్,
స్వర్గే భువి తలే వాపి తీర్థం సర్వార్థదం మునే। ॥13॥

తా॥ ఓ నారదమునీ! సకల తీర్థములును కోరికలను తీర్చునవేమైనను ఈ గౌతమీ నది శివుని జటతోకూడ నేలపైకి తేబడినది. కావున స్వర్గ-మర్త్య-పాతాలములలోను ఈ గౌతమీ తీర్థము సర్వార్థములను ఒసంగగలది (13).

మూ॥ ఇత్యేత త్కథితం పుత్ర గౌతమాయ మహాత్మనే,
సాక్షాద్ధరేణ తుష్టేన మయా తవ నివేదితమ్॥ ॥14॥

ఏవం సా గౌతమీ గఙ్గా సర్వేభ్యో ప్యధికా మతా,
తత్స్వరూపం చ కథితం కుతోఽన్యా శ్రవణస్పృహా॥ ॥15॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే సప్త సప్తతి తమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే ఽష్టమోఽధ్యాయః।।

తా।। బ్రహ్మ, పుత్రుడైన నారదునితో ఇట్లనెను - ఓ పుత్రా! ఇట్లీ గౌతమీ తీర్థ మాహాత్మ్యమును సాక్షాత్ శివుడు సంతుష్టుడై మహాత్ముడైన గౌతమునకు చెప్పెను. నేను నీకు చెప్పితిని (14). ఇట్లు ఈ గౌతమీ యనబడు గంగ అన్ని తీర్థములకంటె అధిక ప్రభావముకలది. దాని స్వరూపమంతయు నీకు చెప్పితిని. నీకు ఇంకను ఏమి వినవలెనని కుతూహలము కలగును?

ఇది మహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందు తీర్థమాహాత్మ్యమున
డా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే ఆంధ్రీకరించబడిన డెబ్బది ఏడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనిమిదవ అధ్యాయము.

అథ బ్రహ్మమహాపురాణే
షట్ సప్తతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే నవమోఽధ్యాయః

9. సగరాఖ్యానకథనమ్

నారద ఉవాచ :-

మూ।। ద్వివిధా సైవ గదితా ఏకాపి సురసత్తమ,
ఏకో భేదస్తు కథితో బ్రాహ్మణేనాహృతో [1]యతః।। ।।1।।

క్షత్రియేణా పరో ప్యంశో జటాస్వేవ వ్యవస్థితః,
భవస్య దేవదేవస్య ఆహృతస్తద్వదస్వ మే।। ।।2।।

తా।। "ఓదేవోత్తమా! గంగ ఒక్కటియే యైనను మీచే రెండుగా ఐనట్లు చెప్పబడినది. వానిలో ఒకదాని గూర్చి చెప్పితిరి. అది బ్రాహ్మణుడైన గౌతమునిచే భువికి తేబడినది (1). దేవదేవుడైన ఆ శివుని జటలందే యున్న రెండవ భాగము క్షత్రియునిచే నేలకు తేబడినదికదా! దానిని గూర్చి నాకు తెలుపుము" అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను (2).

బ్రహ్మోవాచ :-

మూ।। వైవస్వతాన్వయే జాత ఇక్ష్వాకు కులసంభవః,
పురా వై సగరో నామ రాజాఽఽసీదతిధార్మికః।। ।।3।।

యజ్వా దానపరో నిత్యం ధర్మాచారవిచారవాన్,
తస్య భార్యాద్వయం చాసీఽఽత్పతిభక్తిపరాయణమ్॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పూర్వకాలమున వైవస్వత అన్వయమున, ఇక్ష్వాకు వంశమున పుట్టిన అతిధార్మికుడు అగు సగరుడను రాజు గలడు (3). అతడు యజ్ఞ-యాగాదులు చేసినవాడును, దానబుద్ధిగలవాడు, గొప్ప దాత, నిత్యము ధర్మచింతన గల్గి ధర్మాచారపరాయణుడుగ నుండెను. పతివ్రతలైన ఇరువురు భార్యలు అతనికి ఉండిరి (4).

మూ॥ తస్యవై సన్తతి ర్నాభూదితి చిన్తా పరోఽభవత్,
వసిష్ఠం గృహమాహూయ సంపూజ్య విధివత్తతః॥ ॥5॥

ఉవాచ వచనం రాజా సంతతేః కారణం ప్రతి,
ఇతి తద్వచనం శ్రుత్వా ధ్యాత్వా రాజాన మబ్రవీత్॥ ॥6॥

తా॥ ఇరువురు భార్యలున్నను ఆ రాజునకు సంతానము లేకుండెను. అందుకు ఆయన విచారగ్రస్తుడయ్యెను. అనంతరము వసిష్ఠుని ఇంటికి పిలిచి విధివిధానముగ పూజించి (5) తనకు ఎట్లు సంతతి కలుగునని ప్రశ్నించెను. ఇట్టి సగరుని వచనమును విన్నట్టి వసిష్ఠ మహర్షి క్షణము ధ్యానించి రాజుతో ఇట్లనెను (6).

వసిష్ఠ ఉవాచ :-
మూ॥ సపత్నీక స్సదా రాజన్ ఋషిపూజాపరో భవ॥ ॥7॥

తా॥ "ఓ రాజా! నీవు ఎల్లప్పుడు పత్నీయుతుడవై ఋషిపూజ చేయు"మని వసిష్ఠుడు చెప్పెను (7).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యుక్త్వా స మునిర్వ్రప యథాస్థానం జగామ హ,
ఏకదా తస్య రాజర్షేర్గృహమాగాత్తపోనిధిః॥ ॥8॥

తస్యర్షేః పూజనం చక్రే స సంతుష్టోఽబ్రవీ ద్వచః,
వరం బ్రూహి మహాభాగే త్యుక్తే పుత్రా న్సచావృణోత్॥ ॥9॥

సమునిః ప్రాహరాజాన మేకస్యాం వంశధారకః,
పుత్రో భూయా త్తథా న్యస్యాం షష్టిసాహస్రకం సుతాః॥ ॥10॥

తా॥ మరల బ్రహ్మ ఇట్లు చెప్పబూనెను - ఆ వసిష్ఠముని ఇట్లు చెప్పి తన స్థానమునకు వెడలెను. ఒకప్పుడు ఆ రాజర్షి గృహమునకు ఒక తపోధనుడేతెంచెను (8). ఆ రాజర్షి ఆ తపోధనుని పూజింపగ అతడు సంతుష్టుడై ఇట్లనెను. 'ఓ మహాభాగా! వరమును కోరుకొమ్ము' అనగా ఆ సగరుడు పుత్రులను కోరుకొనెను (9). అప్పుడా ముని ఒక భార్యయందు వంశకరుడైన ఒక పుత్రుడు, ఇంకొక భార్యయందు అరువదివేల మంది పుతులు ఆ రాజునకు కలుగునట్లు చెప్పెను (10).

మూ॥ వరం దత్వా మునౌ యాతే పుత్రా జాతాః సహస్రశః,
స యజ్ఞా న్సబహూంశ్చక్రే హయమేధాన్ సుదక్షిణాన్॥ ॥11॥

ఏకస్మిన్హయమేధేవై దీక్షితో విధివన్నృపః,
పుత్రాన్ న్యాయో జయ ద్రాజా ససైన్యాన్ హయరక్షణే॥ ॥12॥

కశ్చిదన్తర మాసాద్య హయం జహ్రే శతక్రతుః,
మార్గమాణాశ్చ తే పుత్రాః నైవాపశ్యన్ హయం తదా॥ ॥13॥

తా॥ ముని వరమునిచ్చి వెళ్లగా సగరరాజునకు వేలకొలది పుత్రులు పుట్టిరి. ఆ రాజు అనేక అశ్వమేధ యాగములను గావించెను. చక్కని దక్షిణలిచ్చెను (11). ఒక అశ్వమేధ యాగమున సగరరాజు విధిపూర్వకముగ దీక్షాబద్దుడయ్యెను. ఆయన ససైన్యముగా పుత్రులను అశ్వ రక్షణ చేయ వినియోగించెను (12). ఒక చిన్న అవకాశము చూసుకొని దేవేంద్రుడు యాగాశ్వమును హరించెను. అప్పుడు ఆ సగర పుత్రులు ఎంతగానో వెతికియు హయమును గాంచ జాలకుండిరి (13).

మూ॥ సహస్రాణాం తథా షష్ఠి ర్నానాయుద్ధవిశారదాః,
తేషు పశ్యత్సు రక్షాంసి పుత్రేషు సగరస్య హి॥ ॥14॥

ప్రోక్షితం తద్ధయం నీత్వా తే రసాతల మాగమన్,
రాక్షసా న్మాయయా యుక్తా న్నైవాపశ్యన్త సాగరాః॥ ॥15॥

న దృష్ట్వా తే హయం పుత్రాః సగరస్య బలీయసః,
ఇతశ్చేత శ్చరన్తస్తే నైవా పశ్యన్ హయం తదా॥ ॥16॥

తా॥ నానాయుద్ధ విశారదులైన ఆ అరువదివేల సగర పుత్రులు చూచుచుండ రాక్షసులు (14) యజ్ఞజల ప్రోక్షితమైన గుర్రమును తీసుకొని రసాతలమునకు వెళ్లిరి. మాయతో కూడిన రాక్షసులను ఆ సగరపుత్రులు చూడజాలకపోయిరి (15). బలవంతుడైన సగరుని ఆ పుత్రులు హయము అగుపడకపోవుటచే అక్కడ ఇక్కడ వెదికియు గుర్రమును చూడజాలకుండిరి (16).

మూ॥ దేవలోకం తదా జగ్ముః పర్వతాంశ్చ సరాంసి చ,
వనానిచ విచిన్వన్తో నైవాపశ్యన్హయం తదా॥ ॥17॥

కృతస్వస్త్యయనో రాజా ఋత్విగ్భిః కృత మఙ్గలః,
అదృష్ట్వా తు పశుం రమ్యం రాజా చిన్తాముపేయివాన్॥ ॥18॥

తా॥ ఆ సగర పుత్రులు అప్పుడు దేవలోకమునకు వెళ్లిరి. పర్వతములను, సరస్సులను, వనములను తిరిగి అంతటను వెదికియు హయమును కనుగొనజాలకుండిరి (17). అచట సగర రాజు స్వస్త్యయనము గావించినవాడై ఋత్విజులచే మంగళము నాచరించబడినవాడై అందమైన యాగపశువు అగుపడక విచారమునకు లోనయ్యెను(18).

మూ॥ [1]అటస్తః సాగరాః [2]సర్వే దేవలోక ముపాగమన్,
హయం తమనుచిన్వన్త స్తత్రాపి న హయోఽభవత్॥ ॥19॥

తతో మహీం సమాజగ్ముః పర్వతాంశ్చ వనాని చ,
తత్రాపి చ హయం నైవ దృష్టవంతో నృపాత్మజాః॥ ॥20॥

1) అథ తే సా... 2) ...ర్వే లోకపాలము.

తా॥ ఆ సగర పుత్రులు హయమును వెదుకుచు తిరుగుచు అందరు దేవలోకమును చేరిరి. అచ్చట హయము అగుపడకుండెను (19). తిరిగి భూమండలమును చేరి పర్వతములను, వనములను గాలించిరి. అచ్చటను గుఱ్ఱమును ఆ రాజపుత్రులు కాంచకుండిరి (20).

మూ॥ ఏతస్మిన్నన్తరే తత్ర దేవీవాగభవత్తదా,
రసాతలే హయోబద్ధ ఆస్తే నాన్యత్ర సాగరాః॥ ॥21॥

తా॥ ఇంతలో అచ్చట "ఓ సగర పుత్రులారా! హయము రసాతలమున కట్టివేయబడి యున్నది. వేరెచ్చటను లేదు" అని దైవవాక్కు వినబడెను (21).

మూ॥ ఇతి శ్రుత్వా తతో వాక్యం గన్తుకామా రసాతలమ్,
అనఖన్ పృథివీం సర్వాం పరితః సాగరాస్తతః॥ ॥22॥

తేక్షుధార్తా మృదం శుష్కాం భక్షయన్త స్త్వహర్నిశమ్,
న్యఖనంశ్చాపి జగ్ముశ్చ సత్వరాస్తే రసాతలమ్॥ ॥23॥

తా॥ అనంతరము ఆ సగర పుత్రులు ఈ విధమైన దైవవాక్కును విని రసాతలమునకు వెళ్లగోరినవారై సాగరముల వరకు భూమినంతయు గోళ్లచే త్రవ్వుచుండిరి (22). వారు ఆకలిచే పీడించబడినవారై ఎండు మంట్టిని తినుచు భూమిని త్రవ్వుచు వేగముగా రసాతలమును గూర్చి వెడలిరి (23).

మూ॥ తానాగతాన్ భూపసుతాన్ సాగరాన్బలినః కృతీన్,
శ్రుత్వా రక్షాంసి సంత్రస్తా వ్యగమన్ కపిలాన్తికమ్॥ ॥24॥

తా॥ వచ్చిన రాకుమారులైన సగర పుత్రులను కృతకృత్యులను, బలవంతులనుగా విని రాక్షసులు భయపడి కపిలముని చెంతకు వెళ్లిరి (24).

మూ॥ కపిలోఽపి మహాప్రాజ్ఞ స్తత్ర శేతే రసాతలే,
పురా చ సాధితం తేన దేవానాం కార్యముత్తమమ్॥ ॥25॥

వినిద్రేణ తతః శ్రాన్తః సిద్ధే కార్యే సురాన్ ప్రతి,
అబ్రవీత్ కపిలః శ్రీమాన్ నిద్రాస్థానం ప్రయచ్ఛథ(త)॥ ॥26॥

తా॥ మహాప్రాజ్ఞుడైన కపిలముని ఆ రసాతలమున నిదురించియుండెను. పూర్వకాలమున ఆయన ఒక ఉత్తమమైన దేవకార్యమును నిద్రవీడి కష్టపడి సాధించెను. అందువలన అలసిపోయెను. కార్యసిద్ధి అనంతరము ఆ పూజ్యుడు అగు కపిలుడు "నాకు నిద్రించు స్థలమును చూపుడ"ని దేవవరులను కోరెను (25, 26)

మూ॥ రసాతలం దదుస్తస్మై పునరాహ సురాన్ మునిః,
యో మా ముత్థాపయేన్మన్దో భస్మీభూయాచ్చ సత్వరమ్॥ ॥27॥

తతః శయే తలగతో నోచేన్న స్వప్న ఏవ హి,
తథే త్యుక్తః సురగణై స్తత్ర శేతే రసాతలే॥ ॥28॥

తా॥ దేవతలతనికి నిద్రించుటకు రసాతలమునిచ్చిరి. మరల ఆ ముని దేవవరులను గూర్చి ఇట్లనెను. "ఏ మంద బుద్ధియైన నను లేపినచో వెంటనే అతడు భస్మమగుగాక" అని చెప్పి (27) "అటులైన నేను రసాతలమునకు వెడలి నిదురింతును. లేనిచో నాకు నిదుర పట్టదు" అనియు పల్కెను. అందుకు సురగణములంగీకరించెను. కపిలుడు రసాతలము చేరి నిదురించెను (28).

మూ॥ తస్య ప్రభావం తే జ్ఞాత్వా రాక్షసా మాయయా యుతాః,
సాగరాణం చ సర్వేషాం వధోపాయం ప్రచక్రిరే॥ ॥29॥

తా॥ ఆ రాక్షసులు కపిలుని ప్రభావమును తెలుసుకొని, మాయతో కూడినవారై, ఆ సగరుని కుమారులందరిని చంపుటకు ఉపాయమును చేసిరి (29).

మూ॥ వినాయుద్ధేన తే భీతా రాక్షసాః సత్వరాస్తదా,
ఆగత్య యత్ర స మునిః కపిలః కోపనో మహాన్॥ ॥30॥

శిరోదేశే హయం తేవై బద్ధ్వా థ త్వరయాన్వితాః,
దూరేస్థిత్వా మౌనినశ్చ ప్రేక్షన్తః కిం భవేదితి॥ ॥31॥

తా॥ ఆ సగరులతో పోరాడకనే రాక్షసులు భయపడినవారై, సులభకోపనుడైన ఆ కపిల మహాముని ఉన్నచోటికి వచ్చి (30) వారు అతని శిరోభాగమున గుఱ్ఱమును కట్టివేసి వేగముతో దూరముగా వెళ్లి ఏమి జరుగునో యని చూచుచు మౌనముగా నుండిరి (31).

మూ॥ తతస్తుసాగరాః సర్వే నిర్విశన్తో రసాతలమ్,
దదృశుస్తే హయం బద్ధం శయానం పురుషం తథా॥ ॥32॥

తం మేనిరే చ హర్తారం క్రతుహన్తారమేవ చ,
ఏనం హత్వా మహాపాపం నయామోఽశ్వం నృపాన్తికమ్॥ ॥33॥

కేచిదూచుః పశుం బద్ధం నయామోఽనేన కిం ఫలమ్,
తదాహురపరే శూరా రాజానః శాసకా వయమ్॥ ॥34॥

ఉత్థాప్యైనం మహాపాపం హన్మః క్షాత్రేణ వర్చసా,
తే తం జగ్నుర్మునిం పాదై ర్భ్రువన్తో నిష్ఠురాణి చ॥ ॥35॥

తా॥ అనంతరము ఆ సగర పుత్రులందరు రసాతలమున ప్రవేశించువారై వారు కట్టివేయబడియున్న అశ్వమును అట్లే అచ్చట పడుకొని యున్న పురుషుని చూచిరి (32). అతనినే అశ్వము నపహరించి క్రతువునకు విఘ్నమొనర్చినవానిగా తలంచిరి. "ఈ మహాపాపిని చంపి యాగాశ్వమును రాజు చెంతకు తీసుకొని పోదము" అని కొందరనగా "కట్టివేసి యున్న యాగపశువును తీసుకొని పోదము, వీనితో మనకేమి ఫలము" అని మరికొందరనిరి. అప్పుడు మరికొందరు శూరులు "మనము రాజులము, పాలకులము. ఈ మహాపాపిని లేపి మన క్షాత్రతేజముచే చంపుదము" అని అనిరి. అనంతరము ఆ సగర పుత్రులు ఆ మునిని పాదములతో తన్నుచు నిష్ఠురముగా పలికిరి (33-35).

మూ॥ తతః కోపేన మహతా కపిలో మునిసత్తమః
సాగరా నీక్షయామాస తాన్కోపాద్భస్మసాత్కరోత్॥ ॥36॥

జజ్వలుస్తే తతస్తత్ర సాగరాః సర్వ ఏవ హి,
తత్తు సర్వం న జానాతి దీక్షితః సగరో నృపః॥ ॥37॥

నారదః కథయామాస సగరాయ మహాత్మనే,
కపిలస్య తు సంస్థానం హయస్యాపి తు సంస్థితిమ్॥ ॥38॥

రాక్షసానాం తు వికృతిం సాగరాణాంచ నాశనమ్,
తతశ్చిన్తా పరోరాజా కర్తవ్యం నా వబుధ్యత॥ ॥39॥

తా॥ అనంతరము కపిలముని మహాకోపముతో ఆ సగర పుత్రులను చూచెను. ఆ కోపముతో ఆ సగరులను భస్మము చేసెను (36). అప్పుడు ఆ సగర పుత్రులచ్చట అందరును కాలిబూడిదయ్యిరి. యజ్ఞ దీక్షలో నున్న సగరరాజు ఆ విషయమునేమియు ఎరుంగడయ్యెను (37). మహానుభావుడగు సగరునకు, పాతాలమున కపిలముని ఉనికిని, హయము అచ్చట బంధింపబడియుండుటను, రాక్షసుల మోసమును, సగర పుత్రుల వినాశమును కూడ నారదుడు చెప్పెను. అది విని చింతాక్రాంతుడైన సగరరాజు కర్తవ్యమును ఎరుంగకుండెను (38, 39).

మూ॥ అపరోఽపి సుతశ్చాఽఽసీ దసమఞ్జా ఇతి శ్రుతః,
స తు బాలాంస్తథా పౌరాన్మౌర్ఖ్యాత్క్షిపతి చామ్బసి॥ ॥40॥

సగరోఽథ విజ్ఞప్తః పౌరైః సంమ్మిలితైస్తదా,
దుర్నయం తస్య తం జ్ఞాత్వా తతః కృద్ధోఽబ్రవీన్నృపః॥ ॥41॥

తా॥ ఆ సగరునకు ఆ పదహారువేల పుత్రులకంటే ఇంకొక పుత్రుడు కూడ ఉండెను. అతనిపేరు అసమంజసుడు. అతడు మూర్ఖబుద్ధితో పురమందలి బాలులను నీటిలోవేసి చంపెడివాడు (40). అందువలన పౌరులందరు కూడి సగర రాజునకు అతని ఆ దుర్బుద్ధిని గూర్చి విన్నవించుకొనిరి. అప్పుడు అతని దుర్నయమును తెలుసుకొన్న సగరరాజు క్రుద్ధుడై తన మంత్రులతో ఇట్లనెను (41).

మూ॥ స్వానమాత్యాం స్తదా రాజా దేశ త్యాగం కరోత్వయమ్,
అసమఞ్జాః క్షత్రధర్మత్యాగీ వై బాలఘాతకః॥ ॥42॥

సగరస్య తు తద్వాక్యం శ్రుత్వా మాత్యా స్త్వరాన్వితాః,
తత్యజుర్నృపతేః పుత్ర మసమఞ్జా గతో వనమ్॥ ॥43॥

తా॥ 'ఆ అసమంజసుడు దేశత్యాగము చేయబడుగాక' అని రాజు చెప్పుచు, ఆ అసమంజసుడు క్షత్రధర్మమును త్యజించి బాలఘాతకుడయ్యెనని మంత్రులతో చెప్పెను (42). సగరుని ఆ మాటలు విని అమాత్యులు త్వరపడువారై రాజపుత్రునకు దేశబహిష్కారము విధించిరి. అసమంజసుడు దేశమును వీడి వనమును గూర్చి వెళ్లెను (43).

మూ॥ సాగరా బ్రహ్మశాపేన నష్టాః సర్వే రసాతలే,
ఏకోఽపి చ వనం ప్రాప్త ఇదానీం కా గతిర్మమ॥ ॥44॥

తా॥ సాగరులు పదహారువేలు అందరు రసాతలమున బ్రహ్మశాపముచే నశించిరి. మిగిలిన ఒక్కడు అడవిపాలైనాడు ఇక నాగతేమి? యని సగరుడు చింతించుచుండెను (44).

మూ॥ అంశుమానితి విఖ్యాతః పుత్రస్తస్యాసమఞ్జసః,
ఆనాయ్య బాలకం రాజా కార్యం తస్మై న్యవేదయత్॥ ॥45॥

కపిలంచ సమారాధ్య అంశుమానపి బాలకః,
సగరాయ హయం ప్రాదా త్తతః పూర్ణో భవత్క్రతుః॥ ॥46॥

తా॥ ఆ అసమంజసుని పుత్రుడు అంశుమంతుడనువాడు విఖ్యాతుడయ్యెను. సగర రాజు ఆ బాలుని తెప్పించి చేయవలసిన పనిని అతనికి చెప్పెను (45). బాలకుడైన ఆ అంశుమంతుడును కపిలమునిని ఆరాధించి యాగాశ్వమును తెచ్చి సగరునకొసంగెను. అప్పుడు ఆ సగరుని క్రతువు పూర్తయ్యెను (46).

మూ॥ తస్యాపి పుత్రస్తేజస్వీ దిలీప ఇతి ధార్మికః,
తస్యాపి పుత్రో మతిమా న్భగీరథ ఇతి శ్రుతః॥ ॥47॥

తా॥ ఆ అంశుమంతుని కుమారుడు తేజోవంతుడు, ధార్మికుడును అగు దిలీపుడు. అతని పుత్రుడు బుద్ధిమంతుడైన భగీరథుడని చెప్పుదురు (47).

మూ॥ పితా మహానాం సర్వేషాం గతిం శ్రుత్వా సుదుఃఖితః,
సగరం నృపశార్దూలం పప్రచ్ఛ వినయాన్వితః॥ ॥48॥

సాగరాణాం తు సర్వేషాం నిష్కృతిస్తు కథం భవేత్,
భగీరథం నృపః ప్రాహ కపిలో వేత్తి పుత్రక॥ ॥49॥

తస్య తద్వచనం శ్రుత్వా బాలః ప్రాయాద్రసాతలమ్,
కపిలం చ నమస్కృత్వా సర్వం తస్మై న్యవేదయత్॥ ॥50॥

తా॥ ఆ భగీరథుడు పితామహులందరి దుర్గతిని గూర్చి విని చాలా దుఃఖించినవాడై రాజశ్రేష్ఠుడైన సగరుని చేరబోయి వినయాన్వితుడై "ఆ సగర పుత్రులందరికి నిష్కృతి ఎట్లు కల్గును" అని ప్రశ్నించెను. అప్పుడు ఆ సగరరాజు "పుత్రకా! ఆ విషయమును కపిలముని యెరుంగున'ని చెప్పెను (48, 49). ఆ సగరుని మాటలు విని బాలుడైన భగీరథుడు రసాతలమునకు పయనమై వెళ్లెను. అచ్చట కపిలునకు నమస్కరించి తను వచ్చిన పనిని గూర్చి సర్వమును కపిలునకు చెప్పెను (50).

మూ॥ స మునిస్తు చిరం ధ్యాత్వా తపసారాధ్య శంకరమ్,
జటాజలేన స్వపితౄ నాప్లావ్య నృపసత్తమ॥ ॥51॥

తతః కృతార్థో భవితా త్వం చ తే పితరస్తథా,
తథా కరోమీతి మునిం ప్రణమ్య పునరబ్రవీత్॥ ॥52॥

క్వ గచ్ఛేఽహం మునిశ్రేష్ఠ కర్తవ్యం చాపి తద్వద॥ ॥53॥

తా॥ ఆ కపిలముని చాలాసేపు ధ్యానించి "తపస్సుచేత శంకరుని ఆరాధించి ఓ నృపోత్తమా! ఆ జటాజలముచే నీ పితరులను ముంచినచో అప్పుడు నీవు, నీ పితరులును కృతార్థులగుదురు" అని చెప్పెను. అది విని భగీరథుడు అట్లే చేయుదునని అంగీకరించినవాడై కపిలమునికి నమస్కరించి మరల "ఓ మునిశ్రేష్ఠా! ఎచ్చటకు వెళ్లుదును? ఏమి చేయుదును? చెప్పుమ"ని ప్రశ్నించెను (51-53).

కపిల ఉవాచ :-

మూ॥ కైలాసం చ నరశ్రేష్ఠ గత్వా స్తుహి మహేశ్వరమ్,
తపః కురు యథాశక్తి తతశ్చేప్సిత మాప్స్యసి॥ ॥54॥

తా॥ "ఓ నరశ్రేష్ఠా! కైలాసమునకు వెళ్లి మహేశ్వరుని స్తుతించుము. నీ శక్తికొలది తపస్సు చేయుము. అటుపిమ్మట నీ కోరికను పొందెదవు" అని కపిలుడు భగీరథునకు చెప్పెను (54).

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా స మునే ర్వాక్యం మునింనత్వా త్వగాన్నగమ్,
కైలాసం చ శుచి ర్భూత్వా బాలో బాలక్రియాన్వితః,
తపసే నిశ్చయం కృత్వా ఉవాచ స భగీరథః॥ ॥55॥

తా॥ అనంతరము కథను చెప్పుచు బ్రహ్మ ఇట్లు చెప్పెను - భగీరథుడు కపిలుని మాటలు విని మునికి నమస్కరించి కైలాసపర్వమునకు వెళ్లి బాలక్రియాన్వితుడైన ఆ బాలుడు అగు భగీరథుడు శుచియై తపస్సుచేయుటకు నిశ్చయము గావించుకొన్నవాడై ఇట్లనెను (55).

భగీరథ ఉవాచ :-

మూ॥ బాలోఽహం బాలబుద్ధిశ్చ బాలచంద్ర ధర ప్రభో!
నాహం కిమపి జానామి తతః ప్రీతోభవ ప్రభో॥ ॥56॥

వాగ్భి ర్మనోభిః కృతిభిః కదాచి న్మమోపకుర్వన్తి హితే రతా యే,
తేభ్యో హితార్థం త్విహచామరేశ! సోమం నమస్యామి సురాదిపూజ్యమ్॥ ॥57॥

ఉత్పాదితో యైరభి వర్ధితశ్చ సమానగోత్రశ్చ సమానధర్మా,
తేషామభీష్టాని శివః కరోతు బాలేన్దుమౌలిం ప్రణతోఽస్మి నిత్యమ్॥ ॥58॥

తా॥ ఓ ప్రభూ! బాలచంద్రధరా! శంకరా! నేను బాలుడను, బాలభావము కలవాడను. నేనేమియు తెల్యనివాడను. కాన నాయందు ప్రసన్నుడవు అగుము (56). మనోవాక్కర్మలచే ఎవరైతే ఎప్పుడైన నాకు ఉపకారము చేతురో వారికి హితముకొరకు ఓ అమరేశా! దేవాదులచే పూజింపబడు సోముని (ఉమాశంకరుని) నమస్కరింతును (57). నాకు జన్మమునిచ్చిన వారును, పెంచి పెద్దచేసిన వారును ఎవరుకలరో, ఎవరికి నేను సగోత్రీకుడనో, సధర్ముడనో అట్టివారందరికి శివుడు శుభమును కలుగజేయుగాక. అట్టి బాలచంద్రమౌలిని నిత్యము ప్రణమిల్లెదను (58).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం తు బ్రువతస్తస్య పురస్తాదభవచ్ఛివః,
వరేణ చ్ఛన్దయానోవై భగీరథ మువాచ హ॥ ॥59॥

తా॥ 'ఇట్లు పలుకుచున్న ఆ భగీరథుని ఎదుట ప్రత్యక్షమైన శివుడు వరమునొసంగ కోరిక కలవాడై అతనితో ఇట్లనెను' అని బ్రహ్మ చెప్పెను (59).

శివ ఉవాచ :-

మూ॥ యన్న సాధ్యం సురగణైర్దేయం తత్తే మయా ధ్రువమ్,
వదస్వ నిర్భయోభూత్వా భగీరథ మహామతే॥ ॥60॥

తా॥ "ఓయీ మహాబుద్ధిగలవాడా! భగీరథా! దేవగణములకు సాధ్యముగాని వరమును నేను నిజముగా నీకిచ్చుచున్నాను. నిర్భయుడవై అడుగుము" అని శివుడు భగీరథునికి చెప్పెను (60).

బ్రహ్మోవాచ :-

మూ॥ భగీరథః ప్రణమ్యేశం హృష్టః ప్రోవాచ శంకరమ్॥ ॥61॥

తా॥ "భగీరథుడు సంతసించినవాడై ఈశుడైన శంకరునికి ప్రణమిల్లి ఇట్లు అడిగెను" అని బ్రహ్మ చెప్పెను (61).

భగీరథ ఉవాచ :-

మూ॥ జటా స్థితాం పితౄణాం మే పావనాయ సరిద్వరామ్,
తా మేవ దేహి దేవేశ సర్వమాప్తం తతో భవేత్॥ ॥62॥

తా॥ "ఓ దేవేశా! మా పితరులను పావనము చేయుటకై నీ జడలందున్న సరిద్వరయైన గంగను నాకొసంగుము. ఆ గంగను ప్రసాదించిన నాకంతయు పొందినట్లే యగును" అని భగీరథుడు శివుని అడిగెను (62).

బ్రహ్మోవాచ :-

మూ॥ మహేశోఽపి విహస్యాథ భగీరథమువాచ హ॥ ॥63॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - అప్పుడు మహేశ్వరుడు కూడా చిర్నగవొలకిస్తు భగీరథునితో ఇట్లనెను (63).

శివ ఉవాచ :-

మూ॥ దత్తా మయేయం తే పుత్ర పునస్తాంస్తు హి సువ్రత॥ ॥64॥

తా॥ అప్పుడు "ఓ పుత్రా ఇదిగో నే నీ గంగను నీకిచ్చుచున్నాను. సువ్రతా! ఇక ఆ గంగను స్తుతించుము" అని శివుడనెను (64).

బ్రహోవాచ :-

మూ॥ తద్దేవ వచనం శ్రుత్వా తదర్థంతు తపో మహత్,
స్తుతిం చకార గఙ్గాయా భక్త్యా ప్రయతమానసః॥ ॥65॥

తస్యా అపి ప్రసాదం చ ప్రాప్య బాలో-ప్యబాలవత్,
గఙ్గాం మహేశ్వరాత్ప్రాప్తా మాదాయగాద్రిసాతలమ్॥ ॥66॥

న్యవేదయత్స మునయే కపిలాయ మహాత్మనే,
యథోదిత ప్రకారేణ గఙ్గాం సంస్థాప్య యత్నతః॥ ॥67॥

ప్రదక్షిణ మథావర్త్య కృతాఞ్జలి పుటోఽభవత్। ॥68॥

తా॥ వృత్తాన్తమును వివరించుచు బ్రహ్మ ఇట్లనెను – ఆ పరమేశ్వరుని మాటలు విని భగీరథుడు గంగను తెచ్చుటకై గొప్ప తపస్సు చేసెను. భక్తితో నిశ్చల మనస్కుడై గంగాదేవి యొక్క స్తుతిని గావించెను (65). ఆతడు బాలుడయ్యు పెద్దవానివలె ఆ గంగయొక్క అనుగ్రహమును కూడ బడసినవాడై మహేశ్వరుని నుండి పొందబడిన గంగను తీసుకొని పాతాలమునకు వెళ్లెను (66). అచ్చట కపిల మునికి విన్నవించుకొనెను. పిదప ఆయన చెప్పిన ప్రకారము ప్రయత్నపూర్వకముగ గంగనచట నిలిపి ఆటుపిమ్మట గంగకు ప్రదక్షిణ గావించి చేతులు జోడించినవాడై ఇట్లు విన్నవించుకొనెను (67, 68).

భగీరథ ఉవాచ :-

మూ॥ దేవీ మే పితరః శాపా త్కపిలస్య మహామునేః,
ప్రాప్తాస్తే విగతిం మాత స్తస్మాత్తాన్ పాతు మర్హసి॥ ॥69॥

తా॥ "తల్లీ! ఓ దేవీ! కపిలమహాముని శాపము వలన నా పితరులు దుర్గతిని పొందిరి. అట్టి దుర్గతి నుండి వారిని నీవే రక్షించతగుదువు" అని (69).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా సురనదీ సర్వేషాముపకారికా,
లోకానా ముపకారార్థం పితౄణాం పావనాయ చ॥ ॥70॥

అగస్త్య పీతస్యామ్భోధేః పూరణాయ విశేషతః,
స్మరణాదేవ పాపానాం నాశాయ సురనిమ్నగా॥ ॥71॥

భగీరథోదితం చక్రే రసాతలతలే స్థితాన్,
భస్మీభూతా న్నృపసుతా న్సాగరాంశ్చ విశేషతః॥ ॥72॥

వినిర్ధగ్ధానథా ప్లావ్య ఖాతపూరమథాకరోత్,
తతో మేరుం సమాప్లావ్య స్థితాం బాలోఽబ్రవీన్నృపః॥ ॥73॥

తా॥ బ్రహ్మ ఇట్లు చొప్పదొడగెను – సురనది 'అట్లే' నని చెప్పి సర్వప్రాణుల కుపకారము చేయు స్వభావముకలదై లోకములకు ఉపకారము చేయుటకు, (భగీరథుని) పితరులను తరింపజేయుటకు, విశేషించి అగస్త్యుడు త్రాగిన సముద్రమును పూరించుటకు, ఆ సురనది స్మరించినంతనే పాపములను తొలగజేయుటకు (70, 71) భగీరథుడు చెప్పినట్లు చేసినది – విశేషించి రసాతలమున నున్నట్టి, భస్మీభూతులైన రాకుమారులగు సగర పుత్రులను, కపిలముని శాపదగ్ధులైన వారిని ముంచివేసి గుంతలను నింపివేసినది. పిదప మేరుపర్వతమును వ్యాపించి ముంచివేసి యున్న ఆ గంగతో బాలుడగు భగీరథుడు ఇట్లనెను (72, 73) –

మూ॥ కర్మభూమౌ త్వయా భావ్యం తథే త్యాగాద్ధిమాలయమ్,
హిమవత్పర్వతా త్పుణ్యా ద్భారతం వర్షమభ్యగాత్॥ ॥74॥

తన్మధ్యతః పుణ్యనదీ ప్రాయా త్పూర్వార్ణవం ప్రతి,
ఏవ మేషోఽపి తే ప్రోక్తా గఙ్గా క్షాత్రా మహామునే॥ ॥75॥

తా॥ "నీవు కర్మభూమి యందుండతగును" అని. ఆ మాట నంగీకరించి 'అట్లే'నని చెప్పి గంగ హిమాలయమును చేరినది. ఆ హిమవత్ పర్వతమునుండి భారత వర్షమును పొందినది (74). ఆ భారత వర్షము మధ్యనుండి పూర్వసముద్రమునకు వెడలినది. ఓ మహామునీ! క్షత్రియ సంబంధమైన ఈ సురనదియు నీకు చెప్పబడినది(75).

మూ॥ మాహేశ్వరీ వైష్ణవీ చ సైవ బ్రాహ్మీచ పావనీ,
భాగీరథీ దేవనదీ హిమచ్ఛిఖరాశ్రయా॥ ॥76॥

మహేశ్వర జటావారి ఏవం ద్వైవిధ్యమాగతమ్,
విన్ధస్య దక్షిణే గఙ్గా గౌతమీ సా నిగద్యతే,
ఉత్తరే సాపి విన్ధ్యస్య భాగీరథ్యభిధీయతే॥ ॥77॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయభు ఋషి సంవాదే
భాగీరథ్యవతరణం నామ అష్ట సప్తతి తమోఽధ్యాయః॥గౌతమీ మాహాత్మ్యే నవమోఽధ్యాయః॥

తా॥ మాహేశ్వరీ, వైష్ణవీ, మరియు పవిత్రమైన బ్రాహ్మీ అను నదియు అదియే. భాగీరథీ, దేవనది అని చెప్పబడు ఆ నది హిమవత్పర్వత శిఖరమునాశ్రయించి యుండునది (76). మహేశ్వరుని జడలందలి జలము ఇట్లు రెండు విధములైనది - వింధ్యపర్వతమునకు దక్షిణ భాగమున ప్రవహించు గంగ "గౌతమి" యని చెప్పబడుచున్నది. అదియే వింధ్యపర్వతపు టుత్తరమున ప్రవహించుచుండ భాగీరథి యని పిలువబడును (77).

ఇది ఆదిమహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందు స్వయంభూ ఋషి సంవాదమున
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
'భాగీరథీ అవతరణం' అను పేరుగల డెబ్బది ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున తొమ్మిదవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణే
అథోనాశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే దశమోఽధ్యాయః

10. వారాహీ తీర్థ వర్ణనమ్

నారద ఉవాచ :-

మూ॥ న మనస్తృప్తి మాధత్తే కథాః శృణ్వన్ త్వయేరితాః,
పృథక్తీర్థఫలం శ్రోతుం ప్రవృత్తం మమ మానసమ్॥ ॥1॥

క్రమశో బ్రాహ్మణానీతాం గఙ్గాం మే ప్రథమం వద,
పృతక్‌తీర్థఫలం పుణ్యం సేతిహాసం యథాక్రమమ్‌॥ ॥2॥

తా॥ నీవు చెప్పెడు కథలను వినుచున్న నా మనస్సునకు తృప్తి కలుగుటలేదు. వేరువేరుగ తీర్థముల ఫలమును వినుటకు నామనస్సు పూనుకొనుచున్నది (1). ముందుగా బ్రాహ్మణుడగు గౌతమునిచే తేబడిన గంగను గూర్చి చెప్పుము. తదుపరి క్రమముగా పుణ్యమైన తీర్థఫలములను ఇతిహాసపూర్వకముగ క్రమముగ తప్పక చెప్పుము (2). అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తీర్థానాం చ పృథగ్భావం ఫలం మాహాత్మ్యమేవ చ,
సర్వం వక్తుం న శక్నోమి న చ త్వం శ్రవణే క్షమః॥ ॥3॥

తథాపి కించి ద్వక్ష్యామి శృణు నారద యత్నతః,
యాన్యుక్తాని చ తీర్థాని శ్రుతివాక్యాని యాని చ॥ ॥4॥

తాని వక్ష్యామి సంక్షేపాత్‌ నమస్కృత్వా త్రిలోచనమ్‌,
యత్రాసౌ భగవానాసీత్ప్రత్యక్షస్త్ర్యంబకో మునే॥ ॥5॥

తా॥ నారదుని ప్రశ్నకు సమాధానముగ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను - ఒక్కొక్క తీర్థమును గూర్చిన భేదము, ఫలము, దాని మాహాత్మ్యమును అంతయు నేను చెప్పలేను, నీవూ వినజాలవు (3). ఐనను ఓ నారద! ప్రయత్నించి కొంత చెప్పెదను వినుము. ఏ తీర్థములు చెప్పబడినవో, ఏవైతే శ్రుతులందు ప్రసిద్ధములైనవో వాటినన్నింటిని, త్రిలోచనుడగు శంకరునకు నమస్కరించి సంక్షేపముగ చెప్పెదను. ఓ మునీ! పూజ్యుడైన ఈ త్ర్యంబకుడు ఎచ్చట ప్రత్యక్షముగా ఉన్నడో అది త్ర్యంబక క్షేత్రము (తీర్థము) (4, 5).

మూ॥ త్ర్యంబకం నామ తత్తీర్థం భక్తి ముక్తి ప్రదాయకమ్‌,
వారాహ మపరం తీర్థం త్రిషు లోకేషు విశ్రుతమ్‌॥ ॥6॥

తస్య రూపం ప్రవక్ష్యామి నామ విష్ణోర్యథాఽభవత్‌,
పురా దేవాన్‌ పరాభూయ యజ్ఞమాదాయ రాక్షసః॥ ॥7॥

రసాతల మనుప్రాప్తః సింధుసేన ఇతి శ్రుతః,
యజ్ఞే తల మనుప్రాప్తే నిర్యజ్ఞా హ్యభవన్మహీ॥ ॥8॥

నాయం లోకోఽస్తి న పరో యజ్ఞే నష్ట ఇతీ త్వరాః,
సురాస్తమేవ వివిశూ రసాతల మనుద్విషమ్‌॥ ॥9॥

తా॥ త్ర్యంబకుడు ప్రత్యక్షముగా వెలిసినది త్ర్యంబక తీర్థము. అది భక్తిని, ముక్తిని కలుగజేస్తుంది. మరొకటి వారాహ తీర్థము. అది ముల్లోకములలో ప్రసిద్ధమైనది (6). దానికి విష్ణువు యొక్క పేరెట్లు కలిగినదో దానికిగల రూపెరింగింతును. పూర్వకాలమున సింధుసేనుడను రాక్షసుడు దేవులను ఓడించి యజ్ఞమును (యజ్ఞదత్తమును) గైకొని రసాతలమునకు వెళ్లెను అని వినుచున్నాము. యజ్ఞము పాతాలమునకు చేరగా మహీమండలము యజ్ఞహీనమయ్యెను (7, 8). యజ్ఞము నష్టముకాగా భూలోకము మరియు స్వర్గము రెండును నాశమైనవని

విచారించువారై సురులు శత్రువు వెన్నంటి ఆ రసాతలమునే ప్రవేశించిరి (9).

మూ॥ నశక్నువంస్తు తం జేతుం దేవా ఇన్ద్రపురోగమాः,
విష్ణుం పురాణపురుషం గత్వా తస్మై న్యవేదయన్॥ ॥10॥

రాక్షసస్య తు తత్కార్యం యజ్ఞభ్రంశ మశేషతః,
తతः ప్రోవాచ భగవా న్వారాహం వపురాస్థితः॥ ॥11॥

తా॥ ఇంద్రపురోగములైన దేవతలు ఆ రాక్షసుని జయించలేకపోయిరి. పురాణపురుషుడైన విష్ణువును సమీపించి అతనికి మొరపెట్టుకొనిరి. రాక్షసుడు గావించిన యజ్ఞభ్రంశమును, దుర్మార్గమును, పాతాలమునకు కొని వెళ్లుటను అంతయు విష్ణువునకు వివరించిరి. అప్పుడు విష్ణువు వరాహ రూపమును దాల్చినవాడై వారితో ఇట్లనెను (10, 11).

మూ॥ శంఖ చక్ర గదాపాణి ర్గత్వాచైవ రసాతలమ్,
అనయిష్యే మఖం పుణ్యం హత్వా రాక్షసపుఙ్గవమ్॥ ॥12॥

స్వः ప్రయాన్తు సురాः సర్వే వ్యేతు వో మనసో జ్వరः,
యేన గఙ్గా తలం ప్రాప్తా పథా తేనైవ చక్రధృక్॥ ॥13॥

జగామ తరసా పుత్ర భువం భిత్వా రసాతలమ్,
స వరాహవపుः శ్రీమాన్ రసాతల నివాసినः॥ ॥14॥

రాక్షసాన్ దానవాన్ హత్వా ముఖే ధృత్వా మహాధ్వరమ్,
వారాహోరూపీ భగవాన్ మఖమాదాయ యజ్ఞభుక్॥ ॥15॥

యేన ప్రాప తలం విష్ణుः పథా తేనైవ శత్రుజిత్,
ముఖే న్యస్య మహాయజ్ఞం నిశ్చక్రామ రసాతలాత్॥ ॥16॥

తా॥ శంఖ చక్ర గదా హస్తుడనై రసాతలమునకు వెళ్లి రాక్షసపుఙ్గవుని సంహరించి పుణ్యమైన మఖమును తేగలను (12). సురులందరు మీమీ స్థావరములకు వెళ్లుడు. మీ మానసిక బాధను తొలగించివేయుడు. అని విష్ణువు దేవతలకు చెప్పి ఏ మార్గమున గంగ పాతాలమునకు చేరినదో అదే మార్గమున చక్రధారియై భూమిని ఛేదించుకొని త్వరగా రసాతలమును చేరెను. వరాహరూపధారియైన పూజ్యుడగు మహావిష్ణువు రసాతలమున నివసించెడు దానవులను, రాక్షసులను సంహరించి ఆ మహాయాగమును ముఖమున దాల్చి వారాహరూపియై యజ్ఞభోజియగు ఆ భగవానుడు మఖమును తీసుకొని అతడు రసాతలమునకు వెళ్లిన త్రోవనే రసాతలము నుండి బయటకు వచ్చెను (13-16).

మూ॥ తత్ర బ్రహ్మగిరౌ దేవాः ప్రతీక్షాం చక్రిరే హరేः,
పథ స్తస్మా ద్వినిసృత్య గఙ్గాస్రవణ మభ్యగాత్॥ ॥17॥

ప్రాక్షాలయచ్చ స్వాఙ్గాని అసృగ్లిప్తాని నారద,
గఙ్గామ్భసా తత్ర కుణ్డం వారాహమభవత్తతः॥ ॥18॥

తా॥ అక్కడ బ్రహ్మగిరియందు సురులు విష్ణువుకై వేచియుండిరి. ఆ మార్గమున బయటకు వచ్చిన హరి గంగాధార యొక్క సమీపమునకు వెళ్లెను. ఓ నారదా! అచ్చట రక్తలిప్తములైన తన అంగములను గంగాజలముచే కడుగుకొనెను. పిమ్మట అచ్చట వారాహకుండము ఏర్పడెను (17, 18).

మూ॥ ముఖేన్యస్తం మహాయజ్ఞం దేవానాం పురతో హరిః,
దత్తవాం స్త్రిదశశ్రేష్ఠో ముఖాద్యజ్ఞోఽభ్యజాయత॥ ॥19॥

తతః ప్రభృతి యజ్ఞాఙ్గం ప్రధానం స్రువ ఉచ్యతే,
వారాహ రూప మభవదేవం వై కారణాన్తరాత్॥ ॥20॥

తా॥ పూజ్యుడైన ఆ హరి తన ముఖమునందుంచుకొనబడిన మహాయజ్ఞమును దేవతల ముందుంచెను. అందువలన ముఖము నుండి యజ్ఞము యొక్క పునరుత్పత్తి కలిగినది (19). అప్పటి నుండి స్రువము ప్రధానమైన యజ్ఞాఙ్గమైనది. ఇట్లు కారణాన్తరమున వరాహరూపము కల్గినది (20).

మూ॥ తస్మా త్పుణ్యతమం తీర్థం వారాహం సర్వకామదమ్,
తత్ర స్నానం చ దానం చ సర్వక్రతుఫలప్రదమ్॥ ॥21॥

తత్ర స్థితోఽపి యః కశ్చి త్పితౄన్స్మరతి పుణ్యకృత్,
విముక్తాః సర్వ పాపేభ్యః పితరః స్వర్గమాప్నుయుః॥ ॥22॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
వారాహతీర్థ వర్ణనం నమోనామేతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే దశమోఽధ్యాయః॥

తా॥ కావున ఈ వరాహ క్షేత్రము మిక్కిలి పుణ్యమైనది. ఎల్ల కోరికలను తీర్చునది. అందు స్నానము కాని దానము కాని సమస్త క్రతువులనాచరించిన ఫలమునిచ్చును (21). ఆ తీర్థముననున్నవాడై ఏ పుణ్యాత్ముడైనను తన పితరులను స్మరించిన ఆ పితరులు సమస్త పాపముల నుండి విముక్తులై స్వర్గమును పొందెదరు (22).

ఇది బ్రహ్మ మహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
వారాహతీర్థ వర్ణన మనెడు డెబ్బది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథాశీతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకాదశోఽధ్యాయః

11. కపోత తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కుశావర్తస్య మాహాత్మ్య మహం వక్తుం న తే క్షమః,
తస్య స్మరణమాత్రేణ కృతకృత్యో భవేన్నరః॥ ॥1॥

కుశావర్త మితి ఖ్యాతం నరాణాం సర్వకామదమ్,
కుశేనావర్తితం యత్ర గౌతమేన మహాత్మనా॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచున్నాడు - కుశావర్తపు మాహాత్మ్యమును నేను నీకు చెప్పజాలను. దానిని స్మరించినంతనే మానవుడు కృతార్థుడగును (1). మహానుభావుడైన గౌతముడు దర్భలచే త్రిప్పిన తీర్థము కుశావర్తమని ప్రసిద్ధి పొందినది. ఇది మానవుల కోరికలను అన్నింటినీ నెరవేర్చునది (2).

మూ॥ కుశేనాఽఽవర్తయిత్వా తు ఆనయామాస తాం మునిః,
తత్ర స్నానం చ దానం చ పితౄణాం తృప్తిదాయకమ్॥ ॥3॥

నీలగఙ్గా సరిచ్ఛ్రేష్ఠా నిఃసృతా నీలపర్వతాత్,
తత్ర స్నానాది యత్కించి త్కురోతి ప్రయతో నరః॥ ॥4॥

సర్వం తదక్షయం విద్యాత్ పితౄణాం తృప్తి దాయకమ్,
విశ్రుతం త్రిషు లోకేషు కపోతం తీర్థముత్తమమ్॥ ॥5॥

తా॥ గౌతమ మహాముని దర్భచే త్రిప్పి దానిని తెచ్చెను. అందు స్నానము, మరియు దానము పితరులకు తృప్తినిచ్చును (3). నీలపర్వతము నుండి బయలుదేరిన నీలగంగానది శ్రేష్ఠమైనది. మానవుడు నియమబద్ధుడై అందు చేసెడు స్నాన-దానములు మొదలైన సత్క్రియలు ఏకొంచమైనను అది అక్షయ్యమగును. మరియు అది పితరులకు తృప్తినిచ్చును. కపోతతీర్థము ఉత్తమమమైనదిగా ముల్లోకములలో ప్రసిద్ధమైనది (4, 5).

మూ॥ తస్య రూపం చ వక్ష్యామి మునే శృణు మహాఫలమ్,
తత్ర బ్రహ్మగిరౌ కశ్చి ద్వ్యాధః పరమదారుణః॥ ॥6॥

హినస్తి బ్రాహ్మణాన్సాధూ న్యతీ న్గోపక్షిణో మృగాన్,
ఏవం భూతః స పాపాత్మా క్రోధనోఽనృత భాషణః॥ ॥7॥

భీషణాకృతి రత్యుగ్రో నీలాక్షో హ్రస్వబాహుకః,
దన్తురో నష్టనాసాక్షో హ్రస్వపా త్పృథుకుక్షికః॥ ॥8॥

హ్రస్వోదరో హ్రస్వభుజో వికృతో గర్దభస్వనః,
పాశహస్తః పాపచిత్తః పాపిష్ఠః సధనుః సదా। ॥9॥

తా॥ ఓ మునీ! మహాఫలముగల దాని రూపమును చెప్పెదను, వినుము. ఆ బ్రహ్మగిరి యందు పరమ కిరాతకుడైన ఒక వ్యాధుడు ఉండేవాడు. అతడు బ్రాహ్మణులను, సాధువులను, యతులను, గోవులను, పక్షులను, మృగములను హింసించెడువాడు. ఇటువంటి ఆ పాపాత్ముడు క్రోధస్వభావి, అసత్యభాషణుడు (6, 7). మరియు భీషణమైన ఆకారముగలవాడు, మిక్కిలి ఉగ్రస్వభావముగలవాడు, నీలవర్ణముగల కన్ను కలవాడు, పొట్టి చేతులు కలవాడు, ఎత్తు పండ్లు కలవాడు, నడ్డి ముక్కు, ఒంటి కన్నుగలవాడు. పొట్టి కాళ్లు, పెద్ద పొట్ట కలవాడు (8). పెద్ద బొజ్జ, హ్రస్వభుజములు కలిగి వికృతముగా నుండువాడు. గాడిద గొంతుకలవాడు. పాశమును చేతబూనినవాడు పాపమైన బుద్ధిగలవాడు, పాపాత్ముడు, ఎల్లప్పుడు ధనుస్సు కలిగియుండును (9).

మూ॥ తస్య భార్యా తథాభూతా అపత్యాన్యపి నారద,
తయా తు ప్రేర్యమాణోఽసౌ వివేశ గహనం వనమ్॥ ॥10॥

తా॥ ఆ వ్యాధుని భార్య, సంతానము కూడా ఓ నారదా! వానివంటివారే. ఆమెచే ప్రేరేపించబడినవాడై ఆ వ్యాధుడు ఒకరోజు దట్టమైన అడవిని ప్రవేశించెను (10).

మూ॥ స జఘాన మృగాన్ పాపః పక్షిణో బహురూపిణః,
పఞ్జరే ప్రాక్షిపత్ కాంశ్చి జ్జీవమానాంస్తథేతరాన్॥ ॥11॥

క్షుధయా పరితప్తాఙ్గో విహ్వల స్తృషయా తథా,
భ్రాన్తదేశో బహుతరం న్యవర్తత గృహం ప్రతి॥ ॥12॥

తా॥ ఆ పాపి మృగములను, బహువిధములైన పక్షులను సంహరించెను. కొన్ని బ్రతికియున్న పక్షులను అట్లే కొన్ని చచ్చిన వానిని పంజరమున పెట్టెను (11). అతడు చాలా దేశమును తిరిగి ఆకలితోను, దప్పికతోను పీడించబడు అంగముకలవాడై ఇంటి ముఖము పట్టెను (12).

మూ॥ తతోఽపరాహ్ణే సంప్రాప్తే నివృత్తే మధు మాధవే,
క్షణాత్తడిద్గర్జితంచ సాభ్రం చైవాభవత్తదా॥ ॥13॥

వవౌ వాయుః సాశ్మవర్షో వారిధారాతిభీషణః,
స గచ్ఛంల్లుబ్ధకః శ్రాన్తః పన్థానం నావబుధ్యత॥ ॥14॥

తా॥ అప్పుడు మధుమాసము గడిచిన ఆ రోజు అపరాహ్ణమయ్యేసరికి క్షణంలో ఆకాశమంతా మేఘములు కమ్ముకొని మెరుపులు-ఉరుములతో చిమ్మచీకటయ్యెను (13). గాలి వీచుచుండెను. వానరాళ్లతో కూడిన వర్షము అతిభీకరముగా కురియసాగెను. వెడలుచున్న ఆ బోయవాడు బాగా అలసిపోయెను. ఇంటిత్రోవ తెల్యకుండెను(14).

మూ॥ జలం స్థలం గర్తమథో పన్థాన మథవా దిశః,
న బుబోధ తదా పాపః శ్రాన్తః శరణమప్యథ॥ ॥15॥

క్వ గచ్ఛామి క్వతిష్ఠేయం కిం కరోమీత్య చిన్తయత్,
సర్వేషాం ప్రాణినాం ప్రాణా నాహర్తాహం యథాన్తకః॥ ॥16॥

తా॥ నీరేదో, స్థలమేదో, గుంతలేవో, మార్గమేదో ఏ దిక్కు ఏదో ఆ పాపి తెలుసుకొనలేకుండెను. బాగా అలసిన వాడు ఎక్కడ తలదాచుకొనవలెనో కూడ తోచనివాడయ్యెను (15). ఎక్కడకు వెళ్లాలి. ఎక్కడ ఉండాలి? ఏమి చేయాలి? అని అతడు చింతించెను. యమునివలె ప్రాణులన్నింటి ప్రాణములను నేను హరిస్తాను (16).

మూ॥ మమా ప్యన్తకరం భూతం సంప్రాప్తం చాశ్మవర్షణమ్,
త్రాతారం నైవ పశ్యామి శిలాం వా వృక్షమన్తికే॥ ॥17॥

ఏవం బహువిధం వ్యాధో విచిన్త్యా పశ్య దన్తికే,
వనే వనస్పతి మివ నక్షాత్రాణాం యథాత్రిజమ్॥ ॥18॥

మృగాణం చ యథా సింహ మాశ్రమాణాం గృహాధిపమ్,
ఇంద్రియాణాం మన ఇవ త్రాతారం ప్రాణినాం నగమ్॥ ॥19॥

శ్రేష్ఠం విటపినం శుభ్రం శాఖా పల్లవ మణ్డితమ్,
తమాశ్రిత్యోపవిష్ఠోఽభూ త్క్షిన్న వాసా స లుబ్ధకః॥ ॥20॥

తా॥ కాగా అట్టి నన్ను కూడా అంతము చేయు ఈ రాళ్ల వాన దాపురించినది. దీనిని నుండి నన్ను రక్షించు ఓ పెద్ద శిల కాని, వృక్షము కాని దరిదాపుల్లో అగుపడటంలేదు (17). ఆ వ్యాధుడు ఇలా నానారకముల ఆలోచించినవాడై దాపున ఒక విశాలమైన చక్కని వృక్షమును కనెను. ఆ చెట్టు వనమందున వనస్పతివలె, నక్షత్రములలో చంద్రునివలె (18), మృగములలో సింహమువలె, ఆశ్రమములలో గృహస్థువలె, ఇంద్రియములలో మనస్సువలె నుండెను. ప్రాణులను రక్షించెడు శక్తి గలది ఆ చెట్టు (19). అట్టి శ్రేష్ఠమైనట్టి, కొమ్మలతో రెమ్మలతోను నున్న శుభ్రమైన చెట్టును ఆ బోయవాడు చూచెను. తడిసిన వస్త్రములు గల ఆ బోయ అట్టి చెట్టును ఆశ్రయించి అక్కడ కూర్చొనెను (20).

మూ॥ స్మరన్భార్యా మపత్యాని జీవేయు రథవా నవా,
ఏతస్మిన్నంతరే తత్ర చాస్తం ప్రాప్తోదివాకరః॥ ॥21॥

తా॥ ఆ వ్యాధుడు తన భార్యా పిల్లలను స్మరించుచు ఈ వర్షమునకు వారు బ్రతికి యున్నారో లేదో యని దుఃఖించెను. అంతలో అక్కడ సూర్యుడస్తమించెను (21).

మూ॥ తమేవ నగ మాశ్రిత్య కపోతో భార్యయా సహ,
పుత్ర పౌత్రైః పరివృతో హ్యధ్యాసే తన్నగోత్తమే॥ ॥22॥

తా॥ తాను ఆశ్రయించిన చెట్టు నాశ్రయించి ఒక కపోతము (పావురము) పుత్రులతో పౌత్రులతోను ఆ వృక్షముపై నివసించి యుండెను (22).

మూ॥ సుఖేన నిర్భయో భూత్వా సుతృప్తః ప్రీత ఏవ చ,
బహవో వత్సరా యాతా వసతస్తస్య పక్షిణః॥ ॥23॥

పతివ్రతా తస్యభార్యా సుప్రీతా తేన చైవ హి,
కోటరే తన్నగే శ్రేష్ఠే జలవాయ్వగ్నివర్జితే॥ ॥24॥

భార్యాపుత్రైః పరివృతః సర్వదాఽఽస్తే కపోతకః,
తస్మిన్దినే దైవవశా త్కపోతశ్చ కపోతకీ॥ ॥25॥

భక్ష్యార్థం తు ఉభౌ యాతౌ కపోతో నగమభ్యగాత్,
సాఽపి దైవవశాత్పుత్ర పఞ్జరస్థైవ వర్తతే॥ ॥26॥

తా॥ ఆ చెట్టుపై నివసించెడు కపోతమునకు అనేక సంవత్సరములు సుఖముగా, నిర్భయముగ, తృప్తిగ, సంతోషముగ గడచినవి (23). పతివ్రతయైన ఆ కపోతపుకాంతయు జల-వాయు-అగ్ని బాధలు దరిజేరని శ్రేష్ఠమైన చెట్టు తొర్రలో సంతోషముగ అతని (ఆ పావురము)తో పాటు నివసించెడిది (24). ఆ కపోతము భార్యాపుత్రులతో కూడి ఎల్లప్పుడును ఆ చెట్టుపైన నివసించెడిది. ఆ రోజు దైవ వశమున ఆడ-మగ పావురములు రెండును ఆహారాన్వేషణకై వెడలినవి. మగపావురము తిరిగి చెట్టును చేరినది. నాయనా! దైవవశమున ఆడపావురము ఆ పంజరమున చిక్కియుండెను (25, 26).

మూ॥ గృహీతా లుబ్ధకేనాథ జీవమానేన వర్తతే,
కపోతకో ప్యపత్యాని మాతృహీనాన్యుదీక్ష్య చ॥ ॥27॥

తా॥ అనంతరము ఆ బోయచే పట్టుకొనబడి ప్రాణములతో నుండెను. ఆ మగపావురము మాతృహీనలైన తమ సంతానమును కరుణాపూర్ణముగ వీక్షించెను (27).

మూ॥ వర్షం చ భీషణం ప్రాప్తం అస్తం యాతో దివాకరః,
స్వకోటరం తయా హీనం ఆలోక్య విలలాప సః॥ ॥28॥

తాం బద్ధాం పఞ్జరస్థాం వా న బుబోధ కపోతరాట్,
అన్వారేభే కపోతోవై ప్రియాయా గుణకీర్తనమ్॥ ॥29॥

తా॥ భీషణమైన వర్షము కురియుచున్నది. సూర్యుడస్తమించెను. బార్యా విహీనమైన తన కోటరమును చూచి ఆ మగపావురము విలపించెను (28). తన భార్య బంధింపబడినదని గాని, పంజరమందున్నదనిగాని ఆ కపోతరాజు ఎరుంగకుండెను. కపోతము తన ప్రియురాలి గుణకీర్తనము గావించ ఆరంభించెను (29).

మూ॥ నాద్యాప్యాయాతి కల్యాణీ మమ హర్షవివర్ధనీ,
మమ ధర్మస్య జననీ మమ దేహస్య చేశ్వరీ॥ ॥30॥

ధర్మార్థకామమోక్షాణాం సైవ నిత్యం సహాయినీ,
తుష్టే హసన్తీ రుష్టేచ మమ దుఃఖప్రమార్జనీ॥ ॥31॥

సఖీ మన్త్రేషు సా నిత్యం మమ వాక్యరతా సదా,
నాద్యా ప్యాయాతి కల్యాణీ సంప్రయాతేఽపి భాస్కరే॥ ॥32॥

తా॥ నా హర్షమును పెంచెడు కల్యాణి ఇప్పటికిని రాలేదు. నా ధర్మమునకు జననీ, నా దేహమునకు అధినాయకి (30). ధర్మార్థ-కామ-మోక్షములలో ఆమెయే నిత్యము నాకు సహాయురాలు. నేను సంతోషించిన ఆనందించునది, నేను దుఃఖించిన దుఃఖమును తొలగించునది (31). ఆలోచనలలో సఖురాలు, ఎప్పుడును నేను చెప్పినట్లు నడచుకొనునది. సూర్యుడస్తమించినను నా సుమంగళి ఇంకను రావటములేదు (32).

మూ॥ న జానాతి వ్రతం మన్త్రం దైవం ధర్మార్థ మేవ చ,
పతివ్రతా పతిప్రాణా పతిమంత్రా పతిప్రియా॥ ॥33॥

నాద్యాప్యాయాతి కల్యాణీ కిం కరోమి క్వయామి వా,
కిం మే గృహం కాననం చ తయా హీనం హి దృశ్యతే॥ ॥34॥

తయా యుక్తం శ్రియా యుక్తం భీషణం వాపి శోభనమ్,
నాద్యా ప్యాయాతి మే కాన్తా యయా గృహముదీరితమ్॥ ॥35॥

తా॥ ఆమెకు వ్రతము, మంత్రము, దైవము, ధర్మార్థములు ఏదియు తెలియదు. ఆమెకు పతియే వ్రతము. పతియే ప్రాణము, పతియే మంత్రము, పతియే ప్రియము (33). ఆ సుమంగళి ఇంకను రావటం లేదు ఏమిచేయుదును? ఎక్కడికి పోదును? ఆమె లేని ఇల్లుగాని కాననము గాని నాకెందుకు అంతయు శూన్యముగా అగుపడుచున్నది (34). ఆమెతో కూడియున్న ఇల్లుగాని అడవిగాని లక్ష్మీయుక్తమే. భీషణమైనను శోభనమే యగును. గృహిణియే గృహమని చెప్పెదరుగదా, అట్టి నాకాన్త ఇప్పటికిని రావటంలేదు (35).

మూ॥ వినానయా న జీవిష్యే త్యజే ప్రియాం తనుమ్,
కింకుర్వన్తు త్యపత్యాని లుప్తధర్మస్త్వహం పునః॥ ॥36॥

ఏవం విలపతస్తస్య భర్తు ర్వాక్యం నిశమ్య సా,
పఞ్జరస్థైవ సా వాక్యం భర్తార మిదమబ్రవీత్॥ ॥37॥

తా॥ ఈమె లెకుండగ బ్రదుకజాలను ప్రియమైన శరీరమునైనను వీడగలను. నేను పిల్లలను పెంచవలసిన నా ధర్మము నుండి తప్పుకొనుచున్నాను. పిల్లలు ఏమి చేయుదురో? (36). ఇట్లు విలపించెడు భర్తయొక్క మాటలు విని ఆ కపోతి పంజరంలో నుండియే భర్తను గూర్చి ఇట్లు మాటలాడినది (37).

కపోత్యువాచ :-

మూ॥ అత్రాహ మస్మి బద్ధైవ వివశాస్మి ఖగోత్తమ,
ఆనీతాఽహం లుబ్ధకేన బద్ధా పాశై ర్మహామతే॥ ॥38॥

ధన్యా స్మ్యనుగృహీతాస్మి పతి ర్వక్తి గుణా న్మమ,
సతో వా ప్యసతో వాపి కృతార్థాహం న సంశయః॥ ॥39॥

తుష్టే భర్తరి నారీణాం తుష్టాః స్యుః సర్వదేవతాః,
విపర్యయే తు నారీణా మవశ్యం నాశ మాప్నుయాత్॥ ॥40॥

తా॥ ఓయీ ఖగోత్తమా! నీనిక్కడ బద్దురాలనై పరాధీనగా నున్నాను. మహామతీ! పాశములచే కట్టి లుబ్ధకుడు నన్ను ఇక్కడికి తెచ్చాడు (38). భర్త నా గుణములను చెప్పుచున్నాడు. నేను ధన్యురాలను. అనుగ్రహించబడినాను.

ఇక నేనున్నను లేకున్నను నేను కృతార్థురాలను. సంశయములేదు (39). భర్త స్త్రీల విషయమున సంతోషించిన, దేవతలందరు సంతోషింతురు. ఇందుకు విరుద్ధమైనచో స్త్రీలకు నాశము కలుగును (40).

మూ॥ త్వం దైవం త్వం ప్రభుర్మహ్యం త్వం సుహృత్త్వం పరాయణమ్,
త్వం వ్రతం త్వం పరంబ్రహ్మ స్వర్గో మోక్షః స్త్వమేవ చ॥ ॥41॥

త్వ త్ప్రసాదాచ్చ భుక్తా హి భోగాశ్చ వివిధామయా॥ ॥42॥

అలం ఖేదేన మజ్జేన ధర్మే బుద్ధిం కురు స్థిరామ్॥ ॥43॥

తా॥ నాకు నీవే దైవము, నీవే ప్రభువు, నీవే మిత్రుడవు, నీవు నాకు ఏకమాత్ర రక్షకుడవు, నీవే వ్రతము నీవే పరంబ్రహ్మ, నాకు స్వర్గము, మోక్షమూ నీవే (41). ఓయీ కల్యాణా! నీవు విచారించవద్దు. బుద్ధిని ధర్మమునందు స్థిరపరచుము. నీ అనుగ్రహముననేకదా వివిధ భోగములను నేను అనుభవించితిని (42). దుఃఖమగ్నుడవగుట చాలు. బుద్ధిని ధర్మమునందు స్థిరముగ లగ్నము చేయుము (43). అని కపోతి తన భర్తయైన కపోతముతో చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా ప్రియావాక్య ముత్తతార నగోత్తమాత్,
యత్ర సా పఞ్జరస్థా తు కపోతీ వర్తతే త్వర(ద్రుత)మ్॥ ॥44॥

తామాగత్య ప్రియాం దృష్ట్వా మృత వచ్చాపి లుబ్ధకమ్,
మోక్షయామీతి తామాహ నిశ్చేష్టో లుబ్ధకోఽధునా॥ ॥45॥

మా ముఞ్చస్వ మహాభాగ జ్ఞాత్వా సంబన్ధమస్థిరమ్,
లుబ్ధానాం ఖేచరా హ్యన్నం జీవో జీవస్య చాశనమ్॥ ॥46॥

తా॥ ఇంతవరకు ప్రియమైన భార్య చెప్పిన మాటలు వినిన కపోతము పంజరమున ఆడ కపోతము ఉన్నచోటికి చెట్టుపైనుండి శీఘ్రముగ దిగెను (44). అక్కడకు వచ్చి తన ప్రియమైన భార్యను, చచ్చినట్లు పడియున్న బోయవానిని చూచి "ఇప్పుడు లుబ్ధకుడు నిశ్చేష్టుడై యున్నాడు. నిన్నువిడిచి పుచ్చగలను" అని ఆడపావురమును గూర్చి కపోతము చెప్పెను (45). అప్పుడా ఆడుపావురము "ఓ మహాభాగ విడిపించవద్దు. మన భార్యాభర్తల సంబంధము అస్థిరమైనది. లుబ్ధులకు పక్షులు ఆహారము. ఒక ప్రాణి మరొక ప్రాణికి భోజనమగును". అని తన భర్తయగు కపోతమునకు చెప్పుచు (46) -

మూ॥ నాపరాధం స్మరామ్యస్య దర్మబుద్ధిం స్థిరాం కురు,
గురురగ్ని ర్ద్విజాతీనాం వర్ణానాం బ్రాహ్మణో గురుః॥ (47)

పతిరేవ గురుః స్త్రీణాం సర్వస్యాభ్యాగతో గురుః,
అభ్యాగత మనుప్రాప్తం వచనైః స్తోషయన్తి యే॥ (48)

తేషాం వాగీశ్వరీదేవీ తృప్తా భవతి నిశ్చితమ్,
తస్యాన్నస్య ప్రదానేన శక్రస్తృప్తి మవాప్నుయాత్॥ (49)

పితరః పాదశౌచేన అన్నాద్యేన ప్రజాపతిః,
తస్యోపచారా ద్వైలక్ష్మీ ర్విష్ణునా ప్రీతి మాప్నుయాత్॥ (50)

తా॥ ఆ వ్యాధుని అపరాధమేమియు ఇందు నాకు అగుపడుటలేదు నీలో ధర్మబుద్ధిని స్థిరపరచుకొమ్ము. బ్రాహ్మణులకు అగ్ని దైవము, స్త్రీలకు పతియే గురువు. గురువు (పూజ్యుడు) ఎవరైతే చేరవచ్చిన అతిథిని ప్రియవాక్యములచే పూజింతురో వర్ణములకు (బ్రహ్మ-క్షత్రియ-వైశ్య-శూద్ర) బ్రాహ్మణుడు పూజ్యుడు (47). స్త్రీలకు పతియే పూజ్యుడు ఎల్లరకు అభ్యాగతుడు (48). వారి యెడ వాగీశ్వరియైన సరస్వతి నిశ్చయముగా ప్రసన్నురాలగును. అభ్యాగతునకు అన్నాదానము చేసిన ఇంద్రుడు తృప్తిని పొందును (49). అతనికి పాదములు కడిగిన పితరులు సంతోషింతురురు. అన్నాదుల భుజింపచేయుట ద్వారా ప్రజాపతి తృప్తుడగును. అతనికి ఉపచారములు చేయుటచే లక్ష్మీనారాయణులు సంతోషింతురు (50).

మూ॥ శయనే సర్వదేవాస్తు తస్మాత్ పూజ్యతమోఽతిథి,
అభ్యాగత మనుశ్రాన్తం సూర్యోధం గృహమాగతం,
తం విద్యాద్దేవరూపేణ సర్వక్రతు ఫలో హ్యసౌ॥ ॥51॥

తా॥ అతిథికి శయనమున ఉపచారములొనర్చిన సర్వదేవతలు ప్రసన్నులగుదురు. అందువలన అతిథి పూజ్యులలో ముఖ్యుడు. అలసి, ఎండలో సొలసి వచ్చిన ఆ అతిథిని దేవుని రూపముగ తెలుసుకొనవలెను. అతని సేవ సర్వక్రతువులు గావించిన ఫలము నొసగును గదా (51).

మూ॥ అభ్యాగతం శ్రాన్త మను వ్రజన్తి దేవాశ్చ సర్వే పితరోఽగ్నయశ్చ,
తస్మిన్ హి తృప్తే ముదమాప్నువన్తి గతే నిరాశేఽపి చ తే నిరాశాః॥ ॥53॥

ఉపకారోఽపకారశ్చ ప్రవరావితి సంమతౌ,
ఉపకారిషు సర్వోఽపి కరోత్యుపకృతిం పునః॥ ॥54॥

అపకారిషు యః సాధుః పుణ్యభాక్స ఉదాహృతః॥ ॥55॥

తా॥ అలసిన అతిథిని దేవతలు, పితరులు, అగ్నులు అందరు అనుసరించి యుందురు. అతిథి సంతృప్తుడైన వారందరు సంతోషింతురు. నిరాశ చెంది వెడలిపోయిన వారందరును నిరాశపాలగుదురు (52). కాన ఓ కాన్తా! నీవు దుఃఖమును వీడి సర్వాత్ముడవుగా శాన్తిని పొందుము. శుభమున బుద్ధిని నిల్పి ధర్మకృత్యము నాచరించుము (53). ఉపకారాపకారములు రెండును శ్రేష్ఠములేయని తలంచబడుచున్నవి. ఉపకారికి అందరు ప్రత్యుపకారము చేతురు. అపకారికి ఉపకారము చేయువాడే సజ్జనుడు, పుణ్యాత్ముడని చెప్పబడుచున్నాడు. (55).

కపోత ఉవాచ :-

మూ॥ అవయోరనురూపం చ త్వయోక్తం సాధు మన్య(సే)తే,
కింతు వక్తవ్య మప్యస్తి తచ్ఛ్రుణుష్వ వరాననే॥ ॥56॥

సహస్రం భరతే కశ్చి చ్ఛత మన్యో దశాపరః,
ఆత్మానం చ సుఖే నాన్యో వయం కష్టోదరంభరాః॥ ॥57॥

గర్తధాన్యధనాః కేచి త్కుశూలధనినోఽపరే,
ఘటక్షిప్తధనాః కేచి చ్చఞ్చక్షిప్త ధనావయమ్॥ ॥58॥

పూజయామి కథం శ్రాన్త మభ్యాగత మిమంశుభే॥ ॥59॥

తా॥ కపోతము కపోతి (అడుపావురము)తో చెప్పెను. "ఓ వరాననా! నీవు చెప్పినది మనకు తగినదే. అది మంచిదనియే తలంతును. కాని నేను చెప్పవలసినదియు కలదు. దానిని వినుము (56). ఒకడు వేయిమందిని పోషించును, మరొకడు వందమందిని పోషించును. వేరొకడు పదిమందిని భరించును. ఇంకొకడు తనను మాత్రమే సుఖముగా పాలించుకొనును. కాని మనము కష్టముగా పొట్టనింపుకొనువారముగదా (57). కొందరు గరిసెలలో ధాన్యమును నిలువ చేసుకొందురు, మరికొందరు గుమ్ములలో ధాన్యమును నిల్వ ఉంచుకొను ధనవంతులు, మరియును కొందరు కడవలలో ధనమును భూమిలో పాతిపెట్టి నిల్వ యుంచుకొందురు. మనము చఞ్చపుటములందుండు ధనము గలవారము. ఓ సుమంగళీ! అట్టి నేను అలసి వచ్చిన ఈ అతిథిని ఎట్లు పూజింతును? అని మగపావురము తన భార్యతో అనెను (58, 59).

కపోత్యువాచ :-

మూ॥ అగ్నిరాపః శుభా వాణీ తృణకాష్టాదికం చ యత్,
ఏతదప్యర్థినే దేయం శీతార్తో లుబ్ధక స్త్వయమ్॥ ॥60॥

తా॥ బదులుగా ఆడపావురమిట్లు చెప్పెను - నిప్పు, నీరు, మంచిమాట, గడ్డి, కట్టెలు మొదలైన వానిలో ఏదైన అర్థికి ఇవ్వతగును. ఈ వ్యాధుడు శీతపీడితుడై యున్నాడు (60).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా ప్రియావాక్యం వృక్షమారుహ్య పక్షిరాట్,
ఆలోకయామాస తదా వహ్నిం దూరం దదర్శ హ॥ ॥61॥

స తు గత్వా వహ్నిదేశం చఞ్చునోల్ముక మహరత్,
పురోఽగ్నిం జ్వాలయామాస లుబ్ధకస్య కపోతకః॥ ॥62॥

శుష్కకాష్టాని పర్ణాని తృణాని చ పునః పునః,
అగ్నౌ నిక్షేపయామాస నిశీథే స కపోతరాట్॥ ॥63॥

తమగ్నిం జ్వాలితం దృష్ట్వా లుబ్ధకః శీతదుఃఖితః,
అవశాని స్వాఙ్గకాని ప్రతాప్య సుఖమాప్తవాన్॥ ॥64॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - పక్షిరాజగు ఆ కపోతము తన భార్య యొక్క మాటలు వినినదై చెట్టునెక్కి పరికించి దూరమున వహ్నిని చూచెను (61). అనంతర మా కపోతము నిప్పు అగుపడిన అచ్చోటికి వెళ్లి ముక్కుపుటముతో నిప్పు కొరివిని తెచ్చెను. ఆ వ్యాధుని ముందుంచి అగ్నిని జ్వలింపచేసెను. ఎండిన పుల్లలను, ఆకులను, గడ్డిపోచలను, ఒక్కొక్కటిగా మళ్లీమళ్లీ తెచ్చి ఆ కపోతరాజు అగ్నిలోవేసి ఆ అర్ధరాత్రి అగ్నిని మండింపచేసెను (62, 63). చలిచే పీడింపబడుచున్న వ్యాధుడు జ్వలింపబడిన అగ్నిని చూసి తన వశము తప్పియున్న అంగములను కాచుకొని సుఖమును పొందెను (64).

మూ॥ క్షుథాగ్నినా దహ్యమానం వ్యాధం దృష్ట్వా కపోతకీ,
మా ముఞ్చస్వ మహాభాగ ఇతి భర్తార మబ్రవీత్॥ ॥65॥

స్వశరీరేణ దుఃఖార్తం లుబ్ధకం ప్రీణయామి తమ్,
ఇష్టాతిథీనాం యే లోకాస్తాం స్త్వం ప్రాప్నుహి సువ్రత॥ ॥66॥

తా॥ ఆకలి యనెడు అగ్నిచే దహించబడు ఆ వ్యాధుని చూచి ఆడపావురము భర్తతో "ఓ మహానుభావా! నను విడువవలదు నా శరీరముతో దుఃఖపీడితుడైన ఆ వ్యాధుని సంతోషపరతును. ఓ సువ్రతా! అతిథిని తృప్తిపరచినవారికి కలిగెడు పుణ్యలోకములను నీవు పొందుము" అని చెప్పెను (65, 66).

కపోత ఉవాచ :-

మూ॥ మయి తిష్ఠతి నైవాయం తవ ధర్మో విధీయతే,
ఇష్టాతిథి ర్భవామీహ అనుజానీహి మాం శుభే॥ ॥67॥

తా॥ నేనుండగ ఇది నీ ధర్మముగాదు. నేనే అతిథ్యము నొసగెదను. ఓ శుభురాలా! నా కనుమతినిమ్ము. అని కపోతము తన భార్యతో అనెను (67).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వాగ్నిం త్రిరావర్త్య స్మరన్దేవం చతుర్ముఖమ్,
విశ్వాత్మకం మహావిష్ణుం శరణ్యం భక్తవత్సలమ్॥ ॥68॥

యథాసుఖం జుషస్వేతి వదన్నగ్నిం తథావిశత్,
తం దృష్ట్వాగ్నౌ క్షిప్తజీవం లుబ్ధకో వాక్య మబ్రవీత్॥ ॥69॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇట్లు చెప్పి చతుర్ముఖుని స్మరించుచు అగ్నికి ముమ్మారు ప్రదక్షిణముచేసి విశ్వాత్మకుడు, శరణ్యుడు, భక్తవత్సలుడును ఐన మహావిష్ణువును మననము చేయుచు 'తృప్తిగా భుజించుమ"ని ఆ లుబ్ధునకు చెప్పి మగ పావురము అగ్నిలో ప్రవేశించెను. అప్పుడు అగ్నిలో దుమికిన పావురమును చూసి లుబ్ధకుడు ఇట్లనెను (68, 69).

లుబ్ధక ఉవాచ :-

మూ॥ ఆహా! మానుష దేహస్య ధిగ్జీవిత మిదం మమ,
యదిదం పక్షిరాజేన మదర్థే సాహసం కృతమ్॥ ॥70॥

తా॥ లబ్ధకుడిట్లనెను - "ఆహా! మానుషదేహముతో నున్న నా జీవితము నింద్యము. ఎందులకనగా, ఈ పక్షిరాజుచే నాకొరకు ఇట్టి సాహసం చేయబడిందికదా" (70).

బ్రహోవాచ :-

మూ॥ ఏవం వదన్తం తం లుబ్ధం పక్షిణీ వాక్యమబ్రవీత్॥ ॥71॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు మాట్లాడెడు ఆ బోయ (వ్యాధుని)తో ఆ ఆడపావురము ఇట్లు పలికెను (71).

కపోత్యువాచ :-

మూ॥ మాం త్వం ముఞ్చ మహాభాగ దూరం యాత్యేష మే పతిః॥ ॥72॥

తా॥ ఆ ఆడపావురమిట్లనెను - "ఓ మహారాజా! ఈ నా పతి దూరముగా వెళ్లుచున్నాడు. నీవు నన్ను వదిలిపెట్టుము(72).

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్యాస్తు ద్వచనం శ్రుత్వా పఞ్జరస్థాం కపోతకీమ్,
లుబ్ధకో మోచయా మాస తరసా భీతవత్తదా॥ ॥73॥

సాపి ప్రదక్షిణం కృత్వా పతి మగ్నిం తదా జగౌ॥ ॥74॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ వ్యాధుడు ఆ ఆడపావురపు మాటలు విని భయపడినవాడువోలె శీఘ్రముగ పంజరములో నున్న పావురమును విడచిపుచ్చెను. ఆ ఆడపావురము పతికి అగ్నికి ప్రదక్షణము చేసి తనుకూడ అగ్నిని దూకెను (73, 74).

కపోత్యువాచ :-

మూ॥ స్త్రీణా మయం పరోధర్మో యద్భర్తురనువేశనమ్,
వేదే చ విహితో మార్గః సర్వలోకేషు పూజితః॥ ॥75॥

వ్యాలగ్రాహీ యథావ్యాలం బిలాదుద్ధరతే బలాత్,
ఏవం త్వనుగతా నారీ సహభర్త్రా దివం వ్రజేత్॥ ॥76॥

తిస్రః కోట్యర్ధకోటీ చ యాసిని రోమాణి మానుషే,
తావత్కాలం వసేత్స్వర్గే భర్తారం యా నుగచ్ఛతి॥ ॥77॥

తా॥ అప్పుడా ఆడపావురమిట్లు చెప్పెను - భర్తతో సహగమనము చేయుట స్త్రీలకు శ్రేష్ఠమైన ధర్మము, వేదమున ఈ మార్గము విహితమై సకల లోకములలో ఆదరించబడుచున్నది (75). పాములు పట్టువాడు ఎట్లు పుట్ట నుండి పామును బలాత్కారముగ పైకి తీయునో, అట్లే భర్తృ సహగమనమును చేసిన స్త్రీ భర్తతో సహా స్వర్గమును పొందును (76). భర్తను అనుసరించి మరణించిన స్త్రీ మానవ శరీరమున ఎన్ని రోమములుండునో అన్ని సంవత్సరముల కాలము అనగా నాల్గు లక్షల యాబదివేల సంవత్సరములు స్వర్గమున నివసించునుగాక (77).

మూ॥ నమస్కృత్వా భువం దేవాన్గఙ్గాం చాపి వనస్పతీన్,
ఆశ్వాస్య తాన్యపత్యాని లుబ్ధకం వాక్యమబ్రవీత్॥ ॥78॥

త్వత్ప్రసాదా న్మహాభాగ! ఉపపన్నం మమేదృశమ్,
అపత్యానాం క్షమస్వేహ భర్త్రా యామి త్రివిష్టపమ్॥ ॥79॥

తా॥ అని పలికి, భూమిని, దేవతలను, గంగను, వృక్షములను కూడ నమస్కరించి తన పిల్లలను ఓదార్చి వ్యాధునితో నిట్లనెను (78). ఓ మహానుభావా! నీ అనుగ్రహమున నాకిట్టి అవకాశము లభించినది. నేను భర్తతోడ స్వర్గమునకు వెళ్లుచున్నాను. మా పిల్లలపై దయతలచుము. వారిని క్షమించుము (79).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా పక్షిణీ సాధ్వీ ప్రవివేశ హుతాశనమ్,
ప్రవిష్టాయాం హుతవహే జయశబ్దో న్యవర్తత॥ ॥80॥

గగనే సూర్య సంకాశం విమాన మతిశోభనమ్,
తదారూఢౌ సురనిభౌ దమ్పతీ దదృశే తతః॥ ॥81॥

హర్షేణ ప్రోచతు రుభౌ లుబ్ధకం విస్మయాన్వితమ్॥ ॥82॥

తా॥ బ్రహ్మ పలికెను - సాధ్వియైన ఆ ఆడపావురము ఇట్లు చెప్పి అగ్నిలో ప్రవేశించెను. ఆ పక్షి అగ్నిలో ప్రవేశించగనే జయజయ ధ్వనులు చెలరేగెను (80). అంతట గగనమున సూర్యుని వంటి కాంతితో మిక్కిలి అందమైన విమానము, అందు అధిష్ఠించిన దంపతులు సురులతో సదృశులై అగుపడుచుండిరి (81). ఆ దంపతులిరువురు ఆశ్చర్యముతో చూచుచున్న వ్యాధునితో ఆనందముతో ఇట్లు చెప్పిరి (82).

దంపతీ ఊచతుః :-
మూ॥ గచ్ఛావ స్త్రిదశస్థాన మా పృష్టోఽసి మహామతే,
ఆవయో స్స్వర్గ సోపాన మతిథిస్త్వం నమోఽస్తుతే॥ ॥83॥

తా॥ ఓ మహామతీ! స్వర్గస్థానమును గూర్చి వెళ్లుచున్నాము. నిన్ను సెలవడుగుచున్నాము. నీవు మాకు స్వర్గ సోపానరూపమైన అతిథివిగదా. నీకు నమస్కారము (83) అని దంపతులు చెప్పిరి.

బ్రహ్మోవాచ :-
మూ॥ విమానవర మారూఢౌ తౌదృష్ట్వా లుబ్ధకోఽపి సః
సధనుః పంరజం త్యక్త్వా కృతాఞ్జలిరభాషత॥ ॥84॥

తా॥ బ్రహ్మ ఆ సన్నివేశమునిట్లు చెప్పెను - విశిష్ఠమైన విమానమును ఎక్కిన ఆ కపోత దంపతులను చూచి ఆ వ్యాధుడు కూడ ధనుస్సును, పంజరమును కూడ వదిలిపెట్టి చేతులు జోడించి ఇట్లు పలికెను (84).

లుబ్ధక ఉవాచ :-
మూ॥ న త్యక్తవ్యో మహాభాగౌ దేయం కించిదజానతే,
అహమత్రాతిథి ర్మాన్యో నిష్కృతిం వక్తుమర్హథ॥ ॥85॥

తా॥ ఓ మహానుభావులారా! అజ్ఞానినైన నన్ను ఇట్లు వదలతగదు, ఈ అజ్ఞానికి కొంచెము జ్ఞానమును ఒసంగతగును. ఇప్పుడు నేను మీకు మాన్యుడనైన అతిథిని. నాకు నిష్కృతిని చెప్పతగినవారు (85).

దమ్పతీ ఊచతుః :-
మూ॥ గౌతమీం గచ్ఛ భద్రంతే తస్యాః పాపం నివేదయ,
తత్రైవాఽఽప్లవనా త్పక్షం సర్వపాపైర్విమోక్ష్యసే॥ ॥86॥

ముక్తపాపః పునస్తత్ర గఙ్గాయా మవగాహనే,
అశ్వమేధ ఫలం పుణ్యం ప్రాప్య పుణ్యో భవిష్యసి॥ ॥87॥

తా॥ దంపతులిట్లు చెప్పిరి - గౌతమీ నదికి వెళ్లుము. అమెకు నీ పాపమును చెప్పుకొనుము. నీకు శుభమగును.

ఆ నదియందు ఒక పక్షము వరకు స్నానము చేసిన సకల పాపముల నుండి ముక్తిని పొందెదవు. పాపమోక్షమును పొంది ఆ గంగానదిలో మరల స్నానమాచరించిన అశ్వమేధ యాగ ఫలమును, పుణ్యమును పొంది పుణ్యపురుషుడ వగుదువు **(86, 87)**

మూ॥ సరిద్వారాయాం గౌతమ్యాం బ్రహ్మ విష్ణ్వీశ సంభువి,
పున రాప్లవనాదేవ త్యక్త్వా దేహం మలీమసమ్॥ ॥88॥

విమానవర మారూఢః స్వర్గం గన్తా స్యసంశయమ్॥ ॥89॥

తా॥ బ్రహ్మ-విష్ణు-ఈశుల ద్వారా ప్రకటితమైన సరిత్‌శ్రేష్ఠయగు గౌతమీ నదిలో మరల స్నానమాచరించుటవలననే మలీమసమైన ఈ శరీరమును వీడి **(88)** శ్రేష్ఠమైన విమానము నధిరోహించి తప్పక స్వర్గమునకు వెడలగలవు**(89).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా వచనం తాభ్యాం తథా చక్రే స లుబ్ధకః,
విమాన వరమారూఢో దివ్యరూపధరోఽభవత్॥ ॥90॥

దివ్యమాల్యాంబరధరః పూజ్యమానోఽప్సరో గణైః,
కపోతశ్చ కపోతీ చ తృతీయో లుబ్ధక స్తథా॥
గఙ్గాయాశ్చ ప్రభావేణ సర్వేవై దివ మాక్రమన్॥ ॥91॥

తా॥ ఆ విషయమును బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ కపోత దంపతుల నుండి ఆ మాటలు విని ఆ లుబ్ధకుడు అట్లే చేసెను. అనంతరము దివ్యరూపమును దాల్చి దివ్యామాల్యాంబరములను ధరించి శ్రేష్ఠమైన విమానమును అధిరోహించి అప్సరోగణములచే పూజింపబడెను. ఇట్లు ఆ మగ ఆడ పావురములు రెండు, అట్లే మూడవవాడు ఆ వ్యాధుడు అందరు గంగా ప్రభావము వల్లనే స్వర్గము చేరుకొనిరి **(90, 91).**

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం కాపోత మితి విశ్రుతమ్,
తత్ర స్నానం చ దానం చ పితృపూజనమేవ చ” ॥92॥

జప యజ్ఞాదికం కర్మ తదానన్త్యాయ కల్పతే॥ ॥93॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కపోతతీర్థ వర్ణనంనామ శీతితమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకాదశోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము కపోత తీర్థమని ప్రసిద్ధమైనది. అందు స్నానము, దానము, పితృపూజనము (శ్రాద్ధాదికము), జపము, యజ్ఞము మొదలైనవి అనంతమైన ఫలము నిచ్చును **(92, 93).**

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
'కపోత తీర్థ వర్ణనమ'నెడి ఎనుబదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదకొండవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణే

అథైకాశీతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్వాదశోఽధ్యాయః

12. కుమార తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కార్తికేయం పరం తీర్థం కౌమార మితి విశ్రుతమ్,
యన్నామశ్రవణాదేవ కులవాన్ రూపవాన్ భవేత్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - కార్తికేయమను నొక ఉత్తమ తీర్థము కలదు. అది కుమార తీర్థమని ప్రసిద్ధము. దానిపేరు వినినంతనే మానవుడు కులవంతుడు, రూపవంతుడు నగును (1).

మూ॥ నిహతే తారకే దైత్యే స్వస్థే జాతే త్రివిష్టపే,
కార్తికేయం సుతం జ్యేష్ఠం ప్రీత్యా ప్రోవాచ పార్వతీ॥ ॥2॥

యథాసుఖం భుఙ్క్ష్వ భోగాం స్త్రైలోక్యే మనసః ప్రియాన్,
మమాజ్ఞయా ప్రీతమనాః పితుశ్చైవ ప్రసాదతః॥ ॥3॥

తా॥ తారకాసురుడు సంహరించబడగ, స్వర్గము స్వాస్థ్యమును పొందినదగుచుండగ పార్వతీదేవి ప్రీతితో జ్యేష్ఠ పుత్రుడగు కుమారస్వామితో ఇట్లు చెప్పెను (2). నీ తండ్రి అనుగ్రహమువలన, నా ఆదేశానుసారము ముల్లోకములందు సంతోషముతో నీ మనస్సుకు నచ్చిన భోగముల ననుభవించుము (3).

మూ॥ ఏవ ముక్త స్సవైమాత్రా విశాఖో దేవతాస్త్రియః,
యథాసుఖం బలాద్రేమే దేవ పత్న్యోపి రేమిరే॥ ॥4॥

తతః సంభుజ్య మానాసు దేవపత్నీషు నారద!ః,
నాశక్నువన్ వారయితుం కార్తికేయం దివౌకసః॥ ॥5॥

తతో నివేదయామాసుః పార్వత్యై పుత్రకర్మ తత్,
అసకృద్వార్యమాణోఽపి మూత్రా దేవైః స శక్తిధృక్॥ ॥6॥

నైవాసావకరో ద్వాక్యం స్త్రీష్వాసక్తస్తు షణ్ముఖః,
అభిశాపభయా ద్భీతా పార్వతీ పర్యచిన్తయత్॥ ॥7॥

తా॥ తల్లిచే ఇట్లు అనుమతించబడిన కార్తికేయుడు దేవతా స్త్రీలను, దేవ పత్నులను సుఖముగా బలాత్కారముతో రమించుచుండెను (4). ఓ నారదా! అప్పుడు ఆ కుమారుడు దేవపత్నులను అనుభవించుచుండ స్వర్గవాసులెవ్వరూ అతనిని వారించజాలకుండిరి (5). అనంతరము వారు కుమారుని ఆ పనిని గూర్చి పార్వతికి తెల్యజేసిరి. తల్లిచేత, సురుల చేతను అనేక మారులు వారించబడినప్పటికిని ఆ కుమారస్వామి స్త్రీల యందాసక్తుడైనవాడై వారి మాటలను పాటించకుండెను. పార్వతి సురుల శాపము కలుగునను భయముతో మిగుల విచారించెను (6, 7).

మూ॥ పుత్ర స్నేహోత్తథైవైషా దేవానాం కార్యసిద్ధయే,
దేవ పత్న్యశ్చిరం రక్ష్యా ఇతి మత్వా పునః పునః॥ ॥8॥

యస్యాం తు రమతే స్కందః పార్వతీ త్వపి తాదృశీ,
తద్రూప మాత్మనః కృత్వా వర్తయా మాస పార్వతీ॥ ॥9॥

తా॥ పుత్రస్నేహమువలన అతనిని నిరోధించజాలక, దేవతలు చెప్పిన కార్యమును నిర్వహింపనెంచి ఈ పార్వతీదేవి "దేవపత్నులు చిరకాలము రక్షించ దగినవారని" తలంచి మరల మరల ఆలోచించి స్కందుడు ఏ స్త్రీని చూసి మోహించిన పార్వతియు వారి రూపమును తాను పొంది తన రూపమును వారి కొసంగి యుండెడిది (8, 9).

మూ॥ ఇంద్రస్య వరుణస్యాపి భార్య మాహూయ షణ్ముఖః,
యావత్పశ్యతి తస్యాం తు మాతృరూపమపశ్యత॥ ॥10॥

తామపాస్య నమస్యాథ పునరన్యామథా హ్వయత్,
తస్యాం తు మాతృరూపం స ప్రేక్ష్య లజ్జాముపేయివాన్॥ ॥11॥

తా॥ షణ్ముఖుడు ఇంద్రుని భార్యను, వరుణుడి భార్యను పిలిచి చూచినవాడు కాగా వారియందు తల్లిరూపమును కనుగొనెను. వారిని వదలి నమస్కరించి మరియొక దేవపత్నిని పిలిచెను. ఆమెయందును తల్లిరూపమును చూచి ఆ స్కందుడు సిగ్గును పొందెను (10, 11).

మూ॥ ఏవం బహ్వీషు తద్రూపం దృష్ట్వా మాతృమయం జగత్,
ఇతి సంచిన్త్య గాఙ్గేయో వైరాగ్య మగమత్తదా॥ ॥12॥

స తు మాతృకృతం జ్ఞాత్వా ప్రవృత్తస్య నివర్తనమ్,
నివార్య శ్చేదహం భోగా త్కింతు పూర్వం ప్రవర్తితః॥ ॥13॥

తస్మా న్మాతృకృతం సర్వం మమహాస్యాస్పదం త్వితి,
లజ్జయా పరయా యుక్తో గౌతమీ మగమత్తదా॥ ॥14॥

తా॥ ఇట్లు అనేక స్త్రీల యందును స్కందుడు పార్వతీ రూపమును చూసి జగత్తు మాతృమయమని అప్పుడు వైరాగ్యమును పొందెను (12). అదంతయు మాతృకృతమని తెలుసుకొని కామాసక్తుడైన తనను తన్నివర్తన మొనర్చుటకు తల్లి గావించిన పనియని యెరింగి, నేను భోగముల నుండి నివారింపదగినవాడనైనచో మొదట నన్ను ఏల ప్రవర్తింపచేసినది? అందువలన మాతృకృతమంతయు తనకు హాస్యాస్పదమని తలచి మిక్కిలి లజ్జతో కూడినవాడై అప్పుడు గౌతమీ నది కేగెను (13, 14).

మూ॥ ఇయం చ మాతృరూపామే శృణోతు మమ భాషితమ్,
ఇతః స్త్రీనామధేయేయం యన్మమ మాతృసమం మతమ్॥ ॥15॥

తా॥ అచ్చటికి వెళ్లిన కుమారస్వామి "నా మాతృసమానురాలైన ఈ గౌతమి నా శపథమును వినుగాక" యని పల్కి "ఓ గౌతమీ! ఇప్పటి నుండి స్త్రీనామ ధేయముకల ఏదైనను నాకు తల్లితో సమానమైనదే యగును" అని చెప్పెను (15).

మూ॥ ఏవం జ్ఞాత్వా లోకనాథః పార్వత్యాసహ శంకరః,
పుత్రం నివారయామాస వృత్తమిత్య బ్రవీద్గురుః॥ 16॥

తతః సురపతిః ప్రీతః కిం దదామీతి చిన్తయన్,
కృతాఞ్జలిపుటః స్కందః పితరం పునరబ్రవీత్॥ ॥17॥

తా॥ పార్వతీదేవి సమేతుడైన లోకనాథుడగు శంకరుడు ఈ విధమైన కుమారుని మాటలను తెలుసుకొన్నవాడై పుత్రుని ఆలోచనను వారించెను. "జరిగినదేదో జరిగినది" యని గురువగు శంకరుడు చెప్పెను. అనంతరము ప్రసన్నుడైన శివుడు ఏమి ఈయవలెనని చింతించుచుండెను. అట్టియెడ కుమారుడు చేతులు జోడించినవాడై తండ్రితో మరల యిట్లనెను (16, 17) -

స్కంద ఉవాచ :-

మూ॥ సేనాపతిః సురపతిస్తవ పుత్రోఽహ మిత్యపి,
అలమేతేన దేవేశ! కిం వరైః సురపూజిత॥ ॥18॥

అథవా దాతుకామోఽసి లోకానాం హితకామ్యయా,
యాచేఽహం నాత్మనా దేవ! తదను జ్ఞాతుమర్హసి॥ ॥19॥

మహాపాతకినః కేచిద్ గురుదారాభిగామినః
అత్రాప్లవన మాత్రేణ ధౌతపాపా భవన్తు తే॥ ॥20॥

అప్నువన్తూత్తమాం జాతిం తిర్యఞ్చోఽపి సురేశ్వర!
కురూపో రూపసంపత్తి మత్రస్నానా దవాప్నుయాత్॥ ॥21॥

తా॥ కుమారస్వామి ఇట్లనెను - ఓ దేవేశా! సురపూజితా! నేను సురపతిని, సేనాపతిని. ఇంతేకాక నీ పుత్రుడను. ఇంతతో చాలును ఇంక వరములతో నేమిపని? (18) ఒకవేళ నీవు వరమీయ దలతువేని ఓ దేవా! లోకములకు హితము కావించగోరి నేను యాచించుచున్నాను. స్వార్థముకొరకు గాదు. దానికి అనుమతి నొసంగ తగుదువు (19). ఎవరేని మహాపాతకులు, గురుపత్నిని సంగమించినవారును ఉన్నచో వారు ఈ గౌతమీనదిలో స్నానము గావించినంత మాత్రముననే పాపప్రక్షాళన గావించబడినవారగుదురుగాక (20). ఓ సురపతీ జన్తువులు కూడ ఇందు స్నానమాచరించినంత మాత్రమున ఉత్తమ జన్మమును పొందుగాక. ఇందు స్నానమాచరించినచో కురూపులును రూపసంపదనొందుదురుగాక (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవమస్త్వితి తం శంభుః ప్రత్యనన్ద త్సుతేరితమ్,
తతః ప్రభృతి తత్తీర్థం కార్తికేయమితి శ్రుతమ్॥
తత్ర స్నానం చ దానం చ సర్వక్రతు ఫలప్రదమ్॥ ॥22॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కుమారతీర్థ వర్ణనంనామ ఏకాశీతి తమోఽధ్యాయః॥
గౌతమీమాహాత్మ్యే ద్వాదశోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ శంకరుడు "అట్లే అగుగాక" యని చెప్పినవాడై కుమారుని పలుకులను అభినందించెను. అప్పటి నుండి ఆ తీర్థము "కార్తికేయమ"ని ప్రసిద్ధిగాంచెను. అందు స్నానము, దానమున్నూ సర్వక్రతు ఫలప్రదమగును (22).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
'కుమార తీర్థ వర్ణనమ'నెడి ఎనుబది యొకటవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పన్నెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వ్యశీతితమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రయోదశోఽధ్యాయః

13. కృత్తికా తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ యత్ఖ్యాతం కృత్తికాతీర్థం కార్తికేయాదనన్తరమ్,
తస్య శ్రవణ మాత్రేణ సోమపానఫలం లభేత్॥ ॥1॥

పురా తారకనాశాయ భవరేతోఽపిబత్కవిః,
రేతో గర్భం కవిం దృష్ట్వా ఋషిపత్న్యోఽస్పృహన్మునే॥ ॥2॥

సప్తర్షీణాం ఋతుస్నాతా వర్జయిత్వా త్వరున్ధతీమ్,
తాసుగర్భః సమభవత్ షట్సుస్త్రీషు తదాగ్నితః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - కార్తికేయ తీర్థము తదుపరి కృత్తికా తీర్థము ప్రసిద్ధమై యున్నది. దాని పేరు వినిన మాత్రముననే సోమపానము వలన కలగు ఫలము లభించును (1). పూర్వము తారకాసుర వినాశమునకై (కవి) అగ్ని శివుని రేతస్సును త్రాగెను. రేతోగర్భుడైన అగ్నిని చూచి ఋషిపత్నులు మనస్సున స్పృహకలవారైరి. ఓ మునే! ఆ సమయమున ఋషిపత్నులలో ఋతుస్నాతయైనవారు అరుంధతిని వదిలి మిగిలిన ఆరుగురు ఋషి పత్నులయందు అగ్నివలన అప్పుడు గర్భము కలిగెను (2, 3)

మూ॥ తస్య మానాస్తు శోభిష్మా(?) ఋతుస్నాతాస్తు తా మునే,
కిం కుర్మః క్వను గచ్ఛామః కిం కృత్వా సుకృతం భవేత్॥ ॥4॥

ఇత్యుక్త్వా తా మిథో గఙ్గాం వ్యగ్రా గత్వా వ్యపీడయన్,
తాభ్యస్తే నిఃసృతా గర్భాః ఫేనరూపాస్తదామ్భసి॥ ॥5॥

అమ్భసా త్వేకతాం ప్రాప్తా వాయునా సర్వ ఏవహి,
ఏకరూపస్తదా తాభ్యః షణ్ముఖః సమజాయత॥ ॥6॥

తా॥ ఓ నారదా! ఋతుస్నాతలైయున్న సుందరాంగనలైన ఆర్గురు గర్భము కలిగి కలతచెందుచున్నవారై "ఏమి చేయుదము? ఎచ్చటికి వెడలెదము? ఏమి చేసిన పాపము బాసి పుణ్యము కలుగును" (4) అని అన్యోన్యము ముచ్చటించుకొని వ్యగ్రులై గంగానదికి వెళ్లి పొట్టను బలాత్కారముగ పీడించుకొనిరి. అప్పుడు వారి నుండి వెళ్లిన (బయటపడిన) గర్భములు ఫేన రూపమున నీటిలో చేరెను (5). అవి నీటిలో కలిసిపోయి వాయువుచే అవి అన్నియు ఒకటిగా చేయబడి ఒక్కటై వాని నుండి షణ్ముఖుడు పుట్టెను (6).

మూ॥ స్రావయిత్వా తు తాన్ గర్భా నృషిపత్న్యో గృహాన్యయుః,
తాంసాం వికృత రూపాణి దృష్ట్వా తే ఋషయోఽబ్రువన్॥ ॥7॥

గమ్యతాం గమ్యతాం శీఘ్రం స్త్రైరీ వృత్తిర్న యుజ్యతే,
స్త్రీణా మితి తతో వత్స నిరస్తాః పతిభిస్తు తాః॥ ॥8॥

తతో దుఃఖం సమావిష్టాః త్యక్తాః స్వపతిభిశ్చషట్,
తా దృష్ట్వా నారదః ప్రాహ కార్తికేయో హరోద్భవః॥ ॥9॥

గాఙ్గేయోఽగ్నిభవశ్చేతి విఖ్యాత స్తారకాన్తకః,
తం యాన్తు న చిరాదేవ ప్రీతో భోగం ప్రదాస్యతి॥ ॥10॥

తా॥ ఋషి పత్నులు ఆ గర్భములను స్రవింపచేసుకొని వారి వారి ఇండ్లకు వెళ్లిరి. వారి వికృత రూపములను చూచిన పతులగు ఋషులు వారితో ఇట్లనిరి (7). నాయనా! "వెళ్లండి వెళ్లండి శీఘ్రం వెళ్లండి. స్త్రీలకు స్వేచ్ఛాప్రవృత్తి తగదు" అని పలికిన పతులచే ఈ ఋషిపత్నులు వెడలకొట్టబడినారు (8). అప్పుడు భర్తలచే వెళ్లగొట్టబడిన ఆ ఆర్గురు దుఃఖమును పొందిరి. వారిని చూచిన నారదుడు ఇట్లు చెప్పెను. "హరోద్భవుడు, గాఙ్గేయుడు, అగ్నిభవుడు అనియు ప్రసిద్ధుడైన తారకాన్తకుడు కలడు. అతని వద్దకు వెళ్లుడు. అతడు శీఘ్రముగా ప్రసన్నుడై మరల మీకు సుఖముల నొసంగ గలడు" (9, 10).

మూ॥ దేవర్షే ర్వచనాదేవ సమభ్యేత్య చ షణ్ముఖమ్,
కృత్తికాః స్వయమేవైత ద్యథావృత్తం న్యవేదయన్॥ ॥11॥

తా॥ దేవర్షి వచనము ప్రకారముగా వారు షణ్ముఖుని వద్దకు వెడలి ఆ ఋషిపత్నులు జరిగిన వృత్తాంతమును ఉన్నది ఉన్నట్లు అతనికి నివేదించిరి (11).

మూ॥ తాభ్యో వాక్యం కృత్తికామ్యః కార్తికేయోఽనుమన్య చ,
గౌతమీం యాన్తు సర్వాశ్చ స్నాత్వాఽఽపూజ్య మహేశ్వరమ్॥ ॥12॥

ఏష్యామి చాహం తత్రైవ యాస్యామి సురమందిరమ్,
తథే త్యుక్త్వా కృత్తికాశ్చ స్నాత్వా గఙ్గాం చ గౌతమీమ్॥ ॥13॥

దేవేశ్వరం చ సంపూజ్య కార్తికేయాను శాసనాత్,
దేవేశ్వర ప్రసాదేన ప్రయయుః సురమందిరమ్॥ ॥14॥

తా॥ వారి మాటలు వినిన కృత్తికామ్యుడగు కార్తికేయుడు వారితో "మీరు అందరు గౌతమి యనెడు గఙ్గానదికి వెళ్లుడు, అందు స్నానమాచరించి మహేశ్వరుని బాగుగా పూజించి తరించుడు (12). నేనును ఆ సురమందిరమునకు వచ్చెను" అని చెప్పెను. ఆ ఋషిపత్నులు "అట్లే"నని అంగీకరించి గౌతమీ యనెడు గంగానదికి వెళ్లి స్నానముచేసి కార్తికేయుని ఆజ్ఞానుసారము దేవేశ్వరుని పూజించి, దేవేశ్వరుడైన శివుని అనుగ్రహముతో స్వర్గమునకు చేరుకొనిరి(13, 14).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం కృత్తికా తీర్థముచ్యతే,
కార్తిక్యాం కృత్తికా యోగే తత్ర యః స్నానమాచరేత్॥ ॥15॥

సర్వక్రతుఫలం ప్రాప్య రాజా భవతి దార్మికః,
తత్తీర్థస్మరణం వాపి యః కరోతి శృణోతి చ॥
సర్వపాప వినిర్ముక్తో దీర్ఘమాయు రవాప్నుయాత్॥ ॥16॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కృత్తికా తీర్థ వర్ణనం నామ ద్వ్యశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే త్రయోదశోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము కృత్తికా తీర్థమని చెప్పబడుచున్నది. అచ్చట కృత్తికా నక్షత్రముతో కూడిన పౌర్ణమి రోజున ఎవరైతో స్నానమాచరింతురో వారు సమస్త క్రతువులొనర్చిన ఫలమును పొందినవారై పరమదార్మికుడైన రాజగుదురు. ఎవరైనను ఆ తీర్థస్మరణ చేసినను, ఆ తీర్థమును గూర్చి వినినను సర్వపాపములనుండి విముక్తిని పొంది దీర్ఘాయువును పొందెదరు (15, 16).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
కృత్తికా తీర్థ వర్ణనమను పేరుగల ఎనుబది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదమూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్ర్యశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుర్దశోఽధ్యాయః

14. దశాశ్వమేధ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ దశాశ్వమేధికం తీర్థం తచ్ఛృణుష్వ మహామునే,
యస్య శ్రవణమాత్రేణ హయమేధఫలం లబేత్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను - ఓ మహామునీ! నారదా! దశాశ్వమేధికమను తీర్థము కలదు. దానిని గూర్చి వినుము. దానిని గూర్చి వినినంతనే హయమేధయాగము చేసిన ఫలము చేకూరును (1).

మూ॥ విశ్వకర్మ సుతః శ్రీమాన్ విశ్వరూపో మహాబలః,
తస్యాపి ప్రథమః పుత్రస్తత్పుత్రో భౌవనో విభుః॥ ॥2॥

పురోధాః కశ్యపస్తస్య సర్వజ్ఞానవిశారదః,
తమపృచ్ఛ న్మహాబాహు ర్భౌవనః సార్వభౌవనః॥ ॥3॥

యక్ష్యేహం హయమేధైశ్చ యుగపద్దశభిర్మునే,
ఇత్యపృచ్ఛద్గురుం విప్రం క్వ యక్ష్యామి సురానితి॥ ॥4॥

తా॥ విశ్వకర్మ కుమారుడు మహాబలుడైన శోభాసమ్పన్నుడు విశ్వరూపుడు కలడు. అతని ప్రథమ పుత్రుని కుమారుడు సర్వసమర్థుడైన భౌవను డనువాడు కలడు. అతనికి సర్వజ్ఞాన విశారదుడైన కశ్యపుడు పురోహితుడు. మహాబాహుడు, సార్వభౌముడును ఐన ఆ భౌవనుడు అతనినిట్లడిగెను (2, 3). - "ఓ మునీ! నేను ఒకేమారు పది హయమేధయాగములతో భగవంతుని కొలుతును. సురులను గూర్చి ఎచ్చట యాగము చేతును? అని గురువైన ఆ విప్రుని ప్రశ్నించెను (4).

మూ॥ సో-వదద్దేవయజనం తత్ర తత్ర నృపోత్తమ!
యత్ర యత్ర ద్విజశ్రేష్ఠాః ప్రావర్తన్త మహాకృతూన్॥ ॥5॥

తత్రాభవన్ఋషిగణా ఆర్త్విజ్యే మఖమణ్డలే,
యుగపద్దశ మేధాని ప్రవృత్తాని పురోధసా॥ ॥6॥

పూర్ణతాం నాయయు స్తాని దృష్ట్వా చిన్తాపరో నృపః,
విహాయ దేవయజనం పునరన్యత్ర తాన్ క్రతూన్॥ ॥7॥

ఉపాక్రమ త్తథా తత్ర విఘ్నదోషాస్తమాయయుః,
దృష్ట్వాఽపూర్ణాం స్తతో యజ్ఞాన్రాజా గురుమభాషత॥ ॥8॥

తా॥ "ఓ నృపోత్తమా! ద్విజశ్రేష్ఠులు ఎక్కడెక్కడ మహాకృతువులను గావించిరో, అక్కడక్కడ దేవయజనములను గావించుమని పురోహితుడు చెప్పెను (5). పురోహితునిచే సూచించబడినట్టు ఒకేమారు పది అశ్వమేధములు ప్రారంభించబడెను, మరియు ఆ యజ్ఞమండలమున ఋషిగణము ఋత్విక్కార్యమున నియోగించబడెను (6). ఆ యాగములు సంపూర్ణములు కాకుండెను అది చూచి రాజు విచారమును పొందెను. ఆ దేవయజనములను వదిలిపెట్టి మరల వేరొక చోట ఆ క్రతువులను ప్రారంభించెను (7). అక్కడను అతనికి విఘ్నదోషములు సంభవించెను. ఇట్లు అసంపూర్ణములైన యజ్ఞములను గాంచి రాజు గురువతో ఇట్లు పలికెను (8).

రాజోవాచ :-

మూ॥ దేశదోషాత్కాల దోషాన్మమ దోషాత్తవాపి వా,
పూర్ణతాం నాప్నువన్తి స్మ దశమేధాని వాజినః॥ ॥9॥

తా॥ "దేశదోషమువల్లనో, కాలదోషమువలననో, నా దోషమువలననో, నీ దోషమువల్లనో ఈ దశాశ్వమేధయాగములు పరిపూర్ణమగుటలేదు" (9).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతశ్చ దుఃఖితో రాజా కశ్యపేన పురోధసా,
గీష్పతే ర్భ్రాతరం జ్యేష్టం గత్వా సంవర్తమూచతుః॥ ॥10॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము, దుఃఖితుడైన రాజు పురోహితునితో పాటు బృహస్పతికి జ్యేష్టభ్రాతయైన సంవర్తుని చెంతకు వెడలి ఇట్లు చెప్పెను (10).

కశ్యప భౌవనావూచతు :-

మూ॥ భగవన్యుగపత్కార్యాణ్యశ్వమేధాని మానద!
దశ సంపూర్ణతాం యాన్తి తం దేశం తం గురుం వద॥ ॥11॥

తా॥ కశ్యపుడు భౌవనుడను ఇట్లు పలికిరి - ఓ భగవాన్! ప్రతిష్ఠనొసంగువాడా! ఒకేమారు దశాశ్వమేధ యాగములు పూర్తి చేయదలచితిమి, అందుకు యోగ్యమైన దేశమును, దానికి యోగ్యుడైన గురువును తెలుపవలసినది (11).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో ధ్యాత్వా ఋషిశ్రేష్ఠః సంవర్తో భౌవనం తదా,
అబ్రవీద్గచ్ఛ బ్రహ్మాణం గురుం దేశం వదిష్యతి॥ ॥12॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము ఋషిశ్రేష్ఠుడైన సంవర్తుడు భావనునితో ఇట్లనెను - "బ్రహ్మవద్దకు వెళ్లుము. అతడు అందుకు తగిన దేశమును, గురువును చెప్పగలడు" (12).

మూ॥ భౌవనోఽపి మహాప్రాజ్ఞః కశ్యపేన మహాత్మనా,
ఆగత్య మా మబ్రవీచ్చ గురుం దేశాదికం చయత్॥ ॥13॥

తతోఽహ మబ్రవం పుత్ర భౌవనం కశ్యపం తథా,
గౌతమీం గచ్ఛ రాజేన్ద్ర స దేశః క్రతుపుణ్యవాన్॥ ॥14॥

అయమేవ గురుః శ్రేష్ఠః కశ్యపోవేదపారగః,
గురోరస్య ప్రసాదేన గౌతమ్యాశ్చ ప్రసాదతః॥ ॥15॥

ఏకేన హయమేధేన తత్ర స్నానేన వా పునః,
సేత్స్యన్తి తత్ర యజ్ఞాశ్చ దశమేధాని వాజినః॥ ॥16॥

తా॥ మహాప్రాజ్ఞుడైన ఆ భౌవనుడును మహాత్ముడైన కశ్యపునితో వచ్చినవాడై నన్ను గురువును గూర్చి, దేశాదికమును గూర్చి అడిగెను (13). ఓ పుత్ర! అప్పుడు ఆ భౌవనుని, కశ్యపుని గూర్చి చెప్పితిని - "ఓ రాజేంద్ర! గౌతమీ నదిని గూర్చి వెళ్లుము. ఆ ప్రదేశము క్రతువుకు తగిన పుణ్యభూమి (14). వేదపారగుడైన ఈ కశ్యపుడే శ్రేష్ఠుడైన గురువు. ఈ గురువు యొక్క అనుగ్రహమున, గౌతమీ ప్రసాదమువలన ఒక్క అశ్వమేధముచేత, లేదా అందు స్నానమాచరించుటచేత పది అశ్వమేధములు గావించిన ఫలము కలుగును" (15, 16).

మూ॥ తచ్ఛ్రుత్వా భౌవనో రాజా గౌతమీతీర మభ్యగాత్,
కశ్యపేన సహాయేన హయమేధాయ దీక్షితః॥ ॥17॥

తతః ప్రవృత్తే యజ్ఞేశే హయమేధే మహాక్రతౌ,
సంపూర్ణే తు తదా రాజా పృథివీం దాతుముద్యతః॥ ॥18॥

తతోఽన్తరిక్షే వాగుచ్చై రువాచ నృపసత్తమమ్,
పూజయిత్వా స్థితం విప్రానృత్విజోఽథ సదస్పతీన్॥ ॥19॥

తా॥ రాజైన భౌవనుడు ఆ బ్రహ్మ వాక్కులు విని గౌతమీ తీరమును చేరెను. కశ్యపుని సహాయముతో హయమేధ యాగమునకై దీక్ష వహించెను. అనంతరము యజ్ఞరాజైన అశ్వమేధ మహాయాగము ప్రారంభించబడి సంపూర్ణము గావించబడెను. అప్పుడు రాజు పృథివిని దానముచేయ ఉద్యమించెను (17, 18). అప్పుడు రాజును ఉద్దేశించి అన్తరిక్షమున ఉచ్చైస్వరముతో వాక్కు పలుకబడెను. అప్పుడారాజు విప్రులను, ఋత్విజులను, సభాపతులను పూజించియుండెను (19).

ఆకాశవాగువాచ :-

మూ॥ పురోధసే కశ్యపాయ సశైల వనకాననామ్,
పృథివీం దాతుకామేన దత్తం సర్వం త్వయా నృప॥ ॥20॥

భూమిదానస్పృహాం త్యక్త్వా అన్నం దేహి మహాఫలమ్,
నాన్నదాన సమం పుణ్యం త్రిలోకేషు విద్యతే॥ ॥21॥

విశేషతస్తు గఙ్గాయాః శ్రద్ధయా పులినే మునే,
త్వయా తు హయమేధోఽయం కృతః సబహుదక్షిణః॥
కృతకృత్యోఽసి భద్రం తే నాత్ర కార్యావిచారణా॥ ॥22॥

తా॥ ఆకాశవాణి ఇట్లు చెప్పెను - ఓ రాజా! పురోహితుడగు కశ్యపునకు శైల-వన-కాననములతో కూడిన పృథివిని దానము చేయకోరిన నీచే సర్వమును దానము చేయబడినది (20). భూదానము చేయు కోరికను వదలి మహాఫలము గల అన్నదానమును చేయుము. ముల్లోకములందును అన్నదానమునకు సమానమైన ఫలము, పుణ్యము లేదు. విశేషించి ఓ మునీ! గంగానది యొక్క ఇసుక తిన్నెపై గావించు అన్నదానము మహాఫలప్రదము. నీవు బహుదక్షిణలతో కూడిన ఈ హయమేధ యాగమును చేసినావు. కృతకృత్యుడవైనావు. నీకు శభమగుగాక. ఇందు ఏమాత్రము అనుమానించ పనిలేదు (21, 22)

బ్రహ్మోవాచ :-

మూ॥ తథాఽపి దాతుకామంతం మహీ ప్రోవాచ భౌవనమ్॥ ॥23॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను. ఇంత వినియు అతడు మహీదానము గావించు ఆలోచనను మానకుండెను. అప్పుడు భూమి భౌవనునితో నిట్లనెను (23).

పృథివ్యువాచ :-

మూ॥ విశ్వకర్మ వంశంలోని మామాం దేహి పునఃపునః,
నిమజ్జేఽహం సలిలస్యమధ్యే తస్మాన్నదీయతామ్॥ ॥24॥

తా॥ ఓ సార్వభౌమా! మాటిమాటికి నన్ను దానముగా ఇవ్వవలదు. ఇట్లు చేసిన నేను నీటిమధ్య మునిగి పోవుచున్నాను. కాన నన్ను దానము చేయవలదు (24).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతశ్చ భౌవనో భీతః కిందేయమితి చాబ్రవీత్,
పునశ్చోవాచ సా పృథ్వీ భౌవనం బ్రాహ్మణైర్వృతమ్॥ ॥25॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఈ పృథివీ పల్కిన మాటలు విని భయపడినవాడై భౌవనుడు మరల ఇట్లడిగెను. "ఏమి దానమొసగవలెను" అని. ఆ పృథ్వి బ్రాహ్మణులతో కూడియున్న భౌవనునితో మరల ఇట్లు చెప్పెను (25).

భూమ్యువాచ :-

మూ॥ తిలగావో ధనం ధాన్యం యత్కించిద్గౌతమీ తటే,
సర్వం తదక్షయం దానం కిం మాం భౌవన దాస్యసి॥ ॥26॥

గంగాతీరం సమాశ్రిత్య గ్రాసమేకం దదాతి యః
తేనాహం సకలా దత్తా కిం మాం భౌవన దాస్యసి॥ ॥27॥

తా॥ భూమి ఇట్లు చెప్పినది - అన్నము మొదలైనదేదేనియు గౌతమీతటమున దానమీయబడినచో అది అక్షయ్యమైన దానమగును. ఓ భౌవన! ఇక నన్నే దానము చేసెదవు? (26). ఎవరైతే ఈ గంగాతీరమునకు వచ్చి ఒక్క అన్నపు ముద్ద దానము చేసినను, దాని చేతనే నేను సకలము దానము చేయబడినదాననగుదును. ఓ భౌవన! ఇంకను నన్నేల దానము చేసెదవు? (27).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్భువో, వచనం శ్రుత్వా భౌవనః సార్వభౌవనః,
తథేతి మత్వా విప్రేభ్యో హ్యన్నం ప్రాదాత్సువిస్తరమ్॥ ॥28॥

తతః ప్రభృతి తత్తీర్థం దశాశ్వమేధికం విదుః,
దశానా మశ్వమేధానాం ఫలం స్నానదవాప్యతే॥ ॥29॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
దశాశ్వమేధ తీర్థ వర్ణనం నామ త్ర్యశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతుర్దశోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సార్వభౌముడైన భౌవనుడు పృథివీ వాక్కులు వినినవాడై 'అట్లే'నని అంగీకరించి విప్రులకు మిక్కిలి విరివిగా అన్నమును దానమును చేసెను. అప్పటి నుండి ఆ తీర్థము దశాశ్వమేధికమని పిలువబడెను. అచ్చట స్నానము చేసిన మాత్రమున పది అశ్వమేధములు చేసిన ఫలము లభించును (28, 29).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన ఆంధ్రానువాదమున దశాశ్వమేధ వర్ణనమను పేరుగల ఎనుబది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదునాల్గవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథ చతురశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పఞ్చదశోఽధ్యాయః

15. పైశాచ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పైశాచం తీర్థ మపరం పూజితం బ్రహ్మవాదిభిః,
తస్య స్వరూపం వక్ష్యామి గౌతమ్యా దక్షిణే తటే॥ ॥1॥

గిరిర్బ్రహ్మగిరేః పార్శ్వే అఞ్జనో నామ నారద,
తస్మిన్ శైలే మునివర శాపభ్రష్టా వరాప్సరా॥ ॥2॥

అఞ్జనా నామ తత్రాసీ దుత్త మాఙ్గేన వానరీ,
కేసరీనామ తద్భర్తా అద్రికేతి తథాపరా॥ ॥3॥

సాపి కేసరిణోభార్యా శాపభ్రష్టా వరాప్సరా,
ఉత్తమాఙ్గేన మార్జారీ సాప్యాస్తేఽఞ్జన పర్వతే॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - బ్రహ్మవాదులచే పూజించబడెడు పైశాచ తీర్థమనెడు మరియొక తీర్థము కలదు. దానియొక్క స్వరూపమును చెప్పెదను :- గౌతమీనది యొక్క దక్షిణ తటమున (1) బ్రహ్మగిరి ప్రక్కన అంజన పర్వత మొకటి కలదు. నారదా మునివరా! ఆ శైలమున శాపభ్రష్టయైన ఒక చక్కని అప్సరస కలదు (2). ఆమె పేరు అంజనా. ఆమె తల వానరస్త్రీయొక్క తల. ఆమె భర్త కేసరీ. అతనికి 'అద్రికా' యను మరియొక భార్య కలదు. ఆమెయు శాపభ్రష్టయైన ఒక అప్సరస. ఆమె ఆడపిల్లి తలను కలిగి యుండెను. ఆమెయు అంజన పర్వతము పైననే యుండెడిది (2-4).

మూ॥ దక్షిణార్ణవ మభ్యాగా త్కేసరీ లోక విశ్రుతః,
ఏతస్మిన్నంతరేఽగస్త్యోఽఞ్జనం పర్వత మభ్యగాత్॥ ॥5॥

అఞ్జనా చాద్రికాచైవ అగస్త్య మృషిసత్తమమ్,
పూజయా మాసతు రుభే యథాన్యాయం యథాసుఖమ్॥ ॥6॥

తతః ప్రసన్నో భగవానాహోభే ప్రియతాః వరః,
తే ఆహతు రుభేఽగస్త్యం పుత్రౌదేహి మునీశ్వర।। ।।7।।

సర్వేభ్యో బలినౌ శ్రేష్ఠౌ సర్వలోకోపకారకౌ,
తథే త్యుక్త్వా మునిశ్రేష్ఠో జగమాశాం స దక్షిణామ్।। ।।8।।

తా।। ఒకప్పుడు లోక విఖ్యాతుడైన కేసరి దక్షిణ సముద్రమునకు వెళ్లెను. అంతలో అగస్త్యమహర్షి అంజనపర్వతమునకు వచ్చెను (5). అంజనా, అద్రిక లిరువురును ఋషిశ్రేష్ఠుడైన ఆ అగస్త్యుని న్యాయానుసారముగ, ఆయనకు సుఖముగా నుండునట్లు పూజించిరి (6). అప్పుడు ప్రసన్నుడైన పూజ్యమహర్షి మీరిరువురు వరమును కోరుకొనుడని పలికెను. వారిరువురును "ఓ మునీశ్వరా! అందరికంటె బలిష్ఠులను, శ్రేష్ఠులను, లోకోపకారకులు నగు ఇరువురు పుత్రులను ఇమ్ము" అని పలికిరి. 'అట్లే అగుగాక' యని అనుగ్రహించి ఆ మునిశ్రేష్ఠుడు దక్షిణ దిక్కుకు బయలుదేరి వెళ్లెను (7, 8).

మూ।। తతః కదాచిత్తే కాలే అఞ్జనా చాద్రికా తథా,
గీతం నృత్యంచ హాస్యంచ కుర్వత్యౌ గిరిమూర్ధని।। ।।9।।

వాయుశ్చ నిరృతిశ్చాపి తే దృష్ట్వా సస్మితౌ సురౌ,
కామాక్రాన్తధియౌ చోభౌ తదాసత్వర మీయతుః।। ।।10।।

తా।। అటుతరువాత ఒకానొక సమయమున ఆ అంజనా అద్రికలు అప్పుడు ఆ పర్వతశిఖరమున గీతములను పాడుచు, నృత్యము చేయుచూ హాస్యమును కల్గించుచుండిరి. అప్పుడు వాయువు, నిరృతి యను సురులు వారినిరువురను చూచి చిర్నగవు గలవారైరి. అప్పుడు ఆ అంజనా అద్రికలు కామాక్రాంతచిత్తులై శీఘ్రముగా వారిని చేరబోయిరి(9).

మూ।। భార్యే భవేతా ముభయో రావాం దేవౌ వరప్రదౌ,
తే అప్యూచతురస్త్వేత ద్రేమాతే గిరిమూర్ధని।। ।।11।।

అఞ్జనాయాం తథా వాయో హనుమాన్ సమజాయత,
అద్రికాయాం చ నిరృతే రద్రిర్నామ పిశాచరాట్।। ।।12।।

తా।। మేమిరువురము వరములీయగల దేవతలము. మీరుభయులు మాకిరువురకు భార్యలగుదురుకాక అని వాయు-నిరృతులు అంజనా అద్రికలతో ననిరి. వారును 'అట్లే యగుగాక' అని అంగీకరించిరి. వారాగిరిశిఖరమున రమించిరి (11). అంజన యందు వాయువువలన హనుమంతుడు కలిగెను. నిరృతి వలన అద్రిక యందు 'అద్రి' యను పిశాచరాజు ఉద్భవించెను.

మూ।। పునస్తే ఆహతు రుభే పుత్రౌ జాతౌ మునే ర్వరాత్,
ఆవయో ర్వికృతం రూపం ఉత్తమాఙ్గేన దూషితమ్।। ।।13।।

శాపాచ్ఛచీపతేస్తత్ర యువా మాజ్ఞాతు మర్హథః,
తతః ప్రోవాచ భగవాన్ వాయుశ్చ నిరృతి స్తథా।। ।।14।।

గౌతమ్యాం స్నానదానాభ్యాం శాపమోక్షో భవిష్యతి,
ఇత్యుక్త్వా తావుభౌ ప్రీతౌ తత్రైవాన్తర ధీయతామ్।। ।।15।।

తా॥ అనంతరము ఆ అంజనీ-అద్రియు ఇరువురు "మునివరమున మాకు పుత్రులు కలిగిరని చెప్పిరి. మరియు 'మా రూపము తలచేత దూషితమై వికృతమైనది. దేవేంద్రుని శాపమున ఇట్లు అయినది. మీరు అనుగ్రహించకోరెద'మనిరి. అప్పుడు పూజ్యుడైన వాయువు, నిర్ఋతియు గౌతమీనదిలో స్నాన-దానాదులు చేసినచో శాపమోక్షము కలుగునని చెప్పి వారిరువురు ప్రసన్నులై అచ్చటనే అంతర్ధానమునొందిరి (13-15).

మూ॥ తతోఽఞ్జనాం సమాదాయ అద్రిః పైశాచ మూర్తిమాన్,
భ్రాతుర్వనుమతః ప్రీత్యై స్నాపయామాస మాతరమ్॥ ॥16॥

తథైవ హనుమాన్ గఙ్గామాదా యాద్రిమతి త్వరన్,
మార్జారరూపిణీం నీత్వా గౌతమ్యాస్తీర మాప్తవాన్॥ ॥17॥

తా॥ అనంతరము పైశాచమూర్తి గల అద్రి, సోదరుడైన హనుమంతుని ప్రీతికొరకు అజంనను గౌతమీ నదికి తీసుకొని వెళ్లి స్నానము చేయించెను (16). అట్లే హనుమంతుడును మిక్కిలి త్వరకలవాడై మార్జారరూపిణియైన అద్రికను గంగానదికి (గౌతమికి) తీసుకొనిపోయి గౌతమీనదిలో స్నానమాచరింపచేసెను (17).

తతః ప్రభృతి తత్తీర్థం పైశాచం చాఞ్జనం తథా,
బ్రహ్మణోగిరిమాసాద్య సర్వకామప్రదం శుభమ్॥ ॥18॥

యోజనానాం త్రిపంచాశ న్మార్జారం పర్వతే భవేత్,
మార్జార సంజ్ఞితాత్తస్మా ద్ధనూమన్తం వృషాకపిమ్॥ ॥19॥

ఫేనాసంగమ మాఖ్యాతం సర్వకామప్రదం శుభమ్,
తస్య స్వరూపం వృష్టిశ్చ తత్రైవ ప్రోచ్యతే శుభా॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పైశాచ తీర్థ వర్ణనం నామ చతురశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చదశోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము పైశాచ తీర్థమని, అఞ్జన తీర్థమని ప్రసిద్ధము. బ్రహ్మగిరిని ఆనుకొని యున్నందున సర్వకామప్రదము, శుభమును ఐనది (18). ఆ అంజనపర్వతమున 53 యోజనముల వరకు మార్జార తీర్థమని, మిగిలిన భాగము హనుమత్తీర్థమని, వృషాకపి తీర్థమనియు చెప్పబడును. సమస్త కోరికలను తీర్చెడు ఫేనాసంగమ తీర్థము కూడా శుభకరమైనదిగా చెప్పబడినది. దాని స్వరూపము శుభఫలమును అచ్చటనే చెప్పబడును (20).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన
ఆంధ్రానువాదమున పైశాచతీర్థ వర్ణనమనెడి ఎనుబది నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదునైదవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చాశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షోడషోఽధ్యాయః

16. క్షుధా తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ క్షుధాతీర్థమితిఖ్యాతం శృణు నారద తన్మనాః,
కథ్యమానం మహాపుణ్యం సర్వకామప్రదం నృణామ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఓ నారదా! క్షుధాతీర్థమని ప్రసిద్ధ తీర్థము కలదు. మహాపుణ్యప్రదము, మానవుల కోరికలన్నింటిని తీర్చగలది. దానిని గూర్చి చెప్పుచున్నాను. ఏకాగ్రచిత్తముతో వినుము (1).

మూ॥ ఋషిరాసీత్పురా కణ్వ స్తపస్వీ వేదవిత్తమః,
పరిభ్రమన్నాశ్రమాణి క్షుధయా పరిపీడితః॥ ॥2॥

గౌతమస్యాశ్రమం పుణ్యం సమృద్ధం చాన్నవారిణా,
ఆత్మానం చ క్షుధాయుక్తం సమృద్ధం చాపి గౌతమమ్॥ ॥3॥

వీక్ష్య కణ్వోఽథ వైషమ్యం వైరాగ్య మగమత్తదా,
గౌతమోఽపి ద్విజశ్రేష్ఠో హ్యహం తపసి నిష్ఠితః॥ ॥4॥

సమేన యాఞ్చా యుక్తా స్యాత్తస్మా ద్గౌతమవేశ్మని,
నభైక్ష్యోఽహం క్షుధార్తోఽపి పీడితేఽపి కలేవరే॥ ॥5॥

గచ్ఛేయం గౌతమీం గఙ్గామార్జయేయం చ సమ్పదమ్,
ఇతి నిశ్చిత్య మేధావీ గత్వా గఙ్గాం చ పావనీమ్॥ ॥6॥

స్నాత్వా శుచి ర్భూతమనా ఉపవిశ్య కుశాసనే,
తుష్టావ గౌతమీం గఙ్గాం క్షుధాం చ పరమాపదమ్॥ ॥7॥

తా॥ పూర్వము తపస్వి, వేదవేత్తలలో పేర్కొనబడినవాడు నగు కణ్వుడనెడు ఋషి యుండెను. ఒకప్పుడు అతడు ఆకలిచే పీడించబడుచు ఆశ్రమములను పరిభ్రమించుచు పుణ్యప్రదము, అన్నజలములచే సమృద్ధమునైన గౌతమాశ్రమమును చేరెను. తాను ఆకలిగొనియున్నను గౌతమాశ్రమమును సమృద్ధమైనదానిగా చూచి, ఈ వైషమ్యమును పరికించి వైరాగ్యమును పొందెను. "గౌతముడు ద్విజశ్రేష్ఠుడు. నేనును అంతటివాడనే. అతడూ, నేనును తపోనిష్ఠులము సమునివద్ద యాచన అయుక్తమగును (2, 3, 4). కావున కలేవరము క్షుధాపీడిత మగుచున్నను నేను గౌతముని ఆశ్రమమున భిక్షను యాచించను(5). గౌతమియైన గంగను చేరబోయెదను. మరియు సంపదను సంపాదింతు నని నిశ్చయించుకొని మేధావియైన కణ్వమహర్షి పావనమైన గంగానదికి వెళ్లి స్నానమాచరించి శుచియై ఏకాగ్రచిత్తుడై కుశాసనమున కూర్చున్నవాడై గౌతమీనాబరగు గంగను, ఆపదకు పరమస్థానమైన క్షుధ (ఆకలిని)ను స్తుతించెను (5-7).

కణ్వ ఉవాచ :-

మూ॥ నమోస్తు గఙ్గే పరమార్తి హారిణి నమఃక్షుధే సర్వజనార్తి కారిణి,
నమో మహేశానజటోద్భవే శుభే నమో మహామృత్యుముఖాద్వినిఃసృతే॥ ॥8॥

తా॥ కణ్వుడిట్లు ప్రార్థించెను - మహత్తరమైన దుఃఖములను తొలగించుదానా! ఓ గంగా! నీకు నమస్కారము. సర్వజనులకు దుఃఖమును కలిగించుదానా! ఓ క్షుధాదేవీ నమస్కారము. మహాశివుని జటాజూటమునుండి పుట్టిన ఓ శుభురాలా! ఓ గంగా నమస్కారము. మహామృత్యుముఖము నుండి పుట్టిన ఓ క్షుధాదేవీ! నమస్కారము (8).

మూ॥ పుణ్యాత్మనాం శాన్తరూపే క్రోధరూపే దురాత్మనామ్,
సరిద్రూపేణ సర్వేషాం తాపఒపాపహారిణి॥ ॥9॥

క్షుధా రూపేణ సర్వేషాం తాపఒపాపప్రదే నమఃశ్రేయస్కరీ దేవి నమఃపాపప్రతర్దిని,
నమఃశాన్తికరీ దేవి నమో దారిద్ర్యనాశిని॥ ॥10॥

తా॥ పుణ్యాత్ముల యొడ శాన్తరూపము గలదానా! దురాత్ముల యెడ క్రోధరూపము గలదానా! సరిద్రూపమున సర్వజనుల తాప-పాపములను హరించుదానా ఓ గంగా నమస్కారము (9). ఆకలి రూపమున సర్వజనులకు తాపమును, పాపములను కలిగించుదానా క్షుధాదేవీ నమస్కారము. శ్రేయస్కరీ! పాపనాశినీ! దేవీ! నమస్కారము నమస్కారము. శాన్తిని కల్గించుదానా! దారిద్ర్యనాశినీ ఓ గంగాదేవీ! నమస్కారము, నమస్కారము (10).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యేవం స్తువతస్తస్య పురస్తాదభవద్ద్వయమ్,
ఏకం గాఙ్గం మనోహరి హ్యపరం భీషణాకృతి॥
నమఃకృతాఞ్జలిర్భూత్వా నమస్కృత్వా ద్విజోత్తమఃఁ॥ ॥11॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - ఇట్లు స్తుతించుచున్న కణ్వ మహర్షి యెదుట ఆ ఇరువురు ప్రత్యక్షమైరి. ఒకటి మనోహరమైన గంగారూపము, మరొకటి భీషణాకృతిగల క్షుధాదేవి రూపము. ఆ ద్విజోత్తముడు కృతాంజలియై నమ్రత్వమునొంది నమస్కరించెను (11).

కణ్వ ఉవాచ :-

మూ॥ సర్వమఙ్గల మాఙ్గల్యే బ్రాహ్మి మాహేశ్వరి శుభే,
వైష్ణవి త్ర్యంబకేదేవి గోదావరి నమోఒస్తు తే॥ ॥12॥

త్ర్యంబకస్య జటోద్భూతే గౌతమస్యాఘనాశిని,
సప్తధా సాగరం యాన్తి గోదావరి నమోఒస్తు తే॥ ॥13॥

సర్వపాపకృతాం పాపే ధర్మాకామార్థ నాశిని,
దుఃఖ లోభమయీదేవి క్షుధే తుభ్యం నమోనమఃఁ॥ ॥14॥

తా॥ సమస్త మంగళముల నిచ్చెడి మంగళరూపిణీ! బ్రాహ్మీ! మాహేశ్వరీ శుభదాయినీ! వైష్ణవీ, త్ర్యంబికా! దేవీ! గోదావరి నీకు నమస్కారము (12). త్ర్యంబకుని జటల నుండి పుట్టినదానా, గౌతముని పాపములను నశింపచేసిన

దానా ఏడుపాయలుగా సముద్రమును చేరుదానా గోదావరీ! నీకు నమస్కారము (13). పాపములు చేయువారికెల్ల పాపురాలా! ధర్మ-కామార్థములను నశింపచేయుదానా! దుఃఖలోభ రూపిణీ! ఓ క్షుధాదేవీ! నీకు నమస్కారము. నమస్కారము (14).

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్కణ్వవచనం శ్రుత్వా సుప్రీతే ఆహతుర్ద్విజమ్॥ ॥15॥

తా॥ అట్టి కణ్వమహర్షి వచనముల నాలకించి క్షుధా గోదావరీ దేవులు మిక్కిలి ప్రసన్నులై ఆ ద్విజునితో ఇట్లనిరి (15). అని బ్రహ్మ చెప్పెను.

గఙ్గాక్షుధే ఊచతుః :-

మూ॥ అభీష్టం తవ కల్యాణ వరాన్వరయ సువ్రత॥ ॥16॥

తా॥ ఓ కల్యాణమూర్తీ! సువ్రతా! నీకు అభీష్టములైన వరములను కోరుకొనుము (16) అని గఙ్గాక్షుధాదేవిలు చెప్పిరి.

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రోవాచ ప్రణతో గఙ్గాం కణ్వః క్షుధాంయథాక్రమన్॥ ॥17॥

తా॥ "కణ్వుడు ప్రణతుడై గంగను గూర్చి, క్షుధాదేవిని గూర్చి క్రమముగా విన్నవించుకొనెను" అని బ్రహ్మనుడివెను(17).

కణ్వ ఉవాచ :-

మూ॥ దేహి దేవి మనోజ్ఞాని కామాని విభవం మమ,
అయుర్విత్తం చ భుక్తిం చ ముక్తిం గఙ్గే ప్రయచ్ఛ మే॥ ॥18॥

తా॥ "ఓ దేవీ! మనోజ్ఞములైన కామములను, సంపదను నాకొసంగుము. మరియు ఆయువును, ధనమును, భుక్తిని, ముక్తిని కూడా ఓ గంగా నాకొసంగుము" అని కణ్వుడు కోరుకొనెను (18).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా గౌతమీం గఙ్గాం క్షుధాం చాహ ద్విజోత్తమః॥ ॥19॥

తా॥ "ద్విజోత్తముడైన కణ్వుడు గౌతమీ యనబడు గంగను ఇట్లు వరమడిగినవాడై క్షుధాదేవితోను ఇట్లనెను" అని బ్రహ్మ పలికెను (19).

కణ్వ ఉవాచ :-

మూ॥ మయి మద్వంశజే చాపి క్షుధే తృష్ణే దరిద్రిణి!,
యాహి పాపతరే రూక్షే న భూయాస్త్వం కదాచన॥ ॥20॥

అనేన స్తవేన యే వై త్వాం స్తువన్తి క్షుధాతురాః,
తేషాం దారిద్ర్య దుఃఖాని న భవేయు ర్వరోఽపరః॥ ॥21॥

తా॥ కణ్వుడిట్లు వేడుకొనెను - ఓ క్షుధా! అతిపాపులారా! తృష్ణా! దరిద్రదేవీ! రూక్షురాలా వెళ్లుము. నాకూ, నా

వంశీయులకును ఎప్పటికినీ కలుగవలదు (21). క్షుధాపీడితులైన వారెవ్వరైనను ఈ స్తవముచే నిన్ను స్తుతింతురో వారికి దారిద్ర్య దుఃఖములు కలుగకుండుగాక ఇది మరియొక వరము (21).

మూ॥ అస్మిం స్తీర్థే మహాపుణ్యే స్నానదాన జపాదికమ్,
యే కుర్వన్తి నరా భక్త్యా లక్ష్మీభాజో భవన్తు తే॥ ॥22॥

యస్త్విదం పఠతే స్తోత్రం తీర్థే వా యది వా గృహే,
తస్య దారిద్ర్య దుఃఖ్యేభ్యః నభయం స్యాద్వరోఽపరః॥ ॥23॥

తా॥ మహాపుణ్యప్రదమైన ఈ తీర్థమున ఏ నరులైతే భక్తితో స్నానదాన జపాదులను చేయుదురో వారు లక్ష్మీప్రసన్నులగుదురుగాక (22). తీర్థమునందుగాని, గృహమునందుగాని ఈ స్తోత్రమునెవరైతే పఠింతురో అట్టివారికి ఎప్పటికిని దారిద్ర్యము నుండి దుఃఖముల నుండి భయము కలుగకుండుగాక. ఇది మరియొక వరము (23).

మూ॥ ఏవ మస్త్వితి చోక్త్వాతే కణ్వం యాతే స్వమాలయమ్,
తతః ప్రభృతి తత్తీర్థం కాణ్వం గాఙ్గం క్షుధాభిధమ్,
సర్వపాపహరం వత్స పితౄణాం ప్రీతివర్ధనమ్॥ ॥24॥

తా॥ ఆ గౌతమీ క్షుధలు 'అట్లేయగుగాక' యని కణ్వుని అనుగ్రహించి వారు తమ నిలయములకు వెళ్లగా నాటి నుండి ఆ తీర్థము కాణ్వమని, గాంగామని, క్షుధాతీర్థమనియు ప్రసిద్ధమై సర్వపాపహరమై పితరులను ప్రీతివర్ధకమై విలసిల్లుచున్నది.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
క్షుధా తీర్థ వర్ణనం నామ పఞ్చాశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షోడషోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమున డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
ఆంధ్రానువాదమున క్షుధాతీర్థవర్ణన మనెడి ఎనుబది ఐదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదునారవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షడశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తదశోఽధ్యాయః

17. చక్రతీర్థ గణికాసంగమ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అస్తి బ్రహ్మన్మహాతీర్థం చక్రతీర్థమితి శ్రుతమ్,
తత్ర స్నానాన్నరో భక్త్యా హరే ర్లోక మవాప్నుయాత్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఓయీ నారదబ్రహ్మా! చక్రతీర్థమనెడు ఒక మహాతీర్థము ప్రసిద్ధమైనది. అందు భక్తితో స్నానమాచరించిన విష్ణులోకమైన వైకుంఠమును పొందెదరు (1).

మూ॥ ఏకాదశ్యాంతు శుక్లాయాం ఉపోష్య పృథివీపతే!
గణికాసంగమే స్నాత్వా ప్రాప్నుయా దక్షయం పదమ్॥ ॥2॥

తా॥ ఓ రాజా! శుక్లపక్ష ఏకాదశినాడు ఉపవసించి గణికాసంగమమున స్నానము చేసినచో నరుడు పరమపదమును పొందురు (2).

మూ॥ పురా తత్ర యథావృత్తం తన్మే నిగదతః శృణు,
ఆసీ ద్విశ్వధరో నామ వైశ్యో బహు ధనాన్వితః॥ ॥3॥

ఉత్తరే వయసి శ్రేష్ఠస్తస్య పుత్రోఽభవద్వృషే,
గుణవాన్ రూపసంపన్నో విలాసీ శుభదర్శనః॥ ॥4॥

ప్రాణేభ్యోఽపి ప్రియః పుత్రః కాలే పఞ్చత్వమాగతః,
తథా దృష్వా తు తం పుత్రం దమ్పతీ దుఃఖపీడితౌ॥ ॥5॥

తా॥ పూర్వము అక్కడ జరిగిన వృత్తాన్తమును నేను చెప్పెదను. వినుము. విశ్వధరుడను మిక్కిలి ధనవంతుడగు నొక వైశ్యుడుండెను (3). ఓ ఋషీ! వార్ధక్య దశలో ఆ శ్రేష్ఠికి ఒక పుత్రుడు కలిగెను. గుణవంతుడు, రూపసంపన్నుడు, విలాసవంతుడు, శుభదర్శనుడు, తల్లిదండ్రులకు ప్రాణములకంటె ప్రియమైన ఆ పుత్రుడు కాలము చెల్లి మరణమునొందెను. అప్పుడు ఆ దంపతులు మరణించిన ఆ కుమారుని చూచి దుఃఖపీడితులైరి (4, 5).

మూ॥ కుర్వాతేఽస్మ తదా తేన సహైవ మరణే మతిమ్,
హా! పుత్ర హన్తకాలేన పాపేన సదురాత్మనా॥ ॥6॥

యౌవనే వర్తమనోఽపి నీతోఽసి గుణసాగర,
ఆవయోశ్చ తథైవ త్వం ప్రాణేభ్యోఽపి సుదుర్లభః॥ ॥7॥

తా॥ అప్పుడు వారు తమ పుత్రునితో పాటే మరణించవలెనని తలంచిరి. గుణసాగరా! ఓ పుత్రా! అయ్యో! మిక్కిలి దుర్మార్గుడైన పాపపు యముడు యౌవనములోనే నిన్ను కొంపోయెగదా. నీవు మాకు మా ప్రాణములకన్నను

ప్రియమైనవాడవు, దుర్లభుడవు **(6, 7).**

మూ॥ ఇత్థం తు రుదితం శ్రుత్వా దంపత్యోః కరుణం యమః,
త్యక్త్వా నిజపురం తూర్ణం కృపయా విష్టమానసః॥ ॥8॥

గోదావర్యాః శుభే తీరే స్థితో ధ్యాయన్ జనార్దనమ్,
అపి స్వల్పేన కాలేన ప్రజా వృద్ధాః సమంతతః॥ ॥9॥

ఇయత ఇతి మే పృథ్వీ కథ్యతాం కేన పూరితా,
నకశ్చిన్మియతే జన్తు ర్భారాక్రాన్తా వసుంధరా॥ ॥10॥

తా॥ ఇట్లు కావించబడిన ఆ దంపతుల కరుణాపూర్ణ రోదన విని యముడు కృపావినిష్ట మనస్కుడై తన పురమును వీడి శీఘ్రముగా **(8)** శుభమైన గోదావరీ తీరమునకు చేరి అచ్చట కూర్చున్నవాడై జనార్దనుని ధ్యానించుచుండెను. అందువలన స్వల్పకాలముననే దేశమంతట ప్రజలు వృద్ధియైరి. ఒక్క ప్రాణియు మరణించకుండెను. భూమి భారముతో ఆక్రాన్తమయ్యెను. యముడిట్లు ఆలోచించసాగెను "ఇంతలో నా పృథ్వి ఎవరిచే పూరింపచేయబడినది? చెప్పుడు" అని **(9, 10).**

మూ॥ తతో దేవీ గతా తూర్ణం వసుధా మునిసత్తమ!
యత్రాస్తి సురసంయుక్తః శక్రః పరపురంజయః,
దృష్ట్వా వసుంధరా మింద్రః ప్రణిపత్యేదమబ్రవీత్॥ ॥11॥

తా॥ ఓ మునిసత్తమా! నారదా! అప్పుడు భూదేవి శీఘ్రముగా దేవేంద్రుని చేరబోయెను. అప్పుడు పరపురంజయుడైన ఇంద్రుడు దేవతలందరిని కూడికొని యుండెను. వసుందరను చూచిన ఇంద్రుడు ఆమెకు ప్రణమిల్లి ఇట్లు ప్రశ్నించెను **(11).**

ఇంద్ర ఉవాచ :-

మూ॥ కిమాగమన కార్యం త ఇతి మే పృథ్వి కథ్వతామ్॥ ॥12॥

తా॥ "ఓ పృథ్వీ! నీవిచ్చటకు వచ్చిన కార్యమేమో చెప్పుము" అని ఇంద్రుడు పృథ్విని ప్రశ్నించెను **(12).**

ధరోవాచ :-

మూ॥ భారేణ గురుణా శక్ర పీడితాహం వినావధమ్,
కారణం ప్రష్టు మాయాతా కిమిదం కథ్యతాం మమ॥ ॥13॥

తా॥ "ప్రాణివధ లేక నేను గొప్ప భారముచే పీడించబడుచున్నాను. ఓ శక్రా! కారణము అడుగుటకు వచ్చితిని. ఇదేమిటో నాకు చెప్పబడుగాక" అని భూదేవి ఇంద్రుని అడిగెను **(13).**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా మహీవాక్య మింద్రోవచనమబ్రవీత్॥ ॥14॥

తా॥ "ఈ భూదేవి వాక్యమును విని ఇంద్రుడిట్లు పలికెను" అని బ్రహ్మ చెప్పెను **(14).**

ఇంద్ర ఉవాచ :-

మూ॥ కారణం యది నామ స్యాత్తదానీం జ్ఞాయతే మయా,
సురాణాం హి పతి ర్యస్మా దహం సర్వాసు(?) మేదిని॥ ॥15॥

తా॥ ఇంద్రుడిట్లనెను - "ఓ మేదినీ! ఒకవేళ కారణమేదేని ఉన్నచో నాకు తెలియును. ఎందుకనగా నేను సర్వావస్థలందును సురులకు అధిపతినికదా!" అని (15).

బ్రహ్మోవాచ :-

మూ॥ అథ పృథ్వీ తదా వాక్యం శ్రుత్వా చాహ శచీపతిమ్,
యమ ఆదిశ్యతాం తర్హి యథా సంహరతే ప్రజాః॥ ॥16॥

ఇతి శ్రుత్వా వచో మహ్యో ఆదిష్టాః సిద్ధకిన్నరాః,
యమస్యాఽఽనయనే శీఘ్రం మహేంద్రేణ మహామునే॥ ॥17॥

మూ॥ తతస్తే సత్వరం యాతాః సర్వే వైవస్వతం పురమ్,
నైవా పశ్యన్ యమం తత్ర తే సిద్ధాః సహకిన్నరైః,
తథాగత్య పునర్వేగా ద్వార్తా శక్రే నివేదితా॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడా వాక్యమును వినిన పృథ్వి అనంతరము శచీపతితో ఇట్లనెను "అట్లైన ప్రజలను సంహరించునట్లు యముడు ఆదేశింపబడుగాక" అని. మహి యొక్క ఈ మాటలు వినిన మహేంద్రునిచే "శీఘ్రముగా యముని తోడ్కొని తెచ్చుటకుగాను" సిద్ధ కిన్నరులు ఆదేశించబడిరి (16, 17). అప్పుడు వారందరును సిద్ధులు కిన్నరులతోడ యమపురమునకు శీఘ్రముగ వెడలిరి. కాని అక్కడ యముడు కానరాకుండెను. అప్పుడు తిరిగి వేగముగ వచ్చి ఆ వార్తను ఇంద్రునకు తెలియచేసిరి. (18).

సిద్ధకిన్నరా ఊచుః :-

మూ॥ యమో యమపురేనాథ అస్మాభిర్నావలోకితః
మహతా పి సుయత్నేన వీక్ష్యమాణః సమన్తతః॥ ॥19॥

తా॥ సిద్ధకిన్నరులు చెప్పిరి - ఓ ప్రభూ! గొప్పప్రయత్నముచే అంతట వెదికినను యముడు యమపురమున మాకు అగుపడలేదు (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా వచస్తేషాం పృష్టః శక్రేణవై తదా,
సవితా స పితా తస్య యమః కుత్రాఽఽస్త ఇత్యథ॥ ॥20॥

తా॥ "వారి ఈ మాటలు విని అప్పుడు యముని తండ్రియైన సవిత (సూర్యుడు) 'యముడు ఎచ్చట ఉండెను' అని ఇంద్రునిచే ప్రశ్నించబడెను" అని బ్రహ్మ పలికెను (20).

సూర్య ఉవాచ :-

మూ॥ శక్ర గోదావరీ తీరే కృతాన్తో వర్తతేఽ ధునా,
చరం స్తత్ర తపస్తీవ్రం న జానే కిం ను కారణమ్॥ ॥21॥

తా॥ "ఓ దేవేంద్రా!" ఇప్పుడు యముడు గోదావరీ తీరమున తీవ్రమైన తపస్సు నాచరించుచున్నాడు. కారణమేమో నేనెరుంగను" అని సూర్యుడు చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా వచో భానోః శక్రః శఙ్కాముపావిశత్॥ ॥22॥

తా॥ భానుని ఈ మాటలు విని ఇంద్రుడు సందేహమును పొందెను అని బ్రహ్మ చెప్పెను.

శక్ర ఉవాచ :-

మూ॥ ఆహో కష్టం మహాకష్టం నష్టా మే సురనాథతా,
గోదావర్యాం తపః కుర్యా ద్యమోవై దుష్టచేష్టితః,
జిఘృక్షుర్మత్పదం నూనం దేవా ఇతి మతి ర్మమ॥ ॥23॥

తా॥ ఆహా! కష్టము, మహాకష్టము. నా సురనాయకత్వము నష్టమగుచున్నది. దుష్టబుద్ధికలవాడై యముడు గోదావరిలో తపస్సు చేయుచున్నాడు కాబోలు. దేవగణము నిశ్చయము నా పదవిని గ్రహించ కోరుచున్నది. ఇది నిజము అని ఇంద్రుడనెను (23).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా సహసేన్ద్రేణ ఆహూతశ్చాప్సరోగణః॥ ॥24॥

ఇట్లు పలికిన ఇంద్రునిచే హఠాత్తుగా అప్సరోగణము పిలువబడినది అని బ్రహ్మ పలికెను (24).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ కా భవతీషు కాలస్య స్థితస్య తపసి ద్విషః,
తపః ప్రణాశనే శక్తా ఇతి మే శీఘ్రముచ్యతామ్॥ ॥25॥

తా॥ తపో దీక్షలో నున్న శత్రువగు యముని తపోభంగము కావించుటలో మీలో ఎవరు సమర్థులు? అని నాకు శీఘ్రముగా చెప్పబడుగాక (25) అని ఇంద్రుడు అప్సరసలతో పలికెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శక్రవచః శ్రుత్వా నోచే కాపి మహామునే,
అథ శక్రః ప్రకోపేన ప్రత్యువాచాప్సరో గణమ్॥ ॥26॥

తా॥ ఈవిధమైన ఇంద్రుని పలుకులు వినిన అప్సరసలతో ఎవరును మాటలాడకుండిరి. ఓ మహామునీ! అప్పుడు దేవేంద్రుడు మహాక్రోధముతో అప్సరోగణమును గూర్చి మరల ఇట్లనెను (26) అని బ్రహ్మ అనెను.

ఇంద్ర ఉవాచ :-

మూ॥ ఉత్తరం నా బ్రవీత్ కించి ద్యామ స్తర్హివయం స్వయమ్,
సజ్జా భవన్తు విబుధాః సైన్యైరాయాన్తు మా చిరమ్,
ఘాతయామో వయం శత్రుం తపసా స్వర్గకాముకమ్॥ ॥27॥

తా॥ మీరు ఏవిధమైన సమాధానమును చెప్పలేదు. అట్లైన మేమే స్వయముగా వెళ్లెదము. ఓ విబుధులారా సైన్యములతో

సిద్ధముకండు. రండు ఆలసించవలదు. తపస్సు ద్వారా స్వర్గమును కోరుచున్న శత్రువును (యముని) చంపెదము (27). అని ఇంద్రుడు చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్తే సతి దేవానాం సేనా ప్రాదుర్బభూవ హ,
ఇతీన్ద్ర హృదయం జ్ఞాత్వా హరిణా లోకధారిణా॥ ॥28॥

ప్రేషితం చక్రిణా చక్రం రక్షణాయ యమస్య హి,
చక్రం యత్రాఽభవత్తత్ర చక్రతీర్థ మనుత్తమమ్॥ ॥29॥

అథేన్ద్రం మేనకా ప్రాహ శఙ్కితేతి వచస్తదా॥ ॥30॥

తా॥ ఇంద్రుడిట్లు చెప్పగనే సురుల సేన సిద్ధమై వచ్చెను. ఈ విధమైన ఇంద్రుని మనస్సును గ్రహించిన లోకాధారియైన హరిచేత యముని రక్షణకై చక్రము పంపించబడినది. యముని రక్షణకై ఎచ్చటనైతే చక్రము ఉండునో అక్కడ ఉత్తమోత్తమమైన చక్రతీర్థము ఏర్పడెను (28, 29). ఇది చూచి శంకించిన మేనక అప్పుడు ఇంద్రునితో ఇట్లు పలికెను (30). అని బ్రహ్మ నుడివెను.

మేనకోవాచ :-

మూ॥ కాలావలోకనే నాలం కాచిదస్తి సురేశ్వర!
మరణం చ వరం దేవ భవతో న యమాత్ పునఃు॥ ॥31॥

రూపయౌవనమత్తేయం గణికాయాచనం ప్రభో,
ప్రేషణం తత్ప్రయచ్ఛైషా స్వామిత్వం మన్యతే త్వయా॥ ॥32॥

తా॥ మేనక ఇట్లనెను - ఓ సురేన్ద్రా! మాలో ఏ ఒక్కరు కూడా యముని వైపు కన్నెత్తి చూడనైనను సమర్థులు లేరు. కాని యముని వలన దేవా! మీ మరణము మాత్రము తగదు (31). రూప యౌవన సంపన్నమైన ఈ గణికయొక్క యాచనమిది. మీరు మాకు స్వామియని భావించిన నన్ను పంపించుడు. ఇదిగో వెడలెదను(32).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా వచ స్తస్యాఃు శక్రఃు సురవరేశ్వరఃు;
ఆదిదేశాబలాం క్షామాం సత్కృత్య గణికాం తథా॥ ॥33॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - మేనక పలికిన ఈ మాటలు విని సురవరేశ్వరుడైన ఇంద్రుడు అబలా, క్షామా, గణికయైన మేనకను సత్కరించి అట్లే ఆదేశించెను (33).

శక్ర ఉవాచ :-

మూ॥ గణికే గచ్ఛ మే కార్యం కురు సుందరి మా చిరమ్,
కృతకృత్యాఽగతా భూయో వల్లభా మే యథా శచీ॥ ॥34॥

తా॥ ఓ సుందరీ! గణికా! వెళ్లుదము నా కార్యమును నెరవేర్చుము. జాగు చేయవలదు. కృతకృత్యురాలవై మరల తిరిగివచ్చి శచీదేవివలె నాకు ప్రియమైనదానవు కాగలవు (34). అని ఇంద్రుడనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యాకర్ణ్య వచః శక్రా దుత్పత్య గణికా దిశః,
క్షణేన యమసాన్నిధ్య మాయాతా చారురూపిణీ॥ ॥35॥

యమాన్తిక మనుప్రాప్తా ద్యోత యన్తీ దిశోదశ,
సలీలం లలితం బాలా జగౌ హిందోలకం కలమ్ (చంచలం)॥ ॥36॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఈవిధమైన ఇంద్రుని మాటలు విని గణికయైన మేనక ఆకాశమున కెగసి చారురూపిణియై క్షణములో యముని సన్నిధికి చేరినది (35). దశ దిక్కులను ప్రకాశింపచేయుచు యముని సమీపమునకేతెంచిన ఆ బాలా మేనక విలాసముగ, లలితముగ అవ్యక్తమధురముగా హిందోలికా రాగమున గానము చేసెను (36).

మూ॥ తత శ్చచాల కాలస్య మనో లోలం చలాచలమ్,
అథోన్మీల్య యమో నేత్రే కామపావకపూరితే॥ ॥37॥

తస్యాం వ్యాపారయామాస శ్రేయః శత్రౌ మహామునే!
తతో విలీయ సా సద్యః సరిత్త్వమగమత్తదా॥ ॥38॥

గౌతమ్యాం తు సమాగమ్య గణికాగణ కింకరైః,
గీయమానా గతా స్వర్గే తస్య తీర్థ ప్రభావతః॥ ॥39॥

గచ్ఛన్తీం గణికాం దృష్ట్వా విమానస్థాం దివం ప్రతి,
విస్మయం పరమం ప్రాప్తః కాలస్తరలలోచనః,
ఆఽఽదిత్యేన స చాఽఽగత్య ఏవముక్తో యమస్తదా॥ ॥40॥

తా॥ అప్పుడు యముని యొక్క మనస్సు చంచలమై విచలితమయ్యెను. అనంతరము యముడు కామాగ్నిపూర్ణములైన తన కన్నులను తెరచెను (37). ఓ మహామునీ! శత్రుకల్యాణకారిణియైన ఆ మేనకపై చూపులను ప్రసరింపచెసెను. అప్పుడు ఆ మేనక వెందటనే అదృశ్యమై నదీరూపమునొందెను (38). గౌతమీ నదిలో చేరి ఆ గౌతమీ ప్రభావముచే గణికాగణ కింకరులచే గానము చేయబడుచు స్వర్గమునకు వెడలెను (39). విమానారూఢయై స్వర్గమునకు వెడలుచున్న ఆ గణికను చూచి చంచలలోచనుడైన యముడు మిక్కిలి విస్మయమందెను. అప్పుడు స్వయముగ ఆదిత్యుడు వచ్చి యమునితో నిట్లనెను (40).

సూర్య ఉవాచ :-

మూ॥ కురు పుత్ర నిజం కర్మ ప్రజానాం త్వం పరిక్షయమ్,
పశ్య వాతం సదా వాన్తం సృజన్తం వేధసం ప్రజాః॥
పర్యటన్తం త్రిలోకీం మాం వహన్తీం వసుధాం ప్రజాః॥ ॥41॥

తా॥ సూర్యుడిట్లనెను - పుత్రా! ప్రజాపరిక్షయమనెడు నీ పనిని నీవు నిర్వహింపుము. ఎవరి పని వారు చేయనగును. ఎల్లప్పుడు వీచుచున్న గాలిని చూడుము. ప్రజలను సృష్టించు బ్రహ్మను చూడుము. ఎల్లప్పుడు ముల్లోకములను పర్యటించుచున్న నన్ను చూడుము. ప్రజలను వహించుచున్న వసుధను చూడుము. ఎవరి కార్యములను వారు నిర్వహించుట తగును (41).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి శ్రుత్వా యమో వాక్యం పితు ర్వచన మబ్రవీత్॥ ॥42॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఈవిధమైన తండ్రియైన సూర్యుని మాటలు వినిన యముడు ఇట్లు పలికెను (42).

యమ ఉవాచ :-

మూ॥ ఏత న్న గర్హితం కర్మ కుర్యామహమిదం ధ్రువమ్,
కర్మణ్య స్మిన్మహాక్రూరే సమావేష్టుం న వాఽర్హసి॥ ॥43॥

తా॥ 'నింద్యమైన ఈ కర్మ నేను నిశ్చయముగ చేయలేను. మహాక్రూరమైన ఈ పనిలో నన్ను ప్రవేశపెట్టుటకు నీవు తగవు' అని యముడు సూర్యునితో ననెను (43).

మూ॥ ఇతి శ్రుత్వా చ తద్వాక్యం భానుర్వచన మబ్రవీత్,
కిం నామ గర్హితం కర్మ తవ కర్తు మలం యమ॥ ॥44॥

కిం న దృష్టా త్వయా యాన్తీ గణికా గణకింకరైః,
గీయమానా దివం సద్యో గౌతమీతోయ మాప్లుతా॥ ॥45॥

త్వయా చాత్ర తపస్తీవ్రం కృతం పుత్ర సుదుష్కరమ్,
నైవాన్తం తస్య పశ్యామి తస్మాద్ గచ్ఛ నిజం పురమ్॥ ॥46॥

ఇత్యుక్త్వా భగవాన్ భానుస్తత్ర స్నాత్వా గతో దివమ్,
యమోఽపి సంగమేస్నాత్వా తతో నిజపురం యమౌ॥ ॥47॥

తా॥ ఈవిధమైన యముని మాటలు విని సూర్యుడిట్లనెను - ఓ యమా నీ పని గర్హితమైనదా! ఐన చేయవలదు (44). గణిక గౌతమి తోయమున స్నానమాడి వెంటనే గణకింకరులతో గానము చేయబడుచు స్వర్గమునకు వెళ్లుచుండుట నీవు చూడలేదా? (45) ఓ పుత్ర! నీవును ఇచ్చట దుష్కరమైన తీవ్రమగు తపస్సును చేసితివి. దానికి అంతమేమో నాకు అగుపడుటలేదు. కావున నీవు నీ పురమునకు వెళ్లుము (46). అని చెప్పి పూజ్యుడైన భాస్కరుడు ఆ గౌతమీ నదిలో స్నానమును చేసి స్వర్గమునకు వెళ్లెను. యముడు కూడ ఆ సంగమమున స్నానము చేసి తన పురమునకు వెళ్లెను (47).

మూ॥ భూతహాపి తతః శఙ్కాం తత్యాజ చ మహామునే,
తథా దృష్ట్వా యమం యాన్తం చక్రే చక్రం ప్రయాణకమ్॥ ॥48॥

భగవాన్ యత్ర గోవిన్దో వనమాలా విభూషితః,
ఇతి యః శృణుయా న్మర్త్యః పఠేద్వాపి సమాహితః॥ ॥49॥

ఆపదస్తస్య నశ్యన్తి దీర్ఘమాయు రవాప్నుయాత్॥ ॥50॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
చక్రతీర్థ గణికాసంగమ వర్ణనం నామ షడశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తదశోఽధ్యాయః॥

తా॥ ఓ మహామునీ! నారదా! యముడు కూడ అనంతరము శంకను వదలిపెట్టెను. అట్లు అనుమానమును వీడి వెళ్లుచున్న యముని చూచి విష్ణుచక్రము వనమాలా విభూషితుడైన భగవానుడైన గోవిందుని చెంతకు ప్రయాణమై వెళ్లెను. ఇది ఏ మానవుడైతే సమాహితచిత్తుడై వినునో, లేదా చదువునో అట్టివానికి కల ఆపదలు నశించును. అట్టివాడు దీర్ఘాయువుతో జీవించును (49, 50).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కావించబడిన ఆంధ్రానువాదమున చక్రతీర్థ గణికాసంగమ వర్ణన మనెడి ఎనుబది యారవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పదునేడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తశీతి తమోఽధ్యాయః ॥87॥

గౌతమీ మాహాత్మ్యే అష్టాదశోఽధ్యాయః ॥18॥

18. అహల్యా సంగమ-ఇన్ద్రతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అహల్యా సంగమం చేహ తీర్థం త్రైలోక్యపావనమ్,
శృణు సమ్యఙ్మునిశ్రేష్ఠ తత్ర వృత్తమిదం యథా॥ ॥1॥

కౌతుకేనాతి మహతా మయా పూర్వం మునీశ్వర,
సృష్టా కన్యా బహువిధా రూపవత్యో గుణాన్వితాః॥ ॥2॥

తాసా మేకాం శ్రేష్ఠతమాం నిర్మమే శుభలక్షణామ్,
తాం బాలాం చారుసర్వాఙ్గీం దృష్ట్వా రూపగుణాన్వితామ్॥ ॥3॥

కో హ్యస్యాః పోషణే శక్త ఇతి మే బుద్ధిరావిశత్,
న దైత్యానాం సురాణాం చ న మునీనాం తథైవచ॥ ॥4॥

నాస్త్యఽస్యాః పోషణే శక్తి రితి మే బుద్ధి రన్వభూత్,

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఓ మునివరా! త్రైలోక్య పావనమైన అహల్యా సంగమము ఇచ్చట కలదు. అచ్చట ఏమి జరిగినదో అది చెప్పెదను, బాగుగ వినుము (1). ఓ మునీశ్వరా! మిక్కిలి గొప్ప కౌతుకముతో నేను పూర్వము రూపవతులు, గుణాన్వితులైన బహువిధ కన్యలను సృష్టించితిని (2). వారిలో మిక్కిలి శ్రేష్ఠురాలును, శుభలక్షణయునగు ఒక బాలికను నిర్మించితిని, అందమైన సర్వాంగములు గల రూపగుణాన్వితయును ఐన ఆ బాలను చూచి ఈమెను పోషించుటకు ఎవడు శక్తుడగునని నాకాలోచనకల్గెను. దైత్యులలోను, సురులలోను, అట్లే మునులలోను ఎవరికిని ఈమెను పోషించు శక్తి లేదని నాకు తోచినది (3, $4^{1}/_{2}$).

మూ॥ గుణ జ్యేష్ఠాయ విప్రాయ తపోయుక్తాయ ధీమతే॥ ॥5॥

సర్వలక్షణ యుక్తాయ వేదవేదాఙ్గ వేదినే,
గౌతమాయ మహాప్రాజ్ఞా మదదం పోషణాయ తామ్॥ ॥6॥

పాలయస్య మునిశ్రేష్ఠ యావదాప్నుతి యౌవనమ్,
యౌవనస్థాం పునః సాధ్వీం ఆనయేథా మమాన్తికమ్॥ ॥7॥

తా॥ ఇట్లాలోచించి గుణములలో శ్రేష్ఠుడు, విప్రుడు, తపోవంతుడు, బుద్ధిమంతుడు, సర్వలక్షణ సంపన్నుడు, వేద-వేదాఙ్గముల నెరింగినవాడునగు గౌతమునకు మహాప్రాజ్ఞురాలగు ఆ బాలను పోషణమునకై ఇచ్చితిని (5-6), మనిశ్రేష్ఠా ఈ బాలను యౌవనవతి యగువరకు పోషించుము. యౌవనవతి కాగానే ఈ సాధ్విని నావద్దకు తెమ్ము (7).

మూ॥ ఏవముక్త్వా గౌతమాయ ప్రాదాం కన్యాం సుమధ్యమామ్,
తామాదాయ మునిశ్రేష్ఠ తపసా హతకల్మషః॥ ॥8॥

తాం పోషయిత్వా విధవ దలంకృత్య మమాన్తికమ్,
నిర్వికారో మునిశ్రేష్ఠోహ్యహల్యా మానయత్తదా॥ ॥9॥

తా॥ ఇట్లు చెప్పి సుమధ్యమయగు ఆ కన్నెను గౌతమున కొసగితిని. ఓ మునిశ్రేష్ఠా! నారదా! తపస్సుచేత నిష్కల్మషుడగు గౌతముడు ఆమెను తీసుకొని పోయెను. విధివిధానముగా ఆ బాలను పోషించి పెంచి, యౌవనవతియైన ఆ అహల్యను నిర్వికారుడైన, మునిశ్రేష్ఠుడగు గౌతముడు చక్కగ అలంకరించి నా చెంతకు తీసుకొని వచ్చెను (8-9).

మూ॥ తాం దృష్ట్వా విబుధాః సర్వే శక్రాగ్ని వరుణాదయః,
మమ దేయా సురేశాన ఇత్యూచుస్తే పృథక్పృథక్॥ ॥10॥

తథైవ మునయః సాధ్యా దానవా యక్ష రాక్షసాః,
తాన్ సర్వానాగతాన్ దృష్ట్వా కన్యార్థమథ సఙ్గతాన్॥ ॥11॥

ఇన్ద్రస్య తు విశేషేణ మహాంశ్చాభూ త్తదాఽగ్రహః,
గౌతమస్య తు మహాత్మ్యం గాంభీర్యం ధైర్యమేవ చ॥ ॥12॥

స్మృత్వా సువిస్మితో భూత్వా మమైవ మభవత్సుధీః,
దేయేయం గౌతమాయైవ నాన్యయోగ్యా శుభాననా॥ ॥13॥

తస్మా ఏవతు తాం దాస్యే తథాప్యేవ మచిన్తయమ్,
సర్వేషాం చ మతిర్ధైర్యం మథితం బాలయానయా॥ ॥14॥

అహల్యేతి సురైః ప్రోక్తం మయాచ ఋషిభిస్తదా,
దేవానృషీంస్తదా వీక్ష్య మయా తత్రోక్తముచ్చకైఃః॥ ॥15॥

తా॥ ఆ కన్యను చూచి ఇంద్ర-అగ్ని-వరుణాదులందరు సురులు ఓ సురేశాన! ఈ కన్యక నాకే ఇవ్వతగినదని ఒక్కొక్కరు

చెప్పిరి (10). అట్లే మునులు, సాధ్యులు, దానవులు, యక్షులు, రాక్షసులు ఒక్కరొక్కరు ఆమెను తమకే ఇమ్మని వేడిరి. కన్యక కొరకై అచ్చట గుమికూడిన వచ్చినవారి నందరిని చూచి ఇంద్రునికి "ఎట్టులైనా ఈ కన్నెను పొందవలె" నను పట్టుదలకలిగెను. గౌతముని మాహాత్మ్యము, గాంభీర్యము, ధైర్యములను చూచి, స్మరించి సువిస్మితుడనైన నాకిట్టి బుద్ధి పుట్టెను. "ఈ బాల గౌతమునకే ఇవ్వతగినది. ఈ శుభానన ఇతరులకు తగదు (11-13). అతనికే ఆ కన్యకనిచ్చెదను" అని. ఐనప్పటికిని ఇట్లాలోచించితిని "ఈ బాలికచే అందరి బుద్ధి, ధైర్యము మథింపచేయబడినది (14). కాన 'అహల్య' యని దేవతలచే పిలువబడినది. నేను, ఋషులును అట్లే పిలిచితిమి. అప్పుడు నరులను, ఋషులను చూచి అక్కడ ఉచ్చైఃస్వరముతో (గట్టిగా) ఇట్లు చెప్పితిని (15).

మూ॥ తస్మై సా దీయతే సుభ్రూర్యః పృథివ్యాః ప్రదిక్షిణామ్,
కృత్వోపతిష్ఠతే పూర్వం న చాన్యస్మై పునః పునః॥ ॥16॥

తతః సర్వే సురగణాః శ్రుత్వా వాక్యం మయేరితమ్,
అహల్యార్థం సురా జగ్ముః పృథివ్యాశ్చ ప్రదక్షిణే॥ ॥17॥

తా॥ "భూ ప్రదక్షిణము గావించి ఎవరు ముందుగా వచ్చెదరో వారికే ఈ సుందరి ఒసంగబడును. వేరొకరికి ఇవ్వబడదు. మరల మరల ఇవ్వబడదు (16)"అని. అనంతరము నేను చెప్పిన వాక్యమును విని సురగణములన్నియు అహల్య కొరకై భూప్రదక్షిణము చేయుటకు వెళ్లెను (17).

మూ॥ గతేషు సురసంఘేషు గౌతమోఽపి మునీశ్వర,
ప్రయత్న మకరోత్కించి దహల్యార్థ మిమం తథా॥ ॥18॥

ఏతస్మిన్నంతరే బ్రహ్మన్సురభిః సర్వకామధుక్,
అర్ధప్రసూతా హ్యభవత్తాం దదర్శ స గౌతమః॥ ॥19॥

తస్యాః ప్రదక్షిణం చక్రే ఇయమూర్వీతి సంస్మరన్,
లిఙ్గస్య చ సురేశస్య ప్రదక్షిణ మథాకరోత్॥ ॥20॥

తా॥ ఓ మునీశ్వర! దేవసంఘములన్నియు వెళ్లినవగుచుండ గౌతముడును అహల్య కొరకు ఈ చిన్న ప్రయత్నమును చేసెను. ఓ బ్రహ్మా! ఇంతలో అక్కడకు సర్వకామములను ఇచ్చెడు కామధేనువు అర్ధప్రసూత యగుచు ఏగుదెంచెను. గౌతముడు దానిని చూచెను (18, 19). ఇది భూమి యని స్మరించుచు ఆ కామధేను ప్రదక్షిణమును చేసెను. అనంతరము సురేశ్వరుని లిఙ్గమునకును ప్రదక్షిణమును గావించెను (20).

మూ॥ తయోః ప్రదక్షిణం కృత్వా గౌతమో మునిసత్తమః,
సర్వేషాం చైవ దేవానా మేకం చాపి ప్రదక్షిణమ్॥ ॥21॥

నైవా భవ ద్భువో గన్తుః సంజాతం ద్వితయం మమ,
ఏవం నిశ్చిత్య స ముని ర్మమాన్తిక మథా భ్యగాత్॥ ॥22॥

తా॥ ఆ కామధేను ప్రదక్షిణ, లింగప్రదక్షిణలు చేసి మునీశ్వరైన గౌతముడు, సర్వదేవతలలోను ఏ ఒక్కరు భూ ప్రదక్షిణ పూర్తిచేసి రాకుండుటచే ఆ విషయమును నిశ్చయించుకొని ఆ ముని నాచెంతకు వచ్చెను (21, 22).

మూ॥ నమస్కృత్వా బ్రవీ ద్వాక్యం గౌతమో మాం మహామతిః,
కమలాసన విశ్వాత్మన్ నమస్తేఽస్తు పునః పునః॥ ॥23॥

ప్రదక్షిణీకృతా బ్రహ్మన్మమేయం వసుధాఖిలా,
యదత్ర యుక్తం దేవేశ జానీతే తద్భవాన్వ్యయమ్॥ ॥24॥

మయా తు ధ్యాన యోగేన జ్ఞాత్వా గౌతమమబ్రవమ్,
తవైవ దీయతే సుభ్రూః ప్రదక్షిణ మిదం కృతమ్॥ ॥25॥

తా॥ మహామతియైన గౌతముడు నాకు నమస్కరించి ఈ వాక్యమును పలికెను. "ఓ కమలాసన! విశ్వాత్మా నీకు మరల మరల నమస్కారము. ఓ బ్రహ్మా! ఈ అఖిలమైన వసుధ ఇదిగో ప్రదక్షిణ చేయబడినది. ఇది యుక్తమెట్లో నీవు స్వయముగా ఎరుంగెదవు" (23, 24). అప్పుడు నేను ధ్యానయోగముచే విషయము తెలుసుకొని గౌతమునితో ఇట్లంటిని. ఇట్లు నీవు భూప్రదక్షిణము చేసితివి. ఈ సుభ్రు అహల్య నీకే ఇవ్వబడుచున్నది(25).

మూ॥ ధర్మం జానీహి విప్రర్షే దుర్జ్ఞేయం నిగమైరపి,
అర్ధ ప్రసూతా సురభిః సప్తద్వీపవతీ మహీ॥ ॥26॥

కృతా ప్రదక్షిణా తస్యాః పృథివ్యాః సా కృతా భవేత్,
లిఙ్గం ప్రదక్షిణీకృత్య తదేవ ఫల మాప్నుయాత్॥ ॥27॥

తస్మా త్సర్వ ప్రయత్నేన మునే గౌతమ సువ్రత,
తుష్టోఽహం తవ ధైర్యేణ జ్ఞానేన తపసా తథా॥ ॥28॥

దత్తేయం ఋషిశార్దూల కన్యా లోకవరా మయా,
ఇత్యుక్త్వాహం గౌతమాయ అహల్యా మదదం మునే॥ ॥29॥

తా॥ ఓ బ్రహ్మర్షీ! వేదములచేతను తెలుసుకొనజాలని ధర్మమును చెప్పెదను వినుము. అర్ధప్రసూతయైన కామధేనువు సప్తద్వీపవతియైన వసుంధర యగును (26). అట్టి సురభి యొక్క ప్రదక్షిణమును నీవు చేసితివి. కాన ఆ ప్రదక్షిణము పృథివీ ప్రదక్షిణము చేసినట్లగును. లింగమును ప్రదక్షిణము చేసినను పృథివీ ప్రదక్షిణము చేసిన ఫలము లభించును (27). ఓ మునీ! సువ్రతా! గౌతమా! అందువలన సర్వప్రయత్నముచే ఆ ప్రదక్షిణమును నీవు చేసితివి. నీ ధైర్యముచే, జ్ఞానముచే, తపస్సుచేతను నేను సంతోషించితిని (28). ఓ ఋషివరా! లోకమున శ్రేష్ఠురాలగు ఈ కన్యను నేను నీకిచ్చితిని" అని చెప్పి నేను గౌతమునకు అహల్యనిచ్చితిని (29).

మూ॥ జాతే వివాహే తే దేవాః కృత్వేలాయాః ప్రదక్షిణమ్,
శనైః శనై రథాఽగత్య దదృశుః సర్వ ఏవ తే॥ ॥30॥

తం గౌతమ మహల్యాం చ దామ్పత్యం ప్రీతివర్ధనమ్,
తే చాగత్యాథ పశ్యన్తో విస్మితాశ్చాభవన్సురాః॥ ॥31॥

తా॥ అహల్యా గౌతముల వివాహము కాగా ఆ దేవతలు ఇలా ప్రదక్షిణము గావించి మెల్లెమెల్లెగా వచ్చి వారందరును

వీరిని చూసిరి (30). ఆ సురులు వచ్చి ఆ గౌతమునీ, అహల్యను, వారి ప్రీతివర్ధనమైన దాంపత్యమును చూచుచు ఆశ్చర్యపడిరి (31).

మూ॥ అతిక్రాన్తే వివాహే తు సురాః సర్వే దివం యయుఃౖ,
సమత్సరః శుచీభర్తా తామీక్ష్య చ దివం యయౌ॥ ॥32॥

తా॥ ఇట్లు వీరి వివాహ విధి పూర్తికాగా సురులందరు స్వర్గమునకు వెడలిరి. కాని శచీపతియయైన ఇంద్రుడు ఈర్ష్యతో కూడినవాడై ఆ అహల్యను చూచుచు దివమునకు వెళ్లెను (32).

మూ॥ తతః ప్రీతమనా స్తస్మై గౌతమాయ మహాత్మనే,
ప్రాదాం బ్రహ్మగిరిం పుణ్యం సర్వకామప్రదం శుభమ్॥ ॥33॥

తా॥ అనంతరము సంతోషమనస్కుడనై మహాత్ముడగు ఆ గౌతమునకు సర్వకామదాయకమైన, పుణ్యప్రదమగు బ్రహ్మగిరిని ఒసంగితిని (33).

మూ॥ అహల్యాయాం మునిశ్రేష్ఠో రమే తత్ర స గౌతమఃౖ,
గౌతమస్య కథాం పుణ్యాం శ్రుత్వా శక్ర స్త్రివిష్టపేే॥ ॥34॥

తమాశ్రమం తం చ మునిం తస్య భార్యా మనిన్దితామ్,
భూత్వా బ్రాహ్మణ వేశేన ద్రష్టు మాగా చ్ఛతక్రతుఃౖ॥ ॥35॥

తా॥ ఆ బ్రహ్మగిరిపై మునిశ్రేష్ఠుడగు గౌతముడు అహల్యతో గూడి సుఖించుచుండెను. స్వర్గమందున్న దేవేంద్రుడు గౌతముని పుణ్య వృత్తాన్తమును విని (34) ఆ ఆశ్రమమును, ఆ మునిని, అనిన్దితయగు అతని భార్యయగు అహల్యను బ్రాహ్మణ వేశమున చూడవచ్చెను (35).

మూ॥ స దృష్ట్వా భవనం తస్య భార్యాం చ విభవం తథా,
పాపీయసీం మతిం కృత్వా అహల్యాం సముదైక్షతౖ॥ ॥36॥

నాఽఽత్మానం న పరం దేశం కాలం శాపా దృషేర్భయమ్,
న బుబోధ తదా వత్స కామాకృష్టఃౖ శతక్రతుఃౖ॥ ॥37॥

తా॥ ఆ ఇంద్రుడు గౌతముని భవనమును, భార్యను, వైభవమును చూచి పాపబుద్ధికలవాడై అహల్యను పరికించెను (36). నాయనా! అప్పుడు కామపరవశుడైన శతక్రతువు తనను, పరుని, దేశకాలమును ఆలోచించకుండెను. ఋషి శాపమువలన భయమును కూడ పొందలేదు (37).

మూ॥ తద్ధ్యాన పరమో నిత్యం సురరాజ్యేన గర్వితఃౖ,
సంతప్తాఙ్గఃౖ కథం కుర్యాం ప్రవేశో మే కథం భవేత్॥ ॥38॥

ఏవం వస న్విపరూపో నాన్తరం త్వధ్యగచ్ఛత,
స కదాచి న్మహాప్రాజ్ఞఃౖ కృత్వా పౌర్వాహ్ణికీం క్రియామ్॥ ॥39॥

సహితో గౌతమఃౖ శిష్యై ర్నిర్గతశ్చాశ్రమాద్బహిఃౖ,

తా॥ సురరాజ్యముచే గర్వితుడై ఆ అహల్యా ధ్యానమందే ఆసక్తుడై సంతాపమునొందు శరీరము గలవాడై "ఎట్లు చేయుదును. నాకు ఆ భవనమున ప్రవేశమెట్లు లభించును (38). ఇట్లు ఆలోచించి విప్రరూపమును దాల్చినవాడై కూడ లోపలికి ప్రవేశింపజాలకుండెను. మహాప్రాజ్ఞుడగు ఆ గౌతముడు ఒకానొకనాడు పూర్వాహ్ణ క్రియలు నిర్వర్తించుకొని (39) శిష్యులతో కూడి ఆశ్రమము నుండి బయటకు వెళ్లెను ($40^1/_2$).

మూ॥ ఆశ్రమం[1] గౌతమీం విప్రాన్ ధా[2]న్యాని వివిధాని చ॥ ॥40॥

ద్రష్టుం గతో మునివరః ఇన్ద్రస్తం సముదైక్షత,
ఇద మన్తర మిత్యుక్త్వా చక్రే కార్యం మనఃప్రియమ్॥ ॥41॥

రూపం కృత్వా గౌతమస్య ప్రియేప్సుః స శతక్రతుః,
తాం దృష్ట్వా[3] చారుసర్వాఙ్గీం అహల్యాం వాక్య మబ్రవీత్॥ ॥42॥

తా॥ మునివరుడు ఆశ్రమమును, గౌతమిని, విప్రులను, వివిధ ధాన్యములను చూడబోయెనని గౌతముని గూర్చి ఇంద్రుడు తలంచెను. ఇదే తగిన సమయమని తలచి తన మనస్సుకు ప్రియమైన పనిచేసెను (40, 41). తనకు ప్రియమైన అహల్యను పొందగోరిన ఇంద్రుడు గౌతముని రూపమును దాల్చి అందమైన సర్వాంగములు కల అహల్యను చూచి ఇట్లు మాటలాడెను (42).

ఇన్ద్ర ఉవాచ :-

మూ॥ ఆకృష్టోఽహం తవ గుణై రూపం స్మృత్వా స్థలత్పదః,
ఇతి బ్రువన్నసన్నస్త్ర మాదాయాన్తః సమావిశత్॥ ॥43॥

న బుబోధ త్వహల్యా తం జారం మేనే తు గౌతమమ్,
రమమాణా యథా సౌఖ్యం ప్రాగాచ్ఛ్రేయః స గౌతమం॥ ॥44॥

తా॥ "నీ గుణములచే నేను ఆకర్షింపబడితిని, నీ రూపమును చూచి దారితప్పితిని". అని ఇంద్రుడు పలుకుచు, నవ్వుచు, ఆమె చేయిపుచ్చుకొని లోపల ప్రవేశించెను (43). అహల్య అతనిని జారునిగా గుర్తించకుండెను. గౌతముడనియే తలంచెను. అట్లు తలంచి యథాసుఖముగా రమించుచుండెను. అంతట బయటకు వెళ్లిన గౌతముడు శిష్యులతో తిరిగివచ్చెను (44).

మూ॥ ఆగచ్ఛన్తం నిత్యమేవ అహల్యా ప్రియవాదినీ,
ప్రతియాతి ప్రియం వక్తి తోషయన్తీ చ తం గుణైః॥ ॥45॥

తామదృష్ట్వా మహాప్రాజ్ఞో మేనే తన్మహదద్భుతమ్,
ద్వారస్థితం మునిశ్రేష్ఠం సర్వే పశ్యన్తి నారద॥ ॥46॥

అగ్నిహోత్రస్య శాలాయా రక్షిణో గృహకర్మిణః,
ఊచు ర్మునివరం భీతా గౌతమం విస్మయాన్వితాః॥ ॥47॥

తా॥ అహల్య ప్రతి నిత్యము ప్రియముగా పలుకుచు వచ్చుచున్న భర్తకు ఎదురేగునదై ప్రీతిగా పలుకరించుచు తన గుణములచే సంతోషపరచెడిది (45). మహాప్రాజ్ఞుడైన గౌతముడీరోజు ఆమె తనకు ఎదురేగిరావటము కానక

అది గొప్ప అద్భుతమని తలంచెను. ఓ నారదా! వచ్చి ద్వారమందున్న మునివరుని అందరు ఆశ్చర్యముతో చూచుచుండిరి (46). అగ్నిహోత్ర రక్షకులు, గృహరక్షకులు, ఇంటిపని చేయువారు అందరును భయపడుచు మునివరుడైన గౌతముని చూచి విస్మయమును పొందినవారగుచు ఇట్లు పలికిరి (47).

1) ఆశ్రమే. 2) నిచ వనాని. 3) గత్వా

రక్షిణ ఊచుః :-

మూ॥ భగవన్ కిమిదం చిత్రం బహిరన్తశ్చ దృశ్యసే,
ప్రియయాన్తః ప్రవిష్టోఽసి తథైవ చ బహిర్భవాన్॥
అహో తపః ప్రభావోఽయం నానారూపధరో భవాన్॥ ॥48॥

తా॥ రక్షిణులు ఇట్లు పల్కిరి - "భగవంతుడా! ఇదేమి చిత్రము" బయట, లోనను నీవే యున్నావు. ప్రియురాలితో లోనికేగితివి, అట్లే బయట అగుపడుచున్నావు. నీవు నానారూపధరుడవైనావు. ఆహా! తపః ప్రభావము ఇది" అని (48).

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా విస్మితస్త్వన్తః ప్రవిష్టః కో ను తిష్ఠతి,
ప్రియే అహల్యే భవతి కిం మాం న ప్రతిభాషసే॥ ॥49॥

ఇత్యృషేర్వచనం శ్రుత్వా అహల్యా జారమబ్రవీత్॥ ॥50॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఈ విధమైన రక్షకుల మాటలు విని గౌతముడు ఆశ్చర్యపడుచు ఎవడు లోన ప్రవేశించియున్నాడు? అని తలంచుచు ప్రియా! అహల్యా! నీవు నాకు ఏల సమాదానమిచ్చుటలేదు అనెను. ఋషియొక్క ఈ మాటలు వినిన అహల్య జారునితో ఇట్లనెను (49, 50) -

అహల్యోవాచ :-

మూ॥ కో భవాన్మునిరూపేణ పాపం త్వం కృతవానసి,
ఇతి బ్రువన్తీ శయనా దుత్థితా సత్వరం భయాత్॥ ॥51॥

స చాపి పాపకృచ్ఛక్రో బిడాలోభూన్మునేర్భయాత్,
ప్రస్తాం చ వికృతాం దృష్ట్వా స్వప్రియాం దూషితాం తదా॥ ॥52॥

ఉవాచ స మునిః కోపా త్కిమిదం సాహసం కృతమ్,
ఇతి బ్రువన్తం భర్తారం సాఽపి నోవాచ లజ్జితా॥ ॥53॥

తా॥ అహల్య ఇట్లనెను - "ముని రూపమున పాపము చేసితివి. నీవెవరు?" అని పలుకుచు భయముతో సత్వరముగ శయనము నుండి లేచినది (51). పాపకారియైన ఆ ఇంద్రుడును మునివలన భయముతో పిల్లి యయ్యెను. అప్పుడు ఆ గౌతముడు చెదరిన, వికృతముగా నున్న, దూషితయైన తన ప్రియకళత్రమును చూచి కోపముతో "ఏల ఈ సాహసమును చేసితివి?" అని అడిగెను. ఆ అహల్యయు ఇట్లు ప్రశ్నించెడు భర్తను చూసి సిగ్గుతో ఏమియు పలుకకుండెను (52, 53).

మూ॥ అన్వేషయంస్తు తం జారం బిడాలం దదృశే మునిః,
కో భవానితి తం ప్రాహ భస్మీకుర్యాం మృషావదన్॥ ॥54॥

తా॥ ముని ఆ జారుని అన్వేషించుచు బిడాలమును చూచెను. "నీవెవరు" అని దానినడిగెను. అసత్యమును చెప్పిన నిన్ను భస్మము చేతుననెను (54).

ఇన్ద్ర ఉవాచ :-

మూ॥ కృతాఞ్జలి పుటో భూత్వా చైవ మాహ శచీపతిః,
శచీభర్తా పరాంభేత్తా తపోధన పురుష్టుతః॥ ॥55॥

మమేదం పాప మాపన్నం సత్య ముక్తం మయానఘ,
మహద్విగర్హితం కర్మ కృతవానస్మ్యహం మునే॥ ॥56॥

స్మరసాయకనిర్భిన్నహృదయాః కిం న కుర్వతే,
బ్రహ్మన్ మయి మహాపాపే క్షమస్వ కరుణానిధే॥ ॥57॥

సన్తః కృతాపరాధేఽపి న రౌక్ష్యం జాతు కుర్వతే,
నిశమ్య తద్వచో విప్రో హరిమాహ రుషాన్వితః[1]॥ ॥58॥

తా॥ ఇంద్రుడిట్లు పలికెను - ఇంద్రుడు చేతులు జోడించినవాడై ఇట్లనెను - "ఓ తపోధనా! శచీపతిని, పురభిదుడను, పురుష్టుతుడను, ఇంద్రుడను (55). ఓ అనఘా! ఈ పాపమును నేనే చేసితిని. సత్యము చెప్పితిని. ఓ మునీ! నేను మిక్కిలి నింద్యమైన పని చేసితిని (56). బ్రహ్మా! మన్మథబాణములచే భేదింపబడిన హృదయము కలవారు ఏమిచేయరు? ఓ కరుణానిధే మహాపాపుడనైన నన్ను క్షమింపుము (57). సజ్జనులు, అపరాధమును చేసినవారిని కూడ ఎప్పుడును కోపించరు" అని. విప్రుడైన గౌతముడు అతని మాటలు విని కోపముతో కూడినవాడై ఇంద్రునితో ఇట్లనెను (58).

గౌతమ ఉవాచ :-

మూ॥ భగభక్ష్యాకృతం పాపం [2]సహస్ర భగవాన్ భవ,
తామప్యాహ మునిః కోపా త్త్వం చ శుష్కనదీ భవ॥ ॥59॥

తతః ప్రసాదయామాస కథయన్తీ తదాకృతిమ్॥ ॥60॥

తా॥ నీవు భగప్రీతితో పాపమును చేసితివి కాన సహస్ర భగములు కలవాని వగుము. అట్లు పల్కిన గౌతముడు కోపముతో "నీవును శుష్క (ఎండిన) నదివి అగుదువుగాక" అని అహల్యతో అనెను (59). అనంతరము తన నిర్దోషత్వమును తెలుపుచు అహల్య గౌతమునితో ఇట్లనెను (60).

అహల్యోవాచ :-

మూ॥ మనసా ప్యన్యపురుషం పాపిష్టాః కామయన్తి యాః,
అక్షయాన్ యాన్తి నరకాం స్తాసాం సర్వేపి పూర్వజాః॥ ॥61॥

భూత్వా ప్రసన్నో భగవా నవధారయ మద్వచః,
తవ రూపేణ చాగత్య మామగాచ్ఛాక్షిణస్త్వివమే॥ ॥62॥

తా॥ అహల్య ఇట్లు చెప్పెను – మనస్సులోనైనను అన్యపురుషుని కోరెడు పాపిష్టలు, వారి పూర్వీకులందరును అక్షయమైన నరకములను పొందెదరు (61). పూజ్యులైన తమరు ప్రసన్నులై నా మాటలు వినుడు. అతడు నీ రూపముతో వచ్చి నన్ను పొందెను. దానికి సాక్షులు వీరే (రక్షకులే) (62).

1) తః, త్వయాశపథకృ. 2) గభాగ్భవ.

మూ॥ తథే తి రక్షిణః ప్రోచు రహల్యా సత్యవాదినీ,
ధ్యానేనాఒపి ముని ర్జ్ఞాత్వా శాన్తః ప్రాహ పతివ్రతామ్॥ ॥63॥

తా॥ "అవును, అహల్య సత్యమును చెప్పుచున్నది" అని రక్షక పురుషులు చెప్పిరి. మునియు ధ్యానముచే తెలుసుకొని శాన్తుడై పతివ్రతయైన అహల్యతో ఇట్లనెను (63).

గౌతమ ఉవాచ :-

మూ॥ యదా తు సంగతా భద్రే గౌతమ్యా సరిదీశయా,
నదీ భూత్వా పునారూపం ప్రాప్యసే ప్రియకృన్మమ॥ ॥64॥

ఇత్యృషే ర్వచనం శ్రుత్వా తథా చక్రే పతివ్రతా,
తయా తు సంగతా దేవ్యా అహల్యా గౌతమప్రియా॥ ॥65॥

పునస్తద్రూప మభవ ద్యన్మయా నిర్మితం పురా,
తతః కృతాఞ్జలిపుటః సురరాట్ ప్రాహ గౌతమమ్॥ ॥66॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను – ఓ భద్రా! కల్యాణీ! నీవు నదివై ఎప్పుడైతే సరిత్‌శ్రేష్ఠమైన గౌతమీనదితో కలిసెదవో అప్పుడు మరల నీ రూపమును పొంది నాకు ప్రియ పత్నివగుదువుగాక (64). అను ఋషివాక్కులు విని పతివ్రత అట్లే చేసెను. గౌతమ ప్రియయైన అహల్య ఆ గౌతమితో గూడెను (65). మరల పూర్వము బ్రహ్మ నిర్మించిన ఆ రూపమును పొందెను. అనంతరము కృతాంజలిపుటముకలవాడై దేవేంద్రుడు గౌతమునితో అనెను (66).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ మాం పాహి మునిశార్దూల పాపిష్ఠం గృహమాగతమ్,
పాదయోః పతితం దృష్ట్వా కృపయా ప్రాహ గౌతమః॥ ॥67॥

తా॥ "ఓయీ మునివరా! ఇంటికి వచ్చిన పాపిష్ఠుడనైన నన్ను రక్షించుము" అనుచు ఇంద్రుడు గౌతముని పాదములపై బడెను. పాదములపై బడిన ఇంద్రుని చూచి గౌతముడు కృపగల చిత్తముగలవాడగుచు ఇట్లనెను (67).

గౌతమ ఉవాచ :-

మూ॥ గౌతమీం గచ్ఛ భద్రం తే స్నానం కురు పురంధర,
క్షణాన్నిర్ధూతపాపస్త్వం సహస్రాక్షో భవిష్యసి॥ ॥68॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను - ఓ పురంధర! నీకు శుభమగుగాక. గౌతమీనదికి వెళ్లుము. స్నానము చేయుము. క్షణములో నశించిన పాపము కలవాడవై నీవు సహస్రాక్షుడవగుదువు" అని (68).

మూ॥ ఉభయం విస్మయకరం దృష్టవానస్మి నారద!
అహల్యాయాః పునర్భావం శచీభర్తా సహస్రదృక్॥ ॥69॥

తతః ప్రభృతి తత్తీర్థం అహల్యాసఙ్గమం శుభమ్,
ఇన్ద్రతీర్థమితి ఖ్యాతం సర్వకామప్రదం నృణామ్॥ ॥70॥

తా॥ ఓ నారదా! రెండు ఆశ్చర్యకర సన్నివేశములను చూచితిని. ఒకటి అహల్యయొక్క పునర్భావము, రెండవది - ఇంద్రుడు సహస్రనేత్రుడగుట (69). అప్పటి నుండి ఆ తీర్థము సర్వజనుల కోరికలు తీర్చుచు శుభమైన అహల్యాసంగమమనీ, ఇంద్రతీర్థమనియు ప్రసిద్ధికెక్కెను (70).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఇంద్రతీర్థవర్ణనంనామ సప్తాశీతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అష్టాదశోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమునందు అహల్యా సంగమ - ఇంద్రతీర్థ వర్ణన మనెడి ఎనుబది ఏడవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున పదునెనిమిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టాశీతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకోన వింశతి తమోఽధ్యాయః

19. జనస్థాన తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్మాదప్యపరం తీర్థం జనస్థాన మితిశ్రుతమ్,
చతుర్యోజనవిస్తీర్ణం స్మరణాన్ముక్తిదం నృణామ్॥ ॥1॥

వైవస్వతాన్వయే జాతో రాజా భూజ్జనకః పురా,
సోఽపాంపతేస్తు తనుజా ముపయేమే గుణార్ణవామ్॥ ॥2॥

ధర్మార్థకామ మోక్షాణాం జనకాం జనకో నృపః,
అనురూపగుణత్వాచ్చ తస్య భార్యా గుణార్ణవా॥ ॥3॥

యాజ్ఞవల్క్యశ్చ విప్రేంద్ర స్తస్య రాజ్ఞః పురోహితః,
తమపృచ్ఛన్నృపశ్రేష్ఠో యాజ్ఞవల్క్యం పురోహితమ్॥ ॥4॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - అహల్యా సంగమ - ఇంద్రతీర్థములకంటె మరొక తీర్థము జనస్థానమని ప్రసిద్ధమైనది. నాలుగు యోజనముల విస్తీర్ణము గలిగి స్మరించినంతనే మానవులకు ముక్తి యొసగునదిగా చెప్పబడినది (1). పూర్వము వైవస్వతాన్వయమున పుట్టిన జనకుడను రాజు ఉండెను. అతడు వరుణుని పుత్రికయైన గుణనిధియైన కన్యను వివాహమాడెను. ధర్మార్థకామమోక్షములను కల్గింపచేయునట్టిది ఆ కాంత. ఆ జనక భూపతి భార్యామణి అతనికి తగిన గుణములు కలిగినందున గుణార్ణవమని పొగడబడెను (2, 3). ఆ రాజునకు యాజ్ఞవల్క్యుడను విప్రశ్రేష్ఠుడు పురోహితుడుగా నుండెను. ఆ రాజశ్రేష్ఠుడు పురోహితుడగు యాజ్ఞ్యవల్క్యుని ఇట్లడిగెను (4).

జనక ఉవాచ :-

మూ॥ భుక్తిముక్తీ ఉభే శ్రేష్ఠే నిర్ణీతే మునిసత్తమైః,
దాసీదాసేభతురగ రథాద్యైర్భుక్తి రుత్తమా॥ ॥5॥

కిన్త్వన్తవిరసాభుక్తి ర్ముక్తిరేకా నిరత్యయా,
భుక్తే ర్ముక్తిః శ్రేష్ఠతమా భుక్త్యా ముక్తిః కథం భవేత్॥ ॥6॥

సర్వసఙ్గపరిత్యాగా న్ముక్తి ప్రాప్తిః సుదుఃఖతః,
తద్ బ్రూహి ద్విజశార్దూల సుఖాన్ముక్తిః కథం భవేత్॥ ॥7॥

తా॥ జనకుడిట్లు ప్రశ్నించెను - ఓ ద్విజశ్రేష్ఠా! భుక్తి-ముక్తులు రెండు శ్రేష్ఠములని మునిపుంగవులచే నిర్ణయించబడినవి. దాసదాసీజనము, గజ తురగరథాది వైభవములతో గూడిన భుక్తి (భోగము) ఉత్తమమైనది (5). కాని భుక్తి అంతమున సారములేనిది. ముక్తి ఒక్కటే వినాశము లేనిది, నిత్యమైనది. భుక్తికంటె ముక్తి మిక్కిలి శ్రేష్ఠమైనది. కావున భుక్తివలన ముక్తి ఏల సిద్ధించును? (6) సర్వసంగపరిత్యాగమువలన, మిక్కిలి దుఃఖముల (కష్టముల) వలన ముక్తి ప్రాప్తించును. అందువలన సుఖము నుండి ముక్తి ఎట్లు లభించునో చెప్పుము (7).

యాజ్ఞవల్క్య ఉవాచ :-

మూ॥ అపాంపతి స్తవ గురుః శ్వశురః ప్రియకృత్తథా,
తం గత్వా పృచ్ఛ నృపతే! ఉపదేక్ష్యతి తే హితమ్॥ ॥8॥

యాజ్ఞవల్క్యశ్చ జనకో రాజానం వరుణం తదా,
గత్వా చో చతురవ్యగ్రౌ ముక్తిమార్గం యథాక్రమమ్॥ ॥9॥

తా॥ యాజ్ఞవల్కుడిట్లు చెప్పెను - అపాంపతియైన వరుణుడు నీకు పూజ్యుడు, మరియు మామగారు, అట్లే నీకు ప్రియము కూర్చువాడు. ఓ రాజా! అతనిని సమీపించి అడుగుము. అతడు నీకు హితమును ఉపదేశించగలడు (8)అని. అప్పుడు యాజ్ఞవల్క్యుడు, జనకుడును జలపతియైన వరుణుని వద్దకు వెడలి ప్రశాన్తముగ యథాక్రమముగ ముక్తిమార్గమును ప్రశ్నించిరి (9).

వరుణ ఉవాచ :-

మూ॥ ద్విధాతు సంస్థితా ముక్తిః కర్మద్వారేఽప్యకర్మణి,
వేదే చ నిశ్చితో మార్గః కర్మజ్యాయో హ్యకర్మణః॥ ॥10॥

సర్వం చ కర్మణా బద్ధం పురుషార్థచతుష్టయమ్,
అకర్మణైవాఽఽప్యత ఇతి ముక్తిమార్గో మృషోచ్యతే॥ ॥11॥

తా॥ ముక్తిప్రాప్తి రెండు విధముల కలుగును. ఒకటి కర్మద్వారా, రెండవది అకర్మద్వారా. కాని వేదమునందు మాత్రము అకర్మ మార్గమునకన్న కర్మమార్గమే ముక్తి ప్రాప్తికి శ్రేయస్కరమని నిశ్చయించబడినది (10). "ధర్మ-అర్థ-కామ-మోక్షములనెడు పురుషార్థములన్నియు కర్మబద్ధములే. కర్మరాహిత్యముచేతనే ముక్తి మార్గము పొందబడుచున్నదనుమాట అసత్యము" అని చెప్పబడుచున్నది (11).

మూ॥ కర్మణా సర్వధాన్యాని సేత్స్యన్తి నృపసత్తమ!
తస్మా త్సర్వాత్మనా కర్మ కర్తవ్యం వైదికం నృభిః॥ ॥12॥

తేన భుక్తిం చ ముక్తిం చ ప్రాప్నువన్తీహ మానవాః,
అకర్మణః కర్మపుణ్యం కర్మచాప్యాశ్రమేషు చ॥ ॥13॥

తా॥ కర్మచేతనే సర్వధాన్యములు సిద్ధించుచున్నవి. ఓ రాజశ్రేష్ఠా! అందువలన మానవులు మనోవాక్కాయములచేత వైదిక కర్మను ఆచరించవలెను (12). అట్లు చేయుటచేత మానవులు భుక్తిని, ముక్తిని కూడా పొందెదరు. అకర్మకంటెను కర్మ పుణ్యమైనది. అదియును బ్రహ్మచర్యాద్యాశ్రమకర్మ విశేష పుణ్యప్రదము (13).

మూ॥ జాత్యాశ్రితం చ రాజేన్ద్ర తత్రాపి శ్రుణు ధర్మవిత్,
ఆశ్రమాణి చ చత్వారి కర్మద్వారాణి మానద॥ ॥14॥

చతుర్ణా మాశ్రమాణాంచ గార్హస్థ్యం పుణ్యదం స్మృతమ్,
తస్మాద్భుక్తిశ్చ ముక్తిశ్చ భవతీతి మతి ర్మమ॥ ॥15॥

తా॥ జాత్యాశ్రిత కర్మలు కూడా పుణ్యప్రదములే యగును. ధర్మమునెరుగు ఓ రాజేంద్ర! వినుము. అందును నాలుగు, బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాసములనెడు ఆశ్రమములు కర్మద్వారములు (14). ఆ నాలుగు ఆశ్రమములలోను గృహస్థాశ్రమము పుణ్యప్రదమని చెప్పబడినది. ఆ ఆశ్రమమువలననే భుక్తి, ముక్తియు కలుగునని నా అభిప్రాయము (15) అని.

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏతచ్ఛ్రుత్వా తు జనకో యాజ్ఞవల్క్యశ్చ బుద్ధిమాన్,
వరుణం పూజయిత్వా తు పునర్వచన మూచతుః॥ ॥16॥

కో దేశః కిం చ తీర్థం స్యా ద్భుక్తిముక్తి ప్రదాయకమ్,
తద్వదస్వ సురశ్రేష్ఠ! సర్వజ్ఞోఽసి నమోఽస్తు తే॥ ॥17॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఈ మాటలు విని బుద్ధిమంతుడగు జనకుడు, యాజ్ఞవల్క్యుడును వరుణుని పూజించి మరల అతనిని ఇట్లు ప్రశ్నించిరి (16). "ఓ సురశ్రేష్ఠా! నీవు సర్వము నెరింగినవాడవు, భుక్తి ముక్తి ప్రదాయకమైన దేశమేది? తీర్థమేది? దానిని మాకు చెప్పుము. నీకు నమస్కారము" అని (18).

వరుణ ఉవాచ :-

మూ॥ పృథివ్యాం భారతం వర్షం దణ్డకం తత్ర పుణ్యదమ్,
తస్మిన్ క్షేత్రే కృతం కర్మ భుక్తిముక్తిప్రదం నృణామ్॥ ॥18॥

తీర్థానాం గౌతమీ గఙ్గా శ్రేష్ఠా ముక్తిప్రదా నృణామ్,
తత్ర యజ్ఞేన దానేన భోగాన్ముక్తి మవాప్స్యతి॥ ॥19॥

తా॥ పృథివియందు భారత వర్షము, అందున దండకారణ్య ప్రాంతము పుణ్యదము. ఆ క్షేత్రమున చేయబడిన కర్మ భుక్తి ముక్తిప్రదము అగును (18). తీర్థములలో గౌతమియనెడి గంగ శ్రేష్ఠమైనది. అది మానవులకు ముక్తిప్రదము. అందు చేయబడు యజ్ఞముచేత, దానముచేతను మనుజుడు భోగములను, ముక్తిని పొందును (19) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ యాజ్ఞవల్క్యశ్చ జనకో వాచం శ్రుత్వా హ్యపాంపతేః,
వరుణేన హ్యనుజ్ఞాతౌ స్వపురీం జగ్మతుస్తదా॥ ॥20॥

తా॥ వరుణుని మాటలను విని యాజ్ఞవల్క్యుడు, జకుడును వరుణుని వద్ధ సెలవుగైకొని అప్పుడు తమ పురమున కరిగిరి (20).

మూ॥ అశ్వమేధాదికం కర్మ చకార జనకో నృపః,
యాజయామాస విప్రేన్ద్రో యాజ్ఞవల్క్యశ్చ తం నృపమ్॥ ॥21॥

గఙ్గాతీరం సమాశ్రిత్య యజ్ఞాన్ముక్తి మవాప రాట్
తథా జనకరాజానో బహవస్తత్ర కర్మణా॥ ॥22॥

ముక్తిం ప్రాపు ర్మహాభాగా గౌతమ్యాశ్చ ప్రసాదతః,
తత ప్రభృతి తత్తీర్థం జనస్థానేతి విశ్రుతమ్॥ ॥23॥

తా॥ అనంతర మాజనక మహారాజు గంగాతీరమునకు వెడలి అశ్వమేధాది యజ్ఞకర్మలను చేసెను. విప్రేంద్రుడైన యాజ్ఞవల్క్యుడును ఆ రాజుచే యజ్ఞములను చేయించెను (21). ఆ యజ్ఞములవలన జనకుడు ముక్తిని పొందెను. అట్లే ఆ యజ్ఞకర్మచేత జనకరాజులనేకురు మహానుభావులును గౌతమీ అనుగ్రహమున ముక్తిని పొందిరి. అప్పటి నుండి ఆ తీర్థము జనస్థానమని ప్రసిద్ధమైనది (22, 23).

మూ॥ జనకానాం యజ్ఞ సదో జనస్థానం ప్రకీర్తితమ్,
చతుర్యోజన విస్తీర్ణం స్మరణాత్సర్వపాపనుత్॥ ॥24॥

తత్ర స్నానేన దానేన పితౄణాం తర్పణేన తు,
తీర్థస్య స్మరణా ద్వాపి గమనాద్భక్తి సేవనాత్॥ ॥25॥

సర్వాన్కామానవాప్నోతి ముక్తిం చ సమవాప్నుయాత్॥ ॥26॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
జనస్థాన తీర్థ వర్ణనం నామ అష్టాశీతి తమోఽధ్యాయః॥

గౌతమీ మాహాత్మ్యే ఏకోనవింశోఽధ్యాయః।।

తా।। జనకరాజుల యజ్ఞస్థానము జనస్థానమని కీర్తించబడినది. అది నాలుగు యోజనముల విస్తీర్ణము కలది. స్మరణ మాత్రముననే జనుల పాపములనది తొలగింపచేయును (24). అందు స్నానముచేత, దానముచేత, పితృతర్పణముచేతను, తీర్థమును స్మరించుటచేతనైనను, తీర్థమును గూర్చి వెళ్లుటచేతను, భక్తితో సేవించుటచేతను మానవుడు సకల కోరికలను పొందును, ముక్తిని కూడ పొందునుగాక (25, 26).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కావించబడిన ఆంధ్రానువాదమున "జనస్థాన తీర్థవర్ణన" మనెడు ఎనుబది ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున పంతొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఊననవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే వింశతి తమోఽధ్యాయః

20. అరుణా-వరుణా సఙ్గమాశ్వభానుతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ।। అరుణా వరుణాచైవ నద్యౌ పుణ్యతరే శుభే,
తయోశ్చ సఙ్గమః పుణ్యో గఙ్గాయాం మునిసత్తమ।। ।।1।।

తా।। బ్రహ్మ ఇట్లు చెప్పెను - శుభములైన అరుణా-వరుణా యను నదులు పుణ్యతరములు. వాని గంగా సంగమము ఓ నారద మునీశ్వరా! పుణ్యమైనది (1).

మూ।। తదుత్పత్తిం శృణుష్వేహ సర్వపాప వినాశినీమ్,
కాశ్యపస్య సుతో జ్యేష్ఠ ఆదిత్యో లోక విశ్రుతః।। ।।2।।

త్రైలోక్య చక్షుస్తీక్ష్ణాంశుః సప్తాశ్వో లోకపూజితః,
తస్య పత్నీ ఉషాఖ్యాతా త్వాష్ట్రీ త్రైలోక్యసుందరీ।। ।।3।।

తా।। ఆ అరుణా-వరుణా నదుల గంగాసంగమోత్పత్తిని చెప్పెదను. సర్వపాపహరమైన ఆ వృత్తాంతమును వినుము. కాశ్యపుని జ్యేష్ఠ పుత్రుడు ఆదిత్యుడు లోకప్రసిద్ధుడు (2). ఆయన ముల్లోకములకు నేత్రభూతుడు, తీక్ష్ణకిరణుడు, సప్తాశ్వుడు, లోకపూజితుడును. త్వష్టయొక్క పుత్రికయైన ఉషా యను సుందరి అతని భార్య, ప్రసిద్ధురాలు(3).

మూ।। భర్తుః ప్రతాప తీవ్రత్వ మసహన్తీ సుమధ్యమా,
చిన్తయామాస కిం కృత్యం మమ స్యాదితి భామినీ।। ।।4।।

తస్యాఃపుత్రౌ మహాప్రాజ్ఞౌ మనుర్వైవస్వతో యమః॥ ॥5॥

తా॥ సుందర మధ్యము కలిగిన ఆ ఉష భర్తయొక్క ప్రతాప తీవ్రతను సహించజాలనిదై నేనేమి చేయుదును? అని ఆలోచించెను (4). వైవస్వత మనువు, యముడు అను ఇరువురు ఆమెకు పుత్రులు వారు మహాప్రాజ్ఞులు, పుణ్యనదియైన యమునా ఆమె పుత్రిక. అనంతరమొక్క ఆశ్చర్యకరమైన సన్నివేశము జరిగినది. చెప్పెదను వినుము (5).

మూ॥ సాఽకరో దాత్మనశ్ఛాయా మాత్మరూపేణ యత్నతః,
తామబ్రవీత్తతశ్చైషా త్వం చ మత్సదృశీభవ॥ ॥6॥

భర్తారం త్వమపత్యాని పాలయస్వ మమాజ్ఞయా,
యావదాగమనం మే స్యా త్పత్యుస్తావ త్ప్రియాభవ॥ ॥7॥

నాఖ్యాతవ్యం త్వయా క్వాపి అపత్యానాం తథా ప్రియే,
తథే త్యాహ చ సా ఛాయా నిర్జగామ గృహాదుషా॥ ॥8॥

తా॥ ఉషా తన ఛాయను బహుప్రయత్నముతో తనకు సమానమైన రూపముకలదానినిగా చేసెను. అనంతరము "నీవు నా సదృశురాలవు అగుము, నా ఆజ్ఞచే నా భర్తను, నా సంతానమును పాలించుము. నేను వచ్చువరకు వారికి నీవు ప్రీతిపాత్రురాలవగుము" అని చెప్పెను(6,7). మరియు "సంతానమునకు, ప్రియునకును ఎక్కడను నీవు ఈ విషయమును చెప్పవలదు" అనెను. ఆ ఛాయ 'అట్లే'నని అంగీకరించెను. ఉష ఇంటి నుండి వెడలిపోయెను (8).

మూ॥ ఇత్యుక్త్వా సా జగామాశు శాన్తం రూపమభీప్సతీ,
సా గ త్వోషా గృహం త్వష్టుః పిత్రే సర్వం న్యవేదయత్॥ ॥8॥

త్వష్టాపి చకితః ప్రాహ తాం సుతాం సుతవత్సలః॥ ॥9॥

తా॥ ఇట్లు చెప్పి ఆ ఉషా వెంటనే శాన్తరూపమును పొందగోరినదై ఆమె త్వష్ట గృహమును పొంది తండ్రికి అంతయు వివరించెను. త్వష్టయు చకితుడై సుతవత్సలుడగుచు బిడ్డతో ఇట్లనెను (9).

త్వష్టోవాచ :-
మూ॥ నైత ద్యుక్తం భర్తృమత్యా యత్త్వైరేణ ప్రవర్తనమ్,
అపత్యానాం కథం వృత్తి ర్భర్తుర్వా సవితుస్తవ,
బిభేమి భద్రే శిష్టోఽహం భర్తుర్గేహం పునర్వ్రజ॥ ॥10॥

తా॥ త్వష్ట ఇట్లనెను - ఇది భర్తగల స్త్రీలకు తగినది కాదు. స్వేచ్ఛా ప్రవృత్తి తగదు. నీ సంతానము యొక్క పరిస్థితి ఏమి. నీ భర్తయైన సూర్యుని గతి యేమి? ఓ సుమంగళీ! నాకు భయమగుచున్నది. నేను శిష్యుడను వెంటనే మరల నీ పతిగృహమున కేగుము (10).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏవ ముక్తా తు సా పిత్రా నేత్యుక్త్వా వై పునః పునః,
ఉత్తరం చ కురోర్దేశం జగామ తపసే త్వరా॥ ॥11॥

తత్ర తేపే తపస్తీవ్రం బడవారూపధారిణీ,
దుష్ప్రేక్ష్యం తం స్వకం కాన్తం ధ్యాయన్తీ నిశ్చలా ఉషా॥ ॥12॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పనారంభించెను - ఇట్లు తండ్రి మరల మరల చెప్పినప్పటికి ఆ ఉష 'కాద'ని చెప్పి త్వరగలదై తపస్సు చేయుటకై ఉత్తరకురుదేశమున కేగెను (11). అచ్చట ఆడు గుర్రముయొక్క రూపమును దాల్చినదై ఆ ఉషా నిశ్చలముగా చూడశక్యముగాని తన కాంతుని ధ్యానించుచు తీవ్రమైన తపస్సు చేసెను (12).

మూ॥ ఏతస్మిన్నంతరే తాత! ఛాయా చోషాస్వరూపిణీ,
పత్యౌ సా వర్తయామాస అపత్యాన్యథ జజ్ఞిరే॥ ॥13॥

సావర్ణిశ్చ శనిశ్చైవ విష్టిర్యా దుష్టకన్యకా,
సా ఛాయా వర్తయామాస వైషమ్యేణైవ నిత్యశః॥ ॥14॥

స్వేష్వపత్యేషు చోషాయా యమస్తత్ర చుకోప హ,
వైషమ్యేణాథ వర్తన్తీం ఛాయాంతాం మాతరం తదా॥ ॥15॥

తాడయామాస పాదేన దక్షిణాశాపతి ర్యమః,

తా॥ నాయనా! అంతలో ఉషారూపిణియైన ఛాయ పతితో సంసారము చేసెను. తత్ఫలితముగా ఆమెకు సావర్ణి, శనియను పుత్రులు, విష్టియను దుష్టకన్యక సంతానముగా కలిగెను. ఆ ఛాయా నిత్యము తన సంతానమును ఉషా సంతానమును భేద బుద్ధితో చూచుచుండెను. యముడావిషయమున కోపించెను. అప్పుడు భేదబుద్ధితో మెలగుచున్న తల్లియైన ఆ ఛాయను దక్షిణాశాపతియైన యముడు కాలితో తన్నెను (13-15&$^{1}/_{2}$).

మూ॥ పుత్ర దౌర్జన్య సంక్షోభా చ్ఛాయా వైవస్వతం యమమ్॥ ॥16॥

శశాప పాప తే పాదో విశీర్యతు మమాజ్ఞయా,
విశీర్ణ చరణో దుఃఖా ద్రుద న్పితర మభ్యగాత్,
సవిత్రే తం తు వృత్తాన్తం న్యవేదయ దశేషతః॥ ॥17॥

తా॥ పుత్రుని దౌర్జన్యసంక్షోభమువలన ఛాయా వైవస్వతుడైన యముని శపించెను. "పాపుడా! నా ఆజ్ఞచే నీ పాదము ఛిన్నమగుగాక" అని. అప్పుడు ఛిన్నపాదుడైన యముడు దుఃఖముతో ఏడ్చుచు తండ్రివద్దకు వెళ్లి సవితకు జరిగిన వృత్తాంతమునంతయు సంపూర్ణముగా తెల్యజేసెను (16-17).

యమ ఉవాచ :-
మూ॥ నేయం మాతా సురశ్రేష్ఠ! యయా శప్తోఽహ మీదృశః,
అపత్యేషు విరుద్ధేషు జననీ నైవ కుప్యతే॥ ॥18॥

యద్బాల్యా దబ్రవం కించి దధవా దుష్కృతం కృతమ్,
నైవ కుప్యతి సా మాతా తస్మాన్నేయం మమామ్బికా॥ ॥19॥

యదపత్యకృతం కించి త్సాధ్వ సాధు యథాతథా,
మాత్యస్యాం సర్వమప్యేత త్తస్మాన్మాతేతి గీయతే॥ ॥20॥

ప్రధక్ష్యన్తీవ మాం తాత నిత్యం పశ్యతి చక్షుషా,
వక్త్యగ్నికీల సదృషా వాచా నేయం మదమ్బికా॥ ॥21॥

తా॥ యముడిట్లు చెప్పెను - ఓ సురశ్రేష్ఠా! ఆమెచే శపించబడి నేనిట్టివాడనైతిని కాన ఈమె నా తల్లికాదు. సంతానము తనకు విరుద్ధముగా వ్యవహరించినను తల్లి కోపించదు (18). బాల్యము వలన నేనేదేని పలికినను, లేదా ఏదేని దృష్కృతము నాచరించినను ఏది కోపించదో ఆమెయే నా తల్లి. కాన ఈమె నా తల్లికాదు (19). సంతానము చేసినదేదేని మంచి కానిమ్ము లేదా చెడు కానిమ్ము అదంతయు ఆమె హృదయముననే దాగియుండును. కావుననే ఆమె తల్లియని కీర్తించబడుచున్నది (20). ఈమె నిత్యము కన్నులతో నన్ను కాల్చివేయుచున్నట్లు చూచుచున్నది. అగ్నికీల సదృశమైన వాక్కుచే మాటలాడును. కావున ఈమె నా తల్లికాదు (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్పుత్రవచనం శ్రుత్వా సవితాఽచిన్తయత్తతః.
ఇయం ఛాయా నాస్య మాతా ఉషా మాతా తు సాన్యతః॥ ॥22॥

మమ శాన్తి మభీప్సన్తీ దేశేఽన్యస్మింస్తపోరతా,
ఉత్తరే చ కురౌ త్వాష్ట్రీ బడవారూపధారిణీ॥ ॥23॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పుత్రుని ఆ మాటలు విని అప్పుడు సవిత ఇట్లు చిన్తించెను. ఈమెఛాయా, ఇతని తల్లికాదు. ఇతని తల్లి ఉషా. ఆమె వేరేచోట యున్నది (22). ఆమె నా శాన్తమును కోరుచు వేరే దేశమున ఉత్తర కురుదేశమున బడవా (ఆడు గుర్రము) రూపమును దాల్చి తపోరతురాలైయున్నది (23).

మూ॥ తత్రాస్తే సా ఇతి జ్ఞాత్వా జగామేశో దివాకరః,
యత్ర సా వర్తతే కాన్తా అశ్వరూపః స్వయం తదా॥ ॥24॥

తాం దృష్ట్వా బడబారూపాం పర్యధావద్ధయాకృతిః,
కామాతురం హయం దృష్ట్వా శ్రుత్వావై హ్రేషితస్వనమ్॥ ॥25॥

ఉషా పతివ్రతోపేతా పతిధ్యాన పరాయణా,
హయధర్షణసంభీతా కోన్వయం చేత్యజానతీ॥ ॥26॥

అపలాయత్పతౌ ప్రాప్తే దక్షిణాభిముఖీ త్వరా,
కో ను మే రక్షకోఽత్ర స్యా దృషయోఽధవా సురాః॥ ॥27॥

తా॥ ఈశుడైన దివాకరుడు ఆ ఉషా అచ్చట ఉన్నదని తెలుసుకొని అప్పుడు ఆయన స్వయముగా అశ్వరూపధరుడై ఆమె ఉన్న చోటికి వెడలెను (24). హయ రూపముననున్న ఆ సవిత ఆడగుర్రము యొక్క రూపమున నున్న ఆమెను చూపి పరిగెత్తుకొని పోయెను. కామాతురమైన హయమును చూసి దాని హ్రేషారవమును విని (25) పాతివ్రత్యముతో కూడినదియు, పతిధ్యానపరాయణయునగు ఉషా గుర్రము యొక్క సకిలింతకు భయపడి, ఇతడెవరని తెలుసుకొననిదై (26) పతియే వచ్చినను దక్షిణాభిముఖియై వేగముతో తప్పించుకొని పరిగెత్తెను. ఇక్కడ నాకు రక్షకుడెవరు? ఋషులా లేక సురులా? (27) యని భావించెను.

మూ॥ ధావన్తీం తాం ప్రియా మశ్వామశ్వరూధరః స్వయమ్,
పర్యధావద్యతో యాతి ఉషా భానుస్తతస్తతః॥ ॥28॥

స్మరగ్రహవశే జాతః కో దుశ్చేష్టం న చేష్టతే,
భాగీరథీం నదీశ్చాన్యా వనాన్యుపవనాని చ॥ ॥29॥

నర్మదాం చాథ వింధ్యం చ దక్షిణాభిముఖావు (ఖీఉ) భౌ,
అతిక్రమ్య భయోద్విగ్నా త్వాష్ట్ర్యగాచ్ఛ గౌతమీమ్॥ ॥30॥

తా॥ స్వయముగ అశ్వరూపమును దాల్చిన భానుడు అశ్వమై పరిగెత్తెడు ప్రియురాలిని అనుసరించి పరిగెత్తెను. ఉషా ఎక్కడెక్కడకు పరిగెత్తిన భానుడును అక్కడక్కకు పరుగెత్తజొచ్చెను (28). మన్మథవశుడైన ఎవడు దుశ్చేష్టలను గావించడు? భాగీరథిని, ఇతరనదులను, వనములను ఉపవనములను, నర్మదను, మరియు వింధ్యపర్వతమును దాటి ఆ ఇరువురు దక్షిణాభిముఖులై పరిగెత్తుచుండిరి. ఆ త్వష్టుని పుత్రిక క్రమముగా గౌతమీనదిని చేరుకొనెను (29, 30).

మూ॥ త్రాతారః సన్తి మునయో జనస్థాన ఇతి శ్రుతమ్,
ఋషీణా మాశ్రమం సాశ్వా ప్రవిష్టా గౌతమీం తథా॥ ॥31॥

తా॥ జనస్థానమున రక్షకులైన మునులున్నారని వినబడినది. కావున అశ్వరూపమున నున్న ఉషాదేవి ఋషుల ఆశ్రమములను, అట్లే గౌతమిని ప్రవేశించినది (31).

మూ॥ అనుప్రాప్త స్తథా చాశ్వో భానుస్తద్రూపవాం స్తతః,
అశ్వం నివారయామాసుర్జనస్థా మునిదారకాః,
తతః కోపాదృషీం స్తాంశ్చ శశాపోషాపతిః ప్రభుః॥ ॥32॥

తా॥ అప్పుడు ఆ అశ్వము, దాని ననుసరించి అశ్వరూపముననున్న భానుడును ప్రవేశించెను. అక్కడ నున్న ఋషి బాలురు అశ్వమును నిరోధించిరి. అనంతరము ఉషాపతియైన ప్రభువు కోపముతో ఆ ఋషులను, ఋషి బాలురను కూడా శపించెను (32).

భానురువాచ :-
మూ॥ నివారయథ మాం యస్మా ద్వటా యూయం భవిష్యథ॥ ॥33॥

తా॥ నన్ను నివారించుచున్నందున మీరు వట(వృక్ష)ములగుదురుగాక (33) అని భానుడు శపించెను.

బ్రహ్మోవాచ :-
మూ॥ జ్ఞానదృష్ట్యాతు మునయో మేనిరేశ్వ ముషాపతిమ్,
స్తువన్తో దేవదేవేశం భానుం తం మునయో ముదా॥ ॥34॥

స్తూయమానో ముగణై రశ్వాం భానురథాగమత్,
బడవాయా ముఖే లగ్నం ముఖం చాశ్వ స్వరూపిణమ్॥ ॥35॥

జ్ఞాత్వా త్వాష్ట్రీ చ భర్తారం ముఖాద్వీర్యంప్రసుస్రువే,
తయోర్వీర్యేణ గఙ్గాయా మాశ్వినౌ సమజాయతామ్॥ ॥36॥

తా॥ జ్ఞానదృష్టితో గాంచిన మునులు ఆ అశ్వమును ఉషాపతియైన భానునిగా తలంచిరి. అప్పుడు మునులు ఆనందముతో దేవదేవేశుడగు భానుని స్తుతించుచుండిరి (34). మునిగణములచే స్తుతింపబడుచు భానుడు బడబా (ఆడుగుర్రము) చెంతకు చేరెను. బడవాముఖమున చేర్చబడిన అశ్వము యొక్క రూపము గల ముఖమును త్వష్టపుత్రిక చూచి, భర్తను ఎరింగి ముఖము నుండి వీర్యమును వెడల గ్రక్కెను. వారి వీర్యముచే గంగలో అశ్వినీ దేవతలు ఇరువురు పుట్టిరి (35, 36).

మూ॥ తత్రా గచ్ఛన్ సురగణాః సిద్ధాశ్చ మునయస్తథా
నద్యో గావస్తథౌషధ్యో దేవా జ్యోతిర్గణా స్తథా॥ ॥37॥

సప్తాశ్వశ్చ రథః పుణ్యో హ్యరుణో భానుసారథిః,
యమో మనుశ్చ వరుణః శనిర్వైవస్వతస్తథా॥ ॥38॥

యమునా చ నదీ పుణ్యా తాపీ చైవ మహానదీ,
తత్తద్రూపం సమాస్థాయ నద్యస్తా విస్మయాన్మునే॥ ॥39॥

ద్రష్టుం తే విస్మయావిష్టా ఆజగ్ముః శ్వశురస్తథా,
అభిప్రాయం విదిత్వా తు శ్వశురం భానురబ్రవీత్॥ ॥40॥

తా॥ అప్పుడు సుగరణములు, సిద్ధులు, మునులు, నదులు, గోవులు, మరియు ఓషధులు, దేవతలు, జోతిర్గణములు వచ్చినవి. మరియు పుణ్యమైన సప్తాశ్వములు గల రథము, భానుసారధియైన అరుణుడు, యముడు, మనువు, వరుణుడు, శని, వైవస్వతుడు, అట్లే పుణ్యనదియైన యమునా, మహానదియైన తాపీ ఆయా రూపములను పొంది వచ్చి ఆ నదులు విస్మయముతో చూడవచ్చెను (37-39). అట్లే మామయైన త్వష్టయు అచ్చటకు చేరెను. మామగారి అభిప్రాయమును తెలుసుకొని భానుడు మామగారితో ఇట్లనెను (40).

భానురువాచ :-

మూ॥ ఉషాయాః ప్రీతయే త్వష్టః కుర్వత్యాస్తప ఉత్తమమ్,
యన్త్రారూఢం తు మాం కృత్వా ఛిన్ది తే జాంస్యనేకశః,
యావత్సౌఖ్యం భవేదస్యా స్తావ చ్ఛిన్ది ప్రజాపతే॥ ॥41॥

తా॥ "ఓ త్వష్టా! ఉత్తమమైన తపస్సు చేయుచున్న ఉషయొక్క ప్రీతికొరకు నీవు నన్ను యంత్రముపై ఎక్కించి తేజస్సులను అనేకముగ ఛేదించవలసినది. ఓ ప్రజాపతీ! ఆమెకు సుఖముగా ఉండునంతవరకు ఛేదించుము" అని భానుడు చెప్పెను (41).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా తత స్త్వష్టా సోమనాథస్య సన్నిధౌ,
తేజసాం ఛేదనం చక్రే ప్రభాసం తు తతో విదుః॥ ॥42॥

భర్త్రా చ సంగతా యత్ర గౌతమ్యా మశ్వరూపిణీ,
అశ్వినో ర్యత్ర చోత్పత్తి రశ్వతీర్థం తదుచ్యతే॥ ॥43॥

తా॥ "అట్లే యగుగాక" యని చెప్పి త్వష్ట సోమనాథుని సన్నిధిలో సూర్యుని తేజస్సులను ఛేదించెను. అందువలన దానిని ప్రభాసమని ఎరింగిరి. ఏ గౌతమీనదిలో ఉషా అశ్వరూపిణియై భర్తతో సంగమమును పొందెనో, అశ్వినిలు ఎచ్చట పుట్టిరో అది అశ్వతీర్థమని చెప్పబడుచున్నది **(42, 43).**

మూ॥ భానుతీర్థం తదాఖ్యాతం తథా పంచవటాశ్రమః,
తాపీ చ యమునాచైవ పితరం ద్రష్టుమాగతే॥ ॥44॥

అరుణా వరుణా నద్యో ర్గఙ్గాయాం సఙ్గమః శుభః,
దేవానాం తత్ర తీర్థానాం ఆగతానాం పృథక్పృథక్॥ ॥45॥

నవ త్రీణి సహస్రాణి తీర్థాని గుణవన్తి చ,
తత్ర స్నానం చ దానం చ సర్వమక్షయపుణ్యదమ్॥ ॥46॥

తా॥ తాపీ, యమునయు ఎచ్చటనైతే తమ తండ్రిని చూడవచ్చెనో ఆ ప్రదేశము భానుతీర్థమని, పంచవటాశ్రమమని ప్రసిద్ధిగాంచినది **(44).** అరుణావరుణా నదులు ఎచ్చట శుభమైన గంగాసంగమమును పొందెనో అచ్చటికి వచ్చిన దేవతయొక్క, తీర్థములయొక్క పేర వేరువేరుగ అచ్చట గుణవంతములైన ఇరువది యేడు వేల తీర్థములు ప్రసిద్ధమైనవి. అందు స్నానము, దానము, అంతయు అక్షయమైన పుణ్యమునొసంగును **(44-46).**

స్మరణాత్పఠనా ద్వాపి శ్రవణాదపి నారద!
సర్వపాపవినిర్ముక్తో ధర్మవాన్స సుఖీభవేత్॥ ॥47॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
అరుణావరుణా సంగమ అశ్వభాను తీర్థ వర్ణనం నామ ఊనవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే వింశతి తమోఽధ్యాయః॥

తా॥ దీనిని స్మరించుటవలన, పఠించుటవలన, వినుటవలన గాని ఓ నారదా! మానవుడు సర్వపాప వినిర్ముక్తుడై ధర్మవంతుడు, సుఖవంతుడును అగును **(47).**

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమున అరుణా-వరుణా సంగమ-అశ్వభాను తీర్థవర్ణన మనెడు ఎనుబది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువదియవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ నవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకవింశతి తమోఽధ్యాయః

21. గరుడతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ గారుడం నామ యత్తీర్థం సర్వవిఘ్న ప్రశాన్తిదమ్,
తస్యప్రభావం వక్ష్యామి శృణు నారద యత్నతః॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను - సర్వవిఘ్నములను శాంతింపచేసెడు గారుడమనెడు ఏ తీర్థముకలదో దాని ప్రభావమును చెప్పెదను. నారదా! ప్రయత్నముతో వినుము (1).

మూ॥ మణినాగ ఇతి ఖ్యాసీ చ్ఛేషపుత్రో మహాబలః,
గరుడస్య భయాద్భక్త్యా తోషయామాస శంకరమ్॥ ॥2॥

తతః ప్రసన్నో భగవాన్ పరమేష్ఠీ మహేశ్వరః,
తమువాచ మహానాగం వరం వరయ పన్నగ॥ ॥3॥

తా॥ శేషుని కుమారుడు మహాబలుడైన మణినాగుడనువాడు కలదు. గరుడుని భయముతో శంకరుని భక్తిచేత సంతోషపరచెను (2). అప్పుడు ప్రసన్నుడైన భగవంతుడు, పరమేష్ఠియునగు మహేశ్వరుడు ఆ మహానాగముతో "ఓ పన్నగా! వరమును కోరుకొనుమ"ని చెప్పెను.

మూ॥ నాగః ప్రాహ ప్రభో మహ్యం దేహి మే గరుడాభయమ్,
తథే త్యాహ చ తం శంభు ర్గరుడా దభయం భవేత్॥ ॥4॥

నిర్గతో నిర్భయో నాగో గరుడా దరుణానుజాత్,
క్షీరోదశాయీ యత్రాస్తే క్షీరార్ణవ సమీపతః॥ ॥5॥

ఇతశ్చేతశ్చ చరతి నాగోఽసౌ సుఖశీతలే,
గరుడోఽపి చ యత్రాస్తే తం దేశమపి యాత్యసౌ॥ ॥6॥

తా॥ మణినాగుడను సర్పము 'ప్రభో! నాకు గరుడుని వలని అభయమును ఒసంగుమ'ని కోరెను. శంకరుడు "అట్లే నీకు గరుడుని వలన భయము లేకుండునుగాక" అని ఆ నాగముతో చెప్పెను (4). ఆ నాగము అరుణానుజుడైన గరుడుని వలన భయమును వీడినవాడై బయలుదేరి క్షీరోదశాయి ఉండెడు క్షీరార్ణవ సమీపమున అక్కడక్కడ సంచరించుచు గరుడుండెడు సుఖశీతలమైన ప్రదేశమునకు కూడ వెడలెను(5, 6).

మూ॥ గరుడః పన్నగం దృష్ట్వా చరన్తం నిర్భయేన తు,
తం గృహీత్వా మహానాగం ప్రాక్షిపత్స్వస్య వేశ్మని॥ ॥7॥

తం బద్ధ్వా గారుడైః పాశై ర్గరుడో నాగసత్తమమ్,
ఏతస్మిన్నన్తరే నన్దీ ప్రోవాచేశం జగత్ప్రభుమ్॥ ॥8॥

తా॥ నిర్భయముగా తిరుగుచున్న పన్నగమును చూచి గరుడు ఆ మహోనాగమును పట్టుకొని ఆ నాగశ్రేష్ఠుని గరుడపాశములచే బంధించి తన ఇంటిలో వేసెను. ఇంతలో నన్ది జగత్ప్రభువుతో ఇట్లనెను (7, 8).

నన్దికేశ్వర ఉవాచ :-
మూ॥ నూనం నాగో న చాయాతి భక్షితో బద్ధ ఏవ వా,
గరుడేన సురేశాన జీవన్నాగో న సంవ్రజేత్॥ ॥9॥

తా॥ నందికేశ్వరుడిట్లనెను - ఓ సురేశా! నాగము ఇప్పటికి రావటములేదు. గరుడునిచే నిశ్చయముగా భక్షింపబడి యుండవచ్చును, లేదా నిశ్చయముగా బంధింపబడి యుండును. నాగము జీవించి యుండిని రాకుండునా?

బ్రహ్మోవాచ :-
మూ॥ నన్దినో వచనం శ్రుత్వా జ్ఞాత్వా శంభురథాబ్రవీత్॥ ॥10॥

తా॥ నంది మాటలు విని విషయమును తెలుసుకొని అప్పుడు శంకరుడిట్లు చెప్పెను (10) అని బ్రహ్మ చెప్పెను.

శివ ఉవాచ :-
మూ॥ గరుడస్య గృహే నాగో బద్ధస్తిష్ఠతి సత్వరమ్,
గత్వా తం జగతా మీశం విష్ణుం స్తుహి జనార్దనమ్॥ ॥11॥

బద్ధం నాగం కాశ్యపేన మద్వాక్యా దానయ స్వయమ్,
తత్ప్రభో ర్వచనం శ్రుత్వా నందీ గత్వా శ్రియఃపతిమ్॥ ॥12॥

వ్యజ్ఞాపయత్ స్వయం వాక్యం విష్ణుం లోకపరాయణమ్,
నారాయణః ప్రీతమనా గరుడం వాక్య మబ్రవీత్॥ ॥13॥

తా॥ శివుడిట్లనెను - "నాగుడు గరుడుని ఇంటిలో బంధింపబడియున్నాడు. వెంటనే వెడలి జగత్ప్రభువైన జనార్దనుడగు విష్ణుని స్తుతించుము (11). నా మాటగా చెప్పి కశ్యప పుత్రుడైన గరుడునిచే బంధించబడిన నాగుని నీవు స్వయముగ తీసుకొని రమ్ము" అను ప్రభువు మాటలు విని నందీశ్వరుడు శ్రీపతివద్దకు వెళ్లి లోకపరాయణుడైన విష్ణువుతో స్వయముగ ఇట్లనుచు విన్నవించుకొనెను. నారాయణుడు సంతసించినవాడై గరుడుని గూర్చి ఇట్లు చెప్పెను (12, 13).

విష్ణు రువాచ :-
మూ॥ వినతాత్మజ మే వాక్యాన్నందినే దేహి పన్నగమ్,
కమ్పమానస్తదాకర్ణ్య నేత్యువాచ విహంగమః,
విష్ణుమప్యబ్రవీత్కోపాత్సపర్ణో నన్దినోఽన్తికే॥ ॥14॥

తా॥ ఓ వినతానన్దనా! నా మాట ప్రకారము నందికేశ్వరునకు పన్నగము నిమ్ము అని విష్ణువు చెప్పెను. ఆ మాటలు విని గరుడుడు వణుకుచున్నవాడై "ఇవ్వనని" చెప్పెను. మరియు నంది యెదుట ఆ సుపర్ణుడు కోపముతో

విష్ణుమూర్తితో ఇట్లనెను (14) -

గరుడ ఉవాచ :-

మూ॥ యద్యత్ప్రియతమః కించి ద్భృత్యేభ్యః ప్రభవిష్ణవః,
దాస్యన్త్యన్యే భవాన్నైవ మయాఽనీతం హరిష్యతి॥ ॥15॥

పశ్య దేవం త్రినయనం నాగం మోక్ష్యతి నన్దినా,
మయోపపాదితం నాగం త్వం తు దాస్యసి నన్దినే॥ ॥16॥

త్వాం వహామి సదా స్వామి న్మమ దేయం సదా త్వయా
మయోపపాదితం నాగం వక్తుం దేహీతి నోచితమ్॥ ॥17॥

తా॥ గరుడు డిట్లనెను - ఇతర ప్రభువులు తమ భృత్యులకు ఏదియేది ప్రియమో అవి యన్నియు నిచ్చెదరు. నీవు ఇవ్వనే ఇవ్వవు. పోగా నేను తెచ్చుకొన్నదియు హరింతువు (15). త్రినేత్రుని చూడుము. నన్ది ద్వారా నాగమును విడిపించుచున్నాడు. నీవేమో నేను సంపాదించుకొన్న నాగమును నందికిచ్చుచున్నావు (16). ఓ స్వామీ! నేను ఎల్లవేళలా నిన్ను మోయుచున్నావు. నీచే నాకు ఎల్లప్పుడును ఇవ్వతగినది. నేను సంపాదించుకొనిన నాగము నిమ్మని పలుకుట నీకు భావ్యముకాదు (17).

మూ॥ సతాం ప్రభూణాం నేయం స్యాద్ వృత్తి స్సద్వృత్తికారిణామ్,
సన్తో దాస్యన్తి భృత్యేభ్యో మదుపాత్తహరో భవాన్॥ ॥18॥

దైత్యాఞ్జయసి సంగ్రామే మద్బలేనైవ కేశవ,
అహం మహాబలీత్యేవం ముదైవ శ్లాఘతే భవాన్॥ ॥19॥

తా॥ బాగుగా వ్యవహరించెడు మంచి ప్రభువుల వ్యవహారమిదికాదు. సజ్జనులు సేవకులకు ఇచ్చెదరు, నీవు నాచే సంపాదించినది హరింతువు (18). ఓ కేశవా! నా బలముచేతనే నీవు యుద్దమున శత్రువులను జయించెదవు. "నేను మహాబలుడన"ని వ్యర్థముగా నీవు పొగడుకొందువు (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ గరుడస్యేతి తద్వాక్యం శ్రుత్వా చక్రగదాధరః,
విహస్య నన్దినః పార్శ్వే పశ్యద్భిర్లోకపాలకైః॥ ॥20॥

ఇదమాహ మహాబుద్ధిర్మాం సమున్హ్య కృశో భవాన్,
త్వద్బలాదసురాన్సర్వాఞ్జేష్యేఽహం ఖగసత్తమ॥ ॥21॥

ఇత్యుక్త్వా శ్రీపతి ర్బ్రహ్మ న్శాంతకోపోఽబ్రవీదిదమ్,
వహాఙ్గులిం కరస్యాశు కనిష్ఠాం నన్దినోఽన్తికే॥ ॥22॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - చక్ర గదాధరుడైన విష్ణువు గరుడుని ఆ మాటలు విని చిన్నగా నవ్వి నందియొక్క ప్రక్కన కూర్చొనియున్న లోకపాలురు చూచుచుండగ ఇట్లనెను - నీవు మహాబుద్ధిగలవాడవు. నన్ను వహించి వహించి

కృశించితివి. ఓ ఖగోత్తమా! నీ బలమువలననే నేను అసురులందరిని జయించుచున్నాను (20, 21). అని పలికి, నారద బ్రహ్మా! శ్రీపతి శాన్తకోపుడై మరల ఇట్లనెను - "నీవు శీఘ్రముగ నా యీ చిటికెన వ్రేలును మోసుకొని ఆ నన్ది వద్దకు వెళ్లుము (22) అనెను.

మూ॥ గరుడస్య తతో మూర్ధ్ని న్యస్యేదం పునరబ్రవీత్,
సత్యం మాం వహసే నిత్యం పశ్య ధర్మం విహఙ్గమ॥ ॥23॥

న్యస్తాయాం చ తతోఽఙ్గుల్యాం శిరః కుక్షౌ సమావిశత్,
కుక్షిశ్చ చరణస్యాన్తః ప్రావిశ చ్చూర్ణితోఽభవత్,
తతః కృతాఞ్జలిర్దీనో వ్యథితో లజ్జయాన్వితః॥ ॥24॥

తా॥ అనంతరము గరుడుని శిరస్సుపై తన కనిష్ఠిక నుంచి మరల ఇట్లనెను. "ఓ విహంగమా! సత్యముగా నీవు నన్ను నిత్యము వహించుచున్నచో ఆ ధర్మ నిర్ణయమునిప్పుడే చూడుము అని పలికెను (23). అప్పుడు శిరస్సుపై చిటికెనవ్రేలును మోపగనే ఆ గరుడుని శిరస్సు పొట్టలోనికి కూరుకపోయెను. పొట్టయు చరణముల మధ్యకు కృంగిపోయెను. ఈవిధముగ గరుడుడు చూర్ణము చూర్ణముగా అయ్యెను. అప్పుడు దుఃఖితుడగుచు దీనుడై చేతులు మోడ్చి ఇట్లనెను (24) -

గరుడ ఉవాచ :
మూ॥ త్రాహి త్రాహి జగన్నాథ! భృత్యం మా మపరాధినమ్,
త్వం ప్రభుః సర్వలోకానాం ధర్తా ధార్య స్త్వమేవ చ॥ ॥25॥

అపరాధ సహస్రాణి క్షమన్తే ప్రభవిష్ణవః,
కృతాపరాధేఽపి జనే మహతీ యస్య వై కృపా॥ ॥26॥

రక్షస్వార్తం జగన్మాత ర్మామమ్బుజ నివాసినీ,
కమలే బాలకం దీనమార్తం తనయవత్సలే॥ ॥27॥

తా॥ గరుడిట్లనెను - ఓ జగన్నాథా! అపరాధము చేసిన భృత్యుడను నన్ను రక్షించు రక్షించుము. ప్రభువైన నీవే సర్వలోకములను ధరించువాడవు. నీవే ధరించదగినవాడవు. అపరాధములు చేసిన జనమునందును గొప్పదయగల నిన్నే మునులందరు కరుణాకరుడని చెప్పెదరు. ప్రభువులు వేల అపరాధములను క్షమింతురు. ఓ జగన్మాతా! కమలవాసినీ! కమలా! ఆర్తుని నన్ను క్షమించుము. తనయవత్సలా! దీనుడను, ఆర్తుడను, బాలకుడ నగు నన్ను రక్షింపుము (25-27).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతః కృపాన్వితా దేవీశ్రీరప్యాహ జనార్దనమ్॥ ॥28॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - అనంతరము శ్రీదేవి దయతో కూడినదై జనార్దనునితో ఇట్లు చెప్పెను (28).

కమలోవాచ :-
మూ॥ రక్షనాథ స్వకం భృత్యం గరుడం విపదం గతమ్,
జనార్దన ఉవాచేదం నన్దినం శంభువాహనమ్॥ ॥29॥

తా॥ అప్పుడు లక్ష్మి ఇట్లు చెప్పెను - "ఓ నాథ! విపత్తును పొందిన నీ భృత్యుని గరుడుని రక్షించుము" అని. జనార్దనుడు శంకరుని వాహనమైన నందిని గూర్చి ఇట్లు చెప్పెను (29).

విష్ణు రువాచ :-

మూ॥ నయ నాగం సగరుడం శంభో రన్తికమేవ చ,
తత్ప్రసాదాచ్చ గరుడో మహేశ్వర నిరీక్షితః,
ఆత్మీయం చ పునారూపం గరుడః సమవాప్స్యతి॥ ॥30॥

తా॥ విష్ణువిట్లు చెప్పెను - ఓ నన్దీ! నాగమును గరుడునితో పాటుగ శంకరుని వద్దకే తీసుకొని పొమ్ము. గరుడుడు మహేశ్వరునిచే చూడబడినవాడై అతని అనుగ్రహమున మరల తన రూపమును పొందగలడు (30) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా చ వృషభో నాగేన గరుడేన చ,
శనైః స శంకరం గత్వా సర్వం తస్మై న్యవేదయత్,
శంకరోఽపి గరుత్మన్తం ప్రోవాచ శశిశేఖరః॥ ॥31॥

తా॥ ఆ నంది "అట్లే"నని విష్ణు వాక్యములనామోదించి గరుడునితోడ నాగమును కూడ తీసుకొని మెల్లగా శంకరుని చేరబోయి జరిగిన వృత్తాన్తమునంతయు తెల్యజేసెను. శశిశేఖరుడైన శంకరుడును గరుత్మంతుని గూర్చి ఇట్లనెను(31).

శివ ఉవాచ :-

మూ॥ యాహి గఙ్గాం మహాబాహో గౌతమీం లోకపావనీమ్,
సర్వకామప్రదాం శాన్తాం తామాప్లుత్య పునర్వపుః॥ ॥32॥

ప్రాప్స్యసే సర్వకామాంశ్చ శతధాఽథ సహస్రధా;
సర్వపాపోపతప్తా యే దుర్దైవోన్మూలితోద్యమాః,
ప్రాణినోఽభీష్టిదా తేషాం శరణం ఖగ గౌతమీ॥ ॥33॥

తా॥ శివుడిట్లనెను - ఓ మహాబాహూ! లోకపావనియైన గౌతమిని గూర్చి వెళ్లుము. శాస్తురాలు, సర్వకామముల నీడేర్చగలదియునగు ఆ గౌతమీ నదిలో మునిగి (స్నానమాడి) మరల నీ దేహము నొందెదవు (32). సర్వకామములను వందల-వేల గుణముల అధికముగా పొందగలవు. ఓ ఖగా! సకలపాపములచేత పీడితులగుచు, దుర్దైవముచే విఫలప్రయత్నులైనట్టి ప్రాణులందరికి అభీష్టవరములనిచ్చు గౌతమీ శరణము (33).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్యం ప్రణతో భూత్వా శ్రుత్వా తు గరుడోఽభ్యగాత్,
గఙ్గా మాప్లుత్య గరుడః శివం విష్ణుం ననామ సః॥ ॥34॥

తతః స్వర్ణమయః పక్షీ వజ్రదేహో మహాబలః,
వేగీభవన్ మునిశ్రేష్ఠ పుర్విష్ణుమియాత్సుధీః॥ ॥35॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - ఆ శివుని వాక్యమును ప్రణతుడై వినిన గరుడుడు గంగానదికి వెడలి అందు మునిగి స్నానము

చేసి శివునకు, విష్ణువునకు నమస్కరించెను (34). అనంతరము బంగారు పక్షములు గలవాడు, వజ్రశరీరుడు, మహాబలుడు, వేగముగ వెడలు శక్తిగలవాడయ్యెను. మునిశ్రేష్ఠా! నారదా! అప్పుడా బుద్ధిమంతుడు మరల విష్ణువును చేరబోయెను (35).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం గారుడం సర్వకామదమ్,
తత్ర స్నానాది యత్కించి త్కరోతి ప్రయతో నరః,
సర్వం తదక్షయం వత్స శివ విష్ణు ప్రియావహమ్॥ (36)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
గరుడతీర్థ వర్ణనం నామ నవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకవింశతి తమోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము గారుడమన ప్రసిద్ధమై సకల కోరికలనిచ్చుచున్నది. అందు స్నానము దానము మొదలైనవి నియమబద్ధుడై చేయు మానవునకు అది అక్షయ ఫలప్రదమగును. నాయనా! అచ్చట చేయబడు క్రియాకలాపము శివునకు విష్ణువునకును ప్రియమును చేకూర్చును (36).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
ఆంధ్రానువాదమున గరుడతీర్థ వర్ణనమనబడు తొంబదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది యొకటవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకనవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్వావింశతి తమోఽధ్యాయః

22. గోవర్ధనతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో గోవర్ధనం తీర్థం సర్వపాప ప్రణాశనమ్,
పితౄణాం పుణ్యజననం స్మరణాదపి పాపనుత్॥ ॥1॥

తస్య ప్రభావ ఏషస్యా న్మయాదృష్టస్తు నారద!
బ్రాహ్మణః కర్షకః కశ్చి జ్జాబాలి రితి విశ్రుతః॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను - అనంతరము సర్వపాపములను నాశము చేయగలది గోవర్ధన తీర్థము కలదు. అది పితరులకు పుణ్యమును చేకూర్చగలదు. స్మరించినంతనే పాపములను తుడిచివేయును (1). ఓ నారదా! నాచే చూడబడిన దాని ప్రభావమిది - జాబాలి యను ఒకానొక బ్రాహ్మణుడు కర్షకుడుగానుండెను (2).

మూ॥ న విముఞ్చత్యనద్వాహౌ మధ్యం యాతేఽపి భాస్కరే,
ప్రతోదేన ప్రతుదతి పృష్టతోఽపిచ పార్శ్వయోః॥ ॥3॥

తౌ గావావశ్రుపూర్ణాక్షౌ దృష్వా గౌఃకామదోహినీ,
సురభిర్జగతాం మాతా నన్దినే సర్వమబ్రవీత్॥ ॥4॥

ఔతా॥ సూర్యుడు ఆకాశ మధ్యమును పొందినప్పటికిని ఎద్దులను వదలడయ్యెను. వెనుక మరియు ప్రక్కలలోను ములుకర్రతో పీడించును (3). అశ్రుపూర్ణములైన కన్నులుగల ఆ ఎద్దులను చూచిన కామధేనువు, జగన్మాతయునైన సురభి నన్దికేశునకు సర్వము వివరించి చెప్పెను (4).

మూ॥ స చాపి వ్యథితో భూత్వా శంభవే తన్న్యవేదయత్,
శంభుశ్చ వృషభం ప్రాహ సర్వం సిద్ధ్యతు తే వచః॥ ॥5॥

శివాజ్ఞాసహితో నన్దీ గోజాతం సర్వమాహరత్,
నష్టేషు గోషు సర్వేషు స్వర్గే మర్త్యే తతస్త్వరా॥ ॥6॥

మామవోచన్ సురగణా వినాగోభి ర్నజీవ్యతే,
తానవోచం సురాన్సర్వాన్ శంకరం యాత యాచత॥ ॥7॥

తా॥ ఆ నందియు కలత చెంది ఆ విషయమును శంభునకు చెప్పెను. "నీ కోరిక ప్రకారము సర్వము సిద్ధించున"ని శివుడు నందితో చెప్పెను (5). శివాజ్ఞ గైకొన్న నంది గో సమూహమునంతయూ తెచ్చి దాచెను. గోజాతి యంతయు కనబడకపోవుటచే స్వర్గమర్త్యములలోను కలకలము బయలుదేరెను (6). అప్పుడు సురగణములు నన్ను చేరి "గోవులు లేకుండ బ్రతుకజాలము. ఏమిచేతుమని" నన్ను ప్రశ్నించెను. "మీరందరు శంకరుని వద్దకు వెళ్లి యాచించుడ"ని నేను ఆ సురగణములన్నింటితో చెప్పితిని (7).

మూ॥ తథైవేశం తు తే సర్వే స్తుత్వా కార్యం న్యవేదయన్,
ఈశోఽపి విబుధానాహ జానాతి వృషభో మమ॥ ॥8॥

తే వృషం ప్రోచురమరా దేహి గా ఉపకారిణః,
వృషోఽపి విబుధానాహ గోసవః క్రియతాం క్రతుః॥ ॥9॥

తా॥ బ్రహ్మచెప్పిన విధముగ ఆ దేవగణములన్నియు ఈశుని చేరి స్తుతించి తమ పనిని విన్నవించుకొనిరి. ఈశుడు కూడ నా వృషభము ఆ విషయము నెరుంగునని విబుధులతో చెప్పెను (8). అప్పుడు సురులు నందిని సమీపించి మాకు ఉపకారము చేసెడు ఆవులను ఇమ్మని కోరిరి. వృషభము "గోసవమ"నెడు క్రతువు చేయుడని అమరులకు తెల్పెను (9). మరియు -

మూ॥ తతః ప్రాప్యాథ గాః సర్వా యా దివ్యా యా శ్చమానుషాః,
తతః ప్రవర్తతే యజ్ఞో గోసవో దేవనిర్మితః॥ ॥10॥

గౌతమ్యాశ్చ శుభే పార్శ్వే గావో వవృధిరే తతః,
గోవర్ధనం తు తత్తీర్థం దేవానాం ప్రీతివర్ధనమ్॥ ॥11॥

తా॥ అట్లు క్రతువు చేసినచో గోవులన్నియు దివ్యములు, మానుషములు మరల మీకు లభించును అని చెప్పెను. అనంతరము దేవతలచే నిర్మించబడిన 'గోసవము' అను యజ్ఞము నిర్వహింపబడినది (10). అప్పుడు గౌతమీనది యొక్క శుభమైన పవిత్రమైన పార్శ్వభాగమున గోవులు వృద్ధి యగుట ప్రారంభమయ్యెను. అప్పటి నుండి ఆ తీర్థము గోవర్ధన తీర్థముగా ప్రసిద్ధిపొంది సురులకు ప్రీతివర్ధనమయ్యెను (11).

మూ॥ తత్రస్నానం మునిశ్రేష్ఠ గో సహస్రఫలప్రదమ్,
కించిద్దానాదినా యత్స్యా త్ఫలం తత్తు న విద్మహే॥ ॥12॥

తా॥ ఓ మునిశ్రేష్ఠ! ఆ గోవర్ధన తీర్థమున స్నానము వేయిగోవుల దానఫలము నిచ్చును. ఇక ఏకొంచెము దానము చేసినను కలిగెడు ఫలము ఎంతయో తెలుసుకొనజాలము. అంతటి మహత్త్వము కలది ఆ తీర్థము(12).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
గోవర్ధనతీర్థ వర్ణనం నామైక నవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్వావింశోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమున గోవర్ధనతీర్థ వర్ణనమను తొంబది యొకట అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది రెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వి నవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రయోవింశోఽధ్యాయః

23. పాపప్రణాశన తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పాపప్రణాశనంనామ తీర్థం పాపభయాపహమ్,
నామహేతుం ప్రవక్ష్యామి శృణు నారద యత్నతః॥ ॥1॥

ధృతవ్రత ఇతి ఖ్యాతో బ్రాహ్మణో లోకవిశ్రుతః,
తస్య భార్యా మహీనామ తరుణీ లోకసున్దరీ॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను - పాపభయమును తొలగించునట్టి 'పాపప్రణాశన' మనెడు తీర్థము కలదు. దానికాపేరెట్లు వచ్చినదో చెప్పెదను. ఓ నారదా! ప్రయత్నముతో వినుము (1). ధృతవ్రతుడను ఒకానొక లోకప్రసిద్ధుడైన బ్రాహ్మణుడు కలడు. లోకసుందరియైన 'మహీ'యను తరుణి అతని భార్య (2).

మూ॥ తస్య పుత్రః సూర్యనిభః సనాజ్ఞాత ఇతి శ్రుతః,
ధృతవ్రతం తథాఽకర్షన్మృత్యుః కాలేరితో మునే॥ ॥3॥

తతః సా బాలవిధవా బాలపుత్రా సురూపిణీ,
త్రాతారం నైవ వశ్యన్తీ గాలవాశ్రమ మభ్యగాత్॥ ॥4॥

తా॥ అతని పుత్రుడు సూర్యునివంటివాడు సనాజ్ఞాతుడనువాడు అని తెలియుచున్నది. కాలప్రేరితుడైన మృత్యువు ఆ ధృతవ్రతుని కొనిపోయెను. అనంతరము చిన్నపిల్లడు గల చక్కని రూపముగల ఆ బాలవిధవయైన మహీ అచ్చట తనకు రక్షణలేదని భావించి గాలవుని ఆశ్రమమునకు వెళ్లెను (3, 4).

మూ॥ తస్మై పుత్రం నివేద్యాథ స్వైరిణీ పాపమోహితా,
సా బభ్రామ బహూన్దేశాన్ పుంస్కామా కామచారిణీ॥ ॥5॥

తా॥ ఆ గాలవునకు తన పుత్రుని అప్పగించి ఆ 'మహీ' పాపకర్మలయందు మోహముకలదై స్వేచ్ఛాచారిణియై పురుష సుఖమును వాంఛించుచు కామచారిణియై బహుదేశములను సంచరించెను (5).

మూ॥ తత్పుత్రో గాలవగృహే వేదవేదాఙ్గపారగః,
జాతోఽపి మాతృదోషేణ వేశ్యేరితమతిస్త్వభూత్॥ ॥6॥

జనస్తాన మితిఖ్యాతం నానాజాతి సమావృతమ్,
తత్రాసౌ పణ్యవేషణ అధ్యాస్తే చ మహీ తథా॥ ॥7॥

తా॥ ఆమె కుమారుడు గాలవునింట వేదవేదాఙ్గపారగుడైనను మాతృ దోషముచే వేశ్యాలోలమతియయ్యెను (6). నానా జాతులతో కూడిన జనస్థానమను దేశము గలదు. అచ్చట వాడు మరియు మహి పణ్యకాంతగా నివసించుచుండెను(7).

మూ॥ తత్సుతోఽపి బహూన్ దేశాన్ పరిబభ్రామ కాముకః,
సోఽపి కాలవశాత్తత్ర జనస్థానేఽవసత్తదా॥ ॥8॥

స్త్రియ మాకాంక్షతే వేశ్యాం ధృతవ్రతసుతో ద్విజః,
మహీచాపి ధనం దాతౄ న్పురుషా న్సమపేక్షతే॥ ॥9॥

మేనే న పుత్ర మాత్మీయం స చాపి న తు మాతరమ్,
తయోః సమాగమశ్చాసీ ద్విధినా మాతృపుత్రయోః॥ ॥10॥

తా॥ ఆ మహీపుత్రుడును కాముకుడై బహుదేశములను పరిభ్రమించెను. కాలవశమున వాడును ఆ జనస్థానమునకే చేరుకొనెను. అప్పుడు (8) వాడు ఆ ధృతవ్రత పుత్రుడు వేశ్యకాంతను పొందగోరెను. మహియు ధనము నిచ్చెడు పురుషులను అపేక్షించుచుండెను (9). ఆమె తన పుత్రుడని తలంచకుండెను. వాడును తల్లియని ఎరుంగకుండెను. విధివశమున ఆ మాతృ పుత్రులకు సంగమము కల్గెను (10).

మూ॥ ఏవం బహు తిథే కాలే పుత్రే మాతరి గచ్ఛతి,
తయోః పరస్పరం జ్ఞానం నైవాసీ న్మాతృ పుత్రయోః॥ ॥11॥

ఏవం ప్రవర్తమానస్య పితృధర్మేణ సన్మతిః,
ఆసీత్తస్యా ప్యసద్వృత్తేః శృణు నారద చిత్రవత్॥ ॥12॥

తా॥ ఇట్లు చాలాకాలము గడిచినది. పుత్రుడు తల్లితో అనుచిత సంబంధమును కొనసాగించుచుండెను. ఆ తల్లీ పుత్రులకు పరస్పర జ్ఞానము కలుగకుండెను (11). ఓ నారదా! ఒక చిత్రమైన విషయమును వినుము. ఇట్లు ప్రవర్తించెడు చెడునడవడి గల బ్రాహ్మణునిలో తండ్రియొక్క ధర్మప్రవృత్తి మూలమున ఒక మంచి బుద్ధి యుండెను (12).

మూ॥ స్వైరస్థిత్వా వర్తమానో నేదం స పరిహాతవాన్,
బ్రాహ్మీం సన్ధ్యామనుష్ఠాయ తదూర్ధ్వంతు ధనార్జనమ్॥ ॥13॥

విద్యాబలేన విత్తాని బహూన్యార్జ్య దదా త్యసౌ,
తథా స ప్రాత రుత్థాయ గఙ్గాం గత్వా యథావిధి॥ ॥14॥

శౌచాది స్నానసంధ్యాది సర్వం కార్యం యథాక్రమమ్,
కృత్వాతు బ్రాహ్మణా న్నత్వా తతోఽభ్యేతి స్వకర్మసు॥ ॥15॥

తా॥ స్వైరమార్గమున సంచరించువాడైనను అతడు దీనిని వదిలిపెట్టకుండెను. బ్రాహ్మీ ముహూర్తమున సంధ్యానుష్ఠానము గావించి, అనంతరము ధనార్జనము, విద్యాబలముచే బహుధనమును సంపాదించి ఆమెకిచ్చుచుండెడివాడు (14). అట్లే అతడు ప్రాతఃకాలమున లేచి గంగకు వెడలి యథావిధిగా శౌచాదిక్రియలను స్నాన సంధ్యావందనాదులను యథాక్రమముగా సర్వమును గావించుకొని బ్రాహ్మణులకు నమస్కరించి అనంతరము తన పనులలో లగ్నమయ్యేవాడు (13-15).

మూ॥ ప్రాతఃకాలే గౌతమీం తు యదా యాతి విరూపవాన్,
కుష్ఠసర్వాఙ్గశిథిలః పూయశోణితనిఃస్రవః॥ ॥16॥

స్నాత్వా తు గౌతమీం గఙ్గాం యదాయాతి సురూపధృక్,
శాన్తః సూర్యాగ్ని సదృశో మూర్తిమానిన భాస్కరః॥ ॥17॥

తా॥ ప్రాతఃకాలమున గౌతమీనదికి వెళ్లునప్పుడు వికృతమైన రూపముకలవాడై కుష్ఠువ్యాధిచే శిథిలములైన సర్వాంగములు గలిగి రక్తము చీము కారువాడై యుండెడివాడు. గౌతమియైన గంగలో స్నానము చేసి వచ్చునప్పుడు అందమైన రూపముగల్గి శాన్తుడైన సూర్యునివలె, అగ్నివలె తేజస్సు కలిగి మూర్తిమంతమైన భాస్కరునివలె నుండెడివాడు (16, 17).

మూ॥ ఏతద్రూపద్వయం స్వస్య నైవ పశ్యతి స ద్విజః,
గాలవో యత్ర భగవాం స్తపోజ్ఞానపరాయణః॥ ॥18॥

ఆశ్రిత్య గౌతమీం దేవీం ఆస్తే చ మునిభిర్వృతః,
బ్రాహ్మణోఽపి చ తత్రైవ నిత్యం తీర్థం సమేత్య చ॥ ॥19॥

గాలవం చ నమస్కృత్య తతో యాతి స్వమందిరమ్,
గఙ్గాయాః సేవనాత్పూర్వం సనాజ్ఞాతస్య యద్వపుః॥ ॥20॥

స్నానసంధ్యోత్తరే కాలే పునర్యదపి తద్ద్విజే,
ఉభయం తస్య తద్రూపం గాలవో నిత్యమేవ చ। ।।21।।

దృష్ట్వా సవిస్మయో మేనే కించిదస్త్వస్య కారణమ్,
ఏవం సవిస్మయో భూత్వా గాలవః ప్రాహ తం ద్విజమ్। ।।22।।

తా। ఆ ద్విజుడు తన ఈ రూపద్వయమును ఎరుంగడు. తపోజ్ఞానపరాయణుడు, పూజ్యుడునైన గాలవుడు ఎచ్చటనైతే గౌతమీదేవిని చేరి మునులతో కూడి సేవించెడివాడో అచ్చటికే వచ్చి ఈ బ్రాహ్మణుడును నిత్యము తీర్థమును సేవించెడివాడు (18, 19). అనంతరము గాలవునకు నమస్కరించి తన గృహమునకు వెళ్లెడివాడు. సనాజ్జాతునికి గంగను సేవించకముందుండు శరీరమును, స్నానసంధ్యల యనంతరము నుండు రూపమును గాలవుడు నిత్యము చూచుచు ఆశ్చర్యమును పొందుచుండెను. దీనికి ఏదో కారణముండియుండునని తలంచి ఆ గాలవుడు ఆశ్చర్యముతో బ్రాహ్మణుని గూర్చి ఇట్లు చెప్పెను (20-22).

మూ। గచ్ఛన్తం తు నమస్యాథ సనాజ్జాతం గురు ర్గృహమ్,
ఆహూయ యత్నతో ధీమాన్ కృపయా విస్మయేన చ। ।।23।।

తా। నమస్కరించి గృహమునకు వెళ్లుచున్న ఆ సనాజ్జాతుని కృపతో గురువు పిలిచి ఆశ్చర్యముతో ఇట్లనెను (23).

గాలవ ఉవాచ :-

మూ। కో భవాన్ క్వ చ గన్తాసి కిం కరోషి క్వ భోక్ష్యసి?
కిం నామా త్వం క్వ శయ్యా తే కా తే భార్యా వదస్వ మే। ।।24।।

తా। గాలవుడిట్లడిగెను - "నీవెవరు? ఎక్కడకు వెళ్లుచున్నావు. ఏమి చేయుచున్నావు. ఎచ్చట భుజించుచున్నావు. నీ పేరేమి? నీ పడక ఎక్కడ? నీ భార్య ఎవరు? నాకు చెప్పుము" అని (24).

బ్రాహ్మోవాచ :-

మూ। గాలవస్య వచః శ్రుత్వా [1]బ్రాహ్మణో-ప్యాహ తం మునిమ్। ।।25।।

తా। 'గాలవుని మాటలు విని ఆ బ్రాహ్మణుడును మునియైన ఆ గాలవునితో ఇట్లనెను' అని బ్రహ్మ చెప్పెను (25).

బ్రాహ్మణ ఉవాచ :-

మూ। శ్వః కథ్యతే మయా సర్వం జ్ఞాత్వా కార్యవినిర్ణయమ్। ।।26।।

తా। కార్యనిర్ణయమును తెలుసుకొని రేపు చెప్పెదను అని బ్రాహ్మణుడు చెప్పెను (26).

బ్రహ్మోవాచ :-

మూ। ఏవముక్త్వా గాలవం తం సనాజ్జాతో గృహం యయౌ,
భుక్త్వా రాత్రౌ తయా సమ్య క్శయ్యామాసాద్య బన్ధకీమ్,
ఉవాచ చకితః స్మృత్యా గాలవస్య తు యద్వచః। ।।27।।

తా। బ్రహ్మ ఇట్లు పలికెను - "సనాజ్జాతుడు (బ్రాహ్మణుడు) గాలవునితో ఇట్లు చెప్పి ఇంటికి వెళ్లెను. భోజనం చేసి

రాత్రి ఆమెతోపాటు పడకనాశ్రయించి గాలవుని మాటలను స్మరించి ఆశ్చర్యపడినవాడై ఆ వేశ్యతో ఇట్లనెను" అని (27).

బ్రాహ్మణ ఉవాచ :-

మూ॥ త్వం తు సర్వగుణోపేతా బంధక్యపి పతివ్రతా,
ఆవయోః సదృశీప్రీతిర్యావజ్జీవం ప్రవర్తతామ్॥ ॥28॥

తథాపి కించిత్ పృచ్ఛామి కిం నామ్నీ త్వం క్వా కులమ్,
కింను స్థానం క్వా బంధు ర్మమ సర్వం నివేద్యతామ్॥ ॥29॥

తా॥ నీవు బంధకి (వేశ్య)వి అయినను పతివ్రతవు. మనలో ఒకరిపై మరొకరికి సమముగా నున్న ప్రేమ జీవితాంతము ఉండుగాక (28). ఐనను నిన్ను కొంచెము అడిగెదను - నీ పేరేమి? నీ కులమేమి? నీ ఊరేది? నీ బంధువులెచ్చట నున్నారు? అంతయు నాకు తెలిపెదవుగాక అని సనాజ్జాతుడు వేశ్యతో అడిగెను (29).

మూ॥ ధృతవ్రత ఇతి ఖ్యాతో బ్రాహ్మణో దీక్షితః శుచిః,
తస్య భార్యా మహీ చాహం మత్పుత్రో గాలవాశ్రమే॥ ॥30॥

ఉత్సృష్టో మతిమాన్ బాలః సనాజ్జాత ఇతి శ్రుతః,
అహం తు పూర్వదోషేణ త్యక్త్వా ధర్మం కులాగతమ్,
స్వైరిణీ త్విహ వర్తే॒ఽహం విద్ధి మాం బ్రాహ్మణీం ద్విజ॥ ॥31॥

తా॥ ధృతవతుడు అను దీక్షితుడు శుచియైన బ్రాహ్మణుడు ఉండెడువాడు. ఆయన భార్య "మహీ"యనుదానను నేను. నా కుమారుడు సనాజ్జాతుడనువాడు పూర్వజన్మ పాపముచే నేను. బుద్ధిమంతుడైన అతనిని గాలవాశ్రమమున వదిలితిని. మరియు వంశక్రమాగతమైన ధర్మమును వదిలి వైశ్యనై యున్నాను. నన్ను బ్రాహ్మణ స్త్రీగా నెరుంగుము. అని వేశ్య చెప్పెను (30, 31).

1) ణో భ్రాన్తవన్మునే.

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్యాస్తద్వచనం శ్రుత్వా మర్మవిద్ధ ఇవాభవత్,
పపాత సహసా భూమౌ వేశ్యా తం వాక్యమబ్రవీత్॥ ॥32॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆమె చెప్పిన మాటలు విని ఆ బ్రాహ్మణుడు మర్మస్థానము భేదించబడినట్లు అయ్యెను. వెంటనే భూమిపై బడెను. అప్పుడా వేశ్య అతనితో ఈ వాక్యముననెను (32).

వేశ్యోవాచ :-

మూ॥ కిం తు జాతం ద్విజశ్రేష్ఠ! క్వ చ ప్రీతిర్గతా తవ,
కిం తు వాక్యం మయాచోక్తం తవ చిత్తవిరోధకృత్॥ ॥33॥

ఆత్మాన మాత్మానా॒ఽ॒శ్వాస్య బ్రాహ్మణో వాక్యమబ్రవీత్॥ ॥34॥

తా॥ వేశ్య ఇట్లనెను - నేను పలికినది నీ మనస్సునకు విరోధమును గావించినదా ఏమి? ఓ ద్విజశ్రేష్ఠ! ఏమైనది?

నీకు నామీదగల ప్రీతి ఎక్కడపోయినది? అని. ఆ మాటలు వినిన బ్రాహ్మణుడు తనను తాను సంభాళించుకొని మరల ఇట్లు చెప్పెను (33, 34) -

బ్రాహ్మణ ఉవాచ :-

మూ॥ ధృతవ్రతః పితా విప్ర స్తత్పుత్రోహం సనాద్యతః,
మాతా మహీ మమ ఇయం మమ దైవాదుపాగతా॥ ॥35॥

తా॥ బ్రాహ్మణుడిట్లు చెప్పెను - ధృతవ్రతుడను విప్రుడు నా తండ్రి అతని పుత్రుడను సనాజ్ఞాతుడను నేను. ఈ మహీ నా తల్లి, దైవదుర్విపాకమున నాచే సంగమించబడినది (35).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా తస్య వాక్యం సాఽప్యభూదతిదుఃఖితా,
తయోస్తు శోచతోః పశ్చా త్ప్రభాతే విమలే రవౌ,
గాలవం మునిశార్దూలం గత్వా విప్రో న్యవేదయత్॥ ॥36॥

తా॥ ఆ సనాజ్ఞాతుని మాటలు విని ఆ మహియు మిక్కిలి దుఃఖించెను. వారిరువురు అలా దుఃఖించుచుండ తెల్లవారెను, సూర్యోదయమయ్యెను. ఆ విప్రుడు గాలవుని సమీపించి అంతయు తెల్యజేసెను (36).

బ్రాహ్మణ ఉవాచ :-

మూ॥ ధృతవ్రతసుతో బ్రహ్మంస్త్వయా పూర్వం తు పాలితః,
ఉపనీత స్త్వయాచైవ మహీ మాతా మను ప్రభో॥ ॥37॥

కిం కరోమి చ కిం కృత్వా నిష్కృతి ర్మమ వై భవేత్॥ ॥38॥

తా॥ ఓ బ్రహ్మా! నేను ధృతవ్రతుని పుత్రుడను. గతమున మీచే పెంచబడినాను. ఉపనయనము గావించబడినాను. ప్రభూ! మహీ నా తల్లి (37). ఏమి చేయుదును? ఏమి చేసిన నాకు నిష్కృతి లభించును (38).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్విప్రవచనం శ్రుత్వా గాలవః ప్రాహ మా శుచః,
తదేదం ద్వివిధం రూపం నిత్యం పశ్యామ్యపూర్వవత్॥ ॥39॥

తతః పృష్టోఽసి వృత్తాన్తం శ్రుతం జ్ఞాతం మయాయథా[1]
యత్కృత్యం తవ తత్సర్వం గఙ్గాయాం ప్రత్యగాత్ క్షయమ్॥ ॥40॥

అస్య తీర్థస్య మహాత్మ్యదస్యా దేవ్యాః ప్రసాదతః
పూతోఽసి ప్రత్యహం వత్స నాత్రకార్యా విచారణా॥ ॥41॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ విప్రుని వచనమును విని గాలవుడు ఇట్లనెను. దుఃఖించవలదు. అట్టి నీ ఈ ద్వివిధమైన రూపమును అపూర్వమువలె నిత్యము చూచుచున్నాను (39). అందువలన నిన్నడిగితిని. నేను తెలుసుకొన్నట్లే నీవును చెప్పితివి. నీవు చేసిన పాపమంతయు గంటలో క్షయమైనది (40). ఈ తీర్థ మాహాత్మ్యము వలన ఈ గంగాదేవి అనుగ్రహమున నాయనా! నీవు పవిత్రుడవైతివి. ప్రతినిత్యము పూతుడవైతివి. ఇందు అనుమానములేదు (41).

మూ॥ ప్రభాతే తవ రూపాణి సపాపాని త్వహర్నిశమ్,
పశ్యేఽహం పునరప్యేవ రూపం తవ గుణోత్తమమ్[2]॥ ॥42॥

ఆగచ్ఛన్తం త్వాగోయుక్తం గచ్ఛన్తం త్వామనాగసమ్,
పశ్యామి నిత్యం తస్మాత్త్వం పూతో దేవ్యా కృతోఽధునా॥ ॥43॥

తస్మాన్న కార్యం తే కించి దవశిష్టం భవిష్యతి,
ఇయం చ మాతా తే విప్ర జ్ఞాతా యా చైవ బన్ధకీ॥ ॥44॥

పశ్చాత్తాపం గతాత్యన్తం నివృత్తా త్వథ పాతకాత్॥

తా॥ ప్రభాత సమయమున నీ రూపములు నీవు రేయింబవళ్లు చేసిన పాపముతో కూడినవి. మరల గౌతమిలో స్నానము చేసి వెళ్లునప్పటి నీ రూపములు ఉత్తమ గుణములు గలవి. వచ్చునప్పుడు పాపముతో కూడిన నీ రూపమును, వెళ్లుచున్నప్పుడు పాపరహితమైన నిన్ను నిత్యమును చూచుచున్నాను. ఇప్పుడు నీవు ఈ గంగాదేవిచే పవిత్రుడవు చేయబడినావు (42, 3). అందువలన ఇక నీవు చేయవలసినది ఏమియు మిగిలిలేదు. నీచే తెలుసుకొనబడిన వేశ్యయైన ఈ నీ తల్లియు (44) ఓ విప్రా! మిక్కిలి పశ్చాత్తాపమును పొందినది. అందువలన పాతకము నుండి బయటపడినది ($44^1/_2$).

మూ॥ భూతానాం విషయే ప్రీతి ర్వత్స స్వాభావికీ యతః॥ ॥45॥

సత్సఙ్గతో మహాపుణ్యన్నివృత్తిర్దైవతో భవేత్,
అత్యర్థ మనుతప్తేయం ప్రాగాచరిత పుణ్యతః॥ ॥46॥

స్నానం కృత్వా చాత్ర తీర్థే తతః పూతా భవిష్యతి,
తథా తౌ చక్రతు రుభౌ మాతాపుత్రౌ చ నారద॥ ॥47॥

1) తథా. 2) త్తరమ్.

స్నానాద్ బభూవతురుభౌ గత పాపావసంశయమ్,
తతః ప్రభృతి తత్తీర్థం ధౌతపాపం ప్రచక్షతే॥ ॥48॥

తా॥ నాయనా! భూతములకు విషయప్రీతి కలుగుట స్వాభావికము (45). సత్సంగము వలన మహాపుణ్యము కలుగును. దైవవశమున కలిగిన సత్సంగముచే సిద్ధించిన పుణ్యముచే పాపమోక్షమగును. పూర్వము ఆచరించిన పుణ్యముచే ఈమె మిక్కిలి పశ్చాత్తాపమునొందినది (46). ఈ తీర్థమున స్నానము చేసి పూతురాలగును అని చెప్పెను. అతను చెప్పినట్లే నారదా! ఆ తల్లీకొడుకు లిరువురు ఆచరించిరి (47). గంగాస్నానము వలన వారిరువురు నిఃసంశయముగా నిష్కల్మషులైరి. అప్పటి నుండి ఆ తీర్థము 'ధౌతపాప'మని పేర్కొనబడుచున్నది(48).

మూ॥ పాపప్రనాశనం నామ గాలవం చేతి విశ్రుతమ్,
మహాపాతక మల్పం వా తథా యచ్చోపపాతకమ్,
తత్సర్వం నాశయేదేత ద్ధౌత పాపం సుపుణ్యదమ్॥ ॥47॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే గౌతమీ మాహాత్మ్య
నిరూపణం నామ ద్వినవతి తమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే త్రయోవింశోఽధ్యాయః।।

తా।। మరియు ఈ తీర్థము పాపప్రనాశమని, గాలవ మునియు ప్రసిద్ధమైనది. మహాపాతకములను గాని, ఉపపాతకములను గాని చిన్నచిన్న పాపములను గాని ఈ తీర్థము అన్నింటిని నశింపచేయును. ఈ ధౌతపాప తీర్థము మిక్కిలి పుణ్యప్రదమైనది (47).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు దా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమున
గౌతమీ మాహత్మ్య నిరూపణమనెడు తొంబది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది మూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రినవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుర్వింశోఽధ్యాయః

24. విశ్వామిత్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ।। యత్ర దాశరథీ రామః సీతయా సహితో ద్విజ!,
పితౄన్ సంతర్పయామాస పితృతీర్థం తతో విదుః।। ।।1।।

తత్ర స్నానం చ దానం చ పితౄణాం తర్పణం తథా,
సర్వ మక్షయతామేతి నాత్ర కార్యా విచారణా।। ।।2।।

తా।। బ్రహ్మ యిట్లు చెప్పెను - దశరథ పుత్రుడైన రాముడు సీతాసహితుడై పితరులకు తర్పణమొసగిన తీర్థమును పితృతీర్థమనెదరు (1). అందు స్నానము, దానము, పితృతర్పణము సమస్తము అక్షయఫలప్రదమగును. ఇందు ఆలోచించవలసిన పనిలేదు (2).

మూ।। యత్ర దాశరథీ రామో విశ్వామిత్రం మహామునిమ్,
పూజయామాస రాజేంద్రో మునిభి స్తత్వదర్శిభిః।। ।।3।।

విశ్వామిత్రం తు తత్తీర్థం ఋషిజుష్టం సుపుణ్యదమ్,
తత్స్వరూపం చ వక్ష్యామి పఠితం వేదవాదిభిః।। ।।4।।

తా।। దశరథ పుత్రుడు, రాజేంద్రుడునైన శ్రీరాముడు మహామునియైన విశ్వామిత్రుని ఎచ్చట పూజించెనో దానిని

తత్త్వదర్శులైన మునులు విశ్వామిత్ర తీర్థమనిరి. అది ఋషి సేవితము, బహుపుణ్యప్రదము. వేదవాదులైన మునులచే పఠించబడిన విధముగా దాని స్వరూపమును వివరింతును (3,4).

మూ॥ అనావృష్టిరభూత్పూర్వం ప్రజానామతిభీషణా,
విశ్వామిత్రో మహాప్రాజ్ఞః సశిష్యో గౌతమీమగాత్॥ ॥5॥

శిష్యాన్పుత్రాంశ్చ జాయాం చ కృశాన్ దృష్ట్వా క్షుధాతురాన్,
వ్యథితః కౌషికః శ్రీమా ఞ్ఛిష్యానిదమువాచ హ॥ ॥6॥

తా॥ పూర్వము ప్రజలకు అతిభీషణమైన అనావృష్టి కలిగెను. మహాప్రాజ్ఞుడైన విశ్వామిత్రుడు శిష్యులతో గూడి గౌతమీనదికి వెళ్లెను. ఆకలిచే పీడితులగుచు కృశించిపోయిన శిష్యులను, పుత్రులను, భార్యను కూడ చూచి కలతనొందినవాడై పూజ్యుడైన కౌషికుడు శిష్యులతో నిట్లనెను (5, 6)

విశ్వామిత్ర ఉవాచ :-

మూ॥ యథాకథం చిద్యత్కించి ద్యత్ర క్వాపి యథా తథా,
ఆనీయతాం కింతు భక్ష్యం భోజ్యం వా మావిలంబ్యతామ్,
ఇదానీమేవ గన్తవ్య మానేతవ్యం క్షణేన తు॥ ॥7॥

తా॥ "ఏవిధముగానైనను, ఏదో ఒకటి, ఎక్కడో అక్కడ భక్షింపతగినదో, భుజింపతగినదో తీసుకొని రండు. ఆలస్యము చేయవలదు. ఇప్పుడే వెళ్లాలి క్షణములో తేవాలి" అని విశ్వామిత్రుడు శిష్యుల నాజ్ఞాపించెను (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఋషేస్తద్వచనాచ్ఛిష్యాః క్షుధితా స్త్వరయా యయుః,
అటమానా ఇతశ్చేతో మృతం దదృశిరే శునమ్॥ ॥8॥

తమాదాయ త్వరా యుక్తా ఆచార్యాయ న్యవేదయన్,
సోఽపి తం భద్ర మిత్యుక్త్వా ప్రతిజగ్రాహ పాణినా॥ ॥9॥

తా॥ ఋషియొక్క ఆజ్ఞవలన ఆకలిగొనియున్న శిష్యులు వేగిరముగ వెడలిరి. అక్కడక్కడ తిరిగి చనిపోయిన ఒక కుక్కను చూచిరి (8). దానిని తీసుకొని వేగముతో వచ్చి ఆచార్యునకు తెల్పిరి. ఆయన శుభమని చెప్పి దానిని తన హస్తముతో గ్రహించెను (9). అని చెప్పుచు బ్రహ్మ ఇంకను ఇట్లు వివరించెను.

మూ॥ విశసధ్వం శ్వమాంసం చ క్షాలయాధ్వం చ వారిణా,
పచధ్వం మన్త్రవచ్చాపి హుతాగ్నౌ చ యథావిధి॥ ॥10॥

దేవానృషీ న్పితౄనన్యాం స్తర్పయిత్వాఽతిథీన్గురూన్,
సర్వే భోక్ష్యామహే శేష మిత్యువాచ స కౌషికః॥ ॥11॥

తా॥ ముక్కలుగా తరుగుడు, ఆ కుక్క మాంసమును నీటితో కడుగుడు, మంత్రములతో పాకము చేయుడు. యథావిధిగా హోమాగ్ని యందు (10) దేవతలను గూర్చి ఋషులను గూర్చి, పితరులను గూర్చి ఇంకను ఇతర దేవతలనుగూర్చి

హవనము లొసగి తృప్తిపరచుడు. అతిథులకు, గురువులకును తృప్తికలుగునట్లు చేయుడు. మిగిలినదానిని మమందరము భుజింతము అని కౌషికుడు శిష్యులకు చెప్పెను (11).

మూ॥ విశ్వామిత్ర వచః శ్రుత్వా శిష్యా శ్చక్రుస్తథైవ తత్,
పచ్యమానే శ్వమాంసే తు దేవదూతోఽగ్నిరభ్యగాత్,
దేవానాం సదనే సర్వం దేవేభ్యస్తన్న్య వేదయత్॥ ॥12॥

తా॥ విశ్వామిత్రుని మాటలు విని శిష్యులు అట్లే చేసిరి. శ్వమాంసము వండబడుచుండగా దేవదూతయైన అగ్ని దేవతల సమీపమునకు వెళ్లెను. వెళ్లి దేవతలందరకు ఈ విషయమును తెల్పెను (12).

అగ్నిరువాచ :-

మూ॥ దేవైః[1] శ్వమాంసం భోక్తవ్య మాపన్నం ఋషికల్పితమ్ ॥13॥

తా॥ అగ్ని ఇట్లు చెప్పెను - ఋషిచే సిద్ధము చేయబడిన శ్వమాంసము దేవతలచే భుజించవలసి వచ్చుచున్నది అని(13).

బ్రహ్మోవాచ :-

మూ॥ అగ్నే స్తద్వచనా దింద్రః శ్యేనో భూత్వా విహాయసి,
స్థాలీ మథాఽహరత్ పూర్ణాం మాంసేన పిహితాం తదా॥ ॥14॥

తత్కర్మ దృష్ట్వా శిష్యాస్తే ఋషేః శ్యేనం న్యవేదయన్,
హృతా స్థాలీ మునిశ్రేష్ఠ శ్యేనేనా కృతబుద్ధినా[2]॥ ॥15॥

తా॥ అగ్నియొక్క మాటలు విని ఇంద్రుడు డేగయై ఆకాశమున ఎగురుచువెళ్లి మాంసపూర్ణమై పిహితమైయున్న ఆ స్థాలి (గిన్నె)ని అపహరించెను (14). డేగ చేసిన ఆ పనిని చూసిన శిష్యులు ఆ డేగను గూర్చి మునికి వివరించిరి - "ఓ మునిశ్రేష్ఠా! అవివేకియైన డేగ స్థాలిని హరించుకొని పోయినది" అని (15).

మూ॥ తత శ్చుకోప భగవాఞ్ఛప్తుకామస్తదా హరిమ్,
తతో జ్ఞాత్వా సురపతిః స్థాలీం చక్రే మధుప్లుతామ్॥ ॥16॥

పునర్నివేశయామాస ఉల్కాస్వేవ ఖగో హరిః,
మధునా తు సమాయుక్తాం విశ్వామిత్రశ్చుకోప హ,
స్థాలీం వీక్ష్య తతః కోపాదిదమాహ స కౌశికః॥ ॥17॥

1) క. దేవాః

తా॥ అనంతరము పూజ్యుడైన కౌషికుడు కోపించినవాడై హరిని (ఇంద్రుని) శపించదలచిన వాడాయెను. అప్పుడు ఈ విషయము నెరింగిన దేవేంద్రుడు ఆ స్థాలిని (గిన్నెను) మధువుతో పరిపూర్ణము గావించి మరల ఆ పాత్రను ఎప్పటి యట్లు నిప్పులపై ఉంచెను. మధువుతో నిండియున్న గిన్నెను చూసి విశ్వామిత్రుడు కోపించెను. అప్పుడు కోపముతో ఆ కౌషికుడు ఇట్లనెను (16, 17).

విశ్వామిత్ర ఉవాచ :-

మూ॥ శ్వమాంసమేవ నో దేహి త్వం హరామృతముత్తమమ్,
నోచే త్త్వాం భస్మసాత్కుర్యాం ఇంద్రో భీతస్తదాబ్రవీత్॥ ॥18॥

తా॥ విశ్వామిత్రుడిట్లనెను - "శ్వమాంసమునే నాకిమ్ము. ఉత్తమమైన అమృతమును నీవే తీసుకొనుము. లేనిచో నిన్ను భస్మము చేసెదెను" అని. అది విని భీతుడైన ఇంద్రుడిట్లనెను (18).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ మధు హూత్వా యథాన్యాయం పిబ పుత్రైః సమన్వితః,
కిమనేన శ్వమాంసేన అమేధ్యేన మహామునే॥ ॥19॥

తా॥ "ఓ మహామునీ! న్యాయముగా మధువును హవనముచేసి పుత్రులతో గూడి పానము చేయుము. అపవిత్రమైన ఈ కుక్క మాంసమేల?" అని ఇంద్రుడనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ విశ్వామిత్రోఽపి నేత్యాహ భక్తైనైకేన కిం ఫలమ్,
ప్రజాః సర్వాశ్చ సీదన్తి కిం తేన మధునా హరే?॥ ॥20॥

సర్వేషా మమృతం స్యాచ్చే ద్భోక్ష్యేఽహ మమృతం శుచి,
అథవా దేవ పితరో భోక్ష్యంతీదం శ్వమాంసకమ్॥ ॥21॥

పశ్చా దహం తచ్చ మాంసం భోక్ష్యే నానృత మస్తి మే,
తతో భీతః సహస్రాక్షో మేఘూనాహూయ తక్షణాత్॥ ॥22॥

ववర్ష చామృతం వారి హ్యమృతేనార్పితాః ప్రజాః

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - విశ్వామిత్రుడు ఇంద్రుని మాటను కాదనెను. నేనొక్కడను అమృతమును భుజించిన నేమి ఫలము. ఓ హరే! ప్రజలందరు కరువుతో దుఃఖించుచున్నారు. అందరికి అమృతము ఉన్నట్లైనచో నేనును శుచియైన అమృతమును భుజింతును. లేదా దేవతలు, పితరులు అందరు ఈ శ్వమాంసమును భుజింతురుగాక (20, 21). అనంతరము నేను అదే మాంసమును భుజింతును. నేను అసత్యమాడను. అని కౌషికుడు పలుకగా భయపడిన సహస్రాక్షుడు తక్షణమే మేఘములను పిలిచి (22) అమృత జలమును వర్షింపచేసెను. అమృతముచే ప్రజలు తృప్తిపొందింపజేయబడిరి ($23^{1}/_{2}$).

మూ॥ పశ్చాత్తదమృతం పుణ్యం హరి దత్తం యథావిధి॥ ॥23॥

తర్పయిత్వా సురానాదౌ తర్పయిత్వా జగత్త్రయమ్,
విప్రః సంభుక్తవాన్ శిష్యై ర్విశ్వామిత్రః స్వభార్యయా॥ ॥24॥

తా॥ అనన్తరము హరి దత్తమైన పుణ్యమగు అమృతమును యథావిధిగా ముందుగా దేవతలకర్పించి వారిని తృప్తిపరచి, అనంతరము జగత్త్రయమును తృప్తినొందించి, విప్రుడైన విశ్వామిత్రుడు తన శిష్యగణముతో, పుత్రులతో, భార్యతోడను అమృతమును సేవించెను (23, 24)

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం ఆఖ్యాతం చాతి పుణ్యదమ్,
యత్రాగతః సురపతిః లోకానా మమృతార్పణమ్॥ ॥25॥

సంజాతం మాంసవర్జం తు తత్తీర్థం పుణ్యదం నృణామ్,
తత్ర స్నానం చ దానం చ సర్వక్రతుఫలప్రదమ్॥ ॥26॥

తా॥ అప్పటినుండి సురపతియైన ఇంద్రుడువచ్చి లోకములకు అమృతమును అర్పించిన ఆ తీర్థము మిక్కిలి పుణ్యము నొసంగునదని ప్రసిద్ధమైనది (25). మాంస సేవనము అచ్చట వర్జింపబడినది. కావున ఆ తీర్థము మానవులకు పుణ్యఫలమొసంగునదిగా ఐనది. అందు స్నానము, దానము, సమస్త క్రతువులను గావించిన పలము నొసంగును(26).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం విశ్వామిత్రమితి స్మృతమ్,
మధుతీర్థ మథేంద్రంచ శ్యేనం పర్జన్యమేవ చ॥ ॥27॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే
తీర్థమాహాత్మ్యే విశ్వామిత్ర తీర్థవర్ణనం నామ త్రినవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతుర్వింశోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము విశ్వామిత్ర తీర్థమని, మధుతీర్థమని, ఇంద్రతీర్థమనీ, శ్యేనతీర్థమని, పర్జన్యతీర్థమనియు చెప్పబడుచున్నది (27).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషి సంవాదమునందు తీర్థమాహాత్మ్య సందర్భమున
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమునందు
విశ్వామిత్ర తీర్థవర్ణనమనెడు తొంబది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది నాల్గవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ చతుర్నవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పంచవింశోఽధ్యాయః

25. శ్వేత తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ శ్వేతతీర్థమితి ఖ్యాతం త్రైలోక్యే విశ్రుతం శుభమ్,
తస్య శ్రవణ మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను - ముల్లోకములలో ప్రసిద్ధమైన శుభమగు శ్వేతతీర్థము కలదు. దానిని గూర్చి వినినంతనే మానవుడు సర్వపాపముల నుండి విముక్తుడగును (1).

మూ॥ శ్వేతోనామ పురా విప్రో గౌతమస్య ప్రియః సఖా,
అతిథ్య పూజానిరతో గౌతమీతీర మాశ్రితః॥ ॥2॥

మనసా కర్మణా వాచా శివభక్తిపరాయణః,
ధ్యాయన్తం తం ద్విజశ్రేష్ఠం పూజయన్తం సదాశివమ్॥ ॥3॥

పూర్ణాయుషం ద్విజవరం శివభక్తి పరాయణమ్,
నేతుం దూతాః సమాజగ్ము ర్దక్షిణాశాపతే స్తదా॥ ॥4॥

నాశక్నువన్ గృహం తస్య ప్రవేష్టుమపి నారద,
తదా కాలే వ్యతిక్రాన్తే చిత్రకో మృత్యుమబ్రవీత్॥ ॥5॥

తా॥ పూర్వము గౌతమునకు ప్రియసఖుడైన శ్వేతుడను విప్రుడుండెను. అతడు గౌతమీ తీరమును ఆశ్రయించి యుండి అతిథి పూజానిరతుడై కాలము గడుపుచుండెను (2). అతడు మనో-వాక్కాయకర్మలచేత శివభక్తిపరాయణుడు. సదాశివుని ధ్యానించుచు పూర్ణాయువు. శివభక్తి పరాయణుడును అగు ఆ ద్విజవరుని కొనిపోవుటకు దక్షిణాధిపతియైన యముని దూతలు వచ్చిరి (3, 4). ఓ నారదా! అప్పుడు వారు అతని ఇంట కూడ ప్రవేశము చేయజాలకుండిరి. అప్పుడు కాలము మించిపోవుచుండ చిత్రకుడనువాడు మృత్యువుతో ఇట్లు చెప్పెను (5).

చిత్రక ఉవాచ :-

మూ॥ కిం నాయాతి క్షీణజీవో మృత్యో శ్వేతః కథం త్వతి,
నాద్యా ప్యాయాన్తి దూతాస్తే మృత్యోర్నైవోచితం తు తే॥ ॥6॥

తా॥ చిత్రగుప్తుడిట్లనెను - ఓ మృత్యుదేవా! క్షీణాయువైన శ్వేతుడు ఇంకను రాకున్నాడు. ఎట్లు? నీ దూతలును అతనిని తేవటమునకు వెళ్లి ఇంకను రాలేదు. ఇది మృత్యుదేవతవైన నీకు ఉచితముగాదు (6) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతశ్చ కుపితో మృత్యుః ప్రాయా చ్ఛ్వేత గృహం స్వయమ్,
బహిఃస్థితాంస్తదా పశ్యన్మృత్యుదూతా న్భయార్దితాన్,
ప్రోవాచ కిమిదం దూతా మృత్యుమూచుశ్చ దూతకాః॥ ॥7॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడు మృత్యువు కోపించినవాడై స్వయముగ శ్వేతుని ఇంటికి వెళ్లెను. అప్పుడక్కడ బయటనే యున్న భయపీడితులగుచున్న మృత్యుదూతలను చూచెను. మరియు దూతలారా! ఇదియేమి? అని ప్రశ్నించెను. అప్పుడా దూతలు మృత్యుదేవునితో ఇట్లనిరి (7).

దూతా ఊచుః :-

మూ॥ శివేన రక్షితం శ్వేతం వయం నో వీక్షితుం క్షమాః,
యేషాం ప్రసన్నో గిరిశస్తేషాం కా నామ భీతయః॥ ॥8॥

తా॥ యమదూత లిట్లు చెప్పిరి – "శివునిచే రక్షింపబడెడు శ్వేతుని మేము చూచుటకును అసమర్థులము. గిరీశుడు ప్రసన్నుడైయున్న వారికి భయములెక్కడివి?"

బ్రహ్మోవాచ :-

మూ॥ పాశపాణిస్తదా మృత్యుః ప్రావిశ ద్యత్ర స ద్విజః,
నాసౌ విప్రో విజానాతి మృత్యుం వా యమకింకరాన్॥ ॥9॥

శివం పూజయతే భక్త్యా శ్వేతస్య తు సమీపతః,
మృత్యుం పాశధరం దృష్ట్వా దణ్డీ[1] ప్రోవాచ విస్మితః॥ ॥10॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను – అప్పుడు పాశపాణియైన మృత్యువు శ్వేతుని ఇంట ప్రవేశించెను. విప్రుని చూచెను. ఆ విప్రుడు అప్పుడు మృత్యువునుగాని యమకింకరులనుగాని తెల్యకుండెను (9). భక్తితో కేవలము శివపూజ చేయుచుండెను. అప్పుడు శ్వేతుని సమీపమున నున్న దండధరుడైన పురుషుడొకడు అశ్చర్యపడుచు పాశధరుడైన మృత్యువును చూచి ఇట్లనెను (10).

దండ్యువాచ :-

మూ॥ కిమత్ర వీక్ష్యసే మృత్యో దండినం[2] మృత్యురబ్రవీత్॥ ॥11॥

తా॥ ఓ మృత్యువా! ఇచ్చట ఏమి చూచుచున్నావు? అని. అది విని మృత్యువు దండితో ఇట్లనెను (11)

మృత్యురువాచ :-

మూ॥ శ్వేతం నేతుమిహాయాతస్తస్మాద్వీక్షే ద్విజోత్తమమ్॥ ॥12॥

తా॥ ద్విజోత్తముడైన శ్వేతుని గొని పోవచ్చితిని. అందువలన చూచుచున్నాను. అని మృత్యుదేవుడు బదులిచ్చెను(12).

బ్రహ్మోవాచ :-

మూ॥ త్వం గచ్ఛే త్యబ్రవీద్దణ్డీ[3] మృత్యుః పాశానథా క్షిపత్,
శ్వేతాయ మునిశార్దూల తతో దణ్డీ[4] చుకోప హ॥ ॥13॥

శివదత్తేన దణ్డేన దణ్డీ[5] మృత్యు మతాడయత్,
తతః పాశధరో మృత్యుః పపాత ధరణీతలే॥ ॥14॥

1) నన్దీ 2) నందినం 3) నన్దీ 4) నన్దీ 5) నన్దీ

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – అప్పుడు ఆ దణ్డధారి పురుషుడు "నీవిక్కడి నుండి వెళ్లుమని చెప్పెను. కాని ఆ మాట వినక మృత్యువు శ్వేతునికై పాశములను విసిరెను. అది చూచి దండి కోపించెను (13). మరియు శివదత్తమైన దండముచే ఆ దండి మృత్యువును కొట్టెను. అపుడా పాశధరుడైన మృత్యువు భూమిపై పడిపోయెను (14).

మూ॥ తతస్తే సత్వరం దూతా హతం మృత్యు మవేక్ష్య చ,
యమాయ సర్వమవదన్ వధం మృత్యోస్తు దణ్డినా[1]॥ ॥15॥

తతశ్చ కుపితో ధర్మో యమో మహిషవాహనః,
చిత్రగుప్తం బహుబలం యమదణ్డం చ రక్షకమ్॥ ॥16॥

మహిషం భూతవేతాలా నాధివ్యాధీ స్తథైవ చ,
అక్షిరోగా న్ముక్షిరోగా న్కర్ణశూలం తథైవ చ॥ ॥17॥

జ్వరం చ త్రివిధం పాపం నరకాణి పృథక్ పృథక్,
త్వరన్తా మితి తానుక్త్వా జగామ త్వరితో యమః॥ ॥18॥

తా॥ అప్పుడా దూతలు హతుడైన మృత్యువును చూచి సత్వరముగా, దండధారియైన పురుషుడు మృత్యువును సంహరించుట మొదలైన సర్వమును యమునకు చెప్పిరి (15). అనంతరము మహిష వాహనుడైన యమధర్మరాజు బహుబలవంతుడైన చిత్రగుప్తుని, రక్షకమైన యమదండమును, వాహనమైన మహిషమును, భూతవేతాలములను ఆధివ్యాధులను, అట్లే కంటిరోగములను, కుక్షిరోగములను, కర్ణశూలమును మరియు జ్వరములను, త్రివిధ పాపములను, ఒక్కొక్క నరకమును పేరుపేర తొందరగా బయలుదేరుడని చెప్పి యముడు శీఘ్రముగా వెళ్లెను.

మూ॥ ఏతైరన్యైః పరివృతో యత్ర శ్వేతో ద్విజోత్తమః,
తమాయాన్తం యమం దృష్ట్వా నన్దీ ప్రోవాచ సాయుధః॥ ॥19॥

వినాయకం తథా స్కన్దం భూతనాథం తు దణ్డినమ్,
తత్ర తద్యుద్ధమభవ త్సర్వలోకభయావహమ్॥ ॥20॥

తా॥ వీరందరితో కూడిన యముడు ద్విజోత్తముడైన శ్వేతుడున్న చోటికి వెళ్లెను. వచ్చుచున్న యముని చూచి నంది సాయుధుడై వినాయకునకు, కుమారస్వామికి, మరియు దణ్డధారియైన భూతనాథుడగు శివునకు యముని ఆగమనమును గూర్చి హెచ్చరించెను. అంత అక్కడ సర్వలోక భయంకరమైన యుద్ధము జరిగెను (19-20).

మూ॥ కార్తికేయః స్వయం శక్త్యా యమకింకరాన్,
దక్షిణాశాపతిం చాపి నిజఘాన బలాన్వితమ్॥ ॥21॥

హతావశిష్టా యామ్యాస్తే ఆదిత్యాయ న్యవేదయన్,
ఆదిత్యోఽపి సురైఃసార్ధం శ్రుత్వా తన్మహదద్భుతమ్॥ ॥22॥

లోకపాల మమాన్తిక ముపాగమత్,
అహం విష్ణుశ్చ భగవాన్ ఇన్ద్రోగ్నిర్వరుణస్తథా॥ ॥23॥

1) నన్దినా.

చన్ద్రాదిత్యా వశ్వినౌచ లోకపాలా మరుద్గణాః,
ఏతేచాన్యేచ బహవో వయం యాతా యమాన్తికమ్॥ ॥24॥

తా॥ కార్తికేయుడు స్వయముగా తన శక్త్యాయుధముచే యమకింకరులను సంహరించెను. దక్షిణాశాపతియైన మహాబలవంతుని యముని కూడా కొట్టెను (21). హతావశిష్టులైన యమకింకరులు ఆదిత్యుని సమీపించి జరిగిన విషయమును తెల్పిరి. ఆదిత్యుడును దేవతలతో కూడి ఆ మహాద్భుతమైన వృత్తాన్తమును విని (22) లోకపాలురతో కూడి నాదగ్గరకు ఏతెంచెను. నేను, విష్ణువు, పూజ్యుడైన ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, అట్లే చంద్ర-సూర్యులు, అశ్వినీ దేవతలు, లోకపాలురు, మరుద్గణములు, మరి వీరుకాక ఇతర దేవతలును పలువురు, మేమును యముని సన్నిధికి వెళ్లితిమి (23, 24).

మూ॥ మృత ఆస్తే దక్షిణేశో గఙ్గాతీరే బలాన్వితః,
సముద్రాశ్చ నదా నాగా నానాభూతాన్యనేకశః॥ ॥25॥

తత్రాజగ్ముః సురేశానం ద్రష్టుం వైవస్వతం యమమ్,

తా॥ గంగానదీ తీరమున బలాఢ్యుడైన యముడు మృతుడై యుండెను. సముద్రములు, నదములు, నాగములు, నానాభూతములు అనేకముగా మృతినొందిన సురేశానుడు వైవస్వతుడును ఐన యముని చూచుట కచ్చటకు వచ్చిరి (25 & $^{1}/_{2}$)

మూ॥ తం దృష్ట్వా హతసైన్యం చ యమం దేవా భయార్దితాః,
కృతాఞ్జలిపుటాశ్శంభు మూచుః సర్వే పునః పునఃఁ॥ ॥26॥

తా॥ సైన్యముతోపాటు హతుడైన ఆ యముని చూచి దేవతలు అందరు భయపీడితులై అంజలి ఘటించి పూజ్యుడైన శంకరునితో మరల మరల ఇట్లు విన్నవించుకొనిరి.

దేవా ఊచుః :-
మూ॥ భక్తప్రియత్వం తే నిత్యం దృష్ట హంతృ త్వమేవ చ ।
ఆది కర్తార్నామ స్తుభ్యం నీలకంఠ నమోఽస్తు తు॥
బ్రహ్మప్రియ నమస్తేఽస్తు దేవప్రియ నమోఽస్తుతే ॥27॥

శ్వేతం ద్విజం భక్తమనాయుషం తే,
నేతుం యమాదిః సకలోఽ సమర్థః
సంతోషమాప్తాః పరమం సమీక్ష్య,
భక్త ప్రయత్వం త్వయి నాథ సత్యమ్ ॥ ॥28॥

యేత్వాం ప్రపన్నాః శరణం కృపాలుం,
నాలం కృతాన్తోఽప్యను వీక్షితుం తాన్
ఏవం విదిత్వా శివ ఏవ సర్వే,
త్వామేవ భక్త్యా పరయా భజన్తే ॥29॥

త్వమేవ జగతాం నాథ కిం న స్మరసి శంకర।
త్వాం వినా కః సమర్థోఽత్ర వ్యవస్థాం కర్తుమీశ్వరః ॥30॥

తా॥ నీవు భక్తుల యెడ స్నేహభావంతో మెలగుదువు. దుష్టుల వధ యందు ఎల్లప్పుడును తత్పరుడివిగా ఉండెదవు. ఆదికర్తా! నీకు నమస్కారము. నీలకంఠా! నీకు మేము నమస్కరించెదము. బ్రహ్మ ప్రియా! మీకు నమస్కారము. దేవప్రియా! మీకు నమస్కరించుచున్నాము. (27) నీ ఈ విగతజీవులైన భక్త ద్విజ శ్వేతులను తీసుకొని వెళ్ళడంలో యముడితో సహా అందరము అసమర్థులమయితిమి. నాథ! నీలోని భక్త వాత్సల్యమును, ఈ ఉత్కృష్టమైన సత్యస్వరూపమును చూచి మేము అత్యంత సంతుష్టి పొందితిమి. ఏవ్యక్తైతే దయానిధివైన నీ శరణు జొచ్చునో వారి వైపు యముడు కూడా కన్నెత్తి చూడజాడలేడు. శివా! నీవు ఇంత కృపాళువు అని తెలుసుకొని అందరు నీకై అత్యంత భక్తితో భజనలు చేయుదురు. శంకరా! నీకు తెలియదా? నీవు జగన్నాథుడివి. నీవు తప్ప మరెవ్వరూ ఈ జగత్తులో వ్యవస్థ స్థాపించ సమర్థులు.

బ్రహ్మోవాచః :-
మూ॥ ఏవం తు స్తువతాం[1] తేషాం పురస్తాదభవచ్ఛివఃఁ,
కిం దదామీతి తానాహ ఇదమూచుః సురా అపి॥ ॥31॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను – ఇట్లు ప్రస్తుతించెడు ఆ దేవతల ముందు శివుడు ప్రత్యక్షయ్యెను. మరియు 'ఏమి ఇచ్చెదను' అని దేవతల నడిగెను. సురులును శివుని ఇట్లు అడిగిరి (31). –

దేవా ఊచు :–

మూ॥ అయం వైవస్వతో ధర్మో నియన్తా సర్వదేహినామ్,
ధర్మాధర్మ వ్యవస్థాయాం స్థాపితో లోకపాలకః॥ ॥32॥

తా॥ దేవతలు ఇట్లు చెప్పిరి – ఈయన వైవస్వతుడైన ధర్మదేవత. సకలప్రాణులను నియన్త్రించువాడు, ధర్మాధర్మ వ్యవస్థగావించుటకై నియమితుడైన లోకపాలకుడు (32).

మూ॥ నాయం వధ మవాప్నోతి నాపరాధీ న పాపకృత్,
వినా తేన జగద్ధాతు ర్నైవ కించిద్భవిష్యతి॥ ॥33॥

తస్మాజ్జీవయ దేవేశ యమం సబలవాహనమ్,
ప్రార్థనా సఫలా నాథ మహత్సు న వృథా భవేత్॥ ॥34॥

తా॥ ఈ యముడు అపరాధికాడు. పాపకారి అంతకన్నను కాడు. కావున ఇతడు వధించుటకు అర్హుడు కాడు. అట్టి యముడు లేకుండ బ్రహ్మ సృష్టిలో ఏవిధమైన వ్యవస్థ కలుగదు. కావున ఓ దేవేశ ! యముని బలముతో, వాహనముతోను జీవింపచేయుము. మహాత్ములకు గావించబడిన ప్రార్థన సఫలమగును. నాథా! ఎప్పుడును వ్యర్థము కాదుగాక (33, 34).

బ్రహ్మోవాచ :–

మూ॥ తతః ప్రోవాచ భగవా ఞ్జీవయేయ మసంశయమ్,
యమం యది వచో మేఽద్య అనుమన్యన్తి దేవతాః॥ ॥35॥

తతః ప్రోచుః సురాస్సర్వే కుర్మో వాక్యం త్వయోదితమ్,
హరి బ్రహ్మాది సహితం వశే యస్యాఖిలం జగత్॥ ॥36॥

తా॥ అనంతరము భగవంతుడైన శివుడు సురులతో ఇట్లనెను – "ఇప్పుడు సురులు నా మాటలను అంగీకరించినట్లైన యముని తప్పక జీవింపచేసెదను" అని చెప్పుచు బ్రహ్మ ఇంకను ఇట్లనెను. – అనంతరము సురులందరును శివునితో ఇట్లనిరి – "హరి బ్రహ్మాది సహితమైన ఈ జగము అంతయు ఎవని వశమున గలదో అట్టి నీవు చెప్పిన రీతి మేము తప్పక ఆచరింతుము" అని (35, 36).

మూ॥ తతః ప్రోవాచ భగవా నమరా న్సముపాగతాన్,
మద్భక్తో న మృతిం యాతు నేత్యూచు రమరాః పునః॥ ॥37॥

అమరాః స్యుస్తతో దేవ సర్వలోకాశ్చరాచరాః,
అమర్త్య మర్త్య భేదోఽయం నస్యాద్దేవ జగన్మయ॥ ॥38॥

1) బ్రువతాం.

తా॥ అప్పుడు భగవంతుడైన శివుడు వచ్చిన అమరులతో ఇట్లు చెప్పెను – "నా భక్తుడు మరణము నొందకుండుగాక" అని. అది వినిన అమరులు మరల శివునితో తగదనిరి. మరియు చరాచరమైన సర్వలోకములు అట్టియెడ అమరులగుదురు. ఓ దేవా! ఓ జగన్మయా! మర్త్యులు, అమరులు అనుభేదమే ఇక లేకుండును (37, 38) అని.

మూ॥ పునరప్యాహ తాఞ్ఛంభుశ్శృణ్వన్తు మమ భాషితమ్,
మద్భక్తానాం వైష్ణవానాం గౌతమీ మనుసేవతామ్॥ ॥39॥

వయం తు స్వామినో నిత్యం న మృత్యుః స్వామ్యమర్హతి,
వార్తాప్యేషాం న కర్తవ్యా యమేన తు కదాచన॥ ॥40॥

ఆధివ్యాధ్యాదిభిర్జాతు కార్యో నాభిభవః క్వచిత్,
యే శివం శరణం యాతా స్తే ముక్తా స్తక్షణాదపి॥ ॥41॥

తా॥ వారిని గూర్చి శివుడు మరల నిట్లు చెప్పెను – "నా మాటలను వినుడు. గౌతముని సేవించెడు నా భక్తులకు, విష్ణు భక్తులకు మేమే సదా స్వాములము (అధిపతులము) మృత్యువు అధికారమును పొందతగడు. యముడు ఎప్పుడును వారి వార్తను కూడ ఎత్తరాదు (39, 40). ఆధివ్యాధులు ఎన్నడును వారిని పీడించరాదు. ఎవరు శివుని శరణు పొందుదురో వారు తక్షణమే ముక్తిని కూడా పొందెదరు" (41).

మూ॥ సానుగస్య యమస్యాతో నమస్యాః సర్వ ఏవ తే,
తథే త్యూచుః సురగణా దేవదేవం శివం ప్రతి॥ ॥42॥

తతశ్చ భగవాన్నాథో నన్దినం ప్రాహ వాహనమ్॥ ॥43॥

తా॥ "అందువలన వారు అందరును యమునకు, యముని అనుచరులకును నమస్కరిందగినవారు అందరును పూజ్యులు". అని శంకరుడు నుడివిన సురగణములు శివునితో "అట్లే"నని చెప్పి దేవదేవుని మాటను ఒప్పుకొనెను. అప్పుడు పూజ్యుడైన ప్రభువును మహాదేవుడు తన వాహనమైన నన్దితో నిట్లనెను (42-43).

శివ ఉవాచ :-
మూ॥ గౌతమ్యా ఉదకేన త్వ మభిషిఞ్చమృతం యమమ్॥ ॥44॥

తా॥ గౌతమీ జలముచే నీవు యముని అభిషేకించుమని శివుడు చెప్పెను (44).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతో యమాదయః సర్వే అభిషిక్తాస్తు నన్దినా,
ఉత్థితాశ్చ సజీవాస్తే దక్షిణాశాం తతో గతాః॥ ॥45॥

తా॥ అనంతరము నన్దిచే యముడు, యమానుచరులు అందరు గౌతమీ జలముచే అభిషేకించబడినవారై సజీవులై లేచిరి. అటుపై దక్షిణ దిక్కునకు బయలుదేరి వెళ్లిరి (45).

మూ॥ ఉత్తరే గౌతమీ తీరే విష్ణ్వాద్యా స్సర్వదేవతాః,
స్థితా ఆసన్పూజయన్తో దేవదేవం మహేశ్వరమ్॥ ॥46॥

తత్రాసన్నయుతాన్యష్ట సహస్రాణి చతుర్దశ,
తథా షట్చ సహస్రాణి పునః షట్చ తథైవచ॥ ॥47॥

షడ్దక్షిణే తథా తీరే తీర్థానామయుత త్రయమ్,
పుణ్య మాఖ్యాన మేతద్ధి శ్వేతతీర్థస్య నారద॥ ॥48॥

తా॥ గౌతమీనదికి ఉత్తర తీరమున విష్ణువు మొదలైన సర్వదేవతలు దేవదేవుడైన మహేశ్వరుని పూజించుచుండిరి (46).

అచ్చట (1,12,000) ఒకలక్షా పన్నెండువేల తీర్థములు ఉపస్థితమై యుండెను. మరియు అదేవిధముగా దక్షిణ తీరమున ముప్పైవేల (30,000) తీర్థములు ఉపస్థితమై యుండెను. ఓ నారదా! ఇది శ్వేతతీర్థము యొక్క పుణ్యమైన ఆఖ్యానము (47, 48).

మూ॥ యత్రాసౌ పతితో మృత్యు ర్మృత్యు తీర్థం తదుచ్యతే
తస్య శ్రవణ మాత్రేణ సహస్రం జీవతే సమాః॥ ॥49॥

తత్ర స్నానం చ దానం చ సర్వపాపప్రణాశనమ్,
శ్రవణం పఠనం చాపి స్మరణం చ మలక్షయమ్,
కరోతి సర్వలోకానాం భుక్తి ముక్తి ప్రదాయకమ్॥ ॥50॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఉత్తరతీరస్థైకలక్ష ద్వాదశ సహస్రతీర్థ-దక్షిణతీరస్థ త్రింశత్సహస్ర తీర్థవర్ణనం నామ చతుర్నవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పంచవింశోఽధ్యాయః॥

తా॥ ఎక్కడైతే ఈ మృత్యువు మరణించెనో అది మృత్యు తీర్థమని చెప్పబడుచున్నది. దానిని వినినంతనే మానవుడు వేయి సంవత్సరములు జీవించును (49). అందు స్నానము, దానము సర్వపాపములను నశింపచేయును. శ్రవణము, పఠనమున్నూ, స్మరణమున్నూ సర్వలోకములకు భుక్తిని ముక్తిని ఒసంగునదగుచున్నది (50).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యనందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మకృత ఆంధ్రానువాదమున
ఉత్తరతీరముందలి ఒకలక్షా పన్నెండువేల తీర్థముల, దక్షిణతీరమందలి ముప్పదివేల తీర్థముల
వర్ణనమనెడి తొంబది నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది యైదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చనవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షడ్వింశోఽధ్యాయః

26. శుక్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-
మూ॥ శుక్రతీర్థమితి ఖ్యాతం సర్వసిద్ధికరం నృణామ్,
సర్వపాపప్రశమనం సర్వవ్యాధి వినాశనమ్॥ ॥1॥

అఙ్గిరాశ్చ భృగుశ్చైవ ఋషీ పరమధార్మికౌ,
తయోః పుత్రౌ మహాప్రాజ్ఞౌ రూపబుద్ధివిలాసినౌ॥ ॥2॥

జీవః కవి రితి ఖ్యాతౌ మాతాపిత్రోర్వశే రతౌ[1],
ఉపనీతౌ సుతౌ దృష్ట్వా పితరావూచతుర్మిథః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - మానవులకు సర్వాకామనలనీడేర్చునట్టి శుక్రతీర్థమను తీర్థము ప్రసిద్ధమైనది. అది సర్వపాపములను నశింపచేయునది. సర్వవ్యాధులను తొలగింపచేయునది (1). అంగిరసుడు, భృగువు అను పరమధార్మికులైన ఋషులుండెడివారు. వారి పుత్రులు జీవుడు, కవి అనువారు మిక్కిలి బుద్ధిమంతులు, రూపము, బుద్ధి గలవారై తల్లిదండ్రుల ఆజ్ఞానువర్తులుగా ప్రసిద్ధులైరి. ఉపనీతులైన పుత్రులను చూచి తండ్రులు ఏకాంతమున నిట్లాలోచించిరి (2, 3).

ఋషీ ఊచతుః :-
మూ॥ ఆవయో రేక ఏవాస్తు శాస్తా నిత్యం చ పుత్రయోః,
తస్మాదేక శ్శాసితా స్యాత్థిష్ఠత్వేకో యథాసుఖమ్॥ ॥4॥

తా॥ ఇద్దరు ఋషులు పలికిరి:- మనలో ఎవరో ఒకరే మన ఇరువురు పుత్రులకును గురువుగా నుండుముగాక. అందువలన ఒకరము గురువుగా నుండవలె. మరొకరకు యథాసుఖముగ నుండెదముగాక (4) అని అంగిరసుడు శుక్రుడు ఏకాంతముగ ముచ్చటించుకొనిరి.

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏతత్శ్రుత్వా తతః శీఘ్రమఙ్గిరాః ప్రాహ భార్గవమ్,
అధ్యాపయిష్యే సదృశం సుఖం తిష్ఠతు భార్గవః॥ ॥5॥

మూ॥ ఏతచ్ఛ్రుత్వాఽఙ్గిరసో వాక్యం భృగుకులోద్భవః,
తథేతి మత్వాఙ్గిరసే శుక్రం తస్మై న్యవేదయత్॥ ॥6॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను - ఈ మాటలు విని శీఘ్రముగా అప్పుడు అంగిరసుడు భార్గవునితో - "నేను ఇరువురికిని సమబుద్ధితో విద్యను బోధించెదను భార్గవుడు సుఖముగా నుండుగాక" యనెను (5). అంగిరసుని ఈ మాటలు విని భృగుకుల సంభూతుడైన భార్గవుడు అట్లేనని అంగీకరించి ఆ అంగిరసునకు తన పుత్రుడైన శుక్రుని అప్పగించెను(6).

1) ఖ. ర్వశీకృతౌ

మూ॥ ఉభావపి సుతౌ నిత్య మధ్యాపయతి వై పృథక్,
వైషమ్యబుద్ధ్యా తౌ బాలౌ చిరాచ్ఛుక్రోఽబ్రవీదిదమ్॥ ॥7॥

తా॥ అంగిరసుడు ఆ బాలురైన ఇరువురు పుత్రులను భేదబుద్ధితో నిత్యము వేరుగా అధ్యాపనము గావించెడివాడు. చాలాకాలము చూసి శుక్రుడిట్లనెను (7).

శుక్ర ఉవాచ :-
మూ॥ వైషమ్యేణ గురో మాం త్వ మధ్యాపయసి నిత్యశః,
గురూణాం నేదముచితం వైషమ్యం పుత్రశిష్యయోః॥ ॥8॥

వైషమ్యేణ చ వర్తన్తే మూఢాః శిష్యేషు దేశికాః,
నైషా విషమబుద్ధీనాం సంఖ్యా పాపస్య విద్యతే॥ ॥9॥

ఆచార్య సమ్యగ్ జ్ఞాతోఽసి నమస్యేఽహం పునఃపునః,
గచ్ఛేయం గురుమన్యంవై మామనుజ్ఞాతు మర్హసి॥ ॥10॥

తా॥ శుక్రుడిట్లనెను - ఓ గురూ! నీవు నిత్యము నన్ను భేదబుద్ధితో బోధించుచున్నావు. పుత్ర-శిష్యులను ఇట్లు భేదముగా చూచుట ఇది గురువులకు తగదు (8). మూర్ఖులైన గురువులు శిష్యులయెడ భేదబుద్ధితో మెలగుదురు. ఇట్టి భేదబుద్ధిగలవారి యొక్క పాపములకు లెక్కయే ఉండదు (9). ఓ ఆచార్యా! నిన్ను బాగా తెలుసుకొంటిని. నీకు మరల మరల నమస్కరింతును. వేరొక గురువును గూర్చి వెడలెదను. నాకు అనుమతి యొసంగుము(10).

మూ॥ గచ్ఛేయం పితరం బ్రహ్మన్యద్యసౌ విషమో భవేత్,
తతో వా న్యత్ర గచ్ఛామి స్వామిన్ పృష్టోఽసి గమ్యతే॥ ॥11॥

తా॥ ఒకవేళ ఇది నీకు సంకటముగా తోచినచో మా తండ్రివద్దకు వెళ్లెదను. ఓ బ్రహ్మా! అటుతరువాత వేరొక చోటుకు వెళ్లెదను. ఓ స్వామీ! వెళ్లుచున్నాను. మీకు చెప్పుచున్నాను (11) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ గురుం బృహస్పతిం దృ(పృ)ష్ట్వా అనుజ్ఞాత స్త్వగాత్తతః,
అవాప్తవిద్యః పితరం గచ్ఛేయం చేత్యచిన్తయత్॥ (12॥

తస్మాత్కమనుపృచ్ఛేయ ముత్కృష్టః కో గురుర్భవేత్,
ఇతి స్మర న్మహాప్రాజ్ఞ మపృచ్ఛ ద్వృద్ధగౌతమమ్॥ ॥13॥

తా॥ గురువుగారి అనుమతి గైకొని, సహాధ్యాయియైన బృహస్పతితో చెప్పి అక్కడినుండి వెడలెను. మరియు విద్యనేర్చుకొన్న తర్వాతనే తండ్రిని చేరబోయెదనని తలంచెను (12). అందువలన ఉత్కృష్టుడగు గురువెవరని, ఎవరిని అడుగుదును అని ఆలోచించి వృద్ధుడగు గౌతముడు జ్ఞప్తికిరాగా అతనివద్దకు చేరి ఆ మహాప్రాజ్ఞుడైన గౌతముని అడిగెను (13) అని బ్రహ్మ చెప్పెను.

శుక్ర ఉవాచ :-

మూ॥ కో గురుః స్యాన్మునిశ్రేష్ఠ మమ బ్రూహి గురుర్భవేత్,
త్రయాణామపి లోకానాం యో గురుస్తం వ్రజామ్యహమ్॥ ॥14॥

తా॥ శుక్రుడిట్లడిగెను - ఓ మునిశ్రేష్ఠా! నాకు గురువు కాగల గురువు ఎవరు కలరో చెప్పుడు. ముల్లోకములకును ఎవరు గురువో నేను అతనిని చేరబోయెదను (14) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ స పాహ జగతా మీశం శంభుం దేవం జగద్గురుమ్[1],
క్వారాధయామి గిరిశ మిత్యుక్తః ప్రాహ గౌతమః॥ ॥15॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - వృద్ధుడైన గౌతముడు "జగత్ ప్రభువైన దేవుడగు శంకరుడు జగద్గురువని అతడే నీకు యోగ్యుడైన గురువని" చెప్పెను. (ఆ త్రిదశేశ్వరుని ఎట్లు దర్శించుకొందును అని శుక్రుడు అడిగెను. వృద్ధుడు, ధర్మజ్ఞుడు అగు గౌతముడు గురుప్రియుడైన శుక్రునితో చెప్పెను) ఆ గిరీశుని ఎచ్చట పూజింతునని శుక్రుడడుగగా గౌతముడిట్లు చెప్పెను (15) -

గౌతమ ఉవాచ :-

మూ॥ గౌతమ్యాం తు శుచిర్భూత్వా స్తోత్రై స్తోషయ శంకరమ్,
తత స్తుష్టో జగన్నాథః స తే విద్యాం ప్రదాస్యతి॥ ॥16॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను - గౌతమీనదిలో పరిశుద్ధుడవై స్తోత్రములచే శివుని సంతోషపరచుము. అప్పుడు తుష్టుడైన ఆ జగన్నాథుడు నీకు విద్య నొసగగలడు (16) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ గౌతమస్య తు తద్వాక్యా త్ర్పాగాద్గఙ్గాం స భార్గవః,
స్నాత్వా భూత్వా శుచిః సమ్యక్ సుత్తిం చక్రే స బాలకః॥ ॥17॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - గౌతముని ఆ మాట ప్రకారముగ ఆ శుక్రుడు గంగానదికి వెళ్లెను. స్నానము చేసి శుచియై ఆ బాలకుడు బాగుగ శంకరుని స్తుతించెను (17).

శుక్ర ఉవాచ :-

మూ॥ బాలోఽహం బాలబుద్ధిశ్చ బాలచంద్రధరప్రభో!
నాహం జానామి తే కించిత్ స్తుతిం కర్తుం నమోస్తు తే॥ ॥18॥

పరిత్యక్తస్య గురుణా న మమాస్తి సుహృత్సఖా,
త్వం ప్రభు స్సర్వ భావేన జగన్నాథ నమోఽస్తుతే॥ ॥19॥

తా॥ ఓ ప్రభూ! బాలచంద్రధరా! నేను బాలకుడను. స్వల్పబుద్ధి గలవాడను. నాకు నిన్ను స్తుతించుట ఏమియు తెలియదు. నీకు నమస్కారము (18). గురువుచే పరిత్యజింపబడిన నాకు స్నేహితుడు సఖుడునూ లేడు. ఓ జగన్నాథ! అన్నివిధముల నీవే నాకు స్వామివి. నీకు నమస్కారము (19).

మూ॥ గురు ర్గురుమతాం దేవ మహతాం చ మహానసి,
అహమల్పతరో బాలో జగన్నాథ నమోఽస్తు తే॥ ॥20॥

1) శుక్రః ప్రాహ కథం తం వై పశ్యేయం త్రిదశేశ్వరమ్,
గౌతమః ప్రాహ ధర్మజ్ఞో వృద్ధః శుక్రం గురు ప్రియమ్॥ గౌతమ్యాం॥

విద్యార్థం హి సురేశాన నాహం వేద్మి భవద్గతిమ్,
మాం త్వం చ కృపయా పశ్య లోకాసాక్షిన్నమోఽస్తు తే॥ ॥21॥

తా॥ ఓ దేవ! నీవు శ్రేష్ఠులలో శ్రేష్ఠుడవు. గొప్పవారిలోకెల్ల గొప్పవాడవు. నేను అత్యల్పుడనైన అల్పబుద్ధిగల బాలుడను. జగన్నాథ! నీకు నమస్కారము (20). ఓ సురేశానా! విద్యార్థము నిన్ను చేరితిని. కాని నిన్ను చేరుటను నేనెరుగను. ఓ లోకసాక్షీ! నీవు దయతో నన్ను అనుగ్రహించుము. నీకు నమస్కారము (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం తు స్తువతస్తస్య ప్రసన్నోఽభూత్సురేశ్వరః॥ ॥22॥

తా॥ బ్రాహ్మ ఇట్లు చెప్పెను - ఇట్లు స్తుతించుచున్న బాలుడైన ఆ శుక్రుని యెడ సురేశ్వరుడు ప్రసన్నుడయ్యెను (22).

శివ ఉవాచ :-

మూ॥ కామం వరయ భద్రం తే యచ్చా పిసురదుర్లభమ్ ॥23॥

తా॥ నీకు శుభమగుగాక. వరమును కోరుకొనుము. దేవతలకు దుర్లభమైన కోరికయైనను సరే, నీవు కోరుకొనుము (23) అని శివుడు చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ కవిరప్యాహ దేవేశం కృతాఞ్జలి రుదారధీఃఁ ॥24॥

తా॥ ఉదార బుద్ధిగల శుక్రుడు చేతులు జోడించినవాడై దేవేశుడైన శివునితో ఇట్లనెను. అని బ్రహ్మ చెప్పెను (24).

శుక్ర ఉవాచ :-

మూ॥ బ్రహ్మాదిభిశ్చ ఋషిభిర్యా విద్యా నైవ గోచరా,
తాం విద్యాం నాథ యాచిష్యే త్వం గురు ర్మమ దైవతమ్॥ ॥25॥

తా॥ ఓ ప్రభూ! బ్రహ్మాది దేవతలకును, ఋషులకును గోచరము గానట్టి ఆ విద్యను నేను యాచించుచున్నాను. నీవే నా గురువు, నీవే నా దైవము అని శుక్రుడనెను (25).

బ్రహ్మోవాచ :-

మూ॥ మృతసఞ్జీవనీం విద్యా మజ్ఞాతాం త్రిదశైరపి,
తాం దత్తవాన్సురశ్రేష్ఠ స్తస్మై శుక్రాయ యాచతే॥ ॥26॥

ఇతరా లౌకికీవిద్యా వైదికీ చాన్య గోచరా,
కిం పునఃఁ శంకరే తుష్టే విచార్య మవశిష్యతే॥ ॥27॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - యాచించిన ఆ శుక్రునకు సురశ్రేష్ఠుడైన శివుడు - దేవతలకు కూడా తెల్యని మృత సంజీవనీ విద్యను, మరియు లౌకికములు, వైదికములునగు ఇతర విద్యలను కూడా ఒసంగెను ($26^1/_2$). శంకరుడు ప్రసన్నుడు కాగా ఇక ఆలోచించవలసినది, విచారించవలసినది ఏముండును (27).

మూ॥ స తు లబ్ధ్వా మహావిద్యాం ప్రాయా త్స్వపితరం గురుమ్,
దైత్యానాం చ గురుశ్చాసీ ద్విద్యయా పూజితఃఁ కవిఃఁ॥ ॥28॥

తా॥ ఆ శుక్రుడు శివుని నుండి ఆ మహావిద్యను పొంది పూజ్యుడైన తన తండ్రివద్దకు వెళ్లెను. అనంతరము విద్యచే గౌరవించబడిన కవి దైత్యులకు గురువు కూడా అయ్యెను (28).

మూ॥ తతఃఁ కదాచిత్తాం విద్యాం కస్మింశ్చిత్కారణాన్తరే,
కచో బృహస్పతి సుతో విద్యాం ప్రాప్తఃఁ కవేస్తు తామ్॥ ॥29॥

కచాద్బృహస్పతి శ్చాపి[1] తతో దేవాఃఁ పృథక్ పృథక్,
అవాపుర్మహతీం విద్యాం యా మాహుర్మృత జీవనీమ్॥ ॥30॥

తా॥ అనంతర మొకానొకప్పుడు ఒకానొక కారణమున బృహస్పతి పుత్రుడైన కచుడు శుక్రుని నుండి ఆ మహావిద్యను

పొందెను (29). కచుని నుండి బృహస్పతియు ఆ విద్యను పొందెను. అనంతర మతని నుండి దేవతలు ఒక్కొక్కరుగా ఆ విద్యను నేర్చుకొనిరి. ఆ మహావిద్యనే మృతజీవనీ విద్యా అని చెప్పెదరు (30).

మూ॥ యత్ర సా కవినా ప్రాప్తా విద్యాఽఽపూజ్య మహేశ్వరమ్,
గౌతమ్యా ఉత్తరేపారే శుక్రతీర్థం తదుచ్యతే॥ (31)

మృతసంజీవనీ తీర్థ మాయురారోగ్య వర్ధనమ్,
స్నానం దానం చ యత్కించి త్సర్వ మక్షయపుణ్యదమ్॥ (32)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభుఽఋషి సంవాదే
మృతసంజీవనీ తీర్థ (శుక్రతీర్థ) మాహాత్మ్య నిరూపణం నామ పంచనవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షడ్వింశోఽధ్యాయః॥

తా॥ మహేశ్వరుని పూజించి కవి ఎచ్చటనైతే ఆ మహావిద్యను పొందెనో అట్టి గౌతమీనది ఉత్తర తీరమును శుక్రతీర్థమని చెప్పెదరు (31). అదియే మృత సంజీవనీ తీర్థమనియు చెప్పబడును. అట్టి తీర్థము ఆయురారోగ్యములను వృద్ధిచేయును. అందు స్నానము, దానము ఏకొంచమైనను అదియే అక్షయపుణ్యప్రదమగును (32)

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషిసంవాదమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మకృత ఆంధ్రానువాదమున
మృతసంజీవనీ తీర్థ (శుక్రతీర్థ) మాహాత్మ్య నిరూపణమను తొంబది యైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది ఆరవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పణ్ణవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తవింశోఽధ్యాయః

27. పుణ్యాసిక్తాసంగమేంద్రతీర్థాది సప్తసహస్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇన్ద్ర తీర్థమితి ఖ్యాతం బ్రహ్మహత్యా వినాశకమ్,
స్మరణాదపి పాపౌఘక్లేశసంఘ వినాశనమ్॥ ॥1॥

పురా వృత్రవధే వృత్తే బ్రహ్మహత్యా తు నారద!
శచీపతిం చానుగతా తాం దృష్ట్వా భీతవద్ధరిః॥ ॥2॥

తా॥ బ్రహ్మహత్యా పాతకమును కూడ వినాశము గావించునట్టిది, స్మరించిన మాత్రముననే పాపసమూహములను, క్లేశ సంఘమును తొలగించునదియునగు నది ఇంద్రతీర్థమని ప్రసిద్ధమైనది (1). ఓ నారదా! పూర్వము దేవేంద్రుడు

వృత్రాసుర సంహారము గావించినవాడు కాగా బ్రహ్మహత్యా పాతకము శచీపతిని వెంటాడుచుండెను. దానిని చూచి ఇంద్రుడు భయకంపితుడయ్యెను (2).

మూ॥ ఇంద్రస్తతో వృత్రహన్తా ఇతశ్చేతశ్చ ధావతి,
యత్ర యత్ర త్వసౌ యాతి హత్యా సాపీన్ద్రగామినీ॥ ॥3॥

స మహత్సర ఆవిశ్య పద్మనాల ముపాగమత్,
తత్రాసౌ తన్తువద్భూత్వా వాసం చక్రే శచీపతిః॥ ॥4॥

తా॥ వృత్రాసురిని సంహరించిన ఇన్ద్రుడు అప్పుడు అటునిటు పరుగెత్తెను. అతడు ఎక్కడెక్కడకు వెళ్లిన ఆ హత్యాపాతకమునూ అతనిని అనుగమించుచుండెను. ఆ ఇంద్రుడు ఒక పెద్ద సరస్సులో దూకి పద్మము యొక్క నాలమును అనుసరించి వెళ్లెను. అక్కడతను ఒక దారమువలె అయ్యి శుచీపతి నివసించసాగెను (3, 4)

మూ॥ సరస్తీరేఽపి హత్యాఽఽసీద్దివ్యం వర్షసహస్రకమ్,
ఏతస్మిన్నన్తరే దేవా నిరిన్ద్రా హ్యభవన్మునే॥ ॥5॥

తా॥ ఆ బ్రహ్మ హత్యాపాతకము కూడ ఆ సరోవర తీరమున అతనికై దివ్యమైన గణనా ప్రకారము వేయి సంవత్సరములు వేచియుండెను. అంతట దేవతలు ఓ మునీ! ప్రభువులేనివారైరి (5).

మూ॥ మన్త్రయామాసురవ్యగ్రాః కథమిన్ద్రో భవేదితి,
తత్రాహదందేవా స్త్వాస్థానం ప్రకల్ప్యమవచ॥ ॥6॥

ఇన్ద్రస్య పావనార్థాయ గౌతమ్యా మభిషచ్యతామ్,
యత్రాభిషిక్తః పూతాత్మా పునరిన్ద్రో భవిష్యతి॥ ॥7॥

తా॥ అప్పుడు దేవతలు "ఇంద్రుడు మరల మనకెట్లు లభించున"ని సావధాన మనస్కులై ఆలోచించసాగిరి. అప్పుడు నేను (బ్రహ్మ) దేవతలతో ఇట్లంటిని. హత్యాస్థానమును నిశ్చయించి (6), ఇంద్రుని పావనము చేయుటకు ఆ స్థానమున అతనిని గౌతమీ జలముచే అభిషేకించవలెను. అచ్చట స్నానము చేసినవాడై ఇంద్రుడుపావనమై మరల మీకు ఇంద్రుడగును (7).

మూ॥ తథా తే నిశ్చయం కృత్వా గౌతమీం శీఘ్రమాగమన్,
తత్ర స్నానం సురపతిం దేవాశ్చ ఋషయ స్తథా॥ ॥8॥

అభిషేక్తుకామాస్తే సర్వే శచీకాన్తం చ తస్థిరే,
అభిషచ్యమాన మిన్ద్రం తం ప్రకోపాద్ గౌతమోఽబ్రవీత్॥ ॥9॥

తా॥ బ్రహ్మ చెప్పినట్లుగనే ఆ దేవతలు స్థానమును నిశ్చయించుకొని శీఘ్రముగా గౌతమీనదికి వెళ్లిరి. అచ్చట దేవేంద్రుని స్నానము చేయించి, అభిషేకించ నిశ్చయించుకొని దేవతలు, ఋషులు అందరు శచీకాన్తుని చేరి తోడ్కొని తెచ్చిరి. అప్పుడు ఆ ఇంద్రుడు అభిషేకించబడుచుండ చూచిన గౌతముడు కోపముతో ఆ ఇంద్రునితో నిట్లనెను (8, 9).

గౌతమ ఉవాచ :-

మూ॥ అభిషేక్ష్యన్తి పాపిష్ఠం మహేన్ద్రం గురుతల్పగమ్,
తాన్సర్వాన్భస్మసాత్కుర్యాం శీఘ్రం యాన్త్వసురారయః॥ ॥10॥

తా॥ గౌతముడిట్లనెను - గురుతల్పగతుడు, పాపిష్ఠుడునైన మహేంద్రుని మీరు ఒకవేళ అభిషేకించినచో వారందరిని భస్మము చేసెదెను. కావున సురులందరు శీఘ్రముగ ఇచ్చట నుండి వెడలిపొండి (10) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తదృషే ర్వచనం శ్రుత్వా పరిహృత్య చ గౌతమీమ్,
నర్మదామగమన్ సర్వ ఇంద్రమాదాయ సత్వరాః॥ ॥11॥

ఉత్తరే నర్మదాతీరే అభిషేకాయ తస్థిరే,
అభిషేక్ష్యమాణ మింద్రం మాణ్డవ్యోభగవానృషిః॥ ॥12॥

అబ్రవీద్భస్మసాత్కుర్యాం యదిస్యా దభిషేచనమ్,
పూజయామాసురమరా మాణ్డవ్యం యుక్తిభిః స్తవైః॥ ॥13॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ గౌతమమహర్షి మాటలు విని వారందరు ఇంద్రుని తోడ్కొని గౌతమీ నదిని వీడి శీఘ్రముగా వెళ్లినవారై నర్మదా నదికి ఉత్తర తీరమున ఇంద్రునికి అభిషేకించుటకు సిద్ధమైరి. అప్పుడు అభిషేకించ బోయెడు ఇంద్రుని చూచి పూజ్యుడైన మాణ్డవ్య మహర్షి (11, 12) ఒకవేళ ఇంద్రునకు అభిషేకము గావించిన భస్మము చేసెదనని చెప్పెను. అప్పుడమరులు యుక్తియుక్తములైన స్తవములచే మాణ్డవ్యుని పూజించిరి (13).

దేవా ఊచుః :-

మూ॥ అయమిన్ద్ర స్సహస్రాక్షో యస్మిన్దేశే ఽభిషిచ్యతే,
తత్రాతి దారుణం విఘ్నం మునే! సముపజాయతే॥ ॥14॥

తచ్ఛాన్తిం కురు కల్యాణ! ప్రసీద వరదో భవ,
మలనిర్యాతనం యస్మిన్ కుర్మస్తస్మిన్ వరాన్బహూన్॥ ॥15॥

దేశే దాస్యామహే సర్వే తదనుజ్ఞాతు మర్హసి,

తా॥ మాణ్డవ్యునితో దేవతలిట్లనిరి - "ఓ మునీ! సహస్రాక్షుడైన ఈ ఇన్ద్రుని ఎక్కడ అభిషేకించబూనిన అక్కడ అతిదారుణమైన విఘ్నము కలుగుచున్నది (14). కావున ఓ కల్యాణ! శాన్తించుము. ప్రసన్నుడవగుము. వరమొసంగుము. ఏ దేశమున ఇంద్రుని పాపము తొలగజేతుమో ఆ స్థలమున మేమందరము అనేక వరముల నిచ్చెదము. కాన ఇచ్చట ఇంద్రుని అభిషేకించుటకు అనుమతినిండు ($15\&^{1}/_{2}$) అని.

మూ॥ యస్మిన్దేశే సురేన్ద్రస్య అభిషేకో భవిష్యతి॥ ॥16॥

స సర్వకామదః పుంసాం ధాన్యవృక్ష ఫలైర్యుతః,
నానావృష్టి ర్న దుర్భిక్షం భవేదత్ర కదాచన॥ ॥17॥

తా॥ ఇంకను విరిట్లనిరి - "ఏ దేశమున సురేశ్వరుని అభిషేకమగునో అది మానవుల కోరికలనెల్ల తీర్చగలదు.

ధాన్యసంపదచే, ఫలవృక్షములచే శోభించును. అచ్చట అదికవృష్టిగాని, దుర్భిక్షముగాని ఎప్పుడును కలుగదు" అని **(16, 17).**

బ్రహ్మోవాచ :-

మూ॥ మేనే తతో మునిశ్రేష్ఠో మాణ్డవ్యో లోకపూజితః,
అభిషేకః కృత స్తత్ర మలనిర్యాతనం తథా॥ ॥18॥

దేవై స్తదోక్తో మునిభి స్తద్దేశో మాలవ స్తతః,
అభిషిక్తే సురపతౌ జాతే చ విమలే తదా॥ ॥19॥

ఆనీయ గౌతమీం గఙ్గాం తం పుణ్యాయాభిషేచిరే,
సురాశ్చ ఋషయశ్చైవ అహం విష్ణుస్తథైవ చ॥ ॥20॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - లోకపూజితుడు, మునిశ్రేష్ఠుడును ఐన మాండవ్యుడు అప్పుడంగీకరించెను. అక్కడ ఇంద్రునికి అభిషేకము చేయబడినది. అట్లే అతని పాపప్రక్షాళనము గావించబడినది **(18).** అప్పుడు దేవతలు, మునులును ఆ దేశము మాలవదేశమని పేర్కొనిరి. సురపతి అట్లు అభిషిక్తుడై నిర్మలుడు కాగా **(19)** అతనిని గౌతమి యనెడు గంగానదికి తెచ్చి సురులు, ఋషులును పుణ్యము కొరకు అచ్చట అభిషేకించిరి. నేను, అట్లే విష్ణువు ఆ పుణ్యజలముచే పుణ్యమునకై అతనిని అభిషేకించితిమి **(20).**

మూ॥ వశిష్ఠో గౌతమశ్చాపి అగస్త్యోఽత్రిశ్చ కశ్యపః,
ఏతే చాన్యే చ ఋషయో దేవా యక్షా స్సపన్నగాః॥ ॥21॥

స్నానం తత్పుణ్య తో యేన అకుర్వన్నభిషేచనమ్,
మయా పునః శచీభర్తా కమణ్డలుభవేనచ॥ ॥22॥

వారిణ్యాప్యభిషిక్తశ్చ తత్ర పుణ్యాభవన్నదీ,
సిక్తా చేతి చ తత్రా సీత్తే గఙ్గాయాం చ సఙ్గతే॥ ॥23॥

తా॥ ఇంకను వశిష్ఠుడు, గౌతముడు, అగస్త్యుడు, అత్రి, కశ్యపుడు వీరు ఇంక ఇతర ఋషులను ఆ పుణ్యతో యముచే స్నానమును అభిషేచనమును గావించిరి. మరియు దేవతలు, యక్షులు, పన్నగములు, స్నానమును అభిషేకమును గావించిరి. నాచే ఆ శచీపతి కమండలమునందలి జలముచేతను అభిషేకించబడినాడు. కాన ఆ జలముచే అచ్చట పుణ్యమైనది. అచ్చట 'సిక్తా'యను మరియొక నది యుండెను. ఆ పుణ్యనదీ-సిక్తా నదుల సంగమము అచ్చట కల్గినది. మరియు ఆ రెండు నదులు అచ్చట గంగలో సంగమించినవి..... .**(21-23).**

మూ॥ సఙ్గమౌ తత్ర విఖ్యాతౌ సర్వదా మునిసేవితా,
తతః ప్రభృతి తత్తీర్థం పుణ్యా సఙ్గమముచ్యతే॥ ॥24॥

తా॥ ఆ సంగమములు రెండును ఎల్లప్పుడును మునిసేవితములగుచు విఖ్యాతి గాంచినవి. అప్పటి నుండి ఆ తీర్థము పుణ్య సంగమమని పేర్కొనబడుచున్నది **(24).**

మూ॥ సిక్తాయాః సఙ్గమే పుణ్యమైన్ద్రం తదభిదీయతే,
తత్ర సప్త సహస్రాణి తీర్థాన్యాసఞ్ఛుభానిచ॥ ॥25॥

తేషు స్నానం చ దానం చ విశేషేణ తు సఙ్గమే,
సర్వం తదక్షయం విద్యా న్నాత్రకార్యా విచారణా॥ ॥26॥

తా॥ సిక్తా సంగమమున కలిగిన పుణ్యతీర్థమును ఐంద్ర తీర్థమని చెప్పెదరు. అందు శుభకరములైన ఏడువేల తీర్థములు ఏర్పడినవి (25). వానిలో స్నానము, దానమును, విశేషించి సంగమమున చేయబడునదంతయు అక్షయ ఫలప్రదమని తెలుసుకొనతగినది. ఇందు సంశయించ నవసరములేదు (26).

మూ॥ యదేత త్పుణ్య మాఖ్యానం యః పఠేచ్చ శృణోతి చ,
సర్వపాపైః స ముచ్యేత మనోవాక్కా కర్మజైః॥ ॥27॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పుణ్యసిక్తా సఙ్గమేన్ద్ర తీర్థాది సప్త సహస్ర తీర్థవర్ణనంనామ షణ్ణవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తవింశోఽధ్యాయః॥

తా॥ పుణ్యమైన ఈ ఆఖ్యానమును ఎవరైతే చదివెదరో, వినెదరో వారందరును మనోవాక్కాయకర్మలచే చేయబడిన పాపములన్నింటి నుండి విముక్తులగుదురు.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన ఆంధ్రానువాదమున
పుణ్యసిక్తా సంగమ ఇంద్రతీర్థాది ఏడువేల తీర్థముల వర్ణనమనే తొంబది యారవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది ఏడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తనవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే అష్టావింశోఽధ్యాయః

28. పౌలస్త్య తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పౌలస్త్యం తీర్థమాఖ్యాతం సర్వసిద్ధిప్రదం నృణామ్,
ప్రభావం తస్య వక్ష్యామి భ్రష్టరాజ్య ప్రదాయకమ్॥ ॥1॥

ఉత్తరాశాపతిః పూర్వ మృద్ధి సిద్ధి సమన్వితః,
పురాలఙ్కాపతిశ్చాఽసీ జ్జ్యేష్ఠో విశ్రవసః సుతః॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పౌలస్త్య తీర్థము మానవులకు సర్వసిద్ధులను కలుగజేయునదిగ చెప్పబడినది. చేజారిన రాజ్యమును తిరిగి సమకూర్చిన దాని ప్రభావమును చెప్పెదను (1). విశ్రవసుని జ్యేష్ఠ పుత్రుడగు కుబేరుడు పూర్వము సకల సంపదలు గల్గి సర్వసిద్ధులును గల్గి ఉత్తరాశాపతిగాను లంకాధిపతిగాను ఉండెడివాడు (2).

మూ॥ తస్య చ భ్రాతర శ్చాస న్బలవన్తోఽమితప్రభాః,
సాపత్నా రావణశ్చైవ కుమ్భకర్ణో విభీషణః॥ ॥3॥

తేఽపి విశ్రవసః పుత్రా రాక్షస్యాం రాక్షసాస్తుతే,
మద్దత్తేన విమానేన ధనదో భ్రాతృభిః సహ॥ ॥4॥

మమాన్తికం భక్తియుక్తో నిత్యమేతి తు యాతి చ,
రావణస్య తు యా మాతా కుపితా సాఽబ్రవీత్సుతాన్॥ ॥5॥

తా॥ అతనికి బలవంతులైన రావణ, కుంభకర్ణ, విభీషణులనెడు సవతి పుత్రులు మహాప్రభకలవారు సోదరులుగా నుండిరి. వారును విశ్వావసుని కుమారులే. రాక్షస స్త్రీయందు రాక్షసులుగా జన్మించిరి. ఆ ధనదుడు (కుబేరుడు) నేనిచ్చిన విమానమున సోదరులతో గూడి భక్తితో గూడినవాడై నావద్దకు నిత్యము వచ్చుచు పోవుచునుండెను. రావణుని తల్లి కోపించినదై పుత్రుల నిట్లనెను (3-5).

రావణ మాతోవాచ :-

మూ॥ మరిష్యే న చ జీవిష్యే పుత్రా వైరూప్యకారణాత్,
దేవాశ్చ దానవాశ్చాసన్ సాపత్నా భ్రాతరో మిథః॥ ॥6॥

అన్యోఽన్య వధ మీప్సన్తే జయైశ్వర్యవశానుగాః,
తద్భవన్తో న పురుషా న శక్తా న జయైషిణః,
సాపత్నం యోఽనుమన్యన్తే తస్యజీవోనిరర్థకః॥ ॥7॥
(సపత్నం యేనుమన్యన్తే తేషాం జన్మ నిరర్థకమ్॥)

తా॥ రావణుని మాత ఇట్లు చెప్పెను - మరణింతును, ఇక జీవించను. పుత్రులారా మీరు చేసిన విరుద్ధపు నడవడి వలన ఇక బ్రతుకను. దేవతలు - దానవులు సవతి పుత్రులు, సోదరులు. జయమును ఐశ్వర్యమును గోరి ఒకరినొకరు చంపుకొన గోరెదరు. మీరు పురుషులు కారా? శక్తిలేనివారా? జయమును కోరువారుగాదా ఎవరు సవతి పుత్రులను అనుసరించుచు వారి యాజ్ఞ శిరసావహింతురో వాని జీవితము వ్యర్థము (6, 7).

బ్రహ్మోవాచ :-

మూ॥ తన్మాతృవచనం శ్రుత్వా భ్రాతరస్తే త్రయో మునే!
జగ్ముస్తే తపసేఽరణ్యం కృతవన్త స్తపోమహత్॥ ॥8॥

మత్తో వరాననాపుశ్చ త్రయ ఏతే చ రాక్షసాః,

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ తల్లి మాటలు విని సోదరులైన రావణ-విభీషణ-కుంభకర్ణులు మువ్వురు తపస్సు చేయుటకై అరణ్యమునకు వెళ్లి గొప్ప తపమాచరించిరి. నా నుండి ఆ ముగ్గురు రాక్షసులును వరములను పొందిరి (8&$^1/_2$).

మూ॥ మాతులేనమరీచేన తథా మాతామహేన తు॥ ॥9॥

తన్మాతృ వచనాచ్చాపి తతో లజ్జామయాచత,
రక్షోభావాన్మాతృదోషాద్ భ్రాత్రో ర్వైర మభూన్మహత్॥ ॥10॥

తా॥ మేనమామ యైన మరీచి, మరియు మాతామహుని (తాత) ప్రేరణచే, తల్లి చెప్పెడు మాటల వలనను అనంతరము వారు లంకాపట్టణమును ఇమ్మని అడిగిరి. రాక్షస భావము వలన, మాతృదోషము వలన సోదరులైన కుబేరునికి – రావణ కుంభకర్ణ విభీషణులకు మధ్య గొప్ప విరోధము కల్గెను (9, 10).

మూ॥ తత స్తదభవ ద్యుద్ధం దేవదానవయోరివ,
యుద్ధే జిత్వాఽగ్రజం శాన్తం ధనదం భ్రాతరం తథా॥ ॥11॥

పుష్పకం చ పురీం లఙ్కాం సర్వం చైవ వ్యపాహరత్,
రావణో ఘోషయామాస త్రైలోక్యే సచరాచరే॥ ॥12॥

యో దదాత్వాశ్రయం భ్రాతుః స చ వధ్యో భవే న్మమ,
భ్రాత్రా నిరస్తో వైశ్రవణో నైవ ప్రాపాఽశ్రయం క్వచిత్॥ ॥13॥

పితామహం పులస్త్యం తం గత్వా నత్వాఽబ్రవీద్వచః,

తా॥ అప్పుడు వారి మధ్య దేవదానవుల యుద్ధమువలె గొప్ప యుద్ధము జరిగెను. ఆ యుద్ధమున శాన్తుడైన సోదరుడగు కుబేరుని (అన్నను) జయించి పుష్పక విమానమును, లంకాపట్టణమును సర్వమును రావణుడపహరించెను. మరియు రావణుడు ముల్లోకములలోను చరాచర ప్రపంచమున "అన్నయైన ధనదునకు ఎవరాశ్రయమిచ్చినను వారు తనకు వధ్యులగుదురని" చాటింపు వేసెను. సోదరునిచే వెడలగొట్టబడిన వైశ్రవణుడగు కుబేరుడు ఎక్కడను ఆశ్రయమును పొందజాలకుండెను (11-13). అప్పుడు అతడు పితామహుడైన పులస్త్యబ్రహ్మ కడకు వెళ్లి నమస్కరించి కుబేరుడిట్లు మొరపెట్టుకొనెను ($14^{1}/_{2}$).

ధనద ఉవాచ :-
మూ॥ భ్రాత్రా నిరస్తో దుష్టేన కింకరోమి వదస్వ మే,
ఆశ్రయః శరణం యత్స్యాద్దైవం దా తీర్థమేవా చ॥ ॥14॥

తా॥ దుష్టుడైన సోదరునిచే వెడలగొట్టబడినాను. ఏమి చేయుదును? చెప్పుము. నాకాశ్రయము, శరణము ఏమియో చెప్పుము. నాకు దైవమే శరణమా? తీర్థమే ఆశ్రయించదగినదా? అని ధనదుడు తాత (పితామహుని)ను ప్రశ్నించెను (14).

బ్రహ్మోవాచ :-
మూ॥ తత్పౌత్ర వచనం శ్రుత్వా పులస్త్యో వాక్యమబ్రవీత్॥ ॥15॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – పౌత్రుని ఆ మాటలు విని పులస్త్యుడిట్లు చెప్పెను (15).

పులస్త్య ఉవాచ :-

మూ॥ గౌతమీం గచ్ఛ పుత్ర త్వం స్తుహి దేవం మహేశ్వరమ్,
తత్ర నాస్య ప్రవేశః స్యాద్గఙ్గాయాః జలమధ్యతః[1]॥ ॥16॥

తా॥ "నాయనా! నీవు గౌతమీనదికి వెళ్లుము. దేవుడైన మహేశ్వరుని స్తుతించుము. గంగాజల మధ్యకు ఈ రావణుడు ప్రవేశించ వీలులేదు" (16).

మూ॥ సిద్ధిం ప్రాప్స్యతి కల్యాణీం తథా కురు మయా సహ॥ ॥17॥

తా॥ అచ్చట తప్పక కల్యాణకరమైన కార్యసిద్ధిని పొందగలవు. నాతోపాటుగ వెడలుము. నేను చెప్పిన విధముగ ఆచరించుము. అని పులస్త్యుడు ధనదునకు చెప్పెను (17).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా జగామాసౌ సభార్యో ధనదస్తథా,
పిత్రా మాత్రా చ వృద్ధేన పులస్త్యేన ధనేశ్వరః॥ ॥18॥

గత్వా తు గౌతమీం గఙ్గాంశుచిః స్నాత్వా యతవ్రతః,
తుష్టావ దేవదేవేశం భుక్తిముక్తిప్రదం శివమ్॥ ॥19॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - 'అట్లే'నని చెప్పి ఈ ధనదుడు తాతగారు చెప్పినట్లుగా, భార్యతో తల్లిదండ్రులతోను, వృద్ధుడగు తాతయైన పులస్త్యునితోను గౌతమీయనబరగు గంగానదికి వెళ్లి శుచియై, స్నానమాచరించి వ్రతనిష్ఠుడై భుక్తి-ముక్తిప్రదుడగు దేవదేవేశుడైన శివుని స్తుతించెను (18, 19).

ధనద ఉవాచ :-

మూ॥ స్వామీ త్యమేవాస్య చరాచరస్య విశ్వస్య శంభో న పరోఽస్తి కశ్చిత్,
త్వామప్యవజ్ఞాయ యదీహమోహా త్ప్రగల్భతే కోఽపి స శోచ్య ఏవ॥ ॥20॥

త్వమష్టమూర్త్యా సకలం బిభర్షి త్వదాజ్ఞయా వర్తత ఏవ సర్వమ్,
తథాఽపి వేదేతి బుధో వన్తం న జాత్వవిద్యా న్మహిమా పురాతనమ్॥ ॥21॥

మలప్రసూతం యదవోచదమ్బా హాస్యాత్సుతోఽయం తవదేవశూరః,
త్వత్ప్రేక్షితాద్యుః సచ విష్ణురాజో జజ్ఞే త్వహో చేష్టిత మీశదృష్టేః॥ ॥22॥

అశ్రుప్లుతాక్ష్గీ గిరిజా సమీక్ష్య వియుక్త దామ్బత్య మితీశమూచే,
మనోభవోఽభూన్మదనో రతిశ్చ పౌభాగ్య పూర్వ(ర్ణ) త్వమవాప సోమాత్॥ ॥23॥

తా॥ ధనదుడిట్లు శివుని స్తుతించెను - స్వామీ! ఓ శంభూ! నీవే ఈ చరాచర విశ్వమునకు మూలము. వేరొక రెవ్వరును కాదు. నిన్ను కాదని ఎవరేని అజ్ఞానముతో బీరములాడిరేని అట్టివారు శోచనీయులే అగుదురు (20). ఎనిమిది రూపములతో నీవు సకలమును వహించుచున్నావు. సర్వమును నీ ఆజ్ఞచేతనే నడచుచున్నది. అయినప్పటికి విద్వాంసుడే సనాతనుడవైన నిను ఎరుంగును అవిద్వాంసుడు ఎప్పటికిని నీ మహిమ నెరుగలేడు (21). ఓ దేవ ఒంటికి పెట్టిన నలుగు నుండి పుట్టిన బాలుని పార్వతీదేవి హాస్యముతో వీడు నీ కొడుకని

చెప్పగా నీ కృపాదృష్టిచేత అతడు విష్ణురాజైనాడు. ఆహా నీ కృపాదృష్టి ఫలమేమని చెప్పవచ్చును (22). రతీదేవి యొక్క కరుణాపూర్ణ విలాపమును విని కన్నీరు పెట్టుకొనుచు పార్వతీదేవి దైన్యముగా పాపము వీరిది (రతీ మన్మధులది) విముక్త దాంపత్యము అని చెప్పుచు శంకరుని ముందు బాధపడుచుండ శంకరుని వలన మన్మథుడు మనోభవుడయ్యెను. రతీదేవియు శివుని కృపవలన సౌభాగ్యపూర్ణురాలయ్యెను గదా! (23).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యాది స్తువతస్తస్య పురతోఽభూత్త్రిలోచనః,
వరేణ చ్ఛన్దయామాస హర్షాన్నోవాచ కించన॥ ॥24॥

తూష్ణీం భూతే తు ధనదే పులస్త్యే చ మహేశ్వరే,
పునఃపునర్వరస్వేతి శివే వాదిని హర్షితే॥ ॥25॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఇత్యాదిగా స్తుతించెడు ధనదుని ఎదుట త్రిలోచనుడు ప్రత్యక్షమై వరమును కోరుకొమ్మనెను. ధనదుడానందముతో ఏమియు మాటలాడకుండెను (24). ధనదుడు, పులస్త్యుడును ఆనందాతిరేకమున మౌనముగా ఉన్నవారు కాగా ప్రసన్నుడైన మహేశ్వరుడగు శివుడు "వరమును కోరుకో" అని మరల మరల చెప్పెను (25).

మూ॥ ఏతస్మిన్నంతరే తత్ర వాగువాచా శరీరిణీ,
ప్రాప్తవ్యం ధనపాలత్వం వదన్తీదం మహేశ్వరమ్॥ ॥26॥

పులస్త్యస్య తు యచ్చిత్తం పితుర్వైశ్రవణస్య తు
విదత్వేవ తదా వాణీ శుభమర్థ ముదీరయత్॥ ॥27॥

భూతవద్భవితవ్యం స్యా ద్దాస్యమానం తు దత్తవత్,
ప్రాప్తవ్యం ప్రాప్తవత్తత్ర దైవీ వాగభవచ్ఛుభా॥ ॥28॥

ప్రభూతశత్రుః పరిభూత దుఃఖః సంపూజ్య సోమేశ్వరమాప లిఙ్గమ్,
దిగీపారత్వం ద్రవిణప్రభుత్వ మశ్వరదాతృత్వ కలత్రపుత్రాన్॥ ॥29॥

తా॥ అంతలో అచ్చట అశరీరవాక్కు వినిపించెను - "ధనపాలత్వము పొందదగినది" అని మహేశ్వరుని ఉద్దేశించి పలుకబడినది (26). తాతయైన పులస్త్యుని మనస్సులో నున్నది, తండ్రియైన వైశ్రవణుని హృద్గతమైన విషయమును తెలుసుకొన్నదో యన్నట్లు అశరీరవాణి శుభమైన విషయమును పలికెను (27). కావలసినది ఐనట్లు, ఇవ్వతగినది ఇవ్వబడినట్లును, పొందతగినది పొందబడినట్లును శుభమైన దైవవాక్కు ఉదయించెను (28). అనేక శత్రువులు కలవాడును, దుఃఖపీడితుడును అగును ధనదుడు సోమేశ్వర లింగమును పూజించి దిక్పాల పదవిని, ధనాధిపత్యమును, అపార దాతృత్వశక్తిని కలత్రపుత్రులను పొందెను (29).

మూ॥ తాం వాచం ధనదః శ్రుత్వా దేవదేవం త్రిశూలినమ్,
ఏవం భవతు నామేతి ధనదో వాక్య మబ్రవీత్॥ ॥30॥

తథైవాస్త్వితి దేవేశో దేవీం వాచ మమన్యత,
పులస్త్యంచ వరైః పుణ్యైస్తథా విశ్రవసం మునిమ్॥ ॥31॥

ధనపాలం చ దేవేశో హ్యభినన్ద్య యయౌ శివః,

తా॥ ధనదుడా అశరీరవాణి మాటలు విని దేవదేవుడైన త్రిలోచనుని గూర్చి 'అట్లే యగుగాక' అని కోరెను. (30). 'తథైవాస్తు' అట్లే సిద్ధించుగాక యని దేవేశుడును దైవవాక్కును ఆమోదించెను. పుణ్యములైన వరములతో పులస్త్యునికి, విశ్రవసమునికి కూడా అట్లే వరములిచ్చి, దేవేశుడైన శివుడు ధనపాలుడైన కుబేరుని అభినందించి వెడలిపోయెను (31&$^{1}/_{2}$).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం పౌలస్త్యం ధనదం విదుః॥ ॥32॥

తథా వైశ్రవసం పుణ్యం సర్వకామప్రదం శుభమ్,
తేషు స్నానాది యత్కించి త్తత్సర్వం బహుపుణ్యదమ్॥ ॥33॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పౌలస్త్య తీర్థవర్ణనంనామ సప్తనవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అష్టావింశోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము పౌలస్త్య తీర్థమని, ధనదతీర్థమని మరియు వైశ్రవసతీర్థమని వినుతికెక్కినదై పుణ్యప్రదము, సర్వకామప్రదము, శుభకరమునై విలసిల్లుచున్నది. వానియందు స్నానదానాదులు ఏకొంచెమైనను అది యంతయు బహుపుణ్యమునిచ్చును (33).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్ని హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
పౌలస్త్య వర్ణనమను పేరుగల తొంబది ఏడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది ఎనిమిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టనవతి తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకోన త్రింశత్తమోఽధ్యాయః

29. అగ్ని తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అగ్నితీర్థమితి ఖ్యాతం సర్వక్రతు ఫలప్రదమ్,
సర్వవిఘ్నోపశమనం తత్తీర్థస్య ఫలం శృణు॥ ॥1॥

జాతవేదా ఇతిఖ్యాతో అగ్నేర్భ్రాతా స హవ్యవాట్,
హవ్యం వహన్తం దేవానాం గౌతమ్యాస్తీర ఏవ తు॥ ॥2॥

ఋషీణాం సత్ర సదనే అగ్నేర్భ్రాతర ముత్తమమ్,
భ్రాతుః ప్రియం తథా దక్షం మధుర్దితిసుతో బలీ॥ ॥3॥

జఘాన ఋషి ముఖ్యేషు పశ్యత్సు చ సురేష్వపి,
హవ్యం దేవా నైవ చాపు ర్మృతే వై జాతవేదసి॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అగ్నితీర్థమనెడు తీర్థము సర్వక్రతువుల ఫలముల నిచ్చునదిగా, సర్వవిఘ్నములను తొలగించునదిగాను ప్రసిద్ధమైనది. అట్టి తీర్థముయొక్క ఫలమును వినుము (1). అగ్నియొక్క సోదరుడు జాతవేదసుడు. అతడు హవ్యమును వహించువాడుగ ప్రసిద్ధుడు. గౌతమీతీరమునందు ఋషుల యాగసదనమందు ఒకనాడతడు దేవతలకు హవ్యమును కొనిపోవుచుండెను. అప్పుడు సోదరునకు ప్రియమైనవాడును అగ్నిసోదరుడును ఉత్తముడు నేర్పరియునగు ఆ జాతవేదసుని దితిసుతుడైన బలవంతుడగు మధువనెడివాడు ఋషుముఖ్యులు, దేవతలును చూచుచుండ సంహరించెను. ఇటు జాతవేదసుడు మృతినొందగ దేవతలకు హవ్యము లభించకుండె (2-4).

మూ॥ మృతే భ్రాతరి స త్వగ్నిః ప్రియే వై జాతవేదసి,
కోపేన మహతావిష్టో గాఙ్గమమ్భఃసమావిశత్॥ ॥5॥

గఙ్గామ్భసి సమావిష్టే హ్యగ్నౌ దేవాశ్చ మానుషాః,
జీవముత్సర్జయామాసు రగ్నిజీవా యతో మతాః॥ ॥6॥

తా॥ తనకు ప్రియుడైన సోదరుడు జాతవేదసుడు మృతుడు కాగా అ అగ్ని మహాకోపము కల్గినవాడై గంగాజలమున ప్రవేశించెను (5). ఇట్లు అగ్ని గంగాజలమున ప్రవేశించినవాడు కాగా దేవతలు, మానవులును ప్రాణమును వీడిరి. ఎందువలన అనగా వారు అగ్నిజీవులు గదా! అనగా అందరును అగ్నిని ఆధారముగాగొనియే జీవింతురుగదా యని అర్థము (6).

మూ॥ యత్రాగ్ని ర్జ్జ లమావిష్టస్తం దేశం సర్వ ఏవ తే,
అజగ్ము ర్విబుధా స్సర్వ ఋషయః పితరస్తథా॥ ॥7॥

వినాగ్నినా న జీవామః స్తువన్తోఽగ్నిం విశేషతః,
అగ్నిం జలగతం దృష్ట్వా ప్రియం చోచుర్దివౌకసః॥ ॥8॥

తా॥ దేవతలు, ఋషులు మరియు పితరులందరు అగ్ని జలమును ప్రవేశించిన చోటుకు వచ్చిరి (7). "అగ్ని లేకుండగ జీవించలేము" అనుచు అగ్నిని విశేషముగ స్తుతించువారై తమకు ప్రియమైన అగ్నిని జలగతుని చూచి దివౌకసులు ఇట్లు పలికిరి (8).

దేవా ఊచుః :-

మూ॥ దేవాఞ్జీవయ హవ్యేన కవ్యేన చ పితౄంస్తథా,
మానుషా నన్నపాకేన బీజానాం క్షేదనేన చ॥ ॥9॥

తా॥ దేవతలిట్లనిరి - హవ్యముచే దేవతలను బ్రతికించు, కవ్యముచే పితరులను బ్రతికించు, అట్లే అన్నమును పాకము చేయుట ద్వారా, బీజములను క్షేదము చేయుట ద్వారా మానవులను బ్రతికించు (9).

మూ॥ అగ్నిరప్యాహ తాన్దేవా ఇచ్ఛక్తో యో మే గతోఽనుజః,
క్రియమాణే భవత్కార్యే యా గతి ర్జాతవేదసః॥ ॥10॥

సా వాఽపి స్యాన్మమ సురా నోత్సహే కార్యసాధనే,
కార్యం తు సర్వత స్తస్య భవతాం జాతవేదసః॥ ॥11॥

ఇమాం స్థితి మనుప్రాప్తో న జానే మే కథం భవేత్,
ఇహ చాముత్ర చ వ్యాప్తౌ శక్తి రస్యత్ర నో భవేత్॥ ॥12॥

తా॥ అగ్నియు ఆ దేవతలో నిట్లనెను - ఈ పని చేయ సమర్థుడైన నా తమ్ముడు వెళ్లిపోయెను. అతని పనిని చేసినట్లైన నాకును జాతవేదసునకు పట్టిన గతే పట్టును. కాబట్టి సురులారా! ఆపని చేయుటకు నేను ఇష్టపడుటలేదు. మీపనిని చక్కగ నెరవేర్చగల జాతవేదసునకు ఈ స్థితి కలిగినది. ఇక ఆ పనిని నేను చేస్తే నాకేగతి పట్టునో నేనెరుగను. ఇంతేకాక ఇహలోకమున, పరలోకమున, వ్యాప్తిలోను పనిచేయుటకు నాకు శక్తిలేదు **(10-12).**

మూ॥ అథాపి క్రియమాణే వై కార్యే సైవ గతిర్మమ,
దేవా స్తమూచు ర్భావేన సర్వేణ ఋషయ స్తథా॥ ॥13॥

ఆయుః కర్మణి చ ప్రీతి ర్వ్యాప్తౌ శక్తిశ్చ దీయతే,
ప్రయాజా ననుయాజాంశ్చ దాస్యామో హవ్యవాహన॥ ॥14॥

దేవానాం త్వం ముఖం శ్రేష్ఠం ఆహుత్యః ప్రథమాస్తవ,
త్వయా దత్తం తు యద్ద్రవ్యం భోక్ష్యామః సురసత్తమ॥ ॥15॥

తా॥ ఐనప్పటికి ఆ పనిని నేనుచేసిన జాతవేదసునకు పట్టిన గతే నాకును కల్గును" అని అగ్ని పలుకగ దేవతలు, ఋషులు ఐక్యముగా అతనితో ఇట్లనిరి - మేము నీకు ఆయువును, కార్యము చేయుటలో ప్రీతిని, వ్యాప్తియందు శక్తిని ఇచ్చుచున్నాము. ఓయీ! హవ్యవాహనా! నీకు ప్రయాజములను, అనుయాజములను (యజ్ఞభాగములను) కూడా ఇవ్వగలము **(13, 14).** దేవతలయొక్క శ్రేష్ఠమైన ముఖము నీవు. అందువలన మొదటి ఆహుతులు నీవే. ఓ సురశ్రేష్ఠా! నీవు ఇచ్చిన ద్రవ్యమునే మేము భుజింతుము **(15)** అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతస్తుష్టోఽభవ ద్వహ్నిర్దేవ వాక్యాద్యథాక్రమమ్,
ఇహ చాముత్ర చ వ్యాప్తౌ హవ్యే వా లౌకికే తథా॥ ॥16॥

సర్వత్ర వహ్నిరభయః సమర్థోఽభూత్సురాజ్ఞయా,
జాతవేదా బృహద్భానుః సప్తార్చిర్నీలలోహితః॥ ॥17॥

జలగర్భః శమీగర్భో యజ్ఞగర్భః స ఉచ్యతే,
జలాదాకృష్య విబుధా అభి(భ్య)షిచ్య వి(ఇచ్చ్వి)భావసుమ్॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము వహ్ని సంతోషించెను. దేవతల వాక్యానుసారముగ యథాక్రమముగ, మానవలోకమున పరలోకమున వ్యాపించుటయందు, హవ్యమున, లౌకికమునను సర్వత్ర భయములేనివాడై సురుల

ఆజ్ఞచే సమర్థుడయ్యెను. అంతట అగ్ని జాతవేదసుడు, బృహద్భానుడు, సప్తార్చి, నీలలోహితుడు, జలగర్భుడు (బడబానలం) శమీగర్భుడు, యజ్ఞగర్భుడు అను పేర్లతో పిలువబడెను. దేవతలు అగ్నిని నీటినుండి పైకి లాగి (ప్రతిష్ఠించిరి) అభిషేకించిరి **(16-18).**

మూ॥ ఉభయత్ర పదే వాసః సర్వగో7గ్నిస్తతోఽభవత్,
యథాగతం సురాజగ్ము ర్వహ్ని తీర్థం తదుచ్యతే॥ ॥19॥

తా॥ అప్పటి నుండి ఇహపరములందును అగ్ని నివసించుచుండెను. అందువలన అగ్ని సర్వగతుడయ్యెను. ఇట్లు అగ్నిని ప్రతిష్ఠించి సురులు తమ తమ నెలవులకు వెళ్లిరి. ఆ ప్రదేశము వహ్నితీర్థమని చెప్పబడుచున్నది **(19).**

మూ॥ తత్ర సప్తశతాన్యాసం స్తీర్థాని గుణవన్తి చ,
తేషు స్నానం చ దానం చ యఃకరోతి జితాత్మవాన్॥ ॥20॥

అశ్వమేధఫలం సాగ్రం ప్రాప్నోత్యవికలం శుభమ్,
దేవతీర్థం చ తత్రైవ ఆగ్నేయం జాతవేదసమ్॥ ॥21॥

తా॥ అచ్చట గుణవంతములైన ఏడువందల తీర్థములయ్యెను. వానిలో జితాత్ముడై స్నానమును, దానమును చేసిన వానికి శుభము, అవికలమైన అశ్వమేధ ఫలము సంపూర్ణముగ కల్గును. అచ్చటనే దేవతీర్థము, అగ్నితీర్థమును కూడా కలదు **(20, 21).**

మూ॥ అగ్ని ప్రతిష్ఠితం లిఙ్గం తత్రాస్తేఽనేకవర్ణవత్,
తద్దేవ దర్శనాదేవ సర్వక్రతుఫలం భవేత్॥ ॥22॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే అగ్నితీర్థవర్ణం నామాష్టనవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకోనత్రింశత్తమోఽధ్యాయః॥

తా॥ అచ్చట అగ్నిచే ప్రతిష్ఠితమైన లింగము అనేక వర్ణములు కలిగి యుండును. అట్టి దేవుని దర్శనమువలన సమస్త క్రతువులొనర్చిన ఫలము లభించును **(22).**

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున అగ్నితీర్థ వర్ణనమనెడు తొంబది ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఇరువది తొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథైకోన శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రింశోఽధ్యాయః

30. ఋణప్రమోచన తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఋణప్రమోచనం నామ తీర్థం వేదవిదో విదుః,
తస్య స్వరూపం వక్ష్యామి శృణు నారద తన్మనాః॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - వేదవేత్తలు ఋణప్రమోచనమని చెప్పెడు ఒక తీర్థము కలదు. ఓ నారదా! దాని స్వరూపమును చెప్పెదను, తదేక మనస్కుడవై వినుము (1).

మూ॥ ఆసీత్ పృథుశ్రవా నామ ప్రియః కక్షీవతః సుతః,
న దారసంగ్రహం లేభే వైరాగ్యాన్నాగ్నిపూజనమ్॥ ॥2॥

కనీయాంస్తు సమర్థోఽపి పరివిత్తిభయాన్మునే,
నాకరోద్దారకర్మాది నైవాగ్నేనా ముపాసనమ్॥ ॥3॥

తతః ప్రోచుః పితృగణాః పుత్రం కక్షీవతః శుభమ్,
జ్యేష్ఠం చైవ కనిష్ఠం చ పృథక్పృథ గిదం వచః॥ ॥4॥

తా॥ పూర్వము కక్షీవంతుని కుమారుడు పృథుశ్రవసుడనువాడు ఉండెను. అతడు వైరాగ్యమువలన వివాహమాడలేదు. అగ్నిపూజ (కార్యము)ను చేయకుండెను (2). ఓ మునీ! ఆ కక్షీవంతుని కనిష్ఠపుత్రుడు సమర్థుడైనప్పటికిని, పరివిత్తి (తమ్మునికి పెండ్లియై తనకు పెండ్లికాని అన్న) భయముతో అనగా అన్నకంటె ముందుగా పెండి వలన కలుగు పాపభీతితో వివాహమాడకుండెను. అగ్నికార్య మారంభించకుండెను. (వివాహమైన కాని అగ్నికార్యము చేయు యోగ్యత లేదుకనుక) (3). అందువలన కక్షీవంతుని శుభుడగు జ్యేష్ఠ పుత్రుని మరియు కనిష్ఠ పుత్రుని గూర్చి వేరువేరుగా పితృగణములు ఇట్లు చెప్పెను (4) -

పితర ఊచుః :-

మూ॥ ఋణత్రయాపనోదాయ క్రియతాం దారసంగ్రహః॥ ॥5॥

తా॥ "దేవ-ఋషి-పితృ ఋణముల తీర్చుకొనుటకు వివాహమాడుడు" అని వారిరువురికి పితరులు చెప్పిరి.

బ్రహ్మోవాచ :-

మూ॥ నేత్యువాచ తతో జ్యేష్ఠః కి మృణం కేన యుజ్యతే,
కనీయాంస్తు పితౄన్ ప్రాహ నయోగ్యో దారసంగ్రహః॥ ॥6॥

జ్యేష్ఠే సతి మహాప్రాజ్ఞః పరివిత్తి భయాదితి,
తావుభౌ పునరప్యేవ మూచతుస్తే వై పితామహాః॥ ॥7॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడు, జ్యేష్ఠపుత్రుడు - "దారసంగ్రహము గావించను (వివాహమాడను). ఏమి ఋణము? ఏ కారణమున మానవుడు ఋణత్రయము కలవాడగుననెను. కాగా కనిష్ఠుడు - జ్యేష్ఠుడు మిక్కిలి బుద్ధిమంతుడుగా ఉండి వివాహమాడక దారసంగ్రహము గావించకుండగ ఉండిన చిన్నవాడు వివాహమాడి భార్యను పొందిన పాపుడగును. కాన నేను వివాహమాడుట అయోగ్యమని చెప్పెను. అప్పుడు పితామహులు వారిరువుని గూర్చి మరల ఇట్లనిరి **(6, 7)**.

పితర ఊచుః :-

మూ॥ యాతా ముభౌ గౌతమీం తు పుణ్యాం కక్షీవతః సుతౌ,
కురుతాం గౌతమీస్నానం సర్వాభీష్టప్రదాయకమ్॥ ॥8॥

గచ్ఛతాం గౌతమీం గఙ్గాం లోకత్రితయపావనీమ్,
స్నానం చ తర్పణం తస్యాం కురుతాం శ్రద్ధయాన్వితౌ॥ ॥9॥

తా॥ పితరులిట్లు చెప్పిరి - కక్షీవంతుని పుత్రులారా! మీరిరువురును పుణ్యమైన గౌతమీనదికి వెళ్లుడు. గౌతమీ స్నానము చేయుడు. అది సర్వాభీష్టప్రదాయకమగును **(8)**. గౌతమీ యనబడు గంగకు వెళ్లుడు. అది ముల్లోకములను పావనము చేయ జాలునది. అందు శ్రద్ధాసక్తులతో స్నానము చేసి తర్పణముల నిడుడు **(9)**.

మూ॥ దృష్టాఽవనమితా ధ్యాతా గౌతమీ సర్వకామదా,
న దేశకాల జాత్యాది నియమోఽత్రావగాహనే,
జ్యేష్ఠోఽనృణ స్తతో భూయాత్పరి విత్తి ర్నచేతరః॥ ॥10॥

తా॥ సర్వకామదయైన గౌతమీ చూడబడినను, నమస్కరించబడినను ధ్యానము చేయబడినను మానవుని కోరికలెల్ల తీరును. అందు మునుగుటకు (స్నానమాచరించుటకు) దేశ-కాల-జాత్యాది నియమములేదు. అట్లు అందు స్నాన తర్పణములు చేసిన జ్యేష్ఠుడు ఋణవిముక్తుడగు చిన్నవాడు వివాహమాడుటకు పరివిత్తి భయములేదు **(10)** అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః పృథుశ్రవా జ్యేష్ఠః కృత్వాస్నానం సతర్పణమ్,
త్రయాణామపి లోకానాం కాక్షీవతోఽనృణోఽభవత్॥ ॥11॥

తతః ప్రభృతి తత్తీర్థం ఋణమోచన ముచ్యతే,
శ్రౌతస్మార్త ఋణేభ్యశ్చ ఇతరేభ్యశ్చ నారద,
తత్ర స్నానేన దానేన ఋణీ ముక్తః సుఖీ భవేత్॥ ॥12॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఋణమోచన తీర్థవర్ణనామ నవనవతి తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే త్రింశోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడు కక్షీవంతుని జ్యేష్ఠ పుత్రుడు అగు పృథుశ్రవసుడు గౌతమీనదిలో స్నానమాడి తర్పణములు చేసి ముల్లోకముల ఋణములను తీర్చుకొని ఋణవిముక్తుడయ్యెను **(11)**. అప్పటి నుండి ఆ

తీర్థము ఋణమోచన తీర్థమని చెప్పబడుచున్నది. ఓ నారదా! ఆ తీర్థమున స్నాన-దానములు గావించిన మానవుడు శ్రౌత-స్మార్త ఋణముల నుండి, మరియు ఇతర ఋణముల నుండియు ముక్తుడై ఋణవిముక్తుడై సుఖవంతుడగును.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున ఋణవిమోచన తీర్థవర్ణనమనెడు తొంబది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకత్రింశోఽధ్యాయః

31. కద్రూ సుపర్ణాసఙ్గమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సుపర్ణాసఙ్గమం నామ కాద్రవా సఙ్గమం తథా,
మహేశ్వరో యత్ర దేవో గఙ్గా పులిన మాశ్రితః॥ ॥1॥

అగ్నికుణ్డం చ తత్రైవ రౌద్రం వైష్ణవమే,
సౌరం సౌమ్యం తథా బ్రాహ్మం కౌమారం వారుణం తథా॥ ॥2॥

అప్సరా చ నదీ యత్ర సఙ్గతా గఙ్గయా తథా,
తత్తీర్థస్మరణాదేవ కృతకృత్యో భవన్నరః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సుపర్ణ సంగమము, మరియు కాద్రవ సంగమమనెడు తీర్థములు కలవు. అచ్చట మహేశ్వరుడు గంగా పులినము నాశ్రయించి యున్నాడు (1). అచ్చటనే అగ్నికుండము, రుద్రకుండము, విష్ణుకుండము, సూర్యకుండము, చంద్రకుండము, బ్రహ్మకుండము, కుమారకుండము, వరుణ కుండము అను కుండములు కలవు (2). అప్సరానదీ సంగమము కూడా అచ్చటనే కలదు. ఆ తీర్థస్మరణ మాత్రముననే నరుడు కృతార్థుడగును (3).

మూ॥ సర్వపాప ప్రశమనం శృణు యత్నేన నారద!
ఇన్ద్రేణ హింసితాః పూర్వం వాలఖిల్యా మహర్షయః,
దత్తార్థతపసః సర్వే ప్రోచుస్తే కాశ్యపం మునిమ్॥ ॥4॥

తా॥ ఓ నారదా! సర్వపాపములను నశింపచేయు ఆ తీర్థమును గూర్చి చెప్పెదను యత్నముతో వినుము - పూర్వము వాలఖిల్య మహర్షులు ఇంద్రునిచే పీడింపబడినవారై కాశ్యపముని వద్దకు వెళ్లి వారందరు తమ తపస్సులో

సగభాగమతనికిచ్చి యిట్లనిరి (4) -

వాలఖిల్యా ఊచుః :-

మూ॥ పుత్ర ముత్పాదయానేన ఇన్ద్రదర్పహరం శుభమ్,
తపసో7ర్ధం తు దాస్యామస్తథే త్యాహ మునిస్తు తాన్॥ ॥5॥

తా॥ "ఓ మునీ! మేము నీకు మా తపస్సులో అర్ధభాగము నివ్వగలము. దీనితో దేవేన్ద్రుని దర్పమణచగల పుత్రుని కనుము అని వాలఖిల్యులు కాశ్యపునితో పలికిరి. ఆ మునియు "అట్లే చేయుదునని" వారికి చెప్పెను (5).

వాలఖిల్యులు పల్కిరి :-

మూ॥ సుపర్ణాయా తతో గర్భమాదధే స ప్రజాపతిః,
కద్రూం చైవ శైనైర్బ్రహ్మ న్సర్పాణాం సర్పమాతరి॥ ॥6॥

తే గర్భిణ్యావుభే ఆహ గన్తుకామః ప్రజాపతిః,
అపరాదో న చ క్వాపి కార్యో గమన మేవ చ॥ ॥7॥

అన్యత్ర గమనా చ్ఛాపో భవిష్యతి న సంశయః॥ ॥8॥

తా॥ అనంతరమా ప్రజాపతి సుపర్ణా యను తన భార్యకు గర్భాధానము చేసెను. బ్రహ్మన్! నారద! సర్పమాతయైన కద్రువయందు సర్పోత్పత్తికై కద్రువ యందును గర్భాధానముగావించెను (6). అనంతరము ఆ ప్రజాపతి వేరొక చోటికి వెళ్లగోరినవాడై గర్భిణులైన ఆ ఇరువురితో ఇట్లనెను - ఎచ్చటను అపరాదము చేయరాదు. ఎక్కడకును వెడలవద్దు. వేరే చోటుకు వెడలినచో తప్పక మీకు శాపము కలుగును (7, 8).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా స యయౌ పత్న్యౌ గతే భర్తరి తే ఉభే,
తదైవ జగ్మతుః సత్ర మృషీనాం భావితాత్మనామ్॥ ॥9॥

బ్రహ్మవృన్ద సమాకీర్ణం గఙ్గాతీరసమాశ్రితమ్,
ఉన్మత్తే తే ఉభే నిత్యం వయఃసమ్పత్తిగర్వితే॥ ॥10॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పై ప్రకారము భార్యల కిరువురకు చెప్ప కాశ్యపముని దేశాంతరము వెళ్లెను. భర్త వెళ్లిన వాడు కాగా ఆ ఇరువురును భావితాత్ములైన ఋషులు గఙ్గాతీరమున గావించెడు బ్రాహ్మణబృన్ద సమాకర్ణమైన యజ్ఞమునకు వెళ్లిరి. యౌవనముచే సంపత్తిచేతను గర్వితులైన ఆ ఇరువురు ఉన్మత్తులైరి (9, 10). అనగా మదమత్తులైరని అర్థము.

మూ॥ నివార్యమణే బహుశో మునిభి స్తత్వదర్శిభిః,
వికుర్వత్యా తత్ర సత్రే సమాని చ హవీంషి చ॥ ॥11॥

యోషితాం దుర్విలసితం కః సంవరితు మీశ్వరః,
తే దృష్ట్వా చుక్షుభు ర్విప్రా అపమార్గరతే ఉభే॥ ॥12॥

అపమార్గస్థితే యస్మా దాపగే హి భవిష్యథః,
సుపర్ణా చైవ కద్రూశ్చ నద్యౌ తే సంబభూవతుః॥ ॥13॥

1) వినతాయాం.

తా॥ తత్త్వజ్ఞులైన మునులచే అనేకమారులు వారింపబడినప్పటికిని వారిరువురు ఆ యాగమున హవిస్సులను, వేదమంత్రములను దుషితము (వికృతము) గావించుచునుండిరి. స్త్రీల యొక్క అనుచిత ప్రవర్తనలను నివారింప సమర్థులెవరుకలరు అందువలన అనుచిత ప్రవర్తనారతులైన ఆ ఇరువురిని చూచి విప్రులు కలత చెందిరి (11, 12). మరియు అపమార్గమున నడుచుచున్న మీరిరువురు ఆపగము (నదు)లు అగుదురుగాక యని విప్రులు శపించిరి. అప్పుడు ఆ కద్రు-వినత లిరువురును నదులైరి (13).

మూ॥ స కదాచి ద్గృహం ప్రాయాత్కశ్యపోఽథ ప్రజాపతిః,
ఋషిభ్య స్తత్రవృత్తాన్తః శాపం తాభ్యాం సవిస్తరమ్॥ ॥14॥

శ్రుత్వా తు విస్మయావిష్టః కింకరోమీత్య చిన్తయత్,
ఋషిభ్యః కథయామాస వాలఖిల్యా ఇతి శ్రుతాః॥ ॥15॥

త ఊచుః కశ్యపం విప్ర! గత్వా గఙ్గాం తు గౌతమీమ్,
తత్రస్తుహి మహేశానం పునర్భార్యే భవిష్యతః॥ ॥16॥

బ్రహ్మహత్యాభయాదేన యత్ర దేవో మహేశ్వరః,
గఙ్గామధ్యే సదా హ్యాస్తే మధ్యమేశ్వర సంజ్ఞయా॥ ॥17॥

తా॥ అటుతర్వాత కొంత కాలానికి ఒకానొక రోజు ప్రజాపతియైన కశ్యపుడు ఇంటికి వచ్చెను. ఋషుల వలన అక్కడి వృత్తాన్తమును, అతని భార్యలకు గలిగిన శాపవృత్తాంతము సవిస్తరముగ విని ఆశ్చర్యమునకు లోనయ్యెను. ఏమిచేయుదునని ఆలోచించెను. వాలఖిల్యులకు మాట ఇచ్చిన విషయమును ఋషులకు చెప్పెను (14, 15). ఓ విప్రా! వారు కశ్యపునితో చెప్పిరి - గౌతమీ యనెడు గంగకు వెళ్లి మహేశానుని స్తుతించ అక్కడ మహేశ్వరుని స్తుతించిన మరల నీ భార్యలు లభింతురు (16). బ్రహ్మహత్యా భయముచే మధ్యమేశ్వరుడను పేరుతో దేవుడైన మహేశ్వరుడు అక్కడ గంగానది మధ్యలో ఎల్లప్పుడు నివసించుచున్నాడు (17).

మూ॥ తథే త్యుక్త్వా కశ్యపోఽపి స్నాత్వా గఙ్గాం జితవ్రతః,
తుష్టావ స్తవనైః పుణ్యై ర్దేవదేవం మహేశ్వరమ్॥ ॥18॥

తా॥ కశ్యపుడును 'అట్లే'నని అంగీకరించి గంగానదికి వెళ్లి స్నానమాడి జితవ్రతుడై పుణ్యములైన స్తోత్రములచే దేవదేవుడైన మహేశ్వరుని స్తుతించెను (18).

కశ్యప ఉవాచ :-

మూ॥ లోకత్రయాధిపతే ర్న యస్య కుత్రాపి వస్తున్యభిమానలేశః,
స సిద్ధనాథోఽఖిల విశ్వకభర్తాశివాయా భవతు ప్రసన్నః॥ ॥19॥

తాపత్రయోష్ణద్యుతి తాపితానా మితస్తతో వై పరిధావతాం చ,
శరీరిణాం స్థావరజఙ్గమానాం త్వమేవ దుఃఖవ్యపనోదదక్షః॥ ॥20॥

సత్త్వాది యోగస్త్రివిధోఽపి యస్య శక్రాదిభిర్వక్తు మశక్య ఏవ,
విచిత్రవృత్తిం పరిచిన్త్య సోమం సుఖీ సదా దానపరో వరేణ్యః॥ ॥21॥

తా॥ లోకత్రయాధిపతియైన ఎవనికైతే ఏ వస్తువుయందును నాదను లేశమైన అభిమానము లేదో అట్టి సిద్ధనాథుడు, అఖిల ప్రపంచకర్త, పార్వతీపతి నాయెడ ప్రసన్నుడగుగాక (19). తాపత్రయమనెడు సూర్యునిచే తపించబడినవారై అటునిటు పరుగెత్తుచున్నట్టి స్థావరజంగమ ప్రాణులకు దుఃఖమును తొలగింపచేయ సమర్థుడవు నీవే (20). సత్త్వ-రజ-స్తమోభేదములచే త్రివిధమై ఏ నీ యోగము ఇంద్రాది దేవతల చేతను వివరించుటకు సాధ్యము కాదో అట్టి విచిత్ర వృత్తి గల శంకరుని ధ్యానము చేసి మానవుడు సదా సుఖీ, దానపరుడు, మరియు శ్రేష్ఠుడగుచున్నాడు (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యాది స్తుతిభిర్దేవః స్తుతో గౌరీపతిః శివః,
ప్రసన్నోహ్యదదాచ్ఛమ్భుః కశ్యపాయ వరాన్ బహూన్॥ ॥22॥

తా॥ ఇత్యాది స్తుతులచే కశ్యపునిచే స్తుతించబడిన దేవుడు, గౌరీపతియైన శివుడు శంకరుడు ప్రసన్నుడై కశ్యపునకై బహువరములను ఒసంగెను (22).

మూ॥ భార్యార్థినం తు తం ప్రాహ స్యాతాం భార్యే ఉభేతు తే,
నదీ స్వరూపే పత్న్యౌతే గఙ్గాం ప్రాప్య సరిద్వరామ్॥ ॥23॥

తత్సంగమన మాత్రేణ తాభ్యాం భూయాత్స్వకం వపుః,
తే గర్భిణ్యౌ పునర్జాతే గఙ్గాయాశ్చ ప్రసాదతః॥ ॥24॥

తతః ప్రజాపతిః ప్రీతో భార్యే ప్రాప్య మహామనాః,
ఆహ్వయామాస తాన్విప్రా న్గౌతమీ తీర్థ మాశ్రితాన్॥ ॥25॥

తా॥ శివుడు భార్యార్థియైన కశ్యపునితో నిట్లనెను - నీ ఇరువురు భార్యలును నదీ స్వరూపమును పొందిరి. వారు నదీశ్రేష్ఠమైన గంగను పొంది దాని సంగమమును పొందినంతనే వారు మరల తమ రూపమును పొందెదరు. గంగయొక్క అనుగ్రహమున వారు గర్భిణులగుదురు (23, 24). అని చెప్పిన శివుని వరములను బడసిన ప్రజాపతియైన కశ్యపుడు తన ఇరువురు భార్యలను పొంది సంతోషించెను. మరియు ఆ గౌతమీ తీర్థమును ఆశ్రయించి యున్న విప్రులను పిలిచెను (25).

మూ॥ సీమన్తో న్నయనం చక్రే తాభ్యాం ప్రీతః ప్రజాపతిః,
బ్రాహ్మణా న్భూజయామాస విధిదృష్టేన కర్మణా॥ ॥26॥

భుక్తవత్స్వథ విప్రేషు కాశ్యపస్యాథ మన్దిరే,
భర్తృ సమీపోపవిష్టా కద్రూ విప్రాన్నిరీక్ష్య చ॥ ॥27॥

తతః కద్రూర్ఋషీనక్ష్ణా ప్రాహసత్తే చ చుఃక్షుభుః,
యేనాక్ష్ణా హసితా పాపే భజ్యతాం తేఽక్షి పాపవత్‌॥ ॥28॥

కాణా భవత్తతః కద్రూః సర్పమాతేతి యోచ్యతే,
తతః ప్రసాదయామాస కశ్యపో భగవాన్‌ ఋషీన్‌॥ ॥29॥

తా॥ సంతసించిన ప్రజాపతియైన కశ్యపుడు ఆ భార్యలిరువురకు సీమన్తోన్నయన మనెడి సంస్కారమును గావించెను. విధివిధానమున బ్రాహ్మణులను పూజించెను (26). అనంతరము బ్రాహ్మణులు కశ్యపుని మందిరమున భోజనము చేసిన వారగుచుండగ అప్పుడు భర్తృ సమీపమున కూర్చున్న కద్రువ బ్రాహ్మణులను పరిశీలనగా చూచి (27) అటుపైన కన్నులతో విప్రులను పరిహసించెను. ఆ విప్రులును మిక్కిలి కలతచెందిరి. మరియు ఇట్లు ఆమెను శపించిరి "ఓ పాపురాలా! ఏ కన్నులతో మమ్ము పరిహసించితివో ఆ కన్ను చితికిపోవుగాక'యని (28). అప్పుడు కద్రువ గ్రుడ్డిదయ్యెను. ఆమెయే సర్పముల తల్లియని చెప్పబడెడిది. అప్పుడు పూజ్యుడైన కశ్యపుడు ఋషులను అనుగ్రహింపవేడుకొనెను (29).

మూ॥ తతః ప్రసన్నాస్తే ప్రోచు ర్గౌతమీ సరితాం వరా,
అపరాధ సహస్యేభ్యో రక్షిష్యతి చ సేవనాత్‌॥ ॥30॥

భార్యాన్విత స్తథా చక్రే కశ్యపో ముని సత్తమః,
తతఃప్రభృతి తత్తీర్థ ముభయోః సఙ్గమం విదుః,
సర్వపాప ప్రశమనం సర్వక్రతు ఫలప్రదమ్‌॥ ॥31॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయం భ్వృషి సంవాదే
కద్రూ సుపర్ణా సఙ్గమ తీర్థవర్ణంనామ శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకత్రింశోఽధ్యాయః॥

తా॥ అనంతరము ప్రసన్నులైన విప్రులిట్లనిరి – సరిద్వరయైన గౌతమీ తనను సేవించువారి వేలకొలది అపరాధములను కూడ మన్నించి రక్షించగలదు (30) అని. అప్పుడు ముని సత్తముడైన కశ్యపుడు ఆ విప్రులు చెప్పినట్లే భార్యాన్వితుడై ఆచరించెను. నిష్పాపులైన భార్యలతో సుఖించెను. అప్పటి నుండి ఆ తీర్థము వినతా-కద్రు వలసంగమ తీర్థమని చెప్పబడెను. అది సర్వపాప ప్రణాశకము, సర్వక్రతు ఫలప్రదమునై విలసిల్లెను (1).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ ఋషి సంవాదమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
ఆంధ్రానువాదమున కద్రూ-సుపర్ణా సంగమ తీర్థవర్ణనమనెడు నూరవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది ఒకటవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకాధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్వాత్రింశోఽధ్యాయః

32. సరస్వతీ సఙ్గమ-పురూరవ-సబ్రహ్మతీర్థ-సిద్ధేశ్వర వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పురూరవ సమాఖ్యాతం తీర్థం వేదవిదో విదుః,
స్మరణాదేవ పాపానాం నాశనం కిన్తు దర్శనాత్॥ ॥1॥

పురూరవా బ్రహ్మసదః ప్రాప్య తత్ర సరస్వతీమ్,
యదృచ్ఛయా దేవనదీం హసన్తీం బ్రహ్మణోఽన్తికే,
తాం దృష్ట్వా రూపసంపన్నా మూర్వశీం ప్రాహ భూపతిః॥ ॥2॥

తా॥ వేదవేత్తలు పురూరవ తీర్థమనెడు తీర్థము నెరుంగెదరు. దానిని స్మరించినంతనే పాపనాశనము కలగుననగా దర్శనము వలన కలుగు పుణ్యము గూర్చి చెప్పనేల? (1) పూర్వమొకప్పుడు పురూరవుడు బ్రహ్మ నివాసమునకు వెళ్లి అచ్చట యదృచ్ఛగా బ్రహ్మసమీపమున నవ్వుచున్న దేవనదియైన సరస్వతిని చూచెను. అట్లు నవ్వుచున్న అమెను చూచి ఆ భూపతి రూపవతియైన ఊర్వశి నిట్లడిగెను (2) -

రాజోవాచ :-

మూ॥ కేయం రూపవతీ సాధ్వీ స్థితేయం బ్రహ్మణోఽన్తికే,
సర్వాసా ముత్తమా యోషి ద్దీపయన్తీ సభామిమామ్॥ ॥3॥

తా॥ "బ్రహ్మ సమీపమున నున్న రూపవతియైన ఈ సాధ్వి ఎవరు? స్త్రీలందరిలో ఉత్తమురాలైన ఈ కాంత ఈ సభాస్థలిని ప్రకాశింపచేయుచున్నది" అని పురూరవ భూపతి ఊర్వశిని ప్రశ్నించెను (3).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఊర్వశీ ప్రాహ రాజాన మియం దేవనదీ శుభా,
సరస్వతీ బ్రహ్మసుతా నిత్య మేతి చ యాతి చ,
తచ్ఛ్రుత్వా విస్మితా రాజా అనయేమాం మమాన్తికమ్॥ ॥4॥

ఊర్వశీ పునరప్యాహ రాజానం భూరిదక్షిణమ్॥ ॥5॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను - 'ఈమె శుభమైన సరస్వతియనెడు బ్రహ్మపుత్రికా, నిత్యమిచ్చటకు వచ్చుపోవుచుండును' అని ఊర్వశీ రాజుతో చెప్పెను. అది విని ఆశ్చర్యపడిన రాజు "ఈమెను నావద్దకు తెమ్ము" అని అనెను. అప్పుడు భూరి దక్షిణ నొసగెడు రాజుతో ఊర్వశి మరల నిట్లుచెప్పెను (4, 5) -

ఊర్వశ్యువాచ :-

మూ॥ ఆనీయతే మహారాజ తస్యాః సర్వం నివేద్య చ॥

తా॥ "ఓ మహారాజ! ఆమెకు సర్వము తెలిపి ఆమెను తీసుకొనివత్తును" అని ఊర్వశి చెప్పెను (6).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతస్తాం ప్రాహిణోత్తత్ర రాజా ప్రీత్యా తదోర్వశీమ్,
సా గత్వా రాజవచనం న్యవేదయ దతోర్వశీ॥ ॥7॥

సరస్వత్యపి తన్మేనే ఊర్వశ్యా యన్ని వేదితమ్,
సా తథేతి ప్రతిజ్ఞాయ ప్రాయాద్యత్ర పురూరవాః॥ ॥8॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - అనంతర మా పురూరవుడు సంతోషముతో అప్పుడా ఊర్వశిని సరస్వతి కడకు పంపించెను. ఆ ఊర్వశియు అచ్చటికి వెళ్లి రాజుగారి వచనమును ఆ సరస్వతికి తెల్యజేసెను (7). ఊర్వశి తెలిపిన విషయమును సరస్వతియు విని ఇష్టపడి 'సరే అట్లే చేతును' అని చెప్పి పురూరవుని చెంతకు వెళ్లెను (8).

మూ॥ సరస్వత్యా స్తత స్తీరే స రేమే బహులా స్సమాః,
సరస్వానభవ త్పుత్రో యస్య పుత్రో బృహద్రథః॥ ॥9॥

తాం గచ్ఛన్తీం నృపగృహం నిత్యమేవ సరస్వతీమ్,
సరస్వన్తం తతో లక్ష్మ జ్ఞాత్వాఽన్యేషు తథా కృతమ్॥ ॥10॥

తస్యై దదా వహం శాపం భూయా ఇతి మహానదీ,
మచ్ఛాపభీతా వాగీశా ప్రాగాద్దేవీం చ గౌతమమీమ్॥ ॥11॥

తా॥ అనంతరము పురూరవుడు సరస్వతీ నదీ తీరమున ఆమెతో అనేక సంవత్సరములు సుఖించెను. వారికి సరస్వతుడను పుత్రుడు కలిగెను. అతని కుమారుడు బృహద్రథుడు (9). ఇట్లు నిత్యము ఆ రాచగృహమునకు వెడలుచున్న సరస్వతిని చూచితిని, అట్లే సరస్వతుని చూచి, అతని పోలికలను చూచి, ఇతరులు చెప్పిన విషయములను విని అతడు సరస్వతీ పుత్రుడని యెరిగితిని (10). అనంతరము 'నీవు మహానదివి అగుదువుగాక'యని నేను సరస్వతికి శాపము నిచ్చితిని. నా శాపభీతురాలైన సరస్వతి దేవియైన గౌతమిని చేరబోయెను (11)

మూ॥ కమణ్డలు భవాం పూతాం మాతరం లోకపావనీమ్,
తాపత్రయో పశమనీ మైహికాముష్మికప్రదామ్॥ ॥12॥

సా గత్వా గౌతమీం దేవీం ప్రాహ మచ్ఛాప మాదితః,
గఙ్గాపి మామువాచేదం విశాపం కర్తుమర్హసి॥ ॥13॥

న యుక్తం యత్సరస్వత్యాః శాపం త్వం దత్తవానసి,
స్త్రీణామేష స్వభావో వై పుంస్కామా యోషితో యతః॥ ॥14॥

తా॥ కమండలు సంభూతయు, పవిత్రమైనదియు, లోకపావనకరియైన మాతయు, తాపత్రయమును ఉన్మూలింపచేయునదియు, ఐహిక ఆముష్మిక ఫలముల నిచ్చునదియు నగు దేవియైన గౌతమీనదిని చేరి ఆ సరస్వతి నా శాపమును గూర్చి మొదటి నుండి అంతయు తెల్పెను. అది విని గంగయు "ఈమెను శాపరహితురాలినిగా నీవు చేయతదుగుదు"ని నన్ను గూర్చి పలికెను (12, 13). "నీవు సరస్వతికి శాపమిచ్చితివి. అది నీకు

తగదు. స్త్రీల స్వభావ మట్టిదేకదా. ఎందులకనగా కాంతలు పురుషులను కామించువారుగదా" అని(14).

మూ॥ స్వభావ చపలాబ్రహ్మ న్యోషిత స్సకలా అపి,
త్వం కథం తు న జానీషే జగత్రస్ష్టాఽమ్బుజాసన॥ ॥15॥

విడమ్బయతి కిం వా న కామో వాపి స్వభావతః,
తతో విశాప మవదం దృశ్యాపి స్యా త్సరస్వతీ॥ ॥16॥

తస్మాచ్ఛాపాన్నదీ మర్త్యే దృశ్యాఽదృశ్యా సరస్వతీ॥

తా॥ ఇంకను, "ఓ బ్రహ్మా! స్త్రీలందరును చపల స్వభావులు. ఓయీ అమ్బుజాసనా! జగత్రస్ష్టవు. నీవేల యెరుంగవు (15). మన్మథుడు స్వభావసిద్ధముగనే ఎవరినైనను తన వలలో వేసుకొనునుగదా. ఇక స్త్రీల విషయమున చెప్పనగునా?" అని గంగ చెప్పగా అప్పుడు సరస్వతికిచ్చిన శాపమునుపసంహరించితిని. "సరస్వతి దృశ్యము అగుగాక"యని. అందువలన మర్త్యలోకమున సరస్వతీనది దృశ్యా అదృశ్యముగ నుండును (16 & $^1/_2$).

మూ॥ యత్రైషా సఙ్గతా దేవీ గఙ్గాయాం శాపవిహ్వలా॥ ॥17॥

తత్ర ప్రాయా న్నృపవరో ధార్మికః సః పురూరవః,
తపస్తప్త్వా సమారాధ్య దేవం సిద్ధేశ్వరం హరమ్॥ ॥18॥

సర్వాన్కామా నవాప్యాథ గఙ్గాయాశ్చ ప్రసాదతః,
తతః ప్రభృతి తత్తీర్థం పురూరవసముచ్యతే॥ ॥19॥

తా॥ శాపవిహ్వలయైన ఈ సరస్వతి ఎచ్చటనైతే గంగానదితో కూడినదో, ధార్మికుడు, నృపశ్రేష్ఠుడును ఐన ఆ పురూరవుడు అక్కడకు వెళ్లి, తపస్సు చేసి, సిద్ధేశ్వరుడైన దేవుడగు హరుని బాగుగ ఆరాధించి గఙ్గాదేవి అనుగ్రహముతోను శంకరుని కరుణతోను సకల కామములను పొందెను. అప్పటి నుండి ఆ తీర్థము పురూరవ తీర్థమని గణుతికెక్కినది(17-19).

మూ॥ సరస్వతీ సఙ్గమం చ బ్రహ్మతీర్థం తదుచ్యతే,
సిద్ధేశ్వరో యత్ర దేవః సర్వకామప్రదం తు తత్॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమహాత్మ్యే
సరస్వతీ సఙ్గమ-పురూరవస-బ్రహ్మతీర్థ-సిద్ధేశ్వర వర్ణనం నామ ఏకాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్వాత్రింశోఽధ్యాయః॥

తా॥ మరియు అది సరస్వతీ సంగమమని, బ్రహ్మతీర్థమనియు చెప్పబడుచున్నది. సిద్ధేశ్వరుడు వెలసిన ఆ తీర్థము మానవులు సమస్త కామములను నెరవేర్చునదిగా విలసిల్లుచున్నది. నేడు సరస్వతీ సంగమతీర్థంగా చెప్పబడుచున్న కాళేశ్వర తీర్థమని భావించవచ్చును.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
సరస్వతీ సంగమము, పురూరవసము, బ్రహ్మతీర్థము, అను తీర్థముల వర్ణనము

మరియు సిద్ధేశ్వర వర్ణనము అను నూట ఒకటవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది రెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వ్యధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రయస్త్రింశోఽధ్యాయః

33. పఞ్చతీర్థ మహాత్మ్య వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సావిత్రీ చైవ గాయత్రీ శ్రద్ధా మేధా సరస్వతీ,
ఏతాని పఞ్చతీర్థాని పుణ్యాని మునయో విదుఃఽ॥ ॥1॥

తత్ర స్నాత్వా తు పీత్వా తు ముచ్యతే సర్వకల్మషాత్,

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సావిత్రీ, గాయత్రీ, శ్రద్ధా, మేధా, సరస్వతీ యను నీ యైదు తీర్థములు పుణ్యమైనవిగా మునులెరింగెదరు (1). వాని యందు స్నానము చేసియు, వానిజలమును పానము చేసియు సకల కల్మషముల నుండి (పాపముల నుండి) మానవుడు ముక్తుడగును.

మూ॥ సావిత్రీ చైవ గాయత్రీ శ్రద్ధా మేధా సరస్వతీ॥ ॥2॥

ఏతా[1]మమ సుతా జ్యేష్ఠా ధర్మసంస్థాన హేతవఃఽ,
సర్వాసా ముత్తమాం కాంచి న్నిర్మమే లోకసున్దరీమ్॥ ॥3॥

తాం దృష్ట్వా వికృతా బుద్ధి ర్మమాఽఽసీన్మునిసత్తమ,
గృహ్యమాణా మయా బాలా సా మాం దృష్ట్వా పలాయితా॥ ॥4॥

తా॥ సావిత్రీ మరియు గాయత్రీ, శ్రద్ధా, మేధా, సరస్వతి యను నీ ఐదుగురు నా పుత్రికలు. తొలి చూలు సంతానము. వీరు ధర్మస్థితి హేతువులు. ఓ మునిశ్రేష్ఠా! అందరిలోను ఉత్తమమైన లోకసుందరియైన ఒకానొక స్త్రీని నేను సృష్టించితిని (2, 3). ఆమెను చూచి నా మనస్సు చలించినది. నేను పట్టుకొనబోగా ఆ బాల నన్ను చూచి పరుగెత్తినది (4).

మూ॥ మృగీ భూతా తు సా బాలా మృగోఽహ మభవం తదా,
మృగ వ్యాధోఽ భవ చ్ఛమ్భు ర్ధర్మసంరక్షణాయ చ॥ ॥5॥

తా మద్భీతా పఞ్చసుతా గఙ్గామీయుర్మహా నదీమ్,
తతో మహేశ్వరః ప్రాయాద్ధర్మ సంరక్షణాయ సఃఽ॥ ॥6॥

ధనుర్గృహీత్వా సశర మీశోఽపి మృగరూపిణమ్,
మామువాచ వధిష్యే త్వాం మృగవ్యాధ స్తదా హరః॥ ॥7॥

తా॥ ఆ బాలిక మృగీ రూపము దాల్చినది కాగా అప్పుడు నేనును మృగమునైతిని. ఆ సమయమున శంకరుడు ధర్మసంరక్షణకై మృగవ్యాధుడు (మృగములను వేటాడు బోయ) అయ్యెను (5). నాకు భయపడి ఆ నా ఐదుగురు పుత్రికలు మహానదియైన గంగను చేరిరి. అప్పుడు ఆ మహేశ్వరుడు ధర్మసంరక్షణకు బయలుదేరెను (6). ఈశుడును ధనుర్బాణములను గ్రహించి మృగరూపమున నున్న నన్ను గూర్చి మృగవ్యాధుడగు హరుడు "నిన్ను వధించెదను" అని చెప్పెను (7).

మూ॥ తత్కర్మణో నివృత్తోఽహం ప్రాదాం కన్యా వివస్వతే,
సావిత్ర్యాద్యాః పఞ్చసుతా నదీ రూపేణ సఙ్గతాః॥ (8)

తా ఆగతాః పునశ్చాఽపి స్వర్గం లోకం మమాన్తికమ్,
యత్ర తాః సఙ్గతా దేవ్యా పఞ్చతీర్థాని నారద॥ (9)

సఙ్గతాని చ పుణ్యాని పఞ్చ నద్యః సరస్వతీ,
తేషు స్నానం తథా దానం యత్కించి త్కురుతే నరః॥ (10)

సర్వకామప్రదం తస్మా న్నైష్కర్మ్యాన్ముక్తిదం స్మృతమ్,

తా॥ శివుని హెచ్చరికచే ఆ పని నుండి విరమించుకొన్న నేను ఆ కన్యను వివస్వతున కొసంగితిని. నదీ రూపముగ గంగాసంగమము గావించిన సావిత్రీ మొదలైన నా ఐదుగురు పుత్రికలును మరల స్వర్గమునకు నా చెంతకు వచ్చిరి. ఓ నారదా! ఎచ్చటనైతే వారు ఐదుగురు గంగానదిని సంగమించిరో అది పంచతీర్థములైనవి (8, 9). సరస్వతీ మొదలైన పంచపుణ్యనదులు ఎచ్చట గంగానదిలో సంగమించినవో వానియందు స్నానము మరియు దానము మానవుడే మాత్రము గావించినను అది సర్వకామప్రదము అగును. మరియు నిష్కామముచే గావించిన ముక్తి నొసంగును అని చెప్పబడినది (10 & $^1/_2$).

మూ॥ తత్రాఽభవ న్మృగవ్యాధం తీర్థం సర్వార్థదం నృణామ్, స్వర్గమోక్షఫలం చాన్య ద్బ్రహ్మ తీర్థఫలం స్మృతమ్॥ (11)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమహాత్మ్యే
పఞ్చతీర్థ మాహాత్మ్య నిరూపణం నామ ద్వ్యధికశత తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే త్రయస్త్రింశోఽధ్యాయః॥

తా॥ అట్లే అచ్చట మృగవ్యాధ తీర్థము కల్గినది. అది నరుల సర్వార్థములను ఇచ్చునదిగాను, స్వర్గమోక్షఫలములను ఒసంగునదిగాను బ్రహ్మతీర్థ ఫలమును ఒసంగునదిగాను చెప్పబడినది (11).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
పంచతీర్థ మాహాత్మ్య నిరూపణ మనబడు నూట రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది మూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్ర్యధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుస్త్రింశోఽధ్యాయః

34. శమ్యాది తీర్థవర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ శమీ తీర్థ మితి ఖ్యాతం సర్వపాపోపశాన్తిదమ్,
తస్యాఖ్యానం ప్రవక్ష్యామి శృణు యత్నేన నారద!॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సకల పాపముల నంతరింపచేయగలది శమీతీర్థమని చెప్పబడినది. దాని ఆఖ్యానమును చెప్పెదను. ఓ నారదా! శ్రద్ధగా వినుము (1).

మూ॥ ఆ సీ త్ప్రియవ్రతో నామ క్షత్రియో జయతాం వరః,
గౌతమ్యా దక్షిణే తీరే దీక్షాం చక్రే పురోధసా॥ ॥2॥

హయమేధ ఉపక్రాన్తే ఋత్విగ్భిర్ఋషిభిర్వృతే,
తస్య రాజ్యే మహా బాహో ర్వ సిష్ఠస్తు పురోహితః॥ ॥3॥

తా॥ విజయశీలుడైన ప్రియవ్రతుడను క్షత్రియుడుండెను. అతడే గౌతమీనదికి దక్షిణ తీరమున పురోహితుని ద్వారా యజ్ఞదీక్షను స్వీకరించెను (2). మహాబాహుడైన ఆ రాజుగారి పురోహితుడు వశిష్ఠుడు. ఋత్విజులు, ఋషులు చుట్టు వ్యాపించి యుండగ అశ్వమేధ యాగము ఆరంభించబడెను (3).

మూ॥ తద్యజ్ఞవాట మగమ ద్దానవోఽథ హిరణ్యకః,
తం దానవ మభిప్రేక్ష్య దేవా స్త్రిన్ద్రపురోగమాః॥ ॥4॥

భీతాః కేచిద్దివం జగ్ము ర్వహ్యవాట్భమి మావిశత్,
అశ్వత్థం విష్ణురగమత్ భానురర్కంవటం శివః॥ ॥5॥

సోమః పలాశ మగమత్ గంగామ్భో హవ్యవాహనః,
అశ్వినౌతు హయం గృహ్యో వాయసోఽభూద్యమః స్వయమ్॥ ॥6॥

ఏతస్మిన్నన్తరే తత్ర వషిష్ఠో భగవాన్ఋషిః
యష్టి మాదాయ దైతేయా న్యవేదయ దథాఽజ్ఞయా॥ ॥7॥

తా॥ అంతట దానవుడైన హిరణ్యకుడు ఆ యజ్ఞవాటికు వచ్చెను. వచ్చిన ఆ దానవుని చూచి ఇంద్రుడు మొదలైన దేవతలు భీతులై కొందరు స్వర్గమునకు పరుగెత్తిరి. అగ్నిదేవుడు శమీవృక్షమున దాగియుండెను, విష్ణువు రావిచెట్టులో ప్రవేశించెను, సూర్యుడు జిల్లెడు వృక్షమున ప్రవేశించి దాగెను, శివుడు వట (మర్రి) చెట్టులో దూరెను (4, 5). చంద్రుడు పలాశము (మోదుగు) వృక్షమున చేరెను. హవ్యవాహనుడు గంగాజలమున దాగెను. అశ్వినులు యజ్ఞాశ్వము పొందిరి. యముడు స్వయముగా వాయస (కాకి) మయ్యెను (6). అంతలో పూజ్యుడైన వసిష్ఠ మహర్షి అచ్చటకు

వచ్చెను. చేతికర్ర పుచ్చుకొన్నవాడై దైతేయులను తన ఆజ్ఞచేత ప్రవేశించకుండ నిరోధించెను (7).

మూ॥ తతః ప్రవృత్తః పునరేవ యజ్ఞో దైత్యో గతః స్వేన బలేన యుక్తః,
ఇమాని తీర్థాని తతః శుభాని దశాశ్వమేధస్య ఫలాని దద్యుః॥ ॥8॥

తా॥ అంతట దైత్యుడు తన బలములతో కూడి వెళ్లెను. యజ్ఞము మరల నిర్వహించబడెను. అందువలన ఈ తీర్థములు శుభములు దశాశ్వమేధ ఫలము నిచ్చునవయ్యెను (8).

మూ॥ ప్రథమం తు శమీతీర్థం ద్వితీయం వైష్ణవం విదుః,
ఆర్కం శైవం చ సౌమ్యం చ వాసిష్టం సర్వకామదమ్॥ ॥9॥

తా॥ వానిలో మొదటిది శమీతీర్థము, రెండవ తీర్థము వైష్ణవమందురు. అనంతరము అర్కతీర్థము, శైవతీర్థము, సోమతీర్థము, సర్వకామముల నీడేర్చగల వసిష్ఠతీర్థము ఇత్యాదులు (9).

మూ॥ దేవాశ్చ ఋషయః సర్వే నివృత్తే మఖవిస్తరే,
తుష్టాః ప్రోచు ర్వసిష్ఠం తం యజమానం ప్రియవ్రతమ్॥ ॥10॥

తాంశ్చ వృక్షాంస్తాం చ గఙ్గా ముదా యుక్తాః పునః పునః,
హయమేధస్య నిష్పత్యై ఏతే యాతా ఇతస్తతః॥ ॥11॥

హయమేధఫలం దద్యుస్తీర్థానీ త్యవదన్ సురాః,
తస్మాత్ స్నానేన దానేన తేషు తీర్థేషు నారద,
హయమేధ ఫలం పుణ్యం ప్రాప్నోతి న మృషావచః॥ ॥12॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభు ఋషి సంవాదే
తీర్థమాహాత్మ్యే శమ్యాది తీర్థవర్ణనంనామ త్ర్యధికశత తమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతుస్త్రింశోఽధ్యాయః॥

తా॥ యజ్ఞము పరిపూర్ణముకాగా దేవతలు, ఋషులు సంతసించినవారై పురోహితుడైన వసిష్ఠుని, యజమానియైన ప్రియవ్రతుని సంబోధించి ఇట్లు చెప్పిరి – ఆ వృక్షములను, ఆ గంగను సంతోషముతో మరల మరల పరికించుచు ఇవియన్నియు అశ్వమేధయాగ సంపూర్తికొరకే అచ్చటచ్చట విభిన్నరూపములలో పుట్టినవి (11). మరియు సురులిట్లు చెప్పిరి – "ఈ తీర్థములు హయమేధఫలము నిచ్చునుగాక" యని. అందువలన ఓ నారదా! ఈ తీర్థములందు స్నానము, దానము చేయుటవలన అశ్వమేధ ఫలము, పుణ్యము పొందబడును. ఈ మాట అసత్యముగాదు (12).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ–ఋషి సంవాదనమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున శమ్యాది తీర్థవర్ణన మనబడు నూట మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది నాల్గవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్

అథ చతురధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పంచత్రింశోఽధ్యాయః

35. విశ్వామిత్రాది ద్వావింశతి సహస్ర తీర్థవర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ విశ్వామిత్రం హరిశ్చన్ద్రం శునః శేఫం చ రోహితమ్,
వారుణం బ్రాహ్మమాగ్నేయమైన్ద్రవమైశ్వరమ్॥ ॥1॥

మైత్రం చ వైష్ణవం చైవ యామ్యమాశ్విన మౌశనమ్,
ఏతేషాం పుణ్యతీర్థానాం నామధేయం శృణుష్వ మే॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - విశ్వామిత్రము, హరిశ్చన్ద్రము, శునఃశేఫము మరియు రోహితము, వారుణము, బ్రాహ్మము, ఆగ్నేయము, ఐంద్రము, ఐన్దవము, ఐశ్వరము, మైత్రము, వైష్ణవము, యామ్యము, అశ్వినము, ఔషనము అను నీ పుణ్యతీర్థములకు కల్గిన ఈ నామధేయముల గూర్చి నేను వివరింతును వినుము (1, 2).

మూ॥ హరిశ్చన్ద్ర ఇతి త్వాసీద్విక్షాకుప్రభవో నృపః,
తస్య గృహే మునీ ప్రాప్తౌ నారదః పర్వతస్తథా,
కృత్వాఽఽతిథ్యం తయోః సమ్యగ్ధరిశ్చన్ద్రోఽబ్రవీదృషీ॥ ॥3॥

తా॥ ఇక్ష్వాకు వంశమున పుట్టిన హరిశ్చంద్రుడను రాజుండెను. నారదుడు, పర్వతుడు అను ఇరువురు మునులు అతని గృహమునకు వచ్చిరి. వారికి చక్కగ ఆతిథ్యమిచ్చిన హరిశ్చంద్రుడు ఆ ఋషులిరువురిని ఇట్లడిగెను(3).

హరిశ్చన్ద్ర ఉవాచ :-

మూ॥ పుత్రార్థం క్లిశ్యతే లోకః కిం పుత్రేణ భవిష్యతి?
జ్ఞానీ వాఽప్యథవాఽజ్ఞానీ ఉత్తమో మధ్యమోఽథవా;
ఏతం మే సంశయం నిత్యం బ్రూతాం ఋషివరావుభౌ॥ ॥4॥

తా॥ హరిశ్చంద్రుడిట్లడిగెను - "లోకము పుత్రులకై తపించును. పుత్రుణితో ఏమి ప్రయోజనము? జ్ఞానవంతుడు కానిమ్ము, అజ్ఞాని కానిమ్ము, ఉత్తమ పురుషుడు కానిమ్ము, మధ్యమ పురుషుడు కానిమ్ము అందరును పుత్రుని కొరకు చిన్తింతురు. పుత్రునితో నేమి? ఈ సంశయము నిత్యము నన్ను పీడించుచున్నది. ఋషిశ్రేష్ఠులైన మీరిరువురు నా యీ సంశయమును తీర్చుడు" అని (4).

బ్రహ్మోవాచ :-

మూ॥ తావూచతుర్మహర్షిశ్చన్ద్రం పర్వతో నారదస్తథా॥ ॥5॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ పర్వత - నారదులు హరిశ్చంద్రునితో ఇట్లనిరి (5) -

నారద పర్వతా వూచతు :-

మూ॥ ఏకథా దశధా రాజ న్షతధా చ సహస్రధా,
ఉత్తరం విద్యతే సమ్యక్తథాఽప్యేత దుదీర్యతే॥ ॥6॥

నా పుత్రస్య పరో లోకో విద్యతే నృపసత్తమ,
జాతే పుత్రే పితా స్నానం యః కరోతి జనాధిప॥ ॥7॥

దశానా మశ్వమేధానామభిషేక ఫలం లభేత్,
ఆత్మప్రతిష్ఠా పుత్రాత్ స్యా జ్జాయతే చామరోత్తమః॥ ॥8॥

అమృతేనామరా దేవాః పుత్రేణ బ్రాహ్మణాదయః,
త్రి ఋణాన్ మోచయేత్ పుత్రః పితరం చ పితామహాన్॥ ॥9॥

తా॥ ఓ రాజా! ఈ మీ ప్రశ్నకు ఒకవిధముగా, పది విధాలుగా, వంద విధములుగా, వేయి విధములుగా చక్కటి సమాధానమున్నది. ఐనను ఇట్లు చెప్పుచున్నాను (6). ఓ రాజశ్రేష్ఠా! పుత్రుడు లేనివానికి మోక్షము లేనేలేదు. పుత్రుడు కలుగగా స్నానమాచరించిన తండ్రికి దశ అశ్వమేధములు చేసి అవభృతస్నానము చేసిన ఫలము లభించును. పుత్రజన్మ వలన ఆత్మప్రతిష్ఠ కలుగును. మరియు అతడు అమరోత్తముడగును (7, 8). అమృతముచేత దేవతలు అమరులగుదురు. పుత్రునిచే బ్రాహ్మణులు అమరులగుచున్నారు. పుత్రుడు దేవ-ఋషి-పితృ ఋణములను తీర్చును. పితృ-పితామహులను తరింపచేయును (9).

మూ॥ కింతు మూలం కిము జలం కింతు శ్మశ్రూణి కిం తమః,
వినా పుత్రేణ రాజేన్ద్ర స్వర్గో ముక్తిః సుతాత్స్మృతాః॥ ॥10॥

తా॥ పుత్రుడు లేకుండగ మూలము (వేదాధ్యయనము)తో ఏమి లాభము? స్నానతర్పణము లెందులకు, శ్మశ్రువులు (మీసము, గడ్డముల)తో నేమి ఫలము? తపస్సుతో ఏమి లాభము? ఓ రాజేన్ద్ర! స్వర్గప్రాప్తి, మోక్షము పుత్రుని వలననే సిద్ధించును (10).

మూ॥ పుత్ర ఏవ పరో లోకో ధర్మః కామోఽర్థ ఏవ చ,
పుత్రో ముక్తిః పరం జ్యోతిస్తారక స్సర్వదేహినామ్॥ ॥11॥

వినా పుత్రేణ రాజేన్ద్ర స్వర్గమోక్షౌ సుదుర్లభౌ,
పుత్ర ఏవ పరోలోకే ధర్మకామార్థసిద్ధయే॥ ॥12॥

వినా పుత్రేణ యద్దత్తం వినా పుత్రేణ యద్ధుతమ్,
వినా పుత్రేణ యజన్మ వ్యర్థం తదవభాతి మే॥ ॥13॥

తస్మాత్పుత్రసమం కించి త్కామ్యం నాస్తి జగత్త్రయే,
తచ్ఛ్రుత్వా విస్మయవాం స్తావువాచ నృపః పునః॥ ॥14॥

తా॥ పుత్రుడే మోక్షము, ధర్మార్థ కామములు పుత్రుడే. పుత్రుడే పరలోకము, పుత్రుడే పరంజ్యోతి, సర్వప్రాణులను తరింపచేయువాడు పుత్రుడే (11). ఓ రాజేన్ద్రా! పుత్రుడు లేనిదే స్వర్గము, మోక్షము పొందుట మిగుల దుర్లభము. లోకమున పుత్రుడే ధర్మార్థసిద్ధికి మూలము. శ్రేష్ఠుడు (12). పుత్రుడు లేనిదే చేసిన దానము,

కావించిన యజ్ఞయాగాదికములు వ్యర్థములు. పుత్రుడు లేని జన్మమే వ్యర్థమని నాకు తోచుచున్నది (13). కావున ముల్లోకములలో పుత్రసమానమైన కామ్యము లేదియును లేదు. అని నారద పర్వతులు చెప్పగ హరిశ్చంద్రుడు ఆశ్చర్యమును పొందినవాడై మరల వారితో నిట్లనెను (14).

హరిశ్చన్ద్ర ఉవాచ :-

మూ॥ కథం మే స్యా త్సుతో బ్రూతాం యత్ర క్వాపి యథాతథమ్,
యేన కేనా ప్యుపాయేన కృత్వా కించిత్తు పౌరుషమ్,
మన్త్రేణ యాగదానాభ్యాం ఉత్పాద్యోమే సుతోమయా॥ ॥15॥

తా॥ నాకు కుమారుడెట్లు కలుగును? దీనికి ఉపాయమును చెప్పుము. ఎక్కడికైనను వెళ్లిగాని, ఏదోవిధముగ, ఏ ఉపాయముచేతనైనను, పురుషకారము నుపయోగించియైనను, మన్త్రముచేత గాని, యాగముచేత గాని, దానముచేత గాని నాకు పుత్రుడు కలుగవలెను. ఎట్లో చెప్పుడు అని హరిశ్చంద్రుడడిగెను (15).

బ్రహ్మోవాచ :-

మూ॥ తావూచతు ర్నృపశ్రేష్ఠం హరిశ్చన్ద్రం సుతార్థినమ్,
ధ్యాత్వాక్షణం తథా సమ్యక్ గౌతమీం యాహి మానద॥ ॥16॥

తత్రాపాంపతి రుత్కృష్టం దదాతి మనసేప్సితమ్,
వరుణ స్సర్వ దాతా వై మునిభిః పరికీర్తితః॥ ॥17॥

స తు పీత్ర శ్శనైః కాలే తవ పుత్రం ప్రదాస్యతి,
ఏత చ్ఛ్రుత్వా నృపశ్రేష్ఠో మునివాక్యం తథాఽకరోత్॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - సుతులను కోరెడు నృపశ్రేష్ఠుడగు హరిశ్చంద్రుని గూర్చి క్షణకాలము ధ్యానము చేసి ఆ నారదపర్వతులనెడు మునులు ఇట్లు చెప్పిరి - "ఓ మానదా! శ్రద్ధతో గౌతమీనదికి వెళ్లుము. అక్కడ అపాంపతి వరుణుడు నీవు హృదయపూర్వకముగ కోరిన కోర్కెను నెరవేర్చగలడు. ఆ వరుణుడు సర్వదాతయని మునులచే కీర్తించబడినాడు గదా" (16, 17). "ఆయన మెల్లగా ప్రసన్నుడై సమయమున నీకు పుత్రుని ఒసంగగలడు" అని చెప్పిరి. ఈ మాటలు విని ఆ హరిశ్చంద్రుడు మునులు చెప్పినట్లు చేసెను (18).

మూ॥ తోషయామాస వరుణం గౌతమీ తీరమాశ్రితః,
తతశ్చ తుష్టో వరుణో హరిశ్చన్ద్రమువాచ హ॥ ॥19॥

తా॥ హరిశ్చంద్రుడు గౌతమీ తీరమునకు చేరి వరుణుని సంతోషింపచేసెను. అప్పుడా వరుణుడు తుష్టుడై ఆ హరిశ్చంద్రునితో నిట్లనెను (19) -

వరుణ ఉవాచ :-

మూ॥ పుత్రం దాస్యామి తే రాజం ల్లోకత్రయ విభూషణమ్,
యది యక్ష్యసి తేనైవ తవ పుత్రో భవేద్ధ్రువమ్॥ ॥20॥

తా॥ వరుణుడిట్లు చెప్పెను - "ఓ రాజా! నీకు లోకత్రయాలంకారుడైన పుత్రుని నిచ్చెదను. నీవు ఆ పుత్రుని తోడనే

యజ్ఞము చేసినచో నీకు తప్పక పుత్రుడు కల్గును" అని (20).

బ్రహ్మోవాచ :-

మూ॥ హరిశ్చంద్రోఽపి వరుణం యక్ష్యే తేనే త్యవోచత,
తతో గత్వా హరిశ్చన్ద్ర శ్చరుం కృత్వాతు వారుణమ్॥ ॥21॥

భార్యాయై నృపతిః ప్రదాత్తతో జాతః సుతోనృపాత్,
జాతే పుత్రే అపామీశః ప్రోవాచ వదతాం వరః॥ ॥22॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - హరిశ్చంద్రుడును "అతనితోడనే యాగము చేసెదెను" అని వరుణునితో అనెను. అనంతరము వెళ్లి హరిశ్చంద్రుడు వరుణ సంబంధమైన చరుద్రవ్యమును సిద్ధము చేసి రాజు దానిని భార్యకొసంగెను. దానిచే రాజువలన సుతుడు జన్మించెను. సుతుడు పుట్టగా వాగ్మియైన అపాంపతి హరిశ్చంద్రునితో ఇట్లనెను(21,22)

వరుణ ఉవాచ :-

మూ॥ అద్యైవ పుత్రో యష్టవ్యః స్మరసే వచనం పురా॥ ॥23॥

తా॥ పూర్వము నీవొసంగిన మాటను స్మరించెదవా? నేడే నీ పుత్రుని ద్వారా యాగము చేయుము అని వరుణుడనెను(23).

బ్రహ్మోవాచ :-

మూ॥ హరిశ్చంద్రోఽపి వరుణం ప్రోవాచేదం క్రమాగతమ్॥ ॥24॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - హరిశ్చంద్రుడును క్రమముగ వరుణునితో ఇట్లు చెప్పెను (24).

హరిశ్చన్ద్ర ఉవాచ :-

మూ॥ నిర్దశోఽమేధ్యతాం యాతి పశు ర్యక్ష్యే తతో హ్యహమ్॥ ॥25॥

తా॥ దంతములు రాని పశువు (యజ్ఞపశువు) యజ్ఞమునకు యోగ్యగాదు. దంతములు కలిగిన తర్వాత యాగము చేతును అని హరిశ్చంద్రుడనెను.

మూ॥ తచ్ఛ్రుత్వా వచనం రాజ్ఞో వరుణోఽగాత్స్వ మాలయమ్,
నిర్దశే పున రభ్యేత్య యజస్వే త్యాహ తం నృపమ్॥ ॥26॥

రాజాపి వరుణం ప్రాహ నిర్దన్తో నిష్ఫలః పశుః,
పశోర్దన్తేషు జాతేషు ఏహి గచ్ఛాధునా పృతే॥ ॥27॥

తా॥ హరిశ్చంద్రుని ఆ మాటలు విని వరుణుడు తన నిలయమునకు వెళ్లెను. పండ్లు వచ్చినంతనే మరల వచ్చి "యాగము చేయుమ"ని రాజుతో అనెను (26). హరిశ్చంద్రుడును మరుణునితో ఇట్లనెను - "ఇప్పుడున్న పండ్లు పూర్తిగా రావలెను. దంతములు లేని పశువు యజ్ఞమునకు నిష్ఫలము. ఓ జలపతీ! యజ్ఞపశువునకు దంతములు పూర్తిగ వచ్చినంతట రమ్ము, ఇప్పుడు వెళ్లుము" అని (27).

మూ॥ తచ్ఛ్రుత్వా రాజ వచనం పునః ప్రాయా దపాం పతిః,

జాతేషు చైవ దన్తేషు సప్త వర్షేసు నారద॥ ॥28॥

పునరప్యాహ రాజానం యజస్వేతి తతోబ్రవీత్,
రాజాపి వరుణం ప్రాహ పత్న్యన్తీమే అపాం పతే॥ ॥29॥

సంపత్స్యన్తి తథా చాన్యే తతో యక్ష్యే ప్రజాధునా,
యజస్వేతి నృపం ప్రాహ రాజాప్రాహ త్వపాం పతిమ్॥ ॥30॥

తా॥ రాజుయొక్క ఆ మాటలు విని వరుణుడు మరల వెళ్లెను. దంతములు మరల పూర్తిగా వచ్చిన తదుపరి బాలునికి ఏడు సంవత్సరములు రాగా అపాంపతి మరల వచ్చి ఓ నారదా! "యాగము చేయుమ'ని రాజుతో చెప్పెను. అప్పుడు రాజుకూడ - ఓ వరుణా! ఈ దన్తములు రాలిపోవునవి. మరల పండ్లు వచ్చును. అప్పుడు యాగము చేసెదెను. ఇప్పుడు వెళ్లుము" అని వరుణునితో పలికెను. వరుణుడు మరల వెళ్లెను. నారదా! మరల దంతములు రాగా వరుణుడు వచ్చి "యాగము చేయుమ"ని రాజుతో చెప్పెను రాజుకూడా జలపతితో ఇట్లనెను (28 - 30) -

రాజోవాచ :-

మూ॥ యదాతు క్షత్రియో యజ్ఞే పశుర్భవతి వారిప,
ధనుర్వేదం యదావేత్తి తదా స్యాత్పశురత్తమః॥ ॥31॥

తా॥ రాజిట్లు చెప్పెను - "ఓ వరుణా! క్షత్రియుడు యజ్ఞపశువు ఐనప్పుడు ధనుర్వేదమును నేర్చినవాడైనచో ఉత్తమ పశువగును" అని (31).

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా రాజవచనం వరుణోఽగాత్స్వమాలయమ్,
యదాస్త్రేషు చ శస్త్రేషు సమర్థోఽభూత్స రోహితః॥ ॥32॥

సర్వదేవేషు శాస్త్రేషు వేత్తాభూఽత్స త్వరిందమః,
యువరాజ్య మనుప్రాప్తే రోహితే షోడశాబ్దికే॥ ॥33॥

ప్రీతిమాన గమత్తత్ర యత్ర రాజా స రోహితః,
ఆగత్య వరుణః ప్రాహ యజస్వాద్య సుతం స్వకమ్॥ ॥34॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - రాజగు హరిశ్చంద్రుని మాటలు విని వరుణుడు మరల తన నివాసమునకు వెళ్లెను. ఆ రాజపుత్రుడగు రోహితుడు అస్త్రశస్త్ర విద్యలలో నిపుణుడయ్యెను. శత్రునాశన సమర్థుడాయెను. అట్లే వేద-శాస్త్రములలోను నైపుణ్యముకలవాడయ్యెను. పదునారు సంవత్సరముల ప్రాయముకల ఆ రోహితుడు యువరాజ్య పదవిని అలంకరించెను (32, 33). అప్పుడు సంతోషము కలవాడగుచు వరుణుడు రోహితునితో కూడియున్న రాజు చెంతకు వచ్చి "ఇప్పుడు నీ జ్యేష్ఠ పుత్రుని యాగము చేయుమ"ని చెప్పెను (34).

మూ॥ ఓ మిత్యుక్త్వా నృపనర ఋత్విజః ప్రాహ భూపతిః,
రోహితం చ సుతం జ్యేష్ఠం శృణ్వతో వరుణస్యచ॥ ॥35॥

తా॥ రాజశ్రేష్ఠుడైన హరిశ్చంద్రుడు 'సరే'నని చెప్పి వరుణుడు వినుచుండగ జ్యేష్ఠపుత్రుడైన రోహితునితో నిట్లనెను(35).

హరిశ్చన్ద్ర ఉవాచ :-

మూ॥ ఏహి పుత్ర మహావీర యక్ష్యేత్వా వరుణాయ హి॥ ॥36॥

తా॥ "ఓ పుత్ర! రమ్ము. ఓ మహావీర! నిన్ను వరుణునికై యాగమును చేసెదను" అని (36).

బ్రహ్మోవాచ :-

మూ॥ కిమేత దిత్యథోవాచ రోహితః పితరం ప్రతి,
పితాపి యద్యథా వృత్త మాచచక్షే సవిస్తరమ్,
రోహితః పితరం ప్రాహ శ్రుత్వాతో వరుణస్యచ॥ ॥37॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను - అప్పుడు రోహితుడు ఇదియేమని తండ్రిని ప్రశ్నించెను. తండ్రియు జరిగిన వృత్తాన్తము నంతయు సవిస్తరముగ చెప్పెను. అనంతరము రోహితుడు వరుణుని ఎదుట అతడు వినుచుండగ తండ్రితో ఇట్లు పలికెను (37).

రోహిత ఉవాచ :-

మూ॥ అహం పూర్వం మహారాజ ఋత్విగ్భిః స పురోహితః,
విష్ణవే లోకనాథాయ యక్ష్యేఽహం త్వరితం శుచిః,
పశునా వరుణేనాథ తదనుజ్ఞాతు మర్హసి॥ ॥38॥

తా॥ రోహితుడిట్లనెను - "ఓ మహారాజా! ముందుగా నేను ఋత్విజులతో, పురోహితుని తోడను కూడుకొని లోకనాథుడైన విష్ణువు కొరకై శుచియై వరుణుడు పశువుగా వేగిరముగా యాగమును చేసెదెను" నాకు అనుమతించుడు అని(38).

బ్రహ్మోవాచ :-

మూ॥ రోహితస్య తు తద్వాక్యం శ్రుత్వా వారీశ్వర స్తదా,
కోపేన మహతాఽవిష్టః జలోదర మథాఽకరోత్॥ ॥39॥

హరిశ్చంద్రస్య నృపతే రోహితః స వనం య యౌ,
గృహీత్వా స ధనుర్దివ్యం రథారూఢో గతవ్యధః॥ ॥40॥

యత్ర చారాధ్య వరుణం హరిశ్చన్ద్రో జనేశ్వరః,
గఙ్గాయాం ప్రాప్తావాన్పుత్రం తత్రాగాత్సోఽపి రోహితః॥ ॥41॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - వారీశ్వరుడైన వరుణుడు రోహితుని ఆ మాటలు విని కోపమును పొందినవాడై రాజైన హరిశ్చంద్రునకు అప్పుడు జలోదర వ్యాధిని కల్గించెను. అప్పుడు రోహితుడు దివ్యమైన ధనుస్సును గ్రహించి వ్యధ తీరినవాడై రథారూడుడై వనమునకు వెళ్లెను. జనేశ్వరుడైన హరిశ్చంద్రుడు పూర్వము ఏ గంగానదిలో వరుణుని ఆరాధించి పుత్రుని పొందెనో, అచ్చటికి ఆ రోహితుడును వెళ్లెను (39-41).

మూ॥ వ్యతీ తాన్యథ వర్షాణి పంచషష్ఠే ప్రవర్తతి,
తత్ర స్థిత్వా నృపసుతః శుశ్రావ నృపతే ఋజమ్॥ ॥42॥

మయా పుత్రేణ జాతేన పితుర్వైక్లేశకారిణా,
కిం ఫలం కిమను కృత్యం స్యా దిత్యేవం పర్యచిన్తయత్॥ ॥43॥

తా॥ అచ్చటికి ఐదు సంవత్సరములు గడచి ఆరవ సంవత్సరము ప్రారంభము కాగా ఆ రాజకుమారుడు తండ్రిగారి వ్యాధిని గూర్చి వినెను. తండ్రికి క్లేశకారకుడనైన నేను పుత్రుడుగా పుట్టి ఏమి ప్రయోజనము. నేనేమి చేయుదును అని బాగా ఆలోచించె నా రోహితుడు (42, 43).

మూ॥ తస్యా స్తీరే ఋషీన్పుణ్యా న పశ్యన్నృపతేః సుతః,
గఙ్గాతీరే వర్తమాన మపశ్య ద్ఋషి సత్తమమ్॥ ॥44॥

అజీగర్తమితి ఖ్యాతం ఋషేస్తు వయసః సుతమ్,
త్రిభిః పుత్రై రనువృతం భార్యయా క్షీణవృత్తికమ్,
తం దృష్ట్వా నృపతేః పుత్రో నమస్యేదం వచోఽబ్రవీత్॥ ॥45॥

తా॥ ఆ నదీతీరమున రాకుమారుడు పుణ్యులైన ఋషులను చూచెను. మరియు గంగాతీరమున నున్న విఖ్యాతుడైనట్టి ఋషిసత్తముడైన అజీగర్తుని దర్శించుకొనెను. ఆ ఋషి వయసుడను ఋషిపుత్రుడు. క్షీణవృత్తి కలవాడగుచు ఆయన భార్యతోను ముగ్గురు పుత్రులతోను అచ్చటనుండెను. రాకుమారుడా మునివర్యుని చూచి నమస్కరించి ఇట్లు పలికెను (44, 45).

రోహిత ఉవాచ :-
మూ॥ క్షీణ వృత్తిః కృశః కస్మా ద్దుర్మనా ఇవ లక్ష్యసే॥ ॥46॥

తా॥ నీవు క్షీణవృత్తికలవాడవై కృశించి ఏల ఇట్లు వ్యగ్రమనస్కుడవై యున్నట్లగుపడుచున్నావు. అని రోహితుడతనిని ప్రశ్నించెను (46).

బ్రహ్మోవాచ :-
మూ॥ అజీగర్తోఽపి చోవాచ రోహితం నృపతేః సుతమ్॥ ॥47॥

తా॥ అజీగర్తుడును రాజపుత్రుడైన రోహితునితో ఇట్లనెను (47).

అజీగర్త ఉవాచ :-
మూ॥ వర్తనం నాస్తి దేహస్య భోక్తారో బహవశ్చ మే,
వినాన్నేన మరిష్యామో బ్రూహికం కరవామహే॥ ॥48॥

తా॥ శరీర రక్షణకు కావలసిన వర్తనము (ఆదాయము) లేదు. భుజించువారును చాలామందిమి యున్నాము. అన్నము లేక మరణింతుము. ఏమిచేయవలెనో చెప్పుము. అని అజీగర్తుడు రాజపుత్రుని అడిగెను (48).

బ్రహ్మోవాచ :-
మూ॥ తచ్ఛ్రుత్వా పునరప్యాహ నృపపుత్ర ఋషిం తదా॥ ॥49॥

తా॥ అజీగర్తుని ఆ మాటలు విని రాజపుత్రుడగు రోహితుడు అప్పుడు మరల ఆ ఋషినిట్లు ప్రశ్నించెను - అని బ్రహ్మ చెప్పెను (49).

రోహిత ఉవాచ :-

మూ॥ తవ కిం వర్తతే చిత్తే తద్ బ్రూహి వదతాం వర॥ ॥50॥

తా॥ ఓయీ శ్రేష్ఠమైన వాగ్మీ! నీ మనస్సులో ఏమున్నది. దానిని నాకు చెప్పుము. అని రోహితుడడిగెను (50).

అజీగర్త ఉవాచ :-

మూ॥ హిరణ్యం రజతం గావో ధాన్యం వస్త్రాదికం నమే,
విద్యతే నృపశార్దూల వర్తనం నాస్తి మే తతః॥ ॥51॥

సుతా మే సన్తి భార్యాచ అహం వై పంచమస్తథా,
నైతేషాం కతమస్యాపి క్రేతా-స్మేన నృపోత్తమ॥ ॥52॥

తా॥ ఓ రాజశ్రేష్ఠా! నాకు హిరణ్యము, రజతము, గోవులు, ధాన్యము వస్త్రాదికము ఏమియు లేవు. అందువలన నాకు జీవనమార్గము లేదు (51). నాకు ముగ్గురు పుత్రులు, భార్య. నేను ఐదవవాడను. ఓ నృపోత్తమా! వీరిలో ఎవరినైనను అన్నము నిచ్చి కొనువారు లేరు (52) అని అజీగర్తుడు పలికెను.

రోహిత ఉవాచ :-

మూ॥ కిం క్రీణాసి మహాబుద్ధేఽజీగర్త సత్యమేవ మే,
వద నాన్యచ్చ వక్తవ్యం విప్రావై సత్యవాదినః॥ ॥53॥

తా॥ రోహితుడిట్లు అడిగెను - ఓ అజీగర్తా! మహాబుద్ధీ! నిజమేనా నాకు అమ్మెదవా? రెండో మాట చెప్పవద్దు. విప్రులు సత్యవాదులుకదా! అని (53).

అజీగర్త ఉవాచ :-

మూ॥ త్రయాణా మపి పుత్రాణాం ఏకంవా మాం తథైవచ,
భార్యాం వాపి గృహాణేమా క్రీత్వా జీవామహేవయమ్॥ ॥54॥

తా॥ అజీగర్తుడిట్లు చెప్పెను - నా ముప్పురు పిల్లలలో ఒకనిని గాని, నన్నుగాని లేదా ఈ నా భార్యను గాని తీసుకొనుము. అమ్మి మేము జీవింతుము అని (54).

రోహిత ఉవాచ :-

మూ॥ కిం భార్యయా మహాబుద్ధే! కిం త్వయా వృద్ధ రూపిణా,
యువానం దేహి పుత్రం మే పుత్రాణాం యం త్వమిచ్ఛసి॥ ॥55॥

తా॥ రోహితుడిట్లనెను - ఓ మహాబుద్ధీ! నీ భార్యతో ఏమి పని, వృద్ధుడవైన నీతోను ఏమి ప్రయోజనము? పుత్రులలో నీవు ఎవరిని ఈయగోరుచున్నావో, అట్టి యువకుడగు పుత్రుని నాకొసగుము (55).

అజీగర్త ఉవాచ :-

మూ॥ జ్యేష్ఠ పుత్రం శునఃపుచ్ఛం నాహం క్రీణామి రోహితః,
మాతా కనీయసం చాపి న క్రీణాతి తతోఽనయోః,
మధ్యమం తు శునఃశేఫం క్రీణామి వద తద్ధనమ్॥ ॥56॥

తా॥ అజీగర్తుడిట్లనెను - జ్యేష్ఠ పుత్రుడైన శునఃపుచ్ఛని నేను అమ్మను ఓ రోహితా! తల్లి చిన్నవానిని కూడ విక్రయించదు. అందువలన మధ్యముడగు శునఃశేపుని అమ్మెదను. అతనికి ఎంత ధనమునిత్తువో చెప్పుము(56).

రోహిత ఉవాచ :-

మూ॥ వరుణాయ పశుః కల్ప్యుః పురుషోగుణవత్తరః,
యది క్రీణాసి మూల్యం త్వం వద సత్యం మహామునే॥ ॥57॥

తా॥ రోహితుడిట్లనెను - గుణవత్తరుడైన పురుషుడు వరుణునికై యజ్ఞపశువుగా కల్పించతగినవాడు. విక్రయించ కోరినచో ఓ మహామతీ! నీవు మూల్యమును చెప్పుము. నిజము (57).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా త్వజీగర్తుః పుత్రమూల్య మకల్పయత్,
గవాం సహస్రం ధాన్యానాం నిష్కాణాం చాపి వాససామ్,
రాజపుత్ర వరం దేహి దాస్యామి స్వసుతం తవ॥ ॥58॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అజీగర్తుడు 'అట్లే'నని చెప్పి పుత్రునికి వెలకట్టెను. "ఓ రాజపుత్రా! వేయి ఆవులు, వేయి నిష్కములు (నాటి రూకలు), వేయి వస్త్రములు మూల్యముగా నిమ్ము. నీకు నా పుత్రుని నిచ్చెదను" అని చెప్పెను (58).

బ్రహ్మోవాచ :

మూ॥ తథే త్యుక్త్వా రోహితోఽపి ప్రాదాత్సవసనం ధనమ్,
దత్వాజగామ పితరం ఋషి పుత్రేణ రోహితః,
పిత్రే నివేదయామాస క్రయక్రీత మృషేః సుతమ్॥ ॥59॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను - రోహితుడును 'అట్లే'నని అంగీకరించి ఆ మహర్షికి వస్త్రములను, ధనమును ఒసంగి ఋషిపుత్రునితోడ తన నగరమునకు వెడలి మూల్యము చెల్లించి కొనబడిన ఋషిపుత్రుని గూర్చి తెల్యచేసెను(59).

రోహిత ఉవాచ :

మూ॥ వరుణాయ యజస్వ త్వం పశునా త్వ మరుగ్భవ॥ ॥60॥

తా॥ రోహితుడిట్లనెను - వరుణ ప్రీతికై నీవు యాగము గావించుము. ఈ ఋషి పుత్రుడు యాగపశువగుగాక. అని తండ్రితో చెప్పెను (60).

బ్రహ్మోవాచ :

మూ॥ తథోవాచ హరిశ్చన్ద్రుః పుత్రవాక్యా దనన్తరమ్॥ ॥61॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పుత్రుని మాటలు వినిన తదుపరి హరిశ్చంద్రుడు ఇట్లు పలికెను (61) -

హరిశ్చన్ద్ర ఉవాచ :

మూ॥ బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యా రాజ్ఞాపాల్యా ఇతిశ్రుతిః,
విశేషతస్తు వర్ణానాం గురవో హి ద్విజోత్తమాః॥ ॥62॥

విష్ణోరపి హి యే పూజ్యా మాదృశాः కుత ఏవ హి,
అవజ్ఞయాపి యేషాం స్యా న్నృపాణాం స్వకులక్షయఃఽ ॥63॥

తా॥ బ్రాహ్మణ-క్షత్రియ-వైశ్యులు రాజుచే పాలించదగినవారని శ్రుతి చెప్పుచున్నది. విశేషించి వర్ణములన్నింటికి గురువులు ద్విజోత్తములు (62). వారు విష్ణువునకును పూజ్యులు కాగా మాలాంటివారికి ఏమి చెప్పుదును. తప్పక పూజింపదగినవారే యగుదురు. అట్టి ద్విజులను అవజ్ఞ చేసినను రాజులకు స్వకుల క్షయమగును (63).

మూ॥ తాన్పశూన్కృత్వా కృపణం కథం రక్షితు ముత్సహే,
అహంచ బ్రాహ్మణం కుర్యాం పశుం నైతద్ధియుజ్యతే॥ ॥64॥

వరం హి జాతు మరణం న కథం చద్ద్విజం పశుమ్,
కరోమి తస్మా త్పుత్ర త్వం బ్రాహ్మణేన సుఖం వ్రజ॥ ॥65॥

తా॥ దైన్యముగా అట్టి బ్రాహ్మణులను పశువుగా చేసి నన్ను ఏల రక్షించుకొన నిష్టపడుదును? నేను బ్రాహ్మణుని పశువుగా చేయవలెనా? ఇది తగదు (64). ఒకవేళ మరణము కల్గినను మేలే. ద్విజుని పశువుగా చేయుటయు ఏవిధముగను తగదు. నేనట్లు చేయను. కాన ఓ పుత్రా! నీవు ద్విజునితో సహితముగా సుఖముగా వెళ్లుము(65).

బ్రహ్మోవాచ :
మూ॥ ఏతస్మిన్నన్తరే తత్ర వాగువాచా శరీరిణీ॥ ॥66॥

తా॥ అంతలో అక్కడ అశరీర వాణి వినిపించెను (66).

ఆకాశ వాగువాచ :-
మూ॥ గౌతమీం గచ్ఛ రాజేన్ద్ర ఋత్విగ్భిఃసపురోహితఃఽ,
పశునా విప్రపుత్రేణ రోహితేన సుతేన చ॥ ॥67॥

త్వయాకార్యఃక్రతుశ్చైవ శునఃశేఫవధం వినా,
క్రతుఃపూర్ణో భవేత్తత్ర తస్మాద్యాహి మహామతే॥ ॥68॥

తా॥ ఆకాశవాణి యిట్లు పలికెను - ఓ రాజేంద్రా! ఋత్విజులతో పురోహితసహితముగా గౌతమీనదికి వెళ్లుము. పశువైన విప్రపుత్రునితోను పుత్రుడైన రోహితునితోడను వెళుము (67). శునఃశేఫుని వధ లేకుండగ నీవు క్రతువు చేయుము. ఓ మహామతీ! శునఃశేఫుని వధ లేకుండగనే అచ్చట క్రతువు పూర్ణమగుగాక. అందువలన ఇక వెళ్లుము (68).

బ్రహ్మోవాచ :-
మూ॥ తచ్ఛ్రుత్వా వచనం శీఘ్రం గఙ్గామగాన్నృపోత్తమఃఽ,
విశ్వామిత్రేణ ఋషిణా వసిష్ఠేన పురోధసా॥ ॥69॥

వామదేవేన ఋషిణా తథాన్యై ర్మునిభిఃసహ,
ప్రాప్య గఙ్గాం గౌతమీం తాం నరమేధాయ దీక్షితఃఽ॥ ॥70॥

వేది మణ్డప కుణ్డాది యూపపశ్యాది చాకరోత్,
కృత్వా సర్వం యథా న్యాయం తస్మిన్ యజ్ఞే ప్రవర్తతే॥ ॥71॥

శునఃశేఫం పశుం యూపే నిబధ్యాథ సమన్త్రకమ్,
వారిభిః ప్రోక్షితం దృష్ట్వా విశ్వామిత్రోఽబ్రవీదిదమ్॥ ॥72॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆకాశవాణి వాక్కును విని నృపోత్తముడైన విశ్వామిత్రుడు విశ్వామిత్ర మహర్షితో, పురోహితుడైన వసిష్ఠునితో, వామదేవర్షితో, అట్లే ఇతరములతోడను గంగానదికి వెడలెను. ఆ గంగానదికి చేరి అతడు నరమేధ యాగము చేయుటకు దీక్షబూనెను (69, 70). అచ్చట వేదికను మణ్డపమును, యజ్ఞకుండములను, యాగపశువును, యూపస్తంభమును మొదలగువానిని సిద్ధము చేసుకొనెను. ఇట్లు యథావిధి సర్వమును సిద్ధము చేసుకొని ఆ యజ్ఞము ప్రారంభించబడెను (71). అనంతరము సమంత్రకముగా శునఃశేపుని పశువుగా యుపమునకు కట్టిరి మరియు నీటితో ప్రోక్షించిరి. అది చూచి విశ్వామిత్రుడిట్లనెను (72).

విశ్వామిత్ర ఉవాచ :-

మూ॥ దేవా నృషీన్ హరిశ్చన్ద్రం రోహితం చ విశేషతః,
అనుజానన్త్విమం సర్వే శునఃశేపం ద్విజోత్తమమ్॥ ॥73॥

యేభ్యస్త్వియం హవిర్దేయో దేవేభ్యోఽయం పృథక్పృథక్,
అనుజానన్తు తే సర్వే శునఃశేఫం విశేషతః॥ ॥74॥

వసాభిర్లోమభిస్త్వగ్భిర్మాంసైః సన్మన్త్రితైర్ముఖే,
అగ్నౌ హోష్యః పశుశ్చాయం శునఃశేఫో ద్విజోత్తమః॥ ॥75॥

తా॥ విశ్వామిత్రుడిట్లనెను - దేవతలతోను, ఋషులతోను, హరిశ్చంద్రుతోను, విశేషించి రోహితునితోను నేను చెప్పుచున్నాను. ఈ ద్విజోత్తముడైన శునఃశేఫునకు అందరును అనుమతినిండు (73). యజ్ఞపశువైన ఈ శునఃశేఫుని యొక్క మన్త్రితములైన వసాలోమ-త్వక్-మాంసములచేత ఈ హవిస్సు దేవతలకు వేరువేరుగా మీచే అర్పించదగినది గదా. కాన ద్విజోత్తముడైన ఈ శునఃశేఫునకు మీరు అనుజ్ఞయొసగుడు. యజ్ఞపశువగు ద్విజోత్తముడైన ఈ శునఃశేఫుడు అగ్నియందు మీచే హవనము చేయదగినవాడు కాన అనుమతించుడు (74,75).

మూ॥ ఉపాసితాఃస్యు ర్విప్రేన్ద్రాస్తే సర్వే త్వనుమన్యమామ్,
గౌతమీం యాన్తు విప్రేన్ద్రాః స్నాత్వా దేవాన్ పృథక్ పృథక్॥ ॥76॥

మన్త్రైః స్తోత్రైః స్తువన్తస్తే ముదం యాన్తు శివే రతాః,
ఏనం రక్షన్తు మునయో దేవాశ్చ హవిషోభుజఃు॥ ॥77॥

తా॥ అట్టి శునఃశేఫునిచే విప్రేన్ద్రులు పూజించతగినవారు. నా మాట మన్నించి విప్రేంద్రులు మీరందరు గౌతమికి వెళ్లుడు. విప్రేన్ద్రులు అచ్చట స్నానమాచరించి దేవతల నొక్కొక్కరిని మంత్రములచేతను, స్తోత్రములచేతను స్తుతించువారై శివోపాసనయందు లగ్నాంతరంగులై ఆనందింతురుగాక. మునులు, హవిర్భోజులైన దేవతలు ఇతనిని రక్షింతురుగాక(76, 77).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యూచుశ్చమునయో మేనే చ నృపసత్తమః,
తతో గత్వా శునఃశేఫో గఙ్గాం త్రైలోక్యపావనీమ్॥ ॥78॥

స్నాత్వా తుష్టావ తాన్ దేవాన్ యే తత్ర హవిషోభుజః,
తతః తుష్టాః సురగణాః శునః శేఫంచ తే మునే,
అవదన్త సురాః సర్వే విశ్వామిత్రస్య శృణ్వతః॥ ॥79॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - మునులు అట్లేనని అంగీకరించిరి. హరిశ్చంద్రుడును దానికంగీకరించెను. అనంతరము శునఃశేఫుడు త్రైలోక్యపావనియైన గంగానదికి వెళ్లి (78) స్నానము చేసి ఆ యాగము హవిస్సును భుజించు దేవతలను స్తుతించెను. అప్పుడు సంతోషించిన సురగణములు అందరును ఓ నారదా! విశ్వామిత్రుడు వినుచుండ శునఃశేఫుని గూర్చి ఇట్లనిరి (79) -

సురా ఊచుః :-

మూ॥ క్రతుః పూర్ణో భవత్యేష శునఃశేఫ వధం వినా॥ ॥80॥

తా॥ "శునఃశేఫుని వద లేకుండగనే ఈ క్రతువు పూర్ణమగును" అని దేవతలు పలికిరి (80).

బ్రహ్మోవాచ :-

మూ॥ విశేషేణాథ వరుణ శ్చావదన్నృపసత్తమమ్,
తతః పూర్ణోఽభవ ద్రాజ్ఞో నృమేధో లోకవిశ్రుతః॥ ॥81॥

దేవానాంచ ప్రసాదేన మునీనాం చ ప్రసాదతః,
తీర్థస్య తు ప్రసాదేన రాజ్ఞః పూర్ణోఽభవ త్క్రతుః॥ ॥82॥

తా॥ విశేషించి వరుణుడు రాజసత్తముడైన హరిశ్చంద్రునితో ఇట్లనెను. అప్పుడు వరుణుడు రాజైన హరిశ్చంద్రుని క్రతువు నరమేధము లోకప్రసిద్ధముగా పూర్తియైనది (81). దేవతల అనుగ్రహమున, మునుల ప్రసాదమున, తీర్థముయొక్క దయతో, రాజుగారి క్రతువు పూర్ణమైనది (82).

మూ॥ విశ్వామిత్రః శునఃశేఫం పూజయామాస సంసది,
అకరోదాత్మనః పుత్రం పూజయిత్వా సురాన్తికే॥ ॥83॥

జ్యేషం చకార పుత్రాణాం ఆత్మనః స తు కౌశికః,
న మేనిరే యే చ పుత్రాః విశ్వామిత్రస్య ధీమతః॥ ॥84॥

తా॥ ఆ సభలో విశ్వామిత్రుడు శునఃశేఫుని పూజించి దేవతల ముందు అతనిని తన పుత్రునిగ గ్రహించెను (83). ఆ విశ్వామిత్రుడు శునఃశేఫుని తన పుత్రులలో జ్యేష్ఠునిగా స్వీకరించెను. బుద్ధిశాలియైన విశ్వామిత్రుని పుత్రులు తండ్రి నిర్ణయమును అంగీకరించకుండిరి (84).

మూ॥ శునఃశేపస్య చ జ్యేష్ఠం తాఞ్చశాప స కౌశికః,
జ్యేష్ఠం యే మేనిరే పుత్రాః పూజయామాస తాన్ సుతాన్॥ ॥85॥

తా॥ కౌషికుడు శునఃశేఫుని జ్యేష్ఠత్వమును అంగీకరించని పుత్రులను శపించెను. అంగీకరించిన పుత్రులను మెచ్చుకొనెను(85).

మూ॥ వరేణ మునిశార్దూల స్తదేత త్కథితం మయా,
ఏతత్సర్వం యత్రజాతం గౌతమ్యా దక్షిణే తటే॥ ॥86॥

తత్ర తీర్థాని పుణ్యాని విఖ్యాతాని సురదాభిః,
బహూని తేషాం నామాని మత్తః శృణుమహామతే॥ (87)

తా॥ మరియు కౌశికుడు వరములనిచ్చి గౌరవించెను. ఓ నారదమునీ! ఈ శునఃశేఫ వృత్తాంతము చెప్పబడినది. ఇదంతయు ఏ గౌతమీ నదియొక్క దక్షిణ తటమున జరిగినదో (86) అచ్చట దేవతల నామములతో అనేక పుణ్యతీర్థములు ప్రసిద్ధములైనవి. ఓ మహామతీ! వాని పేర్లను చెప్పెదను వినుము (87).

మూ॥ హరిశ్చన్ద్రం శునఃశేఫం విశ్వామిత్రంచరోహితమ్,
ఇత్యాద్యష్ట సహస్రాణి తీర్థా న్యథ చతుర్దశ॥ (88)

తేషు స్నానంచ దానంచ నరమేధ ఫలప్రదమ్,
ఆఖ్యాతం చాస్య మాహాత్మ్యం తీర్థస్య మునిసత్తమ॥ (89)

యఃపఠే త్పాఠయే ద్వాపి శృణుయా ద్వాపి భక్తితః,
అపుత్రః పుత్రమాప్నోతి యచ్చాన్య న్మనసః ప్రియమ్॥ (90)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే
తీర్థమాహాత్మ్యే విశ్వామిత్రాది ద్వావింశతి సహస్ర తీర్థవర్ణనంనామ చతురధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చత్రింశోఽధ్యాయః॥

తా॥ హరిశ్చంద్రము, శునఃశేఫము, విశ్వామిత్రము, రోహితము, ఇత్యాది ఎనిమిదివేల పదునాల్గు తీర్థములు వెలసినవి (88). వానిలో గావించు స్నానదానములు ఓ మునివరా! నరమేధ ఫలప్రదమని ఆ తీర్థ మాహాత్మ్యము చెప్పబడినది (89). దీనిని భక్తితో చదివినను, విన్నను, పఠింపచేసినను పుత్రులు లేనివారికి పుత్రులు కల్గుదురు లేదా వారి మనస్సులోని కోరికలు నెరవేరును (90).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషి సంవాదనమున తీర్థమాహత్మ్యమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
విశ్వామిత్రాది ఇరువదిరెండు వేల తీర్థముల వర్ణన మనెడు నూట నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది ఐదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షట్త్రింశత్తమోఽధ్యాయః

36. సోమ తీర్థవర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సోమతీర్థమితి ఖ్యాతం పితౄణాం ప్రీతివర్ధనమ్,
తత్ర వృత్తం మహాపుణ్యం శృణు యత్నేన నారద॥ ॥1॥

సోమోరాజాఽమృతమయో గన్ధర్వాణాం పురాభవత్,
నదేవానాం తదా దేవా మామభ్యేత్యేద మబ్రువన్॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సోమతీర్థమను తీర్థము పితరులకు ప్రీతిని కల్గింపచేయునదిగా ప్రసిద్ధి గాంచెను. అచ్చట జరిగిన మహాపుణ్యమైన ఆఖ్యానమును చెప్పెదను శ్రద్ధగా వినుము (1). పూర్వము అమృతమయుడైన సోముడు గంధర్వులకు రాజయ్యెను. దేవతలకు గాకుండెను (అనగా గంధర్వులకు సోముడు అమృతమయుడు లభించెను. దేవతలకు లభించకుండెనని అర్థము). అప్పుడు దేవతలు నన్ను చేరి ఇట్లు పలికిరి (2).

దేవా ఊచుః :-

మూ॥ గంధర్వై రాహృతః సోమోదేవానాం ప్రాణదః పురా,
తమధ్యాయన్ సురగణా ఋషయ స్త్వతి దుఃఖితా,
యథా స్యాత్సోమో హ్యస్మాకం తథా నీతి ర్విధీయతామ్॥ ॥3॥

తా॥ దేవతలిట్లనిరి - పూర్వము దేవతలకు ప్రాణప్రదుడైన సోముడు గంధర్వులచే అపహరించబడెను. అది తలచుకొని దేవగణము (మేము) ఋషులును మిక్కిలి దుఃఖించుచున్నాము (3).

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్రవాగ్ విబుధానాహ గన్ధర్వాః స్త్రీషుకామికాః
తేభ్యో [1]దత్త్వాథ మాం దేవాః సోమమాహర్తు మర్హథ॥ ॥4॥

వాచం ప్రత్యూచు రమారా స్త్వాం దాతుం న క్షమా వయమ్,
వినా తేనాపి న స్థాతుం శక్యం నైవ త్వయా వినా॥ ॥5॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడక్కడ సరస్వతి సురులతో నిట్లనెను. గంధర్వులు స్త్రీ కాముకులు అందువలన వారికి నన్ను ఇచ్చి దేవతలు సోముని తెచ్చుకొన తగును (4). అప్పుడు అమరులు "మేము నిన్ను ఇవ్వజాలము" అని వాణితో చెప్పిరి. మరియు మేము సోముడు లేకుండ ఉండలేము, నీవు లేకుండను మనజాలమనిరి (5).

మూ॥ పునర్వాగబ్రవీద్దేవాన్ పునరేష్యామ్యహం త్విహ,
అత్ర బుద్ధి ర్విధాతవ్యా క్రియతాం క్రతురుత్తమః॥ ॥6॥

1) త్వా తు మాం.

గౌతమ్యాః దక్షిణే తీరే భవేద్దేవాగమో యది,
మఖం తు విషయం కృత్వా ఆయాస్తు సురసత్తమాః॥ ॥7॥

గంధర్వాః స్త్రీ ప్రియా నిత్యం పణధ్వం తం మయాసహ,
తథే త్యుక్త్వా సురగణాః సరస్వత్యాః వచః స్థితా॥ ॥8॥

తా॥ మరల సరస్వతి ఇట్లనెను – "మరల నేను ఇచ్చటికి దేవతలను గూర్చి వచ్చెదను. ఈ విషయమున తెలివి ప్రదర్శించవలెను. మీరు ఒక ఉత్తమమైన క్రతువు చేయవలెను (6). గౌతమీ నదికి దక్షిణ తీరమున యజ్ఞము లక్ష్యముగ దేవార్చన జరిగినట్లైన సురసత్తములైన మీరు అచ్చటికి రండు (7). గంధర్వులు నిత్యము స్త్రీ ప్రియులు. ఆ సోమని నాతోడ పణముగ పెట్టుడు". అప్పుడు సురగణములు 'అట్లే'నని చెప్పి సరస్వతి మాటపై నిలిచిరి(8).

మూ॥ దేవదూతైః పృథగ్దేవాన్యక్ష గన్ధర్వ పన్నగాన్,
ఆహ్వానం చక్రిరే తత్ర పుణ్యేదేవగిరౌ తదా॥ ॥9॥

తతో దేవగిరి ర్నామ పర్వతస్యాభవ న్మునే,
తత్రాగమన్ సురగణా గన్ధర్వా యక్షకిన్నరాః॥ ॥10॥

దేవాః సిద్ధాశ్చ ఋషయస్తథాషౌ దేవయోనయః,
ఋషిభిర్గౌతమీ తీరే క్రియమాణే మహాధ్వరే॥ ॥11॥

తత్రదేవైః పరివృతః సహస్రాక్షోఽభ్యభాషత॥ ॥12॥

తా॥ పుణ్యమైన ఆ దేవగిరికి వారు వేరువేరుగ దేవతలను, యక్షులను, గన్ధర్వులను, పన్నగములను ఆహ్వానించిరి. ఆ గిరికి తదనంతరము దేవగిరియని పేరు కల్గెను. అచ్చటికి సురగణము గన్ధర్వులు, యక్షులు, కిన్నరులు అచ్చటికి వచ్చిరి (9, 10). దేవతలు, సిద్ధులు, ఋషులు అట్లే అష్టవిధములైన దేవజాతులు ఆ పర్వతమున ఉపస్థితులైయుండ ఆ గౌతమీ తీరమున ఋషులచే గొప్ప అధ్వరము చేయబడుచుండెను (11). అందు దేవతలచే పరివేష్టితుడైన దేవేంద్రుడు ఇట్లు మాటలాడెను (12).

ఇన్ద్ర ఉవాచ :–
మూ॥ గన్ధర్వా నథ సంపూజ్య సరస్వత్యాః సమీపతః,
సరస్వత్యా ఫణధ్వం నో యుష్మాక మమృతాత్మనా॥ ॥13॥

తా॥ సరస్వతీ సంముఖమున అప్పుడు గంధర్వులను పూజించి మా సరస్వతీ మీయొక్క సోమునితోను (పణము) వినిమయము గావించుడు అనుచు ఇంద్రుడు పల్కెను (13).

బ్రహ్మోవాచ :–
మూ॥ తచ్చక్రవచనాత్తే వై గన్ధర్వాః స్త్రీషు కాముకాః.
సోమం దత్వా సురేభ్యస్తు జగృహుస్తాం సరస్వతీమ్॥ ॥14॥

సోమోఽభవచ్చామరణాం గంధర్వాణాం సరస్వతీ,
అవసత్తత్ర వాగీశా తథాఽపి చ సురాన్తికే। ।।15।।

ఆయాతి చ రహో నిత్య ముపాంశు క్రియాతిమితి,
అత ఏవ హి సోమస్య క్రయో భవతి నారద। ।।16।।

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను – స్త్రీ కాముకులైన గంధర్వులు ఆ దేవేంద్రుని మాట ప్రకారముగ సురులకు సోముని నిచ్చి ఆ సరస్వతిని తీసుకొనిరి (14). సోముడు దేవతలవాడయ్యెను, సరస్వతి గంధర్వులపాలయ్యెను. వాణి అచ్చట గంధర్వుల వద్ద నివసించుచుండెను. ఐనను రహస్యమున నిత్యము దేవతల సమీపమునకు వచ్చుచుండెను. మౌనముగా ఉండుడని దేవతలకు చెప్పుచుండెను. అందువలన ఓ నారదా! యజ్ఞమున సోమక్రయము చేయబడుచున్నది. ఆ సోమక్రయ సమయమున మౌనముగ వ్యవహరింపబడుచున్నది (15, 16).

మూ॥ ఉపాంశునా వర్తితవ్యం సోమక్రయణ ఏవ హి,
తతోఽభవద్దేవతానాం సోమశ్చాపి సరస్వతీ। ।।17।।

గన్ధర్వాణాం నైవ సోమోఽనైవాఽసీచ్చ సరస్వతీ,
తత్రాగమన్ సర్వ ఏవ సోమార్థం గౌతమీతటమ్॥ ।।18।।

తా॥ సోమక్రయణమున మౌనముగా నుండతగును. ఆ విధముగ సోముడు, సరస్వతియు దేవతలకు కల్గినది. గంధర్వులకు సోముడు లేడు, సరస్వతియు లేదు. అందరును సోముని కొరకు ఆ గౌతమీ తటమునకు చేరుకొనిరి(17, 18).

మూ॥ గావోదేవా పర్వతా యక్షరక్షాః సిద్ధాః సాధ్యా మునయో గుహ్యకాశ్చ,
గన్ధర్వాస్తే మరుతః పన్నగాశ్చ సర్వౌషధ్యో మాతరో లోకపాలాః,
రుద్రాదిత్యా వసవశ్చాశ్వినౌచ యేఽన్యే దేవా యజ్ఞభాగస్య యోగ్యాః॥ (19)

తా॥ గోవులు, దేవతలు, పర్వతములు, యక్షులు, రాక్షసులు, సిద్ధులు, సాధ్యులు, మునులు, యక్షులు, ఆ గంధర్వులు, మరుద్గణములు, పన్నగములు, సమస్త ఓషధులు, మాతృగణములు, లోకపాలురు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, అశ్వినీ దేవతలు, ఇంకను యజ్ఞభాగమునకు యోగ్యులైన దేవతలును అందరు సోమమునకై ఆ గౌతమీ తటమున కేతెంచిరి (19).

మూ॥ పఞ్చవింశతి నద్యస్తు గఙ్గాయాం సఙ్గతా మునే,
పూర్ణాహుతి ర్యత్ర దత్తా పూర్ణాఖ్యానం తదుచ్యతే। ।।20।।

తా॥ ఓ నారదమునీ! ఇరువదియైదు నదులు గంగానదిలో చేరినవి. ఎచ్చోట పూర్ణాహుతి యొసగబడినదో అది పూర్ణాఖ్యానమని చెప్పబడినది (20).

మూ॥ గౌతమ్యాం సఙ్గతా యాస్తు సర్వాశ్చాపి యథోదితాః,
తన్నామధేయ తీర్థాని సంక్షేపాచ్ఛృణు నారద। ।।21।।

తా॥ గౌతమీ నదిలో ఏ తీర్థములు చేరినవో, ఓ నారదా! ఏవైతే అన్నియు ఎట్లు వర్ణించబడినవో ఆయా పేర్లతో వెలసిన తీర్థములను గూర్చి సంక్షేపముగ పేర్కొందును, వినుము (21).

మూ॥ సోమతీర్థంచ గాంధర్వం, దేవతీర్థమతః పరమ్;
[1]పూర్ణతీర్థం తతః శాలం శ్రీపర్ణాసఙ్గమం తథా॥ ॥22॥

స్వాగతా సఙ్గమం పుణ్యం కుసుమాయాశ్చ సఙ్గమమ్,
పుష్టి సఙ్గమ మఖ్యాతం కర్ణికా సఙ్గమం శుభమ్॥ ॥23॥

వైణవీ సఙ్గమశ్చైవ కృశరాసఙ్గమస్తథా,
వాసవీ సఙ్గమశ్చైవ [2]శివశర్యా తథా [3]శిఖీ॥ ॥24॥

తా॥ సోమ తీర్థము, గాంధర్వతీర్థము, దేవతీర్థము, పూర్ణ తీర్థము, శాలతీర్థము, శ్రీపర్ణాసఙ్గమము (22) స్వాగతా సఙ్గమము, పుణ్యమైన కుసుమాసంగమము, పుష్టి సంగమము, శుభమైన కర్ణికా సంగమము (23) వైణవీ సంగమము, శివశర్యాసంగమము అట్లే శిఖీసంగమము కృశరా సంగమము. వాసవీ సంగమము అనునవి (24)

కుసుమ్భికా [4]ఉపారధ్యా శాన్తిజా, దేవజా తథా,
అజో వృద్ధః సురో భద్రో గౌతమ్యా సహసఙ్గతాః॥ ॥25॥

ఏతేచాన్యే చ బపవో నదీనదసహాయగాః,
పృథివ్యాం యాని తీర్థాని హ్యాగమన్‌దేవపర్వతే॥ ॥26॥

సోమార్థం వై తథా చాన్యేఽప్యాగమన్ మఖమణ్డపమ్,
తాని తీర్థాని గఙ్గాయాం సఙ్గతాని యథాక్రమమ్॥ ॥27॥

తా॥ కుసుభింకా, ఉపారధ్యా, శాంతిజా, అట్లే దేవజా అను నదులు, అజము, వృద్ధము, సురము, భద్రము, అను నదములు గౌతమీతో సంగమించినవి. ఇవి మరియు ఇతరములైన అనే నదీ-నద సహాయగములును మరియు పృథివియందుండు ఎన్ని తీర్థములు కలవో అవి యన్నియు దేవపర్వతమునకు వచ్చినవి (25, 26). అట్లే ఇతరములును సోమము కొరకు ఆ మఖ మండపమునకు వచ్చినవియు అవి యన్నియు తీర్థములు గంగానదిలో క్రమముగ సంగతములైనవి (27)

మూ॥ నదీరూపేణ కాన్యేవ నదరూపేణ కానిచిత్,
సరోరూపేణ కాన్యత్ర స్తవరూపేణ కానిచిత్॥ ॥28॥

తాన్యేన సర్వ తీర్థాని విఖ్యాతాని పృథక్ పృథక్,
తేషు స్నానం జపో హోమః పితృతర్పణమేవ చ॥ ॥29॥

సర్వకామప్రదం పుంసాం భుక్తిదం ముక్తిభాజనమ్,
ఏతేషాం పఠనం చాపి స్మరణం వా కరోతి యః,
సర్వపాప వినిర్ముక్తో[5] యాతి విష్ణుపురం జనః॥ ॥30॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే
తీర్థమాహాత్మ్యే పూర్ణాది పంచవింశతి నదీ దేవ నదీనద సంగమ వర్ణనం నామ పంచాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షట్త్రింశోఽధ్యాయః॥

1) పూర్ణతీ. **2)** శిల్యా ఆర్యా. **3)** శిలీ. **4)** యథా రన్తిదా దేవనో నదః, అజో బుధ్న్యుః సరో
5) ముక్తాశ్చానే విష్ణుపదం వ్రజేత్, పుణ్యాప్రవరయోర్మధ్య నదోవిశతి. రీరితః

వృద్ధాప్రవరయోర్మధ్యే యా భూమిః శ్రేయ సంయుతా ॥
తతస్థా ॥ ప్రాణినః సర్వే భుక్తిభంజో న సంశయః
అహం చ వా య ఆసీచ్చ సృష్ట్యర్థే యజనం కృతమ్ ॥
ప్రణీతా సంగమాయార్థే పురతః కథయామి తే ॥ఇం॥

తా॥ నదీరూపముగా కొన్ని, నదరూపమున కొన్ని, సరస్సుల రూపమున కొన్ని, స్తవ రూపమున మరికొన్ని వచ్చిన సర్వతీర్థములు గౌతమీ నదీ సంగతిని పొంది వేరువేరుగా వానివాని పేర్లతో విఖ్యాతములైనవి. వానియందు స్నానము, దానము, జపము, హోమము, పితృతర్పణములును **(28, 29)** మానవులకు సర్వకామప్రదములేకాక భక్తి ముక్తి భాజనములు. వీనియొక్క పఠనము, స్మరణమును గాని ఎవరు చేయుదురో అట్టివాడు సర్వపాప వినిర్ముక్తుడై విష్ణుపురమైన వైకుంఠమును పొందును **(30)**.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-నారదముని సంవాదనమున తీర్థమాహాత్మ్యమునందు
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
పూర్ణాదులగు ఇరువది ఐదు నదుల దేవనదీనదుల సంగమ వర్ణనయను నూట ఐదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది యారవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షడధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తత్రింశోఽధ్యాయః

37. దేవదానవానం మేరుపర్వతం ప్రాప్య మన్త్రకరణమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రవరాసఙ్గమో[1]నామ శ్రేష్ఠా చైవ[2] మహానదీ,
యత్ర సిద్ధేశ్వరో దేవః సర్వలోకోపకారకృత్॥ ॥1॥

దేవానాం దానవానాం చ సఙ్గమోఽభూత్సుదారుణః,
తేషాం పరస్పరం వాఽపి ప్రతిశ్చాభూన్మహామునే॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - శ్రేష్ఠమైన నదియగు ప్రవరానదీ సంగమము సర్వలోకోపకారమై విలసిల్లుచున్నది. అచ్చట సిద్ధేశ్వరుడను దేవుడు కొలువైయున్నాడు **(1)**. మరియు నచ్చట దేవదానవులకు మిక్కిలి దారుణమైన సంగ్రామము జరిగినది. మరియు ఆ దేవదానవులకు పరస్పరముగ ఓ మునీ! ప్రీతియు కల్గినది **(2)**.

మూ॥ తేఽప్యేవం మన్త్రయామాసుర్దేవా వై దానవా మిథః,
మేరుపర్వత మాసాద్య పరస్పరహితైషిణః॥ ॥3॥

తా॥ ఆ దేవదానవులు పరస్పరము హితమును కోరువారై మేరుపర్వతమును చేరి ఇట్లు సమాలోచనలు గావించిరి(3).

దేవాదైత్యా ఊచుః :-

మూ॥ అమృతేనామరత్వం స్యాదుత్పాద్యామృత ముత్తమమ్,
పిబామ స్సర్వ ఏవైతే భవామశ్చామరావయమ్॥ ॥4॥

1) గమం శ్రేష్ఠం. 2) సైవ.

ఏకీభూత్వా వయం లోకాన్పాలయామః సుఖాని చ,
ప్రాప్స్యామ స్సంగరం హిత్వా సంగరో దుఃఖకారణమ్॥ ॥5॥

ప్రీత్యా చైవార్జితానర్థాన్భోక్ష్యామో గతమత్సరాః,
యతః స్నేహేన వృత్తిర్యా సాఽస్మాకం సుఖదా సదా॥ ॥6॥

తా॥ దేవదానవులు ఇట్లు పలికిరి - అమృతముచే అమరత్వము సిద్ధించును. అందువలన ఉత్తమమైన అమృతమును పుట్టించి త్రాగుదము. మనమందరమును అమరులమగుదము (4). మనమందరము ఏకమై లోకములను పాలింతము, సుఖములను పొందెదము. యుద్ధము దుఃఖకారణము, దుఃఖమునకు కారణమైన యుద్ధమును వీడుదము (5). వైరము వీడి సంపాదించిన వానిని సంతోషముతో అనుభవింతము. ఎందుకనగా స్నేహముగా కలిసియుండుట మనకు ఎల్లప్పుడును సుఖకరము (6).

మూ॥ వైపరీత్యం తు యద్భూతం న స్మర్తవ్యం కదాచన,
న చ త్రైలోక్య రాజ్యేఽపి కైవల్యే వా సుఖం మనాక్,
తదూర్ధ్వమపి వా యత్తు నిర్వైరత్వాదవాప్యతే॥ ॥7॥

తా॥ ఇంతవరకు జరిగిన శత్వకృత్యాదికమును ఎప్పుడును స్మరించవద్దు, నిర్వైరముగా స్నేహముగా నుండుట వలన కలుగు సుఖము ఏదైతే కలదో అది త్రిలోకాధిపత్యమునందును, కైవలమునందును, అంతకు మించిన దానియందును కొంచెము కూడా కలుగదు (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం పరస్పరం ప్రీతాః సన్తో దేవాశ్చ దానవాః,
ఏకీభూతాశ్చ సుప్రీతా విమథ్య వరుణాలయమ్॥ ॥8॥

మన్థానం మన్దరం కృత్వా రజ్జుం కృత్వా తు వాసుకిమ్,
దేవాశ్చ దానవాః సర్వే మమన్థుర్వరుణాలయమ్॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - దేవ దానవులిట్లు పరస్పరము ప్రీతికలవారై సమైక్యులై సంతోషముతో మందర పర్వతమును కవ్వముగా జేసి వాసుకిని త్రాడుగా జేసుకొని సముద్రమును చిలికిరి. దేవదానవులందరు కూడి సముద్రమును మథించిరి (8, 9).

మూ॥ ఉత్పన్నం చ తతః పుణ్యమమృతం సురవల్లభమ్,
నిష్పన్నే చామృతే పుణ్యే తే చ ప్రోచుః పరస్పరమ్॥ ॥10॥

యామః స్వం స్వమధిష్ఠానం కృతకార్యాః శ్రమం గతాః,
సర్వే సమం చ సర్వేభ్యో యథాయోగ్యం విభజ్యతామ్॥ ॥11॥

యదా సర్వాగమో యత్ర యస్మింల్లగ్నే శుభావహే,
విభజ్యతామిదం పుణ్యమమృతం సురసత్తమా॥ ॥12॥

తా॥ అనంతరము సముద్రము నుండి సురులకు ప్రియమైన అమృతము ఉద్భవించినది. పుణ్యమైన అ అమృతము నిష్పన్నము కాగా వారు పరస్పరమిట్లు మాటలాడుకొనిరి (10) - కృతకృత్యులమైతిమి. అలసిపోయితిమి. ఇప్పుడందరము తమతమ నివాసములకు వెడలుదము. అమృతము అందరకు యథాయోగ్యముగా సమానముగ పంచబడుగాక (11). ఓ సురసత్తములారా! ఏదో ఒక శుభలగ్నమున శుభముహూర్తమున ఎక్కడో ఒకచోట అందరము చేరుకొందము. అప్పుడు పుణ్యమైన ఈ అమృతము పంచబడుగాక (12).

మూ॥ ఇత్యుక్త్వా తే యయుః సర్వే దైత్యదానవరాక్షసాః,
గతేషు దైత్యసంఘేషు దేవాః సర్వే-స్వమవ్రయన్॥ ॥13॥

తా॥ ఇట్లు చెప్పి ఆ దైత్యులు, దానవులు, రాక్షసులు అందరు వెడలిపోయిరి. ఆ దైత్యసంఘములు వెడలిన వారగుచుండగ దేవతలందరును ఇట్లాలోచించిరి (13).

దేవా ఊచుః :-
మూ॥ గతాస్తే రిపవోఽస్మాకం దైవయోగాదరిందమాః,
రిపూణామమృతం నైవ దేయం భవతి సర్వథా॥ ॥14॥

తా॥ అరివిమర్దకులైన మన శత్రువులు దైవయోగమున వెళ్లిరి. ఎట్టి పరిస్థితిలోను శత్రువులకు అమృత మీయ తగదు. అని దేవతలు ఇట్లు చెప్పిరి.

బ్రహ్మోవాచ :-
మూ॥ బృహస్పతిస్తథేత్యాహ పునరాహ సురానిదమ్॥ ॥15॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - బృహస్పతి 'అట్లే'నని చెప్పి మరల సురులతో ఇట్లు పలికెను (15).

బృహస్పతి రువాచ :-
మూ॥ న జానన్తి యథా పాపా పిబధ్వం చ తథా మృతమ్,
అయమేవోచితో మన్త్రో యచ్ఛత్రూణాం పరాభవః॥ ॥16॥

ద్వేష్యాః సర్వాత్మనా ద్వేష్యాః ఇతి నీతివిదో విదుః
న విశ్వాస్యా న చాఖ్యేయా నైవ మన్త్రాశ్చశత్రవః॥ ॥17॥

తా॥ బృహస్పతి ఇట్లు చెప్పెను - ఆ పాపులకు తెల్యకుండ అమృతమును త్రాగుడు. ఇదియే తగిన మన్త్రము. శత్రువులకిది పరాభవమగుగాక (16). శత్రువులు అన్నివిధముల ద్వేషించతగినవారని నీతివేత్తలు చెప్పెదరు. వారు విశ్వసించతగినవారు కారు. వారికి చెప్పతగదు. శత్రువులు ఆలోచించ తగినవారు కాదు (17).

మూ॥ తేభ్యో న దేయ మమృతంభవేయురమరాస్తతః,

అమరేషు చ జాతేషు తేషు దైత్యేషు శత్రుషు,
తాఞ్జేతుం నైవ శక్ష్యామో న దేయమమృతం తః॥ ॥18॥

తా॥ వారికి అమృతము ఈయవలదు. ఇచ్చినచో వారమరులగుదురు. వారమరులు కాగ ఆ శత్రువులను మనము జయించజాలము. కాన వారికి అమృతమొసంగతగదు (18 అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి సంమన్త్ర్య తే దేవా వాచస్పతిమథాబ్రువన్॥ ॥19॥

తా॥ ఇట్లు దేవతలు పరస్పరము కూడపలుక్కొని బృహస్పతితో మరల నిట్లు చెప్పిరి (19) - అన్ని బహ్మ చెప్పెను.

దేవా ఊచుః :-

మూ॥ క్వ యామః కుత్ర మన్త్రః స్యాత్క్వ పిబామః క్వ సంస్థితిః,
కర్మస్తదేవ ప్రథమం వద వాచస్పతే తథా॥ ॥20॥

తా॥ దేవతలిట్లు చెప్పిరి - ఎక్కడకు వెళ్లుదము, ఎక్కడ ఆలోచించెదము. ఎక్కడ ఉండి అమృతమును త్రాగుదము (20) అని.

బృహస్పతి రువాచ :-

మూ॥ యాన్తు బ్రహ్మాణమమరాః పృచ్ఛన్త్వత్ర గతిం పరామ్,
స తు జ్ఞాతా చ వక్తా చ దాతా చైవ పితామహః॥ ॥21॥

తా॥ బృహస్పతి యిట్లు చెప్పెను - అమరులు బ్రహ్మ సమీపమునకు వెడలుదురుగాక, ఈ విషయమున చేయతగిన కార్యమును గూర్చి అతనిని అడుగుదురుగాక. ఆయన తెలిసినవాడు. చెప్పగలవాడు. దాతయు నగుచున్నాడు(21).

బ్రహ్మోవాచ :-

మూ॥ బృహస్పతే ర్వచః శ్రుత్వా మదన్తికమథాఽఽగమన్,
నమస్య మాం సురాః సర్వే యద్వృత్తం తన్న్యవేదయన్॥ ॥22॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - సురులందరు బృహస్పతి మాటలు విని నా చెంతకు వచ్చిరి. నాకు నమస్కరించి జరిగినది తెలియజేసిరి (22).

మూ॥ తద్దేవవచనాత్పుత్ర తైః సురై రగమం హరిమ్,
విష్ణవే కథితం సర్వం శంభవే విషహారిణే॥ ॥23॥

తా॥ ఓ పుత్రా! ఆ దేవతల మాటలు విని ఆ సురులతోపాటు హరివద్దకు వెళ్లితిని. అతనికి సర్వమును తెలిపితిని. మరియు విషహారియైన శివునకును తెల్పితిని (23).

మూ॥ అహం విష్ణుశ్చ శంభుశ్చ దేవగంధర్వకిన్నరైః,
మేరుకందరమాగత్య న జానన్తి యథాఽసురాః॥ ॥24॥

రక్షకం చ హరిం కృత్వా సోమపానాయ తస్థిరే,
ఆదిత్యస్తత్ర విజ్ఞాతా సోమభోజ్యానథేతరాన్॥ ॥25॥

సోమోదాతాఽమృతం భాగం చక్రధృగ్రక్షకస్తథా,
నైవ జానన్తి తద్దైత్యా దనుజా రాక్షసాస్తథా॥ ॥26॥

తా॥ నేను, విష్ణువు, శంభువును దేవ-గంధర్వ-కిన్నరులతో అసురులు ఎరుంగకుండునట్లుగ మేరుపర్వత గుహను చేరుకొని (24). అచ్చట హరిని రక్షకునిగా చేసి అమృత పానమునకై కూర్చొనిరి. ఆదిత్యుడు మాత్రమే సోమపానమునకు యోగ్యులెవరో అయోగ్యులెవరో అచ్చట తెలిసినవాడు (25). శంకరుడు అమృతమును పోయువాడు, చక్రధారి రక్షకుడు. ఈ విషయమును దైత్యులు, దానవులు, అట్లే రాక్షసులు ఎరుంగరు (26).

మూ॥ వినా రాహుం మహాప్రాజ్ఞం సైంహికేయం చ సోమపమ్,
కామారూపధరో రాహుర్మరుతాం మధ్యమావిశత్॥ ॥27॥

మరుద్రూపం సమాస్థాయ పానపాత్రధరస్తథా,
జ్ఞాత్వా దివాకరో దైత్యం తం సోమాయ న్యవేదయత్॥ ॥28॥

తా॥ మహాబుద్ధిమంతుడు, సోమపాయీ యగు సింహికాసుతుడైన రాహువు మాత్రమావిషయయు నెరింగెను. ఆ రాహువు కామరూపధరుడు. కాన దేవరూపమును దాల్చి పానపాత్ర ధరించి దేవతల మధ్య చేరెను. దివాకరుడు ఆ విషయమును తెలుసుకొని వానిని గూర్చి సోమునకు (శివునకు) తెలియపరచెను (27, 28).

మూ॥ తదా తదమృతం తస్మై దైత్యాయాదైత్యరూపిణే,
దత్వా సోమం తదా సోమో విష్ణవే తన్న్యవేదయత్॥ ॥29॥

విష్ణుః పీతామృతం దైత్యం చక్రేణోద్యమ్య తచ్ఛిరః,
చిచ్ఛేద తరసా వత్స తచ్ఛిరస్త్వమరం త్వభూత్॥ ॥30॥

తా॥ అప్పటికే సోముడు మరుద్రూపమున నున్న ఆ దైత్యునకు ఆ అమృతము నొసగెను. దినకరుడు చెప్పిన విషయమును సోముడు అప్పుడు విష్ణువునకు తెలిపెను (29). విష్ణువు అమృతమును త్రాగిన దైత్యునిపై చక్రాయుధముతో ఉద్యమించి శీఘ్రముగ వాని శిరస్సును ఖండించెను. నాయనా! వాని శిరస్సు అమరమయ్యెను(30).

మూ॥ శిరోమాత్రవిహీనం యద్దేహం తదపతద్భువి,
దేహం తదమృత స్పృష్టం పతితం దక్షిణే తటే॥ ॥31॥

గౌతమ్యా మునిశార్దూల కమ్పయద్వసుధాతలమ్,
దేహంచాప్యమరం పుత్ర తదద్భుత మివాభవత్॥ ॥32॥

తా॥ శిరోమాత్ర విహీనమైన ఆ దేహము భూమిపై బడినది. అమృత స్పృష్టమైన ఆ శరీరము ఓ మునిశార్దూలా! గౌతమీనదికి దక్షిణ తటమున పడినది కాగా భూతలమును కంపింపచేసినది. పుత్రా! దేహము కూడ అమరమైనది. అది అద్భుత విషయమయ్యెను (31, 32).

మూ॥ దేహంచ శిరసోఽపేక్షి శిరో దేహమపేక్షతే,
ఉభయం చామరం జాతం దైత్యశ్చాయం మహాబలః॥ ॥33॥

శిరఃకాయే సమావిష్టం సర్వాన్ భక్షయతే సురాన్,
తస్మాద్దేహమిదం పూర్వం నాశయామో మహీగతమ్,
తతస్తే శంకరం ప్రాహుర్దేవాః సర్వే ససంభ్రమాః॥ ॥34॥

తా॥ దేహమునకు శిరస్సు కావలెను, శిరస్సునకు దేహముకావలెను. రెండును అమరములైనవి. ఈ దైత్యుడు మహాబలుడు (33). శిరస్సు, కాయము ఒకటిగా చేయగ సమస్త సురులను భక్షించును అందువలన ముందుగా మహిగతమైన ఈ దేహమును నాశము చేయుదము. అని తలంచిన సురులు అనంతరము అందరును సంభ్రమముతో కూడినవారై శంకరునితో నిట్లనిరి (34).

దేవా ఊచుః :-

మూ॥ మహీగతం దైత్యదేహం నాశయస్వ సురోత్తమ,
త్వం దేవ కరుణాసిన్ధుః శరణాగతరక్షకః॥ ॥35॥

శిరసా నైవ యుజ్యేత దైత్యదేహం తథా కురు॥ ॥36॥

తా॥ దేవతలు ఇట్లనిరి - ఓ సోమ! సురోత్తమ! దేవ! నీవు కరుణా సముద్రుడవు, శరణాగత రక్షకుడవు. భూతల గతమైన దైత్యుని శరీరమును నాశము గావించుము. దైత్యుని దేహము శిరస్సుతో కూర్చబడకుండునట్లుగ చేయుము (35, 36).

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రేషాయామాస చేశోఽపి శ్రేష్ఠాం శక్తిం తదాత్మనః,
మాతృభిః సహితాం దేవీం మాతరం లోకపాలినిమ్॥ ॥37॥

ఈశాయుధ ధరా దేవీ ఈశశక్తిసమన్వితా,
మహీగతం యత్ర దేహం తత్రాగాద్భక్ష్యకాంక్షిణీ॥ ॥38॥

శిరోమాత్రం సురాః సర్వే మేరౌ తత్రైవ సాన్త్వయన్,
దేహోదేవ్యా పునస్తత్ర యయుధే బహవః సమాః॥ ॥39॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - దేవతలచే కోరబడిన ఈశ్వరుడును అప్పుడు తన శ్రేష్ఠమైన శక్తియగు లోకపాలినియైన మాతయైనట్టి దేవిని మాతృలతో కూడ పంపించెను (37). ఆ దేవి ఈశుని ఆయుధములను దాల్చినదై ఈశుని శక్తితో కూడుకొన్నదై ఆ అసురుని దేహము భూమిపై పడిన చోటికి దానిని భక్షించగోరి వెళ్ళినది (38) శిరస్సును మాత్రము సురులందరు ఆ మేరుపర్వతమునందే ఓదార్చుచునుండిరి. అచ్చట భూమిపై శరీరము దేవితో అనేక సంవత్సరములు యుద్ధము చేసెను (39).

మూ॥ రాహుస్తత్ర సురానాహ భిత్వా దేహం పురామమ(?)
అత్రాఽఽస్తే రస ముత్కృష్టం తదాకృష్య శరీరతః? ॥40॥

పృథగ్భూతే రసేదేహం ప్రవరేఽమృతముత్తమమ్,
భస్మీభూయాత్ క్షణేనైవ తస్మాత్కుర్వన్తు తత్పురా॥ ॥41॥

తా॥ చివరకు మేరుపర్వతమున నున్న రాహువు (శిరము) సురులతో నిట్లు చెప్పెను. ముందుగా నా శరీరమును భేదించి (చీల్చి) అందుండు ఉత్కృష్టమైన రసమును ఆ శరీరమునుండి లాగివేసి వేరుచేసి, రసవిహీనమైన అమృతమైన ఆ శరీరము క్షణములో భస్మమగును. కావున ఆ పని ముందుగా చేయుడు (40, 41) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతద్రాహువచః శుత్వా ప్రీతాః సర్వేఽసురారయః,
అభ్యషిఞ్చన్ గ్రహాణాం త్వం గ్రహో భూయా ముదాన్వితః॥ ॥42॥

తద్దేవ వచనాచ్ఛక్తిరీశ్వరీ యా నిగద్యతే,
దేహం భిత్వా దైత్యపతేః సురశక్తి సమన్వితా॥ ॥43॥

ఆకృష్య శీఘ్రు ముత్కృష్టం ప్రవరం చామృతం బహిః,
స్థాపయిత్వా తు తద్దేహం భక్షయామాస చామ్బికా॥ ॥44॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఈ రాహువచనములు విని సురులు మొదలుగాగలవారందరు సంతోషించినవారై "నీవు గ్రహములలో ఒక గ్రహముగా సంతోషముతో వర్ధిల్లు"మని చెప్పి అతని నభిషేకించిరి (42). ఆ దేవతల మాట ప్రకారముగ ఈశ్వరీయని చెప్పబడు శక్తి సురశక్తి సమన్వితురాలై దైత్యుడైన ఆరాహువు యొక్క మొండెమును (శరీరమును భేదించి దాని నుండి ఉత్కృష్టము, ప్రవరమును ఐన అమృతమును శీఘ్రముగ బయటకు లాగి ప్రక్కన పెట్టి ఆ అమ్బికా వాని శరీరమును భక్షించివేసెను (43, 44)

మూ॥ కాలరాత్రి ర్భద్రకాలీ ప్రోచ్యతే యా మహాబలా,
స్థాపితం రసముత్కృష్టం రసానాం ప్రవరం రసమ్(?)॥ ॥45॥

వ్యస్రవత్ స్థాపితం తత్తు ప్రవరా సాఽభవన్నదీ,
ఆకృష్టమమృతం చైవ స్థాపితం సాఽప్య భక్షయత్॥ ॥46॥

తా॥ మహాబలవతియైన ఆ శక్తి కాలరాత్రియని, భద్రకాలి యనియు చెప్పబడుచున్నది. అట్టి అమ్బికా రసములలో శ్రేష్ఠము, ఉత్కృష్టమునగు ప్రవరమైన రసమును దేనినైతే బయట ఉంచెనో అది స్రవించినదై ప్రవరాయను నది యయ్యెను. ఆ శరీరమందుండి ఆకృష్టమైన అమృతమును ఆ దేవియే భక్షించెను (45, 46).

మూ॥ తతః శ్రేష్ఠా నదీ జాతా ప్రవరా చామృతాశుభా,
రాహుదేహసముద్భూతా రుద్రశక్తి సమన్వితా॥ ॥47॥

నదీనాం ప్రవరా రమ్యా చామృతా ప్రేరితా తథా,
తత్ర పఞ్చసహస్రాణి తీర్థాని గుణవన్తి చ॥ ॥48॥

తత్ర శంభుః స్వయం తస్థౌ సర్వదా సురపూజితః,
తస్యై తుష్టాః సురాః సర్వే దేవ్యై నద్యై పృథక్పృథక్॥ ॥49॥

వరాన్దదుర్ముదా యుక్తా యథా పూజామవాప్స్యతి,
శంభుః సురపతిర్లోకే తథా పూజామవాప్స్యసి॥ ॥50॥

తా॥ ఈవిధముగా రాహుదేహము ఉండి సముత్పన్నమై రుద్రుని శక్తితో కూడిన ఆ శుభమైన శ్రేష్ఠమైన ప్రవరానదీ అమృతనది యైనది (47). నదులన్నింటిలో ప్రవరాయనునది అమృత ప్రేరితమై రమ్యమై యుండెను. అందు గుణవన్తములైన ఐదువేల తీర్థములు కలవు (48). అట్లే సురపూజితుడగు శంభువు ఎల్లప్పుడు స్వయముగా నివసించుచున్నాడు. ఆ నది విషయమున ప్రసన్నులైన సర్వసురులు, దేవతలు, నదులు ఒక్కొక్కరు వేరువేరుగ సంతోషముతో వరముల నిచ్చిరి. "సురపతియైన శివుడు ఎట్లైతే పూజలను పొందునో అట్లే నీవును పూజలను పొందెదవు" అని (49, 50)

మూ॥ నివాసం కురు దేవి త్వం లోకానాం హితకామ్యయా,
సదా తిష్ఠ రసేశాని సర్వేషాం సర్వసిద్ధిదా॥ ॥51॥

తా॥ ఓ రసేశ్వరీ! నీవు లోకముల హిత కాంక్షతో సర్వజనులకు సిద్ధిదాయనివై సర్వదా ఇందు నివాసమై యుండుము(51).

మూ॥ స్తవనాత్కీర్తనాద్ధ్యానాత్సర్వకామ ప్రదాయినీ,
త్వాం నమస్యన్తి యే భక్త్యా కించిదాపేక్ష్య సర్వదా॥ ॥52॥

తేషాం సర్వాణి కార్యాణి భవేయు ర్దేవతాజ్ఞయా,
శివశక్త్యో ర్యత స్తస్మి న్నివాసోఽభూత్సనాతనః॥ ॥53॥

అతో వదన్తి మునయో నివాసపురమిత్యదః,
ప్రవరాయాః పురా దేవాః సుప్రీతాస్తే వరాన్దదుః॥ ॥54॥

తా॥ స్తుతించుట వలన, కీర్తించుట వలన, ధ్యానించుట వలనను నీవు సమస్త కోరికలను తీర్చగలదానవు. ఎల్లప్పుడును ఎవరైతే ఏమైనను అపేక్షించి నిన్ను భక్తితో నమస్కరించినట్లైన దేవతల ఆజ్ఞమేరకు వారి వారి కార్యములన్నియు నిశ్చయముగా సిద్ధించును. ఎందుకనగా సనాతనుడైన శివుడు, శక్తియు ఎల్లపుడు దానియందు నివసింతురు (52, 53). ఆ కారణమున ఇది 'నివాసపురమని' మునులు పేర్కొందురు. ఈవిధముగా పూర్వము దేవతలు ప్రసన్నులై ప్రవరానదికి వరములనిచ్చిరి (54).

మూ॥ గఙ్గాయాః సఙ్గమో యస్తే విఖ్యాతః సురవల్లభః,
తత్రాఽఽప్లుతానాం సర్వేషాం భుక్తిర్వా ముక్తిరేవచ॥ ॥55॥

యద్వాఽపి మనసః కామ్యం దేవానామపి దుర్లభమ్,
స్యాత్తేషాం సర్వమేవేహ ఏవం దత్వా సురాయయుః॥ ॥56॥

తా॥ ఏదైతే దేవతలకు అత్యంత ప్రీతిపాత్రమైనదిగా విఖ్యాతమైన ఈ గంగా సంగమము కలదో అట్టి దీనిలో స్నానము చేసిన సర్వజనులకు భుక్తి, ముక్తియు సిద్ధించును (55). లేదా దేవతలకును దుర్లభమైన మనస్సులోని వారి కోర్కెలు సమస్తమును సిద్ధించును. అని ఈవిధముగా వరములనిచ్చి సురులు వెళ్లిపోయిరి (56).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం ప్రవరాసఙ్గమం విదుః,
ప్రేరితా దేవఽదేవేన శక్తిర్యా ప్రేరితా తు సా॥ ॥57॥

అమృతా సైవ విఖ్యాతా ప్రవరైవం మహానదీ॥ ॥58॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే

శివపేరితామృతా సంగమాది తీర్థవర్ణనం నామ షడధికశతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే సప్తత్రింశోఽధ్యాయః।

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము ప్రవరా సంగమమని చెప్పబడుచున్నది. దేవదేవుడైన శంకరునిచే ప్రేరితమైన ఏ శక్తి కలదో ఆ శక్తి ప్రేరితురాలైనందున విఖ్యాతయైన అమృతస్వరూపిణియగు ప్రవరానదీ మహానదియైనది (57,58).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషి సంవాదనమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున శివప్రేరిత అమృతాసంగమాది తీర్థవర్ణన మనెడు పేరుగల నూట ఆరవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున ముప్పది ఏడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే అష్టత్రింశోఽధ్యాయః

38. వృద్ధాసఙ్గమ తీర్థవర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ వృద్ధాసఙ్గమమాఖ్యాతం యత్ర వృద్ధేశ్వరః శివః,
తస్యాఽఽఖ్యానం ప్రవక్ష్యామి శృణు పాపప్రణాశనమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఎచట వృద్ధేశ్వరుడైన శివుడు కలడో అది ఆ కారణమున వృద్ధా సంగమమని చెప్పబడుచున్నది. ఓ నారదా! పాపప్రణాశనమైన దాని ఆఖ్యానమును చెప్పుచున్నాను, వినుము (1).

మూ॥ గౌతమో వృద్ధ ఇత్యుక్తో మునిరాసీన్మహాతపాः,
యదా పురాఽభవద్బాలో గౌతమస్య సుతో ద్విజः॥ ॥2॥

అనాసः స పురోత్పన్నస్తస్మాద్వికృతరూపధృక్,
స వైరాగ్యా జ్జగామాథ దేశం తీర్థమిత స్తతः॥ ॥3॥

తా॥ వృద్ధుడైన గౌతముడనబడు మహాతపస్సంపన్నుడైన ముని యుండెడివాడు చాలాకాలము క్రితమే ఆ గౌతమునకు ఒక కుమారుడు కల్గెను. ఆ బాలుడు ముక్కు లేనివాడుగ నుండెను. అందువలన అతడు వైరాగ్యము వలన అక్కడ ఇక్కడ నానా దేశములను, నానా తీర్థములను గూర్చి వెళ్లెను (2, 3).

మూ॥ ఉపాధ్యాయేన నైవాఽసీ ల్లజ్జితస్య సమాగమः,
శిష్యైరన్యైः సహాధ్యాయో లజ్జితస్య చ నాభవత్॥ ॥4॥

తా॥ నాసికలేని ఆ బాలుడు ఉపాధ్యాయుని వద్దకు సిగ్గుతో విద్యాభ్యాసమునకు వెళ్లలేక పోయెను. ఇతర శిష్యులతో సహాధ్యాయుడుగా చేరుటకును సిగ్గుపడెను (4).

మూ॥ ఉపనీతః కథంచిచ్చ పిత్రాగవై గౌతమేన సః,
ఏతావతా గౌతమోఽపి వ్యగమచ్చరితుం బహిఃఽ॥ ॥5॥

ఏవం బహుతిథే కాలే బ్రహ్మమాత్రా ధృతే ద్విజే,
నైవ చాధ్యయనం తస్య సంజాతం గౌతమస్య హి॥ ॥6॥

తా॥ అతడు తండ్రియైన గౌతమునిచే ఎట్లో ఉపనయనము గావించబడినాడు. దీనిచే ఆ బాల గౌతముడు బయట సంచరించుటకు వెళ్లెను. బ్రహ్మసూత్రము మాత్రము ధరించి ద్విజుడైన అతనికి ఇట్లు చాలా కాలము గడిచినది. ఆ బాలగౌతమునకు వేదాధ్యయనమైతే కలుగకుండెను (5, 6).

మూ॥ నైవ శాస్త్రస్య చాభ్యాసో గౌతమస్యాఽభవత్తదా,
అగ్నికార్యం తతశ్చక్రే నిత్యమేవ యతవ్రతఃఽ॥ ॥7॥

గాయత్ర్యభ్యాస మాత్రేణ బ్రాహ్మణో నామధారకఃఽ,
అగ్న్యుపాసన మాత్రంచ గాయత్ర్యభ్యసనం తథా॥ ॥8॥

తా॥ మరియు ఆ బాలగౌతమునకు శాస్త్రాభ్యాసమైనను కాకుండెను. కాని తాను నిత్యము యతవ్రతుడై అగ్నికార్యమును మాత్రము చేయుచుండెను (7). గాయత్రియొక్క అభ్యాసమాత్రము చేత బ్రాహ్మణుడను పేరుగలవాడై అగ్నియొక్క ఉపాసనము, గాయత్రీ అభ్యాసమాత్రము కలవాడయ్యెను (8).

మూ॥ ఏతావతా బ్రాహ్మణత్వం గౌతమస్యాఽభవన్మునే,
ఉపాసతోఽగ్నిం విధివత్ గాయత్రీంచ మహాత్మనఃఽ॥ ॥9॥

తస్యాయుర్వవృధే పుత్ర గౌతమస్య చిరాయుషఃఽ,
న దార సంగ్రహం లేభే నైవ దాతాస్తి కన్యకామ్॥ ॥10॥

తా॥ ఈవిధముగ అగ్నిని, గాయత్రిని విధిగా ఉపాసనచేయు ఆ మహాత్ముడైన బాలగౌతమునకు బ్రహ్మణత్వము సిద్ధించినది (9). కొడుకా! నారదా! చిరంజీవియైన ఆ బాలగౌతమునకు వయస్సు పెరిగినది. కాని వివాహము కాలేదు, కన్యనిచ్చువాడు లేకుండెను (10).

మూ॥ తథా చరం స్తీర్థదేశే వనేషు చ, వివిదేషుచ
అశ్రమేషు చ పుణ్యేషు అటన్నాస్తే స గౌతమఃఽ॥ ॥11॥

ఏవం భ్రమఞ్ఛీత గిరిమాశ్రిత్యాస్తే స గౌతమఃఽ,
తత్రా పశ్య ద్గుహాం రమ్యాం వల్లీ విటపమాలినీమ్॥ ॥12॥

తా॥ అట్లు తీర్థ ప్రదేశములందు వివిధ వనములందు సంచరించుచు, మరియు పుణ్యములైన ఆశ్రమములందును తిరుగుచు ఆ గౌతముడు (11) శీతగిరిని ఆశ్రయించి యుండెను. ఆ గౌతముడు అక్కడ తీగలచేత, వృక్షముల పంక్తితోను రమ్యముగా నున్న ఒక గుహను చూచెను (12).

మూ॥ తత్రోపవిశ్య విప్రేన్ద్రో వస్తుం సమకరోన్మతిమ్[1],
చిన్తయంస్తు ప్రవిష్టోఽసౌ అమశ్యత్స్త్రియముత్తమామ్॥ ॥13॥

శిథిలాఙ్గీ మధ కృశాం వృద్ధాం చ తపసి స్థితామ్,
బ్రహ్మచర్యేణ వర్తన్తీం విరాగాం[2] రహసి స్థితామ్॥ ॥14॥

స తాం దృష్ట్వా మునిశ్రేష్ఠో నమస్కారాయ తస్థివాన్,
నమస్యన్తం మునిశ్రేష్ఠం తం గౌతమమవారయత్॥ ॥15॥

తా॥ విప్రేంద్రుడైన బాలగౌతముడు అక్కడ కూర్చొని అచ్చట నివసించవలెనని తలంచెను. ఆలోచించుచు అందు ప్రవేశించిన ఇతడు ఉత్తమమైన ఒక స్త్రీని చూచెను (13). ఆమె శిథిలమైన అంగము కలది. కృశాంగియైనది మరియు వృద్ధావస్థ కలదియునై తపస్సు యందుండెను. బ్రహ్మచర్యమున ఉంటూ విరాగియై ఏకాంతమునందుండెను (14). ఆ మునిశ్రేష్ఠుడు ఆమెను చూచి నమస్కరించుటకుద్యుక్తుడు కాగా ఆమె నమస్కరించెడు ఆ మునిశ్రేష్ఠుని వారించెను(15).

1) మ్ తదానసు. *2)* కుమారీం.

వృద్ధోవాచ :-
మూ॥ గురుస్త్వం భవితా మహ్యం న మాం వందితుమీర్హసి,
ఆయుర్విద్యా ధనం కీర్తిర్ధర్మః స్వర్గాదికం చ యత్,
తస్య నశ్యతి వై సర్వం యం నమస్యతి వై గురుః॥ ॥16॥

తా॥ వృద్ధురాలు ఇట్లు పలికెను - నీవు నాకు గురువువు అగుదువు. నీవు నన్ను నమస్కరించతగదు. గురువు ఎవరిని నమస్కరించునో వాని ఆయువు, విద్యా, ధనము, కీర్తి, ధర్మము, స్వర్గాదులు సర్వము నశించును (16).

బ్రహ్మోవాచ :-
మూ॥ కృతఞ్జలిపుటస్తాం తు గౌతమః ప్రాహవిస్మితః॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను - చేతులు జోడించిన గౌతముడు విస్మితుడైన ఆమెతో ఇట్లు చెప్పెను (17).

గౌతమ ఉవాచ :-
మూ॥ తపస్వినీ త్వం వృద్ధా చ గుణజ్యేష్ఠా చ భామినీ,
అల్పవిద్య స్త్వల్పవయా అహం తవ గురుః కథమ్॥ ॥18॥

తా॥ గౌతముడిట్లు అడిగెను - ఓ భామినీ! నీవు తపస్వినివి, వృద్ధురాలివి, గుణములలో పెద్దదానివి. అల్పవిద్యగలవాడను, అల్పవయస్కుడను నీకు గురువునెట్లు? అని (18).

వృద్ధోవాచ :-
మూ॥ ఆర్ష్టిషేణ ప్రియపుత్ర ఋతుధ్వజ ఇతి శ్రుతః,
గుణవాన్ మతిమాఞ్ఛూరః క్షత్రధర్మ పరాయణః॥ ॥19॥

స కదాచిద్వనం ప్రాయాన్మృగయాకృష్టచేతసః,
విశ్రామమకరోదస్యాం గుహాయాం స ఋతుధ్వజః॥ ॥20॥

తా॥ ఆర్ష్టిషేణుని ప్రియపుత్రుడు ఋతుధ్వజుడనువాడుండెను. గుణవంతుడు, బుద్ధిమంతుడు, శూరుడు, క్షత్రధర్మ పరాయణుడును అగు అతడు ఒకప్పుడు మృగయాకృష్టచిత్తుడై ఈ వనమునకు చేరెను. మతిమంతుడు అగు అతడు ఈ గుహయందు గొప్ప బలముతో విశ్రాంతి తీసుకొనెను (19, 20).

మూ॥ యువా స మతిమాన్ దక్షో బలేన మహతా వృతః,
తం విశ్రాన్తం నృపవరమప్సరా దదృశే తతః॥ ॥21॥

గంధర్వ రాజస్య సుతా సుశ్యామా ఇతి విశ్రుతా,
తాం దృష్ట్వా చకమే రాజా రాజానం చకమే చ సా॥ ॥22॥

తా॥ యువకుడు, మతిమన్తుడు, దక్షుడును ఐన ఆ రాజు గొప్ప బలగములతో ఆ గుహలో విశ్రాన్తి పొందెను. విశ్రాన్తి గైకొనుచున్న ఆ రాజును గంధర్వరాజపుత్రిక సుశ్యామ అను కల్యాణి చూచెను. రాజు ఆమెను చూచి కామించెను. ఆమెయు రాజును చూచి కామించెను (21, 22).

మూ॥ రతి క్రీడా సమభవత్తయా రాజ్ఞో మహామతే,
నివృత్తకామో రాజేన్ద్రస్తామపృచ్ఛ్యా॒గమద్గృహమ్॥ ॥23॥

ఉత్పాన్నా॒హం తతస్తస్యాం సుశ్యామాయాం మహామతే,
గచ్ఛన్తీం మాం తదా మాతా ఇదమాహ తపోధన॥ ॥24॥

తా॥ ఓ మహామతీ! ఆమెతో రాజుగారికి రతిక్రీడ కలిగెను. కోరిక తీరిన రాజు ఆమెవద్ద సెలవు గైకొని తన గృహమున కేగెను (23). అనంతరము ఓ మహామతీ! ఆ సుశ్యామ గర్భమున నేను జన్మించితిని. నాతల్లి వెళ్ళుతూ అప్పుడు ఓ తపోధనా! నాతో ఇట్లు చెప్పెను (24).

సుశ్యామోవాచ :-
మూ॥ యస్త్వస్యాం ప్రవేశేద్భద్రే స తే భర్తా భవిష్యతి॥ ॥25॥

తా॥ "ఓ కల్యాణీ! ఎవడీ గుహయందు ప్రవేశించునో అతడు నీ భర్త కాగలడు" అని మా తల్లి సుశ్యామ చెప్పెను(25).

వృద్ధోవాచ :-
మూ॥ ఇత్యుక్త్వా సా జగామాథ మాతా మమ మహామతే!
తస్మాదత్ర ప్రవిష్టస్త్వం పుమాన్నాన్యః కదాచన॥ ॥26॥

తా॥ వృద్ధురాలిట్లు చెప్పెను - ఈ విధముగా చెప్పి ఓ మహామతీ నా తల్లి వెడలిపోయెను. అందువలన ఇచ్చట ప్రవేశించిన పురుషుడవు నీవే. ఎప్పుడును వేరే ఏ పురుషుడు ప్రవేశించలేదు (26).

మూ॥ సహస్రాణి తథా॒శీతిం కృత్వా రాజ్యం పితా మమ,
అత్రైవ చ తపస్తప్త్వా తతః స్వర్గముపేయివాన్॥ ॥27॥

స్వర్గం యాతే॒పి పితరి సహస్రాణి తథా దశ,
వర్షాణి మునిశార్దూల రాజ్యం కృత్వా తథా పరం॥ ॥28॥

స్వర్గం యాతో మమ భ్రాతా అహమత్రైవ సంస్థితా,

తా॥ నా తండ్రి ఒకవేయి ఎనుబది సంవత్సరములు రాజ్యపాలన చేసి అనంతరము ఇచ్చటనే తపస్సు చేసి స్వర్గమునకు చేరెను (27). మా తండ్రి స్వర్గగతుడు కాగా సోదరుడు అనంతరము రాజ్యాధికారము చేపట్టి ఒకవేయి పది సంవత్సరములు రాజ్యపాలన చేసి అతడును స్వర్గమునకు వెళ్లెను. నేను ఇచ్చటనే యున్నాను (28 & $^{1}/_{2}$).

మూ॥ అహం బ్రహ్మన్నాన్యవృత్తా న మాతా న పితామమ॥ ॥29॥

అహమాత్మేశ్వరీ బ్రహ్మన్నిష్టా[1] క్షత్రకన్యకా,
తస్మాద్భజస్వ మాం బ్రహ్మన్ వ్రతస్థాం పురుషార్థినీమ్॥ ॥30॥

తా॥ ఓ బ్రాహ్మణా! నేను ఇతరులచే వివాహమాడబడినదానను కాను. తల్లీ, తండ్రీ లేనిదానను (29). నేను స్వతంత్రురాలను. ఓ బ్రాహ్మణా! నేను సదాచార సంపన్నురాలను, క్షత్రియ పుత్రికను. ఓ బ్రాహ్మణా! పురుషార్థిని యైనట్టి వ్రతస్థురాలను. అందువలన నన్నేలుకొనుము (30).

1) నిరిషా

గౌతమ ఉవాచ :-

మూ॥ సహస్రాయు రహం భద్రే మత్తస్త్వాం వయసాధికా,
అహం బాలస్త్వం తు వృద్ధా నైవాయం ఘటతే మిథః॥ ॥31॥

తా॥ ఓ కల్యాణీ! నేను సహస్ర సంవత్సరముల ఆయువుకలవాడను, బాలుడను, నీవు నాకంటే అధికవయస్కురాలవు, వృద్ధురాలవు. మనకు జతకుదురదుకదా యని గౌతముడు పలికెను (31).

వృద్ధోవాచ :-

మూ॥ త్వం భర్తా మే పురా దిష్టో నాన్యో భర్తా మతో మమ,
ధాత్రా దత్తస్తతస్త్వం మాం న నిరాకర్తుమర్హసి॥ ॥32॥

అథవా నేచ్ఛసి మాం త్వమప్రదుష్టామనువ్రతామ్,
తతస్తక్ష్యామి జీవం మే ఇదానీం తవ పశ్యతః॥ ॥33॥

ఆపేక్షితాప్రాప్తితో హి దేహినాం మరణం వరమ్,
అనురక్తజనత్యాగే పాతకాన్తో న విద్యతే॥ ॥34॥

తా॥ వృద్ధురాలిట్లనెను - పూర్వమే నీవు భర్తగా నిర్దిషమైనావు. వేరొకడు భర్తగా నాకు సమ్మతముగాదు. భర్తగా నీవు నాకు బ్రహ్మచే ఒసగబడినావు అందువలన నీవు నిరాకరించతగదు (32). ఐనప్పటికి నీవు నన్ను ఇష్టపడకున్న అదూషితను వ్రతనిష్ఠను ఐన నన్ను సమ్మతించనిచో ఇప్పుడు నీవు చూచుచుండగనే నా ప్రాణమును వదలగలను (33). ప్రాణులకు అపేక్షితము ప్రాప్తించకున్నచో మరణమే మేలుగదా! అనురక్తజనమును త్యజించుటవలన కలుగు పాతకమునకు అంతము లేదు గదా! (34)

బ్రహ్మోవాచ :-

మూ॥ వృద్ధాయాస్తద్వచః శ్రుత్వా గౌతమోవాక్యమబ్రవీత్॥ ॥35॥

తా॥ వృద్ధురాలి ఆ మాటలు విని గౌతముడిట్లు పలికెను (35) అని బ్రహ్మ చెప్పుచుండెను.

గౌతమ ఉవాచ :-

మూ॥ అహం తపో విరహితో విద్యాహీనో హ్యకించనః,
నాహం వరో హి యోగ్యస్తే కురోపో భోగవర్జితః॥ ॥36॥

అనాసోఽహం కిం కరోమి అతపోవిద్య ఏవచ,
తస్మాత్సు రూపం సువిద్యా మాపాద్య ప్రథమం శుభే,
పశ్చాత్తే వచనం కార్యం తతో వృద్ధాఽ బ్రవీద్ద్విజమ్॥ ॥37॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను - నేను తపస్సులేనివాడిని. విద్యాహీనుడను. ధనహీనుడను. కురూపుడను. భోగరహితుడను. నేను నీకు వరుడనుగా తగను (36). నేను ముక్కులేనివాడను, తపస్సు విద్యయు లేనివాడను. ఏమి చేయుదును? అందువల్ల ఓ శుభురాలా! ముందుగా చక్కటి రూపమును, మంచి విద్యను చేకూర్చుకొని తర్వాత నీవు చెప్పిన విధముగా చేయవలెను. అనిన వృద్ధురాలు ద్విజునితో ఇట్లనెను (38).

వృద్ధోవాచ :-

మూ॥ మయా సరస్వతీదేవీ తోషితా తపసా ద్విజ,
తథైవాఽఽపో రూపవత్యో రూపదాతాఽగ్నిరేవ చ॥ ॥38॥

తస్మాద్వాగీశ్వరీదేవీ సా తే విద్యాం ప్రదాస్యతి,
అగ్నిశ్చ రూపవాన్దేవస్తవ రూపం ప్రదాస్యతి॥ ॥39॥

తా॥ వృద్ధురాలిట్లనెను - ఓ బ్రాహ్మణా నేను తపస్సుచే సరస్వతీదేవిని సంతోషపరచితిని. అట్లే రూపవంతుడగు జలదేవుడైన వరుణుని, రూపదాతయైన అగ్నిని ప్రసన్నము చేసికొంటిని (38). అందువలన ఆ వాగీశ్వరీదేవి నీకు విద్యనొసంగగలదు. రూపవంతుడగు అగ్నిదేవుడు నీకు చక్కని రూపము నీయగలడు (39).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవ ముక్త్వా గౌతమం తం వృద్ధోవాచ విభావసుమ్,
ప్రార్థయిత్వా సువిద్యం తం సురూపం చాకరోన్మునిమ్॥ ॥40॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - గౌతముని గూర్చి ఇట్లు చెప్పి వృద్ధురాలు (అగ్నిని) సూర్యుని ప్రార్థించి ఆ గౌతముని అందగాడిని విద్యావంతుడిగాను గావించెను (40).

మూ॥ తతః సువిద్యః సుభగః సుకాన్తో, వృద్ధాం స పత్నీ మకరోత్ప్రీతియుక్తః,
తయా స రేమే బహులా మనోజ్ఞయా, సమాః సుఖం ప్రీతమనా గుహాయామ్॥ ॥41॥

తా॥ అనంతరము రూపవంతుడైన పిదప విద్యావంతుడు, సౌందర్యవంతుడు నగు ఆ ద్విజుడు సంతోషవంతుడై ఆ వృద్ధురాలిని భార్యనుగా చేసుకొనెను. సంతస మనస్కుడగు అతడు మనోజ్ఞయ ఆ స్త్రీతో ఆ గుహయందు అనేక వత్సరములు సుఖముగా రమించెను (41).

మూ॥ కదాచిత్తత్ర వసతో దంపత్యో ర్ముదతోర్గిరౌ,
గుహాయాం మునిశార్దూల ఆజగ్ముర్మునయోఽమలాః॥ ॥42॥

వసిష్ఠ మావదేవాద్యా యే చాన్యే చ మహర్షయః,
భ్రమన్తః పుణ్యతీర్థాని ప్రాప్నువంస్తస్య తాం గృహామ్॥ ॥43॥

తా॥ ఆ దంపతులు పర్వతమందు ఆ గుహలో సంతోషముతో ఉన్నవారగుచుండగ ఒకానొకప్పుడు పుణ్యతీర్థములను తిరుగుచు వసిష్ఠ వామదేవాదులు, మరియు ఇంకొందరు పుణ్యాత్ములైన మునులు వారి గుహకు వచ్చిరి (42,43).

మూ॥ ఆగతాంస్తాన్ఋషీన్ జ్ఞాత్వా గౌతమః సహ భార్యయా,
సత్కారమకరోత్తేషాం జహసుస్తం చ కేచన॥ ॥44॥

యే బాలా యౌవనోన్మత్తా వయసా యే చ మధ్యమాః,
వృద్ధాం చ గౌతమం ప్రేక్ష్య జహసు స్తత్ర కేచన॥ ॥45॥

తా॥ వచ్చినవారిని ఋషులుగా ఎరింగి ఆ గౌతముడు సపత్నీకుడై వారికి సత్కారమును చేసెను. వారిలో కొందరతని చూచి నవ్విరి (పరిహసించిరి) (44). బాల్యవయస్సులో నున్నవారు, యౌవనోన్మత్తులు, మధ్యవయస్కులును నైన కొందరు మునులు వృద్ధురాలిని, గౌతముని చూచి నవ్విరి (45).

ఋషయ ఊచుః :-
మూ॥ పుత్రోఽయం తవ పౌత్రో వా వృద్ధే కో గౌతమోఽభవత్,
సత్యం వదస్య కల్యాణి ఇత్యేవం జహసుర్ద్విజాః॥ ॥46॥

తా॥ ఋషులిట్లు పలికిరి - ఓ కల్యాణీ! వృద్ధురాలా! ఈ గౌతముడు నీకు పుత్రుడా, పౌత్రుడా? ఏమగును? నిజము చెప్పుము అని పలుకుచు ద్విజులు పరిహసించిరి (46).

మూ॥ విషం వృద్ధస్య యువతీ వృద్ధాయా అమృతం యువా,
ఇష్టానిష్టసమోయోగో దృష్టోఽస్మాభి రహోచిరాత్॥ ॥47॥

తా॥ వృద్ధునకు యౌవనవతియైన భార్య విషతుల్యము, వృద్ధురాలికి యువకుడగు భర్త అమృతతుల్యము. ఆహా చాలాకాలమునకు ఇష్టానిష్ట సమాయోగము మాచే గాంచబడినది గదా (47).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యేవమూచిరే కేచిత్ దంపత్యోఃశృణ్వతోస్తదా,
ఏవముక్త్వా కృతాతిథ్యా యయుస్సర్వే మహర్షయః॥ ॥48)

ఋషీణాం వచనం శ్రుత్వా ఉభావసి సదుఃఖితౌ,
లజ్జితౌ చ మహాప్రాజ్ఞౌ గౌతమో భార్యయా సహ,
పప్రచ్ఛ మునిశార్దూలం అగస్త్యం ఋషిత్తమమ్॥ ॥49॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - కొందరు మునులు దంపతులు వినుచుండగ ఇట్లు పలికిరి. అప్పుడు ఇట్లు పలికి అతిథ్యమును గ్రహించి మునులు అందరును వెళ్లిపోయిరి (48). ఋషుల మాటలు విని ఇద్దరును మిక్కిలి దుఃఖించిరి. మహాప్రాజ్ఞులైన వారిరువురు సిగ్గుపడిరి. అనంతరము గౌతముడు భార్యతో గూడి ఋషీశ్వరుడైన అగస్త్యుని చేరబోయి ఇట్లు ప్రశ్నించెను (49).

గౌతమ ఉవాచ :-

మూ॥ కోదేశః కిము తీర్థం వా యత్ర శ్రేయః సమాప్యతే,
శీఘ్రమేవ మహాప్రాజ్ఞ భుక్తిముక్తిప్రదాయకమ్॥ ॥50॥

తా॥ "ఓయీ మహాప్రాజ్ఞా! ఎచ్చట శ్రేయస్సు పొందబడునో, ఏది భుక్తినీ ముక్తినీ కలిగించునో అట్టి దేశము గాని తీర్థము గాని ఏది? శీఘ్రముగా సెలవొసంగుడు" అని గౌతముడడిగెను (50).

అగస్త్య ఉవాచ :-

మూ॥ వదద్భిర్మునిభిర్బ్రహ్మన్మయా శ్రుతమిదం వచః,
సర్వే కామాస్తత్ర పూర్ణా గౌతమ్యా నాత్ర సంశయః॥ ॥51॥

తస్మాద్గచ్ఛ మహాబుద్ధే గౌతమీం పాపనాశినీమ్,
అహం త్వా మనుయాస్యామి యథేచ్ఛసి తథా కురు॥ ॥52॥

తా॥ అగస్త్యుడిట్లు చెప్పెను - ఓ బ్రాహ్మణా! గౌతమీ నదికి వెళ్లిన సమస్త కోరికలు తీరునని మునులు చెప్పుచుండగ నేను ఈ మాటలు వింటిని. ఇందు సంశయములేదు (51). అందువలన ఓ మహాబుద్ధీ! పాపనాశిని యగు గౌతమిని గూర్చి వెళ్లుము. నేను నీకు మార్గదర్శనమును చేయుచున్నాను. నీకెట్లు తోచిన అట్లు చేయుము(52).

మూ॥ ఏతచ్ఛ్రుత్వాఽగస్త్య వాక్యం వృద్ధయా గౌతమోఽభ్యగాత్,
తత్ర తేపే తపస్తీవ్రం పత్న్యా స భగవాన్ ఋషిః॥ ॥53॥

స్తుతిం చకార దేవస్య శంభోర్విష్ణోస్తథైవ చ,
గఙ్గాం చ తోషయామాస భార్యార్థం భగవానృషిః॥ ॥54॥

తా॥ అగస్త్యుడు పలికిన ఈ మాటలను విని గౌతముడు వృద్ధురాలైన భార్యతో గూడి గౌతమీ తీరమునకు వెళ్లెను. పూజ్యుడైన ఆ ఋషి భార్యతో గూడి అచ్చట తీవ్రమైన తపస్సు గావించెను (53). దేవుడైన శంకరుని, విష్ణువును స్తుతించెను. భార్యకై ఆ పూజ్య ఋషి గంగను కూడా స్తుతించి సంతోషపరచెను (54).

గౌతమ ఉవాచ :-

మూ॥ ఖిన్నాత్మానాంమత్ర భవే త్వమేవ శరణం శివ,
మరుభూమావధ్వగానాం విటపీవ ప్రియాయుతః॥ ॥55॥

ఉచ్చావచానాం భూతానాం సర్వథా పాపనోదనః,
సస్యాన్యాం ఘనవత్కృష్ణ త్వమవగ్రహశోణినామ్॥ ॥56॥

వైకుణ్ఠ దుర్గ నిఃశ్రేణి స్త్వం పీయూష తరఙ్గిణీ,
అధోగతానాం తప్తానాం శరణం భవ గౌతమీ॥ ॥57॥

తా॥ గౌతముడిట్లు స్తుతించెను - పార్వతీ సమేతా! శివా! మరుభూమిలో బాటసారులకు వృక్షమువలె ఈ సృష్టిలో ఖిన్నాత్ములకు నీవే శరణము (55). ఓ కృష్ణా! అనావృష్టిచే ఎండుతున్న పంటలకు మేఘమువలె ఉచ్చ-నీచ

ప్రాణులకు అన్ని విధముల పాపములను తొలగించగల సమర్థుడవు నీవే (56). అమృత తరంగిణియైన ఓ గౌతమీ! వైకుంఠమునకు నిచ్చెన యైన నీవు అధోగతిపాలైన వారికి బాధా తప్తులకు శరణమగుమా! (57).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతస్తుష్టాఽవదద్వాక్యం గౌతమం వృద్ధయా యుతమ్,
శరణాగత దీనార్తం శరణ్యా గౌతమీ ముదా॥ ॥58॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము ప్రసన్నయైన శరణ్యమైన గౌతమీ సంతోషముతో వృద్ధురాలైన భార్యతోనున్న శరణాగతదీనుడై బాధపడుచున్న గౌతముని గూర్చి ఈ వాక్యమును పలికెను (58).

గౌతమ్యువాచ :-

మూ॥ అభిషించస్వ భార్యాం త్వం మజ్జలైర్మన్త్ర సంయుతైః,
కలశైరుపచారైశ్చ తతః పత్నీ తవ ప్రియా॥ ॥59॥

సరూపా చారుసర్వాఙ్గీ సుభగా చారులోచనా,
సర్వలక్షణసంపూర్ణా రమ్యరూపమవాప్స్యతి॥ ॥60॥

రూపవత్యా పునస్త్వం వై భార్యయా చాభిషేచితః,
సర్వలక్షణసంపూర్ణః కాన్తం రూపమవాప్స్యసి॥ ॥61॥

తా॥ గౌతమీ ఇట్లు చెప్పినది - ఉపచారములతో మంత్రపూతమై కలశపూరితములైన నాజలముతో నీవు నీ భార్యను అభిషేకించుము. అప్పుడు నీ భార్య నీకు ప్రియము గొల్పునదై (59), చక్కని రూపవతియై అందమైన సర్వాంగములు గలదై సౌందర్యవతియై అందమైన కన్నులుగలదై సర్వలక్షణ సమన్వితమైన రమ్యమైన రూపమును పొందును (60). రూపవతియైన నీ భార్యచే మరల నీవభిషేకించబడినవాడవు కాగా నీవును సర్వలక్షణ సంపన్నుడవు అయి అందమైన ఆకర్షణీయమైన రూపమును పొందెదవు (61).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేతి గఙ్గావచనాద్యథోక్తం తౌ చ చక్రతుః,
సురూపతాముభౌ ప్రాప్తౌ గౌతమ్యాశ్చ ప్రసాదతః॥ ॥62॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - "అట్లే"నని చెప్పి వారిరువురు గౌతమీ చెప్పినవిధముగ తూ-చ తప్పక ఆచరించినవారై వారిరువును గౌతమీ అనుగ్రహమున అందమైన రూపములను పొందిరి (62).

మూ॥ అభిషేకోదకం యచ్చ సా నదీ సమజాయతః,
తస్యా నామ్నా తు విఖ్యాతా వృద్ధాయా మునిసత్తమ॥ ॥63॥

వృద్ధా నదీతి విఖ్యాతా గౌతమోఽపి తథోచ్యతే,
వృద్ధగౌతమ ఇత్యుక్త ఋషిభిః సమవాసిభిః,
వృద్ధా తు గౌతమీం ప్రాహ గఙ్గాం ప్రత్యక్షరూపిణీమ్॥ ॥64॥

తా॥ వారి అభిషేకజలమేది కలదో అది నదిగా ఐనది. ఓ నారదా! మునిపుంగవా! ఆ నది వృద్ధురాలి పేరనే ప్రసిద్ధమైనది (63). ఏలయనగా "వృద్ధానదీ"యని విఖ్యాతమైనది. అట్లే ఆ గౌతముడును సమవాసులైన ఋషులచే వృద్ధ గౌతముడని పిలువబడెను. ఆ వృద్ధా ప్రత్యక్షరూపిణీయైన గౌతమీ యనబడు గంగను గూర్చి పలికినది (64) -

వృద్ధోవాచ :-

మూ॥ మన్నామ్నీయం నదీదేవి వృద్ధా చేత్యభిదీయతామ్,
త్వయా చ సఙ్గమస్తస్యాస్తస్యాస్తీర్థమనుత్తమమ్॥ ॥65॥

రూపసౌభాగ్య సమ్పత్తి పుత్రపౌత్ర ప్రవర్ధనమ్,
ఆయురారోగ్య కల్యాణం జయప్రీతి వివర్ధనమ్,
స్నాన దానాది హోమైశ్చ పితౄణాం పావనం పరమ్॥ ॥66॥

తా॥ వృద్ధ ఇట్లు పలికెను - "ఓ దేవీ! గౌతమీ! ఈ నదీ నాపేర 'వృద్ధానది' యని పిలువబడుగాక. ఈ నదికి నీతో కలిగెడు సంఙ్గమము మిక్కిలి ఉత్తమమైన తీర్థమై పరగుగాక. మరియు ఈ సంగమము రూప-సౌభాగ్య సంపదలతో పాటు పుత్రపౌత్ర ప్రవర్ధనకారియై ఆయురారోగ్య కల్యాణి హేతువై జయ-ప్రీతి వృద్ధికరమై స్నానదాన హోమాదులచే పితరులకు మిగుల పావనకారియై విలసిల్లుగాక" యని ప్రార్థించెను (65, 66).

బ్రహ్మోవాచ :-

మూ॥ అస్త్విత్వాహ చ తాం గఙ్గా సవృద్ధాం గౌతమప్రియమ్,
గౌతమస్థాపితం లిఙ్గం వృద్ధానామ్నైవ కీర్తితమ్॥ ॥67॥

తత్రైవ చ ముదం ప్రాప్తో వృద్ధయా మునిసత్తమః,
తత్ర స్నానం చ దానం చ సర్వాభీష్ట ప్రదాయకమ్॥ ॥68॥

తతః ప్రభృతి తత్తీర్థం వృద్ధా సంగమముచ్యతే॥ ॥(69॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
వృద్ధా సఙ్గమాద్యుభయతట సప్తదశ తీర్థవర్ణనంనామ సప్తాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే-ష్టాత్రింశోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - గౌతమ ప్రియయైన, సుందరియైన వృద్ధకు గంగా 'అట్లే యగుగాక' అని చెప్పెను. గౌతమునిచే స్థాపితమైన లింగము 'వృద్ధా'పేరుతోనే పిలువబడుచున్నది (67). అచ్చటనే మునిసత్తముడు వృద్ధురాలితోడ ఆనందమును పొందెను. అందు స్నానము, దానము కూడ సకల అభీష్టములను చేకూర్చగలదై యున్నది (68). నాటి నుండి ఆ తీర్థము వృద్ధా సంగమమని పిలువబడుచున్నది (69).

ఇది శ్రీ బ్రహ్మ మహాపురాణమున తీర్థమాహాత్మ్యము నందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున వృద్ధా సంగమాది ఉభయ తట స్థితములైన పదునేడు తీర్థముల వర్ణన మనెడి నూట ఏడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది ఎనిమిదో అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఊచత్వారింశోఽధ్యాయః

39. ఇలాతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇలాతీర్థమితి ఖ్యాతం సర్వసిద్ధికరం నృణామ్,
బ్రహ్మహత్యాదిపాపానం పావనం సర్వకామదమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఇలా తీర్థముగా ప్రసిద్ధమైన ఈ తీర్థము మానవులకు సర్వసిద్ధులను చేకూర్చును. బ్రహ్మహత్యాది పాపములను తొలగించి మానవులను పావనము చేయును. సర్వకామములను తీర్చును (1).

మూ॥ వైవస్వతాన్వయే జాత ఇలో నామ జనేశ్వరః,
మహత్యా సేనయా సార్ధం జగామ మృగయావనమ్॥ ॥2॥

పిరబభ్రామ గహనం బహువ్యాలసమాకులమ్,
నానాకారద్విజయుతం విటపైః పరిశోభితమ్॥ ॥3॥

వనే చరం నృప శ్రేష్ఠో మృగయాగతమానసః,
తత్రైవ మతిమాధత్త ఇలోఽమాత్యానథాబ్రవీత్॥ ॥4॥

తా॥ వైవస్వత వంశమునందు జన్మించిన ఇలుడను రాజు గొప్ప సేనతో కూడినవాడై వేటకై వనమునకు వెళ్లెను (2). అనేక సర్పముల గలదియు, అనేక రకములైన పక్షులు గలదియు, వృక్షములతో శోభించునదియునగు దట్టమైన అడవిని చేరి పరిభ్రమించుచుండెను (3). ఆ నృపశ్రేష్ఠుడు వనమున సంచరించువాడై మృగయాసక్తమానసుడై వేటయందే చిత్తమును నిలిపినవాడై ఆ ఇలానృపుడు అప్పుడు తన అమాత్యులను ఉద్దేశించి ఇట్లు పలికెను (4).

ఇల ఉవాచ :-

మూ॥ గచ్ఛన్తు నగరం సర్వే మమపుత్రేణ పాలితమ్,
దేశం కోశం బలం రాజ్యం పాలయన్తు[1] పునశ్చ తమ్॥ ॥5॥

వసిష్ఠోఽపి తతా యాతు అదాయాగ్నీ న్పితేవ నః,
పత్నీభిః సహితో ధీమాన్ అరణ్యేఽహం వసామ్యథ॥ ॥6॥

అరణ్యభోగభుగ్భిశ్చ వాజివారణ మానుషైః,
మృగయాశీలిభిః కైశ్చి ద్యాన్తు సర్వ ఇతః పరమ్॥ ॥7॥

తా॥ ఇలుడిట్లు చెప్పెను - మీరందరు నా పుత్రునిచే పాలింపబడు నగరమునకు వెళ్లుడు. దేశమును, కోశమును, బలములను, రాజ్యమును మరియు నా పుత్రుని కూడ రక్షించుడు (5). మాకు తండ్రితుల్యుడైన వసిష్ఠుడును

అగ్నులను, రాజపత్నులను కూడ తీసుకొని అక్కడకు వెళ్లుగాక. మరియు నేను అర్ణమున ఉందును (6). అరణ్య లబ్ధములైన కందమూలాదులను భుజించి మనగలవారును, మృగయాశీలురును అగు కొంతమంది మానవులతో, గుర్రములతో, వారణములతోను నేనీ అరణ్యమున వసింతును. మిగిలిన అందరు ఇక్కడి నుండి పురమునకు వెడలెదరుగాక (7) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా యయుస్తేఽపి స్వయం ప్రాయాచ్ఛనైర్గిరిమ్,
హిమవన్తం [2]రత్నమయం వసంస్తత్ర ఇలో నృపః॥ ॥8॥

దదర్శ కందరం తత్ర నానారత్న విచిత్రితమ్,
తత్ర యక్షేశ్వరః కశ్చి త్తస్మన్యురితి విశ్రుతః॥ ॥9॥

తస్య భార్యా సమా నామ్నీ భర్తృవ్రత పరాయణా,
తస్మి న్వస త్య సౌ యక్షో రమణీయే న గోత్తమే॥ ॥10॥

1) ... యన్తం ప్రజాశ్చ. 2) యం స్వయం వసన్నిలో.

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - 'అలాగే'నని చెప్పి వారందరు వెడలిరి. రాజు మెల్లగా రత్నమయమై హిమవద్గిరికి వెళ్లెను. ఇల ప్రభువు అచ్చట ఉన్నవాడై ఒక నానారత్నములచే విచిత్రముగా నున్న గుహను కాంచెను. అందు మన్యువు అనెడు ఒకానొక యక్షుడు ఉండెను (8, 9). అతడా రమణీయమైన నగోత్తమమందు పతివ్రతాసక్తయైన 'సమా' యనెడు తన భార్యతో పాటు నివసించుచుండెను (10).

మూ॥ మృగరూపేణ వ్యచరద్భార్యయా స మహీపతిః,
స్వేచ్ఛయా స్ఫవనే యక్షః క్రీడతే నృత్యగీతకైః॥ ॥11॥

ఇత్థం స యక్షో జానాతి మృగరూపధరోఽపి చ,
ఇలస్తు తం న జానాతి కన్దరం యక్షపాలితమ్॥ ॥12॥

తా॥ యక్షుడు భార్యతో గూడ స్వేచ్ఛగా మృగరూపమును దాల్చినవాడై నృత్య గీతములతో ఆ వనమున విహరించుచుండెను. మృగరూపధరుడైయ్యు ఆ యక్షుడు తన కందరమును ఎరిగియుండెను. ఆ ఇల మహారాజు ఆ కందరమును యక్షపాలితమైన దానినిగా ఎరుంగకుండెను (11, 12).

మూ॥ యక్షస్య గేహం విపులం నానారత్న విచిత్రితం,
తత్రోపవిష్టో నృపతిర్మహత్యా సేనయా వృతః॥ ॥13॥

వాసం చక్రే ప తత్రైవ గేహే యక్షస్య ధీమతః,
స యక్షోఽధర్మకోపేన భార్యయా మృగరూపధృక్॥ ॥14॥

ఇలం జేతుం న శక్నోమి యాచితో న దదాతి చ,
హృతం గేహం మమానేన కిం కరోమీత్యచిన్తయత్॥ ॥15॥

యుధి మత్తం కథం హన్యాం చేతి స్థిత్వాస యక్షరాట్,
ఆత్మీయాన్ ప్రేషయామాస యక్షాఞ్ఛూరా న్ధనుర్ధరాన్॥ ॥16॥

తా॥ యక్షుని గుహ (గృహము) నానారత్న విచిత్రమై విశాలముగా నుండెను. ఆ ఇలరాజు గొప్పనైన తన సేనతో అందు కూర్చుండెను (13). ఆయన ధీమంతుడైన ఆ యక్షుని ఇంటియందే అక్కడే నివాసముండెను. భార్యతోడ మృగరూపధారియైన ఆ యక్షుడు రాజుగారి అధర్మమునకు కోపించెను (14). ఇలుని జయింపలేను. అడిగినట్లైన ఈయడు. ఇతడు నా ఇంటిని అపహరించెను. ఏమిచేయుదునని ఆలోచించెను (15). ఆ యక్షరాజు మదించిన ఈ ఇలుని యుద్ధమున ఎట్లు చంపుదును? అని ఆలోచించినవాడై శూరులు ధనుర్ధరులు ఐన యక్షులను తన వారిని పంపెను (16).

యక్ష ఉవాచ :-

మూ॥ యుద్ధే జిత్వా చ రాజానమిలముద్ధతదన్తినమ్,
గుహాఽద్యధాన్యతో యాతి మమ తత్కుర్తుమర్హథ॥ ॥17॥

తా॥ ఉద్ధత గజములు కల ఇలరాజును యుద్ధమున జయించి అతడు నా గుహనుండి వేరే చోటుకు వెళ్లునట్లుగా చేయుడు (17) అని తన వారితో యక్షుడు చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ యక్షేశ్వరస్య తద్వాక్యా దక్షాస్తే యుద్ధదుర్మదాః,
ఇలం గత్వాఽబ్రువన్ సర్వే నిర్గచ్ఛాస్మాద్గుహాలయాత్॥ ॥18॥

న చే ద్యుద్ధాత్పరి భ్రష్టః పలాయ్య క్వ గమిష్యసి,
తద్యక్ష వచనా త్కోఽపా ద్యుద్ధం చక్రే స రాజరాత్॥ ॥19॥

జిత్వా యక్షాన్బహువిధా నువాస దశ శర్వరీః,
యక్షేశ్వరో మృగో భూత్వా భార్యయాఽపి వనే వసన్॥ ॥20॥

హృత గేహో వనం ప్రాప్తో హృత భృత్యః స యక్షిణీమ్,
ప్రహ చిన్తాపరోభూత్వా మృగీరూపధరాం ప్రియామ్॥ ॥21॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - యక్షేశ్వరుని వాక్యములు విని యుద్ధ దుర్మదులైన ఆ యక్షులు ఇలరాజు వద్దకు వెడలి అందరు కూడి "మా గుహలయము నుండి వెళ్లిపొమ్ము (18). లేని యెడల యుద్ధమున ఓడించబడి పలాయనము చేసి ఎక్కడకు వెళ్లెదవు. అని ప్రశ్నించిరి. ఆ యక్షుల మాటలకు కోపించిన ఆ రాజు వారితో యుద్ధము చేసెను (19). బహువిధములైన యక్షులతో యుద్ధము చేసి ఇలుడు పదిరాత్రులు ఆ గుహలో నివసించెను. మరొకవైపు యక్షేశ్వరుడు భార్యతోడ మృగరూపధారియై వనమున నివసించువాడై (20). ఇల్లు పోయి భృత్యులను కోల్పోయి, అడవిలో చేరి, చిన్తాపరుడై, మృగీరూపధారిణియైన తన ప్రియ భార్యయగు యక్షిణితో ఇట్లనెను(21).

యక్ష ఉవాచ :-

మూ॥ రాజాయం దుర్మనాః కాన్తే వ్యసనాసక్త మానసః
కథ మాయాతి విపదం తత్రోపాయో విచిన్త్యతామ్॥ ॥22॥

పాపార్థి వ్యసనాన్తాని రాజ్యా న్యఖిలభూభుజామ్,
ప్రాపయోమావనం సభ్రూర్మృగీ భూత్వా మనోహరా॥ ॥23॥

ప్రవిశేత్తత్త రాజాయం స్త్రీ భవిష్యత్య సంశయమ్,
కరణీయం త్వయాభద్రే న చైత ద్యుజ్యతే మమ,
అహం తు పురుషోయేన త్వ పునః స్త్రీచ యక్షణీ॥ ॥24॥

తా॥ యక్షుడిట్లు చెప్పెను - ఓ కాంతా! దురాత్ముడు వ్యసనాసక్తచిత్తుడును ఐన ఈ రాజు ఎట్లు ఆపత్తు పొందునో అట్లు ఉపాయము ఆలోచించబడుగాక (22). రాజులందరి రాజ్యములు పాపములచే వృద్ధి పొంది చివరకు దుఃఖముల పాలగును. ఓ సుభ్రూ! నీవు అందమైన లేడివై ఇతనిని ఉమావనమునకు చేర్చుము (23). అప్పుడు ఇతడు నిశ్చయముగా స్త్రీ యగును. ఇది నీచే మాత్రమే చేయతగినది. నాకు సాధ్యము కాదు. నేను పురుషుడను. నీవు స్త్రీవి, అందులో యక్షకాంతవు (24) అని.

యక్షిణ్యువాచ :-
మూ॥ కథం త్వయా న గన్తవ్యముమావనమనుత్తమమ్,
గతే-పి త్వయి కో దోషః తన్మే కథయ తత్త్వతః॥ ॥25॥

తా॥ ఉత్తమోత్తమమైన ఉమావనము నీచే ఎట్లు వెళ్లతగదు? నీవు వెళ్లిన ఏమి దోషము? అట్టిదానిని వాస్తవముగా నాకు చెప్పుము (25) అని యక్షిణి ప్రశ్నించెను.

యక్ష ఉవాచ :-
మూ॥ హిమవత్పర్వత శ్రేష్ఠ ఉమయా సహితః శివః,
దేవర్షణై రనువృతో విచచార యథాసుఖమ్,
పార్వతీ శంకరం ప్రాహ కదాచిత్ రహసి స్థితమ్॥ ॥26॥

తా॥ యక్షుడిట్లు చెప్పెను - పర్వతశ్రేష్ఠుడైన హిమవత్పర్వతమున ఉమాసహితుడైన శంకరుడు దేవగణములతో కూడినవాడై యథా సుఖముగ విహరించెను. అట్టి ఒకానొక సందర్భమున ఏకాంతమున పార్వతీదేవి శంకరునితో నిట్లనెను(26).

పార్వత్యువాచ :-
మూ॥ స్త్రీణామేష స్వభావోఽస్తి రతం గోపయితం భవేత్,
తస్మా న్మే నియతం దేశమాజ్ఞయా రక్షితం తవ॥ ॥27॥

దేహి మే త్రిదశేశాన ఉమావనమితి శ్రుతమ్,
వినా త్వయా గణేశేన కార్తికేయేన నన్దినా॥ ॥28॥

యస్త్వత్ర ప్రవిశే న్నాథ స్త్రీత్వం తస్య భవేదితి॥ ॥29॥

తా॥ పార్వతీదేవి ఇట్లు చెప్పెను - స్త్రీలకు పురుషులతోడి సంగమము రహస్యముగా గోప్యముగా కలుగవలెననునది స్త్రీల స్వభావము. కావున నాకు నిశ్చయముగా గుప్తమైనట్టి, నీ ఆజ్ఞచే సురక్షితమైనట్టి దేశమును ఒసంగుము. అది ఉమావనమని ప్రసిద్ధియగుగాక. ఓ త్రిదశాధిపా! ఇందు గణపతి, నీవు, కార్తికేయుడు, నంది వినా ఎవరు ప్రవేశించినను, నాథా! వారు స్త్రీలగుదురుగాక (27-29) అని.

యక్షోవాచ :-

మూ॥ ఇత్యాజ్ఞోమావనే దత్తా ప్రసన్నేనేన్దుమౌళినా,
కిం కరోమి పుమాన్‌కాన్తే త్వయా ప్రణయనార్దితః,
తస్మాన్మయా న గన్తవ్యం ఉమాయా వనముత్తమమ్॥ ॥30॥

తా॥ యక్షుడిట్లు చెప్పెను - ఈ విధముగా పార్వతి కోరగా శివుడు ప్రసన్నుడై అట్లే ఉమావనమున జరుగునట్లు ఆజ్ఞ నొసంగెను. ఓ కాన్తా! నేను పురుషుడను ఏమి చేయుదును? నీవు ప్రేమగా అడిగితివి, కాన చెప్పితిని. అందువలన పురుషుడను నేను ఉత్తమమైన ఉమావనమును ప్రవేశించతగదు (30).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్భర్తృ వచనం శ్రుత్వా యక్షిణీ కామరూపిణీ,
మృగీ భూత్వా విశాలాక్షీ ఇలస్య పురతోఽభవత్॥ ॥31॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను - కామరూపిణియైన యక్షిణి భర్తయొక్క ఆ మాటలు విని విశాలమైన కన్నులుగల లేడియై ఇల భూపతి కంటపడెను (32).

మూ॥ యక్షస్తు సంస్థితస్తత్ర దదర్శలో మృగీం తదా,
మగయాసక్త చిత్తో వై మృగీం దృష్ట్వా విశేషతః॥ ॥32॥

ఏక ఏవ హయారూఢో నిర్యయౌ తాం మృగీమను,
సాఽఽకర్షత శనైస్తం తు రాజానం మృగయా కులమ్॥ ॥33॥

శనైర్జగామ సా తత్ర యదుమావనముచ్యతే,
అదృశ్యా తు మృగీ తస్మై దర్శయన్తీ క్వచిత్క్వచిత్॥ ॥34॥

తా॥ యక్షుడచ్చటనే యుండెను. అప్పు డిలుడు ఆ లేడిని గాంచెను. ఆ లేడిని చూచి విశేషముగా మృగయాసక్త మనస్కుడై ఒక్కడే హయాధిరూఢుడై ఆ లేడిననుసరించి బయలుదేరెను. ఆ లేడి మృగయాసక్తుడైన ఆ రాజును మెల్లగా ఆకర్షించుకొని పోయెను (32, 33). ఏదైతే ఉమావనమని చెప్పబడుచున్నదో అచ్చటికి ఆ లేడి మెల్లగా వెళ్లెను. ఆ లేడి రాజునకు ఒక్కొక్కప్పుడు అగుపడుచు, ఒక్కొక్కప్పుడు కనిపించక అతనిని లాక్కొనిపోయెను(34).

మూ॥ తిష్ఠన్తీ చైవ గచ్ఛన్తీ ధావన్తీ చ విభీతవత్,
హరిణీ చపలాక్షీ సా తమాకర్ష దుమావనమ్॥ ॥35॥

అనుప్రాప్తో హయారూఢస్తత్రాప స ఉమావనమ్,
ఉమావనం ప్రవిష్టం తం జ్ఞాత్వా సా యక్షిణీ తదా॥ ॥36॥

మృగీరూపం పరిత్యజ్య యక్షిణీ కామరూపిణీ,
దివ్యరూపం సమస్థాయ చాశోకతరుసన్నిధౌ॥ ॥37॥

తచ్ఛాఖాలంభితకరా దివ్యగన్ధానులేపనా,
దివ్యరూపధరా తన్వీ కృతకార్యా సమా తదా॥ ॥38॥

హసన్తీ నృపతిం ప్రేక్ష్య శ్రాన్తం హయగతం తదా,
మృగీమాలోకయంతం తం చపలాక్షమిలం తదా॥ ॥39॥

భర్తృవాక్యమశేషేణ స్మరన్తీ ప్రాహ భూమిపమ్॥ ॥40॥

తా॥ ఆ లేడి నిలుచుచూ నడుచుచూ, భయపడినదివోలె పరుగెత్తుచూ చపలాక్షియైన ఆ హరిణీ ఆ రాజును ఉమావనమునకు లాక్కొని పోయెను (35). హయాధిరూఢుడై దాని ననుసరించెడు రాజు ఉమావనమును చేరెను. అప్పుడు ఆ యక్షిణీ ఆ రాజును ఉమావనమును చేరిన వానినిగా తెలుసుకొని (36) కామరూపిణియైన యక్షిణి మృగీరూపమును వదిలి దివ్యరూప్య రూపమునొంది అశోక వృక్షము చెంత నిలిచెను (37). ఆ వృక్షపు కొమ్మపై చేయివేసినదై. దివ్యమైన గంధము నలదిదై, దివ్యరూపధరాయైన ఆ తన్వియైన సమా అప్పుడు కృతకృత్యురాలగుచు నవ్వుచు హయముపై అలసియున్నట్టి, చపలాక్షుడై లేడిని వెతుకుచున్న ఆ ఇలుని చూచి (38) భర్త వాక్యములను పూర్తిగా స్మరించుచు రాజుతో నిట్లనెను (40).

సమా ఉవాచ :-

మూ॥ హయారూఢాఽ బలా తన్వీ క్వ ఏకైవ తు గచ్ఛసి?
పురుషస్య చ వేషేణ ఇసే కామనుయాస్యసి॥ ॥41॥

తా॥ సమా ఇట్లనెను - ఒసే పురుషుని వేషమున అశ్వారూడవై తన్వీ! అబలవు ఇక ఒక్కతవు మాత్రమే ఎచ్చటకు వెళ్లుచున్నావు. దేనిని వెంబడించుచున్నావు (41) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇలేతి వచనం శ్రుత్వా రాజాఽసౌ క్రోధమూర్ఛితః
యక్షిణీం భర్తృయిత్వాఽ సౌ తామపృచ్ఛన్మృగీం పునః॥ ॥42॥

తా॥ 'ఇలా' యను సంబోధన వాక్యమును విని క్రోధమూర్ఛితుడైన ఆ రాజు ఆ యక్షిణిని బెదిరించి, లేడిని గూర్చి మరల ఆమెనడిగెను (42).

మూ॥ తథాఽ పి యక్షిణీ ప్రాహ ఇలే కిమనువీక్షసే,
ఇలేతి వచనం శ్రుత్వా ధృతచాపో హయస్థితః॥ ॥43॥

కుపితో దర్శయామాస త్రైలోక్య విజయీ ధనుః,
పునః సా ప్రాహ నృపతిం మహాత్మన మిలే స్వయమ్॥ ॥44॥

ప్రేక్షస్వ పశ్చాన్మాం బ్రూహి అసత్యాం సత్యవాదినీమ్,
తదా చాఽఽలోకయద్రాజా స్తనౌ తుఙ్గౌ భుజాన్తరే॥ ॥45॥

కిమిదం మమ సఞ్జాతమిత్యేవ చకితోఽభవత్॥ ॥46॥

తా॥ ఐనప్పటికి యక్షిణి ఇట్లడిగెను - ఇలా! ఏమివెదుకుచున్నావు? ఆ 'ఇలా'యను వచనమును విని (స్త్రీ సంబోధన విని) ధనుర్ధారియై హయమునందున్న రాజు కోపించినవాడై త్రైలోక్య విజయశాలియైన తన ధనువు చూపించెను. మరల ఆమె మహాత్ముడైన రాజును గూర్చి ఇట్లనెను - 'ఇలా! నిన్ను నీవు చూసుకో అనంతరము సత్యవాదినయైన

నన్ను అసత్యవాదినని చెప్పుము' అని. అప్పుడు రాజు తన భుజముల మధ్య ఉన్నతములైన స్తనములను చూచుకొని "ఇదేమి నాకిట్లు జరిగినదేమి" యని చకితుడయ్యెను (43-46).

ఇలోవాచ :-

మూ॥ కిమిదం మమ సఞ్జాతం జానీతే భవతీ స్ఫుటమ్,
వదసర్వం యథా తథ్యంత్వంకా వా వద సువ్రతే॥ ॥47॥

తా॥ నాకిదేమి జరిగినది. నీవు స్పష్ఠముగా ఎరుంగుదువా? ఓ సువ్రతే! నీవు ఎవరు చెప్పు. సమస్తము నిజము చెప్పుము. అని ఇలుడు అడిగెను (47).

యక్షిణ్యువాచ :-

మూ॥ హిమవత్కందర శ్రేష్ఠే సమన్యుర్వసతే పతిః,
యక్షాణామధిపః శ్రీమాంస్తద్భార్యాఽహం తు యక్షిణీ॥ ॥48॥

యత్కందరే భవాన్ రాజా తూపవిష్టః సుశీతలే,
యస్య యక్షా హతా మోహాత్త్వయో హి సంగరం వినా॥ ॥49॥

తతో-హం నిర్గమార్థం తే మృగీ భూత్వా ఉమావనమ్,
ప్రవిష్టాత్వం ప్రవిష్టోఽసి పురా ప్రాహ మహేశ్వరః॥ ॥50॥

యస్త్వత్ర ప్రవిశేన్నద్యః పుమాన్ స్త్రీత్వమవాప్నుతి,
తస్మాత్ స్త్రీత్వమవాప్తోఽసి న త్వం దుఃఖితుమర్హసి,
ప్రౌఢోఽపి కోఽత్ర జానాతి విచిత్రభవితవ్యతామ్॥ ॥51॥

తా॥ యక్షిణి ఇట్లు చెప్పెను - హిమవత్పర్వతపు ఒక శ్రేష్ఠమైన గుహలో నా పతి సమన్యువు నివసించుచున్నాడు. ఆ శ్రీమంతుడు యక్షులకు ప్రభువు. నేను అతని భార్యను, యక్షకాన్తను (48). రాజువైన నీవు ఆ మా గుహయొక్క మిక్కిలి చల్లని ప్రదేశమున కూర్చుంటివి. నా భర్తకు సంబంధించిన యక్షులను నీవు యుద్ధము లేకుండగనే మోహమున చంపివేసితివి (49). అందువలన నిన్నా గుహ నుండి వెడలగొట్టుటకు నేను లేడినై ఈ ఉమావనమున ప్రవేశించితిని. నీవును ప్రవేశించితివి. పూర్వము మహేశ్వరుడిట్లు చెప్పెను (50) - "మందబుద్ధిగల ఏ పురుషుడేని ఈ ఉమావనమున ప్రవేశించునేని అతడు స్త్రీత్వమును పొందగలడు" అని. అందువలన నీవు స్త్రీత్వమును పొందితివి. నీవు దుఃఖించతగదు. ఈ ప్రపంచమున తెలివిగలవాడును జరుగబోవు విచిత్రమైన భవితమును తెలుసుకొనజాలడు (51).

బ్రహ్మోవాచ :-

మూ॥ యక్షిణీ వచనం శ్రుత్వా హయారూఢస్తదా-పతత్,
తమాశ్వాస్వ పునఃశ్వాసైవ యక్షిణీ వాక్యమబ్రవీత్॥ ॥52॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - యక్షిణీ వచనమును విని హయాధిరూఢుడైన ఇలుడు క్రిందపడెను. మరల ఆ యక్షిణియే మహారాజునోదార్చి ఇట్లనెను (52).

యక్షిణ్యువాచ :-

మూ॥ స్త్రీత్వం జాతం జాతమేవ న పుంస్త్వం కర్తుమర్హసి,
గృహాణ విద్యాం స్త్రీయోగ్యాం నృత్యం గీత మలంకృతిమ్,
స్త్రీలాలిత్యం స్త్రీ విలాసం స్త్రీకృత్యం సర్వమేవ తత్॥ ॥53॥

తా॥ యక్షిణీ ఇట్లు చెప్పెను - స్త్రీత్వము కల్గినదేదో కల్గినది. మరల పుంస్త్వమును చేయజాలవు. స్త్రీయోగ్యమైన నృత్యమును, గీతమును, అలంకారమును, స్త్రీలాలిత్యము, స్త్రీ విలాసము, స్త్రీకృత్యము మొదలైన విద్యనంతయు నేర్చుకొనుము (53) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇలా సర్వ మథావాప్య యక్షిణీం వాక్యమబ్రవీత్॥ ॥54॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇలా సమస్తమును తెలుసుకొన్నదై యక్షిణితో ఇట్లనెను (54).

ఇలోవాచ :-

మూ॥ కో వా భర్తా కిం తు కృత్యం పునః పుంస్త్వం కథం భవేత్,
ఏతద్వదస్య కల్యాణీ దుఃఖార్తాయా విశేషతః,
ఆర్తానామార్తిశమనాచ్ఛ్రేయో నాభ్యధికం క్వచిత్॥ ॥55॥

తా॥ ఇలా ఇట్లు పలికెను - "నాకు భర్త ఎవరు? ఏమిచేయతగినది? మరల పుంస్త్వమెట్లు కలుగును? దుఃఖపీడితయైన నాకు ఓ కల్యాణీ! ఈ విషయమును తెల్యచెప్పుము. ఆర్తుల బాధలను శమింపచేయుటకు మించిన శ్రేయస్సు వేరొకటి లేదుకదా!" అని (55).

దక్షిణ్యువాచ :-

మూ॥ బుధః సోమసుతో నామ వనాదస్మాచ్చ పూర్వతః,
ఆశ్రమస్తస్య సుభగే పితరం నిత్యమేష్యతి॥ ॥56॥

అనేనైవ పథా సోమం పితరం స బుధో గ్రహః,
ద్రష్టం యాతి తతో నిత్యం నమస్కర్తుం తథైవ చ॥ ॥57॥

యదా యాతి బుధః శాన్తస్తదాఽఽత్మానం దర్శయ[1],
తం దృష్ట్వా త్వం తు సుభగే సర్వకామానవాప్స్యసి॥ ॥58॥

తా॥ సోముని కుమారుడు బుధుడనువాడు కలడు. ఓ సుభగా! ఈ వనమునకు తూర్పుగ అతని ఆశ్రమము కలదు. అతడు నిత్యము చూడబోవును (56). గ్రహమైన ఆ బుధుడు తన తండ్రియైన సోముని చూచుటకు నిత్యము ఇదేమార్గమున వెళ్లును. అచ్చట అతనికి నమస్కరించును (57). శాన్తుడైన బుధుడు వెళ్లునప్పుడు నీవతనికి అగుపడుము. ఓ సుభగా! నీవు అతని దర్శించుకొని సకల కోరికలను పొందగలవు (58).

బ్రహ్మోవాచ :-

మూ॥ తామాశ్వస్య తతః సుభ్రూః యక్షిణ్యన్తరధీయత,
యక్షిణీ సా తమాచష్ట యక్షోఽపి సుఖమాప్తవాన్॥ ॥59॥

ఇలసైన్యం చ తత్రాఽఽసీత్తద్గతం చ యథాసుఖమ్,
ఉమావన స్థితా చేలా గాయన్తీ నృత్యతీ పునః॥ ॥60॥

స్త్రీభావమను చేష్టన్తీ స్మరన్తీ కర్మణో గతిమ్,

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఆ ఇలా స్త్రీని ఓదార్చినదై సభ్రూ అగు యక్షిణీ అన్తర్ధానము నొందెను. ఆ యక్షిణి వెళ్లి ఆ విషయమునంతయు ఆ తన భర్తకు చెప్పెను. యక్షుడును ఆనందపడెను (59). ఇలరాజు యొక్క సైన్యము ఆ గుహయందే ఉన్నదై సుఖముగా నివసించుచుండెను. అచ్చట ఉమావనమున నున్న ఇలా గానము చేయుచు, మరియు నృత్యము చేయుచు స్త్రీ భావమునకు తగ్గట్లు మెలగునదై కర్మ గతిని తలపోయుచుండెను (60&$\frac{1}{2}$).

మూ॥ కదాచిత్క్రియమాణే తు ఇలయా నృత్యకర్మణి॥ ॥61॥

తామపశ్యద్బుధో ధీమాన్పితరం గన్తుముద్యతః,
ఇలాం దృష్ట్వా గతిం త్యక్త్వా తామాగత్యాబ్రవీద్బుధః॥ ॥62॥

తా॥ ఒకానొకప్పుడు ఇలా నృత్యమును చేయుచుండగ తండ్రి వద్దకు వెళ్లుచున్న ధీమంతుడగు బుధుడు ఆమెను చూచెను. ఇలా కాంతను చూచి తన గమనమును మార్చుకొని, ఆమెవద్దకు వచ్చి బుధుడిట్లడిగెను (62) -

బుధ ఉవాచ :-
మూ॥ భార్యా భవ మమ స్వస్థా సర్వాభ్య స్త్వం ప్రియా భవ॥ ॥63॥

తా॥ బుధుడిట్లు పలికెను - 'స్వస్థ చిత్తముకలదానవై నీవు నాకు భార్యవగుము. అందరికంటె నీకు నావు ప్రియమైనదాని వగుము' అని (63).

బ్రహ్మోవాచ :-
మూ॥ బుధవాక్యమిలా భక్త్యా త్వభినన్ద్య తథాకరోత్,
స్మృత్వా చ యక్షిణీవాక్యం తతస్తుష్టాఽభవ న్మునే॥ ॥64॥

బుధో రేమే తయా ప్రీత్యా నీత్వా స్వస్థాన ముత్తమమ్,
సా చాపి సర్వభావేన తోషయామాస తం పతిమ్,
తతో బహుతిథే కాలే బుధస్తుష్టోఽవదత్ప్రియామ్॥ ॥65॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇలా బుధుని వాక్యమును అంగీకరించి అతనికి భార్యయయ్యెను. యక్షిణి మాటలను స్మరించుకొని ఆ ఇలా దానితో తృప్తిపడెను (64). ఓ నారదా! బుధుడు ఆమెను తన నివాసమునకు కొనిపోయి సంతోషముతో ఆమెతో భోగించెను. ఆ ఇలాకాన్తయు పతియైన ఆ బుధుని హృదయపూర్వకముగా సంతోషపెట్టెను(65).

బుధ ఉవాచ :-
మూ॥ కిం తే దేయం మయా భద్రే ప్రియం యన్మనసి స్థితమ్॥ ॥66॥

తా॥ ఓ కల్యాణీ! మనస్సులో ఏమున్నది? నేను నీకు ఏమి ఇవ్వవలెనని బుధుడడిగె (66).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్యసమకాలం తు పుత్రం దేహీత్యభాషత,
ఇలా బుధం సోమసుతం ప్రీతిమన్తం ప్రియం తధా॥ ॥67॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అతని వాక్యమును వినినంతనే ఇలాకాన్తయు తనయెడ ప్రీతిగలిగియున్నట్టి, తనకు ప్రియుడును అగు సోమసుతుడగు బుధునితో పుత్రుని ఒసగుమని కోరెను (67).

బుధ ఉవాచ :-

మూ॥ అమోఘమేతన్మద్వీర్య తథా ప్రీతి సముద్భవమ్,
పుత్రస్తే భవితా తస్మాత్ క్షత్రియో లోకవిశ్రుతః॥ ॥68॥

సోమవంశకరః శ్రీమానాదిత్య ఇవ తేజసా,
బుద్ధ్యా బృహస్పతిసమః క్షమయా పృథివీసమః॥ ॥69॥

వీర్యేణాఽఽజౌ హరిరివ కోపేన హుతభుగ్యథా॥ ॥70॥

తా॥ బుధుడిట్లు చెప్పెను - ఈ నా వీర్యము అమోఘమైనది. అందునా ప్రేమతో కలిగినది. అందువలన నీకు లోకప్రసిద్ధుడైన క్షత్రియుడు పుత్రుడుగా జన్మించగలడు (68). అతడు సోమవంశకరుడు. శోభాయమానుడై సూర్యుని వంటి తేజస్సుతో, బుద్ధిలో బృహస్పతితో సమానుడై, ఓర్పులో పృథివీ సమానుడై, యుద్ధమున పరాక్రమముతో హరికి సమానుడై, అట్లే కోపమున అగ్నికి ఈడై విరాజిల్లగలడు (69, 70).

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్మిన్నుత్పద్యమానే తు బుధపుత్రే మహాత్మని,
జయశబ్దశ్చ సర్వత్ర త్వాసీచ్చ సురవేశ్మని॥ ॥71॥

బుధపుత్రే సముత్పన్నే తత్రాఽఽజగ్ముః సురేశ్వరాః,
అహమప్యాగమం తత్ర ముదా యుక్తో మహామతే॥ ॥72॥

తా॥ మహాత్ముడైన ఆ బుధపుత్రుడు జన్మించినవాడు కాగా స్వర్గము నందంతట జయజయ ధ్వానములు కలిగెను (71). బుధపుత్రుడు జన్మించగా సురాధిపతులు అచ్చటికి వచ్చిరి. ఓ మహామతీ! నేను కూడ సంతోషముతో కూడినవాడనై అచ్చటికి వచ్చితిని (72).

మూ॥ జాతమాత్రః సుతో రావమకరోత్స పృథు స్వరమ్,
తేన సర్వేఽప్యవోచన్వై సంగతా ఋషయః సురాః॥ ॥73॥

యస్మాత్ పురూరవోఽస్యేతి తస్మాదేష పురూరవాః
స్యాదిత్యేవం నామ చక్రుః సర్వే సంతుష్టమానసాః॥ ॥74॥

న శీఘ్రం వృద్ధిమగమత్ శుక్లపక్షే సుతం శుభామ్,
ధనుర్వేదం సప్రయోగం బుధః ప్రాదాత్తదాఽఽత్మజే॥ ॥75॥

తా॥ ఆ కుమారుడు పుట్టినంతనే పృథు స్వరముగా (గట్టిగా) శబ్దము చేసెను. అందుచే అచ్చట చేరిన ఋషులు,

సురులు అందరును (73) వీడు గట్టిగా అరచుచున్నాడు గాన పురూరవుడు అగుగాక యని నామకరణము చేసిరి. అందరును సంతోషించిరి (74). శుభమైన శుక్లపక్షమున ఆ బుధుడు తన పుత్రునకు శీఘ్రమున ప్రయోగసహితముగా ధనుర్వేదము నొసంగెను (75).

మూ॥ స శ్రీఘ్రం వృద్ధి మగమత్ శుక్లపక్షే యథా శశీ,
సమాతరం దుఃఖయుతాం సమీక్ష్యేలాం మహామతిః,
నమస్యాథ వినీతాత్మా ఇలామైలోఽబ్రవీదిదమ్॥ ॥76॥

తా॥ ఆ బాలుడు శీఘ్రముగా శుక్లపక్ష చంద్రునివలె వృద్ధి పొందెను. ఆ మహామతి దుఃఖించెడు తల్లియైన ఇలాదేవిని చూచి వినయముతో నమస్కరించి ఇలాపుత్రుడు ఇట్లు పలికెను (76).

ఐల ఉవాచ :-

మూ॥ బుధో మాతర్మమ పితా తవ భర్తా ప్రియస్తథా,
అహం చ పుత్రః కర్మణ్యః కస్మాత్తే మనసో జ్వరః॥ ॥77॥

తా॥ ఇలాపుత్రుడిట్లనెను :- "ఓ మాతా! బుధుడు నాకు తండ్రి, అట్లే నీకు ప్రియమైన భర్త. కర్మకుశలుడనగు నేను నీ పుత్రుడను. ఇక నీ మనస్సునకు బాధయేల?" అని (77).

ఇలో వాచ :-

మూ॥ స్తయం పుత్ర బుధో భర్తా త్వం చ పుత్రో గుణాకరః,
భర్తృ పుత్రకృతా చిన్తా న మమాస్తి కదాచన॥ ॥78॥

తథాఽపి పూర్వజం కించిద్దుఃఖం స్మృత్వా పునః పునః,
చిన్తయేయం మహాబుద్ధే తతో మాతరమబ్రవీత్॥ ॥79॥

తా॥ పుత్రా! నీవు చెప్పినది నిజము. బుధుడు భర్తా, గుణాకరుడవైన నీవు పుత్రుడవు. నాకు భర్తను గూర్చిగాని పుత్రుని గూర్చి గాని విచారము ఎప్పుడును లేదు. కాని (78) పూర్వము కల్గిన దుఃఖమును స్మరించుకొని ఓ బుద్ధిమంతుడా! నాకు మరల మరల దుఃఖము కలుగుచున్నది. అని ఇలా చెప్పగ పుత్రుడు తల్లితో ఇట్లు అనెను (79).

ఐల ఉవాచ :-

మూ॥ నివేదయస్వ మేమాతస్తదేవ ప్రథమం మమ॥ ॥80॥

తా॥ ఇలాపుత్రుడిట్లనెను - 'మాతా! దానినే ముందుగా నాకు తెలుపుము" అని (80).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇలాచైన మువాచేదం రహోవాచం కథం వదే,
తథాఽఽపి పుత్ర తే వచ్మి పిత్రోః పుత్రో యతో గతిః,
మగ్మానాం దుఃఖ పాథోఽబ్ధౌ పుత్రః ప్రవహణం పరమ్॥ ॥81॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఇలయు అతనితో ఇట్లు చెప్పెను - రహస్య సంబంధమైన విషయమునెట్లు చెప్పుదును? అయినప్పటికీ పుత్రా! నీకు చెప్పెదను. తల్లిదండ్రులకు పుత్రుడే గతికదా! దుఃఖసంద్రములో మునిగిన తల్లిదండ్రులకు పుత్రుడు ముఖ్యమైన తెప్ప (చిన్ననావ) కదా (81).

మూ॥ తన్మాతృవచనం శ్రుత్వా వినీతః ప్రాహ మాతరమ్,
పాదయోః పతితశ్చాపి వద మాతర్యథా తథా॥ ॥82॥

తా॥ తల్లియొక్క ఆ మాటలు వినిన తనయుడు వినయముతో తల్లిని గూర్చి ఇట్లు పలికెను. తల్లి పాదములపైకూడ పడెను మరియు మాతా! ఏమిజరిగినదో దానిని యథాతథముగా చెప్పుము (82) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ సా పురూరవసం ప్రాహ ఇక్ష్వాకూణాం తథా కులమ్,
తత్రోత్పత్తిం స్వస్య నామ రాజ్య ప్రాప్తిం ప్రియాన్ సుతాన్॥ ॥83॥

పురోధసం వసిష్ఠం చ ప్రియాం భార్యాం స్వకం పదమ్,
వననిర్యాణమేవాథ అమాత్యానాం పురోధసః॥ ॥84॥

ప్రేషణంచ నగర్యాం తాం మృగయాసక్తిమేవచ,
హిమవత్కందరగతిం యక్షేశ్వరగృహే గతిమ్॥ ॥85॥

ఉమావనప్రవేశం చ స్త్రీత్వప్రాప్తి మశేషతః,
మహేశ్వరాజ్ఞయా తత్ర చాప్రవేశం నరస్య తు॥ ॥86॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - ఆ ఇలా పురూరవునితో ఇక్ష్వాకు రాజుల వంశమును గూర్చి, అందు తన పుట్టుక - పేరు, రాజ్యప్రాప్తి, ప్రియమైన తన పుత్రులు (83), పురోహితుడైన వసిష్ఠుడు, ప్రియమైన భార్య గూర్చి, తన పదమును, వనగమనమును, అమాత్యులను పురోహితుని నగరికి పంపించుట గూర్చి, తన మృగయాసక్తి, హిమాలయ కధరప్రాప్తి యక్షేశ్వరుని ఇంటనుండటము మొదలైనవానిని గూర్చి చెప్పెను (84, 85). మరియు ఉమావన ప్రవేశమును, స్త్రీత్వ ప్రాప్తిని సంపూర్ణముగా చెప్పెను. మహేశ్వరుని ఆజ్ఞచే ఆ ఉమావనమున నరునకు ప్రవేశము లేకుండుట అను అంశములను చెప్పెను (86).

మూ॥ యక్షిణీవాక్యమప్యస్య వరదానం తధైవ చ,
బుధ ప్రాప్తిం తథా ప్రీతిం పుత్రోత్పత్యాద్యశేషతః॥ ॥87॥

కథయామాస తత్సర్వం శ్రుత్వా మాతర మబ్రవీత్,
పురూరవః కిం కరోమి కిం కృత్వా సుకృతం భవేత్॥ ॥88॥

ఏవతావతా తే తృప్తిశ్చేదలమేతేన చామ్బికే,
యదప్యన్యన్మనోవర్తి తదప్యాజ్ఞాపయస్తవ మే॥ ॥89॥

తా॥ మరియు తనకు యక్షిణి చెప్పిన మాటలు, శ్రేష్ఠమైన గానము, అట్లే బుధప్రాప్తి, అట్లే ప్రీతి, పుత్రోత్పత్తి మొదలైన విషయములను సర్వమును నిశ్శేషముగా చెప్పెను. విని పురూరవుడు తల్లిని అడిగెను. ఏమి చేయుదును?

ఏమి చేసిన బాగుండును? ఇంతటితోనే నీకు తృప్తి యున్న అమ్మా! ఇట్లే ఉండదగును. లేదా ఏదేని నీ మనస్సులో నున్నచో దానిని కూడా నాకు ఆజ్ఞాపించుము (89) అని.

ఇలా ఉవాచ :-

మూ॥ ఇచ్ఛేయం పుస్త్వముత్కృష్ట మిచ్ఛేయం రాజ్యముత్తమమ్,
అభిషేకం చ పుత్రాణాం తవ చాపి విశేషతః॥ ॥90॥

దానం దాతుం చ యష్టుం చ ముక్తిమార్గస్య వీక్షణమ్,
సర్వం చ కర్తుమిచ్ఛామి తవ పుత్ర ప్రసాదతః॥ ॥91॥

తా॥ ఇలా ఇట్లనెను - పుత్రా ఉత్కృష్టమైన పుంస్త్వమును కోరెదను, ఉత్తమమైన రాజ్యమును కోరుచున్నాను. పుత్రులకు, ముఖ్యముగా నీకు అభిషేకము కోరుచున్నాను. దానము చేయకోరుచున్నాను. యజ్ఞములు చేయ, ముక్తిమార్గమును వెతుకుటకు పుత్రా! నీ అనుగ్రహమున అన్నియు చేయగోరుచున్నాను (90, 91).

పుత్ర ఉవాచ :-

మూ॥ ఉపాయం త్వా తు పృచ్ఛామి యేన పుంస్త్వమవాప్స్య, సి
తపసో వాఽన్యతో వాఽపి వదస్వమమ తత్వతః॥ ॥92॥

తా॥ నీవు ఎట్లు పుంస్త్వమును పొందగలవో అట్టి ఉపాయమును నిన్ను అడుగుచున్నాను. తపస్సు చేతనా, లేదా వేరొకదానిచేతనా? నాకు వాస్తవమును తెల్పుము (92) అని పుత్రుడడిగెను.

ఇలా ఉవాచ :-

మూ॥ బుధం త్వం పితరం పృచ్ఛ గత్వా పుత్ర యథార్థవత్,
స తు సర్వం తుజానాతి ఉపదేక్ష్యతి తే హితమ్॥ ॥93॥

తా॥ ఇలా ఇట్లు చెప్పెను - తండ్రియైన బుధుని చెంతకు వెళ్లి పుత్రా నీవు అతనినడుగుము. అతడు ఉన్న విషయమును అంతయు ఎరుగును. నీకు హితమును ఉపదేశించగలడు (93).

బ్రహ్మోవాచ :-

మూ॥ తన్మాతృ వచనాదైలో గత్వా పితరమబ్జసా,
ఉవాచ ప్రణతో భూత్వా మాతుః కృత్యం తథాఽఽత్మనః॥ ॥94॥

తా॥ అవిధమైన తల్లి మాటలు విని ఐలుడు వినమ్రముగా తండ్రిని చేరబోయి ప్రణమిల్లినవాడై తల్లి విషయమును, తన కృత్యమును ప్రశ్నించెను (94) అని బ్రహ్మ పలికెను.

బుధ ఉవాచ :-

మూ॥ ఇలం జానే మహాప్రాజ్ఞ ఇలాం జాతాం పునస్తథా
ఉమావనప్రవేశం చ శంభోరాజ్ఞాం తథైవ చ॥ ॥95॥

తస్మాచ్ఛమ్భు ప్రసాదేన ఉమాయాశ్చ ప్రసాదతః,
విశాపో భవితా పుత్ర తావారాధ్య న చాన్యథా॥ ॥96॥

తా॥ బుధుడిట్లు చెప్పెను - ఓయీ మహాప్రాజ్ఞా! నేను ఇలుని ఎరుగుదు. మరల ఇలాగా ఐన దానిని ఎరుగుదును. అతడు ఉమావనమును ప్రవేశించుటను. అందు శంకరుని ఆజ్ఞను నేనెరుంగుదును (95). అందువలన శివుని అనుగ్రహముతో పార్వతి ప్రసాదమున పుత్రశాపమోక్షము కాగలదు. వారిని ఆరాధించిన కాగలదు. వేరువిధముగా కానేకాదు (96).

పురూరవా ఉవాచ :-

మూ॥ పశ్యేయం తం కథం దేవం కథం వా మాతరం శివామ్,
తీర్థాద్వా తపసో వాఽపి తత్పితః ప్రథమం వద॥ ॥97॥

తా॥ పురూరవుడిట్లనెను - "ఆ పరమేశ్వరుని ఎట్లు కనుగొందును? లేదా భవానీ మాతనెట్లు దర్శింతును? తీర్థమునకు వెళ్లుటవలననా? లేదా తపస్సువలననా? ఓ పితా! మొదట చెప్పుము? (97)

బుధ ఉవాచ :-

మూ॥ గౌతమీం గచ్ఛపుత్ర త్వం తత్రాఽఽస్తే సర్వదా శివః,
ఉమయా సహితః శ్రీమాఞ్ఛపహన్తా వరప్రదః॥ ॥98॥

తా॥ "ఓ పుత్రా! నీవు గౌతమీనదికి వెళ్లుము. అక్కడ శివుడు పార్వతితో కూడినవాడై ఎల్లప్పుడు నివసించియుండును. అతడు శాపమును తొలగించగలడు. వరములనీయగలడు" అని బుధుడు చెప్పెను (98).

బ్రహ్మోవాచ :-

మూ॥ పురూరవాः పితుర్వాక్యం శ్రుత్వా తు ముదితోఽభవత్,
గౌతమీం తపసే ధీమాన్ గఙ్గాం త్రైలోక్యపావనీమ్॥ ॥99॥

పుంస్త్వమిచ్ఛంస్తథా మాతుర్జగామ తపసే త్వరన్,
హిమవన్తం గిరిం నత్వా మాతరం పితరం గురుమ్॥ ॥100॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పురూరవుడు తండ్రి మాటలు విని సంతోషించెను. ఆ బుద్ధిమంతుడు తపస్సుకై త్రైలోక్య పావనియైన గౌతమి యనెడు గంగానదికి వెళ్లెను (99). హిమవద్గిరికి, తల్లికి, పూజ్యుడగు తండ్రికి నమస్కరించినవాడై తల్లికి పుంస్త్వము కలుగుటకు కోరినవాడై తపస్సుకై త్వరపడుచు గౌతమీ నదివైపు వెళ్ళుచుండెను

మూ॥ గచ్ఛన్తమన్వగాత్పుత్రమిలా సోమసుతస్తథా,
తే సర్వే గౌతమీం ప్రాప్తా హిమవత్పర్వతోత్తమాత్॥ ॥101॥

తత్ర స్నాత్వా తపః కించి త్కృత్వా చక్రుः స్తుతిం పరామ్,
భవస్య దేవదేవస్య స్తుతిక్రమ మిమం శృణు॥ ॥102॥

బుధ స్తుష్టావ ప్రథమ మిలా చ తదనన్తరమ్,
తతः పురూరవాः పుత్రో గౌరీం దేవీం చ శంకరమ్॥ ॥103॥

తా॥ వెళ్లుచున్న పుత్రుని ఇలా మరియు బుధుడును అనుసరించెను, వారందరను ఉత్తమమైన హిమవత్పర్వతమునుండి గౌతమిని చేరుకొనిరి (101). అందు స్నానమాచరించి కొంచెము తపస్సు చేసి భవుడను దేవదేవుని శ్రేష్ఠమైన

స్తుతిని గావించిరి. ఆ సుత్రిక్రమమును వినుము (102). మొదట బుధుడు స్తుతించెను. తదనంతరము ఇలా స్తుతి గావించెను. అనంతరము పుత్రుడైన పురూరవుడు గౌరీదేవిని, శంకరుని కూడ స్తుతించెను (103).

బుధ ఉవాచ :-

మూ॥ యౌ కుఙ్కుమేన స్వశరీరజేన స్వభావహేమ ప్రతిమౌ సరూపౌ,
యావర్చితౌ స్కన్దగణేశ్వరాభ్యాం, తౌ మే శరణ్యౌ శరణం భవేతామ్॥ ॥104॥

తా॥ స్వభావసిద్ధముగా బంగారువన్నె గల ఎవరైతే తమ శరీరమునుండి పుట్టిన కుంకుమచే సమానమైన రూపము గలవారో, ఎవరైతే స్కందునిచే, గణేశ్వరుని చేతను పూజింపబడిరో అట్టి పార్వతీపరమేశ్వరులు నాకు శరణమగుదురుగాక (104).

ఇలోవాచ :-

మూ॥ సంసార తాపత్రయ దావ దగ్ధాః,
శరీరిణో యౌ పరిచిన్తయన్తః,
సద్యః పరాం నిర్వృతి మాప్నువన్తి,
తౌ శంకరౌ మే శరణం భవేతామ్॥ ॥105॥

ఆర్తాహ్యహం పీడితమానసా తే, క్లేశాది గోప్తా న పరో-స్తి కశ్చిత్,
దేవ! త్వదీయౌ చరణౌ సుపుణ్యౌ, తౌమే శరణ్యౌ శరణం భవేతామ్॥ ॥106॥

తా॥ సంసారమందలి తాపత్రయ (ఆధ్యాత్మిక-ఆధిభౌతిక-ఆధిదైవిక) మనెడు దావాగ్నిచే దహించబడు మానవులు ఎవరినైతే భావించువారై వెంటనే పరమానందమును తృప్తిని పొందుచున్నారో అట్టి పార్వతీ పరమేశ్వరులు నాకు శరణమగుదురుగాక (105). మనోవ్యధచే పీడితురాలనగు ఆర్తురాలను. క్లేశాదుల నుండి కాపాడినవాడు నీకంటె అన్యుడు లేదు. దేవా! మిక్కిలి పుణ్యములైన ఆ నీ చరణములే శరణ్యములు. అట్టి చరణములను నాకు శరణమగుగాక (106).

పురూరవా ఉవాచ :-

మూ॥ యయోస్సకాశాదిదమభ్యుదైతి ప్రయాతి చాన్తే లయమేవ సర్వమ్,
జగచ్చరణ్యౌ జగదాత్మకౌ తు, గౌరీ హరౌ మే శరణం భవేతామ్॥॥107॥

యౌ దేవవృన్దేషు మహోత్సవే తు పాదౌగృహణేశ(తి) గిరీశపుత్ర్యాః,
ప్రోక్తం ధృతౌ ప్రీతివశాచ్ఛివేన, తౌ మే శరణ్యౌ శరణం భవేతామ్॥ ॥108॥

తా॥ ఎవరివలన ఈ ప్రపంచము పుట్టుచున్నదో అన్తమున సర్వము కూడ ఎవరిలో లయమును పొందుచున్నదో ప్రపంచమునకు శరణములైనవారో, జగదాత్మకములు నగువారో అట్టి గౌరీ శంకరులు నాకు శరణమగుదురుగాక (107). మహోత్సవమున దేవతా బృందములు ఉపస్థితి కాగా ప్రీతివశమున శంకరుడు 'పర్వతపుత్రియొక్క పాదములు గ్రహించుము' అని చెప్పినవాడు కాగా, ఏ పాదములు దేవబృందముచే శిరసాధరించబడినవో అట్టి శరణ్యములైన గిరిజా పాదములు నాకు శరణమగుగాక (108).

శ్రీ దేవ్యువాచ :-

మూ॥ కిమభీష్టం ప్రదాస్యామి యుష్మభ్యం తద్వదన్తు మే,
కృతకృత్యాः స్థ భద్రం వో దేవానామపి దుష్కరమ్॥ ॥109॥

తా॥ శ్రీ పార్వతేదేవి ఇట్లనెను - మీకు ఇష్టమైన కోరిక ఏమి? నేను ఏమి ఇవ్వవలెను? నాకు చెప్పుడు (109) అని.

పురూరవా ఉవాచ :-

మూ॥ ఇలో రాజా తవాజ్ఞాత్వా వనం ప్రావిశదమ్బికే!
తత్ క్షమస్వ సురేశాని పుంస్త్వం దాతుం త్వమర్హసి॥ ॥110॥

తా॥ ఓ అమ్బికా! ఇల భూపతి తెల్యక నీ వనమున ప్రవేశించెను. దానిని క్షమించుము. ఓ సర్వేశ్వరీ! అతనికి మరల పుంస్త్వమును ప్రసాదించెదవుగాక అని పురూరవుడు అడిగెను (110).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యువాచ తాన్‌సర్వాన్భవస్య తు మతే స్థితా,
తతः స భగవానాహ దేవీవాక్యరతः సదా॥ ॥111॥

తా॥ భవుని మతమును తెలుసుకొని ప్రవర్తించెడు భవానీ వారందరితో "అట్లే యగుగాక యని చెప్పెను. అనంతరము దేవీ వాకములందు రతుడు (ప్రీతుడు) అగు భగవంతుడు ఇట్లనెను (111).

శివ ఉవాచ :-

మూ॥ అత్రాభిషేకమాత్రేణ పుంస్త్వం ప్రాప్నోత్యయం నృపः॥ ॥112॥

తా॥ ఈ గౌతమియందు స్నానము చేసినంతనే ఈరాజు పుంస్త్వమును పొందును అని (113).

బ్రహ్మోవాచ :-

మూ॥ స్నాతాయా బుధభార్యాయాः శరీరాద్వారి సస్రువే,
నృత్యం గీతం చ లావణ్యం యక్షిణ్యా యదుపార్జితమ్॥ ॥113॥

తత్సర్వం వారిధారాభిర్గఙ్గామ్భసి సమావిశత్,
నృత్యా గీతా చ సౌభాగ్యా ఇమా నద్యో బభూవిరే॥ ॥114॥

తాశ్చాపి సఙ్గతా గఙ్గాం తే తే పుణ్యాः సఙ్గమాస్త్రయः,
తేషు స్నానం చ దానం చ సురరాజ్యఫలప్రదమ్॥ ॥115॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - స్నానము చేసినట్టి బుధుని భార్యయొక్క శరీరము నుండి నీరు స్రవించెను. యక్షిణి వలన నేర్చుకొన్నట్టి నృత్య-గీత-లావణ్యములు అదియంతయు వారి ధారలతో గఙ్గాజలమున చేరిపోయెను. నృత్య, గీత (లావణ్య) సౌభాగ్యా అను నదులయ్యెను (113&114). అవియు గంగను సంగమించినవి. అవి మూడును పుణ్యములైన సంగమత్రయమయ్యెను. వానిలో స్నానము, దానమును సురరాజ్య ఫలము నొసంగును(115).

మూ॥ ఇలా పుంస్త్వ మవాప్యాథ గౌరీశంభోః ప్రసాదతః,
మహాభ్యుదయసిద్ధ్యర్థం వాజిమేధమథాకరోత్॥ ॥116॥

పురోధసం వసిష్ఠం చ భార్యాం పుత్రాం స్తథైవ చ,
ఆమాత్యాంశ్చ బలం కోశమానీయ స నృషోత్తమః॥ ॥117॥

చతురఙ్గం బలం రాజ్యం దణ్డకేఽస్థాపయత్తదా,
ఇలస్య నామ్నా విఖ్యాతం తత్ర తత్పురముచ్యతే॥ ॥118॥

తా॥ అనంతరము ఇలా గౌరీశంకరుల అనుగ్రహమున పుంస్త్వమును పొంది మహాభ్యుదయ సిద్ధికై అశ్వమేధ యాగమును చేసెను (116). అచ్చటికి పురోహితుడగు వసిష్ఠుని, భార్యను, అట్లే పుత్రులను, మంత్రులను, బలమును, కోశమును తెప్పించి ఆ నృపోత్తముడు ఆ అశ్వమేధమును చేసెను (117). అప్పుడు చతురఙ్గబలములను, రాజ్యమును దండకారణ్యమున ఉంచెను. అక్కడ అప్పుడు ఇలుని పేర వెలసిన పురము ఇలాపురమని పిలువబడినది (118).

మూ॥ పూర్వజాతానథో పుత్రాన్సూర్యవంశక్రమాగతే,
రాజ్యేఽభిషిచ్య పశ్చాత్తమైలం స్నేహాదసిఞ్చయత్॥ ॥119॥

సోమవంశకరః శ్రీమానయం రాజా భవేదితి,
సర్వేభ్యో మతిమానేభ్యో జ్యేష్ఠఃశ్రేష్ఠోఽభవన్మునే॥ ॥120॥

తా॥ అనంతరము ఇలుడు తనకు మొదట పుట్టిన పుత్రులను కులక్రమాగతమైన రాజ్యమున అభిషిక్తులను చేసి, అనంతరము స్నేహముతో ఐలుని (పురూరవుని) నూతన రాజ్యమునకు అభిషిక్తు గావించెను (119). ఇతడు సోమవంశకరుడైన రాజు అగుగాక అని తలంచెను. ఓ మునే! నారదా! ఇతడు పుత్రులందరిలో జ్యేష్ఠుడు శ్రేష్ఠుడు బుద్ధిమంతుడయ్యెను (120).

మూ॥ యత్ర చ క్రతవో వృత్తాః ఇలస్య నృపతేః శుభాః,
యత్ర పుంస్త్వమవాప్యాథ యత్ర పుత్రాః సమాగతాః ॥121॥

యక్షిణీదత్తనృత్యాదిగీతసౌభాగ్యమఙ్గలాః,
నద్యో భూత్వా యత్ర గఙ్గాం సఙ్గతాస్తాని నారద॥ ॥122॥

తీర్థని శుభదాన్యాసన్సహస్రాణ్యథ షోడశ,
ఉభయో స్తీరయోస్తాత తత్ర శంభురిలేశ్వరః,
తేషు స్నానం చ దానం చ సర్వక్రతు ఫలప్రదమ్॥ ॥123॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే తీర్థమాహాత్మ్యే
బుధేలా పురురవో వసిష్ఠ నృత్య గీత సౌభాగ్య ఇలేశ్వరాది శోడశ సహస్ర తీర్థవర్ణనం నామాష్టాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకోన చత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ ఎచ్చటనైతే ఇలభూపతి యొక్క శుభక్రతువులు చేయబడినవో, ఇక్కడైతే ఇలభూపతికి మరల పుంస్త్వము కలిగి అనంతరము అతని పుత్రులు చేరుకొనిరో *(121)*, యక్షిణిచే నేర్పబడిన నృత్య-గీత-సౌభాగ్యమంగళాదులు నదులై ఎక్కడైతే నారదా! గంగను కూడినవో *(122)*, అట్టి ఈ గౌతమికి ఉభయతీరములందు పదునారువేల తీర్థములు శుభదాయకములై యున్నవి. నాయనా! అక్కడే ఇలేశ్వరుడను పేర శంకరుడు నివసించుచున్నాడు. అట్టి తీర్థములలో స్నానము, దానమునూ సర్వక్రతు ఫలము నొసంగును *(123)*.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషి సంవాదమున తీర్థమాహాత్మ్యమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున బుధ, ఇలా, పురూరవ, వసిష్ఠ, నృత్య, గీత, సౌభాగ్య, ఇలేశ్వర మొదలగు పదునారువేల తీర్థముల వర్ణనమనెడి నూట ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ముప్పది తొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ నవాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చత్వారింశత్తమోఽధ్యాయః

40. చక్రతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ చక్రతీర్థమితి ఖ్యాతం బ్రహ్మ హత్యాదినాశనమ్,
యత్ర చక్రేశ్వరో దేవఃచక్రమాప యతో హరిః॥ ॥1॥

యత్ర విష్ణుః స్వయం స్థిత్వా చక్రార్థం శంకరం ప్రభుః,
పూజయామాస తత్తీర్థం చక్రతీర్థముదాహృతమ్॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - చక్రతీర్థము బ్రహ్మహత్యా వినాశకరమైనదిగా ప్రసిద్ధమైనది. అక్కడ చక్రేశ్వరుడైన విష్ణుదేవుడు చక్రమును పొందెను (1). అక్కడ ఉన్నవాడై చక్రముకొరకై స్వయముగ శంకరుని పూజించెను. అందువలన ఆ తీర్థము చక్రతీర్థమని చెప్పబడినది (2).

మూ॥ యస్య శ్రవణ మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే,
దక్ష క్రతౌ ప్రవృత్తే తు దేవానాం చ సమాగమే॥ ॥3॥

దక్షేణ దూషితే దేవే శివే శర్వే మహేశ్వరే,
అనాహ్వానే సరేశస్య దక్ష చిత్తే మలీమసే॥ ॥4॥

దాక్షాయణ్యా శ్రుతే వాక్యే అనాహ్వానస్య కారణే,
అహల్యాయాం చోక్తవత్యాం కుపితాఽభూ త్సురేశ్వరే॥ ॥5॥

తా॥ ఆ చక్రతీర్థమును గూర్చి వినంతనే నరుడు సకల పాపములనుండి ముక్తిని పొందుచున్నాడు. దక్ష క్రతువు ప్రారంభము కాగా దేవతలందరు వచ్చినవారు కాగా (3) దేవుడు, శివకరుడు శర్వుడునైన మహేశ్వరుడు దక్షునిచే దూషింపబడినవాడగుచుండగ సురేశ్వరుడైన శివునకు ఆహ్వానము లేకపోగా, దక్షుని చిత్తము మలినము కాగా (4) అహల్య అనాహ్వానమునకు కారణము చెప్పగా దాక్షాయణీదేవి ఆ మాటలు విని సురేశ్వరియైన దాక్షాయణి కోపించినదయ్యెను (5).

మూ॥ పితరం నాశయే పాపం క్షమేయం న[1] కథంచన,
శృణ్వతీ దోషవాక్యాని పిత్రాచోక్తాని భర్తరి॥ ॥6॥

పత్యుః శృణ్వన్తి యా నిన్దాం తాసాం పాపావధిః కుతః,
యాదృశస్తాదృశో వాఽపి పతిః స్త్రీణాం పరా గతిః॥ ॥7॥

తా॥ "పాపుడైన తండ్రిని నాశము చేసెను. ఏవిధముగను క్షమించను". తన భర్త విషయమున తండ్రి పలికిన దోషవాక్యములను వినుచున్నదై సతీదేవి పై విధముగా పలికినిది (6). ఏ స్త్రీలైతే భర్తయొక్క నిందను వింటారో వారి పాపమునకు అవధి ఎక్కడిది. భర్త ఎటువంటివాడైనప్పటికిని స్త్రీలకు పతియే పరమగతికదా! (7)

మూ॥ కిం పునః సకలాధీశో మహాదేవో జగద్గురుః,
శ్రుతం తన్నిన్దనం తర్హి ధారయామి న దేహకమ్॥ ॥8॥

తస్మాత్తక్ష్య ఇమం దేహమిత్యుక్త్వా సా మహాసతీ,
కోపేన మహతాఽఽ విష్టా ప్రజజ్వాల సురేశ్వరీ॥ ॥9॥

తా॥ కాగా సకలలోకాధీశుడు, జగద్గురువునైన మహేశ్వరుడు నిందించబడగ ఏమి చెప్పవచ్చును? అతని నిందను వినినట్లైన దేహమును కలిగియుండను (8). కావున ఈ శరీరమును వదలివేయగలను' అని పలికి మహాసతియైన దాక్షాయణి యనబడు సురేశ్వరి మహాకోపముతో ఆవేశింపబడినదై మండిపోయినది (9).

మూ॥ శివైక చేతనా దేహం బలాద్యోగాచ్చ తత్యజే,
మహేశ్వరోఽపి సకలం వృత్తమాకర్ణ్య నారదాత్॥ ॥10॥

దృష్ట్వా చుకోప పప్రచ్ఛ జయాంచ విజయాం తథా,
తే ఊచతురుభే దేవం దక్షక్రతువినాశనమ్॥ ॥11॥

1) వా

దాక్షాయణ్యా ఇతి శ్రుత్వా మఖం ప్రాయాన్మహేశ్వరః,
భీమైర్గణైః పరివృతో భూతనాథైః సమం యయౌ॥ ॥12॥

తా॥ 'శివైక చేతననైన నేను బలాత్కారముగ, యోగము నవలంబించిగాని దేహమును వదలుదును' అని సతీదేవి పలికినది. నారదుని వలన సకల వృత్తాన్తమును వినిన మహేశ్వరుడు కూడ కోపించెను. మరియు శివుడు జయను విజయను కూడ చూచి అడిగెను. వారిరువురును దాక్షాయణిచే దక్షక్రతు వినాశనము చేయబడుచుండుటను

గూర్చి చెప్పిరి. వారి మాటలు వినిన మహేశ్వరుడు తన భయంకరులైన గణములతోను, భూతనాథులతోను కూడినవాడై యజ్ఞవాటికకు ప్రయాణమై వెళ్లెను (10-12).

మూ॥ మఖస్తైర్వేష్టితః సర్వో దేవబ్రహ్మ పురస్కృతః,
దక్షేణ యజమానేన శుద్ధభావేన రక్షితః॥ ॥13॥

వసిష్టాదిభిరత్యుగ్రైర్మునిభిః పరివారితః,
ఇంద్రాదిత్యాద్యైర్వసుభిః సర్వతః పరిపాలితః॥ ॥14॥

తా॥ దేవతలచేత బ్రహ్మతోడను సకలమాన్య గౌరవించబడుచుండ, యజమానియైన దక్షునిచే శుద్ధ హృదయముచే రక్షించబడు ఆ యాగము అత్యుగ్రులైన వసిష్ఠాది తపోధనులచే పరివేష్టించబడి, ఇంద్రుడు, ఆదిత్య వసువులు మొదలైన వారిచే అన్నివిధముల పరిపాలించబడుచుండ శివగుణములచే ప్రవేశించబడి వ్యాపించబడినది (13,14).

మూ॥ ఋగ్యజుఃసామవేదైశ్చ స్వాహాశబ్దై రలంకృతః,
శ్రద్ధా పుష్టి స్తథా తుష్టి శ్శాన్తి ర్లజ్జా సరస్వతీ॥ ॥15॥

భూమి ర్ద్యౌః శర్వరీ క్షాన్తిరుషా ఆశా జయా మతిః,
ఏతాభిశ్చ తథాఽన్యాభిః సర్వతః సమలంకృతః॥ ॥16॥

త్వష్టా మహాత్మనా చాపి కారితో విశ్వకర్మణా,
సురభి ర్నన్నినీధేను కామధుక్కామదోహినీ॥ ॥17॥

ఏతాభిః కామవర్షాభిః సర్వకామసమృద్ధిమాన్,
కల్పవృక్షః పారిజాతో లతాః కల్పలతాదికాః॥ ॥18॥

తా॥ ఋగ్వజుః సామవేదములతోను, స్వాహా శబ్దములతోను ఆ ముఖము శోభాయమానమై యుండెను. శ్రద్ధా, పుష్టి, అట్లే తుష్టి, శాన్తి, రుషా, ఆశా, జయా, మతి అనువారితోను మరియు ఇతర ఇతర దేవకాన్తలతోను అంతట అలంకృతమై యుండెను. లజ్జా, సరస్వతీ, భూమి, ద్యౌ, శర్వరీ, క్షాన్తి అను వారును ఆ యాగమున పాల్గొనిరి (15, 16). మహాత్ముడగు త్వష్ట విశ్వకర్మచే చక్కగ రూపొందించబడెను. సురభి, నందినీధేనువు, కామధేనువు, కామదోహినీ అను వానిచే కామవర్షము కురిపించబడుచు ఆ మఖము సర్వకామ సమృద్ధమై యుండెను. కల్పవృక్షము, పారిజాతము, కల్పలతాది లతలు మఖము నలంకరించెను (17, 18).

మూ॥ యద్య దిష్టతమం కించిత్తత్ర తస్మిన్ మఖే స్థితమ్,
స్వయం మఘవతా పూష్ణా హరిణా పరిరక్షితః॥ ॥19॥

తా॥ అందువలన ఆ ముఖమున ఏదేది మిక్కిలి ఇష్టమైనదో అది యంతయు అక్కడ సమకూరుచుండెను. ఇంద్రునిచే, పూషా, హరి చేతను స్వయము మఖము పరిరక్షించబడుచుండెను (19).

మూ॥ దీయతాం భుజ్యతాం వాఽపి క్రియతాం స్థీయతాం సుఖమ్,
ఏతైశ్చ సర్వతో వాక్యైర్దక్షస్య పూజితం మఖమ్॥ ॥20॥

తా॥ పెట్టండి లేదా భుజించుడు పనిచేయుడు, సుఖముగా నుండుడు. ఈ విధమైన వాక్యములచే దక్షుని మఖము శ్లాఘ్యముగానుండెను (20).

మూ॥ ఆదౌతు వీరభద్రోఽసౌ భద్రకాల్యా యుతో యయౌ,
శోకకోపపరీతాత్మా పశ్చాచ్ఛూలపినాకధృక్॥ ॥21॥

తా॥ ముందుగ భద్రకాళితో కూడినవాడై వీరభద్రుడు వెళ్లెను. అనంతరము శోకపరివ్యాప్తమును, కోప పరిగతమును ఐన మనస్సుగల శివుడు శూలమున పినాకమును ధరించినవాడై అచ్చటికి వెళ్లెను (21).

మూ॥ అభ్యాయయౌ మహాదేవో మహాభూతైరలంకృతః,
తాని భూతాని పరితో మఖే వేష్ట్య మహేశ్వరమ్॥ ॥22॥

క్రతుం విధ్వంసయామాసుతత్ర క్షోభో మహానబూత్,
పలాయన్త తతః కేచి త్కేచిద్గత్వా తతః మహేశ్వరమ్ ॥23॥

కేచిత్స్తువన్తి దేవేశం కేచిత్కుప్యన్తిశంకరమ్,
ఏవం విధ్వంసితం యజ్ఞం దృష్ట్వా పూషా సమభ్యగాత్॥ ॥24॥

తా॥ మహాభూతములతో కూడుకొన్నవాడై మహాదేవుడచ్చటకు చేరుకొనెను. ఆ భూతములు యాగమున మహేశ్వరుని చుట్టు వ్యాపించి యున్నవారై (22) క్రతువును విధ్వంసము గావించిరి. అచ్చట గొప్ప కలకలము బయలుదేరెను. కొందరు అక్కడి నుండి పరుగెత్తుచుండిరి. కొందరు మహేశ్వరుని చేరి (23) స్తుతించుచుండిరి. దేవేశ్వరుడైన శంకరునిపై కొందరు కోపించుచుండిరి. ఇట్లు యజ్ఞము విధ్వంసమగుచుండుటను చూచి పూష శివుని సమీపించెను(24).

మూ॥ పూష్ణో దన్తానథోత్పాట్య ఇన్ద్రం వ్యద్రావయత్ క్షణాత్,
భగస్య చక్షుసీ విప్ర వీరభద్రో వ్యపాటయత్॥ ॥25॥

దివాకరం పునర్దోర్భ్యాం పరిభ్రామ్య సమాక్షిపత్,
తతః సురగణా స్సర్వే విష్ణుం తే శరణం యయుఃు॥ ॥26॥

తా॥ అప్పుడతడు పూష యొక్క దంతములను పెరికివేసి, క్షణములో ఇంద్రుని పరిగెత్తించెను. వీరభద్రుడు భగమహర్షి యొక్క నేత్రములను లాగివేసెను (25). మరల సూర్యుని బాహువులచే గిరగిరా త్రిప్పి విసిరివేసెను (25). అప్పుడు సురగణములన్నియు విష్ణువును శరణు పొందెను(26).

దేవా ఊచుః :-

మూ॥ త్రాహి త్రాహి గదాపాణే భూతనాథకృతాద్భయాత్,
మహేశ్వరగణః కశ్చిత్ప్రమథానాం తు నాయకః,
తేన దగ్ధో మఖః సర్వో వైష్ణవః పశ్యతో హరే॥ ॥27॥

తా॥ 'ఓ గదాపాణీ! భూతనాథుడు సృష్టించిన భయము నుండి రక్షించుము, ప్రమథ గణములకు నాయకత్వము వహించు ఒకానొక మహేశ్వర గణము హరివి నీవు చూచుచుండగ ఈ విష్ణుయాగమునంతయు దగ్ధము గావించెదను". అని దేవతలు (సురులు) విష్ణువునకు విన్నవించుకొనిరి (27).

బ్రహ్మోవాచ :-

మూ॥ హరిణా చక్ర ముత్సృష్టం భూతనాథ వధం ప్రతి,
భూతనాథోఽపి తచ్చక్ర మాపతచ్చ తదాఽగ్రసత్॥ ॥28॥

గ్రస్తే చక్రే తతో విష్ణోర్లోకపాలా భయాద్యయుః,
తథా స్థితానవేక్ష్యాథ దక్షో యజ్ఞం సురానపి,
తుష్టావ శంకరం దేవం దక్షో భక్త్యా ప్రజాపతిః॥ ॥29॥

తా॥ బ్రహ్మ యిట్లు చెప్పెను - భూతానాథుని సంహారమునకై హరిచే చక్రము ప్రయోగించబడినది. తనపై పడుచున్న ఆ చక్రమును భూతనాథుడు (మ్రింగివేసెను) పట్టుకొనెను (28). అట్లు విష్ణు చక్రము శివునిచే గ్రస్తము కాగా లోకపాలురు భయముతో వెడలిపోయిరి. దక్షుడు అట్టిస్థితిలో నున్న దేవతలను, యజ్ఞమును చూచి ప్రజాపతియైన దక్షుడు, భక్తితో వినయముతో దేవుడగు శంకరుని స్తుతించెను (29).

దక్ష ఉవాచ :-

మూ॥ జయ శంకర సోమేశ జయ సర్వజ్ఞ శంభవే,
జయ కల్యాణభృత్ శంభో జయ కాలాత్మనే నమః॥ ॥30॥

ఆదికర్తర్నమస్తేఽస్తు నీలకంఠ నమోఽస్తు తే,
బ్రహ్మప్రియ నమస్తేస్తు బ్రహ్మరూప నమోస్తు తే॥ ॥31॥

త్రిమూర్తయే నమో దేవ త్రిధామ పరమేశ్వర,
సర్వమూర్తే నమస్తేఽస్తు త్రైలోక్యాధార కామద॥ ॥32॥

తా॥ దక్షుడిట్లు స్తుతించెను - శంకరా! సోమేశా! సర్వజ్ఞా నీకు జయము జయము. ఓ కల్యాణకారీ! మంగళకారివైన నీకు జయము జయము. కాలాత్ముడవైన నీకు నమస్కారము (30). ఆదికర్తా! నీకు నమస్కారము. నీలకంఠా! నీకు నమస్కారము. బ్రహ్మప్రియా! నీకు నమస్కారము. బ్రహ్మరూపా నీకు నమస్కారము (31). దేవ! త్రిధామ! పరమేశ్వరా! నీకు నమస్కారము (31). సత్యమూర్తీ నీకు నమస్కారము. త్రైలోక్యాధారా! కామదా! నీకు నమస్కారము (32).

మూ॥ నమో వేదాన్తవేద్యాయ నమస్తే పరమాత్మనే,
యజ్ఞరూప నమస్తేఽస్తు యజ్ఞధామ నమోఽస్తు తే॥ ॥33॥

యజ్ఞదాన నమస్తేఽస్తు హవ్యవాహ నమోస్తు తే,
యజ్ఞహర్త్రే నమస్తేఽస్తు ఫలదాయ నమోస్తు తే॥ ॥34॥

తా॥ వేదాన్త వేద్యునకు నమస్కారము. పరమాత్మవైన నీకు నమస్కారము. యజ్ఞరూపా నీకు నమస్కారము. యజ్ఞధామా నీకు నమస్కారము. యజ్ఞదానా! నీకు నమస్కారమిదే. హవ్యవాహా! నీకిదే నమస్కారము. యజ్ఞహర్తా నీకు

నమస్కారము. ఫలదాయకా! నీకు నమస్కారము (33, 34).

మూ॥ త్రాహి త్రాహి జగన్నాథ! శరణాగతవత్సల,
భక్తానామప్యభక్తానాం త్వమేవ శరణం ప్రభో॥ ॥35॥

తా॥ ఓ జగన్నాథా! శరణాగతవత్సలా! రక్షించు రక్షించు. భక్తులకు భక్తులు కానివారికినీ, ప్రభో! నీవే శరణము(35).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం తు స్తువతస్తస్య ప్రసన్నోభూన్మహేశ్వరః,
కిం దదామీతి తం ప్రాహ క్రతుః పూర్ణోఽస్తు మే ప్రభో!॥ ॥36॥

తథే త్యువాచ భగవాన్ దేవదేవో మహేశ్వరః,
శంకరః సర్వభూతాత్మా కరుణావరుణాలయః॥ ॥37॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇట్లు స్తుతించెడు దక్షుని యెడ మహేశ్వరుడు ప్రసన్నుడాయెను. ఏమి ఇవ్వవలెనని దక్షుని నడిగెను. 'ఓ ప్రభో! నా క్రతువు పూర్ణమగుగాక' అని కోరెను (36). అప్పుడు 'అట్లే యగుగాక యని చెప్పి పూజ్యుడైన దేవదేవుడు, మహేశ్వరుడు, సర్వభూతాత్ముడు, కరుణాసముద్రుడైన శంకరుడు అంగీకరించెను(37).

మూ॥ క్రతుం కృత్వా తతః పూర్ణం తస్య దక్షస్య వై మునే,
ఏవముక్తా స భగవాన్ భూతైరన్తరధీయత॥ ॥38॥

యథాగతం సురా జగ్ముః స్వమేవ సదనం ప్రతి,
తతః కదాచిద్దేవానాం దైత్యానాం విగ్రహో మహాన్॥ ॥39॥

బభూవ తత్ర దైత్యేభ్యో భీతా దేవా శ్రియః పతిమ్,
తుష్టువుః సర్వభావేన వచోభిస్తం జనార్దనమ్॥ ॥40॥

తా॥ ఓ మునీ! ఇట్లు చెప్పి భగవంతుడగు శంకరుడు అనంతరము ఆ దక్షుని యాగమును పూర్తిచేసి భూతగణములతోడ అన్తర్ధానమునొందెను (38). సురులు వచ్చిన విధముగనే తమ నివాసమునకు వెడలిరి. అనంతర మొకానొకప్పుడు దేవతలకు దైత్యులకు గొప్ప యుద్ధము జరిగెను (39). అందు దైత్యులకు వెరసి సురులు శ్రీపతిని చేరి ఆ జనార్దనుని హృదయపూర్వకముగా వాక్కులతో స్తుతించిరి (40).

దేవా ఊచుః :-

మూ॥ శక్రాదయోఽపి త్రిదశాః కటాక్ష మవేక్ష్య యస్యాస్తప ఆచరన్తి,
సాచాపి యత్పాదరతా చ లక్ష్మీ స్తం బ్రహ్మభూతం శరణం ప్రపద్యే॥ ॥41॥

యస్మాత్రిలోక్యం న పరః సమానో, నచాధిక స్తార్క్ష్యస్థాన్నుసింహాత్,
సదేవదేవోఽవతు నః సమస్తాన్మహాభయేభ్యః కృపయా ప్రపన్నాన్॥ ॥42॥

తా॥ శక్రాది దేవతలు కూడకటాక్షమును కోరి తపస్సు నాచరించెదరో, అట్టి లక్ష్మియు ఎవని పాదముల యందాసక్తియై

యుండునో అటువంటి బ్రహ్మయైన నిన్ను శరణు పొందుచున్నాను (41). ఎవనికంటె ముల్లోకములలో శ్రేష్ఠుడు లేడు. సమానుడు లేడు. గరుడునిపై నున్న నీకంటె అధికులు లేడు. అట్టి శ్రీహరీ! దేవదేవా! ప్రసన్నులమైన మమ్ము అందరినీ మహాభయముల నుండి దయతో కాపాడుదువుగాక (42).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రసన్నో భగవాఞ్ఛఙ్ఖచక్రగదాధరః.,
కిమర్థ మాగతాః సర్వే తత్కర్తా స్మీత్యువాచ తాన్॥ ॥43॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము శంఖచక్ర గదాధరుడైన భగవంతుడైన విష్ణుమూర్తి ప్రసన్నుడై 'అందరు ఎందులకు వచ్చితిరి? అది నెరవేర్చగలను' అని వారిని గూర్చి పలికెను (43).

దేవా ఊచుః :-

మూ॥ భయం చ తీవ్రం దైత్యేభ్యో దేవానం మధుసూదన,
తతస్త్రాణాయ దేవానం మతిం కురు జనార్దన॥ ॥44॥

తా॥ ఓ మధుసూదనా! దేవతలకు దైత్యుల వలన తీవ్రమైన భయము కలదు. కావున ఓ జనార్దనా! దేవతలను రక్షించుటకు మనస్సును కేంద్రీకరించు అని దేవతలు విష్ణువును వేడుకొనిరి (44).

బ్రహ్మోవాచ :-

మూ॥ తనాగతాన్ హరిః ప్రాహ గ్రస్తం చక్రం హరేణ మే
కింకరోమి గతం చక్రం భవన్తశ్చార్తిమాగతా॥ ॥45॥

యస్తు సర్వే దేవగణా రక్షా వః క్రియతే మయా॥ ॥46॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - వచ్చినవారిని గూర్చి శ్రీహరి ఇట్లు చెప్పెను - "నా చక్రమును హరుడు మ్రింగివేసెను. చక్రము పోయినది. ఏమిచేయుదును. మీరేమో బాధలను పొందివచ్చితిరి. దేవగణములు అన్నియు వెళ్లనుగాక. మీకు రక్షణ గావించబడునుగాక" అని (45, 46).

మూ॥ తతో గతేషు దేవేషు విష్ణుశ్చక్రార్థముద్యత,
గోదావరీ తతో గత్వా శంభోః పూజాం ప్రచక్రతే॥ ॥47॥

సువర్ణకమలై ర్దివ్యైః సుగన్ధైర్దశభి శతైః,
భక్తితో నిత్యవత్పూజాం చక్రే విష్ణురుమాపతేః॥ ॥48॥

తా॥ అనంతరము సురులు వెళ్లినవారగుచుండగ విష్ణువు చక్రమునకై ఉద్యమించెను. అటుపిమ్మట విష్ణువు గోదావరికి వెళ్లినవాడై శంకరుని పూజను ప్రారంభించెను (47). దివ్యములైన సుగంధభరితములైన సహస్ర సువర్ణకమలములచే భక్తితో నిత్యము విష్ణువు పార్వతీపతి పూజగావించెను (48).

మూ॥ ఏవం సంపూజ్యమానే తు తమోస్తత్వమిదం శృణుః,
కమలానాం సహస్రే తు యదేకం నైవ పూర్యతే॥ ॥49॥

మూ॥ తదాఽసురారిః స్వం నేత్రముత్పాట్యర్ఘ్యమకల్పయత్,
అర్ఘ్యపాత్రం కరే గృహ్య సహస్రకమలాన్వితమ్,
ధ్యాత్వా శంభుం దదావర్ఘ్యం అనన్యశరణో హరిః॥ ॥50॥

తా॥ ఇట్లు శివుడు పూజింపబడినవాడగుచునుండగ వారిరువురి తత్త్వమును (రహస్యమును) చెప్పెదను వినుము. సహస్ర కమలములలో ఒకటి తక్కువయ్యెను (4). అప్పుడు సురారియైన కమలాధ్యక్షుడు తన నేత్రమొక్కటి పెరికి అర్ఘ్యమును సిద్ధముచేసెను. సహస్రకమలములు గల అర్ఘపాత్రను చేతబూని అనన్యశరణుడైన హరి శివుని ధ్యానించి అర్ఘ్యము నొసంగెను (50)

విష్ణురువాచ :-

మూ॥ త్వమేవ దేవ జానీషే భావమన్తర్గతం నృణామ్,
త్వమేవ శరణోఽధీశోఽత్ర కా భవేద్విచారణా॥ ॥51॥

తా॥ విష్ణువిట్లనెను - ఓ దేవా! మానవుల హృదయమందలి భావమును నీవే ఎరుగుదువు. అధీశుడవైన నీవే నాకు శరణము. ఇందు అనుమానమేమి యుండును. (51)

బ్రహ్మోవాచ :-

మూ॥ వదన్నుదశ్రు నయనో నిలిల్యేఽసావితీశ్వరే,
భవానీ సహితః శంభుః పురస్తాదభవత్తదా॥ ॥52॥

గాఢ మాలిఙ్గ్య వివిధైర్వరైరాపూరయద్ధరిమ్,
తదేవ చక్రమభవన్నేత్రం చాపి యథా పురా॥ ॥53॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - పూజ్యుడైన విష్ణువు ఇట్లు విన్నవించుకొనువాడై ఆనందాశ్రుపూర్ణనేత్రుడగుచు ఈశ్వరుని యందు లీనమయ్యెను. భవానీ సహితుడైన శివుడప్పుడు ఎదుట ప్రత్యక్షమయ్యెను (52). హరిని గాఢముగ ఆలింగనము చేసుకొని వివిధ వరముల నొసగి పూర్ణమనోరథుని గావించెను. అప్పుడానేత్రమే మునుపటివలె చక్రమయ్యెను (53).

మూ॥ తతః సురగణా స్సర్వే తుష్టువుర్హరిశంకరౌ,
గఙ్గాం చాపి సరి చ్ఛ్రేష్టాం దేవం చ వృషభ ధ్వజమ్॥ ॥54॥

తతః ప్రభృతి తత్తీర్థం చక్రతీర్థ మితి శ్రుతమ్,
యస్యానుశ్రవణేనైవ ముచ్యతే సర్వకిల్బిషైః॥ ॥55॥

తత్ర స్నానం చ దానం చ యః కుర్వాత్పితృతర్పణమ్,
సర్వపాపవినిర్ముక్తః పితృభిః స్వర్గభాగ్భవేత్॥ ॥56॥

తత్తు చక్రాఙ్కితం తీర్థం అద్యాపి పరిదృశ్యతే॥ ॥57॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే తీర్థమాహాత్మ్యే
చక్రతీర్థవర్ణనం నామ నవాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ అనంతరము సురగణములన్నియు శ్రీహరిని శంకరుని స్తుతించిరి. శ్రేష్ఠమైనదియగు గంగను, దేవుడగు వృషభధ్వజుని స్తుతించిరి (54). అప్పుటి నుండి ఆ తీర్థము చక్రతీర్థమని చెప్పబడుచున్నది. దానిని గూర్చి వినినంతనే సకల పాపముల నుండి విముక్తుడగును (55). అందు స్నానము, దానము గావించువాడు పితృతర్పణము గావించువాడు సర్వపాపముల నుండి వినిర్ముక్తుడై పితరులతో స్వర్గమును పొందును (56). ఆ తీర్థము నేటికినీ చక్రాంకితమై అగుపడుచున్నది (57).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ-ఋషి సంవాదమున తీర్థమాహాత్మ్యమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున చక్రతీర్థ వర్ణనమనెడు నూట తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమునందు నలుబదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ దశాధికశతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏక చత్వారింశత్తమోఽధ్యాయః

41. పిప్పల తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పిప్పలం తీర్థ మాఖ్యాతం చక్రతీర్థాదనన్తరమ్,
యత్ర చక్రేశ్వరో దేవశ్చక్రమాప యతో హరిః॥ ॥1॥

యత్ర విష్ణుః స్వయం స్థిత్వా చక్రార్థం శంకరం విభుమ్,
పూజయామాస తత్తీర్థం చక్రతీర్థముదాహృతమ్॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - చక్రతీర్థము తర్వాత పిప్పల తీర్థము అనునది చెప్పబడుచున్నది. అక్కడ చక్రేశ్వరుడైన దేవుడగు హరి చక్రమును పొందెను (1). ఎక్కడైతే విష్ణువు ఉన్నవాడై చక్రము కొరకు స్వయముగ విభుడగు శంకరుని పూజించెనో అందువలన ఆ తీర్థము చక్రతీర్థమని చెప్పబడినది (2).

మూ॥ యత్ర ప్రీతోఽభవద్విష్ణోః శంభుస్తత్పిప్పలం విదుః,
మహిమానం యస్య వక్తుం న క్షమోఽప్యహినాయకః॥ ॥3॥

చక్రేశ్వరో పిప్పలేశో నామధేయస్య కారణమ్,
శృణు నారద తద్ భక్త్యా సాక్షాద్వేదోదితం మయా॥ ॥4॥

తా॥ ఎచ్చటైతే శివుడు విష్ణుని యెడ ప్రసన్నుడయ్యెనో అది పిప్పల తీర్థమని చెప్పబడినది. దాని మహిమను చెప్పుటకు

ఆదిశేషుడైనను సమర్థుడుగాదు (3). చక్రేశ్వరుడు పిప్పలేశుడను పేరు పొందుటకు కారణమును చెప్పదను శ్రద్ధగ వినుము. ఓ నారదా! అది నాచే సాక్షాత్తుగ వేదములో చెప్పబడినది. భక్తితో వినుము (4).

మూ॥ దధీచి రితి విఖ్యాతో మునిరాసీద్గుణాన్వితః,
తస్య భార్యా మహాప్రాజ్ఞా కులీనా చ పతివ్రతా॥ ॥5॥

లోపాముద్రేతి యా ఖ్యాతా స్వసా తస్యా గభస్తినీ,
ఇతా నామ్నా చ విఖ్యాతా వడవేతి ప్రకీర్తితా॥ ॥6॥

తా॥ దధీచి యను పేరుగల గుణవంతుడు, విఖ్యాతుడునగు ముని యుండెను. అతని భార్య గొప్ప ప్రాజ్ఞురాలు, కులీనురాలు, మరియు పతివ్రతయునై యుండెను (5). ఆమె పేరు గభస్తినీ. ప్రసిద్ధురాలగు లోపాముద్రకు ఈమె సోదరి. ఆమె 'వడవా' యను పేరను ప్రఖ్యాతురాలయ్యెను (6).

మూ॥ దధీచేః సా ప్రియా నిత్యం తపస్తేపే తయా మహత్,
దధీచిరగ్నిమాన్నిత్యం గృహధర్మ పరాయణః॥ ॥7॥

భాగీరథీం సమాశ్రిత్య దేవాతిథిపరాయణః,
స్వకలత్రరతః శాన్తః కుమ్భయోని రివాపరః॥ ॥8॥

తా॥ ఆమె దధీచికి ప్రియమైనది. నిత్యాగ్నిహోత్రుడు, గృహధర్మపరాయణుడైన దధీచి ఆమెతో గూడి నిత్యము గొప్ప తపస్సు చేసెను (7). దేవాతిథి పూజాపరాయణుడు, శాన్తుడు స్వకలత్రరతుడునైన ఆ దధీచి అపర అగస్త్యునివలె భాగీరథిని ఆశ్రయించి గొప్ప తపమాచరించెను (8).

మూ॥ తస్య ప్రభావాత్తం దేశం నారయో దైత్యదానవాః
అజగ్ముర్మునిశార్దూల యత్రాగస్త్యస్య చాఽఽశ్రమః॥ ॥9॥

తత్ర దేవాః సమాజగ్ము రుద్రాదిత్యా స్తథాఽశ్వినౌ,
ఇన్ద్రో విష్ణుర్యమోఽగ్నిశ్చ జిత్వా దైత్యానుపాగతాన్॥ ॥10॥

జయేన జాతసంహర్షాః స్తుతాశ్చైవ మరుద్గణైః,
దధీచిం మునిశార్దూలం దృష్ట్వా నేముః సురేశ్వరాః॥ ॥11॥

తా॥ ఓ మునిశార్దూలా! ఆ మహర్షి ప్రభావమువలన మహర్షి ఆశ్రమమున్న ఆ దేశమును శత్రువులు, దైత్యులు, దానవులు రాలేరు (9). తమ వద్దకు వచ్చిన దైత్యులను జయించి దేవతలు, రుద్రుడు, ఆదిత్యులు, అట్లే అశ్వినీదేవతలు, ఇంద్రుడు, విష్ణువు, యముడు, అగ్నియు అక్కడికి వచ్చిరి (10). జయముచే హర్షమును పొందినవారై సురేశ్వరులు మరుద్గణములతోడ మునిశ్రేష్ఠుడైన దధీచిని దర్శించుకొని స్తుతించిరి. ఆయనకు నమస్కరించిరి (11).

మూ॥ దధీచిర్జాతసంహర్షః సురాన్ పూజ్య పృథక్పృథక్,
గృహకృత్యం తతశ్చక్రే సురేభ్యో భార్యయా సహ॥ ॥12॥

పృష్టాశ్చ కుశలం తేన కథాశ్చక్రుః సురా అపి,
దధీచిమబ్రువన్‌దేవా భార్యయా సుఖితం పునః॥ ॥13॥

ఆసీనం హృష్టమనస ఋషిం నత్వా పునః పునః॥ ॥14॥

తా॥ దధీచి ఆనందము నొందినవాడై సురుల నొక్కొక్కరిని పూజించి, భార్యతో గూడినవాడై అనంతరము సురులకు గృహస్థ ఆచరించదగిన అతిథి సత్కారములను వారికి గావించెను (12). దేవతలను కుశల ప్రశ్నలు గావించెను. దేవతలును వారి కుశలవార్తను వినిపించిరి. మరల సురులు భార్యతో సుఖముగా నున్నట్టి, హృష్టాన్తరంగుడై కూర్చొన్నట్టి దధీచి మహర్షికి మరల మరల నమస్కరించి అతనితో నిట్లనిరి (13, 14).

దేవా ఊచుః :-

మూ॥ కిమద్య దుర్లభం లోకే ఋషేఽస్మాకం భవిష్యతి,
త్వాదృశః సకృపో యేషు మునిర్భూకల్పపాదపః॥ ॥15॥

ఏతదేవ ఫలం పుంసాం జీవతాం మునిసత్తమ,
తీర్థాఽప్లుతిర్భూతదయా దర్శనం చ భవాదృశామ్॥ ॥16॥

తా॥ సురులిట్లనిరి - "ఓ ఋషీ! భూకల్పపాదపమైన నీవంటి ముని మాయందు కల్గియుండగ మాకు లోకమున నేడు దుర్లభమేమి కాగలదు? (15). ఓ మునిసత్తమా! జీవించియున్న పురుషులకు తీర్థస్నానము, భూతదయ, నీలాంటి మహామునుల దర్శనము అనునదియే జీవితఫలము గదా! (16)".

మూ॥ యత్ స్నేహాదుచ్యతేఽస్మాభిరవధారయ తన్మునే,
జిత్వా దైత్యానిహప్రాప్తా హత్వా రాక్షసపుంగవాన్॥ ॥17॥

వయం చ సఖినో బ్రహ్మంస్త్వయి దృష్టే విశేషతః,
నాఽఽయుధైః ఫలమస్మాకం వోఢుం నైవ క్షమా వయమ్॥ ॥18॥

తా॥ "ఓ మునీ! మీయందలి స్నేహముచే చెప్పుచున్నాము. ఆలకించుము. రాక్షస పుంగవులను సంహరించి దైత్యులను జయించి ఇచ్చటకు వచ్చితిమి (17). ఓ బ్రహ్మా! మేము సుఖముగా నున్నాము. నిన్ను దర్శించి విశేషానందముతో నున్నాము. ఇప్పుడు మాకు ఆయుధములతో పనిలేదు. వీనిని రక్షించ మాకు శక్తి చాలదు"(18).

మూ॥ స్థాప్యదేశం న పశ్యామ ఆయుధానాం మునీశ్వర,
స్వర్గే సురద్విషో జ్ఞాత్వా స్థాపితాని హరన్తి చ॥ ॥19॥

నయేయురాయుధానీతి తథైవ చ రసాతలే,
తస్మాత్తవాశ్రమే పుణ్యే స్థాప్యన్తేఽస్త్రాణి మానద॥ ॥20॥

తా॥ "ఓ మునీశ్వరా! ఆ ఆయుధములను దాచియుంచుటకు తగు దేశము కనబడుటలేదు. స్వర్గమున ఉంచిన సురారులు తెలుసుకొని హరింతురు (19). రసాతలమున దాచిన అట్లే కొనిపోయెదరు. అని తలచి ఓ

మానదా! అందువలన ఇవి నీ పుణ్యమైన ఆశ్రమమున ఉంచబడుచున్నవి. (20)".

మూ॥ నైవాత్ర కించిద్భయమస్తి విప్ర, న దానవేభ్యో రాక్షసేభ్యశ్చ ఘోరమ్,
త్వదాజ్ఞయా రక్షిత పుణ్యదేశో, న విద్యతే తపసా తే సమానః॥ ॥21॥

జితారయో బ్రహ్మవిదాం వరిష్ఠం, వయం చ పూర్వ నిహతా దైత్యసంఘాః,
అస్త్రైరలం భారభూతైః కృతార్థైః, స్థాప్యం స్థానం తే సమీపే మునీశ॥ ॥22॥

తా॥ ఓ విప్రా! ఇచ్చట దానవుల వలన గాని, రాక్షసుల వలన గాని ఘోరమైన ఏ కించిద్భయమును లేదు. నీ ఆజ్ఞచే సురక్షితమైన పుణ్యదేశమిది. నీ తపమునకు సాటివచ్చునది లేదు (21). బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడా! మునీ మేము శత్రువులను జయించితిమి. దైత్య సంఘముల నింతకు పూర్వమే సంహరించితిమి. అస్త్రములతో పని తీరినది. భారభూతములైన వీనితో పనిలేదు. ఓ మునీశా! మీ సన్నిధి వీనిని ఉంచుటకు (దాచుటకు) తగినది (22).

మూ॥ దివ్యాన్ భోగాన్ కామినీభిః సమేతాన్ దేవోద్యానే నన్దనే సంభజామః,
తతో యామః కృతకార్యాః సహేన్ద్రాః స్వం స్వం స్థానం చాఽఽయుధానాం చ రక్షా॥ ॥23॥

త్వయాకృతా జాయతాం తత్ప్రశాధి సమర్థస్త్వం రక్షణే ధారణేచ॥ ॥24॥

తా॥ "కృతకార్యులమైన మేము కామినీ కాన్తలతో గూడి దేవోద్యానమైన నందనవనమున దివ్యభోగమున ననుభవింతుము. ఇంద్రునితో సహా మేమందరము మామా స్థావరములకు ఇక వెళ్లెదము. ఆయుధముల రక్షణ నీచే చేయబడుగాక. అందువలన వెళ్లుటకు మమ్ము ఆజ్ఞాపించుము. ఆయుధములను రక్షించుటకు, ధరించుటకు నీవు సమర్థుడవు"(23,24).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్యమాకర్ణ్య దధీచిరేవం, వాక్యం జగౌ విబుధానేవమస్తు,
నివార్యమాణః ప్రియశీలయా స్త్రియా కిం దేవకార్యేణ విరుద్ధకారిణా॥ ॥25॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఆ దేవతల వాక్కులు విని దధీచి దేవతలతో 'అట్లే యగుగాక' అని చెప్పెను. ప్రియ స్వభావముగల భార్యచేత మన వైరుద్ధ్యమును కల్గింపచేయు దేవకార్యముతో నేమిపని? యని నివారించ బడువాడయ్యెను (25).

మూ॥ యే జ్ఞాతాశాస్త్రాః పరమార్థ నిష్ఠాః సంసారచేష్టాసు గతానురాగాః,
తేషాం పరార్థవ్యసనేన కిం మునే?, యేనాత్ర వాఽముత్ర సుఖం న కించిత్॥ ॥26॥

దేవద్విషో ద్వేషమనుప్రయాన్తి, దత్తే స్థానే విప్రవర్య శృణుష్వ,
నష్టే హృతే చాఽయుధానాం మునీశ, కుప్యన్తి దేవా రిపవస్తే భవన్తి॥ ॥27॥

తస్మాన్నేదం వేదవిదాం వరిష్ఠ, యుక్తం ద్రవ్యే పరకీయే మమత్వమ్,
తావచ్చ మైత్రీ ద్రవ్యభావశ్చ తవాన్నష్టే హృతే రిపవస్తే భవన్తి॥ ॥28॥

తా॥ భార్య ఇంకను దధీచితో నిట్లు చెప్పుచున్నది - ఓ మునీ! ఎవరైతే శాస్త్రజ్ఞులై పరమార్థ (మోక్ష) నిష్ఠలో, సంసార

విషయములందు విరక్తులో అట్టివారికి పరార్థమై వ్యసనములు (దుఃఖములు) పొందు8టచే నేమి ప్రయోజనము? దానిచే ఇహమున, పరమునను ఏమాత్రము సుఖము లేదు (26). ఓ విప్రవర్యా! నా మాట వినుము. ఆయుధములకు స్థానమొసగినచో దేవశత్రువులు మీపై ద్వేషమును పొందెదరు. ఆయుధములు నష్టమైనను లేదా ఎవరేని హరించినను మునీశా! సురులు కోపింతురు. మరియు వారు నీకు శత్రువులగుదురు (27). వేదవేత్తలలో శ్రేష్ఠా! పరకీయ ద్రవ్యమునందు మమకారము తగదు. ద్రవ్యమున్నంతవరకు మైత్రి యుండును. ఒకవేళ ద్రవ్యము నష్టమైనా; ఎవరిచేతనైనను హరించబడినను వారు నీకు శత్రువులగుదురు (28).

మూ॥ చేదస్తి శక్తిర్ద్రవ్యదానే తతస్తే, దాతవ్యమేవార్థినే కిం విచార్యమ్,
నోచేత్సన్తః పరకార్యాణి కుర్యుర్వాగ్భిర్మనోభిః కృతిభిస్తథైవ॥ ॥29॥

పరస్వసంధారణమేతదేవ, సద్భిర్నిరస్తం త్యజ కాన్త సద్యః॥ ॥30॥

తా॥ నీకు ద్రవ్య దానమునకు శక్తియున్నచో అర్థికి దానము చేయవచ్చును. అందు విచారించవలసిదేమున్నది? లేనిచో సజ్జనులు మనో-వాక్-కాయములచే ఇతరుల పనులు చేసిపెట్టవచ్చును. ఓ కాన్త! ఇతరుల సొమ్మును తమవద్ద పెట్టుకొనుట సజ్జనులచే నిరసించబడినది. వెంటనే నీ ప్రయత్నమును మానుము (29, 30).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం ప్రియాయా వచనం స విప్రో, నిశమ్య భార్యామిద మహ సుభ్రూమ్॥ ॥31॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - ప్రియమైన భార్యయొక్క ఈ మాటలు విని, విప్రుడగు దధీచి సుభ్రూ అగు భార్యను గూర్చి ఇట్లనెను (31).

దధీచి రువాచ :-

మూ॥ పురా సురాణామనుమాన్య భద్రే, నేతీతి వాణీ న సుఖం మమైతి॥ ॥32॥

తా॥ ఓ సుమంగళీ! మొదట దేవతల మాట నంగీకరించి ఇప్పుడు కాదనుట నాకు సుఖము (ఉచితము) అని తోచుటలేదు (32) అని దధీచి యనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ శ్రుత్వేరితం పత్యురితి ప్రియాయాం, దైవం వినాఽన్యత్ర నృణాం సమర్థమ్,
తూష్ణీం స్థితాయాం సురసత్తమాస్తే సంస్తూయ చాస్త్రాణ్యతి దీప్తిమన్తి॥ ॥33॥

నత్వా మునీన్ద్ర యయురేవ లోకాన్దైత్యద్విషో న్యస్తశస్త్రాః కృతార్థాః,
గతేషు దేవేషు మునిప్రవర్యో హృష్టోఽవసద్భార్యయా ధర్మయుక్తః॥ ॥34॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - భర్త చెప్పిన ఈ మాటలు విన్నట్టి ప్రియురాలైన భార్య 'మానవులకు దైవమునకంటె భిన్నమైన ఏ శక్తియు సమర్థము కాదని భావించి మౌనము వహించినదగుచుండగ, ఆ సురోత్తములు అతిదీప్తిమన్తములైన తమ ఆయుధములను అచ్చట (దాచి) యుంచి (33) దధీచి మహర్షికి నమస్కరించి తమ లోకములకు వెళ్లిరి. శస్త్రములను ఆశ్రమమున భద్రపరచి కృతార్థులైన దైత్య శత్రువులైనట్టి దేవతలు వెళ్లిన వారు కాగా ధర్మాత్ముడైన ముని ప్రవరుడు భార్యతోడ ఆనందముకలవాడై యుండెను (34).

మూ॥ గతే చ కాలే హ్యతివిప్రయుక్తే, దైవే వర్షే సంఖ్యయా వై సహస్రే,
న తే సురా ఆయుధానాం మునీశ, వాచం మనశ్చాపి తథైవ చక్రుః॥ ॥35॥

దధీచిరప్యాహ గభస్తిమోజసా, దేవారయో మాం ద్విషతీహ భద్రే,
న తే సురా నేతుకామా భవన్తి, సంస్థాపితాన్యత్ర వదస్వ యుక్తమ్॥ ॥36॥

తా॥ ఓ మునీశ ! దైవమానమున వేయి సంవత్సరముల కాలము గడిచినది. ఆ దేవతలు ఆయుధముల గూర్చి అడగడము అట్లుండ, వాని విషయము వారి మనస్సులోనికి గూడ రాకుండెను (35). అది చూచి దధీచి తన ప్రియపత్నియగు గభస్తినితో ఇట్లనెను - "ఓ సుమంగళీ! ఈ ఆయుధములను భద్రపరచినందున సురారులైన రాక్షసులు నన్ను ద్వేషించుచున్నారు. ఇచ్చట ఉంచబడిన ఈ అస్త్రములను సురులు తీసుకొనిపోగోరుటలేదు. ఈ విషయమున నీవే తగు ఉపాయమును చెప్పుము" అని (36).

మూ॥ స చాఽఽహ కాన్తం వినయాదుక్తమేవ, త్వం జానీషే నాథ యదత్ర యుక్తమ్,
దైత్యా హరిష్యన్తి మహాప్రవృద్ధాస్తపోయుక్తా బలినః స్వాయుధాని॥ ॥37॥

తదస్త్ర రక్షార్థమిదం స చక్రే, మన్త్రైస్తు సంక్షాళ్య జలైశ్చ పుణ్యైః,
తద్వారి సర్వాస్త్రమయం సుపుణ్యం, తేజోయుక్తం తచ్చ పపౌ దధీచిః॥ ॥38॥

నిర్వీర్య రూపాణి తదాయుధాని, క్షయం జగ్ముః క్రమశః కాలయోగాత్,
సురాః సమాగత్య దధీచిమూచుర్మహాభయం హ్యాగతం శాత్రవం నః॥ ॥39॥

తా॥ ఆ గభస్తియు తన భర్తతో వినయముగ నిట్లనెను - "నేను మొదటనే చెప్పితిని. ఓ నాథా! ఇప్పుడేమి చేయతగునో నీవే ఎరుగుదువు" అని. దైత్యులు తపస్సు గాంచినవారై, మిక్కిలి అభివృద్ధి సాధించినవారై, బలిష్ఠులై తమ అస్త్రములను హరింతురు" అని తలంచి దధీచి ఆ అస్త్రముల రక్షణకై అతడిట్లు చేసెను - పుణ్యములై మంత్రజలముతో ఆ అస్త్రములను బాగుగ కడిగి మిగుల పుణ్యమగు, తేజోవంతమును, సర్వాస్త్రమయమును అగు ఆ జలమును ఆ దధీచి త్రాగెను (37, 38). నిర్వీర్య రూపములైన ఆ ఆయుధములు క్రమముగ కాలయోగముచే నశించిపోయెను. అనంతరము ఒకప్పుడు సురులు ఏతెంచి దదీచితో ఇట్లనిరి" - మాకు శత్రువుల వలన గొప్ప భయము సంభవించినది (39).

మూ॥ దదస్వ చాస్త్రాణి మునిప్రవీర!, యాని త్వదన్తే నిహితాని దేవైః,
దధీచిరప్యాహ సురారిభీత్యా అనాగత్యా భవతాం చాచిరేణ॥ ॥40॥

అస్త్రాణి పీతాని శరీరసంస్థాన్యుక్తాని యుక్తం మమ తద్వదన్తు,
శ్రుత్వా తదుక్తం వచనం తు దేవాః ప్రోచుస్తమిత్థం వినయావనమ్రాః॥ ॥41॥

అస్త్రాణి దేహీతి చ వక్తుమేతచ్ఛక్యం న వాఽన్యత్ప్రతివక్తుం మునీన్ద్ర,
వినా చ తైః పరిభూయేమ నిత్యం పుష్టారయః క్వ ప్రాయామో మునీశ॥ ॥42॥

తా॥ ఓ మునిప్రవీరా! సురులచే నీవద్ద ఉంచబడిన అస్త్రముల నొసంగుము అని. వారి మాటలు విని దదీచి ఇట్లనెను - "ఎంతకాలము గడిచినను అస్త్రములకై మీరు రాకుండుటచే, సురారుల భయముచే అస్త్రములను త్రాగితిని. నా శరీరములో నున్నవి. వానిని మీరు తీసుకొనుటకు ఏదేని మార్గమున్న నాకు చెప్పుడు" అని.

అతను చెప్పిన మాటలు విని సురులు వినయముచే నమ్రతగలవారై అతనితో మరల ఇట్లనిరి (40, 41). ఓ మునీంద్ర (అస్త్రముల నిమ్మని అడుగుట శక్యముగాదు. లేదా అవి వలదని చెప్పుటయు శక్యము గాదు) మాకు అస్త్రముల నిమ్మని మాత్రమే అడుగగలము. ఇంతకు మించి వేరే ఏమియు మాటలాడజాలము. అవిలేకుండగ నిత్యము శత్రువులచే పంచభూతములమగుదుము. శత్రువులు పుష్టిగలవారై యున్నారు. ఓ మునీశా! ఎక్కడికి పోదుము (42). నేడు సురులకు మర్త్యలోకమున గాని, పాతాలమునగాని స్వర్గమున గాని నివసించుట తగదు. నాయనా! నీవు విప్రశ్రేష్ఠుడవు, తపస్సుచేతను కూడినవాడవు. నీముందు వేరే మాట్లాడుట యుక్తముగాదు(43).

మూ॥ న మర్త్యలోకే న తలే న నాకే, వాసః సురాణాం భవితాఽద్య తాత,
త్వం విప్రవర్యస్తపసా చైవ యుక్తోఃనాన్యద్వక్తుం [1]యుజ్యతేతే పురస్తాత్[2]॥ ॥44॥

విప్రస్తదోవాచ మదస్థిసంస్థాన్యస్త్రాణి గృహణన్తు న సంశయోఽత్ర,
దేవాస్తమప్యాహురనేన కిం నో హ్యస్త్రైర్వీనాఃస్త్రీత్వమాప్తాఃసురేన్ద్రాః॥ ॥45॥

తా॥ అప్పుడు విప్రుడగు గౌతముడనెను - "అస్త్రములు నా ఎముకలందున్నవి తీసుకొనుడు. ఇందు సంశయము లేదు. అనిన విని దేవతలును "మీ శరీరమందున్న అస్త్రములతో నేమి లాభము, అస్త్రవిహీనులైన సురేంద్రులు స్త్రీత్వమును పొందుచున్నారు" (అనగా స్త్రీలతో సమానులగుచున్నారని తాత్పర్యము) అనిరి (44).

మూ॥ పునస్తదా చాఽహ మునిప్రవీరస్తక్ష్యే జీవాన్దైహికాన్యోగయుక్తఃఅస్త్రాణి కుర్వన్తు మదస్థిభూతాన్యనుత్తమాన్యుత్తమరూపవన్తి॥ ॥46॥

కురుష్వ చేత్యాహురదీనసత్త్వం దధీచిమిత్యుత్తరమగ్నికల్పమ్,
తదా తు తస్య ప్రియమీరయన్తీ, న సాన్నిధ్యే ప్రాతిథేయి మునీశ॥॥47॥

తా॥ అప్పుడు మరల మునిశ్రేష్ఠుడైన దధీచి ఇట్లనెను - "నేను యోగము నవలంభించినవాడనై దేహగతములైన ప్రాణములను వీడెదను. నా అస్థిరూపములైన, ఉత్తమోత్తమములైన అందమైన రూపములు గల అస్త్రములను చేసుకొనుడు" అనిన విని సురులు (45) అదీనసత్త్వుడు నగు దధీచిని గూర్చి అగ్నికల్పమైన ఉత్తరమును "అట్లే చేయుడు" అని చెప్పిరి. ఓ నారద మునీశా! అప్పుడు ఇట్టి వార్తాలాప సమయమున దధీచికి ప్రియమును చెప్పెడు ప్రకృష్టముగ అతిథిసేవ చేయునట్టి దధీచి పత్ని అతని సన్నిధిని లేకుండెను (46)

మూ॥ తే చాపి దేవాస్తామదృష్ట్వైవ శీఘ్రం, తస్యాభీతా విప్రమూచుఃకురుష్వ,
తత్యాజ జీవాన్దుష్టజాన్ప్రీతియుక్తో, యథాసుఖం దేహమిమం జుషధ్వమ్॥ ॥47॥

మదస్థిభిఃప్రీతిమన్తో భవన్తు, సురాస్సర్వే కిన్తు దేహేన కార్యమ్॥ ॥48॥

తా॥ ఆ దేవతలును ఆమె లేకుండుట చూచి ఆమె వచ్చిన తమ కార్యమునకు ఆటంకము కలుగునని భయపడుచు శీఘ్రముగ విప్రుని (దధీచిని) చేయుమని (యోగదానము దాల్చి ప్రాణములను వీడుమని) చెప్పిరి. ఆ దధీచియు ఈ నా దేహమును మీరు యథా సుఖము ఉపయోగించుకొనుడు, నా ఎముకలచే సంతోషించుడు, దేవతలందరు ఆనందించుడు. పరోపకారముకన్న ఈ శరీరముతో ఏమిఫలము కలదు అనుచు త్యజింపశక్యము కాని ప్రాణములను సంతోషముతో త్యజించెను (47, 48).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వాఽసౌ బద్ధపద్మాసనస్తో, నాసాగ్ర దత్తాక్షి ప్రకాశప్రసన్నః
వాయుం సవహ్నిం మధ్యమోద్గాటయోగా న్నీత్వా శనైర్దహరాకాశ గర్భమ్॥ ॥49॥

1) (క)... తేహి ద్విజేశ, వి.

2) (ఘ)త్, ఇతిరితం దేవగణైఃస విప్ర ఆకర్ణ్య తా నాహకథం విషణ్ణాఃకుర్వన్తు సర్వే త్రిదశా యతేష్టం మదస్థిభిస్తాని సమాయు ధాని, విశమ శక్రో మునిభాషితం హృదా ప్రకం పి తస్తప్తమనా మనస్వీ, యద్వైత దిష్టం మునివర్య తన్నోభవత్వహో బ్రాహ్మణదైవతానామ్ । అథో బభాషే స మహానుభావో న మే-భిలాషో-స్తి శరీరకస్య ।వి॥

యదప్రమేయం పరమం పదం యద్యద్బ్రహ్మరూపం యదుపాసితవ్యమ్,,
తత్రైవ విన్యస్య ధియం మహాత్మా, సాయుజ్యతాం బ్రహ్మణోఽసౌ జగామ॥ ॥50॥

తా॥ ఆ దధీచి ఇట్లు చెప్పినవాడై పద్మాసనమును దాల్చి కూర్చున్నవాడై నాసాగ్రమున దృష్టిని నిల్పి ప్రసన్నచిత్తుడై యోగము ద్వారా సుషుమ్న జాగృతమొనర్చి శరీరగత వాయువును మరియు అగ్నిని ఉద్దీపింపచేసి మెల్లమెల్లగా హృదయ గహ్వరమున ప్రవేశపెట్టెను (49). మహాత్ముడైన ఆ దధీచి ఏదైతే అప్రమేయమో, ఏది ఉపాసింపదగినదో, ఏది పరబ్రహ్మమో అట్టి దానియందు బుద్ధిని నిల్పి పరబ్రహ్మసాయుజ్యమును పొందెను (50).

మూ॥ నిర్జీవతాం ప్రాప్తమభీక్ష్యదేవాఃకలేవరం తస్య సురాశ్చ సమ్యక్,
త్వష్టార మప్యూచు రతిత్వరన్తఃకురుష్వ చాస్త్రాణి బహూని సద్యఃఽ ॥51॥

తా॥ నిర్జీవమైన ఆ దధీచి కలేవరమును పరిశీలించి చూచిన ఆ దేవతలును మిక్కిలి త్వరపడువారై త్వష్టను పిలిచి వెంటనే అనేకాస్త్రములను చేయుమని చెప్పిరి (51).

మూ॥ స చాపి తానాహ కథం నుకార్య, కలేవరం బ్రాహ్మణస్యేహ దేవాఃబిభేమి కర్తుం దారుణం చాక్షమోఽహం, విదారితాన్యాయుధాన్యుత్తమాని॥ ॥52॥

తదస్థిభూతాని కరోమి సద్యస్తతో దేవా గాఃసమూచు స్త్వరన్తఃఽ ॥53॥

తా॥ ఆ త్వష్టయు దేవతలను గూర్చి, "ఓ దేవతలారా! ఇది బ్రాహ్మణ కలేవరము. ఆయుధములనెట్లు చేయుదును? ఈ దారుణమును చేయుటకు నేను జంకుచున్నాను. నేను చేయజాలను. ఎవరేని కలేవరమును చీల్చి అస్థులను వేరుచేసినచో వెంటనే ఆ అస్థిరూపములైన ఉత్తమాయుధములను నేను సిద్ధము చేసెదెను". అనిన విని ఆ దేవతలు త్వరపడుటవారై గోవులను గూర్చి ఇట్లు చెప్పిరి (52, 53).

దేవా ఊచుఃఽ :-

మూ॥ వజ్రం ముఖం వఃక్రియతే హితార్థం, గావో దేవై రాయుధార్థం క్షణేన,
దధీచిదేహం తు విదార్య యూయమస్థీని శుద్ధాని ప్రయచ్ఛతాద్య॥ ॥54॥

తా॥ దేవతలనిరి - ఓ గోవులారా! నేడు దేవతలకు హితము గావించుటకునై మీ అందరి ముఖములు వజ్రతుల్యములుగా చేయబడుచున్నవి. కావున క్షణములో మీరు దధీచి దేహమును చీల్చి అస్థులను శుభ్రపరిచి ఒసగుడు. వానిచే దేవతలకొరకు ఆయుధములు చేయబడును గాక (54).

బ్రహ్మోవాచ :-

మూ॥ తా దేవవాక్యాచ్చ తథైవ చక్రుః, సంలిహ్య చాస్థీని దదుః సురాణామ్,
సురాస్త్వరా జగ్ముర దీనసత్త్వాఃస్వమాలయం చాపి తథైవ గావః॥ ॥55॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ గోవులు దేవతల మాట ప్రకారము దధీచి అస్థులను వేరుచేసి, శుభముగా నాకి, నాకి పరిశుద్ధమైన అస్థులను దేవతల కొసంగినవి. వారు చెప్పినట్లు చేసినవి. అప్పుడు దైన్యమును వీడి సత్త్వసంపన్నులై దేవతలు వారి నివాసములకు వెళ్లిరి. అట్లే ఆ గోవులును తమ త్రోవను తాము వెళ్లినవి (55).

మూ॥ కృత్వా తథాస్త్రాణి చ దేవతానాం, త్వష్టా జగామాథ సురాజ్ఞయా తం,
తతశ్చిరాచ్ఛీలవతీ సుభద్రా, భర్తుః ప్రియా బాలగర్భా త్వరన్తీ॥ ॥56॥

కరే గృహీత్వా కలశం వారిపూర్ణముమాంనత్వా ఫలపుష్పైః సమేత్య,
అగ్నించ భర్తార మథాశ్రమంచ, సంద్రష్టకామాహ్యజగామాథ శీఘ్రమ్॥ ॥57॥

తా॥ త్వష్టయు దేవతలు చెప్పినట్లుగ దేవతలయొక్క ఆయుధములను చేసి వారి ఆజ్ఞానుసారము వెడలిపోయెను. అనంతరము చాలాకాలమునకు శీలవతీ, సుభద్రయు, భర్తకు ప్రియమైనది, గర్భవతియునగు ఆ దదీచి పత్ని ఫలపుష్పములచే ఉమాదేవిని పూజించి వారి పూర్ణమైన కలశమును చేతబూని త్వరబడుచు అగ్నిని, భర్తను, ఆశ్రమమును కూడా దర్శించగోరునదై శీఘ్రముగ ఏతెంచెను (56, 57).

మూ॥ ఆగచ్ఛన్తీం తాంప్రాతిథేయం తదానీం, నివారయామాస తదోల్కపాతః,
సా సంభ్రమాదాగతా చాశ్రమం స్వ, నైవాపశ్యత్తత్ర భర్తారమగ్రే॥ ॥58॥

క్వవాగతశ్చేతి సమిస్మయా సా, పప్రచ్ఛ చాగ్నిం ప్రాతిథేయీ తతానీమ్,
అగ్నిస్తదోవాచ సవిస్తరం తాం దేవాగమం [1]యాచనంవై శరీరే॥ ॥59॥

తా॥ అతిథి సేవాపరాయణయగు ఆ సాధ్వి వచ్చుచున్నదగుచుండ అప్పుడు ఉల్కాపాతము (పిడుగుపాటు) ఆమె ఆగమనమునకు కొంత అంతరాయము కల్గించెను. ఉల్కాపాతము ఆమెకు అపశకునముగా దోచెను. ఆమె తొందరతొందరగ తన ఆశ్రమమునకు వచ్చెను. అందు ఎదురుగ భర్త అగుపడకుండెను (58). అతడు ఎక్కడకు వెళ్లెనో యని ఆశ్చర్యమునొందుచున్నదై అతిథి సత్కారాభిజ్ఞయైన ఆ పడతి అప్పుడు భర్తకై అగ్నిని ప్రశ్నించెను. అప్పుడగ్ని సవిస్తరముగ దేవతల ఆగమనము, శరీరమందలి ఆయుధములను యాచించుట మొదలగు వృత్తాంతమును ఆమెకు చెప్పెను (59).

మూ॥ అస్థినాముపాదానమథ ప్రయాణం శ్రుత్వా సర్వం ధుఃఖితా సా భూవ,
దుఃఖోద్వేగాత్సా పపాతాథ పృథ్వ్యాం, మన్దం మన్దం వహ్నినాఽశ్వాసితాచ॥ ॥60॥

తా॥ దేవతలు అతని శరీరము నుండి అస్థులను గ్రహించి వెళ్లుటను సర్వము విని ఆమె దుఃఖితురాలయ్యెను. దుఃఖోద్వేగమున ఆమె అప్పుడు నేలపై బడెను. అగ్నిచే ఓదార్చబడినదై మెల్లమెల్లగా ఆశ్వాసనము నొందెను (60).

ప్రాతిథేయ్యువాచ :-

మూ॥ శాపే-మరాణాం తు నాహం సమర్థా, అగ్ని ప్రాప్యే కిం నుకార్య భవన్మే॥ (56)

తా॥ ప్రాతిథేయియైన ఆ దధీచిపత్ని అనెను - అమరులను శపించుటకు నేను సమర్థురాలను గాదు. అగ్నిలో ప్రవేశింతునా? లేదా మరియేమి చేయుదును? **(61).**

బ్రహ్మోవాచ :-

మూ॥ కోపంచ దుఃఖం చ నియమ్య సాధ్వి, తదాఽవాదీద్ధర్మయుక్తం చ భర్తుః॥ **(62)**

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ సాధ్వి కోపమును, దుఃఖమును అణచుకొని భర్త విషయమున ధర్మయుక్తమైన వచనమును పలికెను **(62).**

1) ఘ. నం చైవ శాస్త్రమ్ ।అం।

ప్రాతిథేయ్యువాచ :-

మూ॥ ఉత్పద్యతే యత్తు వినాశి సర్వం, న శోచ్యమస్తీతి మనుష్యలోకే,
గోవిప్రదేవార్థమిహ త్యజన్తి ప్రాణాన్ప్రియాన్పుణ్యభాజో మనుష్యాః॥ ॥63॥

సంసారచక్రే పరివర్తమానే దేహం సమర్థం ధర్మయుక్తం త్వవాప్య,
ప్రియాన్ప్రాణాన్దేవవిప్రార్థహేతోస్తే వై ధన్యాః ప్రాణినో యే త్యజన్తి॥ ॥64॥

తా॥ ప్రాతిథేయి అనెను - ఏది పుట్టునో అది అంతయు నశించును. మనుష్య లోకమున అట్టి దానిని గురించి దుఃఖించతగదు. కావున పుణ్యాత్ములైన మనుష్యులు తమకు ప్రియమైన ప్రాణములను గోవుల కొరకు లేదా దేవతల కొరకు వదులుచున్నారు **(63).** పరివర్తనశీలమైన సంసారమనెడు చక్రమున కార్యకరణ సమర్థమును దర్మయుక్తమును అగు మానవశరీరమును పొంది ఎవరైతే తమ ప్రియ ప్రాణములను దేవ-బ్రాహ్మణుల ప్రయోజనము కొరకై వీడుదురో వారే ధన్యులు. వారి జీవనమే కృతార్థము **(64).**

మూ॥ ప్రాణాః సర్వేఽస్యాపి దేహాన్వితస్య యాతరో వై నాత్ర సందేహలేశః,
ఏవం జ్ఞాత్వా విప్రగోదేవదీనాద్యర్థం చైనానుత్సృజన్తీశ్వరాస్తే॥ ॥65॥

తా॥ సమస్త దేహధారులయొక్క ప్రాణములును వెడలిపోవునవియే. ఇందు సందేహము లేదు. ఈ విషయమును తెలుసుకొని ఎవరైతే విప్రులకై, గోవులకై, దేవతలకై లేదా దైన్యులు మొదలైన వారికై ఈ ప్రాణములను వదులుదురో అట్టివారు ఈశ్వరులు, ధన్యులు, మహాత్ములు **(65).**

మూ॥ నివార్యమాణోఽపి మయా ప్రపన్నయా చకార దేవాస్త్ర పరిగ్రహం సః,
మనోగతం వేత్త్యథవా విధాతుః, కో మర్తలోకాతిగచేష్టితస్య॥ ॥66॥

తా॥ ప్రపన్నురాలనగు నాచే వారింపబడియు ఆ మహానుభావుడు దేవతల అస్త్రములను రక్షించుటకై పరిగ్రహించెను. మర్త్యలోకాతీతమైన చేష్టలు గల బ్రహ్మయొక్క మనోగతమును ఎవరెరుంగుదురు? ఎవరును ఎరుంగజాలరు**(66).**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యేవ ముక్త్వాఽఽపూజ్యా చాగ్నేన్యథా వద్భర్తుస్త్వచాలోమభిః సా వివేశ,
గర్భస్థితం బాలకం ప్రాతిథేయీ, కుక్షిం విదార్యాథ కరే గృహీత్వా॥ ॥67॥

నత్వా చ గఙ్గాం భువ మాశ్రమం చ వనస్పతీనోషధీరాశ్రమస్థాన్‌॥ ॥68॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇట్లు పలికినదై ఆ అతిథేయీ యథావిధిగ అగ్నులను పూజించి భర్తయొక్క అవశిష్టములైన చర్మమును, రోమములను ఒక్కచోట చేర్చి తన కుక్షిని చీల్చి గర్భమందున్న బాలకుని చేతిలోకి తీసుకొని పట్టుకొని గఙ్గానదికి, భూమికి, ఆశ్రమమునకు, ఆశ్రమమందలి వృక్షములకు, ఓషధులకు నమస్కరించి (67, 68) ఇట్లనెను-

ప్రాతిథేయ్యువాచ :-

మూ॥ పిత్రా హీనో బంధుభిర్గోత్రజైశ్చ, మాత్రాహీనో బాలకః సర్వ ఏవ,
రక్షన్తు సర్వేఽపి చ భూతసంఘా స్తథౌషద్యో బాలకం లోకపాలాః॥ ॥69॥

యే బాలకం మాతృ పితృ ప్రహీణం, సనిర్విశేషం స్వతనుప్రరూఢైః,
పశ్యన్తి రక్షన్తిత ఏవ నూనం, బ్రహ్మాదికానామపి వన్దనీయాః॥ ॥70॥

తా॥ ప్రాతిథేయి అనెను - ఈ బాలుడు తండ్రిలేనివాడు, బంధువులు, గోత్రజాతులును లేనివాడు. మాతృహీనుడు. వీనికెవ్వరును లేరు. సమస్త భూతసంఘములు, అట్లే ఓషధులు, సకల లోకపాలకులు ఈ బాలుని రక్షింతురుగాక (69). మాతృ-పితృ విహీనుడైన ఈ బాలకుని ఎవరైతే తమ సంతానముతో సమానము చూచెదరో, రక్షించెదరో వారే నిశ్చయముగా బ్రహ్మాదులకును నమస్కరింపతగినవారు (70).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా చాత్యజద్బాలం భర్తృచిత్త పరాయణా,
పిప్పలానాం సమీపే తు న్యస్య బాలం నమస్య చ॥ ॥71॥

అగ్నిం ప్రదక్షిణీకృత్య యజ్ఞపాత్ర సమన్వితా,
వివేశాగ్నిం ప్రాతిథేయీ భర్త్రా సహ దివం యయౌ॥ ॥72॥

తా॥ ఇట్లు నుడివి ఆ ప్రాతిథేయి భర్తృచిన్తాపరాయణ యగుచు బాలుని వదిలివేసెను. పిప్పల వృక్షముల చెంత బాలుని ఉంచి నమస్కరించి అగ్నికి ప్రదక్షిణము చేసి యజ్ఞపాత్రతో కూడినదై భర్తతోడ అగ్నిలో ప్రవేశించెను. భర్తతోడ స్వర్గమునకు చేరెను (71, 72) అనుచు బ్రహ్మ చెప్పుచుండెను.

మూ॥ రురుదుశ్చాఽఽశ్రమస్థా యే వృక్షాశ్చ వనవాసినః,
పుత్రవత్పోషితా యేన ఋషిణా చ దధీచినా॥ ॥73॥

వినా తేన నజీవామస్తయా మాత్రా వినాతథా,
మృగాశ్చ పక్షిణః స్సర్వే వృక్షాః ప్రోచుః పరస్పరమ్‌॥ ॥74॥

తా॥ ఇట్టి కరుణాపూర్ణ సన్నివేశమును చూచి ఆశ్రమమందు దధీచి మునిచే పుత్రులవలె ప్రేమతో పెంచబడిన వృక్షములు, వనవాసులు రోదించిరి. ఆ మహర్షి లేకుండ, తల్లియైన ప్రాతిథేయియు లేకుండగ మేము జీవించలేము. అనంతరము మృగములు, పక్షులు, వృక్షములు అన్నియు పరస్పరముగ ఇట్లు మాటలాడుకొనెను (73, 74).

వృక్షా ఊచుః :-

మూ॥ స్వర్గమాసేదుషోః పిత్రోస్తదపత్యేష్వకృతిమమ్‌,
యే కుర్వన్త్యనిశం స్నేహం త ఏవ కృతినో నరాః॥ ॥75॥

తా॥ స్వర్గస్థులైన తల్లిదండ్రులు గల పిల్లలందు ఎవరైతే ఎల్లప్పుడు అకృత్రిమమైన స్నేహమును కలిగియుందురో వారే కృతార్థులైన నరులు. అనుచు వృక్షములిట్లు ముచ్చటించుచుండెను (75).

మూ॥ దధీచిః ప్రాతిథేయీ వా వీక్షతేఽస్మాన్యథా పురా,
తథా పితా న మాతా వా ధిగస్మాన్పాపినో వయమ్॥ ॥76॥

అస్మాకమపి సర్వేషాం అతః ప్రభృతి నిశ్చితమ్,
బాలో దధీచిః ప్రాతిథేయీ బాలో ధర్మః సనాతనః॥ ॥77॥

తా॥ పూర్వము దధీచి మరియు ప్రాతిథేయీ మనను చూచినట్లుగ మన తల్లిదండ్రులు కూడ మనను చూడకుండిరి, పోషించకుండిరి. అట్టివారు మనను వీడిపోయిరి. మనకు అది దుఃఖప్రదము. మనము పాపాత్ములము. దధీచి, ప్రాతిథేయుల బాలాత్మయైన ఈ బాలుడు ఇకపై మనకందరకును పాలించ-పోషించదగినవాడు. ఇది నిశ్చయము. ఇది సనాతన ధర్మము (76, 77).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్త్వా తదౌషధ్యో వనస్పతిసమన్వితాః,
సోమం రాజానమభ్యేత్య యాచిరేఽమృతముత్తమమ్॥ ॥78॥

స చాపి దత్తవాంస్తేభ్య సోమోఽమృత మునుత్తమమ్,
దదుర్బాలాయ తే చాపి అమృతం సురవల్లభమ్॥ ॥79॥

సతేన తృప్తో వవృధే శుక్లపక్షే యథాశశి

పిప్పలైః పాలితో యస్మా త్పిప్పలాదః స బాలకః,
ప్రవృద్ధః పిప్పలా నేవమువాచ త్వతి విస్మితః॥ ॥80॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఇట్లు పరస్పరము ముచ్చటించుకొన్న ఓషధులు అప్పుడు వృక్షములతో కూడినవై తమ రాజైన సోముని సమీపించి ఉత్తమమైన అమృతమును యాచించినవి (78). ఆ సోముడు వానికి ఉత్తమోత్తమమైన అమృతమునిచ్చెను. ఆ ఓషధులును సురులకు ప్రియమైన ఆ అమృతమును ఆ బాలున కొసంగెను (79). ఆ అమృతముచే తృప్తుడైన ఆ బాలుడు శుక్రపక్షమందలి చంద్రునివలె పెరిగెను. పిప్పల వృక్షములచే పాలించబడినందున ఆ బాలుడు పిప్పలాదుడయ్యెను. అట్లు పెరిగిన అతడు మిక్కిలి విస్మితుడగుచు ఆ పిప్పలములతో నిట్లనెను(80).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ మానుషేభ్యో మానుషాస్తు జాయన్తే పక్షిభిః ఖగాః,
బీజేభ్యో వీరుధో లోకే వైషమ్యం నైవ దృశ్యతే,
వార్క్షస్వహం కథం జాతో హస్తపాదాది జీవవాన్॥ ॥81॥

తా॥ పిప్పలాదుడడిగెను - మనుష్యుల నుండి మానవులు, పక్షులకు పక్షులు పుట్టుచున్నవి. విత్తుల నుండి చెట్లు పుట్టుచున్నవి. దీనికి విరుద్ధము అగుపడదు. కాగా హస్తపాదాదులు గల ప్రాణిగా (మానవునిగా) నేను వృక్షముల నుండి యేల పుట్టితిని? అని (81).

బ్రహ్మోవాచ :-

మూ॥ వృక్షా స్తద్వచనం శ్రుత్వా సర్వమూచుర్యథాక్రమమ్,
దధీచేర్మరణం సాధ్వ్యాస్తథా చాగ్ని ప్రవేశనమ్॥ ॥82॥

అస్థ్నాం సంహరణం దేవైరేతత్సర్వం సవిస్తరమ్,
శ్రుత్వా దుఃఖసమావిష్టో నిపపాత తదా భువి॥ ॥83॥

ఆశ్వాసితః పునర్వృక్షైర్వాక్యైర్ధర్మార్థ సంహితైః,
ఆశ్వస్తః స పునః ప్రాహ తదౌషధి వనస్పతీన్॥ ॥84॥

తా॥ బ్రహ్మ చెప్పెను - వృక్షములు ఆ పిప్పలాదుని వచనమును విని "దధీచి మరణమును, సాధ్వియొక్క అగ్నిప్రవేశమును, దేవతలచే దదీచియొక్క అస్థులను సంగ్రహించుటకును" సర్వమును సవిస్తరముగ యథాక్రమముగ చెప్పినవి. ఆ విషయమును విని పిప్పలాదుడు అప్పుడు దుఃఖమును పొందినవాడై భువిపై పడెను (82, 83). మరల వృక్షములచే ధర్మార్థయుక్తములైన వాక్యములచే ఓదార్చబడినవాడై, ఓదార్పును పొందినవాడై అతడు మరల ఆ ఓషధులను వృక్షములను గూర్చి ఇట్లడిగెను (84).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ పితృహన్తౄన్హనిష్యేఽహం నాన్యథా జీవితుం క్షమః,
పితుర్మిత్రాణి శత్రూంశ్చ తథా పుత్రోఽనువర్తతే॥ ॥85॥

స ఏవ పుత్రో యోఽన్యస్తు పుత్ర రూపో రిపుః స్మృతః,
వదన్తి పితృమిత్రాణి తారయన్త్వహితానపి॥ ॥86॥

తా॥ పిప్పలాదుడు చెప్పెను - నేను నా తండ్రిని చంపినవారిని సంహరింతును. చంపకుండ జీవించజాలను. తండ్రియొక్క మిత్రులను, అట్లే శత్రువులను పుత్రుడు అట్లే చూడవలెను. అట్టివాడే పుత్రుడు. అట్లు వ్యవహరించని వాడు పుత్రరూపమున నున్న శత్రువని చెప్పబడును. తండ్రి మిత్రులను మిత్రులుగ, తండ్రి శత్రువులను శత్రువులుగ పరిగణించు పుత్రులు పితరులను తరింపచేతురు. అట్లే పితృమిత్రులను కూడ తరింపచేతురు. తండ్రియొక్క శత్రువులు నశింపచేతురు (85, 86).

బ్రహ్మోవాచ :-

మూ॥ వృక్షాస్తం బాలమాదాయ సోమాన్తికమథాఽయయుః,
బాలవాక్యం తు తే వృక్షాః సోమాయాథ న్యవేదయన్।
శ్రుత్వా సోమోఽపి తం బాలం పిప్పలాదమభాషిత॥ ॥87॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అనంతరము వృక్షములు ఆ బాలుని తీసుకొని సోముని సమీపమునకు వచ్చిరి. ఆ వృక్షములు బాలుని మాటలను సోమునకు తెల్యజేసిరి. సోముడును వాని మాటలను విని బాలుడైన ఆ పిప్పలాదుని గూర్చి ఇట్లనెను (87).

సోమ ఉవాచ :-

మూ॥ గృహాణ విద్యాం విధివత్సమగ్రాం, తపఃసమృద్ధిం చ శుభాం చ వాచమ్,
శౌర్యం చ రూపం చ బలం చ బుద్ధిం, సంప్రాప్స్యసే పుత్ర మదాజ్ఞయా త్వమ్॥ ॥88॥

తా॥ సోముడనెను – ఓ పుత్ర విధివిధానముగ సమగ్రమైన విద్యను గ్రహించుము. మరియు తపఃసమృద్ధిని, శుభమైన వాక్కును, శౌర్యమును, రూపమును, బలమును బుద్ధిని నా ఆజ్ఞచే పొందగలవు (88).

బ్రహ్మోవాచ :-

మూ॥ పిప్పలాదస్తమప్యాహ ఓషధీశం వినీతవత్॥ ॥89॥

తా॥ బ్రహ్మ చెప్పెను – పిప్పలాదుడును ఆ ఓషధీశుడైన సోముని వినయముతో చెప్పెను (89).

పిప్పలాద వాచ :-

మూ॥ సర్వమేత ద్వృతా మన్యే పిత్రృహన్తృ వినిష్కృతమ్,
న కరోమ్యత్ర యావచ్చ తస్మాత్తత్ప్రథమం వద॥ ॥90॥

యస్మిన్ దేశే యత్ర కాలే యస్మిన్దేవే చ మన్త్రకే,
యత్ర తీర్థం చ సిద్ధ్యేత మత్సంకల్పః సురోత్తమ॥ ॥91॥

తా॥ పిప్పలాదుడనెను – తండ్రియొక్క హంతకులపై పగదీర్చుకొనుటలో సహకరింపజాలని ఈ వరదానము సర్వము వ్యర్థమని తలంతును. ఇప్పుడు నీవొసంగిన వరములెవ్వియు నేను స్వీకరించను. కాన ముందుగా నాకీవిషయమును చెప్పుము (90). ఏ దేశమున ఏ సమయమున ఏ దేవుని విషయమై ఏ మన్త్రమును జపిస్తే, లేదా ఏ తీర్థమును సేవిస్తే ఓ సురోత్తమా! నా సంకల్పము సిద్ధించును? చెప్పుము (91).

బ్రహ్మోవాచ :-

మూ॥ చంద్రః ప్రాహచిరం ధ్యాత్వా భుక్తిర్వా ముక్తిరేవ వా,
సర్వం మహేశ్వరాద్దేవాజ్జాయతే నాత్ర సంశయః॥ ॥92॥

తా॥ బ్రహ్మ చెప్పెను – చంద్రుడు చాలాకాలము ధ్యానించి "భుక్తిగాని ముక్తిగాని సమస్తము దేవుడైన మహేశ్వరుని వలన కలుగును. ఇందు సంశయము లేదు" అని చెప్పెను (92).

మూ॥ స సోమం పునరప్యాహ కథం ద్రక్ష్యే మహేశ్వరమ్,
బాలోఽహం బాలబుద్ధిశ్చ న సామర్థ్యం తపస్తథా॥ ॥93॥

తా॥ ఆ పిప్పలాదుడు సోమునితో మళ్లీ పలికెను – "నేను బాలుడను, బాలబుద్ధిగలవాడను, మహేశ్వరుని ఎట్లు దర్శింతును. నాకు తపస్సు చేయుటకు సామర్థ్యము లేదు" (93) అని.

చంద్ర ఉవాచ :-

మూ॥ గౌతమీం గచ్ఛ భద్ర త్వం స్తుహి చక్రేశ్వరం హరమ్,
ప్రసన్నస్తు తవేశానో హ్యల్పాయాసేన వత్సక॥ ॥94॥

ప్రీతో భవేన్మహాదేవః సాక్షాత్కారుణికః శివః,
ఆస్తే సాక్షాత్కృతః శమ్భుర్విష్ణునా ప్రభవిష్ణునా॥ ॥95॥

తా॥ ఓయీ భద్రా! నీవు గౌతమీ నదికి వెళ్లుము. చక్రేశ్వరుడైన హరుని స్తుతించుము. ఓ వత్సా! అల్పాయాసము తోడనే ఈశానుడు నీయెడ ప్రసన్నుడగును (94). మహాదేవుడైన శంకరుడు సాక్షాత్ కరుణాస్వరూపుడు,

బాలభక్తుడవైన నీకు ప్రీతుడై ప్రసన్నుడగును. సర్వసమర్థుడైన విష్ణువు శివుని స్తుతించి సాక్షాత్కరింపచేసుకొనెను **(95).**

మూ॥ వరం చ దత్తవా న్విష్ణోశ్చక్రం చ త్రిదశార్చితమ్,
గచ్ఛ తత్ర మహాబుద్ధే! దణ్డకే గౌతమీం నదీమ్॥ ॥96॥

చక్రేశ్వరం నామ తీర్థం జానాన్యోషధయస్తు తత్,
తం గత్వా స్తుహి దేవేశం సర్వభావేన శంకరమ్,
స తే ప్రీతమనాస్తాత సర్వాన్కామాన్ప్రదాస్యతి॥ ॥97॥

తా॥ సాక్షాత్కరించిన శివుడు త్రిదశులచే అర్చించబడిన చక్రమును విష్ణువునకు ఒసంగెను. ఓ మహాబుద్ధీ! దణ్డకారణ్య మందలి గౌతమీనదికి వెళ్లుము. అక్కడ చక్రేశ్వరమను తీర్థము కలదు. ఓషధులు దానినెరుంగును. ఆ చక్రేశ్వర తీర్థమునకు వెళ్లి దేవేశుడైన శంకరుని హృదయపూర్వకముగ వాఙ్మనఃకాయములచే కొలువుము, అతడు నీయెడ సంతోషించినవాడై నీ కోరికలనన్నింటిని తీర్చగలడు **(96, 97).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్రాజవచనాద్రహ్మన్పిప్పలాదో మహాముని:,
ఆజగామ జగన్నాథో యత్ర రుద్రః స చక్రదః॥ ॥98॥

తం బాలం కృపయాఽఽవిష్టాః పిప్పలాః స్వాశ్రమాన్యయుః,
గోదావర్యాం తతః స్నాత్వా నత్వా త్రిభువనేశ్వరమ్,
తుష్టావ సర్వభావేన పిప్పలాదః శివం శుచిః॥ ॥99॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - ఓ బ్రహ్మా! రాజైన ఆ చంద్రుని వచనమునానుసరించి మహాముని యైన పిప్పలాదుడు జగన్నాథుడు, చక్రదుడునైన ఆ రుద్రుడున్నట్టి గౌతమికి చక్రతీర్థమునకు వచ్చెను **(98).** కృపతో కూడిన ఆ పిప్పల వృక్షములు బాలుడైన పిప్పలాదుని చక్రేశ్వర తీర్థమునకు తీసుకవచ్చి తమ ఆశ్రమములకు వెళ్లెను. అనంతరము పిప్పలాదుడు గోదావరిలో స్నానము చేసి త్రిభువనేశ్వరుడైన శివునికి నమస్కరించి శుచియై సర్వభావముతో (మనోవాక్కాయములతో) శివుని స్తుతించెను **(99).**

పిప్పలాద ఉవాచ :-

మూ॥ సర్వాణి కర్మాణి విహాయ ధీరాస్త్యక్తైషణా నిర్జిత చిత్తవాతాః,
యం యాన్తి ముక్త్యై శరణం ప్రయత్నాత్తమాది దేవం ప్రణమామి శంభుమ్॥ ॥100॥

యః సర్వసాక్షీ సకలాన్తరాత్మా, సర్వేశ్వరః సర్వకలానిధానమ్,
విజ్ఞాయ మచ్చిత్తగతం సమస్తం, స మే స్మరారిః కరుణాం కరోతు॥ ॥101॥

తా॥ పిప్పలాదుడిట్లు స్తుతించెను - కోరికలను వీడిన ధీరులు సర్వకర్మలను వదిలిపెట్టి చిత్త వ్యాపారములను జయించి ముక్తికై ప్రయత్నపూర్వకముగ ఎవని చేరుదురో అట్టి ఆదిదేవుడైన శివుని గూర్చి నమస్కరించుచున్నాను **(100).** ఎవడు సర్వసాక్షియో, సకల ప్రాణుల అంతరాత్మయై యున్నాడో సర్వమునకు ఈశ్వరుడో, సకల కలలకు

నినాధానమో, స్మరారియైన అట్టి శంకరుడు నా చిత్తమందలి సమస్త కోరికలనెరింగి నాయందు కరుణాపూర్ణుడగును గాక (101.)

మూ॥ ది గీశ్వరాజ్జిత్య సురార్చితస్య, కైలాసమాన్దోలయతః పురారేః,
అఙ్గుష్ఠకృత్యైవ రసాతలాదధోగతస్య తస్యైవ దశాననస్య॥ ॥102॥

ఆలూనకాయస్య గిరం నిశమ్య విహాయ దేవ్యా సహ దత్తమిష్టమ్,
తస్మై ప్రసన్నః కుపితోఽపి తద్వదయుక్తదాతాఽసి మహేశ్వర త్వమ్॥ ॥103॥

తా॥ రావణుడు దిక్పతులను జయించి సురులచే పూజించబడెను. పురారివైన నీ కైలాసమును దర్పముచే చలింపచేసెను. అట్టి దశాననుని ధార్ష్ట్యమునకు కోపించి నీవు నీ అంగుష్ఠముచే త్రొక్కి రసాతలమునకంటె క్రిందికి పడద్రోసితివి. అతడే తన తలలను క్రమముగ ఖండించుకొనుచుండ అతని స్తోత్రము విని కోపమును వీడి పార్వతీదేవితో గూడి దర్శనమొసంగి ఓ మహేశ్వరా! అతనిపై కోపముకలవాడవైనను అతనికి ప్రసన్నుడవై అతని కోరిక తీర్చితివి. అట్లు నీవు అయుక్తదాతవైతివి (102, 103).

మూ॥ సౌత్రామణీమృద్ధిమధః స చక్రే, యోఽర్చాంహరౌ(రే) నిత్యమతీవ కృతి,
బాణః ప్రశస్యః కృతవానుచ్చపూజాం, రమ్యాం మనోజ్ఞాం శశిఖణ్డమౌలేః॥ ॥104॥

తా॥ ప్రశంసనీయుడైన బాణుడు నిత్యము హరిసంబంధమైన పూజను మిక్కిలి గావించి, శశిఖండమౌలివైన నీయొక్క మనోజ్ఞమును, రమ్యమును అగు గొప్ప పూజను చేసినవాడగుచు సౌత్రామణి యజ్ఞ సంబన్ధ సిద్ధులను తుచ్ఛములను గావించెను (104).

మూ॥ జిత్వా రిపూన్దేవ గణాన్సపూజ్య, గురుం నమస్కర్తుమగాద్విశాఖః,
చుకోప దృష్ట్వా గణనాథమూఢమఙ్కే తమారోప్య జహాస సోమః॥ ॥105॥

ఈశాఙ్కరూఢోఽపి శిశుస్వభావాన్న మాతు రఙ్కం ప్రముమోచ బాలః,
కృద్ధం సుతం బోధితుమప్యశక్తస్తతోఽర్ధనారిత్వమవాప సోమః॥ ॥106॥

తా॥ కార్తికేయుడు శత్రువుల జయించి, దేవగణముల పూజించి గురుజనమును (తల్లిదండ్రులను) నమస్కరించుటకు మీవద్దకు వచ్చెను. అప్పటికే మీ ఒడిలో కూర్చోబెట్టుకొనబడియున్న గణనాథుని చూచి కోపించెను. కాని మీరు ఆ కార్తికేయుని ఒడిలోకి తీసుకొని పార్వతీసహితులై నవ్వితిరి(105). తమ ఒడిలో కూర్చోపెట్టుకొనబడినవాడైన ఆ బాలుడు శిశుస్వభావమున తల్లి ఒడిని వీడకుండెను. అప్పుడు కోపించిన తన పుత్రుని ఓదార్చుటకు అశక్తుడైన సోముడు అర్ధనారీ స్వరూపమును పొందెను (106).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః స్వయంభూః సుప్రీతః పిప్పలాదమభాషత॥ ॥107॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అప్పుడు స్వయంభువైన శివుడు సంతోషించినవాడై పిప్పలాదునితో ఇట్లు చెప్పెను (107).

శివ ఉవాచ :-

మూ॥ వరం వరయ భద్రం తే పిప్పలాద యతేప్సితమ్॥ ॥108॥

తా॥ శివుడనెను – "ఓ పిప్పలాద! నీకు శుభమగుగాక. నీకిష్టమైన వరమును కోరుకొనుము" అని (108).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ హతో దేవైర్మహాదేవ పితామమ మహాయశాః,
అదామ్బికః సత్యవాదీ తథా మాతా పతివ్రతా॥ ॥109॥

దేవేభ్యశ్చ తయోర్నాశం శ్రుత్వా నాథ సవిస్తరమ్,
దుఃఖ కోప సమావిష్టో నాహం జీవితు ముత్సహే॥ (110)

తస్మాన్నే దేహి సామర్థ్యం నాశయేయం సురాన్యథా,
అవధ్యసేవ్యస్త్రైలోక్యే త్వమేవ శశిశేఖర॥ (111)

తా॥ ఓ మహాదేవా! మహాయశస్కుడు, దంభరహితుడు, సత్యవాదియునైన నా తండ్రి మరియు పతివ్రతయునైన నా తల్లి దేవతలచే చంపబడినారు (109). ఓ నాథా! దేవతల మూలమున వారు నాశనమగుటను సవిస్తరముగ విని దుఃఖమును, కోపమును పొందిన నేను జీవించుటకు ఉత్సహించుటలేదు (110). కావున ఎట్లైతే సురులను నాశనము చేతునో అట్టి సామర్థ్యమును నా కొసగుము. ఓ శశిశేఖరా!..... ముల్లోకములందును అవధ్యుడవు. సేవ్యువు నీ వొక్కడవే (111).

ఈశ్వర ఉవాచ :-

మూ॥ తృతీయం నయనం ద్రష్టుం యది శక్నోషి మేఽనఘ,
తతః సమర్థో భవితా దేవాం శ్ఛేదయితుం భవాన్॥ ॥112॥

తా॥ ఓ అనఘా! నీవు నాయొక్క తృతీయ నేత్రమును చూడజాలినచో దేవతలను ఛేదించ సమర్థుడవు అగుదువు(112).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో ద్రష్టుం మనశ్చక్రే తృతీయం లోచనం విభోఃం....
న శశాక తదోవాచ న శక్తోఽస్మీతి శఙ్కరమ్॥ ॥113॥

తా॥ బ్రహ్మ చెప్పెను – అనన్తర మా పిప్పలాదుడు శివుని తృతీయ లోచనమును దర్శించుటకు మనస్సు నిల్పెను. కాని దర్శించజాలకుండె. అప్పుడు నేను చూడజాలకపోవుచున్నానని శంకరునితో చెప్పెను (113).

ఈశ్వర ఉవాచ :-

మూ॥ కించిత్కురు తపో బాల యదా ద్రక్ష్యసి లోచనమ్,
తృతీయం త్వం తదాఽభీష్టం ప్రాప్యసే నాత్ర సంశయః॥ ॥114॥

తా॥ "ఓ బాలకా! నీవు కొంచెము తపస్సు చేయుము. అప్పుడు నీవు నా మూడవ కంటిని చూడగలవు. అప్పుడు నీవు నీ అభీష్టమును పొందెదవు. ఇందు సంశయము లేదు" అని ఈశ్వరుడు చెప్పెను (114).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వేశానవాక్యం తపసే కృతనిశ్చయః,
దధీచిసూనుర్ధర్మాత్మా తత్రైవ బహులాః సమాః॥ ॥115॥

శివధ్యానైకనిరతో బాలోఽపి బలవాని వ,
ప్రత్యహం ప్రాతరుత్థాయ స్నాత్వా నత్వా గురూన్క్రమాత్॥ ॥116॥

సుఖాసీనో మనః కృత్వా సుషుమ్నాయామనన్యధీః,
హస్తస్వస్తిక మారోప్య నాభౌ విస్మృత సంసృతిః॥ ॥117॥

స్థానాత్ స్థానాన్తరోత్కర్షాన్విదధ్యౌ శాంభవం మహః,
దదర్శ చక్షుర్దేవస్య తృతీయం [1]పిప్పలాశన
కృతాఞ్జలిపుటో భూత్వా వినీత ఇదమబ్రవీత్॥ (118)

తా॥ బ్రహ్మ చెప్పెను - ధర్మాత్ముడైన దధీచి కుమారుడైన పిప్పలాదుడు శివుని మాటలు విని తపస్సు చేయుటకై నిశ్చయము చేసుకొన్నవాడై అచ్చటనే అనేక సంవత్సరములు (115) శివాధ్యానైక తత్పరుడై బాలుడైనను బలవంతునివలె ప్రతి నిత్యము ప్రాతఃకాలమున లేచి స్నానముచేసి గురువులను క్రమముగ నమస్కరించి (116) సుఖాసీనుడై ఏకాగ్రమనస్కుడై సుషుమ్నమందు మనస్సు నిల్పి, నాభియందు స్వస్తిక రూపమున హస్తముల నుంచి సంసార బంధమును మరచినవాడై (117) తన ధ్యానమును ఒక స్థానమునుండి మరొక ఉత్కృష్టస్థానమున అనుసంధానము గావించుచు శివుని మహాతేజస్సును ధ్యానము చేయుచుండెను. ఇట్లు చేయుచు పిప్పలాదుడు చివరకు యోగసాధన ద్వారా శివుని తృతీయ లోచనమును చూచెను. అప్పుడు చేతులు జోడించి వినమ్రుడై శివుని గూర్చి ఇట్లు పలికెను (118).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ శంభునా దేవదేవేన వరో దత్తః పురా మమ,
తార్తీయచక్షుషో జ్యోతిర్యదా పశ్యసి తత్క్షణాత్॥ ॥119॥

సర్వం తే ప్రార్థితం సిద్ధ్యేదిత్యాహ త్రిదశేశ్వరః,
తస్మాద్రిపువినాశాయ హేతుభూతాం ప్రయచ్ఛ మే॥ ॥120॥

తా॥ పిప్పలాదుడనెను - దేవదేవుడైన శంభునిచే పూర్వము నాకు వరమివ్వబడినది. తృతీయనేత్రము యొక్క జ్యోతిని నీవెప్పుడైతే చూచెదవో అ క్షణము నుండి నీవు ప్రార్థించినదంతయు సిద్ధించునుగాక" అని త్రిదశేశ్వరుడు చెప్పెను. కావున నాకు శత్రువినాశము కొరకు హేతుభూతమైన శక్తి నొసంగుము (119, 120) అని.

మూ॥ తదైవ పిప్పలాః ప్రోచుర్వడవాపి మహాద్యుతే,
మాతా తవ ప్రాతిథేయీ వదన్యేవం దివం గతా॥ ॥121॥

పరాభిద్రోహనిరతా విస్మృతాత్మహితా నరాః,
ఇతస్తతో భ్రాన్త చిత్తాః పతన్తి నరకావటే॥ ॥122॥

తా॥ అదే సమయమున పిప్పల వృక్షములు మరియు వడవ ఇట్లనెను - ఓ మహాతేజస్వీ! మీ తల్లియైన ప్రాతిథేయి "పరులకు ద్రోహము చేయుటయందాసక్తులైనవారు, ఆత్మహితమును విస్మరించినవారునగు నరులు మరియు ఇచ్చటచ్చట భ్రమించెడు చిత్తము గలవారు నరకకుండమున పడుదురు" అని చెప్పుచు దివంగతురాలయ్యెను అని (121, 122).

మూ॥ తన్మాతృ వచనం శ్రుత్వా కూపితః పిప్పలాశనః,
అభిమానే జ్వలత్యన్తః సాధువాదో నిరర్థకః॥ ॥123॥

తా॥ తల్లియొక్క ఆ మాటలు విని పిప్పలాదుడు కోపించెను. అభిమానము అంతరంగమున జ్వలించుచుండ సాధువాదము వ్యర్థమయ్యెను (123).

మూ॥ దేహి దేహీతి తం ప్రాహ కృత్యా నేత్రవినిర్గతా,
వడవేతి స్మరన్విప్రః కృత్యాఽపి వడవాకృతిః॥ ॥124॥

సర్వసత్త్వవినాశాయ ప్రభూతాఽనలగర్భిణీ,
గభస్తినీ బాలగర్భా యా మాతా పిప్పలాశినః॥ ॥125॥

తద్ధ్యానయోగాత్తు జాతా కృత్యా సాఽనలగర్భిణీ,
ఉత్పన్నా సా మహారౌద్రా మృత్యుజిహ్వేవ భీషణా॥ ॥126॥

తా॥ పిప్పలాదుడు తన కోరిక నిమ్ము ఇమ్మని శివుని అడిగెను. అప్పుడు శివుని నేత్రము నుండి కృత్య వెలువడెను. విప్రుడు ఆ సమయమున 'వడవా'యని స్మరించుచున్నందున ఆ కృత్యయు వడవా (ఆడుగుర్రము) యొక్క ఆకృతి కలదయ్యెను (124). పిప్పలాదుని తల్లియైన గభస్తిని బాల గర్భగా మృతినొందినందున ఆమెయొక్క ధ్యానయోగమున ఆకృత్యయు అనల గర్భిణి యయ్యెను. ఇట్లు ఆకృత్యభీషణమైన మృత్యుజిహ్వవలె మహారౌద్రాకారముగలదై ఉద్భవించెను (125, 126).

మూ॥ అవోచత్పిప్పలాదం తం కిం కృత్యం మే వదస్వ తత్,
పిప్పలాదోఽపి తాం ప్రాహ దేవాన్భాద రిపూన్మమ॥ ॥127॥

జగ్రాహ సా తథే త్యుక్త్వా పిప్పలాదం పురస్థితమ్,
స ప్రాహ కిమిదం కృత్యే సా చాప్యాహ త్వయోదితమ్॥ ॥128॥

తా॥ ఆ కృత్య ఆ పిప్పలాదుని "నేనేమి చేయవలెనో చెప్పుమ"ని అడిగెను. పిప్పలాదుడును "నాకు శత్రువులైన దేవతలను తినుమ"ని ఆ కృత్యకు చెప్పెను (127). ఆ కృత్య "అట్లే"నని చెప్పి తన ఎదుట నున్న పిప్పలాదుని గ్రహించెను. అతడు "ఓ కృత్యా! ఇదేమి? నన్ను గ్రహించుచున్నావు?" అని కృత్యనడిగెను. 'నీవే చెప్పితివిగదా' యని కృత్యయు సమాధానమొసగెను (128).

మూ॥ దేవైశ్చ నిర్మితం దేహం తతో భీతః శివం యయౌ,
తుష్టావ దేవం స మునిః కృత్యాం ప్రాహ తదా శివః॥ ॥129॥

తా॥ మరియు ఆ కృత్య పిప్పలాదునితో "ఈ నీ శరీరము కూడ దేవతలచేతనే నిర్మించబడినదిగదా" యని తన చర్యను సమర్థించుకొనెను. అప్పుడు పిప్పలాదుడు భయపడినవాడై శరణు పొందెను. మరియు ఆ ముని శంకరుని స్తుతించెను. అప్పుడు శివుడు కృత్యతో ఇట్లనెను (129).

శివ ఉవాచ :-

మూ॥ యోజనాన్తః స్థితాఞ్జీవాన్న గృహాణ మదాజ్ఞయా,
తస్మాద్యాహి తతో దూరం కృత్యే కృత్యం తతః కురు॥ ॥130॥

తా॥ శివుడు కృత్యతో చెప్పెను - "ఓ కృత్యా! నా ఆజ్ఞచే యోజన దూరములో నున్న జీవులను గ్రహించవద్దు. కావున దూరము వెళ్లుము. యోజన దూరముపై నీవు నీ పని చేయుము" అని (130).

బ్రహ్మోవాచ :-

మూ॥ తీర్థాత్తు పిప్పలాత్పూర్వం యావద్యోజనసంఖ్యయా,
ప్రాతిష్ఠత్ వడవారూపా కృత్యా సా ఋషి నిర్మితా॥ ॥131॥

తా॥ వడవా రూపమున ఋషినిర్మితమైన ఆ కృత్య శివుని ఆజ్ఞానుసారముగ ఆ పిప్పలా తీర్థమునకు తూర్పుదిశగా యోజన దూరము వరకు వెడలిపోయెను (131). అనుచు బ్రహ్మ చెప్పుచుండె.

మూ॥ తస్యాం జాతో మహానగ్ని ర్లోక సంహరణక్షమః,
తం దృష్ట్వా విబుధాః సర్వే త్రస్తాః శంభుముపాగమన్॥ ॥132॥

చక్రేశ్వరం పిప్పలేశం పిప్పలాదేన తోషితమ్,
స్తువన్తో భీతమనసః శంభుమూచుర్దివౌకసః॥ ॥133॥

తా॥ బడవారూపమున నున్న ఆ కృత్య నుండి పుట్టిన మహత్తరమైన అగ్ని లోకముల నన్నింటిని దహించ సమర్థమై యొప్పెను. దానిని చూచి భయపడిన విబుధులెల్లరు శంకరుని సమీపించిరి (132). భీతమనస్కులైన దేవతలు పిప్పలాదునిచే సంతోషపరచబడి చక్రేశ్వరుడనబడు పిప్పలేశ్వరుడైన శంభుని స్తుతించుచు ఇట్లు పలికిరి (133).

దేవా ఊచుః :-

మూ॥ రక్షస్వ శంభో కృత్యాఽస్మాబాధతే తద్భవానలః,
శరణం భవ సర్వేశ [1]! భీతానా మభయప్రద॥ ॥134॥

సర్వతః పరిభూతానాం ఆర్తానాం శ్రాన్తచేతసామ్,
సర్వేషామేవ జన్తూనాం త్వమేవ శరణం శివ॥ ॥135॥

తా॥ దేవతలిట్లనిరి - ఓం శంభూ! మమ్ము రక్షించుము. కృత్యా మరియు కృత్యనుండి కలిగిన అగ్ని మమ్ము బాధించుచున్నది. భయపడిన వారికి అభయమొసంగెడు ఓ సర్వేశా! మాకు శరణమగుము (134). అన్నివిధముల పరిభూతములైన ఆర్తులకు, శ్రాన్తచిత్తులైన సకల ప్రాణులకు శివా! నీవే శరణము (135).

మూ॥ ఋషిణాభ్యర్థితా కృత్యా త్వచ్చక్షు ర్వహ్నినిర్గతా,
సా జిఘాంసతి లోకాంస్త్రీంస్త్వం నస్త్రాతా న చేతరః॥ ॥136॥

తా॥ నీ నేత్రాగ్ని నుండి పుట్టిన కృత్య పిప్పలాద ఋషిచే కోరబడినదై ముల్లోకములను మ్రింగ గోరుచున్నది. నీవే మమ్ము రక్షించ సమర్థుడవు. వేరెవ్వరు రక్షించజాలరు (136)

బ్రహ్మోవాచ :-

మూ॥ తానబ్రవీజ్జగన్నాథో యోజనాన్తర్వివాసినః,
న బాధతే త్వసౌ కృత్యా తస్మాద్యాయమహర్నిశమ్॥ ॥137॥

ఇహైవాఽఽసధ్వమమరాతస్యా వో న భయం భవేత్॥ ॥138॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ దేవతలతో జగన్నాథుడు ఇట్లు చెప్పెను - "యోజన పర్యన్త ప్రాంతమున నివసించువారిని ఈ కృత్య బాధించదు. అందువలన మీరు రేయింబవళ్లు ఇచ్చటనే యుండుడు. అప్పుడు అమరులారా! మీకు ఆ కృత్యవలన భయము కలుగదు" అని (137, 138).

బ్రహ్మోవాచ :-

మూ॥ పునరూచుః సురేశానం త్వయా దత్తం త్రివిష్టపమ్
తత్యక్త్వాఽత్ర కథం నాథ వత్స్యామ స్త్రిదశార్చిత॥ ॥139॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దేవతలు సురేశ్వరునితో "ఓ నాథ! నీచే త్రివిష్టపము మా కొసంగబడినది. దానిని వీడి ఇచ్చట ఎట్లు నివసింతుము?" అని మరల అడిగిరి (139).

మూ॥ దేవానం వచనం శ్రుత్వా శివో వచనమబ్రవీత్॥ ॥140॥

తా॥ సురుల మాటను విని శివుడు మరల ఇట్లు పలికెను (140).

1)...శ భక్తానాం...

శివ ఉవాచ :-

మూ॥ దేవోఽసౌ విశ్వతశ్చక్షుర్యో దేవో విశ్వతో ముఖః,
యో రశ్మిభిస్తు ధమతే నిత్యం యో జనకో మతః॥ ॥141॥

స సూర్య ఏక ఏవాత్ర సాక్షాద్రూపేణ సర్వదా
స్థితిం కరోతు తన్మూర్తౌ భవిష్యన్త్యఖిలాః స్థితాః॥ ॥142॥

తా॥ శివుడిట్లు చెప్పెను - ఏ దేవుడైతే తన కిరణములచే నిత్యము లోకములను ప్రకాశింపచేయునో, ఏ దేవుడైతే సంసారమునకు జనకుడో, అట్టి ఈ సూర్యదేవుడు విశ్వమంతయు నేత్రములు కలవాడు. అట్టి సూర్యుడు విశ్వతోముఖుడు (141). ఆ సూర్యుడొకడే సర్వదా ప్రత్యక్షరూపమున ఇచ్చట నివాసముండును. అతని మూర్తియందే సకల దేవతలు నివసించియుందురు (142) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేతి శంభువచనాత్పారిజాతతరోస్తదా,
దేవా దివాకరం చక్రుస్త్వష్టా భాస్కరమబ్రవీత్॥ ॥143॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దేవతలు 'అట్లేనని' అంగీకరించి శంకరుని మాట ప్రకారము దేవతలు పారిజాత వృక్షపు కర్రతో సూర్యుని నిర్మించిరి. అప్పుడు విశ్వకర్మ భాస్కరునితో పలికెను (143) -

త్వష్టోవాచ :-

మూ॥ ఇహైవాఽఽస్వజగత్స్వామిన్రక్షేమాన్విబుధాన్వ్యయమ్,
స్వాంశైశ్చ వయమప్యత్ర తిష్ఠామః శంభు సన్నిధౌ॥ ॥144॥

చక్రేశ్వరస్య పరితో యావద్యోజనసంఖ్యయా,
గఙ్గాయా ఉభయం తీరమాసాద్యాఽఽసన్సురోత్తమాః॥ ॥145॥

అఙ్గుల్యర్ధార్ధమాత్రం తు గఙ్గాతీరం సమాశ్రితాః,
తిస్రః కోట్యస్తథా పఞ్చ శతాని మునిసత్తమ,॥
తీర్థానాం తత్ర వ్యుష్టిం చ కః శృణోతిబ్రవీతి వా॥ ॥146॥

తా॥ తప్పక ఇట్లు చెప్పెను - ఓ జగత్స్వామీ! నీవిచ్చటనే యుండుము. ఈ విబుధులను నీవు స్వయముగా రక్షించుము. మేము మామా అంశలతో ఇచ్చట శంకరుని సన్నిధిలోను ఉందుము అని చెప్పి (144) చక్రేశ్వరునికి చుట్టు నాల్గువైపుల యోజన పరిమాణ స్థలమున గంగానదియొక్క ఉభయ తీరముల నాశ్రయించి సురోత్తములు నివాసము చేసిరి. ఓ మునిశ్రేష్టా! ముప్పది కోట్ల ఐదువందల ఆ దేవతలు ఆ గంగాతటమున అర్ధాంగులికి ఒకరు చొప్పున అచ్చట నివసించిరి. అచ్చటి తీర్థముల ఫలమును ఎవరు చెప్పగలరు? ఎవరు వినగలరు? అనగా ఎవరునూ చెప్పజాలరు ఎవరునూ వినజాలరని అర్థము (145, 146).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతః సురగణాః సర్వే వినీతాః శివమబ్రువన్॥ ॥147॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అనంతరము సురగణములన్నియు వినయముతో శివునకు చెప్పినవి (147).

దేవా ఊచుః :-
మూ॥ పిప్పలాదం సురేశాన శమం నయ జగన్మయ॥ ॥148॥

తా॥ ఓ సురేశ్వరా! జగద్రూపా! పిప్పలాదుని శాన్తపరచు (148).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఓమిత్యుక్త్వా జగన్నాథ పిప్పలాద మవోచత॥ ॥149॥

తా॥ బ్రహ్మ చెప్పెను:- 'సరే' అని చెప్పి జగన్నాథుడు పిప్పలాదునితో ఇట్లు చెప్పెను (149).

శివ ఉవాచ :-
మూ॥ నాశిత్యేపి దేవేషు పితా తే నాఽఽగమిష్యతి,
దత్తాః పిత్రా తవ ప్రాణా దేవానాం కార్యసిద్ధయే॥ ॥150॥

దీనార్త కరుణాబన్ధుః కో హి తాదృగ్భవే భవేత్,
తథా యాతా దివం తాత తవ మాతా పతివ్రతా॥ ॥151॥

తా॥ శివుడిట్లు చెప్పెను - దేవతలు నశింపచేయబడినవారైనప్పటికిని నీ తండ్రి తిరిగిరాడు. నీ తండ్రి దేవతల కార్యసిద్ధికై తన ప్రాణముల నర్పించెను (15). ఈ సంసారమున అట్టి దీనార్తకరుణాబన్ధువు ఎవరు కలరు. ఓ నాయనా! అట్లే మీ తల్లియు పతివ్రతగా స్వర్గమునకు వెళ్లినది (151).

మూ॥ సమా కాఽప్యత్ర న తయా లోపాముద్రాఽ ప్యరున్ధతీ,
యదస్థిభి, సురాః సర్వే జయినః సుఖినః సదా॥ ॥152॥

తేనావాప్తం యశః స్ఫీతం తవ మాత్రాక్షయం కృతమ్,
త్వయా పుత్రేణ సర్వత్ర నాతః పరతరం కృతమ్॥ ॥153॥

తా॥ లోపాముద్రా లేదా అరుంధతిగాని ఎవ్వరును ఆమెతో ఈ భూతలమున సమానముగాదు. ఏ మహానుభావుని అస్థలచే సురులెల్లరు విజయులై ఎల్లప్పుడు సుఖముగా నున్నారో అట్టి మీ తండ్రిచే విస్తారమైన కీర్తి పొందబడినది. అది మీ తల్లిచే అక్షయ్యము గావించబడినది. వారి పుత్రుడవైన నీచే అంతకంటె ఎక్కువ కీర్తి పొందదగినది. కాని పొందబడలేదు (152, 153).

మూ॥ తత్ప్రతాపభయాత్స్వర్గాచ్చ్యుతాం స్త్వం పాతుమర్హసి,
కాందిశీకాంస్తవ భయా దమరాం స్త్రాతు మర్హసి,
నాఽఽర్తత్రాణా దభ్యధికం సుకృతం క్వాపి విద్యతే॥ ॥154॥

తా॥ నీ ప్రతాపమువలన భయము వలన స్వర్గమునుండి భ్రష్టులై కాందిశీకులైన అమరులను నీవు రక్షించతగుదువు. ఆర్తత్రాణమునకంటె అధికమైన పుణ్యము ఎందునులేదు (154).

మూ॥ యావద్యశః స్ఫురత చారు మనుష్యలోక అహాని తావన్తి దివం గతస్య,
దినేదినే వర్షసంఖ్యా(ఖ్యం) పరస్మిల్లోకో వాసోజాయతే నిర్వికారః॥ ॥155॥

మృతాస్త ఏవాత్ర యశో న యేషామన్ధాస్త ఏవ శ్రుతవర్జితా యే,
యే దానశీలా న నపుంసకాస్తే, యే ధర్మశీలా న త ఏవ శోచ్యాః॥ ॥156॥

తా॥ మనుష్యలోకమున మానవుని యొక్క ఎంతకాలము విమలమైన కీర్తిరూపమైన ప్రకాశము వ్యాపించుచుండునో, అట్టి మనుష్యుడు మరణించిన అనంతరము కీర్తి వ్యాపించిన దినముల సంఖ్యననుసరించి అన్ని సంవత్సరముల పర్యన్తము స్వర్గమున సుఖనివాసమును పొందును (155). ఈ మానవ లోకమున ఎవనికి ఖ్యాతి కలుగదో, ఎవరు వేదజ్ఞాన వివర్జితులో అట్టివారు మరణించిన అనంతరము అంధులగుదురు. ఈ లోకమున దానశీలురు కానివారు మరణానంతరము నపుంసకులగుదురు. ధర్మశీలురుకానివారు మరణానన్తరము శోచనీయులగుదురు (156).

బ్రహ్మోవాచ :-

మూ॥ భాషితం దేవదేవస్య[1] శ్రుత్వా శాన్తోఽభవన్మునిః,
కృతాఞ్జలిపుటో భూత్వా నత్వా నాథమథాబ్రవీత్॥ ॥157॥

తా॥ బ్రహ్మ చెప్పెను - మునియైన పిప్పలాదుడు దేవదేవుని మాటలు విని శాంతించినవాడయ్యెను. అంజలి ఘటించి నాథునకు నమస్కరించి ఇట్లనెను (157).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ వాగ్భిర్మనోభిః కృతిభిః కదాచిన్మమోపకుర్వన్తి హితే రతా యే,
తేభ్యో హితార్థం త్విహ చాపరేషాం, సోమం నమస్యామి సురాదిపూజ్యమ్॥ ॥158॥

సంరక్షితోఽయై రభివర్ధితశ్చ, సమానగోత్రశ్చ సమానధర్మా,
తేషామభీష్టాని శివః కరోతు, బాలేన్దు మౌలిం ప్రణతోఽస్మి నిత్యమ్॥ ॥159॥

తా॥ శివునితో పిప్పలాదుడిట్లనెను - 'ఎవరైతే నాయొక్క హితాచరణమునందు ఆసక్తులై వాఙ్మనోకాయములచేత ఎప్పుడో ఒకప్పుడు నాకు ఉపకారమును చేయుదురో మరియు వారికి భిన్నమైనవారో వారందరి కొరకును నేను సురాసురులచే పూజించబడు సోమునకు నమస్కరింతును (158). ఎవరు నన్ను రక్షించిరో, ఎవరు నన్ను పెంచిరో, ఎవరు నాకు సగోత్రజులో, అట్లే నాకు సమాన ధర్మముగలవారో అట్టి వారి అభీష్టమును శివుడు తీర్చుగాక. అట్టి బాలేన్దుమౌళికి నిత్యము నమస్కరింతును (159)

మూ॥ యైరహం వర్ధితో నిత్యం మాతృవత్పితృవత్ప్రభో,
తన్నామ్నా జాయతాం తీర్థం దేవదేవ జగత్పతే॥ ॥160॥

యశస్తు తేషాం భవితా తేభ్యోఽహమనృణ స్తతః,
యాని క్షేత్రాణి దేవానాం యాని తీర్థాని భూతలే॥ ॥161॥

తేభ్యో యదిదమధికం అనుమన్యన్తు దేవతాః,
తేభ్యో క్షమోఽహం దేవానామవరాధం నిరఙ్జనః॥ ॥162॥

తా॥ ఓ ప్రభూ! దేవదేవా! ఎవరిచేతనైతే నేను నిత్యము తల్లిచేత తండ్రిచేత పెంచబడినట్లు పెంచబడితినో వారిపేర ఈ తీర్థము వెలయుగాక. మూడు లోకములందును (160) వారి కీర్తి వ్యాపించుగాక. దానిచే నేను వారియొక్క

1) గ. దేవనత్రు. 2) ఘ. ఉత్పాదితో.

ఋణము నుండి విముక్తుడనగుదును. భూతలమున ఎన్ని దేవతల క్షేత్రములు కలవో, ఎన్ని తీర్థములు కలవో వాని అన్నింటికంటెను ఇది అధిక ఫలప్రదమగునుగాక. దీనిని దేవతలు ఆమోదింతురుగాక. అప్పుడే వారియెడ కోపము లేనివాడనై దేవతల అపరాధములను నేను క్షమింతును (161, 162).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః సమక్షం సురసాక్షరం గిరం, సహస్రచక్షుః ప్రముఖాంస్తథాఽగ్రతః,
ఉవాచ దేవా అపి మేనిరే వచో, దదీచిపుత్రోదిత మాదరేణ॥ ॥163॥

బాలస్య బుద్ధిం వినయం చ విద్యాం, శౌర్యం బలం సాహసం సత్యవాచమ్,
పిత్రోర్భక్తిం భావశుద్ధిం విదిత్వా, తదాఽవదీచ్ఛంకరః పిప్పలాదమ్॥ ॥164॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అనంతరము అర్థవంతము, సారవంతము ఐన ఆ బాలుని మాటలు ఇంద్రుడు మొదలైన దేవతల ముందుంచబడెను. దేవతలును దధీ పుత్రుడగు పిప్పలాదుని మాటలను ఆదరముతో అంగీకరించిరి (163). బాలుని బుద్ధిని, వినయమును, విద్యను, శౌర్యమును, బలమును, సాహసమును, సత్యవాక్కును, మాతాపితృ భక్తిని, భావశుద్ధిని గ్రహించి శంకరుడప్పుడు పిప్పలాదునితో నిట్లనెను (164).

శంకర ఉవాచ :-

మూ॥ వత్స యద్వై ప్రియం కామం యచ్చాపి సురవల్లభమ్,
ప్రాప్యసే వద కల్యాణం నాన్యథా త్వం మనః కృథాః॥ ॥165॥

తా॥ శంకరుడిట్లనెను - "వత్సా! నీ కోరిక, నీకు ప్రియమైనది, దేవదుర్లభమే కావచ్చు. దానిని చెప్పుము. తప్పక

ఇచ్చెదను. శుభమును పొందెదవు. మనస్సున అన్యథా తలంచవలదు" అని శివుడు పిప్పలాదుని అడిగెను (165).

పిప్పలాద ఉవాచ :-

మూ॥ యే గఙ్గాయా మాప్లుతా ధర్మనిష్ఠాः, సంపశ్యన్తి తత్పదాబ్జం మహేశ,
సర్వాన్కామానాప్నువన్తు ప్రసహ్య, దేహాన్తేతే పదమాయాన్తు శైవమ్॥ ॥166॥

తాతः ప్రాప్తస్త్వత్పదం చామ్బికా మే, నాథ ప్రాప్తా పిప్పలాశ్చామరాశ్చ,
సుఖం ప్రాప్తా నాథనాథం విలోక్య, త్వాం పశ్యేయుస్త్వత్పదం తే ప్రయాన్తు॥ ॥167॥

తా॥ పిప్పలాదుడు ఇట్లు చెప్పెను - ఎవరైతే ధర్మనిష్ఠులై గఙ్గానదిలో మునుగుదురో, ఓ మహేశా! వారు నీ పదాబ్జములను దర్శింతురుగాక. తప్పక వారు సకల మనోవాంఛలను పొందుదురుగాక. దేహాన్తమున నీదగు శైవపదము చేరుదురుగాక (166). ఓ నాథా! మా తండ్రిగారు, నా తల్లియు నీ పదమును పొందిరి. పిప్పల వృక్షములు, అమరులును ఓ నాథులకు నాథా! శంకరా! నిన్ను దర్శించి సుఖమును పొందిరి. ఇదేవిధముగ ఎవ్వరైనను నీ దర్శన భాగ్యమును పొందినచో వారు నీ పదమైన కైలాసమును పొందుదురుగాక (167) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా పిప్పలాదం దేవదేవో మహేశ్వరः,
అభినన్ద్య చ తం దేవైः సార్ధం వాక్యమథాబ్రవీత్॥ ॥168॥

దేవా అపి ముదా యుక్తా[1] నిర్భయాస్తత్కృతాద్భయాద్,
ఇదమూచుः సర్వ ఏవ దాధీచం శివసన్నిధౌ॥ ॥169॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దేవదేవుడైన మహేశ్వరుడు 'అట్లే'నని అతని కోరికను అంగీకరించి దేవతలచే కూడినవాడై పిప్పలాదుని అభినందించి, అనంతరమతనితో పలికెను (168). దేవతలును అతడ గావించిన భయమును బాసినవారై ఆనందము కలవారై అందరును శివుని ఎదుట దధీచి పుత్రునితో ఇట్లనిరి (169).

దేవా ఊచుः :-

మూ॥ సురాణాం యదభీష్టంచ త్వయా కృతమ సంశయమ్,
పాలితా దేవదేవస్య ఆజ్ఞా త్రైలోక్య మణ్డనీ॥ ॥170॥

యాచితం చ త్వయా పూర్వం పరార్థం నాఽఽత్మనే ద్విజ,
తస్మాదన్యతమం బ్రూహి కించిద్దాస్యామహేవయమ్॥ ॥171॥

తా॥ దేవతలనిరి - "నీవు సురులకిష్టమైన పని చేసితివి, నిశ్చయముగా త్రైలోక్యపావనకరమైన దేవదేవుని ఆజ్ఞను పాలించితివి (170). ఓ ద్విజా! నీవింతవరకు కోరిన కోరికలన్నియు పరార్థములే. నీకై ఏమియు కోరుకొనలేదు. కావున మరేదైనను నీ కొరకై కోరుకొనుము. మేమివ్వగలము అని (171).

బ్రహ్మోవాచ :-

మూ॥ పునः పునస్తదేవోచుः సురసంఘా ద్విజోత్తమమ్,
కృతాఞ్జలిపుటः పూర్వం నత్వా శంభుసురానిదమ్,
ఉవాచ పిప్పలాదాశ్చ ఉమాం నత్వా చ పిప్పలాన్॥ ॥172॥

తా॥ బ్రహ్మ చెప్పెను - సురసంఘములు ద్విజోత్తముని గూర్చి మరల మరల అదేమాటను చెప్పెను. పిప్పలాదుడు అంజలి ఘటించి ముందుగా శివుని అనంతరము సురులకు నమస్కరించి, పార్వతీదేవిని, పిప్పలములను నమస్కరించి ఇట్లనెను (172) -

పిప్పలాద ఉవాచ :-

మూ॥ పితరౌ ద్రష్టుకామోఽస్మి సదా మే శబ్దగోచరౌ,
తే ధన్యాః ప్రాణినో లోకే మాతాపిత్రోర్వశే స్థితాః॥ ॥173॥

శుశ్రూషణపరా నిత్యం తత్పాదాజ్ఞాప్రతీక్షకాః,
ఇంద్రియాణి శరీరం చ కులం శక్తిం ధియం వపుః॥ ॥174॥

పరిలభ్య తయోః [2]కృత్యే కృతకృత్యో భవేత్స్వయమ్,
పశూనాం పక్షిణాం చాపి సులభం మాతృదర్శనమ్॥ ॥175॥

తా॥ పిప్పలాదుడనెను - ఎల్లప్పుడును వారి పేర్లను మాత్రమే వినుచున్న నేను నా తల్లిదండ్రులను చూడగోరుచున్నాను. తల్లిదండ్రుల వశము నుండెడు ప్రాణులే లోకమున ధన్యులు (173). నిత్యము తల్లిదండ్రుల శుశ్రూషా పరాయణులై, వారి పాదాజ్ఞాప్రతీక్షకులై యుండువారి జన్మ ధన్యము. మానవుడు ఇంద్రియములను, శరీరమును, కులమును,

1) ఘ. ర్భయాః శంకరాజ్ఞయా ॥ఇ॥ *2) త్యేనోపయోగి నిరర్థకమ్*

శక్తిని, బుద్ధిని, శరీరమును పొంది ఆ మాతాపితృల కృత్యమును నెరవేర్చువాడై స్వయముగ కృతార్థుడగును - పశువులకు, పక్షులకును మాతృదర్శనము సులభముగదా (175).

మూ॥ దుర్లభం మమ తచ్చాపి పృచ్ఛే పాపఫలం తు కిమ్,
దుర్లభం చ తథా చేత్స్యాత్సర్వేషాం యస్య కస్యచిత్॥ ॥176॥

నోపపద్యేత సులభం మత్తో నాన్యోఽస్తి పాపకృత్,
తయోర్దర్శన మాత్రం చ యది ప్రాప్స్యే సురోత్తమాః॥ ॥177॥

మనోవాక్కాయ కర్మభ్యః ఫలం ప్రాప్తం భవిష్యతి,
పితరౌ యే న పశ్యన్తి సముత్పన్నా న(స్తు) సంసృతౌ,
తేషాం మహాపాతకానాం కః సంఖ్యాం కర్తుమీశ్వరః॥ ॥178॥

తా॥ అదియును నాకు దుర్లభమైనది. నా పాపఫలము ఏమని అడుగుచున్నాను. అందరికిని మాతృదర్శనము దుర్లభమే ఐనచో ఎవ్వరికినీ మాతృదర్శనము సులభము కాకుండగాక. కాని నా విషయమును ఇది తలక్రిందులైనది. నాకంటే పాపాత్ముడెవ్వడులేడు. ఓ సురోత్తములారా! ఆ నా తల్లిదండ్రుల దర్శనమును పొందినను నేను మనోవాక్కాయకర్మల ఫలము పొందినట్లే యగును. ఎవరైతే తన తల్లిదండ్రులను దర్శించలేరో వారీ జగమున పుట్టనివారే యని తలంచనగును. వారి మహాపాతకములు లెక్కించుటకు ఎవరు సమర్థులు? ఎవరునూ సమర్థులుగారని అర్థము (176-178)

బ్రహ్మోవాచ :-

మూ॥ తదృషేర్వచనం శ్రుత్వామిథః సంమన్త్ర్య తే సురాః,
విమానవరమారుఢౌ పితరౌ దమ్పతీ శుభౌ॥ ॥179॥

తవ సందర్శనాకాఙ్క్షౌ ద్రక్ష్యసే వాఽద్య నిశ్చితమ్
విషాదం లోభమోహౌ చ త్యక్త్వా చిత్తం శమం నయ॥ ॥180॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఋషియైన పిప్పలాదుని మాటలు విని ఆ సురులు పరస్పరము కూడబలుక్కొని శ్రేష్ఠమైన విమానమునధిష్ఠించినవారును నీయొక్క సందర్శనమును కోరువారును దంపతులును అగు శుభులైన నీ మాతాపితలను నిశ్చయముగా చూచెదవా? సిద్ధముగా నుండుము. విషాదమును, లోభమును, మోహమును వీడి చిత్తమును శాన్తింపచేసుకొనుము (179, 180).

మూ॥ పశ్య పశ్యేతి తం ప్రాహుర్దాధీచం సురసత్తమాః,
విమానవరమారూఢౌ స్వర్గిణౌ స్వర్ణభూషణౌ॥ ॥181॥

తవసందర్శనాకాంక్షౌ పితరౌ దమ్పతీ శుభౌ,
వీజ్యమానౌ సురస్త్రీభిః స్తూయమానౌచ కింనరైః॥ ॥182॥

తా॥ చూడుచూడుమని సురసత్తములు ఆ దధీచి పుత్రునితో చెప్పిరి. విశిష్ఠమైన విమానమును అధిష్ఠించిన వారును, స్వర్గవాసులును, సువర్ణభూషణాలంకృతులును, సురస్త్రీలచే వీవనలు వీచబడువారును కిన్నెరులచే స్తుతించబడు వారును, నీ సందర్శనమును కోరువారును శుభదంపతులైన నీ తల్లిదండ్రులను చూడుచూడుమని సురులు దధీచి పుత్రునితో చెప్పిరి (181, 182).

మూ॥ దృష్ట్వా స మాతా పితరౌ [1]ననామ శివసన్నిధౌ,
హర్ష బాష్పాశ్రునయనౌ స కథంచిదువాచ తౌ॥ ॥183॥

తా॥ ఆనందబాష్పాకులితనేత్రులైన తన తల్లిదండ్రులను శివుని సన్నిధిలో ఆ పిప్పలాదుడు చూచి వారికి నమస్కరించెను. మరియు అతడు ఎట్టకేలకు వారిని ఇట్లు పలకరించెను (183).

పుత్ర ఉవాచ :-

మూ॥ తారయన్త్యేవ పితరా వన్యేపుత్రాః కులోద్వహాః,
అహం తు మాతురుదరే కేవలం భేదకారణమ్॥
ఏవం భూతోఽపి తౌ మోహా త్పశ్యేయమతిదర్మతిః॥ ॥184॥

తా॥ కులమునుద్ధరించు ఇతరుల పుత్రులు తమ మాతా పితరులను తరింపచేతురు. కాని నేను తల్లియొక్క ఉదరమున భేదకారణమైతిని. ఇట్టి అభాగ్యుడనై కూడ నేనీరోజు మిగుల దుర్మతినై మోహమువలన ఆ మాతాపితరులను చూచుచున్నాను (184).

బ్రహ్మోవాచ :-

మూ॥ తావాలోక్య తతో దుఃఖాద్వక్తుం నైవ శశాక సః,
దేవాశ్చమాతాపితరౌ పిప్పలాద మథాఽబ్రువన్॥ ॥185॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ తల్లిదండ్రులను చూచి అతడు అనంతరము దుఃఖము వలన ఏమియు చెప్పజాలకుండెను. అప్పుడు దేవతలు, అతని తల్లిదండ్రులు పిప్పలాదుని గూర్చి ఇట్లనిరి **(185)**.

దేవా ఊచుః :-

మూ॥ ధన్యస్త్వం పుత్ర లోకేషు యస్య కీర్తిర్గతా దివమ్,
సాక్షాత్కృతస్త్వయా త్ర్యక్షో దేవాశ్చాఽఽశ్వసితాస్త్వయా,
త్వయా పుత్రేణ సల్లోకా న క్షీయన్తే కదాచన॥ ॥**186**॥

తా॥ దేవతలు ఇట్లనిరి - ఓ పుత్రా ముల్లోకములలో నీవు ధన్యుడవు. నీ కీర్తి స్వర్గమును కూడా చేరినది నీవు త్ర్యంబకుని సాక్షాత్కరింపచేసుకొంటివి. మరియు దేవతలను కూడా ఓదార్చితివి. నీవు పుత్రుడవైయుండ ఉత్తమలోకములకు ఎన్నడూ నాశములేదు **(186)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ పుష్పవృష్టిస్తదా స్వర్గాత్పపాత తస్య మూర్ధని,
జయశబ్దాః సురైరుక్తాః ప్రాదుర్భూతో మహామునే॥ ॥**187**॥

ఆశిషం తు సుతే దత్వా దధీచిః సహ భార్యయా,
శంభుం గఙ్గాం సురాన్నత్వా పుత్రం వాక్యమథాబ్రవీత్॥ ॥**188**॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అప్పుడు ఆ పిప్పలాదుని శిరమున స్వర్గము నుండి పుష్పవృష్టి కురిసెను. సురులచే పలుకబడిన జయజయధ్వానములుప్పతిల్లెను. ఓ మహామునీ! భార్యాసహితుడైన దధీ కుమారుని ఆశీర్వదించి, శివుని, గంగను, సురులను నమస్కరించి పుత్రుని గూర్చి ఈ వాక్యమును పలికెను **(187, 188)**.

దధీచి రువాచ :-

ప్రాప్య భార్యాం శివే భక్తిం కురు గఙ్గాం చ సేవయ
పుత్రానుత్పాద్య విధివద్యజ్ఞానిష్ట్వా సదక్షిణాన్॥
కృతకృత్యస్తతో వత్స ఆక్రమస్వ చిరం దివమ్॥ ॥**189**॥

తా॥ దధీచి పుత్రునితో ఇట్లు చెప్పెను - వివాహము చేసుకొని భార్యను పొంది శివుని యందు భక్తిని కలిగియుండుము. గంగను సేవించుము. పుత్రులను కనుము. విధివిధానముగ యజ్ఞయాగములను చేసి పుష్కలముగ దక్షిణలిచ్చి కృతకృత్యుడవగుము. వత్సా! అటుపిమ్మట చిరకాలము స్వర్గభోగములను పొందుము **(189)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ కరోమ్యేవ మితి ప్రాహ దధీచిం పిప్పలాశనః,
దధీచిః పుత్రమాశ్వాస్య భార్యయా చ పునః పునః ॥**190**॥

అనుజ్ఞాతః సురగణైః పునః స దివమాక్రమత్,
దేవా అప్యూచిరే సర్వే పిప్పలాదం ససంభ్రమాః॥ ॥**191**॥

తా॥ బ్రహ్మ చెప్పెను - పిప్పలాదుడు "అట్లే చేయుదునని" దధీచితో చెప్పెను. భార్యతో గూడిన దదీచి మరల మరల పుత్రుని ఓదార్చి సురగణముల అనుమతి గైకొని అతడు మరల స్వర్గమునకేగెను. దేవతలును అందరు

సంభ్రమముతో కూడినవారై పిప్పలాదుని గూర్చి ఇట్లు చెప్పిరి (190, 191).

దేవా ఊచుః :-

మూ॥ కృత్యాం శమయ భద్రం తే తదుత్పన్నం మహానలమ్॥ ॥192॥

తా॥ దేవతలిట్లనిరి - 'నీకు శుభమగుగాక. కృత్యను, కృత్యవలన పుట్టిన మహానలమును శమింపచేయుము" అని (192).

బ్రహ్మోవాచ :-

మూ॥ పిప్పలాదస్తు తానాహ న శక్తోఽహం నివారణే,
అసత్యం నైవ వక్తాఽహం యూయం కృత్యాం తు బ్రూత తామ్॥ ॥193॥

మాం దృష్ట్వా సా మహారౌద్రా విపరీతం కరిష్యతి,
తామేవ గత్వా విబుధాః ప్రోచుస్తే శాన్తికారణమ్॥ ॥194॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - "కాని పిప్పలాదుడు దానిని నివారించుటకు నేను సమర్థుడను కాన"నని నేను అసత్యమును పలుకువాడను కాన"ని పిప్పలాదుడు వారితో చెప్పి "మీరే ఆ కృత్యను అడుగుడు. మహారౌద్ర స్వభావము గల ఆ కృత్య నన్ను చూచి విపరీతము చేయగలద"నియు నుడివెను. విబుధులు ఆ కృత్యవద్దకు వెళ్లి దాని శాన్తి కారణము నడిగిరి (193, 194).

మూ॥ అనలం చ యథాప్రీతి తోఽభే నేత్యవోచతామ్,
సర్వేషాం భక్షణాయైవ సృష్టా చాహం ద్విజన్మనా॥ ॥195॥

తథా చ మత్ప్రసూతోఽగ్నిరన్యథా తత్కథం భవేత్,
మహాభూతాని పఞ్చాపి స్థావరం జఙ్గమం తథా॥ ॥196॥

సర్వమస్మన్ముఖే విద్యాద్వక్తవ్యం నావశిష్యతే,
మయా సంమన్త్ర్య తే దేవాః పునరూచురుభావపి॥ ॥197॥

తా॥ సురులు కృత్యను, తద్భవమైన అగ్నిని ప్రేమతో శాంతించమని అడిగిరి. కాని అవి రెండును కాదని చెప్పినవి. మరియు బ్రాహ్మణునిచే సర్వమును భక్షించుటకై నేను సృష్టించబడితిననెను (195). మరియు కృత్య - నా వలన పుట్టి మహాగ్ని సర్వమును భక్షించక ఎట్లు చల్లారును మహాభూతములు ఐదును, స్థావరజంగమములును సర్వము నా ముఖమునున్నవనియే ఎరుంగుము. ఈ విషయమున చెప్పవలసినదేమియు లేదు" అని చెప్పెను. అప్పుడు సురులు నాతో (బ్రహ్మతో) ఆలోచించి మరల కృత్యతో, తద్భవమైన అగ్నితోను మాట్లాడిరి (196,197).

మూ॥ భక్షయేతాముభౌ సర్వం యథానుక్రమతస్తథా,
బడవాపి సురానేవం ఉవాచ శ్రుణు నారద॥ ॥198॥

తా॥ "మీరిరువురు సమస్తమును క్రమముగా భక్షించుడు" అని దేవతలు చెప్పిరి. (వ)బడవ (అడుగుర్రము)యు సురులతో ఇట్లు చెప్పెను. ఓ నారదా వినుము (198) -

(వ)బడవోవాచ :-

మూ॥ భవతా మిచ్ఛయా సర్వం భక్ష్యం మే సురసత్తమాః॥ ॥199॥

తా॥ "ఓ సురులారా! మీ కోరిక ప్రకారము నాకు సర్వము భక్ష్యమగును గాక" యని (వ)బడవ చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ (వ)బడవా సా నదీ జాతా గఙ్గయా సఙ్గతా మునే,
తద్భవస్తు మహానగ్నిర్య ఆసీదతిభీషణః,
తమాహురమరా వహ్నిం భూతానామాదితో విదుః॥ ॥200॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఓ మునీ! ఇట్లు చెప్పుచునే (వ)బడవా నదియయ్యెను. మరియు గంగతో కలిసిపోయెను. ఆ (వ)బడవ నుండి పుట్టిన అతి భీషణమై దేవతలచే వహ్నియని పిలువబడినదై పంచమహాభూతములలో మొదటిదయ్యెను (200).

సురా ఊచుః :-

మూ॥ ఆపో జ్యేష్ఠతమా జ్ఞేయస్తథైవ ప్రథమం భవాన్,
తత్రాప్యపాంపతిం జ్యేష్ఠం సముద్ర (తిర్జ్యేష్ఠస్తస్యత్వ) మశనం కురు॥
అథైవ[1]తు వయం బ్రూమో గచ్ఛ భుఙ్క్ష్వ యథా సుఖమ్॥ ॥201॥

తా॥ సురులు చెప్పిరి - జలము అన్నింటికన్న శ్రేష్ఠమైనదిగా ఎరుంగతగినది. అదేవిధముగ నీవును మొదటివాడవు. అందులోను జలపతియైన సముద్రుడు జ్యేష్ఠుడు. అందువలన నీవు సముద్రమును ఆహారముగా గొనుము. మేమెట్లు చెప్పుచున్నామో అదేవిధముగా వెళ్లుము. ఆనందముగ భుజించుము (201).

బ్రహ్మోవాచ :-

మూ॥ అనలస్త్వమరానాహ ఆపస్తత్ర కథం త్వహమ్,
ప్రజేయం యది మాం తత్ర ప్రాపయన్త్యుదకం మహత్॥ ॥202॥

1) క.డ. తథైవ

భవన్త ఏవ తేఽప్యాహుః కథం తేఽగ్నే గతిర్భవేత్,
అగ్నిరప్యాహ తాన్దేవాన్కన్యా మాం గుణశాలినీ॥ ॥203॥

హిరణ్యకలశే స్థాప్య నయేద్యత్ర గతిర్మమ,
తస్య తద్వచనం శ్రుత్వా కన్యామూచుః సరస్వతీమ్॥ ॥204॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అగ్నిదేవతల నడిగెను - 'జలమున్నచోట నేనెట్లు ఉండగలను' 'ఒకవేళ మీరు నన్ను ఆ అగాధ జలము యొక్క మధ్యన చేర్చగలిగినట్లైన నేనచ్చటకు వెళ్లగలను' అని. అప్పుడు సురులు ఇట్లనిరి. "ఓ అగ్నీ! ఏవిధముగా నీవు అక్కడకు వెళ్లగలవు?" అని. అప్పుడు అగ్ని ఇట్లనెను - "గుణవతియైన కన్య నన్ను హిరణ్యకలశమున పెట్టి ఎక్కడకు కొనిపోయిన అక్కడకు వెడలెదను" అని. అప్పుడా అగ్ని మాటలు విని వారు కన్యయైన సరస్వతితో చెప్పిరి (202-204) -

దేవా ఊచుః :-

మూ॥ [1]నయైనమనలం శీఘ్రం శిరసా వరుణాలయమ్॥ ॥205॥

తా॥ దేవతలనిరి – "ఓ సరస్వతీ! నీవు ఈ అగ్నిని శిరస్సుపై ధరించి శీఘ్రముగా వరుణాలయమైన సముద్రమునకు తీసుకొని పొమ్ము" అని (205).

బ్రహ్మోవాచ :-

మూ॥ సరస్వతీ సురానాహ నైకా శక్తా చ ధారణే,
యుక్తా చతసృభిః శీఘ్రం వహేయం వరుణాలయమ్॥ ॥206॥

తా॥ బ్రహ్మ చెప్పుచుండెను – సరస్వతియు సురులతో "నేనొక్కతనే అగ్నిని ధరించుటకు శక్తురాలను కాను. నలుగురితో కూడినచో శీఘ్రముగా దీనిని వరుణాలయమునకు గొనిపోవుదును" అని అనెను (206).

మూ॥ సరస్వత్యా వచః శ్రుత్వా గఙ్గాం చ యమునాం తథా,
నర్మదాం తపతీం చైవ సురాః ప్రోచుః పృథక్ పృథక్॥ ॥207॥

తా॥ సరస్వతి మాటలు విని సురులు గంగా-యమునా-నర్మదా-తపతీలను వేరువేరుగా ఒక్కొక్కరికి చెప్పిరి (207).

మూ॥ తాభిః సమన్వితోవాహ[2] హిరణ్యకలషేఽనలమ్,
సంస్థాప్య శిరసాఽఽధార్య తా జగ్ముర్వరుణాలయమ్॥ ॥208॥

సంస్థాప్య యత్ర దేవేశః సోమనాథో జగత్పతిః
అభ్యాస్తే విబుధైః సార్ధం ప్రభాసే శశిభూషణః॥ ॥209॥

ప్రాపయామాసురనలం[3] పఞ్చనద్యః సరస్వతి,
అధ్యాస్తే చ మహానగ్నిః పిబన్వారి శనైః శనైః॥ ॥210॥

తతః సురాగణాః సర్వే శివమూచుః సురోత్తమమ్॥ ॥211॥

1) నయ త్వమ 2) న్వితా వాచా హి 3) మాస వారీశం పఞ్చనద్యా సరస్వతీ

తా॥ అప్పుడు సరస్వతి గంగా-యమునా-నర్మదా-తపతీ నదులతో కూడి హిరణ్యకలశమున అగ్నిని వహించి శిరస్సుపై పెట్టుకొని ధరించి వారు వరుణాలయమునకు వెళ్లిరి (208). ఎక్కడైతే జగత్పతియైన దేవేశుడగు సోమనాథుడు విబుధులతోడ ఉండెనో అట్టి శశిభూషణుని సన్నిధికి ప్రభాసమునకు వెళ్లిరి (209). అచ్చట సరస్వతి మొదలైన పంచనదులు అగ్నిని చేర్చిరి. ఆ మహాగ్ని మెల్లెమెల్లెగ జలమును త్రావుచు నుండెను (210). అనంతరము సురగణములు అన్నియు సురోత్తముడైన శివునితో నిట్లనిరి (211).

దేవా ఊచుః :-

మూ॥ అస్థ్నాం చ పావనం బ్రూహి అస్మాకం చ గవాం తథా॥ ॥212॥

తా॥ దేవతలడిగిరి – "అస్థులు, మేము, గోవులు ఏవిధముగ పవిత్రులమగుదుమో చెప్పుచుండు" అని (212).

బ్రహ్మోవాచ :-

మూ॥ శివః ప్రాహ తదా సర్వాన్‌గఙ్గామాహ్వత్య యత్నతః,
దేవాశ్చ గావస్తత్పాపాన్ముచ్యన్తే నాత్ర సంశయః॥ ॥213॥

ప్రక్షాలితాని చాస్థీని ఋషిదేహభవాన్యథ,
తాని ప్రక్షాలనాదేవ తత్ర ప్రాప్తాని పూతతామ్॥ ॥214॥

తా॥ బ్రహ్మ చెప్పెను - వారందరిని గూర్చి శివుడిట్లు చెప్పెను - ప్రయత్నపూర్వకముగా దేవతలు, గోవులు గంగలో మునిగినంతనే ఆ పాపము నుండి ముక్తినొందుదురు. ఇందు సంశయము లేదు (213). దధీచి ఋషి దేహభవములైన అస్థులు గంగాజలముచే ప్రక్షాలన చేసిన పవిత్రములగును. అవి ప్రక్షాలన మాత్రముననే పవిత్రములగును (214).

మూ॥ యత్ర దేవా ముక్తపాపాస్తత్తీర్థం పాపనాశనమ్,
తత్ర స్నానం చ దానం చ బ్రహ్మ హత్యావినాశనమ్॥ ॥215॥

గవాంచ పావనం యత్ర గోతీర్థం తదుదాహృతమ్,
తత్ర స్నానాన్మాహాబుద్ధిర్గోమేధఫలమాప్నుయాత్॥ ॥216॥

తా॥ ఎచ్చట దేవతలు పాపనిర్ముక్తులైరో ఆ తీర్థము పాపనాశనమని చెప్పబడుచున్నది. అందు స్నానము, దానము, బ్రహ్మహత్యా దోషమును కూడా తొలగింపచేయును (215). ఎచ్చట గోవులు పావనమైనవో అది గోతీర్థమని చెప్పబడినది. అందు స్నానమాడిన మహాబుద్ధి కల్గును మరియు గోమేధయాగము చేసిన ఫలము గలుగును(216).

మూ॥ యత్ర తద్బ్రాహ్మణాస్థీని ఆసన్ పుణ్యాని నారద,
పితృతీర్థంతు వైజ్ఞేయం పితౄణాం ప్రీతివర్ధనమ్॥ (217)

భస్మాస్థినఖరోమాణి ప్రాణినో యస్యకస్యచిత్,
తత్ర తీర్థే సంక్రమేరన్ యావచ్చన్ద్రార్కతారకమ్॥ (218)

స్వర్గే వాసోభవేత్తస్య అపి దుష్కృతకర్మణః,
తథా చక్రేశ్వరాత్తీర్థా త్త్రీణి తీర్థాని నారద,
తతః పూతాః సురగణా గావః శంభుమథాబ్రువన్॥ (219)

తా॥ ఎచ్చట ఆ దధీచి అస్థులు పవిత్రములుగా పుణ్యములుగా అయినవో నారదా! దానిని పితృతీర్థమని ఎరుగతగును. అది పితరులకు ప్రీతివర్ధనమై యొప్పారును (217). ఏ ప్రాణియొక్క భస్మముగాని అస్థులుగాని, నఖములుగాని, రోమములుగాని ఆ తీర్థమున సంక్రమింప చేసినవో ఆ ప్రాణి ఎంతటి దుష్కర్ముడైనను సూర్యచంద్రులున్నంత వరకు ఆ ప్రాణికి స్వర్గవాసము కలుగును. అట్లే చక్రేశ్వర తీర్థమునుండి నారదా! మూడు తీర్థములు కలుగుచున్నవి. అనంతరము పూతులైన సురులు, గోవులు శంకరుని ఇట్లడిగెను (218, 219).

గోసురా ఊచు :-

మూ॥ యామః స్వం స్వమధిష్ఠానమత్ర సూర్యః ప్రతిష్ఠితః,
అస్మింస్థితే దినకరే సురాః సర్వే ప్రతిష్ఠితాః॥ ॥220॥

భవేయుర్జగతామీశ తదనుజ్ఞాతుమర్హసి,
సూర్యో హ్యాత్మాఽస్య జగతస్తస్థుషశ్చ సనాతనః॥ ॥221॥

దివాకరో దేవమయస్తత్రాస్మాభిః ప్రతిష్ఠితః,
యత్ర గంగా జగద్ధాత్రీ యత్ర వై త్ర్యంబకః స్వయమ్
సురవాసం ప్రతిష్ఠానం భవేద్యత్ర చ త్ర్యంబకమ్॥ ॥222॥

తా॥ గోవులు సురులు పలికిరి – మేము మా నివాసములకు వెళ్లుచున్నాము. ఇచ్చట సూర్యుడు ప్రతి ప్రతిష్ఠించబడినాడు. ఇచ్చట దినకరుడున్నవాడు కాగా సురులందరు ప్రతిష్ఠించబడియున్నవారే (220). ఓ జగదీశా! అందువలన మాకు అనుమతి నొసంగతగుదువు. సూర్యుడు ఈ జగములకు సనాతనమైన అత మూల కారణము (221). సర్వదేవమయుడైన దివాకరుడిచ్చట మాచే ప్రతిష్ఠించబడినాడు. ఎచ్చట జగద్ధాత్రియైన గంగానది కలదో, ఎచ్చటనైతే స్వయముగా త్ర్యంబకేశ్వరుడు కలడో, అస్థానం సర్వదేవతలకు నెలవు. మరియు సంస్థానము (222).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆపృచ్ఛ్య పిప్పలాదం తం సురాః స్వం సదనం య
పిప్పలాః కాలపర్యాయే స్వర్గం జగ్ముర్రథాక్షయమ్॥ ॥223॥

పాదపానాం పదం[1] విప్రః పిప్పలాదః ప్రతాపవాన్,
క్షేత్రాధిపత్యే సంస్థాప్య పూజయామాస శంకరమ్॥ ॥224॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – ఆ పిప్పలాదునివద్ద సెలవు గైకొని సురులు తమ నివాసమునకు (స్వర్గమునకు) వెడలిరి. కాలక్రమమున పిప్పలవృక్షములు అక్షయమైన స్వర్గమును పొందినవి (203). ప్రతాపవంతుడు, విప్రుడైన పిప్పలాదుడు క్షేత్రాదిపత్యమున వృక్షములను స్థాపించి శంకరుని పూజించెను (224).

మూ॥ దధీచిసూనుర్మిని రుగ్రతేజా, అవాప్య భార్యాం గౌతమస్యాఽఽత్మజాం చ,
పుత్రానథావాప్య శ్రియం యశాశ్చ, సుహృజ్జనై స్వర్గమవాప ధీరః॥ ॥225॥

తా॥ ఉగ్రతేజస్సమ్పన్నుడు, మునియైన దధీచి పుతుడు పిప్పలాదుడు గౌతముని తనయను భార్యగా గ్రహించి పుత్రులను, సంపదను, కీర్తిని పొంది మిత్రులతోగూడి స్వర్గమునలంకరించెను ॥225)॥

1) పరం.

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం పిప్పలేశ్వరముచ్యతే,
సర్వక్రతుఫలం పుణ్యం స్మరణాదఘనాశనమ్॥ ॥226॥

కిం పునః[1] స్నానదానాభ్యామాదిత్యస్య తు దర్శనాత్,
చక్రేశ్వరః పిప్పలేశో దేవదేవస్య నామనీ॥ ॥227॥

సరహస్యం విదిత్వా తు సర్వకామానవాప్నుయాత్,
సూర్యస్య చ ప్రతిష్ఠానాత్సురవాసే ప్రతిష్ఠితే,
ప్రతిష్ఠానం తు తత్క్షేత్రం సురాణామపి వల్లభమ్॥ ॥228॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము పిప్పలేశ్వరమని చెప్పబడుచున్నది. దాని స్మరణముననే సర్వక్రతుఫలము పుణ్యము కలుగుచున్నది (226). స్నాన దానముల వలన, ఆదిత్యుని దర్శించినందువలన ఇంక చెప్పనేల? చక్రేశ్వరుడు, పిప్పలేశ్వరుడు అని అచ్చటి దేవదేవునికి నామములు (227). ఈ తీర్థమును గూర్చి సరహస్యముగా తెలుసుకొనిన సర్వకామములను పొందుదురు. అచ్చట సూర్యుని ప్రతిష్టవలన సురవాసమేప్రతిష్ఠితమైనట్టి ఫలము గలదు. కావున ఆ క్షేత్రము ప్రతిష్ఠాన క్షేత్రమనబరుగుచున్నది. అది సురులకును ప్రియమైనది (228).

మూ॥ ఇతీద మాఖ్యానమతీవ పుణ్యం పఠేత వా యః శృణుయాత్స్మరేద్వా,
స దీర్ఘజీవీ ధనవాన్ధర్మయుక్తశ్చాన్తే స్మరన్‌శంభుముపైతి నిత్యమ్॥ (229)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే చక్రేశ్వర పిప్పలేశ్వర పాపప్రణాశన
గోతీర్థ పితృతీర్థ సూర్యప్రతిష్ఠాన కోట్యాది తీర్థవర్ణనం నామ దశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకచత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ ఇట్టి ఈ ఆఖ్యానము మిక్కిలి పుణ్యమైనది. దీనిని ఎవరేని చదివినను, విన్నను, స్మరించినను అతడు దీర్ఘకాలము జీవించును. ధనవంతుడు ధర్మయుక్తుడు కాలగడు. అన్తమున శంకరుని స్మరించుచు నిత్యమైన కైలాసమును పొందును (229).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమందలి తీర్థవర్ణన సందర్భమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కావించబడిన
ఆంధ్రానువాదమున చక్రేశ్వర, పిప్పలేశ్వర, పాపప్రణాశన, గోతీర్థ, పితృతీర్థ,
సూర్యప్రతిష్ఠాపన కోట్యాది తీర్థవర్ణనమనెడి ఒకవంద పదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది యొకటవ అధ్యాయము.

1) .. నాభ్యాం దేవదేవస్య.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథైకాదశాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్విచత్వారింశత్తమోఽధ్యాయః

42. నాగతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ నాగతీర్థమితి ఖ్యాతం సర్వకామ ప్రదం శుభమ్,
యత్ర నాగేశ్వరోదేవః శృణు తస్యాపి విస్తరమ్॥ ॥1॥

ప్రతిష్ఠాపనపురే రాజా శూరసేన ఇతి శ్రుతః,
సోమవంశభవః శ్రీమాన్మతిమాన్ గుణసాగరః॥ ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పెను - సకల కోరికలను తీర్చునది, శుభమైనదియునగు నాగతీర్థమను తీర్థము ప్రసిద్ధమైనది. అచ్చట నాగేశ్వరుడను దేవుడు కలడు. దానిని గూర్చి విస్తరముగా చెప్పెదను వినుము (1). ప్రతిష్ఠాపన పురమున శూరసేనుడను రాజుండెను. అతడు శ్రీమంతుడు, గుణసాగరుడు, మతిమంతుడు, సోమవంశసంభూతుడు (2).

మూ॥ పుత్రార్థం స మహాయత్నమకరోత్ప్రియయా సహ,
తస్య పుత్రశ్చిరాదాసీత్సర్పో వై భీషణాకృతిః॥ ॥3॥

పుత్రం తం గోపయామాస శూరసేనో మహీపతిః,
రాజ్ఞః పుత్రః సర్ప ఇతి న కశ్చిద్విన్దతే జనః॥ ॥4॥

అన్తర్వర్తీం పరో వాపి మాతరం పితరం వినా,
[1]ధాత్రేయ్యపి న జానాతి నామాత్యో న పురోహితః॥ ॥5॥

తా॥ అతడు ప్రియమైన భార్యతో గూడి పుత్రునికై మహాయత్నమున చేసెను అతనికి చాలాకాలమునకు భీషణాకృతియైన సర్పము పుత్రుడుగ జన్మించెను. (3). మహీపతియైన శూరసేనుడు ఆ పుత్రుని దాచి యుంచెను. రాజు యొక్క కుమారుడు సర్పమని ఎవరును ఎరుంగకుండిరి(4). లోన దాచియుంచబడిన పుత్రుని తల్లి-దండ్రి వినా పరులెవ్వరును ధాత్రి(దాది)గాని, అమాత్యుడుగాని, పురోహితుడుగాని ఎరుంగకుండెను (5).

మూ॥ తం దృష్ట్వా భీషణం సర్పం సభార్యో నృపసత్తమః,
సన్తాపం[2] నిత్యమాప్నోతి సర్పాద్వర మపుత్రతా॥ ॥6॥

ఏతదస్తి మహాసర్పో వక్తి నిత్యం మనుష్యవత్,
స సర్పః పితరం ప్రాహ కురు[3] చూడామపి[4]క్రియామ్॥ ॥7॥

తథోపనయనం చాపి వేదాధ్యయన మేవ చ,
యావద్వేదం చ చా ధీతే తావచ్ఛూద్రసమో ద్విజః॥ ॥8॥

1) త్రేయీ కాపి జా.... 2) సంతోషం నిత్యం నా-ప్నో.... 3) ధాదికీ క్రి.... 4) మణిక్రియాః త.

తా॥ భార్యాసమేతుడైన నృపోత్తముడు భీషణమైన ఆ సర్పమును చూచి నిత్యము సంతాపమును పొందుచుండెను. సర్పము పుత్రుడుగా పుట్టుటకంటే పుత్రులు లేకుండుటయే మేలుగదా యని తలంచుచుండెను (6). ఈ మహా సర్పము నిత్యము మానవునివలె మాట్లాడెడిది. ఆ సర్పమొకరోజు తండ్రితో "నాకు చూడా సంస్కారము చేయుము. అట్లే ఉపనయమును గావించి వేదాధ్యయనమును గావింపచేయుడు వేదము చదువనంతవరకు ద్విజుడు శూద్రునితో సమానముగదా" యనెను (7, 8).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా పుత్ర వచః శూరసేనోఽతిదుఃఖితః
బ్రాహ్మణం కాంచనాఽఽనీయ సంస్కారాది[1] తదాఽకరోత్,
అధీత వేదః సర్పోఽపి పితరం [2]చాబ్రవీదిదమ్॥ ॥9॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఈ పుత్రుని మాటలు విని శూరసేనుడు మిక్కిలి దుఃఖించినవాడై ఒకానొక బ్రాహ్మణుని

రావించి చూడాకర్మ చేయించెను. ఉపనయనము గావించి వేదములు చెప్పించెను. వేదములను నేర్చిన ఆ సర్పము తండ్రితో ఇట్లనెను (9) -

సర్ప ఉవాచ :-

మూ॥ వివాహం కురు మే రాజన్ స్త్రీకామోఽహం నృపోత్తమ,
[3]అన్యథా-పి కృత్యంతే న సిధ్యేదితి మే మతిః॥ ॥10॥

తా॥ సర్పమిట్లనెను - "ఓ నృపోత్తమా! స్త్రీకాముడనైతిని. ఓ రాజా! నాకు వివాహమును చేయుము. ఒకవేళ వివాహము చేయకున్నచో నీ లక్ష్యము సిద్ధించదని నా అభిప్రాయము" అని అనెను (10).

మూ॥ జనయిత్వాఽఽత్మజాన్వేదవిధినాఖిలసంస్కృతీః,
న కుర్యాద్యుః పితా తస్య నరకాన్నాస్తి నిష్కృతిః॥ ॥11॥

తా॥ పుత్రులను కని వేదవిహిత విధానమున అఖిల సంస్కారములను ఏ తండ్రి గావించడో అట్టి తండ్రికి నిష్కృతి లేదు (11).

బ్రహ్మోవాచ :-

మూ॥ విస్మితః సపితాప్రాహ [4]సుతం తమురగాకృతిమ్॥ ॥12॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను - అతని మాటలకు ఆశ్చర్యమును పొందిన తండ్రియైన రాజు సర్పాకారముతో నున్న పుత్రునితో నిట్లనెను (12).

శూరసేన ఉవాచ :-

మూ॥ యస్య శబ్దాదపి త్రాసం యాన్తి శూరాశ్చ పూరుషాః[5],
తస్మై కన్యాం తు కో దద్యాద్వద పుత్ర కరోమి కిమ్॥ ॥13॥

తా॥ దేని శబ్దమును వినినంతనే శూరులైన పురుషులును భయపడుదురు. అట్టి సర్పమునకు కన్యనెవ్వరిత్తురు? పుత్ర! చెప్పుము. ఏమి చేయుదును చెప్పుము. అని శూరసేనుడు పుత్రుని అడిగెను (13).

1) సంస్కారాంశ్చ తథా-క... 2) హ్యబ్రువీద్రహ.... వివాహకర్మహేతాత మమ త్వంకురు నిర్భయంః
3) పితృ కృత్యం మే న 4) త్వం సర్పోహ్యతిభీషణః 5) మానవాః ।

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్పితుర్వచనం శ్రుత్వా సర్పః ప్రాహ విచక్షణః॥ ॥14॥

తా॥ బ్రహ్మ చెప్పెను - తండ్రి యొక్క ఆ మాటలు విని విచక్షణ గల సర్పమిట్లు చెప్పెను (14).

సర్ప ఉవాచ :-

మూ॥ వివాహా బహవో రాజన్ రాజ్ఞాం సన్తి జనేశ్వర,
ప్రసహ్యేఽరణం చాపి శస్త్రైర్వివాహ ఏవ చ॥ ॥15॥

జాతే వివాహే పుత్రస్య పితాఽసౌ కృతకృద్భవేత్,
నో చే దత్రైవ గఙ్గాయాం మరిష్యే నాత్ర సంశయః॥ ॥16॥

తా॥ సర్పము పలికెను – ఓ జనేశ్వరా! రాజా! రాజులకు అనేకవిధములైన వివాహములు కలవు. బలాత్కారముగ కన్యనపహరించి తెచ్చి వివాహము చేయుట. శస్త్రములకు వివాహము చేయుట మొదలైనవి. పుత్రుని వివాహము కాగా తండ్రి కృతకృత్యుడగును. నీవు వివాహము చేయకున్నచో నేనిచ్చటనే గంగలో దూకి మరణించెదను. ఇందు సంశయము లేదు. **(15, 16).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్పుత్రనిశ్చయం జ్ఞాత్వా[1] అపుత్రో నృపసత్తమః,
వివాహార్థమమాత్యాంస్తానాహూయేదం వచోఽబ్రవీత్॥ ॥17॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను – పుత్రుని ఆ నిశ్చయమును తెలుసుకొని నృపోత్తముడు అపుత్రుడనగుదునని దిగులు చెంది మంత్రులను పిలిచి పుత్రుని వివాహమును గూర్చి ఇట్లు మాట్లాడెను **(17)** –

శూరసేన ఉవాచ :-

మూ॥ నాగేశ్వరో మమ సుతో యువరాజో గుణాకరః,
గుణవాన్మతిమాన్ శూరో దుర్జయః శత్రుతాపనః॥ ॥18॥

రథే నాగే స[2]ధనుషి పృథివ్యాం నోపమీయతే,
వివాహస్తస్య కర్తవ్యో హ్యహం వృద్ధస్తథైవ చ॥ ॥19॥

తా॥ శూరసేనుడనెను – నా పుత్రుడైన నాగేశ్వరుడు యువరాజు, గుణాకరుడు, గుణవంతుడు, బుద్ధిమంతుడు, శూరుడు, దుర్జయుడు, శత్రుతాపనుడు **(18)**. అతడు రథమును, గజమును అధిష్ఠించి పోరాడుట యందు, ధనుర్విద్యయందును భూ మండలమున సాటిలేనివాడు. అతని వివాహము చేయవలసి యున్నది. నేనా వృద్ధుడనగుచున్నాను **(19)**.

మూ॥ రాజ్యభారం సుతే న్యస్య నిశ్చిన్తోఽహం భవామ్యతః,
న దార సంగ్రహో యావ త్తావ త్పుత్రో మమప్రియః॥ ॥20॥

బాలభావం నో జహాతి తస్మాత్సర్వోఽనుమన్య చ,
వివాహాయాఽథ[3] కుర్వన్తు యత్నం మమ హితే రతాః॥ ॥21॥

1) త్వా సపుత్రీ నృ... 2) చ. 3) జ్.. హోర్థంప్రకు...

తా॥ అందువలన పుత్రునిపై రాజ్యభారమును అప్పగించి నేను నిశ్చింతగానుందును. నా ప్రియమైన పుత్రుడు భార్యను గ్రహించు వరకు బాలభావమును వదలడు. అందువలన మీరందరు అతని వివాహమునకై అనుమతించుడు. నాయొక్క హితమునందు ఆసక్తి కలవారందరు వివాహమునకై యత్నమును చేయుడు **(20, 21)**.

మూ॥ నమే కాచిత్తదా చిన్తా కృతోద్వాహో యదాఽత్మజః,
సుతే వ్యస్తభరా[1]యాన్తి కృతినస్తపసే వనమ్॥ ॥22॥

తా॥ నా పుత్రునకు వివాహము అయినచో అప్పుడు నాకేచింతయు ఉండదు. కృతార్థులైన రాజులు పుత్రుని యందు భారము అప్పగించి తపస్సుకై వనమునకేగెదరు **(22)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ అమాత్యా రాజవచనం శ్రుత్వా సర్వే వినీతవత్,
ఊచుః ప్రాఞ్జలయో హర్షాద్రాజానం భూరితేజసమ్॥ ॥23॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అమాత్యులందరు రాజుగారి మాటలు విని వినయముగలవారగుచు చేతులు జోడించి మిక్కిలి తేజోవంతుడగు రాజుగారిని గూర్చి సంతోషముతో ఇట్లనిరి (23) -

అమాత్యా ఊచు :-

మూ॥ తవ పుత్రో గుణజ్యేష్ఠస్త్వం చ సర్వత్ర విశ్రుతః,
వివాహే తవ పుత్రస్య కిం మన్త్ర్యం కింతు చిన్త్యతే॥ ॥24॥

తా॥ అమాత్యులిట్లు పలికిరి - నీ పుత్రుడు గుణములలో అందరిని మించినవాడు, నీవు దేశమంతటను ప్రసిద్ధిపొందినవాడవు. నీ పుత్రుని వివాహము గూర్చి ఆలోచించవలసిన పనేమి? చింతించవలసినదేమున్నది? (24) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ అమాత్యేషు తథోక్తేసు గమ్భీరో నృపసత్తమః,
పుత్రం[2]సర్పం త్వమాత్యానాం నచాఽఽఖ్యాతి న తే విదుః॥ ॥25॥

రాజా పున స్తానువాచ[3] కా స్యాత్కన్యా గుణాధికా,
మహావంశభవః[4] శ్రీమాన్కో రాజా స్యాద్గుణాశ్రయః[5]॥ ॥26॥

సంబన్ధయోగ్యః శూరశ్చ యత్సంబన్ధః ప్రశస్యతే,

తా॥ బ్రహ్మ చెప్పెను - మంత్రులు అట్లు పలుకగా నృపశ్రేష్ఠుడు గంభీరుడయ్యెను. పుత్రుడు సర్పమని అమాత్యులకు చెప్పడు. వారెరుగరు (25). రాజు మరల వారితో ననెను - ఏ కన్య గుణాధికురాలు? ఏ రాజు మహావంశసంజాతుడు, శ్రీమంతుడు, గుణాశ్రయుడు (26). సంబంధయోగ్యుడు, శూరుడు ఎవరు. ఏ సంబంధము ప్రశస్తము ($26^1/_2$).

తద్రాజ వచనం శ్రుత్వా అమాత్యానాం మహామతిః॥ ॥27॥

1) న్యస్యభువో యా... 2) పుత్ర రూపం త్వ... 3) చ కస్య కన్యా... 4) ...శధరః శ్రీ... 5) ణాధికః

కులీనః సాధురత్యన్తం రాజకార్యహితే రతః,
రాజ్ఞో మతిం విదిత్వా[1]తు ఇఙ్గితజ్ఞోఽబ్రవీదిదమ్॥ ॥28॥

తా॥ రాజుగారి ఆ మాటలు విని అమాత్యులలో మిక్కిలి బుద్ధిమంతుడు కులీనుడు, మిక్కిలి సజ్జనుడు రాచకార్యమున రాచహితమున ఆసక్తి గలవాడగు అమాత్యుడు ఇంగిత జ్ఞానము కలవాడై రాజుగారి మనస్సు తెలుసుకొని ఇట్లనెను(27, 28).

అమాత్య ఉవాచ :-

మూ॥ పూర్వదేశే మహారాజ విజయో నామ భూపతిః,
వాజివారణరత్నానాం యస్య సంఖ్యా న విద్యతే॥ ॥29॥

అష్టౌ పుత్రా మహేశ్వాసా మహారాజస్య ధీమతః,
తేషాం స్వసా భోగవతీ సాక్షాల్లక్ష్మీరివాపరా,
తవ పుత్రస్య యోగ్యా సా భార్యా రాజన్మయోదితా[2]॥ ॥30॥

తా॥ అమాత్యుడు పలికెను - ఓ మహారాజా! పూర్వదేశమున విజయుడను భూపతి కలడు. అతని వాజి-వారణ-రత్నములకు లెక్కయేలేదు (29). ధీమంతుడగు ఆ మహారాజునకు ధనుర్విద్యాపారంగతులైన ఎనిమిది మంది పుత్రులు కలరు. వారి సోదరి పేరు భోగవతి. ఆమె సాక్షాత్తు లక్ష్మీదేవియే. ఓ రాజా! ఆమె నీ పుత్రునకు యోగ్యురాలైన భార్యయగును. ఇది నా మాట (30).

బ్రహ్మోవాచ :-

మూ॥ వృద్ధామాత్యవచః శ్రుత్వా రాజా తం ప్రత్యభాషత॥ ॥31॥

తా॥ బ్రహ్మ చెప్పెను - వృద్ధామాత్యుని మాటలు విని రాజు అతనికి సమాధానమిచ్చెను (31).

రాజోవాచ :-

మూ॥ సుతా తస్య కథం మేఽస్య సుతస్య స్యాద్వదస్వ తత్॥ ॥32॥

తా॥ రాజనెను - అతని పుత్రిక నా ఈ కుమారునకు ఎట్లు నిశ్చయమగునో చెప్పు (32).

వృద్ధామాత్య ఉవాచ :-

మూ॥ లక్షితోఽసి మహారాజ[3] యత్తే మనసి వర్తతే[4],
యచ్ఛూరసేన కృత్యం స్యాదనుజానీహి మాం తతః॥ ॥33॥

తా॥ వృద్ధామాత్యుడిట్లు చెప్పెను - "ఓ మహారాజా! నీ మనస్సులో ఏమి కలదో గ్రహించితిని. శూరసేన మహారాజా! ఇప్పుడేమి చేయతగినదో అనుమతించుడు" అని (33).

బ్రహ్మోవాచ :-

మూ॥ వృద్ధామాత్యవచః శ్రుత్వా భూషణాచ్ఛాదనోక్తిభిః,
సంపూజ్య ప్రేషయామాస మహత్యా సేనయా సహ[5]॥

1) త్వా-థ. 2) ...దితమ్. 3) మయా రాజన్ యతే. 4) క్రియతే తచూ. 5) హసోగాచ్ఛనౌ: పూర్వదేశం మ.....

స పూర్వదేశమాగత్య మహారాజం సమేత్య చ,
సంపూజ్య వివిధైర్వాక్యై రూపాయైర్నీతిసంభవైః॥ ॥35॥

మహారాజసుతాయాశ్చ భోగవత్యా మహామతిః,
శూరసేనస్య నృపతేః, సూనోర్నాగస్య ధీమతః॥ ॥36॥

వివాహయాకరోత్సన్ధిం మిథ్యాఽమిథ్యావచోక్తిభిఃr
పూజయామాస నృపతిం భూషణాచ్ఛాదనాదిభిఃr ॥37॥

తా॥ బ్రహ్మ చెప్పెను - శూరసేనుడు వృద్ధామాత్యుని మాటలు విని భూషణములతో, వస్త్రములతో, ఆదర వాక్కులతో అతనిని గారవించి, గొప్ప సేనతో అతని పంపించెను (34). అతడు పూర్వదేశమున వెళ్లి విజయ మహారాజును చేరుకొని వివిధములైన ఉపాయములతో నీతియుక్తములైన వాక్యములతో అతని పూజించి (35). మహామతియైన అతడు మహారాజగు విజయుని పుత్రికయైన భోగవతితో శూరసేనరాజ పుత్రుడగు ధీమంతుడైన నాగుని వివాహమునకై సత్యాసత్య వచోక్తులచే సంధిగావించెను. విజయుని భూషణాచ్ఛాదనాదులచే మన్నన చేసెను (36, 37).

మూ॥ అవాప్య పూజాం నృపతిర్దదామీత్యవదత్తదాr
తత ఆగత్య రాజ్ఞేఽసౌ వృద్ధామాత్యో మహామతిఃr ॥38॥

శూరసేనాయ తద్వృత్తం వైవాహిక మవేదయత్,

తా॥ అప్పుడు విజయుడు మంత్రి వలన పూజను పొంది కన్యనిచ్చెదనని వాగ్దానము చేసెను. అప్పుడు ఆవృద్ధ మంత్రి తిరిగివచ్చి రాజైన శూరసేనునకు జరిగిన ఆ వివాహ వృత్తాన్తమును తెల్యజేసెను ($38^{1}/_{2}$).

మూ॥ తతో బహుతిథే కాలే వృద్ధామాత్యో మహామతిఃr ॥39॥

పునర్బలేన మహతా వస్త్రాలంకారభూషితఃr
జగామ తరసా సర్వైరన్యైశ్చ సచివైర్వృతఃr ॥40॥

తా॥ అనంతరము చాలా రోజుల తర్వాత మహామతియైన వృద్ధామాత్యుడు వస్త్రాలంకార భూషితుడై మరల గొప్ప బలముతో కూడినవాడై ఇతర సకల సచివులతోను కూడి వేగముగ వెళ్లెను (40).

మూ॥ వివాహాయ[1] మహామాత్యో మహారాజాయ బుద్ధిమాన్[2],
సర్వం ప్రోవాచ వృద్ధో-సావమాత్యైఃr సచివైర్వృతఃr ॥41॥

తా॥ బుద్ధిమంతుడైన మహామాత్యుడు వివాహము కొరకై వెళ్లినవాడై వృద్ధుడైన ఆ అమాత్యుడు మంత్రులతో కూడినవాడై ఆ విజయరాజునకు వివాహమును గూర్చి సర్వము వివరించి చెప్పెను (41).

వృద్ధామాత్య ఉవాచ :-

మూ॥ అత్రాఽఽగన్తుం నచాఽఽయా(చేచ్ఛ)తి శూరసేనస్య భూపతేఃr
పుత్రోనాగ ఇతి ఖ్యాతో బుద్ధిమాన్ గుణసాగరఃr ॥42॥

1) విజయాయ 2) మాన్యగుణాకరఃr

క్షత్రియాణాం వివాహాశ్చ భవేయుర్బహుధా నృప,
తస్మాచ్ఛ్రైరలంకారై ర్వివాహఃస్యాన్మహామతే ॥43॥

క్షత్రియా బ్రాహ్మణాశ్చైవ సత్యాం వాచం వదన్తి హి
తస్మాచ్ఛస్త్రైరలంకారై ర్వివాహస్త్వమనుమన్యతామ్ ॥ ॥44॥

తా॥ వృద్ధామాత్యుడు చెప్పెను – బుద్ధిమంతుడు, గుణసాగరుడు, నాగుడని ఖ్యాతి గాంచినవాడునగు శూరసేన భూపతి కుమారుడు ఇచ్చటికి వచ్చుటకు ఇచ్ఛగించుట లేదు (42). ఓ నృప! క్షత్రియుల వివాహములు బహువిధముల కలుగును గదా. అందువలన ఓ మహామతీ! శస్త్రములతోగాని, అలంకారములతోగాని వివాహమగునుగాక (43). క్షత్రియులు, బ్రాహ్మణులును సత్యమైన పలుకులు పలుకుదురుగదా. కావున శస్త్రములతో భూషణములతోను వివాహము గావించుటకు నీవనుమతింతువుగాక" (44) అని అనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ వృద్ధామాత్య వచః శ్రుత్వా విజయో రాజసత్తమః,
మేనే వాక్యం తథా[1] సత్యమమాత్యం భూపతిం[2] తదా॥ ॥45॥

వివాహమకరోద్రాజా భోగవత్యాః సవిస్తరమ్,
శస్త్రేణ చ యథాశాస్త్రం ప్రేషయామాస తాం పునః॥ ॥46॥

తా॥ బ్రహ్మ చెప్పెను – రాజసత్తముడైన విజయుడు వృద్ధామాత్యుని మాటలు విని అమాత్యుని మాటలను, భూపతి మాటలను సత్యమునుగా తలంచెను (45). అనంతరము శాస్త్రానుసారముగా శస్త్రములతో భోగవతీ వివాహమును ఘనముగా జరిపించినవాడై ఆమెను భర్తృ గృహమునకు పంపించెను (46).

మూ॥ స్వానమత్యంస్తథా గాశ్చ హిరణ్యతురగాదికమ్,
బహు దత్వాఽథ విజయో హర్షేణ మహతా యుతః॥ ॥47॥

తా మాదాయాశ్చ సచివా వృద్ధామాత్య పురోగమాః,
ప్రతిష్ఠానమథాభ్యేత్య శూరసేనాయ తాం స్నుషామ్॥ ॥48॥

న్యవేదయంస్తథోచుస్తే విజయస్య వచో బహు,
భూషణాని విచిత్రాణి దాస్యో వస్త్రాదికం చ యత్॥ ॥49॥

నివేద్య శూరసేనాయ కృతకృత్యా బభూవిరే,
విజయస్య తు యేఽమాత్యా భోగవత్యా సహాఽఽగతాః॥ ॥50॥

తా॥ విజయుడు మహానందముతో కూడినవాడై తన మంత్రులను అట్లే గోవులను, హిరణ్యమును, తురగములు మొదలైన వానిని అనేకముగా ఇచ్చి పుత్రికను భర్తృగృహమునకు పంపెను (47). అనంతరము సచివులు వృద్ధామాత్య పురోగములై భోగవతిని తీసుకొని ప్రతిష్ఠాన పురమునకు వచ్చి కోడలిని శూరసేనునకు అప్పగించిరి. అదేవిధముగ విజయుని బహువిధములైన మాటలను చెప్పిరి. విచిత్రములైన భూషణములను, దాసీజనమును, వస్త్రాదికమును (48, 49) శూరసేనునకు అప్పగించి భోగవతితో వచ్చిన విజయుని మంత్రులు కృతకృత్యులైరి (50).

మూ॥ తాన్ పూజయిత్వా రాజాఽసౌ బహుమాన పురఃసరమ్,
విజయాయ యథా ప్రీతి స్తథా కృత్వా వ్యసర్జయత్॥ ॥51॥

1) తచ్చ సత్యంమత్వా వృద్ధ భూపతిః వి..... 2) ....పతిస్తదా....

తా॥ రాజైన ఈ శూరసేనుడు వారిని బహుమానపూర్వకముగ పూజించి విజయునకు ప్రీతికలుగునట్లు చేసి వారిని పంపించెను (51).

మూ॥ విజయస్య సుతా బాలా రూపయౌవనశాలినీ,
శ్వశ్రూశ్వశురయోర్నిత్యం శుశ్రూషన్తీ సుమధ్యమా॥ ॥52॥

తా॥ రూపయౌవనశాలినీ, బాలయునైన విజయుని పుత్రికా సుమధ్యమ నిత్యము అత్తమామలకు శుశ్రూష చేయుచుండెను(52).

మూ॥ భోగవత్యాశ్చ యో భర్తా మహాసర్పోఽతిభీషణః,
ఏకాన్తదేశే విజనే గృహే రత్నసుశోభితే॥ ॥53॥

సుగన్ధకుసుమాకీర్ణే తత్రాఽఽస్తే సుఖ శీతలే,
స సర్పో మాతరం ప్రాహ పితరం చ పునఃపునః॥ ॥54॥

మమ భార్యా రాజపుత్రీ కిం మాం నైవోపసర్పతి,
తత్పుత్ర వచనం శ్రుత్వా సర్పమాతేదమబ్రవీత్॥ ॥55॥

తా॥ భోగవతియొక్క భర్తయైన అతిభీషణమైన మహాసర్పము జనరహితమైనట్టి, రత్నసుశోభితమును, సుగన్ధకుసుమా కీర్ణమును ఐనట్టి, గృహమున ఏకాన్త దేశమున నుండెను. ఆ సర్పము తల్లిని, తండ్రిని 'నా భార్యయైన రాజపుత్రి నా చెంతకేల రావటము లేదని మాటిమాటికి అడుగుచుండెను. సర్పము యొక్క తల్లి తనపుత్రుని మాటలు విని ఇట్లనెను (53-55).

రాజపత్న్యువాచ :-
మూ॥ ధాత్రికే గచ్ఛ సుభగే శీఘ్రం భోగవతీం వద,
తవ భర్తా సర్ప ఇతి తతఃసా కిం వదిష్యతి॥ ॥56॥

తా॥ ఓ ధాత్రీ! సుభగా! వెడలుము. "నీ భర్త సర్పమని భోగవతికి చెప్పుము" అప్పుడామె యేమి చెప్పగలదో - అని రాజపత్ని చెప్పెను (56).

బ్రహ్మోవాచ :-
మూ॥ ధాత్రికా చ తథేత్యుక్త్వా గత్వా భోగవతీం తదా,
రహోగతా ఉవాచేదం వినీతవదపూర్వవత్॥ ॥57॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ధ్రాత్రికయు అట్లేనని చెప్పి అప్పుడు ఏకాంతమున భోగవతిని చేరబోయి వినయముగలదై అపూర్వమును చెప్పినట్లు ఇట్లు నుడివెను (57).

ధాత్రికోవాచ :-
మూ॥ జానే-హం సుభగే భద్రే భర్తారం తవ దైవతమ్,
న చాఽఽఖ్యేయం త్వయా క్వాపి సర్పో న పురుషో ధ్రువమ్॥ ॥58॥

తా॥ ధాత్రిక ఇట్లు చెప్పెను - ఓ సుభగా! భద్రా! నేను ఎరుగుదును - నీ భర్త దైవస్వరూపుడు. నీవు ఎవ్వరకు

చెప్పవద్దు. ఎక్కడ చెప్పవద్దు. నీ భర్త సర్పము. పురుషుడు (మానవుడు) కాడు. నిశ్చయము అని చెప్పెను(58).

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్యాస్తద్వచనం శ్రుత్వా భోగవత్యబ్రవీదిదమ్॥ ॥58॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ ధాత్రి చెప్పిన మాటలు విని భోగవతి ఇట్లనెను (58) -

భోగవత్యువాచ :-

మూ॥ మానుషీణాం మనుష్యో హి భర్తా సామాన్యతో భవేత్,
కిం పునర్దేవజాతిస్తు భర్తా పుణ్యేన లభ్యతే॥ ॥60॥

తా॥ భోగవతి ఇట్లనెను - "మానవ కాంతలకు సామాన్యముగ మానవుడే భర్తగ లభించును. నా అదృష్టమేమి చెప్పుదును? నాకు దేవజాతియైన భర్త పుణ్యముచే లభించినాడు" అని (60).

బ్రహ్మోవాచ :-

మూ॥ భోగవత్యాస్తు తద్వాక్యం సా చ సర్వం న్యవేదయత్,
సర్పాయ సర్పమాత్రే చ రాజ్ఞే చైవ యథాక్రమమ్॥ ॥61॥

రురోద రాజా తద్వాక్యా త్స్మృత్వా తాం కర్మణో గతిమ్,
భోగవత్యపి తాం ప్రాహ ఉక్తపూర్వాం పునః సుభీమ్॥ ॥62॥

తా॥ బ్రహ్మ అనెను - ఆ ధాత్రిక భోగవతి పలికిన దంతయు సర్పమునకు, సర్పమాతకు, రాజనకును యథాక్రమముగ వివరముగ తెలియజేసెను (61). ఆ వాక్యము విని రాజు కర్మగతిని స్మరించి రోదించెను. గతమున పతివిషయమును చెప్పిన సఖురాలితో భోగవతియు మరల ఇట్లనెను (62) -

భోగవత్యువాచ :-

మూ॥ కాన్తం దర్శయ భద్రం తే వృతా యాతి వయో మమ॥ ॥63॥

తా॥ "నీకు పుణ్యముండును నా కాంతుని చూపించుము. నా వయస్సు వ్యర్థముగా పోవుచున్నది" అని సఖురాలితో భోగవతి అడిగెను (63).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః సా దర్శయామాస సర్పం తమతిభీషణమ్,
సుగన్ధకుసుమాకీర్ణే శయనే సా రహోగతా॥ ॥64॥

తం దృష్ట్వా భీషణం సర్పం భర్తారం రత్నభూషితమ్,
కృతాఞ్జలిపుటా [1]వాక్య మవదత్సాన్తమఞ్జసా॥ ॥65॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అనంతరమాధాత్రిక భోగవతికి అతిభయంకరమైన సర్పమును చూపెట్టెను. ఆ భోగవతి ఏకాంతమున సుగంధపుష్పవ్యాప్తమైన శయనమునందు రత్నభూషితుడైన భర్తయగు భీషణమైన సర్పమును చూచి, అచ్చటికి వెళ్లి అమాయకముగా చేతులు జోడించి నమస్కరించి ఇట్లనెను (64, 65) -

1) దద్వాక్యకోవిదా .భో.

భోగవత్యువాచ :-

మూ॥ ధన్యాఽస్మ్యనుగృహీతాఽస్మి యస్యా మే దైవతం పతిః॥ ॥66॥

తా॥ 'నాకు దైవమైన పతి లభించెను. ధన్యురాలను. అనుగ్రహించబడితిని' అని భోగవతి పలికెను (66).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యుక్త్వా శయనే స్థిత్వా తం సర్పం [1]సర్పభావనైः[2],
ఖేలయామాస తన్వఙ్గీ గీతైశ్చైవాఙ్గ సఙ్గమైः॥ ॥67॥

సుగన్ధకుసుమైः పానైస్తోషయామాస తం పతిమ్,
తస్యాశ్చైవ ప్రసాదేన సర్పస్యాభూత్స్మృతి ర్మునే॥
స్మృత్వా సర్వం దైవకృతం రాత్రౌ సర్పోఽబ్రవీత్ప్రియామ్॥ ॥68॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు చెప్పి తాను శయ్యపై కూర్చొని ఆ తన్వంగి సర్పము యొక్క భావన కనుకూలమైన గీతములతో అంగస్పర్శతో ఆ సర్పముతో ఆడుకొనెను. మరియు సుగంధ పుష్పములతో పానములతో ఆ పతిని సంతోషపరచెను. ఓ మునీ! నారదా! ఆమె యొక్క అనుగ్రహముతో సర్పమునకు పూర్వస్మృతి కలిగెను. దైవకృతమైన సర్వవృత్తాంతమును స్మరించి రాత్రియందు సర్పము తన ప్రియురాలితో ఇట్లనెను (67, 68) -

మూ॥ రాజకన్యాఽపి మాం దృష్ట్వా న భీతాఽసి కథం ప్రియే,
సోవాచ దైవ విహితం కోఽతిక్రమితు మీశ్వరः,
పతిరేవ గతిः స్త్రీణాం సర్వదైవ విశేషతः॥ ॥69॥

తా॥ ఓ ప్రియా! నీవు రాజకన్యవయ్యు నన్ను చూసి ఏల భయపడకుంటివి. అని పలికిన విని ఆమె మరలనిట్లనెను - దైవ విహితమును అతిక్రమించ ఎవరు సమర్థులు? విశేషించి స్త్రీలకు ఎల్లప్పుడును పతియే గతి కదా! (69) అని.

మూ॥ శ్రుత్వేతి హృష్టస్తామాహ నాగः ప్రహసితాననः॥

తా॥ ఈవిధమైన ఆమె మాటలు విని నాగము ఆనందమును పొందినవాడై నగుమోము గలవాడగుచు భార్యతో ఇట్లనెను(70).

సర్ప ఉవాచ :-

మూ॥ తుష్టోఽస్మి తవ భక్త్యాఽహం కిం దదామి తవేప్సితమ్,
తవ ప్రసాదాచ్చార్వఙ్గీ సర్వస్మృతి రభూదియమ్॥ ॥71॥

శప్తోఽహం దేవదేవేన కుపితేన పినాకినా,
మహేశ్వరకరే నాగः శేషపుత్రో మహాబలः॥ ॥72॥

1) సర్వభా 2) నౌः క్ష్వేల

[1]సోఽహం పతిస్త్వం చ భార్యా నామ్నాభోగవతీ పురా,
ఉమావాక్యాజ్జహాసోచ్చైః శంభుః ప్రీతోరహోగతః॥ ॥73॥

మమాపి[2]చాఽఽగతం భద్రే హాస్యం తద్దేవసన్నిధౌ,
తతస్తు కుపితః శంభుః ప్రాదాచ్ఛాపం మమేదృశమ్॥ ॥74॥

తా॥ "నీ పతిభక్తికి నేను ప్రసన్నుడైతిని. నీకేవరము నిచ్చెదను". చెప్పుము అని పలికి, ఓ సుందరాంగీ! నీ ప్రసాదమున నాకు పూర్వకాలపు సమస్త సంఘటనల స్మృతికలిగినది (71). కోపించిన దేవదేవుడగు పినాకిచే నేను పూర్వము శపించబడితిని. మహేశ్వరుని కరమందుండెడు మహాబలముగల శేషపుత్రుడనైన నాగమును నేను పతిని, భోగవతి యను పేరు గల నీవు పూర్వము నా భార్యవు. ఏకాంతమునందున్న శివుడొకనాడు పార్వతీదేవి మాటలకు నవ్వెను (72, 73). ఓ భద్రా! ఆ దేవదేవుని సన్నిధిలో నున్న నాకును అప్పుడు నవ్వు వచ్చినది. అప్పుడు నవ్విన నన్ను చూచి శివుడు నాకిట్టి శాపమునిచ్చెను (74).

శివ ఉవాచ :-

మూ॥ మనుష్యయోనౌ త్వం సర్పో భవితా జ్ఞానవానితి॥ ॥75॥

తా॥ శివుడు "నీవు మానవ గర్భమున జ్ఞానము గల సర్పముగా పుట్టగలవు" అని పలికెను (75).

సర్ప ఉవాచ :-

మూ॥ తతః ప్రసాదితః శంభుః త్వయా[3]భద్రే మయా సహ[4]
తతశ్చోక్తం తేన భద్రే గౌతమ్యాం మమ పూజనమ్॥ ॥76॥

[5]కుర్వతో [6]జ్ఞానమాధాస్యే[7] యదా[8] సర్పాకృతేస్తవ[9],
తదా విశాపో భవితా[10] భోగవత్యాః ప్రసాదతః॥ ॥77॥

తా॥ సర్పమనెను - అనంతరము నీతో కూడి నేను అనుగ్రహింప చేసుకొనగా శంకరుడు ప్రసన్నుడై ఓ భద్రా! అప్పుడతడిట్లనెను - గౌతమీ నదిలో నీవు నా పూజ చేసినచో నేను నీకు జ్ఞానము నొసంగెదను. అప్పుడు భోగవతీ అనుగ్రహమున నీకు సర్పాకారము నుండి ముక్తి కలిగి శాపముక్తి కలుగును అని (76, 77).

మూ॥ తస్మాదిదం మమాఽఽపన్నం తవ చాపి శుభాననే,
తస్మాన్నీత్వా గౌతమీం మాం పూజాం కురు మయా సహ॥ ॥78॥

తతో విశాపో భవితా ఆవాం యావః శివం పునః,
సర్వేషాం సర్వదాఽఽర్తానాం శివ ఏవ పరా గతిః॥ ॥79॥

తా॥ ఓ శుభాననా! ఆ శాపకారణమున నాకు, నీకును ఈ ఆపద ఘటించినది. అందువలన నీవు నన్ను గౌతమికి తీసుకొని పోయి నాతోడ పశుపతి పూజ చేయుము. అపుడు మనకు శాపవిముక్తి కలుగును. మనము మరల శివుని సన్నిధికి వెళ్లుదము. ఆర్తులైన అందరికి ఎల్లవేళల శివుడే పరమగతికదా! (78, 79).

1) హంభద్రేత్వంచ 2) తంతత్ర హసితం దేవం 3) చైవ. 4) హ.పునశ్చో. 5) కురుతాం.
6) వతీ సర్వభావేన సహభక్తి పురఃసరం త. 7) మాపధ్యేయ 8) తదా 9) వ.వీ 10) తా వత్స భాగ, తా వత్సభో....

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా భర్తృ వచనం సా భర్త్రా గౌతమీం యయౌ,
తతః స్నాత్వా తు గౌతమ్యాం పూజాం చక్రే శివస్య తు॥ ॥80॥

తతః ప్రసన్నో భగవాన్ దివ్యరూపం దదౌ మునే,
ఆపృచ్ఛ్య పితరౌ సర్వో భార్యయా గన్తుముద్యతః,
శివలోకం తతో జ్ఞాత్వా పితా ప్రాహ[1]మహామతిః॥ ॥81॥

తా॥ బ్రహ్మ చెప్పెను - భర్తయొక్క మాటలు విని ఆ భోగవతి భర్తతోడ గౌతమికి వెళ్లెను. అచ్చట స్నానము చేసి అనంతరము గౌతమీ నదిలో శివుని పూజ చేసెను (80). ఓ నారదా! అనంతరము ప్రసన్నుడైన భగవంతుడు వారికి దివ్యరూపము నిచ్చెను. అనంతరమానాగు పితరుల నుండి సెలవు గైకొని భార్యతోడ కైలాసమునకు వెడలుటకు సిద్ధమయ్యెను. అప్పుడది యెరింగిన తండ్రి ఇట్లనెను (81).

పితోవాచ :-

మూ॥ యువరాజ్యధరో జ్యేష్ఠః పుత్ర ఏకో భవానితి,
తస్మాద్రాజ్యమశేషేణ కృత్వోత్పాద్య సుతాన్బహూన్,
యాతే మయి పరం ధామ తతో యాహి శివం పురమ్[2]॥ ॥82॥

తా॥ "నాకు నీవొక్కడవే పుత్రుడవు. జ్యేష్ఠుడవు. యువరాజు కాదగినవాడవు. అందువలన సంపూర్ణమైన నా రాజ్యమును నీవు పాలించి అనేక పుత్రులను కని, నేను సర్గం గతుడనై పిదప నీవు శివపురమున కేగుము (82). అని తండ్రి నాగునితో చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా పితృవచ స్తథేత్యాహ స నాగరాట్,
కామరూప మవాప్యాథ భార్యయా సహ సువ్రతః॥ ॥83॥

పిత్రా మాత్రా తథా పుత్రై రాజ్యం కృత్వా సువిస్తరమ్,
యాతే పితరి స్వర్లోకం పుత్రాన్ స్థాప్య స్వకే పదే॥ ॥84॥

భార్యామాత్యాది సహితఃతతః శివపురం యయౌ,
తతః ప్రభృతి తత్తీర్థం నాగతీర్థమితి శ్రుతమ్॥ ॥85॥

తా॥ బ్రహ్మ చెప్పెను - తండ్రి చెప్పిన ఈ మాటలు విని ఆ నాగరాజు అంగీకరించెను. అనంతరము కామరూపమును దాల్చి ఆ సువ్రతుడు భార్యతోడ అచ్చట నివసించెను (83). తండ్రితో, తల్లితో, పుత్రులతోను కూడినవాడై రాజ్యమును విస్తృత పరచి తండ్రి స్వర్గమును చేరినవాడు కాగా పుత్రులను తన రాజ్య పదవియందు నియోగించి భార్యామాత్యాదుల గూడి అప్పుడు శివపురమునకు వెళ్లెను. అప్పటి నుండి ఆ తీర్థము నాగతీర్థమని చెప్పబడుచుండెను (84, 85).

మూ॥ [3]యత్ర నాగేశ్వరో దేవో భోగవత్యా ప్రతిష్ఠితః,
తత్ర స్నానం చ దానం చ [4]సర్వక్రతుఫలప్రదమ్॥ ॥86॥

1) హమనాఃత్వంమేరా 2) పరమ్ 3) తత్ర. 4) ర్వకామఫ...

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
నాగతీర్థవర్ణనం నామ ఏకాదశాధిక శతతమోఽధ్యాయఃll
గౌతమీ మాహాత్మ్యే ద్విచత్వారింశత్తమోఽధ్యాయఃll

తా॥ ఎచ్చటనైతే దేవుడైన నాగేశ్వరుడు భోగవతిచే ప్రతిష్ఠించబడియున్నాడో అట్టి నాగతీర్థమున స్నానము, దానము కూడా సర్వక్రతువులొనర్చిన ఫలమును కలుగజేయును (86).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమందలి తీర్థ మాహాత్మ్యము నందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
ఆంధ్రానువాదమున నాగతీర్థ వర్ణనమను పేరుగల ఒకవంద పదకొండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది రెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వాదశాధిక శతతమోఽధ్యాయఃll

గౌతమీ మాహాత్మ్యే త్రిచత్వారింశత్తమోఽధ్యాయఃll

43. మాతృతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ మాతృతీర్థమితి ఖ్యాతం సర్వసిద్ధికరం నృణామ్,
ఆధిభిర్ముచ్యతే జన్తుస్తత్తీర్థస్మరణాదపిll ॥1॥

దైవానామసురాణాం చ సంగరోఽభూత్సుదారుణఃll
నాశక్నువంస్తదా జేతుం దేవా దానవసఙ్గరమ్ll ॥2॥

[1]తదాఽహమగమం దేవైస్తిష్ఠన్తం శూలపాణినమ్,
అస్తవం వివిధైర్వాక్యైఃకృతాఞ్జలిపుటఃశనైఃll ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - మానవులకు సర్వసిద్ధులను కలుగజేయునట్టిదియగు తీర్థము మాతృతీర్థమని ప్రసిద్ధమైనది. ఆ తీర్థమును స్మరించినంతనే ప్రాణి మనోవ్యధల నుండి విముక్తుడగును (1). పూర్వము దేవ-దానవులకు మహాభయంకరమైన యుద్ధము కలిగెను. అప్పుడు యుద్ధమున దేవతలు జయించజాలకుండిరి (2). ఆ సమయమున దేవతలతో గూడిన నేను (బ్రహ్మ) కైలాసమున నున్న శూలపాణియైన శివుని సన్నిధికి వెళ్లితిని. అంజలి ఘటించి నమస్కరించి మెల్లెగ వివిధ వాక్యములచే శివుని స్తుతించితిని (3).

మూ॥ సంమత్ర్య దేవైరసురైశ్చ సర్వైర్యదాహృతం సంమథితుం సముద్రమ్,
యత్కాలకూటం సమభూన్మహేశ, తత్త్వాం వినా కో గ్రసితుం సమర్థః॥ ॥4॥

[1]దా-హం దేవతైః సార్థమగమం శూ....

తా॥ ఓ మహేశా! దేవదానవులు పరస్పరము ముచ్చటించుకొని సముద్రమును చిలుకగ ఏ కాలము ఉద్భవించినదో దానిని మ్రింగివేయుటకు నీవు కాక ఎవడు సమర్థుడు. ఎవడును సమర్థుడు కాడు (4).

మూ॥ పుష్పప్రహారేణ[1] జగత్త్రయం యః, స్వాధీన మాపాదయితుం సమర్థః,
మారో హరేఽప్యన్యసురాదివంద్యో, వితాయమానో విలయం ప్రయాతః॥ ॥5॥

తా॥ ఎవడైతే పుష్పాయుధ ప్రహారములచే జగత్త్రయమును కూడ స్వాధీనపరచుకొన సమర్థుడో అట్టి మారుడు ఇతర సురాదులకు వంద్యుడు. అట్టివాడు నీపై తన శక్తిని ప్రదర్శించబూనినవాడు కాగా అతడే విలయము నొందెను(5).

మూ॥ విమథ్య వారీశమనఙ్గశత్రో యదుత్తమం తత్తు దివౌకసేభ్యః,
తతశ్చ తుష్టో దాత్వా విషం సంహారనీలకంఠ!, కో వా ధర్తుం త్వామృతే వై సమర్థః॥ ॥6॥
తతశ్చ తుష్టో భగవానాదికర్తా త్రిలోచనః॥ ॥7॥

తా॥ ఓ మదనారీ! సముద్రమును చిలకగా ఉత్తమ వస్తువులేవి కలిగెనో అవియైతే దివౌకసులపాలైనవి. కాని ఓ నీలకంఠా! లోక సంహారకారియైన విషము పుట్టగ నీకిచ్చి దానిని సంహరించుమని కోరిరి. నీవు తప్ప దానిని ఉపసంహరించ, ధరించ ఎవరయ్యా సమర్థులు? (6) అని నేను ప్రార్థించగ ఆదికర్త, భగవంతుడగు శంకరుడు, త్రిలోచనుడు సంతుష్టుడయ్యెను (7).

శివ ఉవాచ :-
మూ॥ దాస్యేఽహం యదభీష్టం వో బ్రువన్తు సురసత్తమాః॥ ॥8॥

తా॥ శివుడిట్లనెను - 'ఓ సురోత్తములారా! మీ అభీష్టమేమిటో చెప్పుడు. ఇచ్చెదను" (8).

దేవా ఊచుః :-
మూ॥ దానవేభ్యో భయం ఘోరం తత్రైహి వృషభధ్వజ,
జహి శత్రూన్సురాన్పాహి నాథవన్తస్త్వయా ప్రభో॥ ॥9॥

నిష్కారణః సుహృచ్ఛమ్భో! నాథవిష్యద్భవాన్యది,
తదాఽకరిష్యన్కిమివ దుఃఖార్తాః సర్వదేహినః॥ ॥10॥

తా॥ దేవతలు చెప్పిరి - ఓ వృషభధ్వజా! దానవుల వలన ఘోరమైన భయము సంభవించినది. అక్కడకు రమ్ము. ఓ ప్రభూ! శత్రువులను జయించుము. సురులను కాపాడుము. లోకములు నీచే సనాథములగుచున్నవి గదా. ఓ శంభూ! నీవు అకారణ మిత్రుడవు కాకున్నచో దుఃఖార్తులైన సర్వప్రాణులు ఏమి చేసెడివోకదా! (10)

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యుక్తస్తక్షణాత్ప్రాయాద్యత్ర తే దేవశత్రవః,
తత్రతద్యుద్ధ మభవచ్ఛంకరేణ సురద్విషామ్॥ ॥11॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు చెప్పబడినవాడై శివుడు దేవశత్రువులున్నచోటికి తత్క్షణము బయలుదేరి వెళ్లెను. అక్కడ శంకరునితో దేవశత్రువులకు యుద్ధము జరిగెను (11).

1) ప్రణోదేన.

మూ॥ తతస్త్రిలోచనః[1] శ్రాన్త స్తమోరూపధరః శివః,
[2]లాలా ద్వ్యపతం స్తస్య యుద్ధ్యతః స్వేద బిద్దవః॥ ॥12॥

స సంహరన్దైత్యగణాంస్తామసీం మూర్తిమాశ్రితః,
తాం మూర్తిమసురా దృష్ట్వా మేరుపృష్టాద్భువం యయుః॥ ॥13॥

తా॥ అనంతరము తమోరూపధరుడగు త్రిలోచనుడగు శివుడు అలసిపోయెను. యుద్ధము చేయుచున్న ఆ శివుని నొసటి నుండి స్వేదబిందువులు రాలి పడుచుండెను (12). అతడు తామసమూర్తి నాశ్రయించినవాడై దైత్యగణములను సంహరించుచుండెను. అసురులామూర్తిని చూచి మేరుపర్వత పృష్టము నుండి వెళ్లి భూమిని ఆశ్రయించిరి. (13).

మూ॥ స[3]సంహరన్సర్వదైత్యాంస్తదాఽ గచ్ఛద్భువం హరః,
ఇతశ్చేతశ్చ భీతాస్తేఽధావన్ సర్వాం మహీమిమామ్॥ ॥14॥

తా॥ అప్పుడా శివుడు దైత్యులను సంహరించుచు భూమిపైకి వెళ్లెను. ఆ అసురులందరు భయపడుచు ఈ భూమిపై ఇటునటలు పరుగెత్తిరి (14).

మూ॥ తథైవ కోపాద్రుద్రోఽపి శత్రూంస్తాననుధావతి,
తథైవ యుద్ధ్యతః శంభోః పతితాః స్వేదబిన్దవః॥ ॥15॥

యత్ర యత్ర భువం ప్రాప్తో బిన్దు ర్మాహేశ్వరో మునే,
తత్ర తత్ర శివాకారా మాతరో జజ్ఞిరే తతః॥ ॥16॥

ప్రోచుర్మహేశ్వరం సర్వాః ఖాదామస్త్వసురానితి,
తతః ప్రోవాచ భగవాన్సర్వైః సురగణైర్వృతః॥ ॥17॥

తా॥ అట్లే రుద్రుడును కోపముతో ఆ శత్రువులను వెంబడించి పరుగెత్తుచుండెను. అట్లే పోరాడుచున్న శంకరుని నుండి స్వేద బిందువులు నేలపై బడెను (15). ఓ మునీ! ఆ మహేశ్వరుని స్వేద బిందువులు ఎక్కడెక్కడ నేలపై బడినవో, అక్కడక్కడ అప్పుడు శివుని ఆకారముగల మాతలు పుట్టిరి (16). వారందరు "మేము అసురులను మ్రింగెదమ"ని మహేశ్వరునితో చెప్పిరి. అప్పుడు సకల సురగణ పరివేష్ఠితుడైన భగవంతుడు ఇట్లు చెప్పెను.

శివ ఉవాచ :-

మూ॥ స్వర్గాద్భువమనుప్రాప్తా రాక్షసాస్తే రసాతలమ్,
అనుప్రాప్తాస్తతః సర్వా శృణ్వన్తు మమ భాషితమ్॥ ॥18॥

యత్ర యత్ర ద్విషో యాన్తి తత్ర గచ్ఛన్తు మాతరః,
రసాతలమనుప్రాప్తా ఇదానీం మద్భయా ద్విషః,

భవత్యోఽప్యనుగచ్ఛన్తు రసాతలమను ద్విషః॥ ॥19॥

1) నః స్విన్నస్త... *2) టాద్ వ్యగమంస్త...* *3) దైత్యానథాగ...*

తా॥ శివుడిట్లు చెప్పెను - ఆ రాక్షసులు స్వర్గము నుండి భూమికి, మరల భూమి నుండి రసాతలమును చేరినారు. అందువలన అందరు నా మాటలను వినుడు (18). శత్రువులెచ్చలెచ్చటికి వెళ్లుదురో మాతలు అచ్చట అచ్చటికి వెళ్లుదురు గాక. ఇప్పుడు శత్రువులు నా భయముతో రసాతలమును చేరినారు. మీరు కూడా శత్రువుల ననుసరించి రసాతలమునకు వెళ్లుడు. (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ తాశ్చ జగ్ముర్భువం భిత్వా యత్ర తే దైత్యదానవాః,
తాన్హత్వా మాతరః [1]సర్వాన్దేవారీనతిభీషణాన్॥ ॥20॥

పునర్దేవానుపాజగ్ముః పథా తేనైవ మాతరః,
గతాశ్చ మాతరో యావద్యావచ్చ పునరాగతాః॥ ॥21॥

తావద్దేవాః స్థితా ఆసన్గౌతమీతీర మాశ్రితాః,
ప్రస్థానాత్తత్ర మాతౄణాం సురాణం చ ప్రతిష్ఠితేః॥ ॥22॥

ప్రతిష్ఠానం తు తత్క్షేత్రం పుణ్యం విజయవర్ధనమ్,
మాతౄణాం యత్ర చోత్పత్తిర్మాతృతీర్థం పృథక్ పృథక్॥ ॥23॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దైత్యులు, దానవులున్న ఆ రసాతలమునకు ఆ మాతలు భూమిని ఛేదించుకొని వెళ్లిరి. అతిభీషణములైన ఆ దేవ శత్రువులను అందరిని సంహరించి మాతలు, వెళ్లిన మార్గముననే మరల దేవతలను చేరవచ్చిరి. మాతలు వెళ్లి తిరిగివచ్చువరకు దేవతలు గౌతమీ తీరమును ఆశ్రయించి యుండిరి (20, 21$^1/_2$). సురులు అచ్చటి నుండి ప్రయాణమై వెళ్లినందున, అచ్చటికి తిరిగి వచ్చినందున ఆ క్షేత్రము పుణ్యమైనట్టిది, విజయవర్ధనమైనట్టి ప్రతిష్ఠాపనక్షేత్రమని చెప్పబడినది. మాతలు ఎచ్చట పుట్టిరో అక్కడ వారి వారి పేర ఒక్కొక్క మాతృతీర్థము ప్రసిద్ధమైనది (22, 23).

మూ॥ తత్ర తత్ర బిలాన్యాస న్రసాతల గతాని చ,
సురాస్తాభ్యో [2]వరాన్ప్రేమర్లోకే పూజాం యథా శివః॥ ॥24॥

ప్రాప్నోతి తద్వన్మాతృభ్యః పూజాభవతు సర్వదా,
ఇత్యుక్త్వాఽన్తర్దధుర్దేవా ఆసంస్తత్రైవ మాతరః॥ ॥25॥

తా॥ ఎక్కడెక్కడ మాతృకలు పుట్టిరో ఎక్కడెక్కడ రసాతలమునకు వెళ్లిరో అక్కడక్కడ బిలములు కలిగెను. వానిని మాతృతీర్థములని చెప్పిరి. సురులు ఆ మాతృకలకు వరముల నిచ్చిరి - లోకమున శివుడెట్లు పూజింపబడుచున్నాడో అదేవిధముగ ఆ మాతృకలును ఎల్లప్పుడు పూజింజపబడుదురుగాక యని. ఇట్లు చెప్పి దేవతలు అంతర్ధానమునందిరి. మాతృకలు అచ్చటనే యుండిరి (24, 25).

మూ॥ యత్ర యత్ర స్థితా దేవ్యో మాతృతీర్థం తతో విదుః,
సురాణామపి సేవ్యాని కిం పునర్మానుషాదిభిః॥ ॥26॥

1) ర్వా నన్యతుస్త త్పలా శనాఃు, ఉపాగమంస్తతో దేవాన్పథాతేనైవ మాతృకాఃు.
2) రాన్ద త్త్వ లోకే.....

తేషు స్నానమథో దానం పితౄణాంచైవ తర్పణమ్,
సర్వం తదక్షయం జ్ఞేయం శివస్య వచనం యథా॥ ॥27॥

తా॥ ఎక్కడెక్కడ ఆ మాతృదేవతలు కలరో వానిని మాతృతీర్థమని చెప్పిరి. అవి సురులకును సేవింపదగినవి, కాగా మనుష్యులు మొదలైనవి వారికి అవి సేవ్యములని వేరుగా చెప్ప పనిలేదు(26). వానిలో స్నానము మరియు దానము, పితృతర్పణములు శివుని వచనానుసారము అవి అన్నియు ఫలప్రదములగుచున్నవి అని తెలుసుకొనవలెను (27).

మూ॥ యస్త్విదం శృణుయాన్నిత్యం స్మరేదపి పఠేత్తథా,
ఆఖ్యానం మాతృతీర్థానాం ఆయుష్మాన్స సుఖీ భవేత్॥ ॥28॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభు-ఋషి సంవాదే తీర్థమాహాత్మ్యే
దేవతీర్థ మాతృతీర్థ ప్రతిష్ఠాన వర్ణనం నామ ద్వాదశాధిక శతతమోఽధ్యాయఃు॥
గౌతమీ మాహాత్మ్యే త్రిచత్వారింశత్తమోఽధ్యాయఃు॥

తా॥ ఎవరైతే ఈ మాతృతీర్థముల ఆఖ్యానమును నిత్యము విందురో, స్మరింతురో అట్లే పఠింతురో అట్టివారు ఆయుష్మంతులు, సుఖవంతులును అగుదురుగాక (28).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభూ ఋషిసంవాదమున తీర్థవర్ణనమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున దేవతీర్థ-మాతృతీర్థ-ప్రతిష్ఠాన వర్ణనమను ఒకవంద పన్నెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది మూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రయోదశాధిక శత తమోఽధ్యాయఃు

గౌతమీ మాహాత్మ్యే చతుశ్చత్వారింశత్తమోఽధ్యాయఃు

44. బ్రహ్మతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇదమప్యపరం తీర్థం దేవానామపి దుర్లభమ్,
బ్రహ్మతీర్థమితి ఖ్యాతం భుక్తి ముక్తిప్రదం నృణామ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇదియు మరొక తీర్థము దేవతలకును దుర్లభమైనది బ్రహ్మతీర్థమని ప్రసిద్ధమైనది. ఇది భుక్తి ముక్తిప్రదాయకము (1).

మూ॥ స్థితేషు దేవసైన్యేషు ప్రవిష్టేషు రసాతలమ్,
దైత్యేషు చ మునిశ్రేష్ఠ తథా మాతృషు తాననం॥ ॥2॥

మదీయం పఞ్చమం వక్త్రం గర్దభాకృతి భీషణమ్,
తద్వక్త్రం దేవసైన్యేషు మయి తిష్ఠత్యువాచ హ॥ ॥3॥

తా॥ ఓ మునిశ్రేష్ఠ! దైత్యులు రసాతలమున ప్రవేశించిన వారగుచుండు వారి ననుసరించి మాతృకలును వెళ్లిరి. దేవ సైన్యములు అచ్చటనే నిలిచియుండెను (2). గర్దభాకృతి (గాడిద ఆకారము గల) భయంకరమైన నా ఐదవ ముఖము నేను దేవసైన్యములలో నున్నవాడను కాగా ఇట్లనెను (3) –

మూ॥ [1]హే దైత్యాః కిం పలాయన్తే న భయం వోఽస్తు సత్వరమ్,
[2]ఆగచ్ఛన్తు సురాన్సర్వాన్భక్షయిష్యే క్షణాదితి[3]॥ ॥4॥

నివారయన్తం మామేవం భక్షణాయోద్యతం[4] తథా,
తం దృష్ట్వా విబుధాః సర్వే విత్రస్తా విష్ణుమబ్రువన్॥ ॥5॥

తా॥ 'ఓ దైత్యులారా! ఎందుకు పారిపోవుచున్నారు. మీకు భయము వలదు. వెంటనే రండు. క్షణమున సురనందరను భక్షించగలను' అని (4) నివారించుచు అట్లే భక్షణమునకై ఉద్యమించుచున్న నన్ను చూచి భయపడిన విబుధులందరు విష్ణువుతో ఇట్లనిరి (5) –

మూ॥ త్రాహి విష్ణో జగన్నాథ బ్రహ్మణోఽస్య[5]ముఖం లున,
చక్రధృగ్విబుధానాహ చ్ఛేద్మి చక్రేణ[6]వై శిరః॥ ॥6॥

కిం తు తచ్ఛిన్నమేవేదం సంహారేత్సచరాచరమ్,
మన్త్రం బ్రూమోఽత్ర విబుధాః శ్రూయతాం సర్వమేవ[7]హి॥ ॥7॥

తా॥ ఓ జగన్నాథా! విష్ణూ! రక్షించుము. బ్రహ్మయొక్క ఈ ముఖమును ఖండించుము. అని విబుధులు పలికిన చక్రధారి విబుధులతో నిట్లనెను. చక్రముతో ఆ శిరస్సును ఇప్పుడే ఖండింతును (6) కాని ఛేదించపబడిన ఆ శిరస్సు చరాచర ప్రపంచమును సంహరింపచేయును. కావున విబుధులారా! ఈ విషయమున ఒక మంత్రమును చెప్పెదను. దానిని సాకల్యముగా వినుడు (7) –

మూ॥ త్రినేత్రః కశిరశ్ఛేత్తా స[8]చ ధత్తే న సంశయః,
మయా చ[9] శంభుః సర్వైశ్చ స్తుతః ప్రోక్తస్తథైవ చ॥ ॥8॥

తా॥ "త్రినేత్రుడు ఆ శిరస్సును ఛేదించగలడు, దానిని ధరించగలడు" ఇందు సందేహము లేదు" అని విష్ణువు చెప్పిన విని నేను (బ్రహ్మ) మరియు దేంతలందరును కలిసి శంకరుని స్తుతించితిమి. ఇట్లు విన్నవించితిమి (8).

మూ॥ యాగః క్షణీ దృష్టఫలేఽసమర్థః, స నైవ కర్తుః ఫలతీతి మత్వా,
ఫలస్య దానే ప్రతిభూర్జటీతి, నిశ్చిత్య లోకః ప్రతికర్మ యాతః॥ ॥9॥

తా॥ "యజ్ఞము క్షణములో సంపన్నమగునది. ప్రత్యక్ష ఫలమొసంగుటలో అసమర్థమైనది. అట్టి యాగము కర్తకు ఫలమొసందగదు" అని తలంచి ఫలము నొసంగుటలో శంకరుడే సర్వసమర్థుడని నిశ్చయించి లోకము ప్రత్యేక

కర్మ చేయుటకు పూనుకొనుచున్నది" (9).

మూ॥ తతః సురేశః సంతుష్టో దేవానాం కార్యసిద్ధయే,
లోకానా ముపకారార్థం తథే త్యాహ సురాన్ ప్రతి॥ ॥10॥

1) హో. 2) చ్ఛత సు... 3) దివ. 4) తం శిరః. 5) ఖం హర. మురారిబింబ.
6) కస్య కమ్. కిం. 7) ర్వ ఏవ. 8) స. చ్ఛేత్స్యతి న 9) చ. సర్వైదేవైశ్చ

తా॥ అనంతరము సంతుష్టుడైన సురేశుడైన శివుడు దేవతల కార్యసిద్ధికై మరియు లోకోపకారమునకై భావించి సురులతో "అట్లే"నని చెప్పెను. వారి కోరిక నంగీకరించెను (10).

మూ॥ తద్వక్తం పాపరూపం యద్భీషణం లోమహర్షణమ్,
నికృత్య నఖశస్త్రైశ్చ క్వ స్థాప్య చేత్యథాబ్రవీత్॥ ॥11॥

తా॥ ఏదైతో రోమాంఛములను కలుగజేయునదో, భయంకరమైనదో పాపరూపమైనదో అట్టి వక్త్రమును నఖ శస్త్రములచే ఖండించి ఎచ్చట నుంచతగినది చెప్పుడు అని పలికెను (11).

మూ॥ తత్రేలా విబుధానాహ నాహం వోఢుం శిరః క్షమా,
రసాతలమథో యాస్యే ఉదధిశ్చాప్యథాబ్రవీత్॥ ॥12॥

శోషం యాస్యే క్షణాదేవ పునశ్చేచుః శివం సురాః,
త్యయైవైతద్ బ్రహ్మశిరో ధార్యం లోకానుకమ్పయా॥ ॥13॥

తా॥ అప్పుడు పృథ్వి విబుధులతో "నేను ఆ బ్రహ్మ శిరస్సును వహింపజాలను. దానిని ధరించినచో నేను పాతాళమునకు క్రుంగెదను" అని చెప్పెను. అనంతరము సముద్రమిట్లు చెప్పెను (12). "నేను శిరస్సును వహించినచో క్షణములో ఎండి పోవుదును" అని మరల సురులు శివునితో - "లోకములందలి కృపతో ఈ బ్రహ్మ శిరము నీ చేతనే ధరింపదగినది" అని చెప్పిరి (13).

మూ॥ అచ్ఛేదే జగతాం నాశశ్ఛేదే దోషశ్చ తాదృశః,
ఏవం విమృశ్య సోమేశో దధార కశిరస్తదా॥ ॥14॥

తద్దృష్ట్వా దుష్కరం కర్మ [1]గౌతమీం ప్రాప్య పావనీమ్,
అస్తువఞ్జగతామీశం ప్రణయాద్భక్తితః సురాః॥ ॥15॥

తా॥ అప్పుడు సోమేశుడైన శివుడు "ఆ శిరమును ఛేదించకున్నచో జగత్తుల వినాశము సంభవించును, ఛేదించినచో ఇటువంటి ఆపతు వచ్చిపడినది" యని బాగా ఆలోచించి ఆ గర్దభరూపమైన బ్రహ్మ శిరమును ఖండించి అప్పుడు దానిని తానే ధరించెను (14). అట్టి దుష్కరమైన కర్మను గాంచిన దేవతలు పావనకరమైన గౌతమిని చేరి జగదీశ్వరుడైన శివుని ప్రేమతో, భక్తితోను స్తుతించిరి (15).

మూ॥ దేవేష్వమిత్రం కశిరోఽతిభీమం, తాన్ భక్షణాయోపగతం నికృత్య
నఖాగ్రసూచ్యా శికలేన్దుమౌలి స్త్యాగేఽపి దోషాత్కృపయానుధత్తే॥ ॥16॥

తత్ర తే విబుధాః సర్వే స్థితా యే బ్రహ్మణోఽన్తికే,
తుష్టువుర్విబుధేశానం కర్మ దృష్ట్వాఽతిదైవతమ్॥ ॥17॥

తా॥ అతిభీకరమైన బ్రహ్మయొక్క గర్దభరూపశిరము దేవతలలో శత్రువుగా ఉంటు, వారిని భక్షించుటకు వచ్చుచుండ చంద్రకలా మౌలియైన శంకరుడు దానిని నఖాగ్రమనే సూచీ అస్త్రముచే ఖండించి, ఆ శిరస్సు దోషకరమైనందున త్యజించవలసినదైనను కృపతో దానిని ధరించెను (16). అప్పుడక్కడ బ్రహ్మ సమీపముననున్న దేవతలందరు దైవాతీతమైన ఆ కర్మను చూచి దేవదేవుని స్తుతించిరి (17).

[1]తమీతీర మాశ్రితమ్.

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం బ్రహ్మతీర్థమితి శ్రుతమ్,
అద్యాపి బ్రహ్మణో రూపం చతుర్ముఖమవస్థితమ్॥ ॥18॥

శిరోమాత్రం తు యో పశ్యేత్స గచ్ఛేద్బ్రహ్మణః పదమ్,
యత్ర స్థిత్వా స్వయం రుద్రోలూనవాన్బ్రహ్మణః శిరః॥ ॥19॥

రుద్రతీర్థం తదేవ స్యాత్తత్ర సాక్షాద్దివాకరః,
దేవానాం చ స్వరూపేణ స్థితో యస్మాత్తదుత్తమమ్॥ ॥20॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము బ్రహ్మ తీర్థమని చెప్పబడుచున్నది. నేటికిని అచ్చట బ్రహ్మయొక్క చతుర్ముఖరూపము కలదు (18). ఎవరైతే అతని శిరోమాత్ర దర్శనమును గావించుకొందురో, అట్టి బ్రహ్మపదమును పొందెదరు. ఎచ్చట ఉండి రుద్రుడు స్వయముగ బ్రహ్మయొక్క శిరస్సును ఖండించెనో అదియే రుద్రతీర్థమైనది. అచ్చట దివాకరుడు సాక్షాత్తు దేవరూపమునున్నాడు. అందువలన ఆ తీర్థ ముత్తమమైనది (19, 20).

మూ॥ సౌర్యం తీర్థం[1] తదాఖ్యాతం సర్వక్రతుఫలప్రదమ్,
తత్ర స్నాత్వా రవిం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే॥ ॥21॥

మహాదేవేన యచ్ఛిన్నం బ్రహ్మణః పంచమం శిరః,
క్షేత్రేఽవిముక్తే సంస్థాప్య దేవతానాం హితం కృత్యమ్॥ ॥22॥

బ్రహ్మతీర్థే శిరోమాత్రం యో దృష్ట్వా గౌతమీ తటే,
క్షేత్రేఽవిముక్తే తస్యైవ స్థాపితం యోఽనుపశ్యతి,
కపాలం బ్రహ్మణః పుణ్యం బ్రహ్మహా పూతతాం వ్రజేత్॥ ॥23॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
బ్రహ్మతీర్థ బ్రహ్మశిరోలిఙ్గ శివతీర్థ సూర్యతీర్థాది షడశీతి తీర్థవర్ణనం నామ త్రయోదశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతుశ్చత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ ఆ తీర్థము సూర్యతీర్థమనియు చెప్పబడుచున్నది. అది సర్వక్రతు ఫలప్రదమగుచున్నది. అందు స్నానము చేసి సూర్యుని దర్శించుకొన్నచో పునర్జన్మము కలుగదు. మోక్షము ప్రాప్తించును (21). మహాదేవునిచే ఛేదించబడిన బ్రహ్మయొక్క ఐదవ శిరస్సును అవిముక్త క్షేత్రమున స్థాపించి దేవతలకు హితము చేకూర్చబడినది (22).

బ్రహ్మతీర్థమున గౌతమీ తటమున ఎవవైతే శిరస్సును మాత్రము దర్శించి అవిముక్త క్షేత్రమున ఉంచబడిన ఆ బ్రహ్మ కపాలమును ఎవరు దర్శింతురో అట్టివారు బ్రహ్మహత్యాపాతకము నుండియు పవిత్రులగుదురు (23).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు స్వయంభూ-ఋషిసంవాదమునందు తీర్థమాహాత్మ్య సందర్భమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమునందు బ్రహ్మతీర్థ బ్రహ్మశిరోలింగ శివతీర్థ సూర్యతీర్థాది ఎనుబదియారు తీర్థముల వర్ణన మనెడి నూట పదమూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది నాల్గవ అధ్యాయము.

1) తీర్థమితి ఖ్యా.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ చతుర్దశాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పఞ్చచత్వారింశత్తమోఽధ్యాయః

45. అవిఘ్నతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అవిఘ్నం తీర్థమాఖ్యాతం సర్వ విఘ్న వినాశకమ్,
తత్రాపి వృత్త మాఖ్యాస్యే శృణు నారద భక్తితః॥ ॥1॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఓ నారదా! అవిఘ్నమను తీర్థము సర్వవిఘ్న వినాశకముగా చెప్పబడినది. అచ్చట జరిగిన వృత్తాన్తమును కూడ చెప్పెదను భక్తితో వినుము (1).

మూ॥ దేవ సత్రే ప్రవృత్తే తు గౌతమ్యాశ్చోత్తరే తటే,
సమాప్తిర్నైవ సత్రస్య సంజాతా విఘ్నదోషతః॥ ॥2॥

తతః సురగణాః సర్వే మామవోచన్హరిం తదా,
తతోధ్యానగతోఽహం తానవోచం వీక్ష్య కారణమ్॥ ॥3॥

తా॥ పూర్వ మొకానొకప్పుడు గౌతమీనదికి ఉత్తరతీరమున దేవయజ్ఞము ఆరంభమైనది. కాని విఘ్నదోషమున ఆ యాగము సమాప్తికాలేదు (2). అప్పుడు సురగణములు అన్నియు వచ్చి నన్ను మరియు శ్రీహరిని గూర్చి ఆ విషయమును చెప్పినవి. అనంతరము నేను ధ్యానము చేసి విఘ్నకారణమును కనుగొని వారికి చెప్పితిని (3)-

మూ॥ వినాయకకృతైర్విఘ్నైర్నైతత్సత్రం సమాప్యతే,
తస్మాత్ప్రవస్తు తే సర్వే ఆదిదేవం వినాయకమ్॥ ॥4॥

తథే త్యుక్త్వా సురగణాః స్నాత్వా తే గౌతమీతటే,
అస్తువన్ భక్తితో దేవా ఆదిదేవం గణేశ్వరమ్॥ ॥5॥

తా॥ వినాయకుడు గావించెడు విఘ్నములచే ఈ యజ్ఞము పరిసమాప్తమగుటలేదు. కావున వారందరు ఆదిదేవుడైన వినాయకుని స్తుతింతురుగాకయని (4). సురగణములు 'సరే' నని చెప్పి గౌతమీనదిలో స్నానము చేసి ఆదిదేవుడైన గణేశ్వరుని సురులు భక్తితో స్తుతించిరి (5).

దేవా ఊచుః :-

మూ॥ యః సర్వకార్యేషు సదా సురాణా మపీశ విష్ణ్వబ్జ సంభవానామ్,
పూజ్యో నమస్యః పరిచిన్తనీయస్తం విఘ్నరాజం శరణం వ్రజామః॥ ॥6॥

న విఘ్నరాజేన సమోఽస్తి కశ్చిద్దేవో మనోవాఞ్ఛిత సంప్రదాతా,
నిశ్చిత్య చైతత్త్రిపురాన్తకోఽపి తం పూజయామాస వదే పురాణామ్॥ ॥7॥

కరోతు సోఽస్మాకమవిఘ్నమస్మిన్మహాక్రతౌ సత్వరమామ్బికేయః,
ధ్యాతేన యేనాఖిలదేహభాజాం పూర్ణా భవిష్యన్తి మనోఽభిలాషాః॥॥8॥

తా॥ సురులిట్లు ప్రార్థించిరి - ఎవడైతే సర్వకార్యములందును సురులకు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు కూడ పూజ్యుడు, నమస్యుడు, ధ్యానించతగినవాడో అట్టి విఘ్నరాజును శరణము పొందుచున్నాము (6). విఘ్నరాజునకు సమమైన మనోవాంఛలను ఇచ్చునట్టి ఏ దేవుడును లేడు. అని నిశ్చయించుకొని త్రిపురాంతకుడును పురముల నందమొందించు సమయమన అతని పూజించెను (7). ఎవని ధ్యానించినట్లైతే సమస్త దేహధారుల మనోవాంఛలు పూర్ణములు కాగలవో, అట్టి అంబికేయుడైన విఘ్నరాజు మా యీ మహాక్రతువునందు సత్వరముగా విఘ్నరాహిత్యమును గావించుగాక (8).

మూ॥ మహోత్సవోఽభూదఖిలస్య దేవ్యా, జాతః సుతశ్చిన్తితమాత్ర ఏవ,
అతోఽవదన్ సురసంఘాః కృతార్థాః, సద్యోజాతం విఘ్నరాజం నమన్తః॥ ॥9॥

యో మాతురుత్తజగతోఽథ మాత్రా నివార్యమాణోఽపి బలాచ్చ చన్ద్రమ్,
సంగోపయామాస పితుర్జటాస్తు, గణాధినాథస్య వినోద ఏషః॥ ॥10॥

పపౌ స్తనం మాతురథాఽపి తృప్తో, యో భ్రాతృమాత్సర్యకషాయబుద్ధిః,
లమ్బోదరస్త్వం భవ విఘ్నరాజో లమ్బోదరం నామ చకార శంభుః॥ ॥11॥

తా॥ పార్వతీదేవికి పుత్రుడు కలిగెనని భావించినంత మాత్రముననే సంపూర్ణలోకమునకు మహోత్సవమయ్యెను. అందువలన కృతార్థులైన దేవసంఘములు సద్యోజాతుడైన బాలకునకు నమస్కరించుచు విఘ్నరాజని పేర్కొనిరి (9). ఆ బాలుడీ తల్లియొడి యున్నవాడై తల్లిచే వారింపబడుచుకూడ బలాత్కారముగ చంద్రుని తండ్రియొక్క జటలలో దాచిపుచ్చెను. ఇది గణాధినాథుని వినోదము (10). ఇతడు తల్లి స్తన్యమును గ్రోలి తృప్తి పొందియు సోదరుడైన కార్తికేయుని పట్ల మాత్సర్యబుద్ధిగలవాడై యుండ తండ్రియైన శివుడు నీవు లంబోదరుడవు అగుమని చెప్పి, ఆ విఘ్నరాజునకు లంబోదరుడని నామకరణము చేసెను (11).

మూ॥ సంవేష్టితో దేవగణైర్మహేశః ప్రవర్తతాం నృత్యమితీత్యువాచ,
సంతోషితో నూపుర రావమాత్రాద్ గణేశ్వరత్వేఽభిషిషేచ పుత్రమ్॥ ॥12॥

యో విష్ణుపాశం చ కరేణ బిభ్రత్స్కంధే కుఠారం చ తథా పరేణ,
అపూజితో విష్ణుమథో-పి మాతుః కరోతి కో విష్ణుపతేః సమోఽన్యః॥ ॥13॥

ధర్మార్థకామదిషు పూర్వపూజ్యో, దేవాసురైః పూజ్యత ఏవ నిత్యమ్,
యస్యార్చనం[1]నైవ వినాశమస్తి, [2]తం పూర్వపూజ్యం ప్రథమం నమామి॥ ॥14॥

తా॥ దేవగణములతో పరివేష్ఠితుడైన మహేశుడు ఒకనాడు నృత్యము చేయబడుగాక అని అనెను. అప్పుడు విఘ్నపతి నూపురరావ మాత్రముచే సంతోషపరచగా శివుడు పుత్రుని గణేశ్వరునిగా అభిషేకించెను (12). ఎవడైతే కరమున విఘ్నపాశమును, మరోకరముచే భుజముపై కుఠారము (గొడ్డలి)ను ధరించువాడై పూజించబడనివాడై తల్లికి కూడ విఘ్నము కలిగించునో అట్టి విఘ్నపతికి సమానుడు అన్యుడెవరు కలరు? (13) ధర్మ-అర్థ-కామాది సంబంధ కార్యములలో దేవాసురులచే పూర్వపూజ్యుడు (మొదట పూజింపబడువానిగా)గా నీవు నిత్యము నిత్యము పూజింపబడుచునే యున్నావు. ఎవని పూజనము గావించినచో కార్యనాశము కలుగదో, నిర్విఘ్నముగ కార్యము పూర్తియగునో అట్టి పూర్వపూజ్యుడవైన నిన్ను ముందుగ నమస్కరింతుము (14).

1) ర్చనే నై... 2) విమానమ...

మూ॥ యస్యార్చనాత్ప్రార్థనయాఽనురూపాం, దృష్ట్వా తు సర్వస్య ఫలస్య సిద్ధమ్,
స్వతన్త్రసామర్థ్యకృతాతిగర్వం, భ్రాతృప్రియం త్వాఖురథం తమీడే॥ ॥15॥

యో మాతరం సరసైర్నృత్యగీతై స్తథాభిలాషై రఖిలైర్వినోదైః,
సంతోషయామాస తదాతితుష్టం తం శ్రీగణేశం శరణం ప్రపద్యే॥ ॥16॥

[1]సురోపకారైరసురైశ్చ యుద్ధైః, [2]స్తోత్రైర్నమస్కారపరైశ్చ [4] మన్త్రైః[5],
పితృప్రసాదేన సదా సమృద్ధం, తం శ్రీ గణేశం శరణం ప్రపద్యే॥ ॥17॥

తా॥ ఎవని అర్చనవలన, ప్రార్థనచేత అనురూపమైన సకల ఫలసిద్ధిని చూచి స్వతన్త్ర సామర్థ్యకారణము కల్గిన గర్వము కలిగినవాడును, సోదర ప్రియుడు ఆఖు (ఎలుక) రథముకలవాడునగు ఆ వినాయకుని కొలుచుచున్నాను (15). ఎవడు సరసములైన నృత్యములచే, గీతములచే, మరియు బాలక్రీడలచే, అఖిల వినోదములచే తల్లిని సంతోషపరచునో అట్లే తాను మిక్కిలి సంతోషమును పొందునో అట్టి శ్రీ గణేశుని శరణు పొందుదును (16). సురోపకారములచే, అసురులతో యుద్ధములచే నమస్కారపరములైన స్తోత్రములచే మంత్రములచే తండ్రియొక్క అనుగ్రహముచే సదా సమృద్ధి గలిగియుండెడు అట్టి శ్రీగణేశుని శరణు పొందెదను (17).

మూ॥ జయే పురాణామకరోత్ప్రతీపం, పిత్రాఽపి హర్షాత్ప్రతి పూజతో యః,
నిర్విఘ్నతాం చాపి పునశ్చకార, తస్మైగణేశాయ నమస్కరోమి॥ ॥18॥

తా॥ త్రిపురముల విజయ సందర్భమున విఘ్నమును పుట్టించెను. అప్పుడు తండ్రిచేతను ప్రసన్నతాపూర్వకముగ ఎవడు పూజింపబడినవాడై మరల నిర్విఘ్నము కలుగునట్లు గావించెనో అట్టి గణేశునకు నమస్కరించుచున్నాను (18).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి స్తుతః సురగణైర్విఘ్నేశః ప్రాహ తాన్పునః॥ ॥19॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు సురగణములచే స్తుతింపబడిన గణేశుడు మరల వారితో నిట్లనెను (19).

గణేశ ఉవాచ :-

మూ॥ ఇతోనిర్విఘ్నతా సత్రే మత్తః స్యాదసురారిణః॥ ॥20॥

తా॥ ఓ అసురులారా! ఇక నా వలన యాగమున విఘ్నములు లేకుండునుగాక, యని సురులతో గణేశుడు చెప్పెను(20).

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవసత్రే నివృత్తే తు గణేశః ప్రాహ తాన్ సురాన్॥ ॥21॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దేవతలయాగము పూర్తియైనది కాగా గణేశుడు ఆ సురులతో నిట్లనెను (21) -

గణేశ ఉవాచ :-

మూ॥ స్తోత్రేణానేన యో భక్త్యా మాం స్తోష్యంతి యతవ్రతాః,
తేషాం దారిద్ర్యదుఃఖాని న భవేయుః కదాచన॥ ॥22॥

1) సురాప... 2) సర్వేః... 3) యుద్ధే. 4) పదైశ్చ.

అత్ర యే భక్తితః స్నానం దానం కుర్వరతంద్రితాః,
తేషాం సర్వాణి కార్యాణి భవేయురితి మన్యతామ్॥ ॥23॥

తా॥ గణేశుడిట్లు చెప్పెను - ఈ స్తోత్రముచే ఎవరైతే నిగ్రహముగలవారై భక్తితో నన్ను స్తుతింతురో వారికి దారిద్ర్యము, దుఃఖములు ఎప్పుడును కలుగకుండునుగాక (22). ఈ స్థానమున ఎవరైతే భక్తితో, అలసత్వమును వీడి స్నానమును, దానమును చేసెదరో వారియొక్క సకల కార్యములు సిద్ధించునని తలంచబడుగాక (23) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్య సమకాలం తు తథేత్యూచుః సురా అపి,
నివృత్తే తు మఖే తస్మిన్సురా జగ్ముః స్వమాలయమ్॥ ॥24॥

తతః ప్రభృతి తత్తీర్థం అవిఘ్నమితి గద్యతే,
సర్వకామప్రదం పుంసాం సర్వవిఘ్నవినాశమ్॥ ॥25॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
అవిఘ్నతీర్థ వర్ణనం నామ చతుర్దశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చచత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అతడు పలికిన వెంటనే సురులు కూడా 'అట్లే'నని చెప్పిరి. ఆ యజ్ఞము పూర్తికాగా సురులు వారి నివాసమైన స్వర్గమునకు వెడలిరి (24). అప్పటి నుండి ఆ తీర్థము అవిఘ్న తీర్థమని చెప్పబడుచున్నది. అది మానవులకు సర్వకామప్రదాయకమును, సర్వవిఘ్న వినాశకమునై మొప్పారుచున్నది (25).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థ మాహాత్మ్యమునందు దా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున అవిఘ్న తీర్థ వర్ణనమనెడి నూట పదునాల్గవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున నలుబదియైదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చదశాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షట్‌చత్వారింశత్తమోఽధ్యాయః

46. శేషతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ।। శేషతీర్థమితి ఖ్యాతం సర్వకామప్రదాయకమ్,
తస్యరూపం ప్రవక్ష్యామి యన్మయా పరిభాషితమ్।। ॥1॥

శేషో నామ మహానాగో రసాతలపతిః ప్రభుః,
సర్వనాగైః పరివృతో రసాతలమథాభ్యగాత్।। ॥2॥

తా।। బ్రహ్మ చెప్పెను - శేషతీర్థము సర్వకామముల నీడేర్చునదిగా ప్రసిద్ధమైనది. పూర్వము నాచే చెప్పబడిన దాని స్వరూపమును వివరించగలను (1). శేషుడను మహానాగము రసాతలమునకు అధిపతిగా నుండెఉ. అతను సమస్త నాగములతో పరివ్యాప్తుడై రసాతలమునకు వెళ్లెను (2).

రాక్షసా దైత్యదనుజాః ప్రవిష్టావై యే రసాతలమ్,
తైర్నిరస్తో భోగపతిః మాముపాచాథ విహ్వలః।। ॥3॥

తా।। అంతకు పూర్వమే రసాతలమున రాక్షసులు, దైత్యులు, దనుజులు ప్రవేశించియుండిరి. వారిచే నిరోధింపబడిన నాగరాజు విహ్వలుడై నన్ను చేరి నాతో ఇట్లు చెప్పెను (3).

శేష ఉవాచ :-

మూ।। రసాతలం త్వయా దత్తం రాక్షసానాం మమాపి చ,
తే మే స్థానం న దాస్యన్తి తస్మాత్త్వాం శరణం గతః।। ॥4॥

తతోఽహమబ్రవం నాగం గౌతమీం యాహి పన్నగ,
తత్ర స్తుత్వా మహాదేవం లప్స్యసే త్వం మనోరథమ్।। ॥5॥

నాన్యోఽస్తి లోకత్రితయే మనోరథ సమర్పకః,
మదాజ్ఞ్య ప్రేరితో నాగో గఙ్గామాప్లుత్య యత్నతః,

కృతాఞ్జలిపుటో భూత్వా తుష్టావ త్రిదశేశ్వరమ్॥ ॥6॥

తా॥ శేషుడు చెప్పెను - నీచే రాక్షసులకు నాకును రసాతలమొసంగబడినది. వారు నాకు స్థానమును ఇచ్చుట లేదు. కాన నిన్ను శరణు పొందితిని (4) అని. అప్పుడు నేను నాగముతో చెప్పితిని. "ఓ పన్నగా! గౌతమీ నదికి వెళ్ళుము. అచ్చట మహాదేవుని శరణు పొంది నీ కోరికను పొందెదవు (5). మనోరథమును తీర్చగలవాడు, సమర్థుడు మహాదేవుని కంటె అన్యుడెవరు లేదు" అని. నా వాక్యముచే ప్రేరితుడైన నాగము గంగానదికి వెళ్లి, అందు స్నానము చేసి య్నతపూర్వకముగ అంజలి ఘటించి త్రిదశాధిపతిని స్తుతించెను (6).

శేష ఉవాచ :-

మూ॥ నమస్త్రైలోక్యనాథాయ దక్షయజ్ఞ విభేదినే,
ఆదికర్త్రే నమస్తుభ్యం నమస్త్రైలోక్యరూపిణే॥ ॥7॥

నమః సహస్రశిరసే నమః సంహకారిణే,
సోమసూర్యాగ్నిరూపాయ జలరూపాయ తే నమః॥ ॥8॥

సర్వదా సర్వరూపాయ కాలరూపాయ తే నమః,
పాహి శంకర సర్వేశ పాహి సోమేశ సర్వగ,
జగన్నాథ నమస్తుభ్యం దేహి మే మనసేప్సితమ్॥ ॥9॥

తా॥ శేషుడిట్లు స్తుతించెను - "త్రైలోక్యనాథుడు, దక్షయజ్ఞ విధ్వంసకుడు, ఆదికర్తయునైన నీకు నమస్కారము. త్రైలోక్య రూపుడవైన నీకు నమస్కారము (7). సహస్ర శిరస్కునకు నమస్సులు, సంహారకారికి నమస్సులు. సోమ-సూర్య-అగ్ని రూపుడును, జల రూపుడును అగు నీకు నమస్కారము (8). ఎల్లప్పుడును సర్వరూపములు గలవాడును, కాలరూపుడు నగు నీకు నమస్కారము. శంకరా! సర్వేశా! రక్షించుము. సోమేశా! సర్వగా! కాపాడుము. జగన్నాథా! నీకై నమస్కారము. నా మనస్సులోని కోరికను తీర్చుము" (9).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో మహేశ్వరః ప్రీతః ప్రాదాన్నాగేప్సితాన్వరాన్,
వినాశాయ సురారీణాం దైత్యదానవరక్షసామ్॥ ॥10॥

శేషాయ ప్రదదౌ శూలం జహ్యనేనారిపుఙ్గవాన్,
తతః ప్రోక్తః శివేనాసౌ శేషః శూలేన భోగిభిః॥ ॥11॥

రసాతలమథో గత్వా నిజఘాన రిపూన్రణే,
నిహత్య నాగః శూలేన దైత్యదానవరాక్షసాన్॥ ॥12॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అప్పుడు మహేశ్వరుడు ప్రసన్నుడై నాగుడు కోరిన వరములనిచ్చెను. సురశత్రువులుఐన దైత్య-దానవ-రాక్షసుల వినాశమునకై శేషునకు శూలము నిచ్చెను. అనంతరము శేషునితో "శతృపుఙ్గవులను దీనితో జయించుమ"ని చెప్పెను. తదుపరి శేషుడు శూలముతో నాగములను తీసుకొని రసాతలమునకు చేరినవాడై యుద్ధమున శత్రువులైన దైత్యులను, దానవులను, రాక్షసులను సంహరించెను (10-12). చంపి

మూ॥ న్యవర్తత పునర్దేవో యత్ర శేషేశ్వరో హరః,
పథా యేన సమాయాతో దేవం ద్రష్టుం స నాగరాట్॥ ॥13॥

రసాతలా ద్రత్య దేవో బిలంతత్ర వ్యజాయత,
తస్మాద్బిలతలాద్యాతం గాఙ్గం వార్యతిపుణదమ్॥ ॥14॥

తా॥ మరల శేషేశ్వరుడైన దేవుడు శివుడున్న స్థలమునకు ఆ శేషుడు తిరిగి వచ్చెను. శివుని చూచుటకు ఆ నాగరాజు ఏ మార్గమున రసాతలము నుండి శివుడున్న చోటికి వచ్చెనో అచ్చట బిలము కలిగెను. ఆ బిల తలము నుండి వెడలు జలము మిక్కిలి పుణ్యప్రదమైనది (13-14).

మూ॥ తద్వారి గఙ్గా మగమద్గఙ్గాయాఃˡ సఙ్గమస్తతః,
దేవస్య పురతశ్చాపి కుణ్డం తత్ర సువిస్తరమ్॥ ॥15॥

నాగస్తత్రాకరోద్ధోమం యత్ర చాగ్నిః సదా స్థితః,
సోష్ణం తదభవద్వారి గఙ్గాయాస్తత్ర సఙ్గమః॥ ॥16॥

దేవదేవం సమారాధ్య నాగః ప్రీతో మహాయశాః,
రసాతలం తతోఽభీష్టం శివాత్ప్రాప్య తలం యయౌ॥ ॥17॥

తా॥ ఆ జలము గంగను చేరెను. అక్కడ గంగాసంగమము కలిగెను. అచ్చట శివుని ముందు కూడ సువిశాలమైన కుండము కలదు. అచ్చట శేషుడు హోమము చేసియుండెను. అందు ఎల్లప్పుడు అగ్ని ఉండును. కావున అందని నీరు వేడిగా ఉండును. ఆ జలము గంగయందు కలియుటచే గంగాసఙ్గమము ఏర్పడెను (15, 16). నాగుడైన శేషుడు మహాయశస్కుడు దేవదేవుడైన శివుని ఆరాధించి అనంతరము శివుని వలన అభీష్టవరముల పొంది శివుని వలన రసాతలమును పొంది రసాతలమునకు వెడలెను (17).

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం నాగతీర్థముదాహృతమ్,
సర్వకామప్రదం పుణ్యం రోగదారిద్ర్యనాశనమ్॥ ॥18॥

ఆయుర్లక్ష్మీకరం పుణ్యం స్నానదానాచ్చ ముక్తిదమ్,
శృణుయాద్వా పఠేద్భక్త్యా యో వాపి స్మరతే తు తత్॥ ॥19॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము నాగతీర్థమని చెప్పబడినది. అది సకల కోరికలను తీర్చునది. పుణ్యమైనది. రోగమును, దారిద్ర్యమును నశింపచేయునది అగుచున్నది (18). మరియు ఆయుష్షును, లక్ష్మిని కలిగింపచేయును. స్నానము వలన, దానమువలనను ముక్తి నొసంగును. దీనిని గూర్చి వినినను, పఠించినను, భక్తితో ఎవరైనా స్మరించినను పైన చెప్పిన ఫలములు కలుగును (19).

మూ॥ తీర్థం శేషేశ్వరో యత్ర యత్ర శక్తిప్రదః శివః,
ఏకవింశతి తీర్థానాముభయోస్తత్ర తీరయోః,
శతానిమునిశార్దూల సర్వసంపత్ప్రదాయినామ్॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే ఉభయ తీర-గతశేషతీర్థ శేషేశ్వర శూలేశ్వర

అగ్నికుండ రసాతల గఙ్గాసఙ్గమోపఽ తీర్థాద్యేకవింశతి శతతీర్థ వర్ణనం నామ పఞ్చదశాధిక శతతమోఽధ్యాయఃll
గౌతమీ మాహాత్మ్యే షట్చత్వారింశత్తమోఽధ్యాయఃll

తా॥ ఓ మునిశార్దూలా! ఎక్కడ శక్తిప్రదుడైన శివుడు కలడో, ఎక్కడైతే శేషేశ్వర తీర్థము కలదో అక్కడ ఉభయతీరములందు ఇరువదియొక్క వందల తీర్థములు కలవు. అవి సర్వసంపదలనొసంగును (20).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థ మాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
ఉభయతీరగతములైన శేషతీర్థ-శేషేశ్వరతీర్థ-శూలేశ్వర-అగ్నికుండ-రసాతల గంగాసంగమ-ఉష్ణతీర్థాది
ఇరువదియొక్క వందల తీర్థముల వర్ణనమనెడి నూట పదునైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది యారవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షోడశాధిక శత తమోఽధ్యాయఃll

గౌతమీ మాహాత్మ్యే సప్తచత్వారింశత్తమోఽధ్యాయఃll

47. వడవాది సహస్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ మహానల మితి ఖ్యాతం వడవానలముచ్యతే,
మహానలో యత్ర దేవో వడవా యత్ర సా నదీ॥ ॥1॥

తత్తీర్థం యత్ర వక్ష్యామి మృత్యుదోష జరాపహమ్,
పురాఽఽసన్నై మిషారణ్యే ఋషయః సత్రకారిణఃll ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పెను - మహనలమని, వడవానలమని చెప్పబడుచు ప్రసిద్ధమైన క్షేత్రము కలదు. అచ్చ మహానలుడను దేవుడు 'వడవా' యను నది అచ్చట విరాజిల్లుచున్నది (1) మృత్యువును, జరి దోషము (వృద్ధాప్యము)ను నివారించునట్టి ఆ తీర్థమెచ్చటకలదో దానిని గూర్చి చెప్పగలను. పూర్వము నైమిషమను అరణ్యమున ఋషులు యజ్ఞమును చేయుచుండిరి (2).

మూ॥ శమితారం చ ఋషయో మృత్యుం చక్రుస్తపస్వినఃll
వర్తమానే సత్రయోగే మృత్యౌ శమితరి స్థితేll ॥3॥

న మమార తదా కశ్చిదుభయం స్థాన్ను జఙ్గమమ్,
వినా పశూన్మునిశ్రేష్ఠ మర్త్యం చామర్త్యతాం గతమ్॥ ॥4॥

తతస్తివిష్టపే శూన్యే మర్త్యే చైవాతి సంభృతే,
మృత్యునోపేక్షితో దేవా రాక్షసానూచిరే తదాll ॥5॥

తా॥ ఆ యాగమున తాపసులైన ఋషులు మృత్యువును శాన్తమైన వానిగా గావించిరి. మృత్యువు శమితమైయుండ సత్రయాగము నడచుచుండగ ఓ మునిశ్రేష్ఠా! యజ్ఞపశువులు కాక అప్పుడు స్థావరజంగమములైన ప్రాణులేవియు మరణించకుండెను. మర్త్యలోకము అమరలోకమయ్యెను (3, 4). అనంతరము స్వర్గశూన్యము కాగా, మర్త్యలోకము మిగుల బంధురమాయెను (నిండిపోయెను) ఇట్లు మృత్యువు ఉపేక్షితము చేయుచుండగ దేవతలు రాక్షసులను ఇట్లు చెప్పిరి (5).

దేవా ఊచుః :-

మూ॥ గచ్ఛధ్వం ఋషిసత్రం తన్నాశయధ్వం మహాధ్వరమ్॥

బ్రహ్మోవాచ :-
ఇతి దేవవచః శ్రుత్వా ప్రోచుస్తే రాక్షసాఃసురాన్॥

తా॥ ఋషులు గావించెడు సత్రయాగమునకు వెళ్లుడు. ఆ మహాధ్వరము నాశనము చేయుడు అని దేవతలు రాక్షసులతో అనిరి.

బ్రహ్మ ఇట్లు చెప్పెను - సురులు పలికిన ఆ మాటలు విని ఆ రాక్షసులు సురులతో నిట్లనిరి (6) -

అసురా ఊచుః :-

మూ॥ విధ్వంసయామస్తం యజ్ఞమస్మాకం కిం ఫలం తతః,
ప్రవర్తతే వినా హేతుం న కోఽపి క్వాపి క్వాపి జాతుచిత్॥ ॥7॥

తా॥ ఆ యజ్ఞమును విధ్వంసము చేసెదము. ఐన మాకు ఏమిఫలము? కారణము లేకుండ ఎవడు, ఎప్పుడు ఎక్కడను ప్రవర్తించడు (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవా అప్యసురానూచుర్యజ్ఞార్ధం భవతామపి,
భవదేవ తతో యాన్తు ఋషీణాం సత్రముత్తమమ్॥ ॥8॥

తే శ్రుత్వా త్వరితాః సర్వే యత్ర యజ్ఞః ప్రవర్తతే,
జగ్ముస్తత్ర వినాశాయ దేవవాక్యాద్విశేషతః॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - "యజ్ఞార్థము మీకు కూడ కలుగునని" దేవతలు అసురులతో చెప్పి అందువలన ఉత్తమమైన ఋషియాగమునకు వెళ్లుడనిరి. ఆ అసురులు విని విశేషించి దేవతల మాటల వలన వారందరు యజ్ఞమును వినాశము చేయుటకై యజ్ఞము జరుగు చోటికి వేగిరముగ వెళ్లిరి (8, 9)

మూ॥ తజ్జ్ఞాత్వా ఋషయో మృత్యుమాహుః కిం కుర్మహే వయమ్,
ఆగతా దేవవచనాద్రాక్షసా యజ్ఞనాశినః॥ ॥10॥

తా॥ అది తెలుసుకొని ఋషులు మృత్యువుతో - "దేవతల మాటలు విని యజ్ఞమును నశింపచేయు రాక్షసులు వచ్చిరి. మేమేమి చేయుదుము" అని అడిగిరి (10) -

మూ॥ మృత్యునా సహ సంమన్త్ర్య నైమిషారణ్యవాసినః,
సర్వే త్యక్త్వా స్వాశ్రమం తం శమిత్రా సహ నారద॥ ॥11॥

అగ్నిమాత్రముపాదాయ త్యక్త్వా పాత్రాదికం తు యత్[1],
క్రతునిష్పత్తయే[2] జగ్ము ర్గౌతమీం ప్రతి సత్వరాః॥ ॥12॥

తత్ర స్నాత్వా మహేశానం రక్షణాయోపతస్థిరే,
కృతాఞ్జలిపుటాస్తే తు తుష్టువుస్త్రిదశేశ్వరమ్॥ ॥13॥

తా॥ మృత్యువుతో ఆలోచించి నైమిషారణ్యమందుండు ఋషులందరు ఓ నారదా! తమ ఆశ్రమమును వీడి శమిత తోడ అగ్నిని మాత్రమును తీసుకొని, పాత్రాదులను అచ్చటనే వదిలి, క్రతువును గావించుటకై వేగముగ గౌతమీనదిని గూర్చి వెళ్లిరి (11, 12). అందు స్నానమాచరించి రక్షణకై మహేశుని ఆశ్రయించిరి. వారు చేతులు జోడించి నమస్కరించి త్రిదశేశ్వరుని ఇట్లు స్తుతించిరి (13).

1) (క) తత్. 2) (ఘ)(ఙ) నిష్కృతయే.

ఋషయ ఊచుః :-
మూ॥ యో లీలయా విశ్వమిదం చకార, ధాతావిధాతా భువనత్రయస్య,
యో విశ్వరూపః సదసత్పరోయః, సోమేశ్వరం తం శరణం వ్రజామః॥ ॥14॥

తా॥ ఋషులిట్లు స్తుతించిరి - 'ఎవడు లీలగా ఈ విశ్వమును సృష్టించెనో భువనత్రయమునకు ధాత, విధాత యెవ్వడో, విశ్వరూపుడైన ఎవడు సత్తునకంటె, అసత్తునకంటెను పరుడో అట్టి సోమేశ్వరుని పొందుచున్నాము' అని (14).

మృత్యురువాచ :-
మూ॥ ఇచ్ఛామాత్రేణ యః సర్వం హన్తి పాతి కరోతి చ,
తమహం త్రిదశేశానం శరణం యామి శంకరమ్॥ ॥15॥

మహానలం మహాకాయం మహానగ విభూషనమ్,
మహామూర్తిధరం దేవం శరణం యామి శంకరమ్॥ ॥16॥

తా॥ 'ఎవడు ఇచ్ఛామాత్రము చేతనే సృష్టి-స్థితి-లయములను గావించునో అట్టి త్రిదశేశ్వరుని శరను పొందుచున్నాను (15). మహానలుడు, మహాకాయుడు, మహానాగాభరణుడు, మహామూర్తిధరుడగు దేవుడగు శంకరుని శరణు పొందుచున్నాను' అని మృత్యువు శివుని స్తుతించెను (16).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతః ప్రోవాచ భగవాన్ మృత్యో కా ప్రతీరస్తు తే॥ ॥17॥

మృత్యురువాచ :-
మూ॥ రాక్షసేభ్యో భయం ఘోరమాపన్నం త్రిదశేశ్వర,
యజ్ఞమాస్మాంశ్చ రక్షస్వ యావత్సత్రం సమాప్యతే॥ ॥18॥

తా॥ బ్రహ్మ చెప్పెను – అప్పుడు భగవంతుడు – ఓ 'మృత్యువా నీకు ఇష్టమైనదేమో చెప్పుము' అని మృత్యువు నడిగెను (17).

మృత్యువిట్లు చెప్పెను – 'ఓ త్రిదశేశ్వరా! రాక్షసుల వలన ఘోరమైన భయము సంభవించినది. యజ్ఞము పూర్తియగు వరకు మమ్ములను యజ్ఞమును కూడ రక్షించుము" అని (18).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథా చకార భగవాంస్త్రినేత్రో వృషభధ్వజఃl
శమిత్రా మృత్యునా సత్రమృషీణాం పూర్ణతాం యయౌ॥ ॥19॥

హవిషాం భాగధేయాయ ఆజగ్ముర్మరాః క్రమాత్,
తానవోచన్మునిగణా సంక్షుబ్ధా మృత్యునా సహ॥ ॥20॥

తా॥ బ్రహ్మ చెప్పెను – త్రినేత్రుడు, వృషభధ్వజుడైన భగవంతుడు ఋషులు, మృత్యువు కోరినట్లుగ చేసెను. యజ్ఞమును, వారిని రక్షించెను. శమితయైన మృత్యువుతో ఋషుల యజ్ఞము పూర్తియయ్యెను (19). అమరులు క్రమముగా హవిర్భాముల కొరకు వచ్చిరి. అది చూచి మృత్యువుతో కూడా మునిగణములు సంక్షుబ్ధులైన వారితో ననిరి.

ఋషయ ఊచుః :-

మూ॥ అస్మన్ముఖవినాశాయ రాక్షసాః ప్రేషితా యతఃl
తస్మాద్భవద్భ్యః పాపిష్ఠా రాక్షసాః సన్తు శత్రవఃll ॥21॥

తతః ప్రభృతి దేవానాం రాక్షసా వైరిణోఽభవన్,
కృత్యాం చ వడవాం తత్ర దేవాశ్చ ఋషయోఽమలాఃll ॥22॥

మృత్యోర్భార్యా భవ త్వం తామిత్యుక్త్వాతేఽభ్యషేచయన్,
అభిషేకోదకం యత్తు సా నదీ వడవాఽభవత్॥ ॥23॥

తా॥ ఋషులిట్లనిరి – "ఎందువలన మీరు మా యజ్ఞ వినాశమునకు రాక్షసులను పింపితిరో ఆ కారణమున మీకు పాపిష్ఠులైన రాక్షసులు శత్రువులగుదురుగాక" (21) అని. అప్పటి నుండి దేవతలకు రాక్షసులు శత్రువులైరి. అదే సమయమున అక్కడ నిర్మలులైన ఋషులు కృత్యయైన వడవను దేవతలు "నీవు మృత్యువు యొక్క భార్యవగుమని" చెప్పి ఆమెను వారు అభిషేకిరంచిరి. ఆ అభిషేకోదకము 'వడవా' యను నది యయ్యెను (22, 23).

మూ॥ మృత్యునా స్థాపితం లిఙ్గం మహానలమితి శ్రుతమ్,
తతః ప్రభృతి తత్తీర్థం వడవాసంగమం విదుఃll ॥24॥

మహానలో యత్రదేవ స్తత్తీర్థం భుక్తి ముక్తిదమ్,
సహస్రం తత్ర తీర్థానాం సర్వాభీష్ట ప్రదాయినమ్,
ఉభయో స్తీరయోస్తత్ర స్మరణాదఘ ఘాతినామ్॥ ॥25॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
బడవాది సహస్రతీర్థవర్ణనం నామ షోడశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తచత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ మృత్యువుచే స్థాపించబడిన లింగము మహానలమని చెప్పబడినది. అప్పటి నుండి ఆ తీర్థము వడవాసంగమమని ప్రసిద్ధమైనది (24). మహానలుడను పేరుగల శివుడు గల్గిన ఆ తీర్థము భుక్తిముక్తి ప్రదాయకమగుచున్నది. సర్వాభీష్టముల నిచ్చు వేయి తీర్థములచ్చట ఉభయతీరములతో విలసిల్లుచున్నవి. వానిని స్మరించినంతనే పాపనాశనమగును (25).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థ మాహాత్మ్యము సందర్భమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున వడవాది సహస్రతీర్థ వర్ణనమనెడు నూట పదునారవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది ఏడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తదశాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే అష్టచత్వారింశత్తమోఽధ్యాయః

48. ఆత్మ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆత్మతీర్థమితి ఖ్యాతం భుక్తిముక్తిప్రదం నృణామ్,
తస్య ప్రభావం వక్ష్యామి యత్ర జ్ఞానేశ్వరః శివః॥ ॥1॥

దత్త ఇత్యపి విఖ్యాతః సోఽత్రిపుత్రో హరప్రియః,
దుర్వాససః ప్రియోభ్రాతా సర్వజ్ఞాన విశారదః,
స గత్వా పితరం ప్రాహ వినయేన ప్రణమ్య చ॥ ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆత్మతీర్థమనుననది మానవులకు భుక్తి ముక్తిప్రదముగా ప్రసిద్ధమైనది. ఎచ్చట జ్ఞానేశ్వరుడను శివుడు గలడో దాని ప్రభావమును చెప్పెదను (1). అత్రి మహర్షి పుత్రుడును, హరునకు ప్రియమైనవాడును, దుర్వాసునకు ప్రియమైన సోదరుడును, సర్వజ్ఞాన విశారదుడునగు దత్తుడు అని విఖ్యాతుడుండెను. అతడు తండ్రిని సమీపించి వినయముగ ప్రణమిల్లి ఇట్లనెను (2) -

దత్త ఉవాచ :-

మూ॥ బ్రహ్మజ్ఞానం కథం మే స్యాత్కం పృచ్ఛామి క్వ యామి చ॥ ॥3॥

నాకు బ్రహ్మజ్ఞానమెట్లు కలుగును. ఎవని నడుగుదును, ఎచ్చటికి వెళ్లుదును? అని దత్తుడనెను (3).

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వాఽత్రిః పుత్రవాక్యం ధ్యాత్వా వచనమబ్రవీత్॥ ॥4॥

తా॥ అత్రిమహర్షి పుత్రుని ఆ మాటలు విని, ధ్యానించి అతనితో ఇట్లనెను (4) -

అత్రిరువాచ :-

మూ॥ గౌతమీం పుత్రగచ్ఛ త్వం తత్ర స్తుహి మహేశ్వరమ్,
స తు ప్రీతో యదైవ స్యాత్తదా జ్ఞాన మవాప్స్యసి॥ ॥5॥

తా॥ అత్రి చెప్పెను - ఓ పుత్ర! గౌతమిని గూర్చి వెళ్లుము. అచ్చట మహేశ్వరుని స్తుతించుము అతడు ప్రసన్నుడైన నప్పుడు నీవు జ్ఞానమును పొందెదవు (5).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా తదాఽఽత్రేయో గఙ్గాం గత్వా శుచిర్యతః,
కృతాఞ్జలిపుటో భూత్వా[1] భక్త్యా తుష్టావ శంకరమ్॥ ॥6॥

తా॥ బ్రహ్మ చెప్పెను - 'అట్లే చేయుదున'ని చెప్పి అత్రిపుత్రుడప్పుడు గంగానది వెడలి శుచియై నిగ్రహచిత్తుడై అంజలి ఘటించి నమస్కరించి భక్తితో శంకరుని స్తుతించెను (6).

1) త్వా శివం తుష్టావ భక్తితః .ద.

దత్త ఉవాచ :-

మూ॥ సంసార కూపే [1]పతితోఽస్మి దైవాన్మోహేన గుప్తో భవదుఃఖపఙ్కే,
అజ్ఞాననామ్నా తమసాఽఽవృతోఽహం పరం న విన్దామి సురాధినాథ॥ ॥7॥

భిన్న స్త్రిశూలేన బలీ యసాఽహం పాపేన చిన్తాక్షుర పాటితశ్చ,
తప్తోఽస్మి[2] పఞ్చేన్ద్రియ తీవ్రతాపై, శ్రాన్తోఽస్మి సంతారయ సోమనాథ॥ ॥8॥

బద్ధోఽస్మి[3] దారిద్ర్యమయైశ్చ బన్ధైర్హతోఽస్మి రోగానలతీవ్రతాపైః,
క్రాంతోస్మ్యహం మృత్యుభుజఙ్గమేన, భీతోభృశం కిం కరవాణి శంభో॥ ॥9॥

తా॥ దత్తుడు ఇట్లు స్తుతించెను - దైవవశమున సంసారమను నూతిలో పడితిని. మోహముచే సంసార దుఃఖమనెడి పఙ్కమున దిగబడితిని. అజ్ఞాననమనెడి చీకటిచే ఆవరింపబడిన నేను ఓ సురాధినాథా! పరమును గూర్చి ఎరుంగను (7). బలమైన పాప రూపమైన త్రిశూలముచే భేదించబడితిని. చిన్తయనెడు ఛురకత్తిచే చీల్చబడితిని. పంచేంద్రియముల యొక్క తీవ్రమైన తాపముచే తపింపచేయబడితిని. అలసిపోయితిని. ఓ సోమనాథా! నను తరింపచేయుము (8). దారిద్ర్య రూపములైన బంధములచే బంధించబడినాను. రోగములనెడు అగ్నుల యొక్క తీవ్రమైన తాపములచే చంపబడుచున్నాను. మృత్యువనెడు సర్పముచే ఆక్రమించబడినవాడనై మిక్కిలి భయపడుచున్నాను. ఓ శంకరా! నేను ఏమిచేయుదును (9).

మూ॥ భవా[4] భవాభ్యా మతి పీడితోఽహం తృష్ణాక్షుదాభ్యాం చ రజస్తమోభ్యామ్,
ఈదృక్షయా[5] జరయా[6] చాభిభూతః[7] పశ్యావస్థాం కృపయామేఽద్య నాథ!॥ ॥10॥

కామేన కోపేన చ మత్సరేణ, దమ్భేనదర్పాదిభి రప్యనేకైఃౕ,
ఏకైకశఃౕ[8] కష్టగతోఽస్మి విద్ధస్త్వం[9] నాథవద్వారయ నాథ శత్రూన్।। ।।11।।

తా।। నాథా! నేను ఈ చావు పుట్టుకలచే, ఆకలి దప్పులచే, రజస్తమోగుణములచే మిక్కిలి పీడింపబడితిని. ఈ విధమైన వార్ధక్యముచేతను బాధించబడితిని. ఈనాటి నా అవస్థను దయతో చూడుము (10). ఓ నాథా! కామముచే, కోపముచే, మత్సరముచే, దంభముచే, దర్పాదులచే అనేకములచే ఒక్కొక్కటిగా కష్టమును పొందించబడితిని. పీడించబడితిని. నాథుడవై ఈ అన్తఃశత్రువులను వారించుము (11).

మూ।। కస్యాపి కశ్చిత్పతితస్య పుంసో, దుఃఖప్రణోదీ భవతీతి సత్యమ్,
వినా భవన్తం మమసోమనాథ, కుత్రాపి కారుణ్య వచోఽపి నాస్తి।। ।।12।।

తావత్స కోపో భయమోహదుఃఖాన్యజ్ఞాన దారిద్ర్య రుజస్తథైవ,
కామాదయో మృత్యురపీహ యావన్నమఃౕ శివాయేతి న వచ్మి వాక్యమ్।। ।।13।।

న మేఽస్తి ధర్మో న చ మేఽస్తి భక్తిర్నాహం వివేకి కరుణా కుతో మే,
దాతాసిఽతేనాఽఽశు శరణ్య చిత్తే, నిధేహి సోమేతి పదం మదీయే।। ।।14।।

1) రపజ్యేప... 2) స్మిరోగా వలితీ. 3) పాశైర్భష్టో-స్మి 4) భో. మాయాభ 5) దు:శీలయా
6) యావా-పిభూయఃప. 7) చాపి భూయ: 8) శ: కూపగ. 9) ద్ధ్వద్ధ స్త్వనాధ

తా।। పతితుడైన ఏ పురుషునకైనను ఎవడో ఒకడు దుఃఖమును తొలగించువాడు లభించుననుమాట సత్యము. ఓ సోమనాథా! కాని నిన్నుకాక మరెవ్వరి ముందును నా కరుణాపూర్ణమైన దీనగాథను వెలువరించుట జరుగదుగదా (12). ఆ కోపము, భయము, మోహము, దుఃఖము, అజ్ఞానము, దారిద్ర్యము, వ్యాధులు, అట్లే కామాదులు, మృత్యువు కూడ అంతవరకే యుండును. ఎంతవరకైతే "నమఃశివాయ" అను వాక్యము నా ముఖమునుండి వెలువడదో (13) నాకు ధర్మములేదు, భక్తి లేదు, నేను వివేకిని కాను, ఇక కరుణ ఎక్కడిది? అందుచే ఓ శరణ్యా! శీఘ్రముగ నా చిత్తమున "సోమ" అను పదమును స్థాపింపచేయుము నీవు దాతవు (14).

మూ।। యాచే న చాఽహం సురభూపతిత్వం, హృత్పద్మమధ్యే మమ సోమనాథ
శ్రీసోమపాదామ్బుజసన్నిధానం, యాచే విచార్యైవ చ తత్కురుష్వ। ।15।।

యథా తవాఽహం విదితోఽస్మి పాపస్తథాఽపి విజ్ఞాపన మాశృణుష్వ,
సంశ్రూయతే యత్ర వచఃౕ శివేతి తత్ర స్థితిఃౕ స్యాన్మమ సోమనాథ।। ।।16।।

తా।। ఓ సోమనాథ! నేను దేవేంద్రపదవిని అడుగుటలేదు. నా హృదయ పద్మము యొక్క మధ్యయందు శ్రీ సోమనాథ పాదామ్బుజము యొక్క సన్నిధానమును మాత్రమే కోరుచున్నాను. బాగా ఆలోచించుకొనియే అది చేయుము (15). నేను పాపుడనుగా నీకు తెలియును. ఐనను నా ఒక విన్నపమును వినుము. ఓ సోమనాథ! ఎచ్చట 'శివ'యను మాట వినబడుచుండునో అచ్చట నా ఉనికి కలుగుగాక (16).

మూ।। గౌరీపరితే శంకర సోమనాథ!, విశ్వేశ ! కారుణ్యనిధేఽఖిలాత్మన్,
సంస్తూయతే యత్ర సదేతి తత్ర, కేషామపి స్యాత్కృతినాం నివాసఃౕ।। ।।16।।

తా॥ ఓ గౌరీపతీ! శంకరా! సోమనాథా! విశ్వేశా! ఓ కారుణ్యనిధీ! అఖిలాత్మా! అని ఎచ్చట ఎల్లప్పుడు స్తుతించబడుచుండునో అచ్చట ఏ పుణ్యాత్ములకో నివాసము లభించును (17).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యాత్రేయస్తుతిం శ్రుత్వా తుతోష భగవాన్ హరః,
వరదోఽస్మీతి తం ప్రాహ యోగినం విశ్వకృద్భవః॥ ॥18॥

తా॥ ఈవిధమైన అత్రిపుత్రుని స్తుతిని విని పూజ్యుడైన హరుడు సంతోషించెను. మరియు విశ్వసృష్టయగు శివుడు యోగియైన ఆత్రేయుని గూర్చి 'వరము నిచ్చుచున్నాన'ని చెప్పెను (18). అని బ్రహ్మ చెప్పుచుండెను.

ఆత్రేయ ఉవాచ :-

మూ॥ ఆత్మజ్ఞానం చ ముక్తిం చ భుక్తిం[1]చ విపులాం త్వయి,
తీర్థస్యాఽపి చ మహాత్మ్యం వరోఽయం త్రిదశార్చిత॥ ॥19॥

తా॥ దత్తాత్రేయుడిట్లనెను - ఆత్మజ్ఞానమును, ముక్తిని, భుక్తిని నీయందు విస్తారమైన భక్తిని నాకు కలిగింపుము, తీర్థమహాత్మ్యమును నాకు కలుగజేయుము. ఓ త్రిదశార్చితా అదియే నాకు వరము (19).

1) భక్తి.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవమస్త్వితి తం శంభురుక్త్వా చాన్తరధీయత,
తతః ప్రభృతి తత్తీర్థమాత్మతీర్థం విదు[1]ర్బుధాః,
తత్ర స్నానేన దానేన ముక్తి స్యాదిహ[2]నారద॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్య
ఆత్మతీర్థ వర్ణనం నామ సప్తదశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అష్టాచత్వారింశత్తమోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ చెప్పెను - శంకరుడు ఆ దత్తాత్రేయునితో "అట్లే అగుగాక" అని చెప్పి అతడు కోరిన వరములిచ్చి అంతర్ధానమునొందెను. అది మొదలు ఆ తీర్థము ఆత్మతీర్థమని ప్రసిద్ధికెక్కెను. అందు స్నానము, మరియు దానము, ఓ నారదా! ముక్తిని కలుగజేయును (20).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థ మాహాత్మ్యము సందర్భమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున ఆత్మతీర్థవర్ణన మనెడు నూట పదునేడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది ఎనిమిదవ అధ్యాయము.

1) తదుచ్యతే 2) స్యాత్కిం త్విహ ఫలమ్

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టాదశాధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకోనపఞ్చాశత్తమోఽధ్యాయః

49. అశ్వత్థాది తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ [1]అశ్వత్థతీర్థమాఖ్యాతం పిప్పలం చ తతః పరమ్,
ఉత్తరే మన్దతీర్థం తు[2] తత్ర వ్యుష్టిమితః శృణు॥ ॥1॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అశ్వత్త తీర్థము, పిప్పల తీర్థము అను రెండు ప్రసిద్ధమైన తీర్థములు కలవు. ఉత్తర దిక్కునందు మన్ద తీర్థమనెడు మరియొక్క తీర్థము కూడా కలదు. వీని పరిచయమును, ఫలము చెప్పెదను వినుము (1).

మూ॥ పురా త్వగస్త్యో భగవాన్దక్షిణాశాపతిః ప్రభుః,
దేవైస్తు పేరితః పూర్వం విన్ధ్యస్యప్రార్థనం ప్రతి॥ ॥2॥

స శనైర్విన్ధ్యమభ్యాగాత్సహస్ర మునిభిర్వృతః,
తమాగత్య నగశ్రేష్ఠం బహువృక్షసమాకులమ్॥ ॥3॥

1) జ్. శ్వతీర్ణమితిఖ్యాతమశ్వత్థంచ. 2) చ.

స్పర్ధినం మేరుభానుభ్యాం విన్ధ్యం శృఙ్గశతైర్వృతః,
అత్యున్నతం నగం ధీరో లోపాముద్రాపతిర్మునిః॥ ॥4॥

కృతాతిథ్యో ద్విజైః సార్థం ప్రశస్య చ నగం పునః,
ఇదమాహ మునిశ్రేష్ఠో దేవకార్యార్థ సిద్ధయే॥ ॥5॥

తా॥ పూర్వము దక్షిణదిక్కునకు ప్రభువు, స్వామియైన పూజ్యుడగు అగస్త్యుడు దేవతలచే విన్ధ్యపర్వత విషయమున ప్రార్థించబడి ప్రేరేపించబడినవాడై (2) వేయిమంది మునులతో కూడుకొన్నవాడై మెల్లగ విన్ధ్యపర్వత సమీపమునకు పోయెను. ఆ పర్వతము వందలకొలది శిఖరములతో వ్యాపించియుండెను. అనేక వృక్షములతో సమాకులమై మేరుపర్వతముతోను - సూర్యునితోను పోటీపడుచు అత్యున్నతమై యుండెను. లోపాముద్రాపతియైన ఆ అగస్త్య మహర్షి ధీరుడై ఆ పర్వతమును సమీపించి (3, 4) ద్విజులతోను ఆ నగముచే అతిథ్యమొసంగబడినవాడై ఆ నగమును ప్రశంసించి మునిపుంగవుడు దేవతల కార్యము సిద్ధింపచేయుటకై ఆ గిరితో మరల ఇట్లని పలికెను (5) -

అగస్త్య ఉవాచ :-

మూ॥ అహం యామి నగశ్రేష్ఠ మునిభిస్తత్వదర్శిభిః,
తీర్థయాత్రాం కరోమీతి దక్షిణాశం వ్రజామ్యహమ్॥ ॥6॥

దేహిమార్గం నగపతే అతిథ్యం దేహి యాచతే,
యావదాగమనం మే స్యాత్తావతవ్యం తావదేవ హి॥ ॥7॥

నాన్యథా భవితవ్యం తే తథేత్యాహ నగోత్తమః,
ఆక్రమన్ దక్షిణామాశాం తైర్వృతో మునిభిర్మునిః॥ ॥8॥

తా॥ అగస్త్యుడు చెప్పెను – "ఓ నగశ్రేష్ఠమా! తత్త్వవేత్తలైన మునులతోడ నేను వెళ్లుచున్నాను. తీర్థయాత్రలు చేయవలెనని తలంచి నేను దక్షిణ దిశకు వెళ్లుచున్నాను (6). ఓ పర్వత రాజా మార్గమునిమ్ము యాచించుచున్నాను. అతిథ్యముగా మార్గము నొసంగుము. నేను తిరిగి వచ్చువరకు అట్లే యుండవలెను (7). మాటతప్పరాదుసుమా" అనిన నగోత్తముడైన వింధ్య అట్లేనని చెప్పి అంగీకరించెను. మునియైన అగస్త్యునకు ఆ మునులతో కూడినవాడై దక్షిణదిశకు వెడలెను (8).

మూ॥ శనైః స గౌతమీమాగాత్సత్రయాగాయ దీక్షితః!
యావత్సంవత్సరం సత్రమకరోదృషిభిర్వృతః॥ ॥9॥

తా॥ ఆ అగస్త్యుడు గౌతమీ తటమున కేతెంచెను. అత్ర సత్రయాగమునకై దీక్ష వహించెను. ఋషులతో కూడినవాడై సంవత్సరము వరకు సత్రయాగమును నిర్వహించెను (9).

మూ॥ కైటభస్యసుతౌ పాపౌ రాక్షసా ధర్మకణ్టకౌ,
ఆశ్వత్థః పిప్పలశ్చేతి విఖ్యాతౌ త్రిదశాలయే॥ ॥10॥

అశ్వత్థోఽశ్వత్థ రూపేణ పిప్పలో బ్రహ్మరూపధృక్,
తావుభావన్తరం ప్రేప్సు యజ్ఞ విధ్వంసనాయ తు॥ ॥11॥

కురుతాం కాక్షితం రూపం దానవౌ పాపచేతసౌ,
అశ్వత్థో వృక్షరూపేణ పిప్పలో బ్రాహ్మణాకృతిః॥ ॥12॥

తా॥ కైటభాసురునకు ధర్మసంకటకులు, పాపాత్ములు, రాక్షసులునైన ఇరువురు పుత్రులుండిరి. స్వర్గమున వారు అశ్వత్థుడు, పిప్పలుడని ప్రసిద్ధిపొందిరి (10). యజ్ఞమును విధ్వంసమును గావించుటకు వారిరువురు అశ్వత్థుడు అశ్వత్థ (రావి) వృక్షరూపమును, పిప్పలుడు బ్రాహ్మణ రూపమును పొంది సత్రమున చొరబడిరి (11). పాపబుద్ధి గల రాక్షసులిరువురు కోరిన రూపమును పొందేవారు. అశ్వత్థుడు వక్షరూపమును, పిప్పలుడు బ్రాహ్మణాకృతిని పొందిరి(12).

మూ॥ ఉభౌ తౌ బ్రాహ్మణాన్నిత్యం పీడయేతాం తపోధన,
ఆలభన్తే చ యోఽశ్వత్థం తాంస్తానశ్నాత్ససౌ తరుః॥ ॥13॥

పిప్పలః సామగో భూత్వా శిష్యా నశ్నాతి రాక్షసః,
తస్మాదద్యాపి విప్రేషు సామగోఽతీవ నిష్కృపః॥ ॥14॥

తా॥ ఓ తపోధనా! నారదా! వారిరువురు నిత్యము బ్రాహ్మణులను పీడించెడివారు. ఎవరు అశ్వత్థ వృక్షమును చేరెదరో వారి వారిని ఆ వృక్షరూపము నున్న రాక్షసుడు భుజించేవాడు (13). పిప్పలుడు అను రాక్షసుడు సామగానము చేయువాడై సామము నేర్చుకొనుటకు వచ్చిన శిష్యులను తినేవాడు. అందువలననే నేటికి విప్రులలో సామగానము చేయువారు నిష్కరుణులుగా నుందురు (14).

మూ॥ క్షీయమాణాన్ద్విజాన్‌దృష్ట్వా మునయో రాక్షసావిమౌ,
ఇతి బుద్ధ్వా మహాప్రాజ్ఞా దక్షిణం తీరమాశ్రితమ్॥ ॥15॥

సౌరిం శనైశ్చరం మన్దం తపస్యన్తం ధృతవ్రతమ్,
గత్వా మునిగణాః సర్వే రక్షఃకర్మ న్యవేదయన్॥ ॥16॥

తా॥ ద్విజులు క్షీణించుచుండుటను చూచి మహాప్రాజ్ఞులైన మునులు వీరు రాక్షసులని తెలుసుకొని, దక్షిణతీరము నాశ్రయించి ధృతవ్రతులై తపస్సు చేయుచున్న సూర్యపుత్రుడగు శనైశ్చరుని సమీపించి మునిగణములన్నియు రాక్షసుల కృత్యములను అతనికి వివరించిరి (15, 16).

మూ॥ సౌరిర్మునిగణానాహ పూర్ణే తపసి మే ద్విజాః
రాక్షసౌ హన్మ్యపూర్ణే[1]తు[2] [3]తపస్యక్షమ ఏవహి॥ ॥17॥

పునః ప్రోచుర్మునిగణా దాస్యామస్తే తపో మహత్,
ఇత్యుక్తో బ్రాహ్మణైః సౌరిః కృతమిత్యాహ తానపి॥ ॥18॥

తా॥ శనైశ్చరుడు మునిగణములతో "ఓ ద్విజులారా! నా తపస్సు పూర్తికాగానే రాక్షసులను చంపెదను." తపస్సు పూర్తికానిదే నేను చంపుటకు అనాసక్తుడను" అని చెప్పెను (17). అప్పుడు ముని గణములు మరల శనైశ్చరునితో "నీకు పుష్కలమైన తపస్సు నిచ్చెదమ"నిరి. వారట్లు చెప్పగా విని శని వారితో "అటులైన పని ఐనదని మీరు తలంచుడ"నెను (18).

1) ..ర్ణేన తపసా-క్ష... 2) మే. 3) పసి నైవ సిద్ధ్యతి. పు...

మూ॥ సౌరిర్బ్రాహ్మణవేషేణ ప్రాయాదశ్వత్థరూపిణమ్,
రాక్షసం బ్రాహ్మణో భూత్వా ప్రదక్షిణ మథాఽకరోత్॥ ॥19॥

ప్రదక్షిణం తు కుర్వాణం మేనే బ్రాహ్మణమేవ తమ్,
నిత్యవద్రాక్షసః పాపో భక్షయా మాస మాయయా॥ ॥20॥

తా॥ సూర్యపుత్రుడైన శని, బ్రాహ్మణ వేషమున అశ్వత్థరూపియైన రాక్షసుని చేరబోయెను. అనంతరము బ్రాహ్మణుడై అశ్వత్థమునకు ప్రదక్షిణమును చేసెను (19). ప్రదక్షిణమును చేయుచున్న శనిని బ్రాహ్మణుడే యని తలంచి పాపాత్ముడైన ఆ రాక్షసుడు నిత్యమువలె అతనిని మాయతో భక్షించెను. (20).

మూ॥ తస్యకాయం సమావిశ్య చక్షుషాఽన్త్రాణ్యపశ్యత,
దృష్టః స రాక్షసః పాపో మన్దేన రవి సూనునా॥ ॥21॥

భస్మీభూతః క్షణేనైన గిరిర్వజ్రహతో యథా,
అశ్వత్థం భస్మసాత్కృత్వా అన్యం బ్రాహ్మణరూపిణమ్॥ ॥22॥

రాక్షసం పాపనిలయమేక ఏవ తమభ్యగాత్,
అధీయానో విప్ర ఇవ శిష్య రూపో వినీతవత్॥ ॥23॥

తా॥ ఆ అశ్వత్థ రాక్షసుని కాయమును ప్రవేశించి కనులతో వాని ప్రేవులను పరికించెను. రవిపుత్రుడైన ఆ శనిచే

చూడబడిన పాపుడైన ఆ రాక్షసుడు 'వజ్రతాడితమైన గిరివలె' క్షణములో భస్మమయ్యెను. ఇట్లు అశ్వత్థరాక్షసుని భస్మము చేసి బ్రాహ్మణరూపుడైన మరొక (21, 22) పాపనిలయుడైన రాక్షసుడగు పిప్పలుని ఒక్కడే చేరబోయెను. విప్రునివలె శిష్యరూపమున చేరి వినయముగలవాడై చదువుచుండెను (23).

మూ॥ పిప్పలః పూర్వమచ్చాపి భక్షయామాస భానుజమ్,
సభక్షితః పూర్వవచ్చ కుక్షావన్త్రాణ్యవైక్షత॥ ॥24॥

తేనాఽఽలోకిత మాత్రోఽసౌ రాక్షసో భస్మసాదభూత్,
ఉభౌ హత్వా భానుసుతః కిం కృత్యం మే వదన్త్వ థ॥ ॥25॥

మునయో జాతసంహర్షాః సర్వ ఏవ తపస్వినః,
తతః ప్రసన్నా హ్యభవన్మషయోఽగస్త్య పూర్వకాః॥ ॥26॥

తా॥ పిప్పలుడు పూర్వమువలెనే భానుసూనుని భక్షించెను. భక్షించబడిన ఆశని పూర్వమువలెనే అతని పొట్టలో ప్రేవులను చూచెను (24). అతనిచే చూడబడినంతనే ఈ రాక్షసుడు బూడిదయయ్యెను. బానుసుతుడిట్లు ఇద్దరు రాక్షసులను చంపి ఇంకా ఏమిచేయవలెనో చెప్పుమనెను (25). ఆనందము గలిగిన తాపసులైన ఆ మునులందరు అగస్త్యుడు మొదలగు వారు (ఆ ఋషులు) అప్పుడు ప్రసన్నులైరి (26).

మూ॥ వరాన్దదుర్యథాకామం సౌరయే మన్దగామినే,
స ప్రీతో బ్రాహ్మణానాహ శనిః సూర్యసుతో బలీ॥ ॥27॥

తా॥ అగస్త్యాది మహర్షులు సూర్యసుతుడైన మందగామియగు శనికి ఆయన కోరిన వరములనిచ్చిరి. సూర్యపుత్రుడు, బలిష్ఠుడును అయిన ఆ శని సంతసించినవాడై బ్రాహ్మణులతో నిట్లనెను (27).

సౌరిరువాచ :-

మూ॥ మద్వారేనియతా యే[1] చ కుర్వన్త్యశ్వత్థలమ్బనమ్,
తేషాం సర్వాణి కార్యాణి స్యుః పీడా మద్భవా న చ॥ ॥28॥

తీర్థే చాశ్వత్థసంజ్ఞే వై స్నానం కుర్వన్తి యే నరాః,
తేషాం సర్వాణి కార్యాణి భవేయు రపరోవరః॥ ॥29॥

మన్దవారే తు యేఽశ్వత్థం ప్రాతరుత్థాయ మానవాః,
ఆభలన్తే చ తేషాం వై గ్రహపీడా వ్యపోహతు॥ ॥30॥

తా॥ శనైశ్చరుడిట్లనెను - నావారమైన శనివారమున ఎవరైతే నియతచిత్తులై అశ్వత్థ వృక్షమును పట్టుకొందురో వారి సర్వకార్యములు నావలన ఏవిదమైన బాధలు లేకుండుగ సిద్ధించుగాక (28). అశ్వత్థమను పేరుగల ఈ తీర్థమున ఏ మానవులు స్నానము చేయుదురో వారియొక్క సర్వకార్యములు సఫలమగునుగాక. ఇది నా రెండవ వరము (29). శనివారమున ఎవరైతో ప్రాతఃకాలమున లేచి అశ్వత్థ వృక్షమును స్పృశించెదరో వారికి అన్నివిధములైన గ్రహపీడలు తొలగిపోవును గాక" (30) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థంఅశ్వత్థం పిప్పలం విదుః,
తీర్థం శనైశ్చరం తత్ర తత్రాగస్త్యం చ [2]సాత్రికమ్॥ ॥31॥

యాజ్ఞికం చాపి తత్తీర్థం సామగం తీర్థమేవ చ,
ఇత్యా ద్యష్టోత్తరాణ్యాస న్సహస్రాణ్యథ షోడశ,
తేషు స్నానం చ దానం చ[3] సత్రయాగ ఫలప్రదమ్॥ ॥32॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే గౌతమీమాహాత్మ్యే ఽశ్వత్థా
ద్యష్టోత్తర షోడశ సహస్ర తీర్థ వర్ణనం నామాష్టాదశాధిక శతతమో ఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకోనపంచాశత్తమో ఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అప్పటి నుండి ఆ తీర్థము అశ్వత్తము, పిప్పలము అందురు. మరియు శనైశ్చర తీర్థమని, అచ్చట అగస్త్య తీర్థమని, సాత్రికమని, యాజ్ఞికమనియు సామగ తీర్థమనియు ప్రసిద్ధమైనది. ఇట్లు మొదలైన (పదునారువేల ఎనిమిది) ఇరువది నాలుగువేల తీర్థములు వెలసినవి. వానిలో స్నానము, దానము కూడ సత్రయాగ ఫలప్రదము లగుచున్నవి (31, 32).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థ మాహాత్మ్యమునందు తీర్థవర్ణన సందర్భమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున అశ్వత్థ తీర్థాదులైన ఇరువదినాలుగువేల తీర్థవర్ణనమెడు నూట పదునెనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నలుబది తొమ్మిదవ అధ్యాయము.

1) యే-త్రకు 2) సాత్త్విక 3) సర్వయా

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకోనవింశత్యధికశత తమో ఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పంచాశత్తమో ఽధ్యాయః

50. సోమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సోమతీర్థమితిఖ్యాతం తదప్యుక్తం మహాత్మభిః,
తత్ర స్నానేన దానేన సోమపానఫలం భవేత్॥ ॥1॥

జగతాం మాతరః పూర్వమోషధ్యో జీవసంమతాః,
మమాపి మాతరో దేవ్యః పూర్వాసాం పూర్వవత్తరాః॥ ॥2॥

ఆసు ప్రతిష్ఠితో ధర్మః స్వాధ్యాయో యజ్ఞకర్మ చ,
ఆభిరేవ ధృతం సర్వం త్రైలోక్యం సచరాచరమ్॥ ॥3॥

అశేషరోగోపశమో భవత్యాభి రసంశయమ్,
అన్నమేతాభిరేవ స్యాదశేషప్రాణరక్షణమ్,
అత్రౌషద్యో జగద్వన్ద్యా మామూచురనహంకృతాః॥ ॥4॥

తా॥ బ్రహ్మ చెప్పెను - మహాత్ములచే సోమతీర్థమను తీర్థము కూడ చెప్పబడినది. అందు స్నానము చేయుటచే, దానము చేయటచేతను సోమపానము చేసిన ఫలము లభించును (1). పూర్వము ఓషధులు ప్రాణిసాధారణముకంటే మాన్యములై జగత్తునకు తల్లులుగా చెప్పబడుచున్నవి. పూర్వపు ఓషధులకంటే మిక్కిలి పూర్వములైన ఓషధులు నాకునును పూజ్యములు, మరియు తల్లులు అగుచున్నవి (2). వీనియందు దర్మము ప్రతిష్ఠితమైయున్నవి. మరియు స్వాధ్యాయము, యజ్ఞకర్మయు ప్రతిష్ఠితమైయున్నవి. ఈ ఓషధుల చేతనే చరాచర ప్రపంచము అంతయు ధరింపబడుచున్నది (3) ఈ ఓషధులచేతనే ఆశేషరోగముల నివారణ ఉపశమము కలుగును - సంశయము లేదు. సర్వప్రాణి సంరక్షణ హేతువైన అన్నము వీనిచేతనే లభించుచున్నది. లోకవంద్యములైన ఈ విధములైన ఓషధులు వినయభావ సంపన్నములై నాతో ఇట్లు పలికినవి (4) -

ఓషధ్య ఊచు :-

మూ॥ అస్మాకం త్వం పతిందేహి రాజానం సురసత్తమ॥ ॥5॥

తా॥ "ఓ సురశ్రేష్ఠ! నీవు మాకు రాజును (చంద్రుని) పతిగా ఒసంగుము" అని ఓషదులు అడిగినవి (5).

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్ఛ్రుత్వా వచనం తాసాం మయోక్తా ఓషధీరిదమ్,
పతి ప్రాప్స్యథ సర్వాశ్చ రాజానం ప్రీతివర్ధనమ్॥ ॥6॥

రాజానమితి తచ్ఛ్రుత్వా మామూచుః స్తా పునర్మునే,
గన్తవ్యం క్వ పునశ్చోక్తా గౌతమీం యాన్తు మాతరః॥ ॥7॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆ మాతల మాటలు విని ఆ ఓషదుల గూర్తి నేనిట్లు చెప్పితిని "ప్రీతివర్ధనుడైన రాజును మీరు పతిగా పొందెదరని" చెప్పితిని. 'రాజున'ని విని మేమెచ్చటకు వెళ్లెవలెనని ఆ ఓషధులు మరల నన్నడిగినవి అప్పుడు నేను వానితో గౌతమీ నదికి వెళ్లుడు (6, 7).

మూ॥ తుష్టాయా మథ తాస్యం వో రాజా స్యాల్లోకపూజితః,
తాశ్చ గత్వా మునిశ్రేష్ఠ తుష్టువుర్గౌతమీం నదీమ్॥ ॥8॥

తా॥ "ఆ గౌతమీనది సంతోషపడినదగుచుండక లోకపూజితుడైన ఆ చంద్రుడు మీకు పతికాగలడని" చెప్పగ ఆ ఓషధీమాతలు వెళ్లి ఓ మునిశ్రేష్ఠా! గౌతమీనదిని స్తుతించెను (8).

ఓషద్య ఊచుః :-

మూ॥ కింవాఽకరిష్యన్భవవర్తినో జనా, నానాఘసంఘాఽభిభవాచ్చదుఃఖితాః,
నచాఽఽగమిష్యద్ భవతీ భువం చేత్ పుణ్యోదకే గౌతమీ శంభుకాన్తే॥ ॥9॥

కోవేత్తిభాగ్యం నరదేహభాజామ్, మహీగతానం సరితామధీశే!
ఏషాం మహాపాతకం సంఘ హన్త్రీ, త్వమమ్బ! గఙ్గే సులభా సదైవ॥ ॥10॥

తా॥ ఓషధులిట్లు చెప్పెను - పుణ్యజలములు గల గౌతమీ! శంభుకాన్తా! నీవు భూమికి రాకున్నట్లైన, అనేక పాపసమూహములచే పీడించబడి దుఃఖితులై ఈ సంసారమందలి జనులు ఏమిచేసి యుండెడివారో (9). నదులకు అధీశ్వరియైన ఓ గంగా! భూమిపైనున్న మానవ దేహాధారుల భాగ్యము నెవరెరుంగుదురు? ఎందులకనగా? ఓ అమ్మా! గంగా! వీరి ఈ పాపములను నశింపచేయుదానవు నీవు ఎల్లప్పుడు సుఖముగా పొదగియున్నావుకదా!(10).

మూ॥ న తే విభూతిం నను వేత్తి కోఽపిత్రైలోక్యవన్ద్యే జగదమ్బ గఙ్గే
గౌరీసమాలిఙ్గిత విగ్రహో-పి, ధత్తేస్మరారి శిరసాఽపి యత్త్వామ్॥ ॥11॥

నమోఽస్తు తే మాతరభీష్టదాయిని, నమోఽస్తు తే బ్రహ్మమయేఽఘనాశిని,
నమోఽస్తు తే విష్ణుపదాబ్జనిఃసృతే, నమోఽస్తు తే శంభుజటావినిఃసృతే॥ ॥12॥

తా॥ ముల్లోకములచే నమస్కరించదగిన ఓ అమ్మా! ఓ లోకజననీ! గంగా! నీ ఐశ్వర్యము నెవరెరుంగ జాలుదురమ్మా! స్మరారియైన శివుడు గౌరీదేవిని బాగుగా ఆలింగనము చేసుకొనబడిన రూపము కలవాడైనను ఏదైతే నిన్నుకూడా శిరస్సుచేత ధరించుచున్నాడో (11) ఓ మాతా! అభీష్టదాయినీ! నీకు నమస్కారము, శంకరుని జటల నుండి బయల్వెడలినదాన నీకు నమస్కారము. ఓ బ్రహ్మరూపిణీ! పాపనాశినీ! నీకు నమస్కారము. విష్ణుపదకమలముల నుండి పుట్టినదానా నీకు నమస్కారము (12).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యేవం స్తువతామీశా కిం[1]దదామీ త్యవోచత॥ ॥13॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు స్తుతించెడు ఓషధులకు "ఏమి ఒసగవలెనని ఈశ్వరియైన గౌతమీ అడిగెను (13).

ఓషధ్య ఊచుః :-
మూ॥ పతిం దేహి జగన్మాతా[2]రాజాన మతితేజసమ్॥ ॥14॥

1) మీతి చాబ్రవీత్. 2) న్మాతరస్మాక ముచితం శివే.

తా॥ "ఓ జగన్మాతా! అతి తేజోవంతుడైన రాజును మాకు పతిగా ఇమ్ము" అని ఓషదులు గౌతమిని అడిగెను (14).

బ్రహ్మోవాచ :-
మూ॥ తదోవాచ నదీ గఙ్గా ఓషధీస్తా ఇదం వచః॥ ॥15॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అప్పుడు ఆ గంగానదీ ఓషధులతో ఇట్లు చెప్పెను (15) -

గఙ్గోవాచ :-
మూ॥ అహం చామృతరూపాఽస్మి ఓషధ్యో మాతరోఽమృతాః,
తాదృశం చామృతాత్మానం పతిం సోమం దదామివః॥ ॥16॥

తా॥ గంగ చెప్పెను - నేను అమృతరూపము గలదానను, ఓషధులు అమృతరూపులైన తల్లులు. అదేవిధములైన అమృతాత్ముడగు సోముని మీకు పతిగా ఇచ్చుచున్నాను (16) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవాశ్చ ఋషయో వాక్యం మేనిరే సోమ ఏవ చ,
ఓషధ్యశ్చాపి తద్వాక్యం తతో జగ్ముః స్వమాలయమ్॥ ॥17॥

తా॥ బ్రహ్మ చెప్పెను - దేవతలు, ఋషులు, సోముడును మరియు ఓషధులును ఆ గంగ చెప్పిన వాక్యమును సమ్మతించిరి. అంనతరము తమ తమ నిలయములకు వెళ్లిరి (17).

మూ॥ యత్రఽఽచాపుర్మహౌషధ్యో రాజాన మమృతాత్మకమ్,
సోమం సమస్తసంతాపపాపసంఘనివారకమ్॥ ॥18॥

సోమతీర్థం తు తత్ఖ్యాతం సోమపానఫలప్రదమ్,
తత్రస్నానేన దానేన పితరః స్వర్గమాప్నుయుః॥ ॥19॥

తా॥ మహౌషధులు అమృతాత్ముడు, సమస్త సంతాపపాప సమూహ నివారకుడు, రాజైన సోముని పతిగా పొందినవో (18) ఆ తీర్థము సోమతీర్థమని చెప్పబడినది. అది సోమపానఫలము నొసంగును. అందు స్నానముచే, అచ్చట దానముచేయుట చేత పితరులు స్వర్గమును పొందెదరు (19).

మూ॥ య ఇదం శృణుయాన్నిత్యం పఠేద్వా భక్తితః స్మరేత్,
దీర్ఘమాయురవాప్నోతి స పుత్నీ ధనవాన్భవేత్॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
సోమతీర్థ వర్ణనం నామ ఊనవింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీమాహాత్మ్యే పఞ్చాశత్తోమోఽధ్యాయః॥

తా॥ ఈ ఆఖ్యానము నెవరైతే విందురో లేదా పఠింతురో లేదా భక్తితో స్మరింతురో వారు దీర్ఘాయువును పొందును, మరియు పుత్రవంతుడు, ధనవంతుడును అగును (20).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థ మాహాత్మ్యము సందర్భమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
ఆంధ్రానువాదమున సోమతీర్థవర్ణన మనెడు నూట పంతొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఏబదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ వింశత్యధిక శత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకపంచాశత్తమోఽధ్యాయః

51. ధ్యాన తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ధ్యానతీర్థమితి ఖ్యాతం సర్వకామప్రదం నృణామ్,
సుభిక్షం క్షేమదం పుంసాం సర్వాపద్వి నివారణమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ధ్యానతీర్థమను ఈ తీర్థము మానవులకు సకల వాంఛలు తీర్చునదిగా ప్రసిద్ధమైనది. మానవులకు సుభిక్షము, క్షేమములను కల్గజేయుటయేగాక సమస్త ఆపదలను నివారింపచేయును (1)

మూ॥ ఓషధ్యః సోమరాజానం పతిం ప్రాప్య ముదాన్వితాః,
ఊచుః సర్వస్య లోకస్య గఙ్గాయాశ్చేప్సితం వచః॥ ॥2॥

తా॥ ఓషధులు సోమరాజైన చంద్రుని పతిగా పొంది సంతోషముతో కూడిన సమస్తలోకమునకు, గంగకును ఇష్టమైన మాటను పలికినవి (2).

ఓషధ్య ఊచుః :-

మూ॥ వైదికీ పుణ్యగాథాస్తి యాం వై వేదవిదో విదుః,
భూమి సస్యవతీం కశ్చిన్మాతరం మాతృసంమితామ్॥ ॥3॥

గఙ్గాసమీపే యో దద్యా త్సర్వకామా నవాప్నుయాత్,
భూమిం సస్యవతీం గాశ్చ ఓషధీశ్చ ముదాన్వితః॥ ॥4॥

విష్ణుబ్రహ్మేశరూపాయ యో దద్యాద్భక్తిమాన్నరః,
సర్వం తదక్షయం విద్యాత్సర్వకామానవాప్నుయాత్॥ ॥5॥

తా॥ ఓషధులు పలికెను - వైదికమైన ఒక పుణ్యగాథ కలదు. దానిని వేదవేత్తలు బాగుగ ఎరింగెదరు. మాతృ సదృశమైనట్టి సస్యసంపన్నమైన భూమాతను ఎవరేని గంగాసమీపమున దానము చేసెదరో వారు సకల వాంఛలను పొందగలరు. సస్యవంతమైన భూమిని, గోవులను, ఓషధులను ఆనందముతో బ్రహ్మ-విష్ణు-శివరూపుడైన వానికి ఏ మానవుడైతే భక్తిగలవాడై దానము చేయునో అతడు సర్వకామములను పొందును. అతనికి ఆ దానము అక్షయమగును (3-5) అని ఎరుంగనగును.

మూ॥ ఓషధ్యః సోమరాజన్యాః సోమశ్చాప్యోషధీపతిః,
ఇతి జ్ఞాత్వా బ్రహ్మవిద ఓషధీర్యః ప్రదాస్యతి॥ ॥6॥

సర్వాన్కామానవాప్నోతి బ్రహ్మలోకే మహీయతే,
తా ఏవ సోమరాజన్యాః ప్రీతాః ప్రోచుః పునః పునః॥ ॥7॥

తా॥ ఓషధులు సోమరాజుయొక్క రాణులు, సోముడును ఓషధుల పతి. అని ఎరిగి ఏ బ్రహ్మవేత్తలు ఓషధులను దానము చేయగలడో (6) అట్టివారు సమస్త కోరికలను పొందగలరు. బ్రహ్మలోకమున గౌరవించబడుదురు. ఆ సోముని రాణులైన ఓషధులే సంతసమొందినవై మరల మరల ఇట్లు చెప్పెను (7).

ఓషధ్య ఊచుః :-

మూ॥ యోఽస్మాన్దదాతి గఙ్గాయాం తం రాజన్ పారయామసి,
త్వముత్తమశ్చౌషధీశ త్వదధీనం చరాచరమ్॥ ॥8॥

ఓషధయః సంవదన్తే సోమేన సహ రాజ్ఞా,
యోఽస్మాన్దదాతి[1] విప్రేభ్య స్తం రాజన్ పారయామసి॥ ॥9॥

తా॥ ఓషధులిట్లు చెప్పెను - ఓ రాజా! గంగయందు ఎవడు మమ్ము దానము చేయునో వారిని మేము ఈ సంసార సాగరమునుండి తరింపచేయుదుము. ఓషధీపతీ! నీవుత్తముడవు. ఈ చరాచరము నీ ఆధీనమే ఐయుండును (8). ఓషదులు రాజైన సోముని సంభాషించును - ఎవడు మమ్ములను బ్రాహ్మణులకు దానమొసగునో ఓ రాజా వానిని సంసారసాగరమును దాటింతుము (9).

మూ॥ వయం చ బ్రహ్మరూపిణ్యః ప్రాణరూపిణ్య ఏవ చ,
యోఽస్మాన్దదాతి విప్రేభ్య స్తం రాజన్పారయామసి॥ ॥10॥

అస్మాన్దదాతి యో నిత్యం[1] బ్రాహ్మణేభ్యో జితవ్రతః,
ఉపాస్తిరిస్తి సాఽస్మాకం తం రాజన్ పారయామసి॥ ॥11॥

తా॥ మేము బ్రహ్మస్వరూపులము, ప్రాణరూపిణులము. ఓ రాజా! ఎవడు మమ్ము విప్రులకు దానము చేయునో వానిని ఉద్ధరింపచేసెదము (10). ఓ రాజా! ఎవడు జితవ్రతుడై మమ్ము నిత్యము బ్రాహ్మణులకు ఒసంగుచుండునో అతడు మాకందరకు ప్రియమైనవాడు. వానిని తరింపచేసెదము (11).

మూ॥ స్థావరం జఙ్గమం కించి దస్మాభి ర్వ్యాప్తం జగత్,
యోఽస్మాన్దదాతి[2] విప్రేభ్యో స్తం రాజన్ పారయామసి॥ ॥12॥

హవ్యం కవ్యం యదమృతం యత్కించి దుపభుజ్యతే,
యద్ధీరయశ్చయో దద్యాత్తం రాజన్ పారయామసి॥ ॥13॥

ఇత్యేతాం వైదికీం గాథాం యః శృణోతి స్మరేతవా,
పఠతే భక్తి మాపన్న స్తం రాజన్ పారయామసి॥ ॥14॥

తా॥ స్థావరజఙ్గమరూపమైన ఏ జగత్తు కలదో అది అంతయు మాచే వ్యాపించబడినది. ఓ రాజా! అట్టి మమ్ము ఎవడు విప్రులకు దానము చేయునో అట్టివానిని మేము తరింపచేయుదుము (12). హవ్య (దేవతలకొసంగబడు అన్నము) కవ్య (పితరులకివ్వబడు అన్నము) రూపమైన ఏ అమృతము కలదో, ఏదో కొంచెము భుజింపబడుచున్నది ఏదైతే సర్వశ్రేష్ఠమైన పదార్థమో, అట్టిదానిని ఎవరైతే దానము చేసెదరో, ఓ రాజా! అట్టివానిని తరింపచేయగలను (13).

1) త్యం దృశ్యాదృశ్యేభ్య ఏవచ. ఉ... 2) ...తి సర్వేభ్య...

ఈ విధమైన ఈ వైదిక గాథను ఎవడు వినునో, పఠించునో, లేదా భక్తిగలవాడై స్మరించునో, ఓ రాజా! వానిని తరింపచేయుదుము (14).

బ్రహ్మోవాచ :-

మూ॥ యత్రైషా పఠితా గాథా సోమేన సహ రాజ్ఞా,
గంగాతీరే చోషధీభిర్ధాన్యతీర్థం తదుచ్యతే॥ ॥15॥

తతః ప్రభృతి తత్తీర్థం ఔషధ్యం సౌమ్యమేవ చ,
అమృతం వేద గాథం చ మాతృతీర్థం తథైవ చ॥ ॥16॥

తా॥ ఏ గంగా తటమునందైతే ఓషధులచే రాజైన చంద్రునితో గూడి ఈ గాథ చదువబడినదో అట్టి ఈ తీర్థము ధాన్య తీర్థమని చెప్పబడుచున్నది (15). అప్పటినుండి ఆ తీర్థము ఔషధ్య తీర్థమని, సౌమ్యతీర్థమని, అమృత తీర్థమని, వేదగాథా తీర్థమని, మాతృ తీర్థమనియు చెప్పబడుచున్నది (16).

మూ॥ ఏషుస్నానం జపో హోమో దానం చ పితృతర్పణమ్,
అన్నదానం తు యః కుర్యాత్తదానన్త్యాయ కల్పతే॥ ॥17॥

షట్‌శతాదిక సాహస్రం తీర్థానాం తీరయోర్ద్వయోః,
సర్వపాప నిహన్త్రాణాం సర్వసంపద్వివర్ధనమ్॥ ॥18॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే గౌతమీమాహాత్మ్యే
ధ్యానతీర్థాది షట్‌శతాధిక సహస్ర తీర్థవర్ణనం నామ వింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకపంచాశత్తమోఽధ్యాయః॥

తా॥ వీనిలో స్నానము, జపము, హోమము, దానము, పితృతర్పణము మరియు అన్నదానములను ఎవడు చేయునో అతనికది అనన్త ఫలమునొసంగును (17). ఉభయతీరములందును సర్వపాపములను నశింపచేయునట్టి ఒకవేయి ఆరువందల తీర్థములు కలవు. అవియన్నియు సర్వసంపదలను సమకూర్చునట్టివి (18).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థ మాహాత్మ్యమునందు తీర్థమాహాత్మ్యమునందు
దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున
ధ్యానతీర్థము మొదలైన ఒకవేయి ఆరువందల తీర్థముల వర్ణనమను ఒకవంద ఇరువదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఏబది ఒకటవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకవింశత్యధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్విపంచాశత్తమోఽధ్యాయః

52. విదర్భాసంగమ రేవతీ సంగమాది తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ విదర్భాసఙ్గమం పుణ్యం రేవతీసఙ్గమం తథా,
తత్ర యద్వృత్తమాఖ్యాస్యే యత్పురాణావిదో విదుః॥ ॥1॥

తా॥ బ్రహ్మ చెప్పెను - పుణ్యమైన విదర్భాసంగమతీర్థము, రేవతీ సంగమ తీర్థములను గూర్చి పురాణవేత్తలు ఎరింగిన విధముగ యథాతథముగ చెప్పగలను శ్రద్ధగా వినుము (1).

మూ॥ భరద్వాజ ఇతి ఖ్యాత ఋషిరాసీత్తపోఽధికః,
తస్య స్వసారేవతీతి కురూపా వికృత స్వరా ॥2॥
తాం దృష్ట్వా వికృతాం భ్రాతా భరద్వాజః ప్రతాపవాన్॥
చిన్తయా పరయాయుక్తో, గఙ్గాయా దక్షిణే తటే ॥3॥

తా॥ భరద్వాజుడను పేరుగల అధిక తపోధనుడైన ప్రఖ్యాతుడైన ఒక ఋషియుండెను. రేవతి యనెడు ఒక సోదరి అతనికి గలదు. ఆమె కురూపురాలు, వికృతస్వరూపముగలది (2). వికారరూపము గల ఆమెను చూచి ప్రతాపవంతుడైన సోదరుడగు భరద్వాజుడు గంగానదీ దక్షిణతటమున మిక్కిలి విచారగ్రస్తుడై యుండెను (3).

మూ॥ కస్మై దద్యా మిమాం కన్యాం స్వసారం భీషణాకృతిమ్,
న కశ్చిత్ప్రతి గృహ్ణాతి దాతవ్యా చ స్వసా తథా॥ ॥4॥

అహో భూయాన్న కస్యాపి కన్యా దుఃఖైకకారణమ్,
మరణం జీవతోఽప్యస్య ప్రాణినస్త పదే పదే॥ ॥5॥

ఏవం విమృశతస్తస్య స్వాశ్రమే చాతిశోభనే,
ద్రష్టుం మునివరః ప్రాయాద్ భరద్వాజం యతవ్రతమ్॥ ॥6॥

తా॥ భయంకరాకారము గల సోదరియైన ఈ కన్యను ఎవరికిచ్చెదను? ఎవడును ప్రతిగ్రహించుటలేదు. సోదరిని ఎవరికో ఒకరికి ఈయవలసినదేకదా (4). ఆహా! కేవలము దుఃఖకారణమైన కన్య ఎవ్వరికిని ఉండవద్దు. ఆ ప్రాణికి జీవించియుండగనే పదే పదే మరణమనుభవింపతగునుగదా (5). ఇట్లు విమర్శించుకొనుచుండగ మిక్కిలి అందమైన అతని ఆశ్రమమునకు యతవ్రతుడైన భరద్వాజ మహర్షిని చూచుటకై ఒకానొక మునివరుడు చేరుకొనెను(6).

మూ॥ ద్వ్యష్టవర్షః శుభవపుః శాన్తో దాన్తో గుణాకరః,
నామ్నా కఠ ఇతిఖ్యాతో భరద్వాజం ననామ సః॥ ॥7॥

విధివత్పూజ్య తం విప్రం భరద్వాజః కఠం తథా,
తస్యాఽఽ గమనకార్యం చ పప్రచ్ఛ పురతః స్థితః॥ ॥8॥

తా॥ పదునారు సంవత్సరముల ప్రాయము, శుభమైన శరీరము కలవాడు, శాన్తుడు, దాన్తుడు, సుగుణాకరుడు, కఠుడను పేరుకలవాడు అతడు భరద్వాజుని చేరవచ్చి నమస్కరించెను (7). అప్పుడా భరద్వాజుడు కఠుడను ఆ విప్రుని విధివిధానము పూజించి అతని ముందు నిలిచినవాడై అతని ఆగమన కారణమును గూర్చి ప్రశ్నించెను (8).

మూ॥ కఠోఽప్యాహ భరద్వాజం విద్యార్థ్యహముపాగతః,
తథా చ దర్శనాకాంక్షీ యద్యుక్తం తద్విధీయతామ్॥ ॥9॥

భరద్వాజః కఠం ప్రాహ అధీష్వ యదభీప్సితమ్,
పురాణం స్మృతయో వేదా ధర్మస్థానాన్యనేకశః॥ ॥10॥

తా॥ కఠుడును భరద్వాజునితో "నేను విద్యార్థినై వచ్చితిని, అంతేకాక తమ దర్శనమును కోరియు వచ్చితిని. ఏది తగిన అది గావించనగును" అని పలికెను (9). అప్పుడు భరద్వాజుడు కఠునితో ఇట్లనెను - "నీకేది ఇష్టము అది చదువుకొందువుగాక. పురాణము, స్మృతులు, వేదములు, ఇట్లు ధర్మాస్థానములనేకములు గలవు" అని(10).

మూ॥ సర్వం వేద్మి మహాప్రాజ్ఞ రుచిరం వద మా చిరమ్,
కులీనో ధర్మనిరతో గురుశుశ్రూషణే రతః,
అభిమానీ శ్రుతధరః శిష్యః పుణ్యైరవాప్యతే॥ ॥11॥

తా॥ ఓ మహాప్రాజ్ఞా! సర్వము నెరుగుదును. జాగుచేయవద్దు. మంచిగా చెప్పుము. సత్కులమున పుట్టినవాడు, ధర్మాసక్తుడు, గురుశుశ్రూషయందాసక్తిగలవాడు, అభిమానవంతుడు, వినిన విషయమును ధారణగావించువాడు, నగు శిష్యుడు పుణ్యము చేసినగాని లభింపడు (11).

కఠ ఉవాచ :-
మూ॥ అధ్యాపయస్వ భో బ్రహ్మఞ్ఛిష్యం మాం వీతకల్మషమ్,
శుశ్రూషరణతరం భక్తం కులీనం సత్యవాదినమ్॥ ॥12॥

తా॥ ఓ బ్రహ్మా! నిష్పాపుడను, గురుశుశ్రూషణయందాసక్తుడను, భక్తుడను, కులీనుడను, సత్యవాదిని శిష్యుడను అగు నాకు విద్యను బోధించుము (12) అని కఠుడు పలికెను.

బ్రహ్మోవాచ :-
మూ॥ తథే త్యుక్త్వా భరద్వాజః ప్రాదాద్విద్యామశేషతః,
ప్రాప్తవిద్యః కఠః ప్రీతో భరద్వాజమథాబ్రవీత్॥ ॥13॥

తా॥ బ్రహ్మ చెప్పెను - 'అట్లే'నని చెప్పి భరద్వాజుడు నిఃశేషముగ అన్ని విద్యలను బోధించెను. కఠుడు విద్యనేర్చి సంతోషమును పొందినవాడై అనంతరము భరద్వాజునితో ఇట్లనెను (13).

కఠ ఉవాచ :-
మూ॥ ఇచ్ఛేయం దక్షిణాం దాతం గురో తవ మనఃప్రియామ్,
వదస్వ దుర్లభం వాఽపి గురో తుభ్యం నమోఽస్తుతే॥ ॥14॥

విద్యాం ప్రాప్యాపి యే మోహాత్స్వగురోః పారితోషికమ్,
న ప్రయచ్ఛన్తి నిరయం తే యన్త్యాచన్ద్రతారకమ్॥ ॥15॥

తా॥ కథుడిట్లనెను – "ఓ గురూ! నీ మనస్సునకు ప్రియమైన దక్షిణను ఇయ్యగోరుచున్నాను. దుర్లభమైనను చెప్పుడు. ఓ గురూ! నీకు నమస్కారము. ఎవరైతే విద్యను పొందియు అజ్ఞానముచే గురువునకు పారితోషికమును ఇవ్వరో వారు సూర్యచంద్రులున్నంతకాలం నరకమును పొందెదరు" అని (15).

భరద్వాజ ఉవాచ :-
మూ॥ గృహాణ కన్యాం విధివద్ భార్యాం కురు మమ స్వసామ్,
అస్యాం ప్రీత్యా వర్తితవ్యం యాచేయం దక్షిణామిమామ్॥ ॥16॥

తా॥ భరద్వాజుడనెను – "నా సోదరియైన ఈ కన్యయను తీసుకొనుము. విధివిధానముగ భార్యను చేసుకొనుము. ఈమెయందు ప్రీతితో మెలగవలె దీనినే దక్షిణగా అడుగుచున్నాను" (16) అని.

కథ ఉవాచ :-
మూ॥ భ్రాతృవత్పుత్రవచ్చాపి శిష్యః స్యాత్తు గురోః సదా,
గురుశ్చ పితృవచ్చ స్యాత్సంబన్ధోఽత్ర కథం భవేత్॥ ॥17॥

తా॥ కథుడిట్లు చెప్పెను – గురువుగారికి శిష్యుడు ఎల్లప్పుడును సోదరునివలె, పుత్రునివలెను అగును. శిష్యునకు గురువు తండ్రివంటివాడు నగును. ఇట్టి స్థితిలో మన మధ్య ఈ సంబంధము ఎట్లు తగును? (17) అని.

భరద్వాజ ఉవాచ :-
మూ॥ మద్వాక్యం కురు సత్యం త్వం మమాఽజ్ఞా తవ దక్షిణా,
సర్వం స్మృత్వా కథాఽద్య త్వం రేవతీం భర తన్మనాః॥ ॥18॥

తా॥ నీవు నా వాక్యమును సత్యము చేయుము. నా ఆజ్ఞపాలనమే నీకు గురుదక్షిణా. ఓ కథా! ఈరోజు సర్వము స్మరించుకొమ్ము. రేవతియందు మనస్సు గలిగి రేవతిని భార్యగా గ్రహించుము (18).

బ్రహ్మోవాచ :-
మూ॥ తథేత్యుక్త్వా గురోర్వాక్యాత్కథో జగ్రాహ పాణినా,
రేవతీం విధివద్దత్తాం తాం సమీక్ష్య కథస్త్వథ॥ ॥19॥

[1]తత్రైవ పూజయామాస దేవేశం శంకరం తదా[2],
రేవత్యై రూపసంపత్యై శివ ప్రీత్యై చ రేవతీ॥ ॥20॥

సురూపా చారుసర్వాఙ్గీ న రూపేణోపమీయతే, ॥21॥

తా॥ బ్రహ్మ చెప్పెను – "అట్లే"నని చెప్పి గురువుగారి మాట ప్రకారము కథుడు రేవతిని పాణిగ్రహణము చేసెను. అనంతరము కథుడు విధివిధానముగ ఈయబడిన రేవతిని సమీక్షించి అప్పుడు అచ్చట దేవేశుడైన శంకరుని పూజించెను. శివప్రీతికై, రేవతీ రూపసంపత్తికై శివుని పూజించెను. తత్ఫలితముగ రేవతి మంచిరూపముకలదై అందమైన సర్వాంగములు కలదై సాటిలేని రూపముకలదయ్యెను (19, 20)

మూ॥ అభిషేకోదకే తత్ర రేవత్యాయద్వినిఃసృతమ్॥ ॥21॥

1) తథేవ. 2) ముదా.

సాఽభవత్తత్ర గఙ్గాయాం తస్మాత్తన్నామతో నదీ,
రేవతీతి సమాఖ్యాతా రూపసౌభాగ్యదాయినీ॥ ॥22॥

తా॥ అచ్చట రేవతీ అభిషేకముచే పారిన ఏ నీరు కలదో (21) అది ఆమెపేరుతోనే వెడలి గంగలో రేవతి యని పిలువబడినదై రూపసౌభాగ్యదాయినియైనది (22).

మూ॥ పునర్దర్భైశ్చ వివిధైరభిషేకం చకార సః,
పుణ్యరూపత్వ సంసిద్ధ్యై విదర్భా తదభూన్నదీ॥ ॥23॥

తా॥ పుణ్యరూపత్వ సిద్ధికి గాను ఆ కతుడు వివిధ దర్భలచే ఆమెను అభిషేకించెను. అది విదర్భానదియైనది (23).

మూ॥ శ్రద్ధయా సంగమే స్నాత్వా రేవతీగంగయోర్నరః,
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే॥ ॥24॥

తథా విదర్భాగౌతమ్యోః సఙ్గమే శ్రద్ధయా మునే,
స్నానం కరోత్యసౌ యాతి భక్తిం ముక్తిం చ తక్షణాత్॥ ॥25॥

తా॥ శ్రద్ధతో మానవుడు రేవతీ-గఙ్గా నదుల సఙ్గమమున స్నానమాచరించినవాడై సర్వపాపములను బాసి విష్ణులోకమున గౌరవించబడుచున్నాడు (24). అట్లే నరుడు విదర్భా-గౌతమీ నదుల సంగమమున శ్రద్ధగా స్నానము చేసినవాడు, ఓ మునీ! తత్క్షణమే భక్తిని, ముక్తిని పొందుచున్నాడు (25).

మూ॥ ఉభయోస్తీరయోస్తత్ర తీర్థానాం శతముత్తమమ్,
సర్వపాపక్షయకరం సర్వసిద్ధిప్రదాయకమ్॥ ॥26॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
విదర్భా సఙ్గమ-రేవతీ సఙ్గమాది తీర్థవర్ణనం నామ ఏకవింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్విపఞ్చాశత్తమోఽధ్యాయః॥

తా॥ అచట గౌతమిలో ఉభయతీరములందును సర్వపాపములను క్షయముగావించెడు, సకల సిద్ధులను చేకూర్చెడు ఉత్తమములైన నూరు తీర్థముల కలవు (26).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున విదర్భా సంగమ-రేవతీ సంగమము మొదలుగాగల తీర్థవర్ణనము అనెడు ఒకవంద ఇరువదియొకటవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున ఏబది రెండో అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వావింశత్యధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రిపఞ్చాశత్తమోఽధ్యాయః

53. పూర్ణాది తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పూర్ణతీర్థమితి ఖ్యాతం గఙ్గాయా ఉత్తరే తటే,
తత్ర స్నాత్వా నరోఽజ్ఞానాత్తథాఽపి శుభమాప్నుయాత్॥ ॥1॥

పూర్ణతీర్థస్య మాహాత్మ్యం వర్ణ్యతే కేన జన్తునా[1],
స్వయం సంస్థీయతే యత్ర చక్రిణా చ పినాకినా॥ ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పుచున్నాడు - గంగానదికి ఉత్తర తీరమున పూర్ణతీర్థమని ప్రసిద్ధమైనది. నరుడు అచ్చట తెల్యక స్నానము చేసినను శుభములను పొందును (1). ఎక్కడనైతే హరిహరులు స్వయముగ నివసించుచున్నారో అట్టి పూర్ణతీర్థము యొక్క మాహాత్మ్యము ఏ ప్రాణి వర్ణించజాలును? (2)

మూ॥ పురా ధన్వన్తరిర్నామ కల్పాదావాయుషః సుతః,
ఇష్ట్వా బహువిధైర్యజ్ఞైరశ్వమేధపురః సరైః॥ ॥3॥

దత్త్వా దానాన్యనేకాని భుక్త్వా భోగాంశ్చ పుష్కలాన్,
విజ్ఞాయ భోగవైషమ్యం పరం వైరాగ్యమాశ్రితః॥ ॥4॥

గిరిశృఙ్గేఽమ్బుధేః పారే తథే గఙ్గానదీతటే,
శివవిష్ణ్వోర్గృహే వాపి విశేషాత్పుణ్యసఙ్గమే॥ ॥5॥

తప్తం హుతం చ జప్తం చ సర్వమక్షయతాం వ్రజేత్,
ధన్వన్తరి రితి జ్ఞాత్వా తత్ర తేపే తపో మహత్॥ ॥6॥

తా॥ పూర్వము కల్పాది యందు ఆయువు యొక్క పుత్రుడు ధన్వంతరి యను వాడుండెను. అతడు అశ్వమేధాది బహువిధ యజ్ఞములు చేసి అనేక దానాలు గావించి, పుష్కములైన భోగములను అనుభవించి, భోగముల యందు విషమ పరిణామమును గ్రహించి మిక్కిలి వైరాగ్యమును పొందెను (3, 4). గిరిశృఙ్గమునందుగాని, సముద్రతీరమున గాని, అట్లే గంగానదీ తటమునగాని శివ-విష్ణు మందిరములందుగాని విశేషించి పుణ్య సంగమమున గాని (5) చేసిన తపస్సు, యజ్ఞము, జపము సర్వమును అక్షయమైన ఫలప్రాప్తిని కలిగించును అను విషయమును తెలుసుకొని ధన్వంతరి అచ్చట గొప్ప తపస్సు చేసెను (6).

మూ॥ జ్ఞాన వైరాగ్య సమ్పన్నో భీమేశ చరణాశ్రయః,
తప శ్చకార విపులం గఙ్గాసాగరసఙ్గమే॥ ॥7॥

1) దేహినా

తా॥ ఆయన జ్ఞానవైరాగ్య సంపన్నుడై భీమేశ్వరుని చరణముల నాశ్రయించినవాడై గంగా-సాగరసంగమమున మహత్తరమైన తపస్సు చేసెను (7).

మూ॥ పురా చ నికృతో రాజ్ఞా రణం హిత్వా మహాసురః
సహస్రమేకం వర్షాణాం సముద్రం ప్రావిశద్భయాత్॥ ॥8॥

ధన్వన్తరై వనం ప్రాప్తే రాజ్యం ప్రాప్తే తు తత్సుతే,
విరాగం చ గతే రాజ్ఞి తతః ప్రాయందధార్ణవాత్॥ ॥9॥

తా॥ పూర్వము రాజైన ధన్వంతరిచే పీడించబడిన మహాసురుడు ఒకవేయి సంవత్సరములు ఈతని భయమునకు వెరసి ఒకవేయి సంవత్సరములు సముద్రమున ప్రవేశించి నివసించియుండెను (8). రాజైన ధన్వంతరి వైరాగ్యమును పొంది, వనమును చేరినవాడు అగుచుండగ అతని కుమారుడు (ధన్వంతరి పుత్రుడు) రాజ్యమును పొందినవాడు కాగా, అప్పుడా రాక్షసుడు సముద్రము నుండి బయటకు వచ్చెను (9).

మూ॥ తపస్యన్తం తమోనామ బలవానసురో మునే,
గఙ్గాతీరం సమాశ్రిత్య రాజా ధన్వన్తరిర్యతః॥ ॥10॥

జపహోమరతో నిత్యం బ్రహ్మజ్ఞాన పరాయణః
త రిపుం[1] నాశయామీతి తమసా ప్రాయాదధార్ణనాత్॥ ॥11॥

నాశితో బహుశో-నేన రాజ్ఞా బలవతా త్వహమ్,
తం రిపుం[2] నాశయామీతి తమసా ప్రయా దధార్ణవాత్॥ ॥12॥

తా॥ ఓ నారదమునీ! తముడనే బలవంతుడైన అసురుడు - "రాజైన ధన్వన్తరి యతచిత్తుడై, గంగాతీరమును ఆశ్రయించి, బ్రహ్మజ్ఞాన పరాయణుడు, నిత్యము జపహోమ తత్పరుడై యున్నాడు. అట్లు తపస్సు చేయుచున్న శత్రువును నశింపచేయుదున"ని తలచి తమాసురుడు సముద్రమునుండి బయటకు వచ్చెను (10, 11). "బలవంతుడైన ఈ రాజుచే నేను అనేకమారులు నశింపచేయబడినాను. కావున ఆ శత్రువును నాశనము చేతునని" తలచి ఆ తముడు సముద్రము నుండి బయల్వెడలెను (12).

మూ॥ [3]మాయయా ప్రమదారూపం కృత్వా రాజానమభ్యగాత్,
నృత్యగీతవతీ సుభ్రుర్వస్తన్తీ చారుదర్శనా॥ ॥13॥

తాం దృష్ట్వా చారుసర్వాఙ్గీం బహుకాలం నయాన్వితామ్[4],
శాన్తామనువ్రతాం[5] భక్తాం కృపయా చాబ్రవీన్నృపః[6]॥ ॥15॥

తా॥ ఆ తముడు మాయతో ప్రమదా రూపమును దాల్చినవాడై రాజు యొక్క సమీపమునకు వెళ్లెను. అందమైన కనుబొమలు గలదై నవ్వుచు అందముగా అగుపడుచున్నదై నృత్యగీతములు కలదై రాజును సమీపించెను (13). అందమైన అన్ని అవయవములు కల్గి నీతితో కూడినదై శాన్తము, భక్తి కలదై, అనువ్రతయగుచున్న ఆమెను చాలాసేపు గమనించి రాజు దయగలవాడై ఇట్లనెను (15).

1) ఘ నృపం. 2) నృపం. 3) ఘ.తమస్తు. 4) ఘ.నయాన్వితః శా... 5) ఘ. నృపమాం భక్త్యా కృ. 6) క.జ. వీదిదమ్

నృప ఉవాచ :-

మూ॥ కాసి త్వం కస్య హేతోర్వా వర్తసే గహనే వనే,
కం దృష్ట్వా హర్షసీవ త్వం వద కల్యాణి పృచ్ఛతే॥ ॥15॥

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రమదా చాపి తద్వాక్యం శ్రుత్వా రాజానమబ్రవీత్॥ ॥16॥

తా॥ రాజనెను - "నీవు ఎవరు? ఏ కారణమున ఈ దట్టమైన అడవిలో నున్నావు. ఎవని చూచి సంతోషించుచు నున్నావు? కల్యాణీ! అడుగుచున్నాను చెప్పుము" అనెను (15). బ్రహ్మ ఇట్లు చెప్పెను - రాజు గారి మాటలు విని ఆ స్త్రీ కూడ రాజుతో ఇట్లనెను (16) -

ప్రమదోవాచ :-

మూ॥ త్వయి తిష్ఠతి కో లోకే హేతుర్హర్షస్య మే భవేత్,
అహమింద్రస్య యా లక్ష్మీస్త్వాం దృష్ట్వా కామసంభృతమ్॥ ॥17॥

హర్షాచ్చరామి పురతో రాజంస్తవ పునః పునః,
అగణ్యపుణ్యవిరహాదహం సర్వస్య దుర్లభా॥ ॥18॥

తా॥ ప్రమద చెప్పెను - "నీవుండగ నా హర్షమునకు లోకమున ఎవడు కారణమగును? నేను ఇంద్రుని లక్ష్మిని. కామపూర్ణుడవైన నిన్ను చూచి ఓ రాజా! నీముందు మరల మరల ఆనందముతో తిరుగుచున్నాను. అగణ్యములైన పుణ్యములు చేసుకొన్ననే గాని ఎవ్వరికేని నేను సులభురాలను కాను (17, 18) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతద్వచో నిశమ్యాఽఽశు తపస్త్యక్త్వా సదుష్కరమ్[1],
తామేవ మనసా ధ్యాయంస్తన్నిష్ఠస్తత్పరాయణః[2]॥ ॥19॥

తదేకశరణో రాజా బభూవ స[3] యదా తమః,
అన్తర్ధానం గతో బ్రహ్మ న్నాశయిత్వా తపో బృహత్[4]॥ ॥20॥

ఏతస్మిన్నన్తరేఽహం వై వరాన్దాతుం సమభ్యగామ్,
తం దృష్ట్వా విహ్వలీ భూతం తపోభ్రష్టం యథామృతమ్॥ ॥21॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఆమె మాటలు విని రాజైన ధన్వంతరి వెంటనే మిక్కిలి దుష్కరమైన తపస్సును వదలిపెట్టి, ఆమెనే మనస్సులో ధ్యానిస్తూ, ఆమెయందే మనోవాక్కాయములు నిల్పి కేవలము తదాయత్తుడై (19) ఆమెయే శరణము కలవాడయ్యెను. ఎప్పుడైతే ఆ తముడు ఆ గొప్పనైన తపస్సునంతయు నాశము చేసి అంతర్ధానము పొందెనో (20) అంతలో వరముల నిచ్చుటకై అచ్చట ఏతెంచితిని. తపోభ్రష్టుడు, విహ్వలుడును ఐన మృతునివలె నున్న అతని చూచితిని (21).

మూ॥ తమాశ్వాస్యాథ వివిధైర్హేతుభిర్నృపసత్తమమ్,
తవ శత్రుస్తమోనామ కృత్వా తాం తపసశ్చ్యుతిమ్॥ ॥22॥

1) ఘు.జ. దుస్త్యజమ్. *2)* ఘు.త్పరో-భవత్. అనాశయత్తపస్తస్య తమ కేనాపి హేతునా
3) ఘు.చ. *4)* ఘు.ధ. మహత్

చరితార్థో గతో రాజన్ న త్వం శోచితుమర్హసి,
ఆనన్దయన్తి ప్రమదా స్తాపయన్తి చ మానవమ్॥ ॥23॥

మూ॥ సర్వా ఏవ విశేషేణ కిము మాయామయీ తు సా,
తతః కృతాఞ్జలీ రాజా మామాహ విగతభ్రమః॥ ॥24॥

తా॥ వివిధములైన యుక్తులతో, ఉదాహరణలతో అప్పుడారాజును ఓదార్చి "తముడను నీ శత్రువు. నీకు తపశ్చ్యుతిని కలిగింపచేసి (22) చరితార్థుడై వెళ్లిపోయెను. ఓ రాజా! నీవు దుఃఖించతగదు. స్త్రీలు మానవుని ఆనందింపచేయుదురు. మరియు తపింపచేయుదురు (23). స్త్రీలందరును సాధారణముగ ఇట్టివారు కాగా, ఈమె విశేషించి మాయారూపిణి" అనిన విని రాజు కృతాఞ్జలియై భ్రమలు వీడి నాతో అనెను (24) -

రాజోవాచ :-
మూ॥ కిం కరోమి కథం బ్రహ్మంస్తపసః పారమాప్నుయామ్॥ ॥25॥

తా॥ "ఓ బ్రహ్మా! ఏమిచేయుదును? ఎట్లు తపస్సును పూర్తిచేయుదును" అని రాజు అడిగెను (25).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతస్తస్యోత్తరం ప్రాదాం దేవదేవం జనార్దనమ్,
స్తుహి సర్వప్రయత్నేన తతః సిద్ధిమవాప్స్యసి॥ ॥26॥

స హ్యశేషజగ త్స్రష్టా వేదవేద్యః పురాతనః,
సర్వార్థ సిద్ధిదః పుంసాం నాఽన్యోస్తి భువనత్రయే॥ ॥27॥

స జగామ నగశ్రేష్ఠం హిమవన్తం నృపోత్తమః,
కృతాఞ్జలిపుటో భూత్వా విష్ణుం తుష్టావ భక్తితః॥ ॥28॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అనంతరము ఆ రాజునకు ఇట్లు చెప్పితిని - "దేవదేవుడైన జనార్దనుని సర్వప్రయత్నముచే స్తుతించుము. అనంతరము నీ కార్యసిద్ధిని పొందెదవు (26). ఆయన వేదవేద్యుడు, పురాతనుడు, సకలజగత్స్రష్ట. మానవులకు సర్వార్థసిద్ధి కలిగించును. ముల్లోకములలోను ఈతనికి సాటివచ్చువాడు లేనేలేడు (27). అనంతరము ఆ రాజు పర్వతశ్రేష్ఠమై హిమవత్పర్వతమునకు వెళ్లెను. చేతులు జోడించి భక్తితో విష్ణువును స్తుతించెను (28).

ధన్వన్తరి రువాచ :-
మూ॥ జయ విష్ణో జయాచిన్త్య జయ జిష్ణో జయాచ్యుత,
జయ గోపాల లక్ష్మీశ జయ కృష్ణ జగన్మయ॥ ॥29॥

జయ భూతపతే నాథ జయ పన్నగశాయినే,
జయ సర్వగ గోవిన్ద జయ విశ్వకృతే నమః॥ ॥30॥

తా॥ ఓ విష్ణు నీకు జయమగుగాక, ఓ అచిన్త్య! నీకు జయము. నీ జయశీలా! నీకు జయము. అచ్యుతా! నీకు

జయము. ఓ గోపాలా నీకు జయము. లక్ష్మీశా! కృష్ణా! జగన్మయా! నీకు జయము (29). ఓ భూతపతే! ఓ నాథా! పన్నగశాయీ! నీకు జయము. ఓ సర్వవ్యాపీ! నీకు జయము. గోవిన్దా! నీకు జయము. ఓ విశ్వప్రష్టా నీకు నమస్కారము (30).

మూ॥ జయ విశ్వ భుజే[1] దేవ జయ విశ్వధృతే[2] నమః,
జయేశ[3] సదసత్వం వై జయ మాధవ ధర్మిణే॥ ॥31॥

జయ కామద కామ త్వం జయ రామ గుణార్ణవ,
జయ పుష్టిద పుష్టీశ ! జయ కల్యాణదాయినే॥ ॥32॥

తా॥ దేవా! విశ్వభోక్తా! నీకు జయము. విశ్వధారీ! నీకు నీకు నమస్కారము. ఓ జయేశా! నీవు సదసత్ స్వరూపుడవు కదా. ఓ మాధవా! ధర్మాత్మా! నీకు జయము (31). కోరికల దీర్చుస్వామి నీకు జయము. ఓ కామరూపా! రామా! గుణసాగరా! నీకు జయము. ఓ పుష్టిదాతా! పుష్టీశ్వరా! జయమగుగాక. ఓ కల్యాణదాయీ నీకు జయము (32).

మూ॥ జయ భూతప భూతేశ జయ[4] మానవిధాయినే,
జయ కర్మద కర్మ త్వం జయ పీతామ్బరచ్ఛద॥ ॥33॥

తా॥ ఓ భూతపాలకా! నీకు జయము. భూతేశా! సమ్మానదాతవైన నీకు జయము. ఓ కర్మదాతా! నీకు జయము. నీకు కర్మరూపుడవు. పీతాంబరధారీ! నీకు జయము (33).

మూ॥ జయ సర్వేశ సర్వస్వం జయ మఙ్గలరూపిణే,
జయ [5]సత్త్వాధినాథాయ జయ వేదేవిదే నమః॥ ॥34॥

జయ జన్మద జన్మిష్ఠ[6] పరమాత్మన్నమోస్తు తే,
జయముక్తిద ముక్తిస్త్వం[7] జయ భుక్తిద కేశవ॥ ॥35॥

తా॥ ఓ సర్వేశ్వరా! నీకు సర్వము. నీకు జయము. మంగలస్వరూపా! నీకు జయము. జీవాధిపతీ! నీకు నమస్కారము వేదవేత్తా నీకిదే వందనము (34). జన్మమునిచ్చువాడా! ఓ జన్మ ధారులందువాడా! నీకు జయము. ఓ పరమాత్మా! నీకు నమస్కారము. ముక్తునిచ్చువాడా! నీవే ముక్తిరూపుడవు. నీకు జయము కేశవా! భుక్తినిచ్చునట్టి ప్రభూ! నీకు జయము. (35)

మూ॥ జయ లోకద లోకేశ జయ పాప వినాశన,
జయ వత్సల భక్తానాం జయ చక్ర ధృతే[8]నమః॥ ॥36॥

జయ మానద మానస్త్వం జయ లోకనమస్కృత,
జయ ధర్మద ధర్మస్త్వం జయ సంసార పారగ॥ ॥37॥

జయ అన్నద అన్నం[9] త్వం జయ వాచస్పతే నమః,
జయ శక్తిద[10] శక్తిస్త్వం జయ క్షైత్రవరప్రద॥ ॥38॥

తా॥ ఓ లోకేశా! లోకులకు కోరికలనిచ్చువాడా నీకు జయము. పాప వినాశనా! నీకు జయము. వాత్సల్యముకలవాడా!

భక్తవత్సలా! జయము. చక్రధారీ! నీకు నమస్కారము (36). అభిమానమిచ్చువాడా! నీవే అభిమానరూపుడవు.

*1)*విశ్వవిదే *2)* పాశభృతే *3)* జయసత్యద స్త్యత్వం.జ. *4)* మాయావి *5)* చ సత్త్వద సత్త్వధృ జ.
6) జన్మత్వంప *7)* ముక్తీశ జయసర్వద మాధవ. *8)* క్రభృతే *9)* అన్నాత్మజ్ఞయ *10)* శక్త్యాత్మజ్ఞయ జ్ఞానవ
నీవు నమస్కారము. లోకులచే నమస్కరించబడెడు ప్రభూ! నీకు జయము. ధర్మరతిని కలుగజేయువాడా! నీవే ధర్మము. నీకు జయము. సంసారపారమును చేరినవాడా నీకు జయము (37). అన్నము నొసంగువాడా! నీవే అన్నము. నీకు జయము. ఓ వాక్పతీ! నీకు నమస్కారము. శక్తినొసంగువాడా! నీవే శక్తిరూపుడవు. నీకు జయము. జైత్రులైన (విజయులైన) వారికి వరమొసగెడు స్వామీ! నీకు జయము (38).

మూ॥ జయ యజ్ఞద యజ్ఞస్తవం జయ పద్మదలేక్షణ,
జయ దానద దానం త్వం జయ కైటభసూదన॥ ॥39॥

జయ కీర్తిద కీర్తిస్తవం జయ మూర్తిద మూర్తిధృక్,
జయ సౌఖ్యద సౌఖ్యాత్మిన్ జయ పావన పావన॥ ॥40॥

తా॥ యజ్ఞఫలదాతా! నీవే యజ్ఞస్వరూపుడవు, పద్మదళేక్షణా! జయము దానఫలదాతా జయము. నీవు దానరూపుడవు. కైటభమర్దనా! నీకు జయము (39). కీర్తిని కలిగించువాడా! నీవు కీర్తిస్వరూపుడవు. నీకు జయము. ప్రాణికోటికి రూపమునొసంగువాడా నీకు జయము. నీవు మూర్తిరూపుడవు. సౌఖ్యము నిచ్చువాడా! నీకు జయము. సౌఖ్యరూపా! పావనములకెల్ల పావనరూపా! నీకు జయము (40).

మూ॥ జయ శాన్తిద శాన్తిస్త్వం జయ శంకర సంభవ,
జయపానద పానస్త్వం జయ జ్యోతిః స్వరూపిణే॥ ॥41॥

జయ వామన విత్తేశ జయ ధూమపతాకినే,
జయ సర్వస్య జగతో దాతృమూర్తే నమోఽస్తు తే॥ ॥42॥

తా॥ శాన్తినొసంగువాడా! నీకు జయము. నీవే శాన్తిరూపుడవు. శంకరసంభవా నీకు జయము. పేయపదార్థముల నిచ్చువాడా నీకు జయము. పేయపదార్థ స్వరూపుడవు నీవే. జ్యోతిఃస్వరూపుడా నీకు జయము (41) వామనరూపా! ధనాధిపతీ! నీకు జయము. ధూమధ్వజా అగ్నీ నీవు జయించుమా! సంపూర్ణజగమునకు దాతృస్వరూపుడవైన నీకు నమస్కారము. నీకు జయము (42).

మూ॥ త్వమేవ లోకత్రయవర్తిజీవనికాయసంక్లేశవినాశదక్ష,
శ్రీపుణ్డరీకాక్ష కృపానిధే త్వం, నిధేహి పాణిం మమ మూర్ధ్ని విష్ణో॥ ॥43॥

తా॥ శ్రీ పుణ్డరీక నేత్రా! మూడు లోకములందుండు జీవకోటికి సంక్లేశములను నశింపచేయు దక్షుడవు నీవేకదా! ఓ కృపానిదే! విష్ణూ! నీవు నా శిరమున నీ పాణిని ఉంచుమా! (43).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏవం స్తువన్తం భగవాఞ్ఛఙ్ఖ చక్ర గదాధరః,
వరేణ ఛన్దయామాస సర్వకామ సమృద్ధిదః॥ ॥44॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇట్లు స్తుతించెడు ధన్వంతరిని గూర్చి పూజ్యుడైన శంఖచక్ర గదాధరుడైన శ్రీహరియైనట్టి సర్వకామసమృద్ధిని ఇచ్చెడు ప్రభువు వరమును కోరుకొమ్మని చెప్పెను (44).

మూ॥ ధన్వన్తరిः ప్రీతమనాः వరదానేన చక్రిణः,
వరదానాయ దేవేశం గోవిన్దం సంస్థితం పురః॥ ॥45॥

తమాహ నృపతిः ప్రహ్వాः సురరాజ్యం మమేప్సితమ్,
తచ్చ దత్తం త్వయా విష్ణో ప్రాప్తోఽస్మి కృతకృత్యతామ్॥ ॥46॥

తా॥ చక్రపాణి యొసగిన వరదానముచే ధన్వంతరి మిక్కిలి ఆనందించిన మనస్సుకలవాడై వరదానముచేయుటకై ముందు నిలిచియున్న దేవేశుడు అగు గోవిందుని (45) రాజగు ధన్వంతరి నమ్రుడై సురరాజ్యము నాకు కావలెనని అతనితో అనెను. మరియు ఓ విష్ణు! అది నీవు నాకిచ్చితివి. ఓ విష్ణు! నేను కృతకృత్యుడనైతిని (46) అని పలికెను.

మూ॥ స్తుతః సంపూజితో విష్ణుస్త్రైవాన్తర ధీయత,
తథైవ త్రిదశేశత్వమవాప నృపతిः క్రమాత్॥ ॥47॥

ప్రాగార్జితానేకకర్మపరిపాకవశాత్తతः,
త్రిःకృత్వో నాశమగమత్సహస్రాక్షः స్వకాత్పదాత్॥ ॥48॥

తా॥ ఇట్లు ధన్వంతరిచే స్తుతించబడినవాడై మరియు పూజించబడినవాడై విష్ణువు అక్కడే అంతర్ధానమునొందెను. విష్ణువు చెప్పినట్లు రాజు కాలక్రమమున త్రిదశాధిపత్యమును పొందెను (47). అనంతరము పూర్వకర్మ పరిపాక వశమున సహస్రాక్షుడు తన పదవినుండి ముమ్మారు భ్రష్టుడయ్యెను (48).

మూ॥ నహుషాద్వృత్రహత్యాయాः సిన్ధుసేనవధాత్తతः,
అహల్యాయాం చ గమనాద్యేన కేన చ హేతునా॥ ॥49॥

స్మారం స్మారం తత్తదిన్ద్రశ్చిన్తాసన్తాపదుర్మనాः,
తతः సురపతిः ప్రాహ వాచస్పతి మిదం వచः॥ ॥50॥

తా॥ మొదటిసారి వృత్రాసుర సంహారకారణమున నహుషుని ద్వారా దేవేంద్రుడు పదభ్రష్టుడయ్యెను. రెండవమారు సింధుసేనుని వధ కారణమున, మూడవమారు అహల్యాజారత్వ కారణమున ఇంద్రునకు పదవీచ్యుతి కలిగినది. ఇట్లు ఏదో ఒక కారణమున పదచ్యుతి కలుగుట వలన ఇంద్రుడు మెల్లెమెల్లెగా వ్యాకులచిత్తుడై సంతాపమును పొందెను. అనంతరము సురపతి వ్యాకులతతో బృహస్పతినిట్లు ప్రశ్నించెను (49, 50).

ఇన్ద్ర ఉవాచ :-

మూ॥ హేతునా కేన వాగీశ భ్రష్ట రాజ్యో భవామ్యహమ్,
మధ్యే మధ్యే పదభ్రంశాద్వరం నిఃశ్రీకతా నృణామ్॥ ॥51॥

గహనాం కర్మణాం జీవగతిం కో వేత్తి తత్త్వతः,
రహస్యం సర్వభావానాం జ్ఞాతుం నాన్యः ప్రగల్భతే॥ ॥52॥

తా॥ ఇంద్రుడిట్లనెను - ఓ వాగీశా! నేను ఏ కారణమున మధ్య మధ్య ఇట్లు రాజ్యభ్రష్టుడ నగుచున్నాను. మానవులకు మధ్య మధ్య పదవీభ్రంశమును పొందుటకంటే అసలు రాజ్యలక్ష్మిని పొందకుండటే మేలు (51). కర్మలయొక్క దుర్జ్ఞేయమైన జీవగతిని వాస్తవము ఎవరెరుంగుదురు? సర్వభావముల యొక్క రహస్యమును వేరొకరెవ్వరు తెలుసుకొన నేర్పు కలిగిలేరు (52).

బ్రహ్మోవాచ :-

మూ॥ బృహస్పతిర్వారిం ప్రాహ బ్రహ్మాణం పృచ్ఛ గచ్ఛ తమ్,
స తు జానాతి యద్భూతం భవిష్యచ్చాపి వర్తనమ్॥ ॥53॥

స తు వక్ష్యతి యేనేదం జాతం[1] తచ్ఛ మహామతే,
తావాగత్య మహాప్రాజ్ఞౌ నమస్కృత్య మమాన్తికమ్,
కృతాఞ్జలిపుటౌ భూత్వా మామూచతురిదం వచః॥ ॥54॥

తా॥ బ్రహ్మ చెప్పెను - బృహస్పతి దేవేంద్రునితో "బ్రహ్మ దగ్గరకు వెళ్లము. అతనిని అడుగుము. భూత-భవిష్యద్వృత్తాన్తములను కూడా ఆయన ఎరుంగగలడు (53). ఓ మహామతీ! ఏ కారణము వలన జరిగేనో అట్టి కారణమునాయన ఎరుంగగలడు" అని చెప్పెను. అప్పుడు మిక్కిలి ప్రాజ్ఞులైన వారిరువురు (ఇంద్ర బృహస్పతులు) నాచెంత చేరి నమస్కరించి చేతులు జోడించినవారై, నన్ను ఇట్లు అడిగిరి (54).

ఇన్ద్రబృహస్పతీ ఊచతుః :-

మూ॥ భగవాన్ కేన దోషేణ శచీభర్తా ఉదారధీః,
రాజ్యాత్ప్రభ్రశ్యతే నాథ సంశయం ఛేత్తుమర్హసి॥ ॥55॥

తా॥ ఇన్ద్ర బృహస్పతులిట్లడిగిరి - ఓ పూజ్య బ్రహ్మా! ఉదారబుద్ధిగల ఈ శచీభర్త ఏ దోషముచే ఇట్లు రాజ్యమునుండి అధికారభ్రంశమును గావించబడుచున్నాడు. నాథా! మా యీ సంశయమును నీవు ఛేదించ తగుదువు (55) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ తదాహ మబ్రవం బ్రహ్మంశ్చిరం ధ్యాత్వా బృహస్పతిమ్,
ఖణ్డధర్మాఖ్యదోషేణ తేన రాజ్యపదాచ్చ్యుతః॥ ॥56॥

దేశకాలాదిదోషేణ శ్రద్ధామన్త్రవిపర్యయాత్,
యథావ ద్దక్షిణాదానాదసద్ద్రవ్యప్రదానతః॥ ॥57॥

దేవభూదేవతావజ్ఞాపాతకాచ్చ విశేషతః,
యత్ఖణ్డత్వం స్వధర్మస్య దేహినాముపజాయతే॥ ॥58॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఓ బ్రహ్మా! అప్పుడు నేను చాలా సమయము ధ్యానించి బృహస్పతితో చెప్పితిని - ఇంద్రుడు ఖండధర్మమనెడి ఆ దోషముచే రాజ్యాధికారము నుండి చ్యుతుడయ్యెను (56). ఖండధర్మ మనగానేవియో రాబోయెడు రెండు శ్లోకములలో చెప్పబడుచున్నది. దేశ-కాలాది దోశముచే, శద్దా-మంత్రముల విపర్యయమువలన, యథోచితము దక్షిణ ఇవ్వనందువలన, అసద్ద్రవ్య ప్రదానము వలన, దేవతలను-బ్రాహ్మణులను అవజ్ఞ చేయుటవలన, విశేషించి పాతకము వలన ప్రాణులకు తమ ధర్మము యొక్క ఖండత్వము కలుచున్నది (57, 58).

మూ॥ తేనాతిమానసస్తాపః పదహానిశ్చదుస్త్యజా,
కృతోఽపి ధర్మోఽనిష్టాయ జాయతే క్షుబ్ధచేతసా॥ ॥59॥

కార్యస్య న భవేత్సిద్ధ్యై తస్మాదవ్యాకులాయ చ,
అసంపూర్ణే స్వధర్మే హి కిమనిష్టం న జాయతే॥ ॥60॥

తా॥ దానిచేత మానసాతీతమైన తాపము కలుగును. మరియు త్యజింపశక్యముకాని పదహానియు కలుగుచున్నది. క్షుబ్ధచిత్తుడై ధర్మము నాచరించినప్పటికిని అది అనిష్టఫలమునకే కారణమగుచున్నది (59). అందువలన కార్యసిద్ధికై ఆ ధర్మము ఉపకరించదు. అట్లే స్థిరచిత్తము కలుగుటకును ఉపయోగపడదు తమ ధర్మము సంపూర్ణముగా నెరవేర్చబడనప్పుడు అనిష్టము జరుగకుండునా ఏమి? (60).

మూ॥ తాభ్యాం యత్పూర్వవృత్తాన్తం తదప్యుక్తం మయాఽనఘ,
ఆయుషస్తు సుతఃశ్రీమాన్ధన్వన్తరిరుదారధీఃll ॥61॥

తమసా చ కృతం విఘ్నం విష్ణునా తచ్చనాశితమ్,
పూర్వజన్మసు వృత్తాన్తమిత్యాది పరికీర్తితమ్॥ ॥62॥

తచ్ఛ్రుత్వా విస్మితౌ చోభౌ మామేవ పునరూచతుఃll ॥63॥

తా॥ ఓ అనఘా! వారిరువురిచే పూర్వము చేయబడిన పాపమేదో, అది ఇదివరకే నాచే చెప్పబడినది. ఆయువు యొక్క కుమారుడు, ఉదారబుద్ధిగలవాడు పూజ్యుడైన ధన్వన్తరి. తమసుడను రాక్షసునిచే చేయబడిన విఘ్నమేది కలదో అది విష్ణువుచే నశింపచేయబడినది. మొదలైన పూర్వజన్మలందలి వృత్తాంతము చెప్పబడినది. అది విని ఆశ్చర్యపడిన వారిరువురు మరల నన్నే ప్రశ్నించిరి (61-63) -

ఇన్ద్రబృహస్పతీ ఊచతుః :-
మూ॥ తద్దోష ప్రతిబన్ధస్తు కేన స్యాత్సురసత్తమll ॥64॥

తా॥ ఇంద్రబృహస్పతులు పలికిరి - "ఓ సురోత్తమా! ఈ దోషప్రతి బన్ధము ఎట్లు అగునుగాక అని (64).

బ్రహ్మోవాచ :-
మూ॥ పునర్ధ్యాత్వా తావవదం శ్రూయతాం దోషకా(హా)రకమ్,
కారణం సర్వసిద్ధీనాం దుఃఖ సంసారతారణమ్॥ ॥65॥

శరణం తప్తచిత్తానాం నిర్వాణం జీవతామపి,
గత్వా తు గౌతమీం దేవీం స్తూయేతాం హరిశంకరౌ॥ ॥66॥

తా॥ బ్రహ్మ చెప్పెను - మరల ధ్యానించి వారిని గూర్చి చెప్పితిని - దోషహారకమైన ఉపాయమును చెప్పెదను - సర్వసిద్ధులు కలుగుటకు ఉపాయమును చెప్పుదును. అట్లే దుఃఖభూయిష్టమైన సంసారమును తరించు ఉపాయమును, తప్తచిత్తులకు శరణమైనదానిని, జీవించువారికి నిర్వాణసుఖమిచ్చు ఉపాయమును చెప్పెదను వినుడు - దేవియైన గౌతమీనదికి వెళ్లి అచ్చట హరి-హరులను స్తుతింతురుగాక (65, 66).

మూ॥ నోపాయోఽన్యోఽస్తి సంశుద్ధ్యై తౌ తాం హిత్వా జగత్రయే,
తదైవ జగ్మతురుభౌ గౌతమీం మునిసత్తమ,
స్నాతా[1]కృతక్షణౌ చోభౌ దేవౌ తుష్టువతుర్ముదా॥ ॥67॥

తా॥ ఓ మునిశ్రేష్ఠా! ఆ హరి-హరులను, గౌతమిని వదలి మరొక ఉపాయము ముల్లోకములలోను లేదు. అని చెప్పగ ఇంద్రబృహస్పతులిరువురు వెంటనే గౌతమీనదికి వెళ్లిరి. స్నానము చేసిరి. సావధానులై హరిహరుల నిరువురిని సంతోషముగా స్తుతించిరి (67).

1) కృతేక్షణ...

ఇన్ద్ర ఉవాచ :-

మూ॥ నమో మత్స్యాయ కూర్మాయ వరాహాయ నమో నమః,
నరసింహాయ దేవాయ వామనాయ నమో నమః॥ ॥68॥

నమోఽస్తు హయరూపాయ త్రివిక్రమ నమోఽస్తు తే,
నమోఽస్తు[1] బుద్ధరూపాయ రామరూపాయ కల్కినే॥ ॥69॥

తా॥ ఇంద్రుడు చెప్పెను - మత్స్య-కూర్మ-వరాహ రూపునకు నమస్కారము. నరసింహదేవునకు, వామనునకు నమస్కారము (68). అశ్వరూపునకు నమస్కారము. త్రివిక్రమా! నీకు నమస్కారము. బుద్ధ-రామ-కల్కి రూపునకు నమస్కారము (69).

మూ॥ అనన్తాయాచ్యుతాయేశ జామదగ్న్యాయ తే నమః,
వరుణేన్ద్ర స్వరూపాయ యమరూపాయ తే నమః॥ ॥70॥

పరమేశాయ దేవాయ నమస్త్రైలోక్యరూపిణే,
బిభ్రత్సరస్వతీం వక్త్రే సర్వజ్ఞోఽసి నమోస్తు తే॥ ॥71॥

లక్ష్మీవానస్యతో లక్ష్మీం బిభ్రద్వక్షసి చానఘ,
బహు బాహూరూపాదస్త్వం బహుకర్ణాక్షిశీర్షకః,
త్వామేవ సుఖినం ప్రాప్య బహవః సుఖినో-భవన్॥ ॥72॥

తా॥ అనంతుడవు, అచ్యుతుడవు, జమదగ్ని సంభవుడవగు నీకు నమస్కారము. వరుణ, ఇన్ద్ర రూపుడును, యమస్వరూపుడునగు నీకు నమస్కారము (70). దేవుడైన పరమేశునకు, త్రైలోక్య స్వరూపునకు నీకు నమస్కారము. వక్త్రమున సరస్వతిని వహించుచున్న సర్వజ్ఞుడవైన నీకు నమస్కారము (71). లక్ష్మీవంతుడవు. అందువలన లక్ష్మీ వక్షమున భరించుచున్నావు. ఓ అనఘా లేక బాహువులు, ఊరువులు, పాదములు కలవాడవీవు. అనేక కర్ణములు, అనేక నేత్రములు, శీర్షము కలవాడవు. అట్టి సుఖవంతుడవైన నిన్ను పొంది చాలామంది సుఖవంతులైరి(72).

మూ॥ తావన్నిఃశ్రీకతా పుంసాం మాలిన్యం దైన్యమేవ వా,
యావన్న యాన్తి శరణం హరే త్వాం కరుణార్ణవమ్॥ ॥73॥

తా॥ ఓ హరీ! పురుషులు కరుణాసముద్రడవైన నిన్ను ఎంతవరకు శరణు పొందరో, అంతవరకు పురుషులకు దారిద్ర్యము, మాలిన్యము, లేదా దైన్యము కలుగును (73).

బృహస్పతి రువాచ :-

మూ॥ సూక్ష్మం పరంజో(జ్యో)తి రనన్తరూపమోంకారమాత్రం ప్రకృతేః పరంయత్
చిద్రూపమానన్దమయం సమస్తమేవం వదన్తీశ ముముక్షవస్త్వామ్॥ ॥74॥

ఆరాధాయన్త్యత్ర భవన్తమీశం, మహామఖైః పఞ్చభిరప్యకామాః,
సంసారసింధోః పరమాప్తకామా, విశన్తి దివ్యం భువనం వపుస్తే॥ ॥75॥

1) స్తు రామరామాయ బౌద్ధరూపాయ క.....

తా॥ బృహస్పతి ఇట్లు స్తుతించెను - ఓ ఈశా! మోక్షేచ్ఛగలవారు నిన్ను సూక్ష్ముడు, ప్రత్యక్షముకంటె పరమరూపుడు, ఉత్కృష్టుడు, జ్యోతిస్వరూపుడు, అనంతరూపుడు, ఓంకారమాత్రుడు, ప్రకృతికంటె విశిష్టమైనవాడు, చిద్రూపుడు, ఆనందస్వరూపుడు, మరియు విశ్వరూపుడు అని ఇట్లు చెప్పుచున్నారు (74). నిష్కాములైన యోగులు పంచమహా యజ్ఞములద్వారా పూజ్యుడవు, ఈశుడవును ఐన నిన్ను ఆరాధించుచున్నారు. సంసార సముద్రమును తరింపగోరువారు దివ్యమగు భువనమైన నీ శరీరమును ప్రవేశించుచున్నారు(75).

మూ॥ సర్వేషు సత్త్వేషు సమత్వ బుద్ధ్యా, సంవీక్ష్య షట్ సూర్మిషు శాన్తభావాః,
జ్ఞానేన తే కర్మఫలాని హిత్వా, ధ్యానేన తే త్వాం ప్రవిశన్తి శంభో!॥ ॥76॥

న జాతధర్మాణి న వేదశాస్త్రం, న ధ్యానయోగో న[1]సమాధిధర్మః,
రుద్రం శివం శంకరం శాన్తచిత్తం, భక్త్యా దేవం సోమమహం నమస్యే॥ ॥77॥

మూర్ఖోఽపి శంభో తవ పాదభక్త్యా, సమాప్నుయాన్ముక్తిమయీంఃతనుం తే,
జ్ఞానేషు యజ్ఞేషు తపస్సుచైవ, ధ్యానేషు హోమేషు మహాఫలేషు॥ ॥78॥

సంపన్నమేతత్ఫల ముత్తమం యత్సోమేశ్వరే భక్తిరహర్నిశం యత్,

తా॥ ఓ శంభూ! సమస్త ప్రాణులందు సమత్వబుద్ధితో చూచి, ఆకలి-దప్పికలు, లోభ-మోహములు శీతోష్ణములనెడు ఆరు క్లేషములందు శాన్తభావులై నీ జ్ఞానముచే కర్మఫలములను వీడి ఆ ముముక్షువులు ధ్యానముచే నిన్ను ప్రవేశించుచున్నారు (76). నాలో జాతిధర్మములు లేవు, వేదశాస్త్రముల జ్ఞానము లేదు, ధ్యానయోగము లేదు, సమాధి ధర్మము లేదు, కాని రుద్రుడు, శివుడు, శంకరుడు, శాన్తచిత్తుడు, దేవుడైన సోముడు నగు నిన్ను భక్తితో నమస్కరించుచున్నాను (77). ఓ శంభూ! మూర్ఖుడైనను నీ పాదములందలి భక్తిచే ముక్తిమయమైన నీ శరీరమును పొందునుగాక. జ్ఞానములందు, యజ్ఞములందు, తపస్సులందు, ధ్యానములందు, హోమములందు, మహాఫలప్రదాయక కార్యములందు ఏ ఉత్తమమైన ఫలము సమ్పన్నమగునో సోమేశ్వరునియందు అహర్నిశము కలిగిన భక్తి ఆ ఫలమును కలుగజేయును (78).

మూ॥ స్వర్గస్య జీవస్య సదా ప్రియస్య, ఫలస్య దృష్టస్య తథా శ్రుతస్య॥ ॥79॥

స్వర్గస్య మోక్షస్య జగన్నివాస, సోపానపఙ్క్తిస్తవ భక్తిరేషా,
త్వత్పాదసంప్రాప్తిఫలాప్తయే తు సోపానపఙ్క్తిం న విదన్తి ధీరాః॥ ॥80॥

తా॥ ఓ జగన్నివాసా! తమయందలి ఈ భక్తి స్వర్గఫలదాయకము, జీవుల ప్రియమైన దృష్టఫలమును-శ్రుతఫలమును

ఐన స్వర్గమునకు మరియు మోక్షమునకు సోపానపంక్తి యగుచున్నది. నీ పద సంప్రాప్తి ఫలమునొందుటకై సోపాన పంక్తియైన దీనిని ధీరులు తెల్సుకొనలేకపోవుచున్నారు (79, 80).

మూ॥ తస్మాద్దయాలో మమ భక్తిరస్తు, నైవాస్త్యుపాయస్తవ రూపసేవా,
ఆత్మీయమాలోక్య మహత్త్వమీశ, పాపేషు చాస్మాసు కురు ప్రసాదమ్॥ ॥81॥

స్థూలం చ సూక్ష్మం త్వమనాది నిత్యం, పితా చ మాతాయదసచ్చ సచ్చ,
ఏవం స్తుతో యః శ్రుతిభిః పురాణైర్నమామి సోమేశ్వరమీశితారమ్॥ ॥82॥

తా॥ ఓ దయగలవాడా! కాబట్టి నాకు నీయందు భక్తియుండుగాక, నీ రూపసేవకంటే వేరు ఉపాయము లేదుగదా. ఓ ఈశా! నీ మహత్త్వమున ఆలోచించుకొని, పాపులమైన మాయందు అనుగ్రహమును గావించుము (81). నీవు స్థూలము, సూక్ష్మమును, అనాది, నిత్యమును, పితా, మాతా అట్లే ఏదైతే అసత్తు, సత్తు కలదో అట్టివాడవని శ్రుతులచే, పురాణములచే స్తుతించబడుచున్నావు. ఓ సోమేశ్వరా! అట్టి ఈశుడవైన నిన్ను నమస్కరించుచున్నాను (81, 82).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రీతౌ హరిహరావూచతుస్త్రిదశేశ్వరౌ॥ ॥83॥

తా॥ బ్రహ్మ చెప్పెను - అనంతరము ప్రసన్నులైన హరిహరులగు త్రిదశేశ్వరులిట్లనిరి (83).

హరిహరావూచతుః :-

మూ॥ వ్రియతాం యన్మనోభీష్టం యద్వరం చాతిదుర్లభమ్॥ ॥84॥

తా॥ హరిహరులు చెప్పిరి - ఏ వరము నీ మనస్సునకు నచ్చినదో, ఏది అతిదుర్లభమైన వరమో, దానిని కోరుకొనుము (84) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇన్ద్రః ప్రాహ సురేశానం మద్రాజ్యం తు పునఃపునః,
జాయతే భ్రశ్యతే చైవ తత్పాపముపశామ్యతామ్॥ ॥85॥

యథా స్థిరోఽహం రాజ్యే స్యాం సర్వం స్యాన్నిశ్చలం మమ,
సుప్రీతౌ యది దేవేశౌ సర్వం స్యాన్నిశ్చలం సదా॥ ॥86॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ఇంద్రుడు సురేశానుడగు శివునితో "నా రాజ్యము మాటిమాటికి కలుగుచున్నది. చేజారిపోవుచున్నది. అందుకు కారణమైన పాపము ఉపశమింప చేయబడుగాక (85). నేను ఎట్లు రాజ్యమున (రాజ్యాధికారమున) స్థిరముగా నుందునో, నా సంపద అధికారము మొదలగునదంతయు నిశ్చలముగా నుండునో అట్లు గావించుడు. దేవేశులైన మీరిరువురు నాయెడ ప్రసన్నులైనచో నాదంతయు ఎల్లప్పుడును స్థిరముగా నుండుగాక" అని చెప్పెను(86).

మూ॥ తథేతి హరివాక్యం తావభినంద్యేదమూచతుః,
పరం ప్రసాద మాపన్నౌ తావాలోక్య స్మితాననౌ॥ ॥87॥

నిరపాయనిరాధారనిర్వికారస్వరూపిణౌ,
శరణ్యౌ సర్వలోకానాం భుక్తిముక్తిప్రదావుభౌ॥ ॥88॥

తా॥ ఆ హరిహరులు 'సరే'నని చెప్పి, ఇంద్రుని అభినందించి ఇట్లు చెప్పిరి. మిక్కిలి ప్రసన్నులైనవారును, ఇంద్రుని చూచిచిర్నగవుగలవారును, నిరపాయమైన, నిరాధారమైన, నిర్వికారమైన స్వరూపములు గలవారును సర్వలోకమునకు శరణమైనవారును, భుక్తి, ముక్తియు ఒసంగువారును అగు హరిహరులు ఇంద్రునితో ఇట్లనిరి (87, 88).

హరిహరావూచతుః :-

మూ॥ త్రిదైవత్యం మహాతీర్థం గౌతమీ వాఞ్ఛితప్రదా,
తస్యామనేన మన్త్రేణ కురుతాం స్నానమాదరాత్॥ ॥89॥

అభిషేకం మహేంద్రస్య మఙ్గలాయ బృహస్పతిః,
కరోతు సంస్మరన్నావాం సంపదాం స్థైర్యసిద్ధయే॥ ॥90॥

తా॥ ముగ్గురు దేవతలు గల మహాతీర్థమైన గౌతమీనది వాంఛితమును తీర్చగల శక్తి సంపన్నయైనది. ఆ గౌతమిలో ఈ మంత్రముచే ఆదరముగా స్నానము చేయబడుగాక (89). బృహస్పతి దేవేంద్రుని మంగళము కొరకు మరియు సంపదలకు స్థిరత్వ సిద్ధికై మా ఇరువురిని స్మరించుచు మహేంద్రుని అభిషేకము చేయుగాక అనుచు హరిహరులు ఇట్లు చెప్పిరి (90) -

మూ॥ ఇహ జన్మని పూర్వస్మిన్‌యత్కించిత్సుకృతం కృతమ్,
తత్సర్వం పూర్ణతామేతు గోదావరి నమోఽస్తు తే॥ ॥91॥

ఏవం స్మృత్వా తు యః కశ్చిద్‌గౌతమ్యాం స్నానమాచరేత్,
ఆవాభ్యాం తు ప్రసాదేన ధర్మః సమ్పూర్ణతామియాత్,
పూర్వజన్మకృతాద్దోషాత్స ముక్తః పుణ్యవాన్భవేత్॥ ॥92॥

తా॥ నాచే ఈ జన్మమున గాని, పూర్వజన్మమందుగాని ఏ కొంచెము పుణ్యము చేయబడినను అది పూర్ణతను పొందుగాక. గోదావరీ! నీకు నమస్కారము" (91). ఇట్లు స్మరించుచు ఎవ్వరైనను గౌతమీనదిలో స్నానమాచరించెదరో మా ఇరువురి అనుగ్రహముతో వారు గావించిన ధర్మము సంపూర్ణతను పొందును. అట్టివాడు పూర్వజన్మమున చేసిన దోషము నుండి ముక్తుడై పుణ్యవంతుడగును (92).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేతి చక్రతుః ప్రీతౌ సురేంద్రధిషణౌ తతః,
మహాభిఽషేక మింద్రస్య చకార ద్యుసదాం గురుః॥ ॥93॥

తా॥ బ్రహ్మ చెప్పెను - "అట్లే" నని పలికి సురేంద్ర బృహస్పతులు ప్రీతులై హరిహరులు చెప్పినట్లు చేసిరి. దేవగురువైన బృహస్పతి ఇంద్రునకు మహాభిషేకమును చేసెను (93).

మూ॥ తేనాభూద్యా నదీ పుణ్యా మఙ్గలేత్యుదితా తు సా,
తయా చ సఙ్గమః పుణ్యో గఙ్గాయాః శుభదస్త్వసౌ॥ ॥94॥

ఇంద్రేణ సంస్తుతౌ విష్ణుః ప్రత్యక్షోఽభూజ్జగన్మయః,
త్రిలోకసంమితాం శక్రో భూమిం లేభే జగత్పతేః॥ ॥95॥

తా॥ ఇంద్రుని అభిషేకముచే ఏ పుణ్యమైన నది పుట్టినదో అది 'మంగళా'యని పిలువబడినది. దానితో గలిగిన ఈ గంగా సంగమము పుణ్యమైనది. శుభదాయకమును ఐనది (94). ఇంద్రునిచే స్తుతించబడిన జగన్మయుడైన విష్ణువు ప్రత్యక్షమాయెను. జగత్పతి నుండి ఇంద్రుడు త్రిలోక సంమితమైన భూమిని పొందెను (95).

మూ॥ తన్నామ్నాచాపి విఖ్యాతో గోవిన్దో ఇతి తత్ర చ,
త్రిలోకసంమితా లబ్ధా తేన గౌర్వజ్రధారిణా॥ ॥96॥

దత్తా చ హరిణా తత్ర గోవిన్దస్తదభూద్ధరిః,
త్రైలోక్యరాజ్యం[1]యత్ప్రాప్తం హరిణాచ హరేర్మునే॥ ॥97॥

1) ఘు.చ. తత్ప్రాప్తం.

తా॥ వజ్రధారియైన దేవేంద్రునిచే అచ్చట త్రిలోకసంమితమైన భూమి పొందబడినందున అతనిపేర 'గోవింద'యని నామముతో విఖ్యాతమైనది (96). విష్ణుమూర్తిచే అక్కడ ఇంద్రునకు భూమి ఇవ్వబడినది. అందువలన గోవిన్దుడైనాడు. ఓ మునీ! (ఆ రాజ్యము దేవాధిదేవుడైన మహేశ్వరుని కృపచే స్థిరత్వమును పొందెను) (97).

మూ॥ నిశ్చలం యేన (తచ్చ) [1]సంజాతం దేవదావన్మహేశ్వరాత్,
బృహస్పతిర్దేవగురుర్యత్రాస్తౌషీన్మహేశ్వరమ్[2]॥ ॥98॥

రాజ్యస్య స్థిరభావాయ[3] దేవేన్ద్రస్య మహాత్మనః,
సిద్ధేశ్వరస్తత్ర దేవో లిఙ్గం తు త్రిదశార్చితమ్॥ ॥99॥

తా॥ ఆ రాజ్యము దేవదేవుడైన మహేశ్వరుని వలన నిశ్చలముగావించబడినందున, దేవగురువైన బృహస్పతి ఎచ్చటనైతే మహాత్ముడైన దేవేంద్రుని రాజ్యమునకు స్థిరత్వము సిద్ధింపచేయుటకై మహేశ్వరుని స్తుతించెనో అచ్చట సిద్ధేశ్వర దేవుడు, త్రిదశులచే పూజింపబడిన లింగము ప్రతిష్ఠించబడినది (98, 99)

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం గోవిన్దమితి విశ్రుతమ్,
[4]మఙ్గలాసఙ్గమం చైవ పూర్ణతీర్థం తతః పరమ్॥ ॥100॥

ఇన్ద్రతీర్థమితి ఖ్యాతం బార్హస్పత్యం చ విశ్రుతమ్,
యత్ర[5] సిద్ధేశ్వరోదేవోః విష్ణుర్గోవిన్ద ఏవ చ॥ ॥101॥

తేషు[6] స్నానం చ, దానం చ యత్కించిత్సుకృతార్జనమ్[7],
సర్వం తదక్షయం విద్యాత్పితౄణామతివల్లభమ్॥ ॥102॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము 'గోవిన్దమ'ని ప్రసిద్ధమైనది. అట్లే మంగళాసఙ్గమమని, అటుపైన పూర్ణతీర్థమని, ఇంద్రతీర్థమని ప్రసిద్ధమైనది. అటుపై బార్హస్పత్యమని చెప్పబడినది. ఎచ్చట దేవుడైన సిద్ధేశ్వరుడు గోవిన్దుడనెడు విష్ణువు కలడో (100, 101) అట్టి తీర్థములలో స్నానము, మరియు దానము ఏ కొంచెము పుణ్యమును సంపాదించినను అదంతయు అక్షయమై యుండుగాక. ఆ తీర్థము పితరులకు మిక్కిలి ప్రియమైనదగునుగాక (102)

మూ॥ శృణోతి యశ్చాపి పఠేద్యశ్చ స్మరతి నిత్యశః
తస్య తీర్థస్య మాహాత్మ్యం భ్రష్టరాజ్య ప్రదాయకమ్॥ ॥103॥

సప్తత్రింశత్సహస్రాణి తీర్థానాం తీరయోర్ద్వయోః,
ఉభయోర్మునిశార్దూల సర్వసిద్ధి ప్రదాయినామ్।। ॥104॥

తా॥ ఎవరైతే దీనిని గూర్చి విందురో, నిత్యము పఠింతురో, ఆ తీర్థము యొక్క మాహాత్మ్యమును నిత్యము స్మరింతురో అట్టివారికి ఆ తీర్థము భ్రష్టమైన రాజ్యమును తిరిగి కలిగింపచేయును (103). మునిశార్దూలా! అచ్చట ఉభయ తీర్థములందు సర్వసిద్ధి ప్రదాయకములైన ముప్పది ఏడువేల తీర్థములు కలవు (104).

1) క... తం తద్వైదేవా... 2) ఘ.చ. రుస్తోషం నీత్వా మహే... జ.రూస సాప్య మహే. 3) ఘ.చ. రతాం పాయాద్దేవే.

4) ఘ.చ... మంచేతి తత్ర స్నాత్వా శుచిర్భవేత్. ఇ. 5) జ.చ. తత్ర. 6) (క) తత్ర.

7) ఘ.జ.చ...మ్ యత్రసిద్ధేశ్వరో దేవో గోవిన్దో జన వల్లభ.

మూ॥ న పూర్ణతీర్థ సదృశం తీర్థమస్తి మహాఫలమ్,
నిష్ఫలం తస్య జన్మాది యో న సేవేత తన్నరః।। ॥105॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే ఉభయోస్తీరయోః పూర్ణతీర్థ-మజ్గలాసజ్గమ-గోవిన్ద-సిద్ధేశ్వరాది సప్తత్రింశత్సహస్ర తీర్థవర్ణనం నామ ద్వావింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే త్రిపఞ్చాశత్తమోఽధ్యాయః॥

తా॥ మహాఫలమొసంగెడు పూర్ణతీర్థమునకు సాటియైన మరో తీర్థము లేదు. ఏ మానవుడు దానిని సేవించడో ఆ మానవుని జన్మము నిష్ఫలమగును (105).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్య సందర్భమున డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత ఆంధ్రానువాదమున ఉభయతీరములందలి పూర్ణతీర్థ-మంగళాసంగమ-గోవిన్ద-సిద్ధేశ్వరాది ముప్పది ఏడువేల తీర్థముల వర్ణనమనెడు ఒకవంద ఇరువది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఏబది మూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రయోవింశత్యధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుష్పంచాశత్తమోఽధ్యాయః

54. రామ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ రామతీర్థమితి ఖ్యాతం భ్రూణహత్యావినాశనమ్।
తస్య శ్రవణ మాత్రేణ సర్వపాపైఃప్రముచ్యతే।। ॥1॥

ఇక్ష్వాకు వంశ ప్రభవః క్షత్రియో లోకవిశ్రుతః।
బలవాన్ మతిమాన్‌శూరో యథా శక్రః పురంధరః॥ ॥2॥

పితృపైతామహం రాజ్యం కుర్వన్నాస్తే యథా బలిః।
తస్య త్రిస్రో మహిష్యః స్యూ రాజ్ఞో దశరథస్య హి॥ ॥3॥

కౌసల్యా చ సుమిత్రా చ కైకేయీ చ మహామతే।
ఏతాః కులీనాః సుభగా రూపలక్షణసంయుతాః॥ ॥4॥

తస్మాన్ రాజని రాజ్యే తు స్థితేఽయోధ్యాపతౌ మునే।
వసిష్ఠే బ్రహ్మవిచ్ఛ్రేష్ఠే పురోధసి విశేషతః॥ ॥5॥

న చ వ్యాధిర్ న దుర్భిక్షం న చావృష్టిర్ న చాఽఽధయః।
బ్రహ్మక్షత్రవిశాం నిత్యం శూద్రాణాం చ విశేషత॥ ॥6॥

ఆశ్రమాణాం తు సర్వేషామానందోఽభూత్ పృథక్ పృథక్।
తస్మిఞ్శాసత్ రాజేంద్ర! ఇక్ష్వాకూణాం కులో ద్వహి॥ ॥7॥

దేవానాం దానవానాం తు రాజ్యార్థే విగ్రహోఽభవత్।
క్వాఽపి తత్రజయం ప్రాపుర్దేవాః క్వాపి తథేతరే॥ ॥8॥

ఏవం ప్రవర్తమానే తు త్రైలోక్యమతిపీడితమ్।
భూన్నారద! తత్రాహమవదం దైత్యదానవాన్॥ ॥9॥

దేవాం శ్చాపి విశేషణ నకృతం తైర్మదీరితమ్।
పునశ్చ సంగరస్తేషాం బభూవ సుమహోన్మిథః॥ ॥10॥

తా॥ బ్రహ్మదేవుడు చెప్పుచున్నాడు (నారద మహర్షితో)

భ్రూణహత్యా దోషమును నశింపచేయునట్టి "రామ తీర్థము" అనునట్టి తీర్థమొకటి ఉన్నది. అట్టిదాని నామశ్రవణము చేతనే సర్వపాపములనుండి విముక్తుడు కాగలడు (1). పూర్వములో ఇక్ష్వాకు వంశమునందు పుట్టినట్టివాడు, లోకప్రసిద్ధుడు, క్షత్రియుడు, బలవంతుడు, ఇంద్రునివలె తెలివికలవాడు, శూరుడు ఐన దశరథ మహారాజు ఉంటుండెడివాడు (2). బలిచక్రవర్తివలె నాతడు తన వంశపరంపరగా వచ్చిన రాజ్యమును పరిపాలిస్తూ ఉండేవాడు. అట్టి దశరథ రాజునకు ముగ్గురు రాణులు ఉంటుండెవారు (3). ఓ మహాప్రాజ్ఞ! కౌసల్య, సుమిత్ర, కైకేయీ అను ఆ ముగ్గురు సత్కులీనులు. భాగ్యవంతులు, రూపలక్షణ సంపన్నులు (4). ఓ మునీ! అయోధ్యాధిపతియైన ఆ రాజు రాజ్యము చేయుచుండగా, బ్రహ్మజ్ఞానియైన వసిష్ఠ మహర్షి విశేషముగా పురోహితుడై యుండగా, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు, విశేషించి శూద్రులకు నిత్యము ఆధి (మానసికములు), వ్యాధి (శారీరకములు) అగు బాధలుగాని, దుర్భిక్ష, అనావృష్టి వంటి కష్టములు కాని ఉండేవికావు (5, 6). ఇక్ష్వాకు వంశోద్భవుడైన ఆ రాజు పరిపాలించుచుండగా ఆశ్రమములన్నింటికి తమ, తమకు సంబంధించిన ఆనందము కలుగుచుండెడిది (7). అట్లుండగా అట్టి సమయమందు దేవతలకు, దానవులకు రాజ్యము కొరకు యుద్ధము జరుగుచుండెడిది. ఒకసారి దేవతలు విజయమును పొందగా మరొకసారి దానవులు విజయమును పొందెడివారు (8). ఈవిధముగా

జరుగుచుండగా ముల్లోకములు భయముతో మిక్కిలి బాధించబడినవి. ఓ నారద! అప్పుడు నేను దేవదానవులతో యుద్ధము మానమని చెప్పినాను. ముఖ్యముగా విశేషించి దేవతలకు చెప్పినాను కాని వారు నా మాటను వినకున్నారు. మరల వారిరువురికి బ్రహ్మాండముగా యుద్ధము జరిగినది **(10).**

మూ॥ విష్ణుం గత్వా సురాః! ప్రోచుస్తథేశానం జగన్మయమ్।
తావూచతురుభౌ దేవానసురాన్ దైత్యదానవాన్॥ **(11)**

తపసా బలినో యాన్తు పునః కుర్వన్తు సంగరమ్।
తథే త్యాహుర్యయుః సర్వే తపసే నియతవ్రతాః॥ **(12)**

యయుస్తు రాక్షసా దేవాః పునస్తే మత్సరాన్వితా।
దేవానాం దానవానం చ సంగరోఽభూత్సుదారుణ॥ **(13)**

న తత్ర దేవా జేతారో నైవ దైత్యాశ్చ దానవాః।
సంయుగే వర్తమానే తు వాగువాచశరీరిణీ॥ **(14)**

ఆకాశ వాగువాచ :-
యేషాం దశరథో రాజా తే జేతారో న చేతరే॥ **॥15॥**

బ్రహ్మోవాచ :-
ఇతి శ్రుత్వా జయాయోభౌ జగ్మతుర్దేవదానవౌ।
తత్ర వాయుస్త్వరన్ ప్రాప్తో రాజానమవదత్తదా॥ **॥16॥**

వాయురువాచ :-
ఆగంతవ్యం త్వయారాజన్ దేవదానవ సంగరే।
యత్ర రాజా దశరథో జయస్తత్రేతి విశ్రుతమ్॥ **॥17॥**

తస్మాత్త్వం దేవపక్షే స్యా భవేయుర్జయినః సురాః॥ **॥18॥**

బ్రహ్మోవాచ :-
తద్వాయువచనం శ్రుత్వా రాజా దశరథో నృపః।
ఆగభ్యతే మయా సత్యం గచ్ఛ వాయో యథాసుఖమ్॥ **॥19॥**

గతే వాయౌ తదా దైత్యా ఆజగ్ముర్భూపతిం ప్రతి।
తే-ఽబ్రూచుర్భగవన్నస్మత్సాహాయ్యం కర్తు మర్హసి॥ **॥20॥**

రాజన్! దశరథ! శ్రీమన్! విజయస్త్వయి సంస్థితః।
తస్మాత్త్వం వై దైత్యపతేః సాహాయ్యం కర్తుమర్హసి॥ **॥21॥**

తా॥ అటు తరువాత దేవతలు మహావిష్ణువు దగ్గరకు, జగన్మయమూర్తియైన పరమేశ్వరుని వద్దకు క్రమముగా వెళ్లి

వారిరువురికి యుద్ధ విషయమును చెప్పిరి. వారిరువురు కూడా దేవదానవులకు "ముందుగా తపస్సుతో బలవంతులుగా అయిన పిదప అటు తరువాత యుద్ధము మరల చేయండి" అని పలికిరి. అందులకు వారు సరేయని వారందరు నియతవ్రతులై తపస్సు నాచరించుటకు వెళ్లినారు (11, 12). ఆవిధముగా రాక్షసులు, దేవతలు తపస్సు గురించి నియతవ్రతులైనప్పటికినీ, వారు పరస్పరము ఈర్ష్యతో కూడుకొన్నవారైరి. మరల దేవ దానవులకు మిక్కిలి దారుణమైన యుద్ధము జరిగినది (13). కాని ఆ యుద్ధమునందు దేవతలూ విజయాన్ని పొందలేదు. దానవులు కూడా విజయాన్ని పొందలేదు. అట్లన్నప్పుడు ఆకాశవాణి ఇట్లు పలికినది (14). ఆకాశవాణి పలికినది – ఎవరి పక్షమున దశరథ మహారాజు యుండునో, అట్టివారు విజేతలగుదురు ఇతరులు కారు" అని (15). బ్రహ్మదేవుడు ఇంకా చెప్పుతున్నాడు – అట్టి మాట విని దేవదానవులు ఇరువురు విజయమును పొందుటకు బయల్దేరినారు. కాని అక్కడకు వాయువు త్వరగా వెళ్లి రాజుతో "ఓ రాజా! "దశరథరాజు ఏ పక్షమున ఉండునో ఆ పక్షమునకు విజయము కలుగును" అను మాట చాలా ప్రసిద్ధమైనది. కావు దేవదానవ యుద్ధమునందు నీవు మా పక్షమున యుద్ధము చేయుటకు రావలసినది. నీవు దేవపక్షమున ఉన్నవాడివైనచో దేవతలు విజయులు కాగలరు" అని పలికినాడు (16-18). అని బ్రహ్మ చెప్పుతూ మరల ఇట్లు చెప్పుచున్నాడు – "అట్టి వాయు మాటలు విని దశరథ మహారాజు "ఓ వాయుదేవా! సత్యముగా నేను వస్తున్నాను. సుఖముగా వెళ్లు" (19). మని పలికిన పిదప వాయువు వెళ్లగానే అప్పుడక్కడకు దైత్యులు కూడ చేరుకొన్నారు. వారు కూడా "ఓ భగవాన్! మాకు సహాయము చేయవలసినది. శ్రీమన్ దశరథరాజా! నీ సమీపముననే విజయమున్నది. కావున నీవు దైత్యరాజునకు సహాయ్యము చేయవలసినది" అని పలికినారు (19-21).

మూ॥ తతః ప్రోవాచ నృపతిర్వాయునా ప్రార్థితగః పురాః।
ప్రతిజ్ఞాతం మయా తచ్చ యాస్తు దైత్యాశ్చదానవాఃః॥ ॥22॥

స తు రాజా తథా చక్రే గత్వా చైవ త్రివిష్టపమ్।
యుద్ధం చక్రే తథా దైత్యైర్దానవైః సహ రాక్షసైఃః॥ ॥23॥

పశ్యత్సు దేవసంఘేషు నముచేర్భ్రాతరస్తదా।
వివిధుర్నిశితైర్బాణైరథాక్షం నృపతేస్తథా॥ ॥24॥

భిన్నాక్షం తం రథం రాజా న జానాతి స సంభ్రమాత్।
రాజాన్తికే స్థితా సుభ్రూః కైకేయ్యాఽజ్ఞాయి నారద!॥ ॥25॥

న జ్ఞాపితం తయా రాజ్ఞే స్వయమాలోక్య సువ్రతా।
భగ్నమక్షం సమాలక్ష్య చక్రం హస్తం తదా స్వకమ్॥ ॥26॥

అక్షవన్మునిశార్దూల! తదేతన్మహదద్భుతమ్।
రథేన రథినా శ్రేష్ఠస్తయా దత్తకరేణ చ॥ ॥27॥

జితవాన్ దైత్యదనుజాన్ దేవః ప్రాప్య వరాన్ బహూన్।
తతో దేవైరనుజ్ఞాతస్త్వయోధ్యాం పునరభ్యగాత్॥ ॥28॥

స తు మధ్యే మహారాజే మార్గే వీక్ష్య తదా ప్రియామ్।
కైకేయ్యాః కర్మ తద్దృష్ట్వా విస్మయం పరమం గతః॥ ॥29॥

తతస్తస్యై వరాన్ ప్రాదాత్ త్రీంస్తు నారద! సా అపి।
అనుమాన్య నృపప్రోక్తం కైకేయీ వాక్యమబ్రవీత్॥ ॥30॥

తా॥ అది విని అప్పుడారాజు "నేను వాయువుచేత మొదటనే ప్రార్థించబడితిని. నాచేత అట్లు గావింతునని ప్రతిజ్ఞ కూడ గావించబడినది. కనుక ఓ దైత్య దానవులారా! మీరు వెళ్లండి" - అని పలికినాడు (22). అదేవిధముగానే ఆ రాజు స్వర్గమునకు వెళ్లి దైత్య దానవ రాక్షసులతో దేవతల పక్షమున వారందరు చూచుచుండగా యుద్ధము గావించినాడు (23). ఆ యుద్ధమునందు వివిధములైన తీక్ష్ణ బాణములతో నముచిసోదరులైన దైత్యులు రథచక్రము యొక్క చీలను భిన్నము గావించినారు. యుద్ధ సందోహములోనున్న రాజు ఆ విషయమును గమనించలేదు. ఓ నారద! రాజు సమీపములోనున్న కైకేయీ ఆ విషయమును గుర్తించినది. ఐనప్పటికి ఆమే ఆ విషయాన్ని స్వయముగా చూసి కూడా రాజునకు తెలుపలేదు. కాని చీల విరిగిన చక్రాన్ని గమనించి, ఆ చీలవలె తన చేతి (వేలి)ని ఉంచినది. ఓ మునిశార్దూల! అది అత్యంత ఆశ్చర్యకరము! (24-27). అట్లు ఆమె చెయ్యని పెట్టినట్టి ఆ రథముతో మహారథుడైన దశరథుడు దైత్యదనుజులను జయించినాడు. దేవతలనుండి వరములను పొంది, దేవతల అనుజ్ఞను పొంది, అయోధ్యాపురికి మరల తిరిగి చేరుకొన్నాడు (28). మార్గమధ్యలో ఆ రాజు తన ప్రియభార్యని చూసి, ఆ కైకేయి గావించిన పనిని తెలిసికొని మిక్కిలి విస్మయమును పొందినాడు (29). అప్పుడామెకు మూడు వరములనిచ్చినాడు. ఓ నారద! ఆ కైకేయి కూడ రాజు మాటలను గౌరవించి ఇట్లన్నది(30).

కైకేయ్యువాచ :-
మూ॥ త్వయి తిష్ఠన్తు రాజేంద్ర! త్వయాదత్తా వరా అమీ। ॥31॥

విభూషణాని రాజేంద్రో దత్వా స ప్రియయా సహ।
రథేన విజయీ రాజా యయౌ స్వనగరం సుఖీ॥ ॥32॥

యోషితాం కిమదేయం హి ప్రియాణాముచితాగమే।
స కదాచిద్దశరథో మృగయాశీలిభిర్వృతః॥ ॥33॥

అటన్నరేణ్యే శర్వర్యాం వారిబంధమాధాకరోత్।
సప్తవ్యసన హీనేన భవిత్వవం తు భూభుజా॥ (॥34॥

ఇతి జానాన్నపి చ తచ్చకారా తు విధేర్వశాత్।
గర్తం ప్రవిశ్య పానార్థమాగాతాన్నిశితైః శరైః॥ ॥35॥

మృగాన్ హన్తి మహాబాహుః శృణు కాలవిపర్యయమ్।
గర్తం ప్రవిష్టే నృపతౌ తస్మిన్నేవ నగోత్తమే॥ ॥36॥

వృద్ధో వైశ్రవణోనామ న శృణోతి న పశ్యతి।
తస్య భార్యా తథాభూతా తావబ్రూతాం తదా సుతమ్॥ ॥37॥

మాతాపితరావూచతుః :-
అవాం తృషార్తౌ ర్రాత్రిశ్చకృష్ణా చాపి ప్రవర్తతే।
వృద్ధానాం జీవితం కృత్స్నం బాలస్త్వమసి పుత్రక!।। ॥38॥

అంధానాం బధిరాణాం చ వృద్ధానం ధిక్క జీవితమ్।
రాజజర్జర దేహానాం దిగ్ధిక్పుత్రక జీవితమ్।। ॥39॥

తావత్పుంభిర్జీవితవ్యం యావల్లక్ష్మీర్నృధం వపుః।
యావదాజ్ఞాఽప్రతిహతా తీర్థాదావన్యథా మృతిః।। ॥40॥

తా॥ కైకేయి "ఓ రాజేంద్ర! నీవిచ్చిన ఈ వరాలు నీయందే ఉండని" అని అన్నది (31). అటు తరువాత విజయుడైన ఆ రాజేంద్రుడు ఆమెకు ఆభరణములను కానుకలుగా ఇచ్చి ఆ తన ప్రియసఖితోపాటు సుఖముగా రథముపై తన నగరమునకు వెళ్లినాడు (32). ఉచిత సమయమునందు ప్రియసఖులగు స్త్రీలకు ఇవ్వకూడనిదంటూ ఏముంటుంది? ఒకసారి ఆ దశరథుడు వేటగాండ్రతో కూడ అడవిలో రాత్రియందు సంచరించుచూ జలబంధనమును గావించినాడు. రాజు సప్తవ్యసనములు లేనివాడై యుండాలి (33, 34) అనే విషయము తెలిసి కూడ ఆ రాజు విధివశాత్తు వేటాడినాడు. ఆ మహాపరాక్రమవంతుడు పల్లపు ప్రాంతములో దాక్కొని నీటిని తాగుటకు వచ్చినట్టి మృగములను సంహరించుతూ ఉన్నాడు. కాలవిపర్యయము ఎట్లుండునో వినుము. రాజు ఆ గుంటలోనికి ప్రవేశించగానే అదే సమయమునందే అక్కడ వృద్ధుడైన వైశ్రవణుడు ఉంటుండేవాడు. ఆ వృద్ధుడు వినలేడు, చూడలేడు. ఆయన భార్య కూడా అటువంటిదే! వారిద్దరు అప్పుడు తన కుమారుడితో ఇట్లన్నారు (35-37). "మేమిరువురము దాహముతో బాధపడ్తున్నాము. రాత్రి కూడ అంధకారముతో నిండినది. ఓ పుత్రక! వృద్ధుల జీవితము చాలా కష్టమైనట్టిది. నీవేమో బాలుడివి. అంధులు, బధిరులు (చెవిటివారు), వృద్ధులు ఐనట్టి వారి జీవితము ధిక్కారమైనట్టిది! వార్ధక్యముచేత శిథిలదేహులైన వారి జీవినము మరింత ధిక్కారమైనట్టిది (38, 39). ఎంతవరకైతే సంపద ఉండునో, ఎంతవరకైతే శరీరము దృఢముగా ఉండునో, ఎంతవరకై ఆజ్ఞ అప్రతిహతమై ఆచరించబడునో అంతవరకే పురుషులు (నరులు) జీవించవలెను కాని లేకున్న తీర్థములందు దేహత్యాగము చేయుటయే తగినది" (40) అని వారు పలికిరి.

[1]ద్యూతస్త్రీ, మృగయా, మద్యములు, వాక్పారుష్య, దండపారుష్య, అర్థ దూషణములు అనునవి సప్తవ్యసనములు.

బ్రహ్మోవాచ :-
ఇత్యేతద్వచనం శ్రుత్వా వృద్ధయోర్గురువత్సలః।
పుత్రః ప్రోవాచ తద్దుఃఖం గిరా మధురయా హరన్।। ॥41॥

పుత్ర ఉవాచ :-
మయిజీవతి కిం నామ యువయోర్దుఃఖమీదృశమ్।
న హరత్యాత్మజః పిత్రోర్యశ్చరిత్రైర్మనోరుజమ్।। ॥42॥

తేన కి తనుజేనేహ కులోద్వేగవిధాయినా।। ॥43॥

బ్రహ్మోవాచ :-
ఇత్యుక్త్వా పితరౌ నత్వా తావాశ్వాస్య మహామనాః।

తరుస్కంధే సమారోప్య వృద్ధౌ చ పితరౌ తదా। ॥44॥

హస్తే గృహీత్వా కలశం జగామ ఋషిపుత్రకః।
స ఋషిర్నతు రాజానం జానాతి నృపతిర్ద్విజమ్॥ ॥45॥

ఉభౌ సరభసౌ తత్ర ద్విజావారి సమావిశత్।
సత్వరం కలశే న్యుబ్జే వారి గృహ్ణన్తమాశుగైః॥ ॥46॥

ద్విజం రాజా ద్విపం మత్వా వివ్యాధ నిశతైః శరైః।
వన ద్విపోఽపి భూపానామవధ్యస్తద్విదన్నపి॥ ॥47॥

వివ్యాధ తం నృపః కుర్యాన్న కిం కిం విధివంచితః।
స విద్ధో మర్మదేశే తు దుఃఖితో వాక్యమబ్రవీత్॥ ॥48॥

ద్విజ ఉవాచ :-
కనేదం దుఃఖదం కర్మ కృతం సద్బ్రాహ్మణస్యమే।
మైత్రో బ్రాహ్మణ ఇత్యుక్తో నాపరాధోఽస్తి కశ్చన॥ ॥49॥

బ్రహ్మోవాచ :-
తదేతద్వచనం శ్రుత్వా మునేరార్తస్య భూపతిః।
నిశ్చేష్టశ్చ నిరుత్సాహో శనైస్తం దేశమభ్యగాత్॥ ॥50॥

తం తు దృష్ట్వా ద్విజవరం జ్వలన్తమిత తేజసా।
అసావప్యభవత్తత్ర సశల్య ఇవ మూర్చితః॥ ॥51॥

ఆత్మానమాత్మనా కృత్వా స్థిరం రాజాఽబ్రవీదిదమ్॥ ॥52॥

తా॥ బ్రహ్మ చెప్పుచున్నాడు - అట్టి వృద్ధుల మాటను విని, తల్లిదండ్రులయందు భక్తి కల్గినట్టి ఆ పుత్రుడు అట్టి దుఃఖాన్ని మధురమైన వాక్కుతో తొలగిస్తూ ఇట్లన్నాడు (41). "నేను జీవించి యుండగా ఇటువంటి వార్ధక్య దుఃఖము ఎందులకు? తన నడవడికలచేత తల్లిదండ్రుల మనోవ్యథను తొలగించుతులేదో (42), వంశమునకు కీడును కలిగించునట్టి అట్టి తనుజునిచేత ప్రయోజనమేమి?" (43) అని ఇట్లు పలికి ఆ తల్లిదండ్రులను ఆశ్వాసింపజేసి ఆ మహాత్ముడు వారికి నమస్కరించి, ఆ వృద్ధులైన పితరులను ఇరువురిని వృక్షస్కంధమునందు ఎక్కించి, ఈ ఋషి పుత్రుడు హస్తమునందు కలశమును తీసుకొని వెళ్లినాడు. రాజు అక్కడ ఉన్న విషయం ఋషి (పుత్రుని)కి తెలియదు. ఆ ద్విజుని గురించి రాజుకు తెలియదు (44, 45). వారిరువురు కూడ తమ తమ కర్తవ్యములో వ్యగ్రులై యున్నారు. ఆ బ్రాహ్మణుడు నీటిలోకి ప్రవేశించినాడు. తొందరగ కలశమును నీటిలోకి ముంచినాడు. అట్లు నీటిని గ్రహిస్తున్న ఆ విప్రుడిని రాజు ఏనుగు అనుకొని శీఘ్రముగా తగులుకొనునటువంటి నిశితములైన బాణములతో కొట్టి బాధించినాడు. వనగజములైనా రాజులకు సంహారయోగ్యములు కావన్న విషయము తెలిసినవాడై కూడ ఆ విప్రుడిని గాయపరచినాడు. విధివంచితుడు ఏదేదిచేయడు. అవిధముగా మర్మదేశమునందు గాయపడిన ఆ ద్విజుడు ధుఃఖితుడై (46-48) "సద్బ్రాహ్మణుడనైన నాకు దుఃఖమును కలిగించు ఇట్టి పని ఎవరిచేత చేయబడినది? బ్రాహ్మణుడు (సర్వజనులకు) మిత్రస్వభావము గలవాడని చెప్పబడుతాడు.

నా అపరాధము ఒక్కటి కూడ లేదు" (49) అని పలికినాడు. అట్టి ఆర్తుడైన మునియొక్క వచనము విని రాజు నిశ్చేష్టుడై నిరుత్సాహము కల్గినవాడై మెల్లిగా ఆ ప్రదేశమునకు వెళ్లినాడు (50). బ్రహ్మతేజస్సుతో ప్రజ్వలిస్తున్నట్టి ఆ ద్విజవరుడిని చూసి, ఆ రాజు కూడ బాణము తగులుకొన్నవాడివలె మూర్ఛపోయినాడు (51). అటు పిమ్మట మెల్లగా తనను తానే స్థిరపరచుకొని ఆ రాజు ఆ బాలుడితో ఇట్లన్నాడు (52) -

రాజోవాచ :-

మూ॥ కో భవాన్! ద్విజశార్దూల కిమర్థమిహ చాఽఽగతః।
వద పాపకృతే మహ్యం వద మే నిష్కృతిం పరామ్॥ ॥53॥

బ్రహ్మహా వర్ణిభిః కింతు శ్వపచైరపి జాతుచిత్।
నస్పృష్టవ్యో మహాబుద్ధే! ద్రష్టవ్యో న కదాచన॥ ॥54॥

బ్రహ్మోవాచ :-
తద్రాజవచనం శ్రుత్వా మునిపుత్రోఽబ్రవీద్వచః॥ ॥55॥

మునిపుత్ర ఉవాచ :-
ఉత్క్రమిష్యన్తి మే ప్రాణా అతో వక్ష్యామి కించన।
స్వచ్ఛందవృత్తితా జ్ఞానే విద్ధి పాకం చ కర్మణామ్॥ ॥56॥

ఆత్మార్థం తు న శోచామి వృద్ధౌ తు పితరౌ మమ।
తయో శుశ్రూషకః కః స్యాదంధయోరేకపుత్రయోః॥ ॥57॥

వినా మయా మహారణ్యే కథం తౌ జీవయిష్యతః।
మమాభాగ్యమహో కీదృక్ పితృ శుశ్రూషణే క్షతిః॥ ॥58॥

జాతామేఽద్య వినా ప్రాణైర్వా విధే కింకృతం త్వయా।
తథా-పి గచ్ఛ తత్ర త్వం గృహీత కలశస్త్వరన్॥ ॥59॥

తాభ్యాం దేహ్యుదపానం త్వం యథా తౌ న మరిష్యతః॥ ॥60॥

తా॥ రాజన్నాడు - "ఓ ద్విజశార్దూల! నీవెవ్వడవు? ఇక్కడికి ఎందుకు వచ్చినాడవు? ఇట్టి పాపము చేసిన నాకు ఉత్తమమైన నిష్కృతి ఏమిటో చెప్పు (53). ఓ మహాబుద్ధి! బ్రహ్మహంతకుడు చండాలజాతులచేత కూడ ఎప్పటికినీ స్పృశించబడకూడదు. చూడబడకూడదు కదా!" అని పలికినాడు (54). అట్టి రాజు మాట విని ఆ మునిపుత్రుడు ఇట్లన్నాడు (55) - "నా ప్రాణములు పెకిలించబడుతున్నాయి. స్వయముగా జరిగే వ్యవహార విషయములందు పూర్వజన్మల కర్మముల ఫలితమని గుర్తించుము (56). నేను నాగురించి దుఃఖిస్తులేను. కాని నా తల్లిదండ్రులు ఇరువురు వృద్ధులు. పుత్రుడు ఒక్కడే కల ఆ అంధులిరువురి శుశ్రూషగావించునట్టివాడు ఎవ్వడు ఉండునో! (57) నేను లేకుండగ ఈ మహారణ్యములో ఎట్లు వారిరువురు బ్రతుకగలరో! అయ్యో! నా ఈ భాగ్యము ఎట్టిది. నా మృత్యువు వలన తల్లిదండ్రుల సేవను కోల్పోవుచున్నాను. ఓ విధాతా! ఎటువంటి పనిని గావించితివి! సరే ఐనప్పటికి ఓ రాజ! కలశమును తీసుకొని నీవు త్వరగా వెళ్లు. వారిద్దరు మృత్యువు పొందకుండునట్లు వారికి నీ పానీయజలమును ఇవ్వు" అని పలికినాడు (58-60).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్యేవం బ్రువతస్తస్య గతాః ప్రాణా మహావనే।
విసృజ్య సశరం చాపమాదాయ కలశం నృపః॥ ॥61॥

తత్రాగాత్స తు వేగేన యత్ర వృద్ధౌ మహావనే।
వృద్ధౌ చాపి తదా రాత్రౌ తావన్యోన్యం సమూచతుః॥ ॥62॥

వృద్ధా వూచతుః :-
ఉద్విగ్నః కుపితో వా స్యాదథవా భక్షితః కథమ్।
న ప్రాప్తపశ్చాఽఽవయోర్యష్టిః కిం కుర్మః కాగతిర్భవేత్॥ ॥63॥

న కోఽపి తాదశః పుత్రో విద్యతే సచరాచరే।
యః పుత్రోరన్యథా వాక్యం న కరోత్యపి నిందితః॥ ॥64॥

వజ్రాదపి కఠోరం వా జీవితం తమ పశ్యతోః।
శీఘ్రం న యన్తి యత్ప్రాణాస్తదేకాయత్తజీవయోః॥ ॥65॥

బ్రహ్మోవాచ :-
ఏవం బహువిధా వాచో వృద్ధయోర్వదతోర్వనే।
తదా దశరథో రాజా శనైస్తం దేశమభ్యగాత్॥ ॥66॥

పాదసంచారశబ్దేన మేనాతే సుతమాగతమ్॥ ॥67॥

వృద్ధా వూచతుః :-
కుతో వత్స! చిరాత్ప్రాప్తస్త్వం దృష్టిస్త్వం పరాయణమ్।
న బ్రూషే కింతు రుష్టోఽసి వృద్ధయోరంధయోః సుతః॥ ॥68॥

బ్రహ్మోవాచ :-
సశల్య ఇవ దుఃఖార్తః శోచన్ దుష్కృతమాత్మనః।
స భీత ఇవ రాజేంద్రస్తావువాచాథ నారద!॥ ॥69॥

ఉదపానం చ కురుతాం తత్ప్ర త్వా నృపభాషితమ్।
నాయం వక్తా సుతోఽస్మాకం కో భవాంస్తత్పురా వద॥ ॥70॥

పశ్చాత్పిబామః పానీయం తతో రాజాఽబ్రవీచ్చ తౌ॥ ॥71॥

తా॥ బ్రహ్మ తెలుపుతున్నాడు - "ఈ విధముగా ఆ మహావనమునందు పలుకుతున్నట్టి ఆ విప్రకుమారుని ప్రాణములు పోయినవి. అప్పుడా రాజు శరములతో పాటు ధనుస్సును వదిలివేసి, కలశమును తీసుకొని మహావనమునందు ఎక్కడైతే వృద్ధులు ఇరువురున్నారో, అక్కడికి వేగముగా వెళ్లినాడు. వృద్ధులు ఇరువురు కూడ... ఆ రాత్రి పరస్పరము ఇట్లు అంటున్నారు (61, 62). "మన కుమారుడు వ్యాకులచిత్తుడయ్యేనా? లేక కుపితుడయ్యేనా? అట్లు కాకున్న ఏ మృగముచేతనైనా భక్షింపబడెనా? మన చేతికర్ర దొరకటం లేదు. ఏమి చేతుము. ఏ గతి యగునోకదా! (63) ఈ చరాచర జగత్తునందు అటువంటి పుత్రుడు మరొకడు ఉండడు. ఈ పుత్రుడు

నిందించబడినవాడైనప్పటికినీ మన మాటకు వ్యతిరేకముగా గావించడు (64). అట్టివాడిని చూడకున్నట్టి మన జీవితము వజ్రముకంటే కఠోరమగును. అట్టివాడియందే అధీనమైన జీవములుగల మన ప్రాణములు కూడ తొందరగా పోవు" (65) ఇట్లు అనేక విధములుగా ఆ వనమునందు వృద్ధులు ఇరువురు పలుకుచుండగానే మెల్లగా దశరథరాజు అప్పుడా ప్రదేశమునకు చేరుకున్నాడు (66). అతని పాద సంచార శబ్దముచేత వారిరువురు కుమారుడు వచ్చినట్లు తలంచినారు (67). అప్పుడా ఇరువురు వృద్ధులు "వత్స! చాలాసేపటికి వచ్చినావు ఎందులకు? నీవే మా దృష్టివి. మా పరాయణము. అంధులైన వృద్ధుల సుతుడవు. కోపగించినావా? పలుకవేమి?" అని అడిగినారు. ముల్లుతో బాధపడుతున్నవాడివలె తన దుష్కృతమును గురించి దుఃఖిస్తున్నవాడై ఓ నారద! ఆ రాజేంద్రుడు భీతుడి వలె వారి ఇరువురితో 'నీరు త్రాగండి' అని అన్నాడు. ఆ రాజు పలుకును విని 'ఈ మాట్లాడునట్టివాడు మా కుమారుడు కాడు నీవెవడవో ముందు తెలుపు" అటు తరువాత మేము జలపానము గావించెదము" అని అడిగిరి. అప్పుడు రాజు వారిరువురితో ఇట్లన్నాడు (69-71) -

రాజోవాచ :-

మూ॥ తత్ర తిష్ఠతి వాం పుత్రో యత్ర వారిసమాశ్రితః॥ ॥72॥

బ్రహ్మోవాచ :-

తచ్ఛ్రుత్వోచతురార్తౌ తౌ సత్యం బ్రూహి న చాన్యథా।
ఆచచక్షే తతో రాజా సర్వమేవ యథాతథమ్॥ ॥73॥

తతస్తు పతితౌ వృద్ధౌ తత్రాఽఽవాం నయ మా స్పృశ।
బ్రహ్మఘ్న స్పర్శనం పాపం న కదాచిద్వి నశ్యతి॥ ॥74॥

నిన్యేస వై శ్రవణం వృద్ధం సభార్యం నృపసత్తమః।
యత్రాసౌ పతితః పుత్రస్తం స్పృష్ట్వా తౌ విలేపతుః॥ ॥75॥

వృద్ధావూచతుః :-

యథా పుత్ర వియోగేన మృత్యుర్నో విహితస్తథా।
త్వం చాపి పాప! పుత్రస్య వియోగాన్మృత్యుమాప్స్యసి॥ ॥76॥

బ్రహ్మోవాచ :-

ఏవం తు జల్పతోర్బ్రహ్మన్! గతాః ప్రాణాస్తతో నృపః।
అగ్నినా యోజయామాస వృద్ధౌ చ ఋషిపుత్రకమ్॥ ॥77॥

తతో జగామ నగరం దుఃఖితో నృపతిర్మునే।
వసిష్ఠాయ చ తత్సర్వం న్యవేదయదశేషతః॥ ॥78॥

నృపాణాం సూర్యవంశ్యానాం వసిష్ఠో హి పరా గతిః।
వసిష్ఠోఽపి ద్విజశ్రేష్ఠైః సంమంత్ర్యాఽఽహ చ నిష్కృతిమ్॥ ॥79॥

వసిష్ఠ ఉవాచ :-

గాలవం వామదేవం చ జాబాలిమథ కశ్యపమ్।
ఏతానన్యాన్ సమాహూయ హయమేధాయ యత్నతః॥ ॥80॥

యజస్వ హయమేధైశ్చ బహుభిర్బహుదక్షిణైః॥ ॥81॥

తా॥ "నీరు వున్న ప్రదేశములో అక్కడ మీ పుత్రుడు ఉన్నాడు" అని వారిరువురితో అన్నాడు (72). అది విని వారిరువురు దుఃఖితులు "సత్యము పలుకు. మరొకరకముగా వద్దు" అని అడగగా అప్పుడు రాజు వారిరువురికి జరిగినట్టి విషయమంతయు తెలిపినాడు (73). అది వినిన వెంటనే ఆ వృద్ధులు కిందపడి "మా ఇరువురిని అక్కడికి తీసుకొని వెళ్లు. కాని మమ్ములను తాకవద్దు. బ్రహ్మ హత్యను గావించినట్టి వాడిని స్పృశించిన పాపము ఎప్పటికిని నశించదు". అని అన్నారు (74). అ నృపసత్తముడు భార్యతోపాటు ఉన్న వృద్ధుడైన వైశ్రవణుడిని పుత్రుడున్న చోటికి తీసుకొని వెళ్లినాడు. వారిరువురు పుత్రుడిని స్పృశించి విలపించినారు (75). ఆ వృద్ధులు "ఏవిధముగానైతే మాకు పుత్రవియోగముచేత మృత్యువు కలిగినదో అదేవిధముగా ఓ పాపి! నీవు కూడా పుత్రుని వియోగమువలన మృత్యువును పొందగలవు" అని శపించినారు (76). ఓ బ్రాహ్మణోత్తమా! నారదా! అట్లు వారు ఇరువురు పలుకుతూనే ప్రాణములు కోల్పోయిరి. అటుపిమ్మట రాజు వారిరువురికి, ఋషిపుత్రునికి కూడ అగ్నితో దహన క్రియను గావించినాడు (77). అటు తరువాత ఓ ముని! రాజు దుఃఖితుడై నగరమునకు వెళ్లినాడు. అక్కడ వసిష్ఠమహర్షికి విషయమంతయు నిశ్శేషముగా చెప్పినాడు (78). సూర్యవంశ్యులైన రాజులకు వసిష్ఠమహర్షియే పరమాధారము. వసిష్ఠుడు కూడ ద్విజశ్రేష్ఠులతో ఆలోచించి నిష్కృతిని ఇట్లు తెలిపినాడు (79). "గాలవుడిని, వామదేవుడిని, జాబాలిని, కశ్యపుడిని మొదలైన వారిని ఇతరులను కూడ అశ్వమేధయాగము కొరకు విధిపూర్వకముగా ఆహ్వానించుము (80). బహుసమర్థులైన వారందరనేకులతో అశ్వమేధములచేత యజ్ఞము గావించుము (81)".

బ్రహ్మోవాచ :-

మూ॥ అకరోద్ధయమేదాంశ్చ రాజా దశరథో ద్విజైః।
ఏతస్మిన్నంతరే తత్ర వాగువాచాశరీరిణీ॥ ॥82॥

ఆకాశవాణ్యువాచ :-
పూతం శరీరమభవద్రాజ్ఞో దశరథస్య హి।
వ్యవహార్యశ్చ భవితా భవిష్యన్తి తథా సుతాః॥
జ్యేష్ఠ పుత్రప్రసాదేన రాజాఽపాపో భవిష్యతి॥ ॥83॥

బ్రహ్మోవాచ :-
తతో బహుతిథే కాలే ఋష్యశృంగాన్మునీశ్వరాత్।
దేవానాం కార్యసిద్ధ్యర్థం సుతా ఆసన్ సురోపమాః॥ ॥84॥

కౌశల్యాయాం తథా రామః సుమిత్రాయంచ లక్ష్మణః।
శత్రుఘ్నశ్చాపి కైకేయ్యాం భరతో మతమత్తరః॥ ॥85॥

తే సర్వే మతిమంతశ్చ ప్రియా రాజ్ఞో వశేస్థితాః।
తం రాజానమృషిః ప్రాప్య విశ్వామిత్రః ప్రజాపతి॥ ॥86॥

రామం చ లక్షణం చాపి అయాచత మహామతే!।
యజ్ఞ సంరక్షణార్థాయ జ్ఞాతతన్మహిమా మునిః॥ ॥87॥

చిరప్రాప్తసుతో వృద్ధోరాజానైవేత్య భాషత। ॥88॥

రాజోవాచ :-
మహతా దైవయోగేన కథంచిద్వార్ధకే మునే!।
జాతవానందసందోహదాయకౌ మమ బాలకౌ। ॥89॥

స శరీరమిదం రాజ్యం దాస్యే నైవ సుతావిమౌ। ॥90॥

తా॥ బ్రహ్మదేవుడు కథను చెప్పుతున్నాడు - అదేవిధముగా దశరథమహారాజు విప్రులతో అశ్వమేధయాగము గావించినాడు. పూర్తి అవుతున్నంతలోనే ఆకాశవాణి "దశరథ మహారాజుయొక్క శరీరము పవిత్రమైనది. అదేవిధముగా యథా ప్రకారము వ్యవహరించగలడు. పుత్రులు కూడ కలుగగలరు. జ్యేష్ఠ పుత్రుని పుణ్యప్రభావము చేత రాజు నిష్పాపుడు కాగలడు" అని పలికినది (82, 83). అటుపిమ్మట చాలా రోజులు గడిచిన పిదప ఋష్యశృంగ మహర్షి యొక్క ప్రభావము వలన దేవతల కార్యసిద్ధి కొరకు దేవతలతో సమానులైన పుత్రులు కలిగినారు (84). కౌసల్యాదేవి రాముడు, సుమిత్రయందు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు. అదేవిధముగా కైకేయి యందు మతిమంతుడైన భరతుడు కలిగినారు (85). వారందరు కూడ మిక్కిలి తెలివికలవారు. రాజునకు ప్రియులై ఆయన యొక్క వశమునందుండిరి (ఒకానొకసారి) అట్టి రాజు వద్దకు వచ్చి ప్రజాపతియైన విశ్వామిత్ర ఋషి యజ్ఞసంరక్షణ కొరకై రామలక్ష్మణులను (తనతో పంపించమని) కోరినాడు. ఓ మహాప్రాజ్ఞ! నారద! ఆ మహర్షి వారిరువురి మహిమ తెలిసినవాడు కదా! కాని చాలాకాలము తరువాత పుత్రులను పొందిన ఆ వృద్ధరాజు అది కుదరదని చెప్పినాడు (86-88). ఆ రాజు మహర్షితో "ఓ ముని! గొప్ప దైవయోగముచేత ఏదోవిధముగా నీకు వార్ధక్యమున (మీరు కోరిన రామలక్ష్మణులు) ఇరువురు బాలకులు. ఆనంద సందోహమును కలిగించునట్టివారై కలుగినవారు. కావున నేను శరీరముతో కూడ నా రాజ్యాన్ని ఐన మీకు అప్పగింతును (89). పుత్రులను ఇరువురిని మాత్రము ఇవ్వను" (90) అని పలికినాడు.

బ్రహ్మోవాచ :-
మూ॥ వసిష్ఠేన తదా ప్రోక్తో రాజా దశరథస్త్వితి। ॥91॥

వసిష్ఠ ఉవాచ :-
రాఘవః ప్రార్థనాభంగం న రాజన్! క్వాపి శిక్షితాః। ॥92॥

బ్రహ్మోవాచ :-
రామం చ లక్ష్మణం చైవ కథంచిదవదన్నృపః। ॥93॥

రాజోవాచ :-
విశ్వామిత్రస్య బ్రహ్మర్షే! కురుతాం(తం) యజ్ఞరక్షణమ్। ॥94॥

బ్రహ్మోవాచ :-
వదన్నితి సుతౌ సోష్ణం నిశ్వాసన్గ్లపితాధరః।
పుత్రౌ సమర్పయామాస విశ్వామిత్రస్య శాస్త్రకృత్। ॥95॥

తథేత్యుక్త్వా దశరథం నమస్య చ పునః పునః।
జగ్మతూ రక్షణార్థాయ విశ్వామిత్రేణ తౌ ముదా। ॥96॥

తతః ప్రహృష్టః స మునిర్ముదా ప్రాదాత్తదోభయోః।
మహేశ్వరీం మహావిద్యాం ధనుర్విద్యా పురస్సరామ్।। ॥97॥

శాస్త్రీమాస్త్రీం లౌకికీం చ రథావిద్యాం గజోద్భవామ్।
అశ్వవిద్యాం గదావిద్యాం మంత్రాహ్వాన విసర్జనీ।। ॥98॥

సర్వవిద్యా మథావాప్య ఉభౌ తౌ రామలక్ష్మణౌ।
వనౌకసాం హితార్థాయ జఘ్నతుస్తాటకాం వనే।। ॥99॥

అహల్యాం శాపనిర్ముక్తాం పాదస్పర్శాచ్చ చక్రతుః।
యజ్ఞవిధ్వంసనాయతాంజఘ్నతుస్తత్ర రాక్షసాన్।। ॥100॥

తా॥ బ్రహ్మ చెప్పుచుండెను - అప్పుడు దశరథరాజుతో వసిష్ఠ మహర్షి "ఓ రాజ! రఘువంశీయుడు ప్రార్థనాభంగము ఎప్పటికినీ కూడా శిక్షింపబడలేదు (ఇచ్చినమాటను వ్యతిరేకించుట తగదు)" అని ఉపదేశించినాడు (91, 92). చివరకు రాజు ఏదోవిధముగా రామలక్ష్మణులతో "బ్రహ్మర్షి విశ్వామిత్రుని యజ్ఞరక్షణను గావించండి" అని పలికినాడు (94). ఇట్లు పలుకుతూనే ఆ రాజు వేడిగా నిట్టూర్చుతూ పెదవులు ఎండిపోవుచుండగా మంత్రద్రష్టయైన విశ్వామిత్రునకు తన పుత్రులనిరువురిని సమర్పించినాడు (95). ఆ రాకుమారులు ఇరువురు కూడా అట్లే యని దశరథునికి మరల మరల నమస్కరించి, యజ్ఞ రక్షణ కొరకు విశ్వామిత్రునితో సంతోషముగా బయల్దేరిరి (96). అందువలన మిక్కిలి సంతుష్టుడైన మహర్షి వారిరువురికి సంతోషముతో మహేశ్వర సంబంధమైన మహావిద్యను ధనుర్విద్యాదియైన శ స్తాస్త్ర సంబంధమైన విద్యను, లౌకిక విద్యను, రథ, గజ, అశ్వవిద్యలను, గదా విద్యను అన్నింటిని ప్రయోగ, విసర్జన మంత్రముల పురస్సరముగా వారిరువురికి ఉపదేశించినాడు (97, 98). ఇట్లు వారిరువురు రామలక్ష్మణులు సమస్త విద్యలను పొంది వనవాసులైన తపసికాదుల సంక్షేమము కొరకు ఆ వనమునందు తాటకయను రాక్షసిని సంహరించిరి (99). అహల్యను కూడ తమ పాద స్పర్శవలన శాపవిమోచనురాలిని గావించినారు. యజ్ఞ విఘ్నము గావించుట కొరకై వచ్చినట్టి రాక్షసులను అక్కడే సంహరించినారు (100).

మూ॥ కృతవిద్యౌ ధనుష్పాణీ చక్రతుర్యజ్ఞరక్షణమ్।
తతో మహామఖే వృత్తే విశ్వామిత్రోమునీశ్వరః।। ॥101॥

పుత్రాభ్యాం సహితో రాజ్ఞో జనకం ద్రష్టుమభ్యగాత్।
చాత్రిమదర్శయత్తత్ర రాజమధ్యే నృపాత్మజః।। ॥102॥

రామః సౌమిత్రిసహితో ధనుర్విద్యాం గురోర్మతామ్।
తత్ప్రీతో జనకః ప్రాదాత్ సీతాం లక్ష్మీమయోనిజామ్।। ॥103॥

తథైవ లక్షణస్యాపి భరతాస్యానుజస్య చ।
శత్రుఘ్నభరతాదీనాం వసిష్ఠాదిమతే స్థితః।। ॥104॥

రాజా దశరథః శ్రీమాన్ వివాహమకరోన్మునే।
తతో బహుతిథే కాలే రాజ్యం తస్య ప్రయచ్ఛతి।। ॥105॥

నృపతౌ సర్వలోకానాం మనుమత్యా గురోరపి।
మంథరాత్మకదుర్దైవప్రేరితా మత్సరాకులా॥ ॥106॥

కైకేయీ విఘ్నమాతస్థే వనప్రవ్రాజనం తథా।
భరతస్య చ తద్రాజ్యం రాజా నైవ చ దత్తవాన్॥ ॥107॥

పితరం సత్యవాక్యం తం కుర్వన్నామో మహావనమ్।
వివేశ సీతయా సార్ధం తథా సౌమిత్రిణా సహ॥ ॥108॥

సతాం చ మానసం శుద్ధం స వివేశ స్వకైర్గుణైః।
తస్మిన్‌వినిర్గతే రామే వనవాసాయ దీక్షితే॥ ॥109॥

సమం లక్ష్మణసీతాభ్యాం రాజ్యతృష్ణావివర్జితే।
తం రామం చాపి సౌమిత్రం సీతాం చపి గుణశాలినీమ్॥ ॥110॥

దుఃఖేన మహతాఽఽవిష్టో బ్రహ్మశాపం చ సంస్మరన్।
తదా దశరథో రాజో ప్రాణాంస్తత్యాజ దుఃఖితః॥ ॥111॥

తా॥ శస్త్రవిద్యను అభ్యసించినట్టి వారిరువురు ధనుర్ధారులై యజ్ఞ రక్షణను గావించినారు. ఆ మహాయజ్ఞము సమాప్తము గావింపబడిన పిమ్మట విశ్వామిత్రమహర్షి రాజపుత్రులిరువురితో పాటు జనక మహారాజును చూచుటకు వెళ్లినాడు. అక్కడ రాకుమారుడైన రాముడు సౌమిత్రసహితుడై గురువైన విశ్వామిత్రుని అనుమతి పొందిన చిత్రమైన ధనుర్విద్యను ప్రదర్శించినాడు. అట్టిదానికి జనకుడు సంతుష్టుడై, లక్ష్మీస్వరూపిణియగు అయోనిజయైన సీతయను తన (పెంపుడు) కూతురును ఇచ్చినాడు **(101-103)**. అదేవిధముగా లక్ష్మణునికి, భరతునికి, అనుజుడైన శత్రుఘ్నునికి కూడా తమ కూతురులను ఇచ్చినాడు. వసిష్ఠాదుల సమ్మతము నందున్నట్టి శ్రీయుతుడైన దశరథ మహారాజు శత్రుఘ్న, భరతాదులకు వివాహము గావించినాడు. అటుపిమ్మట చాలా కాలము గడచిన పిదప సమస్త ప్రజల అనుమతితోను, గురువుయొక్క అనుమతితోను, దశరథరాజు రామునికి రాజ్యమును ఇవ్వగోరగా, మంథర రూపములో వచ్చినట్టి దుర్దైవముచే ప్రేరేపించబడినట్టిదై, మాత్సర్యమును పొందిన కైకేయీ అట్టి కార్యమునకు విఘ్నము కలిగించినది. వానవాసమును కూడా అదేవిధముగా కలిగించినది. కాని రాజు భరతునికి ఆ రాజ్యమును ఇవ్వలేదు **(104-107)**. రాముడు తన తండ్రిని సత్యవాక్యపాలకుడినిగా చేస్తున్నవాడై సీతా, లక్ష్మణుడితో పాటు మహావనమును ప్రవేశించినాడు **(108)**. అక్కడ ఆయన తన గుణములో శుద్ధమైన సత్పురుషల మనస్సు చూరగొన్నాడు. దీక్షను వహించి రాముడు రాజ్యతృష్ణను వదిలినవాడై లక్ష్మణ, సీతాదేవిలతో పాటు వనవాసమునకు వెళ్లిపోగా, అట్టి రాముడిని, లక్షణుడిని, గుణశాలినియగు సీతాదేవి స్మరించుచున్నవాడై, బ్రహ్మశాపమును కూడా తలంచుచూ, మిక్కిలి దుఃఖముతో కూడుకొన్నవాడై దశరథమహారాజు ప్రాణములను ఆ సమయమున వదిలివేసినాడు **(109-111)**.

మూ॥ కృతకర్మవిపాకేన రాజా నీతో యమానుగైః।
తస్మై రాజ్ఞే మహాప్రాజ్ఞ యావత్థ్సావరజంగమే॥ ॥112॥

యమసద్మన్యనేకాని తామిస్రాదీని నారద!
నరకాణ్యథ ఘోరాణి భీషణాని బహూని చ॥ ॥113॥

తత్రక్షిప్తస్తదా రాజా నరకేషు పృథక్ పృథక్।
పచ్యతే ఛిద్యత్ రాజా పిష్యతే చూర్ణ్యతే తథా॥ ॥114॥

శాష్యతే దశ్యతే భూయో దహ్యతే చ నిమజ్జ్యతే।
ఏవమాదిషు ఘోరేషు నరకేషు చ పచ్యతే॥ ॥115॥

రామోఽపి గచ్ఛన్నధ్వానం చిత్రకూటమథాగమత్।
తత్రైవ త్రీణి వర్షాణి వ్యతీతాని మహామతే॥ ॥116॥

పునః సదక్షిణామాశామా క్రమద్దండకం వనమ్।
విఖ్యాతం త్రిషు లోకేషు దేశానం తద్ధి పుణ్యదమ్॥ ॥117॥

పావిశత్తన్మహారణ్యం భీషణం దైత్య సేవితమ్।
తద్భయాదృషిభిస్త్యక్తం హత్వాదైత్యంస్తు రాక్షసాన్॥ ॥118॥

విచరన్దండకారణ్యే ఋషిసేవ్యమథాకరోత్।
తత్రేదం వృత్తమాఖ్యాస్యే శృణు నారద యత్నతఃం॥ ॥119॥

తావచ్ఛనైస్తృగాద్ రామో యావద్యోజనపంచకమ్।
గౌతమీ సమనుప్రాప్తో రాజాఽపి నరకే స్థితః॥ ॥120॥

తా॥ ఓ మహాప్రాజ్ఞ! తాను గావించిన కర్మల పరిపాకము వలన ఆ దశరథరాజు యమభటులచేత తీసుకొని పోబడినాడు. స్థావరజంగమరూపముగల ఆ యమలోకమునందు ఆ రాజు కొరకు ఘోరములగు భయంకరములైన తామిస్రాద్యనేక నరకములు విధించబడినవి (11, 113). అట్టి నరకములందు విడివిడిగా (శిక్షల కొరకు) పడవేయబడినాడు. ఘోరమైన ఆ నరకములందు పచనము గావించబడినాడు. ఛేదించబడినాడు (నరకబడినాడు). ముద్దగా గావించబడినాడు. చూర్ణముగా గావించబడినాడు. అదేవిధముగా ఎండగొట్టబడినాడు. సర్పాదులచే కాటువేయబడినాడు. మిక్కిలి దహింపచేయబడినాడు. నీట ముంచబడినాడు (114, 115). రాముడు కూడ వన మార్గమున వెళ్లుతూ చిత్రకూటపర్వతమునకు చేరినాడు. అక్కడనే మూడు సంవత్సరములు గడచిపోయినవి. ఓ మహామతి! మరల అక్కడి నుండి ఆ రాముడు దక్షిణ దిశగా బయల్దేరి, దండక వనము చేరుకున్నాడు. ఆ దండక వనములు ముల్లోకములలోని దేశములకు ప్రసిద్ధమైనట్టిది. పరమ పుణ్యప్రదమైనట్టిది (116, 117). ఆ మహారణ్యము దైత్యులచే సేవించబడుచుండుటచే భీషణమైనట్టిది. అట్టి దైత్యుల భయము వలన ఋషులు ఆ వనమును వదిలి వెళ్లినారు. అట్టి వనములోకి ప్రవేశించి అక్కడ సంచరిచుచును దైత్య, రాక్షసులను సంహరించి రాముడు మరల ఆ వనమును మహర్షులచే సేవింపబడినదిగా గావించినాడు. ఓ నారద! అక్కడ జరిగిన ఈ వృత్తాంతమును చెప్పెదను సావధానుడవై వినుం (118, 119). అక్కడ రాముడు మందగమనములతో గౌతమీనదికి ఐదు యోజనముల సమీపమునకు ఎప్పుడైతే చేరుకున్నాడో అప్పుడు దశరథ మహారాజు ఇంకా నరకమునందే యున్నాడు (120).

మూ॥ యమః స్వకింకరానాహ రామో దశరథాత్మజః।
గౌతమీమభితో యాతి పితరం తస్య ధీమతః॥ ॥121॥

ఆకర్షంత్వథ రాజానం నరకాన్నాత్ర సంశయః।
ఉత్తీర్య గౌతమీం యాతి యవద్యోజన పంచకమ్।। ॥122॥

రామస్తావత్ తస్య పితా నరకే నైవ పచ్యతామ్।
యదేతన్మద్వచః పుణ్యం న కుర్యుర్యది దూతకాః।। ॥123॥

తతశ్చ నరకే ఘోరే యూయం సర్వే నిమజ్జథ।
య కాఽప్యుక్తా పరా శక్తిః శివస్య సమవాయినీ।। ॥124॥

తామేవ గౌతమీం సంతో వదంత్యంభః స్వరూపిణీమ్।
దేహ్యుదపానం మాన్యా వంద్యా చ సైవ యత్।। ॥125॥

నిస్తీర్యతే న కేనాపి తదతిక్రమజం త్వఘమ్।
పాపినోఽప్యాత్మజః కశ్చిద్యశ్చ(స్య)గంగామనుస్మరేత్।। ॥126॥

సోఽనేకదుర్గనిరయాన్నిర్గతో ముక్తతాం వ్రజేత్।
కిం పునస్తాదృశః పుత్రో గౌతమీ నికటే స్థితః।। ॥127॥

యస్యాసౌ నరకే పక్తుం న కైరపి హి శక్యతే।
దక్షిణాశాపతేర్వాక్యం నిశమ్య యమకింకరాః।। ॥128॥

నరకే పచ్యమానం తమయోధ్యాధిపతిం నృపమ్।
ఉత్తార్య ఘోరనరకాద్వచనం చేదమబ్రవీత్।। ॥129॥

యమకింకరా ఊచుః :-
ధన్యోఽసి నృపశార్దూల! యస్య పుత్రః స తాదృశః।
ఇహ చాముత్ర విశ్రాన్తిః సుపుత్రః కేన లభ్యతే।। ॥130॥

తా॥ యమధర్మరాజు తన కింకరులను పిలిచి "దశరథుని కుమారుడైన రాముడు గౌతమీ సమీపమునకు చేరుకున్నాడు (121). కనుక, ఆ ధీమంతుని తండ్రియైన దశరథ రాజును నరకము నుండి నిస్సంశయముగా తీసుకొనిరండి. గౌతమిని దాటి ఐదు యోజనముల వరకు రాముడు వెళ్లునంతవరకు అతని తండ్రిని నరకమును బాధించబడకూడదు. ఇట్టి నా పవిత్రమైన మాటను ఒకవేళ మీరు చేయకున్నట్లైతే ఓ దూతలారా! ఘోరమైన నరకమునందు మీరు మునిగిపోవుదురు. శివునితో కలిసియున్న శక్తి ఏదైతే పరాశక్తిగా చెప్పబడుచున్నదో, అట్టి పరాశక్తినే సత్పురుషులు జలస్వరూపిణియగు గౌతమిగా చెప్పుచుందురు. అందువలననే త్రిమూర్తులకు కూడ ఈ గౌతమి గౌరవింపబడినట్టిదిగాను, పూజనీయురాలుగాను అగుచున్నది (122-125). అట్టి గౌతమిని ఎవరైనను అవమానించినచో వారు ఘోరమైన పాపమున పడి నివృత్తిని పొందలేరు. పాపాత్ముని కుమారుడెవడైన నిరంతరము గంగాదేవిని స్మరించినచో అట్టి పాపాత్ముడు అనేక ఘోరపాపముల నుండి బయటపడి, ముక్తిని పొందును. కావున ఇక చెప్పనది ఏమున్నది? గోదావరీ తీరమునందు ఎవరిపుత్రుడైతే ఉందునో అట్టివాని (తండ్రి)ని నరకమున బాధించుటకు ఏవరిచేతకూడ వీలుకాదు" అని పలికినాడు. అట్టి దక్షిణదిక్పతియైన యముని మాటలు విని, యమకింకరులు నరకమున దండింపబడుతున్న అయోధ్యాధిపతియగు దశరథమహారాజును ఘోర నరకమునుండి

ఉద్ధరించి (లేపి) వారిట్లన్నారు (126-1279) - 'ఓ నృపశార్దూల! అటువంటి (ఉత్తముడైన) పుత్రుడు ఉన్నట్టి నీవు ధన్యుడవు. (అట్టి పుత్రుడి వలన తండ్రికి) ఇహ, పరలోకములందు కూడ విశ్రాంతి కలుగుతున్నది. అట్టి సుపుత్రుడు ఎవనికి కలుగుతాడు? (భాగ్యశాలివైన నీకు తప్ప) (130) అని పలికినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ స విశ్రాంతం శనై రాజా కింకరాన్ వాక్యమబ్రవీత్। ॥131॥

రాజోవాచ :-

నరకేష్వథ ఘోరేషు పచ్యమాన పునఃపునః।
కథంత్వాకర్షితః శీఘ్రం తన్మే వక్తుమిహార్హథ॥ ॥132॥

బ్రహ్మోవాచ :-

తత్ర కశ్చిచ్ఛాంతమనా రాజానమిదమబ్రవీత్। ॥133॥

యమదూత ఉవాచ :-

వేదశాస్త్ర పురాణాదావేతద్గోప్యం ప్రయత్నతః।
ప్రకాశ్యతే తదపి తే సామర్థ్యం పుత్రతీర్థయోః॥ ॥134॥

రమాస్తవ సుతః శ్రీమాన్ గౌతమీ తీరమాగతః।
తస్మాత్త్వం సరకాద్ఘోరాదాకృష్టోఽసి నరోత్తమ!॥ ॥135॥

యది త్వాం తత్ర గౌతమ్యాం స్మరేద్రామః సలక్షణః।
స్నానం కృత్వాఽథ పిండాది తే దద్యాత్స నృపోత్తమ!
తతస్త్వంతం సర్వపాపేభ్యో ముక్తో యసి త్రివిష్టపమ్॥ ॥136॥

తత్రగత్వా భవద్వాక్యమాఖ్యాస్యే స్వసుతౌప్రతి।
భవంత ఏవ శరణమనుజ్ఞాం దాతుమర్హథ॥ ॥137॥

తద్రాజవచనం శ్రుత్వా కృపయా యమకింకరాః।
అజ్ఞాం చ ప్రదదుస్తస్మై రాజా ప్రాగాత్ సుతౌ ప్రతి॥ ॥138॥

భీషణం యాతనా దేహమాపన్నో నిశ్వసన్ ముహుః।
నిరీక్ష్య స్వయం లజ్జమానః కృతం కర్మ చ సంస్మరన్॥ ॥139॥

స్వేచ్ఛయా విహరన్ గంగామాసాద చ రాఘవః।
గౌతమ్యా స్తటమాశ్రిత్య రామో లక్ష్మణ ఏవ చ॥ ॥140॥

సీతయా సహ వైదేహ్యా సస్నౌ చైవ యథావిధి।
నైవ తత్రాభవద్భోజ్యం భక్ష్యం వాగౌతమీతటే॥ ॥141॥

తద్దినే తత్ర వసతాం గౌతమీతీరవా సినామ్।
తద్దృష్ట్వా దుఃఖితో భ్రాతా లక్ష్మణో రామమబ్రవీత్॥ ॥142॥

తా॥ బ్రహ్మదేవుడు ఇంకా ఇట్లు చెప్పినాడు - అట్లు నరక బాధల నుండి విముక్తుడైన దశరథరాజు మెల్లగా కింకరులతో ఇట్లన్నాడు (131) -

రాజన్నాడు - ఘోరమైన నరకములందు మరల మరల బాధింపబడినవాడనైన నేను ఎందుకు తొందరగా వాటినుండి లాగివేయబడితిని అని అడిగినాడు (132).

బ్రహ్మదేవుడు చెప్పుచున్నాడు - అట్లు అడగబడినవారిలోని శాంతమనస్కుడైన ఒక కింకరుడు ఇట్లన్నాడు (133)-

యమదూత అన్నాడు - ఓ రాజ! వేదశాస్త్రపురాణాదులలో ప్రయత్నపూర్వకముగా గోప్యముగా నుంచబడిన ఈ విషయము ప్రకాశింపబడుతున్నది. ఇప్పుడు అందులకు కారణము కూడ నీ పుత్రుని, ఆ పుత్రుడు సంచరించిన తీర్థము యొక్క సామర్థ్యము (134). ఓ నరోత్తమా! శుభకరుడైన నీ సుతుడగు రాముడు గౌతమీ తీరమునకు వచ్చినాడు. అందువలననే నీవు ఘోరమైన నరకమునుండి ఉద్ధరించబడితివి (135). ఓ రాజశ్రేష్ఠ! లక్ష్మణునితో పాటు రాముడు ఒకవేళ స్మరించి, ఆ గౌతమియందు స్నానమాచరించి పిండాదికములను అర్పించినచో అందువలన నీవు సమస్త పాపముల నుండి ముక్తుడవై స్వర్గమునకు వెళ్లుదువు (136)" అని పలికినాడు.

మరల రాజన్నాడు - అటులైన నేను అక్కడికి వెళ్లి మీ మాటలను నా పుత్రులకిరువురకు చెప్పెదను. కావున శరణుగోరిన నాకు మీరే అనుజ్ఞ ఇవ్వవలసినది (137) అని కోరినాడు. ఆ రాజవచనము విని యమకింకరులు దయతో అతనికి అనుజ్ఞను ఇచ్చిరి. రాజు కూడ తన కుమారులదగ్గరకు వెళ్లినాడు (138). కాని (పాపాత్ములచే పొందదగినట్టి) భయంకరమైన యాతనా దేహమును పొంది, అట్టిదానిని చూస్తూ మాటిమాటికి నిట్టూర్పులు విడుస్తూ, తాను గావించిన పాపకర్మలను స్మరించుతూ స్వేచ్ఛగా విహరించుతూ ఆ రఘువంశీయుడు (దశరథుడు) గంగా (గోదావరీ) తీరమునకు చేరుకున్నాడు. విదేహరాజపుత్రికయైన సీతాదేవితో పాటు రామ, లక్ష్మణులు ఇరువురు కూడ గౌతమీ తటమునకు చేరుకొని, యథావిధిగా గౌతమియందు స్నానమాడినారు. కాని గౌతమీ తీరవాసులై గడుపునట్టి వారికి అక్కడ గౌతమీతటమునందు ఆ రోజు భక్ష్యభోజ్యములు తినుటకు దొరకలేదు. అది చూచి దుఃఖితుడైన సోదరుడగు లక్ష్మణుడు రామునితో ఇట్లన్నాడు (139-142).

లక్ష్మణ ఉవాచ :-

మూ॥ పుత్రౌ దశరథస్యాఽఽవాం తవాపి బలమీదృశమ్।
నాస్తి భోజ్యమథాస్మాకం గంగాతీరనివాసినామ్॥ ॥143॥

రామ ఉవాచ :-

భ్రాతర్యద్విహితం కర్మ నైవ తచ్చాన్యథా భవేత్।
పృథివ్యామన్నపూర్ణాయాం వయమన్నాభిలాషిణః॥ ॥144॥

సౌమిత్రే! నూనమస్మాభిర్న బ్రాహ్మణముఖే హుతమ్।
అవజ్ఞయా మహీదేవాంస్తర్పయంత్యర్చయంతి న॥ ॥145॥

తే యే లక్ష్మణ! జాయంతే సర్వదైవ బుభుక్షితాః,
స్నాత్వా దేవానాథాభ్యర్చ్య హోతవ్యశ్చ హుతాశనః॥
తతః స్వసమయే దేవో విధాస్యత్యశనం తు నౌ॥ ॥146॥

బ్రహ్మోవాచ :-
భ్రాత్రోః సంజల్పతోరేవం పశ్యతోః కర్మణో గతిమ్।
శనైర్దశరథో రాజాతం దేశముపజగ్మివాన్।। ॥147॥

తం దృష్ట్వా లక్షణః శీఘ్రం తిష్ఠ తిష్ఠేతి చాబ్రవీత్।
ధనురాకృష్య కోపేన రక్షస్త్వం దానవోఽథవా।। ॥148॥

ఆసన్నం చ పునర్దృష్ట్వా యాహి యాహ్యత్ర పుణ్యభాక్।
రామో దశరథీ రాజా ధర్మభాక్పశ్య పర్వతే।। ॥149॥

గురుభక్తః సత్యసంధో దేవబ్రాహ్మణసేవకః।
త్రైలోక్యరక్షాదక్షోఽసౌ వర్తతే యత్ర రాఘవః।। ॥150॥

న తత్ర త్వాదృశామస్తి ప్రవేశః పాపకర్మాణామ్।
యది ప్రవిశసే పాప! తతో వధమవాప్స్యసి।। ॥151॥

తత్పుత్ర వచనం శ్రుత్వా శనైరాహూయ వాచయా।
ఉవాచాధోముఖో స్నుషాం పుత్రాః కృతాంజలిః,
ముహురంతర్వినిధ్యాయన్ గతిం దుష్కృత కర్మణః।। ॥152॥

తా॥ లక్ష్మణుడన్నాడు - ఓ అన్న! మనమిరువురము దశరథుని పుత్రులము. అందులో నీ బలము కూడా అద్భుతమైనట్టిది. ఐనప్పటికి ఈ గంగాతీరమునందు నివసించునట్టి మనకు భోజ్యమగు (తినదగినట్టి ఆహార) పదార్థము (దొరక) లేదు (143)". అని అనగానే అప్పుడు -

రాముడు అన్నాడు - "సోదర! ఆచరించిన కర్మ మరొక విధముగా ఫలితమునివ్వదు. అన్నపూర్ణమయమైన ఈ పృథివి యందు మనము అన్నమును అభిలషించువారము (144). ఓ సౌమిత్రి! మనము నిశ్చయముగా బ్రాహ్మణుని ముఖమునందు ఆహుతి గావించలేదు. (బ్రాహ్మణునికి భోజనము పెట్టలేదు). ఎవరైతే భూసురులకు అవమానము కలిగించునట్టుగా భోజనము పెట్టుదురో, వారి పూజ గావించడో (145) అట్టివారు ఎల్లప్పుడు ఆకలితో నుందురు. లక్ష్మణ! కావున మనము స్నానము చేసి, దేవతలనభ్యర్చించి, అగ్నికి హవనముగావించవలెను - అట్లు చేయుటవలన దేవత (విధి) తన సమయానుకూలము మనకు భోజనము కల్పించగలదు" అని తెలిపినాడు (146)

బ్రహ్మ ఇంకా ఇట్లు చెప్పినాడు - ఇట్లు ఆ అన్నదమ్ములిద్దరు తమ కర్మసంచయ ఫలితమును గురించి ఆలోచిస్తూ మాట్లాడుతూ ఉండగానే అప్పుడా ప్రదేశానికి మెల్లగా దశరథరాజు చేరుకొన్నాడు (147). ఆ రాజును చూసి, లక్ష్మణుడు తొందరగా ధనస్సును ఎత్తిపెట్టి కోపంగా "నీవు రాక్షసుడవో లేక దానవుడవో గాని ఆగు, ఆగుమంటూ పలికినాడు (148). మరల దగ్గరకు వచ్చిన అతడిని చూసి వెళ్లు వెళ్లు ఇక్కడినుండి. ఇక్కడ పర్వతమునందు దవరథపుత్రుడైన ధర్మపరాయణుడగు రామరాజు ఉన్నాడు. చూడు (149) ఈయన గురుభక్తుడు సత్యసంధుడు, దేవబ్రాహ్మణ సేవకుడు. ముల్లోకములను రక్షించుటలో సమర్థుడు. అట్టి రాఘవుడు ఎక్కడ ఉండునో అక్కడ నీవంటి పాపకర్ములకు ప్రవేశములేదు. ఐనను ఒకవేళ ప్రవేశించుదువేని, ఓ పాపి! వధను

పొందగలవు (150, 151)" అని పలికినాడు. అట్టి పుత్రవచనమును విని దశరథుడు మెల్లగా పిలిచి కృతాంజలియై తలవంచి, మనస్సులో తన పాపకర్మలను మాటమాటికి తలంచుకుంటూ, తన పుత్రుల నిరువురితో, తన కోడలైన సీతాదేవితో కూడ ఇట్లన్నాడు (152).

రాజోవాచ :-

మూ॥ అహం దశరథో రాజా పుత్రౌ మే శృణుతం వచః,
తిసృభిర్మహత్యాభిర్భ్రష్టోఽహం దుఃఖభాగతః॥
ఛిన్నం పశ్యత మే దేహం నరకేషు చ పాతితమ్॥ ॥153॥

బ్రహ్మోవాచ :-
తతః కృతాంజలీ రామః సీతయా లక్ష్మణేన చ।
భూమౌ ప్రణేముస్తే సర్వే వచనం చైతదబ్రువన్॥ ॥154॥

సీతారామలక్ష్మణావూచుః :-
కస్యేదం కర్మణస్తాత! ఫలం నృపతిసత్తమ! ॥155॥

బ్రహ్మోవాచ :-
స చ ప్రాహ యథావృత్తం బ్రహ్మహత్యాత్రయం తథా॥ ॥156॥

రాజోవాచ :-
నిష్కృతిర్బ్రహ్మహన్త్రాణాం పుత్రౌ క్వాపి న విద్యత్॥ ॥157॥

బ్రహ్మోవాచ :-
తతో దుఃఖేన మహతాఽఽవృతాః సర్వే భువం గతాః।
రాజానం వనవాసం చ మాతరం పితరం తథా॥ ॥158॥

దుఃఖాగమం కర్మగతిం నరకే పాతనం తథా।
ఏవమాద్యథ సంస్మృత్య ముమోహ నృపతేః సుతః
విసంజ్ఞం నృపతిం దృష్ట్వా సీతా వాక్యమథాబ్రవీత్॥ ॥159॥

సీతోవాచ :-
న శోచన్తి మహాత్మనస్త్వాదృశా వ్యసనాగమే।
చింతయన్తి ప్రతీకారం దైవమప్యథ మానుషమ్॥ ॥160॥

శోచద్భిర్యుగసాహస్రం విపత్తిర్నైవ తీర్యతే।
వ్యామోహమాప్నువన్తీహ న కదాచిద్విచక్షణాః॥ ॥161॥

కిమనేనాత్ర దుఃఖేన నిష్ఫలేన జనేశ్వర!
దేహి హత్యాం ప్రథమతో యా జాతా హ్యతిభీషణా॥ ॥162॥

పితృభక్తః పుణ్యశీలో వేదవేదాంగపారగః।
అనాగా యో హతో విప్రస్తత్పాపస్యాత్ర నిష్కృతమ్॥ ॥163॥

ఆచరామి యథాశాస్త్రం మా శోకం కురుతం యువామ్।
ద్వితీయం లక్ష్మణో హత్యాం గృహ్ణాతు త్వపరాం భవాన్। ॥164॥

తా॥ రాజన్నాడు – ఓ పుత్రులారా! నేను దశరథరాజును. నా మాటను వినండి మూడు బ్రహ్మహత్యాదోషములతో కూడుకొన్నవాడనై దుఃఖమును అనుభవించుతున్నాడను. నరకములో ఛిన్నమైన నా దేహాన్ని చూడండి" అని పలికినాడు (153).

బ్రహ్మ అన్నాడు – అట్టి మాటను వినినవాడైనందున సీతా, లక్ష్మణులతో పాటు రాముడు చేతులు జోడించినాడు. వారందరు కూడ భూమిపైన నమస్కరించి ఇట్లన్నారు (154).

సీతారామలక్ష్మణులు అన్నారు – ఓ తండ్రీ! రాజశ్రేష్ఠ ఏ కర్మయొక్క ఫలితమిది? అని అడిగినారు (155).

బ్రహ్మ చెప్పుతున్నాడు – బ్రాహ్మణ హత్యలు మూడు ఎట్లు జరిగినవో అట్టిదంతా కూడా ఆ రాజు తెల్పినాడు(156).

మరల ఆ రాజు అన్నాడు – ఓ పుత్రులారా! "బ్రహ్మ (బ్రాహ్మణ) హత్యను గావించినవారికి నిష్కృతి లేదు" అని(157).

బ్రహ్మ – అట్టి దశరథుని మాటలు విని వారందరు కూడ మిక్కిలి దుఃఖమును పొంది భూమిపై పడి మూర్ఛపోయిరి. అటుతరువాత దశరథ గురించి, తమ వనవాసమును గురించి, తమ తల్లిదండ్రులను గురించి, తమకు కలిగిన దుఃఖప్రాప్తిని గురించి, కర్మల ఫలితముల ప్రాప్తిని గురించి రాజుయొక్క నరక ప్రాప్తిని గురించి ఇటువంటి మొదలుకొని తలంచుకొంటూ రాకుమారుడైన రాముడు మూర్ఛను పొందినాడు. అట్లు స్పృహను కోల్పోయిన నృపతియైన రాముడిని చూసి సీతాదేవి ఇట్లు వాక్యమును పలికినది (158, 159).

సీతాదేవి అన్నది – ఓ నాథ! మీవంటి మహాత్ములు దుఃఖమును పొందినప్పుడు దుఃఖించరు. అట్టి దుఃఖనివృత్తికై దైవీకమైనట్టిదికాని, మానుషికమైనట్టిదికాని అగు ప్రతీకారము గావించుట గురించి ఆలోచింతురు (160). వేలకొలది యుగములను దుఃఖించువారైననూ ఆపత్తును దాటలేరు. విచక్షణులైనవారు ఎప్పటికీ కూడా వ్యామోహమును పొందరు (161). ఓ ప్రజానాథ! ఈ నిష్ఫలమైన దుఃఖముతో ప్రయోజనమేమున్నది! కావున వేదవేదాంగ పారంగతుడు పుణ్యశీలుడు, పితృభక్తుడునూ, నిర్దోషుడునూ ఐన విప్రుడు ఎవరైతే దశరథుని వలన హతుడైనాడో అట్టి పాపమును మొదట నాకు ఇవ్వు. అట్టి పాపమునకు శాస్త్రానుగుణమైన నిష్కృతిని గావింతును. అందుకొరకు మీరు ఇరువురు దుఃఖించవద్దు. రెండవ హత్యాదోషమును లక్ష్మణుడు, మూడ హత్యాదోషమును తమరు గ్రహింతురుగాక! (162-164). అని పలికినది

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతద్ధర్మయుతం వాక్యం సీతయా భాషితం దృఢమ్।
తథేతి చాఽహతురుభౌ తతో దశరథోఽబ్రవీత్। ॥165॥

దశరథ ఉవాచ :-

త్వం హి బ్రహ్మవిదః కన్యా జనకస్య త్వయోనిజా।
భార్యా రామస్య కిం చిత్రం యద్యుక్తమనుభాషస్తే। ॥166॥

న కోఽపి భవతాం కింతు శ్రమః స్వల్పోఽపి విద్యతే।
గౌతమ్యాం స్నాన దానేన పిండనిర్వపణేన చ। ॥167॥

తసృభిర్బ్రహ్మ హత్యాభిర్ముక్తో యా త్రివిష్టపమ్।
త్వయా జనకసంభూతే! స్వకులోచితమీరితమ్॥ ॥168॥

ప్రాపయన్తి పరం పారం భవాబ్ధేః కులయోషితః।
గోదావర్యాః ప్రసాదేన కిం నామా-స్యత్ర దుర్లభమ్॥ ॥169॥

బ్రహ్మోవాచ :-
తథేతి క్రీయమాణే తు పిండదానాయ శత్రుహా।
నైవాపశ్యద్భక్ష్యభోజ్యం తతో లక్ష్మణమబ్రవీత్॥ ॥170॥

లక్ష్మణః ప్రాహ వినయాదిఙ్గుద్యాశ్చ ఫలాని చ।
సంతి తేషాం చ పిణ్యాకమానీతం తత్క్షణాదివ॥ ॥171॥

పిణ్యాకేనాథ గంగాయాం పిండం దాతుం తథా పితుః।
మనః కుర్వంస్తతో రామో మందోఽభూద్దుఃఖితస్తదా॥ ॥172॥

దైవీ వాగభవత్తత్ర దుఃఖం త్యజ నృపాత్మజ!।
రాజ్యభ్రష్టో వనం ప్రాప్తం కిం వై నిష్కించనో భవాన్॥ ॥173॥

అశఠో ధర్మనిరతో న శోచితుమిహార్హసి।
విత్తశాఠ్యేన యో ధర్మం కరోతి స తు పాతకీ॥ ॥174॥

శ్రూయతే సర్వశాస్త్రేషు యద్రామ! శ్రుణు యత్నతః।
యదన్నః పురుషో రాజంస్తదన్నాస్తస్య దేవతాః॥ ॥175॥

తా॥ బ్రహ్మ - ఇట్లు సీతాదేవి చేత పలుకుబడినట్టి దృఢమైన ధర్మయుతమైన వాక్యమునకు వారిరువురు కూడా సరేయని పలికిరి. అప్పుడు దశరథుడు ఇట్లన్నాడు (165).

దశరథుడు - ఓ సీత! నీవు బ్రహ్మతత్వజ్ఞుడైన జనకమహారాజు యొక్క అయోనిజవగు కూతురువు. రాముని భార్యవు. కావుననే యుక్తముగా మాట్లాడుతున్నావు. ఇందు చిత్రమేమున్నది? (166). మీలో ఏ ఒక్కరికి కూడ శ్రమ స్వల్పమైననూ లేదు. గోదావరియందు స్నానదానము గావించుటచేత పిండనిర్వాపణము గావించుట చేత బ్రహ్మహత్యాదోషముల మూడింటి నుండి విముక్తడనై స్వర్గాన్ని పొందుదును. ఓ జనక తనయ! నీచేత నీవంశోచితమైనది పలుకబడినది (167, 168). ఈ సంసార సముద్రము నుండి కులకాంతలు ఒడ్డుకు చేర్చుదురు. గోదావరి యొక్క అనుగ్రహముచే దుర్లభము అనునదిక్కడ ఏమున్నది" అని పలికినాడు (169).

బ్రహ్మ :- ఆ మాటలకు శత్రుసంహారుడైన రాముడు సరేయని అంగీకరించి, ఆచరించుచుండగా పిండదానానికై భక్ష్యభోజ్య పదార్థము ఏదీ కనబడలేదు. అప్పుడు లక్ష్మణుని అడిగినాడు (170). అప్పుడు లక్ష్మణుడు వినయముతో ఇంగుదీ మొదలైన ఫలములున్నవి అని తెల్పి, అదే క్షణమున వాటిని పిండిగా గావించి తెచ్చినాడు (171). అట్టి ఇండీఫలపిండి ముద్దతో గంగలో పిండదానము చేయగోరినట్టివాడై రాముడు మందుడై మిక్కిలి దుఃఖించినాడు (172). అప్పుడు అశరీర దైవీవాక్కు "ఓ రాజకుమార! దుఃఖాన్ని వదిలివేయు. రాజ్యభ్రష్టుడవై నీవు వనమునకు చేరుకుని ద్రవ్యహీనుడవైనావు (173). వంచనాహీనుడవు ధర్మనిరతుడవు ఐన నీవు ఇక్కడ ఈ విషయమున దుః

ఖించుట తగదు. ధన ప్రాగల్భ్యప్రదర్శనతో ఎవరైతో ధర్మకార్యాచరణము గావింతురో అట్టివాడు పాతకి యగును (174). కావున ఓ రామ! సమస్త శాస్త్రాలలో ఏదైతే వినబడుతున్నదో అది శ్రద్ధతో విను. ఓ రాజ! పురుషుడు (వ్యక్తి) ఏ అన్నమును (ఆహారమును) స్వీకరిస్తాడో ఆ పురుషుడి దేవతలు కూడ అదే అన్నమును గ్రహింతురు (175) అని పలికినది.

మూ॥ పిండే నిపతితే భూమౌ నాపశ్యత్ పితరం తదా।
శవం చ పతితం యత్ర శవతీర్థమనుత్తమమ్॥ ॥176॥

మహాపాతకసంఘాత విఘాతకృదనుస్మృతిః।
తత్రాఽఽగచ్ఛంల్లోకపాలా రుద్రాదిత్యాస్తథాఽశ్వినౌ॥ ॥177॥

స్వం స్వం విమానమారూఢాస్తేషాం మధ్యేఽతిదీప్తిమాన్।
విమానవరమూరూఢః స్తూయమానశ్చ కిన్నరైః॥ ॥178॥

ఆదిత్యసదృశాకరస్తేషాం మధ్యే బభౌ పితా।
తమదృష్ట్వా స్వపితరం దేవాన్ దృష్ట్వా విమానినః॥ ॥179॥

కృతాంజలిపుటో రామః పితా మే క్వేత్యభాషత।
ఇతి (తతో) దివ్యాఽభవద్వాణీ రామం సంబోధ్య సీతయా॥ ॥180॥

తిసృభిర్బ్రహ్మహత్యాభిర్ముక్తో దశరథో నృపః।
వృతం పశ్య సురైస్తాత దేవా అప్యూచిరే చ తమ్॥ ॥181॥

దేవా ఊచుః :-
ధన్యోఽసి కృతకృత్యోఽసి రామ! స్వర్గం గతః పితా।
నానానిరయసంఘాతాత్ పూర్వజానుద్ధరేత్తు యః॥ ॥182॥

స ధన్యోఽలంకృతం తేన కృతినా భువనత్రయమ్।
ఏనం పశ్య మహాబాహో! ముక్త పాపం రవిప్రభమ్॥ ॥183॥

సర్వసంపత్తియుక్తోఽపి పాపీ దగ్ధద్రుమోపమ।
నిష్కించనోఽపి సుకృతి దృశ్యతే చంద్రమౌలివత్॥ ॥184॥

బ్రహ్మోవాచ :-
దృష్ట్వాఽబ్రవీత్సుతం రాజా ఆశీర్భిరభినంద్య చ॥ ॥185॥

తా॥ అటుపిమ్మట రాముడు పిండము భూమిపై నుంచగానే తండ్రి ఆ క్షణమున కనబడలేదు. శవము మాత్రము పడియున్నది. అట్టి ప్రదేశము ఉత్తమోత్తమైనదగు శవతీర్థముగా ప్రసిద్ధినొందినది (176). ఆ తీర్థ స్మరణము మహాపాతక సమూహములను నశింపజేయునట్టిది. అక్కడికి లోకపాలకులు, రుద్రులు, ఆదిత్యులు అశ్వినీ దేవతలు చేరుకున్నారు (177). తమ తమ విమానములను అధిరోహించి వచ్చినట్టి వారి మధ్యన మిక్కిలి ప్రకాశవంతుడై విమానమధిరోహించి, కిన్నరులచే కీర్తించబడుచున్నవాడై సూర్యునివంటి ఆకారముగలవాడై ఉన్న తన తండ్రియగు దశరథ మహారాజును చూడక, విమానములోనున్న దేవతలను కూడ చూసి, రాముడు కృతాంజలిపుటుడై నమస్కరించి మా తండ్రి ఎక్కడున్నాడని

ప్రశ్నించినాడు. అప్పుడు దైవికమై అశరీరవాణి సీతతో పాటు రాముడిని సంబోధించుచూ, "నాయన! దశరథ మహారాజు మూడ బ్రహ్మహత్యల నుండి విముక్తుడైనాడు. దేవతలందరితో పాటు కూడికొని యున్నారు. చూడు" అని పలికినది. అటుతరువాత దేవతలు కూడ ఆ రామునితో ఇట్లన్నారు (178-181).

దేవతలు :- ఓ రామ! నీవు ధన్యుడవైనావు. కృతకృత్యుడవైనావు. మీ తండ్రి స్వర్గలోకమును చేరినాడు. ఏ వ్యక్తియైతే తన పూర్వజులను తన అనేక కర్మల ద్వారా ఉద్ధరించునో (182), అట్టివాడు ధన్యుడు. అట్టి ధన్యుడిచేత ఈ భువనత్రయము అలంకరింపబడుతున్నది. ఓ మహాబాహు! పాపవిముక్తుడై సూర్య సంకాశ ప్రభలుగల్గిన మీ తండ్రిని ఇతడిని చూడు (183) పాపకర్మాచారుడు సమస్త సంపత్తులు కలవాడైనప్పటికిని దగ్ధమగు వృక్షమువంటి వాడగును. నిష్కించనుడైనప్పటికి సత్కార్యాచారుడు చంద్రమౌళి (శివుని) వలె కనబడును" అని పలికినారు

బ్రహ్మ :- ఆ రాజు దశరథుడు కూడ తన పుత్రుని చూచి, ఆశీస్సులతో అభినందించుచూ ఇట్లన్నాడు (185).

రాజోవాచ :-

మూ॥ కృతకృత్యోఽసి భద్రం తే తారితోఽహం త్వయాఽనఘ!
ధన్యః సపుత్రో లోకేఽస్మిన్ పితౄణాం యస్తు తారికః॥ ॥186॥

బ్రహ్మోవాచ :-
తతః సురగణాః ప్రోచుర్దేవానాం కార్యసిద్ధయే।
రామం చ పురుషశ్రేష్ఠం గచ్ఛ తాత యథాసుఖమ్
తతస్తద్వచనం శ్రుత్వా రామస్తానబ్రవీత్ సురాన్॥ ॥187॥

రామ ఉవాచ :-
గురౌ పితరి మే దేవాః కిం కృత్యమవశిష్యతే॥ ॥188॥

దేవా ఊచుః :-
నదీ న గంగయా తుల్యా న త్వయా సదృశః సుతం।
న శివేన సమో దేవో న తారేణ సమో మంత్రః॥

త్వయా రామ! గురూణాం చ కార్యం సర్వమనుష్ఠితమ్।
తారితాః పితరో రామ! త్వయా పుత్రేణ మానద।
గచ్ఛన్తు సర్వే స్వస్థానం త్వం చ గచ్ఛ యథాసుఖమ్॥ ॥190॥

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్దేవవచనాద్ దృష్టః సీతయా లక్ష్మణాగ్రజః।
తద్దృష్ట్వా గంగామాహాత్మ్యం విస్మితో వాక్యమబ్రవీత్॥ ॥191॥

రామ ఉవాచ :-
అహో! గంగాప్రభావోఽయం త్రైలోక్య నోపమీయతే।
వయం ధన్యా యతో గంగా దృష్టాఽస్మాభిస్త్రిపావనీ॥ ॥192॥

బ్రహ్మోవాచ :-
హర్షేణ మహతా యుక్తో దేవం స్థాప్య మహేశ్వరమ్।
తం షోధశభిరీశానముపచారైః ప్రయత్నతః॥ ॥193॥

సంపూజ్యాఽఽవరణైర్యుక్తం షట్త్రింశత్కలమీశ్వరమ్।
కృతాంజలిపుటో భూత్వా రామస్తుష్టావ శంకరమ్॥ ॥194॥

తా॥ దశరథరాజు :- ఓ అనఘు! నేను కృతకృత్యుడనైతిని. నీకు భద్రముగుగాక! నీచేత నేను తరించబడితిని. ఏ పుత్రుడైతే తన పితృవర్గమును తరింపజేయునో అట్టి పుత్రుడు ధన్యుడు (186).

బ్రహ్మ :- ఇట్లు రాజు పలికిన పిదప దేవతల కార్యసిద్ధికొరకు పురుషశ్రేష్ఠుడైన రాముడితో ఆ దేవతాగణములు "ఓ నాయన! యథాసుఖముగా వెళ్లు"మని పలికిరి. అట్టి మాటను విని, ఆ దేవతలతో ఇట్లన్నాడు (187).

రాముడు :- ఓ దేవతలారా! ఆదరణీయుడైన మా జనకుల విషయమున చేయదగిన ఏ కార్యము మిగిలియున్నది (188) అని అడిగినాడు. అప్పుడు

దేవతలు :- ఓ రామ! గంగతో సమానమైనట్టి గంగలేదు. నీతోసమానుడైన సుతుడు లేడు. శివునితో సమానుడైన దేవుడులేడు. తారకము (ఓంకారము)తో సమానమైన మంత్రములేదు (189). కావున ఓ రామ! గురువులకు (పితరులకు) చేయదగినదంతయును నీవు ఆచరించితివి. ఓ మానద! రామ! పుత్రుడవైన నీచేత పితరులు తరించబడిరి. కావున నీవు ఇక స్వేచ్ఛగా వెళ్లు. (దేవతలు మొదలుకొని) అందరు తమతమ స్థానములకు వెళ్లుదురుగాక! (190) అని పలికిరి.

బ్రహ్మ :- అట్లు దేవతల వచనముల వలన ఆ గంగా (గోదావరీ) మాహాత్మ్యమును గాంచి విస్మితుడై మిక్కిలి హర్షించినవాడై లక్ష్మణాగ్రజుడైన శ్రీరాముడు ఇట్లన్నాడు (191).

శ్రీరాముడు :- అహో! ఈ గంగాప్రవాహము ముల్లోకమునందు సాటిలేనట్టిది. త్రిలోకపావనియైన ఈ గంగను మేము చూసినవారమైనందున ధన్యులమైతిమి (192).

బ్రహ్మ :- ఇట్లు మిక్కిలి హర్షముతో కూడినవాడై రాముడు అక్కడ మహేశ్వరుని ప్రతిష్ఠించి, ఆ ఈశ్వరుని షోడషోపచారములతో నియమపూర్వకముగా పూజించినాడు. ఆవరణములతో కూడుకొన్న ముప్పది ఆరు కళాత్మకుడైన ఈశ్వరుడగు శంకరుని కృతాంజలిపుటుడై రాముడు ఇట్లు స్తుతించినాడు (193, 194).

రామ ఉవాచ :-
మూ॥ నమామి శంభుం పురుషం పురాణం, నమామి సర్వజ్ఞమపరభావమ్।
నమామి రుద్రం ప్రభుమక్షయం తం, నమామి శర్వం శిరసా నమామి॥ ॥195॥

నమామి దేవం పరమవ్యయం తముమాపతిం లోకగురుం నమామి।
నమామి దారిద్ర్యవిదారణం తం నమామి రోగాపహరం నమామి॥ ॥196॥

నమామి కల్యాణమచింత్యరూపం, నమామి విశ్వోద్భవబీజరూపమ్
నమామి విశ్వస్థితికారణం తం, నమామి సంహారకరం నమామి॥ ॥197॥

నమామి గౌరీప్రియమవ్యయం తం, నమామి నిత్యం క్షరమక్షరం తమ్।
నమామి చిద్రూపమమేయ భావం, త్రిలోచనం తం శిరసా నమామి।। ॥198॥

నమామి కారుణ్యకరం భవస్య, భయంకరం వాఽపి సదా నమామి।
నమామి దాతరమబీప్సితానాం, నమామి సోమేశముమేశమాదౌ।। ॥199॥

నమామి వేదత్రయ లోచనం తం, నమామి మూర్తిత్రయవర్జితం తమ్।
నమామి పుణ్యం సదసద్వ్యతీతం, నమామి తం పాపహరం నమామి।। ॥200॥

నమామి విశ్వస్య హితే రతం తం, నమామి రూపాణి బహూని ధత్తే।
యో విశ్వగోప్తా సదసత్ప్రణేతా, నమామి తం విశ్వపతిం నమామి।। ॥201॥

యజ్ఞేశ్వరం సంప్రతి హవ్యకవ్యం, తథా గతిం లోకసదాశివో యః।
ఆరాధితో యశ్చ దదాతి సర్వం, నమామి దాన ప్రియమిష్టదేవమ్।। ॥202॥

నమామి సోమేశ్వరమస్వతంత్ర ముమాపతిం తం విజయం నమామి।
నమామి విఘ్నేశ్వరనందినాథం, పుత్రప్రియం తం శిరసా నమామి।। ॥203॥

నమామి దేవం భవదుఃఖశోకవినాశనం చంద్రధరం నమామి।
నమామి గంగాధరమీశమీడ్యముమాధవం దేవవరం నమామి।। ॥204॥

నమామ్యజాదీశపురందరాదిసురాసురైరర్చిత పాదపద్మమ్।
నమామి దేవీముఖవాదనానామీక్షార్థమక్షిత్రియం య ఐచ్ఛత్।। ॥205॥

పంచామృతైర్గంధసుధూపదీపై ర్విచిత్ర పుష్పైర్వివిధైశ్చ మంత్రైః।
అన్నప్రకారైః సకలోపచారైః, సంపూజితం సోమమహం నమామి।। ॥206॥

తా॥ శ్రీరాముడు అన్నాడు :- పురాణపురుషుడైన శివునకు నమస్కరించుతున్నాను. అనంతమైన స్థితి కలిగినట్టివాడునూ, సర్వజ్ఞుడైనట్టి (శివునకు) నమస్కరించుతున్నాను. నాశరహితుడైన సమర్థుడగు రుద్రునికి ప్రణమిల్లుచున్నాను. శర్వునకు తలవంచి నమస్కరించుచున్నాను (195). ఉత్కృష్టుడును, అవ్యయుడును అగు దేవునకు నతుడనగుచున్నాను. ఉమాపతియగు లోక గురువునకు వందనము గావించుచున్నాను. దారిద్ర్యములను తొలగించునట్టివాడును, రోగములను తొలగించునట్టివాడును అగు ఆ పరమేశ్వరునకు నమస్కరించుచున్నాను (196). కల్యాణ స్వరూపుడును, చింతించుటకు అందనట్టివాడునూ ఈ విశ్వోద్భవమునకు బీజరూపుడును, విశ్వస్థితి కారకుడునూ, సంహారకారకుడును అగు మహేశ్వరునకు నమస్కరించుచున్నాను (197). గౌరీప్రియుడును, అవ్యయుడును, నిత్యము క్షరస్వరూపుడును, అక్షరరూపుడును ఐన ఆ దేవునకు నమస్కరింతును. చిజ్ఞాన స్వరూపుడును అప్రమేయప్రభావుడును, అగు త్రిలోచనునకు తలవంచి నమస్కరింతును (198). ఎల్లప్పుడు (శాంతస్వరూపుడై) ఈ జగత్తునందు దయను కలుగించువాడు (రుద్రరూపుడై) భయమును కూడ కలుగించునట్టివాడు యాచించుభక్తులకు కోరినవి నిచ్చువాడును ఐన ఉమాపతియైన సోమేశునకు మొదట నమస్కరింతును (199). వేదత్రయములే నేత్రములుగా గలిగినవాడు, త్రిమూర్తులకంటే భిన్నుడగు పరబ్రహ్మస్వరూపుడునూ, సదసత్తులకంటే వ్యతీతుడైన పుణ్యస్వరూపుడునూ, పాపములను హరించునట్టివాడును అగు శివునకు నమస్కరింతును (200). జగద్ధితమునందు నిరతుడైనట్టివాడునూ, లోకహితమునకై వివిధ రూపములను ధరించునట్టివాడునూ జగద్రక్షకుడునూ, సదసత్ప్రణేతయునూ ఐన అట్టి

విశ్వేశ్వరునకు వందనము గావించుచున్నాను (201). యజ్ఞేశ్వరుడును హవ్య, కవ్య స్వరూపుడునూ, ఎల్లప్పుడు లోకమునకు మంగళమును ఒచరించునట్టివాడునూ, లోకమునకు గతియైనవాడునూ, ఆరాధించబడినవాడై సర్వమును ఇచ్చువాడునూ, దానప్రియుడును, ఇష్టదేవుడును ఐన ఆ ఈశ్వరునికి నమస్కరించుచున్నాను (202). సోమేశ్వరుడునూ (భక్తాధీనుడు కావున) అస్వతంత్రుడైనవాడునూ, ఉమాపతియును ఐన అట్టి విజయునకు నమస్కరించుచున్నాను. విఘ్నేశ్వరునకు, నందికినీ ప్రభువైన వాడునూ, పుత్రప్రేమికుడును ఐన అట్టి ఈశ్వరునకు శిరసా నమస్కరింతును (203). ఈ సంసార దుఃఖ, శోకములను నశింపజేయునట్టిదేవునికి నమస్కరింతును. చంద్రుని ధరించునట్టివానికి సమస్కరింతును గంగను ధరించిన ఈశ్వరునకు సమస్కరింతును. స్తుతింపదగినట్టి ఉమానాథుడైన దేవశ్రేష్ఠునకు నమస్కరింతును (204). బ్రహ్మాది, ఇంద్రాది సురాసురలచేత అర్చించబడిన పాదపద్మములు కలిగినట్టివానికి నమస్కరించుచున్నాను. దేవీ ముఖవాదనములను వీక్షించుటకై త్రినేత్రములను (ధరించ) గోరెనో అట్టి ఈశ్వరునకు నమస్కరించెదను (205). పంచామృతములచేతను, సుగంధిత ధూప, దీపములచేతనూ, విచిత్ర పుష్పములచేతనూ, వివిధములైన మంత్రములచేతనూ, అనేక ప్రకారముల భోలు పదార్థములచేతనూ సకలోపచారములచేతనూ, విశేషముగా పూజింపబడినట్టి సోముడిని నేను నమస్కరించుచున్నాను (206).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః స భగవానాహ రామం శంభుః సలక్ష్మణమ్।
వరాన్ వృణీష్వ భద్రం తే రామః ప్రాహ వృషధ్వజమ్॥ ॥207॥

రామ ఉవాచ :-

మూ॥ స్తోత్రేణానేన యే భక్త్యా తోష్యన్తి త్వాం సురోత్తమ!
తేషాం సర్వాణి కార్యాణి సిద్ధిం యాన్తు మహేశ్వర!॥ ॥208॥

యేషాం చ పితరః శంభో! పతితా నరకార్ణవే।
తేషాం పిండాదిదానేన పూతా యాన్తు త్రివిష్టపమ్॥ ॥209॥

జన్మప్రభృతి పాపాని (యచ్చాపి) మనోవాక్కాయికం త్వఘమ్।
అత్ర తు స్నానమాత్రేణ తత్సద్యో నాశమాప్నుయాత్॥ ॥210॥

అత్ర యే భక్తితః శంభో దదత్యర్థిభ్య అణ్వపి।
సర్వం తదక్షయం శంభో దాతౄణాం ఫలకృద్భవేత్॥ ॥211॥

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవమస్త్వితి తం రామం శంకరో హృషితోఽబ్రవీత్।
గతే తస్మిన్సురశ్రేష్ఠే రామేఽప్యనుచరైః సహ॥ ॥212॥

గౌతమీ యత్న చోత్పన్నా శనైస్తం దేశమభ్యగాత్।
తతః ప్రభృతి తత్తీర్థం రామతీర్థముదాహృతమ్॥ ॥213॥

దయాలోరపతత్(ద్య)త్ర లక్ష్మణస్య కరాచ్ఛరః।
తద్బాణతీర్థమభవత్ సర్వాపద్వినివారణమ్॥ ॥214॥

యత్ర సౌమిత్రిణా స్నానం శంకరస్యార్చనం కృతమ్।
తత్తీర్థ లక్ష్మణం జాతం తతా సీతాసముద్భవమ్॥ ॥215॥

నానావిధాశేష పాపసంఘనిర్మూలనక్షమమ్।
యదంఘ్రి సంగాదభవత్ గంగా త్రైలోక్యపావనీ॥ ॥216॥

స యత్ర స్నానమకరోత్ తద్వైశిష్ట్యం కిముచ్యతే?।
తద్రామ తీర్థసదృశం తీర్థం క్వాపి న విద్యతే॥ ॥217॥

తా॥ బ్రహ్మ పలికినాడు :- అట్లు రామునిచే స్తుతించబడిన పిమ్మట భగవంతుడు పరమేశ్వరుడు సంతుష్టుడై లక్ష్మణునితోనున్న రామునితో "వరములను కోరుకొనుము. నీకు శుభము కలుగును" అని పలికినాడు. అప్పుడు రాముడు ఆ వృషధ్వజునితో అన్నాడు (207).

రాముడు పలికినాడు :- ఓ సురోత్తమ! భక్తితో ఎవరైతే నిన్ను ఈ స్తోత్రముచే సంతోషింపజేతురో, వారి కార్యములన్ని సిద్ధిని పొందవలెను (208). ఓ మహేశ్వర! శంభో! ఎవరి పితరులు నరకార్ణవమున పడినారో (ఇక్కడ) వారికి పిండదానము గావించుట చేతనే వారు పూనీతులై, స్వర్గమును చేరుకొనవలెను (209). ఇక్కడ స్నానమాత్రము చేతనే అట్టివారికి తమ జన్మాది కాయిక, వాచిక, మానసికములైన పాపములు వెంటనే నాశనమును పొందవలెను (210). ఓ శంభో! ఇక్కడ ఎవరైతే భక్తిపూర్వకమగు యాచకులకు అణువంతైనను దానము గావింతురో, అట్టివారికి అక్షయ్యమైన దానము గావించిన వారి ఫలమును కలుగింపజేయుము (211).

బ్రహ్మ చెప్పినాడు :- అందులకు శివుడు సంతుష్టుడై "ఏవమస్తు" (అట్లే అగుగా) అని పలికినాడు. అటుపిమ్మట సరుశ్రేష్ముడైన శివుడు వెళ్లిన పిదప రాముడు కూడ తన అనుచరులతోపాటు గౌతమీనది ఉత్పన్నమైన దేశమునకు మెల్లమెల్లగా వెళ్లినాడు. అప్పటి నుండి ఆ తీర్థము 'రామతీర్థము'గా చెప్పబడుచున్నది (213). దయాళువైన లక్ష్మణుడి యొక్క చేతినుండి బాణము ఎక్కడైతే పడినదో, అది సర్వాపదను నివృత్తి చేయునట్టి 'బాణతీర్థము'గా ప్రసిద్ధినొందినది (216). ఎక్కడైతే లక్ష్మణుడు స్నానము గావించి, శివార్చన గావించినాడో ఆ తీర్థము లక్ష్మణ తీర్థముగాను మారినది. అదేవిధముగా అనేకవిధములైన అశేష పాపసంఘములను నిర్మూలన మొనరించునట్టిదిగా సీతాస్నాన ఘట్టమైన 'సీతా తీర్థము' ప్రసిద్ధినొందినది. అట్టివారి పాదస్పర్శచేత గంగా (గౌతమి) త్రైలోక్యపావనిగా అయ్యెను (215, 216). అట్టి శ్రీరాముడు ఎక్కడ స్నానము చేసినాడో అట్టిదాని వైశిష్ట్యము ఏమని చెప్పవచ్చును? అట్టి రామతీర్థ సదృశమైనట్టిది ఎక్కడా కూడ మరొకటి లేదు (217).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
రామతీర్థాది తీర్థవర్ణనం నామ త్రయోవింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతుష్పంచాశత్తమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందలి తీర్థమాహాత్మ్యవర్ణన సందర్భమున కొరిడె విశ్వనాధశర్మచే కావించబడిన ఆంధ్రానువాదమున రామతీర్థాది తీర్థవర్ణనము అను నూటా ఇరువది మూడవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున యాబది నాలుగవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్

అథ చతుర్వింశత్యధికశత తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పంచపంచా శత్తమోఽధ్యాయః

55. పుత్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పుత్రతీర్థమితిఖ్యాతం [1]పుణ్యతీర్థం తదుచ్యతే।
సర్వాన్ కామానవాప్నోతి యన్మహిమ్నః శ్రుతేరపి॥ ॥1॥

తస్య స్వరూపం వక్ష్యామి శృణు యత్నేన నారద!
దితేః పుత్రాశ్చ దనుజాః పరిక్షీణా యదాఽభవన్॥
అదితేస్తు సుతా జ్యేష్ఠాః సర్వభావేన నారద॥ ॥2॥

తదా దితిః పుత్రవియోగదుఃఖాత్।
సంస్పర్ధమానా దనుమాజగామ॥ ॥3॥

దితిరువాచ :-
క్షీణాః సుతా అవయోరేవ భద్రే, కిం కుర్మహే కర్మ లోకే గరీయః।
పశ్యాదితేర్వంశమభిన్నముత్తమం సౌరాజ్యయుక్తం యశసా జయశ్రియా॥ ॥4॥

1) 'సమ్యక్‌తీర్థం' అని పాఠాన్తరము

జితారిమభ్యున్నత కీర్తిధర్మం, మచ్చిత్త సంహర్షవినాశదక్షమ్।
సమానభర్తృత్వ సమానధర్మే, సమానగోత్రేఽపి సమానరూపే॥ ॥5॥

నజీవయేయం శ్రియమున్నతిం చ, జీర్ణాఽస్మి దృష్ట్వా త్వదితిప్రసూతాన్।
కామప్యవస్థామనుయామి దుస్థాఽదితేర్విలోక్యాథ పరాం సమృద్ధిమ్॥
దావప్రవేశోఽపి సుఖాయనూనం, స్వప్నేఽప్యవేక్ష్యా న సపత్నలక్ష్మీః॥ ॥6॥

బ్రహ్మోవాచ :-
ఏవం బ్రువణామతిదీనవక్త్రాం వినిశ్వసంతీం పరమేష్ఠి పుత్రః।
కృతాభిపూజో విగతశ్రమస్తాం, స సాంత్వయన్నాహ మనోభిరామామ్॥ ॥7॥

పరమేష్ఠి పుత్ర ఉవాచ :-
ఖేదో న కార్యః సమభీప్సితం యత్ తత్ ప్రాప్యతే పుణ్యత ఏవ భద్రే।
తత్సాధనం వేత్తి మహానుభవః, ప్రజాపతస్తే స తు వక్ష్యతితి॥ ॥8॥

సాధ్వ్యేతత్ సర్వభావేన ప్రశ్రయావనతాసతీ॥ ॥9॥

తా॥ బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు :- పుత్ర తీర్థమని మరొకటి ప్రసిద్ధినొందినదున్నది. అది పుణ్యతీర్థమని కూడ

చెప్పబడుతున్నది. అట్టి తీర్థ మాహాత్మ్యమును వినుటచేత సమస్త అభీష్టములను పొందగలవు (1). నారద! అట్టి పుత్ర తీర్థ స్వరూపమును గురించి చెప్పెదను శ్రద్ధగా వినుము.

ఓ నారద! దితి పుత్రులైన దనుజులు ఒకవైపు నశిస్తూ, అదేసమయమున మరొకవైపు అదితిపుత్రులు సర్వాభివృద్ధి నొందుతూ ఉండగా పుత్రవియోగ దుఃఖము వలన దితి (తన సవితితో) స్పర్ధించుచున్నదై, తన భర్తయైన దనువు దగ్గరికి వెళ్లినది. దితి ఆయనతో ఇట్లన్నది (2, 3) - ఓ భద్రుడా! మన పుత్రులు నశించినారు ఏమి చేతుము? ఈ జగత్తున కర్మయే సర్వోన్నతమైనది. అదితి వంశాన్ని చూడు. దివి యంత అఖండముగా ఉత్తమమైయున్నది. జయలక్ష్మితో, కీర్తితోనూ మిక్కిలి రాజసుఖములతో కూడుకొన్నది (4). తన శత్రువులను జయించినది. అభివృద్ధికములైన కీర్తి, ధర్మతులను కలిగినది. నా చిత్తము ఆనందాన్ని నశింపజేయునట్టిది. భర్తృవిషయ ధర్మమునందు, గోత్రమునందు, నాతో సమానముగా నున్నట్టిదైన అదితిని, అదితి సంతానమును చూసి నేను అస్వస్థురాలనైతిని (5). ఇక బ్రతుకలేకున్నాను. అట్టి అదితియొక్క ఉన్నతమైన సమృద్ధిని చూస్తూంటే నేను అస్వస్థురాలనగుచున్నాను. ఏదో మరొక అవస్థను పొందుతున్నాను. కలలో కూడ నా సవితి వైభవాన్ని చూస్తూ ఉంటే అగ్నిలో ప్రవేశించుటే సుఖమనిపించుతున్నది (16).

బ్రహ్మ ఇంకా ఇలా చెప్పినాడు :- ఈ విధము అతిదీనవక్త్రురాలై నిట్టూర్చుతూ పలుకుతున్న ఆమెను చూసి ఆమెచే పూజింపబడి, విగతశ్రముడైన పరమేష్ఠి పుత్రుడగు దనువు తన ప్రియపత్నియైన ఆ దితిని ఓదారుస్తూ ఇట్లన్నాడు (7) -

పరమేష్ఠి పుత్రుడన్నాడు :- "ఓ భద్రురాలా! నీవు ఈవిధముగా దుఃఖించుట తగదు. పుణ్య (కార్యాచరణ ఫల)మువలననే కోరినవి సాధింపబడగలవు. మహానుభావుడైన ప్రజాపతి నీ కోరిక సాధించు సాధనమును ఎరుగును. అతడే అట్టిదానిని నీకు చెప్పగలడు" (8) అని పలుకగానే అప్పుడా దితి వినయముతో తలవంచినదై 'అన్ని విధములుగా ఇది బాగున్నది' అన్నది (9).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏవం బ్రువాణాం చ దితం దనుః ప్రోవాచ నారద! ॥10॥

దనురువాచ :-
భర్తారం కాశ్యపం భద్రే! తోషయస్వ నిజైర్గుణైః।
తుష్టో యది భవేద్భర్తా తతః కామానవాప్స్యసి॥ ॥11॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా సర్వభావై స్తోషయామాస కశ్యపమ్।
దితిం ప్రోవాచ భగవాన్ కశ్యపోఽథ ప్రజాపతిః॥ ॥12॥

కశ్యప ఉవాచ :-
కిం దదామి వదాభీష్టం దితే! వరయ సువ్రతే!॥ ॥13॥

బ్రహ్మోవాచ :-
దితరప్యాహ భర్తారం పుత్రం బహుగాణాన్వితమ్।
జేతారం సర్వలోకానాం సర్వలోకనమస్కృతమ్॥ ॥14॥

యేన జాతేన లోకేఽస్మిన్ భవేయం వీరపుత్రిణీ।
తం వరేయం [1]సురపితరిత్యాహ వినయాన్వితా।। ॥15॥

కశ్యప ఉవాచ :-
ఉపదేక్ష్యేవ్రతం శ్రేష్ఠం ద్వాదశాబ్దఫలప్రదమ్।
తత ఆగత్య తే గర్భమాధాస్యే యన్మనోగతమ్।।
నిష్పాపతాయాం జాతాయాం సిద్ధ్యన్తి హి మనోరథాఃా। ॥16॥

బ్రహ్మోవాచ :-
భర్తృవాక్యాద్ధితిః ప్రేతా తం నమస్యాఽఽయతేక్షణా।
ఉపదిష్టం వ్రతం చక్రే భర్త్రాఽఽదిష్టం యథావిధి।। ॥17॥

తీర్థసేవాపాత్రదానవ్రతచర్యాది వర్జితాఃా।
కథమాసాదయిష్యన్తి ప్రాణినోఽత్ర మనోరథాన్।। ॥18॥

తతశ్చీర్ణే వ్రతే తస్యాం దిత్యాం గర్భమదారయత్।
పునఃా కాన్తామథోవాచ కశ్యపస్తాం దితిం రహఃా।। ॥19॥

తా॥ మరల బ్రహ్మదేవుడు చెప్పినాడు :- ఓ నారద! ఇట్లంటున్న దితితో దనువు అన్నాడు (10). "ఓ కళ్యాణి! నీ భర్తయైన కాశ్యపుడిని నీ గుణములచే సంతోషపెట్టు. నీ భర్త ఒకవేళ ప్రసన్నుడైతే నీ అభీష్టము నెరవేరగలదు(11)".

బ్రహ్మ మరల చెప్పినాడు. అప్పుడాదితి ఆ మాటను విని అట్లేయని అంగీకరించి, సర్వవిధములుగా తన భర్తయైన కశ్యపుని సంతోషపరచినది. అనంతరము భగవంతుడైన కశ్యపప్రజాపతి దితితో అన్నాడు (12) -

1) 'సురపితి'. అని 'సురం బ్రహ్మన్' అని రెండు విదముల పాఠాన్తరములు గలవు.

కశ్యపుడు అన్నాడు :- "సద్వ్రతములనాచరించిన ఓ దితి! నీకు అభీష్టమగు వరమును ఏమి ఇత్తునో కోరుకో"(13).

బ్రహ్మ చెప్పుతూనే ఉన్నాడు :- అప్పుడా దితి కూడా భర్తతో "నేను బహుగుణాన్వితుడు, సమస్తలోక విజేత, సర్వలోక నమస్కృతుడు ఐన పుత్రుడిని కోరుతున్నాను (14). ఓ సురపిత! అట్టి పుత్రుడు జన్మించుటచేత నేను వీరపుత్రిణిగా కాగలను" అని వినయముతో పలికినది (15).

అప్పుడు కశ్యపుడన్నాడు :- "నేను నీకు పన్నెండు సంవత్సరములలో ఫలితములనిచ్చు శ్రేష్ఠమైన వ్రతమును ఉపదేశించగలను. అట్టి వ్రతాచరణము నాచరించిన పిదప నీ మనోగతమైన గర్భమును ధరించగలవు. పాపము నశించిన పిదపనే మనోరథములు సిద్ధించగలవు కదా!" (16) అని పలికినాడు.

బ్రహ్మ ఇంకా ఇట్లు చెప్పినాడు :- భర్తృవాక్యము వలన దితి సంతుష్టురాలై ఆయనకు నమస్కరించి, అట్లు ఉపదేశించిన వ్రతమును భర్త ఆదేశించినట్లు యథావిధిగా ఆచరించినది (17). తీర్థసేవ, సత్పాత్రదానము, వ్రతాచరణము మొదలైనవి వదిలి ప్రాణులు మనోరథములనెట్లు పొందుదురు? (18) అట్లు వ్రతమును ఆచరించిన పిదప కశ్యప ప్రజాపతి ఆ దితి యందు గర్భమును ధరింపజేసినాడు. అటుపిమ్మట ఒకరోజు ఏకాన్తమునందు

ఆయన తన ప్రియురాలైన దితితో ఇట్లన్నాడు (19) -

కశ్యప ఉవాచ :-

మూ॥ న ప్రాప్నువన్తి యత్కామాన్ మునయోఽపి తపస్థితాః।
యథా విహిత కర్మాంగావజ్ఞయా తచ్చుచిస్మితే॥ ॥20॥

నిందితం చ న కర్తవ్యం సంధ్యయోరుభయోరపి।
న స్వప్తవ్యం న గంతవ్యం ముక్తకేశీ చ నో భవ॥ ॥21॥

భోక్తవ్యం సుభగే! నైవ క్షుతం వా జృంభణం తథా।
సంధ్యకాలే న కర్తవ్యం భూతసంఘసమాకులే॥ ॥22॥

సాంతర్ధానం సదాకార్యం హసితం తు విశేషతః।
గృహాంత దేశే సంధ్యాసు న స్థాతవ్యం కదాచన॥ ॥23॥

ముశలోలూఖలాదీని శూర్పపీఠపిధానకమ్।
నైవాతక్రమణీయాని దివా రాత్రౌ సదాప్రియే॥ ॥24॥

ఉదక్‌శీర్షం తు శయనం న సంధ్యాసు విశేషతః।
వక్తవ్యం నానృతం కించిన్నాన్యగేహాటనం తథా॥ ॥25॥

కాంతాదన్యో న వీక్ష్యస్తు ప్రయత్నేన నరః క్వచిత్।
ఇత్యాది నియమైర్యుక్తా యది త్వమనువర్తసే॥
తతస్తే భవితా పుత్రస్త్రైలోక్యైశ్వర్యభాజనమ్॥ ॥26॥

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేతి ప్రతిజజ్ఞే సా భర్తారం లోకపూజితమ్।
గతశ్చ కశ్యపో బ్రహ్మన్నితశ్చేతః సురాన్ ప్రతి॥ ॥27॥

దితేర్గర్భోఽపి వవృధే బలవాన్ పుణ్యసంభవః॥
ఏతత్సర్వం మయో దైత్యో మాయయావేత్తి తత్త్వతఁ॥ ॥28॥

ఇంద్రస్య సఖ్యమభవన్మయేన ప్రేతిపూర్వకమ్।
మయో గత్వా రహః ప్రాహ ఇంద్రం స వినయాన్వితః॥ ॥29॥

దితేర్దనోరభిప్రాయం వ్రతం గర్భస్య వర్ధనమ్।
తస్య వీర్యం చ వివిధం ప్రీత్యేన్ద్రాయ న్యవేదయత్॥ ॥30॥

విశ్వాసైకగృహం మిత్రమపాయత్రాసవర్జితమ్।
అర్జితం సుకృతం నానావిధం చేత్తదవాప్యతే॥ ॥31॥

తా॥ కశ్యపుడు అన్నాడు :- స్వచ్ఛమైన చిరునవ్వు కలదానా! తపస్సుయందే లీనమైయున్న మునులు కూడ తాము ఆచరించు వ్రతాదికర్మనలను ఆచరించుటయందు నిర్లక్ష్యము గావించుటచేత తమ మనోరథములను

పొందలేకపోతున్నారు (20). (కావున అట్టి వ్రత నియమములను విను) సంధ్యాకాలముల రెండింటియందు కూడ నిందనీయమైన కర్మలనాచరించరాదు. అట్టి సమయములందు నిదురించరాదు, బయటకు వెళ్లరాదు, వెంట్రుకలను విరబోసుకొని యుండకు (21). అట్టి సంధ్యాకాలములందు అనేక ప్రాణులతో నిండియున్న ప్రదేశమునందు భుజింపరాదు. తుమ్ముటకాని, ఆవలించుటకాని చేయరాదు (22). నవ్వే సమయమునందు కూడ నోటిపై ఏదైనా అడ్డు కప్పుకొని యుండవలెను. సంధ్యాకాలములందు ఎప్పటికినీ ఇంటి మధ్యప్రదేశములందు ఉండరాదు (23). రోలు రోకటి, చేట, పీట (ఆసనము) మొదలైన వాటిని రాత్రింబవళ్లు ఎప్పుడు కూడ దాటి వెళ్లరాదు (24). ఉత్తరమునందు తలనుంచి శయనించరాదు. విశేషముగా సంధ్యాకాలములందు అట్లు శయనించరాదు. ఏ కొంచమైననూ అసత్యము పలుకరాదు. అదేవిధముగా ఇతరుల ఇల్లయందు సంచరించరాదు (25). తన భర్తకంటే ఇతరుడైన పరపురుషుడి ఎప్పటికినీ చూడరాదు. మొదలైనట్టి ఇట్టి నియమములతో ఒకవేళ నీవు ఆచరించినట్లైతే, అప్పుడు ముల్లోకముల ఐశ్వర్యములకు పాత్రుడుగా నీ పుత్రుడు కాగలడు (26)" అని ఉపదేశించినాడు. బ్రహ్మదేవుడు ఇంకా ఇట్లా చెప్పినాడు – అప్పుడా దితి అందులకు సరే అని లోకపూజితుడైన తన భర్తకు ప్రతిజ్ఞగావించినది ఓ బ్రహ్మన్ నారద! అపుడు కశ్యపుడు అక్కడక్కడ ఉన్న దేవతల నివాస స్థలాలకు అక్కడి నుండి వెళ్లిపోయినాడు (27). పుణ్య సంభవమైనట్టిదగు దితియొక్క గర్భము కూడ బలిష్టమై అభివృద్ధినొందినది. ఈ విషయమంతా కూడా దైత్యుడైన మయుడు తన మాయచేత సర్వము తెలిసికొన్నాడు (28). అటుపిమ్మట మయుడు ఇంద్రుని ప్రేమపూర్వకమైన సఖ్యమును గావించినాడు. ఒకసారి మయుడు వినయాన్వితుడై రహస్యమున ఇంద్రునితో దితి, దనువుల అభిప్రాయము, వ్రతము, గర్భము యొక్క అభివృద్ధి, అట్టి పుట్టబోయే పుత్రుని పరాక్రమము. ఇంకా వివిధముల విషయములందు ప్రీతిపూర్వకముగా నివేదించినాడు (29, 30). విశ్వాసపాత్రభూతుడు, అపాయ భయము కలిగించనట్టివాడు అగు స్నేహితుడు మానవులకు తాము ఆర్జించిన సత్కార్యాచరణ ఫలితముల అనేక విధముల వలన కలుగుతాడు(31).

నారద ఉవాచ :-

మూ॥ నముచేశ్చ ప్రియోభ్రాతా మయో దైత్యో మహాబలః।
భ్రాతృహన్త్రా కథం మైత్ర్యం మయస్యాఽసీత్ సురేశ్వర!॥ ॥32॥

బ్రహ్మోవాచ :-

దైత్యానామధిపశ్చాఽఽసీద్ బలవాన్నముచిః పురా।
ఇంద్రేణ వైరమభవద్భీషణం లోకహర్షణమ్॥ ॥33॥

యుద్ధం హిత్వా కదాచిద్భో గచ్ఛన్తం తు శతక్రతుమ్।
దృష్ట్వా దైత్యపతిః శూరో నముచిః పృష్ఠతోఽన్వగాత్॥ ॥34॥

తమాయాన్తమభిప్రేక్ష్య శచీభర్తా భయాతురః।
ఐరావతం గజం త్యక్త్వా ఇంద్రః ఫేనామథాఽఽవిశత్॥ ॥35॥

స వజ్రపాణిస్తరసా ఫెనేనైవాహనద్రిపుమ్।
నముచిర్నాశమగమత్తస్య భ్రాతా మయోఽనుజః॥ ॥36॥

భ్రాతృహన్త్రృ వినాశాయ తపస్తేపే మయో మహత్।
మాయాం చ వివిధామాప దేవానామతి భీషణమ్॥ ॥37॥

వరాంశ్చావాప్య తపసా విష్ణోర్లోకపరాయణాత్।
దానశౌండః ప్రియాలాపీ తదాఽభవదసౌ మయఃఽ। ॥38॥

అగ్నీంశ్చ బ్రాహ్మణాన్ పూజ్య జేతుమింద్రే కృతక్షణఃఽ।
దాతారంచ తదాఽర్థిభ్యః స్తూయమానం చ వందిభిఃఽ। ॥39॥

విదిత్వా మఘవా వాయోర్మయం మాయావినం రిపుమ్।
ఉపక్రాన్తం సుయుద్ధాయ విప్రో భూత్వా తమభ్యగాత్।
శచీభర్తా మయం దైన్యం ప్రోవాచేదం పునఃపునఃఽ। ॥40॥

తా॥ అప్పుడు (బ్రహ్మను) నారదుడు "ఓ సురేశ్వర! మహాబలుడైన మయాసురుడు నముచికి ప్రియమైన సోదరుడు. తన సోదరుడైన నముచి హన్తకుడైన ఇంద్రుడితో మయునకు మైత్రి ఎట్లు కలిగినది? (32) అని అడిగినాడు. అప్పుడు బ్రహ్మ అన్నాడు. "పూర్వకాలమున నముచి దైత్యులకు అధిపతిగా ఉంటూండేవాడు. అట్టి నముచికి ఇంద్రునితో రోమాంచితమైన భయంకరమగు శత్రుత్వము వాటిల్లినది (3). ఒకసారి యుద్ధాన్ని వదిలి పారిపోవుచున్నట్టి శతక్రతువును చూసి శూరుడగు దైత్యపతియైన నముచి ఇంద్రుని వెనుకనుండి అనుసరించి వెళ్లినాడు (34). అట్లు వస్తున్నట్టి ఆ దైత్యుడిని చూసి భయాతురుడై ఇంద్రుడు ఐరావత గజమును వదిలి, నురుగులోకి ప్రవేశించినాడు (35). అటుపిమ్మట ఆ ఇంద్రుడు అదే నురుగుతో శీఘ్రముగా తన శత్రువైన నముచిని సంహరించినాడు. నముచి నాశమును పొందినాడు. ఆ నముచి యొక్క తమ్ముడు మయుడు (36). అట్టి మయుడు తన సోదరుడి హంతకుని వినాశము కొరకు మిక్కిలి అధికమైన తపస్సు గావించినాడు. తన తపస్సుచేత లోకపరాయణుడగు శ్రీమన్నారాయణుని నుండి వరములను కూడ పొంది, దేవతలకు అతిభీషణకరమైన మాయను కూడ పొందినాడు. అటుపిమ్మట ఆ మయుడు దానపరాయణుడుగాను, ప్రియభాషాతత్పరుడుగాను అయినాడు (37, 38). త్రేతాగ్నులను, బ్రాహ్మణులను పూజిస్తూ, ఇంద్రుని జయించు సమయము కొరకు నిత్యము నిరీక్షిస్తున్నాడు. యాచకులు కోరినది దానము చేయుచున్నవాడై వందిమాగధులచే కొనియాడబడుచున్న మాయావియగు శత్రువైన మయుని గురించి వాయువు ద్వారా తెలిసికొన్న ఇంద్రుడు యుద్ధమునకు సిద్ధమగుచున్న తన శత్రువు దగ్గరకు బ్రాహ్మణ రూపమును ధరించి వెళ్లినాడు. అక్కడ ఆ దైత్యునితో శచీపతి మరల మరల ఇట్లు పలికినాడు (39, 40).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ దేహి దైత్యపతే! మహ్యమర్థినేఽపేక్షితం వరమ్।
త్వాం శ్రుత్వా దాతృతిలకమాగతోఽహం ద్విజోత్తమఃఽ। ॥41॥

బ్రహ్మోవాచ :-

మూ॥ మయోఽపి బ్రాహ్మణం మత్వాఽవద్దత్తం మయా తవ।
విచారయన్తి కృతినో బహ్వల్పం వా పురోఽర్థినిఽ। ॥42॥

ఇత్యుక్తే తు హరిః ప్రాహ సఖ్యమిచ్ఛే హ్యహం త్వయా।
ఇంద్రం మయఃప్రాహ కిమనేన ద్విజోత్తమ! ॥43॥

న త్వయా మమ వైరం భోఃస్యస్తీత్యాహ హరిర్మయమ్।
తత్త్వం వదేతి స హరిర్దైత్యేనోక్తఃస్వకం వపుఃఽ। ॥44॥

దర్శయామాస దైత్యాయ సహస్రాక్షం యదుచ్యతే।
తతః సవిస్మయో దైత్యో మయో హరిమువాచ హ॥ ॥45॥

మయ ఉవాచ :-
కిమిదం వజ్రపాణిస్త్వం తవాయోగ్యా కృతిః సఖే! ॥46॥

బ్రహ్మోవాచ :-
పరిష్వజ్య విహస్యాథ వృత్తమిత్యబ్రవీద్ధరిః।
కేనాపి సాధయన్త్యత్ర పండితాశ్చ సమీహితమ్॥ ॥47॥

తతః ప్రభృతి శుక్రస్య మయేన మహతీ హ్యభూత్।
సుప్రీతిర్మునిశార్దూల! మయో హరిహితః సదా॥ ॥48॥

ఇంద్రస్య భవనం గత్వా తస్మై సర్వం న్యవేదయత్।
కిం మే కృత్యమితి ప్రాహ మయం మాయావినం హరిః॥ ॥49॥

హరయే చ మయో మాయాం ప్రాదాత్ప్రేత్యా తథా హరిః।
ప్రాప్తః సంప్రీతిమానాహ కిం కృత్యం మయ! తద్వద॥ ॥50॥

తా॥ ఇంద్రుడు అప్పుడు - "ఓ దైత్యాధిపతి! దాతృతిలకుడవగు నీగురించి తెలిసి, బ్రాహ్మణుడనైను నేను నీ దగ్గరకు వచ్చియుంటిని, యాచకుడనైన నాకు కోరిన వరమిమ్ము" అని కోరినాడు (41).

బ్రహ్మ ఇంకా ఇట్లన్నాడు - అప్పుడా మయుడు అతడిని బ్రాహ్మణుడని తలంచి, నీవడిగినది నీకు ఇచ్చితిని. 'సుకృతులు యాచకుని ముందు దానము చేయవలసినట్టిది అధికమైనట్టిదా! లేక అల్పమైనట్టిదా' అని విచారింతురా? అని పలికెను (42). అట్లనట్లుగానే ఇంద్రుడు నీతో స్నేహాన్ని కోరుతున్నాను అన్నాడు. అందులకు మయుడు ఇంద్రునితో "దీనిచేత ప్రయోజనమేమున్నది ద్విజోత్తమా! (43) నీతో నాకు వైరము లేదు" అని పలికినాడు. అందులకు ఇంద్రుడు 'స్వస్తి'యని మయుడితో పలుకగా నిజమును తెలుపుమని మయుడు కోరినాడు. అట్లడుగబడిన ఇంద్రుడు తన స్వకీయమైన సహస్రాక్షముగా చెప్పబడునట్టి రూపమును ఆ అసురునకు చూపించినాడు. అందులకు ఆశ్చర్యచకితుడైన మయాసురుడు ఇంద్రునితో (44, 45) ఇట్లన్నాడు. ఓ వజ్రాయుధపాణి! ఓ సఖ! ఇదేమిటి నీకయోగ్యమైన రూపమును ధరించినావు?" (46)

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అప్పుడు ఇంద్రుడు ఆలింగనము చేసుకొనుచూ నవ్వుతూ "గడచినదేదో గడచినది. పండితులు తాము కోరుకొనునట్టిదాని ఏ ప్రకారముగానైనా సాధింతురు కదా!" అని పలికినాడు (47). అప్పటి నుండి ఓ మునిశార్దూల! శక్రునిని (ఇంద్రునికి) మయునితో మైత్రి నిరంతరము అభివృద్ధి ఐనది. మయుడు కూడ ఇంద్రుని హితైషియైనాడు (48). ఒకసారి ఇంద్రుని భవనమునకు మయుడు వెళ్లి అతనికి సర్వవృత్తాన్తము నెరింగించినాడు. అప్పుడు ఇంద్రుడు మాయావియైన మయుడిని "నేనేమి చేతును?" అని అడిగినాడు (49). అట్టి ఇంద్రునకు మయుడు ప్రీతితో తన మాయావిద్యను నొసగినాడు. అట్లే ఇంద్రుడు కూడ అట్టి విద్యను పొందినవాడై ప్రీతినొందినవాడై "ఓ మయ! నేనేమి నీకు చేయదగినదో వివరించుము" అని మరల అడిగినాడు(50).

మయ ఉవాచ :-

మూ॥ అగస్త్యాస్యాఽఽశ్రమం గచ్ఛ తత్రాఽఽస్తే గర్భిణీ దితిః।
తస్యాః శుశ్రూషణం కుర్వన్నాస్స్వ తత్ర కియన్తి చ॥ ॥51॥

అహోని ముషువంస్తత్య గర్భమావిశ్య వజ్రధృక్।
వర్ధమానం చ తం ఛిన్ది యావద్వశ్యోఽథవా మృతిమ్।
ప్రాప్నోతి తావద్వజ్రేణ తతో న భవితా రిపుః॥ ॥52॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా మయం పూజ్య మఘువానేక ఏవ హి।
వినీతవత్తదా ప్రాయాద్దితిం మాతరమంజసా॥ ॥53॥

శుశ్రూషమాణస్తాం దేవీం శక్రో దైతేయమాతరమ్।
సా న జానాతి తచ్చిత్తం శక్రస్య ద్విషతో దితిః॥ ॥64॥

గర్భే స్థితం యధ్భూతం దేవేంద్రస్య విచేష్టితమ్।
అమోఘం తన్మునేస్తేజః కశ్యపస్య దురాసదమ్॥ ॥55॥

తతః ప్రగృహ్య కులిశం సమస్రాక్షః పురందరః।
అన్తః ప్రవేశి కామోఽసౌ బహుకాలం సమావసన్॥ ॥56॥

సంధ్యోదక్శీర్షనిద్రాం తామవేక్ష్య కులిశాయుధః।
ఇదమంతరమిత్యుక్త్వా దిత్యాః కుక్షిం సమావిశత్॥ ॥57॥

అంతర్వర్తి చ యధ్భూతమింద్రం దృష్ట్వా ధృతాయుధమ్।
హన్తుకామం తదోవాచ పునః పునరభీతవత్॥ ॥58॥

తా॥ అప్పుడు మయుడన్నాడు :- ఓ ఇంద్ర! నీవు అగస్త్యాశ్రమమునకు వెళ్లుము. అక్కడ గర్భిణీ స్త్రీయైన దితి ఉన్నది. ఆమె ఆశ్రమమున కొంతకాలము ఆమెకు సేవచేస్తూ ఉండుము (51). సమయానుకూలముగా నీవు వజ్రాయుధపాణివై ఆమె గర్భమును ప్రవేశించి అందు పెరుగుచున్నట్టివాడిని నీకు వశుడయ్యేంతవరకుగాని, లేదా మృతుడయ్యేంతవరకుగాని నీ వజ్రాయుధముతో ఛేదించుము. అందువలన నీకు శత్రువు భవిష్యతులో ఇక ఉండడు (52).

బ్రహ్మ చెపుతున్నాడు :- అందుకు సరేయని మయుడిని పూజించి, ఇంద్రుడొక్కడే వినయశీలివలె తల్లియైన దితి ఇంటికి తొందరగా చేరుకొన్నాడు (53). ఆ దైత్యమాతయైన ఆ దితిదేవికి అక్కడ శుశ్రేష చేస్తూ గడుపుతూ ఉండినాడు. కాని ఆ దితి మాత్రము ఇంద్రుని ఆలోచనను మాత్రము తెలుసుకోలేకపోయినది (54). తన గర్భములోనున్న దుర్లభమైన, అమోఘమైన కశ్యపమహర్షి తేజస్సు గురించి కూడ ఇంద్రుని మనోగత భావము ఏవిధముగా నున్నదో కూడ ఆమె ఎరుగదు (55). ఇక ఇంద్రుడు కూడ వజ్రాయుధమును పట్టుకొని ఆమె గర్భములోకి ప్రవేశించు సమయము కొరకు చాలాకాలము ఎదిరిచూస్తూ గడిపినాడు (56). ఒకసారి సంధ్యాకాలమునందు ఉత్తరదిశగా తలపెట్టినదై నిద్రించుచున్న ఆమెను చూసి ఇంద్రుడు ఇదే అవకాశమని తలచి, ఆమె గర్భములోనికి ప్రవేశించినాడు (57). ఆ గర్భస్థ శిశువు గర్భములోనికి ఆయుధమును ధరించి, తనను

సంహరించుటకు వచ్చిన ఇంద్రుడిని చూసి నిర్భీతుడై ఇట్లన్నాడు (158) -

గర్భస్థ ఉవాచ :-

మూ॥ కిం మాం చ న రక్షసే వజ్రిన్‌భ్రాతరం త్వం జిఘాంససి।
నారణే మారణాదన్యత్ పాతకం విద్యతే మహత్।। ॥59॥

ఋవతే యుద్ధాన్మహాబాహో! శక్ర! యుధ్యస్వ నిర్గతే,
మయి తస్మాన్నైతదేవం తవ యుక్తం భవిష్యతి।। ॥60॥

శతక్రతుః సహస్రాక్షః శచిర్భర్తా పురందరః।
వజ్రపాణిః సురేంద్రస్త్వం తే న యుక్తం భవేత్‌ప్రభో!।। ॥61॥

అథవా యుద్ధకామస్త్వం మమ నిష్క్రమణం యథా।
తథా కురు మహాబాహో! మార్గాదస్మాదపాసర।। ॥62॥

కుమార్గే నప్రవర్తంతే మహాన్తోఽపి విపద్గతాః।
అవిద్యశ్యాప్యశాస్త్రశ్చ నైవ చాఽఽయుధ సంగ్రహః।। ॥63॥

త్వం విద్యావాన్ వజ్రపాణే! మాం నిఘ్నన్‌కిం న లజ్జసే।
కుర్వన్తి గర్హితం కర్మ న కులీనాః కదాచన।। ॥64॥

హత్వా వా కిం తు జాయేత్ యశో వా పుణ్యమేవ వా।
వధ్యంతే భ్రాతరః కామాద్‌గర్భస్థాః కిం న పౌరషమ్।। ॥65॥

యది వా యుద్ధభక్తిస్తే మయి భ్రాతరసంశయమ్।
తతో ముష్టిం పురస్కృత్య వజ్రిణేఽసౌ వ్యవస్థితః।। ॥66॥

బాలఘాతీ బ్రహ్మఘాతీ తతా విశ్వాసఘాతకః।
ఏవం భూతం ఫలం శక్ర! కస్మాన్మాం హన్తు ముద్యతః।। ॥67॥

యస్యాఽఽజ్ఞయా సర్వమిదం వర్తతే సచరాచరమ్।
స హంతా బాలకం మాం వై కిం యశః కిన్తు పౌరుషమ్।। ॥68॥

తా॥ గర్భస్థ శిశువన్నాడు :- ఓ వజ్రధారి! నీవు నన్ను ఏమి రక్షించలేవా? సోదరుడనైన నన్ను సంహరింతువా? యుద్ధభూమికంటె భిన్నమైన ప్రదేశమునందు యుద్ధము వలన కాక ఇతరముగా చంపుట మహాపాతకమును కలుగచేయదా? (59). ఓ పరాక్రమశాలీ! ఇంద్ర! నేను గర్భము నుండి నిర్గతుడైన పిదప నాతో యుద్ధము గావించుము. ఇట్లు (గర్భస్థ) వధవలన నీకు ఉచితము కానేరదు (60). ఓ ప్రభు! నీవు శతక్రతువులను గావించినట్టివాడు. సహస్రనయనుడవు. శచీదేవి భర్తవు. పురందరుడవు. వజ్రాయుధహస్తుడవు. దేవతాధిపతివి. అట్టి నీకు ఇది యుక్తము కాదు (61). అట్లు కాకున్న నీవు యుద్ధమునే కోరినవాడివి అయినచో నేను ఎట్లు గర్భమునుండి నిష్క్రమింతునో అట్లు చేయుము. కావున ఓ మహాబాహు! ఈ దుర్మార్గము నుండి తొలగిపొమ్ము (62). ఎందుకంటే ఆపత్తులోనున్నప్పటికీ మహాత్ములు దుర్మార్గమునందు ప్రవర్తించరు నీవు విద్య (జ్ఞాన) హీనుడవు

కాదు. శస్త్రములు లేనట్టివాడివి కూడా కాదు. ఆయుధములను గ్రహించినట్టివాడవు (63). ఓ వజ్రపాణి! విద్యా(జ్ఞాన)వంతుడవు ఐన నీవు నన్ను సంహరించుటకు సిగ్గుపడతూలేవా! కులీనులైనవారు ఎప్పటికనీ గర్హించే పనిని చేయరు (64). నన్ను వధించిన నీకు కీర్తి కలుగునా? లేక పుణ్యమే కలుగునా? లోభమువలననే సోదరులను వధింతురేకాని పౌరుషమువలన కాదుకదా! (65). ఓ సోదర! నీకు నిస్సంశయముగా నాతో యుద్ధము గావించవలెనను ఉత్సాహమున్నదా? అంటూ ఆ శిశువు పిడికిలి బిగించి ఇంద్రునికై చూపించుచూ (66), "ఓ శక్ర! నీవు బాలఘాతివి, బ్రహ్మఘాతివి, విశ్వాసఘాతుడవు. ఇట్టి పాపకర్మ ఎందుకు? ఏ కారణమువలన నన్ను చంపుటకు ఉద్యుక్తుడవగుచున్నావు? (67). ఎవని ఆజ్ఞవలనైతే ఈ చరాచరజగత్తు అంతా ప్రవర్తిల్లుచున్నదో! అట్టి నీవే బాలకుడనైన నన్ను సంహరించబోవుదువా? ఇందువలన కీర్తి కలుగునా? లేక పౌరుషమగునా?" (68)

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం బ్రువన్తం తం గర్భం చిచ్ఛేద కులిశేన సః।
క్రోధాన్ధానాం లోభినాం చ న ఘృణా క్వాపి విద్యతే॥ ॥69॥

న మమార్గ తతో దుఃఖాదాహుస్తే భ్రాతరో వయమ్।
పునశ్చిచ్ఛేద తాన్ఖండాన్మా వధీరితి చాబ్రువన్॥ ॥70॥

విశ్వస్తాన్మాతృగర్భస్థాన్నిజభ్రాతౄఞ్ఛతక్రతో।
ద్వేషవిధ్వస్తబుద్ధీనాం న చిత్తే కరుణాకణః॥ ॥71॥

ఏవం తు ఖండితం ఖండం హస్తపాదాది జీవవత్।
నిర్వికారం తతో దృష్ట్వా సప్తసప్త సువిస్మితః॥ ॥72॥

ఏకవద్బహురూపాణి గర్భస్థాని శుభాని చ।
రుదన్తి బహురూపాణి మా రుతేత్యబ్రవీద్ధరిః॥ ॥73॥

తతస్తే మరుతో జాతా బలవంతో మహౌజసః।
గర్భస్థా ఏవ తే ఽన్యోన్యమూచుః శక్రం ఽ ఽగతభ్రమాః॥ ॥74॥

అగస్త్యం మునిశార్దూలం మాతా యస్యాఽ ఽశ్రమే స్థితా।
అస్మత్పితా తవ భ్రాతా సఖ్యం తే బహు మన్యతే॥ ॥74॥

అస్మానుపరిసస్నేహం మనస్తే విద్మహే మునే!
న యత్కరోతి శ్వపచః ప్రవృత్తస్తత్ర వజ్రధృక్॥ ॥76॥

ఇత్యేతద్వచనం శ్రుత్వా అగస్త్యోఽ గాత్ససంభ్రమః।
దితిం సంబోధయామాస వ్యథితాం గర్భవేదనాత్।
తత్రాగస్త్యః శచీకాంతమశపత్కుపితో భృశమ్॥ ॥77॥

అగస్త్య ఉవాచ :-

సంగ్రామే రిపవః పృష్ఠం పశ్యేయుస్తే సదా హరే!

జీవతామేవ మరణమేతదేవ హి మానినామ్।
పృష్ఠం పలాయమానానాం యత్పశ్యన్త్యహితా రణే।। ।।78।।

బ్రహ్మోవాచ :-
సాఽపి తం గర్భసంస్థం చ శశాపేంద్రం రుషా దితిః।। ।।79।।

దితిరువాచ :-
న పౌరుషం కృతం తస్మాచ్ఛాపోఽయం భవితా తవ।
స్త్రీభిః పరిభవం ప్రాప్య రాజ్యాత్ ప్రభ్రశ్యసే హరే!।। ।।80।।

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- అని ఇట్లు పలుకుతున్నట్టి గర్భస్థ శిశువును ఆ ఇంద్రుడు తన వజ్రాయుధముతో ఖండించినాడు. లోభగ్రస్తులకు, క్రోధాన్ధులకు ఎక్కడ కూడ దయ ఉండదు కదా! (69). అట్లైననూ వారు చనిపోలేదు, కాని ఆ బాధల వలన వారు దుఃఖిస్తూ "మేము నీ సోదరులము" అన్నారు. ఐనప్పటికీ ఆ ఖండములను మరల ఛేదించినాడు. అట్లు ఖండించినప్పటికినీ "ఓ శతక్రతు! మాతృగర్భములో నున్నవారునూ విశ్వసింపదగినవారునూ, ఐన నీ సోదరులను చంపవద్దు" అన్నారు. కాని ద్వేషముచే నశించిన బుద్ధిగలవారికి చిత్తమునందు లేశమాత్రమైన కరుణ ఉండదుకదా! (70, 71). ఈ ప్రకారము ఖండించబడిన ఆ ఖండము కూడా చేతులు కాళ్లుగల జీవివలె ఏడేడు (మొత్తము నలుబది తొమ్మిది) భాగములు గలదై నిర్వికారముగ నుండుట చూసి అతి విస్మితుడైనాడు (72). గర్భస్థములైన ఆ ఖండములు ఒకే ఖండమువలె నుండి అనేక శుభకరములైన రూపములు గలిగినవైనవి. అట్టి బహురూపములైన ఆ ఖండములు రోదించినవి. అప్పుడు ఇంద్రుడు 'మారుత' (రోదించవద్దు) అని పలికినాడు (73). అందువలన అప్పటి నుండి వారు మిక్కిలి తేజోవంతులైన, బలవంతులైన 'మరుత్తులు'గా అయ్యిరి. గర్భస్థులుగా నున్నవారయ్యే వారు (ఇంద్రుని) సంశయమును వీడినవారై (174) తమ తల్లి ఎవరి ఆశ్రమమునందున్నదో అట్టి అగస్త్య మహర్షితో ఇంద్రుని గురించి "ఓ ముని! మా తండ్రి మీకు సోదరుడు. మీ ఇరువురి సఖ్యమును గురించి మిక్కిలి తలంచుతూ ఉంటాడు (75). మాపై మీకు స్నేహపూర్వకమైన మనస్సు ఉందని మేమనుకొంటున్నాము. కాని ఇంద్రుడు మాపట్ల ఒక చండాలుడు కూడ ఎట్ల ప్రవర్తించడో అట్లు ప్రవర్తిస్తూ ఉన్నాడు (76). అని వారందరు కూడ అన్నారు (76). అట్టి వారి మాటను విని అగస్త్య మహర్షి తొందరగా అక్కడికి చేరుకొన్నాడు. గర్భవేదనతో బాధపడుతున్న అదితికి తెలియజేసినాడు. అటుపిమ్మట ఆ అగస్త్యుడు శచీపతియైన ఇంద్రుని పై కోపము కలవాడై ఇట్లు మిక్కిలి శపించినాడు (77). అగస్త్యుడన్నాడు - "ఓ హరి! ఎల్లప్పుడు నీ శత్రువులు నీ పృష్ఠభాగమును చూతురుగాక! ఎందుకంటే తాము యుద్ధమునందు పారిపోవుచుండగా శత్రువులు పృష్ఠభాగము చూచినచో అట్టి బ్రతుకు గల అభిమానులకు ఇది మరణమేకకదా! (78)" అని.

మరల బ్రహ్మ చెప్పినాడు :- అటుపిమ్మట ఆ దితిదేవి కూడ గర్భములోనున్న శచీంద్రుడిని క్రోధముతో శపించింది(79).

దితి అన్నది :- "ఓ హరి! నీవు పౌరుషమైన పని చేయలేదు. అందులకు నీకు నా ఈ శాపము కలుగుతుంది. నీవు స్త్రీలచే అవమానమును పొంది రాజ్యమునుండి భ్రష్టుడవు కాగలవు" (80).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏతస్మిన్నంతరే తత్ర కశ్యపో వై ప్రజాపతిః।

ప్రాయాచ్చ వ్యథితోఽగస్త్యాచ్ఛ్రుత్వా శక్రవిచేష్టితమ్।
గర్భాన్తరగతః శక్రః పితరం ప్రాహ భీతవత్। ॥81॥

శుక్ర ఉవాచ :-
అగస్త్యాచ్చ దితేశ్చైవ బిభేమి క్రమితుం బహిః॥ ॥82॥

బ్రహ్మోవాచ :-
ఏతస్మిన్నంతరే ప్రాప్య కశ్యపోఽపి ప్రజాపతిః।
పుత్రకర్మ చ తదృష్ట్వా గర్భాన్తః స్థితమేవ చ।
దితి శాప మగస్త్యస్య శ్రుత్వాఽసౌ దుఃఖితోఽభవత్॥ ॥83॥

కశ్యప ఉవాచ :-
నిర్గచ్ఛ శక్ర పుత్రైతత్పాపం కిం కృతవానసి।
న నిర్మలకులోత్పన్నా మనః కుర్వన్తి పాతకే॥ ॥84॥

బ్రహ్మోవాచ :-
స నిర్గతో వజ్రపాణిః సవ్రీడోఽధో ముఖోఽబ్రవీత్।
తన్మూర్తిరేవ వదతి సదసచ్చేష్టితం నృణామ్॥ ॥85॥

శుక్ర ఉవాచ :-
యదుక్తమాత్ర శ్రేయః స్యాత్తత్కర్తాఽహమసంశయమ్॥ ॥86॥

బ్రహ్మోవాచ :-
తతో మమాన్తికం ప్రాయాల్లోకపాలైః సకశ్యపః।
సర్వం వృత్తమథోవాచ పునః పప్రచ్ఛ మాం సురైః॥ ॥87॥

దితి గర్భస్య వై శాన్తి సహస్రాక్ష విశాపతామ్।
గర్భస్థానాం చ సర్వేసా మింద్రేణ సహ మిత్రతామ్॥ ॥88॥

తేసామారోగ్యతాం చాపి శచీభర్తురదోషతామ్।
అగస్త్యదత్త శాపస్య విశాపత్వమపి క్రమాత్॥ ॥89॥

తా॥ బ్రహ్మదేవుడు ఇట్లు తెలిపినాడు :- ఇంతలో అక్కడికి కశ్యప ప్రజాపతి చేరుకొన్నాడు. అగస్త్యుని వలన శక్రుని దౌష్ట్యకర్మను గురించి తెలిసికొన్నాడు. భీతుడైన ఇన్ద్రుడు కూడ గర్భములో నున్నవాడై తండ్రితో అన్నాడు (81)-

ఇంద్రుడన్నాడు :- "గర్భము నుండి బయటకు రావడానికి అగస్త్యుని వలన, దితి వలన కూడ భయపడుతున్నాను' (82).

బ్రహ్మ ఇంకా ఇట్లు తెలిపినాడు :- అట్టి సమయమున కశ్యప ప్రజాపతికూడ తన పుత్ర కర్మను, గర్భములోనున్న స్థితి కూడ చూసి అగస్త్య, దితుల శాపములను కూడ విని దుఃఖితుడైనాడు (83).

కశ్యపుడన్నాడు :- "పుత్ర! ఓ ఇంద్ర! బయటకు రమ్ము. నీవు చేసిన పని ఎటువంటిది! నిర్మల వంశోత్పన్నులైనవారు పాతక కర్మలందు మనస్సును లగ్నము గావించరు (84).

మరల బ్రహ్మదేవుడు చెప్పినాడు :- అటుపిమ్మట ఆ వజ్రాయుధధారి బయటకు వచ్చినవాడై, సిగ్గుతో తలదించుకొన్నాడు. నరుల స్వరూపమే తాము గావించిన సత్కర్మ, అసత్కర్మలను తెలియజేయును (85).

ఇంద్రుడన్నాడు :- మీరు ఏది శ్రేయస్సని చెప్పుదురో, అట్టిదానిని నేను నిస్సంశయముగా ఆచరింతును (86).

బ్రహ్మదేవుడు చెప్పినాడు :- అటు తరువాత కశ్యపుడు లోకపాలురతో పాటు నాదగ్గరకు చేరుకొన్నారు. వృత్తాంతమంతా చెప్పినారు. మరల దేవతలతోపాటు నన్ను "దితి గర్భశాన్తిని, ఇంద్రుని శాపవిమోచనమును; గర్భములో నున్న వారందరికి ఇంద్రునితో మైత్రిని, వారందరి ఆరోగ్యమును, ఇంద్రునికి నిర్దోషత్వమును, అగస్త్యుడిచ్చిన శాప విమోచనమును ఇట్లు క్రమముగా అన్ని విషయములను అడిగిరి (87-89).

మూ॥ తతోఽహమబ్రవం వాక్యం కశ్యపం వినయాన్వితమ్।
ప్రజాపతే! కశ్యప! త్వం వసుభిర్లోకపాలైః॥ ॥90॥

ఇన్ద్రేణ సహితః శీఘ్రం గౌతమీం యాహి మానద!
తత్ర స్నాత్వా మహేశానాం స్తుహి సర్వైః సమన్వితః॥ ॥91॥

తతః శివప్రసాదేన సర్వం శ్రేయో భవేదితి।
తథేత్యుక్త్వా జగామాసౌ కశ్యపో గౌతమీం తదా॥ ॥92॥

స్నాత్వా తుష్టావ దేవేశమేభిరేవ పదక్రమైః।
సర్వదుఃఖాపనోదాయ ద్వయమేవ ప్రకీర్తితమ్॥ ॥93॥

గౌతమీ వా పుణ్యనదీ శివోవా కరుణాకరః॥

కశ్యప ఉవాచ :-
పాహి శంకర! దేవేశ ! పాహి లోకనమస్కృత!।
పాహి పావన! వాగేశ ! పాహి పన్నగభూషణ!॥ ॥94॥

పాహి ధర్మవృషారూఢ! పాహి వేదత్రయేక్షణ!।
పాహి గోధరలక్ష్మేశ ! పాహి శర్వ! గజాంబర!॥ ॥95॥

పాహి త్రిపురహన్నాథ! పాహి సోమార్ధభూషణ!।
పాహి యజ్ఞేశ ! సోమేశ ! పాహ్యభీష్టప్రదాయక!॥ ॥96॥

పాహి కారుణ్య నిలయ! పాహి మంగలదాయక!।
పాహి ప్రభవ సర్వస్య! పాహి పాలక! వాసవ!॥ ॥97॥

పాహి భాస్కర! విత్తేశ! పాహి బ్రహ్మనమస్కృత!।
పాహి విశ్వేశ! సిద్ధేశ! పాహి పూర్ణ! నమో-స్తు తే॥ ॥98॥

ఘోరసంసారకాంతారసంచారోద్విగ్నచేతసామ్।
శరీరిణాం కృపాసింధో! త్వమేవ శరణం శివ!॥ ॥99॥

బ్రహ్మోవాచ :-
ఏవం సంస్తువతస్తస్య పురతోఽభూద్వృషధ్వజః।
వరేణ చ్ఛందయామాస కశ్యపం తం ప్రజాపతిమ్॥ ॥100॥

తా॥ అటుపిమ్మట వినయాన్వితుడైన కశ్యపునితో నేను "ఓ కశ్యపప్రజాపతి! నీవు అష్టవసుస్తువులతో, లోకపాలకులతో ఇంద్రునితో పాటు శీఘ్రముగా గౌతమీనదికి వెళ్లుము. ఓ మానద! అక్కడ అందరితో కూడుకొన్నవాడవై స్నానము గావించి, మహేశ్వరుని స్తుతించుము (90, 91). అట్లు చేయడము వలన శివానుగ్రహముతో సర్వవిధ శ్రేయస్సు కలుగును" అని పలికినాను. అందులకు ఆ కశ్యపుడు సరేయని పలికి అప్పుడు గోదావరినదికి వెళ్లినాడు (92). అందు స్నానము గావించి ఈ (చెప్పబోవు) పదక్రమములలో దేవేశ్వరుడిని స్తుతించినాడు. సమస్త దుఃఖములను తొలగించుట కొరకు పుణ్యనదియైన గౌతమీనదియే కాని, కరుణాకరుడైన శివుడేకాని ఈ రెండే కీర్తించబడినవి(93).

కశ్యపుడన్నాడు (స్తుతించినాడు) :- ఓ దేవాధిపతి! ఓ మంగళకర! రక్షించు. లోకులచే నమస్కరింపబడు ఓ ప్రభు! మమ్ము రక్షించు. ఓ పరమపవిత్ర! వాఙ్మయాధిప! రక్షించు. ఓ ఫణిభూషణ! రక్షించు (94). ఓ ధర్మస్వరూప! ఓ వృషభ వాహన! (లేదా ధర్మస్వరూపమైన వృషభారూఢ) రక్షించు. ఋగ్యజుస్సామములు అను వేదత్రయములే నేత్రములుగా కలదేవా రక్షించు. హిమవత్పర్వత కాంతి శోభయైన పార్వతీదేవి యొక్క భర్తయైన ఓ ప్రభు! రక్షించు. ఓ [1]శర్వ! (ప్రళయకాలమునందు భూతములను హింసించునట్టి దేవ) ఓ గజచర్మధారి! రక్షించు (95). త్రిపురాసురులను సంహరించిన ఓ ప్రభు! రక్షించు. బాలచంద్రుని ధరించు ఓ నాథ! రక్షించు. ఓ యజ్ఞపతి! రక్షించు (96). భక్తుల అభీష్టవరములనిచ్చు ఓ ప్రభు! రక్షించు. ఓ కారుణ్యనిలయ! రక్షించు. శుభములనిచ్చు ఓ దేవ! రక్షించు.

1) ప్రళయేభూతాని శృణాతి హినస్తీతి శర్వః.

సమస్తమునుత్పత్తిచేయు ప్రభు! రక్షించు. ఓ రక్షక! ఓ [1]వాసవ (రత్నములు కలవాడా!) రక్షించు (97). (సూర్యునివంటి) కాంతిని కలుగచేయునట్టి ఓ స్వామి! ఓ విత్తేశ ! ([2]విశేషముగా యోగులచేత నెఱుగబడినట్టివాడవు లేదా [3]యోగులచే మిక్కిలి విచారించబడునట్టివాడవు) రక్షించు. బ్రహ్మదేవునిచే నమస్కరించబడునట్టి ఓ దేవ! రక్షించు. ఓ జగదీశ ఓ సిద్ధేశ ! (అణిమాది సిద్ధులను పొందిన సిద్ధులకు ప్రభువైన దేవ!) రక్షించు. ఓ పూర్ణ! (సమస్త జగత్తులచే నింపబడినస్వామి) రక్షించు. నీకు నమస్కారము (98). భీకరమైన సంసారాటవియందు సంచరించుచూ భయమునొందిన ప్రాణులకు దయాసముద్రుడా! శివ! నీవే శరణు (99)" అని స్తుతించినాడు.

బ్రహ్మ తన కథనమునిట్లు ఇంకా కొనసాగించినాడు :- ఇట్లు స్తుతించినట్టి ఆ కశ్యపుని ఎదుట వృషవాహనుడు ప్రత్యక్షమైనాడు. ఆతడిని వరముతో సంతోషపరచెను (100).

మూ॥ కశ్యపోఽపి శివం ప్రాహ వినీతవదిదం వచః।
స ప్రాహ విస్తరేణాథ ఇంద్రస్య తు విచేష్టితమ్॥ ॥101॥

శాపం నాశం చ పుత్రాణాం పరస్పరమమిత్రతామ్।
పాప ప్రాప్తిం తు శక్రస్య శాపప్రాప్తిం తథైవ చ।
తతో వషాకపిః ప్రాహ దితిం చాగస్త్యమేవ చ॥ ॥102॥

శివ ఉవాచ :-
మరుతో యే భవత్పుత్రాః పంచాశచ్చైకవర్జితాః।
సర్వే భవేయుః సుభగా భవేయుర్యజ్ఞభాగినః॥ ॥103॥

ఇంద్రేణ సహితా నిత్యం వర్తయేయుర్ముదాఽన్వితాః। ॥104॥

ఇంద్రస్య తు హవిర్భాగో యత్ర యత్ర మఖే భవేత్।
ఆదౌ తు మరుతస్తత్ర భవేయుర్నాత్ర సంశయః॥ ॥105॥

మరుద్భిః సహితం శక్రం న జయేయుః కదాచన।
జేతా భవేత్సర్వదైవ సుఖం తిష్ఠ ప్రజాపతే॥ ॥106॥

అద్యప్రభృత యే కుర్యురనయాద్భ్రాతృఘాతనమ్।
వంశచ్ఛేదో విపత్తాశ్చ నిత్యం తేషాం భవిష్యతి॥ ॥107॥

బ్రహ్మోవాచ :-
అగస్త్యమృషిశార్దూలం శంభురప్యాహ యత్నతః॥ ॥108॥

శంభురువాచ :-
న కుర్యాస్త్వం చ కోపం చ శచీభర్తరి వై మునే!।
శమం వ్రజ మహాప్రాజ్ఞ మరతుస్త్వమరా భవన్॥ ॥109॥

1) వసూని రత్నాని అస్య సంతీతి వాసవ 2) ప్రతీత్ ప్రథితఖ్యాత విత్త విజ్ఞాన విశ్రుతఁ - అమరకోశ.
3) విన్న విత్తౌ విచారితే - అమరకోశ.

బ్రహ్మోవాచ :-
దితిం చాపి శివః ప్రాహ ప్రసన్నో వృషభధ్వజః॥ ॥110॥

తా॥ కశ్యప ప్రజాపతి కూడ వినయము కల్గిన మాటలతో శివునితో ఇంద్రుని వికృత చేష్టను విస్తరముగా తెలిపినాడు (101). ఇంకనూ పుత్రులకు కలిగిన శాపము, నాశనము. వారిలో పరస్పర వైరము ఇంద్రుని పాప, శాపముల ప్రాప్తి. అనువాటి గురించి వివరించియున్నాడు. అప్పుడా [1]వృషాకపి (ధర్మపరాయణులను రక్షించునా శివుడు) దితి ఆగస్త్యులతో అన్నాడు (102).

శివుడన్నాడు :- నీ కుమారులు ఎవరైతే నలుబది తొమ్మిది మరుత్తులున్నారో వారందరు సౌభాగ్యము గలవారై యగుదురు. అదేవిధముగా యజ్ఞభాగులు కూడ అగుదురు (103). ఇంద్రునితో కూడుకొన్నవారై వారు నిత్యము సంతోషముతో నుందురు (104). ఇంద్రునికి ఎక్కడెక్కడైతో యజ్ఞమునందు హవిర్భాగమున్నదో, అట్టి యజ్ఞమునందు ఇంద్రునికంటే ముందుగా మరుత్తులు నిస్సంశయముగా హవిర్భాగము పొందుదురు (105). మరుత్తులలోనున్న ఇంద్రుడిని ఎప్పటికీ కూడ శత్రువులు జయమును పొందజాలరు. ఓ ప్రజాపతి! నీ పుత్రుడు సర్వకాలమునందు కూడ విజేయ యగును. కావున నీవు సుఖముగా నుండుము (106). ఈ రోజు నుండి ఎవరైతే అన్యాయముగా సోదరులను వధింతురో అట్టి వారి వంశము నాశనమును పొందును. ఎల్లప్పుడు వారికి ఆపత్తు కలుగును (107) అని పలికినాడు.

బ్రహ్మదేవుడు చెప్పుతూండెను :- అటు పిమ్మట పరమేశ్వరుడు ఋషిశ్రేష్ఠుడైన అగస్త్యునితో కూడ మిక్కిలి ప్రేమతో అన్నాడు (108).

శంభుడన్నాడు :- ఓ ముని! శచీంద్రుని యందు నీవు కోపగించుకొనవద్దు. ఓ మహాప్రాజ్ఞి! శాన్తించుము. మరుత్తులు అమరులైనారు (109).

బ్రహ్మ ఇంకా ఇట్లు తెలిపినాడు :- దితిని గురించి కూడ వృషభధ్వజుడైన ఆ శివుడు ప్రసన్నుడై ఇట్లన్నాడు(110).

శివ ఉవాచ :-

మూ॥ ఏకో భూయాన్మమ సుతస్తైలోక్యైశ్వర్యమండితః।
ఇత్యేవం చింతయన్తీ త్వం తపసే నియతాఽభవః॥ ॥111॥

తదేతత్సఫలం తేఽద్య పుత్రా బహుగుణాః శుభాః।
అభవన్బలినః శూరాస్తస్మాజ్జహి మనోరుజమ్॥
అన్యానపి వరాన్సుభ్రూర్యాచస్వ గతసంభ్రమా॥ ॥112॥

బ్రహ్మోవాచ :-
తదేతద్వచనం శ్రుత్వా దేవదేవస్య సా దితిః।
కృతాంజలిపుటా నత్వా శంభుం వాక్యమథాబ్రవీత్॥ ॥113॥

[1]వృషేణః ధర్మేణ ఆకంతా యాన్తి ఇతి వృషాకాః, ధర్మశీలాః, తాన్ పాతితి వృషాకపిః (హరివిష్ణువృషాకపే అను శ్లోక వ్యాఖ్యానమున) - గురుబాలప్రబోధిక.

దితిరువాచ :-
లోకే యదేతత్పరమం యత్పుత్రోః పుత్రదర్శనమ్।
విశేషేణ తన్మాతుః ప్రియం స్యాత్ సురపూజితః॥ ॥114॥

తత్రాపి రూపసంపత్తిశౌర్యవిక్రమవాన్భవేత్।
ఏకోఽపి తనయః కింతు బహవశ్చేత్కిముచ్యతే॥ ॥115॥

మత్పుత్రాస్తే ప్రభావాచ్చ జేతారో బలినో ధ్రువమ్।
ఇంద్రస్య భ్రాతరః సత్యం పుత్రాశ్చైవ ప్రజాపతేః॥ ॥116॥

అగస్త్యస్య ప్రసాదాచ్చ గంగాయాశ్చ ప్రసాదతః।
యత్ర దేవ! ప్రసాదస్తే తచ్ఛుభం కోఽత్ర సంశయః॥ ॥117॥

కృతార్థాఽహం తథాఽపి త్వాం భక్త్యా విజ్ఞాపయామ్యహమ్।
శృణుష్య దేవ! వచనం కురుష్వ చ జగద్ధితమ్॥ ॥118॥

బ్రహ్మోవాచ :-
వదేత్యుక్తా జగద్ధాత్రా దితిర్నమ్రాఽబ్రవీదిదమ్॥ ॥119॥

దితిరువాచ :-
సంతతిప్రాపణం లోకే దుర్లభం సురవందిత!
విశేషేణ ప్రియం మాతుః పుత్రశ్చేత్కిం ను వర్ణ్యతే। ॥120॥

స చాపి గుణవాఞ్ఛ్రీమానాయుష్మాన్యది జాయతే।
కింతు స్వర్గేణ దేవేశ పారమేష్ఠ్యపదేన వా। ॥121॥

సర్వేషామపి భూతానామిహాముత్ర ఫలైషిణామ్।
గుణవత్పుత్రసంప్రాప్తిరభీష్టా సర్వదైవ హి।
తస్మాదాప్లవనాదత్ర క్రియతాం సమనుగ్రహః॥ ॥122॥

తా॥ మహేశ్వరుడు అన్నాడు :- ముల్లోకములందు ఐశ్వరముచే అలంకరించబడిన పుత్రుడు ఒక్కడు కలుగవలెనని కోరుచున్నదానవై నియమముతో నీవు తపస్సు గావించుచుంటివి (111). అట్టి నీ కోరిక సఫలమైన దీ రోజు. శుభమూర్తులు, బహు గుణవంతులు, శూరులు, బలశాలురు ఐన పుత్రులు నీకు కలిగినారు. అందువలన మానసిక వ్యథను వదిలివేయుము. ఓ సుభ్రూ! నిశ్చింతకలదానవై ఇక ఇతరములైన వరములను కోరుకొనుము (112).

బ్రహ్మదేవుడు ఇంకా తెలిపినాడు :- అట్టి దేవదేవుని మాటలను విని ఆ దితీదేవి చేతులు జోడించి నమస్కరించి పరమేశ్వరునితో అన్నది (113).

దితి అన్నది :- ఓ దేవవందిత! లోకమున తండ్రికి శ్రేష్ఠమైనది పుత్రుని దర్శనము. అట్టి పుత్రదర్శనము తల్లికి విశేషముగా ప్రియమైనట్టిదగును (114). అందులోనూ రూపసంపద, శౌర్యవిక్రమములు కలిగినట్టి పుత్రుడు ఒక్కడు ఐనను ఉండవలెను. అట్టిది అటువంటి పుత్రులు అనేకులున్న ఇంక చెప్పవలిసిదేమున్నది? (115). నా పుత్రులు నీ ప్రభావమువలన బలవంతులై నిశ్చయముగా విజేతలగుదురు. ఇంద్రుని వీరు సోదరులనునది సత్యము. ప్రజాపతికి పుత్రులు అనునది కూడా సత్యము (116). ఓ దేవ! నీ అనుగ్రహము ఎక్కడైతే కలుగుతున్నదో, అగస్త్యుని అనుగ్రహము, గంగాదేవి యొక్క అనుగ్రహము కూడా కలుగునో అక్కడ శుభము కలుగుతుంది. ఇందు సంశయము ఏమున్నది (117). నేను కృతార్థురాలనైతిని. ఐనప్పటికీ భక్తితో నేను నీకు విజ్ఞాపన గావించుతున్నాను. ఓ దేవ! నా వచనమును విను. జగద్ధితమైనట్టి దానిని గావించుము (118) అని పలికినది.

బ్రహ్మ మరల ఇట్లు తెలిపినాడు :- అప్పుడు జగత్సృష్టికర్తయైన మహేశ్వరుడు 'సరే చెప్పుమని పలుకగానే వినమ్రురాలై దితి ఇట్లు పలికినది' (119).

దితి అన్నది :- ఓ సురవందిత! సంతానమును పొందుటయే లోకమున దుర్లభమైనది. ఇక పుత్రుడు కలిగినట్లైతే విశేషముగా తల్లికి కలుగు సంతోషము ఏమని వర్ణించవచ్చు (120). ఇంకనూ గుణవంతుడు, ఆయుష్మంతుడు, అందగాడు ఐన పుత్రుడు ఒకవేళ జన్మించినచో ఓ దేవేశ ! స్వర్గముతో కాని, బ్రహ్మపదవితో కాని ప్రయోజనమేమున్నది (121). ఇహ, పర లోకములందు కూడ ఫలితముల నాశించు మానవులందరికి కూడ గుణవంతుడైన పుత్రుని సంప్రాప్తి సర్వవేళల అభీష్టమైనదికదా! అందువలన కల్పాంతము వరకు కూడ ఇట్టి అనుగ్రహమును గావించుము" అని కోరినది (122).

శంకర ఉవాచ :-

మూ॥ మహా పాపఫలం చేదం యదేతదనపత్యతా।
స్త్రియా వా పురుషస్యాపి వంధ్యత్వం యది జాయతే॥ ॥123॥

తదత్ర స్నానమాత్రేణ తద్దోషో నాశమాప్నుయాత్।
స్నాత్వా తత్ర ఫలం దద్యాత్ స్తోత్ర మేతచ్చ యః పఠేత్॥ ॥124॥

స తు పుత్రమ హావాప్నోతి త్రిమాసస్నాన దానతః।
అపుత్రిణీ త్వత్ర స్నానం కృత్వా పుత్రమవాప్నుయాత్॥ ॥125॥

ఋతుస్నాతా తు యా కాచిత(ద)త్ర స్నాతా సుతాఁల్లభేత్।
త్రిమాసాభ్యన్తరం యా తు గుర్వినీ భక్తితస్త్విహ॥ ॥126॥

ఫలైః స్నాత్వా తు మాం పశ్యేత్ స్తోత్రేణ స్తౌతి మాం తథా।
తస్యాః శుక్రసమః పుత్రో జాయతే నాత్ర సంశయః॥ ॥127॥

పితృదోషైశ్చ యే పుత్రం న లభన్తే దితే శృణు।
ధనాపహార దోషైశ్చ తత్రైషా నిష్కృతిః పరా॥ ॥128॥

తత్రైషాం పిండదానేన పితౄణాం ప్రీణనేన చ।
కించిత్సువర్ణ దానేన తతః పుత్రో భవేద్ధ్రువమ్॥ ॥129॥

యే న్యాసాద్యపహర్తారో రత్నాపహ్నవకారకాః।
శ్రాద్ధకర్మ విహీనాశ్చ తేషాం వంశో న వర్ధతే॥ ॥130॥

దోషిణాం తు పరేతానాం గతిరేషా భవేదితి।
సంతతిర్జాయతాం శ్లాఘ్యా జీవతాం తీర్థసేవనాత్॥ ॥131॥

సంగమే దితి గంగాయాః స్నాత్వా సిద్ధేశ్వరం ప్రభుమ్।
అనాద్య పారమజరం చిత్సదానందవిగ్రహమ్॥ ॥132॥

దేవర్షిసిద్ధగందర్వయోగేశ్వరనిషేవితమ్।
లింగాత్మకం మహాదేవం జ్యోతిర్మయమనామయమ్॥ ॥133॥

పూజయిత్వోపచారైశ్చ నిత్యం భక్త్యా ఽ యతవ్రతః।
స్తోత్రేణానేన యః స్తౌతి చతుర్దశ్యష్టమీషు చ॥ ॥134॥

యథాశక్త్యా(క్తి) స్వర్ణదానం బ్రాహ్మణానాం చ భోజనమ్।
యః కరోత్సత్ర గంగాయాం స పుత్రశతమాప్నుయాత్॥ ॥135॥

సంప్రాప్య సకలాన్ కామానంతే శివపురం వ్రజేత్।
స్తోత్రేణానేన యః కశ్చిద్యత్ర క్వాపి స్తవీతి మామ్।

షణ్మాసాత్‌పుత్రమాప్నోతి అపి వంధ్యాఽప్యశంకితమ్‌॥ ॥136॥

తా॥ పరమేశ్వరుడు అన్నాడు :- సంతానము పొందకపోవుట ఒకవేళ కలిగినచో ఒకవేళ స్త్రీకి గాని పురుషునికేగాని సంతానోత్పత్తిశక్తి లేనట్లైతే కూడ అది మహాపాపఫలితమే! (123). అట్లైన ఈ తీర్థమున కేవలము స్నానము గావించి, ఫలమును దానము గావించి ఈ స్తోత్రమును ఎవరైతే పఠించునో (124), మూడు మాసముల స్నాన దానముల ఫలితమువలన అట్టి నరుడు పుత్రుడిని పొందును (125). పుత్రుడు లేనట్టి స్త్రీ ఇక్కడ స్నానము చేయుట వలన పుత్రుడిని పొందును. ఏ స్త్రీ యైననూ ఋతుస్నాతయై ఇక్కడ స్నానము గావించునో అట్టి స్త్రీ పుత్రులనేకులను పొందును. గర్భవతియైన ఏ స్త్రీయైతే మూడు నెలలు ఇక్కడ భక్తితో స్నానము గావించుచూ, ఫలములతో నన్ను దర్శించుకొని, ఈ స్తోత్రముతో నన్ను స్తుతించునో, అట్టి స్త్రీకి ఇంద్రునితో సమానుడైన పుత్రుడు కలుగగలడు ఇందు సంశయము లేదు (126, 127). ఓ దితి! వినుము. ఎవరైతే తన తల్లిదండ్రులకు (అకృత శ్రాద్ధాది) దోషములచేత కాని ధనాపహరణ దోషములచేత కాని పుత్రుడిని పొందరో అట్టి వారికి ఉత్తమమైన పరిహరణము ఇక్కడనే కలుగును (128). అట్టివాడు తమ పితృవర్గమునకు పిండదానము గావించుచూ, పితరులను సంతోషపెట్టుటచేతనూ, కొంత బంగారమును దానము చేయుటచేత కూడ పుత్రుడిని నిశ్చయముగా పొందును (129). ఎవరైతే కుదువపెట్టిన ధనాదులను అపహరింతురో (దుర్బుద్ధితో), రత్నములను మార్పులు చేయునో, శ్రాద్ధకర్మల నాచరించరో అట్టివారి వంశము వృద్ధినొందదు (130). అట్టి దోషములు గావించినవారికి ప్రేతలగతి కలుగును. కావున జీవించియుండగానే ఈ తీర్థములను సేవించినవారికి శ్లాఘ్యమైన సంతానము కలుగును (131). ఓ దితి! గంగా (గోదావరీ) నదీ సంగమ స్థానమునందు స్నానము చేసి, అనాదియైనవాడునూ, అపారమైనవాడు అజరుడునూ, చిత్, సత్ ఆనందముల స్వరూపుడునూ, దేవ, ఋషి సిద్ధ గంధర్వ యోగేశ్వరులచేత సేవించబడుచున్నవాడునూ లింగాత్మకుడునూ, జ్యోతిర్మయుడునూ, అనామయ (ఆరోగ్య) స్వరూపుడునూ, ఐన మహాదేవుడగు సిద్ధేశ్వరస్వామిని నిత్యము నియత వ్రతుడై భక్తితో సర్వోపచారములతో పూజించి, చతుర్దశీ అష్టములందు ఈ స్తోత్రముచేత ఎవరైతే పూజించునో (132-134), తన శక్త్యనుసారము ఈ గంగానదియందు బ్రాహ్మణులకు సువర్ణ దానము గావించుచూ, అదేవిధముగా బ్రాహ్మణులకు భోజనము కూడ గావింపజేయునో అట్టివాడు శతపుత్రులను పొందగలడు (135). సమస్తములైన అభీష్టములను పొందినవాడై, అంతమునందు శివపురమును చేరగలడు. ఈ స్తోత్రముచేత ఎవడైననూ ఎక్కడైననూ నన్ను స్తుతించునో అట్టివాడు ఆరు నెలలో పుత్రుని పొందును. వంధ్యా స్త్రీ కూడ నిస్సంశయముగా పుత్రుని పొందును (136) అని ముగించినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రభృతి తత్తీర్థం పుత్రతీర్థముదాహృతమ్‌।
తత్ర తు స్నానాదానాద్యైః సర్వకామానవాప్నుయాత్‌॥ ॥137॥

మరుద్భిః సహ మైత్ర్యేణ మిత్రతీర్థం తదుచ్యతే।
నిష్పాపత్వేన చేంద్రస్య శక్రతీర్థం తదుచ్యతే॥ ॥138॥

ఐంద్రీం శ్రియం యత్ర లేభే తత్తీర్థం కమలాభిధమ్‌।
ఏతాని సర్వతీర్థాని సర్వాభీష్టప్రదాని హి॥ ॥139॥

సర్వం భవిష్యతీత్యుక్త్వా శివాశ్చాన్తరధీయత।
కృతకృత్యాశ్చ తే జగ్ముః సర్వ ఏవ యథాగతమ్‌।

తీర్థానాం పుణ్యదం తత్ర లక్షమేకం ప్రకీర్తితమ్॥ ॥140॥

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- అప్పటి నుండి ఆ తీర్థం పుత్ర తీర్థముగా చెప్పబడినది. అక్కడ స్నాన దానాదులచేత తన అభీష్ఠములనన్నింటిని పొందును (137). ఇంద్రునికి మరుత్తులతో కూడ మైత్రి ఏర్పడుటచేత మిత్రతీర్థముగా చెప్పబడుచున్నది. ఇంద్రునికి నిష్పాపము కలుగుటచేత శక్రతీర్థముగా అది చెప్పబడుచున్నది (138). ఎక్కడైతే ఇంద్రుడు తన ఐంద్రీ (ఇంద్రసంబంధమైన) శ్రీని పొందినాడో అట్టి ఈ తీర్థము 'కమలా తీర్థము'గా చెప్పబడుచున్నది. ఈ తీర్థములన్ని సర్వ అభీష్టములను ఇచ్చునట్టివి (139). అటుపిమ్మట 'సర్వము సిద్ధించగలదు' అని పలికి శివుడు అన్తర్ధానము ఐనాడు. కృతకృత్యులైన ఇంద్రాది దేవతలు అందరు తమతమ స్థానములకు వెళ్లిరి. ఆ ఒక్క తీర్థమే లక్షతీర్థముల పుణ్యమును ఇచ్చునట్టిదిగా కీర్తించబడినది (140).

ఇతి శ్రీ బ్రహ్మమహాపురాణే ఆదిబ్రాహ్మే స్వాయంభ్వఋషి సంవాదే తీర్థమాహాత్మ్యే
పుత్రతీర్థాది లక్షతీర్థ వర్ణనం నామ చతుర్వింశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పంచపంచాశత్తమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందలి స్వయంభూ ఋషి సంవాదమునందలి తీర్థమాహాత్మ్యమున
కొరిడె విశ్వనాథశర్మకృత ఆంధ్రానువాదమున పుత్ర తీర్థాది లక్షతీర్థ వర్ణనం అను
నూట ఇరువది నాలుగవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున యాబది ఐదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పంచవింశత్యధిక తమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షట్పంచాన్నత్తమోఽధ్యాయః

56. యమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ యమతీర్థమితి ఖ్యాతం పితౄణాం ప్రీతివర్ధనమ్।
దృష్టాదృష్టేష్టదం సర్వదేవర్షిగణసేవతమ్॥ ॥1॥

తస్య ప్రభావం వక్ష్యామి సర్వపాపప్రణాశనమ్।
అనుహ్లాద ఇతి ఖ్యాతః కపోతో బలవానభూత్॥ ॥2॥

తస్యభార్యా హేతినామ్నీ పక్షిణీ కామరూపిణీ।
మృత్యోఃపౌత్రో హ్యనుహ్లాదో దౌహిత్రీ హేతిరేవ చ॥ ॥3॥

కాలేనాథ తయోః పుత్రాః పౌత్రాశ్చైవ బభూవిరే।
తస్య శత్రుశ్చ బలవానులూకో నామ పక్షిరాట్।। ॥4॥

తస్య పుత్రాశ్చ పౌత్రాశ్చ అగ్నేయాస్తే బలోత్కటాః।
తయోశ్చ వైరమభవద్బహుకాలం ద్విజన్మనోః।। ॥5॥

గంగాయా ఉత్తరే తీరే కపోతస్యాఽఽశ్రమోఽభవత్।
తస్యాశ్చ దక్షిణే కూల ఊలుకో నామ పక్షిరాట్।। ॥6॥

వాసం చక్రే తత్ర పుత్రైః పౌత్రైశ్చ ద్విజసత్తమ।
తయోశ్చ యుద్ధమ భవద్బహుకాలం విరుద్ధయోః।। ॥7॥

పుత్రైః పౌత్రైశ్చ వృతయోర్బలినోర్బలిభిః సహ।
ఉలూకో వా కపోతో వా నైవాప్నోతి జయాజయౌ।। ॥8॥

కపోతో యమమారాధ్య మృత్యుం పైతామహం తథా।
యామ్యమస్త్ర మవాప్యాథ సర్వేభ్యోఽప్యధికోఽభవత్।। ॥9॥

తథోలూకోఽగ్నిమారాధ్య బలవాన్భవద్ భృశమ్।
వరైరున్మత్తయోర్యుద్ధమభవచ్ఛాతి భీషణమ్।। ॥10॥

తా॥ బ్రహ్మదేవుడు ఇట్లు తెలిపినాడు :- పితలరులకు ప్రీతిని అభివృద్ధిని కలుగించునట్టిదియునూ, దృష్ట, అదృష్ట, ఇష్టములైన ఫలితములని ఇచ్చునట్టినదియునూ, సమస్త దేవ, ఋషిగణముచే సేవించబడినట్టిదియునూ అగునట్టిదగు తీర్థము ఏదైతే కలదో అట్టిది యమతీర్థము అని చెప్పబడుచున్నది (1). సమస్త పాపములను నశింపచేయునట్టిదగు అట్టి యమతీర్థముయొక్క ప్రభావమును గురించి చెప్పుదును. పూర్వకాలమున మిక్కిలి బలముగలిగినట్టి అనుహ్లోదుడు అను పావురము ఉండెడిది (2). అనుహ్లోదుడి భార్య 'హేతి' అను పేరుగలది. ఆమె సుందర రూపముగల పక్షి. అనుహ్లోదుడు మృత్యువు యొక్క పుత్రునికి పుత్రుడు. హేతి కూడా ఆ మృత్యువుయొక్క కూతురికి కూతురే (3). కాలానుగుణముగా వారిరువురికి కొడుకులు, మనుమలు కలిగిరి. బలవంతుడగు ఉలూకుడు అను పక్షిరాజు ఆ అనుహ్లోదుడికి శత్రువు (4). అట్టి ఉలూకునకు ఆ మిక్కిలి బలగర్వితులగు అగ్నివంశీయులైన పుత్రులు, పౌత్రులు ఉండిరి. ఆ పక్షులు ఇరువురికి బహుకాలమునుండి వైరము ఉండెడిది. (5). గంగా (గోదావరి) నదియొక్క ఉత్తర తీరమునందు కపోతము యొక్క ఆశ్రమమున్నది. ఆ నది యొక్క దక్షిణ తీరమునందు ఉలూకుడను ఆ పక్షిరాజు తన పుత్ర, పౌత్రులతోపాటు నివసించెడివాడు (6, 7). బలశాలియైన పుత్రపౌత్రులతో కూడుకొన్న బలశాలురైన విరుద్ధులగు వారిరువురికి యుద్ధము చాలాకాలము జరిగెను. కాని ఉలూకము కాని, అనుహ్లోదుడు కాని ఆ యుద్ధమునందు జయము కాని, అపజయము కాని పొందలేకుండిరి (6-8). అందువలన కపోతమైన అనుహ్లోదుడు తన తాతగారైన మృత్యుస్వరూపుడగు యమధర్మరాజును ఆరాధించి, యామ్యాస్త్రములను పొంది, అందరికంటే అధికుడైనాడు (9). అదేవిధముగా ఉలూకుడు కూడా అగ్నిదేవుడిని ఆరాధించి, మిక్కిలి బలవంతుడైనాడు. ఇట్లు దేవతావరములను పొందుటచేత ఉన్మత్తులైన వారిరువురికి అతిభీషణమైన యుద్ధము జరిగినది (10).

మూ॥ తత్రాఽఽగ్నేయములూకోఽపి కపోతాయాస్త్రమక్షిపత్।

కపోతోఽప్యథ పాశాన్వై యామ్యానక్షిప్య శత్రవే। ॥11॥

బ్రహ్మోవాచ :-
ఉలూకాయాథ దండం చ మృత్యుపాశానవాసృజత్।
పుసన్తదభవద్యుద్ధం పురాఽఽడీబకయోర్యథా। ॥12॥

హేతిః కపోతకీ దృష్ట్వా జ్వలనం ప్రాప్తమన్తికే।
పతివ్రతా మహాయుద్ధే భర్తుః సా దుఃఖవిహ్వలా। ॥13॥

అగ్నినావేష్ట్యమానాంశ్చ, పుత్రాన్‌దృష్ట్వా విశేషతః।
సా గత్వా జ్వలనం హేతిస్తుష్టావ వివిధోక్తిభిః। ॥14॥

హేతిరువాచ :-
రూపం న దానం న పరోక్షమస్తి,
యస్యాఽఽత్మ భూతం చ పదార్థజాతమ్।
అశ్నన్తి హవ్యాని చ యేన దేవాః,
స్వాహాపతిం యజ్ఞభుజం నమస్యే। ॥15॥

ముఖభూతం చ దేవానాం దేవానాం హవ్యవాహనమ్।
హోతారం చాపి దేవానం దేవానం దూతమేవ చ। ॥16॥

తం దేవం శరణం యామి ఆదిదేవం విభావసుమ్।
అంతఃస్థితః ప్రాణరూపో బహిశ్చాన్నప్రదో హి యః।
యో యజ్ఞసాధనం యామి శరణం తం ధనంజయమ్। ॥17॥

అగ్నిరువాచ :-
అమోఘమేతదస్త్రం మే న్యస్తం యుద్ధే కపోతకి।
యత్ర విశ్రమయేదస్త్రం తన్మే బ్రూహి పతివ్రతే। ॥18॥

కపోత్యువాచ :-
మయి విశ్రమ్యతామస్త్రం న పుత్రే న చ భర్తరి।
సత్యవాగ్భవ హవ్యేశ జాతవేదో నమోఽస్తు తే। ॥19॥

జాతవేదా ఉవాచ :-
తుష్టోఽస్మి తవ వాక్యేన భర్తృభక్త్యా పతివ్రతే!
తవాపి భర్తృపుత్రాణాం హేత క్షేమం దద్యామ్యహమ్। ॥20॥

అగ్నేయమేతదస్త్రం మే న భర్తారం సుతానపి।
న త్వాం దహేత్తతో యాహి సుఖేన త్వం కపోతకి!। ॥21॥

తా॥ ఆ యుద్ధమునందు ఉలూకుడు కపోతునిపైన ఆగ్నేయాస్త్రాన్ని పడవేసినాడు. కపోతుడు యమునిపైన యామ్యపాశములను తన శత్రువు ఐన ఉలూకునిపై వేసినాడు (11).

బ్రహ్మ చెప్పినాడు :- అట్లు ఉలూకునిపై యమ దండములను, మృత్యుపాశములను కూడ పడవేసినాడు. అట్లు వారిరువురి యుద్ధము పూర్వకాలమున జరిగిన ఆడె (ఒక పక్షి విశేషము)నకు, బకము (కొంగ)నకు యుద్ధము వలె జరిగినది (12). కపోతకుని భార్యయైన పతివ్రతయగు హేతి ఆ మహాయుద్ధమునందు భర్త సమీపమునకు చేరుకున్న అగ్నిని చూసి, మిక్కిలి దుఃఖవిహ్వలురాలైనది (13). అదేవిధముగా తన పుత్రులు కూడ అగ్నిచేత చుట్టుకొనబడిన వారినిగా కూడ చూసి, అగ్నిదేవుని వద్దకు వెళ్లి వివిధములైన స్తోత్రములచేత స్తుతించినది (14).

హేతి ఇట్లన్నది :- ఎవరి స్వరూపము, దానము (గానివ్వబడిన వస్తు జాతము) ఇతరులకెవ్వరికినీ కనబడకుండా నుండునట్టిదికాన ఉండునో, అట్టి పదార్థ జాతమంతయును ఎవరి ఆత్మస్వరూపముగా (అగ్నిసాక్షాత్కరముగా) అగునో. ఎవరి కారణము చేత దేవతలు హవ్యములను భుజింతురో స్వాహాదేవి భర్తయైన యజ్ఞభోక్తయగు అగ్నిదేవునకు నమస్కరింతును (15). దేవతలకు ముఖముతో సమానుడైనట్టివాడునూ, దేవతల (కు అందించివలసిన) హవ్యమును వహించునట్టివాడునూ, దేవతల ఋత్విజుడునూ, హవ్యదాతయునూ కూడ ఐనట్టివాడునూ (16) కాంతిధనుడైనట్టివాడునూ, ఆదిదేవుడునూ ఐనట్టివాడునూ ఐన అగ్నిదేవుని శరణుపొందుచున్నాను. ఎవరైతే ప్రాణుల అంతస్సులందు ప్రాణ (వాయు) రూపముగానున్నటివాడై వెలుపల అన్నప్రదుడో, ఎవరైతే యజ్ఞ (ఫలిత)మునకు ప్రధాన సాధనమైనట్టివాడో అట్టి ధనంజయుని శరణు పొందుచున్నాను (17) అని ప్రార్థించినది.

అప్పుడు అగ్ని (ప్రత్యక్షమై) అన్నాడు. "ఓ కపోతకి! నా ఈ అస్త్రము యుద్ధమునందు అమోఘమైన ఫలితము నిచ్చినదై విశ్రమించును. కావున ఓ పతివ్రత! ప్రయోగించబడిన ఈ అస్త్రము ఎక్కడ విశ్రమించవలెనో (ఎవరిని చంపి ఉపశమించవలెనో) తెలుపు" అని అన్నాడు (18).

కపోతి అన్నది :- "ఓ హవ్యేశ ! నీ అస్త్రము నాయందే విశ్రమించుగాక! నా భర్త, పుత్రులయందు కాదు. ఓ జాతవేద! సత్యవాక్య పరిపాలకుడవు కమ్ము. నీకు నమస్కారము (19)".

జాతవేదుడు (అగ్ని) అన్నాడు :- ఓ పతివ్రత! భర్తృభక్తితో నీవు పలికిన వాక్కులతో నేను సంతుష్టుడనైతిని. ఓ హేతి! నీ భర్త పుత్రులకు, నీకు కూడ క్షేమమును ఇస్తున్నాను (20). ఓ కపోతకి! ఆగ్నేయమైన నా అస్త్రము నీ భర్తనుకాని, సుతులనుకాని, నిన్నుకాని దహించదు. అందువలన సుఖముగా వెళ్లు (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతస్మిన్నంతరే తత్ర ఉలూకే దదృశే పతిమ్।
వేష్ట్యమానం యామ్యపాశైర్యమదండేన తాడితమ్॥
ఉలూకీ దుఃఖితా భూత్వా యమం ప్రాయాద్ భయాతురా॥ ॥22॥

ఉలూకే ఉవాచ :-
త్వద్భీతా అనుద్రవంతే జానాస్తద్భీతా బ్రహ్మచర్యం చరన్తి।
త్యద్భీతాః సాదుచరన్తి ధీరాస్త్వద్భీతాః కర్మనిష్ఠా భవన్తి॥ ॥23॥

త్వద్భీతా అనాశకమాచరన్తి గ్రామాదరణ్యమభి యచ్చరన్తి।
త్వద్భీతాః సౌమ్యతామాశ్రయన్తే, త్వద్భీతాః సోమపానం భజన్తే।
త్యద్భీతాఃశ్చాన్నగోదాన నిష్ఠాస్త్వద్భీతా బ్రహ్మవాదం వదన్తి॥ ॥24॥

బ్రహ్మోవాచ :-
ఏవం బ్రువత్యాం తస్యాం తామాహ దక్షిణదిక్పతిః॥ ॥25॥

యమ ఉవాచ :-
వరం వరయ భద్రం తే దాస్యేఽహం మనసః ప్రియమ్॥ ॥26॥

బ్రహ్మోవాచ :-
యమస్యేతి వచః శ్రుత్వా సా తమాహ పతివ్రతా॥ ॥27॥

ఉలూక్యువాచ :-
భర్తా మే వేష్టితః పాశైర్దండేనాభిహతస్తవ।
తస్మాద్రక్ష సురశ్రేష్ఠ పుత్రాన్ భర్తారమేవ చ॥ ॥28॥

బ్రహ్మోవాచ :-
తద్వాక్యాత్కృపయా యుక్తో యమః ప్రాహ పునః పునః॥ ॥29॥

యమ ఉవాచ :-
పాశానాం చాపి దండస్య స్థానం వద శుభాననే॥ ॥30॥

బ్రహ్మోవాచ :-
సా ప్రోవాచ యమం దేవం మయి పాశాస్త్వయేరితాః।
ఆవిశన్తు జగన్నాథ దండో మయ్యేవ సంవిశేత్॥
తతః ప్రోవాచ భగవాన్యమస్తాం కృపయా పునః॥ ॥31॥

యమ ఉవాచ :-
తవ భర్తా చ పుత్రాశ్చ సర్వే జీవన్తు విజ్వరాః॥ ॥32॥

బ్రహ్మోవాచ :-
న్యవారయద్యమః పాశానాగ్నేయాస్త్రం తు హవ్యవాట్।
కపోతోలూకయాశ్చాపి ప్రీతం వై చక్రతుః సురౌ॥
ఆహతుశ్చ ద్విజన్మానౌ ప్రియతాం వర ఈప్సితః॥ ॥33॥

తా॥ బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఇంతలో అక్కడ యమపాశములతో బంధింపబడి, యమదండముతో గాయపరచబడినట్టి తన భర్తను చూసి ఉలూకి మిక్కిలి దుఃఖితురాలై, భయ ఆతురములతో కూడుకొన్నదై యముని వద్దకు వెళ్లినది(22).

ఉలూకి అన్నది :- నీవలన భయకంపితులైన జనులు పారిపోవుచుందురు. నీవలన భీతులై బ్రహ్మచర్యవ్రతము నాచరించుచున్నారు. నీవలన భీతులై ధీరులు సాధుకర్మలనాచరించుచున్నారు (23). నీవలన భయము పొందినవారై కర్మనిష్ఠులగుచున్నారు. నీ భీతివలన విధ్వంసముల నాచరించకుండా నుంటున్నారు. నీ భీతిని పొందినవారై గ్రామములనుండి అరణ్యములకు (వానప్రస్థాశ్రములై) వెళ్లుచున్నారు. నీవలన భయభీతులై సౌమ్యత్వమును పొందుచున్నారు. నీవలన భయభీతులై సోమపానము గావించుచున్నారు. నీ భయమును పొందినవారై అన్నదాన,

గోదానములు గావించుటయందు శ్రద్ధ వహించుచున్నారు. నీ భీతులై బ్రహ్మవాదులు చెప్పుచున్నారు (24)! అని స్తుతించినది.

బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు – ఇట్లు ఆమె పలుకగా అప్పుడు దక్షిణదిక్పతియగు యమధర్మరాజు అన్నాడు(25).

నీ మనస్సునకు ప్రియమైన నీకు మంగళకరమగు వరమును కోరుకొనుము. నేనిచ్చెదను (26).

మరల బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఇట్టి యమధర్మరాజు మాటలను విని ఆ పతివ్రత ఆ యమునితో ఇట్లన్నది(27).

ఉలూకి అన్నది :- ఓ సురశ్రేష్ఠ! నా భర్త నీ పాశములచేత బంధితుడై నీ దండముచేత కొట్టబడుచున్నాడు. అట్టిదానినుండి నా భర్తను పుత్రులను కూడ రక్షించుము (28) అని వేడుకొన్నది.

బ్రహ్మదేవుడు మరల చెప్పుతున్నాడు :- అట్టి ఆమె వాక్కుల వలన దయతో కూడుకొన్నవాడై యముడు మరల మరల అన్నాడు (29).

యముడు అన్నాడు :- "ఓ శుభానన! అటులైన ప్రయోగించిన నా యమ పాశదండములకు చేరుకొనదగిన స్థానము ఏదో తెలుపుము".

బ్రహ్మదేవుడు అన్నాడు :- ఆ మాటలు విని ఉలూకి యముడితో "జగన్నాథ! నీచే ప్రయోగించబడిన పాశములు నాయందే ప్రవేశించుగాక! దండము కూడా నాయందే లీనమగుగాక!" అని అన్నది. అప్పుడు యమ భగవానుడు కృపతో మరల ఇట్లన్నాడు (31).

యముడు అన్నాడు :- నీ భర్త, పుత్రులు అందరు కూడా ఎట్టి అనారోగ్యములేనివారై జీవింతురుగాక! (32).

బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు :- ఇట్లు పలికిన యముడు తన పాశములను నివారింపజేసినాడు. అగ్ని కూడ తన ఆగ్నేయాస్త్రములను నివారించానడు. కపోత, ఉలూకములు కూడ ఆ ఇరువురు దేవతలను స్తుతులతో సంతోషింపజేసినవి. అప్పుడు ఆ దేవతలు ఇరువురు ఆ పక్షులతో మీకభీష్టమైన వరములను కోరుకొనండి అని అన్నారు (33).

పక్షిణా ఊచతుః :-
భవతోర్దర్శనం లబ్ధం వైరవ్యాజేన దుష్కరమ్।
వయం చ పక్షిణః పాపాః కిం వరేణ సురోత్తమౌ।। ॥34॥

అథ దేయో వరోఽస్మాకం బవద్భ్యాం ప్రీతిపూర్వకమ్।
నాఽఽత్మార్థమనుయాచావో దీయమానం వరం శుభమ్।। ॥35॥

ఆత్మార్థం యస్తు యాచేత స శోచ్యో హి సురేశ్వరౌ।
జీవితం సఫలం తస్య యః పరార్థోద్యతః సదా।। ॥36॥

అగ్ని రాపో రవిః పృథ్వి ధాన్యాని వివిధాని చ।
పరార్థం వర్తనం తేషాం సతాం చాపి విశేషతః।। ॥37॥

బ్రహ్మదయోఽహి యతో యుజ్యన్తే మృత్యునా సహ।
ఏవం జ్ఞాత్వా తు దేవేశౌ వృథా స్వార్థపరిశ్రమః।। ॥38॥

జన్మనా సహ యత్పుంసాం విహితం పరమేష్ఠినా।
కదాచిన్నాన్యథా తద్వై వృథా క్లిశ్యన్తి జన్తవః॥ ॥39॥

తస్మాద్యాచావహే కించిద్ధితాయ జగతాం శుభమ్।
గుణదాయి తు సర్వేషాం తద్యువా (యువాభ్యా) మనుమన్యతామ్॥ ॥40॥

బ్రహ్మోవాచ :-
తావాహతురుభౌ దేవౌ పక్షిణౌ లోకవిశ్రుతౌ,
ధర్మస్య యశసోఽవాప్యై లోకానాం హితకామ్యయా॥ ॥41॥

పక్షిణా ఊచతుః :-
ఆవాభ్యామాశ్రమౌ తీర్థే గంగాయా ఉభయే తటే,
భవేతాం జగతాం నాథవేష ఏవ పరో వరః॥ ॥42॥

స్నానందానం జపోహోమః పిత్రూణాం చాపి పూజనమ్।
సుకృతీ దుష్కృతీ వాఽపి యః కరోతి యథా తథా।
సర్వం తదక్షయం పుణ్యం స్యాదిత్యేష పరో వరః॥ ॥43॥

దేవా ఊచతుః :-
ఏవమస్తు తథాచాన్యత్ సుప్రీతౌ తు బ్రువావ హై। ॥44॥

తా॥ అప్పుడా పక్షులు అన్నవి :- ఓ సురోత్తములారా! పాపాత్ములగు పక్షులము మేము. ఐననూ దుష్కరమగు మీ ఇరువురి దర్శనము వైరమనే నెపముతో లభించినది. ఇంక వరముతో ప్రయోజనమేమున్నది (34). ఐనప్పటికినీ మీ ఇరువురు మాకు అభీష్టమైన వరము ఇవ్వవలెనని తలంచినచో మీరిచ్చు శుభకరమగు వరము మా ప్రయోజనము కొరకు యాచించము (35). ఓ సురేశ్వరులారా! స్వప్రయోజనము కొఱకు ఎవడైతే వరములను యాచించునో అట్టివాడు క్షుద్రమైనట్టివాడు. ఎవడైతే నిరంతరము పదార్థము కొఱకు ఉద్యమించునో, అట్టివాడి జీవితము సఫలమైనట్టిది (37). అగ్ని, జలము, సూర్యుడు, పృథివి, వివిధ ధాన్యములు అను వీటియొక్క అస్తిత్వము పదార్థము కొఱకే సత్పురుషుల జీవనము కూడా విశేషముగా పరార్థమైనది (37). బ్రహ్మాదులకు కూడ మృత్యువుతో కూడుకొన్నవారు అగుచున్నందున అట్టి విషయము తెలిసి స్వప్రయోజనము కొఱకు పరిశ్రమించుట వ్యర్థమేకదా. ఓ దేవేశులారా! (38) మానవులకు ఏదైతే జన్మించుటతోనే బ్రహ్మదేవునిచే విధించబడినదో! అట్టి విధివ్రాత ఎప్పటికీ మరొకరకముగా మారిపోదు. కావున జీవులు వృథాగా శ్రమను పొందుతున్నారు (39). అందువలన జగద్ధితమునకై కొంచమైనను శుభకరమైనట్టిదై అందరికి గుణదాయి యైనట్టి వరమును కోరుచున్నాము. అందువలన మీరిరువురు అనుమతించండి (40) అని కోరినవి.

బ్రహ్మ చెప్పుచున్నాడు :- లోకప్రసిద్ధులగు దేవతలిరువురిని ఆ పక్షులు రెండు కూడా కీర్తి, ధర్మములను పొందుట కొఱకు, లోకహితమును కోరి ఇట్లనినవి (41) -

పక్షులు (రెండు) అన్నవి :- ఓ జగత్ ప్రభువులారా! గంగానది (గోదావరి) యొక్క రెండు తటములందు గల మా ఇరువురి ఆశ్రమములయందు మీ ఇరువురు నివసించాలి. ఇదే మా ఇరువురికి ఉత్కృష్టమైన వరము (42). స్నానము, దానము, జపము, హోమము, పితృపూజ మొదలైనట్టి సుకృతియే గాని, దుష్కృతియే ఐనప్పటికినీ,

ఏవిధముగా ఐనను ఎవరు ఏది చేసిననూ, అట్టిదంతయునూ, అక్షయ్యమైన పుణ్యమగునట్లు గావించవలెను. ఇదే మా ఉత్కృష్టమైన వరము (40).

దేవతలు ఇరువురు అన్నారు :- మేమిరువురము సుప్రీతులమైతిమి. అది అట్లే అగుగాక! ఇతరములు కూడా అట్లే అగుగాక! (44) అని పలికిరి.

యమ ఉవాచ :-
ఉత్తరే గౌతమీతీరే యమస్తోత్రం పఠన్తియే।
తేషాం సప్తసు వంశేషు నాకాలే మృత్యుమాప్నుయాత్।। ॥45॥

పురుషో భాజనం చ స్యాత్ సర్వదా సర్వసంపదామ్।
యస్త్విదం పఠతే నిత్యం మృత్యుస్తోత్రం జితాత్మవాన్।। ॥46॥

అష్టాశీతిసహస్రైశ్చ వ్యాధిభిర్న స బాధ్యతే।
అస్మింస్తీర్థే ద్విజశ్రేష్ఠో త్రిమాసాద్ గుర్వినీ సతీ।। ॥47॥

అర్వాంగ్వంధ్యాచ షణ్మాసాత్ సప్తాహం స్నానమా చరేత్।
వీరసూః సా భవేన్నారీ, శతాయుః స సుతో భవేత్।
లక్ష్మీవాన్ మతిమాఞ్ఛూరః పుత్రపౌత్రవివర్ధనః।
తత్ర పిండాదిదానేన పితరో ముక్తిమాప్నుయుః।। ॥48॥

మనోవాక్కాయజాత్ పాపాత్ స్నానన్ ముక్తో భవేన్నరః।। ॥49॥

బ్రహ్మోవాచ :-
యమవాక్యాదను తథా హవ్యవాడాహ పక్షిణౌ।। ॥50॥

అగ్నిరువాచ :-
మత్స్తోత్రం దక్షిణే తీరే యే పఠన్తి యతవ్రతాః।
తేషామారోగ్యమైశ్వర్యం లక్ష్మీం రూపం దదామ్యహమ్।। ॥51॥

ఇదం స్తోత్రం తు యః కశ్చిద్యత్ర క్వాఽపి పఠేన్నరః।
నైవాగ్నితో భయం తస్య లిఖితోఽపి గృహే స్థితే।। ॥52॥

స్నానం దానం చ యః కుర్యాదగ్నితీర్థే శుచిర్నరః।
అగ్నిష్టోమఫలం తస్య భవేదేవ న సంశయః।। ॥53॥

బ్రహ్మోవాచ :-
తతః ప్రభృతి తత్తీర్థం యమ్యమాగ్నేయమేవ చ।
కపోతం చ తథోలూకం హేత్యులూకం విదుర్బుధాః।। ॥54॥

తత్ర త్రీణి సహస్రాణి తావన్త్యేవ శతాని చ।
పునర్నవతితీర్థాని ప్రత్యేకం ముక్తిభాజనమ్।। ॥55॥

తేషు స్నానేన దానేన ప్రేతీ భూతాశ్చ యే నరాః।
పూతాస్తే పుత్ర విత్తాఢ్యా ఆక్రమేయుర్దివం శుభాః॥ ॥56॥

తా॥ అప్పుడు యమధర్మరాజన్నాడు :- ఎవరైతే గౌతమీనది యొక్క ఉత్తర తటమునందు ఈ యమస్తోత్రమును పఠింతురో అట్టివారి ఏడు తరములందు కూడ అకాలమృత్యువు కలుగదు (45). ఏ నరుడైతే జితేంద్రియుడై ఈ మృత్యుస్తోత్రమును నిత్యము పఠించునో, అట్టి జనుడు ఎల్లవేళలా సర్వసంపత్తులకు పాత్రుడగును (46). అంతేకాక ఎనుబది ఎనమిది వేల రోగములచేత పీడించబడడు. ఓ పక్షిశ్రేష్ఠులారా! ఈ తీర్థమునందు స్నానమాచరించిన స్త్రీ మూడు నెలలో గర్భవతియగును (47). వంధ్యా స్త్రీ యైనచో ఏడు రోజులు స్నానమాచరించినచో ఆరు నెలలోపు గర్భవతియై వీరుడైన పుత్రుడిని ప్రసవించును. అట్టి పుత్రుడు కూడా శతాయుష్కుడగును. ఇంకనూ లక్ష్మీవంతుడగును. తెలివిగలవాడును, శూరుడగును. పుత్ర, పౌత్రాభివృద్ధిని కావించువాడగును. అట్టి గౌతమీ తీరమునందు పిండాది దానము గావించుటచేత పితరులు ముక్తిని పొందుదురు (48). స్నానమాచరించుట చేత నరుడు మనో, వాక్, కాయముల ద్వారా గావించిన పాపముల నుండి విముక్తుడగును (49). అని పలికినాడు.

బ్రహ్మ చెప్పినాడు :- అట్టి యముని వాక్యముల తరువాత హవ్యవాహనుడగు అగ్ని దేవుడు ఆ పక్షులతో ఇట్లన్నాడు (50) -

అగ్ని అన్నాడు :- నియతవ్రతులై ఎవరైతే గౌతమీ దక్షిణ తీరమునందు నన్ను స్తుతింతురో, వారికి ఆరోగ్య ఐశ్వర్యములను, మంగళకరమైన రూపమును నేనిత్తును (51). ఈ స్తోత్రమును ఏ ఒక్కడైననూ, ఎక్కడో ఒకచోట పఠించునో, ఇంటిలో ఉండి ఈ స్తోత్రమును వ్రాసినప్పటికినీ అట్టివానికి భయముండదు (2). ఈ అగ్ని తీర్థమునందు స్నాన, దానములను శుచియై గావించునో, అట్టి నరునకు అగ్నిష్టోమ యాగ ఫలము నిస్సంశయముగా కలుగును (53) అని తెలిపినాడు.

బ్రహ్మదేవుడు ఇంకనూ ఇట్లు తెలిపినాడు :- అప్పటి నుండి ఆ తీర్థము యామ్యము, ఆగ్నేయము, అనియు కపోతము, ఉలూకము, హేత్యులూకం అనియు పండితులు చెప్పుదురు (54). అక్కడి మూడువేల మూడువందల తొంబది తీర్థము లన్నియు ఒక్కొక్కటి కూడ ముక్తిదాయకములైనవి (55). అట్టి తీర్థములందు స్నానదానములు గావించు ఫలితము చేత (తమ కాలానుగుణముగా) మృత్యువును పొందినవారైననూ, పవిత్రులౌదురు. తమ పుత్రులకు ధనసంపదలను కలుగింపజేయుదురు. అదేవిధముగా శుభులై స్వర్గమును చేరుకొందురు (56).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
యామాగ్యాది నవత్యుత్తర త్రిశతాధిక త్రి సహస్ర తీర్థ వర్ణనం నామ పంచవింశాధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షట్‌పంచాషత్తమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణము ఐన ఆదిబ్రాహ్మమునందలి తీర్థమాహాత్మ్యమున కొరిడె విశ్వనాథశర్మ చేయబడిన ఆంధ్రానువాదమున యామ, ఆగ్నేయ తీర్థాదులైన మూడువేల మూడువందల తొంబది తీర్థముల వర్ణనము అను నూట ఇరువది ఐదవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున యాబది ఆరవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షడ్వింశాధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తపంచాశత్తమోఽధ్యాయః

57. తపస్తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ తపస్తీర్థమితి ఖ్యాతం తపోవృద్ధికరం మహత్।
సర్వకామప్రదం పుణ్యం పితౄణాం ప్రీతివర్ధకమ్॥ ॥1॥

తస్మింస్తీర్థే తు యద్వృత్తం శృణు పాపప్రణాశనమ్।
అపామగ్నేశ్చ సంవాదమృషీణాం చ పరస్పరమ్॥ ॥2॥

అపో జ్యేష్ఠతమాః కేచిన్మేనిరేఽగ్నిం తథాఽపరే।
ఏవం బ్రువన్తో మునయః సంవాదం చాగ్నివారిణోః॥ ॥3॥

వినాఽగ్నిం జీవనం క్వ స్యాజ్జీవభూతో యతోఽనలః।
ఆత్మభూతో హవ్యభూతశ్చాగ్నినా జాయతేఽఖిలమ్॥ ॥4॥

అగ్నినా ధ్రియతే లోకో హ్యగ్నిర్జ్యోతర్మయం జగత్।
తస్మాదగ్నేః పరం నాస్తి పావనం దైవతం మహత్॥ ॥5॥

ఆంతర్జ్యోతిః స ఏవోక్తః పరం జ్యోతిః స ఏవహి।
[3]వినాఽగ్నింన కించిదస్తి యస్య ధామ జగత్త్రయమ్॥ ॥6॥

[3] *'వినాగ్ని కించిదస్తి' అని మూలము (గ్రంథము) నందున్నది. ఛందస్, అన్వయం పొసగకపోవుటచే మార్చుట జరిగినది.*

తస్మాదగ్నేః పరం నాస్తి భూతానం జ్యైష్ఠ్యభాజనమ్।
యోషిత్క్షేత్రేఽర్పితం బీజం పురుషేణ యథా తథా॥ ॥7॥

తస్య దేహాదికా శక్తిః కృశానోరేవ నాన్యథా।
దేహానాం హి ముఖం వహ్నినస్తస్మాన్నాతః పరం విదుః॥ ॥8॥

అపరే తు హ్యాపాం జ్యేష్ఠ్యం మేనిరే వేదవాదినః।
అద్భిః సంపత్యతే హ్యన్నం శుచిరద్భిః ప్రజాయతే॥ ॥9॥

అద్భిరేవ ధృతం సర్వమాపో వై మాతరః స్మృతాః
త్రైలోక్య జీవనం వారి వదన్తీతి పురావిదః॥ ॥10॥

ఉత్పన్న మమృతం హ్యద్భ్యస్తాభ్యశ్చౌషధిసంభవః।
అగ్నిర్జ్యేష్ఠ ఇతి ప్రాహురాపో జ్యైష్ఠతమాః పరే॥ ॥11॥

ఏవం మీమాంసమానాస్తే ఋషయో వేదవాదినః।
విరుద్ధవాదినో మా చ సమభ్యేత్యేదమబ్రువన్।। ॥12॥

ఋషయ ఊచుః :-
అగ్నేరపాం వద జ్యైష్ఠ్యం త్రైలోక్యస్య భవాన్‌ప్రభుః।। ॥13॥

తా॥ తపస్సును మిక్కిలి అభివృద్ధిని కలుగించునట్టిది. సమస్త అభీష్ఠములను కలుగింపజేయునట్టిది. పవిత్రమైనట్టిది, పితరులకు సంప్రీతి కలుగించునట్టిది తపస్తీర్థము (1). అట్టి తీర్థమునందు జరిగిన పాపము నశింపజేయునట్టి వృత్తాంతమును వినుము. ఒకసారి ఋషులలో పరస్పరము జలాగ్నుల గురించిన సంవాదము జరిగినది (2). కొంతమంది నీటిని మిక్కిలి శ్రేష్ఠమైనదిగాను, మరికొంతమంది అగ్నిని శ్రేష్ఠమైనదిగాను, మునులు అగ్నిజలముల గురించి వాదులాడుకొనిరి (3). అగ్ని లేక జీవనము ఎక్కడుండును? ఎందులకంటే అగ్ని జీవభూతుడు. అగ్ని ఆత్మస్వరూపుడు. హవ్యస్వరూపుడు. అగ్నిచేతనే సర్వము ఉత్పన్నమగుచున్నది (4). అగ్నిచేతనే లోకము ధరించబడుచున్నది. అగ్నియే జ్యోతిర్మయమైన జగత్తు. అందువలన అగ్నికంటే శ్రేష్ఠమైనది లేదు. అగ్ని మిక్కిలి పవిత్రమైన దేవత (5). అంతర్జ్యోతిగాను, పరంజ్యోతిగాను అట్టి అగ్నియే చెప్పబడినాడు. ఈ ముల్లోకములు అగ్నియొక్క స్థానము - అగ్ని లేకుండగ కించిత్తుకూడ లేదు (6). అగ్నికంటే భిన్నమైనట్టిది. ప్రాణులకు శ్రేష్ఠమును కలుగించునట్టిది ఏదీలేదు. ఏ ప్రకారముగానైతే స్త్రీ క్షేత్రమునందు పురుషుని ద్వారా అర్పించబడిన బీజమునకు దేహాదికమైనట్టిదో అట్టి అగ్ని యొక్క శక్తియేకాని మరొకటికాదు. దేవతలకు ముఖము అగ్నియే. కావున అట్టి అగ్నికంటే శ్రేష్ఠమైనది లేదనియే లేదు అని అన్నారు (78). జలమే శ్రేష్ఠమైనదిగా ఇతరులైన వేదవాదులు అన్నారు. నీటివలననే అన్నము ఉత్పత్తి జరుగుచున్నది. నీటిచేతనే సర్వము శుచిగా అగుచున్నది (9). నీటి చేతనే సంపూర్ణలోకము ధరించబడుచున్నది. నీరే తల్లిగా చెప్పబడుచున్నది. నీరే ముల్లోకములకు జీవనము అని పురావిదులు పలుకుదురు (10). నీటి నుండి అమృతము ఉద్భవించినది. అట్టి జలము నుండియే ఔషధులు కలిగినవి. అగ్నియే జ్యేష్ఠమైనది అని కొందరు మహర్షులు పలికినారు. నీరే శ్రేష్ఠతమములైనవి అని మరికొందరు అన్నారు. (11). ఇట్లు వివాదమానులైన వేదవాదులైన మహర్షులు విరుద్ధవాదులై నా దగ్గరకు వచ్చి ఇట్లన్నారు (12).

ఋషులు అన్నారు :- అగ్ని, నీటిలో శ్రేష్ఠమైనదాని గురించి చెప్పుము. తమరు ముల్లోకములకు ప్రభువుకదా!(13)

బ్రహ్మోవాచ :-
మూ॥ అహమప్యబ్రువం ప్రాప్తాన్ ఋషీన్ సర్వాన్ యుతవ్రతాన్।
ఉభౌ పూజ్యతమౌ లోకే ఉభాభ్యాం జాయతే జగత్।। ॥14॥

ఉభాభ్యాం జాయతే హవ్యం కవ్యం చామృతమేవ చ।
ఉభాభ్యాం జీవనం లోకే శరీరస్య చ ధారణమ్।। ॥15॥

నానయోశ్చ విశేషోఽస్తి తతో జ్యేష్ఠ్యం సమం మతమ్।
తతో మద్వచనా జ్జైష్ఠ్యముభయోర్నైవ కస్యచిత్।। ॥16॥

జ్యేష్ఠ్యమన్యతరస్యేతి మేనిరే ఋషిసత్తమాః।
నతప్తా మమ వాక్యేన జగ్ముర్వాయుం తపస్వినః।। ॥17॥

మునయ ఊచుః :-
కస్య జ్యేష్ఠం భవాన్ ప్రాణో వాయో సత్యం త్వయి స్థితమ్।। ॥18॥

బ్రహ్మోవాచ :-
మూ॥ వాయురాహనలో జ్యేష్ఠః సర్వమగ్నౌ ప్రతిష్ఠితమ్।
నేత్యుక్త్వాఽన్యోన్య మృషయో జగ్ముస్తేఽపి వసుంధరామ్।। ॥19॥

మునయ ఊచు :-
సత్యం భూమే వద జ్యైష్ఠ్యమాధారాఽసి చరాచరే।। ॥20॥

బ్రహ్మోవాచ :-
భూమిరప్యరా వినయాదాగతాంస్తానృషీనిదమ్।। ॥21॥

భూమిరువాచ :-
మమాప్యాధారభూతాఃస్యురాపో దేవ్యః సనాతనాః।
అద్భ్యస్తు జాయతే సర్వం జ్యైష్ఠమప్సు ప్రతిష్ఠితమ్।। ॥22॥

బ్రహ్మోవాచ :-
నేత్యుక్త్వాఽన్యోన్యమృషయో జగ్ముః క్షీరోదశాయినమ్।
తుష్టువుర్వివిధైః స్తోత్రైః శంఖచక్రగదాధరమ్।। ॥23॥

తా॥ బ్రహ్మదేవుడు అన్నాడు :- అట్లు నా దగ్గరకు వచ్చి పలికిన నియమ్రతులగు ఆ ఋషులందరిని గురించి నేనన్నాను "వారిరువురు లోకమునందు పూజ్యతములు. వారిరువురిచేతనే జగత్తు కలుగుచున్నది (14). ఇరువురి వలననే హవ్యకవ్యములు, అమృతము కూడ ఉత్పన్నములగుచున్నవి. ఇరువురివలననే లోకమునందు ప్రాణుల జీవనము, శరీరధారణ కలుగుచున్నది (15). వీరిరువురిలో విశేషము (ఏ ఒక్కరికీ) లేదు. జ్యేష్ఠత్వములో ఇరువురికి సమానము అందుకనే చెప్పబుచున్నది" అని. అందువలన నా వచనము ప్రకారము ఇరువురిలో ఏ ఒక్కరికి ప్రత్యేకించి జ్యేష్ఠత్వము లేదు (16). అప్పుడు ఋషి శ్రేష్ఠులు జ్యేష్ఠత్వము ఏ ఒక్కరిదో అని తలంచినారు. నా మాటతో ఆ తాపసీకులు సంతృప్తి చెందక అక్కడి నుండి వాయువు దగ్గరకు వెళ్లినారు (17). అక్కడ

మునులు అన్నారు :- ఓ వాయుదేవా! తమరు లోకమునకు ప్రాణము. అందువలన జ్యేష్ఠత్వము ఎవరిదో చెప్పవలసినది. తమరిలో సత్యము ప్రతిష్ఠించబడినది (18).

బ్రహ్మదేవుడు చెప్పుచున్నాడు :- అప్పుడు వాయువు "అగ్నియే జ్యేష్ఠుడు. అగ్నియందు సర్వము ప్రతిష్ఠించబడినది" అని అన్నాడు. కాని ఆ ఋషులు ఇదికాదు అని పరస్పరము వివాదించుతూ, భూమాత కడకు వెళ్లినారు(19).

మునులు అన్నారు :- ఓ భూదేవి! చరాచరాత్మకమైన ప్రాణికోటికట నీవు ఆధారభూతురాలవు. కావున నీవు సత్యమును తెలుపుము. జ్యేష్ఠత్వము ఎవరిది! అని (20).

బ్రహ్మ చెప్పినాడు :- అపుడు భూదేవి కూడ వినయముతో వచ్చిన ఋషులతో ఇట్లు అన్నది (21).

భూదేవి అన్నది :- "సనాతన దేవత యగు జలమే నాకు కూడ ఆధారభూతమైనట్టిది. నీటివలననే సర్వము ప్రాదుర్భవించుచున్నది. కనుక నీటియందే శ్రేష్ఠత్వము ప్రతిష్ఠించబడినది (22)" అని.

బ్రహ్మదేవుడు చెప్పినాడు :- అందులకు పరస్పరముగా ఆ మహర్షులు అంగీకరించనివారై పాలసముద్రమునందు శయనించిన శ్రీ మహావిష్ణువు కడకు వెళ్లినారు. శంఖచక్ర గదాధరుడైన ఆ భగవానుడిని వివిధములైన స్తోత్రములచేత ఇట్లు సంతోషపరిచినారు (23).

ఋషయ ఊచుః :-

మూ॥ యో వేద సర్వం భువనం భవిష్యద్
యజ్జాయమానం చ గుహానివిష్టమ్।
లోకత్రయం చిత్రవిచిత్రరూపం,
అన్తే సమస్తే చ యమావివేశ॥ ॥24॥
యదక్షరం శాశ్వతమప్రేయం,
యం వేదవేద్యమృషయో వదన్తి
యమాశ్రితాః స్వేప్సితమాప్నువన్తి,
తద్వస్తు సత్యం శరణం వ్రజామః॥ ॥25॥
[1]భూత మహాభూతజగత్ ప్రధానం,
న విందతే యోగినో విష్ణురూపమ్।
తద్భక్తుమే తే ఋషయోఽత్ర యాతాః
సత్యం వదస్వేహ జగన్నివాస! ॥26॥
త్వమన్తరాత్మాఽఖిలదేహభాజాం,
త్వమేవ సర్వం త్వయి సర్వమీశ !
తథాఽపి జానన్తి న కేఽపి కుత్రా
ప్రభో భవన్తం ప్రకృతిప్రభావాత్।
అన్తర్బహిః సర్వత్ ఏవ సన్తం
విశ్వాత్మనా సంపరివర్తమానమ్॥ ॥27॥

1) 1, 2 పాదములలో ఛందోభంగానికి కారణములు విచారణీయములు.

బ్రహ్మోవాచ :-
తతః ప్రాహ జగద్ధాత్రీ దైవీ వాగశరీరిణీ॥ ॥28॥

దైవీ వాగువాచ :-
ఉభావారాధ్య తపసా భక్త్యా చ నియమేన చ।
యస్య స్యాత్ప్రథమం సిద్ధిస్తద్భూతం జ్యేష్ఠముచ్యతే॥ ॥29॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా యయుః సర్వే ఋషయో లోకపూజితాః।
శ్రున్తాః ఖినాస్తరాత్మనః పరం వైరాగ్యమాశ్రితాః॥ ॥30॥

సర్వలోకైకజననీం భువనత్రయపావనీమ్।
గౌతమీమగమన్సర్వే తపస్తప్తుం యతవ్రతాః॥ ॥31॥

అబ్దైవతం తథాగ్నిం చ పూజనాయోద్యతాస్తదా।
అగ్నేశ్చ పూజకా యే చ అపాం వై పూజనే స్థితాః
తత్ర వాగబ్రవీద్దైవీ వేదమాతా సరస్వతి॥ ॥32॥

తా॥ ఋషులు అన్నారు :- ఎవరైతే సమస్త భువనములను గురించి, భవిష్యద్, వర్తమానముల గురించి మరియు రహస్యముగా నుంచబడిన విషయమును గురించి కూడ ఎరుగునో, ఎవరియందైతే చిత్రవిచిత్ర రూపమైన లోకత్రయము కూడ ప్రళయాన్తకాలమునందు ప్రవేశించుచుండునో (24), ఎవరైతే అక్షరుడో (నశించడో) శాశ్వతుడో, అప్రమేయుడో (అనుపమానమైవాడో) ఎవరిని గురించి మహర్షులు వేదవేద్యునిగా (వేదముల ద్వారానే తెలిసికొన యోగ్యమైనవానిగా) వర్ణింతురో, ఎవరిని ఆశ్రయించినవారై తమ అభీష్టములను పొందుతున్నారో, అట్టి సత్యమైన పరబ్రహ్మ అను వస్తువును మేము శరణమును పొందుచున్నాము (25). యోగులు ప్రాణులతోనూ పంచమహా భూతములతోనూ కూడిన ఈ జగత్తున ప్రధానుడైనట్టి శ్రీమన్మహావిష్ణువు యొక్క రూపమును తెలిసికొనలేకున్నారు. అట్టి విషయాన్ని (జిజ్ఞాసను) తెలుపుటకు ఈ ఋషులంతా ఇక్కడికి చేరుకొన్నారు. కావున ఓ జగన్నివాస! ఇట్టి సత్యమును మాకు తెలియజేయుము (26). ఓ ఈశ ! సమస్త ప్రాణులకు నీవే అన్తరాత్మవు. నీవే సర్వము. నీయందే సర్వమున్నది. విశ్వవ్యాపక రూపుడవగుటచేత లోపల బయట అంతటా కూడా ఉంటున్నటువంటివాడవైనప్పటికినీ ప్రకృతి ప్రభావమువలన ఎవరుకూడ, ఎక్కడైననూ నిన్ను గుర్తించలేకపోవుచున్నారు (27) అని ప్రార్థించిరి.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అప్పుడు జగత్సృష్టికర్త్రియైనై అశరీర దైవీవాక్కు ఇట్లన్నది (28).

దైవీవాక్కు అన్నది :- తపో, భక్తి నియమములతో అగ్ని జలముల గురించి ఆరాధించండి. ఎవరి సిద్ధి మొదట జరుగునో, అట్టి మహాభూతస్వరూపము శ్రేష్ఠమైనదిగా చెప్పబడును (29) అని.

బ్రహ్మదేవుడు :- వైరాగ్యులు, మనోవ్యథతో కూడుకొన్నవారు, మిక్కిలి అలసినట్టివారు అగు లోకపూజితులైన ఆ మహర్షులందరు 'సరే' అని అక్కడినుండి బయల్దేరారు (30). ఆ నియతవ్రతులు అందరు తపస్సు గావించుటకై అక్కడి నుండి సర్వలోకైకజనని, భువనత్రయ పావనియైన గోదావరీ సమీపమునకు చేరుకొన్నారు (31). జలదేవతా భక్తులు, అగ్నిదేవతా భక్తులు ఆయా దేవతాపూజయందు కూర్చున్నారు. అంతలో వేదమాతయైన వాగ్దేవతయగు సరస్వతి ఇట్లన్నది (32).

దైవీ వాగువాచ :-

మూ॥ అగ్నేరాపస్తథా యోనిరద్భిః శౌచమవాప్యతే।
అగేశ్చ పూజకా యే చ వినాఽద్భిః పూజనం కథమ్॥ ॥33॥

అప్సు జాతాసు సర్వత్ర కర్మన్యధికృతో భవేత్।
తావత్కర్మణ్యనర్హోఽయమశుచిర్మలినో నరః॥ ॥34॥

న మగ్నః శ్రద్ధయా యావదప్సు శీతాసు వేదవిత్।
తస్మాద పో వరిష్ఠా స్యుర్మాతృభూతా యతః స్మృతాః॥
తస్మాజ్జ్యేష్ఠ మపామేవ జనన్యోఽగ్నేర్విశేషతః॥ ॥35॥

బ్రహ్మోవాచ :-
ఏతద్వచః శుశ్రువస్తే ఋషయో వేదవాదినః।
నిశ్చయంచ తతశ్చక్రుర్భవేజ్జైష్ఠ్యమపామితి।। ॥36॥

యత్ర తీర్థ వృత్తమిదమృషి సత్రే చ నారద।
తపస్తీర్థం తు తత్రోక్తం సత్రతీర్థం తదుచ్యతే।। ॥37॥

అగ్నితీర్థం చ తత్రోక్తం తథా సారస్వతం విదుః।
తేషు స్నానం చ దానం చ సర్వకామప్రదం శుభమ్।। ॥38॥

చతుర్దశ శతాన్యత్ర తీర్థానాం పుణ్యదాయినామ్।
తేషు స్నానం చ దానం చ స్వర్గమోక్ష ప్రదాయకమ్।। ॥39॥

కృత్యసందేహ హరణమృషీణాం యత్ర భాషయా।
సరస్వత్య భవత్తత్ర గంగాయా సంగతా నదీ।
మహాత్మ్యం తస్య కో వక్తుం సంగమస్య క్షమో నరః।। ॥40॥

తా॥ వాగ్దేవత అన్నది :- అగ్నికి జలము జన్మస్థానమగుచున్నది. జలముచేతనే పవిత్రత్వము కలుగును. అగ్నిని అర్చించువారు జలము లేకనే పూజించుట ఎట్లు? (33). నీరు కలిగితేనే (స్నానాదులు ఆచరించుటద్వారా) కర్మలందు అధికారము పొందగలిగినవాడును కదా! ఎంతవరకైతే చల్లని నీటిలో వేదపడింతుడు శ్రద్ధతో నియమనిష్ఠతో నిమజ్జితుడు కాడో, మలినుడైన అశుచియైన అట్టి నరుడు అంతవరకు కర్మలందు అర్హుడు కాడు. అందువలన జలములు మాతృభూతములుగా శాస్త్రములు ఉపదేశించుచున్నందున నీరే శ్రేష్ఠములైనవి. విశేషముగా అగ్నికి జనని ఐనకారణమున జలమునకే శ్రేష్ఠత్వము కలుగుచున్నది (34, 35). అని పలికినది.

బ్రహ్మ చెప్పినాడు :- ఇట్టి మాటలను వినిన వేదవేత్తలగు మహర్షులు అప్పుడు జలమునకే శ్రేష్ఠత్వమున్నదని నిశ్చయము గావించిరి (36). ఓ నారద! ఈ వృత్తాంతము మహర్షులు యజ్ఞమును నిర్వహించిన ఏ తీర్థమునందైతే జరిగినదో అట్టి తీర్థము తపస్తీర్థము అనియు సత్ర తీర్థము అనియు చెప్పబడుచున్నది (37). అదేవిధముగా అగ్ని తీర్థము, సారస్వత తీర్థము అని కూడ అందురు. అట్టి తీర్థములందు గావించిన స్నానదానములు శుభకరములై, సర్వాభీష్టములను కలుగించుచున్నవి (38). పుణ్యములను కలుగించు తీర్థములు పదునాలుగువందలు ఇక్కడ కలవు. అట్టి వీటియందు స్నానము, దానము గావించిన స్వర్గ మోక్షములు ఇచ్చునవగును (39). ఏ తీర్థమునందైతే దేవీ ఉపదేశముద్వారా మహర్షుల సందేహము నివారించబడినదో, అక్కడ సరస్వతీనదీ రూపముగలదై గంగా (గౌతమీ) నదితో సంగమించుచున్నది. అట్టి సంగమస్థానము యొక్క మాహాత్మ్యము పలుకుటకు నరుడెవ్వడు సమర్థుడగును? (40) అని బ్రహ్మదేవుడు పలికినాడు.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
తపస్తీర్థాది చతుర్దశ శత తీర్థ వర్ణనం నామ షడ్వింశాధిక శతతమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే సప్త పంచాశత్తమోఽధ్యాయః।।

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందలి ఆదిబ్రాహ్మపురాణమునందు తీర్థమాహాత్మ్యమున కొరిడె విశ్వనాథశర్మచే
కావించబడిన ఆంధ్రానువాదమును 'తపస్తీర్థాది చతుర్దశ శతతీర్థవర్ణనము'

అను నూట ఇరువది ఆరవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున యాబది ఏడవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తవింశాధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే-ష్ట పంచా శత్తమోఽధ్యాయః

58. దేవతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవతీర్థమితిఖ్యాతం గంగాయా ఉత్తరే తటే
తస్య ప్రభావం వక్ష్యామి సర్వపాప ప్రణాశనమ్॥ ॥1॥

ఆర్ష్టిణ ఇతి ఖ్యాతో రాజా సర్వగుణాన్వితః।
తస్య భార్యా జయా నామ సాక్షాల్లక్ష్మీరివాపరా॥ ॥2॥

తస్య పుత్రో భరో నామ మతిమాన్పితృవత్సలః।
ధనుర్వేద చ వేదే చ నిష్ణాతో దక్ష ఏవ చ॥ ॥3॥

తస్య భార్యా రూపవతీ సుప్రభేత్యమి విశ్రుతా।
ఆర్ష్టిషేణస్తతో రాజా పుత్రే రాజ్యం నివేశ్య సః॥ ॥4॥

పురోధసా చ ముఖ్యేన దీక్షాం చక్రే నరేశ్వరః।
సరస్వత్యాస్తతస్తీరే హయమేధాయ యత్నవాన్॥ ॥5॥

ఋత్విగ్భిర్ ఋషిముఖ్యైశ్చ వేదశాస్త్రపరాయణైః।
దీక్షితం తం నృపశ్రేష్ఠం బ్రహ్మణాగ్ని సమీపతః॥ ॥6॥

మితుర్దానవరాట్ శూరః పాపబుద్ధిః ప్రతాపవాన్।
మఖం విధ్వస్య నృపతిం సభార్యం నపురోహితమ్॥ ॥7॥

ఆదాయ వేగాత్ స ప్రాగాద్రసాతలతలం మునే!
నీతే తస్మిన్ నృపవరే యజ్ఞే నష్టే తతోఽమరాః॥ ॥8॥

ఋత్విజశ్చ యయుః సర్వే స్వం స్వం స్థానం మఖాత్తతః।
పురోహితసుతో రాజ్ఞో దేవాపిరితి విశ్రుతః॥ ॥9॥

బాలస్తాం మాతరం దృష్ట్వా ఆత్మనః పితరం న చ।
దృష్ట్వా సవిస్మయో భూత్వా దుఃఖితోఽతీవ చాభవత్॥ ॥10॥

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- గంగానదీ ఉత్తరతటమునందు 'దేవతీర్థము' అనునది ప్రసిద్ధము. సమస్త పాపములను నశింపజేయు ఆ తీర్థ ప్రభావమును చెప్పెదను (1). సర్వగుణాన్వితుడగు 'ఆర్ష్టిషేణుడు' అను ప్రసిద్ధుడైన రాజు ఉండేవాడు. 'జయ' అను పేరుగల అతని భార్య సాక్షాత్తు మరొక లక్ష్మీదేవి వంటిది (2). ఆ రాజునకు బుద్ధిమంతుడునూ, పితృభక్తిగలవాడునూ ఐన 'భరుడు' అను పేరుగల పుత్రుడుండెను. అతడు వేదమునందునూ, ధనుర్వేదమునందునూ కూడా నిష్ణాతుడు, సమర్థుడుకూడ (3). అతనికి 'సుప్రభ' అని పిలువబడు రూపవతి యైన భార్య ఉండెడిది. పుత్రుడు సమర్థుడైనందువలన ఆర్ష్టిషేణుడు అట్టి పుత్రునియందు రాజ్యమును ఉంచి, ప్రధాన పురోహితుడితో యజ్ఞము గావించుటకు దీక్షను తీసుకొన్నాడు. పిమ్మట ఆ రాజు సరస్వతీ నదీ తీరమునందు అశ్వమేధ యాగము గావించుటకై సిద్ధపడినాడు (4, 5). వేదశాస్త్ర పరాయణులైన ప్రముఖ ఋత్విక్కు మహర్షులతో అగ్ని, బ్రాహ్మణుల సమీపమున దీక్ష వహించి ఉన్నట్టి సమయమున శూరుడు, ప్రతాపవంతుడునూ ఐన 'మిథువు' అను పాపబుద్ధిగల దానవరాజు యాగమును విధ్వంసము గావించి, భార్యా, పురోహితులతో పాటు ఆర్ష్టిషేణుడిని కూడా వేగముగా అక్కడినుండి రసాతలమునకు తీసుకొని వెళ్లినాడు. ఓ నారదా! అట్లు రాజుయొక్క యజ్ఞమును నష్టపరిచి, రాజును ఎత్తుకుపోగానే అక్కడినుండి దేవతలు, ఋత్విక్కులు అందరు కూడ తమ తమ స్థానమునకు వెళ్లినారు. ఆ రాజుయొక్క పురోహితుని పుత్రుడు 'దేవాపి' అను పేరుగలవాడుండెను (6-9). ఆ బాలుడు తండ్రిని చూడకపోవుటచేత విస్మితుడై తన తల్లిని చూసి మిక్కిలి దుఃఖితుడు ఐనాడు (10).

మూ॥ స మాతరంతు తు పప్రచ్ఛ పితా మే క్వ గతోఽమ్బికే!
పితృహీనో న జీవేయం మాతః సత్యం వదస్వ మే॥ ॥11॥

ధిక్ధిక్పితృవిహీనానాం జీవితం పాపకర్మణామ్।
న వక్షి యది మే మాతర్జలమగ్నిమథాఽఽవిశే॥ ॥12॥

పుత్రం ప్రోవాచ సా మాతా రాజ్ఞో భార్యా పురోధసః।
దానవేన తలం నీతో రాజ్ఞా సహ పితా తవ॥ ॥13॥

దేవాపిరువాచ :-
క్వ నీతః కేన వా నీతః కథం నీతః క్వ కర్మణి।
కేషు పశ్యత్సు కింస్థానం దానవస్య వదస్వ మే॥ ॥14॥

మాతోవాచ :-
దీక్షితం యజ్ఞసదసి సభార్యం సపురోధసమ్।
రాజానం తం మిథుర్దైత్యో నీతవాన్స రసాతలమ్॥
పశ్యత్సు దేవసంఘేషు వహ్నౌ బ్రాహ్మణ సంనిధౌ ॥15॥

బ్రహ్మోవాచ :-
తన్మాతృవచనం శ్రుత్వా దేవాపిః కృత్యమస్మరత్।
దేవాన్పశ్యేఽథవాగ్నిం వా ఋత్విజో వాఽసురాంస్తథా॥ ॥16॥

ఏతేష్వేవ పితాఽన్వేష్యో నాన్యత్రేతి మతిర్మమ।
ఇతి నిశ్చిత్య దేవాపిర్భరం ప్రాహ నృపాత్మజమ్।। ।।17।।

దేవాపిరువాచ :-
తపసా బ్రహ్మచర్యేణ వ్రతేన నియమేన చ।
ఆనేతవ్యా మయా సర్వే నీతా యే చ రసాతలమ్।। ।।18।।

జాతే పరాభవే ఘోరే యో న కుర్యాత్ప్రతిక్రియామ్।
నరాధమేన కిం తేన జీవితా వా మృతేన వా।। ।।19।।

త్వం ప్రశాధి మహీం కృత్స్నామార్ష్టిషేణిః పితా యథా।
మాతా మమ త్వయా పాల్యా రాజన్యావన్మమాఽఽగతిః।।
భవేచ్చ కృతకార్యస్య అనుజానీహి మాం భర।। ।।20।।

తా।। అట్టి దేవాపి తన తల్లిని అడిగాడు "ఓ అమ్మ! మా తండ్రి ఎక్కడికి వెళ్లాడు? తండ్రిలేనివాడనై నేను బ్రతుకలేను. కనుక ఓ తల్లి! నాకు నిజము తెలియజేయి (11). పాపకర్మలనాచరించేవారి జీవితము, పితృవిహీనుని జీవితము ఛీ ఛీ ఛీత్కారమైనవి. ఓ మాత! నీవు ఒకవేళ చెప్పకపోతే జలాగ్నులను నేను ప్రవేశిస్తాను (12). అప్పుడా తల్లియైన రాజపురోహితుని భార్య తన పుత్రునితో "మీ తండ్రిని రాజుతోపాటుగా దానవుడు అధలోకములకు తీసుకొని వెళ్లినాడు" (113) అని తెలిపినది.

అప్పుడది విని దేవాపి అన్నాడు :- "ఎక్కడికి తీసుకొనిపోబడినాడు? ఎవరిచేత తీసుకొనిపోయినాడు? ఏ పనియందు తీసుకొనిపోబడినాడు? జనులు ఎవరు చూస్తుండగా దానవుని ఏ స్థానమునకు తీసుకొని పోబడినాడో నాకు చెప్పు" (14) అని అన్నాడు.

అప్పుడు అతని తల్లి అన్నది :- యజ్ఞ సదస్సునయందు దీక్షితుడైన రాజును భార్యాపురోహితులతో పాటుగా మిథువు అను దైత్యుడు రసాతలమునకు తీసుకొని వెళ్లినాడు (15) అని అన్నది.

బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు :- అట్టి మాతృవచనములను విని దేవాపి తానాచరించవలసిన కర్తవ్యమును ఆలోచించినాడు. "దేవతలను చూతునా! లేక అగ్నినా లే ఋత్విక్కులనా లేక అసురులనా? వీరిలోనే తండ్రిని వెతుకవలెను కాని వేరొకచోట కాదని నా అభిప్రాయము" అని నిశ్చయించుకొని దేవాపి రాజకుమారుడైన భరుడితో అన్నాడు (16, 17).

దేవాపి అన్నాడు :- "రసాతలమునందున్న వారందరిని నేడు నా తపస్సు, బ్రహ్మచర్య, వ్రత, నియమములచేత తీసుకొనివత్తును (18). ఘోరమైన పరాభవము జరిగినప్పుడు ఎవడైతే ప్రతిక్రియను ఒనరించడో అట్టి నరాధముడు జీవించిన నేమి ప్రయోజనము? మరణించిన నేమి ప్రయోజనము? (19). మీ తండ్రి ఆర్ష్టిషేణుని వలె నీవుకూడ ఈ సమస్త భూతములను ఏలుము. ఓ రాజ! నేను తిరిగి వచ్చునంతవరకు నా తల్లిని నీవు పాలించవలెను. ఓ భర! కృతకార్యుడను కావలసియున్నది. కావున నన్ను వెళ్లుటకు అనుమతించుము (20)" అని అన్నాడు.

బ్రహ్మోవాచ :-
భరేణోక్తః స దేవాపిః సర్వం నిశ్చిత్య యత్నతః।। ।।21।।

భర ఉవాచ :-
సిద్ధిం కురు సుఖం యాహి మా చింతామాల్పికాం భజ।। ।।22।।

బ్రహ్మోవాచ :-
తతో దేవాపిరమరాజాంఘ్రిధ్యాన తత్పరః।
ఋత్విజోఽన్వేష్య యత్నేన నత్వా తాన్ఋత్విజః పృతక్।।
కృతాంజలిపుటో బాలో దేవాపిర్వాక్యమబ్రవీత్।। ।।23।।

దేవాపిరువాచ :-
భవద్భిశ్చ మఖో రక్ష్యో యజమానశ్చ దీక్షితః।
పురోధాశ్చ తథా రక్ష్యః పత్నీ యా దీక్షితస్య తు।। ।।24।।

భవత్సు తత్ర పశ్యత్సు యజ్ఞం విధ్వస్య దైత్యరాట్ (ఋత్విజః।
రాజాదయస్తేన నీతాస్తన్న యుక్తతమం భవేత్।। ।।25।।

అథాప్యేతదహం మన్యే భవన్తస్తాన రోగిణః।
దాతు మర్హన్తి తాన్ (వై) సర్వానన్యథా శాపమర్హథ।। ।।26।।

ఋత్విజ ఊచుః :-
మఖేఽగ్నిః ప్రథమం పూజ్యో హ్యగ్నిరేవాత్ర దైవతమ్।
తస్మాద్వయం న జానీమో హ్యగ్నీనాం పరిచారికాః।। ।।27।।

స ఏవ దాతా భోక్తా చ హర్తా కర్తా చ హవ్యవాట్।। ।।28।।

బ్రహ్మోవాచ :-
ఋత్విజః పృష్ఠతః కృత్వా దేవాపిర్జాతవేదసమ్।
పూజయిత్వా యథాన్యాయమగ్నయే తన్న్యవేదయత్।। ।।29।।

అగ్నిరువాచ :-
యథర్త్విజస్తథా చాహం దేవానాం పరిచారకః।
హవ్యం వహామి దేవానాం భక్తారో రక్షకాశ్చ తే।। ।।30।।

తా।। బ్రహ్మదేవుడు చెప్పుతూ ఉండెను :- అది విని, అంతా నిశ్చయించుకొని భరుడు దేవాపితో అన్నాడు (21).

భరుడు అన్నాడు :- సిద్ధిని పొందు, సుఖముగా వెళ్లు. ఏమాత్రమైననూ చింతను పొందకు (22).

బ్రహ్మ చెప్పినాడు :- అటుతరువాత దేవాపి దేవేంద్రుని పాదములందు ధ్యానతత్పరుడై ప్రయత్నముతో ఋత్విక్కులను అన్వేషించి, అట్టి ఋత్విక్కులకు విడివిడిగా నమస్కరించి, దోసలి జోడించి, బాలుడైన ఆ దేవాపి ఇట్లన్నాడు(23).

దేవాపి అన్నాడు :- దీక్షితుడైన యజమానిని, యజ్ఞమును కూడ పురోహితుడుని, దీక్షితుని (యజమాని) యొక్క ధర్మపత్నిని వీరందరిని మీరు రక్షించవలెను (24). ఓ ఋత్విజులారా! మీరందరు చూస్తూ ఉండగా యజ్ఞమును విధ్వంసము గావించి దైత్యరాజు రాజాదులందరిని తీసుకొని వెళ్లినాడు. అది యుక్తముకాదు (25). అయినప్పటికి

నేను అనుకొంటున్నాను. ఏమంటే స్వస్థులైన మీరందరు కూడ అట్టి రాజాదులకు ఇవ్వవలసినది (ఇప్పించవలసినది) లేదా నేనిచ్చు శాపమును పొందతగుదురు (26) అని అన్నాడు. అప్పుడు...

ఋత్విక్కులు అన్నారు :- "యజ్ఞమునందు అగ్నియే ప్రథమముగా పూజింపతగినవాడు. అగ్నియు అట్టి యజ్ఞమునందు దేవత. అందువలన మాకేమీ తెలియదు. మేము అగ్నికి పరిచారకులము మాత్రమే. (27). ఆ అగ్నిహోత్రుడే దాత, భోక్త, హర్త, కర్త, హవ్యవాహకుడు కూడ ఆయనే! (28)" అని అన్నాడు.

బ్రహ్మ తెలియజేస్తున్నాడు :- అప్పుడు ఋత్విక్కులను వెంటబెట్టుకొని దేవాపి అగ్నిని యథావిధిగా పూజించి, విషయమును నివేదించినాడు (29) అప్పుడు..

అగ్ని అన్నాడు :- "ఋత్విజులవలె నేను కూడ అట్లే దేవతలపట్ల పరిచారకుడను. నేను కేవలము దేవతల హవ్యమును వహించేవాడను మాత్రమే! అట్టి యజ్ఞరక్షకులు. హవ్యభోక్తలు కూడ దేవతలే! (30) అని అన్నాడు.

దేవాపి రువాచ :-

మూ॥ దేవానాహూయ యగ్నేన హవిర్భాగాన్‌పృథక్‌పృథక్‌।
దాస్యే॒హమేష దోషో మే తస్మాద్యాహి సురాన్‌ప్రతి॥ ॥31॥

బ్రహ్మోవాచ :-
దేవాపిః స సురాన్ ప్రాప్య్య నత్వాతేభ్యః పృథక్ పృతక్।
ఋత్విగ్వాక్యం చాగ్నివాక్యం శాపం చాపి న్యవేదయత్॥ ॥32॥

దేవా ఊచుః :-
ఆహూతా వైదికైర్మంత్రైర్ ఋత్విగ్భిశ్చ యథాక్రమమ్।
భోక్ష్యామహే హవిర్భాగాన్న స్వతంత్రా చాపి ద్విజోత్తమ!॥ ॥33॥

తస్మాద్వేదానుగా నిత్యం వ్యయం వేదన చోదితాః।
పరతంత్రాస్తతో విప్ర వేదేభ్యస్తన్నివేదయ॥ ॥34॥

బ్రహ్మోవాచ :-
సా(?) దేవాపిః శుచిర్భూత్వా వేదానాహూయ యత్నతః।
ధ్యానేన తపసా యుక్తో వేదాశ్చాపి పురో-భవన్॥ ॥34॥

వేదానువాచ దేవాపిర్నమస్య తు పునః పునః।
ఋత్విగ్వాక్యం చాగ్నివాక్యం దేవవాక్యం న్యవేదయత్॥ ॥36॥

వేదా ఊచుః :-
పరతంత్రా వయం తాత! ఈశ్వరస్య వశానుగాః।
అశేషజగదాధారో నిరాధారో నిరంజనః॥ ॥37॥

సర్వశక్త్యైకసదనం నిధానం సర్వసంపదామ్।
స తు కర్తా మహేదేవః సంహర్తా స మహేశ్వరంః॥ ॥38॥

వయం శబ్దమయా బ్రహ్మన్‌వదామో విద్య ఏవ చ।
అస్మాకమేతత్‌కృత్యం స్యాద్వదావామో యత్తు పృచ్ఛసి॥ ॥39॥

కేన నీతాస్తస్య నామ తత్పురం తద్బలం తథా।
భక్షితాః కిన్తు నో నష్టా ఏతజ్జానీమహే వయమ్॥ ॥40॥

యథా చ తవ సామర్థ్యం యమారాధ్య చ యత్ర చ।
స్వాదిత్యేతచ్చ జానీమో యథా ప్రాప్స్యసి తత్పురః॥ ॥41॥

తా॥ అది విని [3]దేవాపి అన్నాడు :- "నేను దేవతలను ప్రయత్నపూర్వకముగా ఆహ్వానించి, వారికి విడివిడిగా హవిర్భాగములనిత్తును. ఇది నా దోషము. కావున దేవతలవద్దకు వెళ్లుము (31)" అన్నాడు.

బ్రహ్మదేవుడన్నాడు :- దేవాపి తరువాత దేవతల దగ్గరకు వెళ్లి, వారికి విడివిడిగా నమస్కరించి, వారికి ఋత్విగ్వాక్యమును, అగ్ని వాక్యమును, శాపవృత్తాంతములను నివేదించినాడు (32).

అప్పుడు దేవతలన్నారు :- "ఓ ద్విజోత్తమ! మేము వైదిక మంత్రముల ద్వారా, ఋక్కులచేత యథాక్రమముగా పిలువబడినవారమై, హవిర్భాగములను భుజిస్తున్నాము. కాని మేము స్వతంత్రులము కాము (33). అందువలన మేము వేదములను నిత్యము అనుసరించువారము, వేదముచేతనే ప్రేరేపించబడువారము. మేము పరతంత్రులమే అందువలన ఓ బ్రాహ్మణ! వేదములకు నివేదించు (34)" అని అన్నారు.

మరల బ్రహ్మ చెప్పుతున్నాడు :- అప్పుడా దేవాపి శుచియై, తపోధ్యానాది ప్రయత్నములతో వేదములనాహ్వానించగా వేదముల అతని ఎదుట ప్రత్యక్షములైనవి (35). దేవాపి ఆ వేదములకు అనేక మారులు నమస్కరించి, వాటికి ఋత్విక్కు, అగ్ని, దేవతలు పలికిన వాక్కులను నివేదించినాడు (36). అదివిని...

వేదములు అన్నవి :- "నాయన! ఈశ్వరుని వశములో నుండి మేము అస్వతంత్రులము. ఆ భగవంతుడు మహేశ్వరుడు, అశేష జగత్తునకు ఆధారభూతుడు, నిరాధారుడు, నిరంజనుడు (37). సర్వశక్తులకు నిలయుడు, సర్వసంపత్తులకు స్థానభూతుడు. ఆ మహాదేవుడే కర్త, సంహర్త (38). ఓ విప్ర! మేము శబ్దమయులము, సర్వము తెలిసినవారమే! నీవేది అడుగుదువో అట్టి దానిని చెప్పగలము. ఇంతవరకే మేము చేయుదుము (39). మీ తండ్రిని ఎవరు తీసుకొని వెళ్లిరో, అట్టివానిపేరు, వాని పురము, వాని బలము. అదేవిధముగా వారు భక్షించబడినారా? లేక సురక్షితముగా నుండిరా? అను విషయములను మేమెరుగుదుము (40). అదేవిధముగా నీ సామర్థ్యము ఏవిధముగా నున్నదో, ఎవరిని ఎక్కడ ఆరాధించిన నెరవేరునో, ఆ పురమును ఎట్లు పొందగలవో అను విషయములను మేమెరుగుదుము (41)" అని పలికినవి.

బ్రహ్మోవాచ :-
ఏతచ్ఛ్రుత్వాఽవదద్వేదాన్ విచార్యహ్వాది సుచిరం హ్వాది॥ ॥42॥

[3]*31వ శ్లోకమునందు అగ్నిహోత్రుని వాక్యముగానే ప్రతీతమగుచున్నది. 'దేవాపిరువాచ' అనునది ఇచ్చట పొసగుట లేదు.*

దేవాపిరువాచ :-
వేదా వదన్త్యేతదేవ సర్వమేవ యథార్థతః।
సర్వాన్ ప్రాప్స్యే తలం నీతానలం తేభ్యో నమోఽస్తు వః॥ ॥43॥

వేదా ఊచుః :-
గౌతమీం గచ్ఛ దేవాపే! తత్ర స్తుహి మహేశ్వరమ్।
సుప్రసన్నస్తవాభీష్టం దాస్యత్యేవ కృపాకరః॥ ॥44॥

భవేద్దేవః శివః ప్రీతః స్తుతః సత్యం మహామతే!
ఆర్ష్టిషేణశ్చ నృపతిస్తస్య జాయా జయా సతీ॥ ॥45॥

పితా తవాప్యుపమన్యుస్తలే తిష్ఠన్యరోగిణః।
వరదానాన్మహేశస్య మిథుం హత్వా చ రాక్షసమ్॥
యశః ప్రాప్స్యసి ధర్మం చ ఏతచ్ఛక్యం న చైతరమ్॥ ॥46॥

బ్రహ్మోవాచ :-
తద్వేదవచనాద్ బాలో దేవాపిర్గౌతమీం గతః।
స్నాత్వా కృతక్షణో విప్రస్తుష్టావ చ మహేశ్వరమ్॥ ॥47॥

దేవాపిరువాచ :-
బాలోఽహం దేవదేవేశ గురూణాం త్వం గురుర్మమ।
న మే శక్తి స్త్వత్స్తవనే తుభ్యం శంభో నమోఽస్తు తే॥ ॥48॥

న త్వాం జానన్తి నిగమా న దేవా మునయో న చ।
న బ్రహ్మా నాపి వైకుంఠో యోఽసి సోఽసి నమోఽస్తు తే॥ ॥49॥

యోఽనాథా యే చ కృపణా యే చ దరిద్రాశ్చ రోగిణః।
పాపాత్మనో యే చ లోకే తాంస్త్వం పాసి మహేశ్వర॥ ॥50॥

తపసా నియమైర్మన్త్రైః పూజితాస్త్రిదివౌకసః।
త్వయా దత్తం ఫలం తేభ్యో దాస్యన్తి జగతాం పతే!॥ ॥51॥

యాచితారశ్చ దాతార స్తేభ్యో యద్యన్మనీషితమ్।
భవతీతి న చిత్రం స్యాత్త్వం విపర్యయకారకః॥ ॥52॥

యో-జ్ఞానినో యే చ పాపా యే మగ్నా నరకార్ణవే।
శివేతి వచనాన్నాథ తాన్ పాసి త్వం జగద్గురో॥ ॥53॥

తా॥ బ్రహ్మ చెప్పుతున్నాడు :- అది విని, తనలో తాను బాగుగా విచారించుకొని, దేవాపి అటుతరువాత వేదములతో అన్నాడు (42).

దేవాపి అన్నాడు :- "ఓ వేదములారా! మానుండి మాతండ్రి మొదలైన వారిని తీసుకుపోబడిన రసాతలమును ఎట్లు చేరగలనో, అట్టి సర్వమును యథార్థముగా తెలపండి. వారికంటే నాకు అధికము అవసరములేదు. మీకు నమస్కారము" (43) అని అన్నాడు. అప్పుడు

వేదములు అన్నవి :- ఓ దేవాపి! నీవు గౌతమీనది సమీపమునకు వెళ్లు. అక్కడ మహేశ్వరుడిని స్తుతించు.

ప్రసన్నుడైన ఆ కృపానిధి నీ అభీష్టమును నెరవేర్చగలడు (44). స్తుతించబడినవాడై పరమేశ్వరుడు సంప్రీతుడగును. ఇది సత్యం ఓ మహామతి! ఆర్ష్టిషేణు మహారాజు, ఆతని ప్రియమైన భార్య జయ, మీ తండ్రి ఉపమన్యువు అందరు కూడా రసాతలమునందు సుఖముగా నున్నారు. మహేశ్వరుని వరదానమువలన నీవు మిథువు అను రాక్షసుడిని సంహరించి, కీర్తిని, ధర్మమును కూడా పొందుదువు. ఇది ఇతరులకు సాధ్యముకాదు (45, 46) అని అన్నవి.

బ్రహ్మ అన్నాడు :- అట్టి వేదముల మాటలవలన బాలుడైన దేవాపి గౌతమీ నదికి వెళ్లినాడు. స్నానము గావించి, ఉత్సవము గావించి, ఆ బ్రాహ్మణుడు మహేశ్వరుడిని ఇట్లు స్తుతించినాడు (47).

దేవాపి అన్నాడు :- "ఓ దేవదేవేశ ! నేను బాలుడను. నీవు నా గురువులకు గురువువు. నిన్ను స్తుతించు శక్తి నాకు లేదు. ఓ శంభో! నీకు నమస్కారము (48). నీ గురించి వేదములుగాని, దేవతలుకాని, మునులుకాని, బ్రహ్మకాని, విష్ణువుగాని తెలిసికొనలేకపోవుచున్నారు. నీవు ఎట్టివాడవో, అట్టిస్వరూపుడవే నీవు. అట్టి నీకు నమస్సు (49). అనాథలు, కృపణులు, దరిద్రులు, రోగులు, పాపాత్ములు ఎవరైతే లోకమునందున్నారో ఓ మహేశ్వర! అట్టివారిని నీవు కాపాడుచున్నావు (50). ఓ జగత్పతి! తపస్సుతో నియమములతో మంత్రములతో దేవతలు పూజింపబడినవారై, నీవు వారికిచ్చిన ఫలములను, ఆ దేవతలు తమ భక్తులకు ఇచ్చుచున్నారు (51). నీవద్ద యాచకులైన దేవతలు భక్తులకు వారివారి మనోభీష్టములనిచ్చు దాతలగుచున్నారు. ఇది ఆశ్చర్యకరమైనది కాదు. ఎందుకంటే ఇట్లు విపర్యయము గావించువాడు నీవే (52). ఓ జగద్గురు! ఎవరైతే అజ్ఞానులో, ఎవరైతే పాపులో, ఎవరైతే నరకార్ణవములో నిమగ్నులైయున్నారో అట్టి వారిని "శివ" అను వాక్యము పలుకుటచేతనే నీవు కాపాడుచున్నావు (53)" అని స్తుతించినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవంతు స్తువతస్తస్య పురః ప్రాహ త్రిలోచనః॥ ॥54॥

శివ ఉవాచ :-

వరం బ్రూహ్యథ దేవాపే! అలం దైన్యేన బాలక!॥ ॥55॥

దేవాపి రువాచ :-

రాజానం రాజపత్నిం చ పితరం చ గురుం మమ।
ప్రాప్తుమిచ్ఛే జగన్నాథ! నిధనం చ రిపోర్మమ॥ ॥56॥

బ్రహ్మోవాచ :-

దేవాపివచనం శ్రుత్వా తథేత్యాహోఖిలేశ్వరః,
దేవాపేః సర్వమభవదాజ్ఞయా శంకరస్య తత్॥ ॥57॥

పునరప్యాహ తం (ఆహూయ స్వగణం) శంభుర్దేవాపికరుణాకరః।
నందినం ప్రేషయామాస శంభుః (తతః) శూలేన నారద!॥ ॥58॥

రసాతలే మిథుం నందీ హత్వా చాసురపుంగవాన్।
తత్పుత్రాదీన్‌సమానీయ తస్మై తాన్‌స న్యవేదయత్॥ ॥59॥

హయమేధశ్చ తత్రాఽఽసీదార్ష్టిషేణస్య ధీమతః।
అగ్నిశ్చ ఋత్విజో దేవా వేదాశ్చ ఋషయోఽబ్రువన్॥ ॥60॥

అగ్న్యాదయ ఊచుః :-
యత్ర సాక్షాదభూచ్ఛంభుర్దేవాపే! భక్తవత్సలః।
దేవదేవో జగన్నాథో దేవతీర్థమభూచ్చ తత్।। ॥61॥

సర్వపాపక్షయకరం సర్వసిద్ధిప్రదం నృణామ్।
పుణ్యదం తీర్థమేతత్ స్యాత్తవ కీర్తిశ్చ శాశ్వతీ।। ॥62॥

బ్రహ్మోవాచ :-
అశ్వమేధే నివృత్తే తు సురాస్తేభ్యో వరాన్దదుః।
స్నాత్వా కృతార్థా గంగాయాం తతస్తే దివమాక్రమన్।। ॥63॥

తతః ప్రభృతి తత్రాఽఽసంస్తీర్థాని దశ పంచ చ।
సహస్రాణి శతాన్యష్టావుభయోరపి తీరయోః।।
తేషు స్నానం చ దానం చ హ్యతీవ ఫలదం విదుః।। ॥64॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- ఇట్లు స్తుతించినట్టి ఆ దేవాపి ఎదుట ప్రత్యక్షమై త్రినేత్రుడు ఇట్లన్నాడు (54).

శివుడన్నాడు :- "బాలక! దేవాపి! దైన్యము చెందకు. వరము కోరుకొనుము (55)" అని అన్నాడు. అది విని

దేవాపి అన్నాడు :- "ఓ జగన్నాథ! రాజును, రాజపత్నిని, గురువుకూడ ఐన మా తండ్రిని, చేరుకోవాలనుకుంటున్నాను. అదేవిధముగా నా శత్రువైన మిథుదైత్యుని నాశనమును కూడ కోరుకుంటున్నాను" అన్నాడు (56).

బ్రహ్మ చెప్తున్నాడు :- అట్టి దేవాపి వాక్కులను అఖిలేశ్వరుడు 'తథా-స్తు' అని అనుగ్రహించినాడు. దేవాపికి కూడ మహేశ్వరుని అనుజ్ఞ వలన సర్వము (కోరినది) సిద్ధించినది (57). దేవాపిని అనుగ్రహించిన ఆ పరమేశ్వరుడు ఇంకనూ తన గణమును, నందిని కూడా పిలిచి, విషయము చెప్పి శూలముతో నందిని అక్కడికి పంపించినాడు (58). నంది రసాతలమునందు మిథువును, రాక్షసేంద్రుల నితరులను కూడ సంహరించి, దేవాపి యొక్క పిత్రాదులను తీసుకొనివచ్చి, వారిని దేవాపికి అప్పగించినాడు (59). బుద్ధిశాలియగు ఆర్ష్టిషేనుడు అశ్వమేథయాగమును అక్కడనే (గౌతమీ తీరమునందు) గావించినాడు. అటుతరువాత అగ్నిహోత్రుడు ఋత్విజులు, దేవతలు, వేదములు మహర్షులు అందరూ అన్నారు (60).

అగ్నిహోత్రాదులు అన్నారు :- ఓ దేవాపి! భక్తవత్సలుడు దేవదేవుడు, జగన్నాథుడు ఐన పరమేశ్వరుడు ఎక్కడైతే సాక్షాత్కరించినాడో, అట్టి ఈ స్థానము దేవతీర్థమగును (61). నరుల సర్వపాపములను నశింపజేయునట్టిదిగానూ, సమస్త సిద్ధులను ప్రసాదించునట్టిదిగాను పుణ్యమును కలుగించునట్టిదిగాను ఈ తీర్థమగును నీకు కూడా శాశ్వతమైన కీర్తి కలుగును (62).

బ్రహ్మ అన్నాడు :- అశ్వమేథము నివృత్తి ఐన పితప దేవతలు వారికి వరములను ఇచ్చి అటుతరువాత వారు గంగయందు స్నానము గావించి, స్వర్గమునకు వెళ్లిరి (63). అప్పటి నుండి అక్కడ రెండు తీరములందు కూడ పదిహేనువేల ఒక వంద ఎనిమిది తీర్థములు వెలసినవి. వాటియందు గావించిన స్నానము, దానము కూడ మిక్కిలి ఫలితములనిచ్చునవిగా చెప్పుదురు (64).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఆర్ష్టిషేణాద్యష్టోత్తర శతాధిక పంచదశ సహస్ర తీర్థ వర్ణనం నామ సప్తవింశాధిక శతతమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యేఽష్ట పంచాశత్తమోఽధ్యాయః।।

ఇట్టిది శ్రీ బ్రహ్మమహాపురాణము ఐన ఆదిబ్రాహ్మపురాణమునందలి తీర్థమాహాత్మ్యమునకొరిడె విశ్వనాథశర్మకృత
ఆంధ్రానువాదమున ఆర్ష్టిషేణాది అష్టోత్తర శతాధిక పంచాదశ సహస్ర *(15, 108)* తీర్థముల వర్ణను
అను నూట ఇరువది ఏడవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున యాబది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టావింశాధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకోన షష్ఠితమోఽధ్యాయః

59. తపోవనాది తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ తపోవనమితి ఖ్యాతం నందినీసంగమం తథా।
సిద్ధేశ్వరం తత్ర తీర్థం గౌతమ్యా దక్షిణే తటే।। ॥1॥

శార్దూలం చేతి విఖ్యాతం తేషాం వృత్తమిదం శృణు।
యస్యాఽకర్ణన మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే।। ॥2॥

అగ్నిర్హోతా పురా త్వాసీద దేవానాం హవ్యవాహనః।
భార్యాం ప్రాప్తో దక్షసుతాం స్వాహానామ్నీం సురూపిణీమ్।। ॥3॥

సాఽనపత్యా పురా చాఽసీత్పుత్రార్థం తప ఆవిశత్।
తపశ్చరన్తీం విపులం తోషయన్తీం హుతాశనమ్।।
స భర్తా హుతభుక్ప్రాహా భార్యాం స్వాహామనిందితామ్।। ॥4॥

అగ్నిరువాచ :-

మూ॥ అపత్యాని భవిష్యన్తి మా తపః కురు శోభనే।। ॥5॥

బ్రహ్మోవాచ :-
ఏతచ్ఛ్రుత్వా భర్తృవాక్యం నివృత్తా తపసోఽభవత్।
స్త్రీణామభీష్టదం నాన్యద్భర్తృవాక్యం వినా క్వచిత్।। ॥6॥

తతః కతిపయే కాలే తారకాద్భయ ఆగతే।
అనుత్వన్నే కార్తికేయే చిరకాల రహోగతే।। ॥7॥

మహేశ్వరే భవాన్యాం చ త్రస్తా దేవాః సమాగతాః।
దేవానం కార్యసిద్ధ్యర్థమగ్నిం ప్రోచుర్దివౌకసః।। ॥8॥

దేవా ఊచుః :-
దేవ! గచ్ఛ మహాభాగ శంభుం త్రైలోక్యపూజితమ్।
తారకాద్భయముత్పన్నం శంభవే త్వం నివేదయ।। ॥9॥

తా॥ బ్రహ్మ (చెప్పుతున్నాడు) అన్నాడు :- గోదావరీ దక్షిణ తటమునందు నందినీ సంగమస్థానమైన తపోవనముగా ప్రసిద్ధినొందిన సిద్ధేశ్వర తీర్థము, మరియు విఖ్యాతినొందిన శార్దూల తీర్థము. ఇట్టివాటి యొక్క ఈ వృత్తాంతమును వినుము. ఈ వృత్తాన్తమును వినుటచేతనే సమస్త పాపముల నుండి విముక్తుడగును (1, 2). ప్రాచీనకాలమునందు దేవతల హవ్యమును వహించునట్టి అగ్ని హోతగా ఉంటూండేవాడు. ఆయన మంచి రూపలావణ్యవతియగు దక్షుని కూతురైన 'స్వాహ'యను నామెను భార్యగా పొందినాడు (3). మొదట ఆమె సంతానం పొందలేనిదై తపస్సునాచరించినది. హుతాశనుని సంతోషపరచుచున్నదై మిక్కిలి తపస్సు నాచరించునట్టి ఆమెను చూసి భర్తయైన అగ్నిదేవుడు అభినందనీయురాలైన తన భార్య స్వాహాదేవితో ఇట్లన్నాడు.

అగ్ని అన్నాడు :- ఓ సుందరీ! పుత్రులు కలుగగలరు. ఇక నీవు తనస్సునాచరించకు (5)

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అట్టి భర్త మాటలను వినిన ఆమె తపస్సు నుండి నివృత్తురాలైనది. భర్తృవాక్యమును కాక మరొకటి స్త్రీలకు అభీష్టకరముండదుకదా! (6). అటుతరువాత కొంతకాలానికి తారకుని వలన భయము ప్రాప్తించినది. పార్వతీపరమేశ్వరులు ఏకాంతమున గడుపుతూ చాలాకాలము గడిచినప్పటికినీ, ఇంకను కుమారస్వామి జన్మించకున్నందున భీతినొందిన దేవతలు అగ్ని వద్దకు వచ్చి దేవతల కార్యసిద్ధి కొఱకు అగ్నితో అన్నారు (7, 8).

దేవతలు అన్నారు :- ఓ మహాభాగ! దేవ! తారకుని వలన లోకభీతి కలిగినది. కావున నీవు త్రైలోక్యపూజితుడైన మహేశ్వరుని వద్దకు వెళ్లి ఆయనకు తారక భయమును గురించి నివేదించుము (9). అని అన్నారు.

అగ్నిరువాచ :-
న గంతవ్యం తత్ర దేశే దంపత్యోః స్థితయో రహః।
సామాన్యమాత్రతో న్యాయః కిం పునః శూలపాణిని।। ॥10॥

ఏకాన్తస్థితయోః స్వైరం జల్పతోర్యః సరాగయోః।
దంపత్యో శృణుయాద్వాక్యం నిరయాత్తస్య నాద్భుతిః।। ॥11॥

స స్వామ్యఖిలలోకానాం మహాకాలస్త్రిశూలవాన్।
నిరీక్షణీయః కేన స్వాద్ భవన్యా రహసి స్థితః।। ॥12॥

దేవా ఊచుః :-
మహాభయే చానుగతే న్యాయః కోఽన్వత్ర వర్ణ్యతే

తారకాద్భయ ఆపన్నే గచ్ఛ త్వం తారకో భవాన్। ॥13॥

మహాభయాబ్ధౌ సాధూనాం యత్ పరార్థాయ జీవనమ్।
రూపేణాన్యేన వా గచ్ఛ వాచం వద యథా తథా। ॥14॥

విశ్రావ్య దేవవచనం శంభుమాగచ్ఛ సత్వరః।
తతో దాస్యామహో పూజాముభయోర్లోకయోః కవే। ॥15॥

బ్రహ్మోవాచ :-
శుకో భూత్వా జగామాఽఽశు దేవవాక్యాద్ధుతాశనః।
యత్రాఽఽ సీజ్జగతాం నాథో రమమాణస్తదోమయా। ॥16॥

స భీతవదథ ప్రాయాచ్ఛుకో భూత్వా తదాఽనలః
నాశకద్ద్వార దేశే తు ప్రవేష్టుం హవ్యవాహనః। ॥17॥

తతో గవాక్షదేశే తు తస్థౌ ధున్వన్ముధోముఖః।
తం దృష్ట్వా ప్రహసఞ్ఛంభురుమాం ప్రాహ రహోగతః। ॥18॥

శంభురువాచ :-
పశ్య దేవి! శుకం ప్రాప్తం దేవవాక్యాద్ధుతాశనమ్। ॥19॥

తా॥ అగ్ని అన్నాడు :- "దంపతులు ఏకాంతమున నున్న సమయమున అట్టి ఏకాంతప్రదేశమునకు వెళ్ళకూడదు. సామాన్యులైన దంపతుల విషయముననే ఇట్టి న్యాయము కాగా ఇక త్రిశూలపాణి విషయమును చెప్పవలసినదేమున్నది? (10). ఏకాంతములో నుండి అనురాగవంతులై స్వేచ్ఛగా సల్లాపములు గావించుచున్నట్టి దంపతుల మాటలను వినినచో అట్టివానికి నరకమునుండి ఉద్ధరణ ముండదు (11). త్రిశూలధారియగు ఆ మహాకాలుడు సమస్త లోకములకు ప్రభువు. భవానీతో పాటు రహస్యమునందుండగా ఆ శివుని ఎవరు వీక్షించగలరు?" అని అన్నాడు (12).

దేవతలన్నారు :- "మహాభయము ప్రాప్తించుచుండగా ఏ న్యాయము అనుసరించబడుతున్నది. తారకునివలన భయము సంప్రాప్తించగా మహాభయ సముద్రమునందు నీవే తారకుడవు (రక్షకుడవు). కనుక నీవు వెళ్లు (13). సాధువుల జీవనము పరార్థమునకే కదా! వేరే రూపంతోనైనా వెళ్లు. ఉన్నది ఉన్నట్లుగా విషయమును తెలుపు (14). దేవతల వచనములను పరమేశ్వరునికి వివరించి తొందరగా తిరిగిరమ్ము. అప్పుడు ఓ కవి! నీకు (భూస్వర్గ) లోకములో రెండిటియందుకూడ నీకు పూజను ఒసంగగలము (15).

బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఎక్కడైతే శివుడు ఉమాదేవితో రమించుచున్నాడో అక్కడికి దేవతల మాటలననుసరించి ఆ అగ్ని శుక (ఎలుక) రూపమును ధరించి వేగముగా వెళ్లినాడు (16). అగ్ని భయపడుచూ శుకరూపుడై అక్కడికి చేరుకొన్నాడు. కాని ద్వార దేశములోనికి మాత్రము ప్రవేశించలేకపోయినాడు (17). అందువలన గవాక్ష ప్రదేశమునందు భయపడుతూ తలవంచి నిలిచినాడు. అట్టి అగ్నిని చూసి మహేశ్వరుడు నవ్వుచున్నవాడై పార్వతీదేవితో ఏకాంతమునున్నవాడయ్యే ఇట్లన్నాడు (18).

శివుడన్నాడు :- దేవతల వాక్యముల ప్రకారమున శుకరూపమును ధరించి వచ్చిన ఈ హుతాశనుడిని చూడు(19)".

బ్రహ్మోవాచ :-

మూ॥ లజ్జితా చావదద్దేవమలం దేవేతి పార్వతీ।
పునశ్చరన్తం దేవేశో హ్యగ్నిం తం ద్విజరూపిణమ్॥ ॥20॥

ఆహూయ బహుశశ్చాపి జ్ఞాతోఽస్యగ్నేఽత్ర మా వద।
విదారయస్వ స్వముఖం గృహాణేదం నయస్వ తత్। ॥21॥

ఇత్యుక్త్వా తస్య చాఽఽస్యేఽగ్నే రేతః స ప్రాక్షిపద్బహు।
రేతోగర్భస్తదా చాగ్నిర్గన్తుం నైవ చ శక్తవాన్॥ ॥22॥

సురనద్యాస్తతస్తీరం శ్రాన్తోఽగ్నిరుపతస్థివాన్।
కృత్తికాసు చ తద్రేతః ప్రక్షేపాత్కార్తికోఽభవత్॥ ॥23॥

అవశిష్టం చ యత్కించిదగ్నేర్దేహే చ శాంభవమ్।
తదేవ రేతో వహ్నిస్తు స్వభార్యాయాం ద్విధాఽక్షిపత్॥ ॥24॥

స్వాహాయాం ప్రియభూతాయాం పుత్రార్థిన్యాం విశేషతః।
పురా సాఽఽశ్వసితా తేన సంతతిస్తే భవిష్యతి॥ ॥25॥

తద్వహ్నినాఽథ సంస్మృత్య తక్షిప్తం శాంభవం మహః।
తదగ్నే రేతసస్తస్యాం జజ్ఞే మిథునముత్తమమ్॥ ॥26॥

సువర్ణశ్చ సువర్ణా చ రూపేణాప్రతిమం భువి।
అగ్నేః ప్రీతికరం నిత్యం లోకానాం ప్రీతివర్ధనమ్॥ ॥27॥

అగ్నిః ప్రిత్యా సువర్ణాం తాం ప్రాదాద్ధర్మాయ ధీమతే।
సవర్ణస్యాథ పుత్రస్య సంకల్పామకరోత్ ప్రియామ్॥
ఏవంపుత్రస్య పుత్ర్యాశ్చ వివాహమకరోత్కవిః॥ ॥28॥

అన్యోన్య రేతో వ్యతిషఙ్గ దోషా,
దగ్నేరపత్య ముభయం తథైవ।
పుత్రః సువర్ణో బహురూపరూపీ,
రూపాణి కృత్వా సురసత్తమానామ్॥ ॥29॥
ఇంద్రస్య వాయోర్ధనదస్య భార్యా,
జలేశ్వర స్యాపి మునీశ్వరాణామ్।
భార్యాస్తు గచ్ఛన్త్యనిశం సువర్ణో,
యస్యాః ప్రియం యచ్చ వపుః స కృత్వా॥ ॥30॥
యాతి క్వచిచ్చాప కవే స్తనూజ, -
స్తద్భర్తృరూపం చ పతివ్రతాసు।
కృత్వాఽనిశం తాభిరుదార భావః,

కుర్వన్ కృతార్థం మదనం స రేమే। ॥31॥

తా॥ బ్రహ్మ చెపుతున్నాడు :- అప్పుడు సిగ్గుపడిన పార్వతీదేవి నాథునితో 'ఓ స్వామి ఇక (ఈ సురతక్రీతను) చాలించుము' అన్నది. పిమ్మట పరమేశ్వరుడు తన ఎదుట శుకరూపమున తిరుగుచున్న అగ్నిని పిలిచి, "అగ్ని!' అన్ని విషయములు తెలిసినవి. ఈ విషయము చెప్పవద్దు. నీ ముఖమును తెరిచి ఈ రేతస్సును గ్రహించి, తీసుకొని వెళ్లు" (20, 21). అని పలికి ఆ అగ్ని ముఖమున రేతస్సును అధికముగా పడవేసినాడు. ఆ రేతస్సు గర్భమునందు కలవాడై అగ్ని వెళ్లలేకపోయినాడు (22). దేవనదియైన గంగానదీ తీరమునకు శ్రాన్తుడై చేరి ఆ రేతస్సును కృత్తికలందు ఉంచినాడు. అందువలన జనించిన బాలుడు కార్తికేయుడైనాడు (23). అది పోగా మిగిలినట్టి శివ తేజస్సు మరికొద్ది భాగము అగ్ని గర్భమందున్నట్టిది ఏదైతే ఉన్నదో అట్టిదానిని అగ్ని రెండు భాగాలుగా చేసి పుత్రార్థిని యగు తన ప్రియ భార్యయైన స్వాహాకు 'నీకు సంతానము ఈ శివతేజస్సు వలన కలుగగలదు' అని ముందుగా ఒప్పించి, తన భార్యయొక్క గర్భమునందు ఉంచినాడు (24, 25). అట్లు విషయము చెప్పి మహనీయుడగు శివతేజస్సు అగ్నిచేత ఆమెయందు ఉంచబడినది కాగా అట్టిది ఉత్తమమైన కవల పిల్లలుగా జనింపచేసినది (26). భూలోకముననే రూపముచేత సాటిలేని సువర్ణుడు అను బాలుడుగా సువర్ణ అను బాలికగా ఆ తేజస్సు జనించినదై, అగ్నికినీ, లోకములకును కూడ నిత్యము ఆనందదాయకమైనదై అయ్యెను (27). సంతోషముతో అగ్ని ఆ సువర్ణను ప్రజ్ఞావంతుడైన ధర్మునకు ఇచ్చెను. అదేవిధముగా పుత్రుడైన సువర్ణునకు అతని మనోహరియగు సంకల్ప అను కన్యతో వివాహము గావించెను. ఈ ప్రకారముగ తన పుత్రికాపుత్రులకు అగ్ని వివాహము గావించినాడు (28). ఇతరుల వీర్యసంమ్మిశ్రదోషమువలన జనించిన ఆ అగ్నియొక్క సంతానము ఇరువురు కూడ అదేవిధమైన (ఇతర సంపర్కాభీష్టులైన) వారుగా నుండిరి. పుత్రుడైన సువర్ణుడు ఇతరుల రూపమువంటి రూపమును ధరించుచున్నవాడై, దేవతాశ్రేష్టులైన ఇంద్ర, వాయు, కుబేర, వరుణుల భార్యలతోనూ, మునీశ్వరుల భార్యతోనూ, ఏ స్త్రీకి ప్రియమైనది ఏ రూపమో అట్టి దానిని ధరించుచూ నిరంతరము వారితో సుఖించుచున్నాడు (29, 30). కొన్నిచోట్ల పతివ్రతా స్త్రీల విషయమున వారి భర్త రూపమును పొంది ఆ అగ్నిపుత్రుడు వారితో స్వేచ్ఛగా మదనక్రీడను గావించెడివాడు (31).

మూ॥ కృత్వా గతా క్వాపి చైవం సువర్ణా,
ధర్మస్య భార్యాఽపి సువర్ణనామ్నీ।
స్వాహాసుతా స్వైరిణీ సా బభూవ,
యస్యాపి యస్యాపి మనోగతా యా॥ ॥32॥
భార్యస్వరూపా సైవ భూత్వా సువర్ణా,
రేమే పతీన్ మానుషానాసురాంశ్చ।
దేవానృషీన్ పితృరూపాంస్తథాఽన్యాన్
రూపౌదార్య స్థైర్య గాంభీర్యయుక్తాన్॥ ॥33॥
యాఽభిప్రేతా యస్య దేవస్య భార్యా,
తద్రూపా సా రమతే తేన సార్ధమ్।
నానాభేదైః కరణైశ్చాప్యనేకై -

రాకర్షన్తీ తన్మనః కామసిద్ధిమ్। ॥34॥

ఏవం సువర్ణస్య నిరీక్ష్య చేష్టా, -
మగ్నేః సూనోః పుత్రికాయాస్తథాఽగ్నేః।
సర్వే చ శేపుః కుపితాస్తదాగ్నేః,
పుత్రం చ పుత్రిం చ సురాసురాస్తే। ॥35॥

సురాసురా ఊచుః :-
కృతం యదేతద్ వ్యభిచార రూపం
యచ్ఛద్మనా వర్తనం పాపరూపమ్।
తస్మాత్ సుతస్తే వ్యభిచారవాంశ్చ
సర్వత్ర గామీ జాయతాం హవ్యవాహ। ॥36॥
తథా సువర్ణాఽపి న చైకనిష్ఠా,
భూయాదగ్నే! నైకతృప్తా బహూంశ్చ।
నానాజాతీన్నింది తాన్ దేహభాజో,
భజిత్రీ స్యాదేష దోషశ్చ పుత్ర్యాః। ॥37॥

బ్రహ్మోవాచ :-
ఇత్యేతచ్ఛాపవచనం శ్రుత్వాఽగ్నిరతిభీతవత్।
మమాభ్యేత్య తదోవాచ నిష్కృతిం వద పుత్రయోః। ॥38॥

తదాఽహమబ్రవం వహ్నే! గౌతమీం గచ్ఛ శంకరమ్।
స్తుత్వా తత్ర మహాబాహో! నివేదయ జగత్పతే!। ॥39॥

మహేశ్వరేణ వీర్యేణ తవ దేహస్థితేన చ।
ఏవంవిధం త్వపత్యం తే జాతం వహ్నే! తతో భవాన్। ॥40॥

నివేదయస్య (తు) దేవాయ దేవానాం శాపమీదృశమ్।
స్వాపత్యరక్షణాయాసౌ శంభుః శ్రీయః కరిష్యతి। ॥41॥

స్తుహి దేవం చ దేవీం చ భక్త్యా ప్రేతో భవేచ్ఛివః।
తతస్త్వపత్యవిషయే ప్రియాన్‌కామానవాప్స్యసి। ॥42॥

తతో మద్వచనాదగ్నిర్గంగాం గత్వా మహేశ్వరమ్।
తష్టావ నియతో వాక్యైః స్తుతిభిర్వేదసంమితైః। ॥43॥

తా॥ ధర్మని యొక్క భార్య ఐన సువర్ణ అను పేరుగల ఆ స్వాహా కూతురు (సువర్ణని వలె) ఎక్కడికి వెళ్లినప్పటికీ ఇదేవిధముగా గావించుచూ స్వైరిణిగా అయ్యెను. ఎవరెవరికి మనస్సులో ఎట్టి రూపము ఇష్టమో అట్టి వారి భార్యా స్వరూపమును పొంది, మనుష్య, రాక్షస, దేవ, ఋషి, పితృవర్గములను, అదేవిధముగా మంచి రూప, ఔదార్య, స్థైర్య గాంభీర్యాదులుగల ఇతరులను కూడ చేరి అనేకవిధములైన హావభావాది చేష్టలతో వారి మనస్సునందు

కామభావాలను కలుగింపజేయుచున్నదై వారిని ఆకర్షించుచూ వారితో రమించుచుండినది (32-34). ఇట్టి సువర్ణుని చేష్టలను అగ్నియొక్క కూతురైన సువర్ణ చేష్టలను చూసి సురాసురులందరు కూడ మిక్కిలి క్రోధితులై ఆ అగ్నియొక్క పుత్రీ, పుత్రులను ఇరువురిని కూడ ఇట్లు శపించినారు (35).

సురాసురులు అన్నారు :- ఓ హవ్యవాహన! ఏదైతే కపట రూపముతో కూడి వ్యభిచారరూపమైన పాపపు ఆచరణ చేయబడినదో, అందువలన నీ పుత్రుడు వ్యభిచారుడై సర్వత్రగామి యగుగాక! (36). అదేవిధముగా సువర్ణకూడ ఒకే భర్తయందు నిష్మరాలు కానట్టిదిగాను ఒకరితో తృప్తినొందనిదిగాను అగుగాక! నిందితులైన అనేక జాతీయులైన శరీరధారులను భజిస్తూ ఉండుగాక! నీ కూతురునకు ఇట్టి దోషము కలుగుగాక! అని శపించినారు (37).

బ్రహ్మ చెప్పుతూండెను :- ఇట్టి శాపవచనమును విని అగ్ని మిక్కిలి భీతుడైనాడు. నన్ను సమీపించి, నాతో 'నా పుత్రికా పుత్రులకు నిష్కృతిని చెప్పు'మన్నాడు (38). అప్పుడు నేను 'ఓ వహ్ని! గౌతమీనది వద్దకు వెళ్లు. అక్కడ అక్కడ శివుడిని స్తుతించి ఓ మహాబాహు! జగత్పతి అక్కడ నీవు మహేశ్వరునకు 'నీ దేహమందున్నట్టి మహేశ్వర వీర్యము చేత ఇట్టి సంతానము కలిగినదని' ఇట్టి దేవతల శాపమును కూడ నివేదించుము. తన సంతాన రక్షణ కొఱకు శివుడు శ్రేయస్సును కలుగించగలడు (39-41). శివుడిని, దేవిని కూడ భక్తితో స్తుతించు. శివుడు సంప్రీతుడగును. అందువలన నీ సంతాన విషయములో ప్రియమైన ఆశయములను పొందగలవు (42) అని తెలిపినాడు. అట్టి నా వచనమువలన అగ్ని గంగకు వెళ్లి నియతుడై మహేశ్వరుడిని వేదసమ్మతములైన స్తుతి వాక్కులతో స్తుతించినాడు (43).

అగ్నిరువాచ :-
విశ్వస్య జగతో ధాతా విశ్వమూర్తిర్నిరంజనః।
ఆదికర్తా స్వయంభూశ్చ తం నమామి జగత్పతిమ్॥ ॥44॥

యోఽగ్నిర్భూత్వా సంహరతి స్రష్టా వై జలరూపతః।
సూర్యరూపేణ యః పాతి తం నమామి చ త్ర్యంబకమ్॥ ॥45॥

బ్రహ్మోవాచ :-
తతః ప్రసన్నో భగవాననంతః శంభురవ్యయః।
వరేణ చ్ఛందాయామస పావకం సురపూజితమ్॥ ॥46॥

సవినీతః శివం ప్రాహ తవ వీర్యం మయి స్థితమ్।
తేన జాతః సుతో రమ్యః సువర్ణో లోకవిశ్రుతః॥ ॥47॥

తథా సువర్ణా పుత్రీ చ తస్మాదేవ జగత్ప్రభో।
అన్యోన్యవీర్యసంగాచ్చ తద్దోషాదుభయం త్విదమ్॥ ॥48॥

వ్యభిచారాత్సదోషం చ అపత్యమభవచ్ఛివ!
శాపం దదుః సురాః సర్వే తయోః శాన్తిం కురు ప్రభో॥ ॥49॥

తదగ్నివచనాచ్ఛంభు ప్రోవాచేదం శుభోదయమ్॥ ॥50॥

శంభురువాచ :-
మద్వీర్యాదభవత్త్వత్తః సువర్ణో భూరివిక్రమః।
సమగ్రా బుద్ధయః సర్వాః సువర్ణేఽస్మిన్ సమాహితాః॥ ॥51॥

భవిష్యన్తి న సందేహో వహ్నే!శృణు వచో మమ।
త్రయాణామపి లోకానాం పావనః స భవిష్యతి॥ ॥52॥

ఏ ఏవ చామృతం లోకే స ఏవ సురవల్లభః।
స ఏవ భుక్తిముక్తీ చ స ఏవ మఖదక్షిణా॥ ॥53॥

స ఏవ రూపం సర్వస్య గురూణామప్యసౌ గురుః।
వీర్యం శ్రేష్ఠతమం విద్యాద్వీర్యం మత్తో యదుత్తమమ్॥ ॥54॥

విశేషతస్త్వయి క్షిప్తం తస్య కా స్యాద్విచారణా।
హీనం తేన వినా సర్వం సంపూర్ణాస్తేన సంపదః॥ ॥55॥

జీవన్తోఽపి మృతాః సర్వే సువర్ణేన వినా నరః।
నిర్గుణోఽపి ధనీ మాన్యః సుగుణోఽప్యధనో నహి॥ ॥56॥

తస్మాన్నాతః పరం కించిత్సువర్ణాద్ధి భవిష్యతి।
తథా చైషా సువర్ణాఽపి స్యాదుత్కృష్టాఽపి చంచలా॥ ॥57॥

అనయా వీక్షితం సర్వం న్యూనం పూర్ణం భవిష్యతి।
తపసా జపహోమైశ్చ యేయం ప్రాప్యా జగత్త్రయే॥ ॥58॥

తస్యాః ప్రభావం ప్రాశస్త్యమగ్నే కించిచ్చ కీర్త్యతే।
సర్వత్ర యా తు సంతిష్ఠేదాయాతు విచరిష్యతి॥ ॥59॥

సువర్ణా కమలా సాక్షాత్పవిత్రా చ భవిష్యతి।
అద్య ప్రభృత్యాత్మజయోస్తథా స్వైరం విచేష్టతోః॥ ॥60॥

తథాఽపి చైతయోః పుణ్యం న భూతం న భవిష్యతి॥ ॥61॥

తా॥ అగ్నిదేవుడు అన్నాడు :- "సమస్త జగత్తు యొక్క సృష్టికర్త, జగత్స్వరూపుడు, నిరంజనుడు, ఆదికర్త, స్వయంభువునూ ఐన అట్టి జగత్పతికి నమస్కరించుచున్నాను (44). ఎవడైతే అగ్నిరూపుడై ఈ జగత్తును ఉపసంహరించుచున్నాడో ఎవడైతే జలరూపుడై ఈ జగత్తును సృజించుచున్నాడో, సూర్యరూపముతో ఎవడైతే కాపాడుచున్నాడో, అట్టి త్ర్యంబకునకు నమస్కరించుచున్నాను (45)" అని స్తుతించినాడు.

బ్రహ్మ అన్నాడు :- అట్లు అగ్ని స్తుతించిన పిదప అనంతుడు, అనశ్వరుడు ఐన శివభగవానుడు ప్రసన్నుడై, దేవవంద్యుడైన అగ్నిని వరప్రసాదముతో అనుగ్రహించినాడు (46). వినయముతో కూడుకొన్నవాడై అగ్ని పరమేశ్వరునితో

అన్నాడు - ఓ జగత్ప్రభు! నీ తేజస్సు నాలో ఉంచబడినది. అట్టిదానిచేత లోకప్రసిద్ధుడగు సువర్ణుడు అను సుందరుడైన సుతుడు జన్మించినాడు (47). అదేవిధముగా అట్టి తేజస్సు నుండే 'సువర్ణ' అను పుత్రిక కూడా కల్గినది. పరస్పర వీర్యసాంగత్య దోషమువలన పుత్రికాపుత్రరూపమైన సంతానము వ్యభిచార దోషముతో కూడుకొన్నదైనది. దేవతలందరు వారిరువురికి శాపము నిచ్చిరి. కావున ఓ ప్రభు! వారిరువురికి శాపము నుండి శమింపజేయుము (48). అట్టి అగ్ని వచనానంతరం శివుడు శుభాభివృద్ధియైన వాక్కులనిట్లు పలికినాడు (50).

శివుడన్నాడు :- నా తేజస్సు వలన సురవిక్రముడగు సువర్ణుడు నీనుండి జన్మించినాడు. సమగ్రములైన బుద్ధులు అన్నియు సువర్ణుని యందు నిస్సందేహముగ చేరగలవు. ఓ అగ్ని! నామాట విను. ముల్లోకములలో కూడ పవిత్రుడైనవాడు కాగలడు (51, 52). అతడే ఈ లోకమున అమృతుడు. అతడే సురవల్లభుడు. అతడే భక్తి ముక్తి, అతడే యజ్ఞదక్షిణ (53) అతడే సర్వమునకు రూపము. గురువులకే అతడు గురువు. వీర్యము శ్రేష్ఠతమమైనదిగా తెలిసికొనవలసినది. అందునా నా నుండి కలిగినది ఏదైతో ఉందో అది ఉత్తమమైనది (54) అట్టిది విశేషముగా నీయందుంచబడిన దానిని గురించి విచారణ ఏమున్నది? సువర్ణము లేకున్న సర్వము హీనమైనట్టిదే! అట్టిదానిచేత సంపదలు సంపూర్ణమైనట్టివగును (55). జీవించియున్నవారైనప్పటికినీ నరులు సువర్ణము లేకున్న అందరు మృతులుగానే అగుదురు. నిర్గుణుడైనప్పటికినీ ధనవంతుడైనచో గౌరవించబడును. సుగుణుడైననూ ధనవంతుడు కాకున్నచో గౌరవించబడలేడు (56). అందువలన అట్టి సువర్ణునికంటే శ్రేష్ఠమైనది ఏదీ ఉండదు. అదేవిధముగా ఈ సువర్ణ కూడ ఉత్కృష్టరాలు ఐనప్పటికినీ చంచలురాలు (57). ఈమెచేత చూడబడినట్టిదంతయునూ అసంపూర్తియైనప్పటికినీ సంపూర్ణత్వమును పొందును. ముల్లోకములందు ఈ సువర్ణ తపోజపహోమాదులచేత చేరునట్టిది (58). ఓ అగ్ని! ఈమెయొక్క ప్రాభవము, ప్రాశస్త్యము కొంత వర్ణింతును. ఈమె సర్వత్ర ఉండగలదు. అన్నిచోట్లకు చేరుకోగలదు. అన్నిచోట్ల సంచరించగలదు (59). ఈ సువర్ణ సాక్షాత్తు లక్ష్మీదేవి. పవిత్రమైనట్టిదిగా కాగలదు. ఈ రోజు నుండి స్థైరముగా సంచరించే ఈ బిడ్డలయొక్క పుణ్యం ఇంతవరకు (ఎవరికి) లేదు. ఇక ఉండదు (60, 61) అని పలికినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్త్వా తతః శంభుః సాక్షాత్తత్రాభవచ్ఛివః
లింగరూపేణ సర్వేషాం లోకానాం హితకామ్యయాఃఽ॥ ॥62॥

వరాన్ ప్రాప్య సుతాభ్యాం వ అగ్నిస్తుష్టోఽభవత్తతః।
స్వభర్త్రా చ సువర్ణా సా ధర్మేణాగ్నిసుతా ముదా॥ ॥63॥

వర్తయామాసి పుత్రోఽపి వహ్నేః సంకల్పయా ముదా।
ఏతస్మిన్నంతరే స్వర్ణామగ్నేర్దుహితరం మునే! ॥64॥

పరిభూయ చ దర్మం తం శార్దూలో దానవేశ్వరః।
అహరద్భాగ్యసౌభాగ్యవిలాసవసతిం ఛలాత్॥ ॥65॥

నీతా రసాతలం తేన సువర్ణా లోకవిశ్రుతా।
జామాతాఽగ్నే స ధర్మశ్చ అగ్నిశ్చైవ స హవ్యవాట్॥ ॥66॥

విష్ణవే లోకనాథాయ స్తుత్వా చైవ పునః పునఃఽ

కార్యవిజ్ఞాపనం చోభౌ చక్రతుః ప్రభవిష్ణవే। ॥67॥

తతశ్చక్రేణ చిచ్ఛేద శార్దూలస్య శిరో హరిః।
సాఽఽనీతా విష్ణునా దేవీ సువర్ణా లోకసుందరీ। ॥68॥

మహేశ్వరసుతా చైవ అగ్నిశ్చైవ తథా ప్రియా।
మహేశ్వరాయ తాం విష్ణుర్దర్శయామాస నారద! ॥69॥

ప్రేతోఽభవన్మహేశోఽపి స్వస్వజే తాం పునః పునః।
చక్రం ప్రక్షాలితం యత్ర శారూలచ్ఛేది దీప్తిమత్। ॥70॥

చక్రతీర్థం తు విఖ్యాతం శార్దూలం చేతి తద్విదుః।
యత్రనీతా సువర్ణా సా విష్ణునా శంకరాన్తికమ్। ॥71॥

తత్తీర్థం శంకరం జ్ఞేయం వైష్ణవం సిద్ధమేవ తు।
యత్రానందమనుప్రాప్తో హ్యగ్నిర్ధర్మశ్చ శాశ్వతః। ॥72॥

ఆనందాశ్రూణి న్యపతన్‌యత్రాగ్నేర్మునిసత్తమ।
ఆనందేతి నదీ జాతా తథా వై నందినీతి చ। ॥73॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- ఇట్లు పలికిన మహేశ్వరుడు అటు పిమ్మట సమస్త లోకముల హితమును గోరినవాడై మంగళకరుడై లింగరూపముతో సాక్షాత్కరించినాడు (62). అగ్ని కూడ వరములను పొందినవాడై తన బిడ్డలతో పాటు సంతోషించినాడు. అగ్ని పుత్రిక ఐన సువర్ణ కూడ తన భర్తయైన ధర్ముడితో పాటు ఆనందముగా నుండినది (63). అగ్ని పుత్రుడైన సువర్ణుడు కూడ తన భార్య సంకల్పతో పాటు సంతోషముతో నుండినాడు. ఓ ముని! ఇంతలో ధర్ముడిని జయించి, దానవరాజైన శార్దూలుడు అనువాడు భాగ్యసౌభాగ్యవిలాసవతియైన అగ్ని కూతురును కపటముతో అపహరించినాడు (64, 65). లోకవిశ్రుతురాలైన సువర్ణను ఆ రాక్షసుడు రసాతలమునకు తీసుకొని వెళ్లినాడు. అప్పుడు అగ్ని, అగ్ని అల్లుడైన ధర్ముడు జగన్నాథుడైన విష్ణుమూర్తిని అనేకమారులు స్తుతించి సర్వసమర్థుడైన ఆ భగవంతునకు తమకు జరిగిన బాధాకరమగు విషయమును ఆ ఇరువురు విన్నవించుకొన్నారు (66, 67). అది విని శ్రీహరి ఆ శార్దూలుని శిరస్సును తన చక్రాయుధముతో ఛేదించినాడు. లోకసుందరియైన ఆ సువర్ణాదేవిని ఆ భగవంతుడు తీసుకొనివచ్చినాడు (68). మహేశ్వరుని కూతురూన్ను, అగ్నికి కూడా ప్రియమైన కూతురు ఐన ఆ సువర్ణను శ్రీహరి మహేశ్వరునకు చూపించినాడు (69). మహేశుడు మిక్కిలి సంతోషించినాడు. ఆమెను తన ఛాతియందు మరల మరల హత్తుకున్నాడు. శార్దూలాసురుని శిరస్సును ఛేదించిన దీప్యమానమగు సుదర్శన చక్రము ఎక్కడైతే కడుగబడినదో (70), అది చక్రతీర్థముగా ప్రసిద్ధినొందినది. శార్దూల తీర్థముగా కూడ దానిని అందురు. ఎక్కడికైతే సువర్ణను విష్ణువు శంకరుని సమీపమునకు తీసుకొని వెళ్లినాడో (71) ఆ తీర్థము శంకర తీర్థముగా తెలియజేయబడినది. వైష్ణవ తీర్థముగాను, సిద్ధ తీర్థముగా కూడ చెప్పబడుచున్నది. ఎక్కడైతే అగ్ని, ధర్ముడు కూడ మిక్కిలి ఆనందమును అనుభవించినారో, ఎక్కడైతే అగ్ని యొక్క ఆనందాశ్రువులు రాలినవో ఓ మునిసత్తమ! అట్టిది ఆనందమను నదిగా మారినది. నందిని అను పేరు కూడా కలదైనది (72, 73).

మూ॥ తస్యాశ్చ సంగమః పుణ్యో గంగాయాం తత్ర వై శివః।
తత్రైవై సంగమే సాక్షాత్ సువర్ణాఽద్యాపి సంస్థితా॥

దాక్షాయణీ సైవ శివా ఆగ్నేయీ చేతి విశ్రుతా।
అంబికా జగదాధారా శివా కాత్యాయనీశ్వరీ॥ ॥75॥

భక్తాభీష్టప్రదా నిత్యమలంకృత్యోభయం తటమ్।
తపస్తేపే యత్ర చాగ్నిస్తత్తీర్థం తు తపోవనమ్॥ ॥76॥

ఏవమాదీని తీర్థాని తీరయోరుభయోర్మునే!
తేషు స్నానం చ దానం చ సర్వకామప్రదం శుభమ్॥ ॥77॥

ఉత్తరే చైవ పారే చ సహస్రాణి చతుర్దశ।
దక్షిణే చ తథా పారే సహస్రాణ్యథ షోడశ॥ ॥78॥

తత్ర తత్ర చ తీర్థాని సాభిజ్ఞానాని సన్తి వై।
నామాని చ పృథక్ సన్తి సంక్షేపాత్ తన్మయోచ్యతే॥ ॥79॥

ఏతాని యశ్చ శృణుయాద్యశ్చ వా పఠతి స్మరేత్।
సర్వేషు తత్ర కామ్యేషు పరిపూర్ణో భవేన్నరః॥ ॥80॥

ఏతద్వృత్తం తు యో జ్ఞాత్వా తత్ర స్నానాదికం చరేత్।
లక్ష్మీవాఞ్జాయతే నిత్యం ధర్మవాంశ్చ విశేషతః॥ ॥81॥

అబ్జకాత్ పశ్చిమే తీర్థం తచ్ఛార్ధూలముదాహృతమ్।
వారణస్యాదితీర్థేభ్యః సర్వేభ్యో హ్యధికం భవేత్॥ ॥82॥

తత్ర స్నాత్వా పితౄన్దేవాన్వందతే తర్పయత్యపి।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే॥ ॥83॥

తపోవనాచ్చ శార్దూలాన్మధ్యే తీర్థాన్యశేషతః।
తస్యైకైకస్య మాహాత్మ్యం న కేనాప్యత్ర వర్ణ్యతే॥ ॥84॥

తా॥ గంగా (గోదావరి) నదిలో ఆ నందినీ నదియొక్క సంగమము పవిత్రమైనది. అక్కడ శివుడు ఉంటున్నాడు. ఆ సంగమ స్థానమునందు ఇప్పటికినీ సాక్షాత్తు సువర్ణాదేవి కూడ నిలిచియున్నది (74). ఆమెయే దాక్షాయణిగా, శివ, ఆగ్నేయా, అంబిక, జగదాధార, కాత్యాయని, ఈశ్వరి, మంగళప్రద అను పేర్లతో ప్రసిద్ధినొందినది (75). ఆమె రెండు తీరములందు నిత్యము అలంకరించుచున్నదై భక్తుల అభీష్టములను నెరవేర్చుచున్నది. అగ్ని ఎక్కడైతే తపస్సు గావించినాడో, అట్టి తీర్థము తపోవనముగా చెప్పబడుచున్నది (76). ఓ మహర్షి! ఇట్లు మొదలైన అనేక తీర్థము రెండు తీరములందున్నవి. వీటియందు గావించిన స్నానము, దానము కూడ శుభకరములై, సమస్త మనో-భీష్టములను నెరవేర్చగలవు (77). ఉత్తర తటమునందు పద్నాలుగు వేల తీర్థములు, దక్షిణ తటమునందు కూడా పదహారు వేల తీర్థములున్నవి (78). ఆయా స్థలములందు ఉన్నటువంటి ఈ తీర్థములు స్మరింపతగినట్టివి. వీటన్నింటి పేరు వేరువేరుగా నున్నవి. కేవలము సంక్షేపముగా నేను వీటిని చెప్పినాను

(79). వీటిని గురించి ఏ నరుడైతే వినునో, ఏ నరుడైతే పఠించునో, స్మరించునో అట్టి నరుడు సమస్త అభీష్టములందు పరిపూర్ణుడగును **(80).** ఈ వృత్తమును ఎవడైతే తెలిసికొని స్నానాదికములను గావించునో అట్టివాడు లక్ష్మీవంతుడగును. విశేషముగా నిత్యము ధర్మపరాయణుడగును **(81).** అబ్జకమున కంటే పశ్చిమ దిశయందున్న తీర్థము శార్దూలముగా అది చెప్పబడుచున్నది. వారణాసీ మొదలైన తీర్థములన్నిటికంటే కూడా అధికమైనట్టిది **(82).** అక్కడ స్నానముగావించి, పితృదేవతకు నమస్కరించి, తర్పణములను కూడ ఇచ్చినవాడైనచో సమస్త పాపముల నుండి ముక్తుడై విష్ణులోకమును చేరగలడు **(83).** తపోవన, శార్దూల తీర్థముల మధ్యన అశేషములైన తీర్థములున్నవి. అట్టివాటిలోని ఒక్కొక్క తీర్థముయొక్క మాహాత్మ్యము ఏ ఒక్కరిచేత కూడ వర్ణించబడుట సాధ్యముకాదు **(84).**

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే తపోవన-నందినీ సంగమేశ్వరదేవీ దాక్షాయణీ సిద్ధేశ్వర వైష్ణవ శార్పూలాగ్ని చక్రతీర్థాది త్రిశంత్ సహస్ర తీర్థ వర్ణనం నామాష్టావింశత్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకోన షష్టితమోఽధ్యాయః॥

ఇట్లిది శ్రీ బ్రహ్మమహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందలి తీర్థమాహాత్మ్యమునకొరిడె విశ్వనాథశర్మకృత ఆంధ్రానువామున తపోవన, నందినీ సంగమేశ్వరదేవి దాక్షాయణీ, సిద్ధేశ్వర, వైష్ణవ, శార్దూల, అగ్ని, చక్ర తీర్థములు మొదలైన ముప్పదివేల తీర్థముల వర్ణనము అను నూట ఇరువది ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున యాబది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షష్టితమోఽధ్యాయః

60. ఇంద్రతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇంద్రతీర్థమితిఖ్యాతం తత్రైవ చ వృషాకపమ్ ।
ఫేనయాః సంగమో యత్ర హనుమతం తథైవ చ ॥ ॥1॥

అబ్జకం చాపి యత్ప్రోక్తం యత్ర దేవస్త్రివిక్రమః।
తత్ర స్నానం చ దానం చ పునరావృత్తిదుర్లభమ్॥ ॥2॥

తత్ర వృత్తాన్యథాఽఽఖ్యాస్యే గంగాయా దక్షిణే తటే।
ఇంద్రేశ్వరం చోత్తరే చ శృణు భక్త్యా యతవ్రతః॥ ॥3॥

నముచిర్బలవానాసీదింద్ర శత్రుర్మదోత్కటః।
తస్యేంద్రేణాభవద్యుద్ధం ఫేనేనేంద్రోఽహరచ్ఛిరః॥ ॥4॥

అపాం చ నముచేః శత్రోస్తత్ఫేనవజ్రరూపధృక్।
శిరశ్ఛిత్వా తచ్చ ఫేనం గంగాయా దక్షిణే తటే॥ ॥5॥

న్యపతద్భూమిం భిత్త్వా తు రసాతలమథాఽవిశత్।
రసాతలభవం గాంగం వారి యద్విశ్వపావనమ్॥ ॥6॥

వజ్రాదిష్టేన మార్గేణ వ్యగమద్భూమిమండలమ్।
తజ్జలం ఫేననామ్నా తు నదీ ఫేనేతి గద్యతే॥ ॥7॥

తస్యాస్తు సంగమః పుణ్యో గంగయా లోకవిశ్రుతః।
సర్వపాపక్షయకరో గంగాయమునయోరివ॥ ॥8॥

హనుమాదుపమాతా వై యత్రాఽఽప్లవన మాత్రతః।
మార్జారత్వాదభూన్ముక్తా విష్ణుగంగాప్రసాదతః॥ ॥9॥

మార్జారం చేతి తత్తీర్థం పురా ప్రోక్తం మయా తవ।
హనుమతం చ తత్ప్రోక్తం తత్రాఽఽఖ్యానం పురోదితమ్॥ ॥10॥

వృషాకపం చాబ్జకం చ తత్రేదం ప్రయతః శృణు।
హిరణ్య ఇతి విఖ్యాతో దైత్యానాం పూర్వజో బలీ॥ ॥11॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పనారంభించినాడు :- ఇంద్ర తీర్థము అనునది ప్రసిద్ధ తీర్థము. అక్కడనే వృషాకపము ఉన్నది. ఎక్కడైతే ఫేన్యాది సంగమము, అదేవిధముగా హనూమత తీర్థము కలదో, ఏదైతే అబ్జకముగా చెప్పబడుచున్నదో, ఎక్కడైతే త్రివిక్రమ (వావన) దేవుడు కలడో, అక్కడ గావించబడిన స్నానము, దానము కూడ పునర్జన్మ కలుగించనట్టివగును (1, 2). అక్కడి వృత్తాంతములను చెప్పుదును. గంగకు దక్షిణ తీరమునందు విషయమును, ఉత్తర తటమునందలి ఇంద్రేశ్వరమును గురించి కూడ నియతవ్రతుడవై భక్తితో వినుము (3). మదముచేత గర్వితుడైన మిక్కిలి బలవంతుడగు నముచి అను ఇంద్రశత్రువు ఉండెడివాడు. అట్టి నముచికి ఇంద్రునితో యుద్ధము జరిగినది. ఇంద్రుడు అట్టి నముచియొక్క శిరస్సును నురుగుతో ఛేదించినాడు (4). నీటియొక్క నురుగు వజ్రరూపమును ధరించినదై శత్రువైన నముచియొక్క శిరస్సును ఛేదించి గంగానది దక్షిణ తటమునందలి భూమిపై పడి భూమిని ఛేదించి రసాతలములోనికి ప్రవేశించినది. జగత్తును పవిత్రముగా చేయునట్టిదైన రసాతలమునందు పుట్టినదగు గంగాజలము వజ్రాయుధము గావించబడిన (భూచిద్ర) మార్గము నుండి భూమండలమును చేరుకొన్నది. ఆ జలము 'ఫేన' అను పేరుగలదై ఫేనానదిగా చెప్పబడినది (5-7). ఆ ఫేనానది, గంగానదుల సంగమము పవిత్రమైనట్టిదిగా లోక ప్రసిద్ధినొందినది. గంగా యమునల సంగమస్థానము వలె సమస్త పాపములను క్షయమును గావించునది (8). హనూమంతుని ఉపమాత (దాది) స్నానము గావించుట చేతనే ఇక్కడ విష్ణు, గంగా ప్రసాదమువలన పిల్లి రూపము నుండి విముక్తురాలైనది (9). అట్టి తీర్థమే నాచేత మార్జర తీర్థముగా మొదట చెప్పబడినది. అట్టి తీర్థము హనూమత్తీర్థముగా కూడ చెప్పబడుచున్నది. ఆ ఆఖ్యానము ఇంతక్రితము చెప్పబడినది (10). ఇప్పుడు అక్కడి వృషాకపము, అబ్జకము అను తీర్థముల గురించి శ్రద్ధతో

వినుము. దైత్యులకు పూర్వజుడైన 'హిరణ్యుడు' అను ప్రఖ్యాతుడైన బలవంతుడుండెడివాడు (11).

మూ॥ తపస్తప్త్వా సురైః సర్వై రజేయోఽభూత్సుదారుణః।
తస్యాపి బలవాన్పుత్రో దైవానాం దుర్జయః సదా॥ ॥12॥

మహాశనిరితి ఖ్యాతస్తస్య భార్యా పరాజితా।
తేనేంద్రస్యాభవద్యుద్ధం బహుకాలం నిరంతరమ్॥ ॥13॥

మహాశనిర్మహావీర్యః సతతం రణమూర్ధని।
జిత్వా నాగేన సహితం శక్రం పిత్రే న్యవేదయత్॥ ॥14॥

బద్ధ్వా హస్తిసమాయుక్తం స్వసారం వీక్ష్య తాం తదా।
విహాయ క్రూరతాం దైత్యో హిరణ్యాయ న్యవేదయత్॥ ॥15॥

మహాశనిపితా దైత్యః పూర్వేషాం పూర్వవత్తరః।
శచీకాంతం తలే స్థాప్య తస్య రక్షామథాకరోత్॥ ॥16॥

మహాశనిర్హరిం జిత్వా జేతం వరుణమభ్యగాత్।
వరుణోఽపి మహాబుద్ధిః ప్రాదాత్కన్యాం మహాశనేః॥ ॥17॥

ఉదధిం స్వాలయం ప్రాదాద్వరుణస్తు మహాశనేః।
తయోశ్చ సఖ్యమభవద్వరుణస్య మహాశనేః॥ ॥18॥

వారుణీ చాపి యా కన్యా సా ప్రియాఽభూన్మహాశనేః।
వీర్యేణ యశసా చాపి శౌర్యేణ చ బలేన చ॥ ॥19॥

మహాశనిర్మహాదైత్యస్త్రైలోక్యే నోపమీయతే।
నిరింద్రత్వం గతే లోకే దేవాః సర్వే న్యమంత్రయన్॥ ॥20॥

తా॥ అట్టి క్రూరుడైన ఆ దైత్యుడు తపస్సును గావించి దేవతలందరిచేత కూడ జయింపలేనివాడయ్యెను. ఆ రాక్షసునకు కూడ దేవతలచే నిరంతరము జయించలేనట్టి పుత్రుడున్నాడు (12). మహాశని అని పేరుగల అట్టివాని భార్యపేరు పరాజిత. ఆ మహాశనితో ఇంద్రునికి నిరంతరముగా చాలాకాలము యుద్ధము గావించబడినది (13). మిక్కిలి పరాక్రమవంతుడగు మహాశని నిరంతరముకూడ రణభూమియందు ఇంద్రుని జయించి ఐరావతముతో పాటుగా ఇంద్రుని బంధించి తండ్రికి తెలిపినాడు (14). గజేంద్రముతో నున్న ఇంద్రుని బంధించిన ఆ దైత్యుడు తోబుట్టువైన (ఇంద్రాణిని) ఆమెను చూసి తన క్రూరత్వమును వదిలి హిరణ్యునకు తెలిపినాడు (15). మహాశని తండ్రియగు దైత్యుడైన హిరణ్యుడు తన పూర్వీకులకంటే కూడ బలవంతుడు. అతడు ఇంద్రుడిని పాతాలమునందు ఉంచి, రక్షణను గావించినాడు (16). ఇంద్రుడిని జయించి మహాశని వరుణుడిని జయించుటకు సమీపించినాడు. మిక్కిలి తెలివిగల వరుణుడు కూడ తన కన్యను మహాశనికి ఇచ్చినాడు. తన నిలయమైన సముద్రమును కూడ వరుణుడు మహాశనికి ఇచ్చినాడు (17). వరుణుని కూతురైన వారుణి కూడ మహాశనికి ప్రియమైనదయ్యెను. వరుణ మహాశనిలైన ఆ ఇరువురికి సఖ్యము కలిగెను. పరాక్రమముచేత, కీర్తిచేత, శౌర్యముచేత, బలముచేతనైనా కాని ముల్లోకములందు మహాదైత్యుడగు మహాశని సాటిలేనివాడయ్యెను. ఇంద్రుడు లేని వ్యవస్థను లోకము

పొందబడగా, దేవతలందరు సమాలోచన గావించిరి (18-20).

దేవా ఊచుః :-

మూ॥ విష్ణురేవేంద్రదాతా స్యాద్ దైత్యహన్తా స ఏవ చ।
మంత్రదృగ్వా స ఏవ స్యాదిన్ద్రం చాన్యం కరిష్యతి॥ ॥21॥

బ్రహ్మోవాచ :-
ఏవం సంమంత్ర్య తే దేవా విష్ణోర్మంత్రంన్యవేదయన్।
మమావధ్యో మహాదైత్యో మహాశనిరితి బ్రువన్॥ ॥22॥

ప్రాయాద్ వారీశ్వరం విష్ణుః శ్వశురం వరుణం తదా।
కేశవో వరుణం గత్వా ప్రాహేంద్రస్య పరాభవమ్॥ ॥23॥

తథా త్వయైతత్ కర్తవ్యం య జ్ఞాఽఽయాతి పురందరః।
తద్విష్ణు వచనాచ్ఛీఘ్రం యయౌ జలపతిర్మునే॥ ॥24॥

సుతాపతిం హిరణ్యసుతం విక్రాంతం తం మహాశనిమ్।
అతిసంమానితస్తేన జామాత్రా వరుణః ప్రభుః॥ ॥25॥

పప్రచ్ఛాఽఽగమనం దైత్యో వినయాచ్ఛ్వశురం తదా।
వరుణః ప్రాహ తం దైత్యం యదాగమనకారణమ్॥ ॥26॥

వరుణ ఉవాచ :-
ఇంద్రం దేహి మహాబాహో యస్త్వయా నిర్జితః పురా।
బద్ధం రసాతలస్థం తం దేవనామధిపం సఖే! ॥27॥

అస్మాకం సర్వదా మాన్యం దేహి త్వం మమ శత్రుహన్!
బద్ధ్వా విమోక్షణం శత్రోర్మహతే యశసే సతామ్॥ ॥28॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా కథంచిత్ స దైత్యేవో వరుణాయ తమ్।
ప్రాదాదింద్రం శచీకాంతం వారణేన సమన్వితమ్॥ ॥29॥

స దైత్యమధ్యేఽతివిరాజమానో,
హరిం తదోవాచ జలేశసన్నిధౌ।
సంపూజ్య చైవాథ మహోపచారైర్,
మహాశనిర్మఘవంతం బభాషే॥ ॥30॥

తా॥ దేవతలు అన్నారు :- విష్ణువే, ఇంద్రుని ఇచ్చును. ఆయనే రాక్షస నాశకుడు కూడ. ఆయనే మంత్రద్రష్ట. మరొకరిని ఇంద్రుడినిగా గావించగలడు (21).

బ్రహ్మ ఇంకా ఇట్లు చెప్పినాడు :- అని వారిట్లు ఆలోచించుకొని, శ్రీహరిని సమీపించి, తమ ఆలోచనను

తెలుపుతూ "మహాదైత్యుడైన మహాశని మాకు వధింపతగినట్టివాడు కాడు" అని పలికినారు (22). అప్పుడా హరి దైత్యుని మాయయైన జలదేవతయగు వరుణుని వద్దకు వెళ్లినాడు. కేశవుడు అక్కడికి వెళ్లి, ఇంద్రుని పరాభవమును గురించి వరుణునికి చెప్పినాడు (23). అదేవిధముగా "ఇంద్రుడు ఎట్లు విముక్తుడై రాగలడో అట్లు నీవు గావించవలెను" అని కూడ చెప్పినాడు. అట్టి విష్ణువచన ప్రకారము ఓ మహర్షి! ఆ వరుణుడు తనను జయించినట్టివాడును, తన కూతురుకు భర్తయైనవాడును, హిరణ్యుని కుమారుడును ఐన మహాశని వద్దకు వెళ్లినాడు. అట్టి అల్లునిచేత వరుణదేవుడు మిక్కిలి సమ్మానించబడినాడు (24, 25). అటుపిమ్మట దైత్యుడు తన మామను ఆగమనమునకు కారణమును అడిగినాడు. వరుణుడు తన రాకకుగల కారణమును ఆ దైత్యునకు తెలిపినాడు ఇట్లు (26) -

వరుణుడు అన్నాడు :- ఓ మహావీర! సఖుడ! నీచే పూర్వము జయించబడి రసాతలమున కట్టివేయబడియున్న దేవతాధిపతియైన ఇంద్రుడిని ఇచ్చివేయుము (27). ఓ శతృ సంహారక! మనందరికి గౌరవింపతగినవాడు. అట్టివాడిని ఇచ్చివేయుము. శత్రువులను జయించి, బంధించి అటుపిమ్మట విడుదల చేయుట మహాత్ములకు మిక్కిలి కీర్తికొఱకే యగును కదా! (28) అని.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అందుకా దైత్యరాజు ఏదోవిధముగా సరే అని శచీపతియైన ఇంద్రుడిని ఐరావతముతో పాటుగా ఇచ్చివేసినాడు (29). దానవుల మధ్యన మిక్కిలి ప్రకాశించుచున్నట్టి ఆ ఇంద్రుడిని వరుణుని సమీపమున మహోపచారములచేత పూజించి అటుపిమ్మట ఆ మహాశని ఇంద్రునితో ఇట్లన్నాడు (30).

మహాశని రువాచ :-
కేన త్వమింద్రోఽద్య కృతోఽసి కేన,
వీర్యం తవేదృగ్బహు బాషసే చ।
త్వం సంగరే శతృభిర్బాధ్యసే చ,
తథాఽపి చేంద్రో భవసీతి చిత్రమ్।। ॥31॥
అథాఽపి బద్ధా పురుషేణ కాచిత్,
తస్యా! పతిస్తాం మోచయతీతి యుక్తమ్।
స్త్రియోఽస్వతంత్రాః పురుష ప్రధానా
స్త్యం వై పుమాన్భవితా శక్ర! సాధో।। ॥32॥
బద్ధో మాయా సంగరే వాహనేన,
క్వాప్యస్త్రం తే వజ్రముద్దామశక్తి।
చింతారత్నం నందనం యోషితస్తా,
యశోబలం దేవరాజోపభోగ్యమ్।।
సర్వం హిత్వా(త్వం) కిన్తు ముక్తో జలేశాఽ
దాకాంక్షసే జీవితం ధిక్తవేదమ్।। ॥33॥
తజ్జీవనం యత్తు యశోనిధానం
స ఏవ మృత్యుర్ యశసోయద్విరోధి।

ఏవం జాన ఇ్మక్ర కథం జలేశా
న్ముక్తిం ప్రాప్తో నైవ లజ్జాం భజేథా॥ ॥34॥

త్రివిష్టపస్థః పరివేష్టితః సన్,
సర్వైః సురైః కాంతయా వీజ్యమానః॥
సంస్తూయమానశ్చ తథాఽప్సరోభిర్
నూనం లజ్జా తే బిభేతీతి మన్యే॥ ॥35॥

త్వం వృత్రహా నముచేశ్చాపి హన్తా,
పురాం భేత్తా గర్తోభిద్వ్రజబాహుః॥
ఏవం సురాస్త్వాం పరిపూజయన్తీఽ
త్యతోజిష్ణో సర్వమేతత్త్యజస్వ॥ ॥36॥

వికారమాప్యాప్యహితోద్భవం యే,
జీవన్తి లోకాననుసంవిశన్తి
భవాదృశాం దుశ్చ్యవనాబ్జజన్మా
కథం న హృద్భేదమవాప కర్తా॥ ॥37॥

బ్రహ్మోవాచ :-
ఏవముక్త్వా తు దైత్యేశో వరుణాయ మహాత్మనే॥
ప్రాదాదిన్ద్రం పునశ్చేదం వచనం తదభాషత॥ ॥38॥

మహాశనిరువాచ :-
అద్య ప్రభృత్యసౌ శిష్య ఇంద్రః స్యాద్వరుణో గురుః॥
శ్వశురో మమ యేన త్వం ముక్తిమాప్తోఽసి వాసవ!॥ ॥39॥

తథా త్వం భృత్యభావేన వర్తేథా వరుణం ప్రతి॥
నోచేద్బద్ధ్వా పునస్త్వాం వై క్షేప్యే చైవ రసాతలమ్॥ ॥40॥

తా॥ మహాశని అన్నాడు :- "ఈరోజు నీవు ఇంద్రునిగా ఎవరిచేత గావించబడినావు? ఎవరిచేత మరల నీవు పరాక్రమవంతుడవగుచున్నావు? ఐనప్పటికినీ గొప్పవాడిగా మాట్లాడుచున్నావు. యుద్ధములో నీవు శత్రువులచేత బాధించబడినావు. ఐనాప్పటికీ నీవు మరల ఇంద్రుడవగుచున్నావు ఆశ్చర్యమే! (31). అదియునుగాక ఏ స్త్రీయైనా ఒకవేళ (పర) పురుషునిచే బంధింపబడినదైతే, ఆమె భర్త ఆమెను విడుదల గావించును. అది ఉచితము. ఎందులకనగా స్త్రీలు అస్వతంత్రులు. వారు పురుషులే ప్రధానులైనట్టివారు. ఓ శక్ర! సాధుపురుష కాని నీవు పురుషుడివి అగుచున్నావు (32). యుద్ధమునందు నీ వాహనము (ఐరావతము)తో పాటు నిన్ను నేను బంధించినాను. అత్యద్భుతమైన శక్తిగల నీ వజ్రాయుధము ఎక్కడ ఉన్నదో! అదేవిధముగా దేవేంద్రునిచే అనుభవింప తగినట్టి చింతారత్నము, నందనవనము, అప్సరస్త్రీలు, కీర్తి, సైన్యబలము మొదలైనవి కూడ నీకు ఉన్నవి. కాని వాటినన్నింటి వదిలి నీవు నేడు జలేశుని (వరుణుని) వలన ముక్తుడవగుచున్నావు. ఐనప్పటికి బ్రతుకగోరుతున్నావు. ఇట్టి నీ జీవితము ఛీత్కారమైనట్టిది (33). ఏ జీవితమైతే కీర్తికి నిలయమో! అదే జీవితము. కీర్తికి విరోధమైనదేదో

అది మృత్యువే! కావున ఇంద్ర! ఈ విషయమును తెలిసికొని వరుణుని వలన విముక్తడవైనందుకు సిగ్గుపడుతూలేవా! (34). సమస్త దేవతలచేత పరివేష్టితుడవైయుంటూ, భార్యయైన శచీదేవిచేత వింజామరములచే వీచబడుచున్నవాడవై, స్వర్గసింహాసనమునందు అధిష్ఠితుడవై, అప్సరస స్త్రీలచేత స్తుతించబడుచూ ఉండగా నిను చూసి సిగ్గు భయపడుతుందని నేను అనుకొంటున్నాను (35). నీవు పూర్వకాలమున వృత్రాసురుడిని, సంహరించినవాడివి. నముచి యొక్క హంతకుడివి కూడ. పురములను భేదించినవాడవు. పర్వతముల రెక్కలను పడగొట్టినవాడవు. వజ్రములవంటి బాహువులు కలవాడవు అని నిన్ను ఇట్లు దేవతలు పూజింతురు. అందువలన ఓ జయశీలి! నేటి నుండి అట్టిదంతయును వదలివేయుము (36). మీవంటి వారు ఎవరైతే అపకీర్తికరములైన నిందను పొంది కూడ లోకములందు ఆనందముగా జీవించుచున్నవారైతే శ్రీహరినాభికమలయోని సముద్భవుడైన బ్రహ్మ తన హృదయభేదమును ఎందుకు కావించుతులేదో? (37) అని నిందించినాడు.

బ్రహ్మ అన్నాడు :- ఇట్లు దైత్యాధిపతి పలికి మహాత్ముడైన వరుణునికి ఇంద్రుడిని ఇచ్చినాడు. మరల కూడ ఇట్లు మాట్లాడినాడు (38).

మహాశని అన్నాడు :- "ఓ ఇంద్ర! ఎవరిచేతనైతే నీవు విముక్తుడవగుచున్నావో అట్టి మా మామయగు వరుణుడు నీకు గురువు. ఈ రోజు నుండి ఇంద్రుడవగు నీవు శిష్యుడగుచున్నాడు (39). అందువలన వరుణునికె నీవు భృత్యభావముతో వ్యవహరించవలెను. లేదా మరల నిన్ను బంధించి, రసాతలమున పడవేతును (40)". అని బెదరించినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం నిర్భర్త్స్య తం శక్రం హసంశ్చాపి పునఃపునఃపునః।
అబ్రవీద్ గచ్ఛ గచ్ఛేతి వరుణం చానుమన్యతు॥ ॥41॥

స తు ప్రాప్తిః స్వనిలయం లజ్జయా కలుషీకృతః।
పౌలోమ్యాం ప్రాహ తత్సర్వం యత్తచ్ఛతృ పరాభవమ్॥ ॥42॥

ఇంద్ర ఉవాచ :-
ఏకముక్తః కృతశ్చైవ శత్రుణాఽహం వరాననే!
నిర్వాపయామి యేన స్వమాత్మానం సుభగే వద॥ ॥43॥

ఇంద్రాణ్యువాచ :-
దానవానామథోద్భూతిం శక్ర! మాయాం పరాభవమ్।
వరదానం తథా మృత్యుం జానేఽహం బలసూదన॥ ॥44॥

తస్మాద్యస్మాత్తస్య మృత్యురథవాపి పరాభవః।
జాయేత శృణు తత్సర్వం వక్ష్యేఽహం ప్రీతయే తవ॥ ॥45॥

హిరణ్యస్య సుతో వీరః పితృవ్యస్య సుతో బలీ।
తస్మాన్మమ స్యాత్స భ్రాతా వరదానాచ్చ దర్పితః॥ ॥46॥

బ్రహ్మాణం తోషయామాస తపసా నియమేన చ।
ఈదృశం బలమాపన్నం తపసా కిం న సిద్ధ్యతి॥ ॥47॥

తస్మాత్త్వయా చిత్తరాగో విస్మయో వా కథంచన।
న కార్యః శృణు తత్రేదం కార్యం యత్తు క్రమాగతమ్।। ।।48।।

బ్రహ్మోవాచ :-
ఏవముక్త్వా తు పౌలోమీ ప్రాహేంద్రం వినయాన్వితా।। ।।49।।

తా।। బ్రహ్మ ఇంకను చెప్పుతున్నాడు :- ఇట్లు మరల, మరల ఆ ఇంద్రుడిని బెదరించి, మరల మరల నవ్వుచూ ఇక వెళ్లు వెళ్లు వరుణుడిని (గురువుగా) అంగీకరించు అని పలికినాడు (41). సిగ్గుతో కలతచెందినవాడై ఆ ఇంద్రుడు తన నిలయమునకు చేరినవాడై ఏదైతే శత్రువు వలన కలిగిన పరాభవమున్నదో అట్టిదానిని అంతయును శచీదేవికి తెలిపినాడు (42). మరల ఆమెతో...

ఇంద్రుడు అన్నాడు :- ఓ సౌభాగ్యవతి! ఓ శుభాననురాలా! శత్రువు చేత నేను అవమానించబడి వదలబడినాను. కావున నేనెట్టి ప్రతిక్రియ నొనరించడముచేత సంతృప్తిపడదునో చెప్పు (43) అని.

అప్పుడు ఇంద్రాణి అన్నది :- ఓ బలసూదన! ఓ శక్ర! దానవుల ప్రాదుర్భావమును, మాయను, పరాభవమును, మృత్యువును నేను ఎరుగుదును (44). అందువలన ఎవరివలన ఆ మహాశని యొక్క మృత్యువు, లేదా పరాభవము కలుగునో అట్టిదంతయును నీ ప్రీతికొఱకై నేను చెప్పెదను. విను (45) వాడు మా చిన్నాన్న (లేదా పెదనాన్న) హిరణ్యుని యొక్క పుత్రుడు. బలవంతుడు. అందువలన నాకు వాడు సోదరుడు. వరములను పొందుటవలన మిక్కిలి గర్వితుడైనాడు (46). ఇంద్రియ నిగ్రహముతో కూడి తపస్సునాచరించుటచేత బ్రహ్మను సంతోషపరచినాడు. ఇట్టి బలమును పొందినాడు. తపస్సు చేత ఏది సాధించబడదు? (47). అందువలన నీవు మనస్సునందు క్షోభను చెందుటకాని, విస్మయమును పొందుటకాని ఏవిధముగా చేయవద్దు. ఏదైతే క్రమముగా చేయదగినదున్నదో అట్టిదానిని విను (48) అని అన్నది.

బ్రహ్మ చెప్పుతూ అన్నాడు :- ఇట్లు ఆ పౌలోమీ (శచీ)దేవి పలికి మరల ఇంద్రునితో వినయాన్వితురాలై ఇట్లన్నది (49).

ఇంద్రాణ్యువాచ :-
మూ।। నాసాధ్యమస్తి తపసో నాసాధ్యం యజ్ఞకర్మణః।
నాసాధ్యం లోకనాథస్య విష్ణోర్భక్త్యా హరస్య చ।। ।।50।।

పునశ్చేదం మయా కాంత! శ్రుతమస్మతిశోభనమ్।
స్త్రీణాం స్వభావం జానన్తి స్త్రియ ఏవ సురాధిప! ।।51।।

తస్మాద్భూమేస్తథా చాపాం నాసాధ్యం విద్యతే ప్రభోః।
తపోవా యజ్ఞ కర్మాది తాభ్యామేవ యతో భవేత్।। ।।52।।

తత్రాపి తీర్థభూతా తు యా భూమిస్తాం వ్రజేత్ భవాన్।
తత్ర విష్ణుం శివం పూజ్య సర్వాన్‌కామానవాప్స్యసి।। ।।53।।

శ్రుతమస్తి పునశ్చేదం స్త్రియో యాశ్చ పతివ్రతాః।
తా ఏవ సర్వం జానన్తి ధృతం తాభిశ్చరాశ్చరమ్।। ।।54।।

పృథివ్యాం సారభూతం స్యాత్తన్మధ్యే దండకం వనమ్।
తత్ర గంగా జగద్ధాత్రీ తత్రేశం పూజయ ప్రభో! ॥55॥

విష్ణుంవా జగతామీశం దీనార్తిహరం విభుమ్।
అనాథానామిహ నృణాం మజ్జతాం దుఃఖసాగరే।। ॥56॥

హరో హరిర్వా గంగా వా క్వాప్యన్యచ్ఛరణం నహి।
తస్మాత్సర్వప్రయత్నేన తోషయైతాన్సమాహితః।। ॥57॥

భక్త్యా స్తోత్రైశ్చ తపసా కురు చైవ మయా సహ।
తతః ప్రాప్స్యసి కల్యాణమీశవిష్ణుప్రసాదజమ్।। ॥58॥

అజ్ఞాత్వైకగుణం కర్మ ఫలం దాస్యతి కర్మిణః।
జ్ఞాత్వా శతగుణం తత్స్యాద్భార్యయా చ తదక్షయమ్।। ॥59॥

పుంసః సర్వేషు కార్యేషు భార్యైవేహ సహాయినీ।
స్వల్పానామపి కార్యాణాం నహి సిద్ధిస్తయా వినా।। ॥60॥

ఏకేన యత్కృతం కర్మ తస్మాదర్ధఫలం భవేత్।
జాయయా తు కృతం నాథ పుష్కలం పురుషో లభేత్।। ॥61॥

తస్మాదేతత్సువిదితమర్ధో జాయా ఇతి శ్రుతిః।
శ్రూయతే దండకారణ్యే సరిచ్ఛ్రేష్ఠా-స్తి గౌతమీ।। ॥62॥

అశేషాఘప్రశమనీ సర్వాభీష్టప్రదాయనీ।
తస్మాద్గచ్ఛ మయా తత్ర కురు పుణ్యం మహాఫలమ్।। ॥63॥

తతః శత్రూన్నిహత్యాఽఽజౌ మహత్సుఖమవాప్స్యతి।। ॥64॥

తా।। ఇంద్రాణి అన్నది :- తపస్సుకు సాధ్యముకానిది లేదు. యజ్ఞకర్మకు కూడ సాధింపలేనిది లేదు. లోకనాథుడైన విష్ణు భక్తితోకాని శివుని భక్తితో కాని సాధింపబడనిది లేదు (50). ఓ మనోహరా! ఇంకను నేను మిక్కిలి మనోహర విషయమును విన్నాను. ఏమనగ ఓ దేవేంద్ర! స్త్రీల స్వభావమును స్త్రీలే తెలిసికొందురు (51). అందువలన ఓ నాథ! భూమికి, నీటికి సాధ్యముకానిది లేదు. ఎందువలననగా తపో, యజ్ఞాది కర్మలు ఈ రెంటి వలన జరుగును (52). అందులోను తీర్థభూతమైన భూమి ఏదో అట్టిదానికి నీవు వెళ్లవలెను. అక్కడ హరిహరులను పూజించి, కోరికలన్నింటిని పొందగలవు (53). మరొక ఈ విషయము కూడ వినబడుతున్నది. ఎవరైతే పతివ్రత స్త్రీలున్నరో, వారే సర్వమును ఎరుగుదురు. వారిచేతనే ఈ చరాచరజగత్తు ధరించబడుచున్నది (54). పృథివియందు సారభూతమైనది ఏది కలదో అట్టిదాని మధ్యభాగమునందు 'దండకం' అను వనము కలదు. అక్కడ జగద్ధాత్రి గంగ ఉన్నది. ప్రభు! అక్కడ ఈశ్వరుడని పూజించుము (55). లేదా దీనుల బాధలను నశింపజేయునట్టి జగదీశ్వరుడైన విభుడగు శ్రీమన్మహా విష్ణువునైన పూజించు. ఈ జగత్తున దుఃఖసముద్రమున మునిగిపోవుచున్నట్టి నరులకు హరుడేగాని, హరియేకాని, గంగయేకాని శరణము. అంతేకాని మరొకటి ఏది కాదు. అందువలన సర్వవిధ ప్రయత్నములచేత స్థిరచిత్తుడవై వారిని సంతోషపెట్టు (56, 57).

నాతోపాటు నీవు భక్తితో స్తోత్రములతో తపస్సుతో కూడ కావించు. అందువలన శివకేశవుల అనుగ్రహము కలిగిన శుభమును పొందగలవు. తెలియకుండ చేసిన కర్మ అట్టి చేసిన వానికి ఒక్కింత ఫలితమును ఇచ్చును. స్పష్టము తెలిసికొని చేసిన కర్మ నూరంతల ఫలితములనిచ్చును. భార్యతోపాటుగా కలిసి చేసిన అట్టి కర్మ అనంతమై, ఫలితము నిచ్చును (59). పురుషులకు కార్యములన్నింట భార్య మాత్రమే సహాయము కావించునట్టిది. చిన్న కర్మలకు కూడ ఆమె లేకుండా సిద్ధి కలుగదు (60). ఒంటరివాడైనట్టివాడిచేత చేయబడినందువలన కర్మ అర్ధఫలమును మాత్రమే నిచ్చును. కాని ఓ నాథ! భార్యతోపాటు చేయబడినదైతే ఆ పురుషుడు అత్యధికమును పొందును (61). అందువలన "అర్ధోజాయా" అను వేదవాక్యములకు అర్థము తెలిసినదే కదా! దండకారణ్యము నందు నదీశ్రేష్ఠమైన గౌతమి ఉన్నట్లు వినబడుచున్నది (62). ఆ నది అనంత పాపములను తొలగించునట్టిది. సమస్త అభీష్టములను ప్రసాదించునట్టిది. అందువలన నాతోపాటు అక్కడికి వెళ్లు. అక్కడ మహాఫలమునిచ్చు పుణ్యకర్మను ఆచరించు. అందువలన యుద్ధమునందు శత్రువులను సంహరించి, మిక్కిలి సుఖమును పొందగలవు (64) అని పలికినది.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా స గురుణా భార్యయా చ శతక్రతుః।
యయౌ గంగాం జగద్ధాత్రీం గౌతమీం చేత్ విశ్రుతామ్॥ ॥65॥

దండకారణ్య మధ్యస్థాం యయౌ స (దృష్ట్వా తాం) ప్రీతిమాన్ హరిః।
తపః కర్తుం మనశ్చక్రే దేవదేవాయ శంభవే॥ ॥66॥

గంగాం నత్వా తు ప్రథమం స్నాత్వా చ స కృతాంజలిః।
శివైక శరణో భూత్వా స్తోత్రం చేదం తతోఽబ్రవీత్॥ ॥67॥

ఇంద్ర ఉవాచ :-

మూ॥ స్వ మాయాయా యో హ్యఖిలం చరాచరం,
సృజత్యవత్యత్తి న సజ్జతేఽస్మిన్
ఏకః స్వతంత్రోఽద్వయచిత్సుఖాత్మకః
స నః ప్రసన్నోఽస్తు పినాకపాణిః॥ ॥68॥
న యస్య తత్త్వం సనకాదయోఽపి,
జానన్తి వేదాంతరహస్యవిజ్ఞాః
స పార్వతీశః సకలాభిలాష -
దాతాప్రసన్నోఽస్తు మమాంధకారిః॥ ॥69॥
సృష్ట్వా స్వయంభూర్భగవాన్విరించిం,
భయంకరం చాస్య శిరో-న్వపశ్యత్।
ఛిత్వా నఖాగ్రైర్నఖ సక్తమేత -
చ్చిక్షేప తస్మాదభవత్త్రివర్గః॥ ॥70॥
పాపం దరిద్రం త్వథ లోభ యాచ్ఞే

మోహో విపచ్ఛేతి తతోఽప్యనంతమ్।
జాతప్రభావం భవదుఃఖరూపం
బభూవ తైర్వ్యాప్తమిదం సమస్తమ్॥ ॥71॥
అవేక్ష్య సర్వం చకితః సురేశో,
దేవీ మవోచజ్జగదస్త మేతి,
త్వం పాహి లోకేశ్వరి! లోకమాత
రుమే! శరణ్యే! సుభగే! సుభద్రే! ॥72॥
జగత్ప్రతిష్ఠే వరదే జయ త్వం
భుక్తిః సమాధిః పరమా చ ముక్తిః।
స్వాహా స్వధా స్వస్తిరనాదిసిద్ధిర్
గీర్బుద్ధిరాసీరజరామరే త్వమ్॥ ॥74॥
విద్యాది రూపేణ జగత్ప్రయే త్వ
రక్షాం కరోష్యేవ మదాజ్ఞయాచ
త్వయైవ సృష్టం భువనత్రయం స్యాద్
యతః ప్రకృత్యైవ తథైవ చిత్రమ్॥ ॥75॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పినాడు :- అది విని ఇంద్రుడు సరేయని పలికి గురువుతోనూ, భార్యతోనూ కూడ కలిసి 'గౌతమి' అని ప్రసిద్ధినొందిన జగజ్జననియైన గంగానదికి వెళ్లినాడు (65). దండకారణ్య మధ్యన యున్నట్టి ఆ గంగను చేరి, చూచి, ఇంద్రుడు మిక్కిలి సంతసించినాడు. అక్కడ దేవదేవుడైన పరమేశ్వరుని కొఱకు తపస్సు గావించుటకై సంకల్పించినాడు (66). మొదట గంగకు నమస్కరించి, అటుపిమ్మట అందు స్నానమాచరించి, చేతులొగ్గి, శివుడే రక్షకుడిగా తలంచి, ఇట్లు స్తోత్రము గావించినాడు (67).

ఇంద్రుడన్నాడు :- ఎవరైతే తన మాయచేత ఈ సమస్త చరాచర జగత్తును సృష్టిస్తున్నాడో, రక్షిస్తున్నాడో, అంతమొందిస్తున్నాడో, ఐనప్పటికిని సంసక్తుడై యుండడో, అద్వితీయుడునూ, స్వతంత్రుడునూ అనుపమానమైన చిదానంద స్వరూపుడో, అట్టి పినాకపాణి నాకు ప్రసన్నుడగుగాక! (68). ఎవరియొక్క తత్త్వమును వేదాన్త రహస్య విజ్ఞానులగు సనకాది మహర్షులు కూడా తెలిసికొనలేకపోవుచున్నారో, అట్టి అంధకాసురసంహారకుడును, సకలాభీష్ట ప్రదాతయును అగు పార్వతీశుడు నాకు ప్రసన్నుడగుగాక! (69). స్వయంభువైన ఆ భగవంతుడు బ్రహ్మదేవుడిని సృజించి, ఆయనకున్న భయంకరమైన తలను చూచినాడు. తననఖాగ్రములచేత ఛేదించినాడు. ఆ శిరస్సు అట్టి నఖములందు అంటుకొని పోగా అట్టిదానిని పడవేసినాడు. అట్టి దాని వలననే (ధర్మ, అర్థ, కామములును) త్రివర్గముల ఉత్పత్తి జరిగినది (70). ఆ ధర్మార్థ కామములచేత పాపము దరిద్రత, యాచన, మోహము, విపత్తు మిక్కిలి ప్రభావముగల అనంతమైన సాంసారిక దుఃఖము పుట్టినవై సమస్త లోకమును వ్యాపించినవి (71). అదంతా చూచి మహేశ్వరుడు చకితుడై "ఓ లోకేశ్వరి! ఓ లోకమాత! ఓ ఉమ! శరణుదాయిని! ఓ ఐశ్వర్యరూపిణి! సుభద్రస్వరూపిణి! నీవే రక్షించుము (72). జగత్ ప్రతిష్ఠను కావించుము. ఓ దేవి! వరప్రదాయిని! నీవు విజయమును పొందుము. నీవు భక్తివి, సమాధివి, పరమ ముక్తివి. నీవు స్వాహా, స్వధా, స్వస్తి, రూపిణివి. అనాదివి నీవు. సిద్ధివి వాగ్రూపిణివి. బుద్ధివి, వార్ధక్య, మరణములు

లేనిదానా! (73) విద్యాది రూపముచేత నీవు ముల్లోకములను నా ఆజ్ఞచేత రక్షించునే ఉన్నావు. ముల్లోకములు నీచేతనే సృష్టించబడినవి. ప్రకృతిరూపిణివైన నీచేతనే సృష్టించబడినవి కావుననే ఈ భువనత్రయము చిత్రమైనట్టిది(74).

మూ॥ ఇత్యేవముక్తాదయితా హరేణ।
సంశ్లేష సంలాపపరా బభూవ।
శ్రాన్తా భవస్యార్ధ తనౌ సులగ్నా,
చిక్షేప చ స్వేదజలం కరాగ్రైః॥ ॥75॥
తస్మాద్బభూవ ప్రథమం స ధర్మో,
లక్ష్మీరథో దానమథో సువృష్టిః।
సత్త్వం సుసంపన్నధరం సరాంసి,
ధాన్యాని పుష్పాణి ఫలాని చైవ॥ ॥76॥
సౌభాగ్యవస్తూని వపుః సువేషః,
శృంగార భాజీని మహౌషధాని
నృత్యాని గీతాన్యమృతం పురాణం
శృతిస్మృతీ నీతిరథాన్నపానే॥ ॥77॥
శస్త్రాణి శాస్త్రాణి గృహోపయోగ్యా
న్యస్త్రాణి తీర్థాని చ కాననాని।
ఇష్టాని పూర్తాని చ మంగలాని
యానాని శుభ్రాభరణాసనాని॥ ॥78॥
భవాంగ సంసర్గ సుసంప్రహాస, -
సుస్వేద సంలాపరహః ప్రకారైః।
తథైవ జాతం సుచరాచరం చ
అపాపకం దేవి! తతశ్చ జాతమ్॥ ॥79॥
సుఖం ప్రభూతం చ శుభం చ నిత్యం,
విరాజి చైతత్తవ దేవి! భావాత్।
తస్మాత్తు మాం రక్ష జగజ్జనిత్రి
భీతం భయేభ్యో జగతాం ప్రధానే॥ ॥80॥
ఏకే తర్కే విముహ్యన్తి లీయన్తే తత్ర చాపరే!
శివ శక్త్యోస్త దాఽద్వైతం సుందరం నౌమి విగ్రహమ్॥ ॥81॥

తా॥ అని ఈ ప్రకారముగా పరమేశ్వరునితో పలుకబడినదైన ఆయన ప్రియసఖియగు ఆ ఉమాదేవి అతనితో ఆలింగన తత్పరురాలయైను. శివుని అర్ధకామమునందు సంలగ్నురాలై అలసిపోయినదై తనకు కలిసిన చెమట బిందువులన

వ్రేళ్ల కొసలచేత తీసివేసెను (75). అట్టి స్వేదజలమునుండి మొదట ధర్మము, తరువాత లక్ష్మి, దానము, సువృష్టి, భూమిని సమృద్ధి నొనరించు ప్రాణి, సరస్సులు, ధాన్యములు, పుష్పములు, ఫలములు (76), సౌభాగ్య వస్తువులు, శరీర సౌందర్య పదార్థ వస్తుజాతము. శృంగార వస్తురాశులు, మహౌషధములు, నృత్యములు, గీతములు, అమృతము, పురాణము, వేదములు స్మృతిగ్రంథములు, నీతి, అన్న (భోజ్య) పేయ పదార్థములు (77). శస్త్రములు, శాస్త్రములు, గృహోపయోగ్యములైన దాచబడు వస్తువులు, తీర్థములు, అడవులు, యజ్ఞయాగాదులు, బావులను త్రవ్వించుట మొదలైన కర్మలు (ఈ రెంటిని కలిపి ఇష్టాపూర్తములు అని వ్యవహారము) శుభకర్మలు, వాహనములు, స్వచ్ఛమైన అలంకార, ఆసనాదులు (78). ఓ దేవి! ఇట్టివన్నియు కూడ నీవు శివుని శరీరముతో గావించిన సంసర్గ, సుఖ సంతోష ఏకాంతవాస, సంలాప ప్రకారముల స్వేదముచేత పాపరహితమైన చరాచరాత్మకమైన జగత్తు జనించినది (79). ఓ దేవి! నీ ప్రభావమువలననే ప్రభూతమైన సుఖము, శుభము, నిత్యము విరాజిల్లుచున్నది. అందువలన ఓ జగన్మాత! జగత్తులన్నింటికినీ ప్రధానురాలా! భీతుడనైన నన్ను భయముల నుండి రక్షించు (80). కొంతమంది తర్కమునందు మునిగిపోవుదురు. మరికొంతమంది అట్టి తర్కమునందు కలిసిపోవుదురు. అందువలన అభిన్నమైన శివశక్తుల సుందరమూర్తికి నమస్కరించుచున్నాను (81). అని స్తుతించినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం తు స్తువతస్తస్య పురస్తాదభవచ్ఛివః॥ ॥82॥

శివ ఉవాచ :-

కిమభీష్టం వరయసే హరే! వద పరాయణమ్॥ ॥83॥

ఇంద్ర ఉవాచ :-

బలవాన్మే రిపుశ్చాఽసీ ద్దర్శనైశ్చ శనిర్యథా।
తేన బద్ధస్తలం నీతః పరిభూతస్త్వనేకధా॥ ॥84॥

వాక్సాయకస్తథా విద్ధస్తద్వధాయ త్వియం కృతిః।
తదర్థం జగతామీశ ! యేన జేష్యే రిపుం ప్రభో॥ ॥85॥

తదేవ దేహి వీర్యం మే యచ్చాన్యద్రిపునాశనమ్
జాతః పరాభవో యస్మాత్ తద్వినాశే కృతే సతి॥
పునర్జాతమహం మన్యే వరం కీర్తిర్జయశ్రియోఃు॥ ॥85॥

బ్రహ్మోవాచ :-

స శివః శక్రమేహదం న మయైకేన తే రిపుః।
వధమాప్నోతి తస్మాత్త్వం విష్ణుమప్యవ్యయం హరిమ్॥ ॥87॥

ఆరాధస్వ పౌలోమ్యా సహ దేవం జనార్ధనమ్।
లోకత్రయైకశరణం నారాయణ మనన్యధీఃు॥ ॥88॥

తతః ప్రాప్స్యసి తస్మాచ్చ మత్తశ్చాపి ప్రియం హరే।
పునశ్చోవాచ భగవానాదికర్తా మహేశ్వరఃు॥ ॥89॥

మంత్రాభ్యాసస్తపో వాపి యోగాభ్యసనమేవ చ।
సంగమేయత్ర కుత్రాపి సిద్ధిదం మునయో విదుఃఽ। ॥90॥

కిం పునఃసంగమే విప్ర! గౌతమీసింధు ఘనయో!
గిరీణాం గహ్వరే యద్వా సరితామథ సంగమే। ॥91॥

విప్రో ధియైవ భవతి ముకుందాంఘ్రినివిష్టయా।
గంగాయా దక్షిణే తీరే ఆపస్తంబో మునీశ్వరఃఽ। ॥92॥

ఆస్తే తస్యాప్యహం తోషమగమం బలసూదన!
తేన త్వం భార్యయా చైవ తోషయస్వ గదాధరమ్। ॥93॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- ఇట్లు స్తుతించుచున్న ఇంద్రుని ఎదుట మహేశ్వరుడు ప్రత్యక్షమైనాడు (82).

శివుడన్నాడు :- "ఓ ఇంద్ర! నీకు మిక్కిలి అభీష్టమైనది ఏది కోరుకునుచున్నావు? చెప్పుము (83). అని అడిగినాడు. అప్పుడు

ఇంద్రుడు అన్నాడు :- తన దర్శనముల చేతనే శనీశ్వరుడివలె అగుపించునట్టి బలవంతుడైన శత్రువు నాకున్నాడు. అతని చేత కట్టివేయబడినవాడనై నేను పాతాళ లోకమునకు తీసుకపోబడినాను. అక్కడ అనేకవిధముగా అవమానించబడినాను (84). వాని వాగ్బాణములచేత గాయపడినాను. అట్టివాని వధ కొఱకే ఈ కార్యము గావించబడినది. ఓ జగత్ప్రభో పరమేశ! ఎట్టి శక్తిచేత నేను జయింతునో (85), అట్టి పరాక్రమమునే నాకిమ్ము. అట్టిదానివలన ఇతర శత్రువులను కూడ జయింతును. ఏ శత్రువు వలన నాకు పరాభవము కలిగినదో అట్టివాని నాశనము జరిగినచో నేను మరల జన్మించినవాడనగుదును. కీర్తి జయ సంపదల కంటే శ్రేష్ఠము అదే అని తలంతును (86). అని పలికినాడు.

బ్రహ్మదేవుడు అన్నాడు :- అప్పుడు శివుడు ఇంద్రునితో అన్నాడు. "నా ఒక్కని చేతనే నీ శత్రువు సంహారమును పొందడు. కావున నీవు శత్రుసంహారకుడు అనంతుడు. జనార్దనుడునూ, ముల్లోకములకు ప్రధాన రక్షకుడును నారాయణుడును ఐన విష్ణుమూర్తిని ఏకాగ్రచిత్తముగలవాడవై శచీదేవితో పాటు ఆరాధించుము (87, 88). అట్లు చేయడమువలన ఆ శ్రీహరి నుండి, నా నుండి కూడ నీవు నీకిష్టమైన ఫలితమును పొందగలవు ఇంద్రా! అని పలికిన జగదాదికర్తయైన మహేశ్వరుడు మరల ఇట్లన్నాడు (89). "మంత్రాభ్యాసముకాని, తపస్సుకాని, యోగాభ్యాసనము ఐనను ఏదైన సంగమ స్థానమునందు సిద్ధిని కలిగించును అని మునులు అందురు (90). అందువలన ఓ విప్ర! గౌతమీనది ఫేనానధుల సంగమ స్థానమునందు చెప్పవలసినది ఏమున్నది? గంగానదికి దక్షిణాతీరమునందు ఆపస్తంబుడు అను మునీశ్వరుడు ఉన్నాడు. ఆ విప్రుడు పర్వతముల గుహలయందు కాని, లేదా నదుల సంగమమునందు కాని ముకుందుని పాదములందు నివిష్టమైన బుద్ధితో నున్నాడు. అట్టి మునీశ్వరునికి కూడ నేను సంతోషమును కలిగించితిని. కావున ఓ బలసూదన! నీవుకూడ నీ భార్యతో పాటుగా ఆ గదాధరుడిని సంతోషపరుచుము (91-93) అని పలికినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆపస్తంబేన సహితో గంగాయా దక్షిణే తటే।
తుష్టావం దేవం ప్రయతఃస్నాత్వా పుణ్యేఽథ సంగమే। ॥94॥

ఫేనాయాశ్చైవ గంగాయాస్తత్ర దేవం జనార్దనమ్।
వైదికైర్వివిధైర్ మంత్రైస్తపసాఽతోషయత్తదా।। ॥95॥

తతస్తుష్టోఽభవద్విష్ణుః కిం దేయం చేత్యభాషత।
దేహి మే శత్రుహంతార మిత్యాహ భగవాన్‌హరిః।। ॥96॥

దత్తమిత్యేవ జానీహి తమువాచ జనార్దనః।
తత్రాభవచ్ఛివస్యైవ గంగావిష్ణోః ప్రసాదతః।। ॥97॥

అంభసా పురుషో జాతః శివవిష్ణుస్వరూపధృక్।
చక్రపాణి! శూలధరః సగత్వా తు రసాతలమ్।। ॥98॥

నిజఘాన తదా దైత్య మింద్రశత్రుం మహాశనిమ్।
సఖాఽభవత్స చేంద్రస్య అబ్జకః స వృషాకపిః।। ॥99॥

దివిస్థోఽపి సదా చేంద్రస్తమన్వేతి వృషాకపిమ్।
కుపితా ప్రణయేనాభూదన్యాసక్తం విలోక్య తమ్।।
శచీం తాం సాంత్వయన్నాహ శతమన్యుర్వ సన్నిదమ్।। ॥100॥

తా॥ మరల బ్రహ్మ ఇట్లు తెలిపినాడు :- అటు పిమ్మట ఇంద్రుడు ఆపస్తంబ మహర్షితో కూడుకొన్నవాడై గంగా (గోదావరి) నదీ దక్షణ తటమునందు శ్రీహరి స్తుతించి, నియమపూర్వకముగా ఆ పవిత్ర సంగమ స్థానమునందు స్నానము గావించి (94) ఆ ఫేనా, గంగానదుల సంగమ స్థానమునందు అక్కడ అప్పుడు వివిధ వైధిక మంత్రములచేతనూ, ఆ తపస్సుచేతనూ కూడ భగవంతుడైన జనార్దనుడుని సంతోషపరిచినాడు (95). అందువలన సంతుష్టుడైన విష్ణుభగవానుడు 'నీకేమి ఇయ్యవలెన'ని అడిగెను. అప్పుడు ఆ దేవేంద్రుడు 'శత్రుసంహారకమైన సాధనమును ఇమ్ము'ని అడిగెను (96). అప్పుడా జనార్దనుడు ఇచ్చితిని వెళ్లుము' అని ఇంద్రునితో అన్నాడు. అంతలోనే అక్కడనే గంగా, శివ, విష్ణువుల అనుగ్రహమున (97) శివ విష్ణువుల స్వరూపమును ధరించినవాడైన ఒక పురుషుడు నీటినుండి జన్మించినాడు. అతడు చక్రమును చేతబూని, శూలమును ధరించి, రసాతలమునకు వెళ్లి, ఇంద్రుని శత్రువైన మహాశని దైత్యుడిని సంహరించినాడు. ఇంద్రునికి అప్పుడా పురుషుడు సఖుడైనాడు. ఇంద్రుడు కూడా నీట పుట్టిన ఆ పురుషునికి స్నేహితుడైనాడు (99). అప్పటి నుండి స్వర్గమందున్ననూ ఇంద్రుడు ఎల్లప్పుడు ఆ అబ్జకుడైన వృషాకపిని అనుసరిస్తూ ఉన్నాడు. అట్టి మైత్రితో అన్యాసక్తుడుగా నున్న ఆ ఇంద్రుడిని చూసి శచీదేవి కోపగించినది. అట్లు కోపగించిన శచీదేవిని చూసి శతమన్యువు నవ్వుతూ ఆమెను ఓదార్చుతూ, అన్నాడు (100).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ నాహమింద్రాణి! శరణమృతే సఖ్యుర్వృషాకపేః।
వారి వాఽపి హవిర్యస్య అగ్నేః ప్రియకరం సదా।। ॥101॥

నాహమన్యత్ర గన్తాఽస్మి ప్రియే చాంగేన తే శపే।
తస్మాన్నార్హసి మాం వక్తుం శంకయాఽన్యత్ర భామిని।। ॥102॥

పతివ్రతా ప్రియామే త్వం ధర్మే మంత్రే సహాయినీ।
సాపత్యా చ కులీనా చ తత్త్వోఽన్యా కా ప్రియా మమ।। ॥103॥

తస్మాత్తవోపదేశేన గంగాం ప్రాప్య మహానదీమ్।
ప్రసాదాద్దేవదేవస్య విష్ణోర్వై చక్రపాణినః॥ ॥104॥

తథా శివస్య దేవస్య ప్రసాదాచ్చ వృషాకపేః।
జలోద్భవాచ్చ మే మిత్రాదబ్జకాల్లోకవిశ్రుతాత్॥ ॥105॥

ఉత్తీర్ణ దుఃఖః సుభగే! ఇత ఇంద్రోఽహమచ్యుతః।
కిం న సాధ్యం యత్ర భార్యా భర్తృచిత్తానుగామినీ॥ ॥106॥

దుష్కరా తత్ర నో ముక్తిః కిన్త్వర్థాదిత్రయం శుభే।
జాయైవ పరమం మిత్రం లోకద్వయ హితైషిణీ॥ ॥107॥

సా చేత్కులీనా ప్రియభాషిణీ చ,
పతివ్రతా రూపవతీ గుణాఢ్యా।
సంపత్సుచాపత్సు సమానరూపా,
తయా హ్యసాధ్యం కిమిహ త్రిలోక్యామ్॥ ॥108॥

తస్మాత్తవ ధియా కాంతే మమేదం శుభమాగతమ్।
ఇతస్తవోదితం చైవ కర్తవ్యం నాన్యదస్తి మే॥ ॥109॥

పరలోకే చ ధర్మే చ సత్పుత్ర సదృశం న చ।
ఆర్తస్య పురుషేన్యేహ భార్యావద్భేషజం నహి॥ ॥110॥

తా॥ ఓ ఇంద్రాణి! జలమును, అగ్నియొక్క హవిస్సును నిరంతరము ఇష్టపడునట్టివాడైన స్నేహితుడగు వృషాకుడి శరణములేక నేనుండలేను (101). ఓ ప్రియురాలా! అతడిని విడిచి నేను మరొచోటికి వెళ్లను. నీపై ప్రమాణము చేస్తున్నాను. అందువలన ఓ భామిని! ఇతరముగా శంకించి పలుకవద్దు (102). పతివ్రతవు, ధర్మపు ఆలోచననమునందు నీవు సహాయము చేయుదానవు. కావున నీవు నాకు ప్రియమైనదానవు. సత్కులము (వంశము) నందు ప్రాదుర్భవించినదానవు. సంతానవతివి. అట్టి నీకంటె నాకు వేరే స్త్రీ ఎవరు ఇష్టమగును? (103). అందువలన నీ ఉపదేశము చేతనే నేను గంగామహానదిని చేరి, దేవదేవుడు, చక్రహస్తుడైన విష్ణు భగవానుని అనుగ్రహము వలన, అదేవిధముగా పరమేశ్వరుని అనుగ్రహమువలన, అదేవిధముగా లోకప్రసిద్ధుడైనవాడును, జలోద్భవుడునూ, అబ్జకుడైనవాడునూ, అగు వృషాకపివలన దుఃఖము నుండి తరించబడినవాడనైతిని. ఓ సుభాసీ! ఇప్పటి నుండియే నేను అచ్యుతడనగు ఇంద్రుడనగుచున్నాను. భర్తయొక్క చిత్తానుసారిణియై భార్యయున్నచో సాధ్యముకానిదేమున్నది? (106). ఓ శుభమైనట్టిదానా! అట్టివారికి మోక్షము కూడ దుష్కరమైనట్టిదికాదు. ఇంక ధర్మ అర్థ కామముల గురించి చెప్పవలసినదేమున్నది? కావున ఇహ, పరముల రెండింటి విషయములందు ప్రియమైన భార్యయే మిక్కిలి మిత్రురాలు (107). ఆ భార్య సద్వంశమునందు జనించినదై, ప్రియభాషిణి కూడా ఐనచో, రూప, గుణములు గల పతివ్రతయైనచో సంపత్తులందు, ఆపత్తులందు కూడ సమానముగా నుండుదైనచో, అట్టి భార్యచేత ముల్లోకములందు కూడ సాధింపరానిది ఏమున్నది? (108). కావున ఓ కాంత! నీ తెలివి చేతనే నాకిట్టి శుభము ప్రాప్తించినది. ఇప్పటినుండి నీయొక్క ఉపదేశమే చేయదగినట్టిది. కాని నాకు మరొక్కటి ఏమి లేదు (109). పరలోకమునందు కాని, ధర్మమునందు కాని సత్పుత్రుని సహాయమువంటిది మరొకటి లేదు. అదేవిధముగా బాధితుడైన పురుషునికి భార్యకంటే సమానమైన

ఔషధము లేదు (110).

మూ॥ నిఃశ్రేయసపదప్రాప్యై తథా పాపస్య ముక్తయే।
గంగయా సదృశం నాస్తి శృణు చాన్యద్ వరాననే॥ ॥11॥

ధర్మార్థ కామ మోక్షాణాం ప్రాప్తయే పాపముక్తయే।
శివవిష్ణో రనన్యత్వజ్ఞానాన్నాస్త్యుత్తం ముక్తయే॥ ॥12॥

తస్మాత్తవ ధియా సాధ్వి సర్వమేతన్మనోగతమ్।
అవాప్తం చ శివాద్విష్ణోర్గంగాయాశ్చ ప్రసాదతః॥ ॥13॥

ఇంద్రత్వం మే స్థిరం చేతో మన్యే మిత్రబలాత్పునః।
వృషాకపిర్మమ సఖా యో జాతస్త్వప్సు భామిని॥ ॥114॥

త్వం చ ప్రియసఖీ నిత్యం నాన్యత్ప్రియతరం మమ।
తీర్థానాం గౌతమీ గంగా దేవానాం హరి శంకరౌ॥ ॥115॥

తస్మాదేభ్యః ప్రసాదేన సర్వం చేప్సితమవ్తవాన్।
మమ ప్రీతికరం చేదం తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్॥ ॥116॥

తస్మాదేతద్ధి యాచిష్యే దేవాన్సర్వాననుక్రమాత్।
అనుమన్యన్తు ఋషయో గంగా చ హరిశంకరౌ॥ ॥117॥

ఇంద్రీశ్వరే చాబ్జకే చ ఉభయోస్తీరయోః సురాః।
ఏకత్ర శంకరో దేవో హ్యపరత్ర జనార్దనః॥ ॥118॥

పావయన్ దండకారణ్యం సాక్షాద్విష్ణుస్త్రివిక్రమః।
అంతరే యాని తీర్థాని సర్వపుణ్య ప్రదాని చ॥ ॥119॥

అత్ర తు స్నానమాత్రేణ సర్వే తే ముక్తిమాప్నుయుః।
పాపిష్ఠాః పాపతో ముక్తిమాప్నుయుర్యే చ ధార్మిణః॥ ॥120॥

తేషాం తు పరమా ముక్తిః పితృభిః పంచపంచభిః।

తా॥ ఓ శుభానన! పాపవిముక్తి కొఱకు, అదేవిధముగా మోక్షపదప్రాప్తి కొఱకు గంగానదితో (గోదావరితో) సమానమైనది లేదు. అదియునుగాక మరొకటి వినుము (111). పాపవిముక్తిని కలిగించు ధర్మార్థ కామమోక్షముల ప్రాప్తి కొఱకు శివకేశవుల కంటే ఇతర ధర్మముల జ్ఞానము ముక్తి కొఱకైనట్టి ఇహమునందు లేవు (112). అందువలన ఓ సాధ్వి! నీ బుద్ధి ప్రభావముచేతనే నా మనోగతమంతయు కూడ శివకేశవుల వలననూ, గంగా అనుగ్రహము వలన కూడ పొందబడినది (113). ఓ భామిని! నీటియందు జన్మించినట్టివాడెవడైతే కలడో అట్టి వృషాకపి నా స్నేహితుడు. అట్టి మిత్రుని బలమువలననే నాకు మరల ఇంద్రత్వము, మనోస్థిరత్వము కూడ కలిగినదని నేను తలంచుతున్నాను (114). నీవు కూడా నాకు నిత్యము ప్రియ సఖివి. ఇంతకంటే నాకు మిక్కిలి ప్రియమైనట్టి దేది లేదు. తీర్థములలో గౌతమీ గంగ, దేవతలలో శివకేశవులు (115). అందువలన వీరి అనుగ్రహమువలననే

కోరినదంత పొందినవాడనైతిని. ముల్లోకములందు ప్రసిద్ధినొందిన ఈ తీర్థము నాకు ప్రీతికరమైనది (116). అందువలననే దేవతలనందరిని వరుసక్రమమున ఇదే కోరుతున్నాను. గంగా హరిశంకరులు ఋషులు కూడ అంగీకరింతురుగాక (117). ఇంద్రేశ్వరము అనునట్టిదియును, అబ్జకము అనునట్టిదియగు తీరముల రెండింటి యందు కూడ దేవతలందరు ఒకచోట శంకరు భగవానుడు, మరొకచోట జనార్దనుడు విలసిల్లుదురుగాక! (118). త్రివిక్రముడైన సాక్షాద్ విష్ణువే ఈ దండకారణ్యమును పావనముచేయుచున్నవాడై యుండునుగాక! ఈ రెండింటి మధ్యలోనున్న తీర్థము లెన్ని కలవో అవి అన్నియు కూడ పుణ్యప్రదములైనట్టివి (119). ఇక్కడ స్నానమాత్రముచేతనే అందరూ ముక్తిని పొందుదురు. పాపిష్ఠులు పాపము నుండి విముక్తిని పొందుదురు. ధార్మికులు ఎవరైతే కలరో వారు ఇటు, అటు ఐదు తరములతో పితృవర్గములతో పరమముక్తిని పొందుదురు.

మూ॥ అత్ర కించిచ్చ యే దద్యురర్థిభ్యస్తి మాత్రకమ్॥ ॥121॥

దాతృభ్యో హ్యక్షయం తత్స్యాత్ కామదం మోక్షదం తథా।
ధన్యం యశస్యమాయుష్యమారోగ్యం పుణ్యవర్ధనమ్॥ ॥122॥

ఆఖ్యానం విష్ణుసంభ్వోశ్చత్వా స్నానాచ్చ ముక్తిదమ్।
అస్య తీర్థస్య మాహాత్మ్యం యే శృణ్వన్తి పఠన్తి చ॥ ॥123॥

పుణ్యభాజో భవేయుస్తే తేభ్యోఽత్రైవ స్మృతీర్భవేత్।
శివ విష్ణోరశేషాఘ సంఘవిచ్ఛేదకారిణీ।
యాం ప్రార్థయన్తి మునయో విజితేంద్రియమానసాః॥ ॥124॥

బ్రహ్మోవాచ :-

మూ॥ భవిష్యత్యేవమేవతి తం దేవా ఋషయోఽబ్రువన్।
గౌతమ్యా ఉత్తరే పారే తీర్థానాం మోక్షదాయినామ్॥ ॥125॥

దేవర్షిసిద్ధసేన్యానాం సహస్రాణ్యథ సప్త వై।
తథైవ దక్షిణే తీరే తీర్థాన్యేకా దశైవ తు॥ ॥126॥

అబ్జకం హృదయం ప్రోక్తం గోదావర్యా మునీశ్వరైః।
విశ్రామస్థానమీశస్య విష్ణోర్బ్రహ్మణ ఏవ చ॥ ॥127॥

తా॥ ఇంకను ఇక్కడ ఏవరైతే యాచకులకు కొంచెము నూలు మాత్రమైన (లేదా నువ్వుగింజ ప్రమాణమైననూ) ఇత్తురో, అట్టి దానము దాతలకు అనంతమైన అభీష్టము కలిగించునట్టిది. అదేవిధముగా మోక్షమును కూడ కలిగించును. విష్ణు, శంభుల ఆఖ్యానము, ధన్యమైనట్టిది. యశస్సు, ఆయుష్యము, ఆరోగ్యములను కలుగించునట్టిది. పుణ్యమును వృద్ధిగావించునట్టిది. ఇట్టి ఈ ఉపాఖ్యానమును తెలిసికొని, స్నానము గావించుటవలన ముక్తి కలిగించునట్టిది. ఈ తీర్థము యొక్క మాహాత్మ్యమును ఎవరైతే విందురో, పఠింతురో అట్టివారు పుణ్యభోక్కులగుదురు. వారికి ఇక్కడనే ఈలోకమునందే సమస్త పాపసమూహములను వినాశము చేయు శివకేశవుల స్మృతి కలుగును. అట్టి స్మృతినే ఇంద్రియ, మనస్సులను జయించిన మునులు (పొందవలెనని) కోరుదురు అని ఇంద్రుడు పలికినాడు (121-124).

బ్రహ్మ అన్నాడు :- దేవతలు, ఋషులు కూడ 'అట్లే జరుగగలదు' అని పలికినారు. గోదావరీ ఉత్తర తీరమునందు మోక్షమును కలిగించునట్టి తీర్థములు దేవ, ఋషి, సిద్ధులచే సేవించబడునట్టివి ఏడు వేలు విలసిల్లినవి. అదేవిధముగా దక్షిణ తీరమునందు పదకొండు తీర్థములు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల విశ్రామస్థానములై మునీశ్వరులచే గోదావరీ హృదయముగా పేర్కొనబడు అబ్జక క్షేత్రముగా ప్రసిద్ధినొందినది **(125-127).**

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే గౌతమ్యుత్తర కూలస్థేంద్రేశ్వరాది సప్త సహస్ర తీర్థ దక్షిణ కూలస్థాపస్తంబసోమేశ్వర ఫేనాసంగమ వృషాకపాబ్జక వైష్ణవ హనుమత్తీర్థ మార్జారేత్యాద్యేకాదేశ తీర్థ వర్ణనం నామైకోన త్రింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షష్టితమోఽధ్యాయః॥

ఇది శ్రీ మహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందలి తీర్థమాహాత్మ్యము కొరిడె విశ్వనాథశర్మచే కావించబడిన ఆంధ్రానువాదమున గౌతమీనది యొక్క ఉత్తర తీరమందలి ఇంద్రేశ్వరాది ఏడు వేల తీర్థముల మరియు దక్షిణ తీరమునందలి ఆపస్తంబ, సోమేశ్వర, ఫేనా సంగమ, వృషాకపాబ్జ వైష్ణవ హనుమత్తీర్థ మార్జారము మొదలైన పదకొండు తీర్థముల వర్ణనము అను ఒక వంద ఇరువది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.
గౌతమీ మాహాత్మ్యమునందు అరువదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ఏకషష్ఠితమోఽధ్యాయః

61. ఆపస్తంబ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆపస్తంబమితిఖ్యాతం తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్।
స్మరణాదప్యశేషాఘ సంఘ విధ్వంసనక్షమమ్॥ ॥1॥

ఆపస్తంబో మహాప్రాజ్ఞో మునిరాసీన్మహాయశాః।
తస్య భార్యాఽక్షసూత్రేతి పతిధర్మ పరాయణా॥ ॥2॥

తస్య పుత్రో మహాప్రాజ్ఞ! కర్కినామాఽథ తత్త్వవిత్।
తస్యాఽఽశ్రమమనుప్రాప్తో హ్యగస్త్యో మునిసత్తమః॥ ॥3॥

తమగస్త్యం పూజయిత్వా ఆపస్తంబో మునీశ్వరః।
శిష్యైరనుగతో ధీమాంస్తం ప్రష్టుముపచక్రమే॥ ॥4॥

ఆపస్తంబ ఉవాచ :-
త్రయాణాం కో ను పూజ్యః స్యాద్దేవానాం మునిసత్తమ।
భుక్తిర్ముక్తిశ్చ కస్మాద్వా స్యాదనాదిశ్చ కో భవేత్।। ।।5।।

అనన్తశ్చాపి కో విప్ర! దేవానామపి దైవతమ్
యజ్ఞైః క ఇజ్యతే దేవః కో వేదేష్వనుగీయతే।।
ఏవం మే సంశయం ఛేత్తుం వదాగస్త్య మహామునే!।। ।।6।।

అగస్త్య ఉవాచ :-
ధర్మార్థకామమోక్షాణాం ప్రమాణం ఉచ్యతే।
తత్రాపి వైదికః శబ్దః ప్రమాణం పరమం మతః।। ।।7।।

వేదేన గేయతే యస్తు పురుషః స పరాత్పరః।
మృతోఽపరః స విజ్ఞేయో హ్యమృతః పర ఉచ్యతే।। ।।8।।

యోఽమూర్తః స పరో జ్ఞేయో హ్యపరో మూర్త ఉచ్యతే।
గుణాభివ్యాప్తిభేదేన మూర్తోఽసౌ త్రివిధో భవేత్।। ।।9।।

బ్రహ్మ విష్ణు శివశ్చేతి ఏక ఏవ త్రిధోచ్యతే।
త్రయాణామపి దేవానాం వేద్యమేకం పరం హి తత్।। ।।10।।

ఏకస్య బహుధా వ్యాప్తిర్గుణకర్మ విభేదతః।
లోకానాముపకారార్థమాకృతిత్రితయం భవేత్।। ।।11।।

యస్తత్వం వేత్తి పరమం స చ విద్వాన్న చేతరః।
తత్ర యో భేదమాచష్టే లింగభేదీ స ఉచ్యత్।। ।।12।।

ప్రాయశ్చిత్తం న తస్యాస్తి యశ్చైషాం వ్యాహరేద్భిదమ్।
త్రయాణామపి దేవానాం మూర్తిభేదః పృథక్ పృథక్।। ।।13।।

వేదాః ప్రమాణం సర్వత్ర సాకారేషు పృథక్ పృథక్।
నిరాకారం చ యత్త్వేకం తత్తేభ్యః పరమం మతమ్।। ।।14।।

తా।। బ్రహ్మదేవుడు అన్నాడు :- కేవలము స్మరణము మాత్రముననే సమస్త పాపములను విధ్వంసము గావించగలదైన ఆపస్తంబమను పేరుగల తీర్థము ముల్లోక విశ్రుతమైనది (1). పూర్వకాలమున మహాయశస్కుడు, మహాప్రాజ్ఞుడును ఐన ఆపస్తంబుడు అను ముని ఉండేవాడు. ఆతని భార్య 'అక్షసూత్ర' అను పేరుగలది. పతిభక్తి పరాయణురాలు (2). అతని పుత్రుడు మిక్కిలి విజ్ఞానవంతుడైన 'కర్కి' అను పేరుగలవాడు తత్త్వవేత్త. ఒక్కసారి ఆతని ఆశ్రమమునకు అగస్త్యుడను మునిశ్రేష్ఠుడు వచ్చినాడు (3). ఆ అగస్త్యమునిని ఆపస్తంబ మునీశ్వరుడు పూజించినవాడై శిష్యులతో కూడ కలిసినవాడై ఆ బుద్ధిమంతుడైన ఆపస్తంబుడు అగస్త్య మహర్షిని ఇట్లు అడిగినాడు (4).

ఆపస్తంబుడు అన్నాడు :- ఓ మునిశ్రేష్ఠుడ! త్రిమూర్తులగు దేవతలలో పూజింపతగినట్టి దేవత ఎవరు? ఏ దేవతవలన భుక్తి, ముక్తి కలుగుతున్నది? అనాదియైన దేవుడు ఎవరు? **(5)** ఓ బ్రాహ్మణ! అంతము కూడ లేనట్టి దేవుడు ఎవరు? దేవతలకు కూడ పూజింపదగిన దేవత ఎవరు? యజ్ఞములచేత పూజింపబడు దేవుడెవరు? వేదములందు స్తుతించబడునట్టి దేవుడు ఎవరు? ఓ అగస్త్య మహాముని! ఇట్టి నా సంశయమును నివృత్తిని గావించుటకై చెప్పుము" అని పలికినాడు **(6).**

అగస్త్యుడు అన్నాడు :- ధర్మ, అర్థ, కామ, మోక్షములు అను చతుర్వర్గములకు ప్రమాణము శబ్దమని చెప్పబడుచున్నది. అందులోనూ వేదప్రోక్తమైన శబ్దము ఉత్కృష్ట ప్రమాణముగా తలంచబడుతున్నది **(7).** వేదముల చేత గానము చేయబడుచున్నవాడు ఎవ్వడో, అట్టి పురుషుడే పరాత్పరుడు. మృతుడు (నశింపబడువాడు) నట్టి నాతడు అపరుడుగాను తెలిసికొనాలి. అమృతుడు (అవినాశకుడు, అనంతుడు) ఐనట్టివాడే 'పరుడు'గా (పరబ్రహ్మ) చెప్పబడుచున్నాడు **(8).** అపరుడు మూర్తీభవించిన ఆకృతిగలవాడుగా తెలిసికొనవలెను. పరుడు (పరబ్రహ్మ) నిరాకార స్వరూపుడుగా చెప్పబడుచున్నాడు. సత్త్వరజస్తమోగుణముల మూడింటి వ్యాప్తి భేదముచేత మూర్తస్వరూపుడ (అపరుడు) మూడు విధములు గలవాడగుచున్నాడు **(9).** అపరుడు ఒక్కడే బ్రహ్మవిష్ణు, మహేశ్వరులు అని మూడు విధములుగా చెప్పబడుచున్నాడు. ఈ ముగ్గురు దేవతలను పరబ్రహ్మ ఒక్కడినిగానే తెలిసికొనవలెను **(10).** గుణకర్మల విభేదముననుసరించి, ఒక్క పరబ్రహ్మకే బహువిధములైన వ్యాప్తి కలుగుచున్నది. లోకముల ఉపకారము కొఱకు మూడు విధములైన ఆకృతులు కలుగుచున్నవి **(11).** ఎవడైతే ఈ పరమతత్త్వమును గుర్తించుతున్నాడో! అట్టి నరుడే విద్వాంసుడు. కాని ఇతరుడు కాడు. ఈ విషయమున ఎవరైతే భేదమును చెప్పునో, అట్టివాడు లింగభేదిగా చెప్పబడుచున్నాడు **(12).** ఎవడైతే ఈ ముగ్గురికి భేదమున్నట్లు వ్యవహరించునో, అట్టివానికి ప్రాయశ్చిత్తము లేదు. త్రిమూర్తులైన దేవతలలో ఆకృతి భేదము విడివిడిగా నున్నది **(13).** సాకారులైన ముగ్గురియందు అన్నిట్టియందు వేదమే వేరువేరు ప్రమాణములను చెప్పుచున్నది. ఏదైతే నిరాకారమైన పరబ్రహ్మ ఒక్కటే కలదో, అట్టి పరబ్రహ్మమే ఈ త్రిమూర్తులకంటే పరమమైనదిగా తలంచబడుచున్నది **(14)** అని పలికినాడు.

ఆపస్తంబ ఉవాచ :-

మూ॥ నానేన నిర్ణయః కశ్చిన్మయాఽత్ర విదితో భవేత్।
తత్రాప్యత్ర రహస్యం యత్తద్విమృశ్యాఽఽశు కీర్త్యతామ్।
నిః సంశయం నిర్వికల్పం భాజనం సర్వసంపదామ్॥ **॥15॥**

బ్రహ్మోవాచ :-
ఏతదాకర్ణ్య భగవానగస్త్యో వాక్యమబ్రవీత్॥ **॥16॥**

అగస్త్య ఉవాచ :-
యద్యప్యేషాం న భేదోఽస్తి దేవానాం తు పరస్పరమ్।
తథాఽపి సర్వసిద్ధిః స్యాచ్ఛివాదేవ సుఖాత్మనః॥ **॥17॥**

ప్రపంచస్య నిమిత్తం యత్తజ్జ్యోతిశ్చ పరం శివః।
తమేవ సాధయ హరం భక్త్యా పరమయా మునే!
గౌతమ్యాం సకలాఘ్ఘ సంహర్తా దండకే వనే **॥18॥**

బ్రహ్మోవాచ :-
ఏతచ్ఛ్రుత్వా మునేర్వాక్యం పరాం ప్రీతిముపాగతః।
భుక్తిదో ముక్తిదః పుంసాం సాకారోఽథ నిరాకృతిః॥ ॥19॥

సృష్ట్యాకారస్తతః శక్తః పాలనాకార ఏవ చ।
దాతా చ హన్తి సర్వం యో యస్మాదేతత్సమాప్యతే॥ ॥20॥

అగస్త్య ఉవాచ :-
బ్రహ్మాకృతిః కర్తృరూపావైష్ణవీ పాలనీ తథా।
రుద్రాకృతిర్నిహన్త్రీ సా సర్వవేదేషు పఠ్యతే॥ ॥21॥

బ్రహ్మోవాచ :-
ఆపస్తంబస్తదా గంగాం గత్వా స్నాత్వా యతవ్రతః।
తుష్టావ శంకరం దేవం స్తోత్రేణానేన నారద! ॥22॥

తా॥ ఆపస్తంబు అన్నాడు :- "ఈ నిర్ణయముచేత నాకు ఏమి అర్థం అగుచూలేదు. ఇట్టి దీనియందుకూడ రహస్యమైన విషయమైనదేదో బాగుగా విచారించి, వివరించబడవలెను. ఎందుకనగా ఎట్టి సంశయము లేనట్టిది, ఎట్టి ఇతర వికల్పములు (విభిన్న మార్గములు) లేనట్టిది సకల సంపదలకు పాత్రమగును (15)".

బ్రహ్మ అన్నాడు :- అని ఆపస్తంబుని మాటలు విని, భగవంతుడు (పూజ్యుడు) అగస్త్యుడు ఇట్లు పలికినాడు(16).

అగస్త్యుడు అన్నాడు :- "ఈ దేవతల మువ్వురిలో పరస్పరము భేదము లేనప్పటికినీ కూడ ఆనందస్వరూపుడగు శివునివలననే సర్వసిద్ధి కలగును (17). ప్రపంచమునకు నిమిత్తమైనట్టిది ఏదైతే తలంచబడుతున్నదో, అట్టి పరంజ్యోతి శివుడే! కావున అట్టి శివుడినే పరమభక్తితో సాధించుము ఓ మహర్షి! (18)" అన్నాడు.

బ్రహ్మ అన్నాడు :- ఇట్టి అగస్త్యమహర్షి వచనము విని మిక్కిలి ఆనందమును పొందినాడు. పురుషులకు భుక్తిని, ముక్తిని ఇచ్చునట్టివాడు, నిరాకారుడునూ, సాకారుడును ఐనట్టివాడగు పరుడు సృష్టిస్వరూపుడు, సమర్థుడైన పరిపాలన స్వరూపుడును కూడ సర్వమును ఇచ్చునట్టివాడు, సర్వమును సంహరించువాడు ఈ జగత్తు ఎవ్వని వలన ప్రళయమున ముగించబడుచున్నదో అట్టివాడు ఈశ్వరుడు (19, 20)".

అగస్త్యుడు అన్నాడు :- బ్రహ్మరూపము జగత్సృష్టిని కావించునట్టిది. అదేవిధముగా విష్ణుసంబంధమైనది జగత్పాలకమైనది. రుద్రాకృతి జగల్లయము కావించునట్టిది. అను ఈ విషయము వేదములన్నింటియందు చెప్పబడుచునే యున్నది (21)". అని

బ్రహ్మ అన్నాడు :- ఓ నారద! అది వినిన ఆపస్తంబుడు అప్పుడు గంగకు వెళ్లి, స్నానము గావించి, వ్రతనిష్ఠాపరుడై ఈ స్తోత్రముచేత మహాదేవుడైన శంకరుడిని సంతోషపెట్టెను (22).

ఆపస్తంబు ఉవాచ :-
మూ॥ కాష్ఠేషు వహ్నిః కుసుమేషుగంధో
బీజేషు వృక్షాది దృషత్సుహేమ।
భూతేషు సర్వేషు తథాఽస్తి యోవై,

తం సోమనాథం శరణం వ్రజామి॥ ॥23॥
యో లీలయా విశ్వమిదం చకార
ధాతా విధాతా భువనత్రయస్య।
యో విశ్వరూపః సదసత్పరో యః
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥24॥
యం స్మృత్య దారిద్ర్యమహాభిశాపఒ
రోగాదిభిర్ న స్పృశ్యతే శరీరీ
యమాశ్రితాశ్చేప్సితమాప్నువన్తి
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥25॥
యేన త్రయీధర్మమవేక్ష్య పూర్వం,
బ్రహ్మాదయస్తత్ర సమీహితాశ్చ।
ఏవం ద్విధౌ యేన కృతం శరీరం
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥26॥
యస్మై నమో గచ్ఛతి మంత్రపూతం,
హుతం హవిర్యా చ కృతా చ పూజా,
దత్తం హవిర్యేన సురా భజన్తే,
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥27॥
యస్మాత్ పరం నాన్యదస్తి ప్రశస్తం
యస్మాత్ పరంనైవ సుసూక్ష్మమన్యత్।
యస్మాత్ నో మహతాం మహచ్చ
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥28॥
యస్యాజ్ఞయా విశ్వమిదం విచిత్రం
అచింత్యరూపం వివిధం మహచ్చ
ఏకక్రియం యద్వదనుప్రయాతి
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥29॥
యస్మిన్‌విభూతిః సకలాధిపత్యం
కర్తృతదాతృత్వమహత్వమేవ।
ప్రేతిర్యశః సౌఖ్యమనాదిధర్మః
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥30॥
నిత్యం శరణ్యః సకలస్య పూజ్యో,
నిత్యం ప్రియో యః శరణాగతస్య।

నిత్యం శివో యః సకలస్య రూపం
సోమేశ్వరం తం శరణం వ్రజామి॥ ॥31॥

బ్రహ్మోవాచ :-
తతః ప్రసన్నో భగవానాహ నారద! తం మునిం।
స్వరంవృణ్వీతి చాఽఽహ త మ్
ఆత్మార్థం చ పరార్ధం చ ఆపస్తంబోఽబ్రవీచ్ఛివమ్॥ ॥32॥

సర్వాన్ కామానాప్నుయుస్తే యే స్నాత్వా దేవమీశ్వరమ్।
పశ్యేయుర్జగతామీశమస్త్విత్యాహ శివో మునిమ్॥ ॥33॥

తతః ప్రభృతి తత్తీర్థ మాపస్తంబముదాహృతమ్।
అనాద్యవిద్యాతిమిరవ్రాతనిర్మూలనక్షమమ్॥ ॥34॥

తా॥ ఆపస్తంబుడన్నాడు :- కట్టెలలో అగ్నిగా, పువ్వులలో సుగంధముగా, బీజములలో వృక్షాది రూపముగా రాళ్లలో బంగారముగా అదేవిధముగా సమస్త ప్రాణులలో జీవరూపముగా నెవ్వడున్నాడో అట్టి సోమనాథుడిని శరణు పొందుతున్నాను (23). ఎవడైతే లీలామాత్రముగా ఈ జగత్తును సృష్టించినాడో, ఎవడైతే భువనత్రయమునకు దాత, విధాతయైనవాడో, ఎవడైతే జగద్రూపుడో, ఎవడైతే సదసత్తులకంటె భిన్నమైనవాడో, అట్టి సోమేశ్వరుడిని శరణు పొందుచున్నాను (24).

ఎవరిని స్మరించుటచేత ప్రాణి దారిద్ర్యమహాభిశాప, రోగాదుల చేత అంటుకొనబడడో, ఎవరిని ఆశ్రయించినవారై అభీష్టములను పొందుచున్నారో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నాను (25).

ఆదికాలమున ఎవరిచేతనైతే బ్రహ్మాదులు వేదజ్ఞానమును పొంది, సమాధి స్థితిని పొందినారో, ఎవరిచేత ప్రకృతి పురుషరూపమైన రెండు విధములైన ఆకృతి గావించబడినదో అట్టి సోమేశ్వరుడిని శరణు పొందుచున్నాను (26).

నమస్కారము ఎవరికొఱకు వెళ్లుచున్నదో, అదేవిధముగా పవిత్రమైన మంత్రము, హవన గావించబడిన హవిస్సు, కావించబడిన పూజ, ఎవరిని చేరుకొంటున్నదో, ఇవ్వబడిన హవిస్సు ఎవరిచేత దేవతలు గ్రహించుతున్నారో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నాను (27).

ఎవరికంటె ఉత్కృష్టమైనది మరొకటి లేదో, ఎవరికంటే మిక్కిలి సుసూక్ష్మమైనది మరొకటి లేదో, మహత్తులకే మహత్తు ఐనట్టిది కూడ ఇతరమైనది ఎవరికంటే లేదో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నాను (28).

ఎవని ఆజ్ఞచేతనైతే విచిత్రమైనట్టిది, ఊహకు అందనట్టిది, వివిధమైనట్టిది, గొప్పదైనట్టిదియునూ అగు ఈ జగత్తు ఏకక్రియ కలిగినట్లుగా అనుసరించుచున్నదో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నాను (29). ఎవనియందు సమస్త విభూతి (సంపద), సకలాధిపత్యము, కర్తృత్వ, దాతృత్వ (దానస్వభావము) మహత్త్వములు, ప్రీతి, యశస్సు, సౌఖ్యము, అనాదిధర్మము అంతర్లీనములై యున్నవో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నాను (30). ఎవరైతే, నిత్యము శరణమునిచ్చువాడో, ప్రతి ప్రాణికి పూజ్యుడైనవాడో, శరణు పొందినవానికి నిత్యము ప్రియమైనవాడో, నిత్యము మంగళ స్వరూపుడో, ప్రతి ప్రాణి వస్తుజాతము యొక్క రూపమైనట్టివాడో, అట్టి సోమేశ్వరుని శరణు పొందుచున్నానను (31)" అని స్తుతించినాడు.

బ్రహ్మ అన్నాడు :- ఓ నారద! అటుపిమ్మట ప్రసన్నుడైన భగవంతుడు ఆ మునితో వరము కోరుకొమ్మని పలికినాడు. అప్పుడు తనకొఱకు లోకప్రయోజనముకొఱకు కూడ ఆపస్తంభుడు "ఎవరైతే ఈ తీర్థమునందు స్నానము గావింతురో, జగదీశ్వరుని (శివుని) దర్శింతురో వారు తమ అభీష్టములను పొందవలయును" అని కోరినాడు. అందులకు శివుడు మునితో 'అట్లే అగును' అని అనుగ్రహించినాడు (32, 33). అప్పటి నుండి ఆ తీర్థము అనాద్యజ్ఞాన రూపమైన అంధకార సమూహమును నిర్మూలించుటలో సమర్థవంతమైనదై ఆపస్తంబ తీర్థముగా చెప్పబడుచున్నది (34).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
దక్షిణకూలస్థాపస్తంబ సోమేశ్వర తీర్థ వర్ణనం నామ త్రింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకషష్టితపోఽధ్యాయః॥

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు గల తీర్థమాహాత్మ్యమున కొరిడె విశ్వనాథశర్మచే కావించబడిన
ఆంధ్రానువాదమున దక్షిణ కూలమునందు గల ఆపస్తంబ, సోమేశ్వర తీర్థవర్ణనము
అను నూట ముప్పదవ అధ్యాయము సమాప్తమైనది.
గౌతమీ మాహాత్మ్యమునందు అరువదవ ఒకటవ అధ్యాయము సమాప్తమైనది.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకత్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే ద్విషష్టితమోఽధ్యాయః

62. యమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ యమతీర్థమితి ఖ్యాతం పితౄణాం ప్రీతివర్ధనమ్।
అశేష పాపశమనం తత్ర వృత్తమిదం శ్రుణు॥ ॥1॥

తత్రాఽఽఖ్యానమిదం త్వాసీదితిహాసం పురాతనమ్।
సరమేతి ప్రసిద్ధాఽస్తి నామ్నా దేవశునీ మునే! ॥2॥

తస్యాః పుత్రౌ మహాశ్రేష్ఠౌ శ్వానౌ నిత్యం జనానను।
గామినౌ పవనాహారౌ చతురక్షౌ యమప్రియౌ॥ ॥3॥

గా రక్షతి స్మ దేవానాం యజ్ఞార్థం కల్పితాన్‌పశూన్।
రక్షన్తీమనుజగ్ముస్తే రాక్షసా దైత్యదానవాః॥ ॥4॥

రక్షన్తీం తాం మహాప్రాజ్ఞాః శ్వానయోర్మాతరం శునీమ్।
ప్రలోభయిత్వా వివిధైర్వాక్యైర్దానైశ్చ యత్నతః॥ ॥5॥

హృతా గా రాక్షసైః పాపైః పశ్వర్థే కల్పితాః శుభాః।
తత ఆగత్య సా దేవానిదమాహ క్రమాచ్ఛునీ॥ ॥6॥

సరమోవాచ :-

మాం బద్ధ్వా రాక్షసైః పాశైస్తాడయిత్వా ప్రహారకైః।
నీతా గా యజ్ఞసిద్ధ్యర్థం కల్పితాః పశవః సురాః॥ ॥7॥

బ్రహ్మోవాచ :-
తస్యా వాచం నిశమ్యాఽఽశు సురాన్ ప్రాహ బృహస్పతిః॥ ॥8॥

బృహస్పతి రువాచ :-

ఇయం వికృతరూపాఽఽస్తే అస్యాః పాపం చ లక్షయే।
అస్యా మతేన తా గావో నీతా నాన్యేన హేతునా।
పాపేయం సుకృతీ వేతి లక్ష్యతే దేహచేష్టితైః॥ ॥9॥

బ్రహ్మోవాచ :-

తద్గురోర్వచనాచ్ఛక్ర పదా తాం ప్రాహరచ్ఛునీమ్।
పదాఘాతాత్తదా తస్యా ముఖాత్ క్షీరం ప్రసుస్రువే॥ ॥10॥

పునః ప్రాహ శచీర్భర్తా క్షీరం పీతం త్వయా శుని।
రాక్షసైశ్చ తదా దత్తం తస్మాన్నీతాస్తు గా మమ॥ ॥11॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పినాడు :- యమ తీర్థం అనునది పితృదేవతలకు ప్రీతిని పెంపొందించునట్టిది. అశేష పాపములను ఉపశమింపజేయునట్టి దాని వృత్తాంతమునిట్టిదానిని వినుము (1). ఓ మహర్షి! ఆ తీర్థమును గురించి ప్రాచీనమైన ఇతిహాసమునకు సంబంధించిన ఒక ఆఖ్యానము ఇట్లున్నది. పురాతనమున 'సరమ' అను ప్రసిద్ధురాలగు దేవశునక స్త్రీ ఉండెడిది (2). ఆమెకు మహాశ్రేష్ఠములైన పుత్రులగు రెండు శునకములుండెడివి. నాలుగు కన్నులుగలవగు ఆ శునకములు రెండు వాయుభక్షకములై నిత్యము దేవతలననుసరించుచున్నవై, యమునికి ప్రియములైనవి (3). ఆ సరమ దేవతల యజ్ఞముకొఱకు పోషింపబడు పశువులైన, గోవులను రక్షించుచుండెడిది. అట్లు రక్షిస్తున్నటి సరమను దైత్య దానవులు, రాక్షసులు అనుసరించుచుండెడివారు (4). మిక్కిలి తెలివిగలవారై వారు పశురక్షకురాలైన శునకముల రెండింటి తల్లియైన ఆ సరమయను శునకమును వివిధములైన వాక్యములతో, దానములతో మోసగించి (5) ఒకసారి యజ్ఞపశువులుగానున్న గోవులను పాపాత్ములగు రాక్షసులు దొంగలించినారు. అందువలన ఆ శునకము దేవతల దగ్గరకు వెళ్లి వారితో ఇట్లన్నది (6).

సరమ అన్నది :- "ఓ దేవతలారా! రాక్షసులు నన్ను బంధించి పాశములచేత బంధించి, కొట్టి యజ్ఞసిద్ధికొఱకై కల్పించబడన పశువులను, గోవులను అపహరించుకొని వెళ్లినారు (7)" అని.

బ్రహ్మ మరల ఇట్లు చెప్పినాడు :- ఆమె మాటలను విని వెంబడే బృహస్పతి దేవతలతో అన్నాడు (8).

బృహస్పతి అన్నాడు :- ఇది ఈమె వికృత రూపమే అగును. ఈ విషయమున ఈమె దోషమే నాకు

అగుపించుచున్నది. ఈమె ఇష్టప్రకారమే ఆ గోవులు తీసుకొని పోబడినవి. అంతేకాని మరోకారణముగా కావు. ఈ పాపాత్మురాలు దేహ చేష్టలచేత తనను నిర్దోషురాలుగా చూపించుచున్నది (9)" అని.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఆ బృహస్పతి మాటవలన ఇంద్రుడు ఆ సరమను తన పాదముతో తన్నినాడు. పాదఘాతమువలన ఆ శునక ముఖమునుండి పాలు కారినవి (10). అది చూసి శచీపతియైన ఇంద్రుడు మరల "ఓ శునకమా! అప్పుడు రాక్షసులచేత ఇవ్వబడిన పాలు నీచే త్రాగబడినవి. అందువలన నీవే నా గోవులను తీసుకొని రమ్ము" అని అన్నాడు (11).

సరమోవాచ :-

మూ॥ నాపరాధోఽస్తి మేనాథ! న చాన్యస్యాపి కస్యచిత్।
నాపరాధో న చోపేక్షా మమాస్తి త్రిదశేశ్వర!
తస్మాద్రుష్టోఽసి కిం నాథ! రిపవో బలినస్తు తే॥ ॥12॥

బ్రహ్మోవాచ :-

తతో ధ్యాత్వా దేవగురుర్జ్ఞాత్వా తస్యా విచేష్టితమ్।
సత్యం శక్రం త్వయం దుష్టా రిపూణాం పక్షకారిణే॥ ॥13॥

తతః శశాప తాం శక్రః పాపిష్ఠే! త్వం శునీ భవ।
మర్త్యలోకే పాపభూతా అజ్ఞానాత్పాపకారిణీ॥ ॥14॥

తదేంద్రస్య తు శాపేన మానుషే సా వ్యజాయత!
యథా శప్తా మఘవతా పాపాత్సా హ్యతిభీషణా॥ ॥15॥

గావో యా రాక్షసైర్నీతాస్తాసామానయనాయ చ।
యత్నం కుర్వన్సుపతిర్విష్ణవే తన్యవేదయత్॥ ॥16॥

విష్ణుర్దైత్యాంశ్చ దనుజాన్గోహర్తౄశ్చైవ రాక్షసాన్।
హన్తుం ప్రయత్నమకరోజ్జగృహే చిహద్ధనుః॥ ॥17॥

శార్ఙ్గం యల్లోక విఖ్యాతం దైత్యనాశనమేవ చ।
జితారిః పూజితో దేవైః స్వయం స్థిత్వా జనార్దనః॥ ॥18॥

యత్ర వై దండకారణ్యే శార్ఙ్గపాణిర్జగత్ప్రభుః।
తత్రస్తాన్దైత్యదనుజాన్రాక్షసాంశ్చ బలీయసః॥ ॥19॥

పునర్జఘ్ను స వై విష్ణుర్గా యైర్నీతాశ్చ రాక్షసైః।
తత్ర వై దండకారణ్యే శార్ఙ్గపాణిరితి శ్రుతాః॥ ॥20॥

యుద్ధ్యమానస్తతో విష్ణుర్దితిజై రాక్షసైః సహ।
తే జగ్ముర్దక్షిణామాశాం విష్ణోస్త్రాసాన్మహామునే॥ ॥21॥

తా॥ సరమ అన్నది :- "ఓ ప్రభు! నా అపరాధము లేదు. మరితరుని దెవరిది కూడా అపరాధము లేదు. నా అపరాధము లేదు. నా నిర్లక్ష్యము కూడ లేదు. ఓ త్రిదిశేశ్వర! నీ శత్రువులు బలవంతులు అందువలన ఓ నాథ! నన్నెందులకు నిందించుతున్నావు?" అని (12).

బ్రహ్మ అన్నాడు :- అప్పుడు దేవగురువు ధ్యానించి, ఆమె విచేష్టితమైన కర్మను తెలిసికొని "ఇంద్ర! ఈమె నిజముగానే దుష్టురాలు. శత్రువుల పక్షమున నడచుకొనునట్టిది (13)" అని అన్నాడు. అందులకు ఇంద్రుడు "ఓ పాపిష్ఠురాలా! నీవు మనుష్యలోకమున అజ్ఞానమున పాపముల నాచరించు పాపభూతురాలవైన ఆడ కుక్కవు కమ్ము" అని శపించినాడు (14). అట్టి ఇంద్రుని శాపకారణముచేత ఆమె మనుష్యలోకమున ఇంద్రునిచే శపించబడినట్లు పాపకార్యాచరణము వలన అతి భయంకరమైనదిగా జన్మించినది (15). రాక్షసులచేత ఏవైతే గోవులు తీసుకొని పోబడినవో వాటి తీసుకొని వచ్చుటకై ప్రయత్నము చేయుచున్నవాడై దేవేంద్రుడు విష్ణువునకు అట్టి విషయమును నివేదించినాడు (16). మహావిష్ణువు గోచోరులైన దైత్య, దనుజ, రాక్షసులను కూడ సంహరించుటకై ఉద్యుక్తుడైనాడు ధనుస్సును గ్రహించినాడు (17). ఏ ధనస్సు దైత్యుల నాశనమొనరించునట్టిదిగా లోకమునందు ప్రసిద్ధినొందినట్టిదో ఏ ధనస్సును పట్టుకొని శత్రువులను జయించునట్టి జనార్దనుడు దేవతలచే పూజింపబడుచున్నవాడో (18) అట్టి శార్ఙ్గ ధనస్సును చేతియందు ధరించినవాడై జగత్ప్రభువైన మహావిష్ణువు దండకారణ్యమునందు అట్టి దండకారణ్యమున ఉన్న బలవంతులైన దైత్య, దనుజ, రాక్షసులను (19) ఎవరైతే గోవులను తీసుకొని వెళ్లినారో అట్టి వారినందరిని సంహరించినాడు. అట్టి దండకారణ్యమున శార్ఙ్గపాణిగా ప్రసిద్ధినొందినాడు (20). దితిజులైన రాక్షసులతో యుద్ధము విష్ణువు గావించుచుండగానే ఆ రాక్షసులు విష్ణు భయమువలన దక్షిణదిక్కునకు వెళ్లినారు. ఓ మహామతి! (21)

మూ॥ అన్వగచ్ఛత్తతో విష్ణుస్తానేవ పరమేశ్వరః।
గరుత్మతా తానవాప్య శార్ఙ్గ ముక్తైర్మనోజవైః॥ ॥22॥

బాణైస్తాన్వ్యాహనద్విష్ణుర్గంగాయా ఉత్తరే తటే।
దేవారయః క్షయం నీతా విష్ణునా ప్రభవిష్ణునా॥ ॥23॥

శార్ఙ్గ ముక్తైర్మహావేగైః సుస్నైశ్చ సుమంత్రితః।
క్షయం ప్రాప్తా విష్ణుబాణైస్తతస్తే దేవశత్రవః॥ ॥24॥

గావోలబ్ధా యత్ర దేవైర్బాణతీర్థం తదుచ్యతే।
వైష్ణవం లోకవిదితం గోతీర్థం చేతి విశ్రుతమ్॥ ॥25॥

పశ్వర్థే కల్పితా గావో గంగాయా దక్షిణే తటే।
ప్రద్రుతాస్తే సురాః సర్వే గంగాయా సంన్యవేశయత్॥ ॥26॥

తన్మధ్యే కారయామాసుర్ద్వీపం చైవాఽఽశ్రయం గవామ్।
తైర్గోభిస్తత్ర గంగాయాం సురయజ్ఞో వ్యజాయత॥ ॥27॥

యజ్ఞతీర్థం తు తత్ప్రోక్తం గోద్వీపం గంగ మధ్యతః।
దేవానం యజనం తచ్చ సర్వకామప్రదం శుభమ్॥ ॥28॥

స్వయం మూర్తిమతీ భూత్వా గంగాశక్తిర్మహాద్యుతే।
అసారాపారసంసారసాగరోత్తరణే తరిః।। ॥29॥

విశ్వేశ్వరీ యోగమాయా సద్భక్తాభయదాయినీ।
గోరక్షం తు తతస్తీర్థం గంగాయా దక్షిణే తటే।। ॥30॥

తా॥ అందువలన పరమేశ్వరుడైన శ్రీహరికూడ గరుత్మంతునితో వారినే అనుసరించినాడు. తన శార్ఙ్గాయుధము ద్వారా వాయువేగములైన బాణములతో వారిని గాంగా (గోదావరీ)నది ఉత్తర తీరమున సంహరించినాడు. పరాక్రమశాలియైన మహావిష్ణువుచేత దేవతల శత్రువులు వినాశము గావించబడినారు (22, 23). బాగుగా మంత్రించబడుట వలన శార్ఙ్గమునుండి వదలబడినవై మహావేగము, మిక్కిలి ధ్వనిగలవైన విష్ణుబాణములచేత ఆ దేవతల శత్రువులు క్షయాన్ని పొందినారు (24). ఎక్కడైతే గోవులు దేవతలచే పొందబడినవో అది బాణ తీర్థముగా చెప్పబడుచున్నది. గో తీర్థము అని కూడ ప్రసిద్ధినొందినది (25). గంగానదియొక్క దక్షిణ తటమునందు గోవులు యజ్ఞపశువులుగా గావించబడినవి. అట్టి దేవతలందరు పరుగు పరుగున గంగయందు మునిగినారు (26). ఆ మధ్యభాగమున గోవులకు ఆశ్రయభూతమగు ఒక ద్వీపమును గావించినారు. ఆ గోవులతో అక్కడ గంగయందు దేవతా యజ్ఞములను గావించినారు (27). అందువలన గంగామధ్యలో నున్న ఆ గోద్వీపము యజ్ఞ తీర్థముగా చెప్పబడినది. అక్కడ గావించబడిన దేవతల యజ్ఞము సర్వాభీష్ట ఫలప్రదమైనట్టిది (28). ఓ మహాతేజ! నిస్సారమైన అనంతమగు సంసార సముద్రమునుండి దాటుట యందు నౌకగా సద్భక్తులకు అభయములనిచ్చునట్టిదైన జగదీశ్వరియగు యోగమాయ స్వయముగా గంగాశక్తి రూపముగలదైనందున గంగకు దక్షిణ తటమునందు గోరక్ష తీర్థముగా చెప్పబడుచున్నది (29, 30).

మూ॥ తౌ శ్వానౌ సరమాపుత్రౌ చతురక్షౌ యమ ప్రియౌ।
మాతుః శాపం చాపరాధం సర్వం చాపి సవిస్తరమ్।। ॥31॥

నివేద్య తు యథాన్యాయం కార్యం చాపి సుఖప్రదమ్।
విశాపకరణం చాపి పప్రచ్ఛతురుభౌ యమమ్।। ॥32॥

స తాభ్యాం సహితః సౌరిః పిత్రే సూర్యాయ చాబ్రవీత్।
శ్రుత్వా సూర్యః సుతం ప్రాహ గంగాయాం సురసత్తమ!।। ॥33॥

లోకత్రయైకపవన్యాం గౌతమ్యాం దండకే వనే।
శ్రద్ధయా పరయా వత్స! సుస్నాతః సుసమాహితః।। ॥34॥

బ్రహ్మాణం చైవ విష్ణు చ మామీశం చ యథాక్రమమ్।
స్తుహి త్వం సర్వభావేన భృత్యై ప్రీతిమవాప్స్యతః।। ॥35॥

తత్పితుర్వచనం శ్రుత్వా యమః ప్రీతమనాస్తదా।
తయోశ్చ ప్రీతయే ప్రాయాద్దేవతర్పణయోర్యమః।। ॥36॥

గౌతమ్యామఘహారిణ్యాం సుసమాహితమానసః।
తథైవ తోషయామాస గంగాయాం సురసత్తమాన్।। ॥37॥

శ్వభ్యాం చ సహితః శ్రీమాన్‌దక్షిణాశాపతిః ప్రభుః।
బ్రహ్మాణం తోషయామాస భానుం వై దక్షిణే తటే।। ॥38॥

ఈశానముత్తరే విష్ణుం స్వయం ధర్మః ప్రతాపవాన్।
దత్తవంతో వరం శ్రేష్ఠం సరమాయా విశాపకమ్।।
వరానయాచత బహూంల్లోకానాముపకారకాన్।। ॥39॥

తా॥ నాలుగు కన్నులు గలిగి యమునకు ప్రియములైన సరమా పుత్రులైన ఆ రెండు శనకములు తమ తల్లి అపరాధమును, శాపమును కూడా సర్వమును సవిస్తరముగా (31) యమధర్మరాజునకు నివేదించి, శాపవిమోచనమును కలుగించినట్టి, సుఖప్రదమైన, న్యాయానుగుణమైన కార్యమును తెలపమని అవి రెండు అడిగినవి (32). అప్పుడా సూర్యపుత్రుడైన యముడు ఆ రెంటితో కూడ కూడుకొన్నవాడై తన తండ్రియైన సూర్యునికి చెప్పినాడు. అది విని సూర్యుడు తన కుమారునితో అన్నాడు "ఓ దేవతోత్తమ! గంగానదియందు (33) అనగా దండకా వనమునందున్న ముల్లోకపావనియగు మిక్కిలి శ్రద్ధతో వత్స! చక్కగా స్నానము గావించినవాడవై (34) బ్రహ్మ విష్ణు మహేశ్వరులను నన్ను కూడ యథాక్రమముగా నీవు స్తుతించు. అందువలన నీ భృత్యులు అన్నివిధములుగా సంప్రీతిని పొందగలరు (35)" అని అన్నాడు. అట్టి తండ్రి వచనములను విని. అప్పుడు యముడు మిక్కిలి ఆనందమును పొందినాడు. దేవతల కిష్టములైన ఆ రెంటి సంతోషముకొఱకు యముడు బయల్దేరినాడు (36). మిక్కిలి శ్రద్ధాభక్తి సమన్వితుడై పాపహారిణియగు గౌతమీనదియందు దేవతోత్తములను అట్లు చెప్పిన విధముగా ముందుగా సంతోషపరిచినాడు (37). దక్షిణ దిక్పాలకుడైన యముడు ఆ రెండు శునకములతో అటు పిమ్మట దక్షిణ తటమునందు బ్రహ్మను, సూర్యుడిని, సంతోషపెట్టినాడు (38). అట్లే స్వయముగా ధర్ముడైన ఆ ప్రతాపవంతుడు ఉత్తర తటమునందు ఈశ్వరుని, శ్రీహరిని సంతోషపరిచినాడు. అందువలన ఆ దేవతలు సంతృప్తులై సరమకు శ్రేష్ఠమైన శాపవిమోచనమును వరముగా నిచ్చినారు. అటుపిమ్మట యముడు లోకోపకారకములైన వరములనేకములను యాచించినాడు (39).

యమ ఉవాచ :-
ఏషు స్నానం తు యే కుర్యుర్బ్రహ్మ విష్ణు మహేశ్వరాః।
ఆత్మార్థం చ పరార్థం చ తే కామానాప్నుయుః శుభాన్।। ॥40॥

బాణతీర్థం తు యే స్నాత్వా శార్ఙ్గ పాణిం స్మరంతి వై।
తేభ్యో దారిద్ర్యదుఃఖాని న భవేయుర్యుగే యుగే।। ॥41॥

గో తీర్థే బ్రహ్మతీర్థే వా యస్తు స్నాత్వా యతవ్రతః।
బ్రహ్మాణం తం నమస్యాథ ద్వీపస్యాపి ప్రదక్షిణమ్।। ॥42॥

యః కుర్వాత్తేన పృథివీ సప్తద్వీపా వసుంధరా।
ప్రదక్షిణీకృతా తత్ర కించిద్దత్వా వసు ద్విజమ్।। ॥43॥

తద్దేవయజనం ప్రాప్య కించిధుత్వా హుతాశనే।
అశ్వమేధాదియజ్ఞానాం ఫలం ప్రాప్నోతి పుష్కలమ్।। ॥44॥

యః సకృత్తత్ర పఠతి గాయత్రీం వేదమాతరమ్।
అధీతాస్తేన వేదా వై నిష్కామో ముక్తిభాజనమ్॥ ॥45॥

స్నాత్వా తు దక్షిణే కూలే శక్తిం దేవీం తు భక్తితః।
పూజయిత్వా యథాన్యాయం సర్వాన్ కామానవాప్నుయాత్॥ ॥46॥

బ్రహ్మవిష్ణుమహేశానాం శక్తిర్మాతా త్రయీమయీ।
సర్వాన్‌కామానవాప్నోతి (స్నాత్వాఽత్ర పూజయేద్యస్తామ్) పుత్రబాంధనవాన్ భవేత్॥ ॥47॥

ఆదిత్యం భక్తితో యస్తు దక్షిణే నియతో నరః।
స్నాత్వా పశ్యేత తేనేష్టా యజ్ఞా వివిధ దక్షిణాః॥ ॥48॥

కూలే యశ్చోత్తరే చైవ గంగాయా దైత్యసూదనమ్।
స్నాత్వా పశ్యేత తం నత్వా తస్య విష్ణోః పరం పదమ్॥ ॥49॥

యమేశ్వరం తతో యస్తు యమతీర్థం తు పూజితమ్।
స్నాతః పశ్యతి యుక్తాత్మా స కరోత్యచిరేణ హి॥ ॥50॥

పితౄణామక్షయం పుణ్యం ఫలదం కీర్తివర్ధనమ్।
తత్ర స్నానేన దానేన జపేన స్తవనేన చ॥
అపి దుష్కృతకర్మాణః పితరో మోక్షమాప్నుయుః॥ ॥51॥

బ్రహ్మోవాచ :-
ఇత్యాద్యష్ట సహస్రాణి తీర్థాని త్రీణి నారద!
తేషు స్నానం చ దానం చ సర్వమక్షయపుణ్యదమ్॥ ॥52॥

ఏతేషాం స్మరణం పుణ్యం నానాజన్మాఘనాశనమ్।
శ్రవణాత్పితృభిః సార్ధం పఠనాత్స్వకులైః సహ॥ ॥53॥

తేషామప్యతిపాపాని నాశం యాంతి మమాఽఽజ్ఞయా।
తత్ర స్నానాది యః కృత్వా కించిద్దత్వా యతాత్మవాన్॥ ॥54॥

పితౄణాం పిండదానాది కృత్వా నత్వా సురానిమాన్।
ధనం ధాన్యం యశో వీర్యమాయురారోగ్యసంపదః॥ ॥55॥

పుత్రాన్‌పౌత్రాన్‌ప్రియాం భార్యాం లబ్ధ్వా చాన్యాన్‌మనీషితమ్।
అవియుక్తః ప్రీతమనా బంధుభిశ్చాతిమానితః॥ ॥56॥

నకరస్థానపి పితౄంస్తారయిత్వా కులాని చ।
పావయిత్వా ప్రియైర్యుక్తో హ్యన్తే విష్ణుం శివం స్మరేత్।
తతో ముక్తిపదం గచ్ఛేద్ దేవానాం వచనం యథా॥ ॥57॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే బాణ తీర్థ శార్ఙ్గపాణీయ గోద్వీపదేవయజన బ్రహ్మతీర్థ శక్తి యమాదిత్య

సుపర్ణదైత్య సూదన యమేశ్వర పితృతీర్థాది త్ర్యధికాష్ట సహస్ర తీర్థవర్ణనం నామైక త్రింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్విషష్టితమోఽధ్యాయః॥

తా॥ యముడు అన్నాడు :- ఓ బ్రహ్మ విష్ణు మహేశ్వరులారా! ఈ తీర్థములందు తనకొఅకుగాని, పరుల ప్రయోజనమునకుగాని ఎవరైతే స్నానము గావింతురో వారు శుభకరములైన తమ అభీష్టములను పొందుదురు (40). బాణతీర్థమునందు ఎవరైతే స్నానము గావించి, శార్ఙ్గపాణిని స్మరింతురో, అట్టివారికి దారిద్ర్య దుఃఖములు యుగయుగములందు కూడ కలుగవు (41). గోతీర్థమునందుకాని, బ్రహ్మతీర్థమునందుకాని ఎవడైతే నిష్ఠగలవారై స్నానముగావించి, బ్రహ్మకు నమస్కరించునో, ద్వీపమునకు కూడ ప్రదక్షిణము గావించినో (42) అట్టివాడు సప్తద్వీపసమన్వితమైన వసుమతియగు పృథివిని ప్రదక్షిణ గావించి ఫలితమును పొందును. అక్కడ కొంతైన ధనమును బ్రాహ్మణునికి దానము గావించి (43) దేవయజనమునకు వెళ్లి అగ్నియందు హవనము గావించిన అనంతమైన అశ్వమేధాది యజ్ఞఫలమును పొందును (44). వేదమాతయైన గాయత్రిని ఎవడైతే ఆ తీర్థమునందు జపించునో, నిష్కాముడైన అట్టివాడు సమస్త వేదమును అధ్యయనము గావించిన ఫలితమును పొందును. ముక్తికి పాత్రుడగును (45) బ్రహ్మవిష్ణు మహేశ్వరుల శక్తియైన వేదమాతను ఎవరైతే అక్కడ స్నాతుడై పూజించునో సమస్త అభీష్టములను పొందును. పుత్రవంతుడు, ధనవంతుడు కూడ అగును (47). ఏ నరుడైతే నియతవ్రతుడై ఆ గౌతమీ దక్షిణ తటమున స్నానము గావించి, భక్తితో సూర్యభగవానుడిని దర్శించుకొనునో, అట్టివాడు వివిధ దక్షిణ (సమర్ధములైన) యజ్ఞములను గావించిన ఫలములను పొందును (48). ఏ నరుడైతే గంగయొక్క ఉత్తర తటమునందు స్నానము గావించి, శ్రీ మహావిష్ణువును దర్శించుకొనునో, అట్టివాడు ఆ దేవునకు నమస్కరించి, ఉత్కృష్టమైన విష్ణువుయొక్క స్థానమును (వైకుంఠమును) చేరును (49). అటు తరువాత యమతీర్థము. ఇందు స్నానము గావించి ఎవడైతే పూజింపబడునట్టి యమధర్మరాజును దర్శించుకొనునో అట్టివాడు తొందరగా పవిత్రాత్ముడగును (50). అట్టి యమతీర్థమునందు గావించిన స్నానముచేత, దానముచేత, జపముచేత, స్తోత్రముచేత కూడ పితృవర్గములకు అక్షయ్యమైన పుణ్యము కలుగును. కీర్తిని వృద్ధి కలుగును. సత్ఫలితములు కూడ కలుగును. దుష్కార్యాచరణము గావించినట్టి వారి పితరులు కూడ మోక్షమును పొందుదురు (51)" అని పలికినాడు.

బ్రహ్మదేవుడు అన్నాడు :- ఓ నారద! ఇట్టివి మొదలుకొని ఎనమిదివేల తీర్థములున్నవి. వాటియందు స్నానము, దానమంతయు కూడ అక్షయమైన పుణ్యప్రదములైనట్టివి (52). అట్టి తీర్థముల యొక్క స్మరణము పుణ్యమును కలుగించునట్టిది. అనేక జన్మముల పాపములను నశింపజేయునట్టిది. శ్రవణమువలన, మాహాత్మ్యమును చదువుటవలన కూడ తన పితరులతోపాటు తన వంశీయుల అతి పాపములు, అట్టివారి యొక్క అతిపాపములు కూడ నా ఆజ్ఞచేత నశించగలవు. అక్కడ స్నానాదులు గావించి ఎవడైతే నిష్ఠాతత్పరుడై కొంచెమైనను దానము గావించునో (53, 54) పితరులకు పిండదానాదులు గావించి, ఈ దేవతలను నమస్కరించిన ధన, ధాన్య, కీర్తి పరాక్రమ, ఆరోగ్య సంపదలను ప్రియమైన భార్యను, పుత్ర పౌత్రులను, ఇతరములైన కోరికలను కూడ పొందును. సంసారమునందున్నవాడై మిక్కిలి ఆనందమును పొందినవాడగును. బంధువులచే మిక్కిలి గౌరవించబడినవాడగును (56). నరకములోనున్నవారైనా పితరులను, తన వంశీయులను కూడ తరింపజేయును. పవిత్రులను గావించును. తన ప్రియమైన బంధుమిత్రాదులతో కూడుకొన్నవాడై అంత్యమున విష్ణు, శివులను స్మరించును. అటుపిమ్మట దేవతల వచనమువలె ముక్తిపదమును పొందును (57).

ఇట్టిది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమున, తీర్థమాహాత్మ్యము కొరిడె విశ్వనాథశర్మచే చేయబడిన

ఆంధ్రానువాదమున బాణతీర్థ, శార్ఙ్గపాణీయ, గోద్వీప, దేవయజన, బ్రహ్మతీర్థ, శక్తియమాదిత్య సుపర్ణ దైత్యసూదన యమేశ్వర పితృతీర్థాది ఎనిమిదివేల మూడు తీర్థముల తీర్థవర్ణనము అను నూట ముప్పది ఒకటవ అధ్యాయము సమాప్తము. గౌతమీ మాహాత్మ్యమునందు అరువది రెండవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్వాత్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే త్రిషష్టితమోఽధ్యాయః

63. యక్షిణీ సంగమ మాహాత్మ్య కథనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ యక్షిణీ సంగమం నామ తీర్థం సర్వఫలప్రదమ్।
తత్ర స్నానేన దానేన సర్వాన్‌కామానవాప్నుయాత్॥ ॥1॥

యత్ర యక్షేశ్వరో దేవో దర్శనాద్ భుక్తిముక్తిదః।
తత్ర చ స్నానమాత్రేణ సత్రయాగఫలం లభేత్॥ ॥2॥

విశ్వావసోః స్వసా నామ్నా పిప్పలా గురుహాసినీ।
ఋషీణాం సత్రమగమత్‌గౌతమీతీరవర్తినామ్॥ ॥3॥

దృష్ట్వా తత్ర ఋషీన్‌క్షామాన్‌సా జహాసాతిగర్వితా।
యా గత్వాఽఽశ్రావయదౌషడస్తు శ్రౌషడితి స్థిరమ్॥ ॥4॥

విస్వరేణ బ్రువతో తాం తే శేపుః స్రావిణీ భవ।
తతో నద్యభవత్‌తత్ర యక్షిణీతి సువిశ్రుతా॥ ॥5॥

తతో విశ్వావసుః పూజ్య ఋషీన్‌దేవం త్రిలోచనమ్।
సంగమ్య చైవ గౌతమ్యాం తాం విశాపమథాకరోత్॥ ॥6॥

తతః ప్రభృతి తత్తీర్థం యక్షిణీసంగమం స్మృతమ్।
తత్ర స్నానాదిదానేన సర్వాన్కామానవాప్నుయాత్॥ ॥7॥

విశ్వావసోః ప్రసన్నోఽభూద్యత్ర శంభుః శివాన్వితః।
శైవం తత్పరమం తీర్థం దుర్గాతీర్థం చ విశ్రుతమ్॥ ॥8॥

సర్వపాపౌఘహరణం సర్వదుర్గతినాశనమ్।
సర్వేషాం తీర్థముఖ్యానాం తద్ది సారం మహామునే।
తీర్థం మునివరైః ఖ్యాతం సర్వసిద్ధిప్రదం నృణామ్॥ ॥9॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
యక్షిణీ సంగమదుర్గాది తీర్థవర్ణనం నామ ద్వాత్రింశదధిక శతతమోఽధ్యాయః॥ (132)
గౌతమీ మాహాత్మ్యే త్రిషష్టితమోఽధ్యాయః॥ (63)

తా॥ బ్రహ్మదేవుడు చెప్పినాడు :- యక్షిణీ సంగమమను తీర్థము సమస్త ఫలములను నెరవేర్చునట్టిది. అక్కడ స్నానాదులను గావించుటచేత సర్వాభీష్టములను పొందును (1). అట్టి తీర్థమునందు యక్షేశ్వర ప్రభువు దర్శనము వలననే భుక్తిముక్తులను ప్రసాదించగలడు. అక్కడ స్నానముచేతనే సత్రయాగఫలము లభించును (2). పూర్వకాలమున విశ్వావసువునకు మిక్కిలి బిగ్గరగా నవ్వునట్టి పిప్పలా యను సోదరి ఉండెడిది. ఆమె ఒకసారి గౌతమీ తీరమునందున్న ఋషుల యజ్ఞమునకు వెళ్లినది (3). మిక్కిలి గర్వితురాలైన ఆమె అక్కడ కృషించి ఉన్న ఋషులను చూసి పరిహాసముగా నవ్వింది. వారి దగ్గరికి వెళ్లి వౌషడ్, శ్రౌషడ్ అంటూ బిగ్గరగా అపస్వరముతో అరచినది (4). అట్లు అపస్వరముతో పలుకుతున్న ఆమెను చూసి, ఆ ఋషులు నదివి కమ్మని శపించినారు. అందువలన వెంబడే ఆమె అక్కడ నదిగా మారినది. యక్షిణీ అని ప్రసిద్ధినొందినది (5). అటుపిమ్మట విశ్వావసు ఋషులను, ముక్కంటియైన ఈశ్వరుడిని పూజించి ఆ యక్షిణిని గౌతమియందు సంగమమును గావించి శాపనిర్వృత్తురాలను గావింపజేసినాడు (6). అప్పటి నుండి ఆ తీర్థము యక్షిణి సంగమతీర్థముగా చెప్పబడినది. అక్కడ స్నానాదిదానముచేత సమస్త అభీష్టములను పొందును (7). విశ్వావసునకు మహేశ్వరుడు పార్వతీదేవితో పాటు ప్రసన్ను డెక్కడనైతే అయ్యెనో, అట్టి తీర్థము శైవమని, దుర్గాతీర్థమని కూడ ప్రసిద్ధినొందినది (8). ఓ మహాముని! సమస్తపాప సమూహములను హరించునట్టిది, సమస్త దుర్గతులను నశింపజేయునట్టిది, సమస్తములైన ముఖ్యతీర్థములకు సారభూతమైనట్టిది. అట్టి ఈ తీర్థమే మహర్షులచేత నరులకు సర్వసిద్ధిప్రదమైనట్టిదిగా స్తుతించబడినది (9).

ఇది శ్రీ మహాపురాణమున ఆదిబ్రాహ్మ తీర్థమాహాత్మ్యమున కొరిడె విశ్వనాథశర్మ కావించబడిన ఆంధ్రానువాదమున
యక్షిణీ సంగమ దుర్గాదితీర్థవర్ణన మను నూటముప్పది రెండవ అధ్యాయము. (132)
గౌతమీ మాహాత్మ్యమునందు అరువది మూడవ అధ్యాయము సమాప్తము. (63)

శ్రీ బ్రహ్మమహాపురాణమ్

అథ త్రయస్త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే చతుఃషష్టితమో-ధ్యాయః

64. శుక్లతీర్థ మాహాత్మ్య వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ శుక్లతీర్థమితి ఖ్యాతం సర్వసిద్ధికరం నృణామ్।
యస్య స్మరణమాత్రేణ సర్వకామానవాప్నుయాత్॥ ॥1॥

భరద్వాజ ఇతి ఖ్యాతో మునిః పరమధార్మికః।
తస్యై పైఠీనసీ నామ భార్యా సుకులభూషణా॥ ॥2॥

గౌతమీతీరమధ్యాస్తే పతివ్రతపరాయణా।
అగ్నీషోమీయమైంద్రాగ్నం పురోడాశమకల్పయత్॥ ॥3॥

పురోడాశే శ్రప్యమాణే ధూమాత్ కశ్చిదజాయత।
పురోడాశం భక్ష్యయిత్వా లోకత్రితయభీషణః॥ ॥4॥

యజ్ఞం మే హర్త్రు కో హంసి కోపాత్ త్వమితి తం మునిః।
ప్రోవాచ సత్వరం క్రుద్ధో భరద్వాజో ద్విజోత్తమః॥
తదృషేర్వచనం శ్రుత్వా రాక్షసః ప్రత్యువాచ తమ్॥ ॥5॥

రాక్షస ఉవాచ :-

హవ్యఘ్న ఇతి విఖ్యాతం భరద్వాజ! నిబోధ మామ్।
సంధ్యాసుతోఽహం జ్యేష్ఠశ్చ పునః ప్రాచీనబర్హిషః॥ ॥6॥

బ్రహ్మణా మే వరో దత్తో యాజ్ఞన్ఘాద యథా సుఖమ్।
మమానుజః కలిశ్చాపి బలవానతిభీషణః॥ ॥7॥

అహం కృష్ణః పితా కృష్ణో మాతా కృష్ణా తథాఽనుజః।
అహం మఖం హనిష్యామి యూపం ఛేద్మి కృతాంతకః॥ ॥8॥

భరద్వాజ ఉవాచ :-

రక్ష్యతాం మే త్వయా యజ్ఞః ప్రియో ధర్మః సనాతనః।
జానే త్వాం యజ్ఞహన్తారం సద్విజం రక్ష మే కృతమ్॥ ॥9॥

యజ్ఞఘ్న ఉవాచ :-

భరద్వాజ! నిబోధేదం వాక్యం మమ సమాసతః।

బ్రహ్మణాఽహం పురా శప్తో దేవదానవసంనిధౌ। ॥10॥

తతః ప్రసాదితో దేవో మయా లోకపితామహః।
అమృతై ప్రోక్షయిష్యన్తి యదా త్వాం మునిసత్తమాః॥ ॥11॥

తదా విశాపో భవితా హవ్యఘ్న! త్వం న చాన్యథా।
ఏవం కరిష్యసి యదా తతః సర్వం భవిష్యతి।
యద్యదాకాంక్షితం బ్రహ్మన్! నైతన్మిథ్యా కదాచన॥ ॥12॥

తా॥ బ్రహ్మదేవుడు అన్నాడు :- శుక్లతీర్థమనునది మానవులకు సర్వసిద్ధి కలిగించునట్టిది. అట్టిదానిని స్మరించుటచేతనే సమస్త అభీష్టములను పొందగలడు (1). పూర్వమున పరమధార్మికుడైన భరద్వాజుడను ముని యుండెడివాడు. అతనికి వంశమునకే వన్నెతెచ్చునట్టి పైఠీనసీ యను భార్య కలదు (2). పతివ్రతపరాయణురాలైన ఆమె గౌతమీ తీరమునందు ఉంటూండెడిది. ఒకసారి అగ్ని, సోమ, ఇంద్ర, దేవతలకు పురోడాశమును సిద్ధమును గావించుచున్నది (3). పురోడాశమును వండుచున్నంతలో ఆ పొగనుండి ముల్లోకములను మిక్కిలి భయపెట్టునట్టి ఒక రాక్షసుడు పుట్టినాడు. ఆ పురోడాశమును తినివేసినాడు (4). వెంటనే ద్విజోత్తముడైన భరద్వాజ మహర్షి "ఇక్కడ నా యజ్ఞమును కోపముతో ధ్వంసము గావించువాడు నీవెవ్వడవ"ని అడిగినాడు. ఆ ఋషిమాటలను విని రాక్షసుడు మహర్షితో ఇట్లన్నాడు (5).

రాక్షసుడు అన్నాడు :- "భరద్వాజ! నన్ను ప్రసిద్ధుడైన హవ్యఘ్నుడినిగా గుర్తించుము. సంధ్యాప్రాచీనబర్హిషులయొక్క జ్యేష్ఠపుత్రుడను నేను (6). నాకు "స్వేచ్ఛగా యజ్ఞములను భుజించ"మని బ్రహ్మచేత వరమీయబడినది. నా తమ్ముడైన కలి కూడ బలవంతుడు, మిక్కిలి భయంకరుడు (7). నేను నల్లనివాడను. తండ్రి నల్లనివాడు. తల్లి నల్లనిది. తమ్ముడు కూడ అదేవిధముగా నల్లనివాడు. నేను యముడనై యజ్ఞమును ధ్వంసము గావింతును. యూపస్తంభమును భగ్నముగావింతును (8)" అని.

భరద్వాజుడన్నాడు. "యజ్ఞహంతకుడవైన నిన్ను ఒక మంచి బ్రాహ్మణుడిగానే నెరుగుదును. నాకు ప్రియమైన సనాతన ధర్మమగు ఈ యజ్ఞమును కావించుము. నేను గావించిన దానిని రక్షించుము (9)" అని

యజ్ఞఘ్నుడన్నాడు :- "ఓ భరద్వాజ! సంక్షేపముగా నా మాటను వినుము. పూర్వకాలమున దేవదానవ సంనిధియందు బ్రహ్మచేత నేను శపింపబడినాను (10). అటుపిమ్మట లోకపితామహుడైన ఆ దేవుడు నా (ప్రార్థన) చేత అనుగ్రహించినవాడై, "ఎప్పుడైతే మునీశ్వరులు నిన్ను అమృతము (ధార)లచేత అభిషేకింతురో (11), హవ్యఘ్న! అప్పుడు నీవు శాపవిమోచనడవు కాగలవు కాని మరొకరకముగా కాదు". అని పలికినాడు. కావున ఓ బ్రాహ్మణ! అట్లు నీవు ఎప్పుడైతే చేతువో, అప్పుడు కోరేవేవైతే కలవో అవి అన్నియు నెరవేరగలవు (12)" అని.

బ్రహ్మోవాచ :-
భరద్వాజః పునః ప్రాహ సఖా మేఽసి మహామతే।
మఖసంరక్షణం యేన స్యాన్మే వద కరోమి తత్॥ ॥13॥

సంభూయ దేవ దైతేయా మమన్థుః క్షీరసాగరమ్।
అలభన్తామృతం కష్టాత్తదస్మత్సులభం కథమ్॥ ॥14॥

ప్రీత్యా యది ప్రసన్నోఽసి సులభం యద్వదస్వ తత్।
తదృషేర్వచనం శ్రుత్వా రక్షః ప్రాహ తదా ముదా॥ ॥15॥

అమృతం గౌతమీవారి అమృతం స్వర్ణముచ్యతే।
అమృతం గోభవం చాఽఽజ్యమమృతం సోమ ఏవ చ। ॥16॥

ఏతైర్మామభిషించస్వ అథ వైతైస్తథా త్రిభిః।
గంగాయా వారిణాఽఽజ్యేన హిరణ్యేన తథైవ చ।
సర్వేభ్యోఽప్యధికం దివ్యమమృతం గౌతమీజలమ్। ॥17॥

బ్రహ్మోవాచ :-
ఏతదాకర్ణ్య సఋషిః పరం సంతోషమాగతః।
పాణావాదాయ గంగాయాః సలీలామృతమాదరాత్। ॥18॥

తేనాకరోదృషీ రక్షో హ్యభిషిక్తం తదా మఖే।
పునశ్చ యూపే చ పశావృత్విక్షు మఖమండలే। ॥19॥

సర్వమేవాభవచ్ఛుక్లమభిషేకాన్మహాత్మనః।
తద్రక్షోఽపి తదా శుక్లో భూత్పోత్పన్నో మహాబలః। ॥20॥

యః పురా కృష్ణరూపోఽభూత్స తు శుక్లోఽభవత్ క్షణాత్।
యజ్ఞం సర్వం సమాప్యాథ భరద్వాజః ప్రతాపవాన్। ॥21॥

ఋత్విజోఽపి విసృజ్యాథ యూపం గోదకేఽక్షిపత్।
గంగామధ్యే తద్ధి యూపమద్యాప్యాస్తే మహామతే। ॥22॥

అభిషిక్తం చామృతేన అభిజ్ఞానం తు తన్మహత్।
తత్ర తీర్థే పునా రక్షో భరద్వాజమువాచ హ। ॥23॥

రక్ష ఉవాచ :-
అహం యామి భరద్వాజ కృతః శుక్లస్త్వయా పునః।
తస్మాత్తవాత్ర తీర్థే యే స్నానదానాదిపూజనమ్। ॥24॥

కుర్యుస్తేషామభీష్టాని భవేయుర్యత్ఫలం మఖే।
స్మరణాదపి పాపాని నాశం యాన్తు సదా మునే। ॥25॥

తతః ప్రభృతి తత్తీర్థం శుక్లతీర్థమితి స్మృతమ్।
గౌతామ్యాం దండకారణ్యే స్వర్గద్వారమపావృతమ్। ॥26॥

ఉభయోస్తీరయోః సప్త సహస్రాణ్యపరాణి చ।
తీర్థానాం మునిశార్దూల! సర్వసిద్ధిప్రదాయినామ్। ॥27॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
శుక్లతీర్థాద్యుభయతీరస్థ సప్తసహస్ర తీర్థవర్ణనం నామ త్రయస్త్రింశదధిక శతతమోఽధ్యాయః। (133)
గౌతమీ మాహాత్మ్యే చతుఃషష్టితమోఽధ్యాయః। (64)

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- భరద్వాజుడు మరల "ఓ మహామతి! నీవు నాకు స్నేహితుడవు. యజ్ఞ సంరక్షణము ఏ ఉపాయముచేత అగునో చెప్పుము. దానిని చేతును (13). దేవదానవులందరు కలిసి, క్షీరసాగరమును మథించిరి. అతిప్రయాసములన అమృతమును పొందిరి. అందువలన మనకు సులభమెట్లగును? (14). ప్రేమతో ఒకవేళ ప్రసన్నుడవైతే సులభమేనదేదైనా ఉంటే దానిని చెప్పుము" అని అన్నాడు. అట్టి ఋషి మాటలను విని, రాక్షసుడు అప్పుడు సంతోషముతో అన్నాడు (15). "గోదావరీ జలము అమృతము. బంగారము అమృతముగా చెప్పబడుతున్నది. ఆవునెయ్యి కూడ అమృతము. సోమరసమమైననూ అమృతమగును (16). వీటితో మూడింటితో నన్ను అభిషేకించండి. లేదా గంగా (గోదావరీ) జలముతో కాని నెయ్యితోకాని బంగారముతోకాని కావించండి. అన్నింటికంటె అధిక అమృతమైనట్టిది దివ్యమైన గోదావరీజలము (17)" అని.

బ్రహ్మ చెప్పినాడు :- అట్టిదానిని విని ఆ ఋషి సంతసమొందినాడు. మిక్కిలి ఆదరముతో చేతియందు గంగా (గోదావరీ) జలామృతమును తీసుకొని (18), ఋషి ఆ జలముతో రాక్షసుని యజ్ఞమునందపుడు అభిషిక్తుని గావించినాడు. అనంతరము యజ్ఞమండలమునందలి యూపస్తంభమునందు, యజ్ఞపశువునందు, ఋత్విక్కులయందు ఆ నీటిని చల్లినాడు (19). ఆ మహాత్ముని అభిషేకమువలన సర్వమూ తెల్లనినైనది. ఆ మహాబలుడైన రాక్షసుడు కూడా అప్పుడు తెల్లనివాడై మారిపోయినాడు (20). మొదట ఎవరైతే నల్లనిరూపము గలవాడుగా నుండెనో, అట్టివాడే క్షణకాలమున తెల్లనివాడయ్యెను. ప్రతాపవంతుడగు భరద్వాజుడు యజ్ఞము సర్వము సమాప్తము గావించి, పిమ్మట (21) ఋత్విక్కులనుకూడ పంపించి యూపస్తంభమును గౌతమీజలమునందు పడవేసినాడు. ఓ మహామతి! ఆయూపస్తంభము గౌతమీజలమునందు నేటికినీ ఉన్నది (22). అమృతముచేత అభిషిక్తుడై ఆ రాక్షసుడు ఒక గొప్ప స్మరణీయమైన గుర్తుగలవాడైనాడు. ఆ తీర్థమునందే మరల ఆ రాక్షసుడు భరద్వాజునితో ఇట్లన్నాడు (23).

రాక్షసుడు అన్నాడు :- ఓ భరద్వాజ! నేను వెళ్లుచున్నాను. నీచేత శుక్లత్వమును తిరిగి పొందినాడనైనందులన ఈ తీర్థమునందు ఎవరైతే స్నానదానాదిపూజనములు గావింతురో వారి అభీష్టములు నెరవేరును. యజ్ఞమునందు చెప్పబడిన ఫలితములను పొందగలడు. ఓ ముని! స్మరణమువలన కూడ పాపములు ఎల్లప్పుడు నశించును (24, 25)" అని.

అప్పటి నుండి గౌతమియందు దండకారణ్యమునందు స్వర్గద్వారముగా తెరవబడినదియై తీర్థము శుక్లతీర్థముగా ప్రసిద్ధినొందినది (26). ఓ మునిశార్దూల! రెండు తీరములందు ఇంకను వేరే ఏడువేలతీర్థలములు సమస్త సిద్ధులను కలిగించినట్టివి ఉన్నవి (27)" అని పలికినాడు.

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు తీర్థమాహాత్మ్యము కొరిడె విశ్వనాథశర్మకృత ఆంధ్రానువాదమున శుక్లతీర్థాద్యుభయతీరమునందలి ఏడువేల తీర్థముల వర్ణనం అను నూటముప్పది మూడవ అధ్యాయము. (133)

గౌతమీ మాహాత్మ్యమునందు అరువది నాలుగవ అధ్యాయము సమాప్తము. (64)

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రయస్త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే పంచషష్టితమో-ధ్యాయః

65. చక్రతీర్థ మాహాత్మ్య వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ చక్రతీర్థమితిఖ్యాతం స్మరణాత్ పాపనాశనమ్।
తస్య ప్రభావం వక్ష్యామి శృణు యత్నేన నారద॥ ॥1॥

ఋషయః సప్త విఖ్యాతా వసిష్ఠప్రముఖా మునే।
గౌతమ్యాస్తీరమాశ్రిత్య సత్రయజ్ఞముపాసతే॥ ॥2॥

తత్ర విఘ్న ఉపక్రాంతే రక్షోభిరతిభీషణే।
మామభ్యేత్యాథ మునయో రక్షః కృత్యం న్యవేదయన్॥ ॥3॥

తదాఽహం ప్రమదారూపం మాయయాఽఽసృజ్య నారద।
యస్యాశ్చ దర్శనాదేవ నాశం యాంత్యథ రాక్షసాః॥ ॥4॥

ఏవముక్త్వా తు తాం ప్రాదామృషిభ్యః ప్రమదాంమునే।
మద్వాక్యాదృషయో మాయామాదాయ పునరాగమన్॥ ॥5॥

అజైకా యా సమఖ్యాతా కృష్ణలోహితరూపిణీ।
ముక్తకేశేత్యభిధయా సాఽఽస్తేఽద్యాపి స్వరూపిణీ॥ ॥6॥

లోకత్రితయసంమోహదాయినీ కామరూపిణీ।
తద్బలాత్స్వస్థమనసః సర్వే చ మునిపుంగవాః॥ ॥7॥

గౌతమీం సరితాం శ్రేష్ఠాం పునర్యజ్ఞాయ దీక్షితాః।
పునస్తన్ముఖనాశాయ రాక్షసాః సముపాగమన్॥ ॥8॥

యజ్ఞవాటాంతికే మాయాం దృష్ట్వా రాక్షసపుంగవాః।
తతో నృత్యంతి గాయంతి హసంతి చ రుదంతి చ॥ ॥9॥

మహేశ్వరీ మహామాయా ప్రభావేణాతిదర్పితా।
తేషాం మధ్యే దైత్యపతిః శంబరో నామ వీర్యవాన్॥ ॥10॥

మాయారూపాం తు ప్రమదాం భక్షయామాస నారద।
తదద్భుతమతీవాఽఽసీత్తన్మాయాబలదర్శనమ్॥ ॥11॥

మఖే విధ్వంస్యమానే తు తే విష్ణుం శరణం యయుః।
ప్రదాద్విష్ణుశ్చక్రమథో మునీనాం రక్షణాయ తు॥ ॥12॥

చక్రం తద్రాక్షసానాజౌ దైత్యాంశ్చ దనుజాంస్తథా।
చిచ్ఛేద తద్భయాదేవ మృతా రాక్షసపుంగవాః॥ ॥13॥

ఋషభిస్తన్మహాసత్రం సంపూర్ణమభవత్తదా।
విష్ణోః ప్రక్షాలితం చక్రం గంగాంభోభిః సుదర్శనమ్॥ ॥14॥

తతః ప్రభృతి తత్తీర్థం చక్రతీర్థముదాహృతమ్।
తత్ర స్నానేన దానేన సత్రయాగఫలం లభేత్॥ ॥15॥

తత్ర పంచశతాన్యాసంస్తీర్థానాం పాపహారిణామ్।
తేషు స్నానం తథా దానం ప్రత్యేకం ముక్తిదాయకమ్॥ ॥16॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
చక్రతీర్థాదిపంచశత తీర్థవర్ణనం నామ చతుస్త్రింశదధిక శతతమోఽధ్యాయః॥ (134)
గౌతమీ మాహాత్మ్యే పంచషష్టితమోఽధ్యాయః॥ (65)

తా॥ బ్రహ్మ చెప్పుతున్నాడు :- చక్రతీర్థమని చెప్పబడునట్టిది స్మరణమువలననే పాపనాశమును కలిగించునట్టిది. ఓ నారద! అట్టిదాని ప్రభావమును చెప్పెదను. ధ్యానపూర్వకముగా వినుము (1). ఓ ముని! ఒకసారి సప్తర్షులుగా చెప్పబడునట్టివారైన వసిష్ఠాదిప్రముఖులు గౌతమీనదియొక్క తీరమునందు ఆశ్రమము నిర్మించి సత్రయజ్ఞమును గావించినారు (2). అక్కడ రాక్షసులచేత అతిభయకరంగా విఘ్నము గావించబడగా మునులు నాదగ్గరకు వచ్చి రాక్షసులు గావించినదానిని చెప్పినారు (3). నారద! ఏ స్త్రీయొక్క దర్శనముచేతనే రాక్షసులు వినాశమును పొందుదురో, అట్టి స్త్రీ రూపమును అప్పుడు నేను మాయతో సృజించినాను (4). ఓ ముని! ఆ విషయమును ఆ ఋషులకు చెప్పి ఆ స్త్రీని ఇచ్చివేసినాను. నా మాటవలన ఋషులు మాయాస్త్రీని తీసుకొని వెళ్లినారు (5). జన్మరాహిత్యమైనది, ప్రధానురాలైనట్టిది (అద్వితీయురాలైనట్టిది), కృష్ణవర్ణము మరియు కొంచెము రక్తవర్ణము గలది అగు ఆమె ముక్తకేశిగా పిలవబడుచున్నదై ఇప్పటికినీ తన రూపముతో నున్నది (6). ముల్లోకములను సంమోహనమును గావించునట్టి మాయారూపిణి. అట్టి బలమువలన ఆ మునిపుంగవులందరు స్వస్థమనస్కులైనారు (7). అటుపిమ్మట వారు శ్రేష్ఠమైన గౌతమీతీరమునందు మరల యజ్ఞమునకై దీక్షవహించినవారైరి. రాక్షసులు కూడ మరల యజ్ఞనాశనమునకై సమీపించినారు (8). యజ్ఞవాటికయందు మాయను చూసి రాక్షసులు పిమ్మట ఆ మహేశ్వరీమహామాయా ప్రభావముచేత అతిగర్వితులై నాట్యమాడినారు. పాడినారు. నవ్వినారు. ఏడ్చినారు. వారి మధ్యన మిక్కిలి పరాక్రమవంతుడైన శంబరుడను రాక్షసరాజు ఉండెను (9, 10). ఓ నారద! వాడు మాయారూపిణియైన ఆ స్త్రీని తినివేసినాడు. వాడి మాయాబలమును చూచునట్టివారికి అది అత్యద్భుతమైనదానివలె నున్నది (11). అట్లు యజ్ఞము విధ్వంసముకాగా ఆ ఋషులు మహావిష్ణువును శరణమును పొందినారు. అప్పుడు మహావిష్ణువు ఆ మునులకు రక్షణమునకై సుదర్శనచక్రము నిచ్చినాడు (12). యుద్ధమునందు చక్రము ఆ రాక్షసులను దైత్యులను దనుజులను కూడ ఛేదించినది. రాక్షసపుంగవులు కొందరు ఆ చక్రభయమువలననే మృతులైనారు (13). అప్పుడు ఋషులచేతగావించబడు మహాసత్రము సంపూర్ణమునొందినది. అటుపిమ్మట మహావిష్ణువుయొక్క సుదర్శనచక్రము గంగా (గౌతమీ) జలముచేత ప్రక్షాళితము గావించబడినది (14). అప్పటినుండి ఆ తీర్థము చక్రతీర్థముగా చెప్పబడినది. అక్కడ స్నానముచేతనూ దానముచేతనూ సత్రయాగ ఫలము లభించును (15). ఇక్కడ ఇంకనూ పాపములను హరించునట్టి ఐదువందల తీర్థములున్నవి. వాటియందు స్నానము మరియు

దానము కూడా గావించిన ఒక్కొక్కటి ముక్తిని ఇచ్చునట్టిది (16).

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు తీర్థమాహాత్మ్యమున
చక్రతీర్థాదిపంచశత తీర్థ వర్ణనమను నూటముప్పది నాలుగవ అధ్యాయము. (135)
గౌతమీ మాహాత్మ్యమునందు అరువది ఐదవ అధ్యాయము సమాప్తము. (65)

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పంచత్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే షట్షష్టితమోఽధ్యాయః

66. వాణీసంగమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ వాణీసంగమమాఖ్యాతం యత్ర వాగీశ్వరో హరః।
తత్తీర్థం సర్వపాపానాం మోచనం సర్వకామదమ్॥ ॥1॥

తత్ర స్నానేన దానేన బ్రహ్మహత్యాది నాశనమ్।
బ్రహ్మవిష్ణోశ్చ సంవాదే మహత్త్వే చ పరస్పరమ్॥ ॥2॥

తయోర్మధ్యే మహాదేవో జ్యోతిర్మూర్తిరభూత్కిల।
తత్రైవ వాగువాచేదం దైవీ పుత్ర తయో శుభా॥ ॥3॥

అహమస్మి మహాంస్తత్ర అహమస్మీతివై మిథః।
దైవీ వాక్తావుభౌ ప్రాహ యస్త్వస్యాంతం తు పశ్యతి॥ ॥4॥

స తు జ్యేష్ఠో భవేత్తస్మాతన్మా వాదం కర్తుమర్హథః।
తద్వాక్యాద్ విష్ణురగమదధోఽహం చోర్ధ్వమేవ చ॥ ॥5॥

తతో విష్ణుః శీఘ్రమేత్య జ్యోతిఃపార్శ్వ ఉపావిశత్।
అప్రాప్యాన్తమహం ప్రాయాం దూరాద్దూరతరం మునే॥ ॥6॥

తతఃశ్రాన్తో నివృత్తోఽహం ద్రష్టుమీశం తు తం ప్రభుమ్।
తదైవం మమ ధీరాసీద్దృష్టశ్చాన్తో మయా భృశమ్॥ ॥7॥

అస్య దేవస్య తద్విష్ణోర్మమ జ్యేష్ఠ్యం స్ఫుటం భవేత్।
పునశ్చాపి మమ త్వేవం మతిరాసీన్మహామతే॥ ॥8॥

సత్యవక్త్రైః కథం వక్ష్యే పీడితోఽప్యనృతం వచః।
నానావిధేషు పాపేషు నానృతాత్పాతకం పరమ్।। ॥9॥

సత్యైర్వక్త్రైరసత్యాం వా వాచం వక్ష్యే కథం త్వితి।
తతోఽహం పంచమం వక్త్రం గర్దభాకృతిభీషణమ్।। ॥10॥

కృత్వా తేనానృతం వక్ష్య ఇతి ధ్యాత్వా చిరం తదా।
అబ్రువం తం హరిం తత్ర ఆసీనం జగతాం ప్రభుమ్।। ॥11॥

అస్య చాన్తో మయా దృష్టస్తేన జ్యేష్ఠం జనార్దన।
మమేతి వదతః పార్శ్వే ఉభౌ తౌ హరిశంకరౌ।। ॥12॥

ఏకరూపత్వమాపన్నౌ సూర్యాచంద్రమసావివ।
తౌ దృష్ట్వా విస్మితో భీతశ్చాస్తవం తావుభావపి।।
తతః క్రుద్ధౌ జగన్నాథౌ వాచం తామిదమూచతుః।। ॥13॥

తా॥ బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఎక్కడైతే హరుడు వాగీశ్వరుడై వెలిగొందెనో అట్టి తీర్థము వాణీసంగమమని చెప్పబడుచున్నది. అట్టి తీర్థము సర్వపాపములను నశింపజేయునట్టిది. సర్వాభీష్టములను నెరవేర్చునట్టిది (1). అట్టిదానియందు స్నాన, దానములచేత బ్రహ్మ హత్యాది దోషములు వినాశమునొందగలవు. ఒకసారి బ్రహ్మ విష్ణువులకు పరస్పరము అత్యధికమైన సంవాదము జరుగుచుండగా (2), వారిరువురి మధ్యన మహాదేవుడు జ్యోతిస్స్వరూపుడిగా అవతరించినాడు. ఓ పుత్ర! అక్కడనే వారిరువురియందు మంగళకరమైన ఒక దైవీవాక్కు (ఆకాశవాణి) ఇట్లన్నది (3). అక్కడ పరస్పరము "నేను గొప్పవాడినంటే నేనే గొప్పవాడిని" అని వాదించుచుండగా వారిరువురిని గురించి దైవీవాక్కు అన్నది "మీరిరువురిలో ఎవరైతే ఈ జ్యోతియొక్క అంతమును చూతురో (4), అట్టివాడే జ్యేష్ఠుడగును. కావున వివాదమును చేయకండి". అను అట్లు పలుకుటవలన మహావిష్ణువు అధోభాగమునకు వెళ్లినాడు. నేను ఊర్ధ్వభాగమునకు వెళ్లినాను (5). అటుపిమ్మట విష్ణువు తొందరగా వచ్చి జ్యోతిసమీపమున కూర్చున్నాడు. ఓ మహర్షి! నేను ఆ జ్యోతి యొక్క అంతమును పొందలేనివాడనై మిక్కిలి దూరము వెళ్లినాను (6). అనంతరము బాగా అలసిపోయినవాడనై, ప్రభువైన ఈశ్వరుడిని చూడవలెనని చూచుటకై వెనకకు మరలినాను. అప్పుడు నాకు ఒక ఆలోచన కలిగినది. "నాచేత ఆ దేవుని యొక్క అంతము పూర్తిగా చూడబడినదని చెప్పినట్లైతే, ఆ విష్ణువుకంటే నాకు జ్యేష్ఠత్వము స్పష్ఠమగును. అని ఓ మహామతి! నాకు మరలకూడ ఇట్టి బుద్ధి కలిగినది (7, 8). కాని పీడించబడినవాడనైనప్పటికినీ సత్యవ్రతములైన ఈ ముఖములచేత అనృతమెట్లు పలుకుదును? నానావిధ పాపములందు అనృతములాడుట పరమపాతకమైనది (9). సత్యవక్త్రములచేత అసత్యవాక్కు నెట్లు చెప్పుదును? అందువలన నేను పంచమవక్త్రముగా అతిభీకరమైన గర్దభవక్త్రమును (10) గావించి దానితో అనృతమును పలుకుదును". అని బాగుగా అప్పుడు ధ్యానించి అక్కడ ఆసీనుడైన జగత్ప్రభువగు ఆ శ్రీహరితో అన్నాను (11). "ఈ జ్యోతి రూపముయొక్క అంతము నాచేత చూడబడినది. కావున ఓ జనార్దన! జ్యేష్ఠత్వం నాదే" అని ఇట్లు పలుకుతున్న నా ప్రక్కన హరిహరులిరువురు

(12) సూర్యచంద్రులవలే ఒకే రూపమును పొందినవారైనారు. వారిరువురిని చూసి నేను విస్మితుడనైనాను. భీతుడనై వారిరువురిని కూడ స్తుతించినాను. కాని క్రుద్ధులైన ఆ జగన్నాథులు ఆ వాక్కుతో ఇట్లన్నారు (13).

హరిహరావూచతుః :-

మూ॥ దుష్టే! త్వం నిమ్నగా భూయా నాన్యతాదస్తి పాతకమ్॥ ॥14॥

బ్రహ్మోవాచ :-
తతః సా విహ్వలా భూత్వా నదీభావముపాగతా।
తద్దృష్ట్వా విస్మితో భూత్వా భీతస్తామబ్రమహం తదా॥ ॥15॥

యస్మాదసత్యముక్తాఽసి బ్రహ్మ వాచి స్థితా సతీ।
తస్మాదదృశ్యా త్వం భూయాః పాపరూపాఽస్య సంశయం॥ ॥16॥

ఏతచ్ఛాపం విదిత్వా తు తౌ దేవౌ ప్రణతా తదా।
విశాపత్వం ప్రార్థయంతీ తుష్టావ చ పునః పునఃు॥ ॥17॥

తతస్తుష్టౌ దేవదేవౌ ప్రార్థితౌ త్రిదశార్చితౌ।
ప్రీత్యా హరిహరావేవం వాచం వాచమథోచతుఃు॥ ॥18॥

హరిహరావూచతుః :-
గంగయా సంగతా భద్రే! యదా త్వం లోకపావనీ।
తదా పునర్వపుస్తే స్యాత్పవిత్రం హి సుశోభనేు॥ ॥19॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా సాఽపి దేవీ గంగయా సంగతాఽభవత్।
భాగీరథీ గౌతమీ చ తతశ్చాపి స్వకం వపుఃు॥ ॥20॥

దేవీ సా వ్యగమద్బ్రహ్మన్దేవానామపి దుర్లభమ్।
గౌతమ్యాం సైవ విఖ్యాతా నామ్నా వాణీతి పుణ్యదాు॥ ॥21॥

భాగీరథ్యా సైవ దేవీ సరస్వత్యభిధీయతే।
ఉభయత్రాపి విఖ్యాతః సంగమో లోకపూజితఃు॥ ॥22॥

సరస్వతీసంగమశ్చ వాణీసంగమ ఏవ చ।
గౌతమ్యా సంగతా దేవీ వాణీ వాచా సరస్వతీు॥ ॥23॥

సర్వత్ర పూజితం తీర్థం తత్ర వాచా శివం ప్రభుమ్।
దేవేశ్వరం పూజయిత్వా విశాపమగమద్యతఃు॥ ॥24॥

బ్రహ్మా విధూయ వాగ్దౌష్ట్యం స్వం చ ధామాగమత్పునఃు।
తస్మాత్తత్ర శుచిర్భూత్వా స్నాత్వా తత్ర చ సంగమేు॥ ॥25॥

వాగీశ్వరం తతో దృష్ట్వా తవతా ముక్తివాప్నుయాత్।
దానహోమాదికం కించిదుపవాసాదికాం క్రియామ్॥ ॥26॥

యః కుర్యాత్ సంగమే పుణ్యే సంసారే న భవేత్పునః।
ఏకోనవింశతిశతం తీర్థానాం తీరయోర్ద్వయోః॥
నానాజన్మార్జితాశేషపాపక్షయవిధాయినామ్॥ ॥27॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే వాణీసంగమ వాగీశ్వరాద్యుభయ
తటస్థైకోనవింశతి శత తీర్థవర్ణనం నామ పంచత్రింశదధిక శతతమోఽధ్యాయః॥ (135)
గౌతమీ మాహాత్మ్యే షట్షష్టితమోఽధ్యాయః॥ (66)

తా॥ హరిహరులన్నారు :- దుష్టులారా! అసత్యముకంటే పాతకము మరొకటి లేదు. కావున నీవు నదివి కమ్ము (14). అని శపించినారు.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అట్లు శాపమును పొందుటవలన ఆ వాణి విహ్వలురాలై నదీభావమును పొందినది. ఆ విషయమును చూచి నేను విస్మితుడను భీతుడనూ అయ్యి అప్పుడామెతో అన్నాను (15). "బ్రహ్మ వాక్కు యందున్నదానవై ఏ కారణము వలన నీవు అసత్యమును పలికినావో, అట్టి కారణమువలననే నీవు నిస్సంశయముగా పాపరూపురాల వైనావు. కావున అదృశ్యురాలవై కమ్ము" అని (16). ఇట్టి నా శాపమును విని అప్పుడు ఆ దేవి వారిరువురికి హరిహరులకు ప్రణమిల్లినదై, శాపవిమోచనమును కోరుచున్నదై మరల మరల కూడ స్తుతించినది (17). అందువలన దేవతాస్తుత్యులైన ప్రార్థించబడిన ఆ దేవదేవులగు హరిహరులు సంతుష్టులై ప్రేమతో వాణీదేవితో ఇట్లు పలికినారు(18).

హరిహరులన్నారు :- ఓ భద్రురాలా! లోకపావనివైన నీవు గంగానదితో పాటు ఎప్పుడైతే సంగమమును పొందినదానవై అగుదువో, అప్పుడు ఓ శోభనముఖీ! నీవు మరల నీ పవిత్ర శరీరమును పొందుదువు (19)" అని అనుగ్రహించినారు.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అందుకు సరేయని ఆ దేవి కూడ గంగానదితోపాటు సంగమమును గావించినది. గంగానదులైన భాగీరథి, గౌతమిలతో కలిసినదై అటుపిమ్మట తన లోకమును చేరినది (20). ఓ నారద దేవతలకు కూడ దుర్లభమైన రూపమును ఆ దేవి పొందినది. ఆ దేవియే గౌతమియందు పుణ్యములనిచ్చు వాణిగా ప్రసిద్ధినొందినది (21). ఆ దేవియే భాగీరథియందు సరస్వతిగా చెప్పబడుచున్నది. రెండింటియందలి సంగమము కూడ లోకపూజితముగా ప్రఖ్యాతమైనది (22). సరస్వతీ సంగమమైనను వాణీసంగమమైనను లోకపూజితమైనవే. గౌతమీతో కూడుటచేత సరస్వతీదేవి వాణిగా ప్రసిద్ధినొందినది (23). వాగ్దేవి వాక్కుచేత దేవేశ్వరుడైన శివుడిని పూజించి శాపవిమోచనమును పొందినది కావుననే రెండుచోట్ల కూడ పూజితమైనది (24). బ్రహ్మ కూడ వాగ్దౌష్ట్యమును ప్రక్షాళనగావించి తిరిగి తన లోకమునకు వెళ్లినాడు. అందువలన శుచియై ఆ సంగమ తీర్థమునందు స్నానము చేసి (25), వాగీశ్వరుని దర్శించుకొనినంతమాత్రముననే ముక్తిని పొందగలడు. దానహోమాదికమును ఉపావాసాదికాదిక్రియను కొంచమైనప్పటికినీ (26) ఎవరు పవిత్రమైన సంగమమున గావింతురో వారికి ఐహికమైన పునర్జన్మ ఉండదు. ఇంకను అనేక జన్మార్జితములైన అశేషపాపములను క్షయమునొందించునట్టి పంతొమ్మిదివందల తీర్థములు ఆ తీర్థము యొక్క తీరముల రెండింటియందు కలవు (27).

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు ఉభయ తీరములందు కొరిడె విశ్వనాథశర్మచే కావించబడిన

ఆంధ్రానువాదమున వాణీసంగమవాగీశ్వరాది పంతొమ్మిదివందల తీర్థవర్ణనమ్మను నూటముప్పది ఐదవ అధ్యాయము. (135) గౌతమీ మాహాత్మ్యమునందు అరువది ఆరవ అధ్యాయము సమాప్తమైనది. (66)

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షట్ త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తషష్టితమోఽధ్యాయః

67. విష్ణు తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ విష్ణుతీర్థమితి ఖ్యాతం తత్ర వృత్తమిదం శృణు।
మౌద్గల్య ఇతి విఖ్యాతో ముద్గలస్య సుతో ఋషిః॥ ॥1॥

తస్య భార్యా తు జాబాలా నామ్నా ఖ్యాతా సుపుత్రిణీ।
పితా ఋషిస్తథా వృద్ధో ముద్గలో లోకవిశ్రుతః॥ ॥2॥

తస్య భార్యా తథా ఖ్యాతా నామ్నా భాగీరథీ శుభా।
స మౌద్గల్యః ప్రాతరేవ గంగాం స్నాతి యతవ్రతః॥ ॥3॥

నిత్యమేవ త్విదం కర్మ తస్యాఽఽసీన్మునిసత్తమ।
గంగాతీరే కుశైర్మృద్భిః శమీపుష్పైరహర్నిశమ్॥ ॥4॥

గురూదితేన మార్గేణ స్వమానససరోరుహే।
ఆవాహనం నిత్యమేవ విష్ణోశ్చక్రే స మౌద్గలిః॥ ॥5॥

తేనాఽఽహూతస్త్వరన్నేతి లక్ష్మీభర్తా జగత్పతిః।
వైనేతేయమథాఽఽరుహ్య శంఖచక్రగదాధరః॥ ॥6॥

పూజితస్తేన ఋషిణా స మౌద్గల్యేన యత్నతః।
ప్రభృతే చ కథాశ్చిత్రా మౌద్గల్యాయ జగత్ప్రభుః॥ ॥7॥

తతోఽపరాహ్ణసమయే విష్ణుః ప్రాహ స మౌద్గలిమ్।
యాహివత్స స్వభవనం శ్రాన్తోఽసీతి పునః పునః॥ ॥8॥

ఏవముక్తః స దేవేన విష్ణునా యాతి స ద్విజః।
జగత్ప్రభుస్తతో యాతి దేవైర్యుక్తః స్వమన్దిరమ్॥ ॥9॥

మౌద్గల్యోఽపి తథాఽభ్యేత్య కించిదాదాయ నిత్యశః।
స్వమేవ భవనం విద్వాన్భార్యాయై స్వార్జితం ధనమ్॥ ॥10॥

దదాతి స మహావిష్ణుచరణాబ్జపరాయణః।
మౌద్గల్యస్య ప్రియా సాఽపి పతివ్రతపరాయణా॥ ॥11॥

శాకం మూలం ఫలం వాఽపి భర్త్రాఽఽనీతం తు యత్నతః।
సుసంస్కృతాప్యతిథీనాం బాలానాం భర్తురేవ చ॥ ॥12॥

దత్త్వా తు భోజనం తేభ్యః పశ్చాద్భుంక్తే యతవ్రతా।
భుక్తవత్స్వథ సర్వేషు రాత్రౌ నిత్యం స మౌద్గలిః॥ ॥13॥

విష్ణోః శ్రుతాః కథాశ్చిత్రాస్తేభ్యో వక్త్యథః హర్షితః।
ఏవం బహుతిథే కాలే వ్యతీతే చాతివిస్మితా॥
మౌద్గల్యస్య రహో భార్యా భర్తారం వాక్యమబ్రవీత్॥ ॥14॥

తా॥ బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు :- విష్ణుతీర్థమని చెప్పబడుదాని వృత్తాంతమును దీనిని వినుము. ముద్గల మహర్షి కుమారుడైన మౌద్గల్యుడు మహర్షిగా ప్రసిద్ధినొందినాడు (1). సత్పుత్రవతి యగు జాబలి యను నామె అతని భార్య. వృద్ధుడైన అతని తండ్రి కూడ ముద్గల మహర్షి లోకప్రసిద్ధుడు ఐనట్టివాడు (2). అతని (మరొక) భార్య మంగలమయమైనది భాగీరథి యను పేరు గలది. ఆ మౌద్గల్యుడు నియతవ్రతుడై ప్రాతః కాలముననే గంగాస్నానము చేయుచుండెడివాడు (3). ఓ మునిశ్రేష్ఠ! అతనికి ఈ పని నిత్యకర్మగానే అయినది. గంగా తీరమునందు ప్రతిదినము శమీపుష్పములతో, కుశలతో మృత్తికాది సామగ్రిలతో (4) గురూపదేశించిన మార్గమున తన మానసకమలమున నిత్యము ఆ మౌద్గలుడు మహావిష్ణువుయొక్క ఆవాహనము గావించుచునే యుండెడివాడు (5). జగత్పతియైన ఆ లక్ష్మీవల్లభుడు అతనిచే ఆహ్వానించబడినవాడై త్వరత్వరగా గరత్మంతునెక్కి శంఖచక్రగదాధరుడై చేరుకొనెడివాడు (6). భక్తితో ఆ మౌద్గల్యమహర్షిచేత పూజింపబడుచుండెడివాడు. ఆ జగన్నాథుడు మౌద్గల్యునికి చిత్రకథలు కూడ చెప్పుతుండెడివాడు (7). అటుపిమ్మట అపరాహ్ణ సమయమునందు "వత్స! నీవు బాగుగా అలసిపోయినావు. నీ భవనమునకు వెళ్లు" అని ఆ విష్ణుభగవానుడు మౌద్గల్యునితో అనెడివాడు (8). ఇట్లు విష్ణుభగవానునిచే చెప్పబడినవాడై ఆ ద్విజుడు ఇంటికి వెళ్లుతుండెడివాడు. అటుపిమ్మట జగత్ప్రభువు దేవతలతో కలిసి తన వైకుంఠమందిరమునకు వెళ్లుతుండెడివాడు (9). ఇట్లు ఆ మౌద్గలుడు నిత్యము వచ్చి భగవద్దర్శనమును పొంది, అటుపిమ్మట కొంత ధనమునార్జించి, తానార్జించినదానిని తన భార్యకు ఆ విద్వాంసుడు (10) మహావిష్ణు పాదపద్మనిష్ఠుడై ఇస్తూండెడివాడు. మౌద్గలునికి ప్రియమైన ఆ భార్య కూడ పతిసేవాపరాయణురాలు (11). భర్త తెచ్చిన శాక (కంద) మూలఫలమైనప్పటికినీ ప్రయత్నపూర్వకముగా స్వచ్ఛముగా గావించి, అతిథులకు, బాలలకు, భర్తకు కూడా (12) వారికి భోజనముపెట్టి, అటుపిమ్మట నియతవ్రతురాలై తాను భుజించుచుండెడిది. అందరు భుజించిన తరువాత రాత్రియందు నిత్యము ఆ మౌద్గలుడు (13) విష్ణువుద్వారా విన్న చిత్రకథలను ఆనందముతో వారికి చెప్పుతూండెడివాడు. ఇట్లు బహుకాలము గడచిపోవుచుండగా ఒకసారి ఆ మౌద్గలుని భార్య మిక్కిలి ఆశ్చర్యముగలదై ఏకాంతమున భర్తతో ఇట్లన్నది (14).

జాబాలోవాచ :-

మూ॥ యది తే విష్ణురభ్యేతి సమీపం త్రిదశార్చితమ్।

తథాపి కష్టమస్మాకం కస్మాదితి జగత్ప్రభుమ్। ॥15॥

తత్పృచ్ఛ త్వం మహాప్రాజ్ఞ యదాఽసౌ విష్ణురేతి చ।
యస్మింశ్చ స్మృతమాత్రే తు జరాజన్మరుజో మృతిః।
నాశం యాంతి కుతో దృష్టే తస్మాత్పృచ్ఛ జగత్పతిమ్। ॥16॥

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వా ప్రియావాక్యాన్మౌద్గల్యో నిత్యవద్ధరిమ్।
పూజయిత్వా వినీతశ్చ పప్రచ్ఛ స కృతాంజలిః। ॥17॥

మౌద్గల్య ఉవాచ :
త్వయి స్మృతే జగన్నాథ శోకదారిద్ర్యదుష్కృతమ్।
నాశం యాతి విపత్తిర్మే త్వయి దృష్టే కథం స్థితా। ॥18॥

శ్రీవిష్ణు రువాచ :-
స్వకృతం భుజ్యతే భూతైః సర్వైః సర్వత్ర సర్వదా।
న కోఽపి కస్యచిత్కించిత్ కరోత్యత్ర హితాహితే। ॥19॥

యాదృశం చోప్యతే బీజం ఫలం భవతి తాదృశమ్।
రసాలః స్యాన్న నింబస్య బీజాజ్జాత్వాపి కుత్రచిత్। ॥20॥

న కృతా గౌతమీసేవా నార్చితౌ హరిశంకరౌ।
న దత్తం యైశ్చ విప్రేభ్యస్తే కథం భాజనం శ్రియః। ॥21॥

త్వయా న దత్తం కిచిచ్చ బ్రాహ్మణేభ్యో మమాపి చ।
యద్దీయతే తదేవేహ పరస్మింశ్చోపతిష్ఠతి। ॥22॥

మృద్భిర్వార్భిః కుశైర్మంత్రైః శుచికర్మ సదైవ యత్।
కరోతి తస్మాత్పూతాత్మా శరీరస్య చ శోషణాత్। ॥23॥

వినా దానేన న క్వాపి భోగావాప్తిర్నృణాం భవేత్।
సత్కర్మాచరణాచ్ఛుద్ధో విరక్తః స్యాత్తతో నరః। ॥24॥

తతోఽప్రతిహతజ్ఞానో జీవన్ముక్తస్తతో భవేత్।
సర్వేషాం సులభా ముక్తిర్మద్భక్త్యా చేహ పూర్తతః। ॥25॥

భుక్తిర్దానాదినా సర్వభూతదుఃఖనిబర్హణాత్।
అథవా లప్స్యసే ముక్తిం భక్త్యా భుక్తిం న లప్స్యసే। ॥26॥

మౌద్గల్య ఉవాచ :-
భక్త్యా ముక్తిః కథం భూయాద్భుక్తేర్ముక్తిః సుదుర్లభా।
జాతా చేద్దేహినాం ముక్తిః కిమన్యేన ప్రయోజనమ్। ॥27॥

భక్త్యా ముక్తిః సర్వపూజ్యా తామిచ్ఛేయం జగన్మయ॥ ॥28॥

తా॥ జాబాల అన్నది. "నీ దగ్గరికి నొకవేళ విష్ణుభగవానుడు వచ్చినట్లైతే అట్లైనప్పటికినీ మనకు కష్టము ఏ కారణమువలన కలుగుచున్నదని దేవపూజితుడైన ఆ జగత్ప్రభువును (15) అడుగుము. ఓ మహాప్రాజ్ఞ! ఒకవేళ విష్ణువే వస్తున్నవాడేతై, ఆయన స్మరణమాత్రముచేతనే జరా, జన్మ, మృత్యుసంబంధ రోగములు నశించుచున్నవి. ప్రత్యక్షమైన పిదప కూడ ఇంకనూ ఎందులకు? అందువలన జగత్పతిని అడుగుము" అని అన్నది (16).

బ్రహ్మ చెప్పినాడు :- అట్టి తన ప్రియ భార్య మాటలకు సరే అని నిత్యము వలె శ్రీహరిని వినయముగా దోసిలి ఘటించి ఆ మౌద్గల్యుడు ఇట్లు అడిగినాడు (17).

మౌద్గల్యుడు అన్నాడు :- "ఓ జగన్నాథ! నీవు స్మరించబడుచున్నంతనే శోకదారిద్ర్య పాపములు నశించుచున్నవి. నీవు కనబడినప్పటికినీ నాకు విపత్తు ఎందుకున్నది?" (18).

శ్రీ మహావిష్ణువన్నాడు "ఎల్లప్పుడు అంతటా ప్రాణములన్నింటిచేత తన కర్మోపాత్తఫలము అనుభవించబడుచున్నది. ఈ లోకమున హితాహితవిషయమునందు ఏ ఒక్కడు కూడ ఏ ఒక్కనికి కొంచెముకూడ ఏమియును చేయలేడు (19). బీజమెటువంటిది నాటితే, ఫలము కూడ అటువంటిదే కలుగుతుంది. వేప విత్తు నాటితే ఎక్కడైన ఎప్పుడైన మామిడి కలుగదు కదా! (20). గోదావరి సేవ చేయబడలేదు. హరిహరులు పూజింపబడలేదు. బ్రాహ్మణులకు దానము గావించబడలేదు. అట్టి నీకు సిరిపాత్ర కలుగునెట్లు? (21). బ్రాహ్మణులకు గాని నాకు గాని నీచే కొంచెమైనను దానము గావించబడలేదు. ఏదైతే దానము గావించబడుచున్నదో, అదే ఇహ పరములందు లభించును (22). మట్టిచేత నీటిచేత దర్భలచేత నిరంతరము ఏదైతే శుభకర్మ నాచరించుచున్నాడో, అట్టి కర్మవలన, (ఉపవాస తపసాదులచేత చేయు) శరీరశోషణము వలన కూడ నరుడు పూతాత్మ యగును (23). కాని దానము చేయకుండా నరులకు ఎప్పటికిని కూడా భోగము నొందగలవాడుగా కాలేడు. సత్కర్మాచరణమువలన శుద్ధుడై నరుడు పిమ్మట విరక్తుడగును (24). అటు తరువాత అఖండజ్ఞానవంతుడగును. అనంతరము జీవన్ముక్తుడగును. ఈ లోకమున నా(యందలి) భక్తితో నిండబడినవారైన అందరికి ముక్తి సులభమైనట్టిదే (25). సమస్త ప్రాణుల కష్టములను నివారించుటలవలన దానాదులచేత భుక్తి, ముక్తి పొందగలుగును. ముక్తిని కూడ పొందగలుగును. కాని భుక్తితో భుక్తి పొందలేడు (26)" అని ఉపదేశించినాడు.

మౌద్గల్యుడు అన్నాడు :- "భక్తితో ముక్తి ఎట్లు కలుగుతున్నది? భుక్తి కంటే ముక్తియే మిక్కిలి దుర్లభమైనది కదా! ప్రాణులకు ముక్తి అనాయసముగా కలుగబడినట్లైతే ఇతరములైన వస్తుజాతముచేత ప్రయోజనమేమున్నది? (27) ఓ జగన్నాథ! భక్తితో సర్వపూజ్యమైన ముక్తి కలుగునట్లైతే, అట్టి ముక్తినే నేను కోరుకుంటున్నాను (28)" అని.

విష్ణు రువాచ :-
ఏతదేవాంతరం బ్రహ్మన్‌దీయతే మామనుస్మరన్‌।
బ్రాహ్మణాయాథవాఽర్థిబ్యస్తదేవాక్షయతాం వ్రజేత్‌॥ ॥29॥

మామధ్యాత్వాఽథ యద్దద్యాత్తత్తన్మాత్ప్రఫలప్రదమ్‌।
తత్పునర్దత్తమేవేహ న భోగాయాత్ర కల్పతే॥ ॥30॥

తస్మాద్దేహి మహాబుద్ధే భోజ్యం కించిన్మమ ధ్రువమ్‌।
అథవావిప్రముఖ్యాయ గౌతమీతీరమాశ్రితః॥ ॥31॥

బ్రహ్మోవాచ :-
మౌద్గల్యః ప్రాహ తం విష్ణుం దేయం మమ న విద్యతే।
నాన్యత్కించన దేహాది యత్తత్త్వయి సమర్పితమ్।। ॥32॥

తతో విష్ణుర్గరుత్మంతం ప్రాహ శీఘ్రం జగత్పతిః।
ఇహాఽఽనయస్వ కణిశం మమాయం చార్పయిష్యతి।। ॥33॥

తతో యోగ్యానయం భోగాన్ప్రాప్స్యసే మనసః ప్రియాన్।
ఆకర్ణ్య స్వమినాఽఽదిష్టం తథా చక్రే స పక్షిరాట్।। ॥34॥

విష్ణుహస్తే కణాన్ప్రాదాత్స మౌద్గల్యో యతవ్రతః।
ఏతస్మిన్నంతరే విష్ణుర్విశ్వకర్మాణమబ్రవీత్।। ॥35॥

విష్ణురువాచ :-
యావచ్చాస్య కులే సప్త పురుషాస్తావదేవ తు।
భవితారో మహబుద్ధే తావత్కామా మనీషితాః।।
గావో హిరణ్యం ధాన్యాని వస్త్రాణ్యాభరణాని చ।। ॥36॥

బ్రహ్మోవాచ :-
యచ్చ కించిన్మనః ప్రీత్యై లోకే భవతి భూషణమ్।
తత్సర్వమాప మౌద్గల్యో విష్ణుగంగాప్రభావతః।। ॥37॥

గృహం గచ్ఛేతి మౌద్గల్యో విష్ణునోక్తస్తతో యయౌ।
ఆశ్రమే స్వస్య సర్వర్ధిం దృష్ట్వా ఋషిరభాషత।। ॥38॥

ఋషిరువాచ :-
అహో దానప్రభావోఽయమహో విష్ణురనుస్మృతిః।
అహో గంగాప్రభావశ్చ కైర్విచార్యో మహానయమ్।। ॥39॥

బ్రహ్మోవాచ :-
మౌద్గల్యో భార్యయా సార్ధం పుత్రైః పౌత్రైశ్చ బంధుభిః।
పితృభ్యాం బుభుజే భోగాన్భుక్తిం ముక్తిమవాప చ।। ॥40॥

తతః ప్రభృతి తత్తీర్థం మౌద్గల్యం వైష్ణవం తథా।
తత్ర స్నానం చ దానం చ భుక్తిముక్తిఫలప్రదమ్।। ॥41॥

తత్ర శృతిః స్మృతిర్వాఽపి తీర్థస్య స్యాత్కథంచన।
తస్య విష్ణుర్భవేత్ ప్రీతః పాపైర్ముక్తః సుఖీ భవేత్ ।।।। ॥42॥

ఏకాదశ సహస్రాణి తీర్థానాం తీరయోర్ద్వయోః।
సర్వార్థదాయినాం తత్ర స్నానదాన జపాదిభిః।। ॥43॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
మౌద్గల్యవిష్ణుతీర్థాద్యేకాదశ సహస్ర తీర్థవర్ణనం నామ షట్త్రింశదధిక శతతమోఽధ్యాయః।। (136)

గౌతమీ మాహాత్మ్యే సప్తషష్టితమోఽధ్యాయః॥ (67)

తా॥ శ్రీ మహావిష్ణుభగవానుడు అన్నాడు :- ఓ బ్రాహ్మణ! ఇదే రెంటిమధ్యన అనంతరము. ఏమనగ నన్ను స్మరించుచు బ్రాహ్మణునికి గాని యాచకులకు ఇచ్చినచో అది అక్షయమైనట్టిదగును (29). నన్ను ధ్యానించిక ఏదేతే ఇవ్వబడుచున్నదో అది అంతమాత్రమైన ఫలమునిచ్చును. అది కేవలము దానముగానే అగును గాని ఈ లోకమున భోగమును కల్పించదు (30). అందువలన ఓ మహాబుద్ధిశాలి! నాకు గాని లేదా గౌతమీతీరముననున్న బ్రాహ్మణోత్తమునకు కాని ఏదైన కొంతైన భోజ్యపదార్థములను తప్పనిసరిగ దానమునిచ్చుకో (30).

బ్రహ్మ చెప్పినాడు :- అందులకు మౌద్గల్యుడు "నాదగ్గర నీవిచ్చిన దేహాదికంకంటే మరొకటి ఇతరమైనది ఏది ఇవ్వదగినది లేదు" అని ఆ మహావిష్ణువుతో అన్నాడు (32). అప్పుడు ఆ జగత్పతియైన శ్రీమన్నారాయణుడు వెంటనే గరుత్మంతునితో "ధాన్యపుదళమును ఇక్కడకు తీసుకొని రమ్ము. ఇతడు నాకు సమర్పించగలడు (33). అందువలన ఇతడు తన మనస్సునకు ఇష్టమైన యోగ్యములైన భోగములను పొందగలడు" అని అన్నాడు. అది విని ఆ పక్షిరాజు ప్రభువుచే ఆదేశించినదానిని అట్లే చేసినాడు (34). మౌద్గల్యుడు నియమవ్రతుడై భగవంతుని చేతిలో ఆ ధాన్యపు గింజలను దానము గావించినాడు. అంతలోనే విశ్వకర్మను పిలిచి శ్రీమన్నారాయణుడు అన్నాడు (35).

శ్రీ మహావిష్ణు భగవానుడు అన్నాడు :- "ఓ మహా బుద్ధిశాలి! ఈతనికి ఎంతవరకైతే ఏడు పిడిలు పురుషులు కలుగుదురో అంతవరకు మనస్సునకభీష్టములైన గోవులు సువర్ణము ధాన్యరాశులు వస్త్రములు కూడ కలుగగలవు (36)".

బ్రహ్మ చెప్పినాడు :- మనస్సునకేదైతే ప్రియమైన భూషణములు కలవో అదంతకూడ మౌద్గల్యుడు విష్ణు గంగా ప్రభావమువలన పొందినాడు (37). 'ఇంటికి వెళ్లుమని శ్రీహరిచే చెప్పబడినవాడై మౌద్గల్యుడు అక్కడినుండి (ఆశ్రమమునకు) వెళ్లినాడు. అక్కడ తన ఆశ్రమమునందు సమస్త సంపదను చూసి ఆ ఋషి అన్నాడు (38).

ఋషి అన్నాడు :- "అహో దాన ప్రభావము! అహో! మహావిష్ణువు యొక్క ఉపాసన ప్రభావము! అహో! గంగాప్రభావము! ఇట్టి దీనిని ఎవరెరుగుదురు?" (39) అని.

బ్రహ్మ చెప్పినాడు :- అటుపిమ్మట మౌద్గల్యుడు తన భార్యతోపాటు, తన పుత్రులతో, పౌత్రులతో, బంధువులతో, తల్లిదండ్రులతో పాటు భోగములననుభవించినాడు. భుక్తిని ముక్తిని కూడ పొందినాడు (40). అప్పటినుండి ఆ తీర్థము మౌద్గల్య తీర్థమని, వైష్ణవ తీర్థమని ప్రసిద్ధినొందినది. అదేవిధముగా అక్కడ స్నానము దానము కూడ భుక్తి ముక్తి ఫలప్రదమైనది (41). ఆ తీర్థము గురించి ఏ ప్రకారమైననూ వినిననూ తలంచిననూ అట్టివానికి మహావిష్ణువు ప్రీతుడగును. పాపములనుండి విముక్తుడై సుఖమును పొందును (42). ఆ రెంటియొక్క తీరములందు పదకొండువేల తీర్థములు అక్కడ స్నానదానజపాదికములచేత సర్వాభీష్టములను నెరవేర్చునట్టివి ఉన్నవి (43).

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు కొరిడె విశ్వనాథశర్మచే చేయబడిన తెలుగు అనువాదమున మౌద్గల్య విష్ణు తీర్థాదులైన పదకొండువేల తీర్థముల వర్ణనమ్మను నూటముప్పది ఆరవ అధ్యాయము. (136)
గౌతమీ మాహాత్మ్యమునందు అరువది ఏడవ అధ్యాయము సమాప్తమైనది. (67)

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్త త్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే-ష్టషష్టితమోఽధ్యాయః

68. లక్ష్మీ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ లక్ష్మీతీర్థమితి ఖ్యాతం సాక్షాల్లక్ష్మీ వివర్ధనమ్।
అలక్ష్మీనాశనం పుణ్యమాఖ్యానం శృణు నారద॥ ॥1॥

సంవాదశ్చ పురా త్వాసీల్లక్ష్మ్యాః పుత్ర దరిద్రయా।
పరస్పరవిరోధిన్యావుభే విశ్వం సమీయతుః॥ ॥2॥

తాభ్యామవ్యాపృతం వస్తు తన్నాస్తి భువనత్రయే।
మమ జ్యైష్ఠ్యం మమ జ్యైష్ఠ్య మిత్యూచతురుభే మిథః।
అహం పూర్వం సముద్భూతా ఇత్యాహా శ్రియమోజసా॥ ॥3॥

శ్రీ లక్ష్మీరువాచ :-
కులం శీలం జీవితం వా దేహినామహమేవ తు।
మయా వినా దేహభాజో జీవంతోఽపి మృతా ఇవ॥ ॥4॥

బ్రహ్మోవాచ :-
దరిద్రయా చ సా ప్రోక్తా సర్వేభ్యో హ్యధికా హ్యహమ్।
ముక్తిర్మదాశ్రితా నిత్యం దరిద్రైవం వచోఽబ్రవీత్॥ ॥5॥

కామః క్రోధశ్చ లోభశ్చ మదో మాత్సర్యమేవ చ।
యత్రాహమస్మి తత్రైతే న తిష్ఠంతి కదాచన॥ ॥6॥

న భయోద్భూతిరున్మాద ఈర్ష్యా ఉద్ధతావృత్తితా।
యత్రాహమస్మి తత్రైతే న తిష్ఠంతి కదాచన॥ ॥7॥

దరిద్రాయాః వచః శ్రుత్వా లక్ష్మీస్తాం ప్రత్యభాషత॥ ॥8॥

లక్ష్మీరువాచ :-
అలంకృతో మయా జంతుః సర్వో భవతి పూజితః।
నిర్ధనః శివతుల్యోఽపి సర్వైరప్యభిభూయతే॥ ॥9॥

దేహీతి వచనద్వారా దేహస్థాః పంచ దేవతాః।
సద్యో నిర్గత్య గచ్ఛంతి ధీశ్రీహ్రీశాంతికీర్తయః॥ ॥10॥

తావద్గుణా గురుత్వం చ యావన్నార్థయతే పరమ్।
అర్థీ చేత్పురుషో జాతః క్వ గుణాః క్వ చ గౌరవమ్॥ ॥11॥

తావత్సర్వోత్తమో జంతుస్తావత్సర్వగుణాలయః।
నమస్యః సర్వలోకానాం యావన్నార్థయతే పరమ్॥ ॥12॥

కష్టమేతన్మమాపాపం నిర్ధనత్వం శరీరిణామ్।
న మానయతి నో వక్తి న స్పృశత్యధనం జనః॥ ॥13॥

అహమేవ తతః శ్రేష్ఠా దరిద్రే! శృణు మే వచః॥ ॥14॥

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- సిరిసంపదను వృద్ధిని గావించునది, దారిద్ర్యమును నశింపజేయునట్టిది ఐన తీర్థము లక్ష్మీతీర్థమని చెప్పబడుచున్నది. నారద! అట్టిదాని పవిత్రమైన ఆఖ్యానమును వినుము (1). పుత్ర! పూర్వమున లక్ష్మీదేవికి, దరిద్ర దేవతకు కూడ వివాదము కలిగినది. పరస్పరము విరోధముగావించుకొనుచు వారిరువురు భూలోకమునకు చేరుకొన్నారు (2). వారిరువురిచే వ్యాపించబడనట్టి వస్తు ముల్లోకములందు లేదు. పరస్పరము వారిరువురు 'నాదే ఆదిక్యము, నాదే ఆధికక్యమ'ని వాదించుకొన్నారు. నేను ముందు పుట్టినానని దరిద్ర దేవత గర్వముతో అన్నది (3) అందులకు

శ్రీలక్ష్మీదేవి అన్నది :- నేనే ప్రాణులకు కులము, శీలము, జీవితమును, నేను లేకుండ ప్రాణులు జీవించిననూ మృతులవంటివారే (4).

బ్రహ్మ చెప్పినాడు :- అందులకు దరిద్ర దేవత 'ముక్తి ఎల్లప్పుడు నా ఆధీనమైనది. అందువలన నేనే అందరికంటే అధికురాలను' అన్నది (5). మరల కూడ "ఎక్కడైతే నేనుందునో అక్కడ కామము, క్రోధము, లోభము, మదము, మాత్సర్యమైనను కూడ ఉండవు (6). "ఎక్కడైతే నేనుందునో అక్కడ భయము, ఉన్మాదము, ఈర్ష్య, గర్వము అనునవి కూడ ఉండవు (7)' అని అన్నది. అట్టి దరిద్ర దేవత మాటలను విని శ్రీలక్ష్మీదేవి ఆమెతో తిరిగి ఇట్లు జవాబిచ్చినది (8).

శ్రీలక్ష్మీదేవి అన్నది :- పశుతుల్యమైనట్టి ప్రతివాడు నాచేత అలంకరించబడినవాడై పూజితుడగుచున్నాడు. పరమేశ్వరునితో సమానులైనప్పటికినీ నిర్ధనుడైనవాడు అందరిచేత కూడ అవమానించబడుచున్నాడు (9). 'దేహి' అను మాటద్వారా దేహమునందున్నట్టి ధీ (బుద్ధీ, జ్ఞానము), శ్రీ (సంపద), హ్రీ (వినయము), శాంతి, కీర్తులు అను ఐదుగురు దేవతలు వెంఠనే నిష్క్రమించి వెళ్లిపోదురు (10). ఎంతవరకైతే మిక్కిలి యాచించదో, అంతవరకే గుణములకు పెద్దరికము ఉండును. పురుషుడు యాచకుడైనచో గౌరవమెక్కడుండును (11)? ఎంతవరకైతే మిక్కిలి యాచించదో, అంతవరకే అందరికంటే ఉత్తముడు. అంతవరకే సర్వగుణనిలయుడు. అంతవరకే సర్వలోకులకు పూజ్యుడు (12). ప్రాణులకు నిర్ధనత్వము మిక్కిలి కష్టమైనట్టిది. నిర్ధనుడైన జనుడిని జనుడు గౌరవించడు. మాటలాడడు. తాకడు (13). అందువలన ఓ దరిద్రదేవత! నేనే శ్రేష్ఠురాలను. నా మాటను వినుము (14).

బ్రహ్మోవాచ :-
తల్లక్ష్మీవచనం శ్రుత్వా దరిద్రా వాక్యమబ్రవీత్॥ ॥15॥

దరిద్రోవాచ :-
వక్తుం న లక్ష్మీర్జ్యేష్ఠాఽహమితి వై లజ్జసే ముహుః।
పాపేషు రమసే నిత్యం విహాయ పురుషోత్తమమ్॥ ॥16॥

విశ్వస్తవంచకా నిత్యం భవతీ శ్లాఘ్యసే కథమ్।
సుఖం న తదృక్త్వత్ప్రాప్తౌ పశ్చాత్తాపో యథా గురుః॥ ॥17॥

న తథా జాయతే పుంసాం సురయా దారుణో మదః।
త్వత్సంనిధానమాత్రేణ యథా వై విదుషామపి॥ ॥18॥

సదైవ రమసే లక్ష్మీః ప్రాయస్త్వం పాపకారిషు।
అహం వసామి యోగ్యేషు ధర్మ శీలేషు సర్వదా॥ ॥19॥

శివవిష్ణుభక్తేషు కృతజ్ఞేషు మహత్సు చ।
సదాచారేషు శాంతేషు గురుసేవోద్యతేషు చ॥ ॥20॥

సత్సు విద్వత్సు శూరేషు కృతబుద్ధిషు సాధుషు।
నివసామి సదా లక్ష్మీస్తస్మాజ్జ్యేష్ఠ్యం మయి స్థితమ్॥ ॥21॥

బ్రాహ్మణేషు శుచిష్మత్సు వ్రతచారిషు భిక్షుషు।
నిర్భయేషు వసిష్యామి లక్ష్మీస్త్వం శృణు తే స్థితమ్॥ ॥22॥

రాజవర్తిషు పాపేషు నిష్ఠురేషు ఖలేషు చ।
పిశునేషు చ లుబ్ధేషు వికృతేషు శఠేషు చ॥ ॥23॥

అనార్యేషు కృతఘ్నేషు ధర్మఘాతిషు సర్వదా॥
మిత్రద్రోహిష్వనిష్టేషు భగ్నచిత్తేషు వర్తసే॥ ॥24॥

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- ఆ లక్ష్మీదేవి మాటలను విని దరిద్ర దేవత ఇట్లన్నది (5).

దరిద్ర దేవత అన్నది :- ఓ లక్ష్మీ! నేను జ్యేష్ఠురాలనని మరల చెప్పుటకు నీకు సిగ్గనిపించుటలేదా? పురుషోత్తముడైన శ్రీహరిని వదిలి నీవు నిత్యము పాపులయందు క్రీడించుచున్నావు (16). నమ్మినవారిని వంచించుచున్నదానవై ఎట్లు నీవు కొనియాడబడుచున్నావు? అధికమైన పశ్చాత్తాపము పొందినంతగా నిన్ను పొందుటయందు అంత సుఖాన్ని పొందలేదు (17). నీ సన్నిధానముచేత విద్వాంసులకు మదమెట్లు కలుగునో అట్లు భయంకరమైన మదము (మత్తు) మనుష్యులకు సురాపానముచేత కూడ కలుగుతూలేదు (18). ఎల్లప్పుడు లక్ష్మీ! నీవు చాలావరకు పాపముల నాచరించువారియందు రమించుచున్నావు. నేను ధర్మశిలురైన యోగ్యులయందే నిరంతరము ఉంటున్నాను (19). శివ విష్ణు భక్తులయందు, మిక్కిలి కృతజ్ఞతాభావము కలవారియందు, సదాచారులయందు, శాంతస్వభావులయందు, గురుసేవాతత్పరులయందు, సద్విద్వాంసులయందు శూరులయందు, జ్ఞానవంతులయందు, సత్పురుషులయందు, ఎల్లప్పుడు ఉంటున్నాను. అందువలన ఓ లక్ష్మీ! జ్యేష్ఠత్వము నా యందే ఉన్నది (21). ఇంకను ఓ లక్ష్మీ నేనెప్పుడు బ్రాహ్మణులయందు, పవిత్రముగా నుండువారియందు, వ్రతములనాచరించువారియందు, యాచకులయందు నిర్భయులయందు ఉంటున్నాను. ఇక నీ స్థితిని విను

(22). రాజులన వెంట నడచుకొనువారియందు, పాపకర్ములయందు, కఠినులయందు, దుర్మార్గులయందు, కొండెములను చెప్పునట్టివారియందు, పిసినారులయందు, వికారస్వభావముగలవారియందు, పంచకులయందునూ (23), అనార్యుల యందు, కృతఘ్నులయందు, ధర్మద్రోహులయందు, మిత్రద్రోహులయందు, కీడులనాచరించువారియందు, వినాశముగావింపతలపెట్టువారియందు నిత్యముందువు (24).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం వివదమానే తే జగ్మతుర్మాముభే అపి।
తయోర్ వాక్యముపశ్రుత్య మయోక్తే తే ఉభే అపి॥ ॥25॥

మత్తః పూర్వతరా పృథ్వీ ఆపః పూర్వతరాస్తతః।
స్త్రీణాం వివాదం తా ఏవ స్త్రియో జానంతి నేతరే॥ ॥26॥

విశేషతః పునస్తాభ్యః కమండలుభవాశ్చ యాః।
తత్రాపి గౌతమీ దేవీ నిశ్చయం కథయిష్యతి॥ ॥27॥

సైవ సర్వార్తిసంహర్త్రీ సైవ సందేహకర్తరీ।
తే మద్వాక్యాద్భువం గత్వా భూమ్యా చ సహితే అపి॥ ॥28॥

అద్భిశ్చ సహితా స్సర్వా గౌతమీం యయురాపగామ్।
భూమిరాపస్తయోర్వాక్యం గౌతమ్యై క్రమశః స్ఫుటమ్॥ ॥29॥

సర్వం నివేదయామాసుర్యథావృత్తం ప్రణమ్య తామ్।
దరిద్రాయాశ్చ లక్ష్మ్యాశ్చ వాక్యం మధ్యస్థవత్తదా॥ ॥30॥

శ్రుణ్వత్సు లోకపాలేషు శృణ్వత్యాం భువి నారద।
శృణ్వతీష్వప్సు సా గంగా దరిద్రాం వాక్యమబ్రవీత్॥
సంప్రశస్య తథా లక్ష్మీం గౌతమీ వాక్యమబ్రవీత్॥ ॥31॥

గౌతమ్యువాచ :-

బ్రహ్మశ్రీశ్చ తపఃశ్రీశ్చ యజ్ఞశ్రీః కీర్తిసంజ్ఞితా।
ధనశ్రీశ్చ యశఃశ్రీశ్చ విద్యా ప్రజ్ఞా సరస్వతీ॥ ॥32॥

భుక్తిశ్రీశ్చాథ ముక్తిశ్చ స్మృతిర్లజ్జా ధృతిః క్షమా।
సిద్ధిస్తుష్టిస్తథా పుష్టిః శాన్తిరాపస్తథా మహీ॥ ॥34॥

అహంశక్తిరథౌషధ్య శ్రుతిః శుద్ధిర్విభావరీ।
ధ్యోర్జ్యోత్స్నా ఆశిషః స్వస్తిర్వ్యాప్తిర్మాయా ఉషా శివా॥ ॥35॥

యత్కించిత్విద్యతే లోకే లక్ష్మ్యా వ్యాప్తం చరాచరమ్।
బ్రాహ్మణేష్వథ ధీరేషు క్షమావత్స్వథ సాధుషు॥ ॥36॥

కిమత్ర బహునోక్తేన సర్వం లక్ష్మీమయం జగత్।
యస్మిన్యస్మింశ్చ యత్కించిదుష్కృతం పరిదృశ్యతే॥ ॥37॥

లక్ష్మీమయం తు తత్సర్వం తయా హీనం న కించిన।
అత్రేమాం సుందరీం దేవీం స్పర్ధయన్తీ న లజ్జసే॥ ॥38॥

గచ్ఛ గచ్ఛేతి తాం గంగా దరిద్రాం వాక్యమబ్రవీత్।
తతః ప్రభృతి గంగాంభో దరిద్రావైరకార్యభృత్॥ ॥39॥

తావద్దరిద్రాభిభావో గంగా యావన్న సేవ్యతే।
తతః ప్రభృతి తత్తీర్థమలక్ష్మీనాశనం శుభమ్॥ ॥40॥

తత్ర స్నానేన దానేన లక్ష్మీవాన్పుణ్యవాన్భవేత్।
తీర్థానాం షట్సహస్రాణి తస్మింతీర్థే మహామతే!
దేవర్షిమునిజుష్టానాం సర్వసిద్ధిప్రదాయినామ్॥ ॥41॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
లక్ష్మీతీర్థాది షట్‌సహస్ర తీర్థవర్ణనం నామ సప్తత్రింశదధిక శతతమోఽధ్యాయః॥ (137)
గౌతమీ మాహాత్మ్యే-ష్టషష్టితమోఽధ్యాయః॥ (68)

తా॥ బ్రహ్మ చెప్పినాడు :- ఇట్లు వాదులాడుకొనుచున్న వారిరువురు కూడ నా దగ్గరికి సమీపించినారు. వారిరువురి మాటలను విని వారిరువురితో అన్నాను (25). "నాకంటే మిక్కిలి పూర్వమైనట్టిది పృథివి. అంతకంటే మిక్కిలి పూర్వమైనట్టిది నీరు. స్త్రీల వివాదము అట్టి స్త్రీలే తెలిసికొందురు కాని ఇతరులు కాదు (26). (*ఇక్కడ పృథివి, నీరు స్త్రీలింగమని గమనించవలెను). అట్టి నీటికంటే కూడ బ్రహ్మకమండులువు నుండి పుట్టిన నదులు, వాటికంటే గౌతమీనది నిశ్చయమును చెప్పగలదు (27). ఆ గోదావరినదియే సర్వబాధలను నశింపజేయునట్టిది. ఆ గోదావరినదియే సందేహములను నివృత్తి జేయునట్టిది" అని అన్నాను. నా మాటల వలన వారిరువురు భూమిదగ్గరకు వెళ్లి, అక్కడి నుండి వారందరు జలము దగ్గరకు, ఆ జలముతో పాటు అక్కడి నుండి వారందరు గౌతమీనది దగ్గరకు వెళ్లినారు. అక్కడ వారిరువురు వాదమును పృథివీజలములు గౌతమికి క్రమముగా స్పష్టముగ (28, 29) ఆమెకు నమస్కరించి, జరిగిన వృత్తాంతమంతయును నివేదించినారు. దరిద్రదేవతయొక్క లక్ష్మీదేవియొక్క మాటలను మధ్యస్థవలె విని అప్పుడు (30) నారద! లోకపాలకులు వింటూండగా, జలదేవతలు వింటూండగా, ఆ గోదావరి లక్ష్మీదేవిని ప్రశంసించుచు ఇట్లు మాటలాడినది (31).

గౌతమి అన్నది :- "బ్రహ్మశ్రీ, తపశ్రీ, యజ్ఞశ్రీ, కీర్తియను పేరు గల శ్రీ, ధనశ్రీ, యశశ్రీ, విద్య, ప్రజ్ఞ, సరస్వతి (32) భుక్తిశ్రీ మరియు ముక్తి, స్మృతి లజ్జ, ధృతి, క్షమ, సిద్ధి, తుష్టి, పుష్టి, శాన్తి, నీరు పృథివి (33) ఆత్మశక్తి ఓషధి శృతి, శుద్ధి, ఉజ్జ్వలమైన రాత్రి, ఆకాశము, వెన్నెల ఆశీర్వాదము, స్వస్తి, వ్యాప్తి, మాయ, ఉషా శివా (37) ఇట్లు ఏదైతే లోకమునందు ఉన్నదో అట్టి చరాచరజగత్తు లక్ష్మిచేత నిండినది. బ్రాహ్మణులయందు, ధీరులయందు క్షమావంతులయందు, సాధువులయందు, విద్యావంతులయందు, ఇంకను ఇతరులైన భక్తిముక్త్యభిలాషులయందు, ఏదైతే రమణీయమైనది, సుందరమైనది కలదో అట్టి ప్రతిదానియందు లక్ష్మీదేవి ఆవరించియున్నది (35, 36). అధికముగ చెప్పనదేమున్నది? ఈ జగత్తు సర్వము లక్ష్మీమయము. దేని

దేని యందు ఏదేదైతే ఉత్కృష్టము కనబడుచున్నదో, అట్టిదంతయు లక్ష్మీమయము. ఆమె లేనట్టిది ఏది లేదు. అట్టి లక్ష్మీదేవితో స్పర్ధించుచున్నవి. సిగ్గనిపించుటలేదా. (37, 38). వెళ్లు వెళ్లు" అని గౌతమి ఆ దరిద్రదేవతతో అన్నది. అప్పటి నుండి గౌతమీజలము దరిద్రదేవతయొక్క శత్రువుగా మారినది (39). ఎంతవరకైతే గౌతమి సేవించబడదో అంతవరకు దరిద్రముచే కష్టము కలుగును. ఆనాటినుండి ఆ తీర్థము అలక్ష్మీనాశనమై, శుభకరమైనది (40). అక్కడ స్నానముచేతను, దానముచేతను లక్ష్మీవంతుడగును. ఓ మహామతి! ఆ తీర్థమునందు దేవతలు, ఋషులు, మునులు మొదలైనవారిచే సేవించబడునట్టివై, సర్వసిద్ధులనిచ్చునట్టినవైన ఆరువేల తీర్థములున్నవి (41).

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమున కొరిడె విశ్వనాథశర్మచే చేయబడిన తెలుగు ఆంధ్రానువాదమున లక్ష్మీతీర్థాదులైన ఆరువేల తీర్థముల వర్ణనమ్మను నూటముప్పది ఏడవ అధ్యాయము. (137)
గౌతమీ మాహాత్మ్యమునందు అరువది ఎనిమిదవ అధ్యాయము సమాప్తమైనది. (68)

శ్రీ బ్రహ్మమహాపురాణే
అథష్టాత్రింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే అథైకోనసప్తతితమోఽధ్యాయః

69. భాన్వాది త్రి సహస్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ భానుతీర్థమితి ఖ్యాతం సర్వసిద్ధికరం నృణామ్।
తత్రేదం వత్తమాఖ్యాస్యే మహాపాతకనాశనమ్॥ ॥1॥

శర్యాతిరితి విఖ్యాతో రాజా పరమధార్మికః।
తస్య భార్యా [1]స్థవిష్ఠేతి రూపేణాప్రతిమా భువి॥ ॥2॥

మధుచ్ఛన్దా ఇతి ఖ్యాతో వైశ్వామిత్రో ద్విజోత్తమః।
పురోధాస్తస్య నృపతేర్బ్రహ్మర్షిః శమినాం ప్రభుః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- మానవులకు సర్వమును సిద్ధింపచేయునది భానుతీర్థమని ప్రసిద్ధి గాంచినది. మహాపాతకములను నశింపచేయునట్టి అచ్చట జరిగిన వృత్తాంతమును చెప్పెద (1). పరమ ధార్మికుడు, విఖ్యాతుడు నగు శర్యాతి యను రాజు ఉండెను. అసమాన సౌందర్యవతియైన 'స్థవిష్ఠ' యను కాంత అతని భార్య (2). విశ్వామిత్ర గోత్రజుడైనట్టి 'మధుచ్ఛందుడని ప్రసిద్ధిగాంచినట్టి ద్విజోత్తముడు, మునిశ్రేష్ఠుడును ఐనట్టి బ్రహ్మర్షి ఆ రాజుగారికి పురోహితుడుగా నుండెను (3).

మూ॥ దిశో విజేతుం స జగామ రాజా, పురోధసా తేన నృపప్రవీరః।

పురోధసం ప్రాహ మహానుభావం, జిత్వా దిశశ్చాధ్వని సంనివిష్టః॥ ॥4॥

పప్రచ్ఛేదం కేన ఖేదం గతోఽసి, హేతుం వద స్వేతి మహానుభవ!
త్వమేవ రాజ్యే మమ సర్వమాన్యః, సమస్త విద్యా నిరవద్యబోధః॥ ॥5॥

విధూతపాపః పరితాపశూన్యః, కిమన్యచేతా ఇవ లక్ష్యసే త్వమ్।
జితేయముర్వీ విజితా నరేన్ద్రా, హర్షస్య హేతౌ మహతీహ జాతే॥ ॥6॥

1) ఙ. ప్రతిష్ఠేతి. 2) చ. చవిశ్టేతి.

తా॥ రాజైన ఆ శర్యాతి పురోహితుడైన మధుచ్ఛందునితో గూడి దిగ్విజయము గావించుటకు బయలుదేరి వెళ్లెను. దిగ్విజయము గావించి మార్గమధ్యమున విడిదిచేసి మహానుభావుడైన పురోహితునితో నిట్లనెను (4). "ఓ మహానుభావా! సకల విద్యలను నిశ్శేషముగా నేర్చిన నీవే రాజ్యమున నాకు అందరికంటే మాన్యుడవు. ఏ కారణమున ఖేదమునొందితివి. అట్టి కారణమును చెప్పుము" అని ప్రశ్నించెను (5). మరియు నేను ఈ భూమినంతయు జయించితిని. రాజులందరను ఓడించితిని. ఇట్టి గొప్పదైన ఆనందహేతువు సిద్ధించగ, పరితాప

శూన్యుడవు, పాపవిదూరుడవు నగు నీవు అన్యమనస్కుడవువలె ఏలనున్నావు? చెప్పుము (6).

మూ॥ కిం త్వం కృశో మే వద సత్యమేవ ద్విజాతివర్యాతిమహానుభావ।
సంబోధ్య శర్యాతిమువాచ విప్రశ్చన్ద్రోమధుః ప్రేమమయాం ప్రియోక్తిమ్॥ ॥7॥

తా॥ ఓయీ గొప్పనైన మహానుభావా! ద్విజశ్రేష్ఠా! ఏల నీవిట్లు కృశించియున్నావు. సత్యమునే చెప్పుము. అని శర్యాతిరాజు ప్రశ్నించగ. మధుచ్ఛందుడను ఆ విప్రుడు నృపప్రవీరుడైన శర్యాతిని సంబోధించి ప్రేమమయమైన ప్రియ వచనముల నిట్లనెను (7).

మదుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ శృణు భూపాల మద్వాక్యం భార్యయా యదుదీరితమ్।
స్థితే యామో వయం యామో యామినీ చార్ధగామినీ॥ ॥8॥

స్వామినీ చాస్య దేహస్య కామినీ మాం ప్రతీక్షతే।
స్మృత్వా తత్కామినీవాక్యం శోషం యాతి కలేవరమ్।
వికారే స్మరసంజాతే జీవాతుర్నతినానానా॥ ॥9॥

తా॥ మధుచ్ఛందుడిట్లనెను :- ఓ భూపాలా! నా భార్యచే చెప్పబడిన వాక్యమును చెప్పెదను నా వాక్యమును వినుము. - 'రాత్రి మొదటి ఝామున మనము ఇంటికి చేరుకొందుమని నాయీ దేహమునకు స్వామినియైన, నా పొందుకోరుచున్న నా భార్య నాకై ఎదురుచూచుచుండును. రాత్రి సగము గడచినది. నను కోరు నా భార్య మాటలు స్మరించిన నా శరీరము కృశించుచున్నది. నా జీవనసంజీవినియైన ఆ కమలానన మన్మథ వికారమునకు లోనై నాకై ప్రతీక్షించుచుండును. ఇది స్మరించి నా శరీరము కృశించుచున్నది" (8-9).

బ్రహ్మోవాచ :-

మూ॥ విహస్య చాబ్రవీద్రాజా పురోధసమరిందమః॥ ॥10॥

తా॥ "అరిమర్దనుడైన రాజు చిరుచిరునవ్వులతో పురోహితునితో ఇట్లనె"నని బ్రహ్మ చెప్పెను (10).

రాజోవాచ :-

మూ॥ త్వం గురుర్మమ మిత్రం చ కిమాత్మానం విడమ్బసే।
కిమనేన మహాప్రాజ్ఞ మమవాక్యేన మానద।
క్షణవిధ్వంసిని సుఖే కానామాఽఽస్థా మహాత్మనామ్॥ ॥11॥

తా॥ నీవు నాకు గురువువు. మరియు మిత్రుడవు కూడ. నన్నేల విడంబడనకు గురిచేతువు? గొప్ప విజ్ఞానముగల ఓ మనీషీ! మానదా! ఇదియేల? నా వాక్యములచే నీ ప్రయోజనమేల? మహాత్ములకు క్షణ విధ్వంసియైన అనిత్యమైన సుఖమునందు ఆసక్తియేల? (11).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతదాకర్ణ్యమతిమాన్మధుచ్ఛన్దా వచోబ్రవీత్॥ ॥12॥

తా॥ "రాజుగారి ఈ మాటలు విని మతిమంతుడైన మధుచ్ఛందుడు ఇట్లు పలికెను" అని బ్రహ్మ చెప్పెను (12).

మధుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ యత్రాఽఽనుకూల్యం దమ్పత్యోస్త్రివర్గస్తత్ర వర్ధతే।
న చేదం దూషణం రాజన్భూషణం చాతిమన్యతామ్॥ ॥13॥

తా॥ మధుచ్ఛన్దుడిట్లనెను :- 'ఓ రాజా! దంపతులు అనుకూలముగా నున్నచోట ధర్మార్థకామరూప త్రివర్గము వృద్ధిగాంచును. సుఖసేవనము దూషణము గాదు. పైగా మిక్కిలి మాన్యతను పొందు భూషణమే యగును" అని (13).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఆజగామ స్వకం దేశం మహత్యా సేనయా వృతః।
పరీక్షార్థం చ తత్ప్రేమ పూర్యాం వార్తామదీదిశత్॥ ॥14॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- రాజు గొప్పనైన తన సేనతో కూడినవాడై తమ దేశమునకు వచ్చెను. వారి ప్రేమను పరీక్షించగోరినవాడై పురమునకు ఒక వార్తను పంపించెను (14) అది యేమనగా?

మూ॥ దిశో విజేతుం శర్యాతౌ యాతే రాక్షసపుఙ్గవః।
హత్వా రసాతలం యాతో రాజానం నపురోధసమ్॥ ॥15॥

రాజ్ఞో భార్యా నిశ్చయాయ ప్రవృత్తా మునిసత్తమ।
వార్తాం శ్రుత్వా దూతముఖాన్మధుచ్ఛన్దః ప్రియాపునః॥ ॥16॥

తదైవాభూద్గతప్రాణా తద్విచిత్రమివాఽభవత్।
[1]తస్యా వృత్తం తు తే దృష్ట్వా దూతా రాజ్ఞే న్యవేదయన్॥ ॥17॥

యత్కృతం రాజపత్నీభిః ప్రియయా చ పురోధసః,
విస్మితో దుఃఖితో రాజా పునర్దూతానభాషత॥ ॥18॥

తా॥ "శర్యాతి మహారాజు దిగ్విజయ యాత్రకు వెళ్లినవాడు కాగా ఒకానొక రాక్షసశ్రేష్ఠుడు పురోహితునితో సహా రాజును సంహరించి రసాతలమునకు వెళ్లెను" అని (15). ఓ మునీశ్వర ఈ మాటలు విని రాజుగారి భార్య వారి మాటల్లోని నిజమును తెలుసుకొనుటకై పూనుకొనెను. కాని పురోహితుని భార్య ఐతే మధుచ్ఛందుని మరణవార్తను దూత ద్వారా విని (16) అప్పుడే ప్రాణములను వీడెను. చూచువారికి ఆ సన్నివేశము ఆశ్చర్యకరమువలె నుండెను. ఆ దూతలు ఆ మధుచ్ఛందుని భార్య వృత్తాన్తమును చూచివచ్చినవారై (17) తాము చెప్పిన వార్తను విని రాజుభార్య ఏమిచేసినదో, పురోహితుని భార్య ఏమిచేసినది, పురోహితుని పత్ని ఏమిచేసినది తెల్యచేసిరి. ఆశ్చర్యపడి, దుఃఖించుచున్నవాడై రాజు ఆశ్చర్యముతో మరల దూతలను గూర్చి ఇట్లనెను (18).

1) క.డ.చ. పుర్యా

రాజోవాచ :-

మూ॥ శీఘ్రం గచ్ఛన్తు హే దూతా బ్రాహ్మణ్యా యత్కలేవరమ్।
రక్షన్తు వార్తాం కురుత రాజాఽఽగన్తా పురోధసా॥ ॥19॥

తా॥ ఓ దూతలారా! శీఘ్రముగ వెళ్లుడు. బ్రాహ్మణ స్త్రీ యొక్క కలేబరమును రక్షించుడు. రాజు పురోహితునితోపాటు వచ్చుచున్నాడని చాటించుడు (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి [1]చిన్తాపరే రాజ్ఞి వాగువాచాశరీరిణీ॥ ॥20॥

తా॥ ఇట్లు రాజు విచారగ్రస్తుడగుచుండగ అశరీరవాణి నుండి ఇట్లు వినబడెను (20) అని బ్రహ్మ చెప్పెను.

ఆకాశవాగువాచ :-

మూ॥ విధ్వాస్యత్యఖిలం గఙ్గా రాజంస్తవ సమీహితమ్।
సర్వాభిషఙ్గశమనీ పావనీ భువి గౌతమీ॥ ॥21॥

తా॥ "ఓ రాజా! భూమిపై పావనమైనది, సకల ఆపదలనంతము చేయునదియునగు గౌతమీ యనెడు గఙ్గానది నీ సకల కోరికలను నెరవేర్చగలదు" అని ఆకాశవాణి పేర్కొనెను (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా స శర్యాతి ర్గౌతమీ తటమాశ్రితః।
బ్రాహ్మణేభ్యో ధనం దత్వా తర్పయిత్వా పితౄన్ ద్విజాన్॥ ॥22॥

[2]పురోహితం ద్విజశ్రేష్ఠం ప్రేషయిత్వా ధనాన్వితమ్।
అన్యత్ర తీర్థే సార్ధేషు దానం దేహి (దదౌ) ప్రయత్నతః॥ ॥23॥

ఏతత్సర్వం న జానాతి రాజ్ఞా కృత్యం పురోహితః,
గతే తస్మిన్ గురౌ రాజా వైశ్వామిత్రె మహాత్మని॥ ॥24॥

సర్వం బలం ప్రయేషయిత్వా గఙ్గాతీరేఽగ్నిమావిశత్।
ఇత్యుక్త్వా స తు రాజేన్ద్రో గఙ్గాం భానుం సురానపి॥ ॥25॥

యది దత్తం యది హుతం యది త్రాతా ప్రజామయా।
తేన సత్యేన సా సాధ్వీ మమాయుష్యేణ జీవతు।। ॥26॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ శర్యాతి మహారాజు అశరీరవాణి వాక్కులు విని గౌతమీ నదీ తటమును ఆశ్రయించెను. బ్రాహ్మణులకు ధనము నొసంగి బ్రాహ్మణులను, పితరులను తృప్తులనుగాజేసెను (22). ద్విజశ్రేష్ఠుడైన పురోహితునకు ధనమునిచ్చి ఇతర తీర్థములకు పంపి ప్రయత్నపూర్వకముగ అర్థులకు దానము చేసెను (23). ఈవిధమైన రాజుగారి కృత్యమునకు హేతువును పురోహితుడెరుంగకుండెను. విశ్వామిత్ర గోత్రజుడు, మహాత్ముడైన ఆ తన గురువు ఇతర తీర్థములకు వెళ్లినవాడు కాగా (24) రాజు బలగమును పంపివేసి అగ్నిని సిద్ధముచేసికొని గంగను, భానుని, దేవతలను

1) ఘ.చ. చిన్తాపరే. 2) డ. చిన్తాయుతే. 3) ఘ.చ. పురోధసం.

సంబోధించి "నేను ఏమైన దానము జేసినా, ఏమైన యజ్ఞయాగాదికమొనర్చినా, ప్రజలను రక్షించినా అట్టి నా పుణ్యముచే, సత్యముచే నా ఆయుష్షును పోసికొనియైనను ఆ సాధ్వి జీవించుగాక" (25, 26).

మూ॥ ఇత్యుక్త్వాఽగ్నౌ ప్రవిష్టే తు శర్యాతౌ నృపసత్తమే।
తదైవ జీవితా[1] భార్యా రాజ్ఞస్తస్య పురోధసః।। ॥27॥

అగ్నౌ ప్రవిష్టం రాజానం శ్రుత్వా విస్మయ కారణమ్।
పతివ్రతాం తథా భార్యం మృతాం జీవాన్వితాం పునః।। ॥28॥

తదర్థం చాపి రాజానం [2]త్యక్తాత్మానం విశేషతః।
ఆత్మనశ్చ పునః కృత్యమస్మరన్నృపతేర్గురుః।। ॥29॥

అహమప్యగ్నిమావేక్ష్య ఉతయాస్యే ప్రియాన్తికమ్।
అథవేహ తపస్తప్స్యే తతో నిశ్చయవాన్ద్విజః।। ॥30॥

ఏత దేవాఽఽత్మనః కృత్యం మన్యే సుకృతమేవ చ।
జీవయామి చ రాజానం తతో యామి ప్రియాం పునః।। ॥31॥

ఏతదేవ శుభం మే స్యాత్తతస్తుష్టావ భాస్కరమ్।
న హ్యన్యః కోఽపి దేవోఽస్తి సర్వాభీష్టప్రదో రవేః।। ॥32॥

తా॥ అని పలికి రాజశ్రేష్ఠుడైన శర్యాతి అగ్నియందు ప్రవేశించ అప్పుడే ఆ రాజుగారి పురోహితుని భార్య జీవించినదయ్యెను (27). ఆశ్చర్యకారణమైన రాజుగారు అగ్నిని ప్రవేశించును. అట్లే మృతురాలైన పతివ్రతయైన తన భార్య మరల జీవించుటను విని విశేషించి ఆమె జీవించుటకై ప్రాణములు వీడిన రాజును గూర్చి తెలుసుకొన్న రాజుగారి గురువు మరల తన కర్తవ్యమును ఇట్లాలోచించెను (28, 29). నేనును అగ్నిలో ప్రవేశింతునా? లేదా ప్రియమైన భార్య చెంతకేగుదునా? లేదా ఇచ్చటనే తపస్సు చేతునా? ఇట్లు అనేక విధముల చింతించి ద్విజుడు చివరకిట్లు నిశ్చయించుకొనెను (30). 'ఇదియే నా కర్తవ్యము, సుకృతమును' అని తలంతును. ముందుగా రాజును బ్రతికింతును. అనంతరము మరల ప్రియురాలిని చేరబోదును. ఇదియే నాకు శుభమగుగాక" అని నిశ్చయించుకొని అప్పుడు భాస్కరుని స్తుతించెను. ఎందుకనగా సకల అభీష్టముల తీర్చు దైవము రవికంటె వేరు లేదుకదా! (31, 32).

మధుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ నమోఽస్తు తస్మై సూర్యాయ ముక్తయేఽమితతేజసే।
ఛందోమయాయ దేవాయ ఓంకారార్థాయ తే నమః॥ ॥33॥

విరూపాయ సురూపాయ త్రిగుణాయ త్రిమూర్తయే।
స్థిత్యుత్పత్తివినాశానాం హేతవే ప్రభవిష్ణవే॥ ॥34॥

తా॥ మధుచ్ఛన్దుడిట్లు స్తుతించెను :- ముక్తిస్వరూపుడు, అమిత తేజోవంతుడు, ఛందోరూపుడు, ఓంకారము యొక్క అర్థమైనవాడునగునట్టి సూర్యదేవుడవైన నీకు నమస్కారము (33). విరూపుడు, సురూపుడు, త్రిగుణాత్మకుడు, త్రిమూర్తిరూపుడు, స్థితి-ఉత్పత్తి-వినాశకారణుడు, సర్వహేతువును ఐన సూర్యభగవానునకు నమస్కారము (34)అని.

1) ఘు.చ. చోతితా. *2)* ఘు.చ. త్యక్తజీవం.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రసన్నః సూర్యోఽభూద్వరయస్వేత్యభాషత॥ ॥35॥

తా॥ బ్రహ్మ ఇట్లు అనెను :- అప్పుడు సూర్యుడు ప్రసన్నుడయ్యెను. మరియు వరమును కోరుకొమ్మని చెప్పెను(35)

మధుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ రాజానాం దేహి దేవేశ భార్యాం చ ప్రియవాదినీమ్।
ఆత్మనశ్చ శుభాన్పుత్రా న్రాజ్ఞశ్చైవ శుభాన్వరాన్॥ ॥36॥

తా॥ ఓ దేవేశా! రాజును ఒసంగుము. మరియు నా ప్రియవాదినియైన భార్యను కూడ ఇమ్ము. ఇంకను నాకు శుభంకరులైన పుత్రులను, మరియు రాజునకు కూడ శుభులైన కుమారులను నాకు వరములుగా నొసంగుము (36) అని మధుచ్ఛందుడు వేడుకొనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రాదాజ్జగన్నాథ [1]శర్యాతా రత్నభూషితమ్।
తాం చ భార్యం వరాననాన్సర్వం క్షేమమయం తథా॥ ॥37॥

తతో యాతః ప్రియావిష్టః ప్రీతేన చ పురోదసా।
యయౌ సుఖీ స్వకం దేశం తత్తు తీర్థం శుభం స్మృతమ్॥ ॥38॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అనంతరము జగన్నాథుడైన భాస్కరుడు మధుచ్ఛందునకు రత్నభూషితుడైన శర్యాతిని, అతని ఆ భార్యను ఒసగెను. అట్లే ఇతర వరములను, రాజునకు సకల క్షేమములను ప్రదానము గావించెను (37). అనంతరమా పురోహితుడు భార్యతోను, రాజు పురోహితునితోను తమ దేశమునకు సుఖముగా వెళ్లిరి. అందువలన అప్పటి నుండి ఆ క్షేత్రము శుభతీర్థమని చెప్పబడినది (38).

మూ॥ తత్ర త్రీణి సహస్రాణి తీర్థాని గుణవన్తి చ।
తతః ప్రభృతి తత్తీర్థం భానుతీర్థముదాహృతమ్॥ ॥39॥

మృతసంజీవనం చైవ శార్యాతం చేతి విశ్రుతమ్।
మాధుచ్ఛందసమాఖ్యాతం స్మరణాత్పాపనున్మునే[2]॥ ॥40॥

తేషు స్నానం చ దానం చ సర్వక్రతు ఫలప్రదమ్।
మృత సంజీవనం తత్స్యాదాయురారోగ్యవర్ధనమ్॥ ॥41॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
భాన్వాది త్రిసహస్ర తీర్థవర్ణనం నామ అష్టత్రింశదధిక శతతమోఽధ్యాయః॥ (138)
గౌతమీ మాహాత్మ్యే ఏకోనసప్తతితమోఽధ్యాయః॥ (69)

1) ఘు.జ.చ. .....తి స్వర్ణభూ.... 2) ఘు. .....పాపనాశనమ్. తే.....జ.చ. పహం స్మృతమ్ । తే ।

తా॥ అచ్చట గుణవంతములైన మూడువేల తీర్థములేర్పడెను. అప్పటి నుండి ఆ తీర్థము భానుతీర్థమని చెప్పబడినది (39). మరియు ఆ తీర్థము మృత సంజీవనమని, శార్యాతమనియు వినుతికెక్కినది. ఇంకను అది ఓ మునీ! స్మరణమాత్రమేననే పాపనాశనియైన మాధుచ్ఛందసమనియు చెప్పబడుచున్నది (40) వానిలో స్నానముగాని, దానము గాని సకల క్రతువుల గావించిన ఫలముల నొసగును. ఆ మృత సంజీవన తీర్థము ఆయురారోగ్యములను వృద్ధిగావించును (41).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన
తెలుగు అనువాదమున 'భాను' మొదలైన మూడువేల తీర్థముల వర్ణన మనెడు నూటముప్పది ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున అరువది తొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణే
అథైకోన చత్వారింశదధిక శతతమోఽధ్యాయః

గౌతమీ మాహాత్మ్యే సప్తతితమో-ధ్యాయః

70. ఖడ్గ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఖడ్గతీర్థమితి ఖ్యాతం గౌతమ్యా ఉత్తరే తటే।
తత్ర స్నానేన దానేన ముక్తి భాగీ భవే[1]న్నరః॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- గౌతమీనదికి ఉత్తర తటమున ఖడ్గ తీర్థమనునది ప్రసిద్ధమైనది. మానవుడు అందు స్నానముచే ముక్తిని పొందినవాడగుచున్నాడు. దానముచేతను మోక్షగామియగును (1).

మూ॥ తత్ర వృత్తం ప్రవక్ష్యామి శ్రుణు నారద యత్నతః।
పైలూష ఇతి విఖ్యాతః కవషస్య సుతో ద్విజః॥ ॥2॥

కుటుంబభారాత్పరితోహ్యార్ధార్థీ పరిధావతి।
న కిమప్యాససాదాసౌ తతో వైరాగ్యమాస్థితః॥ ॥3॥

తా॥ అచ్చట జరిగిన చరిత్రను చెప్పెదను :- ఓ నారద! ప్రయత్నపూర్వకముగా వినుము. కవషుని పుత్రుడైన పైలూషుడను బ్రాహ్మణుడుండెను. కుటుంబభారమువలన ధనము కొరకై చుట్టుపట్ల యాచన చేయసాగెను. కాని అతడు ఏమియు పొందకుండెను. అందువలన అతడు వైరాగ్యమును పొందెను (2-3).

మూ॥ అత్యన్త విముఖే దైవే వ్యర్థీభూతే తు పౌరుషే,
న వైరాగ్యాదన్యదస్తి[2] పణ్డితస్యావలమ్బనమ్॥ ॥4॥

1) క.ఙ. భాజీ. భ.... 2) ఘు.పి. పీడిత...

ఇతి సంచిన్తయామాస తదాఽసౌ నిఃశ్వసన్ ముహుః।
క్రమాగతం ధనం నాస్తి పోష్యాశ్చ బహవో మమ॥ ॥5॥

మానీ చాఽఽత్మా న కష్టార్హో హా ధిగ్దుర్దైవచేష్టితమ్।
స కదాచిద్వృత్తియుతో వృత్తిభిః పరివర్తయన్॥ ॥6॥

న లేభే తద్ధనం వృత్తేర్విరాగమగమత్తదా।
సేవా నిషిద్ధా యా కాచిద్గహణా దుష్కరం తపః॥ ॥7॥

తా॥ దైవము మిగుల విముఖము కాగా, పురుషప్రయత్నము వ్యర్థమగుచుండగ తెలివిగలవానికి వైరాగ్యమున కన్న వేరొకటి ఆధారములేదుకదా! (4) అని ఆ ద్విజుడు ఆలోచించినవాడై మరల మరల నిట్టూర్పులు తీయుచుండెను. నాకు కులక్రమాగతమైన ధనము లేదు. పోషించదగిన వారనేకులు కలరు (5). అభిమానముగల ఆత్మ కష్టమనుభవించుటకు తగదు. దుర్దైవము యొక్క ఈ చేష్ట నింద్యమైనది. ఆహో! అని బాధపడినవాడై ఏవిధముగను జీవనమునకు తగిన వృత్తిని పొందలేకపోయెను. జీవనవృత్తుల మార్చుచున్నవాడయ్యు వృత్తివలన కుటుంబపోషణ కనువైన ధనమును పొందలేకపోయెను. అప్పుడు వైరాగ్యమును పొందెను. గహనమై ఏవిధమైన సేవయు తగదని నిషేధించబడినది. తపస్సు దుష్కరమైనది (6-7).

మూ॥ బలాదాకర్షతీయం మాం తృష్ణా సర్వత్ర దుష్కృతే।
త్వయాపకృతమజ్ఞానాత్తస్మై తృష్ణే! నమోఽస్తు తే॥ ॥8॥

ఏవం విచిన్త్య మేధావీ తృష్ణాచ్ఛేదాయ కిం భవేత్।
ఇత్యాలోచ్య స పైలూషః పితరం వాక్యమబ్రవీత్॥ ॥9॥

తా॥ ఈ తృష్ణ నన్ను బలవంతముగా దుష్కృత్యములకై ఆకర్షించుచున్నది. ఓ తృష్ణా! అజ్ఞానము వలన ఇంతవరకు నీచే అపహరించబడితిని. నీకొక నమస్కారము (8). ఇట్లాలోచించిన మేధావియైన ఆ ద్విజుడు తృష్ణ ఎట్లు

ఛేదించవచ్చును? అని ఆలోచించినవాడై తండ్రిని పైలూషిడిట్లు ప్రశ్నించెను (9).

పైలూష ఉవాచ :-

మూ॥ జ్ఞానాసినా క్రోధలోభౌ సంసృతిం చాతిదుస్తరామ్।
ఛేద్మీమాం కేన హే తాత! తముపాయం వద ప్రభో॥ ॥10॥

తా॥ పైలూషుడిట్లడిగెను :- 'ఓ నాయనా! ప్రభో! జ్ఞానమనెడు ఖడ్గముచే క్రోధ లోభములను, మిగుల దుస్తరమైన ఈ సంసార బంధమును ఎట్లు ఛేదింతును. అట్టి ఉపాయమును చెప్పుము" అని (10).

కవష ఉవాచ :-

మూ॥ ఈశ్వరాజ్జ్ఞానమన్విచ్ఛేదిత్యేషా వైదికీ శ్రుతిః।
తస్మాదారాధయేశనం తతో జ్ఞానమవవాప్స్యసి॥ ॥11॥

తా॥ "ఈశ్వరుని నుండి జ్ఞానమును పొందదగును" అనునది వైదిక శ్రుతి. కావున ఈశానుని ఆరాధించుము. అతని నుండి నీవు జ్ఞానమును పొందెదవు (11). అని కవషుడు కొడుకుతో చెప్పెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా స పైలూషో జ్ఞానాయేశ్వర మార్చయత్।
తత స్తుష్టో మహేశానో జ్ఞానం ప్రాదాద్ద్విజాతయే।
ప్రాప్తజ్ఞానో మహాబుద్ధిర్గాథాః ప్రోవాచ ముక్తిదాః॥ ॥12॥

తా॥ ఆ పైలూషుడు తండ్రిమాటల నంగీకరించి "అట్లే"నని చెప్పి జ్ఞానార్జనకై ఈశ్వరుని ఆరాధించెను. అనంతరము తుష్టుడైన మహేశ్వరుడు బ్రాహ్మణుడైన పైలూషునుడు జ్ఞానము నొసంగెను. జ్ఞానమును పొందిన ఆ ద్విజుడు గొప్ప బుద్ధిగలవాడై ముక్తినొసగెడు గాథలను చెప్పెను అని బ్రహ్మ వివరించెను (12).

పైలూష ఉవాచ :-

మూ॥ క్రోధస్తు ప్రథమం శత్రుర్నిష్ఫలో దేహనాశనః।
జ్ఞానఖడ్గేన తం ఛిత్వా పరమం సుఖమాప్నుయాత్॥ ॥13॥

తృష్ణా బహువిధా మాయా బన్ధనీ పాపకారిణీ।
ఛిత్త్వైతాం జ్ఞానఖడ్గేన సుఖం తిష్ఠతి మానవః॥ ॥14॥

తా॥ పైలూషుడిట్లు చెప్పెను - ప్రథమ శత్రువైన క్రోధము దేహమును నాశనమొనర్చును. నిష్ఫలమైనది. జ్ఞానమనెడు ఖడ్గముచే ఆ క్రోధమును ఛేదించి మానవుడు సుఖమునొందుగాక (13). తృష్ణ (ఆశ) అనునది బహువిధములుగా నుండెడు మాయ. పాపములను గావింపచేయు మానవుని సంసారమున బంధించును. జ్ఞానఖడ్గముచే ఆ తృష్ణను ఛేదించి మానవుడు సుఖముగా నుండును (14).

మూ॥ సజ్గస్తు [1]పరమోఽధర్మః దేవాదీనామితి శ్రుతిః।
[2]అసజ్గస్యాఽఽత్మనోఽప్యస్య సజ్గోఽయం పరమో రిపుః॥ ॥15॥

ఛిత్త్వైనం జ్ఞానఖడ్గేన శివైకత్వమవాప్నుయాత్।
సంశయః పరమో నాశోః ధర్మార్థానాం వినాశకృత్॥ ॥16॥

ఛిత్వైనం సంశయం జన్తుః పరమేప్సిత మాప్నుయాత్।
పిశాచీవ విశత్యాశా నిర్దహత్యఖిలం సుఖమ్।
పూర్ణాహన్తాసినా ఛిత్వా జీవన్ముక్తిమవాప్నుయాత్॥ ॥17॥

తా॥ ఆసక్తి (సంగము) మిక్కిలి అధర్మమని దేవాదుల వాక్కు. అసఙ్గుడైన ఈ ఆత్మకు సంగమనునది పరమశత్రువు. అట్టి శత్రువును జ్ఞానఖడ్గముచే ఛేదించి శివైక్యమును పొందుదురుగాక. సంశయము మిలనాశకరమైనది. ధర్మార్థములను వినాశనము చేయును (15-16). ఇట్టి సంశయమును ఛేదించిన ప్రాణి విశేషమైన తన ఈప్సితమును పొందును. మరియు ఆశ అనునది పిశాచమువలె ఆత్మలో ప్రవేశించి అఖిల సుఖమును దహించి వేయును. అట్టి ఆశను పూర్ణముగా జ్ఞానఖడ్గముచే ఛేదించి జీవన్ముక్తి పొందుదురుగాక (17).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతోజ్ఞాన మవాప్యాఽసౌ గఙ్గాతీరం సమాశ్రితః।
జ్ఞానఖడ్గేన నిర్మోహస్తతో ముక్తి మవాప సః॥ ॥18॥

1) ఘు... మో బన్ధో దే.... 2) ఘు... నో హ్యస్య సంయోగః స కథం.

0 తతః ప్రభృతి తత్తీర్థం ఖడ్గతీర్థమితి శ్రుతమ్।
జ్ఞానతీర్థం చ కవషం పైలూషం సర్వకామదమ్॥ ॥19॥

ఇత్యాదిషట్‌సహస్రాణి తీర్థాన్యాహుర్మహర్షయః।
అశేషపాపతాపౌఘహరాణీష్టప్రదాని చ॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే
ఖడ్గతీర్థవర్ణనం నామ ఏకోనచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తతితమోఽధ్యాయః॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అనంతరమా ద్విజుడు జ్ఞానమును పొంది గంగాతీరమును ఆశ్రయించెను. జ్ఞానఖడ్గముచే మోహ విముక్తుడై పిదప ముక్తిని పొందెను (18). అది మొదలు ఆ తీర్థము ఖడ్గ తీర్థమని చెప్పబడినది. అట్లే జ్ఞాన తీర్థమని, కవషమని, సకల కామముల నీడేర్చెడు పైలూషమనియు చెప్పబడుచున్నది (19). ఇందు పైన చెప్పబడిన వానితోపాటు ఆరువేల తీర్థములున్నట్లు మహర్షులు చెప్పెదరు. అవియన్నియు సకల పాప-తాప సమూహములను హరించునవి మరియు ఇష్టప్రదములును ఐయున్నవి (20).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత
తెలుగు అనువాదమున ఖడ్గతీర్థ వర్ణన మనెడు నూటముప్పది తొమ్మిదవ అధ్యాయము.
శ్రీ గౌతమీ మాహాత్మ్యమున డెబ్బదియవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అధ చత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఏకసప్తతితమోఽధ్యాయః

71. అన్వింద్రాత్రేయాది తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అత్రేయమితి విఖ్యాత మన్వింద్రం తీర్థముత్తమమ్।
తస్య ప్రభావం వక్ష్యామి భ్రష్టరాజ్యప్రదాయకమ్॥ ॥1॥

తా॥ అన్వింద్రమను ఉత్తమమైన తీర్థము ఆత్రేయ తీర్థమని విఖ్యాతమైనది. భ్రష్టమైన రాజ్యమునొసంగేటి దాని ప్రభావమును చెప్పెదను (1).

మూ॥ గౌతమ్యా ఉత్తరే తీరే ఆత్రేయోభగవానృషిః।
అన్వారేభేఽథ సత్రాణి ఋత్విగ్భిర్మునిభిర్వృతః॥ ॥2॥

తస్య హోతాఽభవత్త్వగ్నిర్హవ్యవాహన ఏవ చ।
ఏవం సత్రే తు సంపూర్ణ ఇష్టిం మహేశ్వరీం పునః॥ ॥3॥

కృతైశ్వర్య మగాద్విప్రః సర్వత్ర గతిమేవ చ।

తా॥ పూజ్యుడైన ఆత్రేయ మహర్షి గౌతమీనదికి ఉత్తరతీరమున ఋత్విజులతో, మునులతోను కూడినవాడై సత్రముల నారంభించెను (2). ఆ యజ్ఞమునకు అగ్ని హోతయు హవ్య వాహనుడునయ్యెను. ఇట్లు సత్రము (యజ్ఞము) సంపూర్ణము కాగా మరల మాహేశ్వరీ ఇష్టిని ప్రారంభించెను (3). ఆ ఇష్టిని గావించి ఆత్రేయ మహర్షి గొప్ప ఐశ్వర్యమును సర్వత్ర గతిని కూడ పొందెను ($3^{1}/_{2}$).

మూ॥ [1]ఇన్ద్రస్య భవనం రమ్యం స్వర్గలోకం రసాతలమ్॥ ॥4॥

స్వేచ్ఛయా యాతి విప్రేన్ద్రః ప్రభావాత్తపసః శుభాత్।
స కదాచిద్దివం గత్వా ఇన్ద్రలోకమగాత్పునః॥ ॥5॥

తత్రాపశ్యత్సహస్రాక్షం సురైః పరివృతం శుభైః।
స్తూయమానం సిద్ధసాధ్యైః ప్రేక్షన్తం నృత్యముత్తమమ్॥
శృణ్వానం మధురం గీతమప్సరోభిశ్చ వీజితమ్॥ ॥6॥

తా॥ విప్రేన్ద్రుడైన ఆత్రేయుడు శుభమైన తపః ప్రభావమువలన స్వేచ్ఛగ రమ్యమైన ఇన్ద్రభవనమునకు, స్వర్గలోకమునకు, రసాతలమునకు వెళ్లుచుండెను. అతడొకప్పుడు స్వర్గమునకు వెళ్లి మరల ఇన్ద్రలోకమునకు వెళ్లెను 4-5). అచ్చట సహస్రాక్షుని చూచెను. ఆ సహస్రాక్షుడు శుభులైన దేవతలతో పరివృత్తుడై, సిద్ధసాధ్యులచే స్తుతించబడుచు, ఉత్తమమైన నృత్యమును చూచుచు, మధురమైన గానమును వినుచు, అప్సరసలచే వీచబడుచుండెను (6).

మూ॥ ఉపోపవిష్టైః సురనాయకైస్తైః, సంపూజ్యమానం మహదాసనస్థమ్।
జయన్తమఙ్కే వినిధాయసూనుం శచ్యా యుతం ప్రాప్తరతిం మహిష్టమ్॥ ॥7॥

సతాం శరణ్యం వరదం మహేన్ద్రం, సమీక్ష్య విప్రాధిపతిర్మహాత్మా।
విమోహితోఽసౌ మునిరిన్ద్రలక్ష్మ్యా, సమీహయామాస తదిన్ద్రరాజ్యమ్॥ ॥8॥

తా॥ ఇంకను సమీపమున కూర్చొన్న సురనాయకులచే పూజింపబడుచు గొప్పనైన ఆసనమున కూర్చొన్నవాడును, పుత్రుడైన జయంతుని ఒడిలో కూర్చుండబెట్టుకొని శచీదేవితో కూడి ప్రేమాలాపములు చేయుచు, గొప్పగానున్నవాడును, సజ్జనులకు శరణు ఐనవాడును, అగు ఆ మహేంద్రుని మహాత్ముడైన ఆ విప్రేందుడు వీక్షించెను. అప్పుడా ముని ఇంద్రుని రాజ్యవైభవముచే విమోహితుడయ్యెను. ఆ ఇంద్ర రాజ్యమును పొందగోరెను (7-8).

మూ॥ సంపూజితో దేవగణైర్యథావత్స్వమాశ్రమం వై పునరాజగామ।
సమీక్ష్య తాం శక్రపురీం సురమ్యాం, రత్నైర్యుతాం పుణ్యగుణై స్సపూర్ణామ్॥ ॥9॥

స్వమాశ్రమం నిష్ప్రభహేమవర్ణం సమీక్ష్యవిప్రో విరమం జగామ।
సమీహమానః సురరాజ్య మాశు, ప్రియాం తదోవాచ మహాత్రిపుత్రః॥ ॥10॥

[1]ఘ.చ. చంద్రస్య

తా॥ ఆ ఆత్రేయుడు అచ్చట దేవగణములచే చక్కగా పూజింపబడినవాడై మరల తన ఆశ్రమమునకు వచ్చెను. విప్రుడు పుణ్యగుణములతో పరిపూర్ణమైనదియు, రత్నములతో కూడుకొన్నదియు, అందమైన ఆ దేవేంద్ర పురమును చూచి కాంతివిహీనమై, స్వర్ణరహితమైన తన ఆశ్రమమునూ చూచి దుఃఖమును పొందెను. వెంటనే సురరాజ్యమును పొందగోరినవానడై గొప్పవాడైన ఆ అత్రిపుత్రుడు అప్పుడు తన ప్రియమైన భార్యను పిలిచి ఇట్లనెను (9-10).

ఆత్రేయ ఉవాచ :-

మూ॥ భోక్తుం న శక్తోఽస్మి ఫలాని మూలాన్యనుత్తమాన్యప్యతిసంస్కృతాని।
స్మృత్వామృతం పుణ్యతమం చ తత్ర, భక్ష్యం చ భోజ్యం చ వరాసనాని।
స్తుతిం చ దానం చ సభాం శుభాం చ, అస్త్రం చ వాసాంసి పురీం వనాని॥ ॥11॥

తా॥ ఆ స్వర్గమున గల పుణ్యతమమైన అమృతమును, భక్ష్యభోజ్యములను, శ్రేష్ఠమైన ఆసనములను, దేవతలు గావించు ఆ స్తుతిని, అచ్చట గావించబడు దానమును, శుభప్రదమైన ఆ దేవసభను, దేవేంద్రుని అస్త్రమును, వస్త్రములను, ఉద్యానవనములను స్మరించిన నాకు ఇచ్చటి ఫలమూలములు ఉత్తమోత్తమములు, మిక్కిలి సంస్కరించబడినవైనను భుజించనిచ్చకలుగుటలేదు (11) అనుచు ఆత్రేయుడు పల్కెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో మహాత్మా తపసః ప్రభావాత్త్వష్టారమాహూయ వచో బభాషే॥ ॥12॥

తా॥ "అప్పుడు మహాత్ముడైన ఆత్రేయుడు తన తపఃప్రభావము వలన బ్రహ్మను పిలిచి ఇట్లనెను" అని బ్రహ్మ చెప్పెను(12).

ఆత్రేయ ఉవాచ :-

మూ॥ ఇచ్ఛేయమిన్ద్రత్వమహం మహాత్మన్కురుష్వ శీఘ్రం పదమైన్ద్రమత్ర,
బ్రూషేఽన్యథా చేన్మదుదీరితం త్వం, భస్మీకరోమ్యేవ న సంశయోఽత్ర॥ ॥13॥

తా॥ "ఓ మహాత్మా! నేను ఇంద్ర పదవిని కోరుచున్నాను. ఇట శీఘ్రముగ ఇంద్రపదవిని నాకు సమకూర్చుము. నా మాటకు నీవు భిన్నముగా మాట్లాడినచో భస్మముచేతును. ఇందు ఏమాత్రము సంశయములేదు" అని ఆత్రేయుడు చెప్పెను (13).

బ్రహ్మోవాచ :-

మూ॥ తదత్రివాక్యాత్త్వరితః ప్రజానాం, స్రష్టా విభుర్విశ్వకర్మా తదైవ।
చకార మేరుం చ పురీం సురాణాం, కల్పద్రుమాన్‌కల్పలతాంశ్చ ధేనూన్‌॥ ॥14॥

చకార వజ్రాది విభూషితాని గృహాణి శుభ్రాణ్యతిచిత్రితాని
చకార సర్వావయవానవద్యాం శచీం స్మరస్యేవవిహారశాలామ్‌॥ ॥15॥

సభాం సుధర్మాణమహో క్షణేన, తథా చకారాప్సరసో మనోజ్ఞాః।
చకార చోచ్చైఃశ్రవసం గజం చ, వజ్రాది చాస్త్రాణి సురానశేషాన్‌॥ ॥16॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అట్టి ఆత్రేయుని వాక్యముచే ప్రజాపతియైన విశ్వకర్మ త్వరపడువాడై అప్పుడే మేరుపర్వతమున సురుల పురమైన అమరావతిని, కల్పవృక్షములను, కల్పలతలను, కామధేనువును, వజ్రాది విభూషణములను, శుభ్రములు అతి చిత్రితములునైన గృహములను సర్వావయవ సౌందర్యవతియైన శచీదేవిని, మన్మథుని శాలవంటి విహారశాలను (14-15) దేవసభా ప్రాఙ్గణమును సృష్టించెను. ఆహా! క్షణములో సుందరులైన అప్సరసలను, ఉచ్చైఃశ్రవమును, ఐరావతమును, వజ్రాయుధాది ఆయుధములను సకల సురసమూహములను సృష్టించెను (16).

మూ॥ నివార్యమాణః ప్రియయాఽత్రి పుత్రః, శచీ సమామాత్మవధూం చకార।
తదాత్రిపుత్రోఽత్రిముఖైః సమేతో, వజ్రాదిరూపం చ చకార చాస్త్రమ్‌॥ ॥17॥

నృత్యాది గీతాది చ సర్వమేవ, చకార శక్రస్య పురే చ దృష్టమ్‌।
తత్సర్వ మాసాద్య తదా మునీంద్రః, ప్రహృష్ట చేతాః సుతరాం బభూవ॥ ॥18॥

తా॥ తన భార్యచే నివారింపబడియు ఆత్రేయుడు తన భార్యను శచీదేవితో సమానురాలిని గావించెను. అప్పుడు ఆయన అత్రిప్రముఖులైన మహర్షులతో కూడినవాడై తనకు వజ్రాయుధాది రూపముగల అస్త్రజాతమును గావించుకొనెను (17). మరియు తాను అమరావతీ పట్టణమున చూచిన విధముగ ఆ మునీంద్రుడు అచ్చట నృత్యగీతాదికమును ఏర్పరచుకొని సర్వమును ఇంద్రపురముననున్నట్లు సిద్ధపరచుకొని మిక్కిలి హృష్టాంతరంగుడయ్యెను (18).

మూ॥ ఆపాత రమ్యేష్వపి కస్య నామ, భవత్య పేక్షా న హి గోచరేషు।
శ్రుత్వా చ దైత్యా దనుజాః సమేతా, రక్షాంసి కోపేన యుతాని సద్యః॥ ॥19॥

తా॥ నిజమే! ఆపాత రమ్యములైన (చూడగనే ఆనందమును గొల్పెడు) వస్తువులయందు ఎవరికి కోరిక గల్గదు? అందరకు కలుగునుగదా! ఇట్టి వైభవమును గూర్చి వినిన దైత్యులు, దనుజులు మరియు రాక్షసులు ఒకటై వెంటనే కోపముతో కూడినవారైరి (19).

స్వర్గం పరిత్యజ్య కుతో హరిర్భువం, సమాగతో నేష మిథః సుఖాయ।
తస్మాద్వయం యామ ఇతో ను యోద్ధుం, వృత్రస్య హన్తారమదీర్ఘసత్రమ్[1]।।।20।।

తతః సమాగత్య తదాఽత్రిపుత్రం సంవేష్టయామాసురథాసురాస్తే।
సంవేష్టయిత్వా పురమత్రిపుత్రఽకృతం తథా చేన్ద్రపురాభిధానమ్।
తైర్వధ్యమానః శస్త్రపాతైర్మహద్భిఃతతో భీతో[2] వాక్యమిదం జగాద।। ।।21।।

తా।। మరియు వారిట్లు భావించిరి :- ఇంద్రుడు స్వర్గమును వీడి భువికి ఏల వచ్చియుండును? బహుశః ఏకాన్తముగ సుఖించుటకు కాబోలు (అని తలంచి) ఆ కారణమున వృత్రహన్తకుడు దీర్ఘసత్రములను ద్వేషించవాడునైన అతనితో యుద్ధము చేయుటకు ఇచ్చటి నుండి వెడలెదము. అని కూడబలుక్కొని వారందరు అత్రేయుని చేరవచ్చి అసురులందరు అతని పురమును చేరుకొనిరి. అత్రేయునిచే నిర్మింపచేయబడిన ఇన్ద్రపురమను పేరుగల ఆ పురిని అంతట వ్యాపించిరి. మరియు గొప్పనైన శస్త్రములచే అతనిని పీడించిరి. వారిచే శస్త్రఘాతములచే చంపబడువాడై అత్రేయుడు భయపడుచు ఇట్లు పలికెను (20-21).

అత్రేయ ఉవాచ :-

మూ।। యో జాత ఏవం ప్రథమో మనస్వాన్దేవో దేవాన్క్రతునా పర్యభూషత్।
యస్య శుష్మాద్రోదసీ అభ్యసేతాం, నృమ్ణస్య మహనా సజనా స ఇన్ద్రః।। ।।22।।

1) ఘు.చ. ... ర సూత్ర. 2) క.జ్. ...తో హరిర్వాక్య।।

తా।। ఎవడు పుట్టినంతనే అందరిలో ప్రముఖుడయ్యెనో, స్వయంగా దేవుడయ్యు యజ్ఞములచే దేవతలను సంతోషపరచెనో, ఎవని కాంతిచే శరీరబలముచే భూమ్యాకాశములు వ్యాపించబడినవో, అట్టి ఐశ్వర్యశాలి, ప్రతాపశాలియే ఇంద్రుడు (నేను కాదు) (22). అనుచు అత్రేయుడు చెప్పుచుండెను.

బ్రహ్మోవాచ :-

మూ।। ఇత్యాదిసూక్తేన రిపూనువాచ, హరిం చ తుష్టావ తదాత్రిపుత్రః।। ।।23।।

తా।। ఇట్టి వాక్యములచే అత్రిపుత్రుడు హరిని (ఇన్ద్రుని) స్తుతించుచు శత్రువులైన అసురులతో పలికెను (23). అని బ్రహ్మ చెప్పెను.

అత్రేయ ఉవాచ :-

మూ।। నాహం హరిర్నైవ శచీ మదీయా నేయం పురీ నైవ వనం తదైన్ద్రమ్।
స ఏవ చేన్ద్రో వృత్రహన్తా స వజ్రీ, సహస్రాక్షో గోత్రభి ద్వజ్రబాహుః।। ।।24।।

అహంతు విప్రో వేదవిద్బ్రహ్మవృన్దైః సమావిష్టో గౌతమీతీరసంస్థః।
యత్రాఽఽయత్యాం నాద్య వా సౌఖ్య హేతుస్తచ్చాకార్షం కర్మ దుర్దైవగాత్।।25।।

తా।। అత్రేయుడిట్లు చెప్పెను :- నేను ఇన్ద్రుడను గాను, నా భార్య శచీదేవిగాదు. ఈ పురము అమరావతిగాదు. అట్లే ఈ వనము నన్దనవనముగాదు. వృత్రహన్తయైనట్టి ఆ వజ్రాయుధధారియే ఇంద్రుడు. అతడే సహస్రాక్షుడు. గోత్రభేది, వజ్రబాహువు. నేను దేవేంద్రుడనుగాను, విప్రుడను, వేదవేత్తను. బ్రాహ్మణ బృందముచే కూడుకొన్నవాడనై

గౌతమీ నదీతీరమునందుండెదను. ఏ కార్యమునందైతే భవిష్యత్తున గాని వర్తమానమున గాని సౌఖ్యము లేదో దుర్దైవ యోగము అట్టి కార్యమును చేసితిని **(24-25).**

అసురా ఊచుః :-

మూ॥ సంహరస్వేదమాత్రేయ యదిచ్ఛస్య విడంబనమ్।
క్షేమస్తే భవితా సత్యం నాన్యథా మునిసత్తమ॥ ॥**26**॥

తా॥ "ఓ ఆత్రేయా! ఇంద్రుని ఈ విడంబన (అనుకరణ) మేదైతే కలదో, కేవల శ్రమహేతువైన దానిని విరమించుకొనుము. అట్లు చేసిన నీకు క్షేమమగుగాక. ఓ మునిసత్తమా! లేనిచో నీకు క్షేమముగాదు" అని అసురులు చెప్పిరి **(26).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తదాత్రేయోఽబ్రవీద్వాక్యం యథా వక్షన్తి మామిహ।
కరోమ్యేవ మహాభాగాః సత్యేనాగ్నిం సమాలభే॥ ॥**27**॥

ఏవముక్త్వా స దైతేయాంస్త్వష్టారం పునరబ్రవీత్॥ ॥**28**॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ఓ మహానుభావులారా! మీరిప్పుడు ఎట్లు చెప్పితిరో అట్లే చేయుదును. సత్యము. అగ్నినంటి శపథము చేయుచున్నాను. అని అప్పుడు ఆత్రేయుడు వారితో చెప్పెను. ఇట్లు చెప్పి ఆత్రేయుడు మరల త్వష్టతో ఇట్లు చెప్పెను **(27, 28)**

ఆత్రేయ ఉవాచ :-

మూ॥ యత్కృతం త్వత్ర మత్ప్రీత్యా ఇన్ద్రం త్వష్టః పదం త్వయా।
సంహరస్వ పునః శీఘ్రం రక్ష మాం బ్రాహ్మణం మునిమ్॥ ॥**29**॥

పునర్దేహి పదం మహ్యమాశ్రమం మృగపక్షిణః।
వృక్షాంశ్చ వారి యత్రాఽఽసీన్న మే దివ్యైః ప్రయోజనమ్॥
సర్వమక్రమమాయాతం న సుఖాయ మనీషిణామ్॥ ॥**30**॥

తా॥ ఓ త్వష్టా! నాయందలి ప్రేమతో నీవు ఇంద్రపురీ నిర్మాణాదిక మేదైతే చేసితివో దానినంతయు శీఘ్రముగా ఉపసంహరించుకొనుము. బ్రాహ్మణుడను, మునినైన నన్ను రక్షింపుము **(29).** మృగములకు పక్షులకు నిలయమైన ఆశ్రమపదమును, వృక్షములను మరల నాకొసగుము. నీరు, చెట్టు చేమలుగల ఆశ్రమమునే నాకిమ్ము. దివ్యములైన సుఖములతో నాకేమి ప్రయోజనములేదు. అక్రమముగా వచ్చినదంతయు బుద్ధిమంతులకు దుఃఖహేతువే యగును గదా **(30)** యని ఆత్రేయుడనెను.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా ప్రజానాథస్త్వష్టా సంహృత వాంస్తదా।
దైత్యాశ్చ సంస్థానం జగ్ముః కృత్వా దేశ మకణ్టకమ్॥ ॥**31**॥

త్వష్టా చాపి యయౌ స్థానం స్వకం సంప్రహసన్నివ।
ఆత్రేయోఽపి తదాశిష్యై సంవృతః సహ భార్యయా॥ ॥**32**॥

గౌతమీతీరమాశ్రిత్య తపోనిష్ఠోఽఖిలైర్వృతః।
వర్తమానే మహాయజ్ఞే లజ్జితో వాక్యమబ్రవీత్। ॥33॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ప్రజానాథుడైన త్వష్ట అత్రేయుని మాటలంగీకరించి తను కల్పించిన ఇంద్రభోగముల నన్నింటిని ఉపసంహరించుకొనెను. ఆదేశమును ఆకంటకము గావించి దైత్యులును తమతమ నెలవులకేగిరి (31). త్వష్టయు చిరునగవు చిందించు మోముకలవాడువోలె నున్నవాడై తన నెలవును గూర్చి వెడలెను. అత్రేయుడును తన శిష్యులతోడ, భార్యతోడను కూడినవాడై (32) గౌతమీ తీరమును చేరి అందరితోడను తపోనిష్ఠుడై యుండెను. అచ్చట ఒక గొప్ప యజ్ఞము జరుగుచుండగ లజ్జితుడగుచు అత్రేయుడిట్లు చెప్పెను (33).

అత్రేయ ఉవాచ :-

మూ॥ ఆహో మోహస్య మహిమా మమాపి భ్రాన్తచిత్తతా।
కిం మహేన్ద్రపదం లబ్ధం కిం మయాఽత్ర పురా కృతమ్॥ ॥34॥

తా॥ ఆహా! మోహము యొక్క మహిమ ఎంతటిది? తపోవంతుడనైన నాకు భ్రాన్త చిత్తత కల్గినది. నేనింతకు పూర్వము ఎట్టివిధముగ తపస్సు చేసుకొనువాడను? మోహానిష్టుడనై మహేంద్ర పదమును పొందుట యేమి? అని అత్రేయుడనెను (34)

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం వదన్తమాత్రేయం లజ్జితం ప్రాబ్రువన్ సురాః॥ ॥35॥

తా॥ అప్పుడు బ్రహ్మ ఇట్లనెను :- ఈవిధముగా పలికెడు లజ్జితుడైన అత్రేయుని గూర్చి సురులిట్లనిరి (35).

సురా ఊచుః :-

మూ॥ లజ్జాం జహి మహాబాహో భవితా[1] ఖ్యాతిరుత్తమా।
ఆత్రేయతీర్థే యే స్నానం ప్రాణినః కుర్యురఞ్జసా॥ ॥36॥

ఇన్ద్రాస్తే భవితారో వై స్మరణాత్సుఖభాగినః।
తత్ర పఞ్చ సహస్రాణి తీర్థాన్యాహుర్మనీషిణః॥ ॥37॥

అన్విన్ద్రాత్రేయదైతేయనామభిః కీర్తితాని చ।
తేషు స్నానం చ దానం చ సర్వమక్షయపుణ్యదమ్॥ ॥38॥

తా॥ సురులిట్లు చెప్పిరి :- ఓ మహాబాహూ! లజ్జను వీడుము. నీకు ఉత్తమమైన ఖ్యాతి కలుగుగాక. ఈ ఆత్రేయ తీర్థమున ఏ ప్రాణులు స్నానమాడునో అవి అజ్ఞానమున నైనను కానియు అవి యన్నియు ఇంద్రపదవినొందును (36). ఈ తీర్థమును స్మరించినంతనే సుఖవంతులగుదురు. అచ్చట ఐదువేల తీర్థములు కలవని బుద్ధిమంతులు చెప్పెదరు (37). ఆ తీర్థములు ఇన్ద్ర-అత్రేయదైతేయ నామములచే పేర్కొనబడిచున్నవి. వానియందు స్నానము, దానమును సర్వము అక్షయ పుణ్యదాయకమగుచున్నది (38).

మూ॥ ఇత్యుక్త్వా విబుధా యాతాః సంతుష్టశ్చాభవన్మునిః॥ ॥39॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే-న్విన్ద్రాత్రేయాది

పఞ్చసహస్ర తీర్థవర్ణనం నామ చత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏక సప్తతితమోఽధ్యాయః॥

తా॥ ఇట్లు చెప్పి విబుధులు వెడలిపోయిరి. మునియు సంతుష్టుడైయెను (39).

ఇది బ్రహ్మమహాపురాణమునందలి తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృత తెలుగు అనువాదమున ఇంద్రా-త్రేయ-దైతేయ నామముల ప్రసిద్ధములైన ఐదువేల తీర్థవర్ణనము (గల) అను పేరుగల నూటనలుబదవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది యొకటవ అధ్యాయము.

1) థ.చ. భవిత్రీ.

బ్రహ్మమహాపురాణమ్
అథైక చత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ద్విసప్తతితమోఽధ్యాయః

72. కపిలాసఙ్గమాఖ్యాన వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కపిలాసఙ్గమం నామ తీర్థం త్రైలోక్య విశ్రుతమ్।
తత్ర నారద వక్ష్యామి కథాం పుణ్యామనుత్తమామ్[1]॥ ॥1॥

కపిలోనామ తత్త్వజ్ఞో మునిరాసీన్మహాయశాః,
క్రూరశ్చాపి ప్రసన్నశ్చ తపోవ్రతపరాయణః॥ ॥2॥

తపస్యన్తం మునిశ్రేష్ఠం గౌతమీతీరమాశ్రితమ్।
తమాగత్య మహాత్మానం వామదేవాదమోఽబ్రువన్॥ ॥3॥

హత్వా వేనం బ్రహ్మశాపై ర్నష్టధర్మే త్వరాజకే,
కపిలం సిద్ధమాచార్యమూచుర్మునిగుణస్తదా॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- ముల్లోకములలోను ప్రసిద్ధమైనది కపిలాసంగమమను తీర్థము. ఓ నారదా! ఉత్తమోత్తమము, పుణ్యమైనదియునగు దానికి సంబంధించిన కథను చెప్పెదను వినుము (1). మహాయశస్సంపనుడు, తత్త్వజ్ఞుడును అగు కపిలుడను ముని యుండెను. క్రూరుడైనను ప్రసన్నుడు, తపోవ్రత పరాయణుడు అతడు (2). గౌతమీ తీరమునాశ్రయించి తపస్సు చేయుచున్న మహాత్ముడైన ఆ మునిశ్రేష్ఠుని వామదేవాదులు చేరవచ్చినవారై ఇట్లనిరి (3). బ్రహ్మశాపములచే వేనుని సంహరించి, నష్టధర్మమై రాష్ట్రమరాజకము కాగా అప్పుడాముని గణములు సిద్ధాచార్యుడైన కపిలుని సమీక్షించి ఇట్లు పలికిరి (4).

మునిగణా ఊచుః :-

మూ॥ గతే వేదే గతే ధర్మే కిం కర్తవ్యం మునీశ్వర॥ ॥5॥

తా॥ "ఓ మునీశ్వరా! వేదములు లోపించినవి. ధర్మమంతరించినది కాగా ఏమిచేయవలెను" అని మునిగణములు ప్రశ్నించెను (5).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతోఽబ్రవీన్మునిర్ధ్యాత్వా కపిలస్త్వాగతాన్మునీన్॥ ॥6॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అనంతరము వచ్చిన మునులను గూర్చి కపిలముని ధ్యానముచేసి ఇట్లు చెప్పెను (6).

కపిల ఉవాచ :-

మూ॥ వేనస్యోరుర్విథ్యోఽభూత్తతః కశ్చిద్భవిష్యతి॥ ॥7॥

1) ఏతదగ్రే ఘ.చ. పుస్తకయోః తిలోత్తమాయాః తత్రైవ సంగమో లోకవిశ్రుతః। సర్మరణాతర్య పాపానాం కింతు దర్శనాత్ ఇత్యధికః శ్లోకో.

తా॥ "వేనుని ఊరవు (తొడ) చిలికినచో దానినుండి సమస్యకు ఒక సమాధానము లభించును" అని కపిలుడు పల్కెను(7).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథైవ చక్రుర్మునయో వేనస్యోరుం విమథ్య వై।
తత్రోత్పన్నో మహాపాపః కృష్ణో రౌద్రపరాక్రమః॥ ॥8॥

తం దృష్ట్వా మునయో భీతా నీషీదస్వేతి చాబ్రువన్।
నిషాదః సోఽభవత్తస్మాన్నిషాదాశ్చాభవంస్తతః॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- మునులు అట్లే చేసిరి. వేనుని ఊరువును చిలుకగా అందుండి రౌద్రమైన పరాక్రమముకల నల్లని మహాపాపము ఉద్భవించెను (8). మునులు వానిని చూచి భయకంపితులై "నిషీదస్వ" (కూర్చుండుము) అని చెప్పిరి. అందువలన అతడు నిషాదుడు (బోయవాడు) అయ్యెను. అతని నుండి నిషాదులు కలిగిరి (9).

మూ॥ వేన బాహుం మమన్థుస్తే దక్షిణం ధర్మసంహితమ్।
తతః పృథుస్వరశ్చైవ సర్వలక్షణలక్షితః॥ ॥10॥

రాజాఽభవత్పృథుః శ్రీమాన్బ్రహ్మసామర్థ్యసంయుతః।
తమాగత్య సురాః సర్వే అభినన్ద్య వరాఞ్ఛుభాన్॥ ॥11॥

తైస్తైరదుస్తదాఽస్త్రాణి మన్త్రాణి గుణవన్తి చ।
తతోఽబ్రువన్మునిగణాస్తం పృథం కపిలేన చ॥ ॥12॥

తా॥ అనంతరము ముని గణములు దర్మసంహితమైన వేనుని దక్షిణ బాహువును మథించిరి (చిలికిరి). దానినుండి సర్వలక్షణ లక్షితమైన గొప్పనైన స్వరము కలిగి బ్రహ్మశక్తి సమన్వితమైన సిరిగల పృథురాజు పుట్టెను. సురులందరు

అతనిని చేరవచ్చి అభినందించి శుభములైన వరములను, గుణవన్తములైన అస్త్రములను, మన్త్రములను అతని కొసంగిరి. అనంతరము కపిలునితో కూడి మునిగణములు అతనిని పృథువని పిలిచిరి (10-12).

మునయ ఊచుః :-

మూ॥ ఆహారం దేహి జీవేభ్యో భువా [1]గ్రస్తౌషధీరపి॥ ॥13॥

తా॥ జీవులకు ఆహారము నిమ్ము. భూమిచే గ్రస్తములైన ఓషధులను సహితము ఇమ్ము. అని మునులు చెప్పిరి(13).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః స ధనురాదాయ భువమాహ నృపోత్తమః॥ ॥14॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను - అప్పుడారాజశ్రేష్ఠుడు ధనుస్సు గైకొని భూమితో పలికెను (14).

ప్రథురువాచ :-

మూ॥ ఓషధీర్దేహి యా గ్రస్తాః ప్రజానాం హితకామ్యయా॥ ॥15॥

తా॥ ప్రజాహితమునకై నీచే మ్రింగబడిన ఓషధుల నొసంగుము (15).

బ్రహ్మోవాచ :-

మూ॥ తమువాచ మహీ భీతా పృథుం తం పృథులోచనమ్॥ ॥16॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- భూమాత భీతయై విశాలనేత్రుడైన ఆ పృథుచక్రవర్తితో ఇట్లనెను.

మహ్యువాచ :-

మూ॥ మయిజీర్ణా మహౌషధ్యః కథం దాతుమహం క్షమా?॥ ॥17॥

తా॥ "నాలో జీర్ణములైన గొప్పగొప్ప ఓషధులను తిరిగి ఇచ్చుటకు నేనేల సమర్థురాలను?" అని మహీ చెప్పినది (17).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః సకోపో నృపతిస్తామాహ పృథివీం పునః॥ ॥18॥

తా॥ "అనంతరము కోపముతో కూడిన పృథురాజు పృథివితో మరల నిట్లనెను" అని బ్రహ్మ తెలిపెను (18).

పృథురువాచ :-

మూ॥ నో చేద్దదాస్యద్య త్వాం హత్వా దాస్యే మహౌషధీః॥ ॥19॥

తా॥ నీవీనాడు మహౌషధులను ఇవ్వనిచో నిన్ను హతమార్చి మహౌషధులను ప్రజలకిచ్చెదను. అని పృథురాజు చెప్పెను (19).

భూమిరువాచ :-

మూ॥ కథం హంసి స్త్రియం రాజన్జ్ఞానీ భూత్వా నృపోత్తమ।
వినా మయా కథం చేమాః ప్రజాః సంధారయిష్యసి॥ ॥20॥

తా॥ "ఓ నృపోత్తమా! జ్ఞానివై స్త్రీనైన నన్ను ఎట్లు సంహరింతువు? నేను లేకుండ నీ వీ ప్రజలను ధరించి పాలింతువు?" అని భూమి రాజును ప్రశ్నించినది (20).

పృథురువాచ :-

మూ॥ యత్రోపకారోఽనేకానమేకనాశే భవిష్యతి,
న దోషస్తత్ర పృథ్వీ తనసా ధారయే ప్రజాః॥ ॥21॥

న దోషమత్ర పశ్యామి నాఽఽచక్షేఽనర్థకం వచః।
యస్మిన్ని పాతితే సౌఖ్యం బహూనాముపజాయతే॥
మునయస్తద్వధం ప్రాహురశ్వమేధశతాధికమ్॥ ॥22॥

తా॥ పృథు చక్రవర్తి ఇట్లు సమాధానమును చెప్పెను :- ఓ పృథివీ! ఎచ్చటనైతే ఒక్కరు నాశము కాగా అనేకులకు ఉపకారము కలుగునో దానిని దోషము కాదండ్రు. ప్రజలను తపస్సుచే ధరించెదను (21). ఇందు దోషమున్నట్లు అగుపడుటలేదు. అర్థములేని మాటను నేను మాట్లాడను. ఎవడైతే నశించినవాడు కాగ పలువురికి సౌఖ్యము కలుగునో అట్టివాని వధ వంద అశ్వమేధములకంటెను గొప్పదని మునులు చెప్పెదరు (22).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతో దేవాశ్చ ఋషయః సాన్త్వయిత్వా నృపోత్తమమ్॥
మహీం చ మాతరం దేవీమూచుః సురగణాస్తదా॥ ॥23॥

తా॥ "తదుపరి దేవతలు, ఋషులును నృపశ్రేష్ఠుడైన పృథురాజును ఓదార్చి తల్లియైన భూదేవిని గూర్చి ఇట్లు చెప్పిరి" అని బ్రహ్మ నుడివెను (23).

దేవా ఊచు :-

మూ॥ భూమే గోరూపిణీ భూత్వా పయోరూపా మహౌషధీః॥
దేహి త్వం పృథవే రాజ్ఞే తతః ప్రీతో భవేన్నృపః॥
ప్రజాసంరక్షణం చ స్యాత్తతః క్షేమం భవిష్యతి॥ ॥24॥

తా॥ దేవతలు ఇట్లు చెప్పిరి :- "ఓ భూమీ! నీవు గోరూపిణివై పయోరూపములైన మహౌషధులను రాజైన పృథురాజునకు ఇమ్ము. దానిచే రాజు సంతోషించును. ప్రజా సంరక్షణము కలుగును. అప్పుడు క్షేమము కాగలదు" (24).

బ్రహ్మోవాచ:-

మూ॥ తతో గోరూపమాస్థాయ[1] భూమ్యాసీత్కపిలాన్తికే॥
దుదోహ చ మహౌషధ్యో(ధీ) రాజా వేనకరోద్భవః॥ ॥25॥

యత్ర దేవాః సగన్ధర్వా ఋషయః కపిలో మునిః॥
మహీం గోరూపమాపన్నాం నర్మదాయాం మహామునేః॥ ॥26॥

సరస్వతాం భాగీరథ్యాం గోదవర్యాం విశేషతః॥
మహానదీషు సర్వాసు దుదుహేఽసౌ పయో మహత్॥ ॥27॥

తా॥ అప్పుడు బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ఓ మహామునీ! నారదా! అనంతరము భూమి గోరూపమును పొంది కపిల మహర్షిచెంత నిలబడెను. అచ్చట గంధర్వులు, దేవతలు, మునులు మొదలైన వారందరును ఉండిరి. వేనుని కరమునుండి ఉద్భవించిన పృథురాజు గోరూపము నొందిన భూమినుండి మహౌషధులను నర్మదా, సరస్వతి, భాగీరథీ, విశేషించి గోదావరి మొదలైన సమస్త నదులందును పాలరూపమున పితికెను. చాలా పితికెను (25-27).

మూ॥ సా దుహ్యమానా[2] పృథునా పుణ్యతో యాఽ భవన్నదీ।
గౌతమ్యా సంగతా చాభూత్తదద్భుతమివాభవత్॥ ॥28॥

తతః ప్రభృతి తత్తీర్థం కపిలాసఙ్గమం విదుః।
తత్రాష్టాశీతిః పూజ్యాని సహస్రాణీ మహామతే॥ ॥29॥

తీర్థాన్యాహుర్మునిగణాః స్మరణాదపి నారద!
పావనాని జగత్యస్మింస్తాని సర్వాణ్యనుక్రమాత్॥ ॥30॥

1) క.ఘ.ఙ. ....య కపిలా (మునినే) 2) ఘ.చ.దోహ్యమానా

తా॥ పృథురాజుచే పితుకబడు ఆ పృథివీ పుణ్యజలముగల నదియై గౌతమీనదితో కలిసిపోయినది. అది ఒక అద్భుతము వలె దోచెను (28). నాటినుండి ఆ తీర్థము కపిలా సంగమమని పిలువబడుచుండెను. అందు ఎనుబది ఎనిమిదివేల పూజార్హములైన తీర్థములున్నవి (29). ఓ మహామతీ! నారదా! ఆ పుణ్యతీర్థములు అన్నియు ఈ జగత్తున స్మరణమాత్రమేననే పావనకారకములని మునిగణములు పేర్కొనెను (30).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే స్వయంభ్వృషి సంవాదే తీర్థమాహాత్మ్యే
కపిలా సఙ్గమాద్యష్టాశీతి సహస్ర తీర్థవర్ణనం నామ ఏకచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్విసప్తతితమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున స్వయంభ్వృషి సంవాదమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన తెలుగు అనువాదమునందు "కపిలాసంగమాద్యష్టాశీతి సహస్ర వర్ణనం" (కపిలా సంగమం మొదలైన ఎనుబది ఎనిమిదివేల తీర్థముల వర్ణనము) అను పేరుగల నూటనలుబది యొకటవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది రెండవ అధ్యాయము.

బ్రహ్మమహాపురాణమ్
అథ ద్విత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే త్రిసప్తతితమోఽధ్యాయః

73. దేవస్థానాఖ్య తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవస్థానమితి ఖ్యాతం తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్।
తస్య ప్రభావం వక్ష్యామి శృణు యత్నేన నారద॥ ॥1॥

పురా కృతయుగస్యాఽఽదౌ దేవదానవసఙ్గరే।
ప్రవృత్తేవా సింహికేతి విఖ్యాతా దైత్యసుందరీ॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇటుల వాక్రుచ్చెను :- దేవస్థానమను పేరుగల ఒక తీర్థము ముల్లోకములలో ప్రసిద్ధమై యుండెను. ఓ నారదా దాని ప్రభావమును చెప్పుచున్నాను. శ్రద్ధతో ఆలకించుము (1). పూర్వము కృతాయుగాదిలో దేవ-దానవులకు యుద్ధము కలిగెను. అప్పుడు 'సింహికా' యనెడు ఒక దైత్యసుందరి యుండెను (2).

మూ॥ తస్యాః పుత్రో మహాదైత్యో రాహుర్నామ మహాబలః।
అమృతే తు సముత్పన్నే సంహికేయే చ భేదితే॥ ॥2॥

తస్య పుత్రో మహాదైత్యో మేఘహాస ఇతి శ్రుతః।
పితరం ఘాతితం శ్రుత్వా తపస్తేపేఽతిదుఃఖితః॥ ॥4॥

తపస్యన్తం రాహుసుతం గౌతమీతీరమాశ్రితమ్।
దేవాశ్చ ఋషయః సర్వే తమూచురతిభీతవత్॥ ॥5॥

తా॥ ఆ సింహికా పుత్రుడు మహాబలవంతుడు, మహాదైత్యుడు రాహువనువాడు. అమృతము ఉద్భవించగనే దానికై కలిగిన కలహమున సైంహికేయుడైన రాహువు ఖండించబడెను (3). అప్పుడతని పుత్రుడు మహాదైత్యుడు మేఘహాసుడువాడు తన తండ్రి చంపబడుట విని మిక్కిలి దుఃఖించినవాడై తపస్సు చేయబూనెను (4). గౌతమీ తీరమును ఆశ్రయించి తపస్సు చేసెడు రాహుపుత్రినిగా భీతినొందినవారై దేవతలు, ఋషులు అందరు అతనిగూర్చి ఇట్లనిరి (5).

దేవర్షయ ఊచుః :-

మూ॥ తపో జహి మహాబాహో యత్తే మనసి సంస్థితమ్।
సర్వం భవతు నామేదం శివగఙ్గా ప్రసాదతః॥
శివగఙ్గాప్రసాదేన కిం నామాస్త్యత్ర దుర్లభమ్॥ ॥6॥

తా॥ ఓ మహాత్మా! తపస్సు వీడము. శివ-గంగా ప్రసాదమువలన నీ మనస్సులో నున్నదంతయు నెరవేరుగాక. శివగంగానుగ్రహముచే ఇహమందు దుర్లభమేమి కలదు? (6)

మేఘహాస ఉవాచ :-

మూ॥ పరిభూతః పితా పూజ్యోः యుష్మాభిర్మమదైవతమ్।
తస్యాపి మమచాత్యన్తం ప్రీతిశ్చ క్రియతే యది॥ ॥7॥

భవద్భి స్తపసోఽస్మాచ్చ అహం వైరాన్నివర్తయే,
వైరనిర్యాతనం కార్యం పుత్రేణ పితురాదరాత్।
ప్రార్థయన్తే భవన్తశ్చేత్పూర్ణాస్తన్మే మనోరథాः॥ ॥8॥

తా॥ మేఘహాసు డిట్లనెను :- పూజ్యుడు నాకు దైవమైన మా తండ్రి మీచే అవమానించబడినాడు. మీరు మా తండ్రియెడ, నా యెడను ప్రీతిగలవారైనచో, నేను ఈ తపస్సునుండి మరియు వైరము నుండియు విరమించుకొందును. కుమారుడు తన తండ్రికి గల వైరమునకు బదులుతీర్చుకొనవలెను గదా! మీరు ప్రార్థించుచున్నట్లైన నా కోరికలు పూర్ణములైనట్లేకదా (7, 8).

బ్రహ్మోవాచ :-

మూ॥ తతः సురగణా స్సర్వే రాహుం చక్రుర్గ్రహానుగమ్[1]।
తం చాపి మేఘహాసం తే చక్రూ రాక్షసపుఙ్గవమ్॥ ॥9॥

తతోఽభవద్రాహుసుతో నైర్ఋతాధిపతిः ప్రభుः।
పునశ్చాఽఽహ సురాన్దైత్యో మమఖ్యాతిర్యథా భవేత్॥ ॥10॥

తీర్థస్యాస్య ప్రభావశ్చ దాతవ్య ఇతి మే మతిः।
తథేత్యుక్త్వా దదుర్దేవా స్సర్వమేవ మనోగతమ్॥ ॥11॥

1) ఘ.చ. గ్రహాధిపమ్.

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు దేవతలందరు రాహువును గ్రహములలోని వానినిగా చేసిరి. ఆ మేఘహాసుని రాక్షస శ్రేష్ఠునిగా గావించిరి (9). అందువలన రాహుపుత్రుడైన ఆ మేఘహాసుడు నైర్ఋతికి అధిపతియయ్యెను. మరియు అతడు దేవతలతో నిట్లనెను - "నాకు ఖ్యాతి కలుగునట్లుగా ఈ తీర్థమునకు ప్రభావము చేకూర్చవలెనని నా అభిమతము" అని. అది వినిన దేవతలు "ఆ రాహు పుత్రుడు కోరినదంతయు నెరవేరుగాక"యని వరమొసంగిరి (10-11).

మూ॥ దైత్యేశ్వరస్య దేవర్షే తన్నామ్నా తీర్థముచ్యతే[1]।
దేవా యతోఽభవన్సర్వే తత్ర స్థానే మహామతే॥ ॥12॥

దేవస్థానంతు తత్తీర్థం దేవానామపి దుర్లభమ్।
యత్ర దేవేశ్వరో దేవో దేవతీర్థం తతः స్మృతమ్॥ ॥13॥

తత్రాష్టాదశ తీర్థాని దైత్య పూజ్యాని నారద।
తేషుస్నానం చ దానం చ మహాపాతకనాశనమ్॥ ॥14॥

తా॥ ఓ నారదా! దేవర్షీ! ఆ దైత్యేశ్వరుని కోరికచే ఆ తీర్థము మేఘహాస తీర్థమని పిలువబడెను. ఓ మహామతీ! ఆ స్థానమున దేవతలందరు వచ్చియున్నందున దేవతలకును దుర్లభమైన ఆ తీర్థము దేవస్థాన తీర్థమని చెప్పబడెను. అక్కడ దేవేశ్వరుడు నలవైయున్నందున ఆ తీర్థము దేవతీర్థమని వాసికెక్కెను (12, 13). ఓ నారదా! అచ్చట ఇంకను దైత్యులకు పూజ్యములైన పదునెనిమిది తీర్థములు ప్రసిద్ధములైనవి. వానియందు స్నానము, దానము కూడ మహాపాతకనాశమును కలిగించును (14).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
దేవస్థానాద్యాద్యష్టాదశ తీర్థవర్ణనం నామ ద్విచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే త్రిసప్తతితమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మ కృతమైన తెలుగు అనువాదమున "దేవస్థానాద్యష్టాదశ తీర్థవర్ణనమ్" (దేవస్థానము మొదలుగాగల పదునెనిమిది తీర్థముల వర్ణనము) అను పేరుగల నూటనలుబది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది మూడవ అధ్యాయము.

1) క. ....ముత్తమమ్. దే....

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రిచత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే చతుస్సప్తతితమోఽధ్యాయః

74. సిద్ధ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సిద్ధతీర్థమితి ఖ్యాతం సిద్ధేశ్వరో హరః।
తస్య ప్రభావం వక్ష్యామి సర్వసిద్ధికరం నృణామ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- సిద్ధేశ్వరుడైన శివుడు నెలవైయున్న ఈ తీర్థము సిద్ధతీర్థమని ప్రసిద్ధమైనది. మానవులకు సర్వమును సిద్ధింపచేయు దీని ప్రభావమును చెప్పెదను వినుము (1).

మూ॥ పూలస్త్యవంశ సంభూతో రావణో లోకరావణః।
దిశో విజిత్య సర్వాశ్చ[1] సోమలోకమజీగమత్॥ ॥2॥

సోమేన సహ యోత్స్యన్తం దశాస్యమహమబ్రవమ్।
మన్త్రం దాస్యే నివర్తస్వ సోమయుద్ధాద్దశానన॥ ॥3॥

ఇత్యుక్త్వాఽష్టోత్తరం మన్త్రం శతనామభిరన్వితమ్।
శివస్య రాక్షసేన్ద్రాయ ప్రాదాం నారద శాన్తయే।। ॥4॥

నిఃశ్రీకాణాం విపన్నానాం నానాక్లేశజుషాం నృణామ్।
శరణం శివ ఏవాత్ర సంసారేఽన్యో న కశ్చన।। ॥5॥

తా॥ పులస్త్య వంశమున పుట్టినవాడును లోకకంటకుడైన రావణుడు దిక్కులన్నియు జయించి సోమలోకమునకు దండెత్తెను (2). అప్పుడు చంద్రునితోడ యుద్ధము చేసెడు దశకంఠునితో నేనిట్లు చెప్పితిని - "ఓ దశాస్యా! నీకొక మన్త్రము నొసగెదను చంద్రునితో యుద్ధమును విరమించుము (3). అని చెప్పి శివుని అష్టోత్తర శతనామములతో గూడిన మన్త్రమును రాక్షసేన్ద్రుని శాన్తికొరకు దానము చేసితిని (4). ధనములేని వారికి, విపత్తులు పొందినవారికి, అనేక రకముల క్లేషములతో తపించెడు మానవులకు ఈ సంసారమున శివుడొక్కడే శరణము. శివునకంటె వేరొకడెవడును లేడు (5).

మూ॥ తతో నివృత్తః స హ మన్త్రియుక్త స్తత్సోమలోకాజ్జయమాప్య రక్షః।
స పుష్పకారూఢగతిః సగర్వో[2], లోకాన్పునః ప్రాప జవాద్దశాస్యః।। ॥6॥

స ప్రేక్షమాణో దివమన్తరిక్షం, భువం చ నాగాంశ్చ గజాంశ్చ విప్రాన్[3]।
ఆలోకయామాస నగం మహాన్తం, కైలాస మావాస ఉమాపతేర్యః।। ॥7॥

దృష్ట్వా స్మయోత్ఫుల్ల దృగద్రిరాజం, స మన్త్రిణౌ రావణ ఇత్యువాచ।। ॥8॥

1) క.జ. .... శ్చ దేవ లో.... 2) జ. ....ర్వో లఙ్కాం పునః. 3) ఘు.చ. భూపాన్.

తా॥ అప్పుడు ఆ రాక్షసుడు బ్రహ్మనుండి మంత్రమును గ్రహించి, సోమలోకమున జయమును పొంది పుష్పకారూఢుడై వెనుదిరిగి ఆ దశాస్యుడు గర్వముతోడ మరల లోకములను ప్రవేశించెను (6). అతడు దివమును, అన్తరిక్షమును, భూమిని, నాగలోకమును, గజములను, విప్రులను చూచుచు వెళ్లినవాడై ఉమాపతికి నివాసభూతమైన గొప్పనైన కైలాస నగమును దర్శించెను (7). అట్లు చూచిన ఆ రావణుడు ఆశ్చర్యముచే వికసించిన నేత్రములుకలవాడై తన మంత్రులతో నిట్లనెను (8).

రావణ ఉవాచ :-

మూ॥ కో వా గిరావత్ర వసేన్మహాత్మా, గిరిం నయామ్యేనమథాధి భూమేః।
లఙ్కాగతోఽయం గిరిరాశు శోభాం, లఙ్కాఽపి సత్యం శ్రియమాతనోతి।। ॥9॥

తా॥ రావణుడిట్లనెను :- "ఈ గిరియందు ఏ మహాత్ముడు నివసించుచున్నాడో ఇప్పుడు ఈ గిరిని భూమిపైకి తీసుకొని పోదును. ఈ గిరి లంకకు చేర్చబడినచో మిగుల శోభించును. దీనితో లంకయు నిజముగా శోభాయమాన మగును" (9) అని.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇత్థం వచో రాక్షసమన్త్రిణౌ తౌ నిశమ్య రక్షోఽధిపతేశ్చ భావమ్।
న యుక్తమిత్యూచతురిష్ట బుద్ధ్యా నిశాచరస్తద్వవచనం న మేనే।। ॥10॥

సంస్థాప్య తత్పుష్పకమాశు రక్షః, పుష్పావ కైలాసగిరేశ్చ మూలే।
హిందోలయామాస గిరిం దశాస్యో, జ్ఞాత్వా భవః కృత్యమిదం చకార।। ॥11॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ రావణుని మంత్రులు ఇరువురు రాజుగారి మాటలు విని, రాక్షసాధిపతి భావము నెరింగి, బుద్ధితో ఆలోచించి, అది తగదని చెప్పిరి. రావణుడామాటల నంగీకరించకుండెను (10). ఆ రాక్షసరాజు తన పుష్పక విమానమును అచ్చట నిలిపి వెంటనే కైలాసగిరి మూలమున దుముకెను. కైలాసగిరిని ఊపెను. దశాస్యుని యొక్క ఈ కృత్యమును తెలుసుకొన్న శివుడిట్లు చేసెను (11).

మూ॥ జిత్వా దిగీశాంశ్చ సగర్వితస్య కైలాసమాన్దోలయతః సురారేః[1]।
అజ్ఞుష్టకృత్యైవ రసాతలాదిలోకాంశ్చ యాతస్య దశాననస్య।। ॥12॥

ఆలూనకాయస్య గిరం నిశమ్య, విహస్య దేవ్యా సహ దత్తమిష్టమ్।
తస్మై ప్రసన్నః కుపితోఽపి శంభురయుక్తదాతేతి న సంశయోఽత్ర।। ॥13॥

తా॥ దిక్పతులను జయించి గర్వితుడై కైలాసపర్వతమును ఊయలలూపిన సురారియైన రావణుని కాలి బొటనవ్రేలిచే చిమ్మి రసాతలాది లోకములను పొందునట్లు చేసెను. అప్పుడు గాయముపాలైన వాని మాటలు విని ఉమాదేవితోడ నవ్వుకొన్నవాడై అతనియెడ కుపితుడయ్యు ప్రసన్నతబొంది అతను కోరిన వరమునిచ్చెను. ఈ విషయమున శంకరుడు అపాత్రదాత యనుటలో సంశయము లేదు (12, 13).

మూ॥ తతోఽయమావాప్య వరాన్సువీరో, భవప్రసాదాత్కుసుమం జగామ।
గచ్ఛన్ సలజ్జాం భవపూజనాయ, గఙ్గామగాచ్ఛమ్ముజటాప్రసూతామ్।। ॥14॥

1) ఘ.జ. పురారేః

సమ్పూజయిత్వా వివిధైశ్చ మన్త్రై ర్గఙ్గాజలైః శంభుమదీనసత్త్వః।
అసింసలేభే శశిఖణ్డభూషాత్సిద్ధించ సర్వార్థి మభీప్సతాంచ।। ॥15॥

తా॥ అట్లు శివుని అనుగ్రహముతో ఆ వీరుడైన రావణుడు వరములను పొంది పుష్పక విమానముచెంతకేగెను. అనంతరము లంకకు బయలుదేరినవాడై మందుగా శివుని పూజించదలంచి శివజటాసంభూతయైన గఙ్గానదిని చేరెను. అనన్తరము పురుషార్థియైన ఆ రావణుడు వివిధ మన్త్రములచే గఙ్గాజలముతో శంభుని పూజించి ప్రసన్నుని గావించుకొని ఆ శశిఖండమౌళినుండి ఒక అద్భుత ఖడ్గమును, సిద్ధిని సర్వసంపదలను అభీష్టములనన్నింటిని వరముగా పొందెను (15).

మూ॥ మద్దత్తమన్త్రం శశిరక్షణాయ స సధాయామాస భవం ప్రపూజ్య।
సిద్ధేతు మన్త్రే పునరేవ లజ్జా మయాత్స రక్షోధిపతిః స తుష్టః।। ॥16॥

తతః ప్రభృత్యేత దతి ప్రభావం తీర్థం మహాసిద్ధిదమిష్టదం చ,
సమస్త పాపౌఘ వినాశనం చ సిద్ధైరశేషైః పరిసేవితం చ।। ॥17॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
సిద్ధతీర్థాద్యష్టోత్తరశత తీర్థవర్ణనం నామ త్రిచత్వారింశదధిక శతతమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే చతుఃసప్తతితమోఽధ్యాయః।।

తా॥ చంద్రుని రక్షించుటకై నాచే (బ్రహ్మచే) ఉపదేశించబడిన మన్త్రమును భవుని పూజించి సాధన చేసెను. అట్లు మన్త్రసిద్ధి కలుగగా సంతోషించినవాడై ఆ రావణుడు మరల తన లంకాపట్టణమునకు వెళ్లెను (16). అప్పటినుండి ఈ తీర్థము మహాప్రభావముకలదయ్యెను. గొప్ప సిద్ధిని కల్గించునది, ఇష్టకామ్యములనొసంగునది. సమస్త పాపసమూహముల నశింపచేయునదియునై అశేష సిద్ధులచే సేవించబడుచున్నది (17).

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "సిద్ధతీర్థాద్యషోత్తరశత తీర్థవర్ణనమ్" (సిద్ధతీర్థము మొదలుగాగల నూట ఎనిమిది తీర్థముల వర్ణనము) అను పేరుగల ఒకవంద నలుబది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది నాల్గవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ చతుశ్చత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే పఞ్చసప్తతితమోఽధ్యాయః

75. పరుష్ణీసఙ్గమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పరుష్ణీసఙ్గమం చేతి తీర్థం[1] త్రైలోక్య విశ్రుతమ్।
తస్య స్వరూపం వక్ష్యామి శృణు పాపవినాశనమ్॥ ॥1॥

అత్రిరారాదయామాస బ్రహ్మఽవిష్ణఽమహేశ్వరాన్।
తేషు తుష్టేషు స ప్రాహ పుత్రా యూయం భవిష్యథ॥ ॥2॥

తథా చైకా రూపవతీ కన్యా మమ భవేత్సురాః।
తథా పుత్రత్వ మాపుస్తే బ్రహ్మవిష్ణు మహేశ్వరాః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- పరుష్ణీసంగమమనెడు ఈ తీర్థము ముల్లోకములలో ప్రసిద్ధమైనది. పాపవినాశకరమైన దాని వృత్తాంతమును వివరింతును (1). అత్రి బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులను ఆరాధించెను. వారు సంతసించిన వారు కాగా వారితో ఆ అత్రి - "మీరు నాకు పుత్రులుగా అగుదురుగాక. మరియు ఓ సురులారా! నాకు రూపవతియైన ఒక కన్యయు కలుగుగాక అని కోరుకొనెను. అట్లే ఆ బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులు అత్రికి పుత్రత్వమును పొందిరి (2-3)

మూ॥ కన్యాం చ జనయామాస శుభాఽఽత్రేయీతి నామతః।
దత్తః సోమోఽథ దుర్వాసాః పుత్రాస్తస్య మహాత్మనః॥ ॥4॥

తా॥ మహానుభావులైన ఆ అత్రికి ఆత్రేయీ అను శుభకన్యయు ఉద్భవించెను. దత్తుడు, సోముడు మరియు దుర్వాసుడు అను వారు అతని పుత్రులు (4).

మూ॥ అగ్నేరఙ్గిరసో[2]జాతో హ్యఙ్గారైరఙ్గిరా యతః।
తస్మాదఙ్గిరసే ప్రాదాదాత్రేయీమతిరోచిషమ్॥ ॥5॥

అగ్నేః ప్రభావా త్పురుష మాత్రేయీం సర్వదాఽవదత్।
ఆత్రేయ్యపి చ శుశ్రూషాం కుర్వతీ సర్వదాఽభవత్॥ ॥6॥

తస్యా మఙ్గిరసా జాతా మహాబలపరాక్రమాః।
అఙ్గిరాః పురుషం వాదీదాత్రేయీం నిత్యమేవ చ॥ ॥7॥

పుత్రాస్త్వాఙ్గిరసా నిత్యం పితరం శమయన్తి తే।
సా కదాచిత్భర్తృవాక్యాదుద్విగ్నా పురుషాక్షరాత్।
కృతాఞ్జలిపుటా దీనా ప్రాబ్రవీచ్ఛ్వశురం గురుమ్॥ ॥8॥

1) ఘ.జ్.చ.ర్థం వేదేషు వి. 2) చ. ....గ్నే రాఙ్గి.....

తా॥ అగ్నికి అంగిరసుడు పుట్టెను. నిప్పు కణముల నుండి పుట్టినందున అంగిరసుడయ్యెను. అందువలన అత్రి తన పుత్రికయైన ఆత్రేయిని మిగుల తేజోవంతుడైన అంగిరసునకిచ్చెను (5). ఆ అంగిరసుడు అగ్నిప్రభావమున ఎప్పుడును ఆత్రేయిని పరుషముగా మాటలాడెడివాడు. ఆత్రేయియు ఎల్లవేళల పతిశుశ్రూష గావించుచునుండెడిది (6). అమెకు అంగిరసుని వలన మహాబల పరాక్రమసంపన్నులైన పుత్రులు కలిగిరి. అంగిరసుడు ఆత్రేయిని నిత్యము కూడ పరుషముగ మాటలాడెడివాడు (7). అంగిరసుని పుత్రులు నిత్యము తండ్రిని శమింపచేసెడివారు. ఆ ఆత్రేయీ ఒకానొకప్పుడు భర్తయొక్క పరుషాక్షరముల వాక్యములకు ఉద్విగ్నయై దీనురాలై చేతులు జోడించి పూజ్యుడైన మామను సమీపించి ఇట్లనెను (8).

ఆత్రేయ్యువాచ :-

మూ॥ అత్రిజాఽహం హవ్యవాహ భార్యా తవ సుతస్య వై।
శుశ్రూషణపరా నిత్యం పుత్రాణాం భర్తురేవ చ॥ ॥9॥

పతిర్మాం పరుషం వక్తి వృథైవోద్వీక్షతే రుషా।
ప్రశాధి మాం సురజ్యేష్ఠ భర్తారం మమ దైవతమ్॥ ॥10॥

తా॥ ఆత్రేయీ ఇట్లు పలికెను :- ఓ హవ్యవాహా! నేను అత్రి పుత్రికను. నీ పుత్రుని భార్యను. నిత్యము భర్తకు, పుత్రులకు సేవచేయుదానను. నా పతి నిత్యము కఠినమైన మాటలతో నన్ను బాధించుచున్నాడు. ఊరకే వ్యర్థముగ కోపముతో చూచుచున్న ఓ సురజ్యేష్ఠా! నన్ను, నా దైవమైన నా భర్తను శాసించుము (9, 10).

జ్వలన ఉవాచ :-

మూ॥ అఙ్గారేభ్యః సముద్భూతో భర్తా తే హ్యఙ్గిరా ఋషిః।
యథా శాన్తో భవేద్భద్రే! తథా నీతిర్విధీయతామ్॥ ॥11॥

ఆగ్నేయోఽగ్నిం సమాయాతో తవ భర్తా వరాననే।
తదా త్వం జలరూపేణ ప్లావయేథా మదాజ్ఞయా। ॥12॥

తా॥ అగ్ని ఇట్లు చెప్పెను :- నీ భర్త ఆంగిరాఋషి అగ్నినుండి పుట్టినవాడు. అతడు ఎట్లు శాన్తముగా నుండునో అట్టి నీతి (ఉపాయము) చేయబడుగాక (11). ఓ వరాననా! నీభర్త ఆగ్నేయుడు ఎప్పుడైతే అగ్ని సమీపమునకు చేరునో అప్పుడు నీవు జలరూపమున నా ఆజ్ఞానుసారము ముంచివేయుము (12).

ఆత్రేయ్యువాచ :-

మూ॥ సహేయం పరుషం వాక్యం మా భర్తాఽగ్నిం సమావిశేత్।
భర్తరి ప్రతికూలానాం యోషితాం జీవనేన కిమ్। ॥13॥

ఇచ్ఛేయం శాన్తివాక్యాని భర్తారం లభతే తథా। ॥14॥

తా॥ భర్తయొక్క పరుష వాక్యములను సహింతును, కాని నా భర్త అగ్నిలో ప్రవేశించకుండుగాక. భర్తకు వ్యతిరేకముగా వ్యవహరించెడు స్త్రీల జీవనముతో ఏమి లాభము? (13). భర్త శాన్తి వాక్యములను కలిగియుండుటయే నేను కోరుకొనుచున్నాను (14).

జ్వలన ఉవాచ :-

మూ॥ అగ్నిస్త్వప్సు శరీరేషు స్థావరే జఙ్గమే తథా।
తవ భర్తురహం ధామ నిత్యంచ జనకో మతః। ॥15॥

యోఽహం సోఽహమితి జ్ఞాత్వా న చిన్తాం కర్తుమర్హసి।
కించాఽఽపో మాతరో దేవ్యో హ్యగ్నిఃశ్వశుర ఇత్యపి।
ఇతి బుద్ధ్యా వినిశ్చిత్య మా విషణ్ణా భవ స్నుషే। ॥16॥

తా॥ అగ్ని, జలమందు, శరీరములందు, స్థావర-జఙ్గమములందును ఉండును. నీ భర్తకు ఆశ్రయము నేను, తండ్రిని నేను (15). ఏదంటే అది నేనే. అను విషయమెరిగి విచారమును వీడుము. మరియు ఇంకొకమాట - జలము మాతృదేవతలు. అగ్ని మామగారు అని నిశ్చయముగా ఎరింగి ఓ కోడలా! దుఃఖించవలదు (16).

స్నుషోవాచ :-

మూ॥ ఆపో జనన్య ఇతి యద్బభాషే, అగ్నేరహం తవ పుత్రస్య భార్యా।
కథం భూత్వా జననీ చాపి భార్యా, విరుద్ధమేతజ్జలరూపేణ నాథ॥॥17॥

తా॥ కోడలిట్లనెను :- ఓ అగ్నీ! 'జలము తల్లి'యని ఏదైతే చెప్పితివో అది నిజముగాదు. నేను నీ పుత్రునికి భార్యను. జలరూపముగా తల్లినై మరల భార్యనెట్టులగుదును. ఇది విరుద్ధముగదా (17).

జ్వలన ఉవాచ :-

మూ॥ ఆదౌ తు పత్నీం భరణాత్తు భార్యా, జనేస్తు జాయా స్వగుణైః కలత్రమ్।
ఇత్యాది రూపాణి బిభర్షి భద్రే, కురుష్వ వాక్యం మదుదీరితం యత్। ॥18॥

యోఽస్యాం ప్రజాతః స తు పుత్ర ఏవ సా తస్య మాతైవ న సంశయోఽత్ర।
తస్మాద్వదన్తి శ్రుతితత్త్వవిజ్ఞాః, సా నైవ యోషిత్తనయేఽభిజాతే। ॥19॥

తా॥ అగ్ని ఇట్లు చెప్పెను :- మొదట వివాహము కాగానే స్త్రీ పత్నియగును. పాలన పోషనాదికము చేయునదై భార్య యగుచున్నది. సంతానమును కనుటచే జాయా అగుచున్నది. తన గుణములచే కలత్రమనబడుచున్నది. ఓ భద్రే! ఇత్యాది రూపములను వహించుచున్నావు. నేను చెప్పినట్లు చేయుము (18). ఈ స్త్రీయందు కలిగినవాడు పుత్రుడేకదా! ఆ స్త్రీ అతనికి తల్లే కదా. ఇందు ఏమాత్రము సంశయములేదు. అందువలన వేదతత్త్వజ్ఞులు "తనయుడు పుట్టగా ఆమె స్త్రీమాత్రముగాదు. తల్లియగుచున్నది" అని చెప్పుదురు (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ శ్వశురస్య తు తద్వాక్యం శ్రుత్వాఽఽత్రేయీ తదైవ తత్।
ఆగ్నేయం రూపమాపన్నమమ్బుసాఽప్లావయత్పతిమ్॥ ॥20॥

ఉభౌ తౌ దమ్పతీ బ్రహ్మన్సంగతౌ గాఙ్గవారిణా,
శాన్తరూపధరౌ చోభౌ దమ్పతీ సంబభూవతుః॥ ॥21॥

లక్ష్మ్యా యుక్తో యథా విష్ణు రుమయాశంకరో యథా।
రోహిణ్యాచ యథా చన్ద్రస్తథాభూన్మిథునం తదా॥ ॥22॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ ఆత్రేయీ మామగారి మాటలు విని అప్పుడే ఆ అగ్నిరూపమును పొందిన పతిని నీటితో ముంచివేసెను (20). ఓ నారదా! ఆ దంపతులిరువురు గంగాజలముతో సంగతులై శాన్తమైన రూపమును దాల్చినవారైరి (21). అప్పుడా మిథునము లక్ష్మీనారాయణులవలె, ఉమాశంకరులవలె రోహిణీ చంద్రులవలె శోభించెను (22).

మూ॥ భర్తారం ప్లావయన్తీ సా దధారామ్బుమయం వపుః।
పరుష్ణీ చేతి విఖ్యాతా గఙ్గయా సఙ్గతా నదీ॥ ॥23॥

గోశతార్పణజం పుణ్యం పరుష్ణీస్నానతోభవేత్।
తత్ర చాఙ్గిరసా శ్చక్రు యజ్ఞాంశ్చ బహుదక్షిణాన్॥ ॥24॥

తత్ర త్రీణి సహస్రాణి తీర్థాన్యాహుః పురాణగాఃׄ[1]।
ఉభయోస్తీరయోస్తాత పృథగ్యాగఫలం విదుః॥ ॥25॥

తా॥ భర్తను నీటిలో ముంచుచు (తడుపుచు) ఆ ఆత్రేయీ అమ్బుమయమైన రూపమును పొందెను. ఆ రూపము పరుష్ణీనదిగా విఖ్యాతమై గంగానదిలో సంగమించినది (23). పరుష్ణీనదిలో స్నానమాడుటచే గోశతమును దానము చేసిన పుణ్యములు కలుగును. అంగిరసులు అక్కడ బహుదక్షిణలతో యజ్ఞములను చేసిరి (24). అచ్చట మూడువేల తీర్థములున్నట్లు పురాణజ్ఞులు చెప్పుదురు. నాయనా! అచ్చట ఉభయ తీరములందును స్నానాదులచే వేరువేరుగా యాగ ఫలము కలుగునందురు (25).

మూ॥ తేషు స్నానం చ దానం చ వాజపేయాధికం మతమ్।
విశేషతస్తు గఙ్గాయాః పరుష్ణ్యా సహ సఙ్గమే॥ ॥26॥

స్నానదానాదిభిఃపుణ్యం యత్తద్వక్తుం న శక్యతే॥ ॥27॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పరుష్ణీ-సఙ్గమాది త్రిసహస్రవర్ణనం నామ చతుశ్చత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చసప్తతితమోఽధ్యాయః॥

తా॥ వానియందు స్నానము, దానము వాజపేయ యాగముకన్న ఎక్కువ ఫలదాయకము. విశేషించి గంగా-పరుష్ణినదీ సంగమమునందు స్నాన-దానములు గావించినందున కలుగు పుణ్యము చెప్పుటకు సాధ్యముగాదు (26, 27).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "పరుష్ణీసఙ్గమాది త్రిసహస్ర తీర్థవర్ణనమ్" (పరుష్ణీ సంగమము మొదలుకొని మూడువేల తీర్థముల వర్ణనము) అను పేరుగల ఒకవంద నలుబది నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది యైదవ అధ్యాయము.

1) ఘ. పురావిదాఃఽ.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చచత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే షట్‌సప్తతితమోఽధ్యాయః

76. మార్కండేయ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ మార్కండేయం నామ తీర్థం సర్వపాపవిమోచనమ్।
సర్వక్రతుఫలం పుణ్యం అఘౌఘ వినివారణమ్॥ ॥1॥

తస్య ప్రభావం వక్ష్యామి శృణునారద యత్నతః।
మార్కణ్డేయో భరద్వాజో వసిష్ఠోఽత్రిశ్చ గౌతమః॥ ॥2॥

యాజ్ఞవల్క్యశ్చ జాబాలిర్మునయోఽన్యేఽపి నారద!
ఏతే శాస్త్రప్రణేతారో వేదవేదాఙ్గపారగాఃఽ॥ ॥3॥

తా॥ మార్కండేయ తీర్థమను ఈ తీర్థము సర్వపాపములను తొలగింపచేయును. సర్వక్రతువులొనరించిన ఫలమునిచ్చును. అఘౌఘనమును నశింపచేయును. పుణ్యమును కలిగించును (1). ఓ నారదా! ప్రభావమును చెప్పెదను శ్రద్ధగా వినుము - మార్కండేయుడు, భరద్వాజుడు, వసిష్ఠుడు, అత్రి, గౌతముడు, యాజ్ఞవల్క్యుడు, జాబాలి ఇంకను అనేక మునులు వీరందరు శాస్త్ర ప్రణేతలు, వేదవేదాఙ్గ పారగులు (2, 3).

మూ॥ పురాణన్యాయమీమాసంకథాసు పరినిష్ఠితాః।
మిథః సమూచుర్విద్వాంసో ముక్తిం ప్రతి యథామతి॥ ॥4॥

కేచిత్జ్ఞానం ప్రశంసన్తి కేచిత్కర్మ తథోభయమ్।
ఏవం వివిదమానాస్తే సమూచురుభయం మతమ్॥ ॥5॥

తా॥ పురాణ, న్యాయ, మీమాంసా విషయములలో మిక్కిలి పరిణతబద్దులు. ఈ విద్వాంసులందరు ఏకాంతమున ముక్తి విషయమున వారివారికి తోచినట్లు చెప్పిరి (4). కొందరు జ్ఞానమును ప్రశంసింతురు. కొందరు కర్మను పొగడుదురు. మరికొందరు రెండును ముఖ్యములే యని చెప్పుదురు (5).

మూ॥ మదీయం తు మతం జ్ఞాత్వా యయుశ్చక్రగదాధరమ్।
తస్య చాపి మతం జ్ఞాత్వా ఋషయస్తే మహౌజసః॥ ॥6॥

పునర్వివదమానాస్తే శంకరం ప్రష్టముద్యతాః।
గఙ్గాయాం చ భవం పూజ్య తమేవార్యం శశంసిరే॥ ॥7॥

తా॥ నాయొక్క అభిప్రాయము నెరింగి వారు శంఖచక్ర గదాధరుడైన శ్రీమన్నారాయణుని చేరబోయిరి. మహాతేజసంపన్నులైన ఆ ఋషులు అతని అభిమతమునెరింగి మరల వివదించువారై ఏది గొప్పదో అడుగగోరి శంకరుని వద్దకు వెళ్లిరి. గంగానదిలో నున్న శంకరునిగాంచి పూజించి అతనినే ఆర్యుడని ప్రశంసించిరి (7).

మూ॥ కర్మణస్తు ప్రధానత్వమువాచ త్రిపురాన్తకః।
క్రియారూపం చ తజ్జ్ఞానం క్రియా సైవ[1] తదుచ్యతే॥ ॥8॥
తస్మాత్సర్వాణి భూతాని[2] కర్మణా సిద్ధి మాప్నుయుః।
కర్మైవ విశ్వతోవ్యాపి తదృతే నాస్తి కించన॥ ॥9॥

విద్యాభ్యాసో[3] యజ్ఞకృతిర్యోగాభ్యాసః శివార్చనమ్।
సర్వం కర్మైవ నాకర్మీ ప్రాణీ క్వాప్యత్ర విద్యతే॥ ॥10॥

తా॥ త్రిపురాన్తకుడైన శివుడు కర్మయే ప్రధానమని చెప్పెను. మరియు ఆ జ్ఞానము క్రియారూపమే. అదియే కర్మ (జ్ఞానము) అని చెప్పబడుచున్నది (8). అందువలన సకల ప్రాణులు కర్మచేతనే సిద్ధిని పొందుచున్నవి. కర్మయే ప్రపంచవ్యాపియైనది. అదిలేక ఏదియు లేదు (9). విద్యాభ్యాసము, యజ్ఞకార్యము, యోగాభ్యాసము శివపూజా సర్వము కర్మయే. ఈ లోకమున కర్మలేని ఏ ప్రాణియు లేదు (10).

మూ॥ కర్మైవ కారణం తస్మాదన్యదున్మత్తచేష్టితమ్।
ఋషీణాం యత్ర సంవాదో యత్ర దేవో మహేశ్వరః॥ ॥11॥

చకార నిర్ణయం సర్వం కర్మణావాఽప్యతే నృభిః।
మార్కణ్డం ముఖ్యతః కృత్వా తతో మార్కండముచ్యతే॥ ॥12॥

తా॥ అందువలన అన్నింటికి కర్మయే కారణము. తద్భిన్నము సర్వము ఉన్మత్త చేష్టితము. ఋషులయొక్క ఈ సంవాదము ఎచ్చట జరిగెనో, ఎచ్చట మహేశ్వరుడున్నాడో, ఎచ్చట మానవులచే "కర్మచేతనే సమస్తము పొందబడుచున్నది" యను నిర్ణయము గావించబడినదో, ఏ నిర్ణయమైతే మృకణ్డసూనుని ముఖ్యునిగా జేసుకొని

మహర్షులచే చేయబడినదో అట్టి ఈ తీర్థము మార్కండేయ తీర్థమని చెప్పబడుచున్నది (11, 12).

మూ॥ తీర్థంఋషిగణాకీర్ణం గఙ్గాయా ఉత్తరే[4] తటే।
పితౄణాం పావనం పుణ్యం స్మరణాదపి సర్వదా॥ ॥13॥

తత్రాష్టౌ నవతిస్తీర్థాన్యాహ జగన్మయః।
వేదేన[5]చాపి తత్ప్రోక్తమృషయో మేనిరే చ తత్॥ ॥14॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
మార్కణ్డేయాద్యష్టనవతి తీర్థవర్ణనం నామ పఞ్చచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే షట్‌సప్తతితమోఽధ్యాయః॥

తా॥ గంగానదికి ఉత్తర తటమున ఋషిగణాకీర్ణమైన ఈ తీర్థము పితరులకును పావనమైనది. ఎల్లప్పుడును స్మరణ మాత్రముననే పుణ్యప్రదమైనది (13). అచ్చట తొంబది ఎనిమిది తీర్థములున్నట్లు జగన్మయుడైన పరమేశ్వరుడు చెప్పెను. అదే విషయము వేదము కూడ చెప్పుచున్నది. ఋషులును దానినే అంగీకరించిరి(14)

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "మార్కండేయాద్యష్ట నవతి తీర్థవర్ణనమ్" (మార్కండేయము మొదలుగాగల తొంబది ఎనిమిది తీర్థముల వర్ణనము) అను పేరుగల నూటనలుబది యైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది ఆరవ అధ్యాయము.

1) ఘు.ధ. కర్మ *2) క.డ. కార్యాణి* *3) ఘు.వేదాభ్యాసే* *4) ఘు.దక్షిణే* *5) ఘు.దేవేన*

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షట్‌చత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే సప్తసప్తతితమో-ధ్యాయః

77. కాలఞ్జర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ యాయాతమపరం తీర్థం యత్ర కాలఞ్జరః శివః।
సర్వపాపప్రశమనం తద్వృత్తముచ్యతే[1] మయా॥ ॥1॥

యయాతిర్నాహుషో రాజా సాక్షాదిన్ద్రః ఇవాపరః।
తస్య భార్యాద్వయం చాసీఽఽత్కులలక్షణభూషితమ్॥ ॥2॥

జ్యేష్ఠా తు దేవయానీతి నామ్నా శుక్రసుతా శుభా।
శర్మిష్ఠేతి ద్వితీయా సా సుతా స్యాద్వృషపర్వణః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- యాయాత మనెడు మరియొక తీర్థము కలదు. అచ్చట కాలఞ్జర నామముతో శివుడు నెలవై యున్నాడు. సర్వపాపప్రణాశకరమైన దాని వృత్తాన్తమును నేను చెప్పుచున్నాను (1). నహుష పుత్రుడైన యయాతి యనెడు రాజు సాక్షాత్తు అపరదేవేంద్రుని వలె నుండెను. అతనికి కులీనులు, శుభలక్షణ లక్షితులైన ఇరువురు భార్యలుండిరి (2). జ్యేష్ఠ పత్ని దేవయాని యను శుభాంగి శుక్రపుత్రిక రెండవ పత్ని వృషపర్వుని పుత్రిక శర్మిష్ఠ యనునది (3).

బ్రాహ్మణ్యపి మహాప్రాజ్ఞా దేవయానీ సుమధ్యమా।
యయాతేరభవద్భార్యా సా తు శుక్రప్రసాదతః॥ ॥4॥

శర్మిష్ఠా చాపి తస్యైవ భార్యా యా వృషపర్వజా।
దేవయానీ శుక్రసుతా ద్వౌ పుత్రౌ సమజీజనత్॥ ॥5॥

యదుం చ తుర్వసుం చైవ దేవపుత్రసమావుభౌ।
శర్మిష్ఠా చ నృపాల్లేభే త్రీన్‌పుత్రాన్‌దేవసన్నిభాన్॥ ॥6॥

1) ఘ.జ్.చ. వ్యుష్టిస్తత్రోచ్యతే

ద్రుహ్యం చానుం చ పూరుం చ యయాతేర్నృపసత్తమాత్।

తా॥ సమధ్యమయైన దేవయానీ బ్రాహ్మణ పుత్రికయైనను గొప్ప ప్రజ్ఞకలది. ఆమె శుక్రుని అనుగ్రహముచే యయాతికి భార్యయైనది (4). వృషపర్వుని పుత్రికయైన శర్మిష్ఠయు అతని భార్యయే. శుక్రసుతయైన దేవయాని ఇరువురు పుత్రులను కనెను (5). వారు యదు, తుర్వసు అనువారు. ఇరువురును దేవపుత్రులతో సమానులు. శర్మిష్ఠ యయాతివలన దేవసన్నిభులైన ముగ్గురు తనయులను పొందెను. ద్రుహ్యుడు, అనుడు, పూరువు అను ముప్పురు అమెకు నృపశ్రేష్ఠుడైన యయాతి వలన కలిగిన సంతానము (6&$^1/_2$).

మూ॥ దేవయాన్యాః సుతౌ బ్రహ్మన్‌సదృశౌ శుక్రరూపతః॥ ॥7॥

శర్మిష్ఠాయాస్తు తనయాః శక్రాగ్నివరుణప్రభాః।
దేవయానీ కదాచిత్తు పితరం ప్రాహ దుఃఖితా॥ ॥8॥

తా॥ ఓ బ్రహ్మా! నారదా! దేవయానీ సుతులు శుక్రుని రూపమును పోలియుండిరి (7). శర్మిష్ఠ కుమారులేమో ఇన్ద్ర-అగ్ని-వరుణులవలె తేజోవంతులైయుండిరి. ఒకానొకప్పుడు దుఃఖితురాలైన దేవయాని తన తండ్రిచెంతకేగి ఇట్లు చెప్పుకొనెను (8).

దేవయాన్యువాచ :-

తా॥ మమ త్వపత్యద్వితయమభాగ్యాయా భృగూద్వహ।
మమ దాస్యాః సభాగ్యాయా అపత్యత్రితయం పితః॥ ॥9॥

తదేతదనుమృశ్యాయం దుఃఖమత్యన్తమాగతా[1]।
మరిష్యే దానవగురో యయాతికృతవిప్రియాత్।
మానభఙ్గాద్వరం తాత మరణం హి మనస్వినామ్। ॥10॥

తా॥ దేవయాని ఇట్లనెను :- భృగుకులోద్భవా! నాయనా! అభాగ్యురాలనైన నాకు ఇద్దరు సంతానము. భాగ్యవతియైన నా దాసికి ముగ్గురు సంతానము (9). ఇది తలంచుకొన్నచో మిక్కిలి దుఃఖము వచ్చుచున్నది. ఓ దానవగురూ! యయాతి గావించిన అపకారమువలన మరణింతును. నా తండ్రీ! మనస్వినులకు మానభంగముకంటె మరణము మేలుగదా! (10).

బ్రహ్మోవాచ :-

మూ॥ తేదతత్పుత్రికావాక్యం శ్రుత్వా శుక్రః ప్రతాపవాన్।
కుపితోఽభ్యయయౌ శీఘ్రం యయాతి మిదమబ్రవీత్। ॥11॥

తా॥ బ్రహ్మ చెప్పదొడగెను :- ప్రతాపవంతుడైన శుక్రాచార్యుడు పుత్రిక యొక్క ఈ మాటలు విని కోపించినవాడై శీఘ్రముగ యయాతిని చేరవచ్చి ఇట్లు పలికెను (11).

శుక్ర ఉవాచ :-

మూ॥ యదిదం విప్రియం మే త్వం సుతాయాః కృతవానసి।
రూపోన్మత్తేన రాజేన్ద్ర తస్మాద్వృద్ధో భవిష్యసి। ॥12॥

1) క.జ. ...గతమ్.

న చ భోక్తుం న చ త్యక్తుం శక్నోతి విషయాతురః।
స్పృహయన్మనసైవాస్తే నిఃశ్వాసోచ్ఛ్వాసనష్టధీః। ॥13॥

వృద్ధత్వమేవ మరణం జీవతామపి దేహినామ్।
తస్మాచ్ఛీఘ్రం ప్రయాహి త్వం జరాం భూపాతిదుర్ధరామ్। ॥14॥

తా॥ శుక్రుడిట్లు చెప్పెను :- ఓ రాజేన్ద్ర! రూపమును చూసి వెర్రివాడవై నా పుత్రికకీ విప్రియమును చేసితివి. కాన వృద్ధుడవు కమ్ము (12). వార్ధక్యమును పొంది విషయాతురుడవైయ్యు అనుభవించనూ లేక వదలను లేక మనస్సులో కోరికకలవాడవై ఉచ్ఛ్వాస నిఃశ్వాసములతో నష్టబుద్ధికలవాడవగుదువు. దేహధారులకు వార్ధక్యమును ప్రాణము కలిగిన మరణము. కావున ఓ రాజా! నీవు శీఘ్రముగా భరించశక్యముగాని వార్ధక్యమును పొందుము (13, 14)

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా యయాతిస్తు శాపం శుక్రస్య ధీమతః।
కృతాఞ్జలిపుటో రాజా యయాతిః శుక్రమబ్రవీత్। ॥15॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- యయాతి ధీమన్తుడైన శుక్రుని ఈ శాపమును వినెను. మరియు రాజైన యయాతి చేతులు జోడించినవాడై శుక్రాచార్యులతో నిట్లనెను (15).

యయాతి రువాచ :-

మూ॥ నాపరాధ్యే న సంకుప్యే నైవాధర్మం ప్రవర్తయే।

అధర్మకారిణః పాపాః శాస్యా ఏవ మహాత్మనామ్। ॥16॥

ధర్మమేవ చరన్తం వై కథం మాం శప్తవానసి।
దేవయానీ ద్విజశ్రేష్ఠ వృథా మాం వక్తి కించన। ॥17॥

తస్మాన్న మమ విప్రేన్ద్ర శాంప దాతుం త్వమర్హసి।
విద్వాంసోఽపి హి నిర్దోశే యది కుప్యన్తి మోహితాః।
తదా న దోషో మూర్ఖాణాం ద్వేషాగ్ని ప్లుష్టచేతసామ్। ॥18॥

తా॥ అధర్మకారులైన పాపులు మహాత్ములకు శాసింపతగినవారే. సందేహములేదు. నేను అపరాధము చేయలేదు. కోపించనూలేదు. అధర్మమున ప్రవర్తింపనూలేదు. ధర్మమార్గముననే చరించుచున్ను ఎట్లు శపించితివి? ఓ ద్విజశ్రేష్ఠా! దేవయానీ వ్యర్థముగ నన్ను గూర్చి ఏదో చెప్పినది (16, 17). అందువలన ఓ విప్రేన్ద్రా! నాకు నీవు శాపమీయతగవు. విద్వాంసులు కూడా మోహితులై నిర్దోశి విషయమున కోపించినచో ద్వేషాగ్నిచే వ్యాప్తమైన చిత్తముగల మూర్ఖులు అట్లు చేసిన దోషముగాదు (18).

బ్రహ్మోవాచ :-
మూ॥ యయాతివాక్యాచ్ఛుక్రోఽపి సస్మార సుతయాకృతమ్।
అసకృద్విప్రియం తస్య దివా రాత్రౌ ప్రచణ్డయా। ॥19॥

గతకోఽపోహమిత్యుక్త్వా కావ్యో రాజానమబ్రవీత్। ॥20॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- యయాతి చెప్పిన పిదప శుక్రుడు కూడ ప్రచణ్డస్వభావమునకు తన పుత్రిక రేయింబవళ్ళు అతనికి చేసిన విప్రియమును స్మరించెను. అప్పుడు శుక్రాచార్యులు "నేను గత కోపుడనైతినని" రాజుతో చెప్పెను(19,20).

శుక్ర ఉవాచ :-
మూ॥ జ్ఞాతం మయాఽనయాఽకారి విప్రియం న వదేఽనృతమ్।
శాపస్యేమం కరిష్యామి శృణుష్వానుగ్రహం నృప। ॥21॥

యస్మై పుత్రాయ సందాతుం జరామిచ్ఛసి మానద।
తస్య సా యాత్వియం రాజన్జరా పుత్రాయ మద్వరాత్। ॥22॥

తా॥ శుక్రుడిట్లు చెప్పెను :- ఓ రాజా! ఆమె చేసిన అపకారము నెరిగితిని. కాని నా మాట అసత్యముగాదు. రాజా! శాపమునకు అనుగ్రహమును (పరిహారమును) చేయుదును. వినుము. ఓ మానద! ఏ పుత్రునకు నీవు ఈముసలితనమును ఇవ్వకోరెదవో నా వరము వలన వానికి ఆ ముసలితనము కలుగునుగాక. నీవు మరల యువకుడవగుదువుగాక (21, 22).

బ్రహ్మోవాచ :-
మూ॥ పునర్యయాతిః శ్వశురం శుక్రం ప్రాహ వినీతవత్। ॥23॥

యయాతి రువాచ :-
యో గృహ్ణాతి మయా దత్తాం జరాం భక్తిసమన్వితః।
స రాజా స్యాద్దైత్యగురో తదేతదనుమన్యతామ్। ॥24॥

యో మద్వాక్యం నాభినన్దేత్సుతో దైత్యగురో దృఢమ్।
తం శపేయమనుజ్ఞాఽత్ర దాతవ్యైవ త్వయా గురో।। ॥25॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- మరల యయాతి మామయైన శుక్రునితో వినయముకలవాడై ఇట్లనెను (23).

యయాతి ఇట్లు చెప్పెను :- నాచే ఒసగబడిన ముసలితనమును భక్తితో ఎవడు గ్రహించునో అతడు రాజగుగాక. ఓ దైత్యగురూ! దీనిని నీవు అనుమతించెదవుగాక. ఓ దైత్య గురూ ఏ సుతుడైతే నా మాటను అభినందించడో (అంగీకరించడో) వానిని నిశ్చయముగా శపింతును. ఓ గురూ! ఇందుకు నీవు అనుమతించతగును (24,25).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏవమస్త్వితి రాజానం ఉవాచ భృగునందనః।
తతో యయాతిః స్వం పుత్రంఆహూయేదం వచోబ్రవీత్॥ ॥26॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- "అట్లే అగుగాక"యని చెప్పి బృగునందనుడు రాజువద్ద సెలవు తీసుకొనెను. అనంతరము యయాతి తన పుత్రుని పిలిచి ఇట్లనెను (26).

యయాతి రువాచ :-
మూ॥ యదో గృహాణ మే శాపాజ్జరాం జాతాం సుతోభవాన్।
జ్యేష్ఠః సర్వార్ధవిత్ప్రౌఢః పుత్రాణాం దురి సంస్థితః।
పుత్రీ తేనైవ జనకో యస్తదాజ్ఞావశే స్థితః॥ ॥27॥

తా॥ యయాతి ఇట్లు చెప్పెను :- నీవు నా జ్యేష్ఠ పుత్రుడవు. అన్ని విషయములు తెలిసినవాడవు. ప్రౌఢుడవు. పుత్రులలో అగ్రగణ్యుడవు. ఇదిగో నాకు శాపము వలన ప్రాప్తించిన జరను (ముసలితనమును) తీసుకొనుము. ఎవడు తండ్రియొక్క ఆజ్ఞకు బద్ధుడై యుండునో అట్టి కుమారునిచేతనే తండ్రి పుత్రవంతుడగుచున్నాడు (27).

బ్రహ్మోవాచ :-
మూ॥ నేత్యువాచ యదుస్తాతం యయాతిం భూరిదక్షిణమ్।
యయాతిశ్చ యదుం శప్త్వా తుర్వసుం కామమబ్రవీత్॥ ॥28॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- యదువు తండ్రితో కాదని చెప్పెను. అతి వైభవశాలియైన యయాతి యదును శపించి, తుర్వసుని ప్రియముగా పిలిచి తన ముసలితనమును తీసుకొమ్మని చెప్పెను (28).

మూ॥ నాగృహ్ణాత్తుర్వసుశ్చాపి పిత్రా దత్తాం జరాం తదా।
తంశప్త్వా చాబ్రవీద్ ద్రుహ్యం గృహాణేమాం జరాం మమ॥ ॥29॥

ద్రుహ్యశ్చ నైచ్ఛత్తాం దత్తాం జరా రూపవినాశినీమ్।
అనుమప్యవీద్రాజా గృహాణేమాం జరాం మమ॥ ॥30॥

అనుర్నేతి తదోవాచ శప్త్వాతం పూరుమబ్రవీత్।
అభినన్ద్య తదా పూరుర్జరాంతాం జగృహే పితుః॥ ॥31॥

తా॥ తుర్వసు కూడా తండ్రి యొసగిని వార్ధక్యమును గ్రహించకుండెను. అపుడు యయాతి వానిని శపించి ఈ జరను

గ్రహించుమని ద్రుహ్యునితో చెప్పెను. తండ్రిచే ఒసగబడిన రూపవినాశకారియైన వార్ధక్యమును ద్రుహ్యుడును ఇష్టపడకుండెను. అనంతరము రాజు అను పుత్రుని పిలిచి చెప్పెను. 'నాకు శాపవశమున కలిగిన ఈ ముసలితనమును గ్రహించుము" అని. అప్పుడు రాజు అనునతను కూడా కాదనెను. వానిని శపించి రాజు పూరు అను కుమారుని పిలిచి చెప్పెను. అతడు ఆనతిని అంగీకరించి తండ్రియొక్క ఆ ముసలితనమును గ్రహించెను(29-31).

మూ॥ సహస్రమేకం వర్షాణాం యావత్ప్రీతోఽభవత్పితా।
యౌవనే యాని భోగ్యాని వస్తూని వివిధాని చ॥ ॥32॥

పుత్రయౌవన సంపుష్టో యయాతిర్బుభుజే సుఖమ్।
తత్రస్తృప్తోఽభవద్రాజా సర్వభోగేషు నాహుషః।
తతో హర్షాత్సమాహూయ పూరుం పుత్రమథాఽబ్రవీత్॥ ॥33॥

తా॥ తండ్రియైన యయాతి పుత్ర యౌవనముచే సంపుష్టుడై ప్రీతి కలిగినంతవరకు, తృప్తియగునంతవరకు వేయిన్నొక్క సంవత్సరములు ఎన్ని భోగములున్నవో, వానినన్నింటిని, వివిధ వస్తువులను యథా సుఖము అనుభవించెను. ఆనహుష పుత్రుడైన రాజు సర్వభోగములందు దృప్తిపొందినవాడై హర్షముతో పుత్రుడైన పూరువును పిలిచి అప్పుడతనితో ఇట్లనెను (32-33).

యయాతి రువాచ :-

మూ॥ తృప్తోఽస్మి సర్వభోగేషు యౌవనేన తవానఘ।
గృహాణ యౌవనం పుత్ర జరాం మే దేహి కశ్మలామ్॥ ॥34॥

తా॥ "ఓ అనఘా! నీ యౌవనముచే సర్వభోగముల ననుభవించి తృప్తి పొందితిని. ఓ పుత్రా! యౌవనమును తీసుకొనుము. కల్మషమైన ఈ వార్ధక్యమును నాకిమ్ము" అని యయాతి పుత్రునితో ననెను (34).

బ్రహ్మోవాచ :-

మూ॥ నేత్యువాచ తదా పూరుర్జరయాక్షీయతే మయా।
వికారాస్తాత భావానాం దుర్నివారాః శరీరిణామ్॥ ॥35॥

బాలాత్కాలాగతా సహ్యా జరాఽప్యఖిలదేహిభిః॥
సా చే ద్దురూపకారాయ గృహీతా త్యజ్యతే కథమ్॥ ॥36॥

స్వీకృతత్యాగపాపాద్ధి దేహినాం మరణం వరమ్।
అథవా తు జరాం రాజంస్తపసా నాశయామ్యహమ్॥ ॥37॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు పూరువు కాదని చెప్పెను. మరియు నా తండ్రీ! జరాభారముచే నేను (కోరికలు) నశించుచున్నాను. వృద్ధాది భావముల యొక్క వికారములు దేహధారుల నివారింపరానివికదా! (35) సకల దేహధారులకును కాలవశము తప్పక వచ్చెడు ముసలితనము సహించదగినదేకదా! అట్టి జరా గురూపకారమునకు గ్రహించబడినచో ఎట్లు వీడదగును (36). స్వీకృతమును త్యజించిన పాపమునకన్న ప్రాణులకు మరణమే మేలు. లేదా! ఓ రాజా! నేనీ జరను తపస్సుచే నశింపచేయుదును (37). అని పూరువు తండ్రితో చెప్పెను.

ఏవముక్త్వా తు పితరం యయౌ గఙ్గామనుత్తమామ్।
గౌతమ్యా దక్షిణే పారే తతస్తేపే తపో మహత్॥ ॥38॥

తతః ప్రీతోఽభవద్దేవః కాలేన మహతా శివః।
లోకాతీతమహోదారగుణసన్మణిభూషితమ్।
కిం దదామీతి తం ప్రాహ పూరుం స సురసత్తమః॥ ॥39॥

తా॥ పూరువు ఇట్లు తండ్రికి చెప్పి ఉత్తమోత్తమమైన గంగానదికి వెళ్లెను. అప్పుడు ఆ గౌతమీనదికి దక్షణిపుటొడ్డున గొప్పనైన తపమాచరించెను (38). అప్పుడు చాలాకాలమునకు భగవంతుడైన శివుడు అతనికి ప్రసన్నుడయ్యెను. లోకాతీతములైన మహోదారగుణములనెడు సన్మణులచే భూషితుడై, ఆ పూరువును గాంచి సురోత్తముడు "నీకేమి కావలెనని" ప్రశ్నించెను (39).

పూరురువాచ :-

మూ॥ శాపప్రాప్తా జరాం నాథ పితుర్మమ సురాధిప।
తాం నాశయస్వ దేవేశ! పితృశప్తాంశ్చ కోపతః।
మద్భ్రాతౄన్ శాపతో ముక్తాన్ కురుష్వ సురపూజిత॥ ॥40॥

తా॥ పూరువిట్లనెను :- ఓ నాథ! సురాధిపా! దేవేశ ! మా తండ్రికి శాపప్రాప్తమైన అట్టి ఈ 'జర'ను నశింపచేయుము. కోపమువలన మా తండ్రిచే శపించబడిన నా సోదరులను ఓ సురపూజితా! శాపవిముక్తులను గావించుము(40).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా జగన్నాథః శాపాజ్జాతాం జరాం తథా।
అనాశయజ్జగన్నాథో భ్రాతౄం శ్చక్రే విశాపినః॥ ॥41॥

తతః ప్రభృతి తత్తీర్థం జరారోగవినాశనమ్।
అకాలజజరాదీనాం స్మరణాదపి నాశనమ్॥ ॥42॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- జగన్నాథుడైన శివుడు "అట్లే"యని చెప్పి శాపము వలన కలిగిన ముసలితనము నశింపచేసెను. అట్లే జగన్నాథుడు అతని సోదరులను శాపవిముక్తులను చేసెను (41). అప్పటినుండి ఆ తీర్థము జరారోగవినాశకము, అకాలజమైన జరాదువినాశకమునై ఆ శివుని పేర కాలఞ్జర తీర్థముగా విఖ్యాతమైనది. స్మరణముచేతనే అకాలజరాది నాశకమై యొప్పుచున్నది (42).

మూ॥ తన్నామ్నా చాపి విఖ్యాతం కాలఞ్జరముదాహృతమ్।
యయాతం నాహుషం పౌరం శౌక్రం శార్మిష్ఠమేవ చ॥ ॥43॥

ఏవమాదీనితీర్థాని తత్రాష్టోత్తరమేవ చ।
శతం విద్యాన్మహాబుద్ధే సర్వసిద్ధికరం తథా॥ ॥44॥

తేషుస్నానం చ దానం చ శ్రవణం పఠనం తథా।
సర్వపాపప్రశమనం భుక్తి ముక్తిప్రదం భవేత్॥ ॥45॥

తా॥ అట్లు ఈ తీర్థము ఆ పరమేశ్వరుని పేర కాలఞ్జరమని చెప్పబడుచున్నది. అట్లే అందు యాయాతం, నాహుషం, పౌరం, శౌక్రం, శార్మిష్ఠం మొదలుగాగల నూట ఎనిమిది సర్వసిద్ధికరమైన తీర్థములున్నవి. అందు స్నానము, దానము మరియు తన్మాహాత్మ్య శ్రవణము, పఠనము సర్వపాప ప్రశమనము మరియు భుక్తి ముక్తిప్రదమునై మొప్పుచున్నది (43-45)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కాలఞ్జరాద్యష్టోత్తరశత తీర్థవర్ణనం నామ షట్చత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తసప్తతితమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "కాలఞ్జరాద్యష్టోత్తరశత తీర్థవర్ణనమ్" (కాలంజరము మొదలుగాగల నూట ఎనిమిది తీర్థముల వర్ణనము) అను పేరుగల నూటనలుబది యారవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది యేడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తచత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే అష్టసప్తతితమోఽధ్యాయః

78. అప్సరోయుగ సఙ్గమ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ అప్సరోయుగమాఖ్యాతం అప్సరాసంగమంతతః।
తీరే చ దక్షిణే పుణ్యం స్మరణాత్సుభగో భవేత్॥ ॥1॥

ముక్తో భవత్యసన్దేహం తత్ర స్నానాదినా నరః।
స్త్రీ సతీ సఙ్గమే తస్మిన్ఋతుస్నాతా చ నారద॥ ॥2॥

వన్ధ్యాఽపి జనయేత్పుత్రం త్రిమాసాత్పతినా సహ।
స్నానదానేన వర్తన్తీ నాన్యథా మద్వచో భవేత్॥ ॥3॥

తా॥ గౌతమీనదికి దక్షిణ తీరమున అప్సరోయుగమనెడు తీర్థము కలదు. దానినే అప్సరాసంగమతీర్థమనియు చెప్పెదరు. అది పుణ్యప్రదమైనది. దాని స్మరణమాత్రముననే మానవుడు భగవంతుడగుచున్నాడు (1). అందు స్నానదానములాచరించినచో మానవుడు ముక్తిని పొందును. ఇందు సందేహము లేదు. ఓ నారదా! ఈ సంగమతీర్థమున ఋతుస్నాతయైన పతివ్రతా స్త్రీ మూడు నెలలవరకు భర్తతోగూడి స్నానదానాది వ్రతమునాచరించిన

ఆమె వంధ్యయైనప్పటికి తప్పక పుత్రుని కనును. నా మాట అసత్యముగాదు (2, 3).

మూ॥ అప్సరోయుగమాఖ్యాతం తీర్థం యేన చ హేతునా।
తత్రేదం కారణం వక్ష్యే శృణు నారద యత్నతః॥ ॥4॥

స్పర్ధాఽఽసీన్మహతీ బ్రహ్మన్విశ్వామిత్రవశిష్టయోః।
తపస్యన్తం గాధిసుతం బ్రాహ్మణ్యార్థే యతవ్రతమ్॥ ॥5॥

గఙ్గా ద్వారే సమాసీనం పేరితేన్ద్రేణ మేనకా।
తం గత్వా తపోభ్రష్టం కురు భద్రే మయాఽఽజ్ఞయా॥ ॥6॥

తదోక్తేన్ద్రేణ సా మేనా విశ్వామిత్రం తపశ్చ్యుతమ్।
కృత్వా కన్యాం తథా దత్వా జగామేన్ద్రపురం పునః॥ ॥7॥

తా॥ ఓ నారదా! ఈ తీర్థము ఏ కారణమున అప్సరోయుగమని చెప్పబడినదో అందులకు గల కారణమును చెప్పెదను శ్రద్ధగా వినుము (4). పూర్వము ఓ నారదా! విశ్వామిత్ర-వసిష్ఠుల మధ్య గొప్ప పోటీ ఉండెను. బ్రహ్మర్షి యగుటకై యతవ్రతుడై గంగాద్వారమునకు వెడలి కూచొని తపస్సుచేయుచున్న విశ్వామిత్రుని దేవేన్ద్రుడు తపోభ్రష్టుని చేయతలంచెను. మేనకను అందుకు ప్రేరేపించెను. అప్పుడు ఇన్ద్రుడు మేనకను పిలిచి ఓ భద్రే! తపస్సు చేయుచున్న విశ్వామిత్రుని చేరబోయి నా ఆజ్ఞననుసరించి అతని తపోభంగము చేయుమని చెప్పెను (5, 6). అట్లు ఇంద్రునిచే చెప్పబడిన మేనకా విశ్వామిత్రుని తపోభ్రష్టుని చేసి అతని వలన కన్యను కని అతనికిచ్చి మరల ఇంద్రపురమునకు వెడలెను (7).

మూ॥ తస్యాం గతాయాం సస్మార గాధిపుత్రోఽఖిలం కృతమ్।
తం తు దేశం పరిత్యజ్య తీర్థం తు సురవల్లభమ్॥ ॥8॥

జగామ దక్షిణాం గఙ్గాం యత్ర కాలంజరో హరః।
తపస్యన్తం తదోవాచ పునరిన్ద్రః సహస్రదృక్॥ ॥9॥

తా॥ ఆ మేనక వెడలిపోగా ఆ గాధి పుత్రుడు చేసినదంతయు స్మరించెను. సురప్రియమైన తీర్థమగు ఆ దేశమును వీడి విశ్వామిత్రుడు (8) కాలంజరుడైన హరుడుండెడు దక్షిణ గంగకు వెళ్లెను. అచ్చట తపస్సుచేయుచున్న ఇతనిని చూచి సహస్రనేత్రుడైన దేవేంద్రుడు మరల అప్సరసలతో చెప్పెను (9).

మూ॥ ఊర్వశీం చ తతో మేనాం రంభాం చాపి తిలోత్తమామ్।
నైవేత్యూచుర్భయత్రస్తాః పునరాహ శచీపతిః॥ ॥10॥

గమ్భీరాం చాతిగమ్భీరాంఉభే యే గర్వితే తదా।
తే ఊచతు రుభే దేవం సహస్రాక్షం పురందరమ్॥ ॥11॥

తా॥ ఊర్వశికి చెప్పెను, మరల మేనకకు, అనంతరము రంభకు, అటుపై తిలోత్తమకు విశ్వామిత్ర తపోభంగము గావించుటకై చెప్పెను (10). భయముచే వణుకుచు వారందరును కాదనిరి. మరల దేవేంద్రుడు గంభీరా, అతిగంభీరాయను తమ సౌందర్య విషయము గర్వించెడి అప్సరసలకు చెప్పెను. అప్పుడు వారిరువులు సహస్రాక్షుడైన పురందరునితో నిట్లనిరి (11).

గమ్భీరాతీగమ్భీరే ఊచతుః :-

మూ॥ ఆవాంగత్వా తపస్యన్తం గాధిపుత్రం మహాద్యుతిమ్।
చ్యావయావో నృత్యగీత రూపయౌవనసంపదా[1]॥ ॥12॥

యాసామపాఙ్గే హసితే వాచి విభ్రమ సంపది।
నిత్యం వసతి పఞ్చేషుఃతాభిః కోఽత్ర న జీయతే॥ ॥13॥

తా॥ గంభీరా అతిగంభీర లిట్లనిరి :- మేమిరువురము వెడలి తపస్సు చేయుచున్న మహాతేజస్సంపన్నుడైన గాధి పుత్రుని మా నృత్య-గీత-రూప-యౌవన సంపదచే తపోభ్రష్టుని చేయగలము (12). ఎవరి క్రీగంటి చూపులలో, చిరుహాసమున, మాటలందు, విభ్రమ సంపదయందు పంచబాణుడు నిత్యము నివసించియుండునో అట్టి వారిచే ఎవడు జయించబడడు? (13).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్తే సహస్రాక్షే త ఆగత్య మహానదీమ్।
దదృశాతే తపస్యన్తం విశ్వామిత్రం మహామునిమ్॥ ॥14॥

మృత్యోరపి దురాధర్షం భూమిస్థమివ ధూర్జటిమ్।
సహస్రమేకం వర్షాణామీక్షితుం న చ శక్నుతః॥ ॥15॥

దూరే స్థితే నృత్యగీతచాటుకారరతే తదా।
విలోక్య మునిశార్దూలః తతః కోపాకులోఽభవత్॥ ॥16॥

1) ఘు.చ. ....న భాషణైః.

తా॥ బ్రహ్మ చెప్పదొడగెను :- సహస్రాక్షుడు అట్లేనని అనుమతించగా వారిరువురు ఆ మహానదికి వచ్చి తపస్సు చేయుచున్న మహామునియైన విశ్వామిత్రుని చూచిరి (14). మృత్యువునకంటెను భయంకరుడును, భూమియందున శంకరుని పోలిన అతనిని ఒకవేయి సంవత్సరములు వారిరువురు చూడనైనను జాలకుండిరి (15). అప్పుడు దూరమందున్నవారై నృత్య-గీత-చాటుకారరతులై యుండిరి. మునిశ్రేష్ఠుడు వారిని చూచినవాడై కోపాకుల చిత్తుడయ్యెను (16).

మూ॥ ప్రతీపాచరణం దృష్ట్వా క్రోధః కస్య న జాయతే।
నిఃస్పృహోఽపి మహాబాహుస్తమిన్ద్రం ప్రహసన్నివ॥ ॥17॥

ఆభ్యాం ముక్తః సహస్రాక్షో హ్యప్సరోభ్యాం బ్రువన్నివ।
శశాప తే స గాధేయో ద్రవరూపే భవిశ్యథః॥ ॥18॥

ద్రావితుం మాం సమాయాతే యతస్త్విహ తతో లఘు।
తతః ప్రసాదిత స్తాభ్యాం శపమోక్షం చకార సః॥ ॥19॥

తా॥ తనకు వ్యతిరేకముగ ఆచరించుటను చూచినచో ఎవనికి కోపము కలుగదు? ఆ మహానుభావుడు నిఃస్పృహుడై యుండియు ఆ ఇంద్రుని పరిహసించుచున్నట్లుండెను (17). ఇంద్రుడు ఈ ఇరువురు అప్సరసల భారము నుండి ముక్తుడైనాడని చెప్పుచున్నవాడువలె ఆ గాధేయుడు మీరిరువురు ద్రవరూపులై పోదురుగాక యని వారిని శపించెను (18). నన్ను (నా హృదయమును) ద్రవింపచేయ వచ్చితిరి కావున మీరిరువురు ఇచ్చట శీఘ్రముగ ద్రవరూపము

నొందుడనెను. అనంతరము వారిచే ప్రసన్నము చేసుకొనబడినవాడై శాపమోక్షమును గ్రహించెను (19).

మూ॥ భవేతాం దివ్యరూపే వాం గఙ్గయా సఙ్గతే యదా।
తచ్ఛాపాత్తే నదీరూపే తత్క్షణాత్సబభూవతుః॥ ॥20॥

అప్సరోయుగమాఖ్యాతం నదీద్వయమతోఽభవత్।
తాభ్యాం పరస్పరం చాపి తాభ్యాం గఙ్గాసు సఙ్గమః॥ ॥21॥

సర్వలోకేషు విఖ్యాతో భుక్తిముక్తిప్రదః శివః।
తత్రాఽఽస్తే దృష్ట ఏవా సౌ సర్వసిద్ధిప్రదాయకః॥ ॥22॥

తత్ర స్నాత్వా తు తం దృష్ట్వా ముచ్యతే [1]సర్వబన్ధనాత్॥ ॥23॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
అప్సరోయుగ సంగమ తీర్థవర్ణనం నామ సప్తచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అష్టసప్తతితమోఽధ్యాయః॥

తా॥ ఎప్పుడైతే మీరు గంగాసంగమమును పొందెదరో అప్పుడు దివ్యరూపమును దాల్చెదరు అని శాపవసానము ననుగ్రహించెను. అతని శాపము వలన వారిరువురు తక్షణమే నదీరూపములను పొందిరి (20). అందువలన ఆ నదులు రెండు అప్సరోయుగముగా చెప్పబడెను. ఆ రెంటి పరస్పర సంగమము మరియు ఆ రెంటికి గంగా సంగమము కూడా సర్వలోకములలో విఖ్యాతమయ్యెను. భుక్తి ముక్తి ప్రదుడైన శివుడు అచ్చట నుండెను. దర్శించినంతనే ఆయన సర్వసిద్ధిప్రదాయకుడగుచున్నాడు (21, 22). అచ్చట స్నానమాడి ఆ శివుని దర్శించినవారు సర్వబంధనముల నుండి ముక్తులగుదురు (23).

1) ఘ. జ. చ. భవ బంధనైః

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "అప్సరోయుగ సంగమవర్ణనమ్" (ఇరువురు అప్సరల గంగాసంగమ వర్ణనము) అను పేరుగల నూటనలుబది యేడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది యెనిమిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టచత్వారింశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఏకోనాశీతితమోఽధ్యాయః

79. కోటి తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కోటితీర్థమితి ఖ్యాతం గఙ్గాయా [1]దక్షిణే తటే।
యస్యానుస్మరణాదేవ సర్వపాపైః ప్రముచ్యతే॥ ॥1॥

యత్ర కోటీశ్వరో దేవః సర్వంకోటి గుణం భవేత్।
కోటిద్వయం తత్ర పూర్ణం తీర్థానాం శుభదాయినామ్॥ ॥2॥

తత్ర వ్యుష్టిం ప్రవక్ష్యామి శృణు నారద తన్మనాః॥
కణ్వస్య తు సుతో జ్యేష్ఠో బాహ్లీక ఇతి విశ్రుతః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- గంగానదికి దక్షిణ తటమున కోటి తీర్థమని ప్రసిద్ధమైయున్నది. దానిని స్మరించినంతనే సర్వపాపములనుండి విముక్తుడగుచున్నాడు (1). కోటీశ్వరుడు గల ఆ తీర్థమున చేసిన పుణ్యమేదియైనను కోటి గుణమగుచున్నది. శుభదాయకములైన రెండుకోట్ల తీర్థములచ్చట నిండియున్నవి (2). ఓ నారదా! అచ్చటి ఫలమును గూర్చి చెప్పెదను శ్రద్ధగా ఆలకించుము. కణ్వుని జ్యేష్ఠ పుత్రుడు బాహ్లీకుడనువాడు ప్రసిద్ధుడుగా నున్నాడు (3).

మూ॥ కాణ్వశ్చేతి జనైః ఖ్యాతో వేదవేదాఙ్గ పారగః।
ఇష్టీః పార్వాయణానీర్యాః సభార్యో వేదపారగః॥ ॥4॥

కుర్వాన్నాస్తే స గౌతమ్యాస్తీరస్థో లోకపూజితః।
పాతఃకాలే సభార్యోఽసౌ జుహ్వాదగ్నౌ సమాహితః॥ ॥5॥

తా॥ అతడు కాణ్వుడనియు జనముచే పిలువబడేవాడు. అతడు వేదవేదాఙ్గపారగుడు. ఏవైతే పార్వాయణాని ఇష్టులు కలవో వానిని భార్యాసహితుడై చేయుచుండెడివాడు. అతడు గౌతమీ తీరమందుండవాడై లోకపూజితుడయ్యెను. నిత్యము అతడు ప్రాతఃకాలమున భార్యతో కూడి సమాహిత చిత్తుడై అగ్నియందు హవనము చేసెడివాడు (4,5).

1) ఘు.చ. ... ఉత్తరే.

మూ॥ సర్వదాఽఽస్తే కదాచిత్తు హవనాయ సముద్యతః।
ఏకాహుతిం స హుత్వా తు సమిద్ధే హవ్యవాహనే॥ ॥6॥

ఆహుత్యన్తరదానాయ హవిర్ధ్వం కరేఽగ్రహీత్।
ఏతస్మిన్నన్తరే వహ్నిరూపశశాన్తోఽభవత్తదా॥ ॥7॥

తతశ్చిన్తాపరః కాణ్వః కర్తవ్యం కిం భవేదితి।
అన్తర్విచారయామాస విషాదం పరమం గతః।। ॥8॥

తా॥ ఎల్లప్పుడతడట్లు చేయుచుండ ఒకానొకరోజు హవనము గావించుటకు ఉద్యుక్తుడై ప్రజ్వలించెడు అగ్నియందు ఒక ఆహుతినిచ్చి (6) మరొక ఆహుతినొసంగుటకు హవిర్ద్రవ్యమును చేత గ్రహించెను. అంతలో అప్పుడు అగ్ని చల్దారినది (7). అనంతరము ఆ కాణ్వపుత్రుడు ఇప్పుడేమి చేయవలెనని విచారగ్రస్తుడయ్యెను. లోలోన విచారము నొందుచు మిక్కిలి విషాదమునొందెను (8).

మూ॥ ఆహుత్యోశ్చ ద్వయోర్మధ్య ఉపశాన్తో హుతాశనః।
అగ్న్యన్తర ముపాదేయం వైదికం లౌకికం తథా।। ॥9॥

తా॥ రెండాహుతుల మధ్యకాలమున అగ్ని ఉపశమించినది (చల్లారినది). మరో అగ్ని వైదికాగ్నియా లేదా లౌకికాగ్నియా సంపాదించవలసినది? (9).

మూ॥ క్వ హోష్యం స్యాద్ద్వితీయం తు ఆహుత్యన్తరమేవ చ।
ఏవం మీమాంసమానే తు దైవీ వాగబ్రవీత్తదా।। ॥10॥

అగ్న్యన్తరం నైవ తేఽత్ర ఉపాదేయం భవిష్యతి।
యాని తత్ర భవిష్యన్తి శకలాని సమీపతః।। ॥11॥

అర్ధదగ్ధేషు కాష్ఠేషు విప్రరాజ ప్రహూయతామ్।
నేత్యువాచ తదా కాణ్వః సైవ వాగబ్రవీత్పునః।। ॥12॥

తా॥ రెండవ ఆహుతి ఎందు ఆహుతి చేయవలెను. ఎట్లు? అని ఈ విధముగా కాణ్వుడు మీమాంస గావించుచుండగ ఆకాశవాణి వినిపించెను (10). వేరే అగ్ని అచ్చట ఉపాదేయముగాదు. కానేకాదు. అక్కడ అగ్నిచుట్టు నిప్పుకణికలు కొన్ని ఉండును. ఓ ద్విజరాజా! వాటిని ఒక్కటి అర్ధదగ్ధములైన కరల్రతో ఆ ద్వితీయ ఆహుతిని వ్రేల్చవలసినది. అప్పుడు కాణ్వుడు కుదరదని చెప్పెను. మరల అదే వాక్కు ఆకాశమునుండి వినిపించెను(11,12).

మూ॥ అగ్నేః పుత్రోహిరణ్యసు పితా పుత్రః స ఏవ తు।
పుత్రే దత్తం పియాయైవ పితుః ప్రీత్యై భవిష్యతి।। ॥13॥

పిత్రే దేయం సుతే దద్యాత్కోటి ప్రీతిగుణం భవేత్।
దైవీవాగబ్రవీదేవం తతః సర్వే మహర్షయః।। ॥14॥

నిశ్చిత్య ధర్మసర్వస్వం తథా చక్రుర్యథోదితమ్।
ఎతజ్జ్ఞాత్వా జగత్యత్ర పుత్రే దత్తం పితుర్భవేత్।। ॥15॥

తా॥ "అగ్ని పుత్రుడు హిరణ్యుడు. తండ్రి, పుత్రుడును అతడే. పుత్రుని ప్రీతికొరకీయబడినది తండ్రి సంతోషమునకు హేతువు కాగలదు (13). తండ్రికి ఈయవలసినది సుతునకీయవలెను. అట్లు ఇచ్చిన అది కోటి గుణముల ప్రీతిని కలుగజేయును" అని దైవ వాక్కు వినబడెను. అప్పుడు మహర్షులందరు (14) వాస్తవమైన ధర్మమును నిర్ణయించి దేవవాణి చెప్పినట్లు ఆచరించిరి. ఇది యెరిగి ఈ లోకమున పుత్రునకు ఈయబడినది తండ్రికి

దత్తమని ఎరుగబడుచున్నది (15).

మూ॥ అపత్యాద్యుపకారేణ పిత్రోః ప్రీతిర్యథా భవేత్।
తథానాన్యేన కేనాపి జగత్యేతద్ధి విశ్రుతమ్॥ ॥16॥

సుప్రసిద్ధం జగత్యేతత్సర్వలోకే పూజితమ్।
తస్మిన్దత్తే భవేత్పుణ్యం సర్వం కోటి గుణం సుత॥ ॥17॥

తా॥ పుత్రాదులకు ఉపకారముచేసినందువలన తల్లిదండ్రులకు ఎంతటి ప్రీతికలుగునో జగత్తున అంతటి సంతోషము దేనిచేతను కలుగదని ప్రసిద్ధమైనది (16). ఓ సుతా! నారదా! ఈ జగమున సుప్రసిద్ధమైన ఈ విషయము సకలలోకములందును పూజించబడుచున్నది. మరియు ఈ తీర్థమున చేయబడిన దానము వలన కలుగు పుణ్యము అంతయు కోటి గుణమగుననియు లోకములలో ప్రసిద్ధమైనది (17).

మూ॥ మనోగ్లాని నివృత్తిశ్చ జాయతే చ మహత్సుఖమ్।
పునరప్యాహ సా వాణీ కాణ్వేఽస్మింస్తీర్థ ఉత్తమే॥ ॥18॥

అభవత్తన్మహాతీర్థం కాణ్వపుణ్యప్రభావతః[1]।
లోకత్రయాశ్రయాశేషతీర్థేభ్యోఽపి మహాఫలమ్॥ ॥19॥

స్నానదానాదికం కించిద్భక్త్యా కుర్వన్సమాహితః।
ఫలం ప్రాప్యస్యశేషేణ సర్వం కోటిగుణం మునే॥ ॥20॥

యత్కించిత్క్రియతే చాత్ర స్నానదానాదికం నరైః।
సర్వం కోటిగుణం విద్యాత్కోటితీర్థం తతో విదుః॥ ॥21॥

తా॥ ఇంతేకాక మానసిక వ్యధయు తొలగిపోవును. గొప్ప సుఖము కలుగునని ఆ ఆకాశవాణి మరల కూడ ఇట్లు చెప్పినది. ఈ ఉత్తమమైన కాణ్వ తీర్థమున (18) కాణ్యుని పుణ్య ప్రభావమున ఇది ఒక మహాతీర్థమైనది. ఇందు ముల్లోకములందుండు అశేష తీర్థములందు కలుగు ఫలముకన్న అధిక ఫలము కల్గును (19). స్నాన దానాదులను ఇందు భక్తితో సమాహితచిత్తుడై చేసిన సంపూర్ణమైన ఫలమును అశేషముగా కోటి గుణము పొందును (20). ఇందు స్నాన-దానాదుల వలన కలిగిన పుణ్యమంతయు కోటి యగుట వలన ఈ తీర్థము కోటితీర్థమని చెప్పుదురు (21).

హష్ట॥ యత్రైత ద్భృత్తమాగ్నేయం కాణ్వం పౌత్రం హిరణ్యకమ్।
వాణీసంజ్ఞం కోటితీర్థం కోటితీర్థఫలం యతః॥ ॥22॥

1) క. ణ్యతమం తతః

కోటితీర్థస్య మాహాత్మ్యమత్ర వక్తుం న శక్యతే।
వాచస్పతి ప్రభృతిభి రథవాన్యైః సురైరపి॥ ॥23॥

యత్రానుష్ఠీయమానం హి సర్వం కర్మ యథా తథా।
గోదావర్యాః ప్రసాదేన సర్వం కోటిగుణం భవేత్॥ ॥24॥

తా॥ ఎచ్చటనైతే ఈ వృత్తాన్తము జరిగినదో అట్టి ఇద్ధానిని కాణ్వతీర్థమని పౌత్రమని, హిరణ్యకమని, వాణీతీర్థమని కోటితీర్థమనియు చెప్పెదరు. ఇందు కోటి తీర్థఫలము కలుగుట దీనికి కారణముల (22). కోటి తీర్థఫలము వాచస్పతి ప్రభృతులకును, ఇతర సురులకుగాని చెప్పుటకు సాధ్యముగాదు (23). ఇచ్చట చేయబడు సమస్తకర్మయు గోదావరీ అనుగ్రహముతో ఉన్నదున్నట్లు కోటిగుణమగును (24).

మూ॥ కోటితీర్థే ద్విజాగ్ర్యాయ గామేకాం యః ప్రయచ్ఛతి।
తస్యతీర్థస్య మాహాత్మ్యద్గోకోటి ఫలమశ్నుతే॥ ॥25॥

తస్మింతీర్థే శుచిర్భూత్వా భూమిదానం కరోతి యః।
శ్రద్ధాయుక్తేన మనసా స్యాత్తత్కోటిగుణోత్తరమ్॥ ॥26॥

సర్వత్ర గౌతమీ తీరే పితౄణాం దానముత్తమమ్।
విశేషతః కోటితీర్థే తదనన్తఫలప్రదమ్॥
అత్రైకన్యూనపఞ్చాశత్తీర్థాని మునయో విదుః॥ ॥27॥

తా॥ కోటితీర్థమున ద్విజశ్రేష్ఠునకు ఎవరైతే ఒక గోదానమును చేసెదరో వారు ఆ తీర్థమాహాత్మ్యము వలన కోటి గోవులను దానమిచ్చిన ఫలమును పొందుదురు (25). ఆ తీర్థమున శుచియై శ్రద్ధాసక్తులతో మనఃపూర్వకముగా భూదానమొనర్చినవారు కోటి గుణముల ఫలముననుభవింతురు (26). గౌతమీ తీరమందంతట పితరులపేర దానము చేసిన ఉత్తమ ఫలము కలుగును. విశేషించి కోటి తీర్థమున అది అనంత ఫలప్రదమగును. ఇందు నలుబది తొమ్మిది తీర్థములు కలవని మునులు చెప్పెదరు.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కాణాద్యేకోనపఞ్చాశ తీర్థవర్ణనం నామ అష్టచత్వారింశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఊనాశీతితమోఽధ్యాయః॥

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "కాణ్వాద్యేకోన పంచాశత్తీర వర్ణనమ్" కాణ్వము మొదలైన నలుబది తొమ్మిది తీర్థముల వర్ణనము అను పేరుగల నూటనలుబది యెనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున డెబ్బది తొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఊనపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే అశీతితమోఽధ్యాయః

80. నారసింహ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ నారసింహమితి ఖ్యాతం గఙ్గాయా ఉత్తరే తటే।
తస్యానుభావం వక్ష్యామి సర్వరక్షా విధాయకమ్॥ ॥1॥

హిరణ్యకశిపుః పూర్వమభవద్బలినాం వరః।
తపసా విక్రమేణాపి దేవానామపరాజితః॥ ॥2॥

హరిభక్తాత్మజద్వేషకలుషీకృతమానసః।
ఆవిర్భూయ సభాస్తమ్భాద్విశ్వాత్మత్వం ప్రదర్శయన్॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- గంగానదికి ఉత్తరపుటొడ్డున నారసింహతీర్థము నొక తీర్థము కలదు. సర్వరక్షా విధాయకమైన దాని మహిమను చెప్పెదను. పూర్వము బలవంతులలోకెల్ల బలాఢ్యుడు హిరణ్యకశిపుడనువాడుండెను. తపస్సుచేత, పరాక్రమముచేతను అతడు సురులకును అజేయుడయ్యెను (1, 2). అతడు హరిభక్తుడైన తనకుమారుని యందలి ద్వేషముతో కలుషితమైన మనస్సుకలవాడుగా నుండెను. అట్లుండ హరి సభాస్థలియందలి స్తంభము నుండి ఉద్భవించి తన విశ్వాత్మత్వమును ప్రదర్శించుకొనెను (3).

మూ॥ తం హత్వా నరసింహస్తత్సైన్యమద్రావయత్తదా।
సర్వాన్హత్వా మహాదైత్యాన్క్రమేణాఽఽజౌ మహామృగః॥ ॥4॥

రసాతలస్థాఞ్ఛత్రూంశ్చ జిత్వా స్వర్లోమీయివాన్।
తత్ర జిత్వా భువం గత్వా దైత్యాన్హత్వా నగస్థితాన్॥ ॥5॥

సముద్రస్థాన్నదీసంస్థాన్గ్రామస్థాన్వనవాసినః।
నానారూపధరాన్దైత్యాన్నిజఘాన మృగాకృతిః॥ ॥6॥

ఆకాశగాన్వాయు సంస్థాఞ్జ్యోతిర్లోక ముపాగతాన్।
వజ్రపాతాధికనఖః సముద్భూతమహాసటః॥ ॥7॥

దైత్యగర్భస్రావిగర్జీ నిర్జితాశేషరాక్షసః।
మహానాదై ర్వీక్షితైశ్చ ప్రలయానలసన్నిభైః॥ ॥8॥

చపేటైరఙ్గవిక్షేపైరసురాన్పర్యచూర్ణయత్
ఏవం హత్వా బహువిధాన్గౌతమీమగమద్ధరిః॥ ॥9॥

తా॥ నరసింహుడు ఆ హిరణ్యకశిపును సంహరించి వాని సైన్యమును పారద్రోలెను. ఆ మహామృగరూపధరుడైన నరసింహుడు యుద్ధమున క్రమముగా మహాదైత్యులందరిని సంహరించి (4) రసాతలమందున్న శత్రువులను

గూడ జయించి సర్గలోకమునకు వెళ్లెను. అచ్చట జయించి భూలోకమును చేరి పర్వతములపైనున్న దైత్యులను చంపి (5) సముద్రముననున్న దైత్యులను, నదులందున్నవారిని, గ్రామములందున్నవారిని, వనవాసులను మరియు నానారూపధారులైన దైత్యులను ఆ మృగరూపధరుడంతముచేసెను (6). ఇంకను ఆకాశమున నున్నవారిని, వాయువునందున్నవారిని, జ్యోతిర్లోకమునకు వెళ్లినవారిని దైత్యులందరిని సంహరించె పిడుగుపాటుకన్న కఠినములైన గోర్లుకలవాడును, సముద్భవించిన పెద్ద పెద్ద జూలు కలిగినవాడును, దైత్యుల గర్భములు స్రవింపచేయు గర్జనగలవాడును, అఖిల రాక్షసులను జయించినవాడును అగు నరహరి మహానాదములచేత ప్రలయకాల అగ్నితుల్యములైన వీక్షణములచేత, అజ్ఞ విక్షేపములచేత, చపేటములచేత (చెంపపెట్టులచేత) అసురులనందరిని చూర్ణము చేసెను. ఇట్లు బహువిధ అసురుల సంహారము చేసి నరహరి గౌతమీనదికి వెళ్లెను (7, 9).

మూ॥ స్వపదామ్బుజసంభూతాం మనోనయననన్దినీమ్।
[1]తత్రామ్బర్య ఇతి ఖ్యాతో దణ్డకాధిపతే[2] రిపుః॥ ॥10॥

దేవానాం దుర్జయో యోద్ధా బలేన మహతాఽఽవృతః।
తేనాభవన్మహారౌద్రం భీషణం లోమహర్షణమ్[3]॥ ॥11॥

శస్త్రాస్త్రవర్షణం యుద్ధం హరిణా దైత్య సూనునా।
నిజఘాన హరిః శ్రీమాంస్తం రిపుం హుత్తరే తటే॥ ॥12॥

గఙ్గాయాం నారసింహంతు తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్।
స్నానదానాదికం తత్ర సర్వపాపగ్రహార్దనమ్॥ ॥13॥

తా॥ హరి తన పదామ్బుజము నుండి పుట్టినదియు, మనోనేత్రమునకు ఆనందమును కల్గించునదియునైన గౌతమీనదికి వెళ్లెను. అచ్చట అమ్బర్య అను దండకాధిపతియైన శత్రువు ఉండెను (10). దేవతలకు దుర్జయుడైన ఆయోధ గొప్ప సేనతో కూడుకొని యుండెను. అట్టి శత్రువుతో హరికి మహారౌద్రమైన రోమహర్షణమైన భీషణ యుద్ధము కలిగెను (11). అచ్చట హరికి దైత్యునితో అస్త్రములను వర్షించెడు యుద్ధము సంభవించినది. అందు పూజ్యుడైన హరి గౌతమీ నదికి ఉత్తర తటమున శత్రువును సంహరించెను (12). గంగానది నారసింహమను ఈ తీర్థము త్రైలోక్య ప్రసిద్ధమైనది. అందు స్నానము, దానము మొదలైనది సకల పాపగ్రహ పీడకమైనది (13).

మూ॥ సర్వరక్షాకరం నిత్యం జరామరణవారణమ్।
యథా సురాణాం సర్వేషాం న కోఽపి హరిణా సమః॥ ॥14॥

తీర్థానామప్యశేషాణాం తథా తత్తీర్థముత్తమమ్।
తత్రతీర్థే నరః స్నాత్వా కుర్యాన్నృహరిపూజనమ్॥ ॥15॥

స్వర్గే మర్త్యే తలే వాఽపి తస్య కించిన్న దుర్లభమ్।
ఇత్యాద్యష్టౌ మునే తత్ర మహాతీర్థాని నారద॥ ॥16॥

తా॥ ఇంతేకాక సమస్తవిధమైన రక్షణ కల్పించును, నిత్యము జరామరణములు రాకుండ నిరోధించును. దేవతలందరిలో హరితో సముడు లేనట్లే సకల తీర్థములలో ఆ తీర్థము సాటిలేని మేటిదై అసమానమై ఒప్పుచున్నది. ఆ తీర్థమున

1) ఘ.....త్రావర్య. 2) చ....త్రావర్జ 3) జ. పతీరి.... 4) క.మ్. యుద్ధపరమకంచైవ హరేర్వ్వైద్.

నరుడు స్నానమాడి నరహరి పూజ చేయవలెను (14, 15). అట్లు చేసినవానికి స్వర్గ-మర్త్య-పాతాలములలో ఏదియు దుర్లభముగాదు. ఓ నారదా అచ్చట ఈ నారసింహ తీర్థము మొదలుకొని ఎనిమిది తీర్థములు కలవు(16).

మూ॥ పృథక్‌పృథక్‌తీర్థకోటిఫలమాహుర్మనీషిణః।
అశ్రద్ధయాఽపి యన్నామ్ని స్మృతే సర్వాఘసంక్షయః॥ ॥17॥

భవేత్సాక్షా న్నృసింహోఽసౌ సర్వదా యత్ర సంస్థితః।
తత్తీర్థసేవాసంజాతం ఫలం కైరిహ వర్ణ్యతే॥ ॥18॥

యథా న దేవో నృహరేరధికః క్వాపి వర్తతే।
తథా నృసింహతీర్థేన సమం తీర్థం న కుత్రచిత్‌॥ ॥19॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
నారసింహదృష్ట తీర్థవర్ణనం నామ ఏకోనపంచాదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అశీతితమోఽధ్యాయః॥

తా॥ ఆ ఎనిమిది మహాతీర్థములును ఒక్కొక్కటి కోటి తీర్థముల ఫలమిచ్చునని చెప్పెదరు. అశ్రద్ధగానైనను ఆ తీర్థము యొక్క స్మరణ గావించినచో సకల పాపముల క్షయమగును (17). సాక్షాత్తు ఈ నరసింహుడు ఎల్లప్పుడు నివాసముండెడు ఆ తీర్థ సేవవలన కలిగెడు ఫలము ఎవరిచేత వర్ణించబడును (18). ఎవరిచేతను వర్ణించశక్యము గాదు. నరసింహునికంటే గొప్పవాడు దేవుడు లేనట్లు నారసింహ తీర్థముతో సమమైన తీర్థము ఎచ్చటను లేదు (19). ఇది కరీంనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని ధర్మపురీ నారసింహ తీర్థముగా భావించుచున్నారు.

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే తెలుగులో అనువదించబడిన
"నారసింహదృష్ట తీర్థవర్ణనమ్" (నారసింహ తీర్థము మొదలైన ఎనిమిది తీర్థముల వర్ణనము)
అను నూటనలుబది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబదియవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఏకాశీతితమోఽధ్యాయః

81. పైశాచ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పైశాచం తీర్థమాఖ్యాతం గఙ్గాయా ఉత్తరే తటే।

పిశాచత్వాత్పురో విప్రో ముక్తిమాప మహామతే। ॥1॥

[1]సుయవస్యాత్మజో లోకేఽజీగర్తిరితి విశ్రుతః।
కుటుమ్బభారదుఃఖార్తో దుర్భిక్షేణ తు పీడితః॥ ॥2॥

మధ్యమంతు శునఃశేపం పుత్రం బ్రహ్మవిదాం వరమ్।
విక్రీతవాన్క్షత్రియాయ వధాయ బహులైర్ధనైః॥ ॥3॥

కిందామాఽఽపద్గతః పాపం నాఽఽచరత్యపి పణ్డితః।
శమితృత్వే ధనంచాపి జగృహే బహులం మునిః॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- పూర్వము ఒకానొక విప్రుడు పిశాచత్వమును పొంది, ఈ తీర్థమున పిశాచత్వము నుండి ముక్తి పొందినందున ఇది పైశాచం తీర్థమని చెప్పబడుచున్నది. ఇది గంగానదికి ఉత్తర తటమున కలదు (1). లోకమున సుయవుని యొక్క పుత్రుడు అజీగర్తుడనువాడు కలడు. కుటుంబ భారముతో దుఃఖ బాధితుడగుచు దుర్భిక్షముచే పీడించబడుచుండెను (2). అతని ముగ్గురు పుత్రులలో మధ్యముడు శునఃశేపుడు. బ్రహ్మవాదులలో శ్రేష్ఠుడైన అతని బహుధనమునకు యాగపశువుగా సంహరించుటకు ఒక క్షత్రియునకు విక్రయించెను (3). పండితుడైనను ఆపదలను పొందినచో ఎట్టి పాపము నాచరించకుండును? అజీగర్తము పుత్రుని బలిగావించుటకైనను ఒసంగి చాలా ధనము గ్రహించెను (4).

విదారణార్థం చ ధనం జగృహే బ్రాహ్మణాధమః।
తతోఽప్రతిసమాధేయమహారోగనిపీడితః॥ ॥5॥

స మృతః కాలపర్యాయే నరకేష్వథ పాతితః।
భోగాదృతే న క్షయోఽస్తి ప్రాక్తనానామిహాంహసామ్॥ ॥6॥

కింకరైర్యమవాక్యేన బహుయోన్యన్తరం గతః।
తతః పిశాచో హ్యభవద్దారుణో దారుణాకృతిః॥ ॥7॥

తా॥ బ్రాహ్మణాధముడు కుమారుని హతమార్చుట కొసగి ధనమును గ్రహించెను. అందువలన ఒక అసాధ్యమైన రోగముతో అతడు పీడించబడెను (5). కాలక్రమమున అతడు మరణించెను. అనంతరము నరకములలో పడవేయబడెను. ఈ లోకమున గతమున గావించబడిన పాపములు అనుభవించనిదే క్షయముకావు గదా! (6). యముని ఆదేశానుసారము యమకింకరులచే అతడు అనేక యోనులందు జన్మింపచేయబడినాడు. అటుపై దారుణమైన ఆకారముగల దారుణమైన పిశాచమయ్యెను (7).

1) చ. ....యజస్యా.

శుష్కకాష్ఠేష్వథారణ్యే నిర్జలే నిర్జనే తథా।
గ్రీష్మే గ్రీష్మదవవ్యాప్తే క్షిప్యతే యమకింకరైః॥ ॥8॥

కన్యాఽపుత్రఽమహీఽవాజిఽగవాం విక్రయకారిణః।
నరకాన్న నివర్తన్తే యావదాభూతసంప్లవమ్॥ ॥9॥

తా॥ యమదూతలాతని ఎండిన కర్రలు (చెట్లు) గల, నిర్జలమైన, జనరహితమైన, గ్రీష్మకాలపు దవాగ్నిచే వ్యాప్తమైన గ్రీష్మమున అరణ్యమున ద్రోసివేసిరి (8). కన్యను, పుత్రులను, భూమిని, అశ్వములను, గోవులను విక్రయము

గావించినవారు సృష్టియున్నంతవరకు నరకమునుండి తిరిగిరారు. అనగా సృష్టియున్నంతవరకు నరకబాధలు పడవలసినదే యని భావము (9).

మూ॥ స్వకృతాఘవిపాకేన దారుణైర్యమకింకరైః।
సంఘాతైః పచ్యమానోఽసౌ రురోదోచ్చైః కృతం స్మరన్॥ ॥10॥

తా॥ తను గావించబడిన పాపములు పరిపక్వమగుటచే భయంకరులైన యమకింకరులచే యమ యాతనలతో పీడించబడువాడై తను చేసిన పాపమును స్మరించుచు బిగ్గరగా రోదించెను (10).

మూ॥ పథి గచ్ఛన్కదాచిత్స జీగర్తేర్మధ్యమః సుతః।
శుశ్రావ రుదతో వాణీం పిశాచస్య ముహుర్ముహుః॥ ॥11॥

పుత్రక్రేతుర్బ్రహ్మ హన్తు ర్జీగర్తేస్తు పితుస్తదా।
పాపినః పుత్రవిక్రేతుర్బ్రహ్మహన్తుః పితుశ్చ తామ్॥ ॥12॥

శునఃశేప స్తదోవాచ కో భవానతిదుఃఖితః।
జీగర్తిరబ్రవీద్దుఃఖాచ్ఛునఃశేపపితా హ్యహమ్॥ ॥13॥

పాపయసీం క్రియాం కృత్వా యోనిం ప్రాప్తో-స్మి దారుణమ్।
నరకేష్వథ పక్వశ్చ పునః ప్రాప్తోఽన్తరాలకమ్।
యేయే దుష్కృతకర్మాణస్తేషాం తేషామియం గతిః॥ ॥14॥

తా॥ జీగర్తి యొక్క మధ్యమ సుతుడొకనాడు మార్గమున వెళ్లుచు మాటిమాటికి ఏడ్చుచున్నట్టి, పుత్రక్రేతయైనట్టి, బ్రహ్మహన్తయైనట్టి, తన తండ్రియైనట్టి, పిశాచ రూపమునొందిన జీర్తుని వాక్యము వినెను. పాపాత్ముడు, పుత్రవిక్రేత, బ్రహ్మహన్తయైన తన తండ్రియొక్క ఆ వాక్కును వినిన శునఃశేపుడు దుఃఖించినవాడై "నీవెవరు?" అని ప్రశ్నించెను. అప్పుడు జీగర్తి దుఃఖంతోనే "నేను శునఃశేపుని తండ్రిని" అని బదులు చెప్పెను (11-13). ఇంకను ఇట్లనెను - పాపపు పనిని చేసి దారుణమైన జన్మనెత్తితి. అటుపై నరకములలో పీడించబడి మరల ఈ అన్తరాలమును చేరుకొంటిని. ఎవరెవరు ఇట్టి దుష్కృతకర్మలు (పాపపు పనులు) చేయుదురో వారందరు ఇట్టి గతినే పొందుదురు" అనెను (14).

మూ॥ జీగర్తిపుత్రస్తువాచ దుఃఖాత్సోహం సుతస్తే మమ దోషేణ తాత।
విక్రీత్వా మాం నరకానేవమాప్తస్తతః కరిష్యే స్వర్గతం త్వాం ఇదానమ్॥ ॥15॥

ఏవం ప్రతిజ్ఞాయ స గాధిపుత్రపుత్రత్వ మాప్తోఽథ మునిప్రవీరః।
గఙ్గామభిధ్యాయ పితుశ్చ లోకాననుత్తమానీహమానో జగామ॥ ॥16॥

తా॥ జీగర్తి పుత్రుడుఐన శునఃశేపుడు దుఃఖించువాడై ఇట్లనెను - నేనే నీవు చెప్పిన ఆ నీ పుత్రుడను. తండ్రీ నా దోషముచేతనే నన్ను విక్రయించి ఇట్లు నరకము పొందితివి. అందువలన "నిన్నిప్పుడు స్వర్గము పొందునట్లు చేసెదను" (15). ఇట్లు ప్రతిన చేసి ఆ గాధిపుత్రుని దత్తపుత్రుడు ఐన తన నిజపుత్రుడునైన ఆ మునిప్రవీరుడు తనకన్న తండ్రికి ఉత్తమలోకములు కల్గునట్లు చేయగోరినవాడై గఙ్గానదిని ధ్యానించుచు వెడలెను (16).

మూ॥ అశేషదుఃఖానలధూపితానాం నిమజ్జతాం మోహమహాసముద్రే।
శరీరిణాం నాన్యదహో త్రిలోక్యామాలమ్బనం విష్ణుపదీం విహాయ॥ ॥17॥

ఏవం వినిశ్చిత్య మునిర్మహాత్మాసుముద్ధిధీర్షుః పితరం స దుర్గతేః।
శుచిస్తతో గౌతమీ మాశుగత్వా, తత్రస్నాత్వా సంస్మరఞ్చమ్భువిష్ణూ॥ ॥18॥

దదౌజలం ప్రేతరూపాయ పిత్రే, పిశాచరూపాయ సదుఃఖితాయ।
తద్దానమాత్రేణ తదైవ పూతోఽజీగర్తిరవాప వపుః సుపుణ్యమ్॥ ॥19॥

తా॥ మోహమనెడు మహాసముద్రమున మునిగి అశేష దుఃఖములనెడు అగ్నులచే మాడ్చబడిన శరీరధారులకు ముల్లోకములందును గంగానది తప్ప మరో ఆలంబనము లేదుగదా! (17) అని నిశ్చయించుకొని మహాత్ముడైన ఆ ముని తండ్రిని ఉద్ధరించకోరినవాడై అప్పుడు శుచియై శీఘ్రముగా గౌతమీనదిని చేరి అందు స్నానము చేసి శివకేశవులను స్మరించుచు (18) ప్రేతరూపుడు, తండ్రియైన మిక్కిలి దుఃఖించు ఆ పిశాచమునకు జలాంజలి నొసంగెను. ఆ జలదాన మాత్రముననే పవిత్రుడైన అజీగర్తి మిక్కిలి పుణ్యమైన శరీరమును పొందెను (19).

మూ॥ విమానయుక్తః సురసంఘజుష్టం విష్ణోః పదం ప్రాప సుతప్రభావాత్।
గఙ్గాప్రభావాచ్చ హరేశ్చ శంభోర్విధాతురర్కాయుతతుల్యతేజాః॥ ॥20॥

తతః ప్రభృత్యేతదతిప్రసిద్ధం,[1] పైశాచనాశాచ మహాగదంచ।
మహాన్తి పాపాని చ నాశమాశు,ప్రయాంతి యస్య స్మరణేన పుంసామ్॥ ॥21॥

తీర్థస్య చేదం గదితం తవాద్య, మాహాత్మ్యమేతత్త్రిశతాని యత్ర[2]।
తీర్థాన్యథాన్యాని భవన్తి భుక్తిముక్తిప్రదాయినీ కిమన్యదత్ర॥ ॥22॥

సర్వసిద్ధిదమాఖ్యాతమిత్యాద్యత్ర శతత్రయమ్
తీర్థానాం మునిజుష్టానాం స్మరణాదప్యభీష్టదమ్॥ ॥23॥

తా॥ అజీగర్తి ఇరువది వేల సూర్యులతో సమానమైన తేజముకలవాడై పుత్రుని దయతో బ్రహ్మ-విష్ణు-మహేశ్వరుల ప్రభావముతో, గంగా ప్రభావము వలన సురసంఘములచే సేవించబడు విమానముతో కూడినవాడై వైకుంఠమును పొందెను (20). అప్పటి నుండి ఆ తీర్థము "పిశాచనాశ" మని మగదమని మిక్కిలి ప్రసిద్ధి పొందెను. ఆ తీర్థమును స్మరించినంతనే పురుషుల యొక్క మహాపాపములును వెంటనే నాశము నొందుచున్నవి (21). ఓ

1) ఘ.చ. ....నాశాయచ.... 2) ఘ.జ.చ. తత్ర.

నారదా! ఈ పైశాచ తీర్థముయొక్క మాహాత్మ్యమీనాడు నీకు చెప్పితిని. ఇందు మూడువందల తీర్థములున్నవి. అవియన్నియు భుక్తి ముక్తి ప్రదములని చెప్పవలసిన పనియేమి? (22) ఇట్లు సర్వసిద్ధులను కలుగజేయు శతత్రయ తీర్థముల గూర్చి చెప్పబడినది. మునులచే సేవించబడిన ఈ తీర్థముల స్మరణము కూడ అభీష్టమును నెరవేర్చును.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పైశాచాది శతత్రయ తీర్థవర్ణనం నామ పఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకాశీతితమోఽధ్యాయః॥

ఇది బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన

తెలుగు అనువాదమున "పైశాచాది శతత్రయ తీర్థవర్ణనమ్" (పైశాచము మొదలైన మూడువందల తీర్థముల వర్ణనము) అను పేరుగల నూటయాబదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది యొకటవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ద్వ్యశీతితమోఽధ్యాయః

82. నిమ్నభేద తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ నిమ్నభేద మితిఖ్యాతం సర్వపాపప్రనాశనమ్।
గఙ్గాయా ఉత్తరే పారే తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- గంగానదికి ఉత్తరపు ఒడ్డున సర్వపాపముల నశింపచేయునట్టి నిమ్నభేద తీర్థమను పేరుగల తీర్థము ముల్లోకములలోను ప్రసిద్ధమై యున్నది (1).

మూ॥ యస్య సంస్మరణేనాపి సర్వపాపక్షయో భవేత్।
వేద ద్వీపశ్చ[1] తత్రైవ దర్శనాద్వేదవిద్భవేత్॥ ॥2॥

ఊర్వశీం చకమే రాజా ఐలః పరమధార్మికః।
కో న మోహముపాయాతి విలోక్య మదిరేక్షణామ్॥ ॥3॥

సాప్రాయాద్యత్ర రాజాఽసౌ ఘృతం స్తోకం సమశ్నతే।
ఆనగ్నదర్శనాత్కృత్వా తస్యాః కాలవిధిం నృపః॥ ॥4॥

తాంస్వీచకార లలనాం యూనాం రమ్యాం నవాం నవామ్।
సుప్తాయాం శయనే తస్యాం సముత్తస్థౌ పురూరవాః॥ ॥5॥

1) జ. పస్యత.

తా॥ దానిని స్మరించినంతనే కూడ సమస్త పాపములు నశించును. అచ్చట వేదద్వీపము కూడ కలదు. దానిని దర్శించినచో నరుడు వేదవేత్త కాగలడు (2). పరమధార్మికుడైన ఐలుడైన పురూరవరాజు ఊర్వశిని చేబట్టెను. మదిరేక్షణయైన ఆ ఊర్వశిని చూచి ఎవరుకూడ మోహమును పొందకఉండలేరు (3). ఆ పురూరవుడు కొంచెము ఘృతమును మాత్రము త్రాపుచు తపమాచరించుచుండ అక్కడకు ఊర్వశి వచ్చెను. అతనిని నగ్నముగా చూచునంత వరకు అతనితో నుండు గడువుతో ఆ యువతియైన, అందమైన, నవనవయౌవనయైన లలనను గ్రహించెను.

ఆ ఊర్వశి శయ్యపై పరుండినదగుచుండగా పురూరవుడు లేచెను (4-5).

మూ॥ విలోక్య తం వివసనం తదైవాసౌ వినిర్గతా।
విద్యుచ్చంచలచిత్తానాం క్వ స్థైర్యం నను యోషితామ్॥ ॥6॥

ఈక్షాంచక్రే స శర్వర్యాం వివస్త్రై విస్మితో మహాన్।
ఏతస్మిన్నన్తరే రాజా యుద్ధాయాగాద్రిపూన్ప్రతి॥ ॥7॥

తా॥ వివస్త్రుడై యున్న ఆ రాజును చూచి ఆమె వెంటనే వెడలిపోయెను. మెరుపువలె చంచల చిత్తముగల స్త్రీలకు స్థిరత్వమెట్లుండును? (6) రాజు వివస్త్రుడై యుండుటకు విస్మితుడగుచు ఆ రాత్రిని ఇటునటు చూడసాగెను. ఇంతలో రాజు శత్రువులతో యుద్ధము చేయుటకై వెళ్లెను.

మూ॥ తాఞ్జిత్వా పునరప్యాగాద్దేవలోకం సుపూజితమ్।
స చాఽఽగత్య మహారాజో వసిష్ఠాచ్చ పురోధసః॥ ॥8॥

ఊర్వశ్యా గమనం శ్రుత్వా తతో దుఃఖసమన్వితః।
న జుహోతి న చాశ్నాతి న శృణోతి న పశ్యతి॥ ॥9॥

ఏతస్మిన్నన్తరే తత్ర మృతావస్థం నృపోత్తమమ్।
బోధయామాస వాక్యైశ్చ హేతుభూతైః పురోహితః॥ ॥10॥

తా॥ ఆ శత్రువులను జయించి మరల మిగుల పూజ్యమగు దేవలోకమునకేగెను. అతడు తిరిగివచ్చి పురోహితుడైన వసిష్ఠుని నుండి ఊర్వశి యొక్క గమనమును గూర్చి విని అప్పుడు దుఃఖముతో కూడుకొన్నవాడై హవనము చేయడు, భుజించడు, వినడు, చూడడు (8-9). అంతలో అచ్చట పురోహితుడు మృతావస్థలోనున్న రాజశ్రేష్ఠునకు ఆమె వెళ్లుటకు కారణభూతములైన వాక్యములతో బోధించెను (10).

వసిష్ఠఉవాచ :-
మూ॥ సా మృతాఽద్య మహారాజ మా వ్యథస్వ మహామతే।
ఏవం స్థితం తు మా త్వాం వై అశివాః స్పృశ్యురాశుగాః॥ ॥11॥

న వై స్త్రైణాని జానీషే హృదయాని మహామతే।
శాలావృకాణాం యాదృంశి తస్మాత్త్వం భూప మా శుచః॥ ॥12॥

కో నామ లోకే రాజేంద్ర కామనీభిర్న వఞ్చితః।
వఞ్చకత్వం నృశంసత్వం చఞ్చలత్వం కుశీలతా॥ ॥13॥

ఇతి స్వాభావికం యాసాం తాః కథం సుఖహేతవః।
కాలేన కో న నిహతః కోఽర్తి గౌరవమాగతః॥ ॥14॥

తా॥ వసిష్ఠుడిట్లు చెప్పెను :- ఓ మహామతీ! మహారాజా! ఆమె ఈరోజు మరణించినది. దుఃఖించవద్దు. ఈ విధముగానున్న నిన్ను శీఘ్రముగా వచ్చెడు అమంగళములు స్పృశించకుండుగాక (11). ఓ మహామతీ! స్త్రీల హృదయములను ఎరుంగవు గదా! వారి మనోవృత్తులు కుక్కలవంటివి. కావున నీవు దుఃఖించవలదు (12).

ఓ రాజేంద్రా! లోకమున కామినులచే వంచింపబడనివారు ఎవరు? వంచకత్వము, నృశంసత్వము, చంచలత్వము, దుఃశీలత అనునవి స్త్రీలకు స్వాభావికములు. అట్టి స్త్రీలు సుఖహేతువులెట్లు? కాలక్రమమున చావనివాడెవడు? యాచకుడెవడు గౌరవమునొందును? **(13, 14).**

మూ॥ శ్రియా న భ్రామితః కో వా యోషిద్భిః కో న ఖణ్డితః।
స్వప్నమాయోపమా రాజన్మదవిప్లుతచేతసః॥ ॥15॥

సుఖాయ యోషితః కస్య జ్ఞాత్వైతద్విజ్వరో భవ।
విహాయ శంకరం విష్ణుం గౌతమీం వా మహామతే।
దుఃఖినాం శరణం నాన్యద్విద్యతే భువనత్రయే॥ ॥16॥

తా॥ లక్ష్మిచే ఎవరు భ్రమింపచేయబడుటలేదు? కాంతలచే ఎవరు ఖండింపబడుటలేదు? ప్రతివారు వారి స్త్రీలచే ఆటంకపరచబడుదురు. ఓ రాజా! స్వప్న మాయాసమానులైన మదమత్తచిత్తులైన స్త్రీలు ఎవరికి సుఖహేతువులగుదురు? ఈ విషయ మెరింగి ఊర్వశీ వియోగమునకు దుఃఖించవలదు. దుఃఖమును వీడుము. శంకరుని, విష్ణుమూర్తిని, గౌతమిని వదలి దుఃఖితులకు ముల్లోకములందును వేరొకరెవరును శరణు పొందదగినవారు లేరు. **(15, 16)**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా తతో రాజా దుఃఖం సంహృత్య యత్నతః।
గౌతమ్యా మధ్య సంస్థోఽసావైలః పరమదార్మికః॥ ॥17॥

తత్ర చాఽఽరాధయామాస శివం దేవం జనార్ధనమ్।
బ్రహ్మాణం భాస్కరం గఙ్గాం దేవానన్యాంశ్చ యత్నతః॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- వసిష్ఠుని మాటలు వినిన పురూరవుడి యత్నముతో దుఃఖమును ఉపసంహరించుకొని గౌతమీ నది యొక్క మధ్యయందున్నవాడై పరమధార్మికుడై అచ్చట దేవుడైన శివుని, జనార్దనుని, బ్రహ్మను, భాస్కరుని, గంగను, ఇంకను ఇతర దేవతలను ఆరాధించెను **(17, 18).**

మూ॥ యో విపన్నో న తీర్థాని దేవతాశ్చ న సేవతే।
స కాలవశగో[1]జన్తుః కాం దశాముపయాస్యతి॥ ॥19॥

తా॥ ఆపదలను పొందినవారు ఎవరైతే తీర్థములను దేవతలను సేవించరో వారు కాలపురుషుని (మృత్యువుయొక్క) వశవర్తులై ఎట్టి దుస్థితిని పొందరు.

మూ॥ తదీశ్వరైకశరణో గౌతమీ సేవనోత్సుకః।
పరాం శ్రద్ధాముపగతః సంసారాస్థాపరాఙ్ముఖః॥ ॥20॥

1) ఘ.జ.చ. లదూతవశగః కాం.....

ఈజే యజ్ఞాంశ్చ బహులానృత్విగ్భిర్బహుదక్షిణాన్।
వేదద్వీపోఽభవత్తేన యజ్ఞద్వీపః స ఉచ్యతే॥ ॥21॥

పౌర్ణమాస్యాం తు శర్వర్యాం తత్రాఽఽయాతి సదోర్వశీ।
తస్య దీపస్య యః కుర్యాత్పదక్షిణమథో నరః॥ ॥22॥

ప్రదక్షిణీకృతాతేన పృథివీ సాగరామ్బరా।
వేదానాం స్మరణం తత్ర యజ్ఞానాం స్మరణం తథా॥ ॥23॥

సుకృతీ తత్ర యః కుర్యాద్వేదయజ్ఞఫలం లభేత్।
ఐలతీర్థం తు తజ్జ్ఞేయం తదేవ చ పురూరవమ్॥ ॥24॥

తా॥ ఐలమహారాజు అట్లు ఈశ్వరైక శరణుడై గౌతమీ సేవనమందే ఉత్సుకుడై సంసారమందు కోరిక వీడినవాడై మిక్కిలి శ్రద్ధకలవాడయ్యెను (20). అనేక యజ్ఞములను చేసెను. ఋత్విజులకు బహుదక్షిణల నొసంగెను. ఆ కారణమున అది వేదద్వీపమయ్యెను. ఆదియే యజ్ఞద్వీపమనియు చెప్పబడుచున్నది. పౌర్ణమరోజున రాత్రియందు ఎల్లప్పుడును ఊర్వశి అచ్చటకు వచ్చుచున్నది. ఏ నరుడైతే ఆ ద్వీపమునకు ప్రదక్షిణము చేయునో అతడు సాగరపర్యన్తమైన పృథివికి ప్రదక్షిణము చేసినట్లు కాగలదు. అచ్చట ఏ పుణ్యాత్ముడు వేదములను స్మరించునో, యజ్ఞములను జ్ఞాప్తికి తెచ్చుకొనునో అతడు వేదముల ఫలమును యాగముల పుణ్యమును పొందును. దానిని ఐలతీర్థమని ఎరుంగవలసినది. అదియే పురూరవ తీర్థమనియు చెప్పబడుచున్నది (21-24).

ఊ॥ వాసిష్ఠం చాపి తత్తు స్యాన్నిమ్నభేదం తదుచ్యతే।
ఐలే రాజ్ఞి న కించిత్స్యాన్నిమ్నం సర్వేషు కర్మసు॥ ॥25॥

యదేతన్ని మ్నూర్వశ్యాం సర్వభావేన వర్తనమ్।
తచ్చాపి భేదితం నిమ్నం వసిష్ఠేన చ గఙ్గయా॥ ॥26॥

తా॥ ఆ తీర్థము వాసిష్ఠ తీర్థమనియు, నిమ్నభేదమనియు చెప్పబడును. ఐలమహారాజు రాజ్యపాలన చేయుచుండగ సమస్త కర్మలందు నిమ్నభావన కొంచెము కూడ ఉండదు (25). ఊర్వశీ తీర్థమున సర్వభావముతో వర్తించు యేదికలదో అదియే 'నిమ్న' మయ్యెను. ఆ నిమ్నత్వమును కూడ వసిష్ఠుడు గంగాద్వారా దూరము చేసెను(26).

మూ॥ నిమ్న భేద మభూత్తేన దృష్టాదృష్టేష్ట సిద్ధిదమ్।
తత్ర సప్త శతాన్యాహుస్తీర్థాని గుణవన్తి చ॥ ॥27॥

తేషు స్నానం చ దానం చ సర్వక్రతు ఫలప్రదమ్।
స్నానం కృత్వా నిమ్నభేదే యః పశ్యతి సురానిమాన్॥ ॥28॥

ఇహ చాముత్ర వా నిమ్నం న కించిత్తస్య విద్యతే।
సర్వోన్నతిమవాప్యాసౌ మోదతే దివి శక్రవత్॥ ॥29॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
నిమ్నభేదాది "సప్తశతతీర్థ వర్ణనమ్" నామైక పఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ద్వ్యశీతితమోఽధ్యాయః॥

తా॥ ఆ కారణమున ఆ తీర్థము నిమ్నభేదమని చెప్పబడినది. ఆ తీర్థము దృష్టా-దృష్ట ఫలసిద్ధిని కలిగించుచున్నది. అందు గుణవన్తములైన సప్తశత తీర్థములును చెప్పబడుచున్నవి (27). వానియందు స్నానము-దానమును సర్వక్రతువులొనర్చిన ఫలము కలుగును. నిమ్నభేద తీర్థమున స్నానముచేసి ఎవరైతే ఈ సురులను దర్శింతురో

వారికి ఇహలోకమున, పరలోకమునను ఏమియు కొంచెము కూడ కొరత యుండదు. అతడు స్వర్గమున ఇంద్రునివలె సర్వోన్నతిని పొంది ఆనందించును (28, 29).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన
తెలుగు అనువాదమున "సప్తశతతీర్థ వర్ణనము" (ఏడువందల తీర్థముల వర్ణనము)
అను పేరుగల నూట యేబది యొకటవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది రెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్విపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే త్ర్యశీతితమోఽధ్యాయః

83. ఆనన్ద తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ నన్దీతటమితి ఖ్యాతం తీర్థం వేదవిదో విదుః।
తస్య ప్రభావం వక్ష్యామి శృణు యత్నేన నారద॥ ॥1॥

అత్రిపుత్రో మహాతేజాశ్చన్ద్రమా ఇతి విశ్రుతః।
సర్వాన్వేదాంశ్చ విధివద్ధనుర్వేదం యథావిధి॥ ॥2॥

అధీత్య జీవాత్సర్వాశ్చ విద్యాశ్చాన్యా మహామతే।
గురుపూజాం కరోమితి జీవమాహ స చన్ద్రమాః।
బృహస్పతి స్తదా ప్రాహ చన్ద్రం శిష్యం ముదాన్వితః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- నన్దీ తట మనెడు తీర్థమును వేదవేత్తలీవిధముగా ఎరుంగుచున్నారు. ఓ నారదా! దాని ప్రభావమును చెప్పెదను, శ్రద్ధగా వినుము (1). అత్రిపుత్రుడొకడు మహాతేజసంపన్నుడు 'చంద్రమా' అని ప్రసిద్ధుడు కలడు. విధివిధానముగ గురువు నుండి (బృహస్పతి నుండి) సర్వవేదములను, యథావిధిగ ధనుర్వేదమును, ఇంకను ఇతర విద్యలన్నింటిని చదివి గురుపూజ చేసెదనని బృహస్పతికి చంద్రుడు చెప్పెను. ఓ మహామతీ! అప్పుడు బృహస్పతి సంతోషించినవాడై శిష్యుడైన చంద్రునితో ఇట్లనెను (2, 3).

బృహస్పతి రువాచ :-

మూ॥ మమ ప్రియా తు జానీతే తారా రతిసమప్రభా॥ ॥4॥

తా॥ రతీదేవితో తుల్యమైన సౌందర్యముగల నా భార్య తార ఈ విషయమునెరుంగును (అనగా ఆమె అంగీకరించిన, నేను నిన్ను శిష్యునిగా గ్రహింతునని భావము).

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రష్టుం తాం చ తదా ప్రాయా దన్తర్వేశ్మ స చన్ద్రమాః।
తారాం తారాముఖీందృష్ట్వా జగృహే తాం కరేణ సః॥ ॥5॥

స్వవేశ్మ ప్రతి తాం లోభాద్బలాదాకర్షయత్తదా।
తావద్ధైర్యనిధిర్జ్ఞానీ మతిమాన్విజితేన్ద్రియః॥ ॥6॥

యావన్న కామినీనేత్ర వాగురాభిర్నిబధ్యతే।
విశేషతో రహః సంస్థాం కామినీ మాయతే క్షణామ్॥ ॥7॥

విలోక్య న మనో యాతి కస్య కామేషు వశ్యతామ్।
అత ఏవాన్య పురుష దర్శనం న కదాచన॥ ॥8॥

కులవధ్వా రహః కార్యం భీతయా శీలవిప్లుతేః।
విజ్ఞాయ తత్పరిజనాత్సహసోత్థాయ నిర్గతః॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు చంద్రుడు ఆ తారను అడుగుటకై ఇంటిలోపలి భాగమునకు వెళ్లెను. అతడు అచ్చట తారాముఖియైన ఆ తారను చూచి ఆమెను చేతితో గ్రహించెను (5). మరియు మోహవశుడై హఠాత్తుగా తన నివాస స్థానమువైపు లాక్కొని వెళ్లెను. మానవుడు కామినీ క్రీగంటి దృక్‌పాశములచే బంధించబడునంత వరకు ధైర్యనిధి, జ్ఞాని, మతిమంతుడు, విజితేన్ద్రియుడుగా నుండును. విశేషించి ఏకాన్తమునన్న విశాలాక్షియైన కామినిని చూసి ఎవని మనస్సు కామములకు లోబడకుండును? శీలనాశమునకు వెరయు కులకాంత విశేషించి ఏకాన్తమున అన్య పురుషుని ఎప్పుడు చూడరాదు. ఈ విషయమును తన పరిజనము ద్వారా ఎరింగిన బృహస్పతి వెంటనే లేచి బయలుదేరెను (6-9).

మూ॥ దృష్ట్వా తద్దుష్కృతం కర్మ బృహస్పతి రుదారధీః।
శశాప కోపాచ్చాఽఽక్షిప్య వాగ్భిర్విప్రియకారిభిః॥ ॥10॥

పరాభిభూతామాలోక్య కాన్తాం కః సోఢుమీశ్వరః।
యుయుధే తేన జీవోఽపి దేవశ్చన్ద్రమసా రుషా॥ ॥11॥

తా॥ ఉదారచిత్తుడైన బృహస్పతి చంద్రుని ఆ పాపపు పనిని చూచి కోపముతో శపించెను. అవమానకరములైన వాక్కులతో నిందించెను (10). ఇతరులచే అవమానించబడిన భార్యను చూచి ఎవడు సహించ సమర్థుడగును. దేవుడైన బృహస్పతియు క్రోధముతో ఆ చంద్రునితోడ యుద్ధము చేసెను (11).

మూ॥ న శాపైర్హన్యతే చన్ద్రో నాఽఽయుధైః సురమన్త్రిభిః।
బృహస్పతి ప్రణీతైశ్చ న మన్త్రైర్హన్యతే శశీ॥ ॥12॥

తదా చన్ద్రస్తు తాం తారాం నీత్వా సంస్థాప్య మన్దిరే।
బుభుజే బహువర్షాణి రోహిణీం చాకుతోభయః॥ ॥13॥

న జీయేత[1] తదా[2]దేవైర్నకోపైః శాపమన్త్రకైః।
న రాజభిర్న ఋషిభిర్న సామ్నా భేదదణ్డనైః॥ ॥14॥

యదా భార్యాం న లేభేఽసౌ గురుః సర్వప్రయత్నతః।
సర్వోపాయక్షయే జీవస్తదా నీతిమథాస్మరత్॥ ॥15॥

తా॥ చంద్రుడు శాపములచేత చావకుండెను, ఆయుధములచేత చావకుండెను. సురమన్త్రితములైన ఆయుధములచేత గాని, గురుప్రణీతములైన మంత్రములచేత గాని చావకుండెను. పరాజితుడు కాలేదు (12). అప్పుడు చంద్రుడు ఆ తారను తీసుకొని వెళ్లి తన మందిరమున పెట్టుకొని నిర్భయముగా రోహిణితో పాటుగ అనేక వర్షములు అనుభవించెను (12). అప్పుడు చంద్రుడు దేవతలచేత కోపములతో శాపములతో, మన్త్రములచేతను జయించరాకుండెనో, రాజులచేతగాని, ఋషులచేతగాని జయింపసాధ్యము గాకుండెనో, సామ-దాన-భేదము చేతను జయింపసాధ్యము గాకుండెనో అప్పుడు గురువు తన భార్యను పొందలేకపోయెను. అతని ప్రయత్నములన్నిను వ్యర్థములయ్యెను. అప్పుడు జీవుడు (బృహస్పతి) నీతిని స్మరించెను (14-15)

మూ॥ అపమానం పురస్కృత్య మానం కృత్వా తు పృష్ఠతః।
[3]స్వార్థముద్ధరతే ప్రాజ్ఞః స్వార్థభ్రంశో హి మూర్ఖతా॥ ॥16॥

సాధ్యం కేనా ప్యుపాయేన జానద్భిః పురుషైః ఫలమ్।
వృతాభిమానినః శీఘ్రం విపద్యన్తే విమోహితాః॥ ॥17॥

ఏవం నిశ్చిత్య మేధావీ శుక్రం గత్వా న్యవేదయత్।
తమాగతం కవిర్జ్ఞాత్వా సంమానేనాఽభ్యనందయత్॥ ॥18॥

తా॥ ప్రాజ్ఞుడు మానమును ప్రక్కకునెట్టి అవమానమును పురస్కరించుకొని తన ప్రయోజనమును సాధించుకొనవలెను. స్వార్థమును వదలుకొనుట మూర్ఖత్వము (14). తెలిసినవారు ఏదేని ఉపాయముచేత ఫలమును (కార్యమును) సాధించవలసింది వృథాభిమానులు విమోహితులై శీఘ్రముగ ఆపదలపాలగుదురు (17). ఇట్లు ఆలోచించి కర్తవ్యమును నిశ్చయించుకొని మేధావియైన బృహస్పతి శుక్రుని సమీపమునకు వెడలి విషయమును తెల్పెను. వచ్చిన బృహస్పతిని ఎరింగి శుక్రాచార్యుడు గౌరవమర్యాదలతో అభినందించెను (18).

మూ॥ ఉపవిష్టం సువిశ్రాన్తం పూజితం చ యథావిధి।
పర్యపృచ్ఛద్దైత్యగురుస్తదాగమనకారణమ్॥ ॥19॥

గృహాగతస్య విముఖాః శత్రవోఽప్యుత్తమా న హి।
తస్మై స విస్తరేణాఽఽహ భార్యాహరణమాదితః॥ ॥20॥

బృహస్పతేస్తదా వాక్యం శ్రుత్వా కోపాన్వితః కవిః।
అపరాధంతు చంద్రస్య మేనే శిష్యస్య నారదా॥
అతిక్రమమిమం శ్రుత్వా కోపాత్కవిరథాబ్రవీత్॥ ॥21॥

1) ఘ.జ.చ. జీవేన *2) ఘ.చ. తథా* 3) ఘ. ర్థమభ్యుద్ధరేత్ప్రజ్ఞాః

తా॥ కూర్చొని, విశ్రాంతి తీసుకొని పూజించబడిన బృహస్పతితో దైత్యగురువైన శుక్రుడు ఆగమనకారణమును గూర్చి ప్రశ్నించెను (19). ఇంటికి వచ్చిన వారికి విముఖులైన వారు శత్రువులైనను ఉత్తములుగారు. ఆ శుక్రునకు బృహస్పతి తన భార్యా హరణ వృత్తాన్తమును మొదటినుండి చెప్పెను (20). అప్పుడు బృహస్పతి చెప్పిన వృత్తాంతమును వినిన కవి (శుక్రుడు) కోపాన్వితుడై ఓ నారదా! శిష్యుడైన చంద్రునిదే యపరాధమని తలంచెను. చంద్రుని యొక్క ఈ అమర్యాదను విని కోపాన్వితుడైన శుక్రుడిట్లు చెప్పెను (21).

శుక్ర ఉవాచ :-

మూ॥ తదా భోక్ష్యే తదా పాస్యే తదా స్వప్స్యే తదా వదే।
యదాఽఽనయే ప్రియం భ్రాతఃతవ భార్యాం పరార్ధితామ్॥ ॥22॥

తామానీయ భువం పూజ్య చంద్రం శప్త్వా గురుద్రుహమ్।
పశ్చాద్భోక్ష్యే మహాబాహో[1]! శృణు వాచం గ్రహేశ్వర॥ ॥23॥

తా॥ శుక్రుడిట్లు చెప్పెను :- ఓ సోదరా! ఇతరులచే అపహరించబడిన ప్రియమైన నీ భార్యను ఎప్పుడు తెచ్చి యిత్తునో అప్పుడు భుజింతును. అప్పుడే నీరు త్రాగుదును, అప్పుడుగా విశ్రాంతిగా పరుండెదను. అప్పుడే మాట్లాడెదను (22). ఆ నీ భార్యను తెచ్చిచ్చి భూమిని పూజించి, గురుద్రోహియైన చంద్రుని శపించి తర్వాత భుజింతును. ఓ మహాబాహో! గ్రహేశ్వరా! నా మాట నమ్ముము (23).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్త్వా స జీవేన[2] దైత్యాచార్యో జగామ హ।
శివమారాధ్య యత్నేన పరం సామర్థ్యమాప్తవాన్॥ ॥24॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- బృహస్పతితో దైత్యాచార్యుడైన శుక్రాచార్యుడిట్లు చెప్పి వెడలిపోయెను. శ్రద్ధతో శివుని ఆరాధించి గొప్ప సామర్థ్యమును పొందెను (24).

మూ॥ వరానవాప్య వివిధాన్ శంకరాద్ భావపూజితాత్।
శివప్రసాదాత్కిం నామ దేహినామిహ దుర్లభమ్॥ ॥25॥

జగామ శుక్రో జీవేన తారయా యత్ర చన్ద్రమాఃl
వర్తతే తం శవాపోచ్చైఃl శృణు త్వం చన్ద్ర మే వచఃll ॥26॥

తా॥ శుక్రుడు శంకరుని భక్తితో పూజించి వివిధ వరములను పొందెను. శివుని అనుగ్రహమున దేహధారులకు దుర్లభమేమి కలదు? (25). అట్లు వరములను పొంది శుక్రుడు గురువుతో ప్రయాణమై తారతో కూడ చంద్రుడున్న చోటికి వెళ్లెను. ఆ చంద్రుని శపించెను. 'ఓ చంద్రా నీవు నా మాటలను వినుము (26).

మూ॥ యస్మాత్పాపతరం కర్మ త్వయా పాప మదాత్కృతమ్।
కుష్ఠీ భూయాస్తతశ్చన్ద్రం శశాపైవం రుషా కవిఃll ॥27॥

తా॥ "ఓ చంద్రా! నీవు మదముతో మిక్కిలి పాపపు పని చేసితివి. కాన కుష్ఠువ్యాధిగ్రస్తుడవు కమ్ము" అని ఇట్లు శుక్రుడు కోపముతో చంద్రుని శపించెను (27).

1) ఘు... హో యామి యత్రమహేశ్వర. 2) క. జీవ తం దై

మూ॥ కవిశాప ప్రదగ్ధోఽభూత్తదైవ మృగలాఞ్ఛనః।
ప్రాపుః క్షయం న కే నామ గురుస్వామిసఖిద్రుహః॥ ॥28॥

తత్యాజ తాం స చన్ద్రోఽపి తాం తారాం జగృహే కవిః।
శుక్రోఽపి దేవానాహూయ ఋషీన్పితృగణాంస్తదా॥ ॥29॥

నదీర్నదాంశ్చవివిధానోషధీశ్చ పతివ్రతాః।
తతః సంప్రష్టుమారేభే తారావృత్తవినిష్క్రయమ్॥ ॥30॥

తా॥ మృగలాఞ్ఛనుడైన చంద్రుడు శుక్రుని శాపముచే అప్పుడు పీడితుడయ్యెను. గురు-స్వామి-సఖి ద్రోహులు ఎవరు క్షయమునొందకుందురు (28). ఆ చంద్రుడును ఆ తారను విడిచిపెట్టెను. చంద్రునిచే విడువబడిన తారను శుక్రుడు పట్టుకొని సురులను, ఋషిగణములను, పితృగణములను, నదీనదములను, వివిధములైన ఓషధులను, పతివ్రతలను పిలిచి అప్పుడు తారయొక్క ఆ కర్మకు ప్రాయశ్చిత్తమును గూర్చి ప్రశ్నించెను (29, 30).

మూ॥ తతః శ్రుతిః సురానాహ గౌతమ్యాం భక్తితస్త్వియమ్।
స్నానం కరోతు జీవేన తారా పూతా భవిష్యతి॥ ॥31॥

రహస్యమేతత్పరమం న కథ్యం యస్యకస్యచిత్।
సర్వాస్వపి దశాస్వేహ శరణం గౌతమీ నృణామ్॥ ॥32॥

తా॥ అనంతరము శ్రుతి సురులతో ఇట్లనెను "ఈ తార భక్తితో (గురువు) బృహస్పతితోడ గౌతమిలో స్నానముచేయుగాక. అప్పుడు ఈ తార పవిత్రమగును (31). ఇది మిక్కిలి రహస్యము. ఎవరికిని చెప్పవద్దు. ఇహమున మానవులకు సర్వావస్థలందును గౌతమీ శరణమైనది (32).

మూ॥ తథాఽకరోచ్ఛైవ తారా భర్త్రా స్నానం యథావిధి।
పుష్పవృష్టిరభూత్తత్ర జయశబ్దో వ్యవర్తత॥ ॥33॥

పునర్వై దేవా అదదుః పున ర్మనుష్యా ఉత।
రాజానః [1]సత్యం కృణ్వానా బ్రహ్మజాయాం పునర్దదుః॥ ॥34॥

పునర్దత్వా బ్రహ్మజాయాం కృతాం దైవైరకల్మషామ్।
సర్వం క్షేమమభూత్తత్ర తస్మాతీర్థం మహామునే॥ ॥35॥

తా॥ శ్రుతివాక్యానుసారము తార భర్తతోడ యథావిధిగ గౌతమిలో స్నానము చేసినది. అచ్చట పుష్పవర్షము కురిసెను. జయశబ్దము ఉచ్చరించబడెను (33). మరియు దేవతలు ఆ తారకు శుద్ధత కలుగునట్లు ఆశీర్వదించిరి. మరల మనుష్యులు, మరల రాజులు ఆ బ్రాహ్మణపత్నిని గూర్చి సత్యఘోషణము చేయుచు మరల ఆమెను బృహస్పతికిచ్చిరి. దేవతలచే నిష్కల్మషముగావించబడి ఆ బ్రాహ్మణపత్ని దేవగురువైన బృహస్పతికి తిరిగి ఇవ్వబడినది (34). దేవతలచే నిర్మలినముగా జేయబడిన బ్రాహ్మణపత్నిని తిరిగి ఇవ్వటంవంటి సర్వము క్షేమమైనందున ఓ మహామునీ అక్కడ అది మహాతీర్థముగా ఐనది (35).

1) క.జ. రాజానం.

మూ॥ తదభూత్సకలఘౌఘధ్వంసనం సర్వకామదం
ఆనన్దం క్షేమమభవత్సురాణా మసురారిణామ్॥ ॥36॥

బృహస్పతేశ్చ శుక్రస్య తారాయాశ్చ విశేషతః।
పరమానన్దమాపన్నోఽ గురుర్గఙ్గామభాషత॥ ॥37॥

తా॥ ఆ తీర్థము సకల పాప సంఘముల నశింపచేయునది, సర్వకామముల తీర్చునది. అసురారులైన సురారులకు ఆనన్దకరమును క్షేమకరమును ఐనది. మరియు బృహస్పతికి, శుక్రునకు, విశేషించి తారకును ఈ తీర్థము ఆనందకరము, క్షేమకరము, అఘౌఘధ్వసకము, సర్వకామదమైనది. పరమానందమునొందిన గురువు గంగతో ఇట్లనెను **(36, 37)**.

గురురువాచ :-

మూ॥ త్వం గౌతమి! సదాపూజ్యా సర్వేషామపి ముక్తిదా।
విశేషతస్తు సింహస్థే మయిత్రైలోక్య పావనీ॥ ॥38॥

భవిష్యసి సరిత్‌శ్రేష్ఠే సర్వతీర్థైః సమన్వితా।
యాని కాని చ తీర్థాని స్వర్గమృత్యురసాతలే॥
త్వాం స్నాతుం తాని యాస్యన్తి మయి సింహస్థితేఽమ్బికే॥ ॥39॥

తా॥ "ఓ గౌతమీ! నీవు సదా పూజ్యురాలవు" అనుచు గురువిట్లు చెప్పసాగెను. సర్వజనులకును ముక్తినొసగుదానవు. విశేషించి నేను (గురువు) సింహరాశియందుండ నీవు త్రైలోక్యపావనివి అగుచున్నావు. ఓ నదీశ్రేష్ఠమా ఆ సమయమున నీవు సర్వతీర్థములతో కూడినదానవై యుందువు. స్వర్గ-మర్త్య-పాతాలములలో ఏయే తీర్థములు కలవో అవియన్నియు నేను సింహరాశిగతుడను కాగా నీయందు స్నానమాడవచ్చును "ఓ అమ్బికా" యని బృహస్పతి గౌతమితో చెప్పెను **(38, 39)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ ధన్యం యశస్యమాయుష్యమారోగ్యశ్రీవివర్ధనమ్।
సౌభాగ్యైశ్వర్యజననం తీర్థమానాన్దనామకమ్॥ ॥40॥

తత్ర పఞ్చసహస్రాణి తీర్థాన్యాహ స గౌతమః।
స్మరణాత్పఠనాద్వాఽపి ఇష్టైః సంయుజ్యతే సదా॥ ॥41॥

శివస్యాత్ర నివిష్టస్య నన్దీ గఙ్గాతటేఽనిశమ్।
సాక్షాచ్ఛరత్యసౌ ధర్మస్తస్మాన్నందీతటం స్మృతమ్॥
ఆనన్దమపి తత్తీర్థం సర్వానన్దవివర్ధనమ్॥ ॥42॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆనన్ద తీర్థమను పేరుగల ఈ తీర్థము ధన్యమైనదియు శ్రేయస్కరమైనది, ఆయురారోగ్య సంపత్తులను వృద్ధి పొందింపచేయునది. అచ్చట ఐదువేల తీర్థములు తీర్థములున్నట్లు ఆ గౌతమమహర్షి చెప్పెను. ఆ తీర్థమును స్మరించినను, దానిని గూర్చి చదివినను మానవుడు ఎల్లప్పుడును ఇష్టకామ్యములు పొందును **(41)**. ఇచ్చట వెలసిన శివుని వాహనమైన నన్ది సాక్షాద్ధర్మస్వరూపమై ఈ గంగాతటమున ఎల్లప్పుడు సంచరించునట.

అందువలన ఇది 'నన్దీ తట'మని పేర్కొనబడినది. సర్వానన్దములను వృద్ధి గావించుటచే ఆ తీర్థము ఆనందతీర్థమనియు వాసికెక్కినది.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఆనన్ద తీర్థాది పఞ్చసహస్ర తీర్థవర్ణనం నామ ద్విపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే త్ర్యశీతితమోఽధ్యాయః।।

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమునందు "ఆనందతీర్థాది పఞ్చసహస్ర తీర్థవర్ణనమ్" (ఆనంద తీర్థము మొదలుకొని ఐదువేల తీర్థముల వర్ణనము) అను పేరుగల నూట యేబది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది మూడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రిపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే చతురశీతితమోఽధ్యాయః

84. భావ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ।। భావతీర్థమితి ప్రోక్తం యత్ర సాక్షాద్భవః స్థితః।
అశేషజగదన్తస్థో భూతాత్మా సచ్చిదాకృతిః।। ।।1।।

తా।। సాక్షాత్తుగ భవుడు వెలసి నెలవైయున్న ఆ తీర్థము భావతీర్థమని పేర్కొనబడుచున్నది. సర్వజగదన్తర్వర్తియై యుండెడు సచ్చితాకృతియైన ఆ భూతాత్మ అచ్చట వెలసియుండుట విశిష్టము (1).

మూ।। తత్రేమాంశృణు వక్ష్యామి కథాం పుణ్యతమాం శుభామ్।
సూర్యవంశకరః శ్రీమాన్ క్షత్రియాణాం ధురంధరః।। ।।2।।

ప్రాచీనబర్హిరాఖ్యాతః సర్వధర్మేషు పారగః।
త్రిస్రః కోట్యోఽర్ధకోటిశ్చ వర్షాణాం రాజ్య ఆస్థితః।। ।।3।।

తస్యేదృశం వ్రతం చాఽఽసీద్యదహం యౌవనచ్యుతః।
భవేయం ప్రియయావాఽపి పుత్రైర్వా ప్రియవస్తుభిః।। ।।4।।

వియుజ్యేయం తతో రాజ్యం త్యక్ష్యేఽహం నాత్ర సంశయః।
వివేకినాం కులీనానామిదమేవోచితం నృణామ్।। ॥5॥

తా॥ పుణ్యమైన, శుభకరమైన అచ్చటి ఈ కథను చెప్పెదను వినుము. క్షత్రియులకు ప్రభువైనట్టివాడు సూర్యవంశకరుడు, శ్రీమంతుడును నైన (2) ప్రాచీన బర్హి యను పేరుగల సర్వధర్మ పారంగతుడొకడుండెను. అతడు మూడున్నరకోట్ల సంవత్సరములు రాజ్యపాలన చేసెను (3). అతనికి ఒకానొక వ్రతనియమము కలదు. అది యేమనగా? నేను వార్ధక్యమును పొందినవాడను కాగా ప్రియమైన భార్యను, పుత్రులను, ప్రియమైన వస్తుసామగ్రిని, వీడి, అటు పిమ్మట రాజ్యమును వదిలిపెట్టెదను. ఇది నిఃసంశయము. అనునది వివేకవంతులైన కులీనులకు ఇదియే ఉచితమైన నిర్ణయము (4, 5).

మూ॥ స్థీయతే విజనే క్వాపి విరక్తౌర్విభవక్షయే।
తస్మిన్ప్రశాసతి మహీం న వియోగః ప్రియైః క్వచిత్।। ॥6॥

నాఽఽధివ్యాధీ న దుర్భిక్షం న బన్ధుకలహో నృణామ్।
తస్మిం చ్ఛాసతి రాజ్యం తు న చ కశ్చిద్వియుజ్యతే।। ॥7॥

తా॥ వైరాగ్యము వలన వైభవములు నశించగా ఏకాన్తమున ఎచ్చటో ఒకచోట నివసింతురు. ఆ ప్రాచీనబర్హి రాజ్యపాలన చేయుచుండగ ప్రజలకు రాజ్యమెందెచ్చటను ప్రజలకు ప్రియమైనవారితో ఎడబాటు లేకుండెను (6). ఆధి-వ్యాధులు, దుర్భిక్షము, బంధుకలహములు ప్రజలకు కలుగకుండెడిది. అతని రాజ్యపాలనమందు ఎవ్వరును వియోగ బాధలను అనుభవించకుండిరి (7).

మూ॥ తతః పుత్రార్థమకరోద్యజ్ఞం రాజా మహామతిః।
తతః ప్రసన్నో భగవాన్ వరం ప్రదాద్యథేప్సితమ్।। ॥8॥

గౌతమీతీరసంస్థాయ రాజ్ఞే దేవో మహేశ్వరః।
పుత్రం దేహీతి రాజా వై భవం ప్రాహ స భార్యయా।। ॥9॥

భవః ప్రాహ నృపం ప్రీత్యా పశ్య నేత్రం తృతీయకమ్।
తతః పశ్యతి రాజేన్ద్రే భవస్యాక్షి తు మానద! ॥10॥

చక్షుర్దీప్యాఽభవత్పుత్రో మహిమా నామ విశ్రుతః।
యేనాకారి స్తుతిః పుణ్యా మహిమ్న? [1]ఇతివిశ్రుతా।। ॥11॥

కిమలభ్యం భగవతి ప్రసన్నే త్రిపురాన్తకే।
యం నిత్యమనువర్తన్తే హరిబ్రహ్మాదయః సురాః।। ॥12॥

తా॥ అనంతరము రాజు పుత్రుల కొరకు యజ్ఞమును చేసెను. అప్పుడు భగవంతుడు ప్రసన్నుడై, గౌతమీ తీరమును చేరుకొని ఆ మహేశ్వరుడు రాజుగారికి ఇష్టమైన వరమును ఒసంగెను (8 & $^1/_2$). భార్యతో కూడి రాజు "నాకు పుత్రుని ఇమ్ము"ని భవుని వేడుకొనెను (9). భవుడు రాజును ప్రేమతో చూసి "నా తృతీయ నేత్రమును చూడు" మని రాజును గూర్చి చెప్పెను. అప్పుడు రాజేంద్రుడు భవుని తృతీయ నేత్రమును చూడగా నేత్రకాన్తితో పుత్రుడు కలిగెను. భవుని మహిమ అట్లు ప్రకటమయ్యెను. కావున ఓ మానదా! వాని పేరు "మహిమాయని

ప్రసిద్ధమయ్యెను. అతడు గావించిన స్తోత్రము (శివ) మహిమ్ను స్తోత్రముగా ప్రసిద్ధిబొందినది (11). నిత్యము హరి-బ్రహ్మ సురాదులు అనుసరించెడు భగవంతుడగు ఆ త్రిపురాన్తకుడు ప్రసన్నుడు కాగా ఆలభ్యమేమి కలదు? (12).

మూ॥ ప్రాప్తపుత్రశ్చ నృపతిస్తీర్థశ్రేష్ఠ్యమయాచత।
మమాపాప మహారోగ మహావ్యసినినాం నృణామ్॥ ॥13॥

1) ఘ. ఇవ

నానావిపద్గణార్తానాం సర్వాభిమతలబ్ధయే।
ప్రాదాజ్జ్యేష్ఠ్యం భవశ్చాపి భావతీర్థం తదుచ్యతే॥ ॥14॥

తా॥ పుత్రుని పొందిన రాజు ఆ తీర్థము తీర్థరాజమగునట్లు అనుగ్రహింపుమని భవుని యాచించెను. భవుడును మహాపాపులకు, మహారోగులకు, మహావ్యసనములచే పీడింపబడువారికి (13) నానావిపత్తులచే భాదింపబడు వారికి సర్వాభిమతములు పొందునట్లుగా ఆ తీర్థమునకు తీర్థశ్రేష్ఠత్వమును అనుగ్రహించెను. అందువలన అది భావతీర్థమని చెప్పబడుచున్నది (14).

మూ॥ తత్ర స్నానేన దానేన సర్వాన్ కామానవాప్నుయాత్।
భవప్రసాదాదభవత్సుతః ప్రాచీనబర్హిషః॥ ॥15॥

మహిమా గౌతమీ తీరే భావతీర్థం తదుచ్యతే।
తత్ర సప్తతితీర్థాని పుణ్యాన్యఖిలదాని చ॥ ॥16॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
భావతీర్థాది సప్తతి తీర్థవర్ణనం నామ త్రిపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే చతురశీతితమోఽధ్యాయః॥

తా॥ ఆ తీర్థమున స్నానము చేసినా, దానము చేసినా ఎల్లకోర్కెలు పొందుదురుగాక. ప్రాచీనబర్హికి భవుని ప్రసాదమున సుతుడు కల్గెను (15). గౌతమీ తీరమున మహిమా అనువాడు ప్రాచీన బర్హి పుత్రుడు శివ మహిమను స్తుతించెను. కావు ఆ తీర్థము భావతీర్థమని చెప్పబడుచున్నది. అందు డెబ్బది పుణ్యములైన తీర్థములున్నవి. భక్తులకు కోరిన కోర్కెలెల్ల తీర్చును. (16).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థవర్ణన సందర్భమున డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే తెలుగున అనువదింపబడిన
"భావతీర్థా దిసప్తతి తీర్థవర్ణనము" (భావతీర్థము మొదలైన డెబ్బది తీర్థముల వర్ణనము)
అను పేరుగల నూట ఏబది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది నాల్గవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ చతుఃపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే పఞ్చాశీతితమోఽధ్యాయః

85. సహస్రకుణ్డాఖ్య తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సహస్రకుణ్డమాఖ్యాతం తీర్థం వేదవిదో విదుః।
యస్య స్మరణ మాత్రేణ సఖీ సంపద్యతే నరః॥ ॥1॥

పురా దాశరథీ రామః సేతుం బద్ధ్వా మహార్ణవే।
లఙ్కాం దగ్ధ్వా రిపూన్హత్వా రావణాదీన్రణే శరైః॥ ॥2॥

వైదేహీం చ సమాసాద్య రామో వచనమబ్రవీత్।
పశ్యత్సులోకపాలేషు తస్యాఽఽచార్యే పురః స్థితే॥ ॥3॥

అగ్నౌ శుద్ధిగతాం సీతాం రామో లక్ష్మణసన్నిధౌ।
ఏహి వైదేహి శుద్ధాఽసి అఙ్కమారోడుమర్హసి॥ ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- వేదవిదులు సహస్రకుండ తీర్థమును ఎరుంగుదురు. దానిని స్మరించినంతనే నరుడు సుఖవంతుడగుచున్నాడు (1). పూర్వము దాశరథియైన రామచంద్రుడు మహా సముద్రమునకు సేతువును నిర్మించి లఙ్కను దహింపచేసి యుద్ధమున రావణాది శత్రువులను శరములచే వధించి (2) విదేహరాజ పుత్రికయైన జానికిని పొంది లోకపాలురు చూచుచుండగా తమ ఆచార్యుడు ఎదుట నుండగా రాముడిట్లు పలికెను (3). రాముడు అగ్నిశుద్ధియైన సీతతో లక్ష్మణుని సన్నిధిలో "ఓ వైదేహీ! రమ్ము. శుద్ధి బొందితివి. నా అంకమును ఆరోహించ తగుదువు" (4) అని.

మూ॥ నేత్యువాచ తదా శ్రీమానఙ్గదో హనుమాంస్తథా।
అయోధ్యాయాం తు వైదేహి సార్ధం యామః సుహృజ్జనైః॥ ॥5॥

తత్ర శుద్ధిమవాప్యాథ పునర్భ్రాతృషు మాతృషు।
లౌకికేష్వపి పశ్యత్సు తతః శుద్ధా నృపాత్మజా॥ ॥6॥

అయోధ్యాయాం సుపుణ్యేఽహ్ని అఙ్కమారోధుమర్హసి।
అస్యాశ్చరిత్రవిషయే సందేహః కస్య జాయతే॥ ॥7॥

తా॥ అప్పుడు శ్రీమన్తుడైన అంగదుడు అట్లే హనుమంతుడు అట్లు కాదనెను. ఓ వైదేహీ! సుహృజ్జనముతో గూడి అయెధ్యకు వెడలుదము (15). అక్కడ సోదరులు, మాతృజననము, లోకుల అందరు చూచుచుండగ నృపాత్మజ మరల శుద్ధిని పొంది, శుద్ధురాలైన రాజపుత్రి అయోధ్యలో మంచి రోజున రాముని అంకమును అధిరోహించతగును. ఈమె యొక్క చరిత్ర విషయమున ఎవరికి సందేహము కలుగును? (6, 7)

మూ॥ లోకాపవాదస్తదపి నిరస్యః స్వజనేషు హి।
తయోర్వాక్యమనాదృత్య లక్ష్మణః సవిభీషణః॥ ॥8॥

రామశ్చ జాంబవాంశ్చైవ తామాహ్వయన్ నృపాత్మజామ్।
స్వస్తీత్యుక్తా దేవతాభీ రాజ్ఞోఽఙ్కం చాఽఽరురుహ సా॥ ॥9॥

తా॥ ఐనప్పటికిని స్వజనమందును లోకాపవాదును తొలగించుకొనవలెనుగదా అని పలికిరి. అప్పుడు లక్ష్మణుడు, విభీషణుడు, రాముడు జాంబవంతుడు, అంగద-హనుమంతుల మాటల నాదరించక సీతను పిలిచిరి. దేవతలు 'స్వస్తి' (శుభము) యని పలికిరి. ఆ వైదేహి రాముని అంకము నధిరోహించెను (8, 9).

మూ॥ ముదితాస్తే యయుః శీఘ్రం పుష్పకేణ విరాజితా।
అయోధ్యానగరీం ప్రాప్య తథా రాజ్యం స్వకం తు యత్॥ ॥10॥

ముదితాస్తేఽభవన్‌సర్వే సదా రామానువర్తినః।
తతః కతిపయాహేషు అనార్యేభ్యో విరూపికామ్॥ ॥11॥

వాచం శ్రుత్వా స తత్యాజ గుర్వినీం తామయోనిజామ్।
మిథ్యాపవాదమపి హి న సహన్తే కులోన్నతాః॥ ॥12॥

తా॥ అప్పుడు వారందరు సంతోషించినవారై శోభిల్లెడు పుష్పకవిమానమున అయోధ్యానగరమును పొందిరి. రాముడు అట్లే తన రాజ్యమును కూడ పొందెను (10). ఎల్లప్పుడును రామానువర్తులైన వారందరును ముదితులైరి. అనంతరం కొద్ది రోజులు గడవగా అనార్యుల నుండి రాముడు వికృతమైన వాక్కును విని గర్భిణియైన అయోనిజను త్యజించెను. కులోన్నతులు మిథ్యాపవాదమును కూడా సహించరు కదా (11, 12).

మూ॥ వాల్మీకేర్మునిముఖ్యస్య ఆశ్రమస్య సమీపతః।
తత్యాజ లక్ష్మణః సీతామదుష్టాం రుదతీం రుదన్॥ ॥13॥

నోల్లంఘ్యాఽఽజ్ఞా గురూణామిత్యసౌ తదకరోద్భియా।
తతః కతిపయాహేషు వ్యతితేషు నృపాత్మజః॥ ॥14॥

రామః సౌమిత్రిణా సార్ధం హయమేధాయ దీక్షితః।
తత్రైవాఽఽ జగ్మతురుభౌ రామపుత్రౌ యశస్వినౌ॥ ॥15॥

తా॥ మునిశ్రేష్ఠుడైన వాల్మీకి యొక్క ఆశ్రమ సమీపమున లక్ష్మణుడు ఏడ్చుచు ఏమీ తప్పుచేయని, ఏడ్చుచున్న సీతను వదిలివేసెను (13). ఆ లక్ష్మణుడు పెద్దల ఆజ్ఞమీరరాదని తలచి భయముతో రామాజ్ఞను పాలించెను. అనంతరము కొన్ని రోజులు గడువగా రాజపుత్రుడైన రాముడు లక్ష్మణునితోడ అశ్వమేధయాగము చేయుటకు సంకల్పించెను. యశోవంతులైన రామపుత్రులిరువురు అచ్చటకే వచ్చిరి (14, 15).

మూ॥ లవః కుశశ్చ విఖ్యాతౌ నారదావివ గాయకా।
రామాయణం సమగ్రం తద్గన్ధర్వావివ సుస్వరౌ॥ ॥16॥

రామాయ చరితం సర్వం గాయమానౌ సమీయతుః।
యజ్ఞవాటం రాజసుతౌ హేతుభిర్లక్షితౌ తదా।। ।।17।।

రామపుత్రావుభౌ శూరౌ వైదేహ్యాస్తనయావితి।
తవానీయ తతః పుత్రవభిచ్య యథాక్రమమ్।। ।।18।।

అజ్ఞారూఢౌ తతః కృత్వా సస్వజే తౌ పునః పునః।
సంసారదుఃఖకిన్నానామగతీనాం శరీరిణామ్।। ।।19।।

తా।। లవుడు-కుశుడు అను నీ ఇరువురు తుంబురు నారదులవలె గాయకులుగా ఖ్యాతి గాంచిరి. సమగ్ర రామాయణమును గన్ధర్వులవలె మంచి కంఠస్వరము కలవారై రామచరితమును సంపూర్ణముగ గానము చేయుచున్నవారై యజ్ఞవాటికను చేరకోరిరి. అప్పుడు శూరులైన వారిరువురు రాజపుత్రులని, రాముని తనయులని వైదేహీ కుమారులని కొన్ని సామ్యములచేత లక్షణములచేత గుర్తించబడిరి. రాముడు వారిరువుని తెచ్చి అనంతరము యథాక్రమముగా అభిషేకించి (16-18) అప్పుడు ఒడిలో కూర్చుండజేసి వారిని మరల మరల హృదయమునకు హత్తుకొనెను. సంసార దుఃఖపీడితులైన, వేరే గతిలేని మానవులకు (19) (పుత్రాలింగనమే గొప్ప విశ్రాన్తికారణము).

మూ।। పుత్రాలిఙ్గనమేవాత్ర పరం విశ్రాన్తికారణమ్।
ముహురాలిఙ్గ్య తౌ పుత్రౌ ముహుః స్వజతి చుమ్బతి।। ।।20।।

తా।। ఈ లోకమున పుత్రాలింగనమే మిక్కిలి విశ్రాన్తికారణము. రాముడు ఆ పుత్రులను మాటిమాటికి ఆలింగనము చేసుకొని మరల మరల హత్తుకొనును, చుంబించును (20).

మూ।। కిమప్యన్తర్ధ్యాయతి చ నిఃశ్వసత్యపి వై ముహుః।
ఏతస్మిన్నంతరే ప్రాప్తా రాక్షసా లఙ్కవాసినః।। ।।21।।

సుగ్రీవో హనుమాంశ్చైవ అఙ్గదో జాంబవాంస్తథా।
అన్యేచ వానరాం స్సర్వే విభీషణపురః సరాః।। ।।22।।

తే చాఽఽగత్య నృపం ప్రాప్తాః సింహాసనముపస్థితమ్।
సీతామదృష్ట్వా హనుమాన్అఙ్గదః కనకాఙ్గదః[1]।। ।।23।।

తా।। మరియు ఆ రాముడు మనస్సులో ఏదో ధ్యానించును, మాటిమాటికి నిట్టూర్పులు తీయును. ఇంతలో అక్కడకు లఙ్కావాసులైన రాక్షసులు వచ్చిరి (21). మరియు సుగ్రీవుడు, హనుమంతుడు, అంగదుడు, జాంబవంతుడును ఇంకను ఇతర వానరులెందరో విభీషణ పురస్సరులై ఏతెంచిరి (22). వారు వచ్చి సింహాసనమున నున్న రామచంద్రుని చూచి సీత కనబడకపోవుటచే హనుమంతుడు బంగారు అంగదములు కల అంగదుడు (23),

మూ।। క్వ గతాఽయోనిజా మాతా ఏకో రామోఽత్ర దృశ్యతే।
రామేణ సా పరిత్యక్తా ఇత్యూచుర్వారపాలకాః।। ।।24।।

పశ్యత్సు లోకపాలేశు ఆర్యే తత్ర ప్రవాదిని।
అగ్నౌ శుద్ధి గతాం(తా) సీతాం(తా) కిన్తు రాజా నిరఙ్కుశః।। ।।25।।

ఉత్పన్నైర్లౌకిర్వాక్యై రామ స్త్యజతి తాం ప్రియామ్।
మరిష్యావ ఇతి హ్యుక్త్వా గౌతమీం పునరీయతుః॥ ॥26॥

తా॥ "అయోనిజయైన తల్లి ఎచ్చటికి పోయినది రాముడొక్కడే అగుపడుచున్నాడు" అని అడిగిరి. అప్పుడు ద్వారపాలకులు "ఆమె రామునిచే వదలిపెట్టబడినదని చెప్పిరి (24). లోకాపవాద భీతిచే లోకపాలురు చూచుచుండగ అగ్ని శుద్ధి పొందినది. అట్టి సీతను రాముడు త్యజించెను. ఐనను రాజు నిరంకుశుడు గదా! (25)" పుట్టిన లోకాపనింద వాక్యములతో రాముడు తనకు ప్రియమైన భార్యయగు సీతను వీడెనుగదా! ఇక మరణింతము" అని చెప్పి వారిరువురును గౌతమికి వెడలనుంకించిరి (26).

మూ॥ రామస్తౌ పృష్టతోఽభ్యేత్య(?) అయోధ్యావాసిభిః సహ।
ఆగత్య గౌతమీం తత్రాకుర్వంస్తే పరమం తపః॥ ॥27॥

1) త అత్ర కించిత్త్రుటితమ్

స్మారం స్మారం నిశ్వసన్తస్తాం సీతాం లోకమాతరమ్।
సంసారస్థా విరహితా గౌతమీసేవనోత్సుకాః॥ ॥28॥

లోకత్రయపతిః సాక్షాద్రామోనుజసమన్వితః।
ప్రాతః స్నాత్వా చ గౌతమ్యాం శివారాధన తత్పరః॥ ॥29॥

తా॥ అట్లు వెళ్లిన అంగద హనుమంతుల యొక్క వెనుక అయోధ్యావాసులతోడ రాముడు వెంబడించి గౌతమీనదీ తటమునకు వచ్చెను. వారు అచ్చట ఆ లోకమాతయైన సీతమ్మను స్మరిస్తూ దీర్ఘమైన నిట్టూర్పులు తీయుచు గొప్ప తపస్సు చేసిరి (27 & $^{1}/_{2}$). సంసారమందు కోరిక వీడినవారు, గౌతమిని సేవించకోరినవారును అగు వారందరు రామునితో తపస్సు చేయబూనిరి (28). సాక్షాత్తు లోకత్రయాధిపుడైన రాముడు జనులతో కూడినవాడై ప్రాతఃకాలమున గౌతమిలో స్నానము చేసి శివారాధన తత్పరుడయ్యెను (29).

మూ॥ పరితాపం జహౌ సర్వం సహస్ర పరివారితః।
యత్ర చాఽఽసీత్స[1]వృత్తాన్తః సహస్రకుణ్డముచ్యతే॥ ॥30॥

దశాపరాణి తీర్థాని తత్ర సర్వార్థదాని చ।
తత్ర స్నానం చ దానం చ సహస్రఫలదాయకమ్॥ ॥31॥

యత్ర శ్రీ గౌతమీ తీరే వసిష్ఠాదిమునీశ్వరైః।
సర్వాపత్తారకం హోమమకారయదఘాన్తకమ్॥ ॥32॥

సహస్రసంఖ్యాయుక్తేషు కుణ్డేషు వసుధారయా।
సర్వానపేక్షితాన్కామాన్ అవాపాసౌ మహోతపాః॥ ॥33॥

తా॥ ఇట్లు సహస్రజన పరివారితుడై రాముడు దీర్ఘ తపమాచరించి సమస్త పరితాపమును వీడెను. ఈ వృత్తాంతము జరిగిన స్థలము సహస్ర కుండమని చెప్పబడుచున్నది (30). అచ్చట, స్నానము, దానము సహ ఫలప్రదమై యొప్పుచున్నది. అచ్చట ఇంకను పది తీర్థములున్నవి అవి సర్వార్థములనిచ్చును (31). మహాతపస్సు గావించిన ఆ రాముడు శ్రీ గౌతమీ తీరమున వసిష్ఠాది మునీశ్వరులతో కూడినవాడై అఘాన్తకమై సర్వాపత్తారకమును

హోమమును వేయికుండములలో వసుధారతో హోమమును చేసెను. మరియు ఇష్టమైన కోరికలన్నింటిని పొందెను **(32, 33).**

మూ॥ గౌతమ్యాం సరిదమ్బాయాః ప్రసాదాద్రాక్షసాంతకః।
సహస్రకుణ్డాభిధం తదభూత్తీర్థం మహాఫలమ్॥ ॥34॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
సహస్రకుణ్డాది దశతీర్థవర్ణనం నామ చతుష్పఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే పఞ్చాశీతితమోఽధ్యాయః॥

తా॥ నదీమ తల్లియైన గౌతమి యొక్క అనుగ్రహమున రాక్షసాంతకుడైన రాముడు సహస్రకుండములలో హోమము చేసి ఇష్టకామ్యములను పొందినందున మహాఫలదాయకమైన ఆ తీర్థము సహస్రకుణ్డమని చెప్పబడినది **(34).**

1) ఘ.జ తస్యవ్రతః స.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థవర్ణన సందర్భమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన
తెలుగు అనువాదమున "సహస్రకుండాది దశతీర్థ వర్ణనమ్"
(సహస్ర కుండము మొదలైన పది తీర్థముల వర్ణనము) అను నూట ఏబది నాల్గవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది యైదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే షడశీతితమోఽధ్యాయః

86. కపిలా తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కపిలాతీర్థమాఖ్యాతం తదేవాఽఽఙ్గిరసం స్మృతమ్।
తదేవాఽఽదిత్యమాఖ్యాతం సైంహికేయం తదుచ్యతే॥ ॥1॥

గౌతమ్యా దక్షిణే తీరే ఆదిత్యాన్మునిసత్తమ।
అయాజయన్నఙ్గిరసో దక్షిణాం తే భువం దదుః॥ ॥2॥

అఙ్గిరోభ్యస్తదాఽఽదిత్యా స్తపసేఽఙ్గిరసోయయుః।
సా భూమిః సైంహికీ భూత్వా జనాన్ సర్వానభక్షయత్॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- కపిలా తీర్థమను నొక తీర్థము కలదు. అదియే అంగీరసం తీర్థమనియు, ఆదిత్య తీర్థమనియు, సైంహికేయ తీర్థమనియు చెప్పబడుచున్నది (1). గౌతమీ నది దక్షిణపు టొడ్డున ఓ మునిశ్రేష్ఠా! అంగిరసుడు ఆదిత్యుల యజ్ఞము చేయించిరి. అంగిరసులకు ఆదిత్యునికి భూమిని దక్షిణానిచ్చిరి (2). అనంతరము అంగిరసులు తపస్సు చేయుటకై వెళ్లిరి. ఆ భూమి సైంహికి (సింహపు పిల్ల)యై జనులనందరిని భక్షించజొచ్చెను(3).

మూ॥ తత్రసుస్తే జనాః సర్వే అఙ్గిరేభ్యో న్యవేదయన్।
విభీతా జ్ఞానతో జ్ఞాత్వా భువం తాం సైంహికీమితి॥ ॥4॥

ఆదిత్యాననుగత్వాఽథ వాచమఙ్గిరసోఽబ్రువన్।
భువం గహ్ణన్తు యా దత్తా నేత్యాదిత్యాస్తదాబ్రువన్॥ ॥5॥

తా॥ ఆ జనులందరు భయపడిరి. అంగిరసుల వద్దకు వెళ్లి వారికి చెప్పిరి. వారు భయపడినవారై తెలివితో ఆ భూమి సైంహికియని తెలుసుకొని (4) ఆదిత్యుల వద్దకు వెళ్లి అంగిరసులు ఇట్లు చెప్పిరి. "మీరు మాకిచ్చిన భూమి ఏదైతో కలదో, దానిని మీరే తీసుకోండి" అని. అప్పుడాదిత్యులు అందుకంగీకరించకుండిరి (5).

మూ॥ నివృత్తాం దక్షిణాం నైవ ప్రతిగృహ్ణన్తి సూరయః।
స్వదత్తాం పరదత్తాం వా యో హరేత వసుంధరామ్॥ ॥6॥

షష్టివర్షసహస్రాణి విష్టాయాం జాయతే కృమిః।
భూమేః స్వపరదత్తాయా హరణాన్నాధికం క్వచిత్॥ ॥7॥

పాపమస్తి మహారౌద్రం న స్వీకుర్మః పునస్తు తామ్।
ఏవం యదా స్వదత్తాయా హరణే కిం తదా భవేత్॥ ॥8॥

తా॥ పండితులు ఇవ్వబడిన దక్షిణను తిరిగి ప్రతిగ్రహించరు. తను ఇచ్చినదిగాని, పరదత్తమైన భూమిని ఎవరు హరింతురో (6) వారు అరువది వేల సంవత్సరములు అశుద్ధమున కీటకమై జన్మింతురట. తాను గాని పరులు గాని ఇచ్చిన భూమిని హరించుటకంటే అధికమైన (7) మహారౌద్రమగు పాపమేదియు లేదు. కాన ఆ భూమిని మరల తీసుకొనుము. ఇట్లు స్వదత్తమైన భూమిని హరించిన అప్పుడేమి యగును అనిన? (8)

మూ॥ తథాఽపి క్రయరూపేణ గృహ్ణీమో దక్షిణాం భువమ్।
తథేత్యుక్తే తు తే దేవాః కపిలాం శుభలక్షణామ్॥ ॥9॥

గఙ్గాయాః దక్షిణే పారే భువః స్థానే తు తాం దదుః।
భుక్తిముక్తిప్రదః సాక్షాద్విష్ణుస్తిష్ఠతి మూర్తిమాన్॥ ॥10॥

కపిలాసఙ్గమం తచ్చ సర్వాఘౌఘవినాశనమ్।
తత్రాభవద్దానతోయాదాపగా కపిలాభిదా॥ ॥11॥

తా॥ "ఐనను మీకు యజ్ఞ దక్షిణగా ఇచ్చిన భూమిని క్రయ రూపమున (కొనుట ద్వారా) తీసుకొందుము" అని ఆదిత్యులు తెల్పగా అంగిరసులు 'అట్లే'ననిరి. ఆ ఆదిత్యులు శుభ లక్షణ లక్షితమైన కపిలగోవును గఙ్గానదికి దక్షిణపుటొడ్డున నున్న భూమికి బదులుగా ఆ అంగిరసులకిచ్చిరి. ఆ కపి గోవునందు భుక్తి ముక్తిప్రదుడైన సాక్షాన్నారాయణుడు మూర్తిమంతుడై నివసించును (10). అట్లు కపిలగోవు భూమికి బదులుగా నీయబడిన స్థానమును కపిలా

సజ్ఞమమందురు. అది సకల పాపసంఘముల నాశకమైనది. అచ్చట దానము చేయునప్పుడు విడువబడిన జలముతో కపిలానది యైనది (11).

మూ॥ సస్యవత్యా అపి భువో దానాద్గోదాన ముత్తమమ్।
లోకరక్షాం చకారాసౌ కృత్వా వినిమయం మునిః॥ ॥12॥

యత్రతీర్థం చ తద్ప్రోక్తం గోతీర్థం తదుదాహృతమ్।
పుణ్యదం తత్ర తీర్థానాం శతముక్తం మనీషిభిః॥ ॥13॥

తా॥ పంటతో కూడిన భూదానమునకన్న గోదానము మిన్నయందురు. ఈ విధముగా వస్తు వినిమయము గావించి మునిలోక రక్షణ గావించెను (12). ఎచ్చట తీర్థమున ఈ సన్నివేశము కలిగినదో దానిని గో తీర్థమందురు. అచ్చట ఆ తీర్థము ఇతర తీర్థములకంటె శతగుణవంతమైనది, పుణ్యప్రదమైనది (13).

మూ॥ తత్ర స్నానేన దానేన భూమిదానఫలం లభేత్।
సంగతా గజ్గయా తచ్చ కపిలాసజ్గమం విదుః॥ ॥14॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కపిలా సజ్గమాది శతతీర్థవర్ణనం నామ పఞ్చపచ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే శడశీతితమోఽధ్యాయః॥

తా॥ ఆ తీర్థమున స్నానము చేయుటచేత, దానము చేయుటచేత భూదాన ఫలము కలుగును. ఆ కపిలానది గజ్గానదితో కూడిన స్థలము కపిలా సజ్గమమందురు.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థవర్ణన సందర్భమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన
తెలుగు అనువాదమున "కపిలాసజ్గమాది శతతీర్థవర్ణనమ్"
(కపిలాసంగమం మొదలైన వంద తీర్థముల వర్ణనము) అను నూట ఏబది యైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది ఆరవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షట్‌పఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే సప్తాశీతితమోఽధ్యాయః

87. శజ్ఖహ్రద తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ శంఖహ్రదం నామ తీర్థం యత్ర శంఖగదాధరః।

తత్రస్నాత్వా చ తం దృష్ట్వా ముచ్యతే భవబన్ధనాత్। ॥1॥

తత్రేదం వృత్తమాఖ్యాస్యే భుక్తిముక్తిప్రదాయకమ్।
పురా కృతయుగస్యాఽఽదౌ బ్రహ్మణః సామగాయినః। ॥2॥

బ్రహ్మాణ్డాగారసంభూతా రాక్షసా బహురూపిణః।
బ్రహ్మాణం ఖాదితుం ప్రాప్తా బలోన్మత్తా ధృతాయుధాః। ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- శంఖచక్ర గదాధరుడు వెలసియున్న తీర్థము శంఖహ్రద తీర్థమని ప్రసిద్ధమైనది. ఆ తీర్థమున స్నానము చేసి ఆ శంఖ గదాధరుని దర్శించిన భవబంధనము నుండి ముక్తి లభించును (1). అచ్చట జరిగిన భుక్తి-ముక్తి ప్రదాయకమైన వృత్తాన్తమును చెప్పెదను. పూర్వము కృతాయుగ ప్రారంభ కాలమున బ్రహ్మ సామగానము చేయుచుండగ (2) బ్రహ్మాండమను గృహమున పుట్టిన బహురూపులైన రాక్షసులు బలోన్మత్తులై ఆయుధధారులై బ్రహ్మను తినుటకై వచ్చిరి (3).

మూ॥ తదాఽహమబ్రవం విష్ణుం రక్షణాయ జగద్గురుమ్।
స విష్ణుస్తాని రక్షాంసి హన్తుం చక్రేణ చోద్యతః। ॥4॥

ఛిత్వా చక్రేణ రక్షాంసి శఙ్ఖమాపూరయత్తదా[1]।
నిష్కణ్టకం తలం[2] కృత్వా స్వర్గం నిర్వైరమేవ చ। ॥5॥

1) ఘ.ధా. రాజ్యం నిష్కంటకం కృ. 2) చ. తటం

తతో హర్షప్రకర్షేణ శంఖమాపూరయద్ధరిః।
తతో రక్షాంసి సర్వాణి హ్యనీనశురశేషతః। ॥6॥

తా॥ అప్పుడు నేను (బ్రహ్మ) జగద్గురువైన విష్ణువుతో రక్షణ చేయమని చెప్పితిని. ఆ విష్ణువు కూడా ఆ రాక్షసులను చక్రముతో చంపుటకు ఉద్యమించెను (4). చక్రముచే రాక్షసులను ఛేదించి అప్పుడాయన శంఖమును పూరించెను. భూతలమును నిష్కంటము చేసి స్వర్గమును శత్రుశేషము లేకుండ చేసి (5) ఆనందాతిరేకముతో హరి శంఖమును పూరించెను. అప్పుడు రాక్షసులు అందరు నిఃశేషముగా నశించిరి (6).

మూ॥ యత్రైతద్వృత్తమఖిలం విష్ణుశఙ్ఖప్రభావతః।
శంఖతీర్థం తు తత్ప్రోక్తం సర్వక్షేమకరం నృణామ్। ॥7॥

సర్వాభీష్టప్రదం పుణ్యం స్మరణాన్మఙ్గలప్రదమ్।
ఆయురారోగ్యజననం లక్ష్మీపుత్రప్రవర్ధనమ్। ॥8॥

స్మరణాత్పఠనాద్వాఽపి సర్వకామానవాప్నుయాత్।
తీర్థానామయుతం తత్ర సర్వపాపనుదం మునే। ॥9॥

తా॥ విష్ణువు యొక్క శంఖప్రభావమున ఎచ్చటనైతే ఈ వృత్తాన్తమంతా జరిగినదో అది సర్వక్షేమకరమైన శంఖతీర్థమని

చెప్పబడినది (7). అది సర్వాభీష్టప్రదము, పుణ్యకరము, స్మరించిన మఙ్గలప్రదమును అగుచున్నది. మరియు ఆయురారోగ్య సంధాయకము, లక్ష్మిని, పుత్రులను కల్గించునది యగుచున్నది (8). ఓ మునీ! నారదా! దీనిని స్మరించి గాని, దీని గూర్చి చదివిన గాని మానవుడు కోరికలెల్ల తీరినవాడగును. అందు పదివేల తీర్థములు సర్వపాపములను పోగొట్టునవి కలవు (9).

మూ॥ తీర్థాన్యయుతసంఖ్యాని సర్వపాపహరాణి చ।
యేషాం ప్రభావం జానాతి వక్తుం దేవో మహేశ్వరః॥ ॥10॥

పాపక్షయప్రతినిధిర్నైతేభ్యోఽస్యపరః క్వచిత్॥ ॥11॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రహ్మే తీర్థమాహాత్మ్యే
శఙ్ఖతీర్థాద్యయుత తీర్థవర్ణనం నామ షట్పంచాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే సప్తాశీతితమోఽధ్యాయః॥

తా॥ పదివేల సంఖ్య గల తీర్థములన్నియు సర్వపాపహరములే. వీని ప్రభావమును చెప్పుటకై దేవుడైన మహేశ్వరుడొక్కడే తగినవాడు. అది అతనికే సాధ్యము. పాపక్షయము గావించు ప్రతినిధి వీనికంటె భిన్నమైన వేరొక తీర్థమేదియు లేదు (10, 11)

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన
తెలుగు అనువాదమున "శంఖతీర్థాద్యయుత తీర్థవర్ణనమ్"
(శంఖ తీర్థము మొదలైన పదివేల తీర్థముల వర్ణనము) అను నూట యేబది యారవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది యేడవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే అష్టాశీతితమోఽధ్యాయః

88. కిష్కిన్ధా తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ కిష్కిన్ధాతీర్థమాఖ్యాతం సర్వకామప్రదం నృణామ్।
సర్వపాపప్రశమనం యత్ర సన్నిహితో భవః॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- మానవుల సర్వకామముల తీర్చునట్టిది కిష్కిన్ధా తీర్థమని చెప్పబడినది. ఎల్లవేళల శివసాన్నిధ్యము గల ఆ తీర్థము సర్వపాపములను ప్రశమింపచేయును (1).

మూ॥ తస్య స్వరూపం వక్ష్యామి యత్నేన శృణు నారద।
పురా దాశరథీ రామో రావణం లోకరావణమ్॥ ॥2॥

కిష్కింధావాసిభిః సార్ధం జఘాన రణమూర్ధని।
సపుత్రం సబలం హత్వా సీతామాదాయ శత్రుహా॥ ॥3॥

భ్రాత్రా సౌమిత్రిణా సార్ధం వానరైశ్చ మహాబలైః।
విభీషణేన బలినా దేవైః ప్రత్యాగతో నృపః॥ ॥4॥

కృతస్వస్త్యయనః శ్రీమాన్‌పుష్పకేణ విరాజితః।
యదాసీద్ధనరాజస్య కామగేనాఽఽశుగామినా॥ ॥5॥

తా॥ దాని స్వరూపమును చెప్పెదను. ఓ నారదా! శ్రద్ధగా ఆలకించుము. పూర్వము దశరథ పుత్రుడైన రాముడు లోకవినాశకుడైన రావణుని ససైన్యముగా సపుత్రపరివారముగనున్న వానిని కిష్కింధావాసులతో గూడి వెళ్లినవాడై యుద్ధరంగమున సంహరించెను. అట్లు చంపి, శత్రుహంతకుడైన రాముడు సీతను తీసుకొని, సోదరుడైన సౌమిత్రితోపాటు మహాబలులైన వానరులతోడ, బలవంతుడైన విభీషణునితో సహా దేవతలతో గూడి రాజైన రాముడు అయోధ్యా నగరమును గూర్చి ప్రయాణమయ్యెను (3, 4). శ్రీమంతుడైన రామచంద్రుడు మంగళాచరణము గావించినవాడై శ్రీఘ్రముగామియు, కామగమనమును గల పుష్పకవిమానముతో ప్రకాశితుడై కుబేరునివలె నుండెను(5).

అయోధ్యామగమన్‌సర్వే గచ్ఛన్‌గఙ్గామపశ్యత।
రామో విరామః శత్రూణాం శరణ్యః శరణార్థినామ్॥ ॥6॥

గౌతమీం తు జగత్పుణ్యాం సర్వకామ ప్రదాయినీమ్।
మనోనయనసంతాపనివారణపరాయణామ్॥ ॥7॥

తాం దృష్ట్వా నృపతిః శ్రీమాన్‌గఙ్గాతీరమథాఽవిశత్।
తాం దృష్ట్వా ప్రాహ నృపతిర్హర్షగద్గదయా గిరా।
హరీన్‌సర్వానథాఽఽమన్త్ర్య హనుమత్ప్రముఖాన్‌మునే॥ ॥8॥

తా॥ ఇట్లు అందరును అయోధ్యకు బయలుదేరిరి. వెళ్లుచు శత్రువులకు విరామభూతుడు, శరణార్థులకు శరణ్యుడైన రామచంద్రుడు గఙ్గానదిని చూచెను (6). పూజ్యుడైన రామచంద్రమహారాజు జగత్పుణ్యకరమైన, సర్వకామప్రదాయిని యగు మనోనయన సంతాప నివారణ పరాయణయగు ఆ గౌతమిని చూచి ఆ గఙ్గాతీరమును చేరెను. అచ్చట ఆ గౌతమిని చూచిన రాజు హర్షముచే గద్గద స్వరము కలవాడై హనుమంతుడు మొదలైన వానరములన్నింటిని పిలిచి ఇట్లనెను (7, 8).

రామ ఉవాచ :-

మూ॥ అస్యాః ప్రభావాద్ధరయో యాఽసౌ మమ పితా ప్రభుః।
సర్వపాపవినిర్ముక్తస్తతో యతత్రివిష్టపమ్॥ ॥9॥

ఇయం జనిత్రి సకలస్య జన్తోర్ముక్తిప్రదా ముక్తిమతాపి దద్యాత్।
పాపాని హన్యాదపి దారుణాని, కాఽన్యాఽనయాఽస్త్రత్ర నదీ సమానా॥ ॥10॥

తా॥ రాముడిట్లు చెప్పెను. ఓ వానరములారా! ఈ గౌతమీ ప్రభావము వలన ప్రభువైన ఈ మా తండ్రి సర్వపాపముల నుండి వినిర్ముక్తుడై అటుపై స్వర్గమును చేరుకొనెను (9). ఈ నది సకల ప్రాణులకు తల్లియగుచున్నది, మరియు భుక్తిని ముక్తిని ఇచ్చుచున్నది. మరియు దారుణమైన పాపములను నశింపచేయుచున్నది. ఈ ప్రపంచమున గౌతమికి సరియైనది లేదు (10).

మూ॥ హతాని శశ్వద్దురితాని చైవ, అస్యాః ప్రభావాదరయః సఖాయః।
విభీషణో మైత్రముపైతి నిత్యం, సీతా చ లబ్ధా హనుమాంశ్చ బన్ధుః॥ ॥11॥

లఙ్కా చ భగ్నా సగనం హి రక్షో, హతం హి యస్యాః పరిసేవనేన,
యాం గౌతమో దేవవరం ప్రపూజ్య, శివం శరణ్యం సజటామవాప॥ ॥12॥

తా॥ ఈ నదీ ప్రభావము వలన పాపములు మరల మరల హతములైనవి శత్రువులు మిత్రులైరి. సీత తిరిగి లభించినది. హనుమంతుడు బంధువయ్యెను. విభీషణుడు నిత్యము మైత్రిని పొందెను (11). ఈ గంగను సేవించుటచేత లంకానగరము భగ్నము చేయబడినది. రాక్షసుడైన రావణుడు తన పరివారముతో సహా హతుడయ్యెను. అట్టి ఈ గంగను గౌతముడు దేవవరుడైన శరణ్యుడగు శివుని పూజించి శివుని జటతోడ పొందెను (12).

మూ॥ సేయం జనిత్రీ సకలేప్సితానామమఙ్గలానామపిసన్నిహన్త్రీ।
జగత్పవిత్రీకరణైక దక్షా, దృష్టాఽద్య సాక్షాత్సురితాం సవిత్రీ॥ ॥13॥

కామేన వాచా మనసా సదైనాం, వ్రజామి గఙ్గాం శరణం శరణ్యామ్॥ ॥14॥

తా॥ అట్టి ఈ గంగ సకలములైన కోరికలను దీర్చునది. అమఙ్గలములను నశింపచేయునది. జగత్తును పవిత్రము చేయుటలో నిరుపమాన దక్షత గల నదులను పుట్టించునట్టి ఈ గంగ నేడు సాక్షాత్తుగా చూడబడినది (13). శరణ్యమైన అట్టి ఈ నదిని కాయముతోడ, వాక్కుతోడ మనస్సుతోడ ఎల్లప్పుడును శరణు పొందుచున్నాను(14).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతత్సమాకర్ణ్య వచో నృపస్య, తత్రాఽఽప్లవన్తరయః సర్వ ఏవ।
పూజాం చక్రు ర్విధివత్తే పృథక్చ, పుష్పైరనేకై[1]ః సర్వలోకోపహారైః॥ ॥15॥

1) చ. ....కైః శక్రలో....

సంపూజ్య శర్వం నృపతిర్యథావత్పుత్వా వాక్యైః సర్వభావోపయుక్తైః।
తే వానరా ముదితాః స్సర్వ ఏవ, నృత్యం చ గీతం చ తథైవ చక్రుః॥ ॥16॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- రాజైన రాముని యొక్క ఈ మాటలను శ్రద్ధగా విని ఆ వానరములన్నియు ఆ నదిలో మునిగినవి. మరల అవి అన్నియు వేరుగా ఆ నదికి పూజలు చేసినవి. సర్వలోకముల ఉపహారములో యనదగిన అనేక పుష్పములచే ప్రభువైన రాముడు శర్వుని పూజించి సమస్త భావసంపన్నములైన వాక్యములచే స్తుతించెను. ఆ వానరములన్నియు సంతోషించినవై పాటలు పాడుచు అట్లే నృత్యము చేసినవి (15, 16).

మూ॥ సుఖోషితస్తాం రజనీం మహాత్మా, ప్రియానుయుక్తః సంవృతః ప్రేమవద్భిః।
దుఃఖం జహౌ సర్వమమిత్ర సంభవం, కిన్నాఽఽప్యతే గౌతమీ సేవనేన॥॥17॥

సవిస్మయః పశ్యతి భృత్యవర్గం, గోదావరీం స్తౌతి చ సంప్రహృష్టః।
సంమానయన్భృత్యగణం సమగ్రమవాప రామః కమపి ప్రమోదమ్।

పునః ప్రభాతే విమలే తు సూర్యే, విభీషణో దాశరథిం బభాషే। ॥18॥

తా॥ మహాత్ముడైన రాముడు ప్రియమైన సీతతో కూడినవాడై ప్రేమగల వానరులతోను సంవేష్టితుడగుచు సుఖముగా ఆ రాత్రిని గడిపెను. శత్రువుల వలన కలిగిన సమస్త దుఃఖమును వీడెను. గౌతమిని సేవించుటచేత పొందరానిదేమి కలదు (17). ఆ రాత్రి రాముడు ఒకప్పుడు తన భృత్యగణమునంతను సమ్మానించును ఒకప్పుడు భృత్యపర్గమును ఆశ్చర్యముతో చూచుచు, సంతోషముతో గోదావరిని స్తుతించును. ఇట్లు చేయుచు రాముడు ఏదో చెప్పరాని ఆనందముననుభవించెను. మరల ప్రభాతము కాగా, తెల్లవారగా సూర్యోదయము కాగా విభీషణుడు రామునితో ఇట్లనెను (18).

విభీషణ ఉవాచ :-

మూ॥ నాద్యాపి తృప్తాస్తు భవామ తీర్థే, కంచిచ్చ కాలం నివసామ చాత్ర।
వత్స్యా(సా)మ చాత్రైవ పరాశ్చతస్రో, రాత్రీరథో యామ వృతాస్త్వయోఽధ్యామ్॥ ॥19॥

తా॥ అప్పుడు విభీషణుడిట్లనెను :- ఈ తీర్థమున ఇప్పటికిని మేము తృప్తిపొందలేదు. ఇంకను కొంతకాలమిచ్చటనే నివసింతము. ఇంకను నాల్గు రాత్రులపైగా ఇచ్చటనే నివసింతము. అనంతరము నీతో కూడినవారమై అయోధ్యకు వెళ్లుదము (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్యాథ వాక్యం హరయోఽనుమేనిరే, తథైవ రాత్రీరపరాశ్చతస్రః।
సంపూజ్య దేవం సకలేశ్వరం తం, భ్రాతృప్రియం తీర్థమథో జగామ॥ ॥20॥

సిద్ధేశ్వరం నామ జగత్ప్రసిద్ధం, యస్య ప్రభావాత్ప్రబలో దశాస్యః।
ఏవం తు పఞ్చాహ మథోషిరే తే, స్వం స్వం ప్రతిష్ఠాపిత లిఙ్గమర్చ్య॥ ॥21॥

శుశ్రూషణం తత్ర కరోతి వాయోః, సుతోఽనుగామీ హనుమాన్నుపస్య।
గచ్ఛన్నువాచేన్ద్రో హనుమన్తమాహ, లిఙ్గాని సర్వాణి విసర్జయస్వ॥ ॥22॥

తా॥ అప్పుడు కపులు ఆ విభీషణుని మాటల నామోదించెను. అట్లే ఇంకను నాలుగు రాత్రుల నచ్చట గడిపిరి. సకలేశ్వరుడైన ఆ జగదీశ్వరుని పూజించి, భ్రాతృప్రియమైన జగత్ప్రసిద్ధమైన సిద్ధేశ్వరమను క్షేత్రమునకు వెళ్లిరి. దశకంఠుడు దీని ప్రభావమువలననే ప్రబలుడై విలసిల్లెను. ఇట్లు వారు ఐదు రోజులపాటు అచ్చట నివసించినవారైరి. వారు వారివారిచే ప్రతిష్ఠింపచేయబడిన లింగమును పూజించిరి (20, 21). అచ్చట అనుచరుడైన వాయుపుత్రుడు హనుమంతుడు రాజుగారికి శుశ్రూష చేయుచుండెను. అనంతరమచ్చటనుండి బయలుదేరినవాడై రాముడు - "ఆ లింగముల నన్నింటిని విసర్జన గావించుము" అని హనుమంతునితో చెప్పెను(22).

మూ॥ మత్స్థాపితాన్యుత్తమ మన్త్రవిద్భిస్తథేతరైః శంకరకింకరైశ్చ,
నోద్వాస్య పూజాం పరశంకరేణ, బాహ్యం[1] సమాయోజ్యమహో భవస్య॥ ॥23॥

తిష్ఠన్తి సుస్థాస్తదనాదరేణ, తే ఖడ్గపత్రాదిషు సంభవన్తి।
యేఽశ్రద్ధదానాః శివలిఙ్గపూజాం, విధాయ కృత్యం న సమాచరన్తి॥ ॥24॥

యథోచితం తే యమకింకరైర్వై పచ్యన్త ఏవాఖిలదుర్గతీషు॥

తా॥ ఓ వాయుపుత్రా మరియు నాచే స్థాపించబడిన, ఉత్తములైన మన్త్రములచే స్థాపించబడిన, ఇంతేకాక ఇతర శంకర కింకరులచే స్థాపితములైన లింగములను విసర్జన గావించుము. శంకరభక్తులచే ఆ లింగముల ఉద్వాసన గావించక ఇతర కార్యములందు లగ్నముకాతగదు (23). అట్లు చేయక ఈ మాటల ననాదరము గావించి వారు అసిపత్రవనమను నరకమును ప్రవేశింతురు. ఎవరైతే ఈ మాటలపై విశ్వాసములేనివారై శివలింగపూజను చేసి కృత్యమును పూర్తిచేయరో వారు యమకింకరులచేత వారి పాపకర్మకు తగినట్లుగ సకల నరకములందు పీడించబడుదురు (24 & $^{1}/_{2}$).

మూ॥ రామాజ్ఞయా వాయుసుతో జగామ, దోర్భ్యాం న చోత్పాటయితుం శశాక॥ ॥25॥

తతః స్వపుచ్ఛేన గ్రహీతుకామః, సంవేష్ట్య లిఙ్గం తు విసృష్టకామః।
నైవాశకత్తన్మహదద్భుతం స్యాత్కపీశ్వరాణాం నృపతేస్తథైవ॥ ॥26॥

తా॥ రాముని ఆజ్ఞతో వాయుసుతుడు లిఙ్గములను విసర్జన గావింప వెడలెను. కాని అతడు తన బాహువులచే వానిని పెళ్లగింపజాలకుండెను (25). అటుపిమ్మట తనవాలముచే పెకలింపదలచినవాడై వాలముచే చుట్టి విసర్జన చేయనెంచెను. కాని అదియు చేయుటకును అతడు అసమర్థుడయ్యెను. అది కపీశ్వరులకు మరియు అట్లే రాజైన రామభద్రునకు మిక్కిలి ఆశ్చర్యకరమయ్యెను (26).

మూ॥ కశ్చాలయేల్లబ్ధ మహానుభావం, మహేశలిఙ్గం పురుషో మనస్వీ
తన్నిశ్చలం ప్రేక్ష్య మహానుభావో, నృపప్రవీరః సహసా జగామ॥ ॥27॥

విప్రానథాఽఽమన్త్ర్య విధాయ పూజాం, ప్రదక్షిణీకృత్య చ రామచన్ద్రః
శుద్ధాతిశుద్ధేన హృదాఽఖిలైస్తైర్లిఙ్గాని సర్వాణి ననామ రామః॥ ॥28॥

తా॥ గొప్ప మహిమాన్వితుడైన మహేశ్వర లింగమును మనస్వియైన ఏ పురుషుడు కదిలించ సమర్థుడగును? నిశ్చలముగా నుండెడు ఆ నిశ్చలమైన లింగమును చూచి నృపశ్రేష్ఠుడైన రాముడు వెంటనే వెళ్లెను (27). విప్రులను

1) చ. బాహ్య.

పిలిచి శివలింగమునకు పూజచేసి ప్రదక్షిణము చేసివాడై శ్రీరాముడు అతి పరిశుద్ధమైన హృదయముతో అచ్చట వారందరితో గూడ ఆ లింగముల కన్నింటికి నమస్కరించెను (28).

మూ॥ కిష్కిన్ధవాసిప్రవరైరశేషైః, సంసేవితం తీర్థమతోబభూవ।
అత్రాఽఽప్లవాదేవ మహాన్తి పాపన్యపి క్షయం యాన్తి న సంశయోఽత్ర॥ ॥29॥

పునశ్చ గఙ్గాం ప్రణనామ భక్త్యా, ప్రసీద మాత ర్మమ గౌతమీతి।
జల్పన్ముహుర్విస్మితచిత్తవృత్తిర్విలోకయన్ప్రణమన్గౌతమీం తామ్॥ ॥30॥

తా॥ కిష్కింధ పట్టణమున నుండెడు అశేష కపిప్రవరులచేత అది సేవించబడెను. కావుననే అది తీర్థమయ్యెను. అచ్చట గంగలో మునిగినంతనే పాపములన్నియు గొప్ప గొప్పవి గూడ క్షయమునొందును. ఇందు సంశయము లేదు (29). అప్పుడు ఆశ్చర్యచకితమైన చిత్తవృత్తికలవాడై, ఏదో గొణుగుచు, ఏమో చూచుచు, ఆ గౌతమికి ప్రణమిల్లుచు "ఓయమ్మా! గౌతమీ! నాయెడ ప్రసన్నురాలవు కమ్ము" అనుచు భక్తితో ఆ గంగకు మరల ప్రణమిల్లెను (30).

మూ॥ తతః ప్రభృత్యేతదతీవ పుణ్యం కిష్కిన్ధతీర్థం విబుధావదన్తి।
పఠేత్స్మరేద్వాపి శృణోతి భక్త్యా, పాపాపహం కిం పునః స్నానదానైః॥ ॥31॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
కిష్కిన్ధా తీర్థవర్ణనం నామ సప్తపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే అష్టాశీతితమోఽధ్యాయః॥

తా॥ అప్పటి నుండి ఇది మిక్కిలి పుణ్యమైన కిష్కిన్ధ తీర్థమని విబుధులు చెప్పెదరు. దీనిని గూర్చి చదివినను, స్మరించినను, లేదా భక్తితో దీనిని గూర్చి వినినను ఇది పాపములను తొలగించును. కాగా స్నానదానములచే పాపములు తొలగునని చెప్పనేల (31).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కృతమగు
కిష్కిన్ధాతీర్థవర్ణనమనెడి నూట యేబది ఏడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది ఎనిమిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఊననవతితమోఽధ్యాయః

89. వ్యాస తీర్థ వర్ణనమ్

(ఇదియే బాసర తీర్థము)

బ్రహ్మోవాచ :-

మూ॥ వ్యాసతీర్థమితి ఖ్యాతం ప్రాచేతసమతః పరమ్।
నాతః పరతరం కించిత్పావనం సర్వసిద్ధిదమ్॥ ॥1॥

దశ మే మానసాః పుత్రాః స్రష్టారో జగతామపి।
అన్తం జిజ్ఞాసవస్తే వై పృథివ్యా జగ్ముర్‌ఓజసా॥ ॥2॥

పునః సృష్టాః పునస్తేఽపి యాతాస్తాన్సమవేక్షితుమ్।
నైవ తేఽపి సమాయాతా యే గతాస్తే గతా గతాః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- వ్యాసతీర్థమని ప్రసిద్ధమైన తీర్థము కలదు. దానినే ప్రాచేతస తీర్థమనియు చెప్పెదరు. దానికంట పావనమైనదికాని సకల కార్యములను సిద్ధింపచేయునదిగాని వేరొకటి లేదు (1). పదిమంది నా మానసపుత్రులు జగత్తు యొక్క సృష్టికర్తలు పృథివి యొక్క అన్తము ఎరుంగ కోరినవారై పరాక్రమంతో బయలుదేరి

వెళ్లిరి (2). నాచే మరల సృష్టించబడినవారును మరల అట్లే సృష్టి రహస్యమును తెలుసుకొనగోరినవారై వెళ్లిరి. వారును తిరిగిరారైరి. ఎవరెవరు వెళ్లిరో వారందరును అట్లే వెళ్లిరి (3).

మూ॥ తదోత్పన్నా మహాప్రాజ్ఞా దివ్యా అఙ్గిరసో (సా) మునే।
వేదవేదాఙ్గతత్త్వజ్ఞాః సర్వశాస్త్ర విశారదాః॥ ॥14॥

తేఽనుజ్ఞాతా అఙ్గిరసా గురుం నత్వా తపోధనాః।
తపసే నిశ్చితా స్సర్వే నైవ పృష్ట్వా తు మాతరమ్॥ ॥15॥

సర్వేభ్యో హ్యధికా మాతా గురుభ్యో గౌరవేణ హి।
తదా నారద! కోపేన సా శశాప తదాఽఽత్మజాన్॥ ॥6॥

తా॥ ఓ నారదా! అప్పుడు ఉత్పన్నులైన దివ్యులైన అఙ్గిరసులు వేదవేదాఙ్గ తత్త్వజ్ఞులై సర్వశాస్త్ర విశారదులై తండ్రియైన అఙ్గిరసుని అనుమతి తీసుకొన్నవారై గురువునకు నమస్కరించి వారందరు తపస్సు చేయ నిశ్చయించుకొన్నవారై తల్లిని అడగకుండగనే వెళ్లిరి (4, 5). ఓ నారదా! పూజార్హులైన అందరిలోనూ తల్లి అధిక పూజార్హురాలు. అప్పుడామె కోపముతో తన పుత్రులను శపించెను (6).

మాతోవాచ :

మూ॥ మామనాదృత్య యే పుత్రాః ప్రవృత్తా శ్చరితుం తపః।
సర్వైరపి ప్రకారైస్తన్న తేషాం సిద్ధిమేష్యతి॥ ॥7॥

తా॥ తల్లి ఇట్లు శపించెను :- "ఏ పుత్రులైతే నన్ను లెక్కచేయక తపస్సుచేయ పూనుకొన్నారో వారు చేయు తపస్సు ఏ విధముగ కూడ సిద్ధిని పొందదు" అని (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ నానాదేశాంశ్చ చిన్వానాస్తప స్సిద్ధిం న యాన్తి చ।
విఘ్నమన్వేతి తాన్సర్వానితశ్చేతశ్చ ధావతః॥ ॥8॥

క్వాపి తద్రాక్షసైర్విఘ్నం క్వాపి తన్మానుషైరభూత్।
ప్రమదాభిః క్వచిచ్చాపి క్వాపి తద్దేహదోషతః॥ ॥9॥

ఏవం తు భ్రమమాణాస్తే యయుః స్సర్వే తపోనిధిమ్।
ఆగస్త్యం తపతాం శ్రేష్ఠం కుమ్భయోనిం జగద్గురుమ్॥ ॥10॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- ఆ ఆంగీరసులు అందరు అనేక దేశములు వెళ్లి తపస్సు చేసియు తపస్సిద్ధిని పొందజాలకపోయిరి. తపస్సుకై ఇచ్చట కచ్చటికి పరుగెత్తెడు వారిని విఘ్నము వెంబడించుచుండెను (8). ఒక్కోచోట అవిఘ్నము రాక్షసుల మూలమున కలుగగా, ఒక్కోచోట మానవుల మూలమున కలిగెను. ఇంకొకచోట స్త్రీల మూలమున కాగా, వేరేచోట వారి దేహదోషములచే విఘ్నము కలిగెను. ఇట్లు పరిభ్రమించు వారు అందరును తపోనిధియైన కుంభసంభవుడగు తాపసశ్రేష్ఠుడైన జగద్గురువగు అగస్త్యుని చేరబోయిరి (10).

మూ॥ నమస్కృత్వా హ్యాఙ్గిరసా హ్యగ్నివంశసముద్భవాః।
దక్షిణాశాపతిం శాన్తం వినీతాః ప్రష్టుముద్యతాః॥ ॥11॥

తా॥ అగ్నివంశ సంజాతుడైన ఆ ఆంగిరసులు శాంతుడైన దక్షిణ దిక్పతియైన అగస్త్యుని నమస్కరించి వినయవంతులై ఇట్లు ప్రశ్నించబూనిరి (11).

ఆఙ్గిరసా ఊచుః :-

మూ॥ భగవన్కేన దోషేణ తపోఽస్మాకం న సిధ్యతి।
నానావిధైరప్యుపాయైః కుర్వతాం చ పునః పునః॥ ॥12॥

కిం కుర్మః కః ప్రకారోఽత్ర తపస్యేవ భవామ కిమ్।
ఉపాయం బ్రూహి విప్రేన్ద్ర జ్యేష్ఠోఽసి తపసా ధ్రువమ్॥ ॥13॥

తా॥ ఆఙ్గిరసులు ఇట్లడిగిరి :- ఓ పూజ్యుడా! ఏ దోషముచేత మా తపస్సు సిద్ధించకున్నది. మరల మరల అనేక ఉపాయములచే చేసినప్పటికిని ఫలితములేదు. ఏమి చేయుదుము? ఏవిధంగా చేయాలి? ఎట్లు చేసిన తపస్సు సిద్ధించునో దానికి తగిన ఉపాయమును చెప్పుము. ఓ విప్రేన్ద్ర! నిశ్చయముగా తపస్సు చేత పెద్దవాడవు (12, 13).

మూ॥ జ్ఞాతాఽసి జ్ఞానినాం బ్రహ్మన్వక్తాఽసి వదతాం వరః।
శాన్తోఽసి యమినాం నిత్యం దయావాన్ప్రియకృత్తథా॥ ॥14॥

అక్రోధనశ్చ న ద్వేష్టా తస్మాద్బ్రూహి వివక్షితమ్।
సాహంకారా దయాహీనా గురుసేవావివర్జితాః।
అసత్యవాదినః క్రూరా న తే తత్త్వం విజానతే॥ ॥15॥

తా॥ ఓ బ్రహ్మా! నీవు జ్ఞానులోకెల్ల శ్రేష్ఠమైన జ్ఞానివి. చక్కగా మాటలాడ నేర్పుకలవారిలోనే శ్రేష్ఠమైన వక్తవు. తాపసులలో శాన్తుడవు. నిత్యము దయావంతుడవు. ఇతరులకు ప్రియము గావించువాడవు. క్రోధరహితుడవు, ద్వేషము లేనివాడివి. కావున మేమడిగిన దానికి నీవు చెప్పదలచుకొన్నది చెప్పుము. అహంకారవంతులు, దయలేనివారు, గురువుల సేవను వీడినవారు, అసత్యవాదులు ఐన క్రూరులు నీ తత్త్వము నెరుంగరు (14,15).

బ్రహ్మోవాచ :-

మూ॥ 'అగస్త్యః ప్రాహ తాన్సర్వాన్క్షణం ధ్యాత్వా శనైః శనైః॥ ॥16॥

తా॥ "అనిన విని అగస్త్యుడు క్షణము ధ్యానించి వారందరిని గూర్చి మెల్లగ ఇట్లు చెప్పెను" అని బ్రహ్మ పలికెను(16).

అగస్త్య ఉవాచ :-

మూ॥ శాన్తాత్మనో భవన్తో వై స్రష్టారో బ్రహ్మణా కృతాః।
న పర్యాప్తం తపశ్చాభూత్మరధ్వం[1] స్మయకారణమ్॥ ॥17॥

బ్రహ్మణా నిర్మితాః పూర్వం యే గతాః సుఖమేధతే।
యే గతాః పునరన్వేష్టుం తేచ త్వాఙ్గిరసోఽభవన్॥ ॥18॥

తే యూయం చ పునః కాలే యాతా యాతాః శనైః శనైః।
ప్రజాపతేరప్యధికా భవితారో న సంశయః॥ ॥19॥

తా॥ అగస్త్యుడిట్లు చెప్పెను :- మీరు శాన్తాత్ములైన సృష్టికర్తలుగా బ్రహ్మచే సృష్టించబడినారు. మీరు చేసిన తపస్సు చాలదు. ఆశ్చర్యకరమైన ఈ అసాఫల్య కారణమును గూర్చి ఆలోచించుడు (18). పూర్వము బ్రహ్మచే సృష్టించబడినవారు ఎవరైతే సుఖమును వెదుకుతూ వెళ్లిరో వారు సుఖమును పొందుతున్నారు. ఎవరైతే వారిని మరల వెదుకు వెళ్లిరో వారేమో ఆంగీరసులైరి (18). అట్టి మీరు మెల్లమెల్లగా వెళ్లుచున్నవారై కాలము ఆసన్నము కాగా ప్రజాపతికంటెను అధికులు కాగలరు. ఇందు సంశయము లేదు (19).

మూ॥ ఇతో యాన్తు తపస్తప్తుం గఙ్గాం త్రైలోక్యపావనీమ్।
నోపాయోఽన్యోఽస్తి సంసారే వినా గఙ్గాం శివప్రియామ్॥ ॥20॥

తత్రాఽఽశ్రమే పుణ్యదేశే జ్ఞానదం పూజయిష్యథ।
స చ్ఛేదయిష్యత్యఖిలం సంశయం వో మహామతిః।
న సిద్ధిః క్వాపి కేషాంచిద్వినా సద్గురుణా యతః॥ ॥21॥

తా॥ ఇక్కడి నుండి తపస్సు చేయుటకై ముల్లోకములను పునీతము చేసెడు గంగానదిని చేరపొండు. సంసారమున శివప్రియమైన గంగనువీడి వేరే ఉపాయములేదు (20). అక్కడ ఆశ్రమమందలి పుణ్యప్రదేశమున జ్ఞానదాయకుడైన (శంకరు)ని పూజించుడు. ఆ మహామతి మీయొక్క అఖిల సంశయములను తొలగించగలడు. ఎందులకనగా! సద్గురువు లేకుండగ ఎక్కడ, ఎవ్వరికిని సిద్ధి కలుగదు (21).

[1]ఘ.చ. ....భూ చ్ఛృణుధ్వం.

బ్రహ్మోవాచ :-

మూ॥ తే తమూచుర్మునివరం జ్ఞానదః కోఽభిధీయతే।
బ్రహ్మ విష్ణుర్మహేశో వా ఆదిత్యోవాఽపి చంద్రమాః॥ ॥22॥

అగ్నిశ్చ వరుణః కః స్యాజ్జ్ఞానదో మునిసత్తమ।
అగస్త్యః పునరప్యాహ జ్ఞానదః శ్రూయతామయమ్॥ ॥23॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ఆ ఆంగిరసులు ఆ మునిశ్రేష్ఠుని మరల ఇట్లు ప్రశ్నించిరి - "జ్ఞానదుడని ఎవరు చెప్పుచున్నారు. బ్రహ్మనా? విష్ణువా? మహేశుడా? ఆదిత్యుడా? చంద్రుడా? (22) లేదా అగ్నియా? వరుణుడా? ఓ మునిసత్తమా జ్ఞానదుడు ఎవరు?" అనిన అగస్త్యుడు మరల ఇట్లు చెప్పెను. ఈ జ్ఞానదుడెవరో వినుడు అని (23).

మూ॥ యా ఆపః సోఽగ్నిర్విత్యుక్తో యోఽగ్నిః సూర్యః స ఉచ్యతే।
యశ్చ సూర్య స్సవై విష్ణుర్యశ్చ విష్ణుః స భాస్కరః॥ ॥24॥

యశ్చ బ్రహ్మ స వై రుద్రో యో రుద్రః సర్వమేవ తత్।
యస్య సర్వం తు తద్జ్ఞానం జ్ఞానదం సోఽత్ర కీర్త్యతే॥ ॥25॥

తా॥ ఏవి జలమో అదియే అగ్నియని చెప్పబడుచున్నది. ఏది అగ్నియో అతడే సూర్యుడని చెప్పబడుచున్నాడు. ఎవడు

సూర్యుడో అతడే అతడే విష్ణువు. ఎవడు విష్ణువో అతడే భాస్కరుడు. ఎవడు బ్రహ్మనో అతడే రుద్రుడు. ఎవడు రుద్రుడో అతడే సర్వము, ఎవడు సర్వమో అతడే ఆ జ్ఞానము, అతడే ఇచ్చట జ్ఞానదుడని కీర్తించబడుచున్నాడు **(24, 25).**

మూ॥ దేశికప్రేరక వ్యాఖ్యాకృదుపాధ్యాయదేహదాః।
గురువస్సన్తి బహవస్తేషాం జ్ఞానప్రదో మహాన్॥ **(26)**

తదేవ జ్ఞానమత్రోక్తం యేన భేదో విహన్యతే।
ఏక ఏవాద్వయః శంభురింద్రమిత్రాగ్నినామభిః।
వదన్తి బహుధా విప్రా భ్రాన్తోపకృతిహేతవే॥ **(27)**

తా॥ ఉపదేశకుడు, ప్రేరకుడు, వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు, తండ్రి ఇట్లు గురువులు చాలామంది యున్నారు. వారిలో జ్ఞానప్రదుడు గొప్పవాడు **(26).** అట్టి జ్ఞానమే ఇచ్చట చెప్పబడినది. ఆ జ్ఞానము వలన భేద బుద్ధి నశించును. శివుడు ఒక్కడే. అతడద్వితీయుడు భ్రాంతులైన వారికి ఉపకృతి చేయుటకై విప్రులు అతనినే శంభుడని, ఇంద్రుడని, సూర్యుడని, అగ్నియను పేర్ల చేత పిలుచుచున్నారు **(27).**

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా మునేర్వాక్యం గాథా గాయన్త ఏవ తే।
జగ్ముః పఞ్చోత్తరాం గఙ్గాం పఞ్చ జగ్ముశ్చ దక్షిణామ్॥ **(28)**

అగస్త్యనోదితాన్‌దేవాన్‌పూజయన్తో యథావిధి।
ఆసనేషు విశేషేణ హ్యాసీనాస్తత్త్వచిన్తకాః॥ **(29)**

ఆ॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ముని వాక్కులను విన్నవారై ఆ ఆంగిరసులు గాథలను గానము చేయుచున్నవారై వారిలో ఐదుగురు గఙ్గానదియొక్క ఉత్తర తటమునకు, మిగిలిన ఐదుగురు గంగానదికి దక్షిణ తటమునకు వెడలిరి **(28).** వారందరు అగస్త్యుడు చెప్పిన దేవతలకు యథావిధిగ పూజించుచున్నవారై విశేషముగా తత్త్వచింతన గావించువారై ఆసనములపై కూర్చుండిరి **(29).**

మూ॥ తేషాం సర్వే సురగణాః ప్రీతిమన్తో-భవన్మునే।
స్రష్టృత్వం తు యుగాదౌ యత్కల్పితం విశ్వయోనినా॥ ॥30॥

అధర్మాణాం నివృత్త్యర్థం వేదానం స్థాపనాయ చ।
లోకానా ముపకారార్థం ధర్మ_కామా_ర్థ_సిద్ధయే॥ ॥31॥

పురాణస్మృతివేదార్థధర్మశాస్త్రార్థనిశ్చయే।
స్రష్టృత్వం జగతామిష్టం తాదృగ్రూపా భవిష్యథ॥ ॥32॥

తా॥ ఓ మునీ! సురగణములన్నియు వారియెడ ప్రసన్నములయ్యెను. ప్రీతిగలవయ్యెను. "యుగాది యందు విశ్వయోని యైన బ్రహ్మచే ఏ బ్రహ్మత్వమైతే మీకు ఒసంగబడిందో, అధర్మముల నివృత్తికై వేదముల స్థాపనకై, లోకోపకారమునకై ధర్మ-కామ-అర్థ సిద్ధికై మరియు పురాణ-స్మృతి-వేదార్థ-ధర్మశాస్త్రార్థ నిశ్చయమునకై మిమ్ము లోకస్రష్టలుగా చేయసంకల్పించెనో మీరు అట్టి రూపుకలవారగుదురు గాక" అని దేవతాగణములు చెప్పెను **(31, 32).**

మూ॥ ప్రజాపతిత్వం తేషాం వై భవిష్యతి శనైః క్రమాత్।
యదా హ్యధర్మో భవితా వేదానం చ పరాభవః॥ ॥33॥

వేదానం[1] వ్యసనం తేభ్యో భావివ్యాసాస్తతస్తు తే।
యదా యదా తు ధర్మస్య గ్లానిర్వేదస్య దృశ్యతే॥ ॥34॥

తదా తదా తు తే వ్యాసా భవిష్యన్తుపకారిణః।
తేషాం యత్తపసః స్థానం గంగాయాస్తీరముత్తమమ్॥ ॥35॥

తా॥ క్రమముగా మెల్లమెల్లగా ప్రజాపతి పదవిని వారు తప్పక పొందెదరు. ఇంతేకాక ఎప్పుడు అధర్మము వ్యాపించునో వేదములకు పరాభవము కలుగునో, వేదములకు నాశము కలుగునో అప్పుడు వారు వ్యాసులై పరగెదరు. ఎప్పుడెప్పుడు ధర్మమునకు హాని, వేదమునకు అనాదరము కలుగునో (33, 34) అప్పుడుప్పుడు వ్యాసులై లోకోపకారము చేయుదురు. వారి తపఃస్థానమైన ఏ గఙ్గాతీరము కలదో అది ఉత్తమమగును (35).

మూ॥ తత్ర తత్ర శివో విష్ణురహమాదిత్య ఏవ చ।
అగ్నిరాపః సర్వమితి తత్ర సన్నిహితం సదా॥ ॥36॥

నైతేభ్యః పావనం కించిన్నైతేభ్యస్త్వధికం క్వచిత్।
తత్తదాకారతాం ప్రాప్తం పరం బ్రహ్మైవ కేవలమ్॥ ॥37॥

సర్వాత్మకః శివో వ్యాపీ సర్వభావ స్వరూపధృక్।
విశేషతస్తత్ర తీర్థే సర్వప్రాణ్యనుకమ్పయా॥ ॥38॥

1) ఘ. దేవానాం

తా॥ అక్కడ శివుడు, విష్ణువు, మరియు నేను (బ్రహ్మ) ఆదిత్యుడు, అగ్ని, జలము మొదలైన సర్వ దేవతనలు సర్వదా సన్నిహితులై యుందురు. వానికంటె పావనమైనది గాని, అధికమైనది గాని ఏదియు లేదు. వారందరు ఆయా ఆకారమును పొందిన కేవల పరబ్రహ్మమే గాని వేరుగాదు (36, 37). సర్వాత్మకుడు, వ్యాపకుడు, సర్వజనుల భావనకనుగుణముగ స్వరూపమును దాల్చువాడు నగు శివుడు విశేష రూపముగ ఆ తీర్థమున సర్వప్రాణులయందలి కృపతో సర్వదా నివసించుచున్నాడు (38).

మూ॥ సర్వైదేవైరనువృతస్తదనుగ్రహకారకః।
ధర్మవ్యాసాస్తు తే జ్ఞేయా వేదవ్యాసాస్తథైవ చ॥ ॥39॥

తేషాం తీర్థం తేన నామ్నా వ్యపదిష్టం జగత్త్రయే।
పాపపఙ్కక్షాళనామ్భో మోహధ్వాన్తమదాపహమ్॥
సర్వసిద్ధిప్రదం పుంసాం వ్యాస తీర్థమనుత్తమమ్॥ ॥40॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
వ్యాస తీర్థవర్ణనం నామ అష్టపఞ్చాశదధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకోననవతితమోఽధ్యాయః॥

తా॥ అచ్చట శివుడు సర్వదేవతలచే అనువృతుడై వారి అనుగ్రహమునకు కారకుడగుచు నివసించుచున్నాడు. ఆ ఆఙ్గిరసులే ధర్మవ్యాసులని గ్రహించనగును. అట్లే వారే వేదవ్యాసులనియు ఎరుంగనగును (39). వారి తీర్థము అదే పేరుతో ముల్లోకములందును పిలవబడుచున్నది. పాపపఙ్కిలమును కడిగివేయు నీరు కలదియు, మోహమనెడు అంధకారమును, మదము తొలగించనదియు, పురుషులకు సర్వసిద్ధులను కల్పించునదియునైన ఆ వ్యాసతీర్థము మిక్కిలి ఉత్తమమైనది (40).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున వ్యాసతీర్థ వర్ణనమను ఒకవందా యాభై ఎనిమిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున ఎనుబది తొమ్మిదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథైకోన షష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే నవతితమోఽధ్యాయః

90. వంజరాసంగమ తీర్థ వర్ణనమ్

(ఇదియే మంజీర సంగమ తీర్థము)

బ్రహ్మోవాచ :-

మూ॥ వంజరాసంగమం నామ తీర్థం త్రైలోక్యవిశ్రుతమ్।
ఋషిభిః సేవితం నిత్యం సిద్ధై రాజర్షిభిస్తథా॥ ॥1॥

దాసత్వమగమత్పూర్వం నాగానాం గరుడః ఖగః।
[1]మాతృదాస్యాత్తదా దుఃఖపరిసంతప్తమానసః।
కదాచిచ్చిన్తయా మాస రహః స్థిత్వా వినిశ్వసన్॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- వంజరాసంగమమను తీర్థము ముల్లోకములలో ప్రసిద్ధమైనది. అట్లే అది ఋషులచేతను, సిద్ధులచేతను రాజర్షులచేతను నిత్యము సేవించబడినది (1). గరుడుడను పక్షి పూర్వము నాగములకు (సర్పములకు) దాసత్వమును పొందెను. ఎందులకనగా, తన తల్లి వారికి దాస్యమును పొందిన కారణమున అప్పుడు దుఃఖముచే మిక్కిలి సంతప్తమైన మానసముకలవాడై ఒకానొకప్పుడు ఏకాంతమున నున్నవాడై నిట్టూర్పులు తీయుచు విచారించసాగెను (2).

గరుడ ఉవాచ :-

మూ॥ త ఏవ ధన్యా లోకేఽస్మిన్కృత పుణ్యాస్త ఏవ హి।
నాన్యసేవా కృతా యైస్తు న యేషాం వ్యసనాగమః॥ ॥3॥

సుఖం తిష్ఠన్తి గాయన్తి స్వపన్తి చ హసన్తి చ।
స్వదేహప్రభవో ధన్యా ధిగ్ధిగన్య వశే స్థితాన్।। ॥4॥

తా॥ గరుడు డిట్లు చెప్పుచుండెను :- ఇతరుల సేవ చేయనివారు అట్లే ఆపదలను పొందనివారెవరో వారే ఈ లోకమున ధన్యులు. వారే పుణ్యాత్ములు కదా! (3). తమ శరీరమునకు ప్రభువులైన వారు (స్వతంత్రులైనవారు) ఎవరో వారే సుఖముగానుందురు, ఆనందముగా గానము చేయుదురు. సుఖముగా నిద్రింతురు. నవ్వుకొందురు కదా! అట్టివారే ధన్యులు. ఇతరుల కధీనమై పరతంత్రులై బ్రతుకువారి జీవితము నింద్యము, నిద్యము సుమా! (4)

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి చిన్తాసమావిష్టో జననీమేత్య దుఃఖితః।
పర్యపృచ్ఛదమేయాత్మా వైనతేయోఽథ మాతరమ్।। ॥5॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- సాటిలేని శక్తిగల వినతాపుత్రుడైన గరుడుడు ఇట్లు విచారగ్రస్తుడై దుఃఖించుచు తల్లిని చేరబోయి అప్పుడు తల్లిని ఇట్లు ప్రశ్నించెను (5).

గరుడ ఉవాచ :-

మూ॥ కస్యాపరాధాన్మాతస్త్వం పితుర్వా మమ వాఽన్యతః।
దాసీత్వమాప్తా వద తత్కారణం మమ పృచ్ఛతః।। ॥6॥

తా॥ గరుడు డిట్లడిగెను :- ఓ అమ్మా! నా అపరాధము వల్లనా? లేక మా తండ్రిగారి అపరాధము వల్లనా? ఇతరుల అపరాధము వల్లనా? ఎవరి అపరాధము వలన నీవు దాసీత్వమును పొందినావు. అడుగుచున్న నాకు దాని కారణము చెప్పుము (6).

బ్రహ్మోవాచ :-

మూ॥ సా-బ్రవీత్పుత్రమాత్మీయ మరుణస్యానుజం ప్రియమ్। ॥7॥

1) క. ఙ తథా దుఃఖ

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అరుణుని తమ్ముడు, తనకు ప్రియమైనవాడును అయిన పుత్రునితో ఆవినత ఇట్లు చెప్పెను (7).

వినతో వాచ :-

మూ॥ నైవ కస్యాపరాధోఽస్తి స్వాపరాధో మయోదితః।
యస్యా వాక్యం విపర్యేతి సా దాసీ స్యాన్మయోదితమ్।। ॥8॥

కద్రూశ్చాపి తథైవాహం సా మయా సంయుతా యయౌ।
కద్ర్వా మమాఽభవ ద్వాద శ్చద్మనాఽహం తయా జితా।। ॥9॥

తా॥ వినత ఇట్లు చెప్పెను :- ఎవ్వరి అపరాధము లేదు. నాదే అపరాధము. నేనే తప్పు పలికితిని. ఒకమారు నేను కద్రూతో పందెము కాసితిని "ఎవరి మాట అసత్యమగునో, తప్పు అగునో ఆమె దాసి అగుగాక" అని నేను చెప్పితిని (8). కద్రూమరియు నేను ఇట్లు పందెము కాసితిమి. అప్పుడు కద్రూ నాతో కూడి వెళ్లెను. కద్రూతోడ నాకు వివాదము జరిగెను. కపటముతో ఆమె నన్ను జయించినది (9).

మూ॥ విధిర్హి బలవాంస్తాత కాం కాం చేష్టాం న చేష్టతే।
ఏవం దాసీత్వమగమం కద్రూ: కశ్యపనన్దన।
యదా దాసీ తు జాతాఽహం దాసోఽభూస్త్వం ద్విజాత్మజ॥ ॥10॥

తా॥ నాయనా! దైవము బలవత్తరమైనది. ఏఏ పనిచేయదు? అన్నింటిని చేయగలదు. ఓ కశ్యపనందనా! ఇట్లు నేను కద్రువకు దాసినైతిని. నేనెప్పుడు ఆమెకు దాసినైతినో, అప్పుడు నా పుత్రుడవైన నీవును దాసుడవైతివి(10).

బ్రహ్మోవాచ :-

మూ॥ తూష్ణీం తదా బభూవాఽసౌ గరుడోఽతీవ దుఃఖితః।
న కించిదూచే జననీం చిన్తయన్భవితవ్యతామ్[1]॥ ॥11॥

కద్రూ: కదాచిత్సా ప్రాహ పుత్రాణాం హితమిచ్ఛతీ।
ఆత్మనో భూతి మిచ్ఛన్తీ వినతాం ఖగమాతరమ్॥ ॥12॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు గరుడుడు మిక్కిలి దుఃఖితుడై ఊరకుండెను. భవితవ్యతను చింతించుచున్నవాడై తల్లిని కూడ ఏమియు అనకుండెను (11). ఒకానొకప్పుడు ఆ కద్రువ తన పుత్రుల హితమును కోరునదై తనకు ఐశ్వర్యమును అభిలషించినదై గరుడుని తల్లియైన వినతతో ఇట్లు పలికినది (12).

కద్రూరువాచ :-

మూ॥ పుత్రైః సూర్యం నమస్కర్తుం తవ యాత్యనివారితః।
అహో లోకత్రయేఽప్యస్మిన్దన్యాఽసి బత దాస్యపి॥ ॥13॥

తా॥ నీ పుత్రుడు సూర్యుని నమస్కరించుటకు అడ్డులేకుండ వెళ్లునుకదా! అహో నీవు దాసివైనను ఈ ముల్లోకములందును ధన్యురాలవుసుమా అని కద్రూ అనెను (13).

1) య స్నీవ తథ్యతా

బ్రహ్మోవాచ :-

మూ॥ స్వదుఃఖం గూహమానా సా కద్రూం ప్రాహ సువిస్మితా॥ ॥14॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- తన దుఃఖమును కప్పిపుచ్చుకొనుచు ఆ వినత విస్మయమును పొందుచు కద్రువతో ఇట్లనెను (14)

వినతోవాచ :-

మూ॥ తవ పుత్రాస్తు కిమితి రవిం ద్రష్టుం న యాన్తి చ॥ ॥15॥

తా॥ "నీ పుత్రులు మరి రవిని చూచుటకు ఎందులకని వెళ్లరు" అని వినత కద్రువను ప్రశ్నించెను (15).

కద్రూరువాచ :-

మూ॥ పుత్రాన్మదీయాన్సుభగే నయ నాగాలయం ప్రతి
సముద్రస్య సమీపే తు తదాఽస్తే శీతలం సరః॥ ॥16॥

తా॥ "ఓ సుభగా! నా పుత్రులను నాగాలయమైన పాతాళమునకు గొనిపొమ్ము. అచ్చట సముద్ర సమీపమున ఆ

శీతల సరస్సు కలదు" అని కద్రువ చెప్పెను (16).

బ్రహ్మోవాచ :-

మూ॥ సుపర్ణస్తువహన్నాగాన్కద్రూం చ వినతా తథా।
తతః ప్రోవాచ ముదితో వైనతేయస్య మాతరమ్॥ ॥17॥

సురాణాం నేతు నిలయం గరుడో మత్సుతానితి।
పునః పాహ సర్పమాతా గరుడం వినయాన్వితమ్॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- గరుడుడు నాగములను కద్రూ వినతలను ఎత్తుకొని వెళ్లెను. అప్పుడు కద్రువ సంతోషించినదై వైనతేయుని తల్లియైన వినతతో ఇట్లనెను (17) "గరుడు నా పుత్రులను దేవనివాసమునకు కొనిపోవునుగాక" అని పలికి ఆ సర్పమాతయైన కద్రువ వినయవంతుడైన గరుడునితో మరల ఇట్లనెను (18).

సర్పమాతోవాచ :-

మూ॥ పుత్రా మే ద్రష్టుమిచ్ఛన్తి హంసం త్రిజగతాం గురుమ్।
నమస్కృత్వా తతః సూర్యమేష్యన్తి నిలయం మమ।
హన్దే త్వం నయ పుత్రాన్మే సూర్యమణ్డలమన్వహమ్॥ ॥19॥

తా॥ సర్పమాత ఇట్లు చెప్పెను :- నా పుత్రులు త్రిలోకగురువైన సూర్యుని చూడగోరుచున్నారు. అనంతరము సూర్యునికి నమస్కరించి తిరిగి నా ఇంటికి వచ్చెదరు. ఓ దాసీ! నీవు నా పుత్రులను ప్రతి దినము సూర్యమణ్డలమునకు తీసుకొని పొమ్ము (19).

బ్రహ్మోవాచ :-

మూ॥ సా వేపమానా వినతా దీనా కద్రూమభాషత॥ ॥20॥

తా॥ ఆ వినత వణుకుచున్నదై దీనురాలగుచు కద్రువతో ఇట్లు చెప్పెను అని బ్రహ్మ చెప్పసాగెను (20).

వినతో వాచ :-

మూ॥ నాహం క్షమా సర్పమాతః పుత్రో మే నేష్యతే సుతాన్।
దృష్ట్వా దినకరం దేవం పునరేవ ప్రయాన్తు తే॥ ॥21॥

తా॥ వినత ఇట్లనెను :- ఓ సర్పమాతా! నీ పిల్లలను రవిచెంతకు తీసుకొనిపోవుట నాకు చేతగాదు. నా కుమారుడు నీ పుత్రులను తీసుకొని పోగలడు. భగవంతుడైన దినకరుని దర్శించుకొని తిరిగివత్తురుగాక (21).

బ్రహ్మోవాచ :-

మూ॥ వినతా స్వసుతం ప్రాహ విహగానామధీశ్వరమ్।
నమస్కర్తుమథేచ్ఛన్తి నాగాః స్వామిత్వమాగతాః॥ ॥22॥

భాస్వన్తమిత్యువాచేయం మాం సర్పజననీ హఠాత్।
తథేత్యుక్త్వా స గరుడో మామారోహన్తు పన్నగాః॥ ॥23॥

తా॥ ఇట్లు బ్రహ్మ చెప్పదొడగెను :- వినతా పక్షిరాజైన తన పుత్రునితో ఇట్లు చెప్పెను - మనకు స్వామిత్వమును

పొందిన నాగములు సూర్యుని నమస్కరించగోరుచున్నవని ఈ సర్పజననీ హఠాత్తుగ ఇదిగో నాకు చెప్పినది. అనగా ఆ గరుడుడు అట్టేనని చెప్పి "పన్నగము నన్ను అధిరోహించనిమ్ము" అని చెప్పెను (22, 23).

మూ॥ తదాఽఽరూఢం సర్వసైన్యం గరుడం విహగాధిపమ్।
శనైః శనైరుపగమద్యత్ర దేవో దివాకరః।
తే దహ్యమానాస్తీక్ష్ణేన భానుతాపేన విహ్వలాః॥ ॥24॥

తా॥ విహగాధిపుడైన గరుడుని అధిష్ఠించిన సర్పసైన్యమును తీసుకొని గరుడుడు మెల్లమెల్లగా దేవుడైన దివాకరుని చేరబోయెను. తీక్ష్ణమైన ఆ సూర్యతాపముచే కాల్చబడుచున్న ఆ నాగము పరవశమయ్యెను (24).

సర్పా ఊచుః :-

మూ॥ నివర్తస్వ మహాప్రాజ్ఞ! పతఙ్గాయ నమో నమః।
అలం సూర్యస్య సదనం దగ్ధాః సూర్యస్య తేజసా।
యామస్త్వయా వా గరుడ విహీనా త్వామథాపి వా॥ ॥25॥

తా॥ సర్పములిట్లనెను :- మహాప్రాజ్ఞా! గరుడా! వెనుకకు మరలుము. సూర్యునకో నమస్కారము. సూర్యుని ఇంటికి వెళ్లుట చాలు. సూర్యుని తేజముచే కాలిపోవుచున్నాము. ఓ గరుడా! నీతోపాటు గాని నిన్ను వదిలి గాని తిరిగి వెళ్లెదము (25).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం నాగైరుచ్యమాన ఆదిత్యం దర్శయామి వః।
ఇత్యుక్త్వా గగనం శీఘ్రం జగామాఽఽదిత్యస్య సంముఖః॥ ॥26॥

[1]దగ్ధభోగా నిపేతుస్తే ద్వీపం తం వీరణం ప్రతి।
బహవః శతసాహస్రాః పీడితా దగ్ధవిగ్రహాః॥ ॥27॥

1) ఘ.జ.చ. ...గాస్తతో నాగా నిపేతుర్ధరణీ ప్ర.

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- నాగములచే ఇట్లు పలుకబడువాడై గరుడుడు "మీకు ఆదిత్యుని చూపింతును" అని చెప్పి శీఘ్రగమనముతో ఆదిత్యుని సంముఖమునకు వెడలెను (26). ఆ నాగములు కాలిన పడగలు కలవై అనేకము వందల వేల సంఖ్య కొలది కాలిన శరీరములు కలవై ఆ వీరణమను ద్వీపమున పడిపోయెను (27).

మూ॥ పుత్రాణామార్తసంనాదం పతితానాం మహీతలే(?)।
ఆశ్వాసితుం సమాయాతా తాన్సా కద్రూః సువిహ్వలా॥ ॥28॥

ఉవాచ వినతాం కద్రూస్తవ పుత్రోఽతిదుష్కృతమ్।
కృతవానతిదుర్మేధా యేషాం శాన్తిర్న విద్యతే॥ ॥29॥

తా॥ భూమిపై పడిన తన పుత్రుల ఆర్తనాదమును వినిన కద్రువ పుత్రులను ఓదార్చుటకై మిగుల విహ్వలయగుచు పుత్రులను చేరవచ్చినది (28). మరియు కద్రువ వినతను గూర్చి ఇట్లనెను - దుష్టబుద్ధిగల నీ కుమారుడు మిక్కిలి దుష్కృతమును చేసెను. ఆ దుష్కర్మలకు శాన్తిలేదు (29).

మూ॥ నాన్యథా కర్తుమాయాతి స్వామివాక్యం ఫణీశ్వరః।
స కాశ్యపో బృహత్తేజా యద్యత్ర స్యాదనామయమ్॥ ॥30॥

భవేచ్చైవం కథం శాన్తిః పుత్రాణాం మమ భామిని।
కద్రూస్తద్వచనం శ్రుత్వా వినతా హ్యతిభీతవత్॥ ॥31॥

పుత్రమాహ మహాత్మానం గరుడం విహగాధిపమ్॥ ॥32॥

తా॥ "నా స్వామి వాక్యమునకు భిన్నముగావింపశక్యముగాదు. కాశ్యపుడైన మహాతేజస్సంపన్నుడైన ఫణీశ్వరుడు ఆదిశేషుడు ఇచ్చట ఉండిన ఆరోగ్యము సిద్ధించెడిది. ఓ భామినీ! నా పుత్రులకు ఇట్లు శాన్తి కలుగును" అని పల్కెడు కద్రువ మాటలు విని వినతా అతి భీతురాలైనట్లున్నదై పుత్రుడైన మహాత్ముడగు విహగరాజైన గరుడుడితో ఇట్లనెను (30-32).

వినతోవాచ :-

మూ॥ నేదం యుక్తతరం పుత్ర భూషణం వినయేన హి।
[1]వర్తితుం యుక్త మిత్యుక్తం వైపరీత్యం న యుజ్యతే॥ ॥33॥

నామిత్రేష్వపి కర్తవ్యం సద్భి ర్జిహ్మం కదాచన।
శ్రోత్రియే చాన్త్యజే వాఽపి సమం చన్ద్రః ప్రకాశతే॥ ॥34॥

కుర్వన్త్యనిష్టం కపటైస్తు ఏవ మమ పుత్రక।
ప్రసహ్య కర్తుం యే సాక్షాదశక్తాః పురుషాధమాః॥ ॥35॥

తా॥ "ఓ పుత్రా! ఈ నడవడి యుక్తముగాదు. వినయముగా ప్రవర్తించుటయే అలంకారము అని చెప్పబడినది. దీనికి భిన్నముగా నడుచుట తగదు (33). సజ్జనులు శత్రువులయెడ కూడ ఎప్పుడును కపటముగా ప్రవర్తించరాదు. చంద్రుడు శ్రోత్రియుని యందు అంత్యకులజుని యందును సమముగా ప్రకాశించును గదా (34). నా కుమారా! ఎవరైతే ఎదురుపడి తలపడుటకు అశక్తులగుదురో వారే కపటముచే కీడు వాటిల్ల చేయతలపడుదురు" అని వినత గరుడునితో అనెను (35).

1) ఘు.జ.చ. వర్తనం

బ్రహ్మోవాచ :-

మూ॥ వినతా చ తతః ప్రాహ కద్రుం తాం సర్పమాతరమ్।

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అనంతరము వినతా సర్పముల తల్లియైన కద్రువతో ఇట్లనెను (36).

వినతోవాచ :-

మూ॥ కిం కృత్వా శాన్తిరభ్యేతి పుత్రాణాం తే కరోమి తత్।
జరయా తు గృహీతాస్తే వద శాన్తిం కరోమి తత్॥ ॥37॥

తా॥ వినత ఇట్లు చెప్పెను :- నీ పుత్రులకు ఏమి చేసిన శాన్తి కలుగునో చెప్పుము. అది చేసెదను. వారేమో ముసలితనముచే గ్రహించబడినారు. దానికి శాన్తి ఏమిటో చెప్పుము (37).

బ్రహ్మోవాచ :-

మూ॥ కద్రూరప్యాహ వినతాం రసాతలగతం పయః।
తేనాభిషేచితానాం మే పుత్రాణాం శాన్తిరేష్యతి॥ ॥38॥

కద్రూస్తద్వచనం శ్రుత్వా రసాతలగతం పయః
క్షణేనైవ సమానీయ నాగాంస్తానభిషేచయత్।
తతః ప్రోవాచ గరుడో మఘవానం శతక్రతుమ్॥ ॥39॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- కద్రూ కూడ వినతతో ఇట్లనెను "రసాతలమందలి నీరు నా పుత్రులకు శాన్తి చేకూర్చును. ఆ నీటిచే అభిషేకించబడిన నా పుత్రులకు శాన్తి కలుగును" (38). ఈ మాటలు వినిన గరుడుడు క్షణములో రసాతలగతమైన నీటిని తెచ్చి ఆ నాగముల నభిషేకించెను. అనంతరము గరుడుడు శతక్రతువైన దేవేంద్రునితో ఇట్లనెను (39).

గరుడ ఉవాచ :-

మూ॥ మేఘాశ్చాప్యత్ర వర్షన్తు త్రైలోక్యస్యోపకారిణః॥ ॥40॥

తా॥ గరుడిట్లనెను :- "ముల్లోకములకు ఉపకారమును చేసెడు మేఘమును ఇచ్చట వర్షించుగాక" అని (40).

బ్రహ్మోవాచ :-

మూ॥ [1]తథా ववర్ష పర్జన్యో నాగానామభవచ్ఛివమ్।
రసాతలభవం గాఙ్గం నాగసంజీవనం పయః॥ ॥41॥

జరాశోక వినాశార్థం ఆనీతం గరుడేన యత్।
యత్రాభిషేచితా నాగాస్తన్నాగాలయముచ్యతే॥ ॥42॥

గరుడేన యతో వారి అనీతం తద్రసాతలాత్।
తద్గాఙ్గం వారి సర్వేషాం[2] సర్వపాపప్రణాశనమ్॥ ॥43॥

1) ఘ. తతో. 2) ఘ.ఙ. సర్వాఘౌఘవినాశ....

తా॥ అప్పుడు మేఘము వర్షించెను నాగములకు శుభమయ్యెను. రసాతలభవమైన నాగసంజీవనకరమైన ఏ గంగాజలము జరాశోక వినాశమునకై ఏదైతే గరుడునిచే తేబడినదో, ఎచ్చటనైతే నాగములు అభిషేకించబడినవో అది నాగాలయమని పిలువబడుచున్నది (41, 42). గరుడునిచే ఏ రసాతలమును నీరు తీసుకరాబడినదో ఆ గంగాజలము సర్వజనులకు సర్వ పాపములను నశింపచేయుదనిగా యైనది (43).

మూ॥ జరాయా వారణం యస్మాన్నాగామభవచ్ఛివమ్।
రసాతలభవం గాఙ్గం నాగసంజీవనం యతః॥ ॥44॥

జరాశోకవినాశార్థం గఙ్గాయాం దక్షిణే తటే।
సాక్షాదమృతసంవాహో వంజరా సాఽభవన్నదీ॥ ॥45॥

జరాదారిద్ర్యసంతాపహారిణీ క్లేశవారిణీ।

రసాతలభవా గఙ్గా మర్త్యలోకభవా తు యా॥ ॥46॥

తయోశ్చ సంగమో యః స్యాత్ కిం పునస్తత్ర వర్ణ్యతే।
యస్యాను స్మరణాదేవ నాశం యాన్త్యఘసంచయాః॥ ॥46॥

తా॥ ఏ కారణమున సర్పములకు ముసలితనము తొలగించబడినదో, వానికి మంగళము కలిగినదో, రసాతలమున కల గంగాజలము ఏ కారణమున నాగములకు సంజీవనౌషధమైనదో (44), ఆ కారణమున జరాశోక వినాశము కొరకు గంగకు దక్షిణపుటొడ్డున సాక్షాత్తు అమృత ప్రవాహము గల అది "వంజరా" అను నదియైనది (45). అది జరా-దారిద్ర్య-సంతాపములను తొలగించునది. దుఃఖములను నివారించునది యగు రసాతలమున పుట్టిన గంగా మర్త్యలోకమందలి గంగతో సంగమమందలి ఫలము గూర్చి ఏమి వర్ణింపనగును. దానిని స్మరించినంతనే పాపసంఘములన్నియు నాశమునొందుచున్నవి (46, 47)

తత్ర చ స్నానఽదానానాం ఫలం కో వక్తుమీశ్వరః।
సపాదం తత్ర తీర్థానం లక్షమాహుర్మనీషినః॥ ॥48॥

సర్వసమ్పత్తిదాతౄణాం సర్వపాపౌఘహారిణామ్।
వంజరాసంగమసమం తీర్థం క్వాపి న విద్యతే।
యదనుస్మరణేనాపి విపద్యన్తే విపత్తయః॥ ॥49॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
వంజరా సంగమాది సపాద లక్ష తీర్థవర్ణనం నామ నామైకోనషష్ట్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే నవతితమోఽధ్యాయః॥

తా॥ అచ్చట స్నాన-దానముల వలన కలుగు ఫలమును గూర్చి చెప్పుట ఎవరితరము? అచ్చట ఒక లక్ష ఇరువది యైదువేల తీర్థములు కలవని పండితులు చెప్పెదరు. అవియన్నియు సర్వసంపదలను ఒసంగి సకల పాపౌఘములను తొలగించునట. ఈ వంజరాసంగమము వంటి తీర్థము ఎందును లేదు. దానిని స్మరించినంతనే ఆపదలన్నియు పటాపంచలమగును (48, 49).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన
తెలుగు అనువాదమున వంజరాసంగమాది ఒక లక్షా ఇరువది యైదువేల తీర్థముల వర్ణనమను
నూట యేబది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున తొంబదియవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షష్ట్యధిక శతతమోఽధ్యాయః
శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఏకనవతితమోఽధ్యాయః

91. దేవాగమ తీర్థ వర్ణనమ్

(ఇదియే మంత్రకూటములోని సహస్రలింగ పర్వతద్వీప క్షేత్రము)

బ్రహ్మోవాచ :-

మూ॥ దేవాగమం నామ తీర్థం సర్వకామప్రదం శివమ్।
భుక్తిముక్తిప్రదం నౄణాం పితౄణాం తృప్తికారకమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- దేవాగమ మనెడు తీర్థము సకల కోర్కెలను ఒసంగునట్టి మంగళకరమైన తీర్థము. మానవులకు భుక్తిని, ముక్తిని చేకూర్చును. పితరులకు తృప్తిని కలిగించును (1).

మూ॥ తత్ర వృత్తం సమాఖ్యాస్యే తవ యత్నేన నారద।
దేవానామసురాణాం చ స్పర్ధాఽభూద్ధనహేతవే॥ ॥2॥

స్వర్గః సురాణామభవదసురాణామిలాఽభవత్।
కర్మభూమిమవష్టభ్య అసురాః సర్వతోఽభవన్॥ ॥3॥

తా॥ ఓ నారదా! అచ్చట పూర్వము జరిగిన వృత్తాంతమును చెప్పెదను, వినుము. ధనము కొరకై దేవతలకు, అసురులకు పోటీ ఏర్పడినది (2). స్వర్గము సురులకు నివాసము కాగా ఇలాతలము అసురులకు నివాసమయ్యెను. అసురగణము కర్మభూమియైన పృథివిని ఆక్రమించి అంతటను వ్యాపించిరి (3).

మూ॥ దేవానాం యజ్ఞభాగాంశ్చ దాతౄన్‌ఘ్నన్త్యసురాస్తతః।
తతః సురగణాః సర్వే యజ్ఞభాగైర్వినా కృతాః॥ ॥4॥

వ్యథితా మాముపాజగ్ముః కిం కృత్యమితి చాబ్రువన్।
మయా చోక్తాః సురగణాః యుద్ధే జిత్వాఽసురాన్ బలాత్॥ ॥5॥

భువం ప్రాప్స్యథ కర్మాణి హవీంషి చ యశాంసి చ।
తథే త్యుక్త్వా గతా దేవా భూమిం తే సమరార్థినః॥ ॥6॥

తా॥ అనంతరము అసురులు దేవతల యొక్క యజ్ఞభాగములను అపహరించిరి, దాతలను హింసించిరి. అప్పుడు సురగణములన్నియు యజ్ఞభాగములు లేనివారుగా చేయబడిరి (4). అట్లు పీడితులైన వారు నన్ను సమీపించిరి. ఏమి చేయవలెనని అడిగిరి. ఆ సురగణములు నాచే ఇట్లు చెప్పబడినారు - "యుద్ధమున బలముతో అసురులను జయించి భూమిని సంపాదించుడు. యజ్ఞాదికర్మలను, హవిస్సుల కీర్తులను పొందుడు" అని దేవత అట్లేనని చెప్పి సమరార్థులై భూమిని గూర్చి వెడలిరి (5, 6).

మూ॥ దైత్యాశ్చ దానవాశ్చైవ రాక్షసా బలదర్పితాః।
ఏకీభూత్వా యయుస్తేఽపి జయినో యుద్ధకాంక్షిణః॥ ॥7॥

అహిర్వృత్రో బలిస్త్వాష్ట్రిర్నముచిః శంబరో మయః।
ఏతే చాన్యే చ బహవో యోద్ధారో బలదర్పితాః॥ ॥8॥

తా॥ బలదర్పితులైన దైత్యులు, దానవులు, రాక్షసులు వారందరును ఏకమై జయశీలురై యుద్ధకాంక్షకలవారై బయల్వెడలిరి (7). అహి, వృత్రుడు, బలి, త్వాష్ట్రి, నముచి, శంబరుడు, మయుడు, వీరు ఇంకను చాలా మంది యోధలు బలదర్పితులై వెడలిరి (8).

మూ॥ అగ్నిరింద్రోఽథ వరుణ స్త్వష్టా పూషా తథాఽ శ్వినౌ।
మరుతో లోకపాలాశ్చ నానాయుద్ధవిశారదాః॥ ॥9॥

తే దానవాః సర్వ ఏవ యామ్యాం వై దిశి సజ్గరే।
అకుర్వన్త మహాయత్నం దక్షిణార్ణవ సంస్థితాః॥ ॥10॥

తా॥ ఇక సురులు, అగ్ని, ఇంద్రుడు మరియు వరుణుడు, త్వష్ట, పూష, ఇంకను అశ్వినులు, మరుద్గణములు, లోకపాలురు, వీరందరును బహువిధములైన యుద్ధములలో ఆరితేరినవారు. వీరందరు యుద్ధమునకు వెడలిరి (9). ఆ దానవులందరును దక్షిణ దిక్కున, దక్షిణపు సముద్రపుటొడ్డున నిలిచి (వ్యూహరచన చేయుచుండి)రి. ఇట్లు దక్షిణ సముద్రపుటొడ్డున యుద్ధమునకై మహాయత్నము చేసిరి (10).

మూ॥ త్రికూటః పర్వతశ్రేష్ఠో రాక్షసానాం పురాఽభవత్।
తద్వనేన యయుః సర్వే తైః సార్ధం దక్షిణార్ణవమ్॥ ॥11॥

సర్వేషాం మేలనం యత్ర పర్వతో మలయస్తు సః।
[1]మలయస్యాపి దేశోఽసౌ దేవారీణామభూత్తథా॥ ॥12॥

దేవానాం గౌతమీతీరే తత్ర సంనిహితః శివః।
ఇతి తేషాం సమాయోగో దేవానా మభవత్కిల॥ ॥13॥

తా॥ మొదట పర్వతశ్రేష్ఠమైన త్రికూటము రాక్షసులకు అధికార నివాసమైయుండెను. అప్పుడు దేవతాగణములన్నియు ఆవనము ద్వారా ఆ దానవులతోపాటు దక్షిణ సముద్రమునకు వచ్చిరి (11). వారందరు ఎక్కడనైతే కలిసిరో (యుద్ధము చేసిరో) అది మలయ పర్వతమయ్యెను. ఆ దేశము దేవశత్రువుల నివాసమై మలయదేశమయ్యెను (12). అచ్చట గౌతమీ నదీతీరమున శివుడు నిత్యము సంనిహితుడై యుండెను. కనుక ఆ దేవతలందరును అచ్చట సమావేశమైరి (13).

1) ఘ.జ. ...యశ్చాపి.

మూ॥ దేవాః స్వరథమారూఢాస్తత్ర తత్ర సమాగమన్।
గౌతమ్యాః సరిదమ్బాయాః పులినే విమలాశయాః॥ ॥14॥

ప్రసన్నాభీష్టదా యా స్యాత్ పితౄణామఖిలస్య తు।
తతో దేవగణాః సర్వే[1]స్తుత్వావ దేవం మహేశ్వరమ్।

అభయం చిన్తయా మాసుస్తే సర్వేఽథ పరస్పరమ్॥ ॥15॥

తా॥ నిర్మలమైన ఆశయముకల సురులు తమ తమ రథముల నధిరోహించి అక్కడక్కడినుండి నదీమ తల్లియైన గౌతమీ పులినమునకు చేరుకొనిరి (14). ప్రసన్నమైన ఆ నది అఖిల పితృగణములకు అభీష్టదయై విలసిల్లుచున్నది. అప్పుడు సురగణములన్నియు దేవుడైన మహేశ్వరుని స్తుతించి తమకు పరస్పరము అభయమును గూర్చి చింతించిరి(15).

దేవా ఊచుః :-

మూ॥ అత్రాప్యుపాయః కోఽస్మాకం నిర్జితానాం పరైర్హఠాత్।
ఏకమేవాత్ర నః శ్రేయో విజయో వాఽథవా మృతిః।
సపత్నైరభిభూతానాం జీవితం ధిఙ్మనస్వినామ్॥ ॥16॥

తా॥ సురులు ఇట్లనిరి :- శత్రువులచే హఠాత్తుగ నిర్జించబడిన మనకిప్పుడిక్కడ ఏమి ఉపాయము? ఒక్కటే మార్గము విజయమో లేక మరణమో మనకు శ్రేయస్కరము సపత్నులచే జయించబడిన మనస్వినుల జీవితము ఛీ నింద్యము(16).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతస్మిన్నంతరే పుత్ర వాగువాచాశరీరిణీ॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఓ పుత్రా! నారదా! ఇంతలో అచ్చట ఆకాశవాణి వినిపించెను (17).

ఆకాశవాగువాచ :-

మూ॥ క్లేశానాలం సురగణా గౌతమీ మాశుగచ్ఛత।
భక్త్యా హరిహరౌ తత్ర సమారాధయతేశ్వరౌ॥ ॥18॥

గోదవర్యా స్తయోశ్చైవ ప్రసాదాత్కింతు దుష్కరమ్॥ ॥19॥

తా॥ ఆకాశవాణి ఇట్లు చెప్పెను :- "ఓ సురగణములారా! వ్యర్థముగా క్లేశమును పొందవద్దు. శీఘ్రముగ గౌతమీనదికి వెళ్లుడు. అక్కడ ఈశ్వరులైన హరిహరులను ఆరాధించుడు. గోదావరియొక్క మరియు వారిరువురియొక్క అనుగ్రహముచే దుష్కరమేమి కలదు" అని (18, 19).

బ్రహ్మోవాచ :-

మూ॥ ప్రసన్నాభ్యాం హరీశాభ్యాం దేవా జయమభీప్సితమ్।
అవాప్య సర్వతో జగ్ముః పాలయన్తో దివౌకసః॥ ॥20॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ప్రసన్నులైన హరిహరుల వలన సురులు వారికిష్టమైన విజయమును పొందిరి. అనంతరము వారివారి స్థానములకు వెళ్లిరి. స్వర్గవాసులను పాలించుచుండిరి (20).

1) ఘ.చ. ...త్వా విష్ణుమహేశ్వరౌ, అభేదంచి....

మూ॥ యత్ర దేవాగమో జాతఃతత్తీర్థం తేన విశ్రుతమ్।
దేవాగమం ప్రశంసన్తి మునయస్తత్త్వ దర్శినః॥ ॥21॥

తత్రాశీతి సహస్రాణి శివలిఙ్గాని నారద।
దేవాగమః పర్వతోఽసౌ ప్రియ[1] ఇత్యపి కథ్యతే।
తతః ప్రభృతి తత్తీర్థం దేవప్రియమతోవిదుః॥ ॥22॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే దేవాగమ తీర్థవర్ణనం నామ షష్ట్యధిక శతతమోఽధ్యాయః॥
గౌతమీ మాహాత్మ్యే ఏకనవతితమోఽధ్యాయః॥

తా॥ ఎచ్చట దేవతల ఆగమనము కలిగెనో ఆ తీర్థము వారిపేర దేవాగమ తీర్థమని ప్రసిద్ధమైనది. తత్త్వదర్శులైన మునులు ఆ దేవాగమ తీర్థమును ప్రశంసింతురు (21). అచ్చట ఎనుబది వేల శివలింగములు కలవు. ఓ నారదా! దేవాగమమను పర్వతము దేవప్రియమనియు చెప్పబడుచున్నది. అప్పటి నుండి ఆ తీర్థము దేవాగమమని దేవప్రియమనియు చెప్పబడుచున్నది (22). (ఇదియే మంత్రపురి మంథెనలోని గోదావరి మధ్యలో గల సహస్రలింగ క్షేత్రము)

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున దేవాగమ తీర్థవర్ణనం అను పేరుగల నూట అరువదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున తొంబది ఒకటవ అధ్యాయము.

1) ఘ. యక్ళచ్చాపి

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ద్వినవతితమోఽధ్యాయః

92. కుశతర్పణ తీర్థ వర్ణనమ్

(ఇదియే ప్రణీతాసంగమ కాళేశ్వర తీర్థము)

బ్రహ్మోవాచ :-

మూ॥ కుశతర్పణమాఖ్యాతం ప్రణీతాసఙ్గమం తథా।
తీర్థం సర్వేషు లోకేషు భుక్తిముక్తిప్రదాయకమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- కుశతర్పణ తీర్థమనియు మరియు ప్రణీతా సంగమ తీర్థమనియు చెప్పబడు తీర్థము భుక్తి ముక్తి ప్రదాయకమై సర్వలోకములలో వినుతికెక్కినది (1).

మూ॥ తస్య స్వరూపం వక్ష్యామి శృణు పాపహరం శుభమ్।
వింధ్యస్య దక్షిణే పార్శ్వే సహ్యో నామ మహాగిరిః॥ ॥2॥

యదంఘ్రిభ్యోఽ భవన్నద్యో గోదాభీమరథీముఖాః।
యత్రాఽ భవత్తద్విరజమేకవీరా చ యత్ర సా॥ ॥3॥

న తస్య మహిమా కైశ్చిదపి శక్యోఽ నువర్ణితుమ్।
తస్మిన్గిరౌ పుణ్యదేశే శృణు నారద! యత్నతః॥ ॥4॥

తా॥ ఆ కుశతర్పణ తీర్థ స్వరూపమును చెప్పెదను. నారదా! వినుము. ఇది పాపహారమును, శుభమును ఐనది. వింధ్యపర్వతపు దక్షిణ పార్శ్వమున సహ్యపర్వతమను మహాగిరి కలదు (2). దాని పాదముల నుండి గోదా, భీమరథీ మొదలుగాగల నదులు కలిగెను. మరియు అచ్చట ప్రసిద్ధములైన విరజా, ఏకవీరా అను నదులును ఉన్నవి (3). దాని మహిమను వర్ణించ ఎవరికిని శక్యముగాదు. ఆ పర్వతమునందలి పుణ్యదేశమందలి మహిమ వర్ణించరానిది. ఓ నారదా! శ్రద్ధగా వినుము (4).

మూ॥ గుహ్యా ద్గుహ్యతరం వక్ష్యే సాక్షాద్వేదోదితం శుభమ్।
యన్న జానన్తి మునయో దేవాశ్చ పితరోఽ సురాః॥ ॥15॥

తదహం ప్రీతయేవక్ష్యే శ్రవణాత్సర్వకామదమ్।
పరః స పురుషో జ్ఞేయా హ్యవ్యక్తోఽ క్షర ఏవ తు॥ ॥16॥

తా॥ సాక్షాత్తు వేదమునందు చెప్పబడిన శుభకరమైన రహస్యములకెల్ల రహస్యమైన విషయమును చెప్పెదను. దానిని మునులుగాని, దేవతలుగాని, పితరులుగాని, అసురులుగాని యెరుంగరు (5). అట్టి దానిని నీ ప్రీతికై చెప్పెదను. అది వినుటవలన సకలేప్సితములీడేరును. అతడు పరమ పురుషుడు. పరుడు. అవ్యక్తుడు. అక్షరుడును అని ఎరుంగనగును (6).

మూ॥ అపరశ్చ క్షరస్తస్మాత్ప్రకృత్యన్విత ఏవ చ।
నిరాకారాత్సావయవః పురుషః సమజాయత॥ ॥7॥

తస్మాదాపః సముద్భూతా అద్భ్యశ్చ పురుషస్తథా।
తాభ్యామబ్జం సముద్భూతం తత్రాహమభవం మునే॥ ॥8॥

తా॥ అతని నుండి అపరుడు, క్షరుడు, ప్రకృత్యన్వితుడు కలిగెను. నిరాకారుడైన పురుషుని వలన సావయవుడైన పురుషుడు కలిగెను (7). అతని వలన నీరు కలిగినది. ఆ నీటినుండి పురుషుడు, అట్లే ఆ రెంటి నుండి కమలము పుట్టినది. నారదా! ఆ కమలమున నేను జన్మించితిని (8).

మూ॥ పృథివీ వాయురాకాశ ఆపో జ్యోతిస్తథైవ చ।
ఏతే మత్తః పూర్వతరా ఏకదైవాఽ భవన్మునే॥ ॥9॥

ఏతానేవ ప్రపశ్యామి నాన్యత్స్థావరజఙ్గమమ్।
నైవ వేదస్తదా చాఽ ఽవాసన్నాహం దృష్టాఽ స్మి కించన॥ ॥10॥

తా॥ పృథివీ, వాయువు, ఆకాశము, జలము, తేజస్సు, అనుపఞ్చ మహాభూతములు నాకంటె (బ్రహ్మకంటె) మిక్కిలి పూర్వములు ఇవి అన్నియు ఒకేసారి పుట్టినవి. ఓ నారదా! వీనిని మాత్రమే చూచుచున్నాను. ఇంతకే వేరుగ

స్థావరజఙ్గమములేవియు నాకు అగుపడలేదు. అప్పుడు వేదములు కూడా లేకుండెను. నేను దేనికిని ద్రష్టను కాకుంటిని **(9, 10)**.

మూ॥ యస్మాదహం సముద్భూతో న పశ్యేయం తమప్యథ।
తూష్ణీం స్థితే మయి తదా అశ్రౌషం వాచముత్తమామ్॥ ॥**11**॥

తా॥ నేను దేనినుండి పుట్టితినో దానిని కూడ అప్పుడు చూడకుంటిని. అట్టి తరి నేను అవాక్కునై ఊరకే ఉండగ ఒక ఉత్తమమైన వాక్కును వింటిని **(11)**.

ఆకాశవాణ్యువాచ :-

మూ॥ బ్రహ్మన్‌కురు జగత్సృష్టిం స్థావరస్య చరస్య చ॥ ॥**12**॥

తా॥ ఆకాశవాణి ఇట్లు చెప్పెను :- "ఓ బ్రహ్మా! స్థావర-జఙ్గమాత్మకమై జగత్‌సృష్టి గావించుము" అని **(12)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ తతోఽహమబ్రవం వాచం [1]పరుషాం తత్ర నారద।
కథం ప్రక్ష్యే క్వ వా ప్రక్ష్యే కేన ప్రక్ష్య ఇదం జగత్॥ ॥**13**॥

సైవ వాగబ్రవీద్దేవీ ప్రకృతిఽ ర్యాభిధీయతే।
విష్ణునా ప్రేరితా మాతా జగదీశా జగన్మయీ॥ ॥**14**॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఓ నారదా! అప్పుడు నేను కఠినమైన వాక్కును ఇట్లు పలికితిని. ఈ జగత్తును ఎట్లు సృష్టించితును? ఎక్కడ సృష్టించితును? దేనితో సృష్టి చేయుదును? అని. ఈ మాటలు విని విష్ణువుచే ప్రేరితమైనట్టి జగదధీశయు, జగన్మయియు ఐన మాతయగు ఆ వాగ్దేవి, ఏ దేవిని ప్రకృతియనియు పిలుతురో ఆ దేవి ఇట్లనెను **(13, 14)** -

ఆకాశవాగువాచ :-

మూ॥ యజ్ఞం కురు తతః శక్తిస్తే భవిత్రీ న సంశయః।
యజ్ఞో వై విష్ణురిత్యేషా శ్రుతిర్బ్రహ్మన్‌సనాతనీ॥ ॥**15**॥

కిం యజ్ఞానామసాధ్యం స్యాదిహ లోకే పరత్రచ॥ ॥**16**॥

తా॥ ఆకాశవాని ఇట్లనెను :- యజ్ఞమును చేయుము. దానివలన నీకు శక్తి కలుగును. సంశయము లేదు. ఓ బ్రహ్మా! "యజ్ఞమే విష్ణువని కదా" సనాతన శ్రుతి చెప్పుచున్నది **(15)**. యజ్ఞము నాచరించిన యజమానికి ఈ లోకమున గాని, పరలోకమున గాని అసాధ్యమేమి కలదు **(16)**.

బ్రహ్మోవాచ :-

మూ॥ పునస్తామబ్రవం దేవీం క్వ వా కేనేతి తద్వద।
యజ్ఞః కార్యో మహాభాగే తతః సోవాచ మాం ప్రతి॥ ॥**17**॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- మరల నేను ఆ దేవితో "ఓ మహాభాగురాలా! యజ్ఞము ఎచ్చట చేయవలెను? దేనితో చేయనగును? అది చెప్పుము" అని అడిగితిని. అప్పుడు ఆ దేవి నాతో ఇట్లు నుడివినది **(17)**.

ఆకాశ వాగువాచ :-

మూ॥ ఓంకారభూతా యా దేవీ మాతృకల్పా జగన్మయీ।
కర్మభూమౌ యజస్వేహ యజ్ఞేశం యజ్ఞపూరుషమ్॥ ॥18॥

స ఏవ సాధనం తే స్యాత్తేన త్వం యజ సువ్రత।
యజ్ఞః స్వాహా స్వధా మన్త్రాః బ్రాహ్మణా హరిరాదికమ్॥ ॥19॥

హరిరేవాఖిలం తేన సర్వం విష్ణురవాప్యతే॥ ॥20॥

తా॥ ఆకాశవాణి చెప్పెను :- ఓంకారభూతమైన ఏ దేవి మాతృకల్పమై జగన్మయియై విలసిల్లుచున్నదో అట్టి దానిచే కర్మభూమియైన మర్త్యలోకమున యజ్ఞేశుడైన యజ్ఞపురుషుని గూర్చి యాగము చేయుము. ఓ సువ్రతా! అతడే నీకు సాధనమగుగాక. అందుచేత నీవు యజ్ఞము చేయుము. స్వాహా, స్వధా మన్త్రములు, బ్రాహ్మణులు మరియు హవిస్సు మొదలైనవన్నియును యజ్ఞమే. అంతయు విష్ణువే. కావున అంతయు విష్ణువు చేతనే పొందబడును **(19, 20).**

బ్రహ్మోవాచ :-

మూ॥ పునస్తామబ్రవం దేవీం కర్మభూః క్వ విధీయతే?
తదా నారద నైవాఽఽసీద్భాగీరథ్యథ నర్మదా॥ ॥21॥

యమునా నైవ తాపీ సా సరస్వత్యథ గౌతమీ।
సముద్రో వా నదః కశ్చిన్న సరః సరితోఽమలాః।
సా శక్తిః పునరప్యేవం మామువాచ పునః పునః॥ ॥22॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- మరల ఆ దేవిని "కర్మభూమి ఎచ్చట నున్నది?" అని అడిగితిని. అప్పుడు ఓ నారదా! "భాగీరథి, నర్మద, యమున, తాపీ లేదా సరస్వతి మరియు గౌతమి కావు. ఏ సముద్రము, నదములు, సరోవరములు, లేదా నిర్మల జలములు గల నదులు కూడా కావు. ఆ శక్తి మరల నన్ను గూర్చి మరల మరల ఇట్లు చెప్పెను **(21, 22).**

దైవీ వాగువాచ :-

మూ॥ సుమేరోర్దక్షిణేపార్శ్వే తథా హిమవతోగిరేః।
దక్షిణే చాపి విన్ధ్యస్య సహ్యాచ్చైవాథ దక్షిణే।
సర్వస్య సర్వకాలే తు కర్మభూమిః శుభోదయా॥ ॥23॥

తా॥ దైవీవాక్కు ఇట్లు చెప్పెను :- సుమేరు గిరికి దక్షిణ తీరమున, మరియు హిమాలయము, విన్ధ్య మరియు సహ్య పర్వతములకు దక్షిణ భూమి అందరికి, సర్వదా శుభమొసంగెడు కర్మభూమి **(23).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తత్తు వాక్యమథో శ్రుత్వా త్యక్త్వామేరుం మహాగిరిమ్।
తం ప్రదేశమథాఽఽగత్య స్థాతవ్యం క్వేత్యచిన్తయమ్।
తతో మామబ్రవీత్సైవ విష్ణోర్వాణ్యశరీరిణీ॥ ॥24॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు ఆ వాక్యమును విని మహాగిరియైన మేరుపర్వతమును వదిలిపెట్టి దైవవాక్కు చెప్పిన ఆ ప్రదేశమునకు వచ్చి ఎచ్చట నిలువ తగునని చింతించితిని. అప్పుడు అశరీరినియైన విష్ణువుయొక్క వాక్కు నన్ను గూర్చి చెప్పెను (24).

ఆకాశవాగువాచ :-

మూ॥ ఇతో గచ్ఛ ఇతస్తిష్ఠ తథో పవిశ చాత్ర హి।
సంకల్పం కురు యజ్ఞస్య స తే యజ్ఞః సమాప్యతే॥ ॥25॥

కృతే చైవాథ సంకల్పే యజ్ఞార్థే సురసత్తమ।
యద్వదన్త్యఖిలా దేవా విధ్యై[1] తత్తత్సమాచార॥ ॥26॥

తా॥ ఆకాశవాణి ఇట్లనెను :- ఇటువైపు వెళ్లుము. ఇటువైపు నిలువుము. మరియు ఇచ్చట కూర్చుండుము. యజ్ఞమునకు సంకల్పించుము. ఆ నీ యజ్ఞము పూర్తిగాగలదు (25). అప్పుడు నీ యొక్క యజ్ఞము కొరకైన సంకల్పము పూర్తికాగా ఓ సురసత్తమా! అప్పుడు అఖిల వేదములు విధికొరకై ఏమి చెప్పునో అది నీవు ఆచరించుము (26).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతిహాస పురాణాని యదన్యచ్ఛబ్దగోచరమ్।
స్వతో ముఖే[2] మమ ప్రాయాదభూచ్చ స్మృతిగోచరమ్॥ ॥27॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఇతిహాసములు, పురాణములు మొదలుగాగలవి, ఏవైతే ఇతర శబ్దగోచరమైనవి, అన్నియు స్వతహాగా నా ముఖమున చేరినవి. మరియు అవి అన్నియును మెల్లమెల్లగా నా స్మృతి గోచరత్వము పొందినవి (27).

మూ॥ వేదార్థశ్చ మయా సర్వో జ్ఞాతోఽసౌ తత్క్షణేన చ।
తతః పురుషసూక్తం తదస్మరం లోకవిశ్రుతమ్॥ ॥28॥

యజ్ఞోపకరణం సర్వం తదుక్తం చ త్వకల్పయమ్।
తదుక్తేన ప్రకారేణ యజ్ఞపాత్రాణ్యకల్పయమ్॥ ॥29॥

అహం స్థిత్వా యత్ర దేశే శుచిర్భూత్వా యతాత్మవాన్।
దీక్షితో విప్రదేశోఽసౌ మన్నామ్నా తు ప్రకీర్తితః॥ ॥30॥

తా॥ అదే క్షణమున ఈ వేదార్థమంతయు నాచే ఎరుంగబడినది. అనంతరము లోకవిశ్రుతమైన ఆ పురుష సూక్తమును స్మరించితిని (28). దానిలో చెప్పబడిన సమస్త యజ్ఞోపకరణమును కల్పించుకొంటిని. దానిలో చెప్పబడిన విధముగ యజ్ఞపాత్రములను కూడ కల్పించుకొంటిని (29). నేను ఏ దేశమున నిలిచి శుచియై యతాత్ముడనై దీక్ష గైకొంటినో, అట్టి విశిష్టమైన ప్రదేశము నాపేర కీర్తించబడుచున్నది (30).

మూ॥ మద్దేవయజనం పుణ్యం నామ్నా బ్రహ్మగిరిః స్మృతః।
[3]చతురశీతిపర్యన్తం యోజనాని మహామునే॥ ॥31॥

మద్దేవయజనం పుణ్యం పూర్వతో బ్రహ్మణో గిరేః।
తత్ర మధ్యే వేదికా స్యాత్[4]గార్హపత్యోస్యదక్షిణే।। ॥32॥

తత్ర చాఽఽహవనీయస్య ఏవమగ్నీంస్త్వకల్పయమ్।

1) గ.విధినా తత్స. 2) ఘ.చ. ముఖమ్. 3) జ. ....తుర్వింశతి.... 4) ఘ.జ.చ. ....పత్యస్య.

తా॥ ఓ మహామునీ! నారదా! బ్రహ్మగిరియను పేర నా దేవయజనము పుణ్యమైనదిగా చెప్పబడినది. బ్రహ్మగిరికి పూర్వభాగమున ఎనుబదినాలుగు యోజనముల వరకు నా పుణ్యమైన దేవయజనముగలదు. దాని మధ్య ఒక వేదిక నిర్మించబడినది. దానికి దక్షిణమున గార్హపత్యాగ్ని స్థాపించబడినది. అక్కడే ఆహవనీయాగ్నియు స్థాపింపచేయబడినది. ఇట్లు అగ్నులు కల్పించబడినవి **(31, 32 & $^1/_2$)**.

మూ॥ వినా పత్న్యా న సిద్ధ్యేత యజ్ఞః శ్రుతినిదర్శనాత్।। ॥33॥

శరీర మాత్మనోఽహం వై ద్వేధా చాకరవం మునే।
పూర్వార్ధేన తతః పత్నీ మమాఽభూద్యజ్ఞసిద్ధయే।। ॥34॥

ఉత్తరేణ త్వహం [1]తద్వదర్ధో జాయా ఇతిశృతేః।
కాలం వసన్త ముత్కృష్టమాజ్య రూపేణ నారద।। ॥35॥

అకల్పయం తథా చేధ్మం గీష్మం చాపి శరద్ధవిః।
ఋతం చ పావృషం పుత్ర తదా బర్హిరకల్పయమ్।। ॥36॥

తా॥ "పత్నిలేకుండ యజ్ఞము సిద్ధించదుగాక" అని శ్రుతి చెప్పుట వలన ఓ మునీ! నేను నా శరీరమును రెండు భాగములు చేసితిని. అనంతరము పూర్వార్ధముచే యజ్ఞసిద్ధికై నా పత్నిని చేసితిని **(33, 34)**. శరీరము యొక్క ఉత్తరార్ధముచే నేనుంటిని. "అర్ధము జాయ అగుచున్నది" అని శ్రుతి వలన అట్లు చేసితిని. ఉత్కృష్టమైన వసన్తము ఆజ్యరూపముగ సృష్టించబడినది **(35)**. ఓ నారదా! పుత్రా! అట్లే గ్రీష్మమును ఇధ్మము (సమిధలు)గా కల్పించితిని. శరత్తును హవిస్సుగ చేసితిని. వర్షఋతువును కుశములనుగా చేసితిని **(36)**.

మూ॥ ఛందాంసి సప్త వై తత్ర తదా పరిధయోఽభవన్।
కలాకాష్ఠానిమేషా సమిత్పాత్రకుశాః స్మృతాః।। ॥37॥

తా॥ అనంతరము సప్త ఛందములు అక్కడ అప్పుడు పరిధులయ్యెను. కలలు, కాష్ఠములు, నిమేషములు (సమయ పరిమాణములు) సమిధలు, పాత్రములు కుశములు (దర్భలు) అయినవి **(37)**.

మూ॥ యోఽనాదిశ్చ త్వనన్తశ్చ స్వయం కాలోఽభవత్తదా।
యూపరూపేణ దేవర్షే యోక్తుంచ పశుబన్ధనమ్।। ॥38॥

తత్త్వాదిత్రిగుణాః పాశా నైవ తత్రాభవత్పశుః।
తతో-హమబ్రవం వాచం వైష్ణవీ మశరీరిణామ్।। ॥39॥

వినైవ పశునా నాయం యజ్ఞః పరిసమాప్యతే।
తతో మామవదద్దేవీ సైవ నిత్యాఽశరీరిణీ।। ॥40॥

తా॥ అప్పుడు ఓ దేవర్షీ! నారదా! అనాదియు, అనన్తమును అగు కాలము ఏదికలదో అది స్వయముగా యూపస్తంభ రూపమును - పశుబంధన సాధనమైన యోక్త్రముగా ఐనది (38). సత్త్వ - రజ - స్తమములను త్రిగుణములు పాశములయ్యెను. అచ్చట పశువులేకుండెను. అప్పుడు అశరీరమైన వైష్ణవ వాణిని అడిగితిని (39) - "యజ్ఞపశువు లేకుండగ ఈ యజ్ఞము పరిసమాప్తి కాదుగదా" అని. అప్పుడా నిత్యమైన అశరీరవాణీదేవి నన్ను గుర్చి చెప్పెను(40).

1) క. ...దర్భం...జా

ఆకాశవాగువాచ :-

మూ॥ పౌరుషేణాఽథ సూక్తేన స్తుహి తం పురుషం పరమ్॥ ॥41॥

తా॥ "పురుషసూక్తముచే ఆ పరుడైన పురుషుని స్తుతించుము" అని ఆకాశవాణి చెప్పెను (41).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా స్తూయమానే దేవదేవే జనార్దనే।
మమ చోత్పాదకే భక్త్యా సూక్తేన పురుషస్య హి॥ ॥42॥

సా చ మామబ్రవీద్దేవీ బ్రహ్మన్మాం త్వం పశుం కురు।
తదా విజ్ఞాయ పురుషం జనకం మమ చావ్యయమ్॥ ॥43॥

కాలయూపస్య పార్శ్వే తం గుణపాశైర్నివేశితమ్।
బర్హిస్థితమహంపౌక్షం పురుషం జాతమగ్రతః॥ ॥44॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- అట్లేనని ఆకాశవాణి పలుకులంగీకరించి నా తండ్రియైన దేవదేవుడగు జనార్దనుని భక్తితో పురుష సూక్తముచే స్తుతించగా (42) అప్పుడు ఆ అశరీరవాణి నన్ను "ఓ బ్రహ్మా! నన్ను యజ్ఞపశువునుగా కల్పించుకొనుము" అని పలికెను. అప్పుడు నా జనకుడైన అన్యయుడగు పురుషునిగా ఎరింగి కాలస్వరూపమైన యూపము యొక్క ప్రక్కన తత్త్వాది గుణపాశములచే బద్ధుడై దర్భలపై కూర్చునియున్న జన్మించిన పురుషుని చూచి ప్రోక్షించితిని (43, 44)

మూ॥ ఏతస్మిన్నన్తరే తత్ర తస్మాత్సర్వమభూదిదమ్।
బ్రాహ్మణాస్తు ముఖాత్తస్యాఽభవన్బాహ్వోశ్చ క్షత్రియాః॥ ॥45॥

ముఖాదిన్ద్ర స్తథాఽగ్నిశ్చ శ్వసనః ప్రాణతోఽభవత్।
దిశః శ్రోత్రాత్తథా శీర్ణ్ణః సర్వాః స్వర్గోఽభవత్తదా॥ ॥46॥

మనసశ్చన్ద్రమా జాతః సూర్యోఽభూచ్చక్షుషస్తథా।
అన్తరిక్షం తథా నాభేరూరుభ్యాం విశ ఏవ చ॥ ॥47॥

తా॥ అంతలో అక్కడ ఆ పరమపురుషుని నుండి ఈ చరాచరము కలిగినది - అతని ముఖము నుండి బ్రాహ్మణులు పుట్టిరి. బాహువుల నుండి క్షత్రియులు కల్గిరి (45). ముఖము నుండి అట్లే ఇంద్రుడు అగ్నియు పుట్టిరి. ప్రాణము నుండి వాయువు కలిగెను. శ్రోత్రము నుండి దిక్కులు అట్లే శిరము నుండి సమస్తస్వర్గము ఏర్పడెను (46). మనస్సు నుండి చంద్రుడు పుట్టెను. నేత్రము నుండి సూర్యుడు జనించెను. మరియు నాభి నుండి అంతరిక్షము, ఊరువుల నుండి దిక్కులు కల్గెను (47).

మూ॥ పద్భ్యాం శూద్రశ్చ సఞ్జాతస్తథా భూమిరజాయత।
ఋషయో రోమకూపేభ్య ఓషధ్యః కేశతోఽభవన్॥ ॥48॥

గ్రామ్యారణ్యాశ్చ [1]పశవో నఖ్యేభ్య [2]స్సర్వతోఽభవన్।
కృమికీటపతఙ్గాది పాయూపస్థాదజాయత॥ ॥49॥

1) క. శవస్తత్థేభ్యః. 2) ఘ. మఖేభ్యః.

స్థావరం జఙ్గమం కించిత్ దృశ్యాఽదృశ్యం [1]చ కించన।
తస్మాత్సర్వమభూద్దేవా మత్తశ్చాప్యభవన్పునః।
ఏతస్మిన్నన్తరేసైవ విష్ణోర్వాగబ్రవీచ్చ మామ్॥ ॥50॥

తా॥ పాదముల నుండి శూద్రుడు మరియు భూమి పుట్టెను. రోమకూపముల నుండి ఋషులుద్భవించిరి. కేశముల నుండి ఓషధులు జనించెను (48). అన్ని నఖముల నుండి గ్రామ్యములు, వన్యములు, పశువులు కలిగెను. పాయూపస్థము (గుదము-లింగము)ల నుండి క్రిమి-కీటకములు పక్షులు మొదలైనవి కలిగెను (49). ఆ దేవదేవుని నుండి స్థావర-జఙ్గమాది ఏ దృశ్యాదృశ్యము కలదో అది అంతయు కలిగెను. సకల దేవతలు నా వలన పుట్టిరి. ఇంతలో ఆ వైష్ణవమైన వాక్కు నన్ను ఉద్దేశించి ఇట్లు వెల్వడెను (51).

ఆకాశవాగువాచ :-

మూ॥ సర్వం సంపూర్ణముభవత్సృష్టిర్జాతా తేవప్సితా।
ఇదానీం జుహుధి హ్యగ్నౌ పాత్రాణి చ సమాని చ॥ ॥51॥

విసర్జయ తథా యూపం ప్రణీతాంచ కుశాంస్తథా।
ఋత్విగ్రూపం యజ్ఞరూపముద్దేశ్యం ధ్యేయమేవ చ॥ ॥52॥

స్రువం చ పురుషం పాశాన్సర్వం బ్రహ్మన్విసర్జయ॥ ॥53॥

తా॥ ఆకాశవాక్కు ఇట్లు చెప్పెను :- "సర్వము సంపూర్ణమయ్యెను. నీవు కోరుకుంటున్న సృష్టియు జరిగినది. ఇప్పుడు అగ్నియందు హవనము చేయుము. పాత్రలను అన్నింటిని కూడా విసర్జించుము. అట్లే యూపమును, ప్రణీతా-పాత్ర-కుశాదులను విసర్జించుము. ఓ బ్రహ్మా ఋత్విగ్రూపమును, యజ్ఞరూపమును, ఉద్దేశ్యమును, మరియు ధ్యేయమును, స్రువమును, పురుషుని, పాశములను సర్వము విసర్జించుము" (51-53).

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్వాక్సమకాలం తు క్రమశో యజ్ఞయోనిషు।
గార్హపత్యే దక్షిణాఽగ్నౌ తథా చైవ మహామునే॥ ॥54॥

పూర్వస్మిన్నపి చైవాఽగ్నౌ క్రమశో జుహ్వతస్తదా।
తత్ర తత్ర జగద్యోనిమనుసంధాయ పూరుషమ్॥ ॥55॥

మన్త్రపూతం శుచిః సమ్యగ్యజ్ఞదేవో జగన్మయః।
లోకనాథో విశ్వకర్తా కుణ్డానాం తత్ర సన్నిధౌ॥ ॥56॥

శుక్లరూపధరో విష్ణుర్భవేదాహవనీయకే।
శ్యామో విష్ణుర్దక్షిణాగ్నేః పీతో గృహపతేః కవేః॥ ॥57॥

సర్వకాలం తేషు విష్ణురతో దేశేషు సంస్థితః।
న తేన రహితం కించిద్విష్ణునా విశ్వయోనినా॥ ॥58॥

1) ఘు.జ. దృశ్యాది కిం.

తా॥ బ్రహ్మ చెప్పెను :- ఆకాశవాణి పలుకులు ముగిసినంతనే క్రమముగా యజ్ఞకుండములలో - గార్హపత్యాగ్ని - దక్షిణాగ్నులలో అట్లే పూర్వాగ్ని యందును క్రమముగా ఆయా స్థానములందు జగత్సృష్టను, మన్త్రపూతుడైన పురుషని అనుసంధానము గావించి హవనము చేయ నారంభించెను (54, 55). అక్కడ యజ్ఞకుండముల సమీపమందు పవిత్రుడైన, జగన్మయుడు, లోకనాథుడు, విశ్వకర్త, యజ్ఞదేవుడు, సర్వవ్యాప్తినైన విష్ణువు ఆహవనీయాగ్నియందు శుక్లరూపధరుడైయ్యెను. దక్షిణాగ్నియందు శ్యామవర్ణుడైన విష్ణువు, గార్హపత్యాగ్ని నుండి పీతవర్ణుడైన విష్ణువు కలిగెను (56, 57). సర్వదా ఆయా దేశములయందు విష్ణువు నివసించెను. అందువలన విశ్వయోనియైన ఆ విష్ణుమూర్తిచే రహితమైన ఏ ఒక్క దేశము కూడ లేదు (58).

మూ॥ ప్రణీతాయాః ప్రణయనం మైత్రైశ్చాకరవం తతః।
ప్రణీతోదకమప్యేతత్ప్రణీతేతి నదీ శుభా॥ ॥59॥

వ్యసర్జయం ప్రణీతాం తాం మార్జయిత్వా కుశైరథ।
మార్జనే క్రియమానే తు ప్రణీతోదకబిన్దవః॥ ॥60॥

పతితాస్తత్రతీర్థాని జాతాని గుణవన్తి చ।
సఞ్జాతా మునిశార్దూల స్నానాత్క్రతుఫలప్రదా॥ ॥61॥

తా॥ అనంతరము మన్త్రములచే ప్రణీతను సృష్టించితిని. ఈ ప్రణీతోదకమే శుభమైన ప్రణీతానదియు ఐనది (59). అటుతర్వాత దర్భలచే మార్జనచేసి ఆ ప్రణీతను వదిలిపెట్టితిని. మార్జన చేయుచుండగ ప్రణీతయొక్క జలబిందువులు ఎచ్చటెచ్చట పడినవో అచ్చటచ్చట తీర్థములైనవి. అవి మిక్కిలి గుణవన్తములు ఐనవి. ఓ మునిశార్దూలా! అవి స్నానమాత్రమున క్రతు ఫలముల నొసంగునవి (60, 61).

మూ॥ యాఽలంకృతా సర్వకాలం దేవదేవేన శార్ఙ్గిణా।
సోపాన పఙ్క్తిః సర్వేషాం వైకుంఠారోహణాయ సా॥ ॥62॥

సం మార్జితాః కుశా యత్ర పతితా భూతలే శుభే।
కుశతర్పణమాఖ్యాతం బహుపుణ్యఫలప్రదమ్॥ ॥63॥

తా॥ ఏ పుణ్యనదియైతే దేవదేవుడైన విష్ణుమూర్తిచే సర్వకాలము అలంకరించబడి యున్నదో అట్టి ఈ నది సర్వజనులకు వైకుంఠమునధిరోహించుటకు సోపాన పంక్తి యగుచున్నది (62). సంమార్జితములైన దర్భలు ఎచ్చట పడవేయబడినవో అట్టి శుభమైన భూతలము బహుపుణ్యఫలప్రదమైన కుశతర్పణ తీర్థమని పేర్కొనబడినది (63).

మూ॥ కుశైశ్చ తర్పితాః సర్వే కుశతర్పణముచ్యతే।
పశ్చాచ్చ సఙ్గతా తత్ర గౌతమీ కారణాన్తరాత్॥ ॥64॥

[1]ప్రణీతాయాం మహాబుద్ధే ప్రణీతాసఙ్గమోఽభవత్।
కుశతర్పణదేశే తు తత్తీర్థం కుశతర్పణమ్॥ ॥65॥

1) చ. ప్రణీతయా....

తా॥ కుశములచే అచ్చట అందరును తృప్తి పొందించబడినందున అది కుశతర్పణమని చెప్పబడుచున్నది. అనంతరము కారణాంతరమున గౌతమీనది అచ్చట సంగమించినది (64). ఓ మహాబుద్ధి కలవాడా! ప్రణీతానదితో గౌతమీ నదియొక్క సంగమము కలిగిన చోటు ప్రణీతాసఙ్గమ తీర్థమని చెప్పబడుచున్నది. కుశతర్పణము కలిగిన చోటును కుశతర్పణ తీర్థమని చెప్పుదురు. (65)

మూ॥ తత్రైవ కల్పితో [1]యూపో మయా విన్ధ్యస్య చోత్తరే।
విసృష్టో లోకపూజ్యోఽసౌ విష్ణోరాసీత్సమాశ్రయః॥ ॥66॥

అక్షయశ్చాభవద్భీమాన్ అక్షయోఽసౌ వటోఽభవత్।
నిత్యశ్చ [2]కాలరూపోఽసౌ స్మరణాత్క్రతుపుణ్యదః॥ ॥67॥

తా॥ వింధ్య పర్వతపు ఉత్తరమున నాచే యూపస్తంభము కల్పించబడి వదిలివేయబడిన ఆ చోటే లోకపూజ్యమైన విష్ణువునకు ఆశ్రయమయ్యెను (66). ఆ పూజ్యమైన అక్షరమైన యూపము అక్షయమైన వటవృక్షమైనది. నిత్యము, కాలరూపమైన ఆ వటవృక్షము స్మరణమాత్రముననే క్రతుపుణ్యము నొసంగును (67).

మూ॥ మద్దేవయజనం చేదం దణ్డకారణ్యముచ్యతే।
సంపూర్ణే తు క్రతౌ విష్ణుర్మయా భక్త్యా ప్రసాదితః॥ ॥68॥

యో విరాడుచ్యతే వేదే యస్మాన్మూర్తమజాయత।
యస్మాచ్చ మమ చోత్పత్తిర్యస్యేదం వికృతం జగత్॥ ॥69॥

తా॥ ఈ నాయొక్క దేవయజనము దండకారణ్యమని చెప్పబడుచున్నది. క్రతువు సంపూర్ణము కాగా నేను భక్తితో విష్ణువును ప్రసన్నము గావించుకొంటిని (68). ఎవడు వేదములలో విరాట్ పురుషుడని చెప్పబడుచున్నాడో, ఎవని వలన మూర్తిమంతమైన ఈ జగత్తు పుట్టినదో, ఎవనివలన నా జన్మము కలిగినదో, ఈ జగత్తు ఎవని యొక్క వికృతమో (69) –

మూ॥ తమహం దేవదేవేశమభివన్ద్య వ్యసర్జయమ్।
యోజనాని చతుర్వింశన్మద్దేవ యజనం శుభమ్॥ ॥70॥

తస్మాదద్యాపి కుణ్డాని సన్తి చ త్రీణి నారద।
యజ్ఞేశ్వరస్వరూపాణి విష్ణోర్వై చక్రపాణినః॥ ॥71॥

తతః ప్రభృతి చాఽఽఖ్యాతం మద్దేవయజనం చ తత్।
తత్రస్థాః కృమికీటాదిః సోఽప్యన్తే ముక్తిభాజనమ్॥ ॥72॥

తా॥ అట్టి దేవదేవేశుని నమస్కరించి విసర్జన చేసితిని. ఇరువదినాల్గు యోజనములు గల నా దేవయజనము శుభమైనది (70). ఓ నారదా! కాబట్టి నేటికిని అక్కడ మూడు కుండములున్నవి. యజ్ఞేశ్వర, విష్ణు, చక్రపాణి స్వరూపములు (71). అప్పటి నుండి అది బ్రహ్మదేవయజనమని ప్రసిద్ధమైనది. అక్కడ నుండెడు క్రిమికీటాదులు సహితము అన్తమున ముక్తిని పొందును (72).

1) క. యజో. 2) ఘ.చ. ....లయాపో.....

మూ॥ ధర్మబీజం ముక్తిబీజం దణ్డకారణ్యముచ్యతే।
విశేషాద్గౌతీమశ్లిష్టో దేశః పుణ్యతమోఽభవత్॥ ॥73॥

ప్రణీతాసఙ్గమే చాపి కుశతర్పణ ఏవ వా।
స్నానదానాది యః కుర్యాత్స గచ్ఛేత్పరమం పదమ్॥ ॥74॥

స్మరణం పఠనం వాఽపి శ్రవణం చాపి భక్తితః।
సర్వకామప్రదం పుంసాం భుక్తిముక్తిప్రదం విదుః॥ ॥75॥

తా॥ దండకారణ్యము ధర్మబీజమని, ముక్తిబీజమని చెప్పబడుచున్నది. విశేషించి గౌతమీనదితో కూడిన దండకారణ్య దేశము మిక్కిలి పుణ్యమైనదిగా పేర్కొనబడుచున్నది (73). మరియు ప్రణీతా సంగమమున, కుశతర్పణ తీర్థమందును ఎవరైతే స్నానము-దానము మొదలైన క్రియలు చేయువారు పరమపదము నొందుదురు (74). వీనిని స్మరించినా, వీనిని గూర్చి చదివినా, భక్తితో వినిన మానవులకు సర్వకామములీడేరును. భుక్తి, ముక్తియు సమకూరును అని చెప్పుదురు (75).

మూ॥ ఉభయోస్తీరయోస్తత్ర తీర్థాన్యాహుర్మనిషిణః।
షడశీతి సహస్రాణి తేషు పుణ్యం పురోదితమ్॥ ॥76॥

వారణస్యా అపి మునే కుశతర్పణముత్తమమ్।
నా-నేన సదృశం తీర్థం విద్యతే సచరాచరే॥ ॥77॥

బ్రహ్మహత్యాదిపాపానాం స్మరణాదపి నాశనమ్।
తీర్థమేతన్మునే ప్రోక్తం స్వర్గద్వారం మహీతలే॥ ॥78॥

తా॥ అచట ఉభయతీరములందు ఎనుబదియారువేల తీర్థములున్నట్లు విజ్ఞులు చెప్పెదరు. వాటియందలి పుణ్యమును గూర్చి ఇంతకు పూర్వమే చెప్పబడినది (76). ఓ నారదమునీ! ఈ కుశతర్పణము వారణాసికంటెను ఉత్తమమైనది. చరాచర జగత్తున దీనితో సదృశమైన తీర్థము లేదు (77). బ్రహ్మహత్యాది పాపములును దీనిని స్మరించినంతనే దూరమగుచున్నవి. ఓ మునీ! ఈ తీర్థము భూతలమున నున్న స్వర్గద్వారముగా చెప్పబడుచున్నది (78).

బ్రహ్మహత్యాదిపాపానాం స్మరణాదపి నాశనమ్।
తీర్థమేతన్మునే ప్రోక్తం స్వర్గద్వారం మహీతలే॥ ॥79॥

తా॥ ఓ మునీ బ్రహ్మహత్యాది దోషములును దీని స్మరణమాత్రము చేతనే నాశనమగును. ఈ తీర్థము భూతలమునన్నున్న స్వర్గ ద్వారముగా చెప్పబడుచున్నది (78). ఇట్లు ఈ శ్లోకము రెండుమార్లు చెప్పుటు విషయ దార్ఢ్యము కొరకని యెరుగనగును.

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే

ప్రణీతా సఙ్గమ - కుశతర్పణాది షడశీతి సహస్ర తీర్థవర్ణనం నామ ఏక షష్ట్యధిక శతతమోఽధ్యాయః।।
గౌతమీ మాహాత్మ్యే ద్వినవతితమోఽధ్యాయః।।

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే తెలుగులో అనువదించబడిన ప్రణీతా సంగమ-కుశతర్పదియైన ఎనుబదియారువేల తీర్థముల వర్ణనమను పేరుగల నూట అరువది యొకటవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున తొంబది రెండవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్విషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే త్రినవతితమోఽధ్యాయః

93. మన్యు తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ।। మన్యుతీర్థమితి ఖ్యాతం సర్వపాపప్రణాశనమ్।
సర్వకామప్రదం నౄణాం స్మరణాదఘనాశనమ్।। ॥1॥

తస్య ప్రభావం వక్ష్యామి శృణుష్వావహితో మునే।
దేవానం దానవానాం చ సంగరోఽన్మిథః పురా।। ॥2॥

తత్రాజయన్నైవ సురా దానవా జయినోఽభవన్।
పరాజ్ ముఖాః సురగణాః సంగరాద్ గతచేతసః।। ॥3॥

మామభ్యేత్య సమూచుస్తే దేహి నోఽభయకారణమ్।
తానహం ప్రత్యవోచం వై గంగా తచ్చత సర్వశః।। ॥4॥

తత్ర వై గౌతమీతీరే స్తుత్వా దేవం మహేశ్వరం।
అనపాయనిరాయాససహజానందసుందరమ్।। ॥5॥

లప్స్యతే సర్వవిబుధా జయహేతుర్మహేశ్వరాత్।
తథేత్యుక్త్వా సురగణాః స్తువంతి స్మ మహేశ్వరమ్।। ॥6॥

తపోఽతప్యంత కేచిద్వై ననృతుశ్చ తథాఽపరే।
అస్నాపయంశ్చ కేచిచ్చా పూజయంశ్చ తథాఽపరే।। ॥7॥

తతఃప్రసన్నో భవగాఞ్ శూలపణిర్మహేశ్వరః।
దేవానాథబ్రవీత్తుష్టో బ్రియతాం యదభీప్సితమ్ ॥8॥

దేవా ఊచుః సురపతిం విజయాయ దదస్వ నః।
పురుషం పరమశ్లాఘ్యం రణేషు పురతః స్థితమ్॥ ॥9॥

యద్బాహుబలమాశ్రిత్య భవామః సుఖినో వయమ్।
తథేత్యువాచ భగవాన్‌దేవాన్‌ప్రతి మహేశ్వరః॥ ॥10॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పినాడు :- మానవులకు సర్వపాపములను నశింపచేయునట్టిది, సర్వాభీష్టములను నెరవేర్చునట్టిది, సమస్త దుఃఖములను హరింపజేయునట్టిది మన్యుతీర్థముగా చెప్పబడుచున్నది (1). అట్టిదాని ప్రభావమును చెప్పెదను. ఓ ముని! శ్రద్ధగా వినుము. పూర్వకాలమున దేవతలకు దానవులకు పరస్పరము యుద్ధము జరిగినది (2). ఆ యుద్ధమున దానవులు గెలిచిరి. దేవతలు దేవతాగణములు గెలుపలేనివారై తెలివిదప్పినవారై యుద్ధము నుండి పరాఙ్ముఖులైరి (3). అటుపిమ్మట వారు నా దగ్గరకు వచ్చి 'మాకు అభయమును కలిగించునట్టి ఉపాయమునిమ్ము' అని అడిగిరి. అప్పుడు వారితో నేను అన్నాను. 'సర్వవిధముగా మీరు గంగను శరణు పొందండి' (4). అక్కడ గౌతమీతీరమునందు అనశ్వరుడు, భక్తసులభుడు, సహజానందసుందరస్వరూపుడునూ ఐన భగవంతుడు మహేశ్వరుని స్తుతించినచో (5), ఆ మహేశ్వరుని నుండి విజయసాధనము లభించగలదు' అని చెప్పినాను. అప్పుడు ఆ సర్వదేవతలు దేవగణములు 'అట్లే'యని పలికి మహేశ్వరుని స్తుతించుచుండిరి (6). వారిలో కొంతమంది తపస్సును గావించిరి. అట్లే మరికొంతమంది నాట్యము గావించిరి. కొందరు అభిషేకించిరి. అట్లే మరికొందరు పూజించిరి (7). అందువలన శూలపాణియైన దేవదేవుడు మహేశ్వరుడు సంతుష్టుడై, 'మీకేది అభీష్టమో కోరుకొండి', అని పలికినాడు (8). అప్పుడు దేవతలు సురపతితో అన్నారు "మా విజయము కొరకు యుద్ధమునందు అగ్రభాగమున నిలబడునట్టి పరమశ్లాఘ్యుడైన పురుషుడిని ఇవ్వు (9). బాహుబలుడైన అతడిని ఆశ్రయించి మేము సుఖవంతులము కాగలము" అని. అందులకు 'తథాస్తు', అని భగవంతుడు మహేశ్వరుడు దేవతలతో పలికినాడు (10).

మూ॥ ఆత్మనస్తేజసా కశ్చిన్మిర్మితః పరమేష్ఠినా।
మన్యునామానమత్యుగ్రం దేవసైన్యపురోగమమ్॥ ॥11॥

తం నత్వా త్రిదశాః సర్వే శివం నత్వా స్వమాలయమ్।
మన్యునా సహ చాభ్యేత్య పునర్యుద్ధాయ తస్థిరే॥ ॥12॥

యుద్ధే స్థిత్వా తు దనుజైర్దైతేయైశ్చ మహాబలైః।
విబుధాః జాతసన్నద్ధా మన్యుమూచుః పురః స్థితాః॥ ॥13॥

దేవా ఊచుః :-
సామర్థ్యం తప పశ్యామః పశ్చాద్యోత్స్యామహే పరైః।
తస్మాద్ధర్శయ చాఽఽత్మానం మన్యోఽస్మాకం యుయుత్సతామ్॥॥14॥

బ్రహ్మోవాచ :-
తద్దేవవచనం శ్రుత్వా మనురాహ స్మయన్నివ॥ ॥15॥

మన్యురువాచ :-
జనితా మమ దేవేశః సర్వజ్ఞః సర్వదృక్ప్రభుః।
యః సర్వ వేత్తి సర్వేషాం ధామనామ మనఃస్థితమ్॥ ॥16॥

నైవ కశ్చిచ్చ తం వేత్తి యః సర్వం వేత్తి సర్వదా।
అమూర్తం మూర్తమప్యేతద్వేత్తి కర్తా జగన్మయః॥ ॥17॥

పరోఽసౌ భగవాన్సాక్షాత్తథా దివ్యంతరిక్షగః।
కస్తస్య రూపం యో వేద కస్య కర్తా జగన్మయః॥ ॥18॥

ఏవం విధాదహం జాతో మాం కథం వేత్తుమర్హథ।
అథవా ద్రష్టకామా వై భవంతో మాఽనుపశ్యత॥ ॥19॥

తా॥ అట్టి మహేశ్వరునిచేత తన తేజస్సుతో ఒకానొక పురుషుడు సృష్టించబడినాడు. అత్యుగ్రస్వరూపుము గల మన్యువు అను పేరుగలవాడగు దేవతల సైన్యాధిపతియైన ఆ పురుషుడిని దేవతలందరు నమస్కరించి, పరమేశ్వరునికి కూడా నమస్కరించి, తమ నిలయమునకు మన్యువుతో పాటు చేరి యుద్ధమునకై నిలిచిరి (11, 12). మహాబలురైన దైత్యదనుజులతో యుద్ధమునందు నిలిచి, సంసిద్ధులైన దేవతలు ముందు నిలిచినవారై మన్యువుతో ఇట్లన్నారు(13).

దేవతలన్నారు :- "ఓ మన్యు! నీ సామర్థ్యమును ముందు మేము చూతుము. అటుపిమ్మట మేము పోరుగావింతుము. కావున నీ యుద్ధోత్సుక్యమును మాకు చూపించుము (14)" అని.

బ్రహ్మ అన్నాడు :- అట్టి దేవతల మాటను విని మన్యువు చిరునగవుతో అన్నాడు (15) -

మన్యువన్నాడు :- సర్వజ్ఞుడు, సర్వమును దర్శించువాడు ఐన ఈశ్వరుడు నాకు జన్మనిచ్చినట్టివాడు. ఆయన అందరి నివాసములను, పేరులను మనోభావములను ఎరుగునట్టివాడు (16). ఎల్లప్పుడు సర్వమునూ ఎరుగునట్టివాడు ఆయన. కాని అట్టి ఆయన గురించి తెలిసినవాడు ఏ ఒకడుకూడ లేడు. జగన్మయుడు, జగత్కర్తయైన ఆ పరమేశ్వరుడు పరిచ్ఛిన్న పరిణామరూపగలదైననూ (మూర్తస్వరూముగలదైననూ), అమూర్తమైననూ అగు ఈ బ్రహ్మాండమును గురించి సర్వమును ఎరిగినవాడు (17), సర్వశ్రేష్ఠుడైన సాక్షాత్ ఆ భగవంతుడు స్వర్గ, అంతరిక్షములందు సంచరించగలవాడు. అట్టి యాతని రూపమును గురించి తెలిసినవాడు బ్రహ్మ. ఆ బ్రహ్మను సృష్టించినవాడు జగన్మయుడైన మహేశ్వరుడు (18). అట్టివాడి నుండి నేను జన్మించినాడను. నన్ను గురించి మీరెట్లు తెలిసికొనగలరు? ఒకవేళ నన్ను చూడగోరినవారైతే నన్ను చూడండి (19).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యుక్త్వా దర్శయామాస మన్యూ రూపం స్వకం మహత్।
తర్తీయచక్షుషోద్భూతం భవస్య పరమేష్ఠినః॥ ॥20॥

తేజసా సంభృతం రూపం యతః సర్వం తదుచ్యతే।
పౌరుషం పురుషేష్వేవ అహంకారశ్చ జంతుషు॥ ॥21॥

క్రోధః సర్వస్య యో భీమ ఉపసంహారకృద్భవేత్।
తం శంకరప్రతినిధిం జ్వలంతం నిజతేజసా॥ ॥22॥

సర్వాయుధధరం దృష్ట్వా ప్రణేముః సర్వాదేవతాః।
విత్రేసుర్దైత్యమనుజాః కృతాంజలిపుటాః సురాః।। ॥23॥

భూత్వా మన్యుమథోచుస్తే త్వం సేనానీః ప్రభో భవ।
త్వయా దత్తమిదం రాజ్యం మన్యో భోక్ష్యామహే వయమ్।। ॥24॥

తస్మాత్సర్వేషు కార్యేషు జేతా త్వం జయవర్ధనః।
త్వమిద్రస్త్వం చ వరుణో లోకపాలస్త్వమేవ చ।। ॥25॥

అస్మాసు సర్వదేవేషు ప్రవిశ త్వ జయాయ వై।
మన్యుః ప్రోవాచ తాన్సర్వాన్వినా మత్తో న కించన।। ॥26॥

సర్వేష్వంతః ప్రవిష్టోఽహం న మాం జానాతి కశ్చన।
స ఏవ భగవాన్మన్యుస్తతో జాతః పృథక్పృథక్।। ॥27॥

స ఏవ రుద్రరూపీ స్యాదుద్రో మన్యుః శివోఽభవత్।
స్థావరం జంగమం చైవ సర్వం వ్యాప్తం హి మన్యునా।। ॥28॥

తమవాప్య సురాః సర్వే జయమాపుశ్చ సంగరే।
జయోమాన్యుశ్చ శౌర్యం చ ఈశతేజస్సముద్భవమ్।। ॥29॥

మన్యునా జయమాప్యథ కృత్వా దైత్యైశ్చ సంగమమ్।
యథాగతం యయుః సర్వే మన్యునా పరిరక్షితాః।। ॥30॥

యత్ర వై గౌతమీతీరే శివమారాధ్య తే సురాః।
మన్యుమాపుర్జయం చైవ మన్యుతీర్థం తదుచ్యతే।। ॥31॥

ఉత్పత్తిం చ తథా మన్యోర్యో నరః ప్రయతః స్మరేత్।
విజయో జాయతే తస్య న కైశ్చిత్పరిభూయతే।। ॥32॥

న మన్యుతీర్థ సదృశం పావనం హి మహామునే।
యత్ర సాక్షాత్మన్యురూపీ సర్వదా శంకరః స్థితః।
తత్ర స్నానం చ దాన చ స్మరణం సర్వకామదమ్।। ॥33॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
మన్యుతీర్థవర్ణనం నామ ద్విషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే త్రినవతితమోఽధ్యాయః।।

బ్రహ్మ చెప్పుతున్నాడు :- అనిట్లు పలికి మన్యువు పరమేష్ఠియైన మహేశ్వరునియొక్క మూడవనేత్రమునుండి ఉద్భవించిన తన మహారూపమును చూపించినాడు (20). ఆ రూపము తేజస్సుతో కూడుకొన్నది. అట్టి రూపమునుండే సమస్తము ఉద్భవించినదని పేర్కొనబడుచున్నది. పురుషులందలి పౌరుషమును జంతువుల యందుండు అహంకారమును (21) అందరి క్రోధమును కలిగి సంహారమును కలిగించునట్టి భయంకరమైన

రూపమును కలిగినవాడై తన తేజస్సుచేత ప్రకాశించుచున్నట్టివాడైన సమస్తాయుధములను ధరించినట్టి ఆ శంకర ప్రతినిధిని చూచి దేవతలందరు నమస్కరించిరి. దైత్యులు, మనుష్యులు భయపడినారు. సురులు చేతులు జోడించినారు (22, 23). అట్లై వారు పిమ్మట మన్యువుతో అన్నారు "ఓ ప్రభూ! నీవు సేనా నాయకునివిగా కావలెను. ఓ మన్యు! నీచే ఇవ్వబడినదైనచో ఈ రాజ్యమునే మేము అనుభవింతుము (24). అందువలన సర్వకార్యములందు విజయమును పెంపొందించునట్టి నీవే విజేతవు. నీవే ఇంద్రుడవు, వరుణుడవు. లోకపాలకుడవు కూడ నీవే (25). విజయమునొందుటకై నీవు మా దేవతలందరిలోనికి ప్రవేశించు" అని. అది విని మన్యువు వారందరితో అన్నాడు. "నాకంటే భిన్నమైనది వేరొకటి ఏదీ లేదు (26). నేనందరిలో ప్రవేశించియున్నాను. ఏ ఒక్కడు కూడా నన్నెరిగినవాడు లేడు. "ఇట్లని ఆ భగవంతుడు మన్యువు విభిన్న రూపములలో వ్యక్తమైనాడు (27). ఆ మన్యువే రుద్రరూపియైనాడు. రుద్రుడు శివుడైనాడు. చరాచరజగత్తంతయు కూడా మన్యువుచేత నిండినది (28). అట్టి మన్యువును పొందిన దేవతలందరు యుద్ధమునందు విజయమును పొందినారు. మన్యువు, శౌర్యము, జయము ఈశ్వరుని తేజస్సు వలనే కలిగినవి (29). దైత్యులతో యుద్ధము (30) గౌతమీతీరమునందు ఎక్కడైతే దేవతలు పరమశివుని ప్రార్థించి మన్యువును (ఆ మన్యువువలన) జ్యమును పొందినారో, అట్టి తీర్థమునకు మన్యుతీర్థమని పేరు (31). మనువుయొక్క ప్రాదుర్భవవృత్తాంతమును యెవరైతే నియమవ్రతుడై పఠించునో, అట్టివానికి విజయము కలుగును. ఎవరిచేతను కూడ అవమానమును పొందడు (32). సాక్షాత్తు మహేశుడే మన్యురూపముగలవాడై ఎక్కడైతే విలసినాడో, అట్టి మన్యు తీర్థముతో సమానమైన పవిత్ర స్థలము మరొకటి లేదు. అట్టి ఈ తీర్థమునందు స్నానమైనను, దానమైనను, లేదా కేవలము ఈ తీర్థస్మరణమైనను మనోభీష్టములను నెరవేర్చును (33).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందలి ఆదిబ్రహ్మమునందు కొరిడె విశ్వనాథశర్మచే చేయబడిన
తెలుగు అనువాదమున మన్యుతీర్థ వర్ణనమ్మను నూట అరువది రెండవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున తొంబది మూడవ అధ్యాయము సమాప్తమైనది.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రిషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే చతుఃనవతితమోఽధ్యాయః

94. సరస్వతీ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సారస్వతం నామ తీర్థం సర్వకామప్రదమ్ శుభమ్।
భుక్తిముక్తిప్రదం నృణాం సర్వపాప ప్రణాశనమ్॥ ॥1॥

సర్వరోగ ప్రశమనం సర్వసిద్ధిప్రదాయకమ్।
తత్రేమం శృణు వృత్తాంతం వస్తరేణాథ నారద! ॥2॥

పుష్పోత్కటాత్పూర్వభాగే పర్వతో లోకవిశ్రుతః।
శుభ్రో నామ గిరిశ్రేష్ఠో గౌతమ్యా దక్షిణే తటే। ॥3॥

శాకల్య ఇతి విఖ్యాతో మునిః పరమనైష్ఠికః।
తస్మిఞ్ఛుభ్రే పుణ్యగిరౌ తపస్తేపే హ్యనుత్తమమ్॥ ॥4॥

తపస్యన్తం ద్విజశ్రేష్ఠం గౌతమీతీరమాశ్రితమ్।
సర్వే భూతగణా నిత్యం ప్రణమన్తి స్తువంతి తమ్॥ ॥5॥

అగ్నిశుశ్రూషణపరం వేదాధ్యయనతత్పరమ్।
ఋషిగంధర్వసుమనః సేవితే తత్ర పర్వతేః॥ ॥6॥

తస్మిన్గిరౌ మహాపుణ్యే దేవద్విజభయంకరః।
యజ్ఞద్వేషే బ్రహ్మహన్తా పరశుర్నామ రాక్షసః॥ ॥7॥

కామరూపీ విచరతి నానారూపధరో వనే।
క్షణం చ బ్రహ్మరూపేణ కదాచిద్వ్యాఘ్రురూపధృక్॥ ॥8॥

కదాచిద్దేవరూపేణ కదాచిత్పశురూపధృక్।
కదాచిత్ప్రమదారూపః కదాచిన్మృగరూపతః॥ ॥9॥

కదాచిద్ బాలరూపేణ ఏవం చరతి పాపకృత్।
యత్రాఽఽస్తే బ్రాహ్మణో విద్యాఞ్శాకల్యో మునిసత్తమః॥ ॥10॥

తమాయాతి మహాపాపీ పరశూ రాక్షసాధమః।
శుచిష్మంతం ద్విజశ్రేష్ఠం పరశుర్నిత్యమేవ చ॥ ॥11॥

నేతుం హంతుం ప్రవృత్తోఽపి న శశాక స పాపకృత్।
సకదాచిద్ద్విజశ్రేష్ఠో దేవానాభ్యర్చ్య యత్నతః ॥12॥
భోక్తు కామః కిలాఽయాతస్తు త్రాయత్ పరశుర్మునేః॥

బ్రహ్మరూపధరో భూత్వా శిథిలః పలితోఽబలీ॥
కన్యాయమాదాయ కాంచిచ్చ శాకల్యం వాక్యమబ్రవీత్॥ ॥13॥

తా॥ బ్రహ్మదేవుడు అన్నాడు :- మానవుల సమస్త పాపములను నశింపచేయునట్టిది, కోరికలన్నింటినిచ్చునట్టిది, భుక్తిని, ముక్తిని కలిగించునట్టిది, మంగళకరమైనది అగు తీర్థము సారస్వత తీర్థము (1). ఓ నారద! ఆ తీర్థము సమస్త రోగములను నశింపజేయునట్టిది. సర్వసిద్ధులనిచ్చునట్టిది. ఆ తీర్థమును గురించి ఈ వృత్తాంతమును విస్తారముగా విను (2). పుష్పోత్కటమునకు తూర్పు భాగమునందు, గౌతమికి దక్షిణతటమునందు శుభ్రము అను పర్వతశ్రేష్ఠము లోకమునందు ప్రసిద్ధమైనట్టిది (3). పుణ్యగిరియైన ఆ శుభ్రపర్వతము నందు పరమనైష్ఠికుడైన ప్రఖ్యాతుడైన శాకల్యుడు అను ముని అత్యుత్తమమైన తపస్సును గావించినాడు (4). గౌతమీ తీరమునాశ్రయించి,

తపస్సుగావించి ఆ బ్రాహ్మణోత్తమునకు సమస్త ప్రాణికోటి నిత్యము స్తుతించుచూ, నమస్కరించుచుండెడిది (5). వేదాధ్యయన తత్పరుడు, అగ్ని సేవాపరాయణుడైన ఆ మునిని ఋషి గంధర్వ దేవతలతో కూడుకొన్న శుభ్రపర్వతము నిత్యము సేవించుచుండెడిది (6). మిక్కిలి పవిత్రమైన ఆ పర్వతమునందు దేవబ్రాహ్మణులను భయపెట్టునట్టుచూ, యజ్ఞములను నష్టపరుచుచూ బ్రాహ్మణులను సంహరించునట్టి పరశు అను రాక్షసుడు (7), కామరూపియై వనమునందు అనేక రూపములను ధరించుచూ, సంచరించుచుండెడివాడు. ఒకసారి బ్రాహ్మణుల రూపముతో, మరొకసారి పులిరూపములను ధరించినవాడై (8), ఇంకొకసారి దేవతల రూపముతోనూ, ఒకసారి పశువుల రూపమును ధరించినవాడై, వేరొకసారి స్త్రీరూపమును ధరించినవాడై, వేరొకసారి మృగరూపముతోనూ (9), మరొకసారి బాలరూపముతోను ఇట్లు ఆ పాపాత్ముడు ఆ వనమునందు ఎక్కడైతే విద్వాంసుడైన బ్రాహ్మణుడగు శాకల్యమునీశ్వరుడున్నాడో అక్కడ సంచరించేవాడు (10). మహాపాపియైన రాక్షసాధముడగు పరశువు శుచిష్మంతుడైన ఆ బ్రాహ్మణోత్తముని నిత్యము (11) తీసుకొని వెళ్లుటకు, సంహరించుటకు ప్రయత్నము చేసినవాడైనప్పటికినీ ఆ దుష్టుడు సమర్థుడు కాలేకపోయినాడు. ఒకసారి ఆ విప్రోత్తముడు నిష్కుడై దేవతలభ్యర్చించి (12), భుజించవలెనని తిరిగివస్తుండగా ఓ ముని! అప్పుడు ఆ అక్కడకు ఆ పరశువు వెంట్రుకలు పండిపోయి, నిర్బలుడుగా నున్న వృద్ధ బ్రాహ్మణరూపమును ధరించి ఒకానొక కన్యను తీసుకొని వచ్చి, శాకల్యమునితో అన్నాడు (13).

పరశురువాచ :-

మూ॥ భోజనస్యార్థినం విద్ధి మాం చ కన్యామిమాం ద్విజ!
అతిథ్యకాలే సంప్రాప్తం కృతకృత్యోఽసి మానద॥ ॥14॥

త ఏవ ధన్యా లోకేఽస్మిన్ యేషామతిథయో గృహాత్।
పూర్ణాభి లాషా నిర్యన్తి జీవంతోఽపి మృతాః పరే॥ ॥15॥

భోజనే తూపవిష్టే తు ఆత్మార్థం కల్పితం తు యత్।
అతిథిభ్యస్తు యా దద్యాద్దత్తా తేన వసుంధరా॥ ॥16॥

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా తు శాకల్యో దదామీత్యేవమబ్రవీత్।
ఆసనే చాపవిశ్యాథ జ్ఞాత్వా పరశుం ద్విజమ్॥ ॥17॥

యథాన్యాయం పూజయిత్వా శాకల్యో భోజనం దదౌ।
ఆపోశనం కరే కృత్వా పరశుర్వాక్యమబ్రవీత్॥ ॥18॥

పరశురువాచ :-

మూ॥ దూరాదభ్యాగతం శ్రాంతమనుగచ్ఛంతి దేవతాః।
తస్మింస్తృప్తే తు తృప్తాః స్యురతృప్తే తు విపర్యయః॥ ॥19॥

అతిథిశ్చాపవాదీ చ ద్వావేతౌ విశ్వబాంధవౌ।
అపవాదీ హరేత్పాపమతిథిః స్వర్గసంక్రమః॥ ॥20॥

అభ్యాగతం పథి శ్రాంతం సావజ్ఞం యోఽభివీక్షతే।
తత్క్షణాదేవ నశ్యంతి తస్య ధర్మయశః శ్రియః॥ ॥21॥

తస్మాదభ్యాగతః శ్రాంతో యాచేఽహం త్వాం ద్విజోత్తమ!
దాస్యసే యది మే కామం తద్భోక్ష్యేఽహం న చాన్యథా॥ ॥22॥

బ్రహ్మోవాచ :-

మూ॥ దత్తమిత్యేవ శాకల్యో భ్రుంక్ష్వేత్యేవాఽఽహ రాక్షసమ్।
తతః ప్రోవాచ పరశురహం రాక్షససత్తమః॥ ॥23॥

నాహం ద్విజస్తవ రిపుర్నవృద్ధః ఫలితః కృశః।
బహూని మే వ్యతీతాని వర్షాణి త్వాం ప్రపశ్యతః॥ ॥24॥

శుష్యన్తి మమ గాత్రాణి గ్రీష్మే స్వల్పోదకం యథా।
తస్మాన్నేష్యే సానుగం త్వాం భక్షయిష్యే ద్విజోత్తమ॥ ॥25॥

తా॥ పరశువు అన్నాడు :- "ఓ పూజ్యుడ! ఓ బ్రాహ్మణ! ఈ కన్యను, నన్నుకూడ అతిథ్య కాలమున వచ్చిన భోజనము కోరివచ్చినవాడిని తెలిసికొను. నీవు కృతకృత్యుడవైతివి (14). ఎందుకనగా ఎవరి ఇంటినుండైతే అతిథులు పూర్ణాభిలాషులై వెళ్లుదురో అట్టి గృహస్థులే ధన్యులు. మిగిలినవారు (అట్లు కానివారు) జీవించిననూ మృతులే (15)? భోజనమునకు కూర్చొని యుండగా తనకొఅకు సిద్ధము చేసుకొన్న పదార్థమును ఎవడైతే అతిథులకు ఇచ్చునో, అట్టివాని చేత ఈ భూమియే దానము చేసిన ఫలితము పొందబడుచున్నది (16) అని అన్నాడు.

బ్రహ్మ చెప్పుతున్నాడు :- ఇట్లనిన మాటలను విని శాకల్యుడు 'అట్లే ఇత్తునని' ఆ పరశువుతో అన్నాడు. బ్రాహ్మణరూపమున నున్న ఆ పరశువును అతని కపటము తెలియనివాడై ఆననమునందు కూర్చుండబెట్టి (17), విధివిధానముగా పూజించి, శాకల్యుడు భోజనమును పెట్టినాడు. పరశువు ఆపోశనమును చేతయందుంచుకొని ఇట్లు మాట్లాడినాడు (18).

పరశువు అన్నాడు :- దూరము నుండి వచ్చి ఆలసిపోయి ఉన్నట్టి అభాగ్యుడిని దేవతలు అనుసరింతురు. అతడు తృప్తిని పొందితే వారుకూడ తృప్తులగుదురు. అతిథి తృప్తి పొందనిచో వారికి కూడ వ్యతిరేకుడగును (19). అతిథి, అపవాది ఈ ఇద్దరు కూడ జగత్తునకు బంధువులు. అపవాది పాపమును హరించును. అతిథి స్వర్గమును కలుగింపజేయును (20). మార్గమునందలసిపోయి ఉన్న అతిథిని ఎవడైన అవమానకరముగా చూచునో, అదే క్షణమున ఆత్మధర్మము, కీర్తి, సంపదలు నశించుచున్నవి (21). అందువలన ఓ బ్రాహ్మణోత్తమ! శ్రాంతుడనైన అభ్యాగతుడనైన నేను నిన్ను కోరుచున్నాను. ఒకవేళ నీవు నా కోరికను తీర్చగలిగితే అప్పుడు నేను భుజించుదు కాని వ్యతిరేకించిన తినను (22)" అని పలికినాడు.

బ్రహ్మ అన్నాడు :- అందులకు శాకల్యుడు "మీరడిగినది ఇత్తును, తినుము" అని ఆ రాక్షసునితో పలికినాడు. అప్పుడు రాక్షసుడన్నాడు "నేను పరశువు" అను రాక్షసేంద్రుడను (23). నేను బ్రాహ్మణుడను కాను, నీకు శత్రువును కాను, కృశించి, తెల్లవెంట్రుకలుగల వృద్ధుడను కాను. నిన్ను మిక్కిలి చూస్తున్నట్టి నాకు అనేక వత్సరములు గడిచినవి (25). గ్రీష్మకాలమునందు కొంచములైన నీరున్న చెలిమవలె నా శరీరావయవములు

శుష్కించిపోవుచున్నవి. కావున ఓ ద్విజోత్తమ! నీ అనుచరులతో పాటు నిన్ను తీసుకొనివెళ్లి భక్షించుదును" అని పలికినాడు (25).

బ్రహ్మోవాచ :-

మూ॥ శ్రుత్వా పరశువాక్యం తచ్ఛాకల్యో వాక్యమబ్రవీత్॥ ॥26॥

శాకల్య ఉవాచ :-

యే మహాకులసంభూతా విజ్ఞాతసకలాగమాః।
తత్ప్రతిశ్రుతమభ్యేతి న జాత్వత్ర విపర్యయమ్॥ ॥27॥

యథోచితం కురు సఖే! తథాఽపి శృణు మే వచః।
నిహంతుమప్యుద్యతేషు వక్తవ్యం హితముత్తమైఃః॥ ॥28॥

బ్రాహ్మణోఽహం వజ్రతనుః సర్వతో రక్షకో హరిః।
పాదౌ రక్షతు మే విష్ణుః శిరో దేవో జనార్దనః॥ ॥29॥

బాహూ రక్షతు వారాహః పృష్ఠం రక్షతు కూర్మరాట్।
హృదయం రక్షతాత్ కృష్ణో హ్యంగులీ రక్షతాన్నృగఃః॥ ॥30॥

ముఖం రక్షతు వాగీశో నేత్రే రక్షతు పక్షిగఃః।
శ్రోత్రం రక్షతు విత్తేశః సర్వతో రక్షతాద్ భవఃః।
నానాపత్స్వేక శరణం దేవం నారాయణః స్వయమ్॥ ॥31॥

బ్రహ్మోవాచ :-

ఏవముక్త్వా తు శాకల్యో నయ వా భక్ష వా సుఖమ్।
మాం రాక్షసేంద్ర పరశో త్వమిదానీమతంద్రితఃః॥ ॥32॥

రాక్షసస్తస్య వచనాద్ భక్షణాయ సముద్యతఃః।
నాస్త్యేవ హృదయే నూనం పాపినాం కరుణాకణఃః॥ ॥33॥

దంష్ట్రాకరాలవదనో గత్వా తస్యాన్తికం తదా।
బ్రాహ్మణం తం నిరీక్ష్యైవం పరశుర్వాక్యమబ్రవీత్॥ ॥34॥

పరశురువాచ :-

శంఖచక్రగదాపాణిం త్వాం పశ్యేఽహం ద్విజోత్తమ!
సహస్ర పాదశిరసం సహస్రాక్షకరం విభుమ్॥ ॥35॥

సర్వభూతైక నిలయం ఛందోరూపం జగన్మయమ్।
త్వామద్య విప్ర! పశ్యామి నాస్తి తే పూర్వకం వపుఃః॥ ॥36॥

తస్మాత్ ప్రసాదయే విప్ర! త్వమేవ శరణం భవ।
జ్ఞానం దేహి మహాబుద్ధే! తీర్థం బ్రూహ్యఘనిష్కృతిమ్॥ ॥37॥

మహతాం దర్శనం బ్రహ్మఞ్ఞాయతే నహి నిష్ఫలమ్।
ద్వేషాదజ్ఞానతో వాఽపి ప్రసంగాద్వా ప్రమాదతః॥ ॥38॥

అయసః స్పర్శసంస్పర్శే రుక్మత్వాయైవ జాయతే॥ ॥39॥

తా॥ బ్రహ్మ చెప్పుచున్నాడు :- అట్టి పరశువాక్యమును విని, శాకల్యుడు అప్పుడు ఇట్లన్నాడు (26).

శాకల్యుడు అన్నాడు :- మహాకులమునందుద్భవించినట్టివారునూ, సకల శాస్త్రముల నెరుగునట్టివారునూ ఐనవారెవరైతే కలరో, అట్టి వారి ప్రతిజ్ఞ నెరవేరును కాని మరొకవిధముగా కాదు (27). ఓ మిత్రమ! ఉచిత విధానము నాచరించుము. ఐనప్పటికి నా మాటను వినుము. తనను సంహరించుటకు వచ్చి వారి విషయములందు కూడ ఉత్తములైనవారు హితమును చెప్పుదురు (28). వజ్రము వంటి శరీరముకల బ్రాహ్మణుడను నేను. నన్ను అన్ని దిక్కుల నుండి శ్రీహరియే రక్షించువాడు. నా పాదములను విష్ణువు రక్షించుగాక. శిరస్సును జనార్దనుడు రక్షించుగాక (29). వరాహమూర్తి బాహువులను రక్షించుగాక! కూర్మరాజు పృష్ఠమును రక్షించుగాక. హృదయమును కృష్ణుడు రక్షించుగాక, మృగరూపుడై నరసింహస్వామి వేళ్లను రక్షించుగాక (30). వాగీశుడు ముఖమును రక్షించుగాక! పక్షివాహనుడు నేత్రమును రక్షించుగాక. విత్తేశుడు (కుబేరుడు) చెవులను రక్షించుగాక! శివుడు అంతట రక్షించుగాక! ఆపత్తులన్నింటి నుండి స్వయముగా నారాయణ భగవానుడు ఒక్కడే శరణము నిచ్చుగాక! (31).

బ్రహ్మ చెప్పినాడు :- ఇట్లు పలికి శాకల్యుడు "రాక్షసేంద్ర! నన్ను తీసుకొని వెళ్లు. పరశుడవైన నీవు అలసట లేనివాడవై ఆనందముగా భుజించు" (32) అని అన్నాడు. ఆయన మాటలకు రాక్షసుడు క్షణమునకు సిద్ధపడినాడు. పాపాత్ముల హృదయమునందు లేశమాత్రమైన కరుణ నిశ్చయముగా ఉండనే ఉండదు (33). భయకరములై కోఱల ముఖముగలవాడై అప్పుడు ఆ మహర్షి దగ్గరకు వెళ్లి ఆ బ్రాహ్మణుడిని చూసి, పరశువు ఇట్లన్నాడు(34).

పరశువు అన్నాడు :- "ఓ ద్విజోత్తమ! నిన్ను శంఖచక్రగదాహస్తుడైన, సహస్రపాద శిరస్సులు గలవాడునూ, సహస్రనేత్ర, హస్తములు గలవాడును ఐన ప్రభువును చూస్తున్నాను (35). ఓ బ్రాహ్మణ నిన్ను ఈ రోజు సమస్త భూతములకు ప్రధాన నిలయుడినిగా, వేదరూపుడినిగా, జగన్మయుడినిగా చూస్తున్నాను. నీ పూర్వ శరీరము ఇప్పుడు లేదు (36). కావున ఓ విప్రుడా! నీవే శరణుడివి కావాలి. ఓ మహాప్రాజ్ఞ! జ్ఞానము ఇవ్వు. నా పాపమునకు నిష్కృతిని కలిగించు తీర్థమును తెలుపు (37). ఓ బ్రాహ్మణ! మహాత్ముల దర్శనము నిష్ఫలము కాదు. ద్వేషమువలన కాని, అజ్ఞానమువలన కాని, ప్రసంగవశమువలన కాని, ప్రమాదమువలన కాని, అజ్ఞానము వలన కాని, మిక్కిలి సంస్పర్శ ఇనుమునకు సువర్ణత్వమును కలుగించుటకే అగుచున్నది (38, 39)".

బ్రహ్మోవాచ :-
ఏతద్వాక్యం సమాకర్ణ్య రాక్షసేన సమీరితమ్।
శాకల్యః కృపయా ప్రాహ వరదా సా సరస్వతీ॥ ॥40॥

తవాచిరాద్దైత్యపతే! తతః స్తుహి జనార్దనమ్।
మనోరథఫల ప్రాప్తౌ నాన్యన్నారాయణస్తుతేః॥ ॥41॥

కించిదప్యసి లోకేఽస్మిన్కారణం శృణు రాక్షస!
ప్రసన్నా తవ సా దేవీ మద్వాక్యాచ్చ భవిష్యతి॥ ॥42॥

బ్రహ్మోవాచ :-
తథ్యేత్యుక్త్వా స పరశుర్గంగాం త్రైలోక్య పావనీమ్।
స్నాత్వా శూచిర్యతమనా గంగామభిముఖః స్థితః॥ ॥43॥

తత్రా పశ్యద్దివ్యరూపాం దివ్యగంధానులేపనామ్।
సరస్వతీం జగద్ధాత్రీం శాకల్యవచనే స్థితామ్॥ ॥44॥

జగజ్జాడ్యహరాం విశ్వజననీం భువనేశ్వరీమ్।
తామువాచ వినీతాత్మా పరశుర్గత కల్మశః॥ ॥45॥

పరశురువాచ :-
గురుః శాకల్య ఇత్యాహ మాకాంతం స్తుతి విధ్వజమ్।
తవ ప్రసాదాత్సా శక్తిర్యథా మే స్యాత్తథా కురు॥ ॥46॥

బ్రహ్మోవాచ :-
తథాఽస్త్వితి చ సా ప్రాహ పరశుం శ్రీ సరస్వతీ।
సరస్వత్యాః ప్రసాదేన పరశుస్తం జనార్దనమ్॥ ॥47॥

తుష్టావ వివిధైర్వాక్యై స్తతస్తుష్టోఽభవద్ధరిః।
వరం ప్రాదాద్రాక్షసాయ కృపాసింధుర్జనార్దనః॥ ॥48॥

జనార్దన ఉవాచ :-
యద్యన్మనోగతం రక్షస్తత్తత్సర్వం భవిష్యతి॥ ॥49॥

బ్రహ్మోవాచ :-
శాకల్యస్య ప్రసాదేన గౌతమ్యాశ్చ ప్రసాదతః।
సరస్వత్యాః ప్రసాదేన నరసింహ ప్రసాదతః॥ ॥50॥

పాపిష్ఠోఽపి తదా రక్షః పరశుర్దివమేయివాన్।
సర్వతీర్థాంఘ్రి పద్మస్య ప్రసాదాచ్ఛార్ఙ్గధన్వనః॥ ॥51॥

తతః ప్రభృతి తత్తీర్థం సారస్వతమితి శ్రుతమ్।
తత్ర స్నానేన దానేన విష్ణులోకే మహీయతే॥ ॥52॥

వాగ్జవైష్ణవశాకల్యపరశుప్రభవాణి హి।
బహూన్యభూవం స్తీర్థాని తస్మిన్వై శ్వేతపర్వతే॥ ॥53॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
శ్వేతపర్వతస్థ శాకల్యాది తీర్థవర్ణనం నామ త్రిషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే చతుర్నవతితమోఽధ్యాయః॥

బ్రహ్మ అన్నాడు :- రాక్షసునిచే చెప్పబడిన ఈ మాటను విని, శాకల్యుడు కృప అన్నాడు. "ఓ దైత్యరాజ!

నీకు తొందరగానే ఆ సరస్వతీదేవి అనుగ్రహమును ఇచ్చును. అటుపిమ్మట జనార్ధనుడిని స్తుతించు. మనోరథఫలమును పొందుటలో నారాయణుని స్తోత్రముకంటే మించినది మరొకటి ఏదియును కూడ ఈ లోకమునందు లేదు. అందులకు కారణమును కూడ విను ఓ రాక్షస! నా మాటవలన ఆ సరస్వతీదేవి అనుగ్రహించగలదు (40-42)" అని అన్నాడు.

బ్రహ్మ అన్నాడు :- అందులకు ఆ పరశువు సరే అని త్రైలోక్యపావనియైన గౌతమి దగ్గరకు వెళ్లి అక్కడ స్నానము గావించి, శుచియై నిష్ప్రావృతుడై గంగకు అభిముఖంగా నున్నవాడై (43), అక్కడ శాకల్య వచనమందున్న రూపముకలదై దివ్యగంధముచే విలేపితమైన దివ్యరూపమున్నట్టి జగజ్జనని యగు సరస్వతీదేవిని చూచినాడు. ఆ దేవిని పరశువు చూచి పాపములన్ని తొగింపబడినవాడై, పరిశుద్ధాన్తరాత్ముడై ఇట్లన్నాడు (45).

పరశువు అన్నాడు :- ఓ దేవి! గురువులైన శాకల్యమహర్షి "గరుడధ్వజుడైన శ్రీహరిని స్తుతించుము" అని అన్నాడు. కావున నీ అనుగ్రహము వలన ఆ శక్తి ఎట్లు కలుగునో అట్టిశక్తిని నాకు అట్లు కలిగించుము (46).

బ్రహ్మ అన్నాడు :- అందులకా శ్రీ సరస్వతీదేవి 'అట్లే అగుగాక!' అని పరశువుతో అన్నది. సరస్వతీదేవి యొక్క అనుగ్రహమువలన పరశువు ఆ శ్రీహరిని (47) వివిధములైన స్తోత్రములో స్తుతించినాడు. శ్రీహరి అందులకు సంతసించినాడు. దయాసాగరుడైన ఆ జనార్దనుడు రాక్షసునకు వరమునిచ్చినాడు (48).

జనార్దనుడు అన్నాడు :- "ఓ రాక్షస! ఏదైతే నీ మనస్సులో ఉందో, అట్టిదంతయును కూడ నెరవేరగలదు(49)".

బ్రహ్మ అన్నాడు :- శాకల్యుని అనుగ్రహము వలన, గౌతమీనది అనుగ్రహమువలన, సరస్వతీదేవి అనుగ్రహమువలన, నరసింహుని అనుగ్రహమువలన (50) పాపిష్ఠుడైనప్పటికినీ రాక్షసుడైన పరశువు స్వర్గలోకమును పొందినాడు. సమస్త తీర్థములు తన పాదపద్మమునందు గల శార్ఙ్గధన్వుడైన శ్రీ మహావిష్ణువు యొక్క అనుగ్రహము వలన (51) అప్పటినుండి ఆ తీర్థము 'సరస్వతీ తీర్థమని' ప్రసిద్ధి నొందినది. అక్కడ స్నానము గావించుట చేతనూ, దానము గావించుటచేతను విష్ణులోకమున పూజింపబడును (52). ఆ శ్వేతపర్వతమునందు సారస్వతము, వైష్ణవము, శాకల్యము, పరశు అను వార్లు గలిగినవై అనేక తీర్థములు అయినవి (53).

ఇట్లిది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు గల తీర్థమాహాత్మ్యమునందు కొరిడె విశ్వనాథశర్మచే ఆంధ్రీకరణము కావించబడిన శ్వేతపర్వతమునందు గల శాకల్యాది తీర్థవర్ణనము అను నూట అరువది మూడవ అధ్యాయము సమాప్తము. గౌతమీ మాహాత్మ్యమున తొంబది నాలుగవ అధ్యాయము సమాప్తము.

శ్రీ గౌతమీ మాహాత్మ్యే పంచ నవతితమోఽధ్యాయః

95. చిచ్చిక తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ చిచ్చికా(క) తీర్థమిత్యుక్తం సర్వరోగవినాశనమ్।
సర్వచింతాప్రహరణం సర్వశాంతికరం నృణామ్॥ ॥1॥

తస్యస్వరూపం వక్ష్యామి శుభ్రే తస్మిన్నగోత్తమే।
గంగాయా ఉత్తరే పారే యత్ర దేవో గదాధరః॥ ॥2॥

చిచ్చికః పక్షిరాట్ తత్ర భేరుండో యోఽభిధీయతే।
సదావసతి తత్రైవ మాంసాశీ శ్వేత పర్వతే॥ ॥3॥

నానాపుష్పఫలాకీర్ణైః సర్వర్తుకుసుమైర్నగైః।
సేవితే ద్విజముఖ్యైశ్చ గౌతమ్యా చోపశోభితే॥ ॥4॥

సిద్ధచారణగంధర్వకింనరామరసంకులే।
తత్సమీపే నగః కశ్చిద్ద్విపదాం చ చతుష్పదాం॥ ॥5॥

రోగార్తి క్షుత్తృషాచింతా మరణానాం న భాజనమ్।
ఏవం గుణాన్వితే శైలే నానామునిగణావృతే॥ ॥6॥

పూర్వదేశాధిపః కశ్చిత్పవమాన ఇతి శ్రుతః।
క్షత్రధర్మరతః శ్రీమాన్దేవబ్రాహ్మణపాలకః॥ ॥7॥

బలేన మహతా యుక్తః సపురోధా వనం యయౌ।
రేమే స్త్రీభిర్మనోజ్ఞాభిర్నృత్యవాదిత్రజైః సుఖైః॥ ॥8॥

స చ ఏవం ధనుష్పాణిర్మృగయాశీలిభిర్వృతః।
ఏవం భ్రమన్కదాచిత్స శ్రాంతో ద్రుమముపాగతః॥ ॥9॥

గౌతమీతీర సంభూతం నానాపక్షిగణైర్వృతమ్।
ఆశ్రమాణాం గృహపతిం ధర్మజ్ఞమివ సేవితమ్॥ ॥10॥

తమాశ్రిత్య నగశ్రేష్ఠం పవమానో నృపోత్తమః।
స విశ్రాంతో జనవృత ఈక్షాం చక్రే నగోత్తమమ్॥ ॥11॥

తత్రా పశ్యద్ద్విజం స్థూలం ద్విముఖం శోభానాకృతమ్।
చింతావిష్టం తథా శ్రాంతం తమపృచ్ఛన్నృపోత్తమః॥ ॥12॥

తా॥ బ్రహ్మదేవుడు చెప్పుతున్నాడు :- నరులకు సర్వరోగములను నశింపజేయునది, సర్వచింతలను పోగొట్టునది, సర్వశాంతి కలిగించునది 'చిచ్చికాతీర్థము' అని చెప్పబడుచున్నది (1). అట్టిదాని స్వరూపము చెప్పెదను. అట్టి (అశుభ్రం)[1] పర్వతశ్రేష్ఠమునందు గంగా (గోదావరి) నది ఉత్తర తటమున ఎక్కడై గదాధర దేవుడు విలసిల్లియున్నాడో (2) అక్కడ చిచ్చికయను పక్షిరాజు భేరుండముగా పిలువబడుచున్నదైయున్నది. ఆ పక్షి ఆ శ్వేతపర్వతమునందే మాంసభక్షణము గావించుచున్నదై అక్కడే నివసించుచున్నది (3). సమస్త ఫలపుష్పములచే సంకీర్ణములై, సమస్త ఋతువుల కుసుమముల గలవగు వృక్షములతోనూ, పక్షు (లేదా) బ్రాహ్మణుల చేతను సేవించబడుచున్నది, గౌతమీనది సమీపమునందు శోభిల్లునట్టిదైన, సిద్ధ చారణ గంధర్వ, కిన్నర, అమరులచేత కూడుకొన్నట్టిదై ఒకానొక వృక్షము ఉన్నది. మనుష్యులకు, జంతువులకు కూడ రోగార్తులు ఆకలి దప్పికలు చింతామరణములు అనునవి అక్కడ ఉండవు. ఇట్లు సద్గుణాన్వితమై, నానావిధ మునిగణములచే నివసించబడునట్టిదగు ఆ పర్వతమునందు (4, 5, 6) దేవ బ్రాహ్మణ పరిపాలకుడై, క్షత్రియ ధర్మనిరతుడు పవమానుడుగా ప్రఖ్యాతుడైన తూర్పుదేశ ప్రభువొకడు (7) మిక్కిలి తన సైన్యబలముతో, పురోహితునితో పాటు వనమునకు వెళ్లినాడు. వేటాడుటయందాసక్తులై, నాట్యకత్తెలైన మనోహరులగు స్త్రీలతో పాటు కూడుకొన్నవాడై ధనుర్ధారియై ఆ వనమునందు ఆనందముగా గడిపినాడు. ఇట్లతడు తిరుగుతూ ఒకసారి బాగుగా అలసిపోయినవాడై ఈ వృక్ష సమీపమునకు చేరుకొన్నాడు (8, 9). అట్టి వృక్షరాజును తన పరివారముతో కూడుకొన్నవాడై పవమాన మహారాజు ఆశ్రయించి విశ్రాంతిని తీసుకొనుచూ ఆ పర్వతరాజుపై దృష్టిసారించినాడు (11). అక్కడ రెండు ముఖములు కలిగి చక్కని ఆకారము కలిగిన బలిష్టమైన ఒకానొక పక్షిని చూచినాడు. బాగా అలసిపోయి, చింతాక్రాంతమైన ఆ పక్షిని ఆ మహారాజు ఇట్లడిగినాడు (12).

రాజోవాచ :-

మూ॥ కో భవాన్‌ద్విముఖః పక్షీ చింతావానివ లక్ష్యసే।
నైవాత్ర కశ్చిద్దుఃఖార్తః కస్మాత్త్వం దుఃఖమాగతః॥ ॥13॥

1) అద (9) (గౌతమీ మహాత్మ్యం) శా॥ 3. ప్రకారము

బ్రహ్మోవాచ :-
తతః ప్రోవాచ నృపతిం పవమానం శనైః శనైః।
సమాశ్వస్తమనాః పక్షీ చిచ్చికో నిశ్శ్వసన్‌ముహుః॥ ॥14॥

చిచ్చిక ఉవాచ :-
మత్తో భయం న చాన్యేషాం మమ వాఽన్యోపపాదితమ్‌।
నానా పుష్పఫలాకీర్ణం మునిభిః పరిసేవితమ్‌॥ ॥15॥

పశ్యేయం శూన్యమేవాద్రిం తతః శోచామి మామహమ్‌।
న లభామి సుఖం కించిన్న తృప్యామి కదాచన।
నిద్రాం ప్రాప్నోమి న క్వాపి న విశ్రాంతిం న నిర్వృతిమ్‌॥ ॥16॥

బ్రహ్మోవాచ :-
ద్విముఖస్య ద్విజస్యోక్తం శ్రుత్వా రాజాఽతి విస్మితః॥ ॥17॥

కో భవాన్‌కిం కృతం పాపం కస్మాచ్ఛూన్యశ్చ పర్వతః
ఏకేనాఽఽస్యేన తృప్యన్తి ప్రాణినోఽత్ర నగోత్తమే॥ ॥18॥

కిముతాఽఽస్యద్వయేన త్వం న తృప్తిముపయాస్యసి।
కింవా తే దుష్కృతం ప్రాప్తమిహ జన్మన్యథో పురా॥ ॥19॥

తత్సర్వం శంస మే సత్యం త్రాస్యే త్వాం మహాతో భయా॥ ॥20॥

బ్రహ్మోవాచ :-
రాజానం త్వం ద్విజః ప్రాహ నిశ్శ్వసన్నథ చిచ్చికః॥ ॥21॥

తా॥ రాజన్నాడు :- రెండు ముఖములు గల పక్షివైన నీవెవ్వరవు? చింతాకులుడివిగా కనబడుచున్నావు. దుఃఖార్తుడైన వాడెవ్వడు కూడా ఇక్కడ లేడు. మరి నీవు ఎందువలన దుఃఖమును పొందియున్నావు (13).

బ్రహ్మ అన్నాడు :- అప్పుడు చిచ్చిక పక్షి ఓదార్చబడినదై బాగా నిట్టూర్చి మెల్లెమెల్లెగా పవమాన మహారాజుకు ఇట్లు చెప్పినది (14).

చిచ్చికమన్నది :- నావలన భయము ఇతరులకు గాని, ఇతరుల వలన కలిగే భయము నాకుగాని లేదు. అనేక పుష్పఫలములతో కూడుకొని మునులచే సేవించబడిన ఈ పర్వతమున శూన్యమైనదిగా చూస్తున్నాను. అందుకే నా గురించి నేను దుఃఖపడ్తున్నాను. నేను సుఖాన్ని కొంతైనా పొందకున్నాను. ఎప్పుడైనా కొంచెం సంతృప్తిని కూడ పొందలేదు. నిద్రను కాని, విశ్రాంతిని కాని, ఆనందాన్ని కాని పొందలేకపోవుచున్నాను (15, 16).

బ్రహ్మ చెపుతున్నాడు :- ద్విముఖమైన ఆ పక్షి పలుకుని విని రాజు అతి విస్మితుడైనాడు (17).

రాజన్నాడు :- నీవెవరవు? నీవు చేసిన పాపమేమిటి? ఈ పర్వతము శూన్యమెందువలన ఐనది. ఈ పర్వతమునందు (18) మరి నీవు రెండు తలలతో కూడ తృప్తిని పొందుతులేవు ఎందులకు? ఈ జన్మలోకాని, గతజన్మలోకాని దుష్కృతము ఏదైన చేసియున్నావా? అదంతయు నాకు చెప్పు. మహద్భయమునుండైనను నిన్ను రక్షించగలను (20).

బ్రహ్మ అన్నాడు :- అప్పుడు చిచ్చిక పక్షి నిట్టూర్చినదై రాజుతో ఇట్లన్నది (21).

చిచ్చిక ఉవాచ :-
మూ॥ వక్ష్యేఽహం త్వం పూర్వవృత్తం పవమాన శృణుష్వ తత్।
అహం ద్విజాతిప్రవరో వేదవేదాంగపారగః॥ ॥22॥

కులీనో విదిత ప్రాజ్ఞః కార్యహంతా కలిప్రియః।
వదే పురస్తదా పృష్ఠే అన్యదన్యచ్చ జంతుషు॥ ॥23॥

పరవృద్ధ్యా సదా దుఃఖీ మాయయా విశ్వవంచకః।
కృతఘ్నుః సత్యరహితః పరనిందావిచక్షణః॥ ॥24॥

మిత్రస్వామీగురుద్రోహీ దంభాచారోఽతినిర్ఘృణః।
మనసా కర్మణా వాచా తాపయామి జనాన్‌బహూన్॥ ॥25॥

అయమేవ వినోదో మే సదా యత్పరహింసనమ్।
యుగ్మభేదం గుణోచ్ఛేదం మర్యాదాభేదనం సదా॥ ॥26॥

కరోమి నిర్విచారోఽహం విద్వత్సేవాపరాఙ్ముఖః।
న మయా సదృశః కశ్చిత్ పాతకే భువనత్రయే॥ ॥27॥

తేనాహం ద్విముఖో జాతస్తాపనాద్దుఃఖభాగ్యహమ్।
తస్మాద్ దుఃఖేన సంతప్తః శూన్యోఽయం పర్వతో మమ॥ ॥28॥

అన్యచ్చ శృణు భూపాల వాక్యం ధర్మార్థసంహితమ్।
బ్రహ్మహత్యాసమం పాపం తద్వినా తదవాప్యతే॥ ॥29॥

క్షత్రియః సంగరం గత్వా అథవాఽన్యత్ర సంగరాత్
పలాయంతం న్యస్తశస్త్రం విశ్వస్తం చ పరాఙ్ముఖమ్॥ ॥30॥

అవిజ్ఞాతం చోపవిష్టం బిభేమీతి చ వాదినమ్।
తం యది క్షత్రియో హన్యాత్స తు స్యాత్బ్రహ్మఘాతకః॥ ॥31॥

అధీతం విస్మరతి యస్త్వం కరోతి తథోత్తమమ్।
అనాదరం చ గురుషు తమాహుర్బ్రహ్మఘాతకమ్॥ ॥32॥

ప్రత్యక్షే చ ప్రియం వక్తి పరోక్షే పరుషాణిచ।
అన్యద్ధ్వది వచస్యన్యత్కరోత్యన్యత్సదైవయః॥ ॥33॥

గురూణాం శపథం కర్తా ద్వేష్టా బ్రాహ్మణనిందకః।
మిథ్యావినీతః పాపాత్మ స తు స్యాద్బ్రహ్మఘాతకః॥ ॥34॥

దేవం దేవ మథాధ్యాత్మం ధర్మబ్రాహ్మణ సంగతమ్।
ఏతాన్నిందతి యో ద్వేషాత్స తు స్యాద్బ్రహ్మఘాతకః॥ ॥35॥

ఏవం భూతోఽప్యహం రాజన్! దంభార్థం లజ్జయా తథా।
సద్వృత్త ఇవ వర్తేఽహం తస్మాద్రాజన్! ద్విజో-భవమ్॥ ॥36॥

ఏవం భూతేఽపి సత్కర్మ కించిత్కర్తాఽస్మి కుత్రచిత్।
తేనాహం కర్మణా రాజన్స్వతః స్మర్తు పురా కృతమ్॥ ॥37॥

తా॥ చిచ్చిక చెప్పసాగినది :- ఓ పవమాన! నేను నీకు నా పూర్వవృత్తాంతము చెప్పెదను. దానిని వినుము. నేను వేదవేదాంగపారంగతుడనైన బ్రాహ్మణోత్తముడను (22). సద్వంశమునందు పుట్టినవాడిని, విజ్ఞానవంతుడను. కాని ఇతరుల కార్యములను నాశనము నొనరించునట్టివాడను. కలహప్రియుడను. ప్రాణుల ముందు ఒక్క రకముగాను, పరోక్షముగా మరొకరి పలుకుతుండెడివాడిని (23). ఇతరుల అభివృద్ధిని గురించి ఎప్పుడు దుఃఖమును పొందెడివాడిని. కపటముతో లోకమును వంచించెడివాడిని. కృతఘ్నుడను, సత్యభాషణను లేనివాడను. పరనిందలో అరితేరినవాడను (24). మిత్రులపట్ల, ప్రభువులపట్ల, గురువులపట్ల ద్రోహము గావించువాడిని.

డాంచిక నడవడికగలవాడిని. మిక్కిలి క్రూరుడిని. మనోవాక్కాయ కర్మలచేత జనులనేకులను బాధపెట్టుచుండెడివాడను (25). నిరంతరము పరులను హింసించుటయే నాకు పరమానందము. జంటల మధ్య భేదమును కలిగించుట, సద్గుణములను నిర్మూలించుట. ఎల్లప్పుడు మర్యాదా నియమములను ఉల్లంఘించుట (26), అనునవి ఏమాత్రము ఆలోచన లేకుండా విద్వాంససేవా వ్యతిరేకినై చేయుచుండెడివాడిని. ముల్లోకములో నావంటి పాపాత్ముడు మరొకడు లేడు (27). అందుచేత నేను రెండు ముఖములగలవాడిగా జన్మించితిని. అందరిని బాధించుటవలన దుఃఖభాగినైతి. దుఃఖసంతప్తుడనైనాను. అందువలననే ఈ నా పర్వతము శూన్యమైనది (28). ఓ రాజ! మరొక ధర్మసంహితమైన మాటను కూడా విను. బ్రహ్మహత్యా సమానమైన పాపము అది చేయకపోయిననూ కలుగుతుంది (29). క్షత్రియుడు యుద్ధమునకు వెళ్లిగాని లేదా యుద్ధముకంటె మరొకచోట గాని శస్త్రాలను వదిలి పారిపోయే వ్యక్తిని, విశ్వసించే వ్యక్తిగాని యుద్ధమునకు పరాఙ్ముఖుడినిగాని, యుద్ధమును గురించి తెలియనివాడిని, కూర్చున్నవాడినిగాని, భయపడుతున్నానని పలికే వ్యక్తిగాని అట్టివాడిని ఒకవేళ క్షత్రియుడు సంహరించునో, అట్టివాడు బ్రహ్మఘాతుకుడగును (30, 31). అధ్యయనం గావించిన విద్యను ఎవడైతే మరచునో ఉత్తములను అవమానించునో, గురువులందు అనారుడై యుండునో అట్టివాడిని బ్రహ్మఘాతకుడందురు (32). ఎదుట ప్రియముగాను, పరోక్షమున కఠోరముగా పలుకునో, హృదయమునందు ఒకరకముగా, వాక్కునందు మరొకరకముగా నుంటూ వేరొకరకముగా ఎవడైతే నిరంతరముగా గావించునో (33), గురువులందు శపథము గావించునో, నిందించునో, బ్రాహ్మణులను నిందించునో, కపట వినయమును కల్గినవాడగునో, అట్టి పాపాత్ముడు బ్రహ్మఘాతకుడగును (34). దేవుడిని, వేదములను ఆధ్యాత్మ జ్ఞానమును, ధర్మమును, బ్రాహ్మణ సాంగత్యమును ఎవడైతే ద్వేషము వలన నిందించునో, అట్టివాడు బ్రహ్మఘాతకుడగును (35). ఓ రాజ! ఈ విధముగా నేనుండేవాడిని. డాంబికము కొఱకు, సిగ్గుచేత కూడ సదాచారునివలె నడుచుకొంటూ ఉండేవాడిని. అందువలననే ఓ రాజ! నేనిట్లు పక్షినైతిని (36). ఇట్లుండి కూడ నేను ఒక్కడో ఒకచోట, ఎంతోకొంత సత్కర్మనాచరించుచున్నాను. అట్టి కర్మచేతనే రాజా! నేను నా పూర్వకర్మను స్మరించువాడనైతిని (37)" అని పలికినది.

బ్రహ్మోవాచ :-

మూ॥ తచ్చిచ్చికవచః శ్రుత్వా పవమానః సువిస్మితః।
కర్మణా కేన తే ముక్తిరిత్యాహ నృపతిర్ద్విజమ్॥ ॥38॥

ఇతి తస్య వచః శ్రుత్వా నృపతిం ప్రాహ పక్షిరాట్॥ ॥39॥

చిచ్చిక ఉవాచ :-
అస్మిన్నేవ నగశ్రేష్ఠే గౌతమ్యా ఉత్తరే తటే।
గదాధరం నామ తీర్థం తత్ర మాం నయ సువ్రత!॥ ॥40॥

తద్ధి తీర్థం పుణ్యతమం సర్వపాపప్రణాశనమ్।
సర్వకామప్రదం చేతి మహద్భిర్మునిభిః శ్రుతమ్॥ ॥41॥

న గౌతమ్యాస్తథా విష్ణోరపరం క్లేశనాశనమ్।
సర్వభావేన తత్తీర్థం పశ్యేయమితి మేమతిః॥ ॥42॥

మత్కృతేన ప్రయత్నేన నైతచ్ఛక్యం కదాచన।
కథమాకాంక్షితప్రాప్తిర్భవేద్దుష్కృతకర్మణామ్॥ ॥43॥

సప్రయత్నోఽప్యహం వీర! న పశ్యే తత్సుదుష్కరమ్।
తస్మాత్తవ ప్రసాదాచ్చ పశ్యేయం హి గదాధరమ్॥ ॥44॥

అవిజ్ఞాపితదుఃఖజ్ఞం కరుణావరుణాలయమ్।
యస్మిన్‌దృష్టే భవక్లేశా న దృశ్యంతే పునర్నరైఃll ॥45॥

దృష్ట్వైవ తం దివం యస్యే ప్రసాదాత్తవ సువ్రత॥ ॥46॥

బ్రహ్మోవాచ :-
ఏవముక్తః స నృపతిశ్చిచ్ఛికేన ద్విజన్మనా।
దర్శయామాస తం దేవంతాంచ గంగాం ద్విజన్మనేll ॥47॥

తతః స చిచ్ఛికః స్నాత్వా (ప్రాహ) గంగాం త్రైలోక్యపావనీమ్॥ ॥48॥

చిచ్ఛిక ఉవాచ :-
గంగే! గౌతమీ! యావత్త్వాం త్రిజగత్పావనీం నరః।
న పశ్యత్యుచ్యతే తావదిహాముత్రాపి పాతకీll ॥49॥

తస్మాత్ సర్వాగసమపి మాముద్ధర సరిద్వరే!
సంసారే దేహినామన్యా న గతః కాఽపి కుత్రచిత్॥
త్వాం వినా విష్ణుచరణ సరోరుహసముద్భవే!॥ ॥50॥

ఇతి శ్రద్ధావిశుద్ధాత్మా గంగైకశరణో ద్విజఃll
స్నానం చక్రే స్మరన్నంతర్‌గంగే! త్రాయస్వ మామితి॥ ॥51॥

బ్రహ్మోవాచ :-
గదాధరం తతో నత్వా పశ్యత్సు నగవాసిషుll
పవమానాభ్యనుజ్ఞాతస్తదై వ దివమాక్రమత్॥ ॥52॥

పవమానఃll స్వనగరం ప్రయయౌ సానుగస్తతఃll
తతః ప్రభృతి తత్తీర్థం పావమానం సచిచ్ఛికమ్॥ ॥53॥

గదాధరం కోటితీర్థమితి వేదవిదో విదుఃll
కోటికోటిగుణం కర్మ కృతం తత్ర భవేన్నృణామ్॥ ॥54॥

తా॥ బ్రహ్మ పలికినాడు :- అట్టి చిచ్చిక మాటలను విని. పవమానుడు మిక్కిలి ఆశ్చర్యచకితుడై, 'ఏ కర్మచేత నీకు ముక్తి కలుగును' అని రాజు పక్షిని అడిగినాడు (38). అతని మాటను విని, పక్షిరాజు రాజుతో అన్నది (39).

చిచ్చిక అన్నది :- ఓ సదాచారీ! ఈ పర్వతశ్రేష్ఠమునందు గౌతమికి ఉత్తర తీరమునందు గదాధర తీర్థమనునదున్నది. నన్నక్కడికి తీసుకొని వెళ్లు (40). ఆ తీర్థము మిక్కిలి పవిత్రమైట్టిది. సర్వపాపములను నశింపజేయునట్టిది. సమస్త మనోవాంఛలను తీర్చునట్టిది అని మహానుభావులైన మునులచే చెప్పబడినది (41). గౌతమికంటే కాని విష్ణువుకంటే గాని మరొకటి క్లేశమును తొలగించునట్టిది లేదు. సర్వభావముచేత ఆ తీర్థమునే

నేను చూడాలి అని నా అభిప్రాయము (42). నాచే చేయబడు ప్రయత్నముచేత అది ఎప్పటికీ వీలుకాదు. దుష్టకర్మల నాచరించిన వారికి తాము కోరిన కోరికల ప్రాప్తి కలుగునెట్లు? (43) ఓ వీర! నేను ప్రయత్నము చేసినవాడనైనప్పటికినీ, మిక్కిలి దుష్కరమైన ఆ ఫలితమును చూడలేను. అందువలననే నీ అనుగ్రహమువలన గదాధరుడిని చూడగలుగుతాను (44). నా రూపం ఎవరినైతే చూడగానే మరల సంసార దుఃఖములను పొందగలడో అట్టి కరుణాసముద్రుడు, కోరకనే దుఃఖములను గుర్తించునట్టివాడునూ అగు ఆ గదాధరుడిని ఓ సువ్రత! నీ అనుగ్రహముననే చూచి, స్వర్గమును పొందగలను (45, 46)" అని వేడుకొన్నాడు .

బ్రహ్మ అన్నాడు :- ఇట్లు చిచ్చిక పక్షిచే అడుగబడిన ఆ రాజు ఆ గదాధర దేవుడిని, ఆ గంగను కూడ పక్షికి చూపించినాడు (47). అటుపిమ్మట ఆ చిచ్చిక స్నానము గావించి, త్రైలోక్యపావనియగు గంగను గురించి ఇట్లు స్తుతించెను (48).

చిచ్చిక అన్నది :- ఓ గంగ! గౌతమి! ముల్లోకములను పవిత్రముగా చేయు నిన్ను నరుడు చూడడో అంతవరకు అట్టివాడు, ఇహ, పర లోకములందు కూడ పాతకిగానే చెప్పబడుచున్నాడు (49). అందువలన ఓ నదీశ్రేష్ఠమా! సమస్త పాపముల నుండి నన్ను ఉద్ధరించు. విష్ణు పాద సంభూతురాలా! నీవుకాక ఈ లోకమునందు ఈ సంసారమునందు ప్రాణికి ఎక్కడకూడ మరొక గతిలేదు (50)" అని శ్రద్ధతో నిర్మలాంతఃకరణమై ఆ పక్షి గంగనే శరణముగలదై ఓ గంగ నన్ను రక్షించుమని తలంచచూ స్నానము గావించినది (51).

బ్రహ్మ అన్నాడు :- అటుపిమ్మట గదాధరునికి నమస్కరించి, పవమానుని అనుమతి పొందినదై పర్వతవాసులందరు చూస్తూ ఉండగానే అప్పుడు స్వర్గము నధిరోహించినది (52). అనంతరము పవమానుడు కూడ తన అనుచరవర్గముతో తన నగరమునకు వెళ్లినాడు. అప్పటి నుండి ఆ తీర్థము 'పావమానము' అని, 'చిచ్చికం' అని, 'గదాధరము' అని, 'కోటి తీర్థము' అని వేదవిద్వాంసులు చెప్పుదురు. ఆ తీర్థమునందు గావించిన నరుల కర్మ కోటికోటి రెట్టింపు గుణముగలదగును (54).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పావమాన చిచ్చిక గదాధర కోటి తీర్థవర్ణనం నామ చతుఃషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే పంచనవతితమోఽధ్యాయః॥

ఇట్లిది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు గల తీర్థమాహాత్మ్యమున కొరిడె విశ్వనాథశర్మ కావించబడిన ఆంధ్రానువాదమున పావమాన, చిచ్చిక, గదాధర, కోటితీర్థవర్ణనము అను నూట అరువది నాలుగవ అధ్యాయము సమాప్తము. గౌతమీ మాహాత్మ్యమున తొంబది ఐదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పంచషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే షణ్ణవతితమోఽధ్యాయః

96. భద్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ భద్రతీర్థమితి ప్రోక్తం సర్వానిష్టనివారణమ్।
సర్వపాపప్రశమనం మహాశాంతిప్రదాయకమ్॥ ॥1॥

ఆదిత్యస్య ప్రియా భార్యా ఉషా త్వాష్ట్రీ పతివ్రతా।
ఛాయాఽపి భార్యా సవితుస్తస్యాః పుత్రః శనైశ్చరః॥ ॥2॥

తస్య స్వసా విష్టిరితి భీషణా పాపరూపిణీ।
తాం కన్యాం సవితా కస్మై దదామీతి మతిం దధే॥ ॥3॥

యస్మై యస్మై దాతుకామః సూర్యో లోకగురుః ప్రభుః।
తచ్ఛ్రుత్వా భీషణా చేతి కిం కుర్మో భార్యయా-నయా॥ ॥4॥

ఏవం తు వర్తమానే సా పితరం ప్రాహ దుఃఖితా॥ ॥5॥

విష్టిరువాచ :-
బాలామేవ పితా యస్తు దద్యాత్కన్యాం సురూపిణే।
స కృతార్థో భవేల్లోకే న చేద్దుష్కృతవాన్పితా॥ ॥6॥

చతుర్థాద్వత్సరాద్ధూర్ధ్వం యావన్న దశమాత్యయః।
తావద్వివాహః కన్యాయాః పిత్రా కార్యః ప్రయత్నతః॥ ॥7॥

శ్రీమతే విదూషే యూనే కులీనాయ యశస్వినే।
ఉదారాయ సనాథాయ కన్యా దేయా వరాయ వై॥ ॥8॥

ఏతచ్చేదన్యథా కుర్యాత్పితా స నిరయీ సదా।
ధర్మస్య సాధనం కన్యా విదుషామపి భాస్కర!॥ ॥9॥

నరకస్యేవ మూర్ఖాణాం కామోపహతచేతసామ్।
ఏకతః పృథివీ కృత్స్నా సశైలవనకాననా॥ ॥10॥

స్వలంకృతోపాధిహీనా సుకన్యా చైకతః స్మృతా।
విక్రీణీతే యశ్చ కన్యామశ్వం వా గాం తిలానపి॥ ॥11॥

న తస్య రౌరవాదిదభ్యః కదాచిన్నిష్కృతిర్భవేత్।
వివాహతిక్రమః కార్యో న కన్యాయాః కదాచన॥ ॥12॥

తస్మిన్ కృతే యత్పితుః స్యాత్పాపం తత్కేన కథ్యతే।
యావల్లజ్జా న జానాతి యావత్క్రీడతి పాంశుభిః॥ ॥13॥

తావత్కన్యా ప్రదాతవ్యా నో చేత్పిత్రోరధోగతిః।
పితుః స్వరూపం పుత్రః స్యాద్యః పితా పుత్ర వే సః॥ ॥14॥

ఆత్మనః సుఖితాం లోకే కో న కుర్యాత్కరోతి చ।
యత్కన్యాయాం పితా కుర్యాద్దానం పూజనమీక్షణమ్॥ ॥15॥

యత్కృతం తత్కృతం విద్యాత్తాసు దత్తం తదక్షయమ్।
యదత్తం తాసు కన్యాసు తదానన్యాయ కల్పతే॥ ॥16॥

పుత్రేషు చైవ పౌత్రేషు కో న కుర్యాత్ సుఖం రవే।
కరోతి యః కన్యకానాం స సంపద్ భాజనమ్ భవేత్॥ ॥17॥

తా॥ బ్రహ్మదేవుడు అన్నాడు :- సర్వ అనిష్టములను నివారించునట్టిది, సర్వ పాపములను ఉపశమింపజేయునట్టిది, మహాశాంతిని కలిగింపజేయునట్టిది అగు తీర్థము భద్రవతి తీర్థముగా చెప్పబడినది (1). త్వష్ట ప్రజాపతి కూతురైన ఉషాదేవి సూర్యునికి ప్రియమైన భార్య. ఛాయ కూడ సూర్యుని భార్యయే. ఆమె కొడుకు శనైశ్చరుడు (2). ఆ శనైశ్చరునికి మిక్కిలి కురూపి భయంకరాకారురాలైన విష్టి అనే సోదరి ఉన్నది. ఆమెను ఎవరికి ఇత్తునని ఆలోచించినాడు (3). ఎవరెవరికైతే లోకగురువైన ఆ సూర్యభగవాను ఇవ్వవలెనని కోరినాడో. అట్టివారు అది విని భీషణయనే భావముచేత ఈ భార్యతో ఏమి కాపురము చేతుము అని తిరస్కరించినారు (4). ఇట్లుండగా దుఃఖితురాలైన ఆమె ఒకసారి తన తండ్రితో ఇట్లన్నది (5).

విష్టి అన్నది :- బాల్యావస్థయైన కన్యను ఏ తండ్రియైతే మంచి రూపముగలవానికి నిచ్చునో అట్టి తండ్రి లోకమునందు కృతార్థుడగును కాని లేని యెడల పాపాత్ముడగును (6). నాలుగు సంవత్సరముల నుండి మొదలుకొని పది సంవత్సరములు దాటనంతవరకు తండ్రి ప్రయత్నపూర్వకముగా కన్యకు వివాహము గావించవలెను (7). శ్రీమంతుడు, విద్యావంతుడు, యువకుడు, సత్కులీనుడు, కీర్తిమంతుడు, ఉదారుడు, తల్లిదండ్రులు గలవాడు ఐన వరునకు కన్య నీయవలెను (8). ఇట్లుగాక తండ్రి మరోరకముగా గావించిన నిరంతరము నరకముననే నుండును. ఓ భాస్కర! విద్వాంసులకు కూడ కన్య ధర్మసాధనమైనది (9). కామముతో నిండిన హృదయముగల మూర్ఖులకు కన్య నరకము కలిగించునట్టిదే యగును. ఒకవైపు గిరివనోపవనముల చేత కూడుకొన్నట్టి సమస్త భూతలమైతే (10), చక్కగా అలంకరించబడిన సుందరమైన మంచికన్య మరోవైపగుచున్నది. ఎవడైతే కన్యను గాని, గుర్రమునుగాని, గోవునుగాని, నువ్వులనుగాని అమ్మునో (11) అట్టివానికి రౌరవాదినరకముల నుండి విముక్తి కలుగదు. అందువలన కన్యయొక్క వివాహము వయస్సునతిక్రమించకుండ చేయవలెను (12). అట్టి తండ్రి కొరకు ఏదైతే నరకము చెప్పబడెనో అద్దానిని గురించి చెప్పుటకు ఎవరి చేతనగును? ఎంతవరకైతే బాలికకు సిగ్గుపడుట గురించి తెలియదో, ఎంతవరకైతే మట్టితో ఆడుకొనునో (13), అంతవరకు కన్యాప్రదానము గావించవలెను. లేనియెడల తండ్రికి అధోగతి కలుగును. తండ్రిస్వరూపమే పుత్రుడు. తండ్రి యెవరో పుత్రుడు

కూడ అతడే (14). కన్యావిషయమునందు ఏదైతే దానము, పూజనము, వరాన్వేషణమువంటివి లోకమునందు తన సుఖజీవనమును గురించి ఎవడు చేయకుండును? చేస్తునే ఉంటాడు (15). ఏదైతే కన్యగురించి చేయబడుతుందో, అదే నిజముగా చేయబడినది. ఆ కన్యావిషయమున ఏదైతే దానము గావించబడినదో, అది అక్షయమైనట్టిదగును. ఆ కన్యావిషయములందు ఏదైతే దానము గావించబడునో, అది అనంత్యమైన ఫలమునిచ్చునట్టిదగును (16). ఓ సూర్య! పుత్రుల విషయమునందు కాని, పౌత్రుల విషయమునందు కాని సుఖముగానుండుట గురించి ఎవరు ప్రయత్నించుడు? ఎవడైతే కన్యకలకొరకు గావించునో అట్టివాడే సిరిసంపదలకు పాత్రుడగును (17)" అని పలికినది.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం తాం వాదినీం కన్యాం విష్టిం ప్రోవాచ భాస్కరః॥ ॥18॥

సూర్య ఉవాచ :-

కిం కరోమి న గృహ్ణాతి త్వాం కశ్చిద్ భీషణాకృతిమ్।
కులం రూపం వయో విత్తం విద్యాం వృత్తం సుశీలతామ్॥ ॥19॥

మిథః పశ్యంతి సంబంధే వివాహే స్త్రీషు పుంసు చ।
అస్మాసు సర్వమప్యస్తి వినా తవ గుణైః శుభే!॥
కిం కరోమి క్వ దస్యామి వృతా మాం ధిక్కరోషి కిమ్॥ ॥20॥

బ్రహ్మోవాచ :-

ఏవముక్త్వా పునస్తాం చ విష్టిం ప్రోవాచ భాస్కరః॥ ॥21॥

సూర్య ఉవాచ :-

యస్మై కస్మై చ దాతవ్యా త్వం వై యద్యనుమన్యసే।
ధీయసేఽద్య మయా విష్టే! అనుజానీహి మాం తతః॥ ॥22॥

బ్రహ్మోవాచ :-

పితరం ప్రాహ సా విష్టిర్భర్తా పుత్రా ధనం సుఖమ్।
ఆయూ రూపం చ సంప్రీతిర్జాయతే ప్రాక్తనానుగమ్॥ ॥23॥

యత్పురా విహితం కర్మ ప్రాణినా సాధ్వసాధు వా।
ఫలం తదనురోధేన ప్రాప్యతేఽపి భవాంతరే॥ ॥24॥

స్వదోష ఏవ తత్పిత్రా హరిహర్తవ్య ఆదరాత్।
తాదృగేవ ఫలం తు స్యాద్యాదృగాచరితం పురా॥ ॥25॥

తస్మాత్తద్దానసంబంధం స్వవంశానుగతం పితా।
కరోతి శేషం దైవేన యద్భావ్యం తద్భవిష్యతి॥ ॥26॥

బ్రహ్మోవాచ :-

తచ్ఛ్రుత్వా దుహితుర్వాక్యం త్వష్టుః పుత్రాయ భీషణామ్।

విశ్వరూపాయ తాం ప్రాదాద్విష్టిం లోకభయంకరీమ్॥ ॥27॥

విశ్వరూపోఽపి తద్వచ్చ భీషణో భీషణాకృతిః।
ఏవం మిథః సంచరతోః శీలరూపసమానయోః॥ ॥28॥

ప్రీతిః కదాచిద్వైషమ్యం దంపత్యోరభవన్మిథః।
గండో నామాభవత్పుత్రో హ్యతిగండస్తథైవ చ॥ ॥29॥

రక్తాక్షః క్రోధనశ్చైవ వ్యయో దుర్ముఖ ఏవ చ।
తేభ్యః కనీయానభవద్దర్షణో నామ పుణ్యభాక్॥ ॥30॥

సుతః సుశీలః సుభగః శాంతః శుద్ధమతిః శుచిః।
స కదాచిద్యమునహం ద్రష్టుం మాతులమభ్యగాత్॥ ॥31॥

స దదర్శ బహూన్జంతూన్స్వర్గస్థానివ దుఃఖినః।
స మాతులం తు పప్రచ్ఛ నత్వా ధర్మం సనాతనమ్॥ ॥32॥

తా॥ బ్రహ్మదేవుడు అన్నాడు :- ఇట్లు పలికిన తన కూతురైన విష్టితో సూర్యుడు ఇట్లన్నాడు (18).

సూర్యుడన్నాడు :- "భీషణాకృతిగల నిన్నెవ్వరు గ్రహించుటలేదు కదా! నేనేమిచేతు? వివాహసంబంధమున స్త్రీపురుషుల కులము, రూపము, వయస్సు, ధనము, విద్య, జీవనము, సుశీలతను పరస్పరము చూచుకొందురు. కాని ఓ శుభాంగి! నీ గుణము తప్పించి మనలో ప్రతిదీ ఉన్నది. నేనేమి చేయాలి? నేనెవ్వరికి ఇత్తును? అనవసరముగా నన్నెందుకు ధిక్కరించుచున్నావు? (19, 20)" అని అన్నాడు.

బ్రహ్మదేవుడు అన్నాడు :- అని పలికి మరల భాస్కరుడు ఆ విష్టితో ఇట్లన్నాడు (21).

సూర్యుడన్నాడు :- నీవంగీకరిస్తే ఎవరో ఒకరికి నీవివ్వదగినదానవే! కావున ఓ విష్టి! ఈ రోజే నిన్ను ఇత్తును. నీవు అంగీకరించు (22).

బ్రహ్మదేవుడు అన్నాడు :- అందులకా విష్టి తండ్రితో అన్నది "భర్త, పుత్రులు, ధనము, సుఖము, ఆయుష్యము, రూపము, సంతోషము అనునవి ప్రాక్తన జన్మానుగుణముగా కలుగునవి (23) పూర్వము ఏదైతే సాధువే కాని అసాధువేకాని, ప్రాణిచేత కర్మ ఆచరించబడినదో, తరువాత జన్మలో అట్టి కర్మానుసారముగా ఫలితము కలుగుచున్నది (24). అందువలన తండ్రి ఆదరణముతో తమదోషమును నివృత్తి గావించాలి. కాని పూర్వమాచరించనట్టిదైతే కలదో, అట్టి ఫలితమే కలుగును (25). అందువలన తండ్రి తన వంశానుగుణమైన విధముగా కన్యాదానము గావించును. మిగిలినది దైవముచేత ఏదైతే జరగవలసియున్నదో, అది జరుగగలదు (26).

బ్రహ్మ అన్నాడు :- అట్టి కూతురి మాటలను విని, లోకభయంకరియైన ఆ విష్టిని త్వష్టప్రజాపతి కుమారుడైన విశ్వరూపునకు ఇచ్చినాడు (27). విశ్వరూపుడు కూడ ఆమెవలె భీషణుడు, భీషణాకారముగలవాడు. శీల రూపములతో సమానులైన వారిరువురు పరస్పరము కలిసి, సంతోషముతో సంచరించుచున్నారు (28). ఆ దంపతులకు ఒక్కొక్కసారి ప్రేమ, ఒక్కొక్కసారి వైషమ్యము కూడ పరస్పరం కలుగుతుండేది. వారికి గండుడు, అతిగండు డను పుత్రులు కలిగినారు (29). అదేవిధముగా రక్తాక్షుడు, క్రోధనుడు, వ్యయుడు, దుర్ముఖుడు అను పుత్రులు, వారందరికంటే చిన్నవాడు హర్షణుడు అను పేరుగల పుణ్యాత్ముడు కలిగినాడు (30). ఆ

పుత్రుడు సత్ప్రవర్తనగలవాడు, మనోహరుడు, శాంతస్వభావము గలవాడు, శుచియైనవాడు. అతడొకసారి తన మేనమామయైన యముని నిలయమునను చూచుటకు యమునివద్దకు వెళ్లినాడు (31). అక్కడ ప్రాణులనేకులలో కొందరిని దుఃఖితులుగాను, కొందరిని స్వర్గస్థులవలె సుఖవంతులుగాను ఉన్నట్లు చూచినాడు. అప్పుడతను మేనమామకు నమస్కరించి, సనాతన ధర్మమును గురించి ఇట్లడిగినాడు (32)

హర్షణ ఉవాచ :-

మూ॥ క ఇమే సుఖినస్తాత! పచ్యంతే నరకే చ కే॥ ॥33॥

బ్రహ్మోవాచ :-

ఏవం పృష్టో ధర్మరాజః సర్వం ప్రాహ యథార్థవత్।
తత్కర్మణాం గతిం సర్వామశేషేణ న్యవేదయత్॥ ॥34॥

యమ ఉవాచ :-

విహితస్య న కుర్వంతి యే కదాచిదితిక్రమమ్।
న తే పశ్యంతి నిరయం కదాచిదపి మానవాః॥ ॥35॥

న మానయంతి యే శాస్త్రం నాఽఽచారం న బహుశ్రుతాన్।
విహితాతిక్రమం కుర్యుర్యే తే నరకగామినః॥ ॥36॥

బ్రహ్మోవాచ :-

స తు శ్రుత్వా ధర్మవాక్యం హర్షణః పునరబ్రవీత్॥ ॥37॥

హర్షణ ఉవాచ :-

పితా త్వాష్ట్రో భీషణశ్చ మాతా విష్టిశ్చ భీషణా।
భ్రాతరశ్చ మహాత్మనో యేన తే శాంతబుద్ధయః॥ ॥38॥

సురూపాశ్చ భవిష్యంతి నిర్దోషా మంగలప్రదాః।
తన్మే కర్మ వదస్వాద్య తత్కర్తాఽస్మి సురోత్తమ!॥ ॥39॥

అన్యథా తాన్న గచ్ఛేయమిత్యుక్తః ప్రాహ ధర్మరాట్।
హర్షణం శుద్ధబుద్ధిం తం హర్షణోఽసి న సంశయః॥ ॥40॥

బహవః స్యుః సుతాః కేచిన్నైవ తే కులతంతవః।
ఏక ఏవ సుతః కశ్చిద్యేన తద్ధ్రియతే కులమ్॥ ॥41॥

కులస్యాధారభూతో యో యః ప్రితోః ప్రియకారకః।
యః పూర్వజానుద్ధరతి స పుత్రస్త్వితరో గదః॥ ॥42॥

యస్మాత్త్వయాఽనురూపం మే ప్రోక్తం మాతామహప్రియమ్।
తస్మాత్త్వం గౌతమీం గచ్ఛ స్నాత్వా నియతమానసః॥ ॥43॥

స్తుహి విష్ణుం జగద్యోనిం శాంతం ప్రీతేన చేతసా।
స తు ప్రీతో యది భవేత్సర్వమిష్టం ప్రదాస్యతి।। ॥44॥

బ్రహ్మోవాచ :-
ఇతి శ్రుత్వా ధర్మవాక్యం హర్షణో గౌతమీం యయౌ।
శుచిస్తుష్టావ దేవేశం హరిం ప్రీతోఽభవద్ధరిః।। ॥45॥

హర్షణాయ తతః ప్రదాత్కులభద్రం తతస్తు సః।
సర్వాభద్రప్రశమనపూర్వకం భద్రమస్తు తే।। ॥46॥

తద్భద్రా ప్రోచ్యతే విష్టిః పితా భద్రస్తథా సుతాః।
తతః ప్రభృతి తత్తీర్థం భద్రతీర్థం తదుచ్యతే।। ॥47॥

సర్వమంగలదం పుంసాం తత్ర భద్రపతిర్హరిః।
తత్తీర్థసేవినాం పుంసాం సర్వసిద్ధిప్రదాయకమ్।
మంగలైకనిధిః సాక్షాద్దేవదేవో జనార్దనః।। ॥48॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
భద్రతీర్థవర్ణనం నామ పంచషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే షణ్ణవతితమోఽధ్యాయః॥

తా॥ హర్షణుడన్నాడు :- ఓ పూజ్య! ఇక్కడ సుఖముగానున్నవారెవ్వరు? నరకమునందు బాధింపబడుచున్నవారెవరు? **(33).**

బ్రహ్మ అన్నాడు :- అని ఈ విధముగా అడగగానే ధర్మరాజు వారికర్మల గతి యంతయు, విషయమంతయును పూర్తిగా జరిగినది జరిగినట్లుగా నివేదించినాడు **(34).**

యముడన్నాడు :- ఎవరైతే ఎప్పటికినీ కూడ తన విధ్యుక్తధర్మమును అతిక్రమించరో, అట్టి మానవులు నరకమునెప్పటికీ చూడరు **(5).** ఎవరైతే శాస్త్రమును, ఆచారమును, బహువేదశాస్త్ర పండితులను గౌరవించరో, విధ్యుక్తధర్మమును అతిక్రమింతురో, అట్టివారు నరకమును పొందుదురు **(36).**

బ్రహ్మ అన్నాడు :- అట్టి ధర్మరాజు వాక్యములను హర్షణుడు విని మరల ఇట్లు అన్నాడు **(37).**

హర్షణుడన్నాడు :- "భీషణుడైన తండ్రి త్వాష్ట్ర, భీషణురాలైన తల్లి విష్టి, సోదరులు కూడ దేనిచేత శాంతస్వభావులౌతారో, మహాత్ములౌతారో, మంచి రూపవంతులుగాను, నిర్దోషులుగాను, మంగళకర్మాచరులుగాను అగుదురో, అట్టి కర్మను నాకిప్పుడు చెప్పు. అట్టి కర్మను చేసెదను. ఓ సురోత్తమ! **(38, 39).** లేనట్లైతే వారిదగ్గరికి వెళ్లను". అనిట్లు పలకగానే ఆ ధర్మరాజు ఆ శుద్ధబుద్ధియైన హర్షణుడితో అన్నాడు "నీవు నిస్సంశయముగా హర్షణుడవే! **(40).** పుత్రులనేకులు కలుగుతారు. కాని వారంతా కులతంతువులు (వంశప్రతిష్ఠకులు) కాలేరు. ఎవనిచేతనైతే వంశముద్ధరించబడుతుందో, అట్టివాడొక్కడెవడైన పుత్రుడుంటాడో, ఎవడైతే వంశమునకు ఆధారభూతుడో, ఎవడైతే తల్లిదండ్రులకు ప్రియమును కలిగించునో, ఎవడైతే తన

పూర్వీకులనుద్ధరించునో, అట్టివాడు పుత్రుడగును. ఇతరుడు వంశమునకు గుదిబండయేయగును (41, 42). నీ వెందువలనైతే నీ మాతామహునకు ప్రియమైన అనుకూలమైనదానిని నన్ను అడిగినావో, అందువలన నీవు గౌతమికి వెళ్లు. అక్కడ స్నానము గావించి, ఏకాగ్రచిత్తుడవై, సంతుష్టాంగరంగుడవై, జగత్సృష్టికారకుడైన శాంతస్వభావముగల శ్రీ మహావిష్ణువును స్తుతించు. ఆయన సంతృప్తిని పొందినట్లైతే కోరినదెల్లా ఇవ్వగలడు (43, 44)" అని అన్నాడు.

బ్రహ్మ అన్నాడు :- అని పలికిన ధర్మవాక్యమును విని, హర్షణుడు గోదావరికి వెళ్లినాడు. శుచియై దేవేశుడైన శ్రీహరిని స్తుతించినాడు. శ్రీహరికూడ సంతుష్టుడైనాడు (45). అటుపిమ్మట ఆ భగవంతుడు "నీకు సమస్తములైన అమంగళముల ఉపశమనపూర్వకముగా మంగళమగుగాక!" అని హర్షణునికి కులభద్రమైన వరమునిచ్చినాడు (46). అందువలన విష్టి మంగళకరురాలుగాను తండ్రియైన త్వాష్ట్ర కూడా భద్రునిగా పుత్రులు కూడా భద్రులుగా చెప్పబడుచున్నారు. అప్పటి నుండి ఈ తీర్థము భద్రతీర్థముగా పిలువబడుచున్నది (47). ఆ తీర్థము నరులకు మంగళమునిచ్చునట్టిది. అక్కడ మంగళాధీశుడైనట్టివాడునూ, సమస్త మంగళములకు నిధియనట్టివాడునూ సాక్షాత్తు దేవదేవుడైన జనార్దనుడగు శ్రీహరి నివసితుడైనాడు. ఆ తీర్థము సేవించునట్టి మానవుల సమస్త సిద్ధులను నెరవేర్చునట్టిది (48).

ఇది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు
కొరిడె విశ్వనాథశర్మచే కావించబడిన ఆంధ్రానువాదమున భద్రతీర్థవర్ణనమ్మను నూట అరువది ఐదవ అధ్యాయము
గౌతమీ మాహాత్మ్యమునందు తొంబది ఆరవ అధ్యాయము సమాప్తమైనది.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ షట్‌షష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే సప్తనవతితమోఽధ్యాయః

97. పతత్రి తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ పతత్రి తీర్థ మాఖ్యానం రోగఘ్నం పాపనాశనమ్।
తస్య శ్రవణ మాత్రేణ కృతకృత్యో భవేన్నరః॥ ॥1॥

బభూవతుః కశ్యపస్య సుతావరుణవీశ్వరౌ।
సంపాతిశ్చ జటాయుశ్చ సంభవేతాం తదన్వయే॥ ॥2॥

తార్క్ష్య ప్రజాపతేః పుత్రావరుణో గరుడస్తథా।
తదన్వయే చ సంభూతః సంపాతిః పతగోత్తమః॥ ॥3॥

జటాయురితి విఖ్యాతో హ్యపరః సోదరో-నుజః।
అన్యోన్యస్పర్ధయా యుక్తావున్మత్తౌ స్వబలేన తౌ।। ॥4॥

సంజగ్మతుర్దినకరం నమస్కర్తుం విహాయసి।
యావత్సూర్యస్య సామీప్యం ప్రాప్తౌ తౌ విహగోత్తమౌ।। ॥5॥

దగ్ధాపక్షావుభౌ శ్రాంతౌ పతితౌ గిరిమూర్ధని।
బాంధవౌ పతితౌ దృష్ట్వా నిశ్చేష్టౌ గతచేతసౌ।। ॥6॥

తావద్దుఃఖాభిభూతోఽసావరుణః ప్రాహ భాస్కరమ్।
తౌ దృష్ట్వా త్వరుణః సూర్యం ప్రాహేదం పతితౌ భువి।
ఆశ్వాసయైతౌ తిగ్మాంశో యావన్నైతౌ మరిష్యతః।। ॥7॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- పతత్రి తీర్థమును గురించి ఆఖ్యానము రోగములను తొలగించునదై, పాపములను నశింపజేయును. అట్టి తీర్థాఖ్యానము యొక్క శ్రవణము చేతనే నరుడు కృతకృత్యుడగు (1). కశ్యపప్రజాపతికి అరుణుడు, పక్షీంద్రుడైన గరుత్మంతుడు అను ఇరువురు పుత్రులు ఉండెడివారు. వారి వంశమునందే సంపాతి, జటాయువు అనువారు కూడా జన్మించిరి (2). తార్క్ష్య ప్రజాపతి అరుణుడు, గరుడు అని పుత్రులు ఇరువురు. వారి వంశమునందు పక్షిశ్రేష్ఠుడైన సంపాతి జన్మించినాడు (3). మరొకడు ఆతని సోదరుడైన తమ్ముడు జటాయువు అని ప్రసిద్ధినొందినవాడు. మదోన్మత్తులైన వారిరువురు తమ బలముచేత పరస్పరము స్పర్ధతో కూడినవారైరి (4). ఆకాశమునందు సూర్యుని నమస్కరించుటకై వారిరువురు వెళ్లిరి. ఆ పక్షీంద్రులు ఇరువురు సూర్యుని సమీపము చేరుకున్నంతలోనే సమర్థులైన వారిరువురు బాగుగా అలసిపోయి, పర్వత శిఖరంపై ఎంతవరకు పడిపోయినారో. స్పృహ కోల్పోయి, నిశ్చేష్టులైన తమ బంధువులగు వారిరువురిని చూసి అంతవరకు అరుణుడు మిక్కిలి దుఃఖాభిభూతుడై సూర్యునితో అన్నాడు. సూర్యునితో "ఓ తీక్ష్ణకిరణములు గల సూర్యదేవ! భూమిపై పడిన వీరిరువురిని చూసి వీరిని కాపాడు. లేనట్లైతే వీరు మరణించగలరు" (5, 6) అని అన్నాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ తథేత్యుక్త్వా దినకరో జీవయామాస తౌ ఖగౌ।
గరుడోఽపి తయోః శ్రుత్వా అవస్థాం సహ విష్ణునా।। ॥8॥

ఆగత్యాఽఽశ్వయామాస సుఖం చక్రే చ నారద!।
సర్వ ఏవ తదా జగ్ముర్గంగాం తాపాపనుత్తయే।। ॥9॥

జటాయుశ్చారుణశ్చైవ సంపాతిర్గరుడస్తథా।
సూర్యో విష్ణుస్తత్ప్రయయౌ తత్తీర్థం బహుపుణ్యదమ్।। ॥10॥

పతత్రితీర్థ మాఖ్యాతం విషఘ్నం సర్వకామదమ్।
స్వయం సూర్యస్తథా విష్ణుః సుపర్ణేనారుణేన చ।। ॥11॥

ఆసతే గౌతమీతీరే తథైవ వృషభధ్వజః।
త్రయాణామపి దేవానాం స్థితేస్తతీర్థముత్తమమ్।। ॥12॥

తత్ర స్నాత్వా శుచిర్భూత్వా నమస్కుర్యాత్సురానిమాన్।
ఆధివ్యాధివినిర్ముక్తః స పరం సౌఖ్యమాప్నుయాత్।। ॥13॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- సూర్యుడు అందులకు 'సరే'యని ఆ పక్షులను బ్రతికించినాడు. గరుడుడు కూడ వారిరువురి అవస్థను విని విష్ణువుతో పాటు అక్కడికి వచ్చి అశ్వసింపజేసి, సుఖము కలుగింపజేసినాడు. నారద! వారందరు అప్పుడు ఆ ఇరువురి తాపము పోగొట్టుటకొరకు గంగానది (గోదావరి)కి వెళ్లినారు (8, 9). జటాయువు, సంపాతి, అరుణుడు, గరుడుడు, సూర్యుడు, విష్ణువు (కలిసి) బహుపుణ్యమును ఇచ్చు ఆ తీర్థమునకు చేరుకొన్నారు (10). పతత్రి తీర్థముగా చెప్పబడునట్టి ఆ తీర్థము విషమును పోగొట్టునదై, సమస్త అభీష్టములను నెరవేర్చునట్టిది. స్వయముగా సూర్యుడు అనూరునితో, విష్ణువు గరుత్మంతునితో అదేవిధముగా వృషభవాహనుడైన మహేశ్వరుడు కూడ గౌతమీ తీరరమునందు నిలిచినారు. అట్టి ముగ్గురు దేవతల స్థితివలన ఆ తీర్థము ఉత్తమమైనది (11, 12). అక్కడ స్నానము గావించి, శుచియై, ఆ దేవతలకు ఎవడైతే నమస్కరించునో, అట్టివాడు ఆధి, వ్యాధుల నుండి నిర్ముక్తుడై, పరమ సౌఖ్యమును పొందును (13).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
పతత్రి తీర్థవర్ణనం నామ షట్‌షష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే సప్తనవతితమోఽధ్యాయః।।

ఇట్లిది శ్రీ మహాపురాణమున ఆదిబ్రాహ్మమునందు తీర్థమాహాత్మ్యమునందు కొరిడె విశ్వనాథశర్మచే
కావించబడిన ఆంధ్రానువాదమున "పతత్రివర్ణనము" అను నూట అరువది ఆరవ అధ్యాయము సమాప్తము.
గౌతమీ మాహాత్మ్యమునందు తొంబది ఏడవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే అష్టనవతితమో-ధ్యాయః

98. విప్రతీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ విప్రతీర్థమితి ఖ్యాతం తథా నారాయణం విదుః।
తస్యాఽఽఖ్యానం ప్రవక్ష్యామి శృణు విస్మయకారకమ్।। ॥1॥

అంతర్వేద్యాం ద్విజః కశ్చిద్బ్రాహ్మణోవేదపారగః।
తస్య పుత్రా మహాప్రాజ్ఞా గుణరూపదయాన్వితాః।। ॥2॥

తేషాం కనీయాన్యో భ్రాతా శాంతో గుణగుణైర్వృతః।
ఆసన్దివ ఇతి ఖ్యాతః సర్వజ్ఞానో మహామతిః।। ॥3॥

వివాహాయ పితా తస్మా ఆసన్దివాయ యత్నవాన్।
ఏతస్మిన్నంతరే రాత్రౌ సుప్తం తం ద్విజపుత్రకమ్॥ ॥4॥

అవిష్ణుస్మరణం సౌమ్యశిరస్కమసమాహితమ్।
ఆసందివం క్రూరరూపా రాక్షసే కామరూపిణీ॥ ॥5॥

తమదాయగమచ్ఛీఘ్రం గౌతమ్యా దక్షిణే తటే।
శ్రీగిరేరుత్తరే పారే బహుబ్రాహ్మణసేవితమ్॥ ॥6॥

నగరం ధర్మనిలయం లక్ష్మ్యానిలయమేవ చ।
తత్ర రాజా బృహత్కీర్తిః సర్వక్షత్రగుణాన్విత॥ ॥7॥

తస్యామితక్షేమసుభిక్షయుక్తాం, నిశావసానే ద్విజ పుత్రయుక్తా।
సారాక్షసే తత్పుర మాససాద మనోజ్ఞరూపాణి బిభర్తి నిత్యమ్॥ ॥8॥

సా కామరూపేణ చరత్యతేషాం, మహీమిమాం తేన సమం ద్విజేన।
గోదావరీదక్షిణతీరభాగే, వృద్ధాకృతిస్తం ద్విజమాహ భీమా॥ ॥9॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- విప్రతీర్థ మనునది విఖ్యాతినొందినది. అదేవిధముగా దీనిని నారాయణ తీర్థమని కూడా అంటారు. అట్టిదాని ఆఖ్యానము చెప్పెదను. అది విస్మయమును కలుగించునట్టిది. వినుము (1). అంతర్వేదియందు వేదపారంగతుడైన బ్రాహ్మణుడొకడు ఉండెడివాడు. అతనికి మిక్కిలి ప్రజ్ఞావంతులైన, గుణ, రూప, దయాగుణములుగల వారగు పుత్రులుండెడివారు (2). వారిలో చిన్న సోదరుడైన వాని పేరు ఆసన్దివుడు. శాంతుడు గుణగణములతో కూడియున్నవాడు, మిక్కిలి తెలివికలవాడు, సమస్త జ్ఞానముకలవాడు (3). అట్టి ఆ సందివునికి వివాహమునకై తండ్రి ప్రయత్నము గావించుతున్నాడు. ఇంతలో రాత్రి విష్ణుస్మరణము గావించక సౌమ్య (ఉత్తరార్ధఖండ)ము వైపు శిరస్సు కలవాడై శ్రద్ధారహితుడై నిద్రిస్తున్న అట్టి బ్రాహ్మణపుత్రుడైన అసందివుని స్వేచ్ఛాకారము ధరించగలుగు క్రూరమైన రూపముగల ఒకానొక రాక్షసి పట్టుకొని, గోదావరికి దక్షిణ తటమునందున్న శ్రీగిరికి ఉత్తరపు ఒడ్డున ఉన్న అనేక బ్రాహ్మణ సేవితమైన నగరమునకు తీసుకొని వెళ్లినది (4-6). ఆ నగరము ధర్మమునకు నిలయమైనది. సిరిసంపదలకు నెలవైనది. అక్కడ బృహత్కీర్తుడను రాజు సర్వ క్షత్రియ గుణములతో కలిగియున్నవాడు (7). రాత్రి గడిచిన పిదప మిక్కిలి సుభద్రకరమగు, ధనధాన్య యుక్తమైన ఆ నగరమునకు నిత్యము మనోహరరూపములను ధరించు ఆ రాక్షసి బ్రాహ్మణ పుత్రునితో చేరుకున్నది (8). అటుపిమ్మట కామరూపముతో సమస్తమైన ఈ జగత్తును ఆ బ్రాహ్మణునితో పాటు తిరుగుచున్నదై గోదావరి దక్షిణ తీరభాగమునందు భయంకరమైన వృద్ధురాలి ఆకారమును ధరించి ఆ బ్రాహ్మణునితో ఇట్లన్నది (9).

రాక్షస్యువాచ :-

మూ॥ ఏషా తు గంగా ద్విజముఖ్య సంధ్యా, ఉపాస్యతాం విప్రవరైః సమేత్య।
యథోచితం విప్రవరాస్తు కాలే, నోపాసతే యత్నత ఏవ సంధ్యామ్॥ ॥10॥

నీచాస్తు ఏవాభిహితాః సురేశైరన్యావసాయిప్రవరాస్త ఏతే।
అహం జనిత్రీ తవ చేతి వాచ్యం, నో చేదిదానీం త్వముపైషి నాశమ్॥ ॥11॥

మద్వాక్య కర్తాఽసి యది ద్విజేంద్ర!, సుఖం కరిష్యే తవ యత్ప్రియం చ।
పునశ్చ దేశం నిలయం గురూంశ్చ, సంప్రాపయిష్యే నను సత్యమేతత్।। ॥12॥

బ్రహ్మోవాచ :-
స ప్రాహ కా త్వం ద్విజపుంగవోఽపి, సోవాచ తం రాక్షసీ కామరూపా।
విశ్వాసయంతీ శపథైరనేకైస్తం భ్రాంతచిత్తం మునిరాజపుత్రమ్।। ॥13॥

కంకాలినీ నామ జగత్ప్రసిద్ధా, విప్రోఽపి తామాహ నివేదితం యత్।
తదేవ కర్మాఽస్మి న సంశయోఽత్ర, యత్తత్ప్రియం వచ్మి కరోమి చైవ।। ॥14॥

బ్రహ్మోవాచ :-
తద్విప్రవచనం శ్రుత్వా రాక్షసీ కామరూపిణీ।
వృద్ధా తథాఽపి చార్వంగీ దివ్యాలంకారభూషణా।। ॥15॥

ద్విజమాదాయ సర్వత్ర మత్సుతోఽయం గుణాకరః।
ఏవం వదంతీ సర్వత్ర యాతి వక్తి కరోతి చ।। ॥16॥

తం విప్రం రూపసౌభాగ్యవయోవిద్యావిభూషితమ్।
తాం చ వృద్ధాం గుణోపేతామస్య మాతేతి మేనిరే।। ॥17॥

తత్ర ద్విజవరః కశ్చిత్స్యాం కన్యాం భూషణాన్వితామ్।
రాక్షసీం తాం పురస్కృత్య ప్రదాత్తస్మై ద్విజాతయే।। ॥18॥

సా కన్యా తం పతిం ప్రాప్య కృతార్థాఽస్మీత్యచింతయత్।
స ద్విజోఽపి గుణైర్యుక్తాం పత్నీం దృష్ట్వా సుదుఃఖితః।। ॥19॥

ద్విజ ఉవాచ :-
మామియం భక్షయేదేవ రాక్షసీ పాపరూపిణీ।
కిం కరోమి క్వ గచ్ఛామి కస్యైతత్కథయామి వా।। ॥20॥

మహత్సంకటమాపన్నం రక్షయిష్యతి కోఽత్ర మామ్।
భార్యా మమేమం కళ్యాణీ గుణరూపవయోయుతా
ఏనామప్యశుభాఽకస్మాద్భక్షయిష్యతి రాక్షసీ।। ॥21॥

తా॥ రాక్షసి అన్నది :- ఓ బ్రాహ్మణోత్తమ! ఇదిగో ఇది గంగ. నీవు బ్రాహ్మణ పుంగవులతో పాటు సంధ్యోపాసనను గావించు. ఎందులకనగా బ్రాహ్మణపుంగవుడు సంధ్యాకాలమునందు యథోచితముగా ప్రయత్నముగా సంధ్యను ఉపాసించనట్లైతే దేవతలు వారిని నీచులుగాను చండాలురుగాను చెప్పుదురు. నీవు నన్ను నీ తల్లిగా చెప్పవలెను. లేకున్న నీవు ఇప్పుడే వినాశమును పొందుదువు (10, 11). ఓ ద్విజేంద్ర! నీవు ఒకవేళ నా మాటననునుసరించి చేసినట్లైతే, నీకు సుఖమును కలిగిస్తాను. నీకు ప్రియమైనదానిని కూడా కలిగిస్తాను. ఇంకను నీ దేశమునకు, నీ నిలయమునకు, నీ తల్లిదండ్రుల వద్దకు నిన్ను పంపగలను. ఇది నిజము (12) అని పలికినది.

బ్రహ్మ అన్నాడు :- అందులకా బ్రాహ్మణ కుమారుడు కూడ 'నీ వెవ్వరవు' అని అడిగినాడు. అప్పుడు కామరూపియగు ఆ రాక్షసి అనేకములైన ప్రతిజ్ఞలతో అతడిని నమ్మింపజేయుచూ, భ్రాంతచిత్తుడైన మునీశ్వర కుమారునితో "నేను జగత్ప్రసిద్ధురాలనైన కంకాలినిని" అని అన్నది. అందులకా బ్రాహ్మణుడు కూడా "నీవేది చెప్పితే దానిని నేను ఆచరింతును. నిస్సంశయముగా నీకు ప్రియమైన దానినే నేను అంటాను. చేస్తాను కూడ" అని అన్నాడు **(13, 14).**

బ్రహ్మ అన్నాడు :- అట్టి బ్రాహ్మణుని మాటను విని, కామరూపిణియగు రాక్షసి దివ్యములైన అలంకారభూషితము లైన సుందరమైన వృద్ధురాలిగా రూపమును ధరించి, బ్రాహ్మణుని తీసుకొని అన్నిచోట్లకు వెళ్లుతూ, 'ఇతడు సద్గుణములకు నిలయుడైన నా పుత్రుడు' అని చెప్పుతున్నదై, ప్రతిచోటకు వెళ్తుతున్నది, మాట్లాడుతున్నది. చేస్తున్నది **(15, 16).** రూపసౌభాగ్య వయో విద్యలచే భూషితుడైన ఆ విప్రుడిని, గుణవంతురాలైన ఆ వృద్ధురాలిని చూసి ఆమె అతని తల్లియేనని అనుకొన్నారు **(17).** ఆ నగరములోని ఒకానొక ద్విజవరుడు భూషణాలంకృతురాలైన తన కన్యను ఆ బ్రాహ్మణ కుమారునికి రాక్షసిని ముందుంచుకొని కన్యాదానము గావించినాడు **(18).** ఆ కన్య అతడిని పతిగా పొంది కృతార్థురాలనైతినని తలంచినది. ఆ బ్రాహ్మణ కుమారుడు కూడ సద్గుణోపేతురాలైన తన భార్యను మిక్కిలి బాధపడినాడు **(19).**

బ్రాహ్మణుడన్నాడు :- "పాపరూపిణియగు ఈ రాక్షసి నన్ను నిశ్చయముగా భక్షించగలదు. నేనేమి చేతును? ఎక్కడికి వెళ్లుదును? ఎవరికి దీనిని చెప్పుదును? **(20).** మహత్సంకటము ప్రాప్తించినది. నన్నిక్కడ ఎవరు రక్షించగలరు? సద్గుణ రూప, తారుణ్యములతో కూడుకొన్నదైన నా భార్య మంగళకరురాలు. అట్టి ఈమెను కూడ దుష్టురాలైన రాక్షసి హఠాత్తుగా భక్షించగలదు **(21)**" అని తలంచినాడు.

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతస్మిన్నంతరే తత్ర భార్యా సా గుణశాలినీ।
వృద్ధాఽప్యతిదురాధర్షా సా గతా కుత్రచిత్తదా॥ ॥22॥

ప్రశ్రయా వనతా భూత్వా బాలా చాపి పతివ్రతా।
భర్తారం దుఃఖితం జ్ఞాత్వా పతిం ప్రాహ రహః శనైః॥ ॥23॥

భార్యోవాచ :-
కస్మాత్తే దుఃఖమాపన్నం స్వామింస్తత్త్వం వదస్వ మే॥ ॥24॥

బ్రహ్మోవాచ :-
శనైః ప్రోవాచ తాం భార్యాం యథావత్పూర్వవిస్తరమ్।
కిమకథ్యం ప్రియే మిత్రే కులీనాయాం చ యోషితి॥ ॥25॥

భర్తృవాక్యం నిశమ్యేదం ప్రోవాచ వదతాం వరా॥ ॥26॥

భార్యోవాచ :-
అనాత్మనః సర్వతోఽపి భయమస్తి గృహేష్వపి।
కుతో భయం హ్యాత్మవతాం కిం పునర్గౌతమీతటే॥ ॥27॥

వసతాం విష్ణు భక్తానాం విరక్తానాం వివేకినామ్।
అత్రస్నాత్వా శుచిర్భూత్వా స్తుహి దేవమనాయమ్॥ ॥28॥

బ్రహ్మోవాచ :-
ఏతదాకర్ణ్య గంగాయాం స్నాత్వా విగతకల్మషః।
తుష్టావ గౌతమీతీరే ద్విజో నారాయణం తథా॥ ॥29॥

ద్విజ ఉవాచ :-
త్వమంతరాత్మ జగతోఽస్యనాథ!, త్వమేవ కర్తాఽస్య ముకుంద హర్తా।
త్వం పాలకః పాలయసే న దీనఽమనాథ బంధో! నరసింహ కస్మాత్॥ ॥30॥

శ్రుత్వైత్ ప్రార్థనం తస్య జగచ్ఛోకనివారణః।
నారాయణోఽపి తాం పాపాం నిజఘాన స రాక్షసీమ్॥ ॥31॥

సుదర్శనేన చక్రేణ సహస్రారేణ భాస్వతా।
తస్మై ప్రాదాద్వరానిష్టాన్ప్రాపయచ్చ గురుం ప్రభుః॥ ॥32॥

తతఃప్రభృతి తత్తీర్థం విప్రం నారాయణం విదుః।
స్నానదానేన పూజాద్యైర్యత్ర సిధ్యతి వాంఛితమ్॥ ॥33॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- ఇంతలో ఒకరోజు మిక్కిలి క్రూరురాలగు ఆ వృద్ధురాలు అప్పుడెక్కడికో పోయినది. అప్పుడే అక్కడున్న గుణశీలురాలగు పతివ్రత, బాలికయైన ఆ భార్య మిక్కిలి వినయముతో తలవంచినదై, తన భర్త దుఃఖితుడైయున్నాడని గుర్తించి ఏకాంతమున మెల్లిగా రహస్యముగా భర్తతో అన్నది (22, 23).

భార్య అన్నది :- 'ఓ స్వామి! మీకు దుఃఖమెందుకు కలుగుతున్నది? నిజమును నాకు తెలుపుము" (24) అన్నది.

బ్రహ్మ అన్నాడు :- ఓ ప్రియురాలా! కులీనురాలగు సఖురాలైన స్త్రీకి చెప్పగూడనిది ఏమున్నది అని మెల్లిగ ఆ భార్యకు గతములో జరిగినదంతయు మెల్లెగా చెప్పినాడు (25). అప్పుడా భర్త మాటలను విని బాగుగా మాట్లాడు వారిలో దిట్టయైన ఆమె ఇట్లన్నది (26).

భార్య అన్నది :- అజ్ఞానమువలన ఇళ్లలో కూడ ప్రతిదాని నుండి భయము కలుగుతుంది. జ్ఞానవంతులకు గౌతమీ తీరమునందున్న విరక్తులైన వివేకులైన విష్ణుభక్తులకు భయమెందులకు? ఇక్కడి గౌతమి యందు స్నానము చేసి శుచియై అనంతుడైన ఆ భగవంతుని స్తుతించు (27, 28)" అని అన్నది.

బ్రహ్మ అన్నాడు :- అది విని ద్విజుడు గంగయందు స్నానము గావించి, పాపములు పోగొట్టుకొన్నవాడై ఆ గౌతమీ తీరమునందు నారాయణ భగవానుని ఇట్లు స్తుతించినాడు (29).

ద్విజుడన్నాడు :- ఓ ప్రభు! ఈ జగత్తునకు నీవు అంతరాత్ముడవు. ఓ ముకుంద! నీవే ఈ జగత్తునకు కర్తవు. అట్టి జగత్తునకు విలయకారకుడవు. నీవు పాలకుడవు. ఓ అనాథ బంధు! నరసింహ! ఈ దీనుడను ఎందులకు రక్షించుతులేవు? (30)" అని ప్రార్థించినాడు. అట్టి ఈ ప్రార్థనను విని జగద్దుఃఖనివారకుడైన మహావిష్ణువు కూడ పాపాత్మురాలైన ఆ రాక్షసిని సహస్ర అరములు (పళ్లు) గలిగి ప్రకాశించు సుదర్శన చక్రముచేత

సంహరించినాడు. అటుపిమ్మట ఆ ప్రభువు అనేక వరములనిచ్చినాడు. ఆతని తల్లిదండ్రుల దగ్గరకు కూడ చేర్చినాడు (31, 32). అప్పటి నుండి ఆ తీర్థము విప్ర తీర్థమని, నారాయణ తీర్థమని చెప్పినారు. అక్కడ స్నానము, దానము గావించుట చేత, పూజాదులచేత కోరినది సిద్ధించును (33).

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
విప్రనారాయణ తీర్థవర్ణనం నామ సప్తషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యేఽష్టనవతితమోఽధ్యాయః।।

ఇది శ్రీ మహాపురాణమైన ఆదిబ్రాహ్మమునందలి తీర్థమాహాత్మ్యమును కొరిడె విశ్వనాథశర్మకృత తెలుగు అనువాదమున విప్రనారాయణ తీర్థవర్ణనము అను నూట అరువది ఏడవ అధ్యాయము సమాప్తము.
గౌతమీ మాహాత్మ్యమునందు తొంబది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ అష్టషష్ట్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే నవనవతితమోఽధ్యాయః

99. భాను తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ భానుతీర్థమితి ఖ్యాతం త్వాష్ట్రం మాహేశ్వరం తథా।
ఐంద్రం యామ్యం తథాఽఽగ్నేయం సర్వపాపప్రణాశనమ్॥ ॥1॥

అభిష్టుత ఇతి ఖ్యాతో రాజాఽఽసీత్ ప్రియదర్శనః।
హయమేధేన పుణ్యేన యష్టుమారబ్ధవాన్సురాన్॥ ॥2॥

తత్రర్త్విజః షోడశ స్యుర్వసిష్ఠా త్రిపురోగమాః।
క్షత్రియే యజమానే తు యజ్ఞభూమిః కథం భవేత్॥ ॥3॥

బ్రాహ్మణే దీక్షితే రాజా భువం దాస్యతి యజ్ఞియమ్।
భూపతౌ దీక్షితే దాతా కో భవేత్కో ను యాచతే॥ ॥4॥

యాచ్ఞేయమఖిలాశర్మజననీ పాపరూపిణీ।
కేనాప్యతో న కార్యైవ క్షత్రియేణ విశేషతః॥ ॥5॥

ఏవం మీమాంసమానేషు బ్రాహ్మణేషు పరస్పరమ్।
తత్ర ప్రాహ మహోప్రాజ్ఞో వసిష్ఠో ధర్మవిత్తమఃఁ। ।।6।।

వసిష్ఠ ఉవాచ :-
రాజ్ఞి దీక్షాయమాణే తు సూర్యో యాచ్యో భువం ప్రతి।
దేహి మే దేవ సవితర్యజనం దేవతోచితమ్।। ।।7।।

దైవం క్షత్రమసి బ్రహ్మన్భూతనాథ నమోఽస్తు తే।
యాచితః సవితా రాజ్ఞా దేవానాం యజనం శుభమ్।। ।।8।।

దదాత్యేవ తతో రాజన్! ప్రార్థయేశం దివాకరమ్।। ।।9।।

బ్రహ్మోవాచ :-
తథేత్యుక్త్వాఽభిష్టుతోఽపి దేవదేవం దివాకరమ్।
శ్రద్ధయా ప్రార్థయామాస హరీశాజాత్మకం రవిమ్ ।। ।।10।।

తా।। బ్రహ్మ అన్నాడు :- సమస్త పాపములను నశింపజేయునది భానుతీర్థమని విఖ్యాతి పొందినది. అదేవిధముగా త్వాష్ట్రము, మాహేశ్వరము, ఐంద్రము, యామ్యము, ఆగ్నేయమని కూడ ప్రసిద్ధినొందినది (1). సుందరమైన రూపముగల అభిష్టుతుడు అను పేరుగల రాజు ఉండేవాడు. అతడు పవిత్రమైన అశ్వమేధ యాగముతో దేవతలను సంతృప్తి పరచుటకు యాగము గావించుటకై ఆరంభించినాడు (2). అట్టి యాగస్థలమునందు వసిష్ఠ, అత్రి మొదలుగాగల పదహారు మంది ఋత్విక్కులు ఉండిరి. "క్షత్రియుడే యజమానిగా నున్నప్పుడు యజ్ఞభూమిని ఎట్లా ఉంటుంది? (3) బ్రాహ్మణుడే దీక్షితుడైనచో రాజు యజ్ఞసంబంధ భూమిని ఇవ్వగలడు. కాని రాజే యజ్ఞదీక్షితుడైన దాత ఎవరు? ఎవరు యాచింతును? (4). ఇట్టి యాచన మిక్కిలి అమంగళకరమైనది. పాపరూపిణియగును. అందువలన విశేషముగా క్షత్రియుడెవరైననూ ఇట్టి యజ్ఞము గావించరాదు (5)". ఇట్లు బ్రాహ్మణులు పరస్పరము చర్చించుకొనుచుండగా ధర్మము నెరింగినవాడగు మహాప్రాజ్ఞుడగు వసిష్ఠమహర్షి అక్కడ ఇట్లా అన్నాడు (6).

వసిష్ఠుడన్నాడు :- "రాజే దీక్షను వహించినవాడైతే భూమిని గురించి సూర్యుడు ప్రార్థించబడతగినవాడు. కావున ఓ రాజా! ఆ దివాకరుడిని నీవు "ఓ దేవ! సూర్య! దేవతోచితమైన యజ్ఞభూమిని మాకిమ్ము. నీవు క్షత్రియులకు దైవానివి. ఓ బ్రహ్మ! ఓ భూతనాథ! నీకు నమస్కారము" అని ఈ విధముగా సూర్యుడిని శుభకరములైన దేవతలయజ్ఞభూమికై రాజువైన నీవు ప్రార్థించిన తప్పనిసరిగా ఇచ్చును. కావున ఈశ్వరుడైన దివాకరుడిని ప్రార్థించు (7-9) అని ఉపదేశించినాడు.

బ్రహ్మ చెప్పినాడు :- అందులకు సరేయని దేవదేవుడైన దివాకరుని స్తుతించినాడు. బ్రహ్మ విష్ణు శివాత్మకుడైన సూర్యుడిని శ్రద్ధతో ప్రార్థించినాడు (10).

రాజోవాచ :-
మూ। దేవానం యజనం దేహి సవితాస్తే నమోఽస్తు తే।। ।।11।।

బ్రహ్మోవాచ :-
క్షత్రం దైవం యతః సూర్యో దత్తా భూర్భూపతేస్తతః।

సవితా దేవదేవేశో దదామీత్యభ్యభాషత॥ ॥12॥

ఏవం కరోతి యో యజ్ఞం తస్య రిష్టిర్న కాచన।
తథా వాజిమఖే సత్రే బ్రాహ్మణైర్వేదపారగైఃll ॥13॥

పారబ్ధేఽభీష్టతా రాజ్ఞా యత్రాగాద్భూపతిం రవిఃll
దేవానాం యజనం దాతుం భానుతీర్థం తదుచ్యతే॥ ॥14॥

తం దేవక్రతుముత్కృష్టం హయమేధం సురైర్యుతమ్।
దైత్యాశ్చ దనుజాశ్చైవ తథాఽన్యే యజ్ఞఘాతకాఃll ॥15॥

బ్రహ్మవేషధరాః సర్వే గాయంతః సామగాఃll ఇవ।
తేఽపి తత్ర మహాప్రాజ్ఞాఃll ప్రావిశన్ననివారితాఃll ॥16॥

చమసాని చ పాత్రాణి సోమం చషాలమేవ చ।
సోమపానం హవిస్త్యాగమృత్విజో భూపతిం తథాll ॥17॥

నిందంతి నిక్షిపంత్యన్యే హసంత్యన్యే తథాఽసురాఃll
తేషాం చేష్టాం న జానంతి విశ్వరూపం వినా మునే!ll ॥18॥

విశ్వరూపోఽపి పితరం ప్రాహ దైత్యా ఇమే ఇతి।
తత్పుత్రవచనం శ్రుత్వా త్వష్టా ప్రాహ సురానిదమ్॥ ॥19॥

త్వష్టోవాచ :-
గృహీత్వా వారిదర్భాంశ్చ ప్రోక్షయధ్వం సమంతతఃll
యే నిందంతి మఖం పుణ్యం చమసం సోమమేవ చ॥ ॥20॥

మయా త్వపహతాఃll సర్వా ఇత్యుక్త్వా పరిషించతll ॥21॥

తా॥ రాజు అన్నాడు :- 'ఓ సవిత! దేవతలకు యజ్ఞభూమి నివ్వు. నీకు నమస్కారము (11)" అని అడిగినాడు. సూర్యుడు క్షత్రియుల దైవమైన కారణమున దేవదేవేశుడైన సూర్యుడు 'ఇస్తున్నాను' అని చెప్పినాడు. అటుపిమ్మట రాజునకు భూమిని ఇచ్చినాడు (12). ఇట్లెవడైతే యజ్ఞము గావించునో అట్టివానికి అశుభం జరుగదు. అట్లు వేదపారంగతులైన బ్రాహ్మణులచేత అభీష్టులు ప్రారంభించిన అశ్వమేధ యజ్ఞమునందు దేవతల యజ్ఞభూమిని ఇచ్చుటకై సూర్యుడు ఏ ప్రదేశమునకైతే వెళ్లెనో అట్టిది భానుతీర్థమని చెప్పబడుచున్నది (13, 14). దేవతలతో కూడుకొని ఉత్కృష్టమైన దేవయజ్ఞమైన అట్టి అశ్వమేధయాగమును యజ్ఞఘాతకమొనరించుటకు దైత్య, దానవాది రాక్షసులందరు బ్రాహ్మణ వేషములను ధరించినవారై, మిక్కిలి ప్రజ్ఞావంతులైన సామపండితులవలె వారక్కడికి గానము చేయుచున్నవారై, వారు ఎవ్వరిచేత ఆపబడకనే లోనికి ప్రవేశించినారు (15, 16). చమసము (లు అనునట్టి పేరుగల) పాత్రలను, సోమమును, చషాలమును (యూపస్తంభ ధారుమయ కడియమును), సోమపానమును యజ్ఞకుండమునందు హవిస్సును వేయుటను, ఋత్విజులను, రాజును కూడ వారు నిందించిరి. కొంతమంది వాటిని పారవేసారు. అదేవిధముగా కొంతమంది అసురులు నవ్వినారు. ఓ ముని! వారి చేష్టను విశ్వరూపుకాక మరెవరు గుర్తించలేరు (17, 18). విశ్వరూపుడు కూడ 'వీరు దైత్యులు' అని తండ్రికి

చెప్పినాడు. ఆ పుత్రుని మాటను విని దేవతలతో ఇట్లన్నాడు (19).

త్వష్ట అన్నాడు :- "నీటిని, దర్భలను తీసుకొని ఎవరైతే పవిత్రమైన యజ్ఞమును, చమస యజ్ఞపాత్రను, సోమమును కూడ నిందించుచున్నారో, అట్టివారందరు "నాచేత నశింపబడుదురుగాక!" అని చల్లండి, నేలను తడపండి" అని అన్నాడు (20, 21)

బ్రహ్మోవాచ :-

తథా చక్రుః సురగణాస్త్వష్టా చాపి తథాఽకరోత్।
భస్మీభూతస్తతః సర్వే కాందిశీకాస్తతోఽభవత్।। ॥22॥

హతామయా మహాపాపా ఇత్యుక్త్వా వార్యవక్షిపత్।
తతః క్షీణాయుషో దైత్యాః ప్రాతిష్ఠన్కుపితాస్తతః।। ॥23॥

యత్రైతత్ప్రాక్షిపద్వారి త్వష్టా లోకప్రజాపతిః।
త్వాష్ట్రం తీర్థం తదాఖ్యాతం సర్వపాపప్రణాశనమ్।। ॥24॥

త్వష్టుర్వాక్యాచ్చ్యుతాందైత్యాన్నిజఘాన యమస్తదా।
కాలదండేన చక్రేణ కాలపాశేన మన్యునా।। ॥25॥

యత్ర తే నిహతా దైత్యాస్తత్తీర్థం యామ్యముచ్యతే।
యత్రాభవత్క్రతుః పూర్ణో హుత్వాఽగ్నౌచామృతం బహు।। ॥26॥

ధారాభిః శరమానాభిరఖండాభిర్మహోధ్వరే।
యత్రాభవద్ధవ్యవాహస్తృప్తస్తస్య హ్యభిష్టుతః।। ॥27॥

అగ్నితీర్థం తదాఖ్యాతమశ్వమేధఫలప్రదమ్।
ఇంద్రో మరుద్భిర్నృపతిం ప్రాహేదం వచనం శుభమ్। ॥28॥

త్వం సమ్రాడ్భవితా రాజన్నుభయోరపి లోకయోః।
సఖా మమ ప్రియో నిత్యం భవితా నాత్ర సంశయః।। ॥29॥

స కృతార్థో మర్త్యలోక ఇంద్రతీర్థే చ తర్పణమ్।
కుర్యాత్పితౄణాం ప్రీత్యర్థం యమతీర్థే విశేషతః।। ॥30॥

మాహేశ్వరం తు తత్తీర్థం పూజితోఽభీష్టతః శివః।
భక్తియుక్తేన విప్రైశ్చ సర్వకర్మవిశారదైః।। ॥31॥

వైదికై ర్లౌకికైశ్చైవ మంత్రైః పూజ్యం మహేశ్వరమ్।
నృత్యైర్గీతైస్తథా వాద్యైరమృతైః పంచసంభవైః।। ॥32॥

ఉపచారైశ్చ బహుభిర్దండపాతప్రదక్షిణైః।
ధూపైర్దీపైశ్చ నైవేద్యైః పుష్పైర్గంధైః సుగంధిభిః।। ॥33॥

పూజయామాస దేవేశం విష్ణుం శంభుం దియైకయా।
తతః ప్రసన్నౌ దేవేశౌ వరాన్‌దదతురోజసా॥ ॥34॥

అభిష్టతే నరేంద్రాయ భక్తిముక్తీ ఉభే అపి।
మహాత్మ్యమస్య తీర్థస్య తథా దదతురుత్తమమ్॥ ॥35॥

తతః ప్రభృతి తత్తీర్థం శైవం వైష్ణవముచ్యతే।
తత్ర స్నానం చ దానం చ సర్వకామప్రదం విదుః॥ ॥36॥

ఇమాని సర్వతీర్థాని స్మరేదపి పఠేత వా।
విముక్తః సర్వపాపేభ్యః శివవిష్ణుపురం వ్రజేత్॥ ॥37॥

భానుతీర్థే విశేషేణ స్నానం సర్వార్థసిద్ధిదమ్।
తత్ర తీర్థే మహాపుణ్యం తీర్థానాం శతమత్ర హి॥ ॥38॥

తా॥ బ్రహ్మ అన్నాడు :- దేవతాగణములు అదేవిధముగా చేసినవి. త్వష్ట కూడ అదేవిధముగా గావించినాడు. అందువలన ఆ దైత్యులు అందరు భస్మీభూతులైనారు. కొంతమంది ఇతర దేశములకు కాందిశీకులై పారిపోయినారు (22). "నా చేత ఈ మహాపాపులు నశింపబడినారు" అని త్వష్ట నీరును చల్లినాడు. అందువలననే దైత్యులు ఆయుష్యమును పోగొట్టుకొన్నారు. కుపితులై యుండిపోయినారు కొందరు (23). ఎక్కడైతే లోకప్రజాపతియైన త్వష్ట అట్టి నీరును చల్లినాడో అట్టి తీర్థము త్వాష్ట్ర తీర్థమని చెప్పబడుచున్నది. అది సర్వపాప ప్రణాశనమైనట్టిది (24). అట్టి త్వష్టప్రజాపతి వాక్యానుసారము యమధర్మరాజు కోపముతో ఆ దైత్యులను కాలదండముతోనూ, చక్రముతోనూ, కాలపాశముతోనూ సంహరించినాడు (25). యమునిచే ఎక్కడైతే ఆ దైత్యులు సంహరించబడినారో అట్టి తీర్థము 'యామ్యము" అని చెప్పబడుచున్నది. అట్టి మహాయజ్ఞమునందు శరవర్షమువంటి అఖండధారలతో అత్యధిక అమృతమును అగ్నియందు పూర్ణాహుతి ఎక్కడైతే గావించబడినదో, ఎక్కడై అభిష్ట రాజువలన హవ్యవానుడైన అగ్ని సంతృప్తినొందినాడో (26, 27), అట్టిది అశ్వమేధ ఫలమునిచ్చునదైన అగ్నితీర్థముగా చెప్పబడినది. మరుత్తులతోపాటు ఇంద్రుడు రాజుతో శుభకరములైన మాటలతో (28) "ఓ రాజ! నీవు రెండు లోకాలకు సమ్రాట్టువి కాగలవు. నిస్సంశయముగా నాకు నిత్యము ప్రియమైన సఖుడివి కాగలవు" అని అన్నాడు (29). ఎవరైతే ఇంద్ర తీర్థమునందు, విశేషముగా యమతీర్థమునందు పితృదేవతల సంప్రీతి కొఱకు తర్పణము గావించునో, అట్టివాడు మర్త్యలోకమునందు కృతార్థుడైనట్టివాడు (30). అభీష్మవలన శివుడు ఎక్కడైతే పూజించబడినాడో, అట్టిది మాహేశ్వర తీర్థముగా చెప్పబడుచున్నది. సర్వకర్మములందు విశారదులైన బ్రాహ్మణులచేత భక్తియుక్తముగా వైదిక మంత్రములచేతనూ, లౌకిక మంత్రములచేతనూ, అదేవిధముగా నృత్యగీతములచేతను, వాయిద్యములచేతను, పంచామృతముల చేతను, ఉపచారములచేతనూ, ధూప, దీప, నైవేద్యములచేతనూ, సుగంధవంతములైన పుష్పములచేతనూ పూజ్యుడైన మహేశ్వరుడగు శివుని, దేవేశుడైన విష్ణువును, ఏకాగ్రచిత్తముతో పూజించినాడు. అందువలన ఆ పరమేశ్వరులు ఇరువురు కూడ ప్రసన్నులై తమ శక్తితో అభిష్మ మహారాజునకు భక్తి, ముక్తిలను రెండింటిని కూడ వరములుగా నిచ్చిరి. అదేవిధముగా ఆ తీర్థముయొక్క మాహాత్మ్యమునకు ఉత్తమత్వమును కూడా కలుగింపజేసినారు (31-35). అప్పటి నుండి ఆ తీర్థము శైవము, వైష్ణవముగా చెప్పబడుచున్నది. అక్కడ స్నానము, దానము కూడ సమస్త అభీష్టములను నెరవేర్చగలదని అందురు (36). ఇట్టి తీర్థములన్నింటిని గురించి స్మరించినను, లేదా పఠించిననూ సర్వపాపములనుండి విముక్తుడై, శివ విష్ణు

పురములను పొందును (37). భాను తీర్థమునందు విశేషించి స్నానముగావించిన సర్వార్థముల సిద్ధిని పొందగలడు అట్టి తీర్థమునందు మహాపవిత్రములైన వందల తీర్థములున్నవి (38)

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
భాన్వాది శత తీర్థవర్ణనం నామ అష్టషష్ట్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే నవనవతితమోఽధ్యాయః॥

ఇట్లిది శ్రీ మహాపురాణమునందలి ఆదిబ్రాహ్మమునందు తీర్థమాహాత్మ్యమునందు కొరిడె విశ్వనాథశర్మచే చేయబడిన తెలుగు అనువాదమున భాన్వాది శత తీర్థవర్ణనము అను నూట అరువది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము. గౌతమీ మాహాత్మ్యమునందు తొంబది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ఏకోన సప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే శతతమోఽధ్యాయః

100. భిల్ల తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ భిల్లతీర్థమితిఖ్యాతం రోగఘ్నం పాపనాశనమ్।
మహాదేవపదామ్భోజయుగభక్తిప్రదాయకమ్॥ ॥1॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- రోగములను నశింపచేయునదియు, పాపములను తొలగింపచేయునదియునగు భిల్ల తీర్థమను తీర్థము ప్రసిద్ధమైయున్నది (1).

మూ॥ తత్రాప్యేవంవిధాం పుణ్యాం కథాం శ్రుణు మహామతే।
గఙ్గాయా దక్షిణే తీరే శ్రీగిరేరుత్తరే తటే॥ ॥2॥

ఆదికేశ ఇతి ఖ్యాత ఋషిభిః పరిపూజితః।
మహాదేవో లిఙ్గరూపీ సదాఽఽస్తే సర్వకామదః॥ ॥3॥

తా॥ ఓ మహామతీ! నారదా! అచ్చటను ఈవిధమైన పుణ్యమగు కథ కలదు. వినవలసినది. గఙ్గానదికి దక్షిణ తీరమున శ్రీగిరికి ఉత్తర తటమున (2) ఋషులచే పూజించబడెడు ఆదికేషుడని ప్రసిద్ధుడైన మహాదేవుడు లిఙ్గరూపుడై కోరికలెల్ల ఈడేర్చువాడగుచు ఎల్లప్పుడు నివసించుచున్నాడు (3).

మూ॥ సింధుద్వీప ఇతి ఖ్యాతో మునిః పరమధార్మికః।
తస్యభ్రాతా వేద ఇతి స చాపి పరమో ఋషిః॥ ॥4॥

తమాదికేశం వై దేవం త్రిపురారిం త్రిలోచనమ్।
నిత్యం పూజయతే భక్త్యా ప్రాప్తే మధ్యందినే రవౌ॥ ॥5॥

భిక్షాటనాయ వేదోఽపి యాతి గ్రామం విచక్షణః।
యాతే తస్మిన్ద్విజవరే వ్యాధః పరమధార్మికః॥ ॥6॥

తస్మిన్గిరివరే పుణ్యే మృగయాం యాతి నిత్యశః।
అటిత్వా వివిధాన్తేశాన్మృగాన్హత్వా యథాసుఖమ్। ॥7॥

తా॥ పరమధార్మికుడైన సింధుద్వీపుడను ప్రసిద్ధుడైన ఒక ముని యుండెను. అతని సోదరుడు వేదుడనువాడు. అతడును పరమధార్మికుడైన ఋషియే అతడు నిత్య త్రిపురారి, త్రిలోచనడును అగు దేవుడైన ఆదికేశుని భక్తితో పూజించెడువాడు. అతడొకరోజు మధ్యాహ్న సమయమున భిక్షాటనకై గ్రామమునకు వెళ్లెను. విచక్షణుడైన వేదుడు అట్లు వెళ్లగ పరమధార్మికుడైన వ్యాధుడు పుణ్యమైన ఆ గిరి వరమున నిత్యము వేటకు వెళ్లెడువాడు. ఆ రోజు ఆ వ్యాధుడు వివిధ ప్రదేశములను తిరిగి సుఖముగా మృగములను వేటాడి సంహరించెను (4-7).

మూ॥ ముఖే గృహీత్వా పానీయమభిషేకాయ శూలినః।
న్యస్య మాంసం ధనుష్కోట్యాం శ్రాన్తో వ్యాధః శివం ప్రభుమ్॥ ॥8॥

ఆదికేశం సమాగత్య న్యస్య మాంసం తతో బహిః।
గజాం గత్వా ముఖే వారి గృహీత్వాఽఽగత్య తం శివమ్॥ ॥9॥

యస్య కస్యాపి పాత్రాణి కరేణాఽఽదాయ భక్తితః।
అపరేణ చ మాంసాని నైవేద్యార్థం చ తన్మనాః॥ ॥10॥

ఆదికేశం సమాగత్య వేదేనార్చితమోజసా।
పాదేనాఽఽహత్య తాం పూజాం ముఖానీతేన వారిణా॥ ॥11॥

స్నాపయిత్వా శివం దేవంఅర్చయిత్వా తు పత్రకైః।
కల్పయిత్వా తు (సమర్పయతి) తన్మాంసం శివో మే ప్రీయతామితి॥ ॥12॥

తా॥ అతడు శివుని అభిషేకమునకై జలమును నోటితో తెచ్చినవాడై వేటాడి అలసిన ఆ వ్యాధుడు ధనుస్సుయొక్క చివర మాంసమునుంచి ప్రభువైన శివుడగు ఆదికేశుని చేరవచ్చి అప్పుడు మాంసము బయట పెట్టి శివుని పూజించేవాడు. అతడు గంగకు వెళ్లి ముఖమున నీరు తీసుకొని శివుని దగ్గరకు వచ్చి, ఏదో ఒక చెట్టుయొక్క పత్రములను భక్తితో చేతితో త్రెంపుకొని, మరొక చేత మాంసములను నైవేద్యము కొరకు తీసుకొని, తదేక చిత్తుడై ఆదికేశుని సమీపించి వేదునిచే చేయబడిన పూజను పాదముచే తన్ని తొలగించి ముఖముతో తెచ్చిన నీటితో దేవుడైన శివుని అభిషేకించి తెచ్చిన పత్రములచే అర్చించి, ఆ మాంసమును నివేదన చేసి శివుడు నాయెడ ప్రసన్నుడగుగాక యని ప్రార్థించెను (8-12).

మూ॥ నైవ కించిత్స జానాతి శివభక్తిం వినా శుభామ్।
తతోయాతి స్వకం స్థానం మాంసేన తు యథాగతమ్॥ ॥13॥

కరోత్యేతాదృగగత్యాఽఽగత్య ప్రత్యహమేవ సః।
తథాఽపీశస్తుతోషాస్య విచిత్రా హీశ్వరస్థితిః॥ ॥14॥

తా॥ శివభక్తి తప్ప అతడు మరి దేనిని శుభమైనదానిగా తలంపడు. ఇట్లు పూజించి మాంసమును తీసుకొని వచ్చినట్లుగానే తన నివాసమునకు వెళ్లును (13). అతడు ప్రతి నిత్యము ఇట్లే వచ్చి చేస్తుండేవాడు. ఐనను ఈశ్వరుడు అతని విషయమున సంతోషించెను. ఈశ్వరుని స్థితి విచిత్రముగదా! (14).

మూ॥ యావన్నాయాత్యసౌ భిల్లః శివస్తావన్న సౌఖ్యభాక్।
భక్తానుకమ్పితాం శమ్భోర్మానాతీతాం తు వేత్తి కః॥ ॥15॥

తా॥ ఈ భిల్లుడు వచ్చువరకు శివుడు సౌఖ్యముగా నుండెడివాడుకాడు. శివునియొక్క నిరవధికమైన భక్తవాత్సల్యము నెవరెరుంగుదురు? (15)

మూ॥ సంపూజయత్యాదికేశం ఉమయా ప్రత్యహం శివమ్।
ఏవం బహుతిథే కాలే యాతే వేదశ్చుకోప హ॥ ॥16॥

పూజాం మన్త్రవతీం చిత్రాం శివభక్తిసమన్వితామ్।
కో ను విధ్వంసతే పాపో మత్తస్స వధీమాప్నుయాత్॥ ॥17॥

గురుదేవద్విజస్వామిద్రోహీ వధ్యో మునేరపి।
సర్వస్యాపి వధార్హోఽసౌ శివస్య ద్రోహకృన్నరః॥ ॥18॥

ఏవం నిశ్చిత్య మేధావీ వేద స్సిన్ధోస్తథాఽనుజః।
కస్యేయం పాపచేష్టా స్యాత్పాపిష్టస్య దురాత్మనః ॥ ॥19॥

తా॥ ఇట్లా వ్యాధుడు పార్వతీదేవితో కూడిన శివుని ప్రతి నిత్యము పూజించుచుండెను. ఇట్లు చాలా కాలము గడిచినది. వేదుడు కోపించెను (16). శివభక్తి సమన్వితమైన మన్త్రయుక్తముచేయబడిన చిత్రమైన పూజను మత్తుడైన ఏ పాపాత్ముడు ధ్వంసము చేయుచున్నాడు. అతడు వధింపబడుగాక (17). గురు-దేవ-ద్విజ-స్వామి ద్రోహము చేయువాడు మునియైనను వధ్యుడే యగుగాక. శివునకు ద్రోహము చేయువాడు అందరికిని వధార్హుడేయగును (18). సింధువు యొక్క తమ్ముడు (సోదరుడు) మేదావియైన ఆ వేదుడు ఇట్లు నిశ్చయించుకొని "పాపిష్టుడైన ఏ దుర్మార్గునియొక్క పాప చేష్టమిది?" అగునో (19).

మూ॥ పుష్పైర్వన్యైభవైర్దివ్యైః కన్దైర్మూలఫలైః శుభైః।
కృతాం పూజాం స విద్వస్య హ్యన్యాం పూజాం కరోతి యః॥ ॥20॥

మాంసేన తరుపత్రైశ్చ స చ వధ్యో భవేన్మమ।
ఏవం సంచిన్త్య మేధావీ గోపయిత్వా తనుం తదా॥ ॥21॥

తం పశ్యేయమహం పాపం పూజాకర్తారమీశ్వరే॥

తా॥ "పుష్పములచే వన్యములైన దివ్యమైన కందములచే శుభములైన మూలములచే, ఫలములచే చేయబడిన పూజను వాడు ధ్వంసము గావించి ఎవడైతే వేరే పూజను చేయుచున్నాడోగదా! (20) మాంసముతో తరుపత్రములతో

ఎవడో వేరుగా పూజను చేయుచున్నాడు. వాడెవడో నాకు వధ్యుడే కాగలడు" ఇట్లు ఆలోచించి మేధావియైన వేదుడు శరీరమును అగుపడకుండ చేసుకొని, "ఈశ్వరునికి పూజచేయు ఆ పాపాత్ముని నేను చూచెదను" అని తలంచెను (21 & $^{1}/_{2}$).

మూ॥ ఏతస్మిన్నన్తరే ప్రాయాద్వ్యాధో దేవం యథా పురా॥ ॥22॥

నిత్యవత్పూజయన్తం తంఆదికేశస్తదాబ్రవీత్॥ ॥23॥

తా॥ ఇంతలో ఆ వ్యాధుడు ఎప్పటివలెనే శివుని సమీపించెను (22). నిత్యము పూజించినట్లు పూజించుచున్న ఆ వ్యాధుని భగవంతుడైన ఆదికేశుడు అప్పుడిట్లనెను (23).

ఆదికేశ ఉవాచ :-

మూ॥ భో భో వ్యాధ మహాబుద్ధే శ్రాన్తోఽసీతి పునఃపునః।
చిరాయ కథమాయాతస్త్వాం వినా తాత దుఃఖితః।
న విన్దామి సుఖం కించిత్సమాశ్వసిహి పుత్రక॥ ॥24॥

తా॥ "ఓ మహాబుద్ధీ! వ్యధా! అలసిపోయితిని" అని మరీ మరి చెప్పి, "ఎందులకు ఆలస్యముగా వచ్చితివి? నాయనా? నీవు లేకుండ దుఃఖించుచున్నాను. ఏ కొంచెము సుఖమును కూడ ఎరుంగుటలేదు. పుత్రకా! నన్ను ఓదార్చుము" అని ఆదికేశ మహాదేవుడు వ్యాధునితోననెను (24).

బ్రహ్మోవాచ :-

మూ॥ తమేవం వాదినం దేవం వేదఃశ్రుత్వా విలోక్య తు।
చుకోప విస్మయావిష్టో న చ కించిదువాచ హ॥ ॥25॥

వ్యాధశ్చ నిత్యవత్పూజాం కృత్వా స్వభవనం యయౌ।
వేదశ్చ కుపితో భూత్వా ఆగత్యేశ మువాచ హ॥ ॥26॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- ఈ విధముగా మాటలాడు ఈశ్వరుని చూచి వేదుడు అతని మాటలు విని కోపించెను. ఆశ్చర్యమునొందినవాడై ఏమియు మాట్లాడకుండెను (25). వ్యాధుడు నిత్యమువలెనే శివుని పూజచేసి తన ఇంటికి వెడలెను. వేదుడు కోపించినవాడై శివుని చేరవచ్చి ఇట్లనెను (26).

వేద ఉవాచ :-

మూ॥ అయం వ్యాధఃపాపరతఃక్రియాజ్ఞానవివర్జితః।
ప్రాణిహింసారతఃక్రూరో నిర్దయఃసర్వజన్తుషు॥ ॥27॥

హీనజాతిరకించిజ్ఞో గురుక్రమవివర్జితః।
సదానుచితకారీ చాఽనిర్జితాఽఖిలగోగణః॥ ॥28॥

తా॥ వేదుడిట్లనెను :- ఈ వ్యాధుడు పాపరతుడు, క్రియాజ్ఞానములేనివాడు, ప్రాణిహింస చేయుట యందాసక్తి కలవాడు, క్రూరుడు, సర్వజన్తువుల యందు దయలేనివాడు (27), హీనజాతివాడు ఏమియు తెలియనివాడు, గురువులేనివాడు, ఎల్లప్పుడు అనుచిత కర్మలనే చేయువాడు, అజితేంద్రియుడు (28).

తస్యాఽఽత్మానం దర్శితవాన్న మాం కించన వక్ష్యసి।
పూజాం మన్త్ర విధానేన కరోమీశ యతవ్రతః।। ॥29॥

త్వదేకశరణో నిత్యం భార్యాపుత్ర వివర్జితః।
వ్యాధో మాంసేన దుష్టేన పూజాం తవ కరోత్యసౌ।। ॥30॥

తా॥ అట్టి వానికి నిన్ను దర్శింపచేసితివి. నన్ను ఏమియు మాటలాడవుగదా! ఓ ఈశా! యతవ్రతుడనై మన్త్రవిధానముగ నీ పూజను చేయుచున్నాను. నిత్యం నీవే శరణముకా గలవాడను. భార్యాపుత్రులు లేనివాడిని. వ్యాధుడు వీడు, దుష్టమైన మాంసముతో నీ పూజ చేయుచున్నాడు (29, 30).

మూ॥ తస్య ప్రసన్నో భగవాన్ న మమేతి మహాద్భుతమ్।
శాన్తిమస్య కరిష్యామి భిల్లస్య హ్యపకారిణః।। ॥31॥

మృదోః కోఽపి భవేత్ప్రీతః కోఽపి తద్వద్దురాత్మనః।
తస్మాదహం మూర్ధ్ని శిలః పాతయేయమసంశయమ్।। ॥32॥

తా॥ వానికి భగవంతుడు ప్రసన్నుడైనాడు. నాకు కాలేదు. ఇది మహా అద్భుత విషయము. అపకారియైన ఈ భిల్లునకు శాస్తి చేస్తాను (31). మృదువైన వానికి ఎవడైనను ప్రీతిపాత్రుడే అగును. అట్లే దురాత్మునకు ఎవడైనను ప్రియమైనవాడే అగును. అందువలన నేను నీ శిరస్సున రాయివేయుదును. ఇది నిశ్చయము(32).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఇత్యుక్తవతి వై వేదే విహస్యేశోఽబ్రవీదిదమ్।। ॥33॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- వేదుడు ఇట్లు చెప్పగ ఈశుడు నవ్వి ఇట్లనెను (33).

ఆదికేశ ఉవాచ :-
మూ॥ శ్వః ప్రతీక్షస్వ పశ్చాన్మే శిలా పాతయ మూర్ధని।। ॥34॥

తా॥ ఆదికేశుడిట్లనెను :- రేపు ఏమి జరుగునో చూడుము. అనన్తరము నీవు నా శిరస్సున శిలను వేయుము(34).

బ్రహ్మోవాచ :-
మూ॥ తథే త్యుక్త్వా స వేదోఽపి శిలాం సంత్యజ్య బాహునా।
ఉపసంహృత్య తం కోపం శ్వః కరోమీ త్యువాచ హ।। ॥35॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ వేదుడు కూడా "అట్లే"నని చెప్పి బాహువుచే శిలను వదిలివేసి, ఆ కోపమును తగ్గించుకొని, రేపు చేయుదునని చెప్పెను (35).

మూ॥ తతః ప్రాతః సమాగత్య కృత్వా స్నానాదికర్మ చ।
వేదోఽపి నిత్యవత్పూజాం కుర్వన్పశ్యతి మస్తకే।। ॥36॥

లిఙ్గస్య సవ్రణాం భీమాం ధారాం చ రుధిరప్లుతామ్।
వేదః స విస్మితో భూత్వా కిమిదం లిఙ్గమూర్ధని।। ॥37॥

తా॥ అనంతరము తెల్లవారి ప్రాతఃకాలమున వేదుడు వచ్చి స్నాన సంధ్యావందనాది కర్మలు చేసి నిత్యము వలెనే శివపూజను చేయుచు లింగముయొక్క శిరస్సుపై చూడగా (36) స్రవించుచున్న భయంకరమైన రక్తధార అగుపడినది. అప్పుడు వేదుడు విస్మితుడై ఈ లింగము యొక్క శిరస్సు ఈ రక్తధార యేమని తలపోసెను (37)

మూ॥ మహోత్పాతో భవేత్కస్య సూచయేదిత్యచిన్తయత్।
మృద్భిశ్చ గోమయేవాపి కుశైస్తం గాఙ్గవారిభిః॥ ॥38॥

ప్రక్షాలయిత్వా తాం పూజాం కృతవాన్నిత్యవత్తదా।
ఏతస్మిన్నన్తరే ప్రాయాద్వాధో విగత కల్మషః॥ ॥39॥

తా॥ ఎవరికో మహోత్పాతము జరుగునని సూచించబడుచున్నదో అని చింతించెను. మృత్తికలచే, గోమయముచేతను, దర్భలతో గంగాజలముతో శుభ్రముగా కడిగి నిత్యమువలెనే ఆ పూజను చేసుకొనెను. ఇంతలో నిష్కల్మషుడైన వ్యాధుడు అక్కడకు వచ్చెను (38, 39).

మూ॥ మూర్ధానాం వ్రణసంయుక్తం సరక్తం లిఙ్గమస్తకే।
శంకరస్యాఽఽదికేశస్య దదృశేఽన్తర్గతస్తదా॥ ॥40॥

తా॥ అనంతరము వేదుడు అన్తర్గతుడయ్యెను. వచ్చిన వ్యాధుడు ఆదికేశుడైన శంకరునియొక్క లింగము శిరస్సున గాయముతోను రక్తముతోను నున్న శిరస్సును చూచెను (40).

మూ॥ దృష్ట్వైవ కిమిదం చిత్రమిత్యుక్వా నిశితైః శరైః।
ఆత్మానం భేదయామాస శతధా చ సహస్రధా॥ ॥41॥

స్వామినో వైకృతం దృష్ట్వా కః క్షమేతోత్తమాశయః।
ముహుర్నిన్ద చాఽఽత్మానం మయి జీవత్యభూదిదమ్॥ ॥42॥

తా॥ చూడగనే ఈ విచిత్రమేమి? అని పలికి, వాడియైన బాణములచే తను వందలు వేలుగా ఛేధించుకొనెను (41). ఉత్తమమైన ఆశయముకలవాడు స్వామియొక్క వికృతరూపమును చూచి ఎవడు ఓర్చుకొనును? నేను జీవించియుండగ ఇది ఎట్లు జరిగెననుచు మాటి మాటికి తనను నిన్దించుకొనెను (42).

మూ॥ కష్టమాపతితం కీదృగహో దుర్విధి వైశసాత్[1]।
తత్కర్మ తస్య సంవీక్ష్య మహాదేవోఽతివిస్మితః।
తతః ప్రోవాచ భగవాన్వేదం వేదవిదాం వరమ్॥ ॥43॥

తా॥ ఆహా! దుర్దైవపు చేష్టవలన ఎటువంటి కష్టము వచ్చిపడింది? అనుచు వ్యాధుడు దుఃఖించెను. అప్పుడు భగవంతుడు వేదవేత్తలలో శ్రేష్ఠుడైన వేదునితో ఇట్లనెను (43).

ఆదికేశ ఉవాచ :-

మూ॥ పశ్యవ్యాధం మహాబుద్ధే భక్తం భావేన సంయుతమ్।
త్వం తు మృద్భిః కుశైర్వార్భిర్మూర్ధానం స్పృష్టవానసి॥ ॥44॥

అనేన సహసా బ్రహ్మన్మమాఽఽత్మాఽపి నివేదితః।
భక్తిః ప్రేమాధవా శక్తిర్విచారో యత్ర విద్యతే।
తస్మాదస్మై వరాన్దాస్యే పశ్చాత్తుభ్యం ద్విజోత్తమ।। ।।45।।

తా।। ఆదికేశుడిట్లనెను :- ఓ మహాబుద్ధీ! భక్తిభావయుక్తుడైన వ్యాధుని చూడుము. నీవేమో నా శిరస్సును మృత్తికలచేత, దర్భలచేత, జలముచేత స్పృశించితివి. ఓ బ్రాహ్మణా! ఇతనిచే నాకు వెంటనే తన ఆత్మయు సమర్పణ గావించబడినది. ఇతనిలో నాకొరకు భక్తి, ప్రేమ లేదా శక్తి, విచారము కలదు. అందువలన ముందుగా ఇతనికి వరములను ఇచ్చెదను. ద్విజోత్తమా! తర్వాత నీకిచ్చెదను (45).

1) ఘు.చ. ....త్, నిశ్చయం తస్య తం వీ.....

బ్రహ్మోవాచ :-

మూ।। వరేణచ్ఛన్దయామాస వ్యాధం దేవో మహేశ్వరః।
వ్యాధః ప్రోవాచ దేవేశం నిర్మాల్యం తవ యద్భవేత్।। ।।46।।

తదస్మాకం భవేన్నాథ మన్నామ్నా తీర్థముచ్యతామ్।
సర్వక్రతుఫలం తీర్థం స్మరణాదేవ జాయతామ్।। ।।47।।

తా।। దేవుడైన మహేశ్వరుడు వ్యాధుని వరము కోరుకొమ్మనెను. వ్యాధుడు దేవేశునితో ఇట్లు కోరుకొనెను. ఓ నాథా! నీ నిర్మాల్యమేదికలదో దానిని మాకు అనుగ్రహించుడు. ఈ తీర్థము నా పేర పిలువబడుగాక. ఈ తీర్థము స్మరించిబడినంతనే సర్వక్రతు ఫలమునొసంగుగాక అని కోరుకొనెను (46, 47). అనుచు బ్రహ్మ చెప్పసాగెను.

తథేత్యువాచ దేవేశ స్తతస్తీర్థముత్తమమ్।
భిల్లతీర్థం సమస్తౌఘసంఘవిచ్ఛేదకారణమ్।। ।।48।।

శ్రీ మహాదేవచరణమహాభక్తివిధాయకమ్।
అభవత్స్నానదానాద్యైర్భుక్తిముక్తిప్రదాయకమ్।
వేదస్యా-పివరాన్ప్రాదచ్ఛివో నానావిధాన్బహూన్।। ।।49।।

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
భిల్ల తీర్థమహిమావర్ణనం నామైకోన సప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే శతతమోఽధ్యాయః।।

తా।। దేవేశుడు "అట్లే"నని అంగీకరించెను. అనంతరమాతీర్థము ఉత్తమమైన భిల్ల తీర్థముగా పేరొంది సమస్త పాపసంఘముల విధ్వంసకారణమైనది (48). శ్రీ మహాదేవుని చరణములందలి భక్తిని కల్గించునదై స్నానదానాదులచే భుక్తిని ముక్తిని కలిగించినదయ్యెను. అనంతరము శివుడు వేదునకు కూడా నానావిధములైన అనేక వరములిచ్చెను(49).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కావించబడిన
తెలుగు అనువాదమున భిల్ల తీర్థ హిమావర్ణనమను వంద అరువది తొమ్మిదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమునందు నూరవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ సప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ఏకోత్తరశతతమోఽధ్యాయః

101. చక్షుస్తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ చక్షుస్తీర్థమితి ఖ్యాతం రూపసౌభాగ్యదాయకమ్।
యత్ర యోగేశ్వరో దేవోఃగౌతమ్యా దక్షిణే తటే॥ ॥1॥

పురం భౌవనమాఖ్యాతం గిరమూర్ధ్నభిధీయతే।
యత్రాసౌ భావనో రాజా క్షత్రధర్మపరాయణః॥ ॥2॥

తస్మిన్పురవరే కశ్చిద్బ్రాహ్మణో వృద్ధకౌశికః।
తత్పుత్రో గౌతమ ఇతి ఖ్యాతో వేదవిదుత్తమః॥ ॥3॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పనారంభించెను. రూపమును, సౌభాగ్యమును ఇచ్చెడు చక్షుస్తీర్థమను నొకానొక తీర్థము ప్రసిద్ధమైయున్నది. అచ్చట గౌతమీ నదికి దక్షిణపుటొడ్డున దేవుడైన యోగేశ్వరుడు కలడు (1). పర్వతపు శిఖరమున 'భౌవనం' అని ఒక పురము చెప్పబడుచున్నది. అచ్చట భౌవనుడనెడు రాజు క్షత్రధర్మపరాయణుడై పాలించుచుండెను. అట్టి శ్రేష్ఠమైన పురమున వృద్ధ కౌశికుడను ఒక బ్రాహ్మణుడు కలడు. అతని పుత్రుడు గౌతముడు ఉత్తమమైన వేదపండితుడు అని ప్రసిద్ధి గాంచినాడు (3).

మూ॥ తస్య మాతుర్మనోదోషాద్విపరీతోఽభవద్విజః।
సఖా తస్య వణిక్కశ్చి న్మణికుణ్డల ఉచ్యతే॥ ॥4॥

తా॥ అతని తల్లియొక్క మనోదోషముచేత ఆ ద్విజుడు తండ్రికి వ్యతిరేకియయ్యెను. అతని మిత్రుడు ఒకడు మణికుండలుడని చెప్పబడుచుండెను (4).

మూ॥ తేన సఖ్యం ద్విజస్యాఽఽసీ ద్విషమం ద్విజవైశ్యయోః।
శ్రీమద్దారిద్రయోర్నిత్యం పరస్పరహితైషిణోః॥ ॥5॥

కదాచిద్గౌతమోవైశ్యం విత్తేశం మణికుణ్డలమ్।
ప్రాహేదం వచనం ప్రీత్యా రహఃస్థిత్వా పునఃపునః॥ ॥6॥

తా॥ అతనితో ఆ బ్రాహ్మణునకు స్నేహము కలిగెను. ద్విజ-వైశ్యుల స్నేహము వ్యతిరేకమైనది. పరస్పరము నిత్యము హితేషులైన శ్రీమంతుడు-దరిద్రుడును అయిన వారి స్నేహము చిత్రము (5). అట్లుండ ఒకానొకప్పుడు గౌతముడు ధనపతియైన వైశ్యుడగు మణికుండలునితో సంతోషముగా ఏకాంతమున మరల మరల ఇట్లనెను (6).

గౌతమ ఉవాచ :-

మూ॥ గచ్ఛామో ధనమాదాతుం పర్వాతానుదధీనపి।
యౌవనం తద్వృదా జ్ఞేయా వినా సౌఖ్యానుకూల్యత[1]ఃి।

ధనం వినా తత్కథం స్యాదహో ధిఙ్నిర్ధనం నరమ్॥ ॥7॥

తా॥ గౌతమ ఉవాచ :- ధనము తెచ్చుటకు పర్వతములను, సముద్రముద్రములను గూర్చియు వెళ్లుదుము. సౌఖ్యము భోగములు లేని ఆ యౌవనము వ్యర్థమని తెలియనగును. ధనము లేకుండగ ఆ సుఖభోగములెట్లు కలుగును. ఆహా 'ఛీ' నిర్ధనుడైన మానవుని జీవితము వ్యర్థము (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ కుణ్డలో ద్విజమాహేదం మత్పిత్రోపార్జితం ధనమ్।
బహ్వస్తి కిం ధనేనాధ్య కరిష్యే ద్విజసత్తమ।
ద్విజః పునరువాచేదం మణికుణ్డలమోజసా॥ ॥8॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- మణికుండలుడు ద్విజునితో ఇట్లనెను - నా తండ్రి సంపాదించిపెట్టిన ధనము పుష్కలముగా నున్నది. ఓ ద్విజోత్తమా! నేను ధనము ఏమి చేసుకొందును? అనగా ద్విజు తీక్షణముగా మణికుండలునితో మరల ఇట్లనెను (8).

గౌతమ ఉవాచ :-

మూ॥ ధర్మార్థజ్ఞాన కామానామ్ కో ను తృప్తః ప్రశస్యతే[2]?
ఉత్కర్షప్రాప్తిరేవైషాం[3] సఖేశ్లాఘ్యా శరీరిణామ్॥ ॥9॥

స్వేనైవ వ్యవసాయేన ధన్యా జీవన్తి జన్తవః।
పరదత్తార్థసన్తుష్టాః కష్టజీవిన ఏవ తే॥ ॥10॥

స పుత్రః శ్లాస్యతే లోకే పితృభిశ్చాభినన్ద్యతే।
యః పైత్ర్యమఖిలిప్సేత న వాచాపి తు కుణ్డల॥ ॥11॥

తా॥ గౌతముడిట్లు చెప్పెను :- ధర్మ-అర్థ-జ్ఞాన కాములలో తృప్తినొందిన వాడెవడు కీర్తించబడును? మిత్రమా! మానవులకు వానియొక్క అధికృతాప్రాప్తియే కొనియాడదగినది (9). ధన్యులైన ప్రాణులు తమ ఉద్యోగముచేతనే జీవించుచున్నవి. ఎవరు పరదత్తమైన అర్థముపై ఆధారపడి బ్రతుకుదురో వారు కష్టజీవులే (10). ఓ కుణ్డలా! ఎవడైతే వాఙ్మాత్రముగానైనను పితృధనమును అభిలషించడో అట్టి కుమారుడే లోకమున కొనియాడబడును. పితరులచేతను అభినందించబడుచున్నాడు (11).

మూ॥ స్వబాహుబలమాశ్రిత్య యోఽర్థానర్జయతే సుతః।
స కృతార్థో భవేల్లోకే పైత్ర్యం విత్తం న తు స్పృశేత్॥ ॥2॥

స్వయమార్జ్య సుతో విత్తం పిత్రే దాస్యతి బంధవే।
తం తు పుత్రం విజానీయాదితరో యోని కీటకః॥ ॥13॥

1) ఘ.చ. సౌఖ్యం కుతః కులమ్॥ ఘ.... 2) ఘ.గ. ప్రదృశ్యతే. 3) క.జ. వైఘాస.....

తా॥ తన బాహుబలాధారముగ ఏ సుతుడు ధనములను సంపాదించునో తండ్రి తాతలనుండి వచ్చిన ధనమును ముట్టకుండునో అట్టివాడే లోకమున కృతార్థుడు అగుగాక (12). పుత్రుడు విత్తమును స్వయముగా సంపాదించి

తండ్రికి, బంధువులకు ఇచ్చునో, అతనినే పుత్రుడని యెరుంగనగును. ఇతరుడు యోనికీటకుడే (13).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా తు తద్వాక్యం బ్రాహ్మణస్యాభిలాషిణః।
తథేతి మత్వా తద్వాక్యం రత్నాన్యాదాయ సత్వరః॥ ॥14॥

ఆత్మకీయాని విత్తాని గౌతమాయ న్యవేదయత్।
ధనేనైతేన దేశాంశ్చ పరిభ్రమ్య యథాసుఖమ్॥ ॥15॥

ధనాన్యాదాయ విత్తాని పునరేష్యామహే[1] గృహమ్।
సత్యమేవ వణిగ్వక్తి స తు విప్రః ప్రతారకః॥ ॥16॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- అభిలాషగల బ్రాహ్మణుని యొక్క ఆ మాటలు విని బ్రాహ్మణుని మాటను అట్లే నిజమని తలంచి వైశ్య పుత్రుడు వేగిరముగ రత్నములను, మరియు తన విత్తములను తెచ్చి గౌతమునికి ఇచ్చెను. మరియు నిట్లనెను. ఈ ధనముతో సుఖముగ దేశములను తిరిగి (14, 15) ధనములను సంపదలను సంపాదించి మరల ఇంటికి తిరిగి వస్తామని వైశ్యుడైన మణికుండలుడు సత్యమునే చెప్పెను, ఆ విప్రుడు ఐతే మోసకారిగా నుండెను (16).

మూ॥ పాపాత్మా పాపచిత్తం చ న బుబోధ వణిగ్ద్విజమ్।
తౌ పరస్పరమామన్త్ర్య మాతాపిత్రోరజానతోః॥ ॥17॥

దేశాద్దేశాన్తరం యాతౌ ధనార్థం తౌ వణిగ్ద్విజౌ।
వణిగ్ధస్తస్థితం విత్తం బ్రాహ్మణో హర్తుమిచ్ఛతి॥ ॥18॥

తా॥ ఆ వైశ్యుడు పాపాత్ముడును, పాపచిత్తుడు ఐన ద్విజుని తెలుసుకొనకుండెను. తల్లిదండ్రులకు తెలియకుండ వారిరువురు పరస్పరము మాట్లాడుకొని ఆ వైశ్యుడు, ద్విజుడును ఒకదేశము నుండి మరోదేశము ధనముకొరకై వెళ్లుచుండిరి. వణిజుని చేతనున్న విత్తమును బ్రాహ్మణుడు హరించగోరుచుండెను (17, 18).

బ్రాహ్మణ ఉవాచ :-

మూ॥ యేన కేనాప్యుపాయేన తద్ధనం హి సమాహరే।
అహో పృథివ్యాం [2]రమ్యాణి నగరాణి సహ్రశః॥ ॥19॥

ఇష్టప్రదాత్ర్యః కామస్య దేవతా ఇవ యోషితః।
మనోహరాస్తత్ర తత్ర సన్తి కిం క్రియతే మయా॥ ॥20॥

ధనమాహృత్య యత్నేన యోషిద్భ్యో యది దీయతే।
భుజ్యన్తే తాస్తతో నిత్యం సఫలం జీవితం హి తత్॥ ॥21॥

1) ఘు.చ. ....ష్యావహే. 2) ఘు.చ. రత్నాని రమ్యాణిచ సహస్రశః.

నృత్యగీతరతో నిత్యం పణ్యస్త్రీభిరలంకృతః।
భోక్ష్యే కథం తు తద్విత్తం వైశ్యాన్మద్ధస్తమాగతమ్॥ ॥22॥

తా॥ బ్రాహ్మణుడిట్లు తలంచెను :- ఏదో ఒక ఉపాయముచేత ఆ ధనము సంపాదింతును. ఆహా! పృథివియందు వేలకొలది రమ్యములైన నగరములు కలవు. ఆ నగరములందు అభీష్టములను తీర్చెడు దేవతలవలెనున్న అందమైన కాంతలున్నారు. నేనేమి చేతును (చేతిలో ధనము లేదాయె) ఎటులైన ప్రయత్నము చేసి ధనము తెచ్చి ఆ అందమైన కాంతలకు ఇచ్చితినా అప్పుడు వారు నిత్యము నాచే అనుభవింపబడగలరు. అప్పుడా జీవితము సఫలముగదా! (19-21). వైశ్యుని నుండి నాచేతబడిన ఆ ధనమును నిత్యము నృత్యగీతరతుడనై వేశ్యస్త్రీలచే అలంకృతుడనై ఎప్పుడు ఎట్లు అనుభవింతునోకదా! (22).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం చిన్తయమానోఽసౌ గౌతమః ప్రహసన్నివ।
మణికుణ్డలమాహేదమధర్మాదేవ జన్తవః॥ ॥23॥

వృద్ధిం సుఖమభీష్టాని ప్రాప్నువన్తి న సంశయః।
ధర్మిష్ఠాః ప్రాణినో లోకే దృశ్యన్తే దుఃఖభాగినః॥ ॥24॥

తస్మాద్ధర్మేణ కిం తేన దుఃఖైకఫలహేతునా॥ ॥25॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ఇట్లు ఆలోచించినవాడై ఈ ద్విజుడు (గౌతముడు) నవ్వుచున్నట్లున్నవాడై మణికుండలునితో ఇట్లనెను - ప్రాణులు అధర్మమువలననే వృద్ధిని పొందుచున్నవి. సుఖమును అనుభవించుచున్నవి. ఇష్టమైన భోగములను పొందుచున్నవి. సంశయము లేదు. ధర్మనిష్ఠులు లోకమున దుఃఖభాగులుగానే అగుపడుచున్నారు గదా! (23, 24). కావున దుఃఖమే ఫలముగాగల ఆ ధర్మముచే ఏమి ప్రయోజనము (25).

బ్రహ్మోవాచ :-

మూ॥ నేత్యువాచ తతో వైశ్యః సుఖం ధర్మే ప్రతిష్ఠితమ్।
పాపే దుఃఖం భయం శోకో దారిద్ర్యం క్లేశ ఏవ చ।
యతో ధర్మస్తతో ముక్తిః స్వధర్మః కిం వినశ్యతి॥ ॥26॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పుడు వైశ్యుడు 'కాద'నెను. ధర్మమునందు సుఖము ప్రతిష్ఠితమై యున్నది. పాపమునందు దుఃఖము, భయము, శోకము, దారిద్ర్యము, మరియు క్లేశము కలవు. ధర్మము కల చోటనే ముక్తి యుండును. తమ ధర్మము ఎన్నడైన వినాశమొందునా? ఎన్నటికిని నశించదు? (26).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం వివదతోస్తత్ర సంపరాయస్తయోరభూత్।
యస్య పక్షో భవేజ్జ్యాయాన్స పరార్ధమవాప్నుయాత్॥ ॥27॥

పృచ్ఛావః కస్య ప్రాబల్యం ధర్మిణో వాఽప్యధర్మిణః।
వేదాత్తు లౌకికం జ్యేష్ఠం లోకే ధర్మాత్సుఖం భవేత్॥ ॥28॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను :- ఇట్లు వాదించుకొనుచున్న వారికి అచ్చట ఒక ఒప్పందము కుదిరినది. అది ఏమనగా? "ఎవరి పక్షము ఉత్తమమని తేలిన అతడు ఎదుటివాని ధనమంతయు పొందవలెను". ధర్మాత్ముని

పక్షము గొప్పదో, అధర్మపరాయణుని పక్షము గొప్పదో ఇందు ఎవడు శ్రేష్ఠుడో? ధర్మముతో సుఖము కలుగునా? అధర్మముతో సుఖము కలుగునా? అని అడుగుదము. వేదమునకన్న (వైదికమునకన్న) లౌకికము గొప్పదా! లేక లోకమున ధర్మమువలన సుఖము లభించునా అడుగుదము **(27, 28).**

మూ॥ ఏవం వివదమానౌ తావూచతుః సకలాఞ్జనాన్।
ధర్మస్య వాప్యధర్మస్య ప్రాబల్యమనయోర్భువి॥ ॥29॥

తద్వదన్తు యథావృత్తమేవమూచతురోజసా।
ఏవం తత్రోచిరే కేచిద్యే ధర్మేణానువర్తినః॥ ॥30॥

తైర్దుఃఖమనుభూయతే పాపిష్ఠాః సుఖినో జనాః।
సంపరాయే ధనం సర్వం జితం విప్రే న్యవేదయత్॥ ॥31॥

తా॥ ఇట్లు వాదులాడెదు వారిరువురు "భూమిలో ధర్మమునకు లేదా అధర్మమునకు ఈ రెంటిలో దేనికి ప్రాబల్యమున్నది" అని సకలజనులను **(29)** ఉన్నది ఉన్నట్లు చెప్పుడని సూటిగా అడిగిరి. ధర్మము ననుసరించెడు కొందరు "ధర్మాత్ములు దుఃఖముననుభవింతురు పాపులు సుఖములను పొందుదురు అని చెప్పిరి. ఒప్పందము ప్రకారము వైశ్యుడు పరాజితుడు కాగా అతని ధనమంతయు విప్రునికి ఆధీనము చేయబడినది **(30, 31).**

మూ॥ మణిమాన్ధర్మవిచ్ఛ్రేష్ఠః పునర్ధర్మం ప్రశంసతి।
మణిమన్తం ద్విజః ప్రాహ కిం ధర్మమనుశంసతి।
తథేతి చేత్యాహ వైశ్యో బ్రాహ్మణః పునరబ్రవీత్॥ ॥32॥

తా॥ మణిమన్తుడు ధర్మవేత్తలలో శ్రేష్ఠుడు, ఇంకను ధర్మమును ప్రశంసించుచున్నాడు. మణిమన్తుని ద్విజుడు "ఇంకను ధర్మమును ప్రశంసింతువా?" అని అడిగెను "అవును ప్రశంసించెద"నని వైశ్యుడనగా బ్రాహ్మణుడు మరల ఇట్లనెను **(32).**

బ్రాహ్మణ ఉవాచ :-
మూ॥ జితం మయా ధనం వైశ్య నిర్లజ్జః కింను భాష్యసే।
మయైవ విజితో ధర్మో యధేష్టచరణాత్మనా॥ ॥33॥

తా॥ ఓ వైశ్య! నేను ధనమును జయించితిని, నిర్లజ్జగలవాడవై ఏల మాట్లాడుచున్నావు. స్వేచ్ఛాచారముగల నాచే ధర్మమే జయించబడినది **(33).**

బ్రహ్మోవాచ :-
మూ॥ తద్బ్రాహ్మణవచః శ్రుత్వా వైశ్యః సస్మిత ఊచివాన్॥ ॥34॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ బ్రాహ్మణుని వాక్కు విని వైశ్యుడు చిర్నగవుతో ఇట్లు చెప్పెను **(34).**

వైశ్య ఉవాచ :-
మూ॥ పులకా ఇవ ధాన్యేషు పుత్తికా ఇవ పక్షిషు।
తథైవ తాన్సఖే మన్యే యేషాం ధర్మో న విద్యతే॥ ॥35॥

మూ॥ చతుర్ణాం పురుషార్ధానాం ధర్మః ప్రథమ ఉచ్యతే।
పశ్చాదర్థశ్చ కామశ్చ స ధర్మో మయి తిష్ఠతి।
కథం బ్రూషే ద్విజశ్రేష్ఠ మయా విజితమిత్యదః॥ ॥36॥

తా॥ వైశ్యుడిట్లనెను :- ధర్మవర్తన ఎవరికి ఉండదో వారిని ఓ మిత్రమా! ధాన్యములో తాలుధాన్యమునుగా, పక్షులలో పుత్తిక (వ్యర్థమైన పక్షి)ను వలె తలంతును (35). నాలుగు పురుషార్ధములలో ధర్మము మొదటిదిగా చెప్పబడుచున్నది. దాని తర్వాత అర్థము, కామము, అట్టి ధర్మము నాయందుండట ఓ ద్విజశ్రేష్ఠా! "నేను జయించా"నని ఎట్లు చెప్పుదువు? (36).

బ్రహ్మోవాచ :-

మూ॥ ద్విజో వైశ్యం పునః ప్రాహ హస్తాభ్యాం జాయతాం పణః।
తథేతి మన్యతే వైశ్యఃతౌ గత్వా పునరూచతు॥ ॥37॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఈతేప(సారి) చేతులపైన పందెము వేసుకొందమని ద్విజుడు వైశ్యునితో ననెను. వైశ్యుడు "అట్లే" కానిమ్మని అంగీకరించెను. మరల వారిరువురు వెళ్లి అడిగిరి (37).

మూ॥ పూర్వవల్లౌకికాన్‌గత్వా జితమిత్యబ్రవీద్ద్విజః।
కరౌ ఛిత్వా తతః ప్రాహ కథం ధర్మం తు మన్యసే।
ఆక్షిప్తో బ్రాహ్మణేనైవం వైశ్యో వచన మబ్రవీత్॥ ॥38॥

తా॥ పూర్వమువలెనే లోకులను వెళ్లి ప్రశ్నించి తనకు అనుకూల సమాధానము రావటంచేత ద్విజుడు తానె గెలిచితినని చెప్పెను. అప్పుడు ద్విజుడు వైశ్యుని రెండు చేతులను ఖండించి "ధర్మమును గూర్చి ఏమనుకొనుచున్నావు" అని వైశ్యుడు మరల ప్రశ్నించెను. ఇట్లు బ్రాహ్మణునిచే ఎకసెక్కముగ ప్రశ్నించబడిన వైశ్యుడు ఇట్లు బదులిచ్చెను(38).

వైశ్య ఉవాచ :-

మూ॥ ధర్మమేవ పరం మన్యే ప్రాణైః కంఠగతైరపి।
మాతా పితా సుహృద్బంధుర్ధర్మ ఏవ శరీరిణామ్॥ ॥39॥

తా॥ వైశ్యుడిట్లనెను :- "ప్రాణములు కంఠగతములైనను ధర్మమే శ్రేష్ఠమని తలంతును. మానవులకు తల్లి, తండ్రి, మిత్రుడు, బంధువు అన్నీ ధర్మమే" అని (39).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవం వివదమానౌ తావర్ధమాన్‌బ్రాహ్మణోఽభవత్।
విముక్తో వైశ్యకస్తత్ర బాహుభ్యాం చ ధనేన చ॥ ॥40॥

ఏవం భ్రమన్తౌ సమ్ప్రాప్తౌ గఙ్గాం యోగేశ్వరం హరిమ్।
యదృచ్ఛయా మునిశ్రేష్ఠ! మిథస్తావూచతుః పునః॥ ॥41॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఇట్లు వాదులొడుకొనుచు వారు తారుమారు స్థితిని పొందిరి. బ్రాహ్మణుడు ధనవంతుడయ్యెను. వైశ్యుడు బాహువులు, ధనమును లేనివాడయ్యెను (40). వారు ఇట్లు సంచరించుచు

గంగానది, యోగేశ్వరుడైన హరిని చేరుకొనిరి. అనుకొనకుండ ఓ మునిశ్రేష్ఠ నారదా! వారిరువురు మరల ఇట్లులనే మాటలాడుకొనుచుండిరి. (41).

మూ॥ వైశ్యో గఙ్గాం తు యోగేశం ధర్మమేవ ప్రశంసతి।
అతికోపాద్ద్విజో వైశ్య మాక్షిపన్పునరబ్రవీత్॥ ॥42॥

తా॥ వైశ్యుడు గఙ్గానదిని, యోగేశ్వరుడైన హరిని ప్రశంసించ ద్విజుడు అతికోపముతో వైశ్యుని ఆక్షేపించుచు మరల ఇట్లనెను (42)

బ్రాహ్మణ ఉవాచ :-
మూ॥ గతం ధనం కరౌ చ్ఛిన్నావవశిష్టోఽసుభిర్భవాన్।
త్వమన్యథా యది బ్రూష ఆహరిష్యేఽసినా శిరః॥ ॥43॥

తా॥ బ్రాహ్మణుడు వైశ్యునితో ఇట్లనెను :- "నీ ధనము పోయినది. నీ రెండు చేతులు తెగిపోయినవి. నీవు కేవలం ప్రాణములతో మిగిలియున్నావు. ఇంక నీవిట్లే నాకు వ్యతిరేకముగా పలికితివేని ఖడ్గముతో నీ శిరస్సును హరించివేయుదును" (43).

బ్రహ్మోవాచ :-
మూ॥ విహస్య పునరాహేదం వైశ్యో గౌతమమంజసా॥ ॥44॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- వైశ్యుడు నవ్వి మరల విప్రుడైన గౌతమునితో శీఘ్రముగా ఇట్లనెను (44).

వైశ్య ఉవాచ :-
మూ॥ ధర్మమేవ పరం మన్యే యథేచ్ఛసి తథా కురు।
బ్రాహ్మణాంశ్చ గురూన్దేవాన్వేదాన్ధర్మం జనార్దనమ్॥ ॥45॥

యస్తు నిన్దయతే పాపో నాఽసౌ స్పృశ్యోఽథ పాపకృత్।
ఉపేక్షణీయా దుర్వృత్తః పాపాత్మా ధర్మదూషకః॥ ॥46॥

తా॥ ధర్మమే శ్రేష్ఠమని తలంతును. నీవు ఏమి చేయదలచిన అది చేసుకొనుము. బ్రాహ్మణులను, గురువులను, దేవులను, వేదములను, ధర్మమును, జనార్దనుని నిందించువాడు పాపుడు. అట్టి పాపకాల స్పృశించదగడు, ఉపేక్షించ తగినవాడు (పట్టించుకొనదగడు) దుష్ట ప్రవృత్తిగలవాడు, పాపాత్ముడు, ధర్మదూషకుడు (45, 46).

బ్రహ్మోవాచ :-
మూ॥ తతః ప్రాహ స కోపేన ధర్మం యద్యనుశంససి॥
ఆవయోః ప్రాణయోరత్ర పణః స్యాదితి వై మునే॥ ॥47॥

ఏవముక్తే గౌతమేన తథే త్యాహ వణిక్తదా।
పునరప్యూచతురుభౌ లోకాంల్లోకాస్తథోచిరే॥ ॥48॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- ఓ మునీ! అప్పుడా ద్విజుడు కోపముగా "నీవు ధర్మమును ప్రశంసించుదువేని ఈ విషయమున మన ప్రాణములలో పణము గావించుకొందము" అని గౌతముడు అనగా అప్పుడా వైశ్యుడు 'అట్లే'నని అంగీకరించెను. మరల వారిరువురు జనులనడిదిరి. జనులు అట్లే చెప్పిరి (47, 48).

మూ॥ యోగేశ్వరస్య పురతో గౌతమ్యా దక్షిణే తటే।
తం నిపాత్య విశం విప్రశ్చక్షురుత్పాట్య చాబ్రవీత్॥ ॥49॥

తా॥ గౌతమీనదికి దక్షిణపుటొడ్డున యోగేశ్వరుని ముందు ఆ విప్రుడు వైశ్యుని పడవేసి ఒక కన్ను పెకలించి ఇట్లనెను(49).

విప్ర ఉవాచ :-

మూ॥ గతోఽసీమాం దశాం వైశ్య నిత్యం ధర్మప్రశంసయా।
గతం ధనం గతం చక్షుచ్ఛేదితౌ కరపల్లవౌ
పృష్టోఽసి మిత్ర గచ్ఛామి మైవం బ్రూయాః కథాన్తరే॥ ॥50॥

తా॥ విప్రుడిట్లనెను :- వైశ్యా! నిత్యము ధర్మప్రశంస చేస్తూచేస్తూ ఈ అంతులేని దశకు చేరుకొన్నావు. ధనము పోయినది, కన్నుపోయినది, కరములు ఛేదించబడినవి. చెప్పుచున్నాను, వెళ్లుచున్నాను. మిత్రా మరల ఎప్పుడును ఏ సందర్భమునను ఇట్లు చెప్పవద్దు (50).

బ్రహ్మోవాచ :-

మూ॥ తస్మిన్ప్రయాతే వైశ్యోఽసౌ చిన్తయామాస చేతసి।
హా! కష్టం మే కి మభవద్ధర్మైకమనసో హరే!॥ ॥51॥

స కుణ్డలో వణిక్‌శ్రేష్ఠో నిర్ధనో గతబాహుకః।
గతనేత్రః[1] శుచం ప్రాప్తో ధర్మమేవాఽనుసంస్మరన్॥ ॥52॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఆ బ్రాహ్మణుడు వెళ్లిపోగానే ఈ వైశ్యుడు "హరే ధర్మైక మనస్కుడనైన నాకు ఏమిటి ఈ కష్టము వచ్చినది?" అనుచు మనస్సున చింతించుచుండెను (51). వణిక్ శ్రేష్ఠుడైన ఆ కుండలుడు నిర్ధనుడు, గతబాహుకుడు, గతనేత్రుడునై ధర్మమునే సంస్మరించుచు దుఃఖమును పొందెను (52).

మూ॥ ఏవం బహువిధాం చిన్తాం కుర్వన్నాస్తే మహీతలే।
నిశ్చేష్టోఽథ నిరుత్సాహః పతితః శోకసాగరే॥ ॥53॥

దినావసానే శర్వార్యముదితే చన్ద్రమణ్డలే।
ఏకాదశ్యాం శుక్లపక్షే తత్రాఽఽయాతి విభీషణః॥ ॥54॥

తా॥ ఇట్లు మహీతలమున బహురీతుల చింతించుచుండెను. అనంతరము నిశ్చేష్టుడై, నిరుత్సాహుడై శోకసాగరమున పడియుండెను (53). దినావసానమున రాత్రియందు చంద్రుడు ఉదయించెను. ఏకాదశ శుక్లపక్షమందు విభీషణుడు అక్కడకు వస్తాడు (54).

మూ॥ స తు యోగేశ్వరం దేవం పూజయిత్వా యథావిధి।
స్నాత్వా తు గౌతమీం గఙ్గాం స పుత్రో రాక్షసైర్వృతః॥ ॥55॥

1) ఘ.జ.చ. ....నేత్రోభవం ప్రా....

విభీషణస్య హి సుతో విభీషణ ఇవాపరః।
వైభీషణి రితి ఖ్యాతస్తమపశ్యదువాచ హ॥ ॥56॥

వైశ్యస్య వచనం శ్రుత్వా యథావృత్తం స ధర్మవిత్।
పిత్రేనివేదయామాస లఙ్కేశాయ మహాత్మనే।

స తు లఙ్కేశ్వరః ప్రాహ పుత్రం ప్రీత్యా గుణాకరమ్॥ ॥57॥

తా॥ ఆ విభీషణుడు పుత్రుడితో రాక్షసులతోను కూడినవాడై వచ్చి గౌతమీ యనెడు గంగలో స్నానమాడి యథావిధి దేవుడైన యోగేశ్వరుని పూజించి వెళ్లేవాడు (55). విభీషణుని పుత్రుడు వైభీషణి అని ఖ్యాతి గాంచెను. రెండవ విభీషణునివలె నుండెను. అతడు వెళ్లుచు వెళ్లుచు ఆ వైశ్యుని చూచి ఆ స్థితికి కారణమును ప్రశ్నించి ఆ వైశ్యుని మాటలను విని ఆ ధర్మవేత్త తండ్రిని చేరబోయి జరిగిన వృత్తమెల్ల లఙ్కేశుడైన ఆ మహాత్మునకు వివరించెను. ఆ లఙ్కేశ్వరుడైన విభీషణుడు గుణాకరుడైన పుత్రుని ప్రీతితో ఇట్లనెను (56, 47).

విభీషణ ఉవాచ :-

మూ॥ శ్రీమాన్ రామోమమ గురుస్తస్య[1] మాన్యః సఖా మమ।
హనుమానితి విఖ్యాతస్తేనాఽఽనీతో గిరిర్మహాన్॥ ॥58॥

పురా కార్యాన్తరే ప్రాప్తే సర్వౌషధ్యాశ్రయోఽచలః।
జాతే కార్యే తమాదాయ హిమవన్త మథాగమత్॥ ॥59॥

తా॥ విభీషణుడిట్లు చెప్పెను :- శ్రీమంతుడైన రాముడు నా గురువు. అతని ప్రియపాత్రుడు నాకు మిత్రుడు హనుమంతుడని విఖ్యాతి గాంచిన వాడు కలడు. అతనిచే ఈ మహారి తేబడినది (58). పూర్వము ఒకానొక పనికొరకవసరమై అతడు సర్వౌషధుల కాశ్రయమైన పర్వతమునొక దానిని తెచ్చి, పని పూర్తికాగానే అతడు (హనుమంతుడు) దానిని తీసుకొని హిమవత్పర్వతమునకు వెళ్లెను (59).

మూ॥ విశల్య కరణీ చేతి మృతసఞ్జీవనీతి చ।
తదాఽఽనీయ మహాబుద్ధీ రామాయాక్లిష్టకర్మణే॥ ॥60॥

నివేదయిత్వా తత్సాధ్యం[2] తస్మిన్వృత్తే సమాగతః।
పునర్గిరిం సమాదాయ ఆగచ్ఛద్దేవ పర్వతమ్॥ ॥61॥

తా॥ విశల్యకరణీ, మృతసంజీవనీ యనియు పిలువబడు ఔషధమునకై ఆ పర్వతమును తెచ్చి మహాబుద్ధియైన హనుమంతుడు అక్లిష్టకర్ముడైన రామున కర్పించి ఆ పర్వతమందలి ఓషధుల గుణమును కూడ వివరించి చెప్పెను. అనంతరము దానితో అవసరము తీరిన పిదప హనుమంతుడు ఆ సంజీవనీ పర్వతమును తీసుకొని ఈ దేవపర్వతమునకు వచ్చెను (60, 61).

తా॥ తమానీయాఽస్య హృదయే నివేశయ హరిం స్మరన్।
తతః ప్రాప్స్యత్యయం సర్వ మపేక్షిత ముదారధీః॥ ॥62॥

1) ఘ.జ.చ. స్తస్యామాత్యః స 2) ఘ.చ. యాత్యాధ్యం

గచ్ఛతస్తస్య వేగేన విశల్యకరణీ పునః।
అపతత్గౌతమీతీరే యత్ర యోగేశ్వరో హరిః॥ ॥63॥

తా॥ నీవు ఆ ఓషధిని తెచ్చి హరిని స్మరిస్తు హృదయమందు ఉంచుము. అనంతరము ఈ ఉదార బుద్ధిగలవాడు కోరినదంతయు పొందగలడు (62). హనుమంతుడు వేగముగా వెళ్లుచుండగ ఆ విశల్యకరణీ, గోదావరి తటమున యోగేశ్వరుడైన హరి ఉన్నట్టిచోట పడిపోయెను (63).

వైభీషణీ ఉవాచ :-

మూ॥ తామోషధీం మమ పితర్ధర్శయాఽఽశు విలమ్బ మా।
పరార్తిశమనాదన్యచ్ఛ్రేయో న భువనత్రయే॥ ॥64॥

తా॥ ఓ తండ్రీ! శీఘ్రముగా ఆ ఓషధిని నాకు చూపుము. జాగుచేయవద్దు. ఇతరుల బాధలు తొలగించుటకంటె వేరే శ్రేయమేమి కలదు? అని వైభీషణుడనెను. ముల్లోకములందును ఏమియులేదు (64).

బ్రహ్మోవాచ :-

మూ॥ విభీషణస్తథేత్యుక్త్వా తాం పుత్రస్యాప్యదర్శయత్।
ఇషే త్వేత్యస్య వృక్షస్య శాఖాం చిచ్ఛేద తత్సుతః।
వైశ్యస్య చాపి వై ప్రీత్యా సన్తః పరహితే రతాః॥ ॥65॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- విభీషణుడు 'అట్లే'నని చెప్పి ఆ ఓషధిని పుత్రునకు చూపెట్టెను. అతని పుత్రుడు వైభీషణుడు వైశ్యుని యందలి ప్రీతితో "ఇషేత్వా" ఇత్యాది మంత్రముతో ఆ వృక్షము యొక్క కొమ్మనొకదానిని ఛేదించెను. సత్పురుషులు పరులకు హితము చేయుటయందు ఆసక్తి కలిగియుందురుగదా! (65).

విభీషణి ఉవాచ :-

మూ॥ యత్రాపతన్నగే చాస్మిన్స వృక్షస్తు ప్రతాపవాన్।
తస్య శాఖాం సమాదాయ హృదయేఽస్య నివేశయః।
తత్స్పృష్టమాత్ర ఏవాసౌ స్వకం[1] రూపమవాప్నుయాత్॥ ॥66॥

తా॥ విభీషణుడిట్లనెను :- ఈ పర్వతముపై ఇచ్చటనైతే ప్రతాపముగల ఆ వృక్షము పడినదో అచ్చటకి వెళ్లి దాని శాఖను తెచ్చి ఈతని హృదయముపై నుంచుము. దాని స్పర్శ మాత్రముననే ఇతడు తన స్వరూపమును పొందగలడు (66).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా పితుర్వాక్యం వైభీషణిరుదారధీః।
తథా చకార వై సమ్యక్కాష్టఖణ్డం న్యవేశయత్॥ ॥67॥

హృదయే స తు వైశ్యోఽపి సచక్షుః సకరోఽభవత్।
మణిమన్త్రౌషధీనాం హి వీర్యం కోఽపి న బుధ్యతే॥ ॥68॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- విభీషణుని సుతుడు తండ్రియొక్క మాటలు విని ఉదార బుద్ధికలవాడై బాగుగా అట్లే తండ్రి చెప్పినట్లుగనే చేసెను. దాని కర్రముక్కను వైశ్యుని హృదయమునందుంచెను (67). ఆ వైశ్యుడును కన్నులు, కరములు కలవాడయ్యెను. మణి-మన్త్ర ఓషధుల మహిమను ఎవరెరుంగుదురు (68).

1) ఙ. స్వీయం.

తదేవ కాష్టమాదాయ ధర్మమేవానుసంస్మరన్।
స్నాత్వా తు గౌతమీం గఙ్గాం తథా యోగేశ్వరం హరిమ్॥ ॥69॥

నమస్కృత్వా పునరగా త్కాష్టఖండేన వైశ్యకః।
పరిభ్రమన్నృపపురం మహాపురమితి శ్రుతమ్॥ ॥70॥

తా॥ ఆ వైశ్యుడు అదే కర్రను తీసుకొని ధర్మమునే స్మరించుచు గౌతమి యనెడు గంగకు వెళ్లి స్నానము చేసి అట్లే యోగేశ్వరుడైన హరిని దర్శించి నమస్కరించుకొని మరల ఆ కాష్టఖండముతోడ సంచరించుచు మహాపురమని ప్రసిద్ధమైన రాజనగరమును చేరెను **(69, 70).**

మూ॥ మహారాజ ఇతి ఖ్యాతస్తత్ర రాజా మహాబలః।
తస్య నాస్తి సుతః కశ్చిత్పుత్రికా[1] నష్టలోచనా॥ ॥71॥

సైవ తస్య సుతా పుత్రస్తస్యాపి వ్రతమీదృశమ్।
దేవో వా దానవో వాఽపి బ్రాహ్మణః క్షత్రియో భవేత్॥ ॥72॥

వైశ్యో వా శూద్రయోనిర్వా సగుణో నిర్గుణోఽపి వా।
తస్మై దేయా ఇయం పుత్రి యో నేత్రే ఆహరిష్యతి॥ ॥73॥

రాజ్యే న సహ దేయేయమితి రాజా హ్యఘోషయత్।
అహర్నిశమసౌ వైశ్యః శ్రుత్వా ఘోష మథాఽబ్రవీత్॥ ॥74॥

తా॥ అచ్చట మహాబలుడను రాజు మహారాజుగా గణుతికెక్కెను. అతనికి ఒక్క కొడుకు కూడా లేకుండెను. అంధురాలైన పుత్రిక ఒకతుండెను. ఆమెనే అతనికి పుత్రిక, పుత్రుడును. అతని నియమమిట్లుండెను - దేవుడుగాని, దానవుడుగాని, శూద్రుడైనను గానిమ్ము, గుణవంతుడు గానిమ్ము లేదా గుణహీనుడు గానిమ్ము ఎవడు ఆ పుత్రికకు కన్నులు తెప్పించునో వానికి ఆమె ఈయదగినది **(73).** రాజ్యముతో పాటు అట్టివానికే ఈమె ఇవ్వదగియున్నది అని రాజు చాటించెను. ఆ వైశ్యుడు రేయింబవళ్లు ఆ చాటింపు విని అప్పుడిట్లనెను **(74).**

వైశ్య ఉవాచ :-

మూ॥ అహం నేత్రే ఆహరిష్యే రాజపుత్ర్యా అసంశయమ్॥ ॥75॥

తా॥ వైశ్యుడనెను :- నేను నిశ్చయముగా రాజపుత్రికి కన్నులు తెప్పించగలను **(75).**

బ్రహ్మోవాచ :-

మూ॥ తం వైశ్యం తరసాఽఽదాయ మహారాజ్ఞే న్యవేదయత్।
తత్కాష్టస్పర్శమాత్రేణ సనేత్రాఽభూన్నృపాత్మజా॥ ॥76॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- ఆ వైశ్యుని శీఘ్రముగ రాజదూతలు తీసుకొనిపోయి రాజుకు విన్నవించిరి. ఆ కర్రయొక్క స్పర్శమాత్రముననే రాజపుత్రిక కన్నులు (చూపు) కలదయ్యెను **(76).**

1) క.జ. కా-స్థంధలో.

మూ॥ తతః సవిస్మయో రాజా కో భవానితి చాఽబ్రవీత్।
వైశ్యో రాజ్ఞే యథావృత్తం న్యవేదయదశేషతః॥ ॥77॥

తా॥ అనంతరము విస్మితుడైన రాజు 'నీవెవరని' అడిగెను. వైశ్యుడు జరిగిన వృత్తాన్తమెల్ల రాజుగారికి తెలియజేసెను**(77).**

వైశ్య ఉవాచ :-

మూ॥ బ్రాహ్మణానాం ప్రసాదేన ధర్మస్య తపసస్తథా।
దానప్రభావా ద్యజ్ఞైశ్చ వివిధైర్భూరిదక్షిణైః।
దివ్యౌషధిప్రభావేణ మమసామర్థ్యమీదృశమ్॥ ॥78॥

తా॥ వైశ్యుడనెను :- బ్రాహ్మణుల అనుగ్రహంచేత, ధర్మము యొక్క, తపస్సు యొక్క ప్రసాదముచేత, దానప్రభావముచేత భూరిదక్షిణలు గల వివిధ యజ్ఞములచేత, దివ్యౌషధి ప్రభావముచేత నాకు ఇటువంటి ప్రభావము వచ్చినది(78).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతద్వైశ్యవచః శ్రుత్వా విస్మితోఽభూన్మహీపతిః।

తా॥ బ్రహ్మ చెప్పెను :- వైశ్యుని ఈ మాటలు విని రాజు ఆశ్చర్యమునొందెను (79).

రాజోవాచ :-

మూ॥ అహో! మహానుభావోఽయం ప్రాయో వృన్దారకో భవేత్।
అన్యథైతాదృగన్యస్య సామర్థ్యం దృశ్యతే కథమ్।
తస్మాదస్మై తు తాం కన్యాం ప్రదాస్యే రాజపూర్వికామ్॥ ॥80॥

తా॥ రాజిట్లనెను :- ఆహా! ఇతడు మహానుభావుడు. దేవజాతివాడు కావచ్చును. లేనిచో ఇతరునకు ఇటువంటి సామర్థ్యము ఎట్లు కలుగును? అందువలన ఇతనికి ఆ రాజకన్యకనిచ్చెదను (80)

బ్రహ్మోవాచ :-

మూ॥ ఇతి సంకల్ప్య మనసి కన్యాం రాజ్యం చ దత్తవాన్।
విహారార్థం గతః స్వైరం పరం ఖేదముపాగతః॥ ॥81॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- ఇట్లు సంకల్పించుకొని ఆ వైశ్యునకు కన్యను రాజ్యమును కూడా ఇచ్చెను. రాజపుత్రికను వివాహమాడి వైశ్యుడు స్వేచ్ఛగ విహారమునకై వెళ్లెను. కాని మిక్కిలి దుఃఖమును పొందెను (81).

మూ॥ న మిత్రేణ వినా రాజ్యం న మిత్రేణ వినాసుఖమ్।
తమేవ సతతం విప్రం చిన్తయన్వైశ్యనందనః॥ ॥82॥

ఏతదేవ [1]సుజాతానాం లక్షణం భువి దేహినామ్।
కృపార్ద్రం యన్మనో నిత్యం తేషామప్యహి తేషు హి॥ ॥83॥

తా॥ మిత్రుడు లేకుండ రాజ్యము రుచించుట లేదు. సుఖము కూడా రుచించుట లేదు. అతని తలంచుచు వైశ్యపుత్రుడు ఆ విప్రునే సంతతము చింతించుచుండెను (82). భువిలో మంచి పుట్టుక కల మానవులయొక్క లక్షణమిదేకదా! వారి మనస్సు శత్రువులయందును నిత్యము కృపార్ద్రమై యుండునుకదా! (83).

1) ఘ. సజ్జనానాం

మూ॥ మహానృపో వనం ప్రాయాత్స రాజా మణికుండలః।
తసిఞ్ఛాసతి రాజ్యం తు కదాచిద్గౌతమం ద్విజమ్॥ ॥84॥

హృతస్వం ద్యూతకైః పాపైరపశ్యన్మణికుణ్డలః।
తమాదాయ ద్విజం మిత్రం పూజయామాస ధర్మవిత్।। ।।85।।

తా।। మహారాజు వనమునకు వెళ్లెను. ఆ మణికుణ్డలుడు రాజయ్యెను అతడు రాజ్యమునేలుచుండగ ఒకానొకప్పుడు గౌతముడనెడు ద్విజుని (84) పాపులైన జూదరులచే హరించబడిన ధనము కలవానినిగా మణికుండలుడు కాంచెను. మిత్రుడైన ఆ ద్విజుని తీసుకొనివచ్చి ఆ ధర్మవేత్త పూజించెను (85).

మూ।। ధర్మాణాం తు ప్రభావం తం తస్మై సర్వం న్యవేదయత్।
స్నాపయామాస గంగాయాం తం సర్వాఘనివృత్తయే।। ।।86।।

తా।। మరియు అతనికి ధర్మముల యొక్క ఆ ప్రభావమును గూర్చి సంపూర్ణముగా వివరించెను. సకల పాపముల నివృత్తికై అతని గంగయందు స్నానము చేయించెను (86).

మూ।। తేన విప్రేణ సర్వైస్తైః స్వకీయై ర్గోత్రజై ర్వృతః।
వైశ్యైః స్వదేశసంభూతైర్బ్రాహ్మణస్య తు బాంధవైః।। ।।87।।

వృద్ధకౌశికముఖ్యైశ్చ తస్మిన్యోగేశ్వరాన్తికే।
యజ్ఞానిష్ట్వా[1] సురాన్పూజ్య తతః స్వర్గముపేయివాన్।। ।।88।।

తా।। ఆ మణికుండలుడు ఆ విప్రునితో, స్వదేశ సంభవులైన తన గోత్రజులైన వైశ్యులతో వృద్ధకౌశికుడు మొదలుగాగల బ్రాహ్మణుని బంధువులతోను కూడినవాడై ఆ యోగేశ్వరుని సన్నిధిలో అనేక యాగములు చేసి, దేవతలను పూజించి స్వర్గమును పొందెను (87, 88)

మూ।। తతః ప్రభృతి తత్తీర్థం మృతసంజీవనం విదుః।
చక్షుస్తీర్థం[2] సయోగేశం స్మరణాదపి పుణ్యదమ్।।
మనఃప్రసాదజననం[3] సర్వదుర్భావనాశనమ్।। ।।89।।

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే చక్షుస్తీర్థాది వర్ణనంనామ సప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే ఏకాధికశతతమోఽధ్యాయః।।

తా।। అప్పటి నుండి ఆ తీర్థము మృత సంజీవన తీర్థమందురు. మరియు చక్షుస్తీర్థమని చెప్పుదురు. యోగేశునితో కూడిన ఈ తీర్థము స్మరించినను పుణ్యమునొసంగును. మరియు మనస్సునకు నిర్మలత్వమును ప్రశాంతతను కల్గజేయును, సర్వదుర్భావములను నాశనము చేయును (89).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమున దా।। వెల్మకన్నె హనుమాన్‌శర్మచే కావించబడిన తెలుగు అనువాదమున "చక్షు స్తీర్థాదివర్ణణం" అను పేరుగల ఒకవంద డెబ్బదియవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమునందు నూట ఒకటవ అధ్యాయము.

1) ఘు.చ. ష్ట్వా పుజాః పూజ్యాః *2) ఘు. ....ర్థం చ యో....* *3) జ. ....ర్వదుఃఖవినా....*

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథైక సప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే ద్వ్యధికశతతమోఽధ్యాయః

102. ఊర్వశీ తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఊర్వశీతీర్థమాఖ్యాతం అశ్వమేధఫలప్రదమ్।
స్నానదానమహాదేవవాసుదేవార్చనాదిభిః। ॥1॥

మహేశ్వరో యత్ర దేవో యత్ర శార్ఙ్గధరోహరిః।
ప్రమతిర్నామ రాజాఽఽసీత్సార్వభౌమః ప్రతాపవాన్॥ ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- ఊర్వశీ తీర్థము స్నాన-దాన-మహాదేవ వాసుదేవార్చనాదులతో అశ్వమేధ ఫలప్రదమైనదిగా చెప్పబడుచున్నది (1). అచ్చట దేవదేవుడైన మహేశ్వరుడు, శార్ఙ్గధరుడైన హరి నివసించుచున్నాడు. ప్రతాపవంతుడైన ప్రమతి యను రాజు సర్వభౌముడుగా నుండెను ॥2॥

రిపూఞ్జిత్వా జగామాఽఽశు ఇన్ద్రలోకం సరైర్వృతమ్।
తత్రాపశ్యత్సురపతిం మరుద్భిః సహ నారద॥ ॥3॥

జహాసేన్ద్రం పాశహస్తం ప్రమతిః క్షత్రియర్షభః।
తం హసన్తమథాఽఽలక్ష్య హరిః ప్రమతిమబ్రవీత్। ॥4॥

తా॥ అతడు శత్రువులను జయించి శీఘ్రముగ సురులతో గూడిన ఇంద్రలోకమునకు వెళ్లెను. ఓ నారదా! అచ్చట మరుద్గణములతో కూడిన సురపతియైన ఇంద్రుని చూచెను (3). క్షత్రియ శ్రేష్ఠుడైన ప్రమతి పాశహస్తుడైన ఇంద్రుని చూచి నవ్వెను. నవ్వుచున్న ప్రమతిని గ్రహించి అప్పుడు హరి ప్రమతిని ఇట్లు అడిగెను (4).

ఇన్ద్ర ఉవాచ :-

మూ॥ దేవాలయే మహాబుద్ధే మరుద్భిః క్రీడితైరలమ్।
దిశో జిత్వా దివం ప్రాప్తః కురు క్రీడాం మయా సహ॥ ॥5॥

తా॥ ఇంద్రుడిట్లనెను :- ఓయీ బుద్ధిమంతుడా! సురలోకమున మరుద్గణములతో క్రీడించుట చాలును. నీవు దిగ్విజయముగావించి స్వరమునకు ఏతెంచితివి. నాతో కూడా క్రీడించుము (5).

బ్రహ్మోవాచ :-

మూ॥ సకషాయం హరివచో నిశమ్య ప్రమతిర్నృపః।
తథేత్యువాచ దేవేన్ద్రం నిష్కృతిం కాం తు మన్యసే।
తచ్ఛ్రుత్వా ప్రమతేర్వాక్యం సురరాణ్నృపమబ్రవీత్॥ ॥6॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- ప్రేమతో కూడిన దేవేంద్రుని మాటలు విని రాజైన ప్రమతి "అట్లే" నని చెప్పి దేవేంద్రునితో "నీవు పణముగా దేనిని తలంచుచున్నావు" అని అడిగెను. ప్రమతి యొక్క ఆ వాక్యమును విన సురరాజు

రాజుతో నిట్లనెను (16).

ఇంద్ర ఉవాచ :-

మూ॥ ఊర్వశ్యేవ ఫణోఽస్మాకం ప్రాప్యా యా నిఖిలైర్మఖైః। ॥7॥

తా॥ "సకల యాగములచే పొందదగిన ఊర్వశియే మా ఫణము" అని ఇంద్రుడనెను (7).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వేంద్రవచనం ప్రమతిః ప్రాహ గర్వితః।
ఊర్వశీం నిష్కృతిం మన్యే త్వం రాజన్ కిం ను[1] మన్యసే॥ ॥8॥

యద్బ్రవీషి సురేశాన తన్మన్యేఽహం శతక్రతో।
[2]ప్రాహేంద్రం ప్రమతిస్తద్వన్నిష్క్రాత్యై దక్షిణం కరమ్।
సవర్మ సశరం ధర్మ్యం దేహి[3] (మనో) దీవ్యామహే[4]వయమ్॥ ॥9॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పసాగెను :- ప్రమతి గర్వితుడగుచు ఇంద్రుని ఈ వచనమును విని ఇట్లనెను. ఊర్వశి పణముగా నుండుట అంగీకరించుచున్నాను. అనగా ఇంద్రుడు - "ఓ రాజా నీవు దేనిని ఫణముగా పెట్టుచున్నావు" అని అడిగెను (8). "ఓ సురపతీ! శతక్రతూ! నీవు ఏది చెప్పిన నేను దానినంగీకరింతును" అని ప్రమతి చెప్పెను. ఇంద్రుడు ఇట్లనెను - "నీవు కవచము, బాణములు, మరియు ధనుస్సులతో కూడిన నీ దక్షిణ హస్తమును కోరుచున్నాను" అని అనెను (9).

బ్రహ్మోవాచ :-

మూ॥ తావేవం సంవిదం కృత్వా దేవనాయోపతస్థతుః।
ప్రమతిర్జితవాంస్తత్ర ఊర్వశీం దైవతస్త్రియమ్॥ ॥10॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- వారిద్దరు ఈ విధముగ పందెము వేసికొని జూదమాడదొడగిరి. అందు ప్రమతి జయించెను. దేవకాంతయైన ఊర్వశిని గెలుచుకొనెను (10).

ప్రమతి రువాచ :-

మూ॥ నిష్క్రాత్యై పునరన్యన్మే పశ్చాద్ధేయే త్వయా విభో। ॥10॥

తా॥ ప్రమతి ఇట్లనెను :- ఓ విభూ! ఇప్పుడు రెండవ పణము నీవు పేర్కొనుము.

ఇంద్ర ఉవాచ :-

మూ॥ దేవయోగ్యమథో వజ్రం జైత్రం సరథముత్తమమ్।
దేవ్యేఽహం తేన నృపతే! కరేణాప్యవిచారయన్॥ ॥12॥

తా॥ ఇంద్రుడు చెప్పెను :- దేవ యోగ్యమైన వజ్రమును, జయశ్రీలమైన ఉత్తమమైన రథముతోపాటు నేను పందెముగా నుంచుచున్నాను. ఓ రాజా! ఈమారు నీ కరమును పందెముగా పెట్టుటకు కోరుటలేదు. (12)

బ్రహ్మోవాచ :-

మూ॥ స గృహీత్వా తదా పాశానన్యాంశ్చ మణిభూషితాన్।

జిత మిత్యబ్రవీచ్ఛక్రం ప్రమతిః ప్రహసంతస్తదా। ॥13॥

1) క. న, 2) ఙ. ప్రాయచ్ఛత్ప్రప.... 3) ఘ.దేవ. 4) క.ఘ.చ. తవ.

ఏతస్మిన్నంతరే ప్రాయా దక్షిజ్ఞ స్తత్ర నారద।
విశ్వావసురితి ఖ్యాతో గంధర్వాణాం మహేశ్వరః॥ ॥14॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- అప్పుడు ప్రమతి మణిభూసితములైన వేరే పాచకలు తీసుకొని వేసెను. మరియు నవ్వుచు 'జయించాన'ని ఇంద్రునితో చెప్పెను (13). ఇంతలో ఓ నారదా! అచ్చటికి గంధర్వాధిపతి అక్షజ్ఞుడును ఐనట్టి విశ్వావసు అను ప్రసిద్ధుడు అచ్చటికి వచ్చెను (14).

విశ్వావసురువాచ :-

మూ॥ గంధర్వవిద్యయా రాజంస్తయా దీవ్యామహే త్వయా।
తథేత్యుక్త్వా స నృపతిర్జితమిత్య బ్రదీత్తదా॥ ॥15॥

తాం జిత్వా నృపతిర్మౌర్ఖ్యాద్దేవేంద్రం ప్రాహ కశ్మలమ్[1]॥ ॥16॥

తా॥ విశ్వావసు చెప్పెను :- "ఓ రాజా! గంధర్వ విద్యను పణముగా పెట్టి నీతో పాచికలాడెదను" అని. దానికి ఆ రాజు అంగీకరించి పాచికలు వేసెను. మరియు ఇట్లు చెప్పెను నేను జయించితిని అని. ప్రమతి వారినిరువురిని జయించి గంధర్వ విద్యను గెలుచుకొని మూర్ఖత్వముతో దుఃఖితుడైయున్న ఇంద్రునితో పలికెను (15, 16).

ప్రమతి రువాచ :-

మూ॥ రణే వా దేవనే వాఽపి న త్వం జేతా కథంచన।
మహేంద్ర సతతం తస్మాదస్మాదారాధకో భవ॥
వద కేన ప్రకారేణ జాతా దేవేంద్రతా తవ॥ ॥17॥

తా॥ ప్రమతి చెప్పెను :- ఓ మహేన్ద్రా! యుద్ధమునగాని పాచికలాటలోగాని ఏవిధముగను నీవు జేతవుకావు. అందువలన నీవు ఎల్లప్పుడు నన్ను ఆరాధించువాడవు అగుము. ఇంతేకాక ఏ ప్రకారము నీకు దేవేంద్రత్వము కలిగినదో చెప్పుము (17).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథా ప్రాహోర్వశీం గర్వాద్గచ్ఛ కర్మకరీ భవ।
ఊర్వశీ ప్రాహ దేవేషు యథా వర్తే తథా త్వయి।
వర్తేయం సర్వభావేన న మాం ధిక్కర్తుమర్హసి॥ ॥18॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- అట్లే ప్రమతి గర్వముతో ఊర్వశిని గూర్చి ఇట్లు చెప్పెను "వెళ్లుము. నాకు సేవచేసుకొనుము" అని. దానికి ఊర్వశి ఇలా సమాధానము చెప్పెను - "సురుల యెడ నేను ఎట్లు నడచుకొందునో అట్లే నీ విషయమునను హృదయపూర్వకముగా నడతును. నీవు నన్ను నిందించ తగవు" అని (18)

బ్రహ్మోవాచ :-

మూ॥ తతస్తాం ప్రమతిః ప్రాహ త్వాదృశ్యః సన్తి చారికాః।
త్వం కిం విలజ్జసే భద్రే[2] గచ్ఛ కర్మకరీ భవ॥ ॥19॥

ఏతచ్ఛ్రుత్వా నృపేణోక్తం గంధర్వాధిపతిస్తదా।
చిత్రసేన ఇతి ఖ్యాతః (ప్రాహ) సుతో విశ్వావసోర్బలీ॥ ॥20॥

1) క. కాశ్యపమ్ *2) ఙ ద్రే త్యం తు క*

తా॥ అనన్తరము ప్రమతి ఆ ఊర్వశితో "నీలాంటి పరిచారికలు ఉన్నారు. ఓ భద్రా! నీవేల సిగ్గుపడెదవు? వెళ్లుము పని చేయుదానవు కమ్ము" అని పలికెను (19). రాజు పలికిన ఈ మాటలు విని అప్పుడు విశ్వావసు యొక్క సుతుడు బలవంతుడు గంధర్వాధిపతియునైన చిత్రసేనుడు రాజుతో ఇట్లనెను (20) అని బ్రహ్మ చెప్పెను.

చిత్రసేన ఉవాచ :-

మూ॥ దివ్యేఽహం వై త్వయారాజన్! సర్వేణానేన భూపతే!
రాజ్యేన జీవితేనాపి మదీయేన తవాఽపి చ॥ ॥21॥

తా॥ చిత్రసేనుడిట్లనెను :- ఓ రాజా! భూపతీ! నీతో నేను జూదమాడెదను. నేను నా జీవితమును, సకల రాజ్యమును ఫణముగా నుంచెదను. నీవు నీ జీవితమును మరియు నీ రాజ్యమును ఫణముగా ఉంచుము"(21).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా పున రుభౌ చిత్రసేన నృపోత్తమౌ।
దీవ్యేతామభిసంరబ్ధౌ చిత్రసేనోఽజయత్తదా॥ ॥22॥

గాన్ధర్వైస్తం మహాపాశైర్బబన్ధ నృపతిం తదా।
చిత్రసేనోఽజయత్సర్వమూర్వశీముఖ్యతః పణైఃు॥ ॥23॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- ప్రమతి అందులకంగీరించగా చిత్రసేన ప్రమతలిరువురు ఉద్ధతితో కూడినవారై పాచికలాడిరి. అందు అప్పుడు చిత్రసేనుడు జయించెను (22). గాన్ధర్వములైన మహాపాశముచే రాజును అప్పుడు బంధించెను. ఊర్వశీ మొదలుగాగల ఫలములందు జయించబడినవన్నియు చిత్రసేనుడు గెలుసుకొనెను (23).

మూ॥ రాజ్యం కోశం బలం చైవ యదన్యద్వస్తు కించన।
చిత్రసేనస్య తజ్జాతం యదాసీత్ప్రమతేర్ధనమ్॥ ॥24॥

తాం జిత్వా ప్రమతిః ప్రాహ సంరంభాత్తం శతక్రతుమ్॥ ॥25॥

తా॥ ప్రమతి యొక్క ఏ రాజ్యము, కోశము, బలము, ఇంకా ఏ వస్తుజాతమైతే ఉండెనో అది అంతయు, మరియు తాను ఇంద్రునివద్ద నుండి గెలుచుకొన్న ఊర్వశి మొదలైన పణములు అన్నియు చిత్రసేనునివిగా అయ్యెను (24, 25). అని బ్రహ్మచెప్పుచుండెను.

ప్రమతిపుత్ర ఉవాచ :-

మూ॥ కిం మే పిత్రా కృతం పాపం క్వ వా బద్ధో మహామతిః।
కథ మేష్యతి స్వం స్థానం కథం పాశైర్విమోక్ష్యతే॥ ॥26॥

తా॥ ప్రమతి పుత్రుడైన సుమతి ఇట్లనెను :- "మా తండ్రి చేసిన పాపమేమి? ఆ మహామతి ఎచ్చట బంధించబడినాడు? తన దేశమునకు ఎట్లు రాగలడు? పాశముల నుండి ఎట్లు విడిపింపబడును" అని తన పురోహితుడైన విశ్వామిత్రుని

పుత్రుడగు మధుచ్ఛందుని ప్రశ్నించెను (26).

బ్రహ్మోవాచ :-

మూ॥ సుమతేర్వచనం శ్రుత్వా ధ్యాత్వా స మునిసత్తమః।
మధుచ్ఛందా జగాదేదం ప్రమతేర్వర్తనం తదా॥ ॥27॥

తా॥ మునిశ్రేష్ఠుడైన ఆ మధుచ్ఛందుడు సుమతి యొక్క వచనములు విని ధ్యానించి అప్పుడు ప్రమతి యొక్క వృత్తాన్తమును గూర్చి ఇట్లు చెప్పెను. అని బ్రహ్మ చెప్పనారంభించెను (27).

మధుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ దేవలోకే తవ పితా బద్ధ ఆస్తే మహామతే।
కైతవైర్బహుదోషైశ్చ భ్రష్టరాజ్యో బభూవ హ॥ ॥28॥

మూ॥ యో యాతి కైతవసభాం స చాఽపి క్లేషభాగ్భవేత్।
ద్యూతమద్యామిషాదినీ వ్యసనాని నృపాత్మజ॥ ॥29॥

తా॥ మధుచ్ఛన్దుడు ఇట్లు చెప్పుచుండెను :- ఓ మహామతీ నీ తండ్రి దేవలోకమున బంధించబడి యున్నాడు. బహుదోషములు కల కపటములైన ద్యూతక్రీడచే రాజ్యభ్రష్టుడయినాడు (28). ఎవడు జూదరుల సభకు వెళ్లునో అతడును ఆపదలు కలవాడగును. ద్యూతము - మద్యము - ఆమిషము మొదలైనవి ఓ రాకుమారా! వ్యసనములు (29).

మూ॥ పాపినా మేవ జాయన్తే సదా పాపాత్మకాని హి।
ఏకైక మప్యనర్థాయ పాపాయ నరకాయ చ॥ ॥30॥

తా॥ పాపాత్మకములైన జూదాదులు పాపులకు కలుగుచున్నవి. వీనిలో ఒక్కొక్కటికూడా పాపమునకు, నరకమునకు, అనర్థమునకు మూలము లగుచున్నవి (30).

మూ॥ యానాఽఽసనాభిలాపాద్యైః కృత్తైః కైతవవర్తిభిః।
కులీనాః కలుషీభూతాః కిం పునః కితవో జనాః॥ ॥31॥

కితవస్య తు యా జాయా తప్యతే నిత్యమేవ సా।
స చాపి కితవః పాపో యోషితం వీక్ష్య తప్యతే॥ ॥32॥

తా॥ జూదరులతో కూడి ప్రయాణించుట, కూర్చుండుట, సంభాషించుట మొదలైనవి చేయుటచే కులీనులు కూడా దూషితులగుచున్నారు. ఇక జూదరుల సంగతి చెప్పనేల? (31). జూదరి యొక్క భార్య ఆమె నిత్యము తపించునుగదా! పాపాత్ముడైన జూదరియు తన భార్యను చూచి పశ్చాత్తప్తుడగును ॥32॥.

మూ॥ తాం దృష్ట్వా విగతానన్దో నిత్యం వదతి పాపకృత్।
అహో! సంసారచేక్రే-స్మిమయా తుల్యో న పాతకీ॥ ॥33॥

న కించిదపి యస్యాఽఽస్తే లోకే విషయజం సుఖమ్।
లోకద్వయేఽపి న సఖీ కితవః కోఽపి దృశ్యతే॥ ॥34॥

తా॥ ఇంతేకాక ఆ పాపాత్ముడు ఆమెను చూచి నిత్యము విగతానన్దడగుచు "ఆహా! ఈ సంసార చక్రమునందు నావంటి పాపాత్ముడు లేడు" అనును (33) లోకమున విషయజన్యమైన సుఖములేనివాడు ఇహపరములందు ఎవ్వడు లేడు. కాని జూదరి ఎవడు కూడా సుఖవంతుడు లేడు ॥34॥

మూ॥ విభాతి చ తథా నిత్యం లజ్జయా దగ్ధమానసః।
గతధర్మో నిరానన్దో గ్రస్తగర్వస్తథాఽటతి॥ ॥35॥

అకైతవీ చ యా వృత్తిః సా ప్రశస్తా ద్విజన్మనామ్।
కృషిగోరక్షవాణిజ్యమపి కుర్యాన్న కైతవమ్॥ ॥36॥

తా॥ ఇంతేకాక అతడు నిత్యము సిగ్గుచే దగ్గమైన మనస్సుగలవాడగుచు ధర్మభ్రష్టుడై, సంతోషవిహీనుడై, గర్వమణగారిన వాడై తిరుగుచు పిచ్చివానివలె అగుపడుచుండును (35). బ్రాహ్మణులకు కపటములేని ప్రవృత్తి ప్రశస్తమైనది. వ్యవసాయము, గోరక్షణ, వాణిజ్యములు కూడా కపటముతో గావించరాదు (36).

మూ॥ యస్తు కైతవ వృత్త్యా హి ధనమాహర్తుమిచ్ఛతి।
ధర్మార్థకామాభిజనైః స విముచ్యేత పౌరుషాత్॥ ॥37॥

వేదేఽపి దూషితం కర్మ తవ పిత్రా తదాఽదృతమ్।
తస్మాత్కిం కుర్మహే వత్స యదుక్తం తే విధీయతే॥ ॥38॥

విధాతృవిహితం మార్గం కో ను వాఽత్యేతి పణ్డితః॥ ॥39॥

తా॥ ఎవడైతే కపటవ్యాపారముచే (జూదముచే) ధనము సంపాదించగోరునో, అతడు ధర్మ-అర్థ-కామముల నుండి, బంధువుల నుండి, పౌరుషము నుండి వంచితుడు కాగలడు (37). వేదమునందు దూషితమైన కర్మను అప్పుడు నీ తండ్రి ఆదరించెను (చేసెను). కావున నాయనా! ఏమి చేయుదము? నీవేమి చెప్పుదువో అది చేయుదము (38). బ్రహ్మచే విహితమై బ్రహ్మలిఖితమైన) మార్గమును ఏ పండితుడు, ఎవరు, అతిక్రమించగలరు (39).

బ్రహ్మోవాచ :-
మూ॥ ఏతత్పురోధసో వాక్యం శ్రుత్వా సుమతిరబ్రవీత్॥ ॥40॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- పురోహితుని ఈ వాక్యమును విని సుమతి ఇట్లనెను (40).

సుమతి రువాచ :-
మూ॥ కిం కృత్వా ప్రమతిస్తాతః పునా రాజ్యమవాప్నుయాత్॥ ॥41॥

తా॥ సుమతి ఇట్లడిగెను :- తండ్రియైన ప్రమతి ఏమి చేసిన మరల రాజ్యమును పొందగలడు (41).

బ్రహ్మోవాచ :-
మూ॥ పునర్ధ్యాత్వా మధుచ్ఛన్దాః సుమతిం చేదమబ్రవీత్॥ ॥42॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- మధుచ్ఛందుడు మరల ధ్యానించి సుమతితో ఇట్లు చెప్పెను (42).

మధుచ్ఛన్దా ఉవాచ :-

మూ॥ గౌతమీం యాహి వత్స త్వం తత్ర పూజయ శంకరమ్।
[1]అదితిం వరుణం విష్ణుం తతః పాశాద్విమోక్ష్యతే॥ ॥43॥

1) ఘ. అదిత్యం

తా॥ మధుచ్ఛంద్రుడిట్లనెను :- నాయనా! నీవు గౌతమీ నదికి వెళ్లుము. అచ్చట శంకరుని, అదితిని (ఆదిత్యుని), వరుణుని, విష్ణువును పూజించుము. అనంతరము నీ తండ్రి బంధనము నుండి విముక్తిని పొందగలడు (43).

బ్రహ్మోవాచ :-

మూ॥ తథే త్యుక్త్వా జగామాఽఽశు గఙ్గాం నత్వా జనార్దనమ్।
పూజయామాస శంభుం చ తపస్తేపే యతవ్రతః॥ ॥44॥

సహస్రమేకం వర్షాణాం బద్ధం పితరమాత్మనః।
మోచయామాస దేవేభ్యః పునా రాజ్యమవాప సః[1]॥ ॥45॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పదొడగెను :- అతడు "అట్లే"ని పురోహితుని వాక్కునంగీకరించి శీఘ్రముగ గంగానదికి వెళ్లి అచ్చట గౌతమికి, జనార్దనునకు, నమస్కరించి, శివుని పూజించి వ్రతధారియై తపస్సు నాచరించెను (44). నూట ఒక్క సంవత్సరములు దేవలోకమున బద్దుడైయున్న తండ్రిని దేవతల నుండి విడిపించెను అతడు (తండ్రి) మరల రాజ్యమును పొందెను (45).

మూ॥ శివే (హరీ) శాభ్యాం ముక్తపాశో రాజ్యం ప్రాప సుతాత్స్వకాత్।
అవాప్య విద్యాం గాంధర్వీం ప్రియశ్చాఽఽసీచ్ఛతక్రతోః॥ ॥46॥

తా॥ ప్రమతి తన పుత్రుని కారణమున హరిహరుల కృపచే గాంధర్వ విద్యను పొంది బంధవిముక్తుడై తన రాజ్యమును పొందెను. దేవేంద్రునకు ప్రియమైనవాడు నయ్యెను (46).

మూ॥ శాంభవం వైష్ణవం చైవ ఊర్వశీతీర్థమేవ చ।
తతః ప్రభృతి తత్తీర్థం కైతవం చేతి విశ్రుతమ్॥ ॥47॥

తా॥ అప్పటి నుండి ఆ తీర్థము శాంభవమని, వైష్ణవమని, ఊర్వశీ తీర్థమనియు, కైతవ తీర్థమనియు ప్రసిద్ధమైనది(47).

మూ॥ శివఽవిష్ణు సరిన్మాతుః ప్రసాదా దాప్యతే న కిమ్।
తత్ర స్నానం చ దానం చ బహుపుణ్యఫలప్రదమ్।
పాపపాశవిమోక్షం తు సర్వదుర్గతినాశనమ్॥ ॥48॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే ఊర్వశ్యాది తీర్థవర్ణనంనామ ఏకసప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే ద్వ్యధికశతతమోఽధ్యాయః॥

తా॥ శివుని, విష్ణువు యొక్క నదీమతల్లి యొక్కయు ప్రసాదము వలన పొందరానిదేదికలదు? అచ్చట స్నానము, దానము కూడ మిక్కిలి పుణ్యప్రదము, పాపవిమోక్షకరము. సర్వదుర్గతి నాశదాయకమును అగుచున్నది.

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణము తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "ఊర్వశ్యాది తీర్థవర్ణన" మను పేరుగల నూటదెబ్బది యొకటవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున నూట రెండవ అధ్యాయము.

1) ఘ. సః దివే.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ ద్విసప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే త్ర్యధికశతతమోఽధ్యాయః

103. సాముద్ర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సాముద్రం తీర్థమఖ్యాతం సర్వతీర్థఫలప్రదమ్।
తస్య స్వరూపం వక్ష్యామి శ్రుణునారద తన్మనాః॥ ॥1॥

విసృష్టా గౌతమేనాసౌ గఙ్గా పాపప్రణాశనీ।
లోకానాముపకారార్థం ప్రాయాత్పూర్వార్ణవం ప్రతి॥ ॥2॥

తా॥ బ్రహ్మ చెప్పుచుండెను :- సాముద్ర తీర్థము సర్వతీర్థముల ఫలము నిచ్చునదిగా చెప్పబడినది. ఓ నారదా! దాని స్వరూపమును చెప్పెదను, తదేక మనస్కుడవై వినుము (1). పాపప్రణాశినియగు గంగ గౌతమునిచే వదలబడినది. అది లోకములకు ఉపకారము కల్గుటకై పూర్వసముద్రమునకు వెళ్లినది (2).

మూ॥ ఆగచ్ఛన్తీ దేవనదీ కమణ్డలుధృతా మయా।
శిరసా చ ధృతా దేవీ శంభునా పరమాత్మనా॥ ॥3॥

విష్ణుపాదాత్ప్రసూతాం తాం బ్రాహ్మణేన మహాత్మనా।
ఆనీతాం మర్త్యభవనం స్మరణాదఘనాశనీమ్॥ ॥4॥

గురోర్గురుతరాం సింధుర్దృష్ట్వా కృత్యమచిన్తయత్।
యా వన్ద్యా జగతామీశా బ్రహ్మేశాద్యైర్నమస్కృతా॥ ॥5॥

తా॥ వచ్చుచున్న ఆ దేవనది నాచే కమండలములో ధరించబడినది. పరమాత్మయైన శివునిచే శిరస్సుచేత ధరించబడినది (3). విష్ణుమూర్తి యొక్క పాదమునుండి పుట్టిన ఆ నది మహాత్ముడైన బ్రాహ్మణునిచే (గౌతమునిచే) భూలోకమునకు తేబడినది. అది స్మరణముచే పాపనాశినియైనది (4). అట్టి అన్నింటికంటె శ్రేష్ఠమైన దానిని సముద్రము చూచి తన కర్తవ్యమును గూర్చి చింతించెను. "వంద్యయైన ఆ జగదీశ్వరి బ్రహ్మ-ఈశాదుల చేత నమస్కరించబడినది (5)

మూ॥ తామహం ప్రతిగచ్ఛేయం నో చేత్ స్యాధర్మ దూషణమ్।
ఆగచ్ఛన్తం మహాత్మానం యో మోహాన్నోపతిష్ఠతే॥ ॥6॥

న తస్య కోఽపి త్రాతాస్తి పాపినో లోకయోర్ద్వయోః।
ఏవం విమృశ్య రత్నేశో మూర్తిమాన్వినయాన్వితః।
కృతాఞ్జలిపుటో గఙ్గామాహేదం సరితాంపతిః॥ ॥7॥

తా॥ అట్టి గంగను నేను ఎదుర్కొందును. లేనిచో ధర్మదూషణమగును. వచ్చుచున్న మహాత్ముని అజ్ఞానమున ఎవరు ఎదుర్కొనరో అటువంటి పాపాత్ముని రక్షించువాడు ఇహపరలోకముల రెంటను ఎవరును లేరు అని విమర్శించుకొని రత్నేశుడైన సముద్రుడు మూర్తిమంతుడై వినయవంతుడగుచు చేతులు జోడించి గంగకు ఎదురేగి నదీపతి గంగతో ఇట్లనెను **(6, 7)**.

సిందురువాచ :-

మూ॥ రసాతల గతం వారి పృథివ్యాం యన్న భస్తలే।
తన్మామేవాత్ర విశతు నాహం వక్ష్యామి కించన॥ ॥8॥

మయి రత్నాని పీయూషం పర్వతా రాక్షసా సురాః।
ఏతానప్యఖిలా నన్యా స్బీమాస్సం ధారయామ్యహమ్॥ ॥9॥

మమాన్తః కమలా యుక్తో విష్ణుః స్వపితి నిత్యదా।
మమాశక్యం న కిమపి విద్యతే స చరాచరే॥ ॥10॥

తా॥ సముద్రుడు చెప్పెను :- రసాతలమున, పృథివియందు, ఆకాశమున నున్న జలము అది నన్నే చేరుగాక. నేనింకేమి చెప్పను **(8)**. నాయందు రత్నములు, అమృతము, పర్వతములు, రాక్షసులు, సురులు అను వీరిని ఇంకను ఇతరములైన భయంకరమైన వానిని నేను ధరించెదను **(9)**. నాలో లక్ష్మీసహితుడైన విష్ణుమూర్తి ఎల్లప్పుడు నిద్రించి యుండును. ఈ చరాచర ప్రపంచమున నాకు అసాధ్యమైన దేదియు లేదు **(10)**.

మూ॥ మహత్యభ్యాగతే కుర్యాత్ప్రత్యుత్థానం న యో మదాత్।
స ధర్మాది పరిభ్రష్టో నిరయం తు సమాప్నుయాత్॥ ॥11॥

న తాన్మే బిభ్రతః ఖేదో వినాఽగస్త్యపరాభవాత్।
కింతు త్వం గౌరవేణైషామతిరిక్తా తతస్త్వహమ్॥ ॥12॥

బ్రవీమి దేవి గఙ్గే మాం త్వం సామ్యాత్సంగతా భవ।
నైకరూపామహం శక్తః సంగన్తుం బహుధా యది॥ ॥13॥

సఙ్గమేష్యసి దేవి త్వం సంగచ్ఛేఽహం న చాన్యథా।
గఙ్గే సమేష్యసి యది బహుధా తద్విచారయే[1]॥ ॥14॥

తా॥ మహానుభావుడు సమీపించగ ఎవడు మదముతో ప్రత్యుత్థానము చేయడో అతడు ధర్మాదుల నుండి భ్రష్టుడై నరకమును పొందును గాక **(11)**. ఆ రత్నాది వస్తువులను ధరించుచున్న నాకు దుఃఖము లేదు. అగస్త్యుని వలన కలిగిన

పరాభవము తప్ప నాకు ఏవిధమైన దుఃఖము లేదు. కాని నీవు గౌరవమున వీనిని మించియున్నావు. అందువలన నేను (12) ఓ గంగాదేవి! నీకు చెప్పుచున్నాను. నాతో సామ్యమున్నందువలన సంగమించుము. ఏకరూపమున నున్న నిన్ను సంగమించుకొనుటకు నేను అసమర్థుడను. ఒకవేళ అనేక రూపముల దేవీ! నీవు సంగమించినచో నిను సంగమింపచేసుకొందును. లేనిచో అశక్తుడను. ఓ గంగా! అనేక రూపముల రాగలిగినచో అప్పుడు నేను ఆలోచింతును (13, 14).

1) ఘు.జ.చ. రయ.త.

బ్రహ్మోవాచ :-

మూ॥ తమేవంవాదినం సింధుమపామీశం తదాఽబ్రవీత్।
గఙ్గా సా గౌతమీ దేవీ కురు చైత ద్వచో మమ॥ ॥15॥

సప్తర్షీణాం చ యా భార్యా అరుంధతిపురోగమాః।
భర్తృభిః సహితాః సర్వా ఆనయ త్వం తదా త్వహమ్॥ ॥16॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఇట్లు మాటలాడుచున్న జలాధీశుడైన సముద్రునితో గౌతమియైన గంగాదేవి "నా మాటను ఆచరించుము" అనెను. సప్తర్షుల భార్యయైన అరుంధతి మొదలగువారిని అందరిని భర్తలతోడ నీవు తీసుకొని రమ్ము అప్పుడు నేను (15, 16)

మూ॥ అల్పభూతా భవిష్యామి తతః స్యాం తవ సఙ్గతా।
తథేత్యుక్త్వా సప్తర్షీణాం భార్యాభి ర్ఋషిభి ర్ధృతః[1] (భార్యాభిశ్చయి ఋషిభర్తృతాః)॥ ॥17॥

ఆనయామాస తాం(తా)దేవీ సప్తధా సా వ్యభజ్యత।
సా చేయం గౌతమీ గఙ్గా సప్తధా సాగరం గతా॥ ॥18॥

సప్తర్షీణాం తు నామ్నా తు సప్త గఙ్గాస్తతోభవన్।
తత్ర స్నానం చ దానం చ శ్రవణం పఠనం తథా॥ ॥19॥

తా॥ అల్పరూపిణి కాగలను. అప్పుడు నీతో సంగమించగలను. అని గంగ పల్కగ సముద్రుడు 'అట్లే'నని అంగీకరించి సప్తర్షుల భార్యలను ఋషులతోడ తీసుకొని వచ్చెను (17). అనంతరము ఆ గంగాదేవి ఏడుపాయలుగా అయ్యెను. ఆ ఈ గంగాదేవి గౌతమిగా ఏడు రూపములుగా (పాయలుగా) సాగరమును చేరినది (18). సప్తర్షుల పేర్లతో అప్పుడు అది సప్తగంగ ఐనది. అందు స్నానము, దానము, మరియు దాని చరిత్రను వినుట, చదువుట (19).

మూ॥ స్మరణం చాపి యద్ భక్త్యా సర్వకామప్రదం భవేత్।
నాస్మాదన్యత్పరం తీర్థం సముద్రాద్భువనత్రయే।
పాపహానౌ భుక్తి ముక్తి ప్రాప్తౌ చ మనసో ముదే॥ ॥20॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
సప్తధా గోదావరీ సముద్రాగమన వర్ణనం నామ ద్విసప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే త్ర్యధికశతతమోఽధ్యాయః॥

తా॥ మరియు స్మరణము ఏదైతే భక్తితో గావించిన సర్వకామప్రదము కాగలదు. పాపములను నశింపచేయుటలో, భుక్తిని ముక్తిని కల్గించుటలో, మనస్సునకు ఆనందమును కూర్చుటలో ఈ సముద్రతీర్థమునకంటె వేరొక తీర్థము ముల్లోకములందును లేదు **(20).**

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమునందు తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "సప్తధా గోదావరీ సముద్రాగమన వర్ణనము" మను పేరుగల నూటడెబ్బది రెండవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున నూట మూడవ అధ్యాయము.

1) క. ర్భుతామ్

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ త్రిసప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే చతురధికశతతమోఽధ్యాయః

104. భీమేశ్వర తీర్థ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ ఋషిసత్రమితి ఖ్యాతం ఋషయః సప్త నారద!
నిషేదుస్తపసే యత్ర యత్ర భీమేశ్వరః శివః॥ ॥1॥

తత్రేదం వృత్తమాఖ్యాస్యే దేవర్షిఽపితృబృంహితమ్।
శ్రుణు యత్నేన వక్ష్యామి సర్వకామప్రదం శుభమ్॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఓ నారదా! సప్తర్షులు ఎచ్చటనైతే తపస్సుకు కూర్చుండిరో, ఎచ్చటనైతే భీమేశ్వరుడను పేర శివుడు నివాసమై యుండెనో, అట్టి ఈ తీర్థము ఋషిసత్రమని వాసికెక్కినది **(1).** అచ్చటి శుభకరమైన, సర్వకామప్రదమైన దేవర్షుల ద్వారా, పితరుల ద్వారా జరిగిన వృత్తాంతమును చెప్పెదను శ్రద్ధగా ఆలకించుము**(2).**

మూ॥ సప్తధా వ్యభజన్‌గఙ్గామృషయః సప్త నారదః।
వాసిష్ఠీ దక్షిణే యిస్యాద్వైశ్వామిత్రీ తదుత్తరా॥ ॥3॥

వామదేవ్య పరా జ్ఞేయా గౌతమీ మధ్యతః శుభా।
భారద్వాజీ స్మృతా చాన్యా ఆత్రేయీ చేత్యథాపరా॥ ॥4॥

జామదగ్నీ తథా చాన్యా వ్యపదిష్ట తు సప్తధా।
తైః సర్వైర్ఋషిభిస్తత్ర యష్టుమిష్టై ర్మహోత్మభిః॥ ॥5॥

తా॥ ఓ నారదా! సప్తర్షులు గంగను ఏడుగా విభజించిరి. దక్షిణపు దిక్కున వాసిష్ఠీయైనది; ఉత్తరమున వైశ్వామిత్రీ

అనియైనది. దానికి ఉత్తరమున కామదేవీగా చెప్పబడినది. మధ్యలో శుభమైన గౌతమీ ఏర్పడినది. మరొకటి భరద్వాజిగా, వేరొకటి ఆత్రేయిగా పేర్కొనబడినది (3, 4). అట్లే వేరొకటి జామదగ్నిగా పిలువబడినది. ఇట్లు ఏడుపాయలై ఏడు పేర్లతో వ్యవహరించబడుచున్నది. యాగములు చేయు మహాత్ములు ఆ ఋషులందరిచే గోదావరి ఏడు రూపములతో విభజించబడినది (5).

మూ॥ నిష్పాదితం మహాసత్రమృషిభిః పారదర్శిభిః।
ఏతస్మిన్నంతరే తత్ర దేవానాం ప్రబలో రిపుః॥ ॥6॥

విశ్వరూప ఇతి ఖ్యాతో మునీనాం సత్రమభ్యగాత్।
బ్రహ్మచర్యేణ తపసా తానారాధ్య యథావిధి।
వినయేనాథ ప్రపచ్ఛ ఋషీన్సర్వాననుక్రమాత్॥ ॥7॥

తా॥ త్రికాలదర్శులైన ఋషులచేత అచ్చట ఒక మహాసత్ర యాగము ఆరంభించబడినది. అంతలో అక్కడకు దేవతలకు ప్రబల శత్రువున (6) విశ్వరూపుడని ప్రసిద్ధిగాంచినవాడు మునుల యొక్క సత్రమునకు వచ్చెను. బ్రహ్మచర్యముతో, తపస్సుతోను ఆ మహర్షులను యథావిధిగా ఆరాధించి వినయముగా ఆ ఋషులనందరను క్రమానుసారముగ ప్రశ్నించెను (7).

విశ్వరూప ఉవాచ :-
మూ॥ ధ్రువం సర్వే యథాకామం మమ స్వాస్థ్యేన హేతునా।
యథా స్యాద్బలవాన్పుత్రో దేవానామపి దుర్ధరః।
యజ్ఞైర్వా తపసా వాఽపి మునయో వక్తుమర్హథ॥ ॥8॥

తా॥ విశ్వరూపుడిట్లనెను :- దేవతలకును అజేయుడైన బలవంతుడైన పుత్రుడు నాకు ఎట్లైతే నిశ్చయంగా పుట్టునో చెప్పుడు. నేను స్వస్థతగా ఉన్నాను కాన యజ్ఞముచేతనా, తపస్సుచేతనా ఎట్లు కలుగునో మీరు మునులందరు స్వేచ్ఛగా చెప్పండి (8).

బ్రహ్మోవాచ :-
మూ॥ తత్ర ప్రాహ మహాబుద్ధిర్విశ్వామిత్రో మహామనాః।

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- వారితో మహాబుద్ధిమంతుడు మహామనస్కుడు అగు విశ్వామిత్రుడిట్లు చెప్పెను (9).

విశ్వామిత్ర ఉవాచ :-
మూ॥ కర్మణా తాత లభ్యన్తే ఫలాని వివిధాని చ।
త్రయాణాం కారణానాం చ కర్మప్రథమ కారణమ్॥ ॥10॥

తతశ్చ కారణం కర్తా తతశ్చాన్యత్ప్రకీర్తితమ్।
ఉపాదానం తథా బీజం న చ కర్మ విదుర్బుధాః॥ ॥11॥

తా॥ విశ్వామిత్రుడిట్లు చెప్పెను :- నాయనా! కర్మచే వివిధములైన ఫలములు కలుగును. మూడు కారణములలో కర్మయే ప్రథమ కారణము (10). అనంతరము కర్త. తర్వాత వేరొకటి అని చెప్పబడినది. పండితులు ఉపాదానకారణమును అట్లే బీజమునుగా కర్మను అంగీకరించరు (11).

మూ॥ కర్మణాం కారణత్వం చ కారణే పుష్కలే సతి।
భావాబావౌ ఫలే దృష్టౌ తస్మాత్కర్మాశ్రితం ఫలమ్॥ ॥12॥

కర్మాపి ద్వివిధం జ్ఞేయం క్రియమాణం తథా కృతమ్।
కర్తవ్యం క్రియమాణస్య సాధనం యద్యదుచ్యతే॥ ॥13॥

తద్భావాః కర్మసిద్ధౌ చ ఉభయత్రాపి కారణమ్।
యద్యద్భావయతే జన్తుః కర్మ కుర్వన్విచక్షణః॥ ॥14॥

తా॥ కారణములు అధికము కాగా కర్మలకు కారణత్వము చెప్పబడుచున్నది. కర్మకు రెండు ఫలములు - ఒకటి భావము, రెండవది అభావము. కావుననే కర్మఫలము కర్మాధీనము అగుచున్నది (12). కర్మయు ద్వివిధము 1) చేయబడుచున్నది. 2) చేయబడినది. కర్తవ్యము, చేయబడుచున్నదానికి సాధనమని ఏదేదైతే చెప్పబడుచున్నదో (13) ఆ భావములు కర్మ-సిద్ధులయందు ఉభయత్ర కూడా కారణమగును. విచక్షణుడైనవాడు కర్మనాచరించుచు ఏదేది భావించునో (14).

మూ॥ తద్భావనానురూపేణ ఫలనిష్పత్తిరుచ్యతే।
కరోతి కర్మ విధివద్వినా భావనయా యది॥ ॥15॥

అన్యథా స్యాత్ఫలం సర్వం తస్య భావానురూపతః।
తస్మాత్తపో వ్రతః దానం జప యజ్ఞాదికాః క్రియాః॥ ॥16॥

కర్మణస్త్వనుసారేణ ఫలం దాస్యన్తి భావతః।
తస్మాద్భావాను రూపేణ కర్మ వై దాస్యతే ఫలమ్॥ ॥17॥

తా॥ ఆయా భావనకు అనురూపముగా ఫలనిష్పత్తియగును. భావన లేకుండగ విధివిధానముగా కర్మ కావించినచో అది సర్వము అతని భావమునకు విరుద్ధమైన ఫలమునొసంగును. అందువలన తపస్సు, వ్రతము, దానము, జపము, యజ్ఞము మొదలుగాగల క్రియలు భావమును బట్టి కర్మానుసారముగ ఫలమునిచ్చును. కాన భావానురూపముగ కర్మ ఫలమునిచ్చును (15-17).

మూ॥ భావస్తు త్రివిధో జ్ఞేయః సాత్త్వికో రాజస స్తథా।
తామసస్తు తథా జ్ఞేయః ఫలం కర్మానుసారతః॥ ॥18॥

తా॥ భావము మూడు విధములు 1) సాత్త్వికము, 2) రాజసము, 3) తామసము అని తెలియనగును. ఫలము కర్మను అనుసరించి లభించును (18).

మూ॥ భావనానుగుణం చేతి విచిత్రా కర్మణాం స్థితిః
తస్మాదిచ్ఛానుసారేణ భావం కుర్యాద్విచక్షణః॥ ॥19॥

పశ్చాత్కర్మా-పి కర్తవ్యం [1]ఫలదాతాఽపి తద్విధమ్।
ఫలం దదాతి ఫలినాం [2]ఫలే యది ప్రవర్తతే॥ ॥20॥

తా॥ మరియు భావాను గుణము ఫలమనియు తెల్యనగును. కర్మల స్థితి విచిత్రమైనది. కావున కోరిక ననుసరించి

విచక్షణుడు భావమును కలిగియుండవలెను (19). అనంతరము కర్మను కూడ చేయవలెను. యజమాని ఫలమున ప్రవర్తించినట్లైన అతనికి ఫలదాతయు అదేవిధమైన ఫలము నిచ్చును (20).

మూ॥ కర్మకారో న తత్రాఽస్తి కుర్మాత్కర్మ స్వభావతః।
తదేవ చోపదానాది సత్వాదిగుణభేదతః॥ ॥21॥

భావాత్ ప్రారభతే తద్వత్భావైః ఫలమవాప్యతే।
ధర్మార్థకామమోక్షాణాః కర్మ చైవ హి కారణమ్॥ ॥22॥

తా॥ వాస్తవముగా అక్కడ కర్మకారుడు లేడు. అనగా అతనికి స్వాతంత్ర్యము లేదు. అతని స్వభావానుగుణముగనే కర్మనాచరించును. అదియే ఉపాదానాది కారణభేదముచేత, సత్వాది గుణభేదముచేతను కర్మాచరణము గావించబడును (21). భావము వలన తదనుగుణముగ కర్మ ప్రారంభించబడును. భావముల చేతనే ఫలము పొందబడును. ధర్మార్థకామ మోక్షములకును కర్మయే కారణము (22).

1) ఘ. ఫలం తత్రాపి. 2) క.ఙ. ఫలేచ్ఛైవ.

మూ॥ భావస్థితం భవేత్కర్మ ముక్తిదం బంధకారణమ్।
స్వభావానుగుణం కర్మ స్వస్యైవేహ పరత్ర చ॥ ॥23॥

ఫలాని వివిధాన్యాశు[1] కరోతి సమతానుగమ్[2]।
ఏక ఏవ పదార్థోఽసౌ భావైర్భేదః ప్రదృశ్యతే॥ ॥24॥

క్రియతే భుజ్యతే వాఽపి తస్మాద్భావో విశిష్యతే।
యథాభావం కర్మ కురు యతేప్సిత మవాప్స్యసి॥ ॥25॥

తా॥ భావస్థితమైన కర్మ ముక్తిని కలిగించవచ్చును, బంధమును కలిగించవచ్చును. స్వభావమునకు అనుగుణమైన కర్మ తనకు ఇహలోకమునను, పరలోకమునను వివిధములైన ఫలములను శీఘ్రముగ కలిగించుచున్నది. ఒకే పదార్థము భావముల యొక్క భేదముచే భిన్నమగుచు అగుపడుచున్నది.(23) అనగా ఒకే పదార్థము చేయబడుచున్నది మరియు భుజించబడుచున్నది. అందువలన భావము విశిష్టమైనదిగా తలంచబడుచున్నది. ఏ భావనచే కర్మ నాచరించినట్లైన అట్టి ఫలమునే పొందెదవు (25).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుత్వా ఋషేర్వాక్యం విశ్వామిత్రస్య ధీమతః।
తపస్తప్త్వా బహుకాలం తామసం భావమాశ్రితః॥ ॥26॥

విశ్వరూపః కర్మ భీమం చకార సురభీషణమ్।
పశ్యత్సు ఋషిముఖ్యేషు వార్యమాణోఽపి నిత్యశః॥ ॥27॥

ఆత్మకోపానుసారేణ భీమం కర్మ తథాఽకరోత్।
భీషణే కుణ్డఖాతే తు భీషణే జాతవేదసి॥ ॥28॥

భీషణం రౌద్రపురుషం ధ్యాత్వాఽఽత్మానం గుహాశయమ్।
ఏవం తపస్తమాలక్ష్య వాగువాచాశరీరిణీ।। ॥29॥

తా॥ బ్రహ్మ చెప్పెను - ధీమంతుడైన ఋషియైన విశ్వామిత్రుని వాక్కులు విని విశ్వరూపుడు తామసమైన భావమును ఆశ్రయించి తపస్సు ఆచరించి సురభీషణమైన భయంకరమైన పని (కర్మను) గావించెను. ఋషిముఖ్యులు చూచుచుండగ మాటిమాటికి వారింపబడినప్పటికి విశ్వరూపుడు తపస్సు చేసెను (26, 27). అట్లే తన కోపమును అనుసరించి భీమకర్మగావించెను. భీషణమైన కుండపుగోతిలో, భీషణమైన అగ్నిహోత్రమున (28) హవనము చేయుచుండెను. మరియు హృదయస్థితమైన ఆత్మను దారుణమైన పురుషుని రూపమున ధ్యానించుచుండెను. ఇట్లు తపస్సు చేయుచున్న ఆ విశ్వరూపుని చూచి ఆకాశవాణి ఈ విధముగ పలికెను (29).

మూ॥ జటాజూటం వినాఽఽత్మానం[1] నచ వృత్రో వ్యజీయత।
వృథాఽఽత్మానం[1] విశ్వరూపో జుహుయాజ్జాతవేదసి॥ (?) ॥30॥

1) క.ఘ.చ. న్యాహుః క. 2) క. మమతాతురమ్.

3) ఙ.....నం తవపుత్రో-భ్యజాయత, తథాఽఽత్మా...

తా॥ శివుడు లేకుండ వృత్రుడు ఆత్మను జయించకుండెను. విశ్వరూపుడు వ్యర్థముగ ఆత్మను అగ్నికొసంగును (30).

మూ॥ స ఏవేన్ద్రః స వరుణః స చ స్యాత్సర్వమేవచ।
[1]త్యక్త్వాఽఽత్మానం[2] జటామాత్రం[3] హుతవాన్వృజినోద్భవః॥ ॥31॥

వృత్ర ఇత్యుచ్యతే వేదే[4]స చాపి[5]వృజినోఽభవత్।
భీమస్య మహిమానం కో జానాతి జగదీశితుః॥ ॥32॥

తా॥ అతడే ఇంద్రుడు, అతడే వరుణుడు, అతడే సర్వము అగునుగాక. వృజినుని పుత్రుడు ఆత్మను వదిలి జటను మాత్రమే ఆహుతి గావించెను (31). వేదము ఎవడైతే వృత్రుడని చెప్పబడెనో అతడు వృజినుడికంటే వారేగాదు. అతడే వృజినుడు కూడా అయెను. జగదీశ్వరుడైన భీముని మహిమను ఎవరు ఎరుంగుదురు (32).

మూ॥ సృజత్యశేషమపి యో నా చ సజ్జేన లిప్యతే।
విరరామేతి సంకీర్త్య సా వాణ్యేనం మునీశ్వరాః॥ ॥33॥

భీమేశ్వరం నమస్కృత్య జగ్ముః స్వం స్వమథాఽఽశ్రమమ్।
విశ్వరూపో మహాభీమో భీమకర్తా తథాకృతిః॥ ॥34॥

భీమభావో భీమతనుం ధ్యాత్వాఽఽత్మానం జుహోవ హ।
తస్మాత్ భీమేశ్వరో దేవః పురాణే పరిపఠ్యతే।
తత్ర స్నానంచ దానంచ ముక్తిదం నాత్రసంశయః॥ ॥35॥

తా॥ అతడు అశేష ప్రపంచమును సృష్టించియు విషయములతో సంబద్ధుడుగాడు. ఆ వాణి ఇట్లు చెప్పి విరమించినది (33). మునీశ్వరులు భీమేశ్వరుని నమస్కరించి అనంతరము తమతమ ఆశ్రమములకు వెళ్లిరి. భీమరూపుడు, మహాభీముడు, భీమకర్త, భీమభావుడును ఐన విశ్వరూపుడు భీమతనువును ధ్యానించి ఆత్మను హవనమొనర్చుకొనెను.

అందువలన పురాణములందు భీమేశ్వరుడనెడు దేవుడు పఠించబడుచున్నాడు. అట్టి తీర్థమున స్నానము దానము ముక్తినొసంగునది. ఇందు సంశయము లేదు (34, 35).

మూ॥ ఇతి పఠతి శృణోతి యశ్చ భక్త్యా విబుధపతిం శివమత్ర భీమరూపతీ।
జగతి విదిత మశేపాపహారిస్మృతిపదశరణేన[6] ముక్తిదశ్చ(?)॥ ॥36॥

గోదావరీ తావదశేషపాపసమూహహన్త్రీ పరమార్థదాత్రీ।
సదైవ సర్వత్ర విశేషతస్తు, యత్రాంబురాశిం సమనుప్రవిష్టా॥ ॥37॥

తా॥ ఈ విధమైన భీమరూపముగల విబుధపతియైన శివుని ఎవరైతే భక్తితో పఠింతురో, విందురో వారికి సకల పాపములు నశించును. స్మరించినంతనే రక్షకుడు వారికి ఆ భగవంతుడు ముక్తినిచ్చును (36). గోదావరి సదా సర్వత్ర అశేష పాపసమూహమును తొలగించుచున్నది. పరమార్థము ఒసంగుచున్నది. విశేషించి ఎచ్చట సముద్రమున ప్రవేశించుచున్నదో అక్కడ ఆ గోదావరి మిక్కిలి ఫలదాయకమగుచున్నది (37).

1) ఘు.చ. ....క్ష్వాత్మనోజ. 2) టామౌలి హవనాద్ వృజినో-భవత్.

3) ఘు.... త్రం హవనాద్ వ్రజితో భవాన్ వృ.చ. త్రం హవనాద్

4) క. వేదైః. జ దేవః 5) ఘు.పి వ్రజితో-భ 6) క. ....రణముక్తిదశ్చ పుంసాం, గో....

మూ॥ స్నాత్వా తు తస్మిన్సుకృతీ శరీరీ, గోదావరీవారధిసంజ్ఞమే యః।
ఉద్ధృత్య తీవ్రాన్నిరయాదశేషా త్స పూర్వజాన్యాతి[1] పురం పురారేః॥ ॥38॥

తా॥ ఎవడైతే, ఏ పుణ్యాత్ముడైతే, ఆ గోదావరీ-సముద్రముల సంగమస్థానమున స్నానము చేసి అతడు అశేష పూర్వజులను, తీవ్రమైన నరకము నుండి ఉద్ధరించి అతడు కైలాసమును పొందును ॥38॥

మూ॥ వేదాన్తవేద్యం యదుపాసితవ్యం, తద్బ్రహ్మ సాక్షాత్ఖలు భీమనాథః।
దృష్టే హి తస్మిన్న పునర్విశన్తి, శరీరిణః సంసృతిముగ్రదుఃఖామ్॥ ॥39॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
ఋషిసత్ర_భీమేశ్వరతీర్థ వర్ణనం నామ త్రిసప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే చతురధికశతతమోఽధ్యాయః॥

తా॥ వేదాన్తులచేత మాత్రమే ఎరుంగదగినవాడు, ఉపాసన చేయదగినవాడు, సాక్షాత్తు పరంబ్రహ్మమైన భీమనాథుని దర్శించగా మానవులు ఉగ్రమైన దుఃఖముగల ఈ సంసారమున మళ్లీ ప్రవేశించరు (39).

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమున దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "ఋషిసత్ర-భీమేశ్వర తీర్థవర్ణన" మను నూటడెబ్బది మూడవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నూట నాల్గవ అధ్యాయము.

[1]ఘు. ....తిపదం మురా...

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ చతుఃసప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే పఞ్చాధికశతతమోఽధ్యాయః

105. గఙ్గాసాగరసఙ్గమ వర్ణనమ్

బ్రహ్మోవాచ :-

మూ॥ సా సఙ్గతా పూర్వమపాంపతింతం, గఙ్గా సురాణామపి వన్దనీయా।
దేవేశ్చ సర్వైరనుగమ్యమానా, సంస్తూయమానా మునిభిర్మరుద్భిఃు॥ ॥1॥

వసిష్ఠజాబాలిసయాజ్ఞవల్క్యక్రత్వాఙ్గిరోదక్షమరీచివైష్ణవా[1]ఃు।
శతాతపఃు శౌనకదేవరాతభృగ్వగ్నివేశ్యాత్రి మరీచి ముఖ్యాఃు॥ ॥2॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- దేవతలకును వంద్యురాలు, సర్వదేవతలకును అనుసరించదగినది, మునులచేత, మరుద్గణములచేతను స్తుతించబడునదియునగు ఆ గోదావరి ఆ పూర్వ సముద్రమును సంగమించుచున్నది (1).

[1]క.ఘు.చ. చిబిష్ణవఃు శా.....

వసిష్ఠుడు, జాబాలి, యాజ్ఞవల్క్యుడు, క్రతువు, అఙ్గిరసుడు, దక్షుడు, మరీచుడు, వైష్ణవుడు, శాతాతపుడు, శౌనకుడు, దేవారతుడు, భృగువు, అగ్నివేశ్యుడు, అత్రి, మరీచి మొదలుగాగలవారు (2).

మూ॥ సుధూతపాపా మనుగౌతమాదయఃు సకౌషికాస్తుమ్బురుపర్వతాద్యాఃు।
అగస్త్యమార్కణ్డసపిప్పలాద్యాఃు, సగాలవా యోగపరాయణాశ్చ॥ ॥3॥

సవామదేవాఽఙ్గిరసోఽథ భార్గవాఃు, స్మృతిప్రవీణాఃు శ్రుతిభిర్మనోజ్ఞాఃు।
సర్వే పురాణార్థవిదో బహూజ్ఞాస్తే గౌతమీం దేవనదీం తు గత్వా॥ ॥4॥

స్తోష్యన్తి మన్త్రైఃు శ్రుతిభిఃు ప్రభూతైర్హృద్యైశ్చ తుష్టైర్ముదితై మనోభిఃు।
తాం సఙ్గతాం వీక్ష్యశివోహరిశ్చ, ఆత్మానమాదర్శయతాంమునిభ్యఃు॥ ॥5॥

తా॥ మరియు ధౌతపాపులైన మనువు, గౌతముడు మొదలైనవారు, కౌషికుడు, తుమ్బురుడు, పర్వతుడు, అగస్త్యుడు, మార్కణ్డుడు, పిప్పలాదుడు మొదలైనవారు, యోగపరాయణులైన గాలవాదులు (3). వామదేవుడు, అఙ్గిరసుడు, భార్గవుడు, మొదలైన శ్రుతి-స్మృతి పురాణ ప్రవీణులు బహుజ్ఞానసంపన్నులు వారందరు దేవనదియైన గౌతమికి వెళ్ళి (4). మన్త్రములచేత, ప్రభూతములైన, హృద్యములైన, మనోజ్ఞములైన ముదితములైన తుష్టములైన శ్రుతులచేత సముద్ర సంగతమైన ఆ గౌతమిని చూచి స్తుతింతురు. శివుడు, హరియు మునులకు తమ దర్శనమిచ్చిరి (5).

మూ॥ తథాఽమరాఽస్తౌ పితృభిశ్చ దృష్టౌ, స్తువన్తి దేవౌ సకలార్తిహారిణౌ॥ ॥6॥

తా॥ అట్లే ఆ హరిహరులు అమరులచేత పితృదేవతలచేతను చూడబడిరి. మరియు సకలార్తిహారులైన వారిరువురు వారిచే స్తుతించబడినారు (6).

మూ॥ ఆదిత్యా వసవో రుద్రా మరుతో లోకపాలకాః।
కృతాఞ్జలిపుటాః సర్వే స్తువన్తి హరిశంకరౌ॥ ॥7॥

సంగమేషు ప్రసిద్ధేషు నిత్యం సప్తసు నారద!
సముద్రస్య చ గఙ్గాయా నిత్యం దేవౌ ప్రతిష్ఠతౌ॥ ॥8॥

తా॥ ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, సప్తమరుత్తులు, లోకపాలురు, అందరు చేతులు జోడించి హరిహరుల స్తుతింతురు (7). ప్రసిద్ధములైన గంగా-సముద్రముల సప్త సంగమస్థానములందును ఓ నారదా! హరి-హరులు నిత్యము ప్రతిష్ఠితులై యుందురు (8).

మూ॥ గౌతమేశ్వర ఆఖ్యాతో యత్రదేవో మహేశ్వరః।
నిత్యం సన్నిహిత స్తత్ర మాదవో రమయా సహ॥ ॥9॥

తా॥ ఎచ్చటనైతే గౌతమేశ్వరుడని పిలువబడెడు మహేశ్వరుడు దేవుడు నిత్యము సన్నిహితుడై యుండునో అచ్చట మాధవుడు రమతోడను ప్రతిష్ఠితుడై ఉండును (9).

మూ॥ బ్రహ్మేశ్వర ఇతి ఖ్యాతో మయైవ స్థాపితః శివః।
లోకానాముపకారార్థం ఆత్మనః కారణాన్తరే॥ ॥10॥

చక్రపాణిరితి ఖ్యాతః స్తుతో దేవైర్మయాసహ।
తత్ర సన్నిహితో విష్ణుర్దేవైః సహ మరుద్గణైః॥ ॥11॥

తా॥ అచ్చట బ్రహ్మేశ్వరుడని పేరుగన్న శివుడు నా(బ్రహ్మ)చేతనే స్థాపించబడినాడు. మరియు నాయొక్క కారణాంతరమున చక్రపాణియని విఖ్యాతుడై లోకోపకారార్థము నాచే (బ్రహ్మచే) స్థాపించబడి, దేవతలతో గూడి నాచే స్తుతించబడెను. అచ్చట మరుద్గణములతోడ దేవతలతో విష్ణువు నిత్యము సన్నిహితమై యుండును (10, 11)

మూ॥ ఇన్ద్రతీర్థమితి ఖ్యాతం తదేవ హయమూర్ధకమ్।
హయమూర్ధా తత్ర విష్ణుస్తన్మూర్ధని సురా అపి।
సోమతీర్థమితి ఖ్యాతం యత్ర సోమేశ్వరః శివః॥ ॥12॥

తా॥ ఇంకను అచ్చట సోమేశ్వరుడైన శివుడు గల ప్రదేశము సోమతీర్థమని ప్రసిద్ధమైనది. ఇంకను ఇంద్రతీర్థమని, హయమూర్ధక తీర్థమనియు పిలువబడు తీర్థమచ్చట ప్రసిద్ధమైయున్నది. అచ్చట హయశిరస్సుతో విష్ణుమూర్తికలడు. దానికి పైన దేవతలు కూడ నివసించుచున్నారు (12).

మూ॥ ఇన్ద్రస్య సోమశ్రవసో దేవైశ్చ ఋషిభి స్తథా।
ప్రార్థితః సోమ ఏవాఽఽదావిన్ద్రాయేన్దో పరిస్రవ॥ ॥13॥

సప్త దిశో నానాసూర్యాః సప్త హోతార ఋత్విజః।
దేవా ఆదిత్యా యే సప్త తేభిః సోమాధిరక్షన ఇన్ద్రాయేన్దో పరిస్రవ॥ ॥14॥

తా॥ 'సోమశ్రవ'మను ఇంద్రుని యజ్ఞమున దేవతలు, మరియు ఋషులు ఇట్లు ప్రార్థన చేసిరి - సోమా! "నీవు ఇంద్రునికై రక్షణ చేయుము. సప్త దిక్కులు, అనేక సూర్యులు, ఏడుగురు హోతలు, ఋత్విజులు, సురులు.

అట్లే ఆదిత్యులతో కూడిన నీవు మా రక్షణ గావించుము. మరియు ఇంద్రునికై రక్షణ చేయుము" (13, 14)

మూ॥ యత్తే రాజఞ్ఛృతం హవిస్తేన సోమాభిరక్ష నః।
అరాతీ వా మా నస్తారీన్మో చ నః కించనామదింద్రాయేన్దో పరిస్రవ॥ ॥15॥

ఋషే మన్త్రకృతా స్తోమైః కశ్యపోద్వర్ధయన్గిరః।
సోమం నమస్య రాజానం యో జజ్ఞే వీరుధాం పతిరిన్ద్రాయేన్దో పరిస్రవ॥ ॥16॥

కారు రహం తతో భిషగుపలప్రక్షిణీ ననా।
నానాధియోవసూయవోఽను గా ఇవ తస్థిమేన్ద్రాయేన్దో పరిస్రవ॥ ॥17॥

తా॥ ఓ రాజా! సోమా! మీవద్ద పక్వమైన హవిస్సు ఏదైతో కలదో దానితో మా రక్షణ చేయుము. శత్రువు మమ్ము మించకుండుగాక. ఏ మాత్రము గర్వించరాదు. మరియు మీరు ఇంద్రునికై పరిరక్షణ గావించుడు (15). ఓ ఋషీ! కశ్యపా! మన్త్రకారుల యొక్క సమూహము నుండి వాక్కులను పెంపొందించుము. వృక్షములకధిపతియైన సోమరాజునకు నమస్కారము. చంద్రా! ఇంద్రునికై నీవు రక్షణ గావించుము (16). మేము ఋషులు పిత, యజ్ఞబ్రహ్మ మరియు ఇసుకతిన్నెలమై యవ ధాన్యమును ప్రోగుచేసెడు మాత. ఎట్లైతే ఆవులు గోష్ఠమున సంచరించుచుండునో అట్లే అనేకములైన పనులు చేసెడు మరియు ధనమును ఇచ్చగించెడు మేము సంచరించుచున్నాము" (17).

మూ॥ ఏవముక్త్వా చ ఋషిభిః సోమం ప్రాప్య చ వజ్రిణే।
తేభ్యో దత్వా తతో యజ్ఞః పూర్ణో జాతః శతక్రతోః॥ ॥18॥

తత్సోమతీర్థమాఖ్యాతమాగ్నేయం పురతస్తు తత్[1]।
అగ్నిరిష్ట్వా మహాయజ్ఞైర్మామారాధ్య మనీషితమ్॥ ॥19॥

సంప్రాప్తవాన్మత్ప్రసాదాదహం తత్రైవ నిత్యశః।
స్థితో లోకోపకారార్థం తత్ర విష్ణుః శివస్తథా॥ ॥20॥

తా॥ ఋషులు ఇట్లు చెప్పి ఇంద్రునికై సోముని పొంది మరల ఇంద్రుడు యజ్ఞమును పూర్తిచేసెను (18). అదియే సోమతీర్థమని చెప్పబడెను. దానికి ముందున్నది ఆగ్నేయ తీర్థము. అగ్ని మహాయజ్ఞములచే నన్ను పూజించి కోర్కెలను పొందెను. అతని కోరిక ననుసరించి నేను లోకోపకారమునకై అచ్చటనే ఉంటిని. అట్లే విష్ణువు, శివుడు కూడ అచ్చట నుండిరి (19, 20).

మూ॥ తస్మాదాగేయమాఖ్యాతం ఆదిత్యం తదనన్తరమ్।
యత్రాఽఽదిత్యో వేదమయో నిత్యమేతి ఉపాసితుమ్॥ ॥21॥

రూపాన్తరేణ మధ్యాహ్నే ద్రష్టుం మాం శంకరం హరిమ్।
నమస్కార్యస్తత్రా సదా మధ్యాహ్నే సకలో జనః॥ ॥22॥

రూపేణ కేన సవితా సమాయాతీత్యనిశ్చయాత్।
తస్మాదాదిత్యమాఖ్యాతం బార్హస్పత్యమనంతరమ్॥ ॥23॥

తా॥ అందువలన అది ఆగ్నేయ తీర్థమని చెప్పబడినది. దాని అనంతరము ఆదిత్యతీర్థము. ఎచ్చటనైతే వేదమయుడైన ఆదిత్యుడు ప్రతినిత్యము రూపాంతరముతో నన్ను శంకరుని, హరిని దర్శించుటకు అచ్చటికి వచ్చును. అచ్చటికి ఏ రూపమున ఆదిత్యుడు వచ్చునో నిశ్చయము లేనందున అచ్చట మధ్యాహ్నమున సకలజనులు నమస్కరింపదగినవారు. అందువలన ఆ తీర్థము ఆదిత్యతీర్థమని చెప్పబడినది. దాని తర్వాత బార్హస్పత్య తీర్థము కలదు **(21-23)**

మూ॥ [2]బృహస్పతిః సురైః పూజాం తస్మాతీర్థాదవాప హ।
ఈజే చ యజ్ఞాన్విధాన్ బార్హస్పత్యం తతో విదుః॥ ॥24॥

తా॥ ఆ తీర్థమున బృహస్పతి సురులచే పూజలందుకొన్నవాడై అచ్చట వివిధ యజ్ఞముల నాచరించెను. అందువలన ఆ తీర్థము బార్హస్పత్యమని చెప్పెదరు **(24).**

మూ॥ తత్తీర్థ స్మరణాదేవ గ్రహశాన్తిర్భవిష్యతి।
తస్మాదప్యపరం తీర్థం ఇన్ద్రగోపే నగోత్తమే॥ ॥25॥

ప్రతిష్ఠితం మహాలిఙ్గం కస్మింశ్చిత్కారణాన్తరే।
హిమాలయేన తత్తీర్థం అద్రితీర్థం తదుచ్యతే॥ ॥26॥

1) క. యత్ 2) ఘ. తి. సూర్యపూ.

తా॥ ఆ తీర్థస్మరణముచేతనే గ్రహశాన్తి కాగలదు. అటువైన మరొక తీర్థము కలదు. ఇంద్రగోపమనెడు పర్వతమున ఒక మహాలింగము ప్రతిష్ఠితమైయున్నది. దానికొక కారణము కలదు. ఆ తీర్థము హిమాలయముతో సంబద్ధమై యున్నందున అద్రితీర్థమని చెప్పబడినది **(25, 26).**

మూ॥ తత్ర స్నానం చ దానం చ సర్వకామప్రదం శుభమ్।
ఏషా సా గౌతమీ గఙ్గా బ్రహ్మాద్రేశ్చ వినిఃసృతా॥ ॥27॥

యావత్సాగరగా దేవీ తత్ర తీర్థాని కానిచిత్।
సంక్షేపేణ మయోక్తాని రహస్యాని శుభాని చ॥ ॥28॥

తా॥ అందు స్నానము దానము కూడ శుభకరమైనది, సర్వకామప్రదమైనది. బ్రహ్మ పర్వతమునుండి ప్రవహించిన ఈ ఆ గంగాదేవి సాగరమును చేరువరకు అందున్న ఏయే తీర్థములైతే కలవో, వానినన్నింటిని సంక్షేపముగ చెప్పితిని. అవియన్నియు, రహస్యములు, శుభకరములును ఐయున్నవి **(27, 28)**

మూ॥ వేదే పురాణే ఋషిభిః ప్రసిద్ధా, యా గౌతమీ లోకనమస్కృతా చ।
వక్తుం కథం తామతిసుప్రభావమశేషతో నారద కస్య శక్తిః॥ ॥29॥

భక్త్యా ప్రవృత్తస్య యథాకథంచిన్నైవాపరాధోఽస్తి న సంశయోఽత్ర।
తస్మాచ్చ దిఙ్మాత్రమతి ప్రయాసాత్సంసూచితం లోకహితాయ తస్యాః॥ ॥30॥

తా॥ వేదమున పురాణములందు ఋషులచే కీర్తించబడి ప్రసిద్ధమైనది, లోకముచే నమస్కరించబడినదియునగు మిక్కిలి ప్రసిద్ధమైనది, ప్రభావసంపన్న మైనదియునగు ఆ గౌతముని గూర్చి సంపూర్ణముగా చెప్పుటకు ఓ నారదా!

ఎవరికి శక్తి కలదు (29). భక్తితో చెప్పుటకు పూనుకొన్నవారికి ఏవిధముగా అపరాధములేదు. ఇందుసంశయము లేదు. కావున లోకహితమునకై ఆప్రయాసతో అతికష్టముగా దిఙ్మాత్రముగ ఇచ్చట సూచించబడినది (30).

మూ॥ కస్తస్యాః ప్రతితీర్థం తు ప్రభావం వక్తుమీశ్వరః।
అపి లక్ష్మీపతిర్విష్ణురలం సోమేశ్వరః శివః॥ ॥31॥

క్వచిత్కస్మింశ్చ తీర్థాని కాలయోగే భవన్తి హి।
గుణవన్తి మహాప్రాజ్ఞ గౌతమీ తు సదా నృణామ్॥ ॥32॥

సర్వత్ర సర్వదా పుణ్యా కో న్వస్యా గుణకీర్తనమ్।
వక్తుం శక్తస్తతస్తస్మై నమ [1]ఇత్యేవ యుజ్యతే॥ ॥33॥

తా॥ ఆ గౌతమీ నదికి సంబంధించిన ప్రతి తీర్థ ప్రభావమును చెప్పుటకు ఎవరు సమర్థులు. లక్ష్మీపతియైన విష్ణువుగాని, సోమేశ్వరుడైన శివుడుగాని సమర్థుడు గాదు (31). ఈ నదిలో ఎక్కడో ఎప్పుడో కాలయోగమున ఇంకను తీర్థములు కలుగవచ్చును. అవియు గుణవన్తములే. ఓ మహాప్రాజ్ఞా! గౌతమీ నదియే సదా సర్వకాలములందు మానవులకు పుణ్యప్రదమైనది. దీని గుణకీర్తనమును ఎవరు చేయగలరు. ఎవరైనా చేయగలిగిన వారికి నమస్కారము. అనుటయే తగును (32, 33).

1) క.జ. వముచ్యతే

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే
గఙ్గాసాగర సఙ్గమ వర్ణనం నామ చతుఃసప్తత్యధిక శతతమోఽధ్యాయః।
గౌతమీ మాహాత్మ్యే పఞ్చాధికశతతమోఽధ్యాయః॥

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు దా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున "గంగాసాగర సంగమము" అను పేరుగల నూటడెబ్బది నాల్గవ అధ్యాయము. గౌతమీ మాహాత్మ్యమున నూట ఐదవ అధ్యాయము.

శ్రీ బ్రహ్మమహాపురాణమ్
అథ పఞ్చసప్తత్యధిక శతతమోఽధ్యాయః

శ్రీ గౌతమీ మాహాత్మ్యే షడధికశతతమోఽధ్యాయః

106. తీర్థాదీనాం చాతుర్విధ్యాది నిరూపణమ్

నారద ఉవాచ :-

మూ॥ త్రిదైవత్యాం సురేశాన గఙ్గాం బ్రూషే సరేశ్వర।
బ్రాహ్మణేనాఽఽహృతాం పుణ్యాం జగతః పావనీం శుభామ్॥ ॥1॥

ఆదిమధ్యావసానే చ ఉభయోస్తీరయోరపి।
యా వ్యాప్తా విష్ణునేశేన త్వయా చ సురసత్తమ।
పునః సంక్షేపతో బ్రూహి న మే తృప్తిః ప్రజాయతే। ॥2॥

తా॥ బ్రాహ్మణుడైన గౌతమునిచే తేబడినదియు, ఆదిమధ్యావసానములందు ఉభయతీరములందును నీచే (బ్రహ్మచే) విష్ణువుచే, శివునిచే వ్యాప్తమైనట్టి పుణ్యకరమైన, శుభకరమైన, జగత్తులను పావనము చేసెడు ఈ గంగను (గౌతమిని) గూర్చి, ఓ సురశ్రేష్ఠా! మరల సంక్షేపముగా చెప్పుము. దీనిని గూర్చి ఎంతగా వినినను నాకు తృప్తి కలుగలేదు" అని నారదుడు బ్రహ్మను ప్రశ్నించెను (1, 2).

బ్రహ్మోవాచ :-

మూ॥ కమణ్డలుస్థితాపూర్వం తతో విష్ణుపదానుగా।
మహేశ్వరజటాజూటే స్థితా సైవ నమస్కృతా। ॥3॥

బ్రహ్మతేజః ప్రభావేణ శివమారాధ్య యత్నతః।
తతః ప్రాప్తాగిరిం పుణ్యం తతః పూర్వార్ణవం ప్రతి। ॥4॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పనారంభించెను :- పూర్వము కమణ్డలువులో నుండెడి గంగా, అనంతరము విష్ణుమూర్తి పదమును అనుసరించి పుట్టినది. తదనంతరం మహేశ్వరుని జటాజూటమును పొంది ఉన్నదై నమస్కరించబడినదై గౌతముని బ్రహ్మతేజః ప్రభావముచే ప్రయత్నముతో శివుని ఆరాధించి అటుపై పుణ్యమైన బ్రహ్మగిరి పొందినది. అక్కడి నుండి పూర్వసముద్రమును చేరినది (3, 4)

మూ॥ ఆగత్య సంగతా దేవీ సర్వతీర్థమయీ నృణామ్।
ఈప్సితానాం తథా దాత్రీ ప్రభూవోఽస్యాః విశిష్యతే। ॥5॥

ఏతస్యా నాధికం మన్యే కించిత్తీర్థం జగత్త్రయే।
అస్యాశ్చైవ ప్రభావేణ భావ్యం యచ్చ మనఃస్థితమ్। ॥6॥

అద్యాప్యస్యా హి మాహాత్మ్యః వక్తుం కైశ్చిన్న శక్యతే।
భక్తితో [1]వక్ష్యతే నిత్యం యా బ్రహ్మ పరమార్థతః[2]। ॥7॥

తా॥ ఇట్లు వచ్చి సముద్రముతో సంగమించిన గంగాదేవి సర్వతీర్థ స్వరూపమై అట్లే మానవుల కోర్కెలను తీర్చునదై యున్నది. ఈ నదీ ప్రభావము విశిష్టమై యొప్పుచున్నది (5). ముల్లోకములందును దీనికంటె ప్రభావవంతమైన తీర్థమేదో ఒకటి ఉండునని నేను తలంచను. దీని ప్రభావముచేతనే మనస్సులో నుండు కార్యము సిద్ధించును (6). నేటికిని దీని మాహాత్మ్యము ఎవరికినీ చెప్పుటకు సాధ్యముకాదు. వాస్తవముగా గంగానది పరంబ్రహ్మమే. నేను కేవలము భక్తితో చెప్పజాలుచున్నాను (7).

మూ॥ తస్యాః పరతరం తీర్థం నస్యాదితి మతిర్మమ।
అన్యతీర్థేన సాధర్మ్యం న యుజ్యేత కథంచన[3]। ॥8॥

శ్రుత్వా మద్వాయక్య పీయూషైర్గఙ్గాయా గుణకీర్తనమ్।
సర్వేషాం నమతిః కస్మా తత్రైవో పరతిం గతా।
ఇతి భాతి విచిత్రంమే మునే ఖలు జగత్త్రయే। ॥9॥

తా॥ ఆ గంగానదీ తీర్థమునంటె ఉత్తమమైన తీర్థము లేదని నా అభిప్రాయము. దీని ఏవిధముగా చూచినను ఇతర తీర్థములతో సాధర్మ్యము (పోలిక) తగదు (8). ఓ నారదమునీ! నాయొక్క వాగ్ధారామృతలములచే గంగానది యొక్క గుణకీర్తనమును వినినచో సర్వజనుల మనస్సు అచ్చటయే ఏల లగ్నమై ఆనందించకున్నదో అని ముల్లోకములలోను నాకిది విచిత్రముగా తోచుచున్నది (9).

నారద ఉవాచ :-

మూ॥ ధర్మార్థకామమోక్షాణాం త్వం వేత్తా చోపదేశకః।
ఛన్దాంసి సరహస్యాని పురాణస్మృతయోఽపి చ॥ ॥10॥

ధర్మశాస్త్రాణి యచ్చాన్యత్తవ వాక్యే ప్రతిష్ఠితమ్।
తీర్థానామథ దానానాం యజ్ఞానాం తపసాం తథా॥ ॥11॥

దేవతా మన్త్రసేవానా మధికం కిం వద ప్రభో।
యద్ బ్రూషే భగవన్ భక్త్యా తథా భావ్యం న చాన్యథా॥ ॥12॥

తా॥ నారదుడిట్లనెను :- నీవు ధర్మార్థకామమోక్షములను ఎరింగినవాడవు. ధర్మార్థకామమోక్షములను ఉపదేశించువాడవు. రహస్యములతో గూడిన ఛందస్సులను (వేదములను), పురాణములను, స్మృతులను మరియు ధర్మశాస్త్రములను ఇంకా ఇతరములను నీ మాటల్లోనే ప్రతిష్ఠితమై యున్నవి. తీర్థములు, దానములు, యజ్ఞములు, తపస్సులు మరియు దేవతలు, మంత్రములు, ఉపాసనలు వీనన్నింటిలో గొప్పది ఏదో? ప్రభూ! చెప్పుమా. ఓ భగవన్! "భక్తితో నీవేది చెప్పుదువో అది కావలసిదై దానికి విరుద్ధము గాకా తగదు అని చెప్పితిని (10-12).

1) ఘు.జ. చ. వంద్యతే 2) ఘు.జ.చ. మార్ధిబిఃత. 3) క.కదాచన

మూ॥ ఏతం మే సంశయం బ్రహ్మన్వాక్యాత్త్వం ఛేత్తుమర్హసి।
ఇష్టం మనోగతం శ్రుత్వా తస్మాద్విస్మయమాగతః॥ ॥13॥

తా॥ భక్తితో ఇది సాధ్యమా! ఓ బ్రహ్మా! నీ వాక్యము వలన కలిగిన ఈ సంశయమును నీవే తీర్చదగుదువు. నీ మనసులో నున్న నీ ఇష్టమును విని దానివలన ఆశ్చర్యమునొందితిని (13).

బ్రహ్మోవాచ :-

మూ॥ శృణు నారద! వక్ష్యామి రహస్యం ధర్మముత్తమమ్।
చతుర్విధాని తీర్థాని తావన్యేన యుగాని చ॥ ॥14॥

గుణాస్త్రయశ్చ పురుషాస్త్రయోదేవా స్సనాతనాః।
వేదాశ్చ స్మృతిభిరుక్తాశ్చత్వారస్తే ప్రకీర్తితాః॥ ॥15॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- ఓ నారదా! వినుము. ఉత్తమమైన, రహస్యమైన ధర్మమును చెప్పెదను. తీర్థములు నాలుగు విధములు. యుగములును నాలుగు, గుణములు మూడు, సనాతన దేవపురుషులును మువ్వురు. స్మృతులతో గూడ వేదములు నాలుగని కీర్తించబడినవి (14, 15).

మూ॥ పురుషార్థాశ్చ చత్వారో వాణీ చాపి చతుర్విధా।
గుణా హ్యపి తు చత్వారః సమత్వేనేతి నారద॥ ॥16॥

సర్వత్ర ధర్మః సామాన్యో యతో ధర్మః సనాతనః।
సాధ్యసాధనభావేన స ఏవ బహుధా మతః॥ ॥17॥

తా॥ ధర్మ-అర్థ-కామ-మోక్షములనెడు పురుషార్థములు నాలుగు. వాణి నాలుగు రకములు. ఓ నారదా! సమత్వముతో కూడి సత్త్వరజస్తమస్సులనెడు గుణములును నాలుగైనవి (16). ధర్మము సర్వత్ర సామాన్యము. ఎందుకనగా? ధర్మము సనాతనమైనదిగదా! ఆ ధర్మమే సాధ్య-సాధన భావముచే అనేక విధములగును (17).

మూ॥ తస్యాశ్రయశ్చ ద్వివిధో దేశః కాలశ్చ సర్వదా।
కాలాశ్రయశ్చ యో ధర్మో హీయతే వర్ధతే సదా॥ ॥18॥

యుగానామనురూపేణ పాదః పాదోఽస్య హీయతే।
ధర్మస్యేతి[1] మహాప్రాజ్ఞ దేశాపేక్షా[2] తథోభయమ్॥ ॥19॥

తా॥ ఆ ధర్మమునకు ఆశ్రయము రెండువిధములు. ఒకటి దేశము, రెండు కాలము. కాలాశ్రయమైన ధర్మము ఒక్కొక్కప్పుడు క్షీణించును. మరల అట్లే వృద్ధిచెందును (18). యుగముల ననుసరించి ధర్మముయొక్క ఒక్కొక్క పాదము లోపించును. ఓ మహాప్రాజ్ఞా! నారదా! అట్లే దేశాశ్రయమైన ధర్మము ఉభయ విధము 1) క్షయము, 2) వృద్ధి అని.

1) క.ఙ. ర్మస్యైవ మ. 2) క.ఙ. దేశే నైవ త.....

మూ॥ కాలేన చాశ్రితో ధర్మో దేశే నిత్యం ప్రతిష్ఠితః।
యుగేషు క్షీయమాణేషు న దేశేషు[1] స హీయతే॥ ॥20॥

ఉభయత్ర విహీనే చ ధర్మస్య స్యాదభావతా।
తస్మాద్దేశాశ్రితో ధర్మశ్చతుష్పాత్సుప్రతిష్ఠితః॥ ॥21॥

తా॥ కాలాశ్రితమైన ధర్మము నిత్యము దేశమున ప్రతిష్ఠితమై యుండును. యుగములు క్షీణించగ ఆ ధర్మము క్షీణించదు (20). రెండుచోట్లను ఆ ధర్మమునకు హ్రాసము కలిగినప్పుడు ఆ ధర్మము యొక్క అభావము కలుగును. అందువలన దేశాశ్రితమైన ధర్మము నాలుగు పాదములతో కూడుకొని సుప్రతిష్ఠితమై యుండును (21).

మూ॥ స చాపి ధర్మో దేశేషు తీర్థరూపేణ తిష్ఠతి।
కృతే దేశం చ కాలం చ ధర్మోఽవష్టభ్య తిష్ఠతి॥ ॥22॥

త్రేతాయాం పాదహీనేన స తు పాదః[2] ప్రదేశతః।
ద్వాపరే చార్ధతః కాలే ధర్మో[3]దేశే సమాస్థితః॥ ॥23॥

కతౌ పాదేన చైకేన ధర్మశ్చలతి సఙ్కటమ్।
ఏవంవిధం తు యా ధర్మం వేత్తి తస్య న హీయతే।। ।।24।।

తా।। ఆ ధర్మము కూడ దేశములందు తీర్థముల రూపమున నిలిచి యుండును. కృతయుగమునందు ధర్మము దేశ-కాలములను రెంటిని వ్యాపించి యుండును (22). త్రేతాయుగమున ఆ ధర్మము ఒక్క పాదము మాత్రము హీనమై దేశములలో నుండును. ద్వాపర యుగమున రెండు పాదములు క్షయమై రెండు పాదములతో మాత్రమే యున్న ధర్మము దేశకాలములను ఆశ్రయించి యుండును (23). ఇక కలియుగమున ధర్మము కేవలము ఒక్కపాదము మాత్రమే మిగిలినదై సంకటమనదగును. ఎవడైతే ఈ విధమైన ధర్మముయొక్క సిథ్థిని తెలుసుకొనునో అతనికి ధర్మము క్షీణించదు (24).

మూ।। యుగానా మనుభావేన[4] జాతిభేదాశ్చ[5] సంస్థితాః।
గుణేభ్యో గుణకర్తృభ్యో వివిధా ధర్మసంస్థితి।। ।।25।।

తా।। యుగముల ననుసరించి గుణములు మరియు గుణకర్తల వలన జాతిభేదములు కలుగును. ధర్మస్థితియు వివిధ రకములుగా నుండును (25).

మూ।। గుణానామనుభావేన ఉద్భవాభిభవౌ తథా।
తీర్థానామపి [6]వర్ణనాం [7]వేదానం స్వర్గమోక్షయోః।। ।।26।।

తాదృగ్రూపప్రవృత్త్యా తు తదేవ చ విశిష్యతే।
కాలో-భివ్యఞ్జకః ప్రోక్తో దేశో-భివ్యఙ్గ్య ఉచ్యతే।। ।।27।।

1) క.జ. షు మహీ..... *2) క.జ. పాదప్ర....* *3) క.జ. ....ర్మో హీయేత్సమగ్రతః.*
4) క.న. యాతి భేదాంశ్చ సంస్థితిమ్ *5) ఘు.తివేదాసమాస్థితిః.గు*
6) ఘు.... నాం దర్శనా త్స్వర్గం.... *7) జ. దేవానాం.*

యదా యదా[1] అభివ్యక్తిం కాలో ధత్తే[2] తదా తదా।
తదేవ వ్యఞ్జనం[3] బ్రహ్మం స్తస్మాన్నాస్త్యత్ర[4] సంశయః[5]।। ।।28।।

తా।। గుణములనుబట్టి సృష్టి-లయములు కూడ కలుగును. అట్లే తీర్థములు, వేదములు, వర్ణములు మరియు స్వర్గమోక్షముల యొక్క ప్రవృత్తియు అదే రూపముగనుండును (26). ఆవిధమైన రూపముతో ప్రవర్థించుటచే అదియే విశేషమగును. కాలము ప్రకాశకము. దేశము ప్రకాశ్యమని చెప్పబడుచున్నది (27). ఎప్పుడెప్పుడు కాలము ప్రకాశమును ధరించునో అప్పుడప్పుడు ఆ ప్రకాశముచే ఓ బ్రహ్మా! అదియే (కాలమే) ప్రకాశించును. అందువలన ఇందు ఏ సంశయమును లేదు (28).

మూ।। యుగానురూపా మూర్తిః స్యాద్దేవానాం వైదికీ తథా।
కర్మాణామపి తీర్థానాం జాతీనామాశ్రమస్య తు।। ।।29।।

తా।। యుగముల ననుసరించియే కర్మల-తీర్థముల-జాతుల-ఆశ్రమముల యొక్క వైదిక దేవతల మూర్తులు కలుగును (29).

మూ॥ త్రిదైవత్యం సత్యయుగే తీర్థం లోకేషు పూజ్యతే।
ద్విదైవత్యం[6] యుగేఽన్మిన్‌ద్వాపరే చైకదైవికమ్॥ ॥30॥

మూ॥ కలౌ న కించిద్విజ్ఞేయమథాన్యదపి తచ్ఛృణు।
దైవం కృతయుగే తీర్థం త్రేతాయామాసురం విదుః॥ ॥31॥

ఆర్షం చ ద్వాపరే ప్రోక్తం కలౌ మానుష ముచ్యతే।
అథాన్యదపి వక్ష్యామి శృణు నారద! కారణమ్॥ ॥32॥

తా॥ సత్యయుగమున లోకములలో తీర్థము త్రిదైవత్వముగ పూజింపబడుచున్నది. త్రేతాయుగమున ద్విదేవమయముగ తీర్థము యొక్క పూజ కలుగుచున్నది. ద్వాపరమున ఏకదైవికముగ తీర్థము పూజింపబడుచున్నది (30). కలియుగమున ఏదైవ రూపముగను పూజింపబడదు. ఓ నారద! మరియు ఇంకను వినుము. కృతయుగమున దైవతీర్థము, త్రేతాయుగమున ఆసురతీర్థము, ద్వాపరమున ఆర్షతీర్థము, కలియుగమున మానుషతీర్థము పూజ్యమని చెప్పబడుచున్నది. మరియు ఇంకను దానికారణమును చెప్పెదను వినుము (31, 32).

మూ॥ గౌతమ్యాం యత్త్వయా పృష్టం తత్తే వక్ష్యామి విస్తరాత్।
యదా చేయం హరశిరః ప్రాప్తా గఙ్గా మహామునే॥ ॥33॥

తదా ప్రభృతి సా గఙ్గా శంభోః ప్రియతరాఽభవత్।
తద్దేవస్య మతం జ్ఞాత్వా గజవక్త్రమువాచ సా॥ ॥34॥

ఉమా లోకత్రయేశానా మాతా చ జగతో హితా।
శాన్తా శ్రుతిరితి ఖ్యాతా భుక్తిముక్తిప్రదాయినీ॥ ॥35॥

1) క.... వ్యక్తిః కా.జ.ఘ.చ.... వ్యక్తికా.... 2) క.జ. ధర్మం. చ. ధర్మస్తదా. 3) క.జ.చ. వ్యజ్యతే.
4) ఘ. స్మాదస్య.... 5) ఘ.చ. విస్మయః. 6) త్రేతయుగేద్వాప....

తా॥ ఓ మహామునీ! నారదా! గౌతమీ నది విషయమున నీవేదైతే అడిగితివో, ఆ విషయమును నీకు విస్తరముగ చెప్పెదను వినుము. ఈ గంగానది ఎప్పుడైతే శివుని శిరస్సును చేరినదో (33) అప్పటి నుండి ఈ గంగానది శంకరునకు మిక్కిలి ప్రియమైనదయ్యెను. ఆ దేవదేవుని ఇష్టమును ఎరింగి ముల్లోకములకధినాయకి, జగన్మాత, లోకహితంకరి, శాన్త, శ్రుతియని ఖ్యాతిగాంచినదియు భుక్తి ముక్తి ప్రదాయినియైన ఆ ఉమాదేవి గజముఖుడైన గణపతితో ఇట్లనెను (34, 35).

బ్రహ్మోవాచ :-
మూ॥ తన్మాతుర్వచనం శ్రుత్వా గజవక్త్రోఽభ్యభాషత॥ ॥36॥

తా॥ బ్రహ్మ ఇట్లు పలికెను :- ఆ గజాననుడు తల్లియొక్క ఆ మాటలు విని ఇట్లు పలికెను (36).

గజవక్త్ర ఉవాచ :-
మూ॥ కిం కృత్యం శాధి మాం మాతః! తత్కర్తాఽహమసంశయమ్॥॥37॥

తా॥ గజాననుడిట్లనెను :- అమ్మా! నేను ఏమిచేయవలెనో ఆదేశించిన నిస్సంశయముగా దానిని నేను చేసితీరుదును. అని (37).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఉమా సుతమువాచేదం మహేశ్వరజటాస్థితా।
త్వయావతార్యతాం గఙ్గా సత్యమీశప్రియా సతీ॥ ॥38॥

పునశ్చేశస్తత్ర చిత్రమధ్యాస్తే[1] సర్వదా సుత।
శివో యత్ర సురాస్తత్ర తత్ర వేదాః సనాతనాః॥ ॥39॥

తత్రైవ ఋషయః సర్వే మనుష్యాః పితరస్తథా।
తస్మాన్నివర్తయేశానం దేవదేవం మహేశ్వరమ్॥ ॥40॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఉమాదేవి పుత్రునితో ఇట్లనెను - శివుని జటాజూటమున అతనికి ప్రియమైన సతియగు గంగ నివాసమున్నది. నీవామెను అచ్చటి నుండి దింపవలసినది (38). ఓ సుతా! అందు ఒక చిత్రము కలదు. శివుడు సర్వదా ఆమెయందు అనురక్తుడై యున్నాడు. శివుడు ఎక్కడ ఉండునో దేవతలు (సురులు) సనాతనమైన వేదములు, ఋషులు, మనుష్యులు, పితరులు అందరును అచ్చట ఉందురు. అందువలన నీవు దేవదేవుడు, మహేశ్వరుడైన ఆ ఈశానుని ఆ గంగనుండి మరలించుము (39, 40).

మూ॥ తస్యా నివర్తితే దేవే గఙ్గాయాః సర్వ ఏవ హి।
నివృత్తాస్తే భవిష్యన్తి శృణు చేదంవచో మమ।
నివర్తయ తతస్తస్యాః సర్వభావేన శంకరమ్॥ ॥41॥

తా॥ ఆ దేవుడు శివుడు ఆ గంగ నుండి మనసు మరల్చుకొన్నావాడు కాగ అందరును మరలినవారగుదురు. ఈ నా మాటలు వినుము. శంకరుని ఆ గంగనుండి సర్వభావము మరల్చుము (41).

1) ఙ. చిత్తమ....

బ్రహ్మోవాచ :-

మూ॥ మాతుస్తద్వచనం శ్రుత్వా పునరాహ గణేశ్వరః॥ ॥42॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- తల్లియొక్క ఆ మాటలు విని గణేశ్వరుడు మరల నిట్లనెను (42).

గణేశ్వర ఉవాచ :-

మూ॥ నైవ శక్యః శివో దేవో మయా తస్యా నివర్తితుమ్।
అనివృత్తే శివే తస్యా దేవా అపి నివర్తితుమ్॥ ॥43॥

న శక్యా జగతాం మాతః అథాన్యచ్చాపి కారణమ్।
గఙ్గా వతారితా పూర్వం గౌతమేన మహాత్మనా॥ ॥44॥

ఋషిణా లోకపూజ్యేన త్రైలోక్యహితకారిణా।
సామోపాయేన తద్వాక్యాత్పూజ్యేన బ్రహ్మతేజసా॥ ॥45॥

ఆరాధయిత్వా దేవేశం తపోభిః స్తుతిభిర్భవమ్।
తుష్టేన శంకరేణేదం ఉక్తోఽసౌ గౌతమస్తదా॥ ॥46॥

తా॥ గణేశ్వరుడిట్లు చెప్పెను :- పూజ్యుడైన శివుడు ఆమెనుండి మరలునట్లు చేయుట నాకు సాధ్యముగాదు. శివుడు ఆ గంగనుండి వేరుకాకుండ దేవతలను మరల్చ సాధ్యముగాదు (43). ఓ జగన్మాతా! దీనికింకొక కారణమును గలదు. పూర్వము మహాత్ముడైన లోకపూజ్యుడైన ముల్లోకముల హితమును కోరెడు గౌతమ మహర్షిచే గంగ నేలకు దించబడినది. పూజ్యుడైన ఈ ఋషిచే బ్రహ్మతేజస్సుతో సామోపాయముచే, తపస్సులచే, స్తుతులచే దేవేశుడైన పరమపురుషుడైన శివుని ఆరాధించి సంతుష్టుడైన శివునిచే ఆ గౌతముడప్పుడు ఇట్లు చెప్పబడెను (45-46).

శంకర ఉవాచ :-

మూ॥ వరాన్వరయ పుణ్యాంశ్చ ప్రియాంశ్చ మనసేప్సితాన్।
యద్యదిచ్ఛసి తత్సర్వం దాతా తేఽద్య మహామతే॥ ॥47॥

తా॥ శంకరుడిట్లనెను :- ఓ మహామతీ! గౌతమా! నీకిష్టమైనట్టి పుణ్యము నీ మనస్సునకింపైనవి, ప్రియమైనవియు నగు వరములను కోరుకొమ్ము. నీవేమేమి కోరుదువో అవియన్నియు నేడు నీకిచ్చెదను (47).

బ్రహ్మోవాచ :-

మూ॥ ఏవముక్తః శివేనాసౌ గౌతమో మయి శృణ్వతి।
ఇదమేవ తదోవాచ సజటాం దేహి శంకర।
గఙ్గాం మే యాచతే పుణ్యాం కిమన్యేన వరేణ మే॥ ॥48॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- ఇట్లు శివునిచే చెప్పబడిన ఆ గౌతముడు నేను వినుచుండగ అప్పుడు ఇదే మాటను చెప్పెను - ఓ శివా నిన్ను యాచించెడు నాకు పుణ్యమైన గంగను నీ జటతోడ నాకొసంగుము. నాకితర వరముతో పనేమి? (48)

బ్రహ్మోవాచ :-

మూ॥ పునఃప్రోవాచ తం శంభుః సర్వలోకోపకారకః॥ ॥49॥

తా॥ బ్రహ్మ ఇట్లనెను :- సర్వలోకోపకారకుడైన శంకరుడు మరల ఆ గౌతమునితో నిట్లు చెప్పెను (49).

శంభురువాచ :-

మూ॥ [1]ఉక్త న చాఽఽత్మనః కించిత్తస్మాద్యాచస్వ దుష్కరమ్॥

తా॥ నీవు నీకై ఏమియు కోరకుంటివి. అందువలన కఠిన వరదానమైనను నీవు నన్ను కోరుకొన్నావు ॥50॥

బ్రహ్మోవాచ :-

మూ॥ గౌతమోఽదీనసత్త్వస్తం భవమాహ కృతాఞ్జలిః॥ ॥51॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- దైన్యరహితమైన స్వభావముగల గౌతముడు చేతులు జోడించి భవునితో ఇట్లు చెప్పెను(51).

గౌతమ ఉవాచ :-

మూ॥ ఏతదేవ చ సర్వేషాం దుష్కరం తవ దర్శనమ్।
మయా తదద్య సమ్ప్రాప్తం కృపయా తవ శంకర॥ ॥52॥

స్మరణాదేవ తే పద్భ్యాం కృతకృత్యా మనీషిణః।
భవన్తి కిం పునః సాక్షాత్త్వయి దృష్టే మహేశ్వరే।। ।।53।।

తా।। గౌతముడిట్లనెను :- ఓ శంకరా! ఈ నీ దర్శనమే సకల జనులకు దుష్కరమైనది. నీ కృపచే అట్టి నీ దర్శనము ఈనాడు నాకు సిద్ధించినది (52). బుద్ధిమంతులు నీ పాదములను స్మరించినంత మాత్రముననే కృతకృత్యులగుదురు. మహేశ్వరుడవైన నీవు సాక్షాత్తుగ అగుపడినవాడవు కాగా ఇంక ఏమి చెప్పవలెను.

బ్రహ్మోవాచ :-

మూ।। ఏవముక్తే గౌతమేన భవో హర్షసమన్వితః।
త్రయాణాముపకారార్థం లోకానాం యాచితం త్వయా। ।।54।।

నచాఽఽత్మనో మహాబుద్ధే! యాచేత్యాహ శివో ద్విజమ్।
ఏవం ప్రోక్తః పునర్విప్రో ధ్యాత్వా ప్రాహ శివం తథా। ।।55।।

తా।। బ్రహ్మచెప్పెను :- గౌతముడిట్లు పలుకగా శివుడు ఆనందముతో కూడినవాడై ఓ మహాబుద్ధీ! నీవు ముల్లోకములకు ఉపకారము కలుగుటకై యాచించితివి. అంతేకాని స్వార్థమునకు కోరలేదుగదా" అని ఇట్లు చెప్పబడిన ఆ విప్రుడైన గౌతముడు మరల అట్లే శివుని ధ్యానించి ఇట్లనెను (54, 55) -

మూ।। వనీతవదదీనాత్మా శివభక్తిసమన్వితః।
సర్వలోకోపకారాయ పునర్యాచితవానిదమ్।।
శృణ్వత్సు లోకపాలేషు జగాదేవం స గౌతమః। ।।55।।

తా।। అప్పుడు వినయవంతుడు, దైన్యరహితుడును అగు ఆ గౌతముడు శివభక్తి పరాయణుడగుచు సర్వలోకముల కుపకారము కల్గుటకై మరల ఇట్లు యాచించెను. లోకపాలురు వినుచుండగ ఆ గౌతముడు శివుని గూర్చి ఇట్లనెను (56).

1) ఙ. ....క్తం తవా--త్మ....

గౌతమ ఉవాచ :-

మూ।। యావత్సాగరగా దేవీ నిసృష్టా బ్రహ్మణో గిరేః।
సర్వత్ర సర్వదా తస్యాం స్థాతవ్యం వృషభధ్వజ। ।।57।।

ఫలేప్సూనాం ఫలం దాతా త్వమేవ జగతః ప్రభో।
తీర్థాన్యన్యానివేశ దేవేశక్వాపి క్వాపి శుభాని చ। ।।58।।

యత్ర తే సన్నిధిర్నిత్యం తదేవ శుభదం విదుః।
యత్ర గఙ్గా త్వయా దత్తా జటాముకుటసంస్థితా।
[1]సర్వత్ర తవ[2]సాన్నిధ్యాత్సర్వతీర్థాని[3] శంకర। ।।59।।

తా।। గౌతముడిట్లనెను :- ఈ గంగాదేవి బ్రహ్మగిరి నుండి బయలుదేరి సాగరమును చేరు వరకు అంతట ఎల్లప్పుడు ఓ వృషభధ్వజా! నీవా గంగానదిలో ఉండవలసినది (57). ఓ జగత్ప్రభు ఫలములను కోరేవారికి నీవే ఫలదాతవు. ఇతర తీర్థములు ఓ దేవేశా! ఎక్కడో ఒకచోట శుభములుగనుండును (58). ఎచ్చట నిత్యము నీ సాన్నిధ్యముండెనో

దానిచే శుభదమని చెప్పెదరు. నీ జటామకుటమున నున్న గంగానది ఎచ్చట నీచే ఈయబడినదో ఓ శంకరా! అట్టి గంగానది సర్వత్ర నీ సాన్నిధ్యమువలన సర్వతీర్థములును శుభదములే యైనవి (59)

బ్రహ్మోవాచ :-

మూ॥ తద్‌గౌతమవచః శ్రుత్వా పునర్హర్షాచ్ఛివోబ్రవీత్‌॥ ॥60॥

తా॥ బ్రహ్మ చెప్పెను :- గౌతముడు పలికిన ఆ మాటలు విని ఆనందముతో మరల శివుడిట్లనెను (60) -

శివ ఉవాచ :-

మూ॥ యత్ర క్వాపి యత్కించిద్యో వా భవతి భక్తితః॥ (?)
యాత్రాం స్నానమథో దానం పితౄణాం వాఽపి తర్పణమ్‌॥ ॥61॥

శ్రవణం పఠనం వాఽపి స్మరణం వాఽపి గౌతమ॥
యః కరోతి నరో భక్త్యా గోదావర్యా యతవ్రతః॥ ॥62॥

సప్తద్వీపవతీ పృథ్వీ సశైలవనకాననా॥
సరత్నా సౌషధీ రమ్యా సార్ణవా ధర్మభూషితా॥ ॥63॥

దత్త్వా భవతి యో ధర్మః స భవేత్‌ గౌతమీ స్మృతేః॥
ఏవం విధా ఇలా విప్ర గోదానాద్యాఽభిధీయతే॥ ॥64॥

తా॥ శివుడిట్లు చెప్పెను :- ఓ గౌతమా! ఏ మానవుడైతే భక్తితో గోదావరినదిలో ఎక్కడో ఒకచోట, ఏదో ఒకటి యాత్రగాని, స్నానముగాని, దానముగాని, పితృతర్పణముగాని గోదావరి గూర్చి శ్రవణముగాని, పఠనముగాని గోదావరీ స్మరణముగాని యతవ్రతుడై గావించునో (61, 62) వానికి సప్తద్వీపములతో, సశైలవనకాననయైన, సరత్నా, సోషధీ, సార్ణవా, ధర్మభూషితయైన పృథ్వీ దానము చేసిన ధర్మము కలుగును. ఓ విప్రా ఈ విధమైన పృథివీ దానము చేసినచో ఏ ధర్మము కలుగునో అట్టి ధర్మము గౌతమీ స్మృతి వలన కలుగుచున్నది. గోదానాదుల వలన కలుగుచున్నది (63, 64).

[1]ఘు.చ. సర్వేచతత్రసాం.... [2]ఋ.చ. నిధ్యం సర్వ.... [3]ఘు.చ. తీర్థో-స్తుశ.

మూ॥ చంద్రసూర్యగ్రహే కాలే మత్సాన్నిధ్యే యతవ్రతః॥
భూభృతే వైష్ణవే భక్త్యా సర్వకాలం కృతా సుధీః॥ ॥65॥

గాః సుందరాః సవత్సాశ్చ సజ్గమే లోకవిశ్రుతే॥
యోదదాతి ద్విజశ్రేష్ఠ! తత్ర యత్‌పుణ్యమాప్నుయాత్‌॥ ॥66॥

తస్మాద్వరం పుణ్యమేతి స్నానదానాదినా నరః॥
గౌతమ్యాం విశ్వవన్ద్యా యాం మహానద్యాం తు భక్తితః॥ ॥67॥

తా॥ ఎవడైతే ప్రసిద్ధమైన గఙ్గాసాగర సంగమ స్థానమున సూర్యచంద్ర గ్రహ కాలమున నా సాన్నిధ్యమున యతవ్రతుడై భక్తితో భూభారధురంధరుడైన విష్ణువుయొక్క ప్రీతికొరకై సర్వకాలము సుందరములైన లేగలతో గూడిన గోవులను

దానము చేయునో, ఓ ద్విజశ్రేష్ఠా! అట్టిదాని కంటే శ్రేష్ఠమైన పుణ్యమును విశ్వవంద్యయైన మహానదియని గౌతమీ నదిలో భక్తితో గావించిన స్నానాదులచే పొందును (65-67).

మూ॥ తస్మాద్గోదావరీ గంగాత్వయా నీతా భవిష్యతి।
సర్వపాపక్షయకరీ సర్వాభీష్ట ప్రదాయినీ॥ ॥68॥

తా॥ అందువలన సర్వపాపములను నశింపచేయునట్టి, సర్వాభీష్టములను సమకూర్చునట్టి ఈ గోదావరి యను గంగను నీవు తీసుకొని పొమ్ము (68).

గణేశ్వర ఉవాచ :-

మూ॥ ఏతచ్ఛ్రుతం మయా మాతర్వదతో గౌతమం శివాత్।
ఏతస్మాత్కారణాచ్ఛమ్భుర్గఙ్గాయాం నియతః స్థితః॥ ॥69॥

కో నివర్తయితుం శక్తస్తమమ్బ కరుణోదధిమ్।
అథా-పి మాతరేతత్స్యాన్మానుషా విష్ణుపాశకైః॥ ॥70॥

వినిబద్ధా న గచ్ఛన్తి గోదామప్యన్తిక స్థితామ్।
న నమన్తి శివం దేవం న స్మరన్తి స్తువన్తి న॥ ॥71॥

తా॥ గణేశ్వరుడిట్లనెను :- ఓ అమ్మా! గౌతమునకు చెప్పెడు శివుని నుండి నేనీ విషయమును వింటిని. ఈ కారణమువలన శివుడు నియతముగా గఙ్గయందు ఉన్నాడు (69). ఓ తల్లీ! కరుణాసముద్రుడైన ఆ శివుని అచ్చటి నుండి మరల్చుట ఎవరికి సాధ్యమగును? ఓ యమ్మా! ఐనను ఇదిమాత్రము చేసెదను - మానవులు, గోదావరి తమ దగ్గరలో నున్నను విష్ణుపాశములచే బద్ధులై అచ్చటికి వెళ్లరు. అచ్చట నున్న శివునికి నమస్కరించరు, స్మరించరు, స్తుతించరు (70, 71).

మూ॥ తథా మాతః కరిష్యామి తవ సంతోష హేతవే।
సంనిరోద్ధుమథో[1] క్లేశస్తవ వాక్యం క్షమస్య మే॥ ॥72॥

తా॥ ఓ మాతా! నీకు సంతోషము కలుగుటకై అట్లు మాత్రము చేసెదను. ఇదికాక నీ వాక్యానుసారగము శివుని నిరోధించుట కష్టము. నన్ను క్షమించుము (72).

1) క.జ.చ. ....థో-శకపవ వాక్యాతకమ.....

బ్రహ్మోవాచ :-

మూ॥ తతః ప్రభృతి విఘ్నేశో మానుషాన్ ప్రతి కించన।
విఘ్నమాచరతే యస్తు తముపాస్య ప్రవర్తతే॥ ॥73॥

అథో విఘ్నమనాదృత్య గౌతమీం యాతి భక్తితః।
స కృతార్థో భవేల్లోకే న కృత్యమవశిష్యతే॥ ॥74॥

తా॥ బ్రహ్మ ఇట్లు చెప్పెను :- అప్పటి నుండి విఘ్నేశ్వరుడు మానవులకు ఏదో ఒక విఘ్నమును కలుగజేయుచున్నాడు. ఎవరైతే అతనిని పూజించి పూనిక వహింతురో (73) వారు ఆ విఘ్నములను త్రోసిరాజని భక్తితో గౌతమిని

గూర్చి వెళ్లుచున్నారు. అట్టివాడు లోకమున కృతార్థుడగుచున్నాడు. అతనికింక లోకమున చేయదగినదేదియు మిగలదు (74).

మూ॥ విఘ్నాన్యనేకాని భవన్తి గేహాన్నిర్గన్తు కామస్య నరాధమస్య।
నిధాయ తన్మూర్ధ్ని పదం ప్రయాతి, గఙ్గాం న కిం తేన ఫలంప్రలబ్ధమ్॥ ॥75॥

తా॥ గృహము నుండి బయటకు వెడలగోరెడు మానవాధమునకు అనేక విఘ్నములు కలుగుచున్నవి. ఆ విఘ్నముల శిరస్సుపై పాదము మోపి గంగానదిని గూర్చి ఎవడైతే బయలుదేరి వెళ్లునో వానికి కలుగు ఫలమును గూర్చి ఏమి చెప్పనగును (75).

మూ॥ అస్యాఃప్రభావం కో బ్రూయాదపి సాక్షాచ్ఛదాశివః।
సంక్షేపేణ మయా ప్రోక్తం ఇతిహాసపదానుగమ్॥ ॥76॥

ధర్మార్థకామమోక్షాణాం సాధనం యచ్చరాచరే।
తదత్ర విద్యతే సర్వమితిహాసే సవిస్తరే ॥ ॥77॥

తా॥ ఈ గంగయొక్క ప్రభావమునెవరు చెప్పగలరు. సాక్షాత్తు సదాశివుడైనను చెప్పజాలడు. నేను సంక్షేపముగ ఇతిహాసపూర్వకముగా చెప్పితిని (76). చరాచర ప్రపంచమున ఏదేదైతే ధర్మ-అర్థ-కామ-మోక్షములకు సాధనమో అది అంతయు సవిస్తరమైన ఈ ఇతిహాసమునందు కలదు (77).

మూ॥ వేదోదితం శ్రుతిసకలరహస్యముక్తం, సత్కారణం సమభిధానమిదం సదైవ।
సమ్యక్చ దృష్టం జగతాం హితాయ ప్రోక్తం పురాణం బహుధర్మయుక్తమ్॥ ॥78॥

అస్య శ్లోకం పదం వాఽపి భక్తితఃశుణుయాత్పఠేత్।
గఙ్గా గఙ్గేతి వా వాక్యం స తు పుణ్యమవాప్నుయాత్॥ ॥79॥

కలికలఙ్క వినాశనదక్షమిదం, సకలసిద్ధికరం శుభదం శివమ్।
జగతి పూజ్యమభీష్ట ఫలప్రదం, గాఙ్గమేతదుదీరితముత్తమమ్॥ ॥80॥

తా॥ జగత్కల్యాణమునకై వేదనిరూపితమైనది, సకల శ్రుతులందలి రహస్యమైనది, అనేక ధర్మసహితము, సత్కారణ స్వరూపమును, సదుక్తి స్వరూపము, సమ్యగ్దర్శనరూపమును ఐన ఈ పురాణము చెప్పబడినది (78). ఈ పురాణమందలి ఒక శ్లోకమును గాని, ఒక పదమును గాని ఎవరైతే భక్తితో విందురో, చదివెదరో లేదా "గంగా గంగా" యను వాక్యమును ఉచ్చరింతురో అట్టివారు పుణ్యమును పొందెదరు. ఈ పురాణము కలిదోషమును నాశనచేయు సామర్థ్యముకలది. సకలం సిద్ధికరము, శుభప్రదము, మంగళమును ఐనది. మరియు ప్రపంచమున పూజ్యమైనది, అభీష్టఫలప్రదమైనదియునగు ఉత్తమమైన ఈ గంగా పురాణము నాచే చెప్పబడినది (80).

మూ॥ సాధు గౌతమ భద్రంతే కోఽన్యోఽస్తి సదృశస్త్వయా।
య ఏనాం గౌతమీం గఙ్గాం దణ్డకారణ్యమాప్నుయాత్॥ ॥81॥

గఙ్గా గఙ్గేతి యో బ్రూయాద్యోజనానాం శతైరపి।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి॥ ॥82॥

తా॥ ఓ గౌతమా! నీకు శుభమగుగాక, నీతో సమానుడితరుడెవడుగలడు? గౌతమియనెడు ఈ గఙ్గను ఎవడు

దండకారణ్యమునకు చేర్చగలడు? (81). ఎవడైతే 'గంగా గంగా' యని వందల కొలది యోజనముల దూరము నుండి యైనను ఉచ్చరించునో అట్టివాడు సర్వపాపముల నుండి ముక్తుడగును. విష్ణులోకమును పొందును(82).

మూ॥ త్రిసఃు కోట్యోఽర్ధకోటీ చ తీర్థాని భువనత్రయే।
తాని స్నాతుం సమాయాన్తి గఙ్గాయాం సింహగే గురౌ॥ ॥83॥

తా॥ గురువు సింహరాశిని పొందగ ముల్లోకములందున్న మూడున్నర కోట్ల తీర్థములు గంగయందు స్నానము చేయుటకు వచ్చును (83).

మూ॥ షష్టివర్షసహస్రాణి భాగీరథ్యవగాహనమ్।
సకృద్గోదావరీస్నానం సింహయుక్తే బృహస్పతౌ॥ ॥84॥

తా॥ అరువదివేల సంవత్సరములు భాగీరథిలో స్నానము చేయుట, బృహస్పతి రాశియందుండ ఒకమారు గోదావరి స్నానము చేయ సమఫలప్రదము (84).

మూ॥ ఇయం తు గౌతమీ పుత్ర యత్ర క్వాపి మమాఽఽజ్ఞయా।
సర్వేషాం సర్వదా నృణాం స్నానాన్ముక్తిం ప్రదాస్యతి॥ ॥85॥

తా॥ ఓ పుత్రా! ఈ గౌతమీనది నా ఆజ్ఞచేత ఎక్కడైనను మానవులకు అందరకు ఎల్లప్పుడు సర్వకామములనీడేర్చుచు స్నానమాత్రమున ముక్తినిచ్చుచున్నది (85).

మూ॥ అశ్వమేధసహస్రాణి వాజపేయశతాని చ।
కృత్వా యత్ఫలమాప్నోతి తదస్య శ్రవణాద్భవేత్॥ ॥86॥

తా॥ వేయి అశ్వమేధ యాగములు మరియు వంద వాజపేయములు గావించిన కలిగెడు ఫలము ఈ గౌతమీ మాహాత్మ్యమును వినిన సంభవించును (86).

మూ॥ యస్యైతత్తిష్ఠతి గృహేపురాణం బ్రహ్మణోదితమ్।
న భయం విద్యతే తస్య కలికాలస్య నారద॥ ॥87॥

తా॥ ఎవరి ఇంట ఈ బ్రహ్మ చెప్పిన ఈ పురాణముండునో ఓ నారదా! వానికి కలికాలభయముండదు (87).

మూ॥ యస్య కస్యాపి నాఽఽఖ్యేయం పురాణమిదముత్తమమ్।
శ్రద్ధధానాయ శాన్తాయ వైష్ణవాయ మహాత్మనే॥ ॥88॥

ఇదం కీర్త్యం భుక్తిఽముక్తిదాయకం పాపనాశకమ్।
ఏతచ్ఛ్రవణమాత్రేణ కృతకృత్యోభవేన్నరః॥ ॥89॥

తా॥ ఉత్తమమైన ఈ పురాణము ఎవరికి పడితే వారికి చెప్పరాదు. శ్రద్ధాసక్తులు కలవానికి, శాన్తునకు, విష్ణుభక్తునకు మహాత్మునకు మాత్రమే చెప్పనగును (88). భుక్తి ముక్తిదాయకము, పాపనాశనమును అగు ఈ పురాణము పై లక్షణములు కలవాడే కీర్తించనగును. నరుడు దీనిని వినినంత మాత్రముననే కృతార్థుడగుగాక (89).

మూ॥ లిఖిత్వా పుస్తక మిదం బ్రాహ్మణాయ ప్రయచ్ఛతి।
సర్వపాపవినిర్ముక్తః పునర్గర్భం న సంవిశేత్॥ ॥90॥

ఇతి శ్రీ మహాపురాణే ఆదిబ్రాహ్మే తీర్థమాహాత్మ్యే బ్రహ్మనారద సంవాదే గంగామాహాత్మ్య శ్రవణాది ఫలవర్ణనం నామ పంచసప్తత్యధిక శతతమోఽధ్యాయః। గౌతమీ మాహాత్మ్యే షడధికశతతమోఽధ్యాయః॥
సమాప్తం గౌతమీ మాహాత్మ్యమ్॥

తా॥ ఈ పురాణమును వ్రాయించి బ్రాహ్మణునకు దానమొసగినచో సర్వపాపముల నుండి విముక్తిని పొంది జన్మరాహిత్యమును పొందును **(90)**

ఇది శ్రీ బ్రహ్మమహాపురాణమున తీర్థమాహాత్మ్యమునందు బ్రహ్మనారద సంవాదమున
డా॥ వెల్మకన్నె హనుమాన్‌శర్మచే గావించబడిన తెలుగు అనువాదమున
గంగా మాహాత్మ్య శ్రవణాది ఫలవర్ణనము అను పేరుగల నూటడెబ్బది యైదవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యమున నూట ఆరవ అధ్యాయము.
గౌతమీ మాహాత్మ్యము సమాప్తము.

పరిచయము

పేరు	: **డా॥ వెల్కన్నె హనుమాన్ శర్మ**
తల్లిదండ్రులు	: శ్రీ గోపయ్య-శ్రీమతి సత్యమ్మ గార్లు
గోత్రము	: భారద్వాజస గోత్రము
పుట్టిన తేది	: **8-8-1951**
జన్మస్థలము	: లింగంపల్లి (మం॥ వేములవాడ)
ప్రస్తుత నివాసము	: ఇ.నెం. **10-125**, శివాలయం దగ్గర, పోస్ట్ & మం॥ ధర్మపురి, జి॥ కరీంనగర్ (టి.యస్.) ఫోన్ : **08724-273304** సెల్ : **9440463654, 9490364457**
చదువు	: ఎం.ఏ., ఎమ్.ఓ.యల్. (తెలుగు) ఎం.ఏ., పి.హెచ్.డి. (సంస్కృతం)
పి.హెచ్.డి. అంశము	: రాజశేఖరుని కృతులు - ఒక పరిశీలన
అవార్డ్స్	: వేదమూర్తి పండిత శ్రీపాద దామోదర సత్వలేకర్ గోల్డ్ మెడల్ సంస్కృతంలో పి.హెచ్.డి. సందర్భంగ బహూకరించబడింది.
యూనివర్సిటి	: ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్
మాతామహులు	: రామోజ్జల నరహరి - నాగమ్మ గారలు
సహోదరులు	: అన్న - నరహరిశర్మ, చెల్లెలు - శ్రీమతి భూజాత
ధర్మపత్ని	: శ్రీమతి లక్ష్మీ కుమారి
సంతానము	: శ్రీమతి గీర్వాణి, శ్రీమతి శర్వాణి
అల్లుండ్రు	: 1. దోర్బల అనంతరాజశర్మ 2. బుడి వెంకటరమణ

మనుమలు/మనుమరాండ్రు : 1. చి॥ భారవి, చి॥ విజ్ఞాత్రి

2. చి॥ శ్రీకృష్ణ పినాకి, చి॥ శ్రీసత్య కపర్ధి

ప్రాథమిక విద్య : ప్రాథమిక పాఠశాల, మూడేపల్లి (మం॥ చందుర్తి)

సంస్కృత ప్రాథమిక విద్య : శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, వేములవాడ

ఉన్నత విద్య : వేదాన్త వర్ధినీ సంస్కృత కళాశాల, సీతారాంబాగ్, హైదరాబాద్

వృత్తి : లెక్చరర్ 17-1-1973 నుండి

రీడర్ 20-1-1987 నుండి

ప్రిన్సిపాల్ (F.A.C.) 16-10-1974 నుండి 31-1-1975

24-2-1978 నుండి 26-07-1982

మొత్తము 4 సం॥ 8 మా॥ 15 దినములు

రిఫ్రషర్ కోర్సులు : 1. పూనె విశ్వవిద్యాలయము, పూనె 7-5-1989 నుండి 27-5-1989 వరకు

2. లక్నో విశ్వవిద్యాలయము, లక్నో 2-12-1991 నుండి 30-12-1991 వరకు

3. అంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో-వరంగల్ 24-9-2001 నుండి 14-10-2001 వరకు

రేడియో ప్రసంగములు : 1. సందేశ కావ్యాని, తేది 23-5-1985

2. మమ్మటోక్త కావ్యభేదాః. తేది 1-5-1986

3. ప్రాచీన కావ్యాల్లో వధూపదేశమ్. తేది 4-9-1987

4. ముద్రారాక్షసంలో రాజనీతి. తేది 13-5-88, 3-6-1989

5. ప్రాచీనకావ్యాల్లో భౌగోళిక జ్ఞానం. తేది 8-6-1990

6. సంస్కృత శిక్షణస్య అవశ్యకతా. తేది 18-4-1992

7. భారవి మహాకవేః నయకోవిదత్వమ్. తేది 26-9-1992

8. వర్తమాన కాలే మతసామరస్యస్య అవశ్యకతా. తేది 21-11-1992

9. జగన్నాథ పండితరాయస్య చాటూక్తయః. తేది 25-9-1993

10. రామాయణే వసన్తర్తు వర్ణనమ్. తేది 19-3-1994

11. గృహస్థ ధర్మాః 19-11-1984

12. చమ్పూరామాయణ ప్రశస్తిః. తేది 25-5-1998

ప్రచురిత వ్యాసములు : 1. దత్తాత్రేయ దేవాలయం, ధర్మపురి.
(కళాశాల ప్రత్యేక సంచికలో ప్రచురితము)

2. అభిజ్ఞాన శాకుంతలే కణ్వమహర్షేః లోకజ్ఞతా.
(మూసీ 12-1980)

3. ముద్రారాక్షసే రాక్షసస్య రాజనీతిః
(శ్రీ.రా.రా.సం. కళాశాల వార్షిక పత్రికా, వేములవాడ 1981-82)

4. పుష్కర మాహాత్మ్యమ్, ఆరాధన మాసపత్రిక
(2-2000 నుండి 5-2001 వరకు క్రమంగా)

5. గోదావరి పుష్కరి మాహాత్మ్యం (వార్త దినపత్రిక తేది 29-11-02)

కృతులు : 1. సింహస్థ మాహాత్మ్యమ్ (స్కంద పురాణాంతర్గతము)
(తెలుగు అనువాదం) జులై 2003లో ప్రకాశితము

2. శ్రీమద్భాగవత మహా పురాణమ్ - సప్తమస్కంధః
(శ్రీధరీయ వ్యాఖ్యయా) తెలుగు అనువాదం

3. శ్రీ లింగంపల్లి వేణుగోపాల సుప్రభాతమ్
(స్తోత్ర-ప్రపతి-మంగళాశాసన సహితముగ)

4. శ్రీ లింగ మహాపురాణమ్ - తెలుగు అనువాదము
(శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారితో కలిసి)

5. శ్రీ గౌతమీ మహాత్మ్యమ్. తెలుగు అనువాదము

6. శ్రీ గణపురాంజనేయస్తుతి
బ్ర॥శ్రీ॥ దోర్బల విశ్వనాథశర్మ గారి పుస్తకమునకు సంస్కృతవ్యాఖ్యానము

7. లింగంపల్లి గోపాళం చరిత్ర

మెంబర్షిప్స్ : 1. కార్యనిర్వాహక సమితి S.L.N.S.A. Kalashala, Dharmapuri
1974 to 2009 వరకు

2. Board of Studies in Sanskrit (Oriental) O.U. Hyd.
10-12-1984 to 9-12-1987

3. Board of Studies in Oriental Learning Courses, K.U.
Warangal 6-6-1992 to 9-12-1994

4. Board of Studies in Sanskrit for PG & UG Courses
K.U. Wagl 3-1-2002 to 2-1-2004

5. Board of Studies in Sanskrit for PG & UG Courses
K.U. Wagl 22-6-2004 to 21-6-2006

6. Member in faculty of Arts Kakateeya University, Wgl
17-5-2002 to 2-1-2004

పరిచయము

నామధేయము : **కొరిడె విశ్వనాథశర్మ**

సెల్ : **9849608311**

జననీ, జనకులు: శ్రీమతి సులోచనాదేవి, కీ।శే। డా। కొరిడె రాజన్న శాస్త్రి గారు
(ప్రసిద్ధ సంస్కృతపండితులు, బహుగ్రంథరచయిత 'సంస్కృత సాహిత్యరత్న')
విద్యాప్రవీణ M.A., MOL., Ph.D. Rtd. Reader, Telugu Dept. Osmania University, Hyd.

జననము : **04-06-1958**
(as per Record) : 10th June 1958

జన్మ స్థలం : ధర్మపురి. జిల్లా కరీంనగర్ (ఆంధ్రప్రదేశ్)

వృత్తి : ప్రిన్సిపాల్, శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల ధర్మపురి. జిల్లా కరీంనగర్ (ఆంధ్రప్రదేశ్)
(1978 నుండి) 35 సంవత్సరములుగా సంస్కృతోపన్యాసకుడను.

సాహితీ కృషి : ప్రత్యేకతలు
BOL (సంస్కృతం), M.A. (సంస్కృతం)
Ph.D. : లింగ పురాణము విమర్శనాత్మక పరిశీలనమ్ (పరిశోధనలో ఉన్నది)

విశ్వవిద్యాలయం : పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం

సాహిత్య సేవ : రచయితగా : భర్తృహరి సద్భావ లహరి,

(సంస్కృత భాషా ప్రచార సమితి హైద్రాబాద్ వారిచే ప్రచురితం)

కావ్యము : ధర్మపురి వర్ణనమ్ (అసంపూర్తి / క్రియమాణ లఘుకావ్యమ్)

సుప్రభాతములు : శ్రీ ధర్మపురి రామలింగేశ్వరస్వామి సుప్రభాతమ్

శ్రీ పెద్దాపురం లక్ష్మీనరసింహస్వామి సుప్రభాతమ్ **(CD Released)**

అనువాదములు : 1) "లింగ పురాణము" (కీ.శే. డా.వి. హన్మాన్ శర్మ గారితో పాటు)

2) "గోదావరీమహాత్మ్యము" (బ్రహ్మపురాణాంతర్గతమైన 108 అధ్యాయములకు కీ.శే. డా.వి. హన్మాన్‌శర్మ గారితో పాటు తెలుగు అనువాదము)

వాఖ్యానములు : 1) శ్రీ ధర్మపురీ లక్ష్మీనరసింహస్వామి సుప్రభాతమ్

(మా నాన్న గారి రచన)కు తెలుగు వ్యాఖ్యానము.

వాఖ్యానము గావించబడుచున్నవి,

1) కాదంబరీ సంగ్రహం -

కీ.శే. బ్ర.శ్రీ. తుంగూరి శివరామ శర్మ గారి అసంపూర్తి పద్యకావ్యమునకు తెలుగు వ్యాఖ్యానము

2) భర్తృహరి విజ్ఞాన శతకము తెలుగు వ్యాఖ్యానము.

సంపాదకుడుగా : డా.వి. హన్మాన్‌శర్మ గారి పదవీ విరమణ అభినందన సంచిక సన్మాన సంఘ ప్రచురణ **31-08-2009**

ముందుమాటలు : 1) బహుముఖ ప్రజ్ఞాశాలి డా.కె. రాజన్న శాస్త్రి.

("మంజుష" - డా. కె. రాజన్న శాస్త్రి)

2) "కవితా శ్రీశిల శ్రీనివాస్"

("తీరుమారాలి" - శ్రీనివాస్ (విద్యార్థి) కవితల సంపుటి

ప్రచురణ : మార్చ్ **2009**

AIR Hyd ద్వారా **15**కు పైగా సాహిత్య ప్రసంగాలు ప్రసారితములు.

సప్తగిరి, ఆరాధన హనుమ, మాలిక **(e magazine)** పత్రికల ద్వారా కొన్ని వ్యాసములు ముద్రితములు.

భావ కవిత్వాలు కొన్ని ముద్రితాలు. **FB** ద్వారా కొన్ని ప్రదర్శితాలు.

ఆల్ ఇండియా ఓరియంటల్ కాన్ఫరెన్స్ లందు కొన్ని పత్రికా సమర్పణలు.

ధన్యవాదములు

తల్లితండ్రులు శ్రీమతి సీతమ్మ శ్రీ రామన్న గార్లకు, గురువులు శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వాములవారికి, బ్రహ్మపురాణము తెలుగు అనువాదము ప్రచురించిన శ్రీ పల్లంపాటి వెంకటేశ్వర్లు గారికి, బ్రహ్మ పురాణము – గౌతమీ మహత్య సహితము – సంస్కృతప్రతిని అందించిన శ్రీ వేదకృష్ణ, శ్రీమతి శైలి గార్లకు, గౌతమీ మహాత్యమము తెలుగులో అనువదించిన శ్రీ డా॥ వెల్మకంటి హనుమాన్‌శర్మ గారు మరియు శ్రీ కొరిడె విశ్వనాథశర్మ గారికి, బ్రహ్మపురాణము ప్రారంభములోకల రెండు మంగళ శ్లోకముల అనువాదము మరియు వ్యాఖ్య వ్రాసిన బ్ర॥శ్రీ మంగళంపల్లి వేణుగోపాలశర్మ గారికి ముందు మాటలు వ్రాసిన శ్రీ సువర్ణ లక్ష్మణరావు, శ్రీ కర్రె హరిబాబు, శ్రీ దుద్దిళ్ళ గణపతి గార్లకు, శ్రీమతి దోర్బల గీర్వాణి గారికి, శ్రీ ఇందారపు సాంబన్న గారు, శ్రీ కొరిడె రామారావు గారికి, శ్రీ గౌతమీ మహత్యము తెలుగులో ప్రచురించిన శ్రీ సీతారామ సేవాసదన్ మరియు వారి సభ్యులందరికి, సహకరించిన ధర్మపురి బ్రహ్మణసభ సభ్యులందరికి, సేవాసహకారములందించిన శ్రీ అవధానుల మురళీధర్, శ్రీ పాండుచారి, శ్రీ సమ్మయ్య గార్లకు ముద్రణ శ్రేష్ఠముగా కావించిన సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ వారికి, శ్రీ జక్కని ప్రభాకర్ గారికి, శ్రీ పురుషోత్తం, శ్రీ లక్ష్మిపతి, శ్రీ శివప్రసాద్, శ్రీ అశోక్ గార్లకు మరియు ప్రెస్సులోని కర్మయోగులందరికీ, గోదావరి వద్ద ఆలయముల నిర్వహణకు సంబందించిన శ్రీ గట్టు గణపతి అన్న మరియు వారి కుమారులందరికీ, 2008లో సుజన గారితోపాటు జరిగిన గోదావరి ప్రదక్షిణయాత్రలో, సహాయము సహకారము చేసిన వారందరికీ, ప్రస్తుతము సమూహగోదావరి ప్రదక్షణములో పాల్గొంటున్న సహాకారము చేస్తున్న మంధని వారందరికి హృదయపూర్వక ధన్యవాదములు.

నారాయణ

మంత్రపురి మంథెనిలో సహస్రలింగ క్షేత్రములో వెలసిన గోదావరిమాత దివ్య విగ్రహము